M.V.R. MVR01A152

MĀṆḌALIKA VṚITTIPADAKŌŚAM

FISHERIES

Editor :
Prof. T. DONAPPA

TELUGU UNIVERSITY
HYDERABAD
1991

MVR02A152

మాండలిక వృత్తిపదకోశం

మత్స్య పరిశ్రమ

సంపాదకులు :
ఆచార్య తూమాటి దొణప్ప

తెలుగు విశ్వవిద్యాలయం
హైదరాబాదు.

S21:4 T09-VM

MĀṆḌALIKA VṚITTIPADAKŌŚAM

A Telugu Dialect Dictionary of Occupational Vocabularies

Volume - III : FISHERIES

Editor : Prof. T. DONAPPA

తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణ : 115

ప్రథమ ముద్రణ : జులై, 1991

ప్రతులు : 1000

వెల : రూ. 70/-

ప్రతులకు :

తెలుగు విశ్వవిద్యాలయం,
లలిత కళాక్షేత్రం,
పబ్లిక్ గార్డెన్స్, నాంపల్లి
హైదరాబాదు - 500 004.

ముద్రణ :

భాగ్యం క్వాలిటీ ప్రింటర్స్
48-B, రామానుజ అయ్యర్ స్ట్రీట్,
మద్రాసు - 600 021.

భూమిక

తెలుగు భాషా సాహిత్య కళాసంస్కృతుల సర్వతోముఖ వికసనానికీ, వికసనానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చేసిన చట్టం ప్రకారం 1985 డిసెంబరు 2వ తేదీన రూపుదాల్చిన విశిష్ట విద్యాసంస్థ తెలుగు విశ్వవిద్యాలయం. బోధన, పరిశోధన, ప్రచురణలతోపాటు, విస్తరణసేవ, రాష్ట్రేతరాంధ్రులకూ, విదేశాంధ్రులకూ సహాయ సహకారాల కల్పన వంటి బహుముఖీన కార్యక్రమాలనుకూడా ఈ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్నది. పూర్వంవున్న అకాడమీలు, తెలుగు భాషా సమితి, అంతర్జాతీయ తెలుగు కేంద్రం విలీనం కావడంతో విశ్వవిద్యాలయం వివిధ పీఠాలు, కేంద్రాలు, విభాగాల సమాహారంగా వ్యవహరిస్తున్నది.

తెలుగుజాతి వైభవోన్నతులకు అద్దంపట్టే గ్రంథాల ప్రచురణ విశ్వవిద్యాలయ ప్రధా నాశయాల్లో ఒకటి. విశ్వవిద్యాలయంలో విలీనం అయిన అప్పటి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి అవిశ్రాంత కృషిద్వారా దేశ సాహిత్యరంగంలో విశిష్టస్థానం సమకూర్చుకుంది. 1957 ఆగస్టు 7వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటైన ఈ అకాడమి దేశం మొత్తంమీద ప్రప్రథమ రాష్ట్రస్థాయి అకాడమి కావడం విశేషం. ఈ అకాడమి ప్రామాణికమైన నిఘంటువులు, పదకోశాలు, కావ్యాలు, ప్రబంధాలు, వ్యాసాలు, విమర్శలు, కల్పనాసాహిత్యం, పరిశోధనాత్మక గ్రంథాలు, జీవితచరిత్రలు, అనువాదాలు మొదలైనవి 123 గ్రంథాలు ప్రచురించింది.

తెలుగు విశ్వవిద్యాలయం ఈ ప్రచురణ సత్సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఇప్పటివరకు 114 గ్రంథాలను వెలువరించింది.

ప్రస్తుత గ్రంథం 'మాండలిక వృత్తి పదకోశం – మత్స్య పరిశ్రమ'. లోగడ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి చేపట్టిన గ్రంథ ప్రచురణ కార్యక్రమాల్లో మాండలిక వృత్తిపదకోశ నిర్మాణం ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది. అప్పట్లో అకాడమి ఆధ్వర్యంలో నాలుగు వృత్తి పదకోశాలు ప్రచురితమయ్యాయి. తెలుగు విశ్వవిద్యాలయం ఈ వృత్తిపదకోశ పరంపరలో వడ్రంగం వృత్తి పదకోశాన్ని వెలువరించింది. మరో రెండు పదకోశాలు ముద్రణలో వున్నాయి. ఇవిగాక ఇంకా ఐదు పదకోశాలు నిర్మాణదశలో వున్నాయి.

తెలుగుసీమ అనేక వృత్తులకు ఆటపట్టుగా వర్ధిల్లింది. ఈ వృత్తులను జీవికలుగా చేసుకుని కుటుంబపోషణ చేస్తున్నవారు లక్షలాదిగా వున్నారు. ప్రతిరంగంలో సుసంపన్నమైన పదజాలం వాడుకలో వుంది. అమూల్యమైన ఈ పదజాలాన్ని సేకరించి, విశ్లేషించి అర్థ వివరణతోను ఇతర విశేషాలతోను పాఠకలోకానికి అందించే యత్నమే ఈ వృత్తి పదకోశం.

ఆయా వృత్తి రంగాలతో విశేష పరిచయం సముపార్జించుకున్న భాషా సాహిత్యవేత్తలు ఈ పదకోశాల నిర్మాణ బాధ్యతల్ని స్వీకరించారు.

ప్రస్తుత 'మత్స్య పరిశ్రమ వృత్తి పదకోశం' ప్రముఖ పండిత పరిశోధకులు ఆచార్య తూమాటి దొణప్పగారి సంపాదకత్వంలో రూపుదిద్దుకుంది. చేపలలోని వివిధ రకాలు, మత్స్య పరిశ్రమలో ఉపయోగించే వస్తుసామగ్రి, ఈ వృత్తికారుల జీవితంలో పెనవేసుకున్న వివిధ అంశాలు ఈ పదకోశంలో చోటుచేసుకున్నాయి. ఎంతో శ్రమించి ఈ గ్రంథ ప్రామాణ్యాన్ని ఇనుమడింపచేసిన సంపాదకులు ఆచార్య దొణప్పగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

యథాపూర్వంగా ఈ ప్రచురణకూడా అందరి ఆదరాభిమానాలు చూరగొంటుందని విశ్వసిస్తున్నాను.

హైదరాబాదు,
11-6-1991.

ఆచార్య సి. నారాయణరెడ్డి
ఉపాధ్యక్షులు
తెలుగు విశ్వవిద్యాలయం

విషయ సూచిక

భూమిక	iii
పరిశోధకుల పర్యటన వివరాలు	vi
పర్యటన కేంద్రాలు - సంకేత వివరాలు	xiv
పటం	xvi
ప్రధాన సంకేత వివరణ	xvii
రేఖాచిత్రాల పట్టిక	xviii
మాండలిక వృత్తిపదకోశం-3	1
రేఖాచిత్రాలు	399

పరిశోధకుల పర్యటన వివరాలు

కోస్తా ఆంధ్ర జిల్లాలు

సంకేతం	కేంద్రం	వ్యవహర్త పేరు	జన్మస్థలం	తాలూకా	జిల్లా	వయస్సు	ముఖ్యవృత్తి	చదువు	కులం
కో. 1	పులింజేరి కుప్పాం	పి. దొరకన్న	పులింజేరికుప్పాం	సూళ్ళూరుపేట	నెల్లూరు	30	చేపలవేట	3 వ తరగతి	పట్టపోళ్ళు
కో. 2	బోలింగాలపేట	కోట్లపాటి వెంకటయ్య	బోలింగాలపేట	,,	,,	25	,,	లేదు	యానాది
కో. 3	తడ (కొత్తకలప్పాం)	కె. దొరకన్న శెట్టి	తడ	,,	,,	30	,,	5 వ తరగతి	పట్టపోళ్ళు
కో. 4	ఈపూరు	పోలాంకి నరసింహులు	ఈపూరు	నెల్లూరు	,,	55	,,	లేదు	ముతరాసులు
కో. 5	రామచంద్రాపురం	వావిళ్ళ రంగయ్య	రామచంద్రాపురం	కోవూరు	,,	30	,,	5 వ తరగతి	పట్టపోళ్ళు
కో. 6	తుమ్మలపెంట	ఆవలి రామయ్య	తుమ్మలపెంట	కావలి	,,	50	,,	4 వ తరగతి	పట్టపుకాపులు
కో. 7	రామాయపట్నం	రాసాని సుబ్బయ్య	రామాయపట్నం	,,	,,	70	,,	లేదు	అగ్నికుల క్షత్రియ
కో. 8	మోపాడు	సన్నపిల్లి వెంకయ్య	మోపాడు	కందుకూరు	ప్రకాశం	50	వ్యవసాయం ఉ. వృ. చేపలవేట	లేదు	వడ్డెర
కో. 9	కందుకూరు	పయినేటి నాగయ్య	కందుకూరు	,,	,,	45	చేపలవేట	లేదు	ముతరాసులు
కో. 10	మడనూరు	వాయిల జాలయ్య	మడనూరు	ఒంగోలు	,,	40	,,	లేదు	పట్టపోళ్ళు
కో. 11	ఈతముక్కల	సైకోం జయరాం	కొత్తపట్నం	,,	,,	30	,,	3 వ తరగతి	పల్లీలు
కో. 12	అల్లూరు కొత్తపట్నం	కొల్లిగడ్డ పిచ్చయ్య	కొత్తపట్నం	,,	,,	45	,,	లేదు	,,
కో. 13	పెదగంజాం లాకులు	అంగా మునలయ్య	ఊటుకూరు, కోవూరు (తా) నెల్లూరు (జి)	చీరాల	,,	50	కళాసీ	,,	,,
కో. 14	చినగంజాం	చేరు దురగయ్య	చినగంజాం	,,	,,	30	చేపలవేట	,,	,,
కో. 15	చీరాల	1. సైమం కోటయ్య	చీరాల	,,	,,	50	,,	3 వ తరగతి	,,
		2. సైకిం శ్రీరాములు	,,	,,	,,	51	,,	లేదు	,,
		3. గున్నంకోటయ్య	,,	,,	,,	60	,,	లేదు	,,
కో. 16	నిజాంపట్నం	1. మోపిదేవి వీరాస్వామి	నిజాంపట్నం	రేపల్లె	గుంటూరు	35	,,	5 వ తరగతి	అగ్నికుల క్షత్రియ
		2. మోపిదేవి అమ్మయ్య	,,	,,	,,	42	,,	,,	,,

సంకేతం	కేంద్రం	వ్యవహర్త పేరు	జన్మస్థలం	తాలూకా	జిల్లా	వయస్సు	ముఖ్యవృత్తి	చదువు	కులం
కో. 17	కారంచేడు	కోమరోలు సుబ్బన్న	కారంచేడు	చీరాల	ప్రకాశం	50	చేపలవేట	లేదు	అగ్నికుల క్షత్రియ
కో. 18	గుంటూరు	మాసిన పిచ్చయ్య	గుంటూరు	గుంటూరు	గుంటూరు	55	,,	,,	బెస్త
కో. 19	పొందుగల	పురి కోటయ్య	మాచర్ల	మాచర్ల	,,	45	,,	,,	ముతరాసులు
కో. 20	నాగార్జునసాగర్	సోడిపల్లి కొర్లయ్య	కొత్తపట్నం యలమంచిలి (తా) విశాఖ (జి)	,,	,,	65	,,	,,	ఒడబలిజె
కో. 21	నందిగామ	ఇండ్ల హనుమయ్య	నందిగామ	నందిగామ	కృష్ణా	55	,,	,,	యానాది
కో. 22	విజయవాడ	1. రేవా సత్యనారాయణ	మాధవాయపాలెం	నర్సాపురం	,,	40	,,	యస్.యస్. యల్. సి.	అగ్నికుల క్షత్రియ.
		2. లంకె లక్ష్మి వురఫ్ కోటయ్య	విజయవాడ	విజయవాడ	,,	55	,,	లేదు	పల్లెకార్లు
		3. కన్నె శ్రీరాములు	,,	,,	,,	50	పడవ నడపడం	,,	,, ,,
కో. 23	నాగాయలంక	కొల్లి సూర్యనారాయణ	పాసిలిపూడి	రాజోలు	,,	35	చేపలవేట	,,	
కో. 24	గిలకలదిన్నె	కరి నాగూరి	గిలకలదిన్నె	మచిలీపట్నం	,,	50	,,	,,	,,
కో. 25	పున్నంపూడి	కొల్లాటి శ్రీరాములు	పున్నంపూడి	కైకలూరు	,,	35	,,	,,	అగ్నికుల క్షత్రియ.
కో. 26	జంగంపాడు	మల్లాడనారాయణమూర్తి	జంగంపాడు	,,	,,	55	,,	,,	,,
కో. 27	చటకాయ	మోరి గుర్రయ్య	చటకాయ	,,	,,	80	,,	,,	వడ్డెర
కో. 28	ఆకివీడు	కర్రా లక్ష్మణస్వామి	ఆకివీడు	భీమవరం	పశ్చిమగోదావరి	50	,,	,,	అగ్నికుల క్షత్రియ.
కో. 29	ఏలూరు	పాతినాచి ఎర్రయ్య	ఏలూరు	ఏలూరు	,,	60	వ్యవసాయం ఉ.వృ. జాలరి	,,	తూర్పుకాపులు
కో. 30	పీచుపాలెం	కొల్లాట చల్లాలు	పీచుపాలెం	నర్సాపురం	,,	55	చేపలవేట	లేదు	అగ్నికులక్షత్రియ
కో. 31	నర్సాపురం	తిరుమల గోవిందరాజులు	నర్సాపురం	,,	,,	65	,,	4వ తరగతి	,,
కో. 32	పాలకొల్లు	కొప్పాన వెంకటరత్నం	కనకాల్లంక	,,	,,	60	,,	లేదు	,,
కో. 33	పోలవరం	గోపాల నరసింహం	పోలవరం	పోలవరం	,,	70	,,	,,	వడ్డెర
కో. 34	ధవళేశ్వరం	అంగాడి గనరాజు	ధవళేశ్వరం	రాజమండ్రి	తూ.గోదావరి	65	,,	,,	అగ్నికులక్షత్రియ.
కో. 35	సఖినేటిపల్లి	పొన్నమండ తాతయ్య	సఖినేటిపల్లి	రాజోలు	,,	55	,,	,,	,,
కో. 36	యానాం	పాలెపు నరసింహమూర్తి	యానాం	యానాం	,,	55	,,	,,	,,

సంకేతం	కేంద్రం	వ్యవహ ర్తపేరు	జన్మస్థలం	తాలూకా	జిల్లా	వయస్సు	ముఖ్యవృత్తి	చదువు	కులం
కో. 37	తాళ్ళరేవు	మసా సత్తెరయ్య	తాళ్ళరేవు	కాకినాడ	తూ.గోదావరి	58	పడవ నిర్మాణం	లేదు	అగ్నికుల క్షత్రియ
కో. 38	కాకినాడ	1. కర్రి సత్యం	కాకినాడ	,,	,,	50	చేపలవేట	,,	,,
		2. రేవు గంగరాజు	ఏటిమొగ	,,	,,	50	,,	,,	,,
కో. 39	పూడిమడక	1. మడ్డి సత్తెయ్య	పూడిమడక	యలమంచిలి	విశాఖ	50	,,	,,	పల్లీలు
		2. మేరుగు రాజయ్య	,,	,,	,,	50	,,	,,	వాడ్డోళ్ళు
కో. 40	యలమంచిలి	కాకర నాగన్న	కొండకర్ల	,,	,,	50	,,	,,	సెట్టోళ్ళు
కో. 41	లమ్మసింగి	దేవూరి వెంకన్న	లమ్మసింగి	నర్సీపట్నం	,,	62	వ్యవసాయం ఉ.వృత్తి చేపలవేట	5వ తరగతి	వాల్మీకి
కో. 42	కొండకర	ఇల్ల అప్పన్న	కొండకర్ల	యలమంచిలి	,,	55	చేపలవేట	లేదు	శెట్టిబలిజ
కో. 43	ఓడరేవు	ఓసిపిల్లి అమ్మోరు	నక్కపల్లి	యలమంచిలి	,,	55	,,	,,	ఓడబలిజ
కో. 44	గంగవరము	మైదా రాజారావు	గంగవరం		,,	50	,,	,,	
కో. 45	విశాఖపట్నం	1. సోరాడ బంగారయ్య	విశాఖ	విశాఖ	,,	52	,,	,,	ఓడబలిజ
		2. చింతపల్లి చిన్నయ్య	,,	,,	,,	72	,,	,,	పల్లీలు
		3. ఒలిశెట్టి అప్పలస్వామి	,,	,,	,,	45	,,	,,	,,
కో. 46	చిన్నప్పాడ	పెన్న అప్పన్న	చిన్నప్పాడ	భీమునిపట్నం	,,	50	,,	,,	ఓడబలిజ
కో. 47	భీమునిపట్నం	1. అలిపిరి సత్తెన్న	భీమునిపట్నం	,,	,,	50	,,	,,	,,
		2. నొల్లి యల్లయ్య	,,	,,	,,	55	పడవ నిర్మాణం	,,	పల్లీలు
కో. 48	వడ్డాది	కనిసెట్టి జెగ్గడు	వడ్డాది	చోడవరం	,,	55	వ్యవసాయం ఉ.వృత్తి చేపలవేట	,,	నెయ్యలు
కో. 49	బోయపాడు	మూరాడ రామయ్య	బోయపాడు	యలమంచిలి	,,	70	చేపలవేట	,,	ఓడబలిజ
కో. 50	కళింగపట్నం	మైటిపిల్లి అదెప్ప	బందరువానిపేట	శ్రీకాకుళం	శ్రీకాకుళం	62	,,	,,	,,
కో. 51	వంతరాం	సొల్లంగి గవరయ్య	వంతరాం	బొబ్బిలి	విజయనగరం	52	,,	4వ తరగతి	పల్లీలు
కో. 52	బొబ్బిలి	1. ఆకేటి అప్పలస్వామి	బొబ్బిలి	,,	,,	50	,,	లేదు	నెయ్యలు

సంకేతం	కేంద్రం	వ్యవహర్త పేరు	జన్మస్థలం	తాలూకా	జిల్లా	వయస్సు	ముఖ్యవృత్తి	చదువు	కులం
		2. గలకట్ల లక్ష్మయ్య	బొబ్బిలి	బొబ్బిలి	విజయనగరం	55	చేపలవేట	లేదు	గోలాలు
		3. కంచి పెంటయ్య	,,	,,	,,	45	,,	,,	బెస్త
కో. 53	పీతానగరం (వౌపాడ)	బచ్చల అప్పన్న	పీతానగరం	టెక్కలి	శ్రీకాకుళం	75	వ్యవసాయం ఉ.వృత్తి చేపలవేట	,,	అగ్నికులక్షత్రియ
కో. 54	బారువా	గూడెం తపిటయ్య	మంచినీళ్ళపేట		,,	60	,,	,,	,,

తెలంగాణా జిల్లాలు

సంకేతం	కేంద్రం	వ్యవహర్త పేరు	జన్మస్థలం	తాలూకా	జిల్లా	వయస్సు	ముఖ్యవృత్తి	చదువు	కులం
తె. 1	గద్వాల	అంబోజుబాసన్న	గద్వాల	గద్వాల	మహబూబ్‌నగర్	70	చేపలవేట	లేదు	ముత్తరాసు
తె. 2	వనపర్తి	1. సింగరం రంగయ్య	వనపర్తి	వనపర్తి	,,	45	,,	,,	బెస్త
		2. సంగం బాలయ్య	,,	,,	,,	50	,,	,,	,,
తె. 3	మహబూబ్‌నగర్	బోదాల పెంగయ్య	మహబూబ్‌నగర్	మహబూబ్‌నగర్	,,	55	,,	,,	,,
తె. 4	షాద్‌నగర్	గంగన్జొల్ల జంగమయ్య	ఫరూక్‌నగర్	షాద్‌నగర్	,,	50	,,	,,	,,
తె. 5	ఇబ్రహీంపట్నం	బొడ్డె యాదయ్య	ఇబ్రహీంపట్నం	ఇబ్రహీం పట్నం	కె.వి. రంగారెడ్డి	50	,,	,,	,,
తె. 6	హైదరాబాద్	గాజులబోయిన పెదమొగలయ్య	సికిందరాబాద్	హైదరాబాద్	హైదరాబాద్	70	,,	,,	,,
తె. 7	ఖానాపూర్	బూడాల గెండయ్య	ఖానాపూర్	,,	,,	50	,,	,,	,,
తె. 8	మేడిచేల్	నడిపెపోల్ల పోసయ్య	మేడిచెల్	మేడిచెర్	కె.వి. రంగారెడ్డి	50	,,	,,	ముత్తరాసు
తె. 9	సంగారెడ్డి	యం. రాధయ్య	సంగారెడ్డి	సంగారెడ్డి	మెదక్	60	,,	,,	బెస్త
తె. 10	అందోల్	బెస్త దానయ్య	జోగిపేట	అందోల్	,,	60	,,	,,	ముత్తరాసు
తె. 11	సిద్దిపేట	బజ్జి నరసింహులు	సిద్దిపేట	సిద్దిపేట	,,	55	,,	,,	బెస్త
తె. 12	మెదక్	కొత్తోల్ల బాలనరసయ్య	మెదక్	మెదక్	,,	45	,,	,,	పరికెటోల్లు
తె. 13	కల్లెంపేట	సింగీతం దుర్గయ్య	కల్లెంపేట	ఎల్లారెడ్డి	నిజామాబాద్	45	,,	,,	బోయ
తె. 14	నిజాంసాగర్	పినగెండయ్య	అచ్చంపేట	బాన్సువాడ	మెదక్	45	ఉపవృత్తి వ్యవసాయం	,,	,,

సంకేతం	కేంద్రం	వ్యవహర్త పేరు	జన్మస్థలం	తాలూకా	జిల్లా	వయస్సు	ముఖ్యవృత్తి	చదువు	కులం
తె. 15	కామారెడ్డి	బొడ్డు బాలయ్య	కామారెడ్డి	కామారెడ్డి	నిజామాబాద్	60	చేపలవేట	లేదు	బెస్త
తె. 16	బాన్సువాడ	పసుపుల చిన్నబోయి	దుర్కి	బాన్సువాడ	,,	50	,,	,,	గూన్లోళ్ళు
తె. 17	నిజామాబాద్	చిల్క శాయన్న	నిజామాబాద్	నిజామాబాద్	,,	60	,,	,,	,,
తె. 18	ఆర్మూర్	బొమ్మ పోశన్న	ఆర్మూర్	ఆర్మూర్	,,	50	,,	,,	,,
తె. 19	భైన్సా	బట్టు బూమన్న	భైన్సా	మధోల్	ఆదిలాబాద్	60	,,	,,	,,
తె. 20	ఆదిలాబాద్	పోకల రాజబాయి	ఆదిలాబాద్	ఆదిలాబాద్	,,	55	,,	,,	,,
తె. 21	నిర్మల్	పీతల నరసయ్య	నిర్మల్	నిర్మల్	,,	55	,,	,,	,,
తె. 22	జగిత్యాల	కల్లూరి లింగయ్య	జగిత్యాల	జగిత్యాల	కరీంనగర్	50	,,	,,	బెస్త
తె. 23	మానేరు ప్రాజెక్టు	చింతకింది లక్ష్మయ్య	గంభీరావుపేట	సిరిసిల్లా	,,	55	లేబర్ ముఖద్దం	,,	,,
తె. 24	మంతెన	పోలరాయల్లు	మంతెన	మంతెన	,,	60	,,	,,	,,
తె. 25	కరీంనగర్	దేశబోయిన వెంకయ్య	కరీంనగర్	కరీంనగర్	,,	60	,,	,,	,,
తె. 26	ములుగ్ (రామప్పచెరువు)	వన్న బచ్చన్న	ములుగ్	ములుగ్	వరంగల్	55	చేపలవేట	లేదు	ముత్తరాసు
తె. 27	వరంగల్	అన్నాసు కోమరయ్య	వరంగల్	వరంగల్	,,	60	,,	,,	బెస్త
తె. 28	నర్సంపేట (పాకాలచెరువు)	మేదరబోయిన రామయ్య	నర్సంపేట	నర్సంపేట	,,	70	,,	,,	,,
తె. 29	మహబూబాబాద్	డోలి యెల్లయ్య	మహబూబాబాద్	మహబూబాబాద్	,,	50	,,	4వ తరగతి	,,
తె. 30	జనగామ	సేలం నరసయ్య	జనగామ	జనగామ	,,	65	,,	3వ తరగతి	,,
తె. 31	భువనగిరి	పూస వెంకట్రామయ్య	భువనగిరి	భువనగిరి	నల్లగొండ	65	,,	లేదు	,,
తె. 32	నల్లగొండ	గంగాల రాములు	చెందలపల్లి	నల్లగొండ	,,	50	చేపలవేట ఉ.వృత్తి కోళ్ళ వ్యా.	6వ తరగతి	,,
తె. 33	దిండిప్రాజెక్టు	గుంటి రాములు	దిండి	దేవరకొండ	,,	50	చేపలవేట	లేదు	,,
తె. 34	దేవరకొండ				,,				
తె. 35	మూసిప్రాజెక్టు	ఎంపాటి చెంగయ్య	మూసిక్యాంప్ (సూర్యాపేట తా.)	మిర్యాలగూడ	,,	50	,,	,,	,,
తె. 36	సూర్యాపేట	కోల లచ్చయ్య	సూర్యాపేట	సూర్యాపేట	,,	55	,,	,,	ముత్తరాసు
తె. 37	ఖమ్మంమెట్టు	ముంగి వీరయ్య	ఖమ్మం	ఖమ్మం	ఖమ్మం	60	,,	,,	బెస్త

సంకేతం	కేంద్రం	వ్యవహర్త పేరు	జన్మస్థలం	తాలూకా	జిల్లా	వయస్సు	ముఖ్యవృత్తి	చదువు	కులం
తె. 38	పాలేరు	పందసబోయిన మదారు	పెద్దావలపల్లి (మిర్యాలగూడ తా.)	ఖమ్మం	ఖమ్మం	67	చేపలవేట ఉ.వృత్తి వ్యవసాయం	లేదు	ముత్తరాసు
తె. 39	యల్లందు	ఆనందేపి లింగమయ్య	యల్లందు	యల్లందు	,,	55	చేపలవేట	,,	బెస్త
తె. 40	వైరాప్రాజెక్టు	షేక్ ఖాసింసాహెబ్	వైరా	మధిర	,,	45	,,	,,	దూదేకుల
తె. 41	భద్రాచలం	పెనుబోతు సూర్యనారాయణ	యానాం (కాకినాడ తా.) తూ_గో. జి.	భద్రాచలం	,,	50	,,	,,	పల్లీలు

రాయలసీమ జిల్లాలు

సంకేతం	కేంద్రం	వ్యవహర్త పేరు	జన్మస్థలం	తాలూకా	జిల్లా	వయస్సు	ముఖ్యవృత్తి	చదువు	కులం
రా. 1	ఊరందూరు	మానికల బత్తెయ్య	యానాదిపాలెం	కాళహస్తి	చిత్తూరు	30	వ్యవసాయం ఉ.వృత్తి చేపలవేట	లేదు	యానాది
రా. 2	కాళహస్తి	1. అయిదాల వెంకటసుబ్బయ్య	కాళహస్తి నాటారు	,,	,,	35	,,	లేదు	పర్వతరాజు
		2. మానికల బత్తెయ్య	ఊరందూరు	,,	,,	30	వ్యవసాయం ఉ.వృత్తి చేపలవేట	,,	యానాది
రా. 3	నారాయణవనం	(ఇచ్చట ప్రస్తుతం పరిశ్రమలేదు)							
రా. 4	పుత్తూరు	1. తుపాకిల మారడు	కోడించేడు	పుత్తూరు	,,	32	చేపలవేట	,,	ఎల్లోళ్ళు
		2. జంపల గురవయ్యనాయుడు	నారాయణవనం	,,	,,	49	,,	,,	బెస్త
రా. 5	పాకాల								
రా. 6	సదుం	కోటకింద చిన్నబ్బ	సదుం	పుంగనూరు	,,	57	వలలల్లకం ఉ.వృత్తి చేపలవేట	,,	వాల్మీకి
రా. 7	మదనపల్లి	1. ముత్తరాసి వెంకటప్ప	మదనపల్లి	మదనపల్లి	,,	55	వ్యవసాయం ఉ.వృత్తి చేపలవేట	,,	,,
		2. నారాయణప్ప	,,	,,	,,	36	,,	,,	బెస్త

సంకేతం	కేంద్రం	వ్యవహర్తపేరు	జన్మస్థలం	తాలూకా	జిల్లా	వయస్సు	ముఖ్యవృత్తి	చదువు	కులం
తా. 8	కలికిరి	1. ఖాసిం సాహెబ్	కలికిరి	వాయల్పాడు	చిత్తూరు	50	వలల్లకం ఉ.వృత్తి చేపలవేట	,,	దూదేకుల
		2. మక్కినేని కొండప్ప	పాలెం	,,	,,	49	చేపలవేట	,,	బోయ
		3. కోటకింద చిన్నబ్బ	పదుం (పుంగనూరు తా.)	,,	,,	57	వలల్లకం ఉ.వృత్తి చేపలవేట	,,	వాల్మీకి
తా. 9	పాలెం	మక్కినేని కొండప్ప	పాలెం	,,	,,	49	వ్యవసాయం ఉ.వృత్తి చేపలవేట	,,	బోయ
తా. 10	రాజంపేట	యం. సుబ్బన్న	తాళ్ళపాక	రాజంపేట	కడప	36	,,	5వ తరగతి	,,
తా. 11	తాళ్ళపాక	యం. సుబ్బన్న	,,	,,	,,	36	,,	,,	,,
తా. 12	సిద్ధవటం	శ్రీకంఠం వేంకటనరసయ్య	సిద్ధవటం	సిద్ధవటం	,,	55	చేపలవేట	7వ తరగతి	బెస్త
తా. 13	కడప	1. గువా నరసింహులం	బెసపల్లి (రాజంపేట తా.)	కడప	,,	40	,,	లేదు	,,
		2. తిరుమలశెట్టి పెంచలయ్య	కడప	,,	,,	30	,,	,,	యానాది
తా. 14	గంగవరం	చింతకాయల వెంకటన్న	గంగవరం	కమలాపురం	,,	30	,,	4వ తరగతి	బెస్త
తా. 15	ఓబులరెడ్డిపేట	పామంచి యల్లయ్య	కుచ్చుపాక	ప్రొద్దుటూరు	,,	60	వ్యవసాయం ఉ.వృత్తి చేపలవేట	లేదు	,,
తా. 16	బద్వేల్	చింతలయల్లయ్య	బద్వేల్	బద్వేల్	,,	60	,,	,,	,,
తా. 17	అనిమెల	1. కుమ్మొద్దు బోరోది	అనిమెల	కమలాపురం	,,	50	రేగులపంట ఉ.వృత్తి చేపలవేట	,,	ముత్తరాసు
		2. చింతకాయల వెంకటన్న	గంగవరం	,,	,,	30	,,	,,	బెస్త
తా. 18	వేంపల్లి	1. ఇండ్ల గంగన్న	వేంపల్లి	పులివెందల	,,	32	,,	,,	యానాది
		2. అల్లి బాలగురప్ప	,,	,,	,,	30	,,	,,	ముత్తరాసు

సంకేతం	కేంద్రం	వ్యవహర్త పేరు	జన్మస్థలం	తాలూకా	జిల్లా	వయస్సు	ముఖ్యవృత్తి	చదువు	కులం
రా. 19	తూపల్లె	షేక్ కమాలుద్దీన్ సాహేబ్	తూపల్లె	పులివెందల	కడప	35	చేపలవేట	లేదు	సాయిబులు
రా. 20	ముత్యాలచెరువు	కే. వెంకటప్ప	ముత్యాలచెరువు	కదిరి	అనంతపురం	50	,,	,,	నాయనవాళ్ళు
రా. 21	కదిరి	బచ్చిన లింగప్ప	కదిరి	,,	,,	50	,,	,,	బెస్త
రా. 22	వూగుట్టపల్లి	బెస్త వెంకటప్ప	బుక్కపట్నం	పెనుగొండ	,,	45	,,	,,	,,
రా. 23	బుక్కపట్నం	బెస్త వెంకటప్ప	,,	,,	,,	45	,,	,,	,,
రా. 24	ధర్మవరం	1. అరిగెల భీమప్ప	ధర్మవరం	ధర్మవరం	,,	65	,,	,,	,,
		2. కె. దురగన్న	,,	,,	,,	35	,,	,,	వాల్మీకి
రా. 25	సింగనమల	1. దాదినేని నారాయణప్ప	సింగనమల	అనంతపురం	,,	50	,,	,,	బెస్త
		2. తలారి బాలన్న	,,	,,	,,	40	,,	,,	బోయ
రా. 26	ముదినేపల్లి				,,				
రా. 27	గుత్తి	కోడేటి వెంకటప్ప	గుత్తి	గుత్తి	,,	50	,,	,,	బెస్త
రా. 28	పత్తికొండ	బెస్త లక్ష్మన్న	పత్తికొండ	పత్తికొండ	కర్నూలు	50	,,	,,	,,
రా. 29	కందుకూరు	తలారి రాముడు	కందుకూరు	ఆదోని	,,	30	వ్యవసాయం ఉపవృత్తి చేపలవేట	,,	బోయ
రా. 30	రాపూరు	యాపమాను ఆదెప్ప	రాపూరు	,,	,,	35	చేపలవేట	,,	బెస్త
రా. 31	సుంకేసుల	బెస్త వెంకటన్న	కుంతలపాడు	కర్నూల్	,,	45	,,	,,	,,
రా. 32	కర్నూలు				,,				
రా. 33	రాజోలు	క్రరెన్న	రాజోలు	,,	,,	55	,,	,,	తెలుగోళ్ళు
రా. 34	నంద్యాల	అక్కలబోయి రంగస్వామి	నంద్యాల	నంద్యాల	,,	70	,,	,,	బెస్త
రా. 35	కంభం	ముత్తరాసు రంగన్న	కంభం	గిద్దలూరు	ప్రకాశం	50	,,	,,	ముత్తరాసు
రా. 36	మార్కాపురం	గోగు యెలగొండు	వేములకోట	మార్కాపురం	,,	70	,,	,,	,,

గమనిక : రా-35 కంభం, రా-36 మార్కాపురం కేంద్రాలు వెనుకటి కర్నూలు జిల్లాలోనివి. ప్రకృతం ప్రకాశం జిల్లాలో చేర్చబడ్డవి. కోశనిర్మాణసందర్భంలో ఈ కేంద్రాలలో సేకరించిన సామగ్రి రాయలసీమ విభాగంకిందనే ప్రదర్శించబడింది.

పర్యటన కేంద్రాలు - సంకేత వివరాలు

కోస్తా ప్రాంతం

సంకేతం	కేంద్రం	సంకేతం	కేంద్రం	సంకేతం	కేంద్రం
కో. 1	పులింజేరి కుప్పాం	కో. 19	పొందుగల	కో. 37	తాళ్ళరేవు
కో. 2	బోలింగాలపేట	కో. 20	నాగార్జునసాగర్	కో. 38	కాకినాడ
కో. 3	తడ	కో. 21	నందిగామ	కో. 39	పూడిమడక
కో. 4	ఈపూర్	కో. 22	విజయవాడ	కో. 40	యలమంచిలి
కో. 5	రామచంద్రాపురం	కో. 23	నాగాయలంక	కో. 41	అమ్మసింగి
కో. 6	తమ్మలపెంట	కో. 24	మచిలీపట్నం	కో. 42	కొండకర్ల
కో. 7	రామాయపట్నం	కో. 25	సున్నాంపూడి	కో. 43	వాడరేవు
కో. 8	మోపాడు	కో. 26	జంగంపాడు	కో. 44	గంగవరం
కో. 9	కందుకూరు	కో. 27	చటకాయ	కో. 45	విశాఖపట్నం
కో. 10	మదనూర్	కో. 28	ఆకివీడు	కో. 46	చిన్నప్పాద
కో. 11	ఈతముక్కల	కో. 29	ఏలూరు	కో. 47	భీమునిపట్నం
కో. 12	అల్లూర్ కొత్తపట్నం	కో. 30	పీచుపాలెం	కో. 48	వడ్డాది
కో. 13	పెదగంజాం	కో. 31	నర్సాపూర్	కో. 49	బోయపాడు
కో. 14	చినగంజాం	కో. 32	పాలకొల్లు	కో. 50	కళింగపట్నం
కో. 15	చీరాల	కో. 33	పోలవరం	కో. 51	వంతరాం
కో. 16	నిజాంపట్నం	కో. 34	ధవళేశ్వరం	కో. 52	బొబ్బిలి
కో. 17	కారంచేడు	కో. 35	సఖినేటిపల్లి	కో. 53	నౌపాడ
కో. 18	గుంటూరు	కో. 36	యానాం	కో. 54	బారువా

తెలంగాణం జిల్లాలు

సంకేతం	కేంద్రం	సంకేతం	కేంద్రం	సంకేతం	కేంద్రం
తె. 1	గద్వాల	తె. 15	కామారెడ్డి	తె. 29	మహబూబాబాద్
తె. 2	వనపర్తి	తె. 16	బన్స్వాడ	తె. 30	జనగాము
తె. 3	మహబూబ్‌నగర్	తె. 17	నిజమాబాద్	తె. 31	భువనగిరి
తె. 4	షాద్‌నగర్	తె. 18	అర్మూర్	తె. 32	నల్గొండ
తె. 5	ఇబ్రహీంపట్నం	తె. 19	భైంసా	తె. 33	దిండిప్రాజెక్ట్
తె. 6	హైదరాబాద్	తె. 20	అదిలాబాద్	తె. 34	దేవరకొండ
తె. 7	ఖానాపూర్	తె. 21	నిర్మల్	తె. 35	మూసిప్రాజెక్ట్
తె. 8	మేడిచల్	తె. 22	జగత్యాల	తె. 36	సూర్యాపేట
తె. 9	సంగారెడ్డి	తె. 23	మానేరుప్రాజెక్ట్	తె. 37	ఖమ్మం
తె. 10	అంధోల్	తె. 24	మంతెన	తె. 38	పాలేరు
తె. 11	సిద్దిపేట	తె. 25	కరీంనగర్	తె. 39	యల్లందు
తె. 12	మెదక్	తె. 26	ములంగ్	తె. 40	వైరా
తె. 13	కల్లెంపేట	తె. 27	వరంగల్	తె. 41	భద్రాచలం
తె. 14	అచ్చంపేట-నిజాంసాగర్	తె. 28	నర్సంపేట		

రాయలసీమ జిల్లాలు

రా. 1	ఊరందూరు	రా. 13	కడప	రా. 25	సింగనమల
రా. 2	కాళహస్తి	రా. 14	గంగవరం	రా. 26	ముదినేపల్లి
రా. 3	నారాయణవనం	రా. 15	ఓబులరెడ్డిపేట	రా. 27	గుత్తి
రా. 4	పుత్తూరు	రా. 16	బద్వేలు	రా. 28	పత్తికొండ
రా. 5	పాకాల	రా. 17	అనిమెల	రా. 29	కందుకూరు
రా. 6	సదుం	రా. 18	వేంపల్లి	రా. 30	రాంపూరు
రా. 7	మదనపల్లి	రా. 19	తూపల్లె	రా. 31	సుంకేసుల
రా. 8	కలికిరి	రా. 20	ముత్యాలచెరువు	రా. 32	కర్నూల్
రా. 9	పాలెం	రా. 21	కదిరి	రా. 33	రాజోలు
రా. 10	రాజంపేట	రా. 22	పూగుట్టపల్లి	రా. 34	నంద్యాల
రా. 11	తాళ్ళపాక	రా. 23	బుక్కపట్నం	రా. 35	కంభం
రా. 12	సిద్దోటం	రా. 24	ధర్మవరం	రా. 36	మార్కాపురం



ఆంధ్రప్రదేశ్
ఆదిలాబాద్
నిజామాబాద్
కరీంనగర్
మెదక్
వరంగల్
ఖమ్మం
నల్గొండ
మహబూబ్‌నగర్
గుంటూరు
కృష్ణ
పశ్చిమ గోదావరి
తూర్పు గోదావరి
కర్నూలు
ప్రకాశం
అనంతపురం
కడప
చిత్తూరు
తమిళనాడు

ప్రధాన సంకేత వివరణ

ఇం. = ఇంగ్లీషు

ఉ. = ఉచ్చారణభేదం (-భేదాలు)

ఏ. = ఏకవచనం

కో. = కోస్తాజిల్లా

క్రి. = క్రియాపదం

చూ. = చూడు

తె. = తెలంగాణా

పర్యా. = పర్యాయపదం

బ. = బహువచనం

రా. = రాయలసీమ

రూ. = రూపాంతరం (రూపాంతరాలు)

వి. = విశేష్యం

విణ. = విశేషణం

సం. = సంస్కృతం

హిం. = హిందూస్తానీ

[< >] చారిత్రక నిష్పత్తి సూచనకు గుర్తు; మొన వైపున్న రూపం అర్వాచీనం (నిష్పన్నం) రెండోవైపున్నది ప్రాచీనం (మూలరూపం).

రేఖా చిత్రాల పట్టిక

క్రమ సంఖ్య	చిత్రం	పుట
1.	వల-వల అల్లకం	401
	వల అల్లకం పరికరాలు	401
2.	ఇరగవల (ఇరగాల)	402
3.	ఈడ్పువల	402
4.	ఉండాల	402
5.	ఊసవల	403
6.	ఎత్తాల	403
7.	ఏడెవల లేక గుండువల	403
8.	ఒడ్డివల 1 వడ్డివల	404
9.	కండ్లవల	404
10.	కండెలాల	404
11.	కొంటివల	404
	కండెలాల	405
12.	గిడసవల	405
13.	గిడసవల	405
	గిడసవల-తోక	406
	గుండాల	406
14.	దర్పుగుండాల	406
15.	బురుపోల (లేదా) బురుపుడు గుండాల	406
16.	తేలువల	406
17.	దొబ్బుడాల	407
18.	పక్క-దేవు వల	407
19.	పాండివల	407
20.	మడివల	408
21.	రావనాల (రావనావల)	408
22.	విసురువల	408
23.	తోపెల (విసురుజాతివల)	409
24.	ఉల్లటిరాయి	409
25.	పిమ్మెటిరాయి	409
26.	టిల్లకట్లు	409
27.	వంట కట్లు (రంగుకట్లు)	409
28.	కట్టలు	410
29.	జిల్లేడు బెండు	410

క్రమ సంఖ్య	చిత్రం	పుట
30.	కార్క్	410
31.	కార్క్-ఫ్లోటు	410
32.	రబ్బరుఫ్లోట్	410
33.	జీలుగుబెండుతెప్ప	410
34.	ముల్లు మొత్తుకచెక్క-తెప్ప	410
35.	రబ్బరుబెండు	411
36.	ఫోలోథిన్ ఫ్లోట్స్	411
37.	రష్యన్‌ఫ్లోట్స్	411
38.	థర్మకోల్ ఫ్లోట్	411
39.	రబ్బరుపోర్సు	411
40.	ములగబెండు	412
41.	తిప్పిడి (కదురువిళ్ళ)	412
42.	తొగరుపట్టి	412
43.	పెద్ద వలపాక	413
44.	ఊత (ఊడు)	413
45.	తిర్రి	413
	తిర్రి	414
46.	పింగితం	414
47.	ఎత్తిడి	414
48.	తట్టడ-ఎత్తిలి	414
49.	గోరెఎత్తిలి-తక్కిడిఎత్తిలి	415
50.	పుల్లఎత్తిలి	415
51.	కొడిమె	415
52.	అసుకొడుమ	415
53.	రెండాసులకొడమ	416
54.	గూడ	416
55.	బొందగూడ	416
56.	పీతలగూడు	416
57.	ఏటితడక	417
58.	గారి	417
59.	కొడమ	417
	మావు	417
60.	చిటామావు	418

క్రమ సంఖ్య	చిత్రం	పుట
61.	పందిరిమావు లేక ములుగుబాముల మావు	418
62.	బెండ - ములుగుపాములమావు	418
63.	వెదురుమావు	418
64.	గాలం (భాగాలు)	419
65.	దువ్వగాలం	419
66.	దామెరగాలం	419
67.	పెద్దగాలం (ఉలవకమ్మి)	420
	ఇసల్దిగ్గలు - ఏటితడక	420
68.	మరగాలం (తిరుగుడుగాలం)	421
69.	విసురుగాలం	421
70.	చిక్కం	421
71.	కమ్మగుల్ల	421
72.	జంగిడ	422
73.	చేపలబుట్ట	422
74.	చేతిబుట్ట	422
75.	గంప	422
76.	తట్ట	422
77.	బుట్ట	422
78.	కొబ్బరిబురిక	423
	బుంగ	423
89.	దామెర - తాడు లేక గాలం	423
	గోల్డబ్బా (ఎగుమతి సాధనం)	423
80.	బుర్రలు	424
81.	తెప్ప - భాగాలు	424
	తెప్ప - భాగాలు	425
	తెప్ప - తెరచాప	426
82.	పొన్కుతెప్ప	426
83.	బెండు తెప్ప (జీలుగు)	427
	విసురుగేలాం	427
84.	లాంతరుతెప్ప	427
	తెప్ప - తెరచాప	428
85.	జమ్ముతెప్ప	428
	జమ్ముతెప్ప	428
86.	తాటితొట్టి	429
	చెక్కలు	429
87.	సంగడి లేదా (షికార్లకూ, పంట ఇతర వస్తువుల రవాణాకు)	429
	సంగడి దోనె	430
88.	బల్లకట్టు	430
89.	దోనె	430
	దోనె	431
90.	ముక్కుదోనె (పైభాగం)	431
	ముక్కుదోనె (పక్కభాగం)	431
	ముక్కుదోనె తెరచాప	432
91.	ఏకకడిదోనె	432
92.	కొనదోనె	432
93.	నావ	433
	నావ	433
94.	వేటనావ-డింగి	433
	వేటనావ-తెరచాప	434
95.	పడవ పైభాగాలు	435
	పడవ అడుగు భాగాలు	435
	పడవ తెరచాప	435
	ముక్కంకట్టు (లంగరు)	436
	కల్లుపడి (లంగరు)	436
	పన (లంగరు)	437
96.	వేటపడవ	437
97.	వంతుపడవ	437
98.	పెద్దొలపడవ	438
99.	సవారిపడవ	438
100.	తెడ్డు	439
101.	తీతకోల	439
102.	వసలాకోల	439
103.	ఏకండికోల	439
104.	కత్తవ	439
105.	కోల (బారువ)	440
106.	టక్క	440
107.	తొరపడం	441
108.	ఉలి	441
109.	గోరులి	441
110.	సాయిమేకు	441

క్రమ సంఖ్య	చిత్రం	పుట
111.	తెగులి	441
112.	ఏతులి	441
113.	పెద్దరవాతి	441
114.	చిన్నరవాతి	441
115.	తెగిసేనాం	441
116.	కవిరిచిప్ప	441
117.	తాటచిప్ప	441
118.	కవిలి	441
119.	గిలిమీటి	442
120.	తుక్కసబేలు	442
121.	రంపం	442
122.	అర్థరంపం	442
123.	కాళింజిబద్ద	443
124.	కొంకికత్తి	443
125.	పారోడి (దోనెపార)	443
126.	తాబేలుపొనక	443
127.	జేగురుకమ్మ	444
128.	కప్పిరి	444
129.	మూతగూడ (టోపి)	444
130.	పందుమీను	445
131.	సుగ్గులతుబొంతు	445
132.	కీసాంగొరక	445
133.	కరంతి	446
134.	ఈసుపిట్ట	446
135.	బండిగులివింద	446
136.	పందివరక	446
137.	పార	447
138.	తోలిపార (తోలుపార)	447
139.	సూదిచందన	447
140.	అంబటకత్తి	448
141.	సూర	448
432.	వంజరం	448
143.	సొరంగి, తెల్లసొరంగి, అరిటికి	449
144.	ఇసుకదొందు	449
145.	బొమ్మిడాయి	449
146.	మట్ట	450
147.	పూలమట్ట	450
148.	మూత	450
149.	సావడ	451
150.	గొరస	451
151.	మాగజెల్ల	451
152.	కచ్చిలి	452
153.	మీసాలమాగ	452
154.	అదలాం	452
155.	సూకుజెల్ల	453
156.	జెర్రిపోతు	453
157.	చారల జెర్రిపోతు	453
158.	గోపరంగు	454
159.	ఎంగళ్ళు	454
160.	జల్లగు	454
161.	పాలబొంత	455
162.	పెద్దపొరవ	455
163.	మంగలికత్తి	455
164.	వాలగ	455
165.	ఇంగిలి	456
166.	మార్పుగాడు	456
167.	మార్పు	456
168.	బొచ్చె	456
169.	తల్లమాగ	457
170.	ఒలగిరిచేకి	457
171.	ఒలగిరిచేకి	458
172.	ఒలగిరిచేకి	458
173.	వంజు	459
174.	రాతిజెల్ల	459
175.	పాముచేప	459
176.	ఆబోతు	459
177.	స్రొ	460
178.	మట్టిజెల్ల	460
179.	గున్నస్రొ	460

వృత్తిపదకోశం - 3

మత్స్య పరిశ్రమ

అ

అకిన్‌పార (**Chorinemus. Lysan**): రూ. ఆకన పార; పర్యా. చూ. తోలుపార; వీటిని 'Leather Jackets' అంటారు. 'పార' జాతికి చెందిన చేపలు సముద్రంలో వుంటాయి. తింటారు. ఈ చేపలు ఆగస్టు నెలనుండి జనవరి నెలవరకు దొరుకుతాయి. ఇరగవల, పెద్దవల, అలివివల, ఒడ్డివల, కిలివల, మురవల, మడివలలతో పడతారు. చిన్న చేపలు, రొయ్యలు, నత్తలు, నాచు వీటి ఆహారం. విశాఖపట్నం, పూడిమడక, ఉప్పాడ, గంజాం, భీమునిపట్నాలలో దొరుకుతాయి. 6 లేక 8 పెద్దబూడిద రంగుచుక్కలు శరీరం పక్కభాగాన వుంటాయి. చేప పెద్దదిగ పెరుగుతుంది (కో. 45, 46, 47).

అక్కగారి జాతర: పర్యా. అక్క దేవతల మొక్కుబడి. ఈమె జాలరుల కుల దేవత. కాలహస్తిలో అగ్రహారం అనే ప్రదేశంలో ఈమె ఆలయం ఉంది. చెరువులలో లాభం వస్తే జాతర చేస్తారు. నష్టంవస్తే ఆయేడు జాతర మానేస్తారు. ప్రతి సంవత్సరం వయ్యాసి-వైశాఖ-మాసంలో ఆఖరు వారం ఈ జాతర జరుపుకుంటారు (కో. 49, 50, 51).

అక్కదేవతల మొక్కుబడి: పర్యా. చూ. అక్కగారి జాతర. వేటకు నావలో వెళ్ళి, వంద ఖర్చు చేసి, పోతులు నరికి, పప్పన్నం తింటారు. సముద్రం దగ్గర ఈ పనిచేస్తారు. ఇది జాలరులలో ఒక కులం వాళ్ళకు పండుగ అంటారు (కో. 16).

అక్కదేవతలు: జాలర్ల కులదేవతలు; కొత్త వలలను సముద్రంలోనికి తీసుకు వెళ్ళేటప్పుడు అక్కదేవతలకు యేటలు కోసి పూజలు చేస్తారు (కో. 7).

అక్కుచేప (**Thynnichthys Sandkhol**): శరీరం వెండి రంగులోవుండి, తల ఊదా రంగులో వుండే ఒక రకంచేప. ఒకటిన్నర అడుగుల పొడవుదాకా పెరుగుతుంది. కడుపు భాగం గుండ్రంగా వుండగా తలమాత్రం కొద్దిగా అవమబడి వుంటుంది. అడుగు దవడ ప్రక్కన చిన్న చర్మపుపొర అంచు గుదం రెక్కకూ. వీపులో కణ్ణుమధ్య చిన్నవీపు రెక్క పొలుసులను కలిగివుంటుంది. క్రిష్ణా, గోదావర్లలో దొరుకుతుంది (కో. 21-38).

అక్కుజెల్ల (**Pseudeutropius Atherinoides**): శరీరం పొడవుగను, పక్కల కదనుబడి వుండి తల సన్నని చర్మంతో కప్పబడి వుంటుంది, కళ్ళు పెద్దవి. పై దౌడ కొద్దిగా పెద్దది. 8 మీసాలు, ఒక జత ముక్కుపైననూ, ఒక జత పై దౌడకూ రెండు జతలు అడుగు దౌడకూ ఉంటాయి. వీపు రెక్క చిన్నదిగా ఉండి ఒక ముల్లుంటుంది. పక్క రెక్కముల్లు, వీపు రెక్కముల్లుకన్న బలంగా ఉంటుంది. తోక రెక్క చీలికగానూ, గుదం రెక్క పొడవుగాను ఉంటాయి. వీపు వెండి రస మిశ్రమమగు ఆకుపచ్చ రంగులో వుండి నల్లని చుక్కలు, 4-5 చారలు కిందిపక్క భాగం ఏర్పడతాయి. ముకుడు, వీపు రెక్క ముందుభాగం నల్లగా ఉంటుంది. మంచి నీటిలో ఉంటుంది. 5 అంగుళాలు పెరుగుతుంది. తింటానికి రుచిగా వుంటుంది (కో. 21-38).

అక్కురాతి (**Ambassis Nama**): పర్యా. కట్టు చేప, నునాసిపరిక, పూసపరిక, కొలతల. సముద్రంలోనే కాకుండా మంచి నీళ్ళల్లోకూడా జీవించే ఒక రకం చేప. సాధారణంగా ఆరు అంగుళాల పొడవుండి, పసుపు లేక బూడిదరంగు శరీరాన్ని కలిగి వుంటుంది. శరీరం మీద తెల్లటి మచ్చలూ, రెక్కలముళ్ళ మొదట్లో నల్లటి మచ్చలూ వుంటాయి. పల్చగా ఉండడం వల్ల మాంసం తక్కువగా వుంటుంది. ఉప్పులేకుండా ఎండ

బెట్టుకుని పేదవాళ్ళు తింటారు. కొన్నిచోట్ల ఎరువుగాకూడా వాడుతారు (కో. 48, 49, 51, 52).

అక్కగొలుసు: పరమాని గెడ పైభాగంలో గొలుసువలె తయారుచేసిన తాడు. తాడును లాగడానికి దీనిని ఉపయోగిస్తారు (కో. 4).

అగ్గి: రూ. అగ్ని; ఎండ ఎక్కువగా ఉంటే అగ్గి జాత్తిగా కాత్తుంది అంటారు (కో. 23).

అగ్గితాడు: చూ. అగ్నితాడు (కో. 7, 9, 38).

అగ్గిన్తాడు: రూ. చూ. అగ్నితాడు (తె. 20, 21).

అగ్గిరి: రూ. చూ. ఒగ్గిర (తె. 14).

అగ్గిరితాడు: ఉ. అగ్గరితాడు, అగ్గిర్తాడు; రూ. చూ. ఒగ్గిరతాడు (తె. 14; రా. 23).

అగ్నికులక్షత్రియులు: పర్యా. పల్లీలు, పల్లెకాపులు, పల్లెకార్లు, మర్కాళ్ళ-చేపలు పట్టే జాతివారు. పడవను తయారుచేయడం, మరమ్మత్తులు చేయడం వీరికి తెలుసు. కాలవలపై పడవ రవాణా వ్యాపారంలోకూడ పాల్గొంటారు. చేపల అమ్మకంలో కూడా పాల్గొంటారు (కో. 6, 15, 16, 22, 26, 28, 30-32, 35, 36, 38, 44).

అగ్నితాడు: ఉ. అగ్నిదాడు; రూ. అగ్గితాడు, అగ్గిన్తాడు; పర్యా. ఒగ్గిరతాడు, పూసతాడు- వలపైభాగాన చుట్టూ కర్రలకు లోపలివైపున వున్నతాడు. దీనికి నూలు తాళ్ళు లేదా నైలాన్ తాళ్ళు వాడుతారు. తోపాల, ఏడెవల, పూసలోల, నైలాన్‌వల, రొయ్యల్తోపెల మొదలయిన వలలలో ఉంటుంది (తె. 19-21).

అగ్గేనం: తూర్పుకు దక్షిణానికి మధ్యగలమూల, < ఆగ్నేయం.

అంకదేవర: కొత్తవలలు వేసేటప్పుడు ఆదివారం మంచిరోజు చూసుకొని ముందుగా ఆ దేవరకు నైవేద్యం చెల్లిస్తారు. పూజలో గుగ్గిలం, పసుపు మూడొంతులు, కుంకుమ ఒకవంతు వాడుతారు. కోళ్ళుకోస్తారు. యేటలు నరుకుతారు. కొబ్బరికాయలు కొడతారు (కో. 22).

అంకమ్మ: ఈ దేవతకు జాతరలు చేస్తారు. పానకం, వడపప్పు నివేదించుకుంటారు. మేకలు, గొర్రెలు బలియిస్తారు (కో. 4, 8, 9).

అంకర: < వంకర; గాలంవంపు (తె. 18).

అంకలమ్మ: రూ. చూ. అంకాళమ్మ. ఈమెకు సంవత్సరానికొక పర్యాయం కొలుపు చేస్తారు (రా. 35, 36).

అంకాలమ్మ: రూ. చూ. అంకాళమ్మ (కో, 34).

అంకాలు: సంచులు (గోనెసంచులు), దూర ప్రాంతాలకు చేపలను ఎగుమతి చేసేటప్పుడు ఈ సంచులలో పెట్టి రవాణా చేస్తారు (కో. 53).

అంకాళమ్మ: రూ. అంకలమ్మ, అంకాలమ్మ- కష్టాలు కలిగినపుడు ఈ దేవతకు మొక్కుకుని తరువాత జాతరలో వేటలు బలియిస్తారు. ఈమె వేంపల్లి (కడప మండలం) గ్రామదేవత. దాదాపు సంవత్సరానికొకసారి జాతర చేస్తుంటారు (కో. 14; రా. 18).

అంకె: ఒక అంకెకు 4 గేలా లుంటాయి (రా. 35).

అచ్చు: 1. వలకన్ను; 2. వలలో అంతర్భాగానికి చిహ్నం. వల పరిమాణాన్ని బట్టి యివి మారుతూ వుంటాయి (కో. 36, 45).

అచ్చుబద్ద: పర్యా. అయినుబల్ల, వలముడిచే బల్ల. 1. వలకన్ను పరిమాణం నిర్ణయించుకోవడానికి వల అల్లేటప్పుడు వాడే పరికరం. వెదురుబద్దతో దీనిని తయారుచేస్తారు (కో. 42, 51). 2. నీటిని నెట్టూ, తెప్పలో కూర్చోవడానికి అమర్చిన వెదురుకొయ్య (కో. 54).

అజాన్ గొలుసు: పరమానిగెడకు, చాపకు కట్టిన చిన్నతాడు (కో. 50).

అజాన్‌తాడు: రూ. అజాంతాడు. కప్పీలోనుంచి దూర్చి తెరచాపకు నిలువుగా కట్టినతాడు. దీనితో తెరచాపకు పైకి లేపుతాడు (కో. 15, 22).

అజాంతాడు: రూ. చూ. అజాన్‌తాడు (కో. 15, 22).

అజ్జులు: ఒక జానెడు పొడవు, మూడు పలాల బరువు ఉండే సన్నటి చేప (రా. 2).

అంచనా అమ్మకం: ఉరామరికగా చేపనుబట్టి ఏదో ధరకు అమ్మడం (కో. 48).

అంచి: గిన్నె అంచు (తె. 16).

అంచు: తాటాకు బుంగకు పై భాగాన వుండే అంచు. తాటాకు బుంగ బలంగా వుండడానికి బుంగ పైభాగాన అంచు వేస్తారు (కో. 4, 8, 22).

అంచె: ఇదొక రకం తట్ట. పెద్ద చేపలు వంగకుండా అంచెలో వుంచి చేపలున్నంతసేపు నీళ్ళు చల్లుతారు (తె. 18).

అంజిలీ కడియాలు: అందెల కడియాలు, వంకరగా ఉంటాయి. కాళ్ళకు ధరిస్తారు (కో. 42).

అటుకుల సందవ: ఉ. అటుకుల సందవా; పర్యా. అటుకోర సందవ, అటుకొయ్య, అటుకొయ్య సందవ- సందవజాతి చేప. వెన్నురెక్క, అడుగున రెక్క, పక్కలు రెక్కలుంటాయి. చిన్నమూతి, పొట్టితోక, పొల్సుండదు, మాంసం మెత్తన, చాల

వెడల్పుగా వుంటుంది. సందవ లన్నింటిలోకి మంచి రుచిగల చేప. గోధుమరంగు, తెలుపు, ఎరుపు రంగుల్లో వుంటుంది (కో. 45, 53, 54).

అటుకువల: 10 గజాల పొడవు, 5 గజాల వెడల్పు ఉండే వల. పెద్ద చేపలను పట్టడానికి ఉపయోగిస్తారు (కో. 42).

అటుకొయ్య (Stromateus Sinensis): రూ. అటుదోయ; పర్యా. చూ. అటుకుల సందవ- ఇరగొలలో పడే సందవజాతి చేప. వెన్నున రెక్క, అడుగున రెక్క, పక్కలు రెక్కలుంటాయి. చిన్న మూతి, పొట్టితోక, పొల్సుండదు, మాంసం మెత్తన. చాలా వెడల్పుగా ఉంటుంది. సందవ లన్నింటిలోకి మంచి రుచిగల చేప. గోధుమరంగు, తెలుపు, ఎరుపు రంగుల్లో వుంటుంది (కో. 53, 54).

అటుకొయ్య సందవ: ఉ. అట్టుకొయ్య సందవా; రూ. అటుకోసందవ; పర్యా. చూ. అటుకుల సందవ- సందవజాతి చేప. వెన్నునరెక్క, అడుగున రెక్క, పక్కలు రెక్కలుంటాయి. చిన్న మూతి. పొట్టితోక, పొల్సుండదు. మాంసం మెత్తన. చాలా వెడల్పుగా వుంటుంది. సందవ లన్నింటిలోకి మంచి రుచిగల చేప. గోధుమరంగు, తెలుపు, ఎరుపు రంగుల్లో ఉంటుంది (కో. 45, 53, 54).

అటుకోడి సందవ: ఉ. అటుకోడి చందవ. చూ. సందవ- సందవజాతి చేప వెడల్పుగ ఉండి తెలుపు రంగుపై చుక్కలు గల్గి బంగారు కాంతిగల్గి శరీరంపై బంకగా ఉంటుంది (కో. 15, 45, 46).

అటుకోయ: రూ. చూ. అటుకొయ్య (కో. 53).

అటుకోర సందవ: పర్యా. చూ. అటుకుల సందవ- సందవ జాతిచేప. వెన్నున రెక్క, అడుగున రెక్క, పక్కలు రెక్కలు వుంటాయి. చిన్నమూతి, పొట్టితోక, పొల్సుండదు, మాంసం మెత్తన, చాలా వెడల్పుగా వుంటుంది. సందవ లన్నింటిలోకి మంచి రుచిగల చేప. గోధుమరంగు, తెలుపు, ఎరుపు రంగుల్లో ఉంటుంది (కో. 49).

అటుకో సందవ: రూ. చూ. అటుకొయ్య సందవ (కో. 39, 50).

అట్లతద్ది: రూ. అట్టలతద్ది; పర్యా. చూ. అట్ల పండగ. ఇది ఆడవాళ్ళ పండుగ, సాయంత్రం తలంటుకుని తెల్లవారు ఝామున చద్దులు భోంచేస్తారు. ఆ తర్వాత వుపవాసముండి సాయంత్రం పత్తికోసి తెచ్చి, ఉయ్యాలలూగివచ్చి గౌరీదేవిమీద ఉంచుతారు. గౌరి నోములు నోచేవాళ్ళు కొంత పత్తితో గోదావరి వద్దున ఒక బొమ్మను చేసి పసుపుకుంకుమ ఆ పత్తి బొమ్మకు పెట్టి పాటలు పాడుతారు (కో. 35).

అట్లతద్దె: చూ. అట్లతద్ది. Cake day. A feast that falls on 2nd moon in the month of 'Aswija' when women offer buns in payments of vows (Br. 31).

అట్ల పండగ: పర్యా. అట్టలతద్ది; రూ. అట్లతద్ది. ఇది ఆడవాళ్ళ పండుగ. సాయంత్రం తలంటుకుని తెల్లవారు ఝామున చద్దులు భోంచేస్తారు. ఆ తర్వాత వుపవాసముండి సాయంత్రం పత్తికోసి తెచ్చి, ఉయ్యాల లూగివచ్చి, ఆ పత్తితో గౌరి పూజ చేస్తారు. గౌరినోములు నోచేవాళ్ళు కొంత పత్తితో గోదావరి వద్దున ఒక బొమ్మను చేసి పసుపు, కుంకుమ ఆ పత్తి బొమ్మకు పెట్టి పాటలు పాడుతారు (కో. 12).

అట్టల తద్ది: రూ. చూ. అట్లతద్ది (కో. 35).

అడగాలి: ఉత్తర దిశనుంచి వీచేగాలి (తె. 16).

అడంగి: బ. అడంగులు; పర్యా. పడవలోపలి భాగాన పడవచెక్కలు విడిపోకుండా అమర్చిన అడ్డుకొయ్యలు. ఇవి లేకపోతే పడవ రెండుగా చీలిపోతుంది. వీటిని ఏరువాచెక్క దగ్గరనుండి పక్కచెక్కలకు తన్నుగా రెండు వైపులా మేకులతో బిగిస్తారు. బండి చక్రంలోని ఆకులవలె ఉంటాయి. ఏరువాచెక్క వెన్నెముకైతే ఇవి పక్క ఎముకలవలె ఉంటాయి. సామాన్యంగా ఇవి నావకు అటు పదహారు, ఇటు పదహారు ఉంటాయి. టేకి, వేప, గంగరావి మొదలైన చెక్కలను ఉపయోగిస్తారు (కో. 22, 31).

అడందొల: అప్పుడేపుట్టిన చిన్న చేపలను పట్టటానికి ఉపయోగించే వల. కొండొల ఆకారాన్ని పోలి ఉంటుంది. వల కళ్ళు చాలా చిన్నవిగా ఉంటాయి (కో. 3).

అడవి బాతు: ఉ. అడివి బాతు; అడియిబాతు: ఇది చేపలు తినేపక్షి. బాతులాగా తెల్లగా ఉంటుంది. అంతే లావుంటుంది. దీని రెక్కలు ఎర్రగా ఉంటాయి. పైకెగిరి పోగలదు (తె. 78). కొన్ని నల్లగా, ఎర్రగా కూడా ఉంటాయి (తె. 4).

అడిగ్రతెడ్డు: పడవను నీళ్ళల్లో తోసేందుకు ఉపయోగించే ఒక రకం తెడ్డు (కో. 45).

అడిగ్రబల్ల: పర్యా. అడ్డగ్ర(లు). పడవలో అడ్డుగా వేసినబల్ల. దీనిపై మనిషి కూర్చుండి అడిగ్ర తెడ్డు లాగుతాడు (కో. 45).

అడితీ: కర్రలు కోసే ప్రదేశం. నిలువు కర్రలు, వాటిపైన అడ్డు కర్రలు ఉంటాయి. వాటిపై కొయ్య వలసిన కొయ్యనుంచి కోస్తారు (కో. 34).

అడితెన్నులు: తెరచాపతాడుకి, చాపసమానుకి కలిపి కట్టిన నూలుతాడు (కో. 53).

అడిమి: రూ. చూ. అనేం (కో. 45).

అడుకగ్రంగుతాడు: వల అడుగు భాగంలో ఉండే తాడు. లావుగా ఉంటుంది. దీన్ని జనపనారతో చేస్తారు (కో. 22).

అడుగు: 1. పాలతీగబుట్ట (కొడమ) అడుగుభాగం (కో. 2; తె. 3, 14, 17, 20, 40; రా. 16); 2. కవురి చివరిభాగం. అంటే బుట్ట అమర్చే భాగం (రా. 1); 3. తెప్ప కిందిభాగం (కో. 45); 4. గూడల అడుగుభాగం (తె. 16, 17).

అడుగు ఎదురుపుల్లు: కొడమ అడుగుభాగం విడిపోకుండా కట్టే బద్ద (కో. 2).

అడుగు కొంగుతాడు: వల అడుగుభాగాన ఎల్లడి కన్నులలోనుండి వల పొడుగునా ఉండేతాడు (కో. 35).

అడుగుకోల: తోపెలలో అడుగుభాగాన వేయబడిన కర్ర. సుమారు 3 అడుగుల పొడవు ఉంటుంది (తె. 12).

అడుగుతడక: మూడాసుల మావులో అడుగు భాగం (తె. 40).

అడుగుతాడు: 1. వలకు అడుగున ఉండేతాడు, 2. కొంటొలకు అడుగు భాగంలో ఉండేతాడు. 6 నెంబరు నూలు 30 పోగులు పురిబెట్టి ఈ తాడు పేనుతారు (కో. 28, 31).

అడుగుబుట్టి: చేపలను వేసుకునే బుట్ట అడుగు భాగం (రా. 18).

అడుగుబోవు: వల నీటి భాగానికిపోవుట (తె. 37).

అడుగుమాల్లు: విసురొలలో అడుగున ఉండేమాల్లు. దీనికి 4 పెచ్చులుంటాయి. కింద అన్ని ముప్ప దులు వరుసలుగా ఉంటాయి (రా. 35).

అడుగురీపి: తెరచాప అడుగుభాగం (కో. 38).

అడుగొగ్గెర: విసురొల అడుగుభాగంలో పూసలు కూర్చిన లావుపాటి నూలుతాడు (రా. 18).

అడుగొల: వలలో కిందిభాగం (కో. 22, 36, తె. 29).

అడుగొలమాల్లు: అన్కొల, సన్నపొల, దొడ్డొల, అరుసొలల్లో పదిహేను పెచ్చులుచుట్టు తరువాతి చుట్టు. ఇవి ఆరుపెచ్చులమాల్లు. ఇవి 4 చుట్లుం టాయి. ఒక్కొక్కచుట్టుకు 60 కన్నులుంటాయి (తె. 14).

అడుగొలచుట్టు: 1. పెద్దొల (విసురొల)లో ఒక చుట్టుపేరు. (పైన 320 కండ్రలూ, కింద 320 కండ్రలూ ఉంటాయి). 2. సన్నపొల, ఎర్నొలల్లో పదహారు చుట్టుల తరువాతిచుట్టు. పదహారు చుట్టుల కున్న కన్నులకన్న 96 కన్నులెక్కువగా ఉంటాయి. (తె. 22).

అడుచు: అమర్చు (కో. 45).

అడుతు: 1. తెరచాప అంచులలో తాడుపెట్టి కుట్టిన కుట్లు. 2. కుట్టుదారం. 3. నెలంటుకి పైతాడుకి వేసే కుట్టుదారం (కో. 50).

అడుతుతాడు: ఉ. అడుత్తాడు: చాపకు, ఎల్లడిపైన ఉన్నతాడు (కో. 39, 50).

అడువు: పడవముందు చెక్క (కో. 45).

అడుసు ఎంటకట్టు: అడుసుకట్టు వెంబడే ఉన్న కట్టు (కో. 2).

అడుసుకట్టు: బురదలో కూడ అడుగువరకూ దిగే కట్టు (కో. 2).

అడుసుకన్ను: ఈడుపొలలో తాడు వెంబడే ఉన్న వెడల్పుకన్ను (రా. 4).

అడెంబోయు: నూలును బద్దకు చుట్టటం (తె. 18).

అడ్డ: రూ. అడ్డం: 1. బరమమకిడీ కింద తొరపైడం పైన ఉండే ఉబ్బెత్తుభాగం. ఈ భాగానికి తాడు చుట్టి లాగితే బరమ తిరుగుతుంది (కో. 16, 34, 37, 38); 2. దబరా యంత్రానికి చుట్టే తీగ (కో. 34); 3. బరమపిడిని, అలుగును కలప టానికి వీలుగా బరమపిడికి ఉండే ఇనుపపొన్ను (కో. 38, 45, 47; రా. 16); 4. కొడమ పైభాగం (పిడితట్టం)లో చేపలు తప్పించుకోకుండా తడికవలె పుల్లలతో అల్లినభాగం.

అడ్డకట్టు: కొడిమెను ఉపయోగించి చేపలు పట్టే టప్పుడు ఎక్కువగా ప్రవహించకుండా ఉండేందుకై మట్టితో వేసేకట్ట (రా. 31).

అడ్డ కర్రలు: చూ. కొంటొల కనుపులు– కొంటొలకు మధ్య నిలువుగావేసిన వెదురుకొయ్యలు. వల కుప్ప పడకుండా చేసి, చేపలు వలలో చిక్కుకునేందు కుపకరిస్తాయి. వలలో ఇవి అడుగుకు ఒకటిచొప్పున ఉంటాయి (కో. 3).

అడ్డకొడిమె: ఉ. అడ్డకొడిమ. అడ్డకొడిమకు రెండాసు లుంటాయి. అడ్డంగా ఉంటుంది. ఖరీదు రూ 4–00 లు ఉంటుంది (రా. 31, 35, 36).

అడ్డ గర్రలు: పర్యా. చూ. అడ్డిగర్రబల్ల- పడవలో వేసిన బల్ల. వీటిమీద కూర్చొని అడికర్ర లాగుతారు (కో. 7).

అడ్డ గీర: ఈడ్పువలలో తోకను, వలను కలిపే అతుకు (రా. 16).

అడ్డ తకెక్కడ: చేపల తూకంలో ఒక ప్రమాణం (తె. 23).

అడ్డ తాళ్ళు: విసురొలలో నిలువు తాళ్ళకు కట్టే చిన్న చిన్న నూలు తాళ్ళు (తె. 31).

అడ్డ పిడి: పర్యా. పొన్ను- బరమ పిడి కింది భాగంలో ఉంటే ఇనుప రింగు (కో. 16).

అడ్డం: రూ. చూ. అడ్డ (కో. 47).

అడ్డం కట్టె: తోపెలలో అడుగు భాగాన వేసిన కర్ర (తె. 10).

అడ్డం కోల: 'తోపెడ'లో వేసిన మూడు కొయ్యలలో ఎడమవైపు ఉండే కొయ్య (తె. 14).

అడ్డంగిలు: రూ. చూ. అడ్డంగి- ఇది పడవకు ఎక్కువ బలం (కో 31).

అడ్డమాని కట్టెలు: ఒక రకం చెట్టు కొయ్యలు. వల తేలేందుకుగాను ఈ కొయ్యలు కడతారు (కో. 49).

అడ్డుకోతల రంపం: పర్యా. చూ. అడ్డు రంపం- పెద్ద మొద్దులు కొయ్యటానికి ఉపయోగించే రంపం. దీనికి రెండు వైపులా పిడులుంటాయి (కో. 34).

అడ్డు నిడుదబ్బలు: గడపకు వేసిన అడ్డు నిలువు, ఎదురు దబ్బలు (రా. 35).

అడ్డు రంపం: పర్యా. అడ్డుకోతల రంపం- పెద్ద మొద్దులు కొయ్యటానికి ఉపయోగించే రంపం. దీనికి రెండువైపులా పిడులుంటాయి (కో. 45).

అడ్డు వరుసకన్ను: ఉ. అడ్డొరసకన్ను- కాలువ గట్టు వలలో ఉండే అడ్డు వరుసకన్ను (కో. 31).

అణా: రూపాయిలో పదహారో భాగం (కో. 50).

అణాం: రూ. చూ. అనిం (కో. 7).

అణా మారగం: ఉ. యణామారగం, అనామారగం. మణా మారగంపైన ఉండే పడవచెక్క, పడవ పైనుండి రెండో చెక్క, తొమ్మిది లేక పది గజాల పొడవుంటుంది (కో. 50).

అణావాటా: పెద్దవలలో పడిన చేపల భాగం. ఈ భాగాన్నే వాటా అంటారు (కో. 53).

అణింతట్టు: రూ. చూ. అనిం తట్టు (కో. 35).

అణిందిమ్మ: అణిం ముక్క కదలకుండా మేకులతో బిగించే మందంగల ఉక కర్ర (కో. 35).

అణిపిమోపు: తెప్ప ముందుభాగం (కో. 45).

అణిం: రూ. చూ. అనిం (కో. 26, 35).

అణింపన్నా: రూ. చూ. అనింపన్నా (కో. 38).

అణిమి: రూ. చూ. అనిం (కో. 22).

అణిముక్క: ఉ. అణింముక్క. నావముందు భాగంలో చివర మధ్యభాగంలో ¾ గజం పొడవుండే ఉకముక్క (కో. 26).

అణుకువల: ఉ. అణుకొల; రూ. చూ. అనుకువల (కో. 50, 53).

అణుకులు: వల తాడును అణచిపట్టే దారాలు (కో. 49).

అణుపుకొమ్ము: బోటునడిచే ఎదురుకొమ్ము (కో. 45).

అణెం: రూ. చూ. అనిం (కో. 54).

అణెం అండ: తెప్ప ముందు భాగంలో ఉండే అండ కొయ్యలు (కో. 54).

అణేం: రూ. చూ. అనిం (కో. 22).

అణేం కట్టు: తెప్ప, పడవల ముందు భాగంలో కొయ్యలను బిగించికట్టిన కట్టు (కో. 53).

అణేం తట్టు: రూ.చూ. అనిం తట్టు (కో. 22,34,37).

అణేం బరువు: పడవ వెనుక బరువు (కో. 34).

అణేం మాకు: పడవ ముందు భాగంలో అమర్చిన కొయ్య (కో. 38, 53).

అణ్ణెం సిరత: నావ ముందు భాగం (కో. 22).

అంటిక దొండేవ: రూ. అంటికాయ దొండేవ, అంటిరాయి దొండేవ- సాధారణంగా రెండు లేక మూడడుగుల పొడవు పెరిగే మంచి రుచిగల చేప. తల సన్నగా ఉంటుంది. మాంసాహారాన్ని తింటానికి వీలుగా దీని నోట్లో పదునైన చిన్న పళ్ళుంటాయి. ఒక్కటీగా కలిసి ఉన్న వీపు రెక్కలమీద బలమైన పళ్ళనూ, రంపపు పళ్ళలాంటి అంచున్న మొప్ప వెనుక భాగంలో చిన్న ముళ్ళనూ కలిగి ఉంటుంది. తోకకు రెండు పక్కలా నల్లటి చారలుంటాయి. తోకరెక్క మాత్రం చదరం. అవసరాన్నిబట్టి రంగులను మార్చుకుంటూ రొయ్యలనూ, చిన్నచిన్న పీతలనూ, చేపలనూ చంపి తింటుంది. విశాఖపట్నం, భీమునిపట్నం, కోనాడ, పూడిమడక ప్రాంతాలలో ఈజాతి చేపలు దొరుకుతాయి. వలలు వేసి పట్టి ఒడ్డున పడవేసిన తర్వాత కూడ కింది, పై దవడలను విసరుతూ కత్తెరవలె ఆడిస్తాయి (కో. 45).

అంటికాయ: ఉ. అంటికాయి; పర్యా. రాతిచేప. పసుపులేక ఎరుపు రంగును కల్గి, జానెడునుండి మూరెడు పొడవు వరకు పెరిగే ఒకరకం చేప.

తోకపైన ఒకటి, నడుంమీద ఒకటి మొత్తం రెండు నల్ల మచ్చలు ఉంటాయి. చిన్న నోరు, పెద్ద పొలుసు, మూడు రెక్కలు, చీలికలుగా ఉన్న చిన్న తోకను కల్గి ఉంటుంది. మెత్తగా ఉండే దీని మాంసం మంచి రుచి (కో. 45).

అంటికాయ దొండేవ: రూ. చూ. అంటిక దొండేవ (కో. 45).

అంటికాయ పార: చూ. పార. పారజాతి చేప (కో. 46).

అంటిరాయి దొండేవ: రూ. చూ. అంటిక దొండేవ (కో. 39, 45).

అంటి బొంద: ముక్కట్టు మొదట్లో దానికి బిగించ బడిన దుంగ (కో. 31).

అంటు: బాపుకొను, మైలశుద్ధి చేసుకోవటం (తె. 38).

అండ: ఉ. అండా; పర్యా. తలేమారం. తెప్ప ముందు భాగం. నీటిని, గాలిని చీల్చుకుని ముందుకు పోవ టానికి ముందు భాగంలో ఎత్తుగా అమర్చిన కొయ్య (కో. 7, 10, 12, 14, 43, 53, 54).

అండెం: కాలువల్లో తిరిగే పడవకు ముందు భాగంలో ఉండే కొయ్య (కో. 17).

అతలావ: మూరెడు పొడవుండి, వెడల్పుగా ఉండే నల్లరంగు చేప. చిన్న పొలుసు, పెద్దనోరు, పళ్ళు, వెడల్పు తోక ఉంటాయి. మాంసం మెత్తగా ఉంటుంది (కో. 45, 46).

అత్తిలి చెరువు: చేపలుండే ఒక చెరువు (తె. 8).

అత్తివల: ఇరగవల భాగం. నంటివల అనే భాగం తర్వాతి భాగం. చిక్కని కళ్ళతో అల్లబడి ఉంటుంది (కో. 47).

అదరగొట్టు: నూలును తడిపి చేతిలో తట్టడం (రా. 21).

అదలం కాకి: పర్యా. తంబరొట్టె. కళ్ళు రెండు ఎడమ పక్కన ఉంటాయి. ముక్కు ముందు భాగం పొడవుగా ఉండి కిందికి కొక్కెం ఆకారంలో వంచబడి ఉంటుంది. నోరు చిన్నదిగా ఉండి, సరిసమానంగా ఉండదు. చిన్న పళ్ళు కుడిభాగాన మాత్రం ఉంటాయి. పక్క రెక్కలుండవు. గుదంరెక్క, వీపురెక్క, తోకచుట్టూ ఉంటాయి. రంగుఉంటే దాని పైభాగాన రెండు లేక మూడు పక్కగీతలుంటాయి. కొన్ని ఒకటిన్నర అడుగు పెరుగుతాయి. సముద్రంలో ఉప్పుటేర్లలో ఉంటాయి (కో. 7; రా. 17).

అదలా: రూ. అదలాం. పై భాగం నాచు రంగులోను, కింది భాగం తెల్లగానూ ఉండి ఒకటిన్నర అడుగు పొడవుదాకా పెరిగే సముద్రపు చేప. రెండువైపులా సమానంగా ఉండే దవడల్లో బలమైన రెండు వరుసల పళ్ళుంటాయి. ఒక కన్ను వెన్ను భాగానికి తిన్న గానూ, రెండవది ఒక పక్కగానూ ఉంటాయి. వీపు రెక్కకు అడ్డంగా చుట్టూరా కనుపించే చార ఉంటుంది. తింటానికి రుచిగా ఉండే ఈ చేపలు విశాఖపట్నం, కాకినాడ, ఉప్పాడ ప్రాంతాలలో ఎక్కువగా దొరుకుతాయి. చూ. చి. 154 (కో. 38).

అదలాం: రూ. చూ. అదలా (కో. 38).

అద్దరి ఒడ్డు: ఉ. అద్ద రొడ్డు. అవతల ఒడ్డు. గోదా వరికి రెండోవైపు ఒడ్డు (తె. 41).

అనాసపురం చెరువు: చేపలు దొరికే ఒక చెరువు (తె. 36).

అని: రూ. చూ. అనిం (రా. 21).

అనిపిమూలి: పడవముందు భాగం (కో. 45).

అనివిమాకు: రూ. చూ. అనింమోకు (కో. 47).

అనిం: రూ. అడిమి, అణాం, అణిం, అణిమి, అణెం, అణేం, అని, అనివి, అనువు, అనేం, ఆణెం. 1. పడవ ముందరి భాగం; 2. డింగి ముందు భాగం (కో. 16, 22–24, 41, 47, 54; తె. 41).

అనింకుతిని: పడవలో రవాణా సరుకులు వేయటానికి వీలుగా పడవముందు భాగంలో అమర్చిన తలుపు (కో. 16).

అనింతట్టు: రూ. అణిం తట్టు, అణేం తట్టు. పడవ ముందు భాగంలో టేకి చెక్కలతో కట్టిన భాగం. ఇది 'ఆలు' తర్వాత ఉంటుంది. దీనిమీద నిల్చొని పడవను నెడతారు. దీనికింది భాగం గూడువలె ఉంటుంది. (కో. 23).

అనింపన్నా: రూ. అణిం పన్నా, అనేం పన్నా; 1. రవాణా పడవలో వెనుకగాని, లేక ముందుగాని పడుకోవటానికి వీలుగా ఏర్పాటుచేసే ప్రదేశం; 2. పడవ ముందు భాగంలో పూజ చేసుకునే ప్రదేశం (కో. 34).

అనింబల్ల: పడవ ముందు భాగంలో కూర్చొటానికి వీలుగా అమర్చిన వెడల్పు బల్ల. దీనికింది భాగం గూడులాగ ఉంటుంది. వాన వచ్చినపుడు తడవ కుండా దీనికింద కూర్చొవచ్చు (కో. 23).

అనిం మొకు: పడవ ముందు భాగంలో చివరి అంచు (కో. 23, 24).

అనింమోకు: రూ. అనివిమోకు, అనిమిమాకు. పడవ ముందు భాగంలో మొనదేలిన కొయ్య. ఇది

యారావమాకుకు సంబంధించింది. సాధారణంగా దీన్ని సిరిసేమి కొయ్యతో చేస్తారు (కో. 45).

అనిమిమాకు: రూ. చూ. అనింమోకు (కో. 32, 45).

అనివి: రూ. చూ. అనిం (కో. 45, 47).

అనివిమోకు: రూ. చూ. అనిం మోకు (కో. 47).

అనుకువల: ఉ. అనఁకొల, అన్నకొల, అనుక్కొల, వన్కొల, అన్కొల, అన్కోల; రూ. అణుకువల; పర్యా. పన్నెండు చుట్ల వల. విసురు వలల జాతికి చెందిన వల. ఈ వల, ఇరవై నెంబరు నూలుతోను, నలభై నెంబరు నూలుతోను అల్లుతారు. ఈ వలలో పన్నెండు చుట్లుంటాయి. పై భాగం ఎనిమిది చుట్లు (ఆయపువల), కింది భాగం నాలుగు చుట్లు (అడుగువల) కొన్నిచోట్ల పదకొండు చుట్లు మాత్రమే ఉంటాయి. వలకన్ను వేలు దూరే పరిమాణంలో ఉంటుంది. నానువల కళ్ళకన్న కొద్ది చిన్న కళ్ళు. చిన్న వరుసవలవలెనే దీన్ని అల్లుతారు. అడుగు వలకు పూసలు కడతారు. ఇవి 230 నుంచి 250 వరకు ఉంటాయి. ఈ వల అల్లికకు కనీసం రెండు నెలలు పడుతుంది. సుమారు పది లడ్డీల నూలు పడుతుంది. మూడేసి పోగులువేసి అల్లుతారు. ఇరవై నెంబరు నూలు పది కట్లుంటాయి. తరుసునానువల కన్న కొంచెం పెద్దది. తాటివల కంటె చిన్నది. ఎద్ద వరుసవలకంటె కొంచెం పెద్దది. సన్నపు వలకంటే దడ్డుగా ఉంటుంది. సుమారు అరవై బారల పొడవు పదిబారల వెడల్పు ఉంటుంది (కో. 50, 53; తె. 1-3, 6, 8, 11, 29, 32, 34, 35, 47, 53; రా. 2, 3, 7, 11-13, 16, 22, 24, 26, 27, 36).

అనువు: రూ. చూ. అనిం (కో. 32).

అనెంపన్నా: రూ. చూ. అనింపన్నా (తె. 41).

అనేం: రూ. చూ. అనిం (కో. 5, 12, 14).

అనేం కట్టుతాడు: తెప్ప ముందుభాగం కొయ్యలను కలిపి కట్టినతాడు. కొబ్బరి లేక జనపనారతాడు (కో. 12, 14).

అనేంగూడు: పడవ ముందుభాగంలో ఉండే గూడు (కో. 14).

అనేం తాడు: పడవను కదలకుండా కట్టటానికి ఉపయోగించే కొబ్బరితాడు, లేక జనపనారతాడు (కో. 14).

అన్నత్తిముల్లు: పర్యా. నడ్డిముల్లు, పునాముదులు, బ్రెముల్లు. చేప వెన్నుమీద ఉండే పొడవుగీత లేక చార (రా. 31, 33).

అన్నాప్పార: తెల్లగ ఉంటుంది. 1 అడుగు వెడల్పుంటుంది. పారజాతి చేప (కో. 50).

అనుకువలపురి: ఇరవై నెంబరు నూలు ఐదుపోగులు వేసి పురిపెట్టటం (తె. 18).

అంతర్గాంచెరువు: చేపలు దొరికే ఒక చెరువు (తె. 22).

అంతికల కుప్పలు: వలగూడలో కుప్పగా పెట్టిన వలలు (కో. 53).

అంతికలు: పెద్దవలను ఎండ, వానల బారినుంచి రక్షించటానికి వాటిపై కొబ్బరి ఆకులతో వేసిన గూళ్ళు (కో. 53).

అందరుపోవు: అందరూ కలసి చేపలు పట్టటానికి వెళ్ళటం (తె. 10)

అందాజ: ప్రభుత్వమత్స్యశాఖా కచేరి (తె. 9).

అందాల రొయ్య: ఉ. అందాలరెయ్య; చూ. రొయ్య. పట్టుకుంటే చేతికి అందదు, ఎగురుతుంది, కొద్ది పొడవుంటుంది, పచ్చగా ఉంటుంది, ఏట్లో దొరుకుతుంది (కో. 45).

అందావ: ఉ. అన్దావ, అందావా. రెండు చెక్కలను కలపటానికి కొబ్బరి పీచుతో కట్టినకట్లు (కో. 47).

అందించివేయు: వలను చుట్టుకుచుట్టుకు కలపటం (తె. 32).

అందుకొనుట: ఉ. అందుకొండుట- వలకన్నుకన్నుకి చింకి అందుకోవటం అంటే మరమ్మత్తు చేయటం (కో. 50).

అపరాసపరాలు: ఒక చోటనుండి మరొక చోటుకు సరుకు తీసుకొని వెళ్ళటం (కో. 38).

అబిలోసి: తలభాగం వెడల్పుగా ఉండి తోకవైపుకు వెళ్ళేకొద్ది సన్నబడే ఒక రకం చేప. పద్నాలుగు అంగుళాల పొడవు, ఎనిమిది అంగుళాల వెడల్పు ఉంటుంది (కో. 45).

అబ్బమంచం: నాలుగు దిక్కుల్లో ఉండే నాలుగు పెద్ద నక్షత్రాలు (రా. 7).

అమరకం: పర్యా. కెడావు. పడక వెనుకభాగం చట్టం పేరు (కో. 5).

అమరం: రూ. చూ. అవరం (కో. 22).

అమరం గజ్జ: అమరం వైపున చెక్కలమధ్య నీటిలో తేలటానికి వీలుగా ఉన్న పల్లపు భాగం (కో. 37).

అమరం బరువు: వెనుక బరువు (కో. 34).

అమరపు పాదు: అమరం భాగంలో ఉండే చెక్క (కో. 10).

అమరాం: రూ. చూ. అవరం (కో. 7, 39, 45, 50).

అమరాము: రూ. చూ. అవరం (కో. 17, 54).

అమరాం కట్టు: 1. తెప్పకొయ్యలు లావుగా ఉండే తెప్పభాగం (కో. 7). 2. పడవ, తెప్ప వెనుక భాగంలో కొయ్యలను కలిపి బిగించిన తాటికట్టు (కో. 53).

అమరాంమాకు: 1. పడవ వెనుక భాగంలో ఉండే చెక్క. దీనిలోపల గూడులాగ ఉంటుంది. పొడవు 5 మూరల జాన ఉంటుంది. 2. చుక్కాని తగిలించే పడవ వెనుక భాగం. 3. చుక్కానికి పైన, కింద సాదాకి కవుళ్ళతో కలుపుతారు (కో. 37, 38, 50, 53, 54).

అమరాల్: పసుపు రంగులో ఉండే ఒకరకం చేప. శరీరం పక్క భాగంలో ఒక నల్లటి చుక్క ఉంటుంది. వెన్నుమీద రంపంలాగ ముళ్ళుంటాయి (తె. 33).

అమర్ద: పడవ వెనుక భాగంలో ఉన్న గూడు వెనుక భాగం (కో. 32).

అమార్: లావుగా ఉన్న తాడు (కో. 38).

అమారతాడు: పర్యా. అమారు, అమ్మోరితాడు. పడవను నిలిపినపుడు పడవ కదలకుండా నీటిదరిన గూటంబాతి దానికి కట్టటానికి ఉపయోగించే జనప నార తాడు లేదా కొబ్బరినార తాడు (కో. 16).

అమరాం తట్టు: పడవ వెనుక భాగంలో ఉన్న గూడువంటి భాగం. పైన చెక్క, చెక్కకింద గూడువలె ఉంటుంది (కో. 34, 37).

అమారాం సాదా: అమరం భాగంలో తట్టు చెక్కల వెంబడి కలిపి ఉన్న చెక్క (కో. 37).

అమారు: పర్యా. చూ. అమారతాడు. పడవను నిలిపినపుడు పడవ కదలకుండా నీటిదరిన గూటంబాతి దానికి కట్టడానికి ఉపయోగించే జనపనారతాడు లేదా కొబ్బరి నారతాడు.

అమ్రారాయి: చేతివలకు కట్టేరాయి (కో. 9).

అమావాశ్య: ఉ. అమాశ, అమాశె, అమాష్, అమాష, అమాసి. అమావాస్య రోజున చేపలు బాగా దొరుకుతాయని జాలరుల నమ్మకం (కో. 4, 9, 15, 16, 23, 45; తె. 9, 10, 12, 14, 15, 18, 20-22, 25-28, 36-38; రా. 14, 19, 24, 25, 35).

అమావాస్య మబ్బు: పర్యా. అమావాసిట్టు. అమావాస్య చీకటి.

అమ్మచెరువు: 'వనపర్తి'లోని ఒక చెరువు. సాధారణంగా ఇందులో ముతరాసువాళ్ళు చేపలు పడతారు (తె. 2).

అమ్మవారి రోజు: ఉ. అమ్మోరిరోజు- అమ్మవారి జాతర రోజు (కో. 45).

అమ్మవారు: పర్యా. చూ. గంగమ్మ- జాలరుల కులాలకు ముఖ్యదేవత. ఏడాది కొకసారి కార్తీక శుద్ధ విదియనాడు గంగమ్మ పండుగ చేస్తారు. ఒక గొర్రెను చెరువుగట్టుకు తీసుకు వెళతారు. కుల పెద్ద గట్టుమీది నిలువుబండను కడిగి, పసుపు, కుంకుమబొట్లు పెట్టి సుమారు గంటసేపు పూజిస్తాడు. అందరూ కుంకుమబొట్టు పెట్టుకుంటారు. గొర్రె ముఖాన్ని కడిగి పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి గంగమ్మకు కొబ్బరికాయ కొట్టి, కొబ్బరి నీళ్ళు గంగమ్మమీద చల్లుతారు. గొర్రెను పైకెత్తి గంగమ్మకు గొర్రె ముఖాన్ని చూపించి దానిని పక్కనబెట్టి బలి ఇచ్చేచోట సాగిలబడి మొక్కి గొర్రెను తెచ్చి బలి ఇస్తారు. ఆ రక్తాన్ని నీళ్ళలో చల్లుతారు. ఒక మట్టి పళ్ళెంలో పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, అగరువత్తులు పెట్టి నీళ్ళ (గంగ)లో కలిపి ఇంటికి తిరిగివస్తారు. ఈమెను పోచమ్మ అమ్మవారు అనికూడా అంటారు. కొత్త వలలు వేసినపుడు గంగమ్మను కొలుస్తారు (కో. 18, 20, 21; తె. 14, 35; రా. 12, 18, 31, 33-36).

అమ్మోరితాడు: పర్యా. చూ. అమారతాడు- పడవను నిలపినపుడు పడవ కదలకుండా నీటిదరిన గూటంబాతి దానికి కట్టటానికి ఉపయోగించే జనపనార తాడు లేదా కొబ్బరినారతాడు (కో. 16).

అంబటికాయ: రూ. చూ. అంబటికుత్తి (కో. 45).

అంబటకుత్తి (Mene Maculata): రూ. అంబటికాయ; పక్కల కదుమబడిన కోలగా ఉండే శరీరాన్ని కలిగి, తొమ్మిది అంగుళాల పొడవు వరకూ పెరిగే ముదురు నీలిరంగు సముద్రపు చేప. కడుపుభాగం, పక్కలు మాత్రం వెండి రంగులో ఉంటాయి. ముందురెక్క పై భాగంలో, పై గీతకు ఇరుపక్కలా రెండు లేక మూడు వరుసల గుండ్రని పెద్ద మచ్చలుంటాయి. ముళ్ళుండే పెద్ద వీపు రెక్కనూ, ముళ్ళులేని గుదం రెక్కనూ బాగాసాగే గుణం గల్గిన మూతినీ కలిగి పొలుసులు లేకుండా ఉండటం దీని ప్రత్యేకత. చూ. చి. 140 (కో. 45).

అంబడితేకి (The Scate or Ray Fish): తేకి జాతి చేప; 2 గజాల పొడవు, 3 రెక్కలు,

మొప్పుకల్గి ఉంటుంది. నలుపు, తెలుపు రంగులలో ఉంటుంది. శరీరం నునుపుగా ఉంటుంది (కో. 38, 45, 49; రా. 7).

అంబటేలల: < అంబటివేళ: పర్యా. ఆకటివేళ- ఉదయం 8 గంటలనుంచి 11 గంటలలోపు సమయం (తె. 9, 14, 15, 18, 20, 21, 23, 26).

అంబాలు: జాలర్లు పాడుకునే గేయాలు (కో. 16).

అంబలోజు: పై భాగం తెలుపు, నలుపు రంగుల్లోనూ, కింది భాగం తెల్లగానూ ఉండే ఒక రకం చేప. పొట్టకింది భాగంలో మచ్చలుంటాయి. వెన్నుమీద నల్లటి రెక్కనూ అడుగున నలుపు తెలుపు రెక్కనూ కలిగి ఉంటుంది (కో. 45).

అరకపీత: ఉ. అరకపాత; రూ. చూ. ఎరకపీత (కో. 45).

అరకిలో: కిలో గ్రాములో సగం. చేపల తూనికలో జాలరులు ఒక ప్రమాణంగా తీసుకుంటారు (తె. 23, 29).

అరగొయ్యి: ఉ. అరగొయ్యి. ఇసుక గొయ్యలు, ఇసుక తిన్నెలు. సముద్రపు ఒడ్డున రెండు కంచిక దిబ్బలమధ్య ఉండే పల్లపు ప్రదేశం (కో. 50, 54).

అరచట్టం: ఒక స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకుని ఆమెతో లేచిపోయి కాపురం చేస్తే ఆ చర్యను అర చట్టం అంటారు (రా. 22).

అరజ: రూ. చూ. అర్జ (రా. 24).

అరటి బొందు: నీటిపైన తేలేందుకు జానితాడు గాలానికి కట్టే బెండు (కో. 31).

అర తక్కడి: ఉ. అరతక్కడి; పర్యా. చూ. అర వీశె, వీశెలో సగం. చేపల తూనికలో వీశె, అర వీశె ప్రమాణాలలో కోస్తాలోని కొన్ని ప్రాంతాలలో అమ్ముతుంటారు. తెలంగాణా ప్రాంతంలో వీశెను తక్కడి అనీ, అర వీశెను అర తక్కడి అనీ అంటారు (తె. 15).

అరతల ముక్క: మడి (ఇరగవల)లో భాగం, కొద్దిగా చిన్న కన్నులుంటాయి. ఇవి సుమారు 500 దాకా ఉంటాయి (కో. 54).

అరతాళం పార: చూ. పార; పసుపు పచ్చగా ఉంటుంది. వెడల్పుగా ఉంటుంది. తోక పొడవు ఎక్కువ. పారజాతి చేప (కో. 50).

అరద: రూ. చూ. అర్జు (రా. 22).

అరదడెం: ధడియలో సగం. చేపల తూకంలో వాడే ప్రమాణం (రా. 18).

అరదాం పార: చూ. పార; రూ. అలదాంపార- పారజాతి చేప. రెండు మూరల పొడవుంటుంది. కొద్ది నోరు. పళ్ళుండవు, కొన్నిటికి శరీరమంతా పసుపు రంగులో ఉంటుంది. తోక గరుకుగా ఉంటుంది. పొలుసుంటుంది. దీని మాంసం మెత్తగా, రుచిగా ఉంటుంది (కో. 45).

అరనార కట్టు: కొడిమె పుల్లలు విడిపోకుండా వేసే కట్టు (తె. 33).

అరప: వలలో ఒక భాగం (కో. 47).

అరపువ్వాళ్ళు: చేప గూబలోపలి భాగంలో ఎర్రగా, చక్రాంపలె ఉండేవి (కో. 45).

అరవాలగుడ్డ: సగంపల. దీనికన్ను ¼ అంగుళం ఉంటుంది. కొబ్బరిపీచు తీసి నీటిలో నానబెట్టి తర్వాత పురిబెట్టి అల్లుతారు (కో. 7).

అరవీశె: పర్యా. చూ. అరతక్కడి- వీశెలో సగం. చేపల తూనికలో వీశె, అరవీశె ప్రమాణాలతో చేపలను కోస్తాలోని కొన్ని ప్రాంతాలలో అమ్ముతుంటారు. తెలంగాణా ప్రాంతంలో వీశెను తక్కడి అనీ, అరవీశెను అరతక్కడి అని అంటారు (కో. 3).

అరవైకళ్ళు, డెబ్బైకళ్ళు పెచ్చులు: తొంటాలలో పెద్దపర్నె తరువాతిచుట్టు. ఇవి రెండు చుట్లుంటాయి (తె. 9).

అరవై పెచ్చులు: ఉ. అర్వై పెచ్చులు; పర్యా. పెద్దపర్నె. వలలో చిన్నపరిసె తర్వాత చుట్టునే పెద్దపర్నె అంటారు. పైన 60 కళ్ళుకింద 120 కళ్ళు ఉంటాయి. మెట్టాల, దొడ్డాల, అర్పాలల్లో ముప్పై పెచ్చులు తరువాత చుట్టు (తె. 16, 20, 21).

అరవై పెచ్చుల మాసు: ఉ. అరవై పెచ్చుల మాసు. గుండాల, అన్కాల, సన్నపొలల్లో ముప్పయి పెచ్చుల మాసు తరువాతి చుట్టు. 2. అన్కాల, సన్నపొల, దొడ్డాల, అర్దసాలలో పారెం తరువాత చుట్టు. అరవై కన్నులు, 60 పెచ్చులూ ఉంటాయి (తె. 14, 16).

అరసావడ: జబ్బెడు పొడవుంటుంది. కడుపు ఎరుపు, వీపు నలుపు, మూతి పొడవుగా ఉంటుంది. దీనిపళ్ళు వేలు పొడవుంటాయి. తోక పొడుగు, పొల్సుండదు (కో. 45).

అరికట్ట: రూ. చూ. అరికట్టు (కో. 50.)

అరికట్టు: రూ. అరికట్ట, అరికుట్టు - 1. గాలం పై భాగంలో కట్టిన కట్టు (కో. 34, 50, 54). 2. గాలం తెడ్డు తాడుకిపైన చుట్టిన దారపుకట్లు (కో. 39);

3. గాలం మల్లుకు కట్టిన మూరెడు తాడు. దీన్ని మరొక పెద్ద గాలం తాడుకు కడతారు. 4. చేత్తాడు గాలానికి కట్టిన తాడు (తె. 41). 5. మాగతాడుకు కట్టిన చిన్న తాళ్ళు. వీటికి గాలాలు గుచ్చుతారు (కో. 54). 6. పెద్ద గాలంలో కోనాం తాడుకు కట్టిన చిన్న నూలు తాడు. దీనికే గాలం కడతారు (కో. 45).

అరికట్టు ముడి: గాలంలో అరికట్టుకు వేసేముడి (కో. 50).

అరికుట్టు: రూ. చూ. అరికట్టు (కో. 43).

అరిగుద్ద: గాలం తాడును తెడ్డు కొనకు కట్టే భాగం (కో. 45).

అరిగుళ్ళు: 'దోనె' ముందు భాగంలో చెక్కపైనగల ఇనుప కడియం. తాడు వగైరా కట్టుకునేందు కుపకరిస్తుంది (కో. 38).

అరిగోల: రూ. అరిగోలు. గుండ్రని ఆకారంలో ఉండే ఒకరకం తెప్ప. లోపలి భాగాన్ని వెదురు బద్దలతో బుట్ట ఆకారంలో అల్లి దానిమీద పశువుల చర్మాన్ని పొదుగుతారు. చర్మంచుట్టూ ఉండటంవల్ల లోపలకు నీళ్ళు పోవు. 40 మందిదాకా కూర్చోవటానికి వీలుగా కూడా దీన్ని అల్లుతారు. సాధారణంగా దీన్ని నడపటానికి 5 గురు మనుష్యులు కావాలి. వలలతో వెళ్ళి చేపలను పట్టటానికి, సరుకుల ఎగుమతి దిగుమతులకు, మనుష్యులను ఏరు దాటించటానికి దీన్ని ఉపయోగిస్తారు (రా. 31).

అరిగోలు: రూ. చూ. అరిగోల (రా. 33).

అరిగోళ్ళు: అరిగోలు అని తెప్పలను తయారుచేసే జాతివారు (రా. 31).

అరిటివల: ఇరగవలలో వారం అనే భాగం తర్వాత భాగం. దిగుబడికి 800 కళ్ళుంటాయి. మొత్తం 1600 కళ్ళుంటాయి (కో. 39).

అరితాడు: గాలం తాడుకు కమ్మికి దగ్గరలో ఉండే చిన్నతాడు (కో. 53).

అరితిగులివింద: చిన్నచేప. ఆకుపచ్చ రంగుగా ఉంటుంది. శరీరంపైన మూడు గీతలుంటాయి. నోరు చిన్నది. తోక చిన్నది. పొల్సుంటుంది. పళ్ళుండవు. మూడు రెక్కలుంటాయి (కో. 45).

అరియూ: కింది సరుకును ఓడపైకి ఎత్తేటప్పుడు కార్మికులు ఉపయోగించేమాట (కో. 38).

అరివేణి: కలశం; ఒక కొత్తకుండకు (పూజలు చేసి) సున్నం పూసి పెళ్ళిరోజున అక్కడ ఉంచి, దాని ఎదురుగా పెళ్ళిచేసి దానికి నమస్కరిస్తారు (రా. 21, 22).

అరివేణి దుత్తలు: మట్టిపాత్రలు; పెండ్లిలో ఈ దుత్తలు పెడతారు. పప్పు, బియ్యం ఇస్తే కుమ్మరి వాళ్ళు వీటిని తయారు చేస్తారు. మేళ తాళాలతో వెళ్ళి వాటిని తీసుకువస్తారు. అక్షింతలు కలిపి దేవునికి మొక్కి దుత్తలమీద అక్షింతలు చల్లుతారు. పెండ్లి అయిన తర్వాత దుత్తలు ఉట్టిమీద పెడతారు (కో. 16).

అరివేణిబంతి: పెళ్ళికొడుకు ఇంటివద్ద గ్రామస్థులకు పెళ్ళికూతురు తరపువారికి పెట్టేవిందు (కో. 16).

అరిసెలు: ఉ. అర్సెలు; రూ. చూ. అరుసువల (తె. 23).

అరుసుపోవు: జనన ద్రవం తగులని చేపగుడ్డు పాడై పోవటం (తె. 39).

అరుసువల: ఉ. అర్సొల, అర్సువల, అర్సెల, అరిసెల. 1. 20 నెంబరు నూలు 5 పోగులు రెండుసార్లు పురిబెట్టి అల్లినవల. ఒక్కొక్క కన్ను రెండు బొటనవేళ్ళ పరిమాణంలో ఉంటుంది. 2. 10 నెంబరు నూలు 10 పోగులతో అల్లుతారు. నిలువుతాళ్ళు, పిల్లతాళ్ళు, చేదాళ్ళు దీనికుండవు, లోతుగా ఉన్న చెరువులలో దీన్ని తొక్కి, నీటిని చప్పుడు చేస్తారు. చేపలు దీనిలోనికి రాగానే కాళ్ళతో తొక్కి నీళ్ళలో మునిగి చేపలు తీస్తారు (తె. 16, 18).

అరసువలపురి: ఉ. అర్సొలపురి. 20 నెంబరు నూలును 5 పోగులు పోసి పురిపెట్టు (తె. 18).

అరొల: పెద్ద చేపలుపడే పెద్దొలలో ఒక భాగం. తేలొలకంటే పెద్ద కన్నులుండే ప్రదేశం. వెడల్పైన పెద్ద కన్నులతో అల్లుతారు (కో. 47).

అర్జ: రూ. చూ. అర్జు (రా. 14, 15, 17, 18).

అర్ధపావు: పావులో సగం. చేపల తూనికలో ఒక ప్రమాణం (తె. 27).

అర్ధమణువు: మణుగులో సగం. తూకంలో ప్రమాణ పదం (రా. 21).

అర్ధశేరు: ఉ. అర్దసేరు, అర్ధశేరు; శేరులో సగం. చేపల తూనికలో ఒక ప్రమాణం (తె. 18, 26, 28).

అర్ధశేరు బాటు: ఉ. అర్ధశేరుబాటు. అర్ధశేరు తూచే రాయి (తె. 28).

అర్రపాత: రూ. చూ. ఎరకపీత (కో. 45).

అర్రసవ్వాకు: మూరెడు పొడుగు శరీరాన్ని, జానెడు మూతినీ కలిగి సన్నగా ఉండే నల్లరంగు చేప. ఐదు రెక్కలుంటాయి. మాంసం మెత్తగా

ఉంటుంది. చలికాలంలో మాత్రమే దొరుకుతుంది (కో. 45).

అర్రసొర: చూ. సొర్ర. సొరజాతిచేప, ఎర్రగా ఉంటుంది (కో. 45).

అర్రాంగళ్ళు: పెద్ద మడికింద కట్టేతాళ్ళు. మడిలోని భాగంలోని చేపలు బయటకు పోకుండా ఇరగాల మడికి ఈ తాళ్ళు కడతారు (కో. 45).

అర్రాజు: రూ. చూ. హర్రాసు (తె. 28).

అర్రాజుచేయు: రూ. చూ. హర్రాసుచేయు (తె. 28).

అర్రాబొంతు: వెన్నుమీద ఒక ముల్లునూ, మూడు రెక్కలనూ, పళ్ళను కల్గిన ఆకుపచ్చరంగు చేప. దీని మాంసం మెత్తగా రుచిగా ఉంటుంది (కో. 45).

అర్రాసు ఆడు: రూ. చూ. అర్రాసుపెట్టు (తె. 7).

అర్రాసు: రూ. చూ. హర్రాసు (తె. 215).

అర్రాసు చేయు: రూ. చూ. హర్రాసు పెట్టు. చెరువులు గుత్తకు ఇవ్వడంకోసం వేలంవేయుట (తె. 4).

అర్నీ: తాడును చుట్టగా పెట్టటం (కో. 38).

అర్నీ కట్టుట: తెరచాపను చుట్టివేయటం (కో. 38).

అర్జు (**Labeo, Boga, Cirrhina, Cirrhosa**): బ. అర్జులు; ఉ. అరజు, రూ. అరజ, అరద, అరిజ, అర్జు; సుమారు అడుగు పొడుగు రెండు లేక మూడేళ్ళ వెడల్పుకలిగి తెలుపు లేక నారింజ రంగులో ఉండే చేప. మూతి వెడల్పుగా ఉండి, తోకవైపుకు రానురాను సన్నబడిపోతుంది. పైదవడ కిరుపక్కలా రెండు మీసాలుంటాయి. పెదవిలోపల పెంకులాగ గట్టిగా, పదునుగా ఉండే చిన్న ఎముక ఒకటి ఉంటుంది. వీపురెక్క, గుదంరెక్కలు కురుచగా ఉంటాయి. తోకరెక్క చీలిఉంటుంది. పక్కగీత తోక మొదలుదాకా పూర్తిగా ఉంటుంది. గోదావరి, కృష్ణా, కావేరీ నదుల్లో విరివిగా లభించే ఈ చేపలు తినటానికి రుచిగా ఉంటాయి గాని ముళ్ళు మాత్రం ఎక్కువ, వీటిని బాలింతలు తింటే పాలు పడతాయి (తె. 35; రా. 11, 13, 25, 26, 34).

అర్జుల వలలు: పర్యా. చూ. భేస్నవల. 'అర్జు' చేపలు పట్టే వల. ఈ వల పై భాగంలో కారట్లు (బెండ్లు) కడతారు, చిన్నవాటికి పూసలు కడతారు. పెద్దవాటికి కట్టరు. ఈ వలలో రెండంగుళాల పరిమాణంగల కన్నులుంటాయి (రా. 13, 25).

అర్దుల వల: సిల్కువలలో ఒకరకం వల. ఖానాపూర్‌లో ఉపయోగిస్తారు (తె. 7).

అర్దుసు వల: విసురు వలల్లో ఇదొక రకం వల. పదిహేను పెన్నుల చుట్టు ఆఖరువరకు ఆయపువల. వలభై య్యె నెంబరు నూలు మూడు పోగులు తాల్చి వల అల్లుతారు. దీన్ని కన్ను పరిమాణం అనుకు వల కంటె కొద్దిగా తక్కువ. నాలుగు కళ్ళకొక ఇనుప పూస చొప్పున వేస్తారు. ఇది అన్ని కాలాల్లోనూ ఉపయోగపడుతుంది. దొడ్డు వలలో నుంచి తప్పించుకుపోయిన చేపలు అనుకు వలలోనూ, అనుకు వలలోనుంచి తప్పించుకుపోయిన చేపలు అర్దుసు వలలోనూ, అర్దుసు వలలోనుంచి తప్పించుకుపోయిన చేపలు సన్నపు వలలోనూ పడతాయి (తె. 14).

అర్సె: వలకుండే చుట్టులో ముడి (తె. 12).

అల: వలపైన గుండ్రంగా ఉంగరంవలె ఉండే భాగం (కో. 49).

అలక: 1. లంగరుకు పైవైపున్న గుండ్రటి తాడు. దీనికి మరొకతాడు కట్టి తెప్పకు బిగిస్తారు (కో. 54). 2. లంగారు "ఎద్దాడు"కు రాతికి మధ్య కట్టిన నూలుతాడు (కో. 53). 3. తొరపనంలో అలుగుకి, ఎంటితాడుకి కట్టే రింగుతాడు (కో. 34). 4. కొమ్ముగర్రకి తగిలించే రింగువంటి తాడు (కో. 53).

అలక తట్ట: జానెడు పొడుగు, అరచేతి వెడల్పు ఉండే తెల్లరంగు చేప. చిన్న నోరు, సన్న తోక, శరీరంనిండా ముళ్ళు ఉంటాయి (రా. 24).

అలకతాడు: లంగరుకు రాయిని ముడివేసిన తరువాత మడచి వదలిన తాడు (కో. 39).

అలకముడి: లంగరులో తాడుతో రాయికి వేసినముడి (కో. 39).

అలకలతాడు: వలకు కట్టే కట్టలకు రంధ్రాలు చేసి ఆ రంధ్రాలద్వారా కట్టలలోనికి దూర్చేతాడు (కో. 54).

అలక: చేపల బుంగపైన పట్టుకోనేందుకు ఉండే పట్టుతాడు (కో. 47).

అలకాతాడు: 1. లంగరు రాయివద్దగర కట్టేతాడు, రెండు మూరలుంటుంది (కో. 53, 54). 2. కొమ్ముగడకు తగిలించే తాడు (కో. 53).

అలకాడ: చెవి పై భాగంలో పెట్టుకునే కర్ణాభరణం (కో. 42).

అలుకాముడి: బరమలో అలుగుకి తాడుకి వేసే ఉంగరంవలె ఉన్న మరొక తాడు (కో. 37, 54).

అలకావ్: గాలానికి వాడిన రాగి తీగె (కో. 12).

అలదాంపార: రూ. చూ. అరదాంపార (కో. 39).

అలవ: తెరచాపమూను, కొమ్ముగర్ర కలిపి బిగించిన కట్టు లేక మేకు (కో. 50).

అలిగె: వల కన్నుల పరిమాణం సూచించే పుల్ల. దీనిని పలకమీద పెట్టి కొంచెం గీరాలి. ఇది వలను బట్టీ, కన్ను పరిమాణాన్ని బట్టీ ఉంటుంది. చిన్న కన్నులైతే అలిగె చిన్నదిగా ఉంటుంది. వెడల్పు కన్నులకు వెడల్పు పుల్ల ఉంటుంది. కండ్ల వలకైతే ఇది మూడు అంగుళాల వెడల్పు, నాల్గు అంగుళాల పొడవు ఉంటుంది (తె. 1).

అలివి: ఒట్టు (మేకు)కు కోలకర్రను బిగించే కొబ్బరి తాడు (కో. 45).

అలివివల: ఉ. అలివాల. కనీసం 25 మంది కలసి ఒడ్డున నూరు గజాల లోపున చేపలు పట్టేవల (కో. 36, 45).

అలివికాయ: శరీరం తెల్లగా ఉంటుంది. నల్లని కాడలు నాలుగుంటాయి. ముళ్ళుండవు. ఇది కుడితే మంట పుట్టి చంకలో బిళ్ళలు కడతాయి. దీని వెన్నుపట్టె మీది పెద్ద బుడ్డ శరీరం వత్తుకొనకుండా కాపాడుతుంది. నీటిలోని నాచు తింటుంది. దీనిని తినరు (కో. 45).

అలివితీయు: (దారానికి) పురి తీయటం (కో. 45, 47).

అలిసా: కోలకర్ర కామకి వేసిన గుండ్రని తాడు. దీనికి గాయపుతాడు కడతారు (కో. 23).

అలుగు[1]: పర్యా. ఆగరి. 1. బరమ కింది భాగంలోని అడ్డ పిడిలో బిగించిన పొడుగాటి ఇనుప ముక్క. దీని చివర భాగం సూదిలాగ కోసుగా ఉండి చెక్కలకు బెజ్జాలు వేయటానికి పనికివస్తుంది (కో. 16, 34, 37, 47). 2. 'తరపనం' కింది ఇనుప భాగం (కో. 38). 3. చేబాడిస కింది భాగంలో చెక్కలు నరకటానికి వీలుగా పదునుగా ఉండే ఇనుపముక్క, దీన్ని కామకు బిగిస్తారు (కో. 54).

అలుగు[2]: తెప్ప మొక్కుపుల్లకు, తండుకర్రకు కలిపి బిగించే గుండ్రని టెంకాయతాడు, లేక తాటినార తాడు. ఈ అలుగు ఎప్పుడూ, మొక్కుపుల్లకే ఉంటుంది. తండుకర్రను ఈ అలుగులో ఉంచి దూర్చుతారు (కో. 12, 14).

అలుగు[3]: రూ. అలువు. పర్యా. ఆకు, ఇర్సూక్కు. బరమ మొ॥ పరికరాలు అడుగు భాగాన ఉండే పదునైన ఇనుప భాగం. ఈ భాగం మొన తేలి చెక్కలకు రంధ్రాలు వేయటానికి పనికి వస్తుంది (కో. 16, 22, 34, 37, 38, 45, 47, 54).

అలుగు[4]: పర్యా. ఎంటి. తండుకర్రను పడవ కొయ్యకు బిగించే కొబ్బరితాడు. ఇది గుండ్రంగా ఉంటుంది. దీనిలోనుంచి కోలకర్రను దూర్చి కడతారు. దీనిని పడవను నడపడానికి ఉపయోగిస్తారు (కో. 16).

అలుగుపాము: చిన్నపాములు మూరెడు పొడుగున, పెద్దవి బారెడు పొడుగున ఉంటాయి. శరీరంమీద కట్లుకట్లుగా మచ్చలు ఉంటాయి. తోక చివర సన్నగా ఉంటుంది. ఇది కరిస్తే మనిషి వెంటనే మరణిస్తాడు. సముద్రంలో ఉంటుంది (కో. 23).

అలుగుబడు: చెరువులో నీరెక్కువై పొర్లి పోవటం (తె. 29).

అలువు: రూ. చూ. అలుగు[3] (కో. 54).

అల్క: రూ. చూ. అల్లికం (తె. 10).

అల్లకణస: పర్యా. పచ్చకణస. మూడు రెక్కలు కలిగి జానెడు పొడవున పసుపురంగులో ఉంటుంది. నోరు చిన్నది. పొలుసుంటుంది. తోక సన్నగా ఉంటుంది. మాంసం మెత్తన. రుచిగల చేప (కో. 45).

అల్లికం: రూ. అల్క 1. కొడమ పుల్లలను కలిపి 'ఊడపాలెతీగె'తో కట్లు కట్టడం. ఈ కట్టు అల్లిక (రా. 19). 2. ఊదు పుల్లలను చిన్ననూలు తాడు లేక తీగెతో పుల్లలు విడిపోకుండా కట్టటం (రా. 19).

అల్లికం కట్టు: కొడమపుల్లలు విడిపోకుండా అల్లికగా కట్టిన - కట్టు, నూలుదారం కట్టు. లేక జనపనార కట్టు (రా. 13).

అల్లికం దారం: కొడిమెపుల్లలు విడిపోకుండా ఉండేందుకై పుల్లలను కలుపుతూ అల్లిన (కట్టిన) దారం లేక తాడు (రా. 28).

అల్లడి: రూ. చూ. (కో. 39, 43, 49).

అల్లపుమట్ట: **(Ophioce Phalus. Gachua, Gobius Girus)**: రూ. అల్లపుమొట్ట; పర్యా. కోరమట్ట: నీటినిబట్టి నలుపు లేక ఆకుపచ్చ రంగులో ఒక అడుగుదాకా పెరిగే ఒక రకం చేప. వీపురెక్క, గుదంరెక్క, తోకరెక్క, పలత రంగులో ఉంటాయి. తోక సన్నంగా ఉండే ఈ చేప మాంసం రుచిగా ఉంటుంది (కో. 39, 45).

అల్లపు మొట్ట: రూ. చూ. అల్లపుమట్ట (కో. 45).

అల్లాడు: మాలుగు కర్రకు, వలకు కట్టినదారం (కో. 49).

అల్లాతి చేప: తెలుపురంగులో ఉండే పొడవైన చేప. శరీరంపైన ఐదురంగుల్లో మచ్చలుంటాయి. ఇది

కరిస్తే బాధ కలుగుతుంది (కో. 3).

అల్లాంపచ్చు: మూరెడు పొడవున ఆకుపచ్చ రంగులో ఉండే చేప. నోరు వెడల్పుగా ఉండే ఈ చేపకు పొలుసుండదు. శరీరంపైన అడ్డంగా ఆరు గీత లుంటాయి. రెండు రెక్కలుంటాయి. వెన్నుపైన చిన్నరెక్క ఉంటుంది (కో. 45).

అల్లిక: మందగించిన నీటివడి (కో. 34).

అల్లిగడ్డి: ఇది నీటిమొక్క. మంచి నీటిలో పెరుగు తుంది (తె. 6).

అల్క్రజాతులు: చేపలవేటలో పాల్గొని జీవించే జాతులు (తె. 24).

అల్లుబారపట్టె: వానాకాలంలో చెరువులు నిండి పారే నీరు (తె. 18).

అల్లెతాడు: పర్యా. చూ. ఏడిసలతాడు: చేపలను కలవరపెట్టి పట్టేపద్ధతి. దీనికి నలుగురు మనుష్యులు అవసరం. ఒక తాడుకు తాటేకులు కడతారు. రెండు చివరలు మనుష్యులు పట్టుకొని మొలలోతు నీళ్ళలో ఈ తాడు తిప్పుకుంటూ వస్తారు. తాటేకు లను చూసి చేపలు కలవరపడిపోయి ఒక పక్కకు చేరుతాయి. అటుపక్కనే మరోయిద్దరు ఒక గుడ్డను పట్టుకొని ఉంటారు. తాటేకులను చూసి భయపడిన చేపలు ఈ గుడ్డలో జొరబడతాయి. ఆ గుడ్డను మడిచి వెలుపలికి తెచ్చి చేపలను తీసుకుంటారు (రా. 1).

అళసరొయ్య: చూ. రొయ్య. ఎరుపురంగులో ఉంటుంది (కో. 14).

అళాపుటేకి: చూ. టేకి: టేకిజాతిచేప. తెలుపు - నలుపురంగులు కల్సి ఉంటుంది (కో. 6).

అళిసె: పడవలో అంచుకు, తన్నుగ్రక్కు ఉండేపుల్ల. దీనికే కోలకర్ర కడతారు (తె. 2).

అవకరం: బుట్టలు. ఈ బుట్టలలో మంచుతో కలిపి చేపలను ఎగుమతి చేస్తారు (కో. 43).

అవడబెజ్జం: పర్యా. చూ. అవరం. నావలేక పడవ వెనుక భాగంలో చుక్కాని అమర్చే చోటు (కో. 31).

అవనాక్షమ్మ జాతర: ఈమె నారాయణవనం గ్రామ దేవత. ఈమెకు ప్రతి సంవత్సరం ఆవడి నెలలో జాతరచేస్తారు (రా. 3).

అవరం: ఉ. అవరము, అవరాము, అవరాం; రూ. అమరం, అమరాం, అమరాము; పర్యా. అవడబెజ్జం అవరంసిరత: నావ లేక పడవ వెనుక భాగంలో చుక్కాని అమర్చేచోటు (కో. 16, 22-24, 26, 31, 35, 45, 47, 54; తె. 41).

అవరంకట్టు: పడవ వెనుక భాగంలో ఉన్నకొయ్య, పైకిలేచి ఉంటుంది (కో. 3).

అవరం చెక్క: పడవ వెనుక భాగంలో చెక్కతో తయారుచేసిన పరికరం. పడవ దిశలు మార్చు కోవటానికి చుక్కానివలె ఉపయోగిస్తారు (కో. 45).

అవరం తట్టు: పర్యా. అవరంబల్ల, అవరాంపందాం చెక్క, అవరాం మాకు; పడవ వెనుక భాగంలో పడవ నడిపేవాళ్ళు నిల్చొని లేక కూర్చొని గెడ వేయటానికి వీలుగా అమర్చినబల్ల. దీని కింది భాగం గూడువలె ఉంటుంది. వానకు తడువకుండా దీనిలో కూర్చొనవచ్చు (కో. 16, 22, 23, 37).

అవరం తెడ్డు: పడవలో 'అవరం' పైన ఉపయోగించే తెడ్డు (కో. 45).

అవరం దిమ్మ: అవరం ముక్క కదలిపోకుండా మేకులతో బిగించే మందముగల చేకుకర్ర (కో. 35).

అవరం పన్ను: పడవ వెనుక భాగం (తె. 41).

అవరం బల్ల: పర్యా. చూ. అవరం తట్టు. పడవ వెనుక భాగంలో పడవ నడిపేవాళ్ళు నిల్చొని లేక కూర్చొని గెడవేయటానికి వీలుగా అమర్చినబల్ల. దీని కిందిభాగం గూడువలె ఉంటుంది. వానకు తడువకుండా దీనిలో కూర్చొనవచ్చు (కో. 23).

అవరం బీత: చుక్కాని దగ్గర ఉన్న అవరం మొదటి భాగం (కో. 22).

అవరం ముక్క: నావ వెనుక భాగంలో సుమారు గజం పొడవు ఉన్న టేకుబల్ల (కో. 26, 35).

అవరం మొక్క: పడవ వెనుక భాగం. అంటే అవరంవైపు పడవ చివరి అంచు (కో. 23, 24).

అవరం మోకు: పెద్దవల పడవ వెనుక భాగాన పైకి పొడుచుకొని వచ్చిన కొయ్యముక్క (కో. 45).

అవరం సిరత: పర్యా. చూ. అవరాం. నావ లేక పడవ వెనుక భాగంలో చుక్కాని అమర్చేచోటు (కో. 22).

అవరాం: రూ. చూ. అవరం (కో. 10, 12, 14).

అవరాం కట్టుతాడు: తెప్ప వెనుక భాగం అవరంలో కొయ్యలను కలిపికట్టిన 'జనుము' తాడు (కో. 12, 14).

అవరాం గూడు: అవరం వైపుండే బల్లకింది గూడు వంటి భాగం. వానకు తడువకుండా ఇందులో కూర్చొనవచ్చు (కో. 14).

అవరాం పందాంచెక్క: పర్యా. చూ. అవరం తట్టు: పడవ వెనుక భాగంలో పడవ నడిపేవాళ్ళు

నిల్చొని లేక కూర్చొని గెడవేయటానికి వీలుగా అమర్చినబల్ల. దీని కింది భాగం గూడువలె ఉంటుంది. వానకు తడుపకుండా దీనిలో కూర్చోవచ్చు (కో. 5).

అవరాం మాకు: పర్యా. చూ. అవరం తట్టు: పడవ వెనుకభాగంలో పడవ నడిపేవాళ్ళు నిల్చొని లేక కూర్చొని గడవేయటానికి వీలుగా అమర్చిన బల్ల. దీని కిందిభాగం – గూడువలె ఉంటుంది. వానకు తడువకుండా దీనిలో కూర్చోవచ్చు (కో. 47).

అవిట: వర్షంపడే కాలం. చేపలుదొరికే కాలం (కో. 45).

అవిటి వల: ఇరగవలలో వారాం కింవగల వల భాగం. ఈ భాగంలో 800 కన్నులుంటాయి (కో. 45).

అవిరి వల: చెరువులలోగాని, ఏటిలోగాని నీరు ఎక్కువై వలను వదలటానికి వీలులేనప్పుడు ఆదరిని ఈవరిని ఇద్దరు మనుష్యులు పట్టుకుని లాగే వల. అవసరాన్నిబట్టి వలకు రాళ్ళు కడతారు (కో. 52).

అవిలి వల: ఉ. అవిలొల: 1. నీటిమీద వలవేసి లాగినప్పుడు అన్నిరకాల సన్నచేపలు పడే ఒకరకం వల (కో. 16). 2. ఇరగవలలో ఏంటువల పై భాగం (కో. 40).

అవిలి వలసంచి: అవిలివల మధ్యలో ఉండే సంచి. వలలో చిక్కుకున్న చేపలన్నీ ఈ సంచిభాగం లోనికి పోతాయి (కో. 16).

అవ్వనమ్మ: చేపలవేటకు వెళ్ళినవాడు చేపలు పడక పోతే వచ్చేవారం ఈ దేవతకు పండుగచేసి నైవేద్యం పెడతారు (కో. 6).

అంసన కుంట: చేపలుండే ఒక నీటి కుంట (తె. 8).

ఆ

ఆక: కాళ్ళవేళ్ళకు ధరించే మట్టెలు (కో. 41).

ఆకటి వేళ: ఉ. ఆకటీల: పర్యా. చూ. అంబటేల: 1. ఉదయం 8 గంటలనుంచి 11 గంటలలోపు సమయం (తె. 9, 10, 14, 15, 16, 18, 20, 21, 23, 26). 2. మిట్టమధ్యాహ్నం (తె. 12).

ఆకాశం: చేపల వేటకు సముద్రంమీదికి వెళ్ళేటప్పుడు ఏదారివెంట వెడతారో ఆదారివెంటనే తిరిగి రావడానికి పెట్టుకున్న గుర్తు (కో. 38).

ఆకు: పర్యా. చూ. అలుగు[3]. బరమ మొదలైన పరికరాల అడుగుభాగాన ఉండే పదునైన ఇనుప భాగం. ఈ భాగం మొనతేలి చెక్కలకు రంధ్రాలు వేయడానికి పనికివస్తుంది (కో. 16, 22, 37, 38, 45, 84).

ఆకు కరుకు: బుట్ట పైభాగం – కిందిభాగాలను కలిపే కుట్టు (కో. 12).

ఆకు కుంటుముక్క: వేలు లావున, అనుగుపొడవు పెరిగే ఆకుపచ్చరంగు చేప. శరీరంనిండా రంపం లాంటి ముళ్ళుంటాయి (రా. 18).

ఆకు జెల్ల: రూ. చూ. అక్కజెల్ల (కో. 29).

ఆకు జెలగ: ఉ. ఆకు జలగ: అంగుళం పొడవున ఎర్రగా ఉండే ఒకరకం జలగ (కో. 51).

ఆకు పొరవ: పర్యా. ఆకుపోరువాయి; చూ. పొరవ. పొరవ జాతి చేప. ఆకువలె పల్చగా ఉంటుంది. వెన్ను గోధుమరంగులోను, పక్కభాగం తెలుపు రంగులోను ఉంటుంది. చిన్న ముళ్ళుంటాయి. తోక సన్నం. వెడల్పుగా ఉంటుంది. పొలుసు ఉంటుంది (కో. 7, 39, 47, 54).

ఆకు పోరువాయి: ఉ. ఆకు పోరాయి, ఆకు పోరు వాయి; పర్యా. చూ. ఆకుపొరవ; చూ. పొరవ: పొరవజాతి చేప. ఆకువలె పల్చగా ఉంటుంది. వెన్ను గోధుమరంగులోను, పక్కభాగం తెలుపు రంగులోను ఉంటుంది. చిన్న ముళ్ళుంటాయి. తోక సన్నం. వెడల్పుగా ఉంటుంది. పొలుసు ఉంటుంది (కో. 7, 47, 49).

ఆకు బేడిస: చూ. బేడిస. ఆకువలె ఉంటుంది బేడిస జాతి చేప (తె. 41).

ఆకు బొమ్మిడాయి: రూ. ఆకుబొమ్మిడము; చూ. బొమ్మిడాయి. బొమ్మిడాయి జాతి చేప. సుమారు మూడునుంచి నాల్గు అంగుళాల పొడవుండే ఈ చేప వెన్నుమీద రంపంలాగా ముళ్ళుంటాయి. మూతి క్రమంగా సన్నగా ఉంటుంది. ఎర్రగా ఉంటుంది. బల్లపరుపుగా ఉండి పొడవైన ఆకులాగా ఉంటుంది. అందువల్లనే దీన్ని ఆకుబొమ్మిడం అంటారు. శరీరం అంతా గుండ్రంగా ఉండి, క్రమంగా తోకవైపు సన్నగా ఉంటుంది (కో. 22).

ఆకు బొమ్మిడము: రూ. చూ. ఆకు బొమ్మిడాయి (కో. 22).

ఆకు మదురు: ముట్టె పొడవుగాఉండే ఒకరకం చేప (కో. 36).

ఆకు మెత్తాళ్ళు: జానెడు పొడవున తాటేకువలె పల్చగా ఉండే తెల్లరంగు చేప. శరీరంనిండా ముళ్ళుంటాయి (కో. 3).

ఆకురాయి: ఉ. ఆకురాయి: బరమ, రంపం మొదలయిన పనిముట్లకు పదునుపెట్టే 'ఉక్కు' సాధనం (కో. 4, 16, 34, 37, 38, 54).

జన్యరూపాలు: కట్ట—, చమురు—, చిన్న—, పెద్ద—, మళ్ళ—.

అకుల సెటారి: ఒకరకం చేప (కో. 39).

అకుళ్ళు: పర్యా. చూ. నెత్తళ్ళు. పెద్ద చేపలు బెత్తెడు (ఆరు అంగుళాల) పొడవు ఉంటాయి. చిన్నవి రెండు లేదా మూడు అంగుళాల పొడవుంటాయి. వెన్నుమీన, గూబవద్ద రెండుపక్కల రెండు రెక్కలుంటాయి. తోకరెక్క ఉంటుంది. తెలుపురంగు చేప. చనిపోయిన తర్వాత తల ఎరుపురంగుగా మారుతుంది. శీతాకాలంలో ఎక్కువగా దొరుకుతాయి. తెల్లపొలుసుంటుంది. పథ్యానికి వాడుతారు. ఈ చేప మాంసం బాలింతలకు పాలుపడటానికి వాడుతారు (కో. 46, తె. 33).

అక్షన్: పర్యా. చూ. హర్రాసు: వేలంపాట (తె. 33).

అక్షన్‌పాడు: పర్యా. హర్రాసుబడు: చెరువులను వేలం పాట పాడటం (తె. 11).

అక్కొర్డిపె: కొడిపెజాతికి చెందిన చేప. చిన్నవిగా ఆకుపచ్చరంగులో ఉంటాయి. వీటికి ముళ్ళుంటాయి. తోక ఉంటుంది. చూపుడువేలు పొడవున, కొద్దిగా వెడల్పుగా ఉండే యీ చేపలు కొన్ని నీలం రంగులో ఉంటాయి. కొన్ని ఎరుపు, తెలుపు కలిసిన రంగులో ఉంటాయి. ఈ చేపలను ఎండలో చూచినపుడు వీటి శరీరం నీలంరంగు మెరుపులో కనిపిస్తుంది. పెద్దవి మూడంగుళాల పొడవు, అరంగుళాల వెడల్పుకూడా ఉంటాయి (తె. 6, 13, 28).

అగర: రూ. చూ. అగరి (కో. 37, 38).

అగరి: రూ. అగర; పర్యా. అలుగు[1]. 1. బరను కిందిభాగంలోని అడ్డిపిడిలో బిగించిన పొడుగాటి ఇనుపముక్క. దీని చివరిభాగం, సూదిలాగ కోసుగా ఉండి చెక్కలకు బెజ్జాలు వేయడానికి పనికివస్తుంది. 2. 'తరపనం' కిందిఇనుపభాగం. 3. చేబాడిస కింది భాగంలో చెక్కలు నరటానికి వీలుగా పదునుగా ఉండే ఇనుపముక్క. దీన్ని కామకు వాడుతారు (కో. 38).

అగష్టు: పన్నెండు నెలలలో ఒకటి. ఈ నెలలో చేపలుపట్టడం తక్కువ. అగష్టునుండి డిశెంబరు వరకు గాలాలతో చేపలు పడతారు (కో. 16, 45).

అగు: రూ. చూ. వాగు (తె. 2; రా. 31).

అగు నిల్చు: నీటి ప్రవాహం ఆగిపోవడం (తె. 5).

అజాం: పరమాన్‌క్రర గొలుసుకి తగిలించిన తాడు (కో. 50).

అజాం కడి: పర్యా. చూ. అజ్జింకప్పి: తెరచాపను లాగడాని కుపయోగించే కప్పి. అజాంతాడును దీనికి తగిలిస్తారు. ఈ తాడు లాగితే తెరచాప పైకి పోతుంది (కో. 16).

అజ్జిం కప్పి: రూ. అజుంకప్పి, అజెంకప్పి, అజ్జం కప్పి, పర్యా. అజాంకడి: తెరచాపను లాగటానికుపయోగించే కప్పి. అజాంతాడును దీనికి తగిలిస్తారు. ఈ తాడు లాగితే తెరచాప పైకిపోతుంది (కో, 35).

అజాం గొలుసు: అజాంతాడు తగిలించేందుకు పడవ ముందు భాగంలో ఉండే గొలుసు (కో. 34).

అజాను తాడు: రూ. చూ. అజాంతాడు (కో. 17).

అజాం తాడు: రూ. అజానుతాడు, అజుంతాడు, ఆంజాంతాడు: తెరచాపను పైకిలాగేతాడు. కొయ్య కప్పిలో అమర్చి ఉంటుంది. కొబ్బరినారతాడు (కో. 3, 13, 14, 17, 22, 34).

అజాం పోటు: కొయ్య పరమాలుకి ఉంటుంది. ఒక కర్రకు దీన్ని తగిలిస్తారు (కో. 7).

అజుం కప్పి: రూ. చూ. అజుంకప్పి (కో. 32).

అజుం తాడు: రూ. చూ, అజాంతాడు (కో. 32).

అజెం కప్పి: రూ. చూ. అజ్జింకప్పి (కో. 34).

అజ్జం: తెరచాపను పైకెత్తటాని కుపయోగించే తాళ్ళు, వీటిని 24 పోగుల పురిపెట్టి తయారుచేస్తారు (కో. 35).

అజ్జంకప్పి: రూ. చూ. అజ్జింకప్పి (కో. 35).

అజ్జింగాసు: అణిం తట్టుమీద మేకుతో బిగించిన ఇనుపరింగు. దీన్ని తెరచాప తాళ్ళను లాగి కట్టటానికి ఉపయోగిస్తారు (కో. 35).

అజ్జిం లింగి: కొయ్య కడిమిని తెరచాప పరవానును కలిపి కట్టటానికి ఉపయోగించే ఇనుప తీగలతాడు (కో. 35).

ఆంజాం తాడు: రూ. చూ. అజాంతాడు (కో. 3,24).

ఆంజికిందు వల: తెళిమికిందువల కంటె కొంచెం పెద్దకళ్ళు కలిగిన వల (కో. 3).

ఆట గాలం: పర్యా. చూ. చిన్నగాలం. పొడవైన సన్నటి వెదురుకర్రకు సన్నటి నూలుతాటిని కట్టి, దానికి గాలం కడతారు. కర్రనుంచి దాదాపు అర గజం దూరంలో తాడుకు బెండు కడతారు. తాడు చివరలో గాలం కడతారు. చేప పడగానే బెండు మునుగుతుంది. చేపనుతీసుకుని బుట్టలో వేసుకుంటారు. అన్నిరకాల చేపలు పడతాయి (తె. 38).

ఆట పరిగలు: ఉ. ఆటపరిగి; పర్యా, దోబిడాయి పరిగ: తెల్లటి ఒకరకం పరిగజాతి చేపలు. నీళ్ళపై తిరుగాడుతుంటాయి. చిన్న చేపలు (కో. 22, 29).

ఆటు వల: రూ. చూ. ఓటువల (కో. 47).
ఆడ: అక్కడ (తె. 38).
ఆడ కప్పు: బెండలోని నిలువుపుల్లలు. ఇవి పచ్చివిగా ఉంటాయి (కో. 42).
ఆడచేప: ఆడచేప, మగచేపతో కలిసి సంతాన ఉత్పత్తిని చేస్తుంది (రా. 35).
ఆడ రొయ్య: రొయ్యలలో ఆడది. దీనికి కడుపుకింద గుడ్లుంటాయి. గుడ్లున్నంతమేర రంగు ఉంటుంది. కొత్తనీటిలో నీటికెదురీది గుడ్డు విడుస్తుంది (కో.19).
ఆడే రెక్క: చేప మొప్పలదగ్గర ఉండే రెక్క (రా. 6, 9).
ఆణెం: రూ. చూ. అనిం (కో. 4).
ఆతి పూరి రేకు: చేపలు లభించే ప్రదేశం (కో. 9).
ఆతునందు: పెద్దరకం ఎండ్రకాయ. శరీరం నల్లగా ఉండి పొట్టతెల్లగా ఉంటుంది. గిట్టలు, కాళ్ళు ఉంటాయి. సముద్రంలో దొరికే మంచి రుచిగల జలచరం (కో. 5).
ఆదరిచెంగు: గవినివల అవతలి పైపున ఉన్నవల అంచు (కో. 36).
ఆనగం కాయలు: కొన్ని ఆనగం కాయలు వరుసగా (ఆనపకాయలు) పేర్చి తెప్పలాగా కడతారు. లోతు నీటిలో దీని సహాయంతో చేపలు పడతారు (తె. 5).
ఆనం దేవుడు: కందుకూరులో వెలసిన ఒక దేవుడు (రా. 29).
ఆనపాము: రూ. చూ. వానపాము (తె. 24).
ఆపు: రంపంపిడి (కో. 47).
ఆబోతు **(Triacanthus Brevirostris)** : ఉ. ఆబోరి. శరీరం కోలగా ఉండి, పక్కలు అదమబడి వెండి రంగులో తొమ్మిదిన్నర అంగుళాల పొడవు పెరిగే చేప. తోకభాగం పొడవుగా ఉండి తోకరెక్క బాగా చీలి ఉంటుంది. పళ్ళురెండు దౌడల్లో, రెండు వరుసల్లో ఉంటాయి. మొదటి వీపు రెక్కమీద బలమైన పెద్దముల్లుండి, దానివెనుక నాలుగు చిన్న ముళ్ళు ఉంటాయి. కింది రెక్కలు రెండు బలంగాను పెద్దముళ్ళ రూపంలోను ఉంటాయి. చిన్న పొలుసులుంటాయి. రెండు జతల ముక్కు రంధ్రాలుంటాయి. మొప్పరంధ్రం చిన్నదిగా ఉండి, ముందు పక్కరెక్కలు ముందుభాగంలో ఉంటాయి. రెండో వీపురెక్క, గుదంరెక్క సమానంగా ఉంటాయి. వీపురెక్కపై నల్లని పచ్చ ఉంటుంది. బెస్తవారు విశేషంగా తింటారు. మే నెలలో ఎక్కువగా దొరుకుతాయి. చూ. చి. 176 (కో. 49).
ఆమండపీత: ఎర్రగా ఉంటుంది. ఆ ఎర్రని రంగు మీద తెల్లని పెద్ద ఛీరలుండి వాటిమధ్య చుక్కలుంటాయి (కో. 50).
ఆముదం: **(Casteroil)** ఉ. ఆవదం: ఆముదపు చెట్టునుండి తీసిన నూనె. జిడ్డుగా ఉంటుంది. పడవకు పూస్తారు (కో. 17).
ఆయ్: తొట్టి మూతిచుట్టూ కట్టిన కట్టు (తె. 17).
ఆయ్ కొసలు: ఉట్టు వలకు పైభాగంలో కట్టబడిన తాళ్ళ కొసలు (కో. 40).
ఆయ: ఉట్టువలకు పైభాగంలో కట్టబడిన తాడు (తె. 40). 2. వల కన్ను పరిమాణం (రా. 34). 3. ఉట్టులో వెడల్పుగా ఉన్న భాగం (కో. 42).
ఆయపు వల: పర్యా. పైవల: విసురొలలో పైభాగం (తె. 16, 17, 26, 38).
ఆయిలుకట్టె: ఉ. ఆయిల్కట్టె: 1. తెప్పకు అడ్డంగా చివరలనువేసిన కర్ర (తె. 14); బరిగెలు గాలానికి వాడే కర్రముక్క (తె. 12).
ఆరచ్చులు: విసురొలలో ఒకభాగం పేరు (తె. 1).
ఆరతి కర్పూరం: హారతి కర్పూరం (కో. 38).
ఆరనం: రూ. చూ. ఆర్ణం (కో. 47, 52).
ఆరనం బెత్తం: పడవ చెక్కల్ని కదలకుండా కట్టేందుకు వాటికున్న బెజ్జాలలో నులకతాడును దూర్చటానికి ఉపయోగించే సూదివంటి కొయ్య పనిముట్టు (కో. 47).
ఆరనార: రూ. చూ. ఆరెనార (రా. 35).
ఆరబోయు: పారబోయు (తె. 28).
ఆరవేయడం: చేపలను పట్టడం అయిన తర్వాత వలను నీళ్ళలో జాడించి ఎండబెట్టడం (కో. 57).
ఆరాంవెళ్ళి: రూ. ఆరావెళ్ళి: వరుసగా ఒకేచోట ఉండే ఆరు పెద్ద నక్షత్రాలు (కో. 3).
ఆరావెళ్ళి: రూ. చూ. ఆరాంవెళ్ళి (కో. 1).
ఆరినార: రూ. చూ. ఆరెనార (తె. 26).
ఆరినారకట్లు: మూడాసులమావు పుల్లలు విడిపోకుండా ఆరెనారతో కట్టేకట్లు (తె. 40).
ఆరు ఇర్వెచ్చులు: ఉ. ఆరిర్వెచ్చులు: మొట్టొలలో నాలుగు ముప్పెచ్చులు తరువాతి చుట్టు. పైన 360 కన్నులూ, కింద 480 కన్నులూ ఉంటాయి (తె. 20).
ఆరు: పర్యా. చూ. ఆరుబల్ల: నావముందు భాగంలో అడ్డంగా బిగించిన చెక్క. దీనిమీద కూర్చొని తెడ్డువేస్తారు (కో. 26, 31, 35).

ఆరుగురు: ఇరగొలలోపడిన చేపలను ఆరుగురు పంచుకోవడం (కో. 6).

ఆరుజానల కొడిమె: నిలువుకొడిమె జాతికి సంబంధించినవల. అన్నిటికన్న పెద్దది. ఒక అసు ఉంటుంది. దీనినే పెద్ద కొడిమె అంటారు (రా. 35).

ఆరుద్ర: 1. ఆరుద్రకార్తె (తె. 22); 2. చేపలు గుడ్లుపెట్టే కాలం (తె. 32).

ఆరుపెచ్చులు: విసురొలలో ఒక భాగం (రా. 31).

ఆరుపెచ్చుల చుట్టు: ఎద్దవరుసవల, అనుకువల, సన్నపు వలల్లో (తె. 41). పదిహేను బెచ్చులచుట్టు తరువాతిచుట్టు ఆరు చుట్లుంటాయి (తె. 15).

ఆరుపెచ్చుల మాల్లు: ఎద్దవరుస వల, అనుకువల, సన్నపువలలో తర్సనొక్కల, తర్సనాల్వొలల్లో పదారు తొమ్మిదిబెచ్చుల చుట్టు, తరువాత చుట్టు, ఆరుపెచ్చుల చొప్పున ఆరుమాల్లు పొలుగుతూ ఉంటారు. సన్నపువల, తర్సనొక్కల, అనుకువలలో పదిచుట్లూ తర్సనాల్వొలలో 6 చుట్లూ ఈ చుట్టును కడతారు.

ఆరుబల్లా: పర్యా. ఆరు: నావలో అడ్డంగా బిగించిన చెక్క దీనిమీద కూర్చొని తెడ్డువేస్తారు. పడవలో ఇలాంటివి నాల్గుంటాయి (తె. 41).

ఆరుబొడలు: పల్చనొలలో ముప్పైపెచ్చుల తర్వాతి భాగం. విసురువలలో ఒక భాగం. దీనికి పెచ్చులుండవు. కన్నుల సంఖ్యకు సంబంధించింది (రా. 3, 36).

ఆరుమాల్గలు: రూ. ఆరుమాల్గు, ఆరుమాల్లు; 1. విసురువలలో ఒక భాగం. కన్నుల లెక్కకు సంబంధించింది. ఒక మాల్లకు 30 పెచ్చులు. (రా. 36). 2. అనుకువలలో ఆరవ మాల్గుచుట్టు. అనుకువల, ఎద్దర్వొల, సన్నపువలల్లో నాల్గుమాల్లు తరువాత చుట్టు. 360 కన్నులుంటాయి (తె. 25, 26; రా. 36).

ఆరుమాల్గు: రూ. చూ. ఆరుమాల్గలు (తె. 26).

ఆరుమాల్లు: రూ. చూ. ఆరుమాల్గలు (తె. 25).

ఆరె: గాలం ముల్లుమొన. ఎరగుచ్చే చోటు (తె. 6).

ఆరెచెట్టు: అడవులో లభించే ఒకరకం గారచెట్టు, దీని నారతో కొడిమెపుల్లలు కూర్చుతారు (రా. 34).

ఆరెచ్చులు: పర్యా. చూ. ఆర్వెచ్చులు, 1. అనుకువల, చిన్నవరుస వల, పెద్ద వల, ఎద్దర్వొలల్లో ఆర్పట్టల్ తరువాతచుట్టు. ఈ చుట్టులో 510 కన్నులుంటాయి (తె. 27).

ఆరెతాళ్ళు: పడవలో స్తంభం పడిపోకుండా కట్టిన లావుపాటి కొబ్బరితాళ్ళు (కో. 5).

ఆరెతీగ: ఆరెచాప పడిపోకుండా కట్టిన ఇనుపతీగ (కో. 5).

ఆరెనార: రూ. ఆరనార, ఆరినార. ఆరెచెట్టునార. దీనిలో తాళ్లు తయారుచేసి కొడమలకు కడతారు (రా. 34, 35).

ఆరెయ్య: తలపెద్దది. తోకసన్నం. చర్మంగట్టి. కడుపుపార్శ్వంలో ముళ్ళుంటాయి. తలపార్శ్వంలో కాళ్ళు ఉంటాయి. మీసాలు ఉంటాయి. తలమీద రెండు ముళ్ళుంటాయి. తోక చిన్నది. మూర పొడవుంటుంది. చర్మం గంట్లుగంట్లుగా ఉంటుంది. (కో. 45, 50, 54).

ఆరేయు: నీటిలో తడిసిన వలను ఎండవేయడం (తె. 35, 36).

ఆరేళ్ళాస్తి: కండెలవల జాతికి చెందిన ఒక రకంవల. దీని కన్ను ఆరువేళ్ళు దూరేటంత పరిమాణంలో ఉంటుంది. నీటిమీద వల విసిరి చేపలు పడతారు (రా. 20, 21).

ఆరేళ్ళ అచ్చు: అచ్చులంటే కన్ను. ఆరువేళ్ళు దూరేటంత పరిమాణం కళ్ళున్నవల (తె. 41).

ఆరేళ్ళాస్తి వల: కండెలవల జాతికి చెందినవల. ఆరువేళ్ళు పట్టేటంత కన్నుపరిమాణం కల్గి ఉంటుంది (రా. 22, 24).

ఆరోనెంబరుగాలం: ఉ. ఆరోనెంబరుగేలం: క్రరకు కట్టేది. సన్నని క్రరకు దారంకట్టి చివర గాలం ముల్లు కట్టి నీటిలో వేస్తారు. దీనికి క్రొరమేనులు, వాలగలు మొదలైన చేపలు పడతాయి (కో. 25, 43).

ఆర్సం: రూ. ఆసనం, అర్నం; పర్యా. చూ. బెత్తం పుల్ల: పడవ చెక్కలను కదలకుండా కట్టేందుకు వాటికున్న బెజ్జాలలో నులక తాడును దూర్చటానికి ఉపయోగించే సూదివంటి పరికరం. ఇది గొడుగు చువ్వను పోలిఉంటుంది (కో. 47).

ఆర్నం: రూ. చూ. ఆర్సం (కో. 47, 53).

ఆర్పట్టమాల్: సన్నపువల, ఎద్దర్వొల, పల్చటివల, అనుకువల, ఉక్తొలల్లో వాల్గు ముప్పెచ్చుల్ తరువాతచుట్టు. 60 కళ్ళు అల్లి 6 మాళ్ళు కడతారు. బట్టలు మామూలువి (తె. 18).

ఆర్పట్టల్: 1. అనుకువల, ఎద్దవరుసవల, సన్నపువల, చిన్న వరుసవల, పెద్దవలల్లో నాలుగు మాల్గల తరువాతచుట్టు. 360 కన్నులుంటాయి. 2. ఎద్దర్వొల, సన్నపువలల్లో నాల్గు ముప్పెచ్చుల తరు

వాత (తె. 27) చుట్టు. మీదికి 60 కన్నులు, కిందికి 60 కన్నులూ ఉంటాయి (తె. 15, 17, 22, 23). 3. అనుకువల, సన్నపువల, ఎన్నొలల్లో ఆర్మపెచ్చులు తరువాతచుట్టు. పైన 60-60 కన్నులూ, కింద 90-90 కన్నులూ ఉంటాయి (తె. 19-21).

ఆరుముప్పయి పెచ్చులు: ఉ. ఆర్మప్పయి బెచ్చుల్; రూ. చూ. ఆరుము ప్పెచ్చులు (తె. 9,24).

ఆరుముప్పెచ్చులు: ఉ. ఆర్మప్పెచ్చుల్; రూ. ఆరుముప్పయి పెచ్చులు. 1. అనుకువల, ఎదురు వరుసవల, సన్నపువలల్లో ఆర్బట్టల్ తరువాత చుట్టు. మొత్తం 540 కన్నులుంటాయి (తె. 17, 22, 24). 2. అనుకువల, ఎరసవల, సన్నపువలల్లో నాల్గు బట్టల్ తరువాతిచుట్టు. 60 కన్నులు ఉంటాయి. దీనికి 30 కలిసి మొత్తం 90 కన్నుల వరకూ ఉంటాయి (తె. 19). 3. అనుకువల, పల్చటివల, ఎదురువరుసవల, ఉడతవల, సన్నపువల్లో ఆర్బట్టమాల్ తరువాతనూ, అరుసువల నాల్గు ముప్పెచ్చుల్ తరువాతనూ ఉండేచుట్టు. మొత్తం మూడు కళ్ళుకట్టి, ఒక్క పెచ్చువేసి, ఆరు కళ్ళమీద 10 పెచ్చులు వేస్తారు. దీనికి 10 కచ్చులు కడతారు. మళ్ళీ బెత్తలో మూడు కళ్ళు కట్టి 7 కళ్ళమీద ఒక పెచ్చువేస్తారు. దీనికి 10 కచ్చులు కడతారు. మళ్ళీ బెత్తలో 4 కళ్ళుకట్టి ఒక్క పెచ్చువేస్తారు. అటుపై 8 కళ్ళకొక పెచ్చు వేస్తారు. 10 కచ్చులు కడతారు. మొత్తం 30 కచ్చులుంటాయి. ఇట్లాంటివి ఆరుంటాయి. 4. అనుకువల, సన్నపువలల్లో బట్టల్‌చుట్టు తరువాతిచుట్టు (తె.. 10). 5. అనుకువల, అరుసువలల్లో నాలుగు ముప్పెచ్చుల్ తరువాతనూ ఎదురు వరుసవల, సన్నపువలల్లో ఆర్బట్టల్ తరువాతనూ ఉండేచుట్టు. దీనిమీద 60 కన్నులూ, కింద 60 కన్నులూ ఉంటాయి (తె. 15, 23). 6. అనుకువల, ఎడసవల, సన్నపువలల్లో నాలుగు బట్టల్ తరువాతిచుట్టు. మీద అరవై, అరవై కన్నులూ; కింద తొంబై, తొంబై కన్నులూ ఉంటాయి. (తె. 20, 21). 7. అనుకువల, తరసనవల, తరస అనుకువల, సన్నపువలల్లో ఆర్బట్టల్‌చుట్టు తరువాతి చుట్టు. 60 మాల్లు వీటికి ముప్పయిపెచ్చులు వేస్తారు (తె. 9).

ఆర్లు: పడవ అడ్డుచెక్కలు (కో. 34).

ఆర్పెచ్చులు: పర్యా: ఆరెచ్చులు, ఆర్వెచ్చులు, ఆర్వెచ్చులచుట్టు 1. అనుకువల, చిన్న వరుసవల, పెద్దవల, ఎదురు వరుసవలల్లో ఆర్బట్టల్ తరువాతిచుట్టు. ఈ చుట్టులో 540 కన్నులుంటాయి (తె. 27) 2. అనుకువలలో తొమ్మిది బట్టల్ తర్వాతనూ, ఎడసవలలో తొమ్మిది బెచ్చులు తర్వాతనూ ఉండేచుట్టు. అనుకువలలో పై భాగంలో 60 కన్నులూ, కింది భాగంలో 60 కన్నులూ ఉంటాయి. సన్నపువల, ఎడసవలల్లో పైన 60 కన్నులూ, కింద 60 కన్నులూ ఉంటాయి. ఈ చుట్టు సన్నపువలకు 10, ఎడసవలకు 6 చుట్లు కడతారు (తె. 20, 21). 3. అనుకువల, ఎరసవల, సన్నపొలల్లో తొమ్మిది బెచ్చుల తరువాతిచుట్టు. ఇందులో 66 కన్నులుంటాయి. ఈ చుట్టు ఎన్నొలలో 5, సన్నపొలల్లో 10 చుట్లు కడతారు (తె. 15, 19, 23). 4. అరుసువలలో బట్టల్చుట్టు తరువాతనూ, దోడెవలలో పదిహేను పెచ్చుల తరువాతనూ ఉన్నచుట్టు (తె. 16). 5. అనుకువలలో తొమ్మిది పెచ్చులచుట్టు తరువాతి చుట్టు (తె. 12).

ఆర్వెచ్చులు: పర్యా. చూ. ఆర్పెచ్చులు. 1. అనుకువల, చిన్న వరుసవల, పెద్దవల, ఎదురు వరుసవలల్లో ఆర్బట్టల్ తరువాతిచుట్టు. ఈ చుట్టులో 540 కన్నులుంటాయి (తె. 27). 2. అనుకువలలో తొమ్మిది బట్టల్ తర్వాతనూ, ఎడసవలలో తొమ్మిది బెచ్చులు తర్వాతనూ ఉండేచుట్టు. అనుకువలలో పై భాగంలో 60 కన్నులూ, కింది భాగంలో 60 కన్నులూ ఉంటాయి. సన్నపువల, ఎడసవలలో పైన 60 కన్నులూ, కింద 66 కన్నులూ ఉంటాయి. ఈ చుట్టు సన్నపొలకు 10, ఎడసవలకు 6 చుట్లు కడతారు (తె. 20). 3. అనుకువల, ఎరసవల, సన్నపువలల్లో తొమ్మిది బెచ్చుల తరువాతచుట్టు. ఇందులో 66 కన్నులుంటాయి. ఈ చుట్టు ఎరసవలలో 5, సన్నపువలలో 10 చుట్లు కడతారు (తె. 15, 19, 23). 4. అరుసవలలో బట్టల్చుట్టు తరువాతనూ, దోడొలలో పదిహేను పెచ్చుల తరువాతనూ ఉన్నచుట్టు (తె. 16). 5. అనుకువలలో తొమ్మిది పెచ్చులచుట్టు తరువాతి చుట్టు (తె. 12).

ఆర్వెచ్చుల చుట్టు: పర్యా. చూ. ఆర్వెచ్చులు; ఆర్వెచ్చులు, ఆరెచ్చులు. 1. అనుకువల, చిన్న వరుసవల, పెద్దవల, ఎదురు వరుసవలల్లో ఆర్బట్టల్ తరువాతచుట్టు. ఈ చుట్టులో 540 కన్నులుంటాయి (తె. 27). 2. అనుకువలలో తొమ్మిది బట్టల్ తరు

వాతనూ ఎడసవలలో పైభాగంలో 60 కన్నులూ, కింది భాగంలో 60 కన్నులుంటాయి. సన్నపువల, ఎడసవలల్లో పైన 60 కన్నులూ, కింద 66 కన్నులూ ఉంటాయి. ఈ చుట్టు సన్నపువలకు 10, ఎడసవలకు 6 చుట్లు కడతారు (తె. 20, 21). 3. అనుకువల, ఎరసవల, సన్నపువలల్లో తొమ్మిది బెచ్చుల తరువాతిచుట్టు. ఇందులో 66 కన్నులుంటాయి. ఈ చుట్టు ఎరసవలలో 5, సన్నపొలలో 10 చుట్లు కడతారు (తె. 15, 19, 23). 4. అరసవలలో బట్టల్పుట్టు తరువాతనూ, దోడువలలో పదిహేను పెచ్చులు తరువాతనూ ఉన్న చుట్టు (తె. 16). 5. అనుకువలలో తొమ్మిది పెచ్చులచుట్టు తరువాతిచుట్టు (తె. 12).

ఆర్వెచ్చుల పర్సె: పర్యా. కిందిపర్సె: అనుకువల, ఎదురువల, సన్నపువలల్లో గొబ్బిపర్సె తరువాతి చుట్టు. 60 కళ్ళుకూర్చి, 60 పెచ్చులు వేస్తారు. పైభాగంలో 60 కళ్ళు, కింది భాగంలో 120 కళ్ళు ఉంటాయి (తె. 22).

ఆర్వెచ్చుల మాల్లు: గుండువలలో పురిసెడికట్టె తరువాత వెంటనే ఉన్నచుట్టు (తె. 14).

ఆర్పోగులు: (< ఆరుపోగులు) ఏడెవల, అనే వలకు ఆరుపోగుల చొప్పున ఇరవయ్యోనెంబరు నూలును పేనివేస్తారు (తె. 13).

ఆల్: రూ. చూ. ఆల (కో. 37).

ఆల: రూ. ఆల్, ఆలు: పడవలోపలి వైపు మధ్య భాగం. సరుకు వేసేచోటు (కో. 23, 37, 38).

ఆలగ: రూ. చూ. వాలగ (తె. 38).

ఆలగుల్ల: పర్యా. ఆలిచిప్ప, కసికలు, కాకిచిప్ప, రాపిసక; సుమారు మూడు అంగుళాలపొడవు, ఒకటిన్నర అంగుళాల వెడల్పు కలిగి మామిడి కాయ ఆకారంలో ఉంటాయి. సాధారణంగా చిప్ప పైన, లోపల నీలివర్ణాన్ని కలిగి గవ్వలాగ తేలికగా ఉంటాయి. నలుపు, గోధుమ వర్ణాల్లోకూడ దొరుకుతాయి. ఇవి సముద్రంలో లభిస్తాయి. చిప్ప లోపలి పురుగును తీసి చిప్పను రెండు భాగాలుగా చేసి కుండలు మొ॥ వాటిమైలను గీకటానికి ఉపయోగిస్తారు. ఈ చిప్పలను మందుపోసుకునే పాత్రలుగా కూడా వాడుతారు. వీటిని కాల్చి బూడిద చేసి, నూనెతో కలిపి కురుపులకు రాస్తారు. కొన్ని ప్రాంతాల్లో లోపలి పురుగును కప్ప అంటారు. వాస్తవంగా అది కప్పకాదు (కో. 47, 49).

ఆలగోరక: చూ. గోరక: గోరక జాతిచేప. ఎరుపు రంగులో ఉండే రాతిచేప (కో. 45).

ఆలగోరస: చూ. గోరస; ఆలిగోరస, గోరసజాతి చేప. తల పెద్దది. తెల్లగ, బల్లపరువుగ ఉంటుంది (కో. 37, 45, 46, 50; రా. 6, 7).

ఆలశేకు: చూ. శేకి; రూ. ఆలశేకి; పర్యా. అంబడి శేకి; శేకి జాతిచేప. 2 గజాలవెడల్పు ఉంటుంది. 3 రెక్కలుంటాయి. అన్నిటికిపైన ముళ్ళు ఉంటాయి. నలుపు, తెలుపు రంగుల్లో ఉంటాయి. శరీరం నునుపుగా ఉండి జారిపోతుంది (కో. 4, 44).

ఆలవశేకి: చూ. శేకి: ఒక రకం శేకి జాతిచేప. తోక వెడల్పుగ ఉంటుంది (కో. 7).

ఆలస్రొర: ఎరుపు వీపునముల్లు. 3 రెక్కలు పక్కల రెండు వీపున ఒకటి ఉంటాయి. శరీరం గరుకు. పొడవుగా ఉంటుంది (కో. 53).

ఆలిగోరస: రూ. చూ. ఆలగోరవ (కో. 39, 45, 50, 54).

ఆలిచిప్ప: రూ. చూ. ఆల్చిప్ప (కో. 23,38; రా. 12).

ఆలు: రవాణా పడవలో ఉండే గుడిసె లోపలిభాగం. పడవలోని ఈ భాగంలో సరుకువేస్తారు (కో. 16,22).

ఆలుగు(లు): రూ. చూ. వాలగ (తె. 3).

ఆలుచిప్ప: రూ. చూ. ఆలిచిప్ప (తె. 11, 30).

ఆలేటిపిట్ట: చేపలు తినేపక్షి. నల్లగా ఉండే చిన్నపక్షి. చెరువులో నీరు తగ్గినపుడు వస్తుంది. నీటిలో మునుగుతుంది. కాళ్ళు బాతుకాళ్ళవలె ఉంటాయి (తె. 4).

ఆలోలన పోవు: చేపలుపట్టటానికి వెళ్ళటం (రా. 35).

ఆలిచిప్ప: రూ. ఆల్చిప్ప, ఆలుచిప్ప; పర్యా. చూ. ఆలగుల్ల. సుమారు మూడు అంగుళాలపొడవు, ఒకటిన్నర అంగుళాల వెడల్పుకల్గి మామిడికాయ ఆకారంలో ఉంటాయి. సాధారణంగా చిప్పపైన, లోపల నీలివర్ణాన్నికల్గి గవ్వలాగ తేలికగా ఉంటాయి. నలుపు, గోధుమ వర్ణాల్లోకూడ దొరుకుతాయి. సముద్రంలో లభిస్తాయి. చిప్పలోపలి పురుగును తీసి, చిప్పను రెండు భాగాలుగాచేసి కుండలు మొ॥ వాటి మైలను గీకటానికి ఉపయోగిస్తారు. ఈ చిప్పలను మందుపోసుకునే పాత్రలుగా కూడా వాడుతారు. వీటిని కాల్చి, బూడిదచేసి, నూనెతో కలిపి కురుపులకు రాస్తారు. కొన్ని ప్రాంతాల్లో లోపలి పురుగులను తింటారు. కొన్ని ప్రాంతాలలో లోపలి పురుగును కప్ప అంటారు. వాస్తవంగా అది కప్పకాదు (తె. 12).

అ్రలెయ్య: చూ. రొయ్య; రొయ్యలలో ఒక రకం (కో. 39).
అవ: మైదానంమీద నీరు నిలిచినచోటు (కో. 40).
అవరాంకమ్ము: తెప్ప వెనుకభాగం (కో. 45).
అవార్ణికం: పడవ వెడల్పు (కో. 37).
అవిటినెల: వర్షాకాలం. ఈ కాలంలో చిన్నచిన్న చేప పిల్లలు తయారవుతాయి (కో. 52).
అవుటువల: రూ. అవుతల: ఇరగవలలో అలగొరస చేపలుపడే భాగం (కో. 45).
అవు తల: రూ. చూ. అవుటువల (కో. 45).
ఆసనం: గుదం (రా. 28).
ఆసలముళాయ: శరీరం మెత్తగా ఎ్రరని రంగులో ఉంటుంది. బంగారు రంగులో కాడలుంటాయి. దీని మలం ఆవుపేడ రంగులో ఉంటుంది (కో. 45).
ఆసు ఎత్తలి: దీని ఆకారం కాఫీ వడబోసే ఫిల్టరు లాగా ఉంటుంది. పై భాగంలో గుండు ఉంటుంది. మిగతాభాగం వలలాగా ఉంటుంది. కానీ దీని చివర చేపలు తప్పించుకొనిపోకుండా చిక్కని కన్నులతో అల్లిన ఆసు అనేభాగం ఉండటంవల్ల దీనిని ఆసు ఎత్తలి అంటారు. దీనిని నీటిలోముంచి చేపలు పడతారు (రా. 13).
ఆసుకట్టు: కొడమలో ఆసువెంబడి పుల్లలను పేరుస్తూ కట్టివెదురు పుల్లలకట్టు (రా. 27).
ఆసుకట్టె(లు): పర్యా. ఈనెకట్టె, ఈనెపుల్ల: కొడమ ఆసుగట్టిగా ఉండటానికి కట్టే వెదురుపుల్లలు (తె. 1, 5).
ఆసుకొడిమె: పర్యా. తట్టడ ఎత్తలి, పుల్ల ఎత్తలి, తట్టడ: వలరకానికి చెందింది. ఏటిలో, కాలువలలో, చెరువులలో దీన్ని వాడుతారు. టెంకాయ పుల్లలతో తయారుచేస్తారు. చేపలు ఎత్తిలి లోపడిన తర్వాత కట్టెపట్టుకొని ఎత్తుతారు. ఉల్చ, జెల్ల, కొరద, ఇసుకదొందు, పాపెర, కుంటిముక్క, కుచ్చు, చిత్తర, కనుగు మొదలైన చేపలు పడతాయి. చూ. చి. (రా. 21).
ఆసులు: పర్యా. గల్మ, జతన. 1. చేపలు వలలోనికి వెళ్ళి చిక్కుకోవటానికి ఏర్పాటుచేసిన మార్గం (తె. 3, 7–10, 12, 13, 29, 39; రా. 1, 31). 2. 'కొడిమె' లోనికి చేపలు దూరేదారి (తె. 1, 2; రా. 2, 6, 10, 13, 18, 19, 21, 23, 24, 27, 28, 30, 31, 34–36). 3. మావుకు రెండు ఆసులుంటాయి. అందులో ఒకటి చేపలు మావు లోనికి వెళ్ళేమార్గం (కో. 21; తె. 26, 34, 40). 4. సింగితంలో చేపలు దూరేమార్గం (రా. 31, 32). 5. 'జాలువల' లోనికి చేపలువెళ్ళే మార్గం. ఈదారి గుడ్డలో కట్టబడి ఉంటుంది. చేపలు తిరిగి తప్పించు కునిపోలేవు. (రా. 28). 6. ఊత, కొడిమె, గూడ, త్రిరి మొదలైన వాటిలో చేపలు లోనికి వెళ్ళేమార్గం (తె. 3, 14, 40). 7. ఆసు ఎత్తలిలో చివర చేపలు చిక్కుకునే చిక్కటి కన్నులభాగం (రా. 13). 8. కొడిమె, గూడ మొదలైన వాటి లోనికి చేపలు వెళ్ళేమార్గం. ఈ మార్గం ద్వారా చేపలు లోనికి వెళ్తాయి కాని తిరిగిరాలేవు. కొబ్బరి పుల్లలను పేర్చి మొగిలి సన్నుతో కడతారు (తె. 9).
ఆసు వలెం: ఆసుకుమట్టూ ఉన్నవెదురుబద్ద. గుం్రడంగా వంచబడి ఉంటుంది. ఇది కొడిమెలో ఒక భాగం (తె. 2).
ఆస్తి: ఓడపైనుండి సరుకును దింపటం (కో. 38).

ఇ

ఇంగిడాయ: రూ. చూ. ఇంగిలాయి (కో. 15).
ఇంగిలాం: రూ. చూ. ఇంగిలాయి (కో. 36).
ఇంగిలాయ: రూ. చూ. ఇంగిలాయి (కో. 38).
ఇంగిలాయి: **(Plotosus Arab)** ఉ. ఇంగిలాయ, ఇంగిళాయి; రూ. ఇంగిడాయ, ఇంగిలాం, ఎంగిలం, ఎంగిలాయి; పర్యా: ఇంగిలి, ఇంగిలీకం: తెలుపు, నలుపు, ఎరుపు, గోధుమ, పసుపు, నాచురంగుల్లో సన్నగా బారపొడుగు వరకూ పెరిగేచేప. కడుపు కిందిభాగం తెల్లగా ఉంటుంది. తలమీద రెండు, వెన్నుమీద ఒకటి, కడుపుకింద రెండు రెక్కలుంటాయి. పక్కన, వెన్నెముకమీద ముళ్ళు, మూతిమీద మీసాలు, రెండు దవడల్లో పళ్లు ఉంటాయి. పట్టుకొనేటప్పుడు ముల్లుతో కొడుతుంది. ముల్లుగుచ్చుకుంటే తేలు కుట్టినట్లు బాధ. దీని మాంసంతింటే పూర్వపు జబ్బులు తిరగబెడతాయి (కో. 22, 27, 29, 33, 36, 39, 45, 52).
ఇంగిలాయి బెండ: రూ. యింగిలాబెండ:– 1. చేపలు పట్టడాని కుపయోగించే 'మావు'లాంటి పరికరం. ఇందులో ఇంగిలాయి చేపలు పడతాయి. వెదురు పుల్లలతో దీన్ని తయారుచేస్తారు (కో. 42). 2. ఇదొకరకంవల. ముదర తాటినారతో తయారు చేస్తారు. పైభాగాన మొత్తం 5 కట్లు, పక్క–

భాగాలలో, ఒకపక్క 4 కట్లు చొప్పున మొత్తం 8 కట్లువేస్తారు. నీళ్లకు గట్టువేసి గట్టుపయాన్న తలుపులు నీటివైపుకు వచ్చేట్లుగా పెడతారు. జెల్లలు, నేసి పరిగి చేపలు దీనిలో పడతాయి (కో. 40).

ఇంగిలి: (Plotosus. Arab) పర్యా. చూ. ఇంగిలాయి: తెలుపు, నలుపు, ఎరుపు, గోధుమ, పసుపు, నాచురంగుల్లో సన్నగా బారపొడుగు వరకూ పెరిగేచేప. కడుపు కిందిభాగం తెల్లగా ఉంటుంది. తలమీద రెండు వెన్నెముకమీద ఒకటి, కడుపుకింద రెండు రెక్కలుంటాయి. పక్కన, వెన్నెముకమీద ముళ్లు, మూతిమీద మీసాలు, రెండు దవడల్లో పళ్లువుంటాయి. పట్టుకొనే టప్పుడు ముల్లుతో కొడుతుంది. ముల్లు గుచ్చుకుంటే తేలుకుట్టిన బాధ. దీని మాంసంతింటే పూర్వపు జబ్బులు తిరగబెడతాయి. చూ. చి. 165 (కో. 25, 40).

ఇంగిలీకం (Plotosus. Arab): రూ. ఇంగ్లీకం, ఎంగిలీకం; పర్యా. చూ:- ఇంగిలాయి. తెలుపు, నలుపు, ఎరుపు, గోధుమ, పసుపు, నాచురంగుల్లో సన్నగా బారపొడుగువరకూ పెరిగేచేప. కడుపు కిందిభాగం తెల్లగా ఉంటుంది. తలమీద రెండు, వెన్నుమీద ఒకటి, కడుపుకింద రెండు రెక్కలుంటాయి. పక్కన వెన్నెముకమీద ముళ్లు, మూతిమీద మీసాలు, రెండు దవడల్లో పళ్లు ఉంటాయి. పట్టుకొనేటప్పుడు ముల్లుతోకొడుతుంది. ముల్లుగుచ్చుకుంటే తేలుకుట్టినట్లు బాధ. దీని మాంసంతింటే పూర్వపు జబ్బులు తిరగబెడతాయి (తె. 3, 14, 21, 26, 40, 41).

ఇంగ్లీకం: రూ. చూ. ఇంగిలీకం (తె. 11, 13, 25, 27-29, 37).

ఇట్టు: చీకటి (కో. 7).

ఇంటికర్ర: రూ. ఎంటికర్ర, 'తోరపనం'ను తిప్పడం కోసం అడ్డకు చుట్టినతాడు రెండుకొనలు కలిపి, చివరిభాగంలో అమర్చిన విల్లనంబువంటి కర్ర. ఈ కర్రనుబట్టి లాగితే బరమతిరిగి చెక్కలకు రంధ్రాలు పడతాయి.

ఇడీపెంపు: 1. వలను కొంతభాగం అల్లిన తరువాత రెండుకళ్ల తరువాత ఒక కన్ను పెంచడం (కో. 28); ఇడిపెంపులు:- ఒరుసువలకు ఏడుంటాయి (కో. 28).

ఇత్తడిగాలం: ఇత్తడి లోహంతో తయారుచేసిన గాలం (కో. 15).

ఇదిల్చుకొను: < విదల్చుకొను: తీరినుంచి చేపలను విదల్చడం (కో. 15).

ఇద్దరు: గొంటివలలో పడ్డచేపలను ఇద్దరు పంచుకోవడం (కో. 6).

ఇద్దరి ఒడ్డు > ఈదరిఒడ్డు: ఇవతలివైపుగట్టు (తె. 41).

ఇనకొండెమ్మ: ఒక గ్రామదేవత; ఈ దేవతకు దున్నపోతులను బలియిస్తారు (కో. 8).

ఇనుపకట్లు: 'టిక్కి'కి రెండువైపులా గట్టితనం కోసం వేసే ఇనుపకట్టు (తె. 41).

ఇనుపకడ్డీ(లు): పర్యా. ఇనుపకాడ. 1. వలను నీటిలో మునుగునట్లుచేసే బరువైన లోహపు కడ్డీలు. 2. కదురుకువేసిన ఇనుపకడ్డీ (కో. 16).

ఇనుపకాడ: పర్యా. చూ. ఇనుపకడ్డీ. 1. వలను నీటిలో మునుగునట్లుచేసే బరువైన లోహపుకడ్డీలు. 2. కదురువేసిన ఇనుపకడ్డీ (రా. 16).

ఇనుపగాలం: ఇనుముతో తయారుచేసినగాలం (కో. 15).

ఇనుపగుండు: బ. వ. ఇనుపగుండ్లు పర్యా. చూ. ఇనుపపూస. వలలు నీటిలో మునగడానికి వాడే బరువైన చిన్న ఇనుపపూస లేదా గుండు. 2. ఇనుపరేకుతో తయారుచేసినవి. విసురువలకు అడుగున కడతారు. 3. నాపుడువలకువేసిన ఇనుపపూసలు. 4. వలను నీటిలో ముంచేసాధనం. 5. ఓటువల నీటిలో మునగడానికై వలచుట్టూ కిందిభాగంలో కట్టిన ఇనుపపూసలు (కో. 4, 21, 45; తె. 6-12, 15-28, 32, 37-39; రా. 22-28).

ఇనుపతీగ: పడవమరమ్మతు కుపయోగపడే ఇనుపతీగ (కో. 15).

ఇనుపబిల్ల: కదురు అడుగున వున్నబిళ్ళ. ఇనుముతో చేసినది (తె. 40, రా. 32).

ఇనుపరేకుకట్టు: తెడ్డులో వెడల్పుగా ఉన్న భాగానికి కర్రకు కలిపివేసినముడి (కో. 26).

ఇనుపపూస: రూ. చూ. ఇనుపపూస (కో. 21).

ఇనుపపూస: ఉ. ఇనపపూస; ఇన్పపూస; యినుపపూస 1. బ. వ. ఇనుపపూస; రూ. ఇనుంపూస; ఇనుపూస; పర్యా. ఇనుపగుండు వలలు నీటిలో మునగడానికివాడే బరువైన చిన్న ఇనుపపూస లేదా గుండు. 2. ఇనుపరేకుతో తయారుచేసినవి. విసురువలకు అడుగున కడతారు. 3. నాపుడువలకు వేసిన ఇనుపపూసలు. 4. వలను నీటిలో ముంచే సాధనం. 5. ఓటువల నీటిలో మునగడానికి వల

చుట్టూ కిందిభాగంలో కట్టిన ఇనుపపూసలు (తె. 6-12, 15-28, 32, 37-39; రా. 22, 28).

ఇనుపసుత్తి: రూ. ఇనుపసుత్తు. 1. పడవలోపలి కట్టుతాడునుకొట్టి గట్టిగా బిగించడానికి ఉపయోగించే ఇనుపపరికరం. 2. మేకులు దిగగొట్టే ఇనుపసుత్తి (కో. 47).

ఇనుపసుత్తు: రూ. చూ. ఇనపసుత్తి (కో. 47).

ఇనుపముళ్లు: రంపంముళ్ల (కో. 4).

ఇంద్రజిత్తు: పర్యా. చూ. కమద. రాళ్లసందుల్లో ఉండేచేప. శరీరంమీద మూడుముళ్లూ, వెన్నుమీద, కిందిభాగంలో రెక్కలు, మూతిమీద ఆరుమీసాలు ఉంటాయి (కో. 50).

ఇంద్రియం విడచు: పర్యా. గతుకు; మగచేప జనన ద్రవాన్ని విసర్జించడం (తె. 30).

ఇరక: సముద్రంలోని రాళ్లమధ్యగల ఖాళీప్రదేశం (కో. 50).

ఇరకలు: తెప్పమధ్యన ఉన్న రెండు కొయ్యలు (కో. 54).

ఇరగాల: రూ. చూ. ఇరగవల (కో. 45).

ఇరగవల: ఉ. ఇరగొల, ఇరగొల్ల; ఇరగాల, పర్యా. తెప్పవల: సుమారు నాల్గు చ॥ అంగుళాల వెడల్పుగల కన్నులతో 30 నుండి 70 బారలదాకా పొడవుంటుంది. దీన్ని అల్లడానికి 20, 40 నెంబరు నూలు వాడుతారు. 750 నుంచి 2,000 దాకా కళ్లుంటాయి. దీని వెనుక మేలమల్లు ఉంటాయి. దీనికి వెనుక మడుం ఉంటుంది. ఈమడికి 400 కన్నులుదాకా ఉంటాయి. వల చివరకుపోయిన కొద్దీ కన్నులు సన్నగాను, గట్టిగాను ఉంటాయి. ఈ చివరిభాగం సంచిలాగుంటుంది. దీనినే తిత్తి అంటారు. వలలోపడిన చేపలు ఈ తిత్తిలో చేరుతాయి. ఈ వలను రెండు తెప్పలకుకట్టి సముద్రంలో చేపలు పడతారు. రెండు పడవలలో ఒక్కొక్క దానికిద్దరు చొప్పున 4 గురు మనుష్యులు వెళతారు. రెండు 'కుచ్చు'లను అటు ఇద్దరూ, ఇటు ఇద్దరూ పట్టుకొని వెళతారు. బాగా లాగిన తరువాత ఆ రెండు దగ్గరగా కలుసుకుంటాయి. తరువాత ఆ కుచ్చులతో దానికి తగిలించివున్న సంచిని తెప్పలోకి లాక్కుంటారు. కుచ్చులు లాగేకొలది చేపలు సంచిలోకిపోతాయి. ఈ వలను సముద్రం లోతు ప్రదేశంలో వాడుతారు. ఎంగళ్ళు, పుణసలు, చందవలు, వంజరాలు, సొరలు, సొవళ్ళు, మాగలు, పీతలు, కప్పలు, పాములు, టేకులు, యేడావలు, రొయ్యలు, సాలడాలు, తంబరొట్టెలు, వాలసట్టలు, గొరస, చిదుం మొదలైన చేపలు పడతాయి. చూ. చి. 2 (కో. 4-7, 10, 11, 15, 38, 39, 43, 46, 49, 50, 54).

ఇరగవలచేతులు: రెండువైపుల పొడవుగా ఉండే వల భాగాలు. వీటిని రెంటిని, రెండు తెప్పలకు కడతారు. 9 అంగుళాలుంటాయి (కో. 7).

ఇరగవలపీత: నల్లగాఉండే ఒకరకం పీత; మూడు చుక్కలుంటాయి. అయిదు కాళ్ళుంటాయి (కో. 45).

ఇరికి: ఉ. ఇరిక, యిరికె: తెప్పకొమ్మలు కుడివైపున ఒకటి, ఎడమవైపున ఒకటి మొత్తం రెండుంటాయి. కొమ్మలనానుకొని తెప్ప మధ్యభాగంలో ఉన్న కొయ్యలు. రెండు లేక ఒకకొయ్య ఉండవచ్చు (కో. 50, 53, 54).

ఇరిన్‌తాడు: విసురువలలో ఉంగరానికి, చేతొడుకు కట్టిన చిన్న నూలుతాడు. వల అవసరమైనంత వరకే వెడల్పు చేయటానికై దీని వేస్తారు (తె. 41).

ఇరివిడి: రూ. చూ. ఇరివిరి (కో. 53).

ఇరివిరి: రూ. విరివిడి, ఇరుగుడి; పర్యా. ఇరుబిని; నూలును రెండు పోగుల పురి పెట్టటం (కో. 7, 53).

ఇరుగుచెట్టు: దీని కొయ్యను తెప్ప గెడలకు వాడుతారు (కో. 45).

ఇరుగుడి: నూలును రెండు పోగుల పురిపెట్టటం (కో. 51).

ఇరుంకెల్లు: మూతి చిన్నది. పొడుగు తక్కువ, నలుపురంగు, తోకసన్నం, మూడు ముళ్ళుంటాయి (కో. 5).

ఇరుచుట్లువల: పర్యా. చూ. సన్నపువల: విసురువలల జాతి వల, 30, 40, 60 నెంబరు నూలు వాడుతారు, ఆయపొల మూడునుంచి ఆరుదాకా పోగులు వేసి, పురిబెట్టి అల్లుతారు. అడుగొల మూడునుంచి నాలుగుదాకా పోగులు వేసి అల్లుతారు. 11 చుట్లు దాకా ఆయపొల, చివరిచుట్లు అడుగొల. మొదటిచుట్టు 30 కళ్ళు, రెండోచుట్టు 60 కళ్ళు ఉంటాయి. ప్రతి చుట్టుకు కళ్ళు రెట్టింపు అవుతూ ఉంటాయి. గర్భంతాళ్ళు 14. రెండు భాగాలుగా, భాగానికి ఏడు చొప్పున ఉంటాయి. కన్ను చిన్నదిగా ఉంటుంది. సన్నచేపలు పడతాయి. కన్ను వేలు పరిమాణంలో ఉంటుంది. ఈ వల అన్ని కాలాలలో వాడుతారు. మూడు కళ్ళకొక ఇనుప పూస చొప్పున

వాడుతారు. ఇందులో పరక, జెల్ల, చందమామ, రొయ్యలు, పులసలు, జిమ్మలు, కొడిపెలు మొదలైన చేపలు పడతాయి (కో. 22).

ఇరుపురి: ఉ. యిరుపురి, యిరుబురి, యిర్బురి: రెండు నూలు పోగులను, రెండు పురులతో పేనుట (రా. 22, 25).

ఇరుబిని: పర్యా. ఇరివిరి: నూలును రెండు పోగుల పురిపెట్టటం (కో. 15).

ఇరుబోదు: రూ. చూ. ఇరువది (తె. 15, 22, 23).

ఇరుము: రెండు చివరలూ పంగలుగా ఉండేటట్లు తయారు చేయబడిన సాధనం. వలలు అల్లటానికి వాడే పరికరాలలో ఇదొకటి. వల మరమ్మత్తు (వల కన్నులు చినిగిపోతే తిరిగి అల్లడం)లో కూడా వాడుతారు. వల అల్లకంలో ఇది సూదిలాగా ఉపయోగ పడుతుంది. దీనికి రెండు వైపులా పళ్ళుంటాయి. వ్యవసాయదారు లుపయోగించే ‘పురికొలు’ లాగా ఉంటుంది. దీనిని తయారు చేయటానికి ఇనుం వాడుతారు. కాబట్టి దీన్ని ఇనుము అన్నారు (కో. 7).

ఇరువది: బ. ఇరువదులు; ఉ. యిరువది, యిర్వది, యిర్వోది, యిర్వాది, యిర్బోది; రూ. ఇరుబోదు; పర్యా. ఇరువది మాల్గలు: 1. వల అడుగునుంచి పూసపదులు తరువాత చుట్టు. ఇది సాధారణంగా 20 వరుస కన్నుల నిడువుంటుంది. అడ్డంగా 60 కళ్ళుంటాయి. 2. వలలో 20 కళ్ళున్న భాగం. 3. వల అడుగునుంచి రెండోచుట్టు (తె. 1, 3–5, 8, 11, 12, 17, 19–21, 30, 32, 35; రా. 34, 36).

ఇరువది ఆరుమాల్గు: ఉ. యిర్వైయ్యారు మాల్గు, యిరవైయ్యారు మాల్గు: సన్నపోల, ఎదర్నాల, పల్చటోలల్లో ఇరువది మూడు మాల్గుచుట్టు తరువాత చుట్టు. 15 కచ్చులుకట్టి 3 పెచ్చులు వేస్తారు. మరలా 28 కచ్చులు గట్టి 3 పెచ్చులు వేస్తారు. మొత్తం 30 కచ్చులుంటాయి. మొత్తం 26 మాల్గు నర్కు (తె. 18).

ఇరువది ఆరుమాల్గు నర్కు: ఉ. యిర్వైయ్యారు మాల్గు నర్కు: ఇరువది ఆరుమాల్గు చుట్టు చివర (తె. 18).

ఇరువది కళ్ళది: ఉ. యిర్వైకల్లది, యిరవైకళ్ళది: ఎదర్నాల (విసురాల జాతి)లో ఒక భాగం (రా. 28).

ఇరువది కళ్ళనర్కు: ఉ. యిర్వైకండ్ల నర్కు, యిరవైకళ్ళనర్కు: సన్నపోల, ఎర్నాలల్లో ఇరువది మాల్గు చుట్టు చివర (తె. 17).

ఇరువది కళ్ళపరిసె: ఉ. యిర్వైకళ్ళపర్సె, యిరవై కల్ల పరిసె: ఎదర్నాలలో ఒక భాగం (రా. 28).

ఇరువదిచుట్టు: ఉ. యిర్వదిసుట్టు, యిర్వోదిసుట్టు, యిరువోదిసుట్టు, ఇర్వైసుట్టు, యిరవైసుట్టు; రూ. ఇరుబోదుచుట్టు: వల కిందనుంచి రెండో చుట్టు. సన్నపోల, ఎదర్నాల, పల్చటోలల్లో ఒకటి తక్కువ ముప్పది మాల్గుచుట్టు తరువాత చుట్టునూ, అనుకోల, ఉడ్తాలల్లో పదిహేను పెచ్చుల చుట్టు తర్వాతనూ, అన్నాలలో ఆర్మప్పెచ్చులు చుట్టు తరువాతనూ ఉండే చుట్టు. సన్నపోల, ఎదర్నాల, పల్చటోలల్లో ఈ చుట్టుకు 10 కచ్చులుకట్టి 2 పెచ్చులు వేస్తారు. మరలా 18 కచ్చులు కట్టి రెండు పెచ్చులు వేస్తారు. మొత్తం 20 కచ్చులుంటాయి. అనుకోల, ఉడ్తాలల్లో 17 ఇరువదు లుంటాయి. అన్నాలలో 20 కచ్చులు, నాలుగు పెచ్చులు తొమ్మిది ఇరుబోదులు ఒకనర్కు ఉంటుంది (తె. 12, 14, 17, 18, 24, 27, 28).

ఇరువది చుట్లవల: పర్యా. చూ. సన్నపోల: విసురు వలల జాతివల. 30, 40, 60 నెంబరు నూలు వాడుతారు. ఆయపోల 3 నుంచి 6 దాకా పోగులువేసి అల్లుతారు. 11 చుట్లుదాకా ఆయపోల. చివరిచుట్లు అడుగోల. మొదటిచుట్టు 30 కళ్ళు, రెండో చుట్టు 60 కళ్ళు ఉంటాయి. ప్రతి చుట్టుకూ కళ్ళు రెట్టింపు అవుతూ ఉంటాయి. గర్భంతాళ్ళు 14 రెండు భాగాలుగా భాగానికి 7 చొప్పున ఉంటాయి. కన్ను చిన్నగా ఉంటుంది. సన్న చేపలు పడతాయి. కన్ను వేలు పరిమాణంలో ఉంటుంది. ఈ వల అన్ని కాలాలలో వాడుతారు. 3 కళ్ళకొక ఇనుప పూస చొప్పున వాడుతారు. ఇందులో పరక, జెల్లలు, చందమామ, రొయ్యలు, పులసలు, జిమ్మలు, కొడ్వెలు మొదలైన చేపలు పడతాయి (తె. 26).

ఇరువది పెచ్చులు: ఉ. యిర్వై బెచ్చుల్, యిరవై పెచ్చులు, యిరువెచ్చులు, యిర్వెచ్చులు; పల్చనోల, అన్నాలలో ముప్పది పెచ్చులు తరువాతనూ, దొడ్డాలలో అరువది పెచ్చులు తరువాతనూ ఉండే చుట్టు మూడు మాల్గలుగానే ఉంటాయి. ఈ భాగాన్నే ఇరువది పెచ్చులు అంటారు. (తె. 12, 14, 16; రా. 3, 4).

ఇరువది పెచ్చులచుట్టు: ఉ. యిర్వై పెచ్చుల సుట్టు, యిర్వై బెచ్చుల్సుట్టు; ఎదర్నాల, అన్కాల, సన్నాలల్లో బట్టచుట్టు తరువాత చుట్టు (తె. 16; రా. 22).

ఇరువది పెచ్చులమాల్గ: ఉ. యిరవై మెచ్చుల

మొల్గ; విసులొలలో ఇదొక భాగం. ఇటువంటివి వలలో మూడుంటాయి (తె. 1).

ఇరువది పెచ్చులమాసక: ఉ. యిర్వై పెచ్చుల మాసక: సన్నపొల, అన్కొల, ఎర్నొల ముప్పెచ్చుల మాసక తరువాతచుట్టు. 60 కన్ను గుచ్చుతూ, ఏ మాసకకైనా 20 పెచ్చులుండేటట్టుగా 3 మాసకలు వేస్తారు. మొత్తం 60 పెచ్చులుంటాయి. మీదికి 180 కన్నులు, కిందికి 240 కన్నులూ ఉంటాయి (తె. 22).

ఇరువదిమాల్గలు: ఉ. యిర్వైమాల్గలు; బ. ఇరువది మాల్లు; సన్నపొల, ఎదర్నొల, పచ్చటొలల్లో పద్దెనిమిదిమాల్లుచుట్టు తరువాతచుట్టు 15 కచ్చులు గట్టి మూడు పెచ్చులు వేస్తారు, మరలా 28 కచ్చులు గట్టి మూడు పెచ్చులువేస్తారు. మొత్తం 30 కచ్చులు. మొత్తం 20 మాల్గనర్కు (తె. 17, 18).

ఇరువదిమాల్లనర్కు: ఇరువదిమాల్లు చుట్టులో చివర (తె. 18).

ఇరువదిమూడుమాల్లనర్కు: ఇరువదిమూడు మాల్లు చుట్టు చివర (తె. 18).

ఇరువది మూడుమాల్లు: ఏ. వ. ఇరువది మూడు మాల్గ: ఉ. యిర్వైమూడుమాల్లు: సన్నపొల, ఎదర్నొల, పల్చటొలలో ఇరువదిమాల్లు తరువాత చుట్టు. 15 కచ్చులుకట్టి 3 పెచ్చులువేస్తారు. మరలా 28 కచ్చులుగట్టి 3 పెచ్చులువేస్తారు. మొత్తం 30 కచ్చులు; మొత్తం 20 మాల్లనర్కు (తె. 17, 18).

ఇరువిడి: తెప్పలకొయ్యలను కలిపి కట్టేతాడు (కో. 45).

ఇరుసు: లంగరు పైభాగాన అడ్డంగా ఉన్న ఇనుప లేక కొయ్యముక్క (కో. 13).

ఇరుసుచీల: ఉ. ఇరుసుసీల: ముక్కట్టు అడుగున బల్లలను కలిపి మధ్యగా బిగించటానికి ఉపయోగించే చీల. కర్రతో చేస్తారు (కో. 31).

ఇర్రం: ఉ. యుర్రం; రూ. చూ. ఇర్లం (Barbus. Sp.)

ఇర్లం: **(Barbus Sp.)** ఉ. యిర్లం; పర్యా. ఇల్లపు చేప మంచినీటి చెరువులలో, నదులలో ఉంటుంది. చాలా రుచిగలచేప. మొద్దుపెదిమలు. పెద్దతల. 2 లేక 4 మీసాలుంటాయి. పెద్దపొలుసులు. వీపు రెక్క చిన్నదిగా ఉండి, కిందిరెక్కకు వెనుక భాగాన ఉంటుంది. గుదం రెక్క చిన్నదిగా ఉంటుంది. నాచును, విత్తనాలను, వరిమొక్కలను, మంచినీటి పీతలను, చిన్న చేపలను, వానపాములను, నత్తలను, దోమలను తింటుంది. కొన్ని చాలా పెద్దగా పెరుగుతాయి (తె. 15, 23).

ఇలపావ: రంపంవంటి నెత్తిమీద ఉండే ఒకరకం చేప (కో. 3).

ఇలవ: ఉ. యిలవ: పులివలె రంగులున్న చేప (కో. 3).

ఇలస: పర్యా. పులస, ఉల్లాం: కొంచెం నల్లగా చేయి పొడవున ఉండేచేపలు. మూడు రెక్కలను, పొడవైన మూతిని, చిన్ననోటిని కల్గిన దీనికి శరీరం మీద ముళ్ళుంటాయి. పొలుసుంటుంది. మాంసం మెత్తన. దీనిలో చమురు ఎక్కువ (కో. 33, 45, 46, 49; తె. 47).

ఇలింగాయి: చేపలు తినేపక్షి. దీని ముక్కు ఎరుపు. బొచ్చు బూడిదరంగులో ఉంటుంది (కో. 27).

ఇలిసి: ఇరగొలలోబడే ఒకరకం చేప (కో. 53).

ఇల్లపుచేప: **(Barbus Sp.)** పర్యా. చూ. ఇర్లం. మంచినీటి చెరువులలో, నదులలో ఉంటుంది. చాలా రుచిగలచేప. మొద్దుపెదిమలు. పెద్దతల. 2 లేక 4 మీసాలుంటాయి. పెద్దపొలుసు. వీపురెక్క చిన్నదిగా ఉండి, కింది రెక్కకు వెనుకభాగాన ఉంటుంది. గుదం రెక్క చిన్నదిగా ఉంటుంది పక్కగీత కొన్నిటికి పూర్తిగాను, కొన్నిటికి సగం వరకు ఉంటుంది. నాచును, విత్తనాలను, వరిమొక్కలను, పీతలను, చిన్న చేపలను, నత్తలను, దోమలను తింటుంది (తె. 28).

ఇల్లపరిగ: ఉ. ఇల్లపరిగి; రూ. ఇల్లుంపరిగ, పర్యా. చూ. ఈసపరిగ: సుమారు రెండున్నర అంగుళాల పొడవు పెరిగి తెల్లగా బల్లపరుపుగా ఉంటుంది. చిన్నపొల్సులు కలిగి, వెన్నుమాత్రం నల్లగా ఉంటుంది. దీన్ని పిత్తపరిగ చిన్ననాటి దశగా పేర్కొవచ్చు. నీటిమీద తిరుగుతూ ఉంటుంది (కో. 22, 51).

ఇల్లంచేప **(Barbus Sp.)**: రూ.చూ. ఇర్లం (తె. 29).

ఇల్లమాయి: నీళ్ళమీద చాల తొందరగా వెళ్ళగల్గే ఒకరకం చేప (కో. 22).

ఇల్లంపరిగ: రూ. చూ. ఇల్లపరిగ (కో. 54).

ఇల్లంబాయి: రూ. ఇళంబాయి; పర్యా. చూ. బేడిస: సుమారు మూడు అంగుళాల పొడవుండి రెండు అంగుళాల వెడల్పు ఉండే చిన్నరకం తెల్లటిచేప, నోరు చిన్నది. మూతి సన్నగా, పొడవుగా, చేప

దబ్బగా ఉంటుంది. రెక్కలు పల్చగా ఉంటాయి. మీసాలు, ముళ్ళుండవు. తోకచిన్నది. కొన్నిటికి తోక వెడల్పుగా, బాగా చీలి ఉంటుంది. దీని పొట్ట వెడల్పుగా ఉంటుంది. బల్లపరుపుగా ఉండే వీపు మీద ఒక రెక్క, కిందరెక్కకు పై భాగంలో ఉంటుంది. పొలుసు చిన్నది. పక్కగీత బాగా కనపడుతుంది. నీళ్ళమీద ఎగురుతూ వేగంగా ఈదుతుంది. జేడిసాలతో ఈ చేపల్ని పడతారు. ప్రవహించే నీళ్ళలో, చెరువులలో దొరుకుతుంది. వీటిని పథ్యానికి వాడుతారు. మంచి రుచిగల చేప. వీటిని తింటే బాలింతలకు పాలు పడతాయంటారు (కో. 33).

ఇల్లాబెల్లా: తెలుపు రంగులో పొట్టిగా ఉండే ఒకరకం చేప (కో. 4).

ఇల్లాయి: ఉ. యిల్లాయి: పొడవుగా, సన్నంగానూ తెలుపు రంగులో ఉంటుంది (రా. 2).

ఇల్లారిపక్కి: మూతి సన్నగా ఉండి, సుమారు వేలెడు పొడవున తెల్లగా ఉండే చిన్నరకం పక్కిజాతి చేప (రా. 21).

ఇల్లిసూపు భోజనాలు: పిల్లను చూడటానికి పెళ్ళి పిల్లవారి ఇంట్లోచేసే భోజనాలు (కో. 42).

ఇల్లు బర్రలు: ఉ. యిల్లు బర్రలు: తట్టల తెరుచుకునేటట్లు, చేపలు పోయేటందుకు అనువుగా తోక భాగం వరకు ఏర్పరచిన వెదురు కర్రలు. ఇవి మూడు ఉంటాయి. వీటివల్ల తోక భాగం బాగుగా తెరుచుకొని ఉంటుంది. చేపలు సులువుగా తోకలోనికి వెళ్ళిపోతాయి. తోక తెరచుకొనేందుకు పెట్టే వెదురు కర్రలు (రా. 27).

ఇల్లువరుస తాంబూలం: పెళ్ళిరోజున పెళ్ళికొడుకు తరపువాళ్ళు ఊర్లో తమ కులపువాళ్ళకు ఇంటింటికి వెళ్ళి ప్రతి ఒక్కరికీ తాంబూలాలు ఇస్తారు (రా. 22).

ఇల్లెం: ఉ. యిల్లెం: చేప వేలెడు వెడల్పువా, సన్నగా, తెల్లగా ఉంటుంది. ముళ్ళుండవు (తె. 31; రా. 22).

ఇళప: ఏడు లేక ఎనిమిది అడుగుల పొడవు, రెండడుగుల వెడల్పు ఉండే పచ్చరంగు సముద్రపుచేప. పెద్దనోరు, వెడల్పు తోక, ఐదు రెక్కలూ ఉంటాయి. పొలుసుండదు. మూతి చాలాపొడవు. ఖరీదైన చేప. జూన్ నెలలో దొరుకుతుంది (కో. 45); జ. రూ. పెద్ద ఇళప.

ఇళంబాయి: రూ. చూ. ఇల్లంబాయి (కో. 28).

ఇవారంగర్రి: రొయ్యలు పడే మావులు. ఇవారంలో గర్రిని వేస్తారు (కో. 27).

ఇసకవారతేకి: (**Trygon Walga**) చూ. తేకి; శరీరం పొడవు, వెడల్పులు సమానంగా ఉండి బూడిద రంగులోను, కింది భాగం తెల్లగానూ ఉండే తేకి జాతి చేప. ముక్కు సూదిగా, పొడవుగా ఉంటుంది. పొడవైన దీని తోకమీద ఒకటి లేక రెండు రంపపు పళ్ళవంటి పళ్ళు, ఏడు చిన్న ముళ్ళు ఉంటాయి. శరీరం గరుకుగా ఉంటుంది చూ. చి. 171 (కో. 46).

ఇసరాకి తేకి: పర్యా. చూ. పులితేకి; చూ. తేకి (Trygon Varnak) శరీరం ఆకుపచ్చ రంగులో ఉంటుంది. శరీరంపై పెద్దపులి మచ్చలవంటి పెద్దవి నలుపు, తెలుపు మచ్చలుంటాయి. కడుపు భాగంలో మచ్చలుండవు. వెన్నుపై ముళ్ళుంటాయి. తోక బార పొడవుంటుంది. తోకపై ముళ్ళుంటాయి (కో. 50, 54).

ఇసుకకుప్ప: ఉ. వుస్కెకుప్ప: ఇసుకమేట (తె. 21).

ఇసుక గడ్డ: ఉ. వుస్కెగడ్డ: చెరువు మధ్యన, వాగు మధ్యన ఇసుక మేటలు (తె. 15, 23).

ఇసుక తేకి: ఉ. యిస్కతేకి; చూ. తేకి: రెండు చుక్కలు వెడల్పుగా గద్ద రెక్కలవలె ఉంటాయి. తోక సన్నగా, పొడవుగా బెత్తంవలె ఉంటుంది. నోరు కింద, ముక్కుపైన ఉంటుంది. ముక్కు ముందు కళ్ళుంటాయి. నలుపు రంగులో ఉంటుంది. బురద, కూనరొయ్యలు, చిన్న పురుగులు తింటుంది. దీని ముల్లు గుచ్చుకుంటే బాధ కలుగుతుంది. దీని మీద మచ్చలుంటాయి (కో. 30, 45, 46, 49).

ఇసుక తక్కడ: ఉ. యిస్కతక్కడీ, యిసుక తక్కడి; నీటిలో రాయిమీద ఇసుక దొందు గుడ్లు పెడుతుంది. జన భూమిపైన విడుస్తుంది (రా. 33).

ఇసుక తెప్ప: ఉ. యిస్కతెప్ప, ఉస్కతెప్ప: ఇసుక మేట (తె. 16).

ఇసుక దంతు: రూ.చూ. ఇసుక దొందు (తె. 35, 36).

ఇసుక దిబ్బ: ఇసుకతో కూడిన ఎత్తు ప్రదేశం (కో. 45; తె. 41).

ఇసుక దొంతి: రూ. చూ. ఇసుక దొందు (తె. 7).

ఇసుక దొంతు: రూ. చూ. ఇసుక దొందు (కో. 27; తె. 11, 36).

ఇసుక దొంద: రూ. చూ. ఇసుక దొందు (రా. 26).

ఇసుక దొందు (**Gobius Giuris** : ఉ. యిస్కదొందు, ఉస్కెదొంతు; రూ. ఇసుకదంతు, ఇసుక దొంతి, ఇసుక దొంతు, ఇసుక దొంద: పర్యా:

బుడ్డకొక్కు: శరీరం గరుకుగా ఉండి, నీటిని బట్టి, స్థలాన్నిబట్టి, భిన్న రంగులలో అడుగు పొడవుదాకా పెరిగే చేప. ఆకారంలో గొర్రమీనువలె ఉంటుంది. వెన్నుమీద ఒకరెక్క, పక్కల రెండు రెక్కలు, అడుగు భాగంలో తోకముందు ఒక రెక్క, కంఠం కింద మూడు రెక్కలూ ఉంటాయి. వెన్నుమీద ముళ్ళు, నోట్లో పళ్ళు ఉంటాయి. కళ్ళు నెత్తిమీద వుండే ఈ చేపకు పక్కగీత, మీసాలు ఉండవు. తోక చివర కత్తెరవలె ఉంటుంది. సాధారణంవా సముద్రపు ఒడ్డు తడి ఇసుకలో ఉంటాయి. బావులలో, చెరువులలో కూడా దొరుకుతాయి. చూ. చి. 144 (కో. 16, 22, 31, 49; తె. 6, 14; రా. 25).

ఇసుకనెత్తలి: ఉ. ఇసికనెత్తలి, యిస్కనెత్తలి, యిస్కనెత్తలి; చూ. నెత్తళ్ళు: అరజాననుంచి జానదాకా పొడవు పెరుగుతాయి. మూతి పొడవుగా ఉంటుంది. మూడు రెక్కలుంటాయి. వెన్నుపై ముల్లుంటుంది. తెల్లగా, పలుచగా ఉంటుంది. రుచిగా ఉంటుంది. దీనిని కొంటాలతో పడతారు. ఇది నెత్తళ్ళు జాతిచేప (కో. 39, 44, 45, 50).

ఇసుకపుర్లతాడు: బేడిసలతాడు వంటితాడు. కాని దీనికి గుడ్డకట్టి ఉంటుంది. చేపలు ఆ గుడ్డలు పడతాయి (రా. 1).

ఇసుకబుర్ర: ఉ. యిస్కెబుర్ర, యిస్కబుర్రి, యిస్కిబుర్ర; ఎర్రగా, సన్నగా, పొడవుగా ఉండే ఒకరకం చేప. ఇవితింటే వాతంచేసే చేపలు. దాదాపు జానెడుపొడవు (రా. 2).

ఇసుకబొంత: రూ. చూ. ఇసుకబొంతు (కో. 50).

ఇసుకబొంతు: రూ. ఇసుకబొంత: సాధారణంగా తెలుపు, నలుపు రంగుల్లో పొట్టిగా ఉండే ఈ చేప సముద్రపు ఒడ్డున తడి ఇసుకలో ఉంటుంది. కొన్నింటికి శరీరంమీద మచ్చలుంటాయి (కో. 50, 53).

ఇసుకరాతిశేకి: రూ. చూ. ఇసుకరాతిశేకి (కో. 39).

ఇసుకరాపుశేకి: చూ. శేకి; రూ. ఇసుక రాతిశేకి: రెండు బారలపొడవు, వెడల్పులు ఉండే శేకి జాతి చేప. తోక సన్నగా పొడవుగా ఉంటుంది (కో. 45).

ఇసుకరాసిబొంతు: చూ. బొంతు. గోధుమ రంగులో ఉండే బొంతు జాతిచేప. తల గుండ్రంగా, తోక సన్నంగా ఉంటాయి (కో. 54).

ఇసుకస్రార: చాలా పొడవుగా ఉంటుంది. తెలుపు రంగు, ఇసుకవలె శరీరం గరుకు, తోక సన్నం (కో. 12).

ఇసుగుండం: ఉ. యిసుగుండం: ఇసుగుండం చెరువు, ఒకప్పుడు దీనిలో చేపలు పట్టేవారు. ప్రస్తుతం ఇది ప్రభుత్వ అధీనంలో ఉంది (తె. 6).

ఇస్త్రీబల్ల: తెప్ప కొయ్యలను, నునుపుచేసే సాధనం (కో. 47).

ఇస్తువాతాడు: పడవ రెక్కలమధ్య ఖాళీలలో ఉంచే కొబ్బరితాడు. ఈ తాడును ఆ ఖాళీలలోనికి వెళ్ళేటట్లు గట్టిగాకడితే నీళ్ళు లోపలకురావు (కో. 34,37).

ఇస్క్రూ: పర్యా. చూ. అలుగు[1]: బరమ మొదలైన పరికరాల అడుగుభాగాన ఉండే పదునైన ఇనుప భాగం. ఈ భాగం మొన తేలి చెక్కలకు రంధ్రాలు వేయటానికి పనికివస్తుంది (కో. 16, 22, 34, 37, 38, 45, 47).

ఇస్క్రూమేకు: చివరిభాగం గొడుగు కర్రలాగా వంపుగా ఉండే ఇనుపపనిముట్టు. బండలు తీయటానికి ఉపయోగిస్తారు (కో. 45).

ఈ

ఈక(లు): ఉ. యీక; రూ. ఈకె; పర్యా. రెప్ప[3]: చేప వెనుక, కిందపక్కల ఉండే రెక్కలు. పొట్ట కింది ఈకలతో చేప ఈదుతుంది (తె. 3, 5, 12, 14, 23, 24, 27, 37-39; రా. 11, 14, 24, 27).

ఈకె; రూ. చూ. ఈక (తె. 25, 28).

ఈజెల్ల: చూ. జెల్ల: నలుపు రంగులో ఉంటుంది. మూడు ముళ్ళుంటాయి. జెల్లజాతిచాప, కుడుతుంది (కో. 3).

ఈడుపువల: ఉ. యీడుపోల, యీడ్పువల, యీడ్పోల; రూ. ఈడుపోల, ఈడ్డువల: ఇదొక రకం వల. ముందు భాగం గుండ్రంగా ఉంటుంది. వెనుకతోక ఉంటుంది. తోకభాగం చిక్కగా సన్నని కన్నులతో అల్లుతారు. ఈ వలకు 30 నెంబరు నూలు 12 పోగులు వేసి అల్లుతారు. కళ్ళు బలమైన దారంతో వేస్తారు. దీనికి మాల్గలుంటాయి. కన్ను పరిమాణం రెండేళ్ళు పట్టేటంత వెడల్పుంటుంది. ఈ వలలు వేసవి కాలంలో ఉపయోగిస్తారు. వీటిని బురదలో వేసి చేపలు పడతారు. ఇద్దరు మనుష్యులు వలను మోచేతిలో అదిమి ఈడ్చుకుంటూ వెళతారు. గంపలాంటి ఆవల భాగంలోనికి చేపలు వెళ్ళి తగులుకుంటాయి. పడిన చేపలు తోకలోనికి వెళ్ళుతాయి. తోకవిప్పి చేపలు తీస్తారు. నీటికి అడ్డంగా ప్రవాహానికి ఎదురు కర్రలను కూడా కడతారు. దీనిలో

అనేకరకాల వలలున్నాయి. అన్నిరకాల వలల ఆకారం ఒక్కటే. కన్నుల పరిమాణంలో తేడా ఉంటుంది. చూ. చి. 3 (కో. 15; రా. 4, 16, 18, 18, 20, 25, 34, 35).

ఈడ్డవల: రూ. చూ. ఈడుపువల (కో. 15; రా. 16, 20).

ఈత ఈనెలు: ఈతమట్టలను సన్నగా చీల్చి తయారుచేసిన ఈనెలు. వీటితో బుట్టలు అల్లుతారు. వీటితో చేపలు పడతారు (కో. 26, 28).

ఈతకట్టు: ఉ. యీతకట్టు: తోపెడకర్రలు కలసిన చోట వలకూ, కర్రకూ కలిపివేసే కట్టును ఈతకట్టు అంటారు. (తుంగ తెప్పకు మధ్యకట్టిన కట్టు) 'బెండు తెప్ప'కు పైవేపున ఈతపుల్లలతో ఈకట్టు కడతారు. తెప్పకొయ్యలు విడిపోకుండా ఉండేందుకు ఈ కట్టు ఉపయోగపడుతుంది (తె. 12, 14).

ఈతకడిం: ఎరల తిత్తిపైన ఉండే ఈతపుల్ల. దీన్ని గుండ్రంగా చేసి తిత్తికి అమరుస్తారు (రా. 18).

ఈతకాయ: లోతైన నీటిలో వల వేసేటప్పుడు మనిషి మునిగిపోకుండా నీటిపై తేలేందుకుగాను మొలకు కట్టుకునే ఎండిన సొరకాయ (రా. 17, 24).

ఈతగంప: ఈతాకులతో అల్లిన బుట్టి. చేపల రవాణాలో ఉపయోగిస్తారు (తె. 23).

ఈతచువ్వ: పర్యా. చూ. చువ్వ: గాలంలో గజం పొడవు ఉంటుంది. దీనిని చేతిలో పట్టుకొని గాలాన్ని నీటిలో విసరి చేపలు పడతారు (తె. 38).

ఈతనడిచుట్టు: చేపల బుట్టకు ఈత చువ్వతోవేసిన అడ్డకట్టు (తె. 10).

ఈతనల్లు: చేపలు పట్టటానికి ఈత ఆకులతో తయారుచేసిన కట్లు (తె. 9).

ఈతనార: సన్నతాళ్ళు, నులక మోకులు మొదలయిన వాటిని తయారుచేయటానికి ఉపయోగిస్తారు. ఈ నారను ఈతమట్టలనుండి తీస్తారు (కో. 9).

ఈతపడి: దామెరగాలం నీటిలో వేయటానికి తెప్ప కొమ్మమీద ఈదుతూ వెళ్ళటాన్నే ఈతపడి అంటారు (రా. 31).

ఈతపురుగులు: పల్చగ, వెడల్పుగా నల్లరంగులో ఉంటాయి. గుల్లలోపల పురుగుంటుంది (తె. 2).

ఈతపుల్ల(లు): ఉ. యీతపుల్ల: చేపలుంచుకునే బుట్టలను అల్లుకోవటానికి పనికివస్తాయి. ఈతచెట్టుపుల్లలు (రా. 1, 18).

ఈతబర్ర: గాలానికి కట్టిన ఈతపుల్ల. గాలంచువ్వ (రా. 28).

ఈతబుట్ట: ఈతాకులతోనూ, ఈనెలతోనూ అల్లిన బుట్ట. పట్టిన చేపలను ఉంచటానికి వాడుతారు (కో. 6).

ఈతమల్లెమట్ట: ఈతాకుపట్టు. చేపలను ఈ పట్టకు గుచ్చి కూర్చి మార్కెట్టులో పెట్టి అమ్ముతుంటారు (రా. 33).

ఈతరేకి సావడి: చూ. సావడ; సావడ జాతిచేప. జానెడు పైన పొడవు పెరుగుతుంది. తెలుపురంగు, చిన్న పళ్ళుంటాయి. పక్కలలో చిన్న ఈకలుంటాయి. మీది పురి ఉంటుంది. వెన్నున తోకవరకు ముల్లుంటుంది. పొడుగుపాటి సూది ముక్కుంటుంది. ఉప్పుతో మంచిరుచి (కో. 45, 46).

ఈతిప్ప: ఒక జాతిచేప. దీనిని తించే కాళ్ళు పడిపోతాయి (కో. 38).

ఈదరగాలి: ఉత్తర దిశనుండి వీచేగాలి. గాయగాలి (కో. 24).

ఈదరిచెంగు: వలకు ఇవతలివైపున ఉన్న అంచు (కో. 36).

ఈదుకపోవు: చేపలను పట్టటానికి లోతు నీళ్ళలోనికి ఈదుకుంటూ వెళ్ళటం (తె. 25, 27).

ఈదుకాయ: రూ. ఎదకాయ. వలను తేల్చే సాధనం. గుమ్మడికాయను ఎండించి దానికింద, పైన బద్దలు వేసి కడ్తారు. ఈ విధంగా రెండు కాయలకు తాళ్ళు కట్టి వీపున, ముడ్డిన కట్టుకుంటారు. నీటిలో తేలేందుకై ఇవి లభించనపుడు ములగబెండ్లు కట్టుకొంటారు. వీటి సహాయంతో లోతు నీళ్ళలోనికి వెళ్ళి వలలు వేస్తారు (కో. 4, 19; రా. 30, 31).

ఈదుల చెరువు: వనపర్తిలోని ఒక చెరువు. సాధారణంగా ఇందులో ముతరాసివారు చేపలు పడతారు (తె. 2).

ఈన: ఉ. ఈన, యీనె: ఈత, తాటి, కొబ్బరి ఆకుల నడిమి భాగాన్ని సన్నగా చీల్చి తయారుచేసిన పుల్లలు. తాటాకు ఈనెలను బుట్ట అల్లటానికి, బుంగకు కట్టు కట్టటానికి వాడుతారు (కో. 26).

ఈనెకట్టె: పర్యా. చూ. ఆసుకట్టె, కొడమ ఆసు గట్టిగా ఉండటానికి కట్టే వెదురుపుల్లలు (తె. 1, 2, 5).

ఈనెదబ్బలు: కొడిమెను తయారుచేయటానికి ఉపయోగించే సన్నని ఈతపుల్లలు (రా. 29).

ఈనెపుల్ల: ఉ. యీనిపుల్ల; పర్యా. చూ. ఆసుకట్టె; కొడమ ఆసు గట్టిగా ఉండటానికి కట్టే వెదురు పుల్లలు (తె. 1, 5).

ఈనెలబుట్ట: కింద వెడల్పుగా ఉండి పైకి వచ్చేసరికి మూతివద్ద సన్నబడుతుంది. తాటేకుతో అల్లుతారు. పెద్ద చేపలను దీనితో పడతారు (తె. 26).

ఈపి: చేప వెన్నుపూస. వీపు భాగం (తె. 3; రా. 20).

ఈబ్లేన్‌తాడు: పడవలాగే తాడు (కో. 38).

ఈరిగి: తెప్ప రెండవ కొయ్యను వీరు ఈరిగి అంటారు. మేలాబర్తికొంబు తర్వాత కొయ్య (కో. 1).

ఈరిసపరిగ: పర్యా. ఇల్లపరిగ: సుమారు రెండున్నర అంగుళాల పొడవు పెరిగి తెల్లగా బల్లపరుపుగా ఉంటుంది. చిన్న పొలుసులు కలిగి ఉంటుంది. వెన్ను మాత్రం నల్లగా ఉంటుంది. దీన్ని పిత్తపరిగ చిన్ననాటి దశగా పేర్కొనవచ్చు. నీటిమీద తిరుగుతూ ఉంటుంది (కో. 51).

ఈర్నం: ఉ. యూర్నం; ఈర్న; ఈ చేపకు పొలుసు ఉంటుంది. నాల్గు అంగుళాలు పొడవు, వెడల్పు ఉంటుంది. పొట్టిమూతి చిన్నతోక గోధుమరంగులో ఉంటుంది (తె. 19-21).

ఈళ్ళు: చదివింపులు (కో. 54).

ఈస: లంగరుకు పై భాగాన పొడవుగా ఉన్న ఇనుప లేక కొయ్య కడ్డీ (కో. 22, 24, 31, 35).

ఈసకట్టు: తాడు ఒకవైపు పొడవు, మరింకొకవైపు కురుచగా ఉండి కట్టినకట్టు (కో. 50).

ఈసకాయపెంకు: వలపైన తేలికయిన ఈసకాయ పెంకు కడతారు (రా. 29).

ఈసంగవురా: తెప్పకొయ్యలకు అండలకు కట్టే ఈత నార తాడు (కో. 7).

ఈసంగాలి: ఒకరకం గాలి (కో. 22).

ఈసుపిట్ట: ఉ. వీసుపిట్ట, యీసుపిట్ట (Scatophagus Argus) పర్యా. సిపిరి: పొట్టిగా, వెడల్పుగా ఉండే చేప, పొట్టకింద రెండు, తోకదగ్గర మూడు రెక్కలుంటాయి. వెన్నుకు ఐదారు ముల్లుంటాయి. వీపు మీద పులిమచ్చ లుంటాయి. చూ. చి. 134 (కో. 31).

ఉ

ఉక్కడం: పర్యా. ఉగ్గిరి[2]: వలబుట్ట (చేపలు వేసుకొనేది) పైన పట్టుకొనే తాడు (కో. 21).

ఉక్కలంతాడు: ఉ. వుక్కలంతాడు: పడవ అంచున అమర్చిన తాడు. దీనికి రంబరాల తాడు బిగిస్తారు (కో. 5).

ఉక్కిరి: రావనోల ఎల్లడీ కన్నువద్ద ఉండేతాడు (తె. 14).

ఉక్కు: ఉ. వుక్కు: చేపలు వెళ్ళే 'కొడమ' మార్గం. ఈ ప్రదేశం చేపలు వెళ్ళేందుకు అనువుగా ఉంటుంది. మరల బయటకు రావటానికి వీలుపడదు. ఇవి కొడమకు అటూ ఇటూ రెండుంటాయి (కో. 2, 4).

ఉక్కు సీసంపూస: ఉ. వుక్కు సీసంపూస: ఇనుప పూసలు, విసురాలలో కాలి తాడుకు దానికింద ఉండే కూన్పు తాడుకు కలిపి ఎక్కిస్తారు (రా. 21).

ఉగాది: ఉ. ఉగాది: సంవత్సరాది. ఏడాది కొకనాడు వచ్చే పండుగ. ఆ రోజు కొత్త ముంతలో ఉగాది పచ్చడి కలుపుతారు. దేవుడికి టెంకాయ కొడతారు. నైవేద్యం పెడతారు. పెద్దలు తింటారనే ఉద్దేశంతో మూడు విస్తళ్ళలో అన్నం వగైరా వంటకాలన్నీ పెడతారు. మొక్కులు చెల్లించుకుంటారు. ఆ రోజు ఆడపిల్లలను ఇంటికి తీసుకవచ్చి పసుపు కుంకుమలు పెడతారు. తీపివంటలు చేసుకుంటారు. ఉగాది పచ్చడి తినేవరకూ ఏమీ ముట్టుకోరు. మధ్యాహ్నం గుడికి వెళ్ళి దైవ దర్శనం చేసుకుని, పంచాంగ శ్రవణం చేస్తారు. కోలాటాలు వేస్తారు కొందరు ఆ రోజు కోళ్ళనూ, మేకలనూ కోస్తారు. విధిగా మాంసం తింటారు (తె. 10, 15, 18, 19-29, 37, 38; రా. 3, 4, 12, 21).

ఉగ్గం: ఉ. వుగ్గం; పర్యా. ఒంకెం: బుట్టకు మూతి దగ్గర పట్టుకొనటానికి కట్టిన బొద్దులు ఉండేతాడు. అరె నారతో చేస్తారు. తాటాకు బుట్టకు తాటాకుతో చేస్తారు. తాళ్ళనే ఉగ్గం అంటారు (కో. 2, 5; తె. 3, 8, 18, 22, 24-26, 28, 29, 37, 38).

ఉగ్గి: ఉ. వుగ్గి: పరమాన్నం. పాయసం (రా, 29).

ఉగ్గిరి[1]: బుంగ పై భాగం. తాటి ఈనెలతో గట్టిగా ఉండేటట్లు అల్లిన బుంగ అంచు (కో. 33).

ఉగ్గిరి[2]: పర్యా. చూ. ఉక్కడం: చేపలు ఉంచుకునే తాటి బుట్టపైన పట్టుకొనే తాడు (కో. 12).

ఉగ్గు: మొట్టుతోపెల తోక ముడిచి పట్టుకున్నపుడు ఉగ్గు అంటారు (తె. 27).

ఉంగపెట్టు: వల ఎండిన తరువాత చుట్టచుట్టి వలను దాచటం (తె. 11).

ఉంగరం: ఉ. వుంగరం; బ. ఉంగరాలు; వలలోపైన ఉండే గుండ్రని రింగు. ఇవి ఇనుము, రాగి, ఇత్తడి మొదలైన లోహాలతో చేస్తారు. ఈ ఉంగరాన్ని విసురాల, జాలోల, కట్టాల, పురోల, పల్చనోల, బటావల మొదలయిన వలలకు అమరుస్తారు. ఈ ఉంగరం అన్ని తాళ్ళను అదుపులో ఉంచుతుంది.

ప్రతి తాడు ఈ ఉంగరంవద్ద కేంద్రీకరింపబడి ఉంటుంది. జాళ్ళల లాంటివి నీటిలో వేసి, అది నీటిలో కొట్టుకొని పోకుండా ఉండేందుకు ఒడ్డున గూడుంపాతి, దానికి ఇనుప రింగులతో కడతారు. వలకు ఉండే ఉంగరంలోనుండి బురద బయటకు పోతుంది. వల చిక్కుపడకుండా ఉండేందుకు చేతికి తగిలించుకొని వల విసిరేందుకు ఉపయోగ పడుతుంది (కో. 33, 45, 48; తె. 3; రా. 11-15, 18, 21, 22, 24, 25, 27, 36).

ఉంగరంతాడు: పంగాయి చెక్కకు కట్టిన ఉంగరం వంటి గుండ్రటితాడు (కో. 3).

ఉంగరంతాళ్ళు: ఉ. వుంగరంతాళ్ళు: తట్టాలకు కర్రలకు కట్టే తాళ్ళపేరు. ఇవి జనపనారతో తయారుచేస్తారు (రా. 7).

ఉంగరంచుట్టు: ఉ. వుంగరంచుట్టు, వుంగరంసుట్టు, ఉంగరంసుట్టు; చూ. ఉంగరం; ఉంగరంలాగా గుండ్రంగా చుట్టిన రాగితీగ (కో. 38).

ఉచ్చుపార: పసుపు పచ్చరంగంలో జానెడు పొడుగున ఉండే ఒకరకం చేప, చిన్ననోరు, చిన్నతోక కలిగిన దీనికి మూడు రెక్కలుంటాయి. పొలుసు, నోట్లో పళ్ళు ఉండవు. మాంసం మెత్తగా ఉండి, రుచిగా ఉంటుంది (కో. 39).

ఉచ్చి: ఉ. వుచ్చి: ఉచ్చి, పాయిరం, ఈ రెండూ ఒక దానికొకటి కలిపికడతారు. దీని కానుకుని ఉంటుంది కలిముల్లు (తె. 8).

ఉచ్చు: 1. కమాన (కదురుబిల్ల) చివరిభాగంలో ఉన్నగాడికి దారం జారిపోకుండా వేసేముడి (కో. 16, 22). 2. చేపలు పట్టేందుకై తాళ్ళతో తయారుచేసిన సాదనం. ఇది ఉట్టి ఆకారంలో ఉండి, పొడవుగా ఉంటుంది. పై భాగం, కింది భాగం వెడల్పుగా ఉంటుంది. క్రొమీను చేపలు పట్టే ఒకరకంవల (కో. 27, 42; తె. 11).

ఉచ్చుబల్ల: కదురు (కో. 6).

ఉజ్జాయిమణి: పర్యా. చూ. ఉరామరగా: ఉజ్జాయింపు ధరలో చేపలు అమ్మటం.

ఉజ్జాయింపు: పర్యా. చూ. ఉరమర: ఉజ్జాయింపుగా, ఉరామరికగా చేపలను అమ్మటం (రా 35).

ఉట్టి: ఉ. ఉట్టు, వుట్టి, వుట్టు; పర్యా. ఉచ్చు[2]: చేపలు పట్టేందుకై తాళ్ళతో తయారుచేసిన ఉచ్చు. ఇది ఉట్టి ఆకారంలో ఉండి, పొడవుగా ఉంటుంది. పై భాగం (రా. 35).

ఉంట: ఉ. వుంట; రూ. చూ. ఉండ (రా. 3, 15).

ఉడక: ఉ. వుడక; చెమటపట్టడం. గాలి వీచని సమయంలో చేపలు వస్తాయని వీరి నమ్మకం (రా. 31).

ఉడకపడు: ఉ. వుడకపడు: ఉక్కపోయటం, నీటిలో చేపలకు ఉక్కపడితే నీటిపైకి వస్తాయని వీరి నమ్మకం (రా. 33).

ఉడకబెట్టు: వలను గంజిలో ఉడకబెట్టటం. వల సంరక్షణా పద్ధతులలో ఇదొకటి (కో. 51).

ఉడగచ్చి: తెల్లగా జానెడు పొడవుండే చేప. వెన్నున ఒక ముల్లుటుంది, మూడు రెక్కలుంటాయి. తల, తోక పొట్టిగా ఉంటాయి. పొలుసులు చిన్నవి (కో. 45).

ఉడత: మట్టవలె ఉండే ఒకరకం చేప (కో. 39).

ఉడతవల: ఉ. వుడ్తాల, వుడతాల: అనుకొలవలె ఉంటుంది. కాని గావుతాడు, చేతాడు ఉండవు, ఈ వలను 10 నెంబరు నూలు 5 పోగులత్రో కడతారు. ఆరేడు కళ్ళకొకటి చొప్పున ఇనుప పూసలువేస్తారు. నీరు బాగా ఉంటేనే ఈవల ఉపయోగం. నాచున్నచోట దీన్ని లోపలకు జార్చి, నీళ్ళను కొయ్యబండతో చప్పుడుచేస్తూ ఉంటారు. భూమికి దగ్గరలో ఉన్న చేపలు వలలోనికి వస్తాయి. వెంటనే అడుగు భాగాన్ని కాళ్ళతో అడుగునకు తొక్కి వలపైనెక్కి లోపల ఉన్న చేపలను తీసి సన్నగుండాలలోనో దుడ్డుగుండాలలోనో వేసుకుంటారు (తె. 18).

ఉడపాయ: ఉ. వుడపాయ: కడుపుకు పక్కన మచ్చలుంటాయి. తోక సన్నం, తలకాయలావు తోకమీద చారలుంటాయి. ఎరుపు, తెలుపు మచ్చలుంటాయి (కో. 24).

ఉడికిపోవుట: ఉ. వుడుకుపోవుట: చెరువు ఎండిపోవుట (రా. 5).

ఉడివ్రుసోడా: ఆకుపచ్చ రంగులో ఉండేచేప. వెన్నుమీద, పక్కన రెక్కలుంటాయి. ముక్కు కోసుగా ఉంటుంది (కో. 15).

ఉడుకుడుబిళ్ళ: వలనూలువడికే కదురు (తె. 40).

ఉండ: ఉ. వుండ; రూ. ఒండ: తక్కెనుండి పైన అడ్డంగా నూలు తోడటం. 2. దారపు ఉండ; దారపు చుట్ట. నూలును బండినుంచి తీసికొనటం (కో. 38).

ఉండవల: పైనకట్టె ఒకటి వంచికట్టి, దానికి కింద సంచివలె కట్టిన ఒకరకంవల. మహారాష్ట్రులు ఎక్కువగా ఉపయోగించే ఈవలలో అన్ని రకాల చేపలు పడతాయి. చూ. చి. 4 (తె. 21).

ఉతక: రూ. చూ. ఉతుకు (రా. 21).

ఉతీతపిట్ట: చేపలు దీని ఆహారం. నీటిలో మునిగి చేపలు పట్టుకుని ఎగిరిపోతుంది (తె. 40).

ఉతుకు: ఉ. వుతుకు, వుదుకు; పర్యా. చూ. ఊత; చేపలు పట్టే సాధనాలలో ఇదొక రకం. దీనిని పుల్లలతో తయారు చేస్తారు. 2½ పొడవు 1½ వెడల్పు అడుగులు ఉంటుంది. పై భాగం సన్నగాను, కింది భాగం వెడల్పుగాను ఉంటుంది. లోతులేని నీళ్ళలోను, నీరు ఇంకిపోయిన చోట్లలోను దీనిని వాడుతారు. దీనిని బురదలో గుచ్చి దీనిలో చేయిపెట్టి ఇది ఆక్రమించిన స్థలంలో ఉన్న చేపలను తీసి వేరేబుట్టలో వేసుకుంటారు. దీనిని ఒడ్డె వెదురు, పునిగి, సబుకు, తమ్మవేళ్ళు, వాయిల మొ॥ పుల్లలు దీని అల్లకానికి వాడుతారు. (2) వలను శుభ్రం చేయటాన్ని ఉతుకుట అంటారు (తె. 10, 15, 17, 22, 24, 26, 28, 39; రా. 5, 21).

ఉత్తరగాలి: రూ. చూ. ఉత్తరపు గాలి (తె. 38).

ఉత్తరపుగాలి: ఉ. వుత్తరగ్గాలి, వుత్తరపు గాలి: (1) ఉత్తర దిశనుంచి వీచేగాలి (తె. 37). (2) ఎండాకాలం దీనివల్ల వడదెబ్బ తగులుతుంది (తె. 27).

ఉత్తరంగాలి: రూ. చూ. ఉత్తరపుగాలి (రా. 14, 21).

ఉత్తరమూల: ఉత్తరమూల: పడమటకు, ఉత్తర దిశకు మధ్యమూల (తె. 18).

ఉత్తరమూలగాలి: 1. ఉత్తరం, తూర్పు దిశల మధ్యనుంచి వీచేగాలి (తె. 29). 2. శీతాకాలంలో ఈ గాలివల్ల జలుబు, జ్వరాలు ఎక్కువగా వస్తాయి (తె. 29).

ఉత్తరొయ్య: పర్యా. చెరువు రొయ్య; చూ. రొయ్య: తెల్లగా సుమారు రెండంగుళాల పొడవుండే చేప (తె. 14).

ఉత్పత్తి: ఉ. వుతపత్తి: చేపల పెంపుదల (కో. 43).

ఉదయం: పొద్దుపొడిచిన తర్వాత మధ్యాహ్నం 11 గంటలలోపు సమయం (తె. 16).

ఉప్పచేప: ఒకరకం చేప. వాతానికి మంచిదికాదు (కో. 49).

ఉప్పరచందా: ఉ. వుప్పరసంద: చిటామావు పైభాగం (కో. 27).

ఉప్పలపాడుకాలువ: చేపలు దొరికే ఒక కాలువ, ఇది గుంటూరు సమీపంలోని ఉప్పలపాడు దగ్గర ఉన్నది (కో. 18).

ఉప్పు: ఉ. వుప్పు: చేపలను నిల్వచేసినపుడు చెడిపోకుండాసాధారణమైన ఉప్పు (Common Salt) వాడతారు (కో. 4, 6, 20, 31, 44).

ఉప్పుకలుపు: ఉప్పులో నిలువచేయదలచుకున్న చేపలను కోసి వాటిని ఉప్పు కలిపిన నీళ్ళలో వేయటం (కో. 15).

ఉప్పుకాల్వ: చిన్న కాలువ (కో. 13).

ఉప్పుచేపలు: ఉ. వుప్పుచేపలు: ఉప్పులో ఊరబెట్టిన చేపలు. చేపల పొట్టకోసి పేగులుతీసి కడిగి ఉప్పుబెట్టి, ఊరవేసి ఎండబెట్టిన చేపలు. అవి చెడిపోవు. వాటిని ఎగుమతి చేస్తారు. 2. చేపలను కోసి గంపలోవేసి ఉప్పు చల్లుతారు. చేపలకు ఉప్పు పట్టేందుకుగాను గంపను బాగా కుదుపుతారు. తర్వాత వాటిని ఒక తొట్టిలో పోస్తారు. మరుసటి రోజున ఉప్పునీళ్ళలో వాటిని గుంజుతారు. గుంజిన చేపలను ఆరబెడతారు (కో. 3, 10, 12, 14–16, 23–26).

ఉప్పుటేరు: చేపలు దొరికే ఒక పెద్దవాగు (కో. 26, 28).

ఉప్పునీటిచెరువు: ఉప్పునీటి చెరువు: ఉప్పునీళ్ళుండే చెరువు. ఇందులోగూడా చేపలుంటాయి (కో. 17).

ఉప్పుపావుట: చేపలకు ఉప్పుపూయుట (కో. 16).

ఉప్పుపెట్టు: రూ. ఉప్పులోపోయు, ఉప్పులోవేయు, నిల్వచేయటానికి చేపలను ఉప్పులో పెట్టడం (కో. 9).

ఉప్పుమన్ను: చేపలకు ఉప్పుపెట్టటానికి ఉపయోగించే ఒక రకం మట్టి. ఈ ఉప్పు మన్నులో చేపలను పొర్లిస్తారు (రా. 28).

ఉప్పులోపోయు: ఉ. వుప్పులో పోయు; రూ. చూ. ఉప్పుపెట్టు (కో. 19).

ఉప్పులో ఊరవేయు: చేపలకు ఉప్పుపెట్టటం (కో. 43).

ఉప్పులోవేయు: రూ. చూ. ఉప్పుపెట్టు (తె. 33).

ఉప్పుసవుడు: చేపను నిలువ ఉంచటానికి పెట్టే ఉప్పు (కో. 26).

ఉబ్బ: ఉ. వుబ్బ: ఉక్కపోయటం (రా. 35).

ఉబ్బటం: ఉ. వుబ్బటం: 1. గాలిలేకుండా ఎండ ఎక్కువ కాయటం (తె. 6). 2. ఈ రకం వాతావరణంలో చేపలు నీటిపైకి వస్తాయి (తె. 6).

ఉబ్బదీసి ఎండగొడుతుంది: గాలిలేకుండా ఎండ ఎక్కువగా కాయటం (తె. 37).

ఉబ్బిళ్ళు: తెముళ్ళు. కిందనుండి పైకి నీరు వచ్చే

టపుడు ఏర్పడే తెముళ్ళు (కో. 34).

ఉబ్బు: సముద్రకెరటంలో ఉబ్బెత్తుగా ఉన్న భాగం (కో. 38, 54).

ఉమ్మడి: ఉ. వుమ్మడి: వేటలో చేపలు ఎక్కువ పడితే ఉమ్మడిగా అమ్ముతారు. వచ్చిన డబ్బును అందరూ సమానంగా పంచుకుంటారు. తక్కువ పడితే పంపకాలు వేసుకుంటారు (కో. 6).

ఉమ్మి: ఉ. వుమ్మి: చేపల ఆహారం (తె. 21).

ఉరమటం: సుమారు నాలుగు అడుగులదాకా పెరిగే పెద్దరకం చేప.

ఉరమర: రూ. ఉరమరగా; పర్యా. ఉజ్జాగా అమ్మకట: ఉజ్జాయింపుధరతో చేపలను అమ్మటం (తె. 33).

ఉరసంబార: చూ. పార: పారజాతిచేప. పసుపు రంగుల్ని కల్గిన ఒక రకం చేప. (కో. 6).

ఉర్ధామరగా: రూ. చూ. ఉరమర (తె. 33)

ఊరుకర్రలు: ఇవి నీటిలో పాతి దీనికి కట్టుమూదను కడతారు. సరివికర్రలు (కో. 14).

ఉరుకువల: మొయ్య, మాగజాతి చేపలనుపట్టే ఒక వల (కో. 4).

ఉరుము: ఉ. వురుం; ఆకాశం ఉరిమినపుడు చేపలు గర్భధారణ చేస్తాయి (తె. 25, 35).

ఉరుసు: ముస్లింల పండుగ. మనుస్వామిని పూజిస్తారు. మొదటిరోజు తీపిచేసుకొని తిని మరునాడు మాంసం తింటారు (రా. 25).

ఉలర: సుమారు ఆరుగజాల పొడవున ఉండే సొర చేపలాంటి చేప. ముట్టె మూర పొడవున గుండ్రంగా ఉంటుంది. తోకతో మనుష్యలను విదిలించికొడుతుంది. దీనిని పట్టుకోవటం కష్టం (కో. 15).

ఉలవ: (Rhyncobatus Djiddensis). ఉ. ఉలవి, ఉలివి, ఉళవి: శరీరం నలుపు, తెలుపు, ఎరుపు, బూడిద రంగుల్లోనూ; కిందిభాగం తెల్లగానూ ఉండి ఆరడుగుల పొడవుదాకా పెరిగే సముద్రపు చేప. ఆకారంలో టేకి, సొరచేపలకు మధ్యస్తంగా ఉంటుంది. అంటే తోకభాగం సొరచేపలాగా, శరీరనిర్మాణం టేకిచేపలాగా ఉంటుంది. దీనికి వీపుభాగంలో మచ్చలూ, పొడవైన నాల్గు రెక్కలూ ఉంటాయి. ముందు రెక్క మొదటి భాగంలో పెద్ద నల్లని మచ్చలు, చుట్టూ తెల్లని మచ్చలూ ఉంటాయి. రంపంలాంటి కొమ్ములు, పొడవైన సన్న ముక్కుగల దీనికి పళ్ళు చిన్నవిగా ఎక్కువగా ఉంటాయి. పొలుసు ఉండదు. సముద్రంలోని నత్తల్ని, సముద్రపు అడుగున ఉన్న మట్టిని తవ్వి దొరికిన ఆహారాన్ని తింటుంది. అందుకే దీన్ని 'Plough Fish', 'Shovel Fish' అంటారు. ఆకారాన్నిబట్టి 'Gustar Fish', 'Fiddler Fish' అనికూడా అంటారు. దీని మాంసాన్నేకాక, గుడ్లనుకూడా ఉడకబెట్టుకుని తింటారు (కో. 6, 7, 45, 54); జ. రూ. తీపి—; ఉలవసొర.

ఉలస: ఉ. వులచ, వుల్చ, వులచ, ఉలస, ఉల్చ (Nemacheilus Sp.) రూ. ఉల్చె, ఉలిసె; పర్యా. ఉల్లెం (Barbus Sp.) : వీటిని Mahseer అంటారు. మంచినీటి చేప, మొద్దు పెదిమలు, పెద్ద తల, 2 లేక 4 మీసాలుంటాయి. పెద్ద పొలుసు. వీపురెక్క చిన్నది. కిందిరెక్క, గుదంరెక్క ఉంటాయి. 5 అంగుళాల వరకు పొడవు పెరుగుతుంది, మూతి చిన్నది. సన్నగా ఉంటుంది. పొట్ట ఉండదు. నలుపు, ఎరుపు రంగుల్లోకూడా ఉంటాయి. తోక సన్నం— (కో. 16, 21; తె. 13, 16, 22, 25; రా. 2, 18, 22, 24, 26, 27).

ఉలి: ఉ. వులి: చెక్కలను నరకటానికి ఉపయోగించే పనిముట్టు. దీని పైభాగంలో పిడి, కిందిభాగంలో పదునైన ఇనుప పరికరం ఉంటాయి. ఈ పనిముట్టును కొయ్యమీదపెట్టి పిడిపైన సుత్తెతో కొడితే కొయ్య తెగుతుంది. చూ. చి. 108 (కో. 15, 16, 23, 34, 37, 38).

ఉలికట్టు: పర్యా. ఉలికోరడి, తొడి: ఉలిపిడినీ, కింది పదునైన ఇనుపభాగాన్ని కలిపి గట్టిగా బిగించటం కోసం, పిడికివేసే ఇనుపకట్టు (కో. 37).

ఉలికోరడి: పర్యా. చూ. ఉలికట్టు: ఉలిపిడిని, కింది పదునైన ఇనుపభాగాన్ని కలిపి గట్టిగా బిగించటం కోసం పిడికివేసే ఇనుపకట్టు (కో. 37).

ఉలిపిరికట్టె: ఉ. వుల్పిరికట్టె: తట్ట మూతికిచుట్టూ మడచి కట్టిన సన్నటికట్టె (తె. 28).

ఉలిమొక్కు: ఉలిపదును (కో. 37).

ఉల్చ: రూ. ఉలస, ఉలిసె, ఉలుస: జానలో సగం పొడవు, నల్లరంగుతో, చిన్నరెక్కలతో మీసాలు కల్గిఉండే చేప, సన్నగా ఉంటుంది. బురదనీటిలో, ప్రవహించే నీటిలో నివసిస్తుంది. దీనిని కొడవలితో పడతారు (కో. 21; తె. 8; రా. 26). జ. రూ: బద్ద—., బూరు—.

ఉల్లటరాళ్ళు: ఉ. వుల్లటిరాళ్ళు, ఉల్లటిరాళ్ళు: ఇవొక

రకం రాళ్ళు, ఇరగోలకి కడతారు. వల మునిగే టట్లు బరువుకోసం కడతారు. చూ. చి. 24 (కో. 45).

ఉల్లాం: ఉ. వుల్లాం; రూ. ఉల్లాంచేప, ఉల్లాపచేప; పర్యా. చూ. ఇలస: కొంచెం నల్లగా చేయిపొడవున ఉండే చేప. మూడు రెక్కలను, పొడవైన మూతిని, చిన్న నోరును కలిగిన దీనికి శరీరంపైన ముళ్ళుంటాయి. పొలుసుంటుంది చమురు ఎక్కువ, మాంసం మెత్తన (కో. 14).

ఉల్లాపచేప: ఉ. వుల్లాపచేప; రూ. చూ. ఉల్లాం (కో. 23).

ఉల్లాపారు: ఉ. వుల్లాపారు: పడవ మధ్యభాగాన ఉన్న చెక్క. దీనికే క్రోలకర్రను కడతారు (కో. 24).

ఉల్లిగార: చూ. కార; కారజాతికి చెందిన చేప (కో. 49).

ఉల్లింక: ఉ. వుల్లంక, వుల్లెంక; రూ. వల్లెంక, వొల్లెంక, వల్లింక; పర్యా. పల్లింక: బల్లపరుపుగా అరచేయి పరిమాణంలో ఉంటుంది. రమారమి ఎనిమిది, తొమ్మిది అంగుళాల పొడవున ఉండి వెన్ను నలుపురంగులో శరీరం తెలుపు రంగులో ఉంటుంది. చిన్న పొలుసులు, తోకరెక్క పెద్దది (తె. 26—28, 40).

ఉల్లినాచు: ఒకరకం నీటిమొక్క, దీని ఆకులు జొన్న ఆకులవలె పొడవుగా ఉంటాయి. ఉల్లిపువ్వులవలె ఉంటుంది (కో. 33, 42; తె. 6).

ఉల్లిపాయగొరస: చూ. గొరస: గొరసజాతి చేప. తోక పొడవు. శరీరం గట్టిగా ఉంటుంది. మాంసం గట్టిది. తెలుపు, నలుపు రంగులలో ఉంటుంది. పొలుసుంటుంది. జానెడు పొడవుంటుంది. చిన్న పళ్ళుంటాయి. పక్కల రెండు చిన్న రెక్కలుంటాయి. రుచిగల చేప (కో. 39, 45).

ఉల్లిమాయు: రెండువేళ్ళ వెడల్పుండే చిన్నరకం చేప (కో. 21).

ఉల్లుకుచ్చు: తెల్లని శరీరంమీద చిన్న చిన్న మచ్చలుండే చిన్నరకం చేప. చేతితో పట్టుకుంటే జారిపోతుంది (కో. 48).

ఉల్చెనగాడు: సన్నని పొట్టఉన్న నలుపురంగు చేప (తె. 26).

ఉల్లెంక: రూ. చూ. ఉల్లింక (తె. 40, 41).

ఉల్లెంగ: ఉ. వుల్లెంగ: చిన్న పిట్ట. ఎర్రటికాళ్ళు, కొంగ మూతి. చేపలు తింటుంది (తె. 6).

ఉల్లెం: (Barbus Sp.). ఉ. వుల్లెం; పర్యా. చూ. ఉలస: వీటిని 'Mahseer' అంటారు మంచి నీటి చేప. మొద్దు పెదిమలు, పెద్దతల. 2 లేక 4 మీసాలుంటాయి. పెద్ద పొలుసు. వీపురెక్క చిన్నది. కిందిరెక్క, గుదంరెక్క ఉంటాయి. 5 అంగుళాలవరకు పొడవు పెరుగుతుంది. మూతి చిన్నది, సన్నగా ఉంటుంది. పొట్టుండదు. నలుపు, ఎరుపు రంగులలోకూడా ఉంటాయి. తోక సన్నం (తె. 39).

ఉల్లేం: రూ. చూ. ఉల్లాం (తె. 2).

ఉల్లేలు: రెండు లేక మూడు అంగుళాల పొడవు వరకూ పెరిగే తెలుపురంగు చేప. పొట్ట సన్నగా ఉంటుంది (తె. 3).

ఉళవకమ్మిగాలం: గాలపుతాడు స్థానంలో ఇత్తడి తీగ కలిగిఉన్న గాలం (కో. 50).

ఉలాసినెత్తళ్ళు: చూ. నెత్తళ్ళు: నెత్తళ్ళ జాతిచేప. తెలుపురంగు, మధ్యరకం చేపలు (కో. 63).

ఉసం తాలపం: పర్యా. చూ. యాదం చెరువు. చేపలు దొరికే ప్రదేశం (తె. 31).

ఉసి: ఎలుంకర్ర. వల అల్లే పరికరం (కో. 7).

ఉసిరిచెక్క: ఉ. యిసిరిసెక్క: వీటిని నీటిలో కాగబెట్టి రంగపోలకు రంగు ముంచుతారు (కో. 19).

ఉసుకుదంతు: రూ. చూ. ఇసుకదొందు (తె. 40).

ఉసుము: ఉ. వుసిమేది, వుసుము: ఉతికేది. వలను నీటిలోనుంచి తెచ్చి ఉతికి ఆరేస్తారు (రా. 36).

ఉస్మాన్‌సాగర్: పర్యా. గండిపేరు చెరువు: హైదరాబాదు సమీపంలో ఉన్న పెద్ద చెరువు. ఇందులో చేపలు దొరుకుతాయి (తె. 7; రా 13)

ఊ

ఊకమెత్తళ్ళు: తెలుపు రంగులో పొడవుగా ఉండే ఒక రకం చేప (కో. 30).

ఊకు: బస్తాలు వేయటానికి, బస్తాలు ఎత్తేందుకు ఉపయోగించే వంకర కత్తిలాంటి పరికరం. చేతికి దెబ్బ తగులకుండా బలంకోసం దీన్ని వాడుతారు (కో. 34).

ఊగొరస: చూ. గొరస: గొరస జాతిచేప. మూర పొడవున ఎర్రగా ఉంటుంది. మూలిపొడవు. రెండు రెక్కలుంటాయి (కో. 39).

ఊచ: ఉ. వూచ: 'చెడి' గాలంలో తాడుకు మధ్యన కట్టిన సీసం బుడిదిని 'ఊచ' అంటారు (తె. 1).

ఊచవల: మెత్తనిదారంతో అల్లబడిన ఒక రకం వల (కో. 25).

ఊజి: ఉ. వూజి; పర్యా. చూ. ఊత: చేపలుపట్టే ఒక రకం పరికరం. వీటిని ఈత పుల్లలతో కానీ, వెదురు పుల్లలతోకానీ తయారు చేస్తారు. వెదురు బద్దలు చీల్చి సన్నటి పుల్లలుగా జివురుతారు. ఈ పుల్లల్ని టెంకాయ తాడుతో కలిపి ఊత అల్లుతారు. తడక పూలిగుండు సహాయంతో కడతారు. పిర్ర మొదలును టెంకాయ తాడుతో కడతారు. బురదలో గుచ్చుకునేందుకు గాను కొనపుల్ల సూదిగా ఉంటుంది. చేతినిపెట్టి ఊత ఆక్రమించిన మేరకు నీళ్ళలో అమంతారు. నీళ్ళు కురుగులు (బురదగా) అవుతాయి. చేపకు దిక్కు-తోచక పైకి లేస్తుంది. చేతికి చిక్కు-తుంది (కో. 27, 42, 52).

ఊట: ఉ. వూట, వోట: పడవలోనికి నీరు వచ్చే మార్గం (కో. 3).

ఊటబావి: నీటిబుగ్గ వచ్చేది (రా. 15).

ఊటాం గొరస: ఉ. వూటాంగొరస: కళ్ళు పెద్దవి. 1¼ జానెడు పొడవు. పచ్చచేప తోక చిన్నది (కో. 39).

ఊటాం: చిటికెన వేలు పొడవున తెలుపు రంగులో ఉండే చిన్న చేప (కో. 24).

ఊడ: రూ. ఊడి, ఊదు: చేపలు పట్టే సాధనాలలో ఇదొకటి. పునిగి పుల్లలతో, తుమ్మ వేళ్ళతో దీనిని కడతారు (కో. 4). మట్టిలో నొక్కు-టం వలన, చేపలు దానిలో అక్కు-డే కట్టుకుంటాయి. ఆ చేపలను చేయిపెట్టి తీసుకుని చేపల బుట్టలో వేసుకుంటారు. వెదురు పుల్లలతో తయారు చేస్తారు. దీనినే ఊజి, ఊత అంటారు (కో. 4, 42).

ఊడగళ్ళు: తెల్లగా ఉండే చేప. బాగా రుచిగా ఉంటుంది (కో. 26).

ఊడపాలెతీగ: ఉ. వూడపాలెతీగ: అడవిలో దొరికే ఒక తీగ. ఈ తీగ కొద్ది ఎరుపు రంగులో ఉంటుంది. ఇది చాలా గట్టిగా ఉంటుంది. అంమువల్ల కొడమ పుల్లలు విడిపోకుండా దీనితో కట్టు అల్లుతారు (రా. 1, 19).

ఊడ: ఉ. వూడ; పర్యా. చూ. ఊత: చేపలుపట్టే పరికరం. వీటిని ఈత పుల్లలతో కానీ, వెదురు పుల్లలతో కానీ నిర్మిస్తారు. వెదురుదబ్బలు చీల్చి సన్నటి పుల్లలుగా జివురుతారు. ఈ పుల్లల్ని టెంకాయ తాడుతో కలిపి ఊత అల్లుతారు. తడకపూలి గుండం సహాయంతో కడతారు. పిర్ర మొదలును టెంకాయ తాడుతో కడతారు. బురదలో గుచ్చుకునేందుకు కొన పుల్ల సూదిగా ఉంటుంది. చేతినిపెట్టి ఊత ఆక్రమించిన మేరకు నీళ్ళలో అమంతారు. నీళ్ళు కురుగులు (బురదగా) అవుతాయి. చేపకు దిక్కు-తోచక పైకి లేస్తుంది. చేతికి చిక్కు-తుంది (కో. 33, 42; రా. 5, 10, 13, 21, 30).

ఊడు: ఉ. వూడు; రూ. చూ. ఊడ (కో. 40).

ఊడుగుకట్టె: ఊత లోపలివైపు ఆకారంకోసం వేసిన గుండు. ఇవి ఊడుగుకట్టె (తె. 3).

ఊత: ఉ. వూత; రూ. ఊదు, వూద; పర్యా. ఊడ, ఊజ: చేపలుపట్టే సాధనాలలో ఇదొకరకం. దీనిని పుల్లలతో తయారుచేస్తారు. 2½ పొడవు, 1½ వెడల్పు ఉంటుంది. పైభాగం సన్నగాను, కింది భాగం వెడల్పుగాను ఉంటుంది. లోతులేని నీళ్ళల్లోను, నీరు ఇంకిపోయిన చోట్లలోను దీనిని వాడతారు. దీనిని బురదలో గుచ్చి దీనిలో చేయిబెట్టి ఇది ఆక్రమించిన స్థలంలో ఉన్న చేపలను తీసి వేరేబుట్టలో వేసుకుంటారు. దీనిని బద్దె, వెదురు, పునిగి, సబుకు, తమ్మవేళ్ళు, వాయిల మొదలయిన పుల్లలు దీని అల్లకానికి వాడుతారు చూ. చి. 44 (కో. 2, 9, 19, 33, 42; తె. 3, 5, 7, 23, 33, 35, 36; రా 6, 11, 13, 14, 16, 31, 35).

ఊతకొయ్యలు: ఊతను తయారుచేయటానికి ఉపయోగించే కొబ్బరి ఈనెలు లేదా ఇతరకొయ్యలు (తె. 2).

ఊతగుండం: ఉ. ఊతగుండం: అడవిలో దొరికే తీగ. వాయిలకట్టుతీగె అని దీనిపేరు. ఊత ఆకారం కోసం ఈతీగ కడతారు (కో. 2).

ఊతతాడు: ఉ. వూతతాడు: ఊతకు కట్టిన తాడునే ఊతతాడు అంటారు (తె. 2).

ఊతవేసినాడు: పర్యా. చూ. ఊదుట, ఊదినాడు; ఉ. ఊదేసినాడు: ఊతవేయడం.

ఊతవొలెం: ఊతపైన పట్టుకొనే భాగం. ఇక్కడ పట్టుకొని ఊతను నీటిలో వత్తి చేపలు పడతారు. ఈ భాగం గుర్రంగా ఉంటుంది (తె. 3).

ఊతసూల: ఊత మధ్యభాగం (కో. 16).

ఊద: ఉ. వూద: రూ. చూ. ఊత (రా. 34).

ఊదగొరక: చూ. గొరక, గొరక జాతిచేప, మూర పొడవు. చాలా లావు, వెడల్పుగా ఉంటుంది (కో. 12).

ఊదినాడు: పర్యా. ఊదుట, ఊతవేసినాడు (రా. 35).

ఊదు: ఉ. వూదు; రూ. చూ. ఊత (రా. 6, 16, 19, 35).

ఊదుట: ఉ. వూదుట: పర్యా. చూ. ఊతవేసినాడు ఊతను నీటిలో ఒత్తుకుంటూ అదుముతూ వెళ్ళటం (రా. 19).

ఊదేస్తి: 'ఊతవేసితిని' అని అర్థం (రా. 35).

ఊపిరితిత్తి: చేప పొట్టలో ఊపిరితిత్తి ఉంటుంది. అది పగిలితే చేప చనిపోతుంది (తె. 38).

ఊపు: నీటి ప్రవాహం (తె. 41). అల, కెరటం (కో. 16).

ఊబు: ఊబి, బురద (కో. 27).

ఊరకప్ప: ఎరుపు, నలుపు రంగుల్లో చెరువులలో, బావులలో ఉండే ఒకరకం కప్ప (కో. 36).

ఊరకాకి: బెస్తలు చేపలు పట్టేటప్పుడు చేపలకోసం ఎగబడే కాకి (కో. 31).

ఊరబెట్టు: రూ. ఊరవేయు. చేపలను ఉప్పులో ఊరవేయటం (కో. 6).

ఊర బొమ్మిడాయి: జానెడు పైగా పొడవుంటుంది. నోరు సూదిగా, సన్నగా ఉంటుంది. తోకదగ్గర కొంచెం లావు. వెన్నుభాగం నలుపు. కింది భాగం పసుపు, తెలుపు కలిసిన రంగులో ఉంటుంది (కో. 22).

ఊరామరడా: రూ. ఉరమర; పర్యా. చూ. ఉజ్జాయి మణి; ఉజ్జాయింపుగా; అందాజుధరతో చేపలను విక్రయించటం (కో. 45).

ఊరి అమ్మోరు: ఏటా ఊరమ్మోరు పండుగ చేస్తారు. సోమవారంనాడు ఒకరి నటన ఒకరు అనుకరించి పండుగ చేస్తారు. మంగళవారం అమ్మవారి రోజు. ఆరోజు అందరూ ఇతర పనులకు పోకుండా దీపాలు పెట్టేటప్పుడు కోకలు, పంచెల చాపులు, పసుపు, కుంకుమ అమ్మవారికి చూపుతారు. అమ్మవారికి ఎనుబోతును బలియిస్తారు (కో. 46).

ఊరిదేవత: సింగనమల గ్రామదేవత. అమ్మవారి పండుగనాడు టెంకాయలుకొట్టి తీపు చేసుకుంటారు. దున్నపోతులు బలియిస్తారు (రా. 25).

ఊరుపోశమ్మ: జాలరులు కొలిచే ఒక దేవత. శ్రావణ మాసంలో ఈ దేవత పండుగ చేస్తారు. మేకను బలిస్తారు. కోసిన మేకను, చేపలను, కల్లును పోశమ్మకు నైవేద్యంగా పెడతారు. కల్లును మేకనోట్లో పోస్తారు. అది తల ఆడిస్తే పోశమ్మ దయ తలచినట్లు, లేకపోతే లేనట్లు తలుస్తారు. ఆ మేకను వదలి మరో మేకను బలియిస్తారు (తె. 2).

ఊరవేయు: రూ. చూ. ఊరబెట్టు (కో. 20).

ఊశ: రూ. చూ. ఊస (తె. 20).

ఊస: ఉ. వూస, వూసి, వూసె, ఊసి; రూ. ఊశ పోగుకు పురిబెట్టే సాధనం. కదురుకు వేయబడిన ఊచ. కమ్మిబిల్లకు పైన పొడవుగా ఉంటుంది. ఇది ఇనుము లేక కొయ్యదై ఉంటుంది. నూలు పోసి వల అల్లుతారు (తె. 15, 21, 26)

ఊసగన్నల్లి: సొరచేప ఆకారంలో పొడవుగా, లావుగా ఉండే పెద్దరకం చేప. గట్టునపడవేసిన వెంటనే చచ్చిపోతుంది (కో. 20).

ఊసగాలం: మనిషి గట్టుమీద కూర్చొని నీటిలో గాలంవేసి చేపలుపట్టే ఒకరకం గాలం (కో. 24).

ఊసవల: ఉ. వూసవొల, వూసొల, వూసవల: 60 నెంబరునూలు 4 పోగులతో పురిబెట్టి అల్లుతారు, దాదాపు 40 బారల పొడవు వుంటుంది. కన్ను పరిమాణం చేతి బొటనవేలు పట్టేటట్లు ఉంటుంది. కన్నులు సమానపరిమాణంలో ఉంటాయి. వలపై జిల్లేడు పూసలు కడతారు. పొడవు — వెడల్పులు సమానంగా ఉంటాయి. ఈ జిల్లేడు ముక్కలు 2 అంగుళాల పొడవుంటుంది. ముందు వాటిని ఉడక బెట్టి తర్వాత ఎండబెట్టి పూసలుగా తయారుచేసి వల పైభాగాన కడతారు. దీనిలో కట్టెపరిగలు [కట్టెచేపలు], ముదుళ్ళుపడతాయి. దీనిని శెట్టి బలిజె తెగవారు ఎక్కువగా ఉపయోగిస్తారు. వ్యష్టిగా ఉపయోగిస్తారు. ఈ వలను నావమీద తీసుకెళ్ళి చేపలను పడతారు. పూసలు కదిలితే చేపలు పడినట్లు గుర్తు. చూ. చి. 5 (కో. 31, 35).

ఊసవులి: పర్యా. సన్నదోతారి: చిన్న బెజ్జాల్లో కొబ్బరి పీచునుబెట్టి బెజ్జాలను పూడ్చటాని కుపయోగించే పరికరం (కో. 16).

ఊసి: రూ. చూ. ఊచ (కో. 5).

ఊసిపోవు: వల చిరిగిపోవుట లేదా తెగిపోవుటను ఊసిపోవుట అంటారు (తె. 3).

ఊసులి: పర్యా. సీర్నం. 1. చిన్న బెజ్జాలలో తాడును చొప్పించే ఇనుప పరికరం (కో. 34, 37). 2. పడవ చెక్కల్ని బిగించేటప్పుడు చెక్కలు కదలిపోకుండా కొట్టే ఇనుపపరికరం. చివరిభాగం ఉలిలాగ వెడల్పుగా ఉంటుంది (కో. 47).

ఊసె: ఉ. వూస, వూసె: కదురుబిళ్ళ పైభాగాన పొడవుగా ఉండే ఇనుప లేదా కొయ్య ఊచ (తె. 21).

ఎ

ఎక్కించు: ఉ. వెక్కించు: దూర్చు (రా. 2).

ఎక్కిపోయినవల: తీసివేసినవల. చిరిగిన వలను

జోలి (చేపలను ఎండబెట్టే పరికరం) కేసి కడతారు. చేపలను ఎండబెట్టినపుడు కాకులు, గద్దలు చేపలను ఎత్తుకుని పోకుండా ఈ ఎక్కిపోయిన వల సంరక్షిస్తుంది (కో. 54).

ఎక్కుడు ఆసు: ఎక్కుడుదిగుడు కొడమలో పైన చేపలుపోయే మార్గం (రా. 13).

ఎక్కుడుగుండు: ఎక్కుడు దిగుడు కొడమలో పైవైపు ఆకారంకోసం అమర్చిన 'పూలిగుండు' (రా. 13).

ఎక్కుడు దిగుడు కొడమ: ఎక్కుడు అంటే పైవైపు, దిగుడు అంటే కిందివైపు అంటే కొడమకు రెండు వైపులా ఆసులుంటాయి. అంటే నీరు రెండువైపుల ప్రవహించినప్పుడుకూడా చేపలు చిక్కుకుంటాయి. దీనికి చేపలు తీసే మార్గం. 'పిడితట్టం' మధ్య భాగంలో ఉంటుంది (రా. 13).

ఎగాపక్కం: పడవ ఎడమవైపు భాగం (కో. 53).

ఎగుడు: ప్రవాహానికి ఎదురు చేపలు గుడ్లుపెట్టే ప్రదేశం (తె. 9).

ఎగుమట్టం: పడవ ఎగువకి వెళ్ళాలంటే లాకు దిగువన ఉన్న నీటిని ఎగువనీటితో మట్టంచేయాలి (కో. 24, 34)

ఎగుమతి: ఇతర ప్రాంతాలకు తీసుకుని వెళ్ళటానికి రేవునుంచి సరుకును పడవలోనికి ఎక్కించటం (కో. 22).

ఎగుమతిబల్ల: పడవనుంచి దిగుమతిగాని, పడవలోని దిగుమతిగాని చేసేందుకు, మనుష్యులు ఎక్కేందుకు, పడవ అంచుకు ఒడ్డుకు వేసేబల్ల (కో. 22).

ఎంగలి: బ. వ. ఎంగల్లు, రూ. ఎంగళి; పర్యా. కళ్ళవి, గుడ్డింగాడు: మూరెడు పొడవుదాక పెరిగే తెలుపు రంగు చేప. శరీరం పైభాగం చిన్న చిన్న ముళ్ళతో గరుకుగాఉండి బోదకత్తిపరె ఉంటుంది. తలపక్కన రెండు రెక్కలుంటాయి. తోక చీలి ఉండే దీని కళ్ళు గాజుకళ్ళలాగుంటాయి. కడుపు భాగం తెలుపు. పొలుసు ఉంటుంది. చూ. చి. 159 (కో. 38, 39, 45, 50, 51) జ. రూ: ఎర్ర—, గుడ్డి—, తోక—, పువరి—, పువ్వాడి—, పువ్వారి—.

ఎంగళి: రూ. చూ. ఎంగలి (కో. 15, 45); బ. ఎంగళ్ళు.

ఎంగళ్ళు: రూ. చూ. ఎంగల్లు (కో. 46).

ఎంగిలాయి: రూ. చూ. ఇంగిలాయి (కో. 4, 14, 16).

ఎంగిలీకం: రూ. చూ. ఇంగ్లీకం (తె. 6, 26).

ఎంచిక: ఉ. యెంచికె, యెంచిక; పర్యా. చూ. దోసు దొండిగాడు: తొమ్మిదంగుళాల పొడవు పెరుగుతుంది. ఒక అంగుళం వెడల్పుంటుంది. తెలుపు రంగులో ఉంటుంది. వెన్ను నలుపురంగులో ఉంటుంది. దోమలు దీని ఆహారం. చలిజ్వరానికి పథ్యంగా వాడుతారు (తె. 13, 14).

ఎట్రు: ఎట్రు అంటే సుత్తెలో వలను గుండిని కలిపి వేసిన కట్టు (తె. 33).

ఎడ: ఉ. యెడె, యెడ: చేపలబుట్ట మూతికి కట్టిన కట్టు (తె. 10).

ఎడమకొమ్మ: తెప్ప ఎడమభాగాన్ని ఎడమకొమ్మ అంటారు (కో. 39).

ఎడమపురి: జనుముపీచు ఎడమపురి పెడతారు (కో. 6).

ఎడసవల: ఉ. ఎడ్సవల, ఎడ్సొల, యెడసొల, ఎడసొల: విసురువల జాతికి చెందిన చిన్నవల. నాలుగు వేళ్ళు దూరేటంత పరిమాణంగల పెద్ద కన్నులుంటాయి. 6 మూరల పొడవుంటుంది. కింద పూసలు కడతారు (తె. 3, 20, 21, 41).

ఎడవల: ఉ. యెడొల, యడొల: నీడొల ఆకారంలో ఉండే ఈవల కన్ను పరిమాణం నీడొల కన్నుకంటే వేరుగా ఉంటుంది. ఈ వలను 4 తెప్పల సహాయంతో వాడుతారు. చందవ చేపలు పడతాయి (కో. 1).

ఎంటకతలు (crabs): రూ. చూ. ఎండ్రకాయ (రా. 33).

ఎంటకాయ: ఉ. ఎంటికాయ; రూ. చూ. ఎండ్రకాయ (కో. 18; తె. 3, 5, 7, 32; రా. 28, 31, 36).

ఎంటి: పర్యా. చూ. అలుగు 4. తండుకర్రను పడవ కొయ్యకు బిగించే గుండ్రటితాడు. దీన్ని కొబ్బరి నారతో పేనుతారు. దీనిలోనుంచి కోలకర్రను దూర్చి కడతారు. దీనిని పడవను నడపటానికి ఉపయోగిస్తారు (కో. 38).

ఎంటికాయ: రూ. చూ. ఎండ్రకాయ (తె. 9).

ఎంటికర్ర: రూ. చూ. ఇంటికర్ర (కో. 22, 37, 38).

ఎంటితాడు: రూ. ఎంటుతాడు: 1. తెరచాపచుట్టూ ఉన్నతాడు. 2. తెరచాపకు పరమాను కొయ్యకు మధ్య కట్టిన నూలుతాడు. 3. బరమా తిప్పటానికి, ఎంటికర్రకు చుట్టేతాడు (కో. 16, 22, 23, 34, 39, 53).

ఎంటు: తెరచాపగుడ్డని, ఎంటుతాడుని కలిపికట్టే దారపు ముళ్ళు (కో. 22).

ఎంటుతాడు: రూ. చూ. ఎంటితాడు (కో. 16, 22).

ఎంట్రకాయ: రూ. చూ. ఎండ్రకాయ (రా. 2, 14, 27).

ఎంట్రిక: రూ. చూ. ఎండ్రకాయ (కో. 45, 52).

ఎండ: సూర్యరశ్మిసోకే సమయం (కో. 15; రా. 15, 17, 21).

ఎండకలక: ఎండ తీక్షణత (రా. 35).

ఎండకాలం: గ్రీష్మ, వసంత ఋతువులకాలం. వేసవికాలం (తె. 5-18, 25).

ఎండపెట్టు: ఉ. యెండబెట్టు, యెండపెట్టు; రూ. ఎండెట్టు, ఎండెడుట, ఎండేయు, ఎండలేయు, ఎండలోవేయు, ఎండవేయు: చేపలు పట్టిన వల నీటిలో తడుస్తుంది. వలనూలుతో అల్లుతారు. నూలుతాళ్ళు తడిఆరకుండా దాచిపెడితే వల చీకిపోయే ప్రమాదం ఉంటుంది. అందువల్ల వలను నీటి నుంచి వెలుపలకు రాగానే (చేపలవేట ముగియగానే) ఎండలో ఆరవేస్తారు. దీన్నే ఎండబెట్టటం అంటారు (కో. 4, 6, 9, 20, 51. తె. 12, 14, 26, 29, 33).

ఎండపోయు: ఉ. యెండబోయు: చేపలను ఎండ బెట్టటం (తె. 9, 22, 25).

ఎండలరోజులు: ఎండాకాలం (తె. 19).

ఎండలు: ఈ ఎండలలో చేపలు చెరువుల అంచులకు వస్తారు (తె. 3, 22).

ఎండలోవేయు: రూ. చూ. ఎండబెట్టు (కో. 31; తె. 7).

ఎండవేయు: పర్యా. చూ. ఎండబెట్టు: చేపలనెండ బెట్టటం (తె. 18, 32).

ఎండాకాలం: రూ. చూ. ఎండకాలం (తె. 1, 27-30; రా. 6).

ఎండు: చేపమొప్పలు (కో. 3).

ఎండుగుదులు: పడవమధ్య నిలబెట్టిన చెక్కలు (కో. 37).

ఎండుచేపలు: ఉ. యెండుసేపలు: 1. ఉప్పులో ఎండ బెట్టి నిలువచేసిన చేపలు. ఎక్కువగా దొరికి నప్పుడు చేపలను ఎండవేస్తారు. ఎండిన చేపలే ఎండుచేపలు. 2. చేపలను మొదట కడిగి తోము తారు. తర్వాత పొట్ట తీసివేసి ఎండవేస్తారు. కొన్నిటిని దబ్బలుగాకోసి ఎండవేస్తారు. ఇవే ఎండుచేపలు (కో. 19, 24, 45; రా. 13, 15, 18, 21-23).

ఎండుదీయు: రూ. చూ. ఎండబెట్టు (తె. 38).

ఎండెట్టు: రూ. చూ. ఎండబెట్టు (తె. 31).

ఎండెడుట: రూ. చూ. ఎండపెట్టు (కో. 45).

ఎండేయు: రూ. చూ. ఎండబెట్టు (కో. 15, తె. 4, 14, 15, 21-26, 28).

ఎండేయుటం: రూ. చూ. ఎండబెట్టు (కో. 15).

ఎండ్రకాయ: ఉ. యెండ్రకాయ, యండ్రకాయ; రూ. ఎంటకాయ, ఎంట్రకాయ, ఎంట్రిక, ఎండ్రిక; పర్యా. ఎండ్రకిచ్చ, ఎండ్రపీత, పీత: ఎనిమిది లేక పది కాళ్ళుంటాయి. ఎరుపు లేక తెలుపురంగులో ఉంటుంది. శరీరంపైన డిప్పఉంటుంది. గిట్టెలు ఉంటాయి. కరుస్తుంది. పడవ చెక్కలను కత్తరిస్తుంది. ముఖ్యంగా సముద్రం ఒడ్డున ఇసుకలో కలుగులు చేసుకుని ఉంటుంది. ఉప్పుటేర్లదగ్గర చెరువుల దగ్గరకూడ ఉంటుంది. చేపలను పట్టటానికి ఎరగా వాడుతారు. దీని మాంసం తింటారు. దీని కషాయం ఔషధంగా ఉపయోగిస్తారు. ముఖ్యంగా బాలింతలకు వచ్చే వాతరోగాలకు వాడతారు. దీని తలనుంచి తీసిన రసం కాచి, కాళ్ళు, నడుం, చేతుల నొప్పులకు వాడుతారు. మసితో కలిపి ముద్దచేసి తలకు రాస్తారు (తె. 16, 30; రా. 35). జ. రూ. సన్న ఎండ్రకాయ.

ఎండ్రకాయలగాలం: గాలానికి ఎండ్రకాయను ఎరగా గుచ్చితే ఎండ్రకాయ గాలం అంటారు (తె. 33).

ఎండ్రకిచ్చ: ఉ. యెండ్రకిచ్చ, యెండ్రికిచ్చ; పర్యా. చూ. ఎండ్రకాయ: ఎనిమిది లేక పది కాళ్ళుంటాయి. ఎరుపు, నలుపు రంగులలో ఉంటుంది. శరీరంపైన నల్లని డిప్ప ఉంటుంది. గిట్టెలు ఉంటాయి. కొండ్లతో కరుస్తుంది. ఒక్కొక్కప్పుడు పడవ చెక్కలను కత్తరిస్తుంది. ముఖ్యంగా సముద్రం ఒడ్డున ఇసుకలో కలుగులు చేసుకుని ఉంటుంది. ఉప్పుటేర్లదగ్గర, చెరువుల దగ్గరకూడా ఉంటాయి. చేపలను పట్టటానికి ఎరగా వాడుతారు. దీనిమాంసం తింటారు. దీని కషాయం ఔషధంగా ఉపయోగిస్తారు. ముఖ్యంగా బాలింతలకు వచ్చే వాతరోగాలకు వాడుతారు. దీని తలనుంచి తీసిన రసం కాచి కాళ్ళు, నడుం చేతుల నొప్పులకు వాడుతారు. మసితో కలిపి ముద్దచేసి తలకు రాస్తారు (తె. 4, 22, 27).

ఎండ్రపీత: ఉ. యెండ్రపీత; పర్యా. చూ. ఎండ్రకాయ: ఎనిమిది లేక పది కాళ్ళుంటాయి. ఎరుపు, నలుపురంగులలో ఉంటుంది. శరీరంపైన నల్లనిడిప్ప ఉంటుంది. గిట్టెలు ఉంటాయి. కొండ్లతో రక్తం

వచ్చేటట్లు కరుస్తుంది. పడవ చెక్కలను కూడా కత్తరిస్తుంది. ముఖ్యంగా సముద్రం ఒడ్డున ఇసుకలో కలుగులు చేసుకొని ఉంటుంది. ఉప్పుటేర్ల దగ్గర, చెరువుల దగ్గర ఉంటుంది. చేపల్ని పట్టటానికి ఎరగావాడుతారు. దీని మాంసం తింటారు. దీని కషాయం ఔషధంగా ఉపయోగిస్తారు. ముఖ్యంగా బాలింతలకు వచ్చే వాతరోగాలకు వాడుతారు. దీని తలనుంచి తీసిన రసం కాచి కాళ్ళు, నడుం, చేతుల నొప్పులకు వాడుతారు. మసితో కలిపి ముద్దచేసి తలకు రాస్తారు (కో. 18; తె. 5, 33).

ఎండ్రిక: ఉ. యెండ్రిక; రూ. చూ. ఎండ్రకాయ (కో. 51, 52).

ఎండ్రిన్ (Endrine): రూ. ఎండ్రుం: చెట్ల ఓడలను, పైరు తెగుళ్ళను నాశనంచేసే మందు. చేపలున్న నీళ్ళలో ఈ మందు చల్లితే చచ్చి పైకి తేలుతాయి. వాటిని విసురొలతో పట్టుకుంటారు. పొలుసు ఊడ దీసి తింటారు. లేకపోతే ప్రమాదం (రా. 34).

ఎండ్రుం (Endrine): రూ. చూ. ఎండ్రిన్ (కో. 22).

ఎత్తిలిగుడ్డ: ఆసెత్తలి మధ్యవల భాగం (రా. 13).

ఎత్తి కండ్లాయి: తలమీద కళ్ళుండే పసుపురంగు చేప (తె. 33).

ఎత్తిడి: ఉ. ఎత్తడీ, ఎత్తుడు; రూ. చూ. ఎత్తిలి (కో. 50, 51; రా. 21).

ఎత్తిలి: ఉ. యెత్తలి, ఎత్తలి, యత్తలి; రూ. ఎత్తిడి, ఎత్తుడు: చేపలుపట్టే సాధనాలలో ఇదొకటి. ఎత్తిలిలో మూతి భాగం సన్నగా ఉంటుంది. ఒక వెదురుబద్ద (వంగనిది, ఇరుగనిది) తీసుకుని, గుండ్రంగావంచి బిగిస్తారు. దబ్బ పచ్చిగా ఉన్నప్పుడే వంచి బిగిస్తారు. 8 రోజులు ఎండిన తర్వాత ఎత్తిలి కట్టాలి. కట్టె ఎండకపోతే నీళ్ళలో మునుగుతుంది. నూలు దారంతో దీనిని బిగిస్తారు. ఈ సాధనాన్ని ఈంకాయ పుల్లలతో కూడ చేస్తారు. దీనికి గుద్ద తిత్తి ఒకటి కడతారు. అంటే ముందు భాగం ఎదురుదబ్బతోటి ఉంటుంది. ఇది ముఖం, వెనుక భాగం తోక, ఈ తోకే గుద్దతిత్తి. ముందు భాగంలో కొయ్యపెట్టి ఎత్తిలి తెరుచుకున్నట్లుగా చేసి చేపల తరుముతారు. కంగారులో చేపలు దీనిలో ప్రవేశిస్తాయి. ఈడుపొలవలె దీనినికూడ బురదలో పెట్టి ఈడుస్తారు. దీన్ని బెలుం, పగురుతో వేస్తారు. దీనిలో ప్రాణాలతో ఉన్న చేపలను తీసుకపోయి వేరే చెరువులోనికి మార్చుతారు. వలలో పెద్ద చేపలుపడి తన్నుకుంటాయి. అవి తప్పించుకొని పోవటానికి ప్రయత్నిస్తే వల చినిగిపోయే అవకాశం ఉంటుంది. అందువల్ల వీరు ఎత్తిలి చేపలను ఎత్తుకుని బుట్టలో వేసుకుంటారు చూ. చి. 47 (కో. 51; రా. 21, 31, 34).

ఎత్తు[1]: ఉ. యెత్తు; పర్యా. డబ్బా: 1. కచ్చులొలకు పైభాగాన ఉన్న తాడుకొనకు కట్టిన డబ్బా. ఇది వల ఉన్నచోటును చూపే గుర్తు (తె. 7, 13, 35). 2. నైలాన్ వలకుపైన కడతారు. వల అడుగున చేపలు చిక్కుకున్నపుడు ఈ గబ్బాలు కదులుతాయి. 3. కిరసనాయిలు ఖాళీ డబ్బాకు సీలువేసి మధ్యలో కూర్చొని నడుపుకుంటూ వెళతారు. ఈ డబ్బాలు తెప్పలులాగా నీటిలోనికి వెళ్ళేందు కుపయోగ పడతాయి. కాళ్ళాడిస్తే ఇది సైకిలువలె ముందుకు పోతుంది. నదిలో చేపలవేటకు బెత్తాడెవల, కచ్చోల మొదలైన వలలను వాడుతారు (కో. 20; తె. 31, 33, 38).

ఎత్తు[2]: ఉ. యెత్తు: గద్దరెక్క, తుమ్మచెక్క మొ॥ వాటిని అమ్మేప్రమాణపదం. ఖరీదు రూ. 2-50లు ఉంటుంది (కో. 43).

ఎత్తుకొను: చేపలను తీసికొనుట (తె. 38).

ఎత్తుడుకట్టె: ఎత్తుడువల గుండుకు మధ్యభాగంలో ఉంచిన ఎదురుకట్టె. వల తెరచుకొన్నట్లు ఉంచి చేపలు ఆ భాగంలోనికి వెళ్ళటానికి వీలుగా ఈకట్టె సహాయపడుతుంది (రా. 19).

ఎత్తుడువల: ఉ. యెత్తువొల: 1. ఒక వెదురు కొయ్యను 'U' ఆకారంలో వంచి దానికి వలను చిన్నచిన్న దారపు తాళ్ళతో బిగించి మధ్య ఒక కర్రను పెడతారు. అపుడు దీనినోరు తెరచుకున్నట్లు అవుతుంది. చేపలను కర్రలతో చప్పుడు చేస్తే వచ్చి ఇందులో పడతాయి (కో. 18; రా. 18, 19).

ఎత్తుతాడు: గూడకు, పైన జుత్తువద్ద కట్టినతాడు. ఈ తాడు చివర గుర్తుకోసం తుంగకడతారు. తుంగ పైన తేలుతుంది. నీటిలో గూడ ఎక్కడ ఉండేది తెలుస్తుంది (తె. 6).

ఎత్తుదబ్బ: వల ఎక్కడ ఉన్నది తెలుసుకునేందుకు గుర్తుగా, కచ్చోలకుపైన రెండువైపులా కట్టేడబ్బా (తె. 36).

ఎత్తుదక్క: పడవనిర్మాణ సమయంలో పడవకింద ఎత్తుకోసం పెట్టినకొయ్య (కో. 38).

ఎత్తుబారు: ఓరు (తెప్ప) ఎత్తుగా ఉంటుంది. మోజాని (అలని) దాటి తెప్పవెళ్ళటానికి ఎత్తుగా ఉండేది. లేక అల విసురుకు తలకిందులవుతుంది.

నీరు తెప్పలోనికి రాకుండా చేసే కొయ్య ఎత్తుబారు (కో. 50).

ఎత్తుమావు: చూ. మావు: మావులలో ఇదొకరకం (కో. 27).

ఎత్తుముద్ద: ఇదొకరకం గాలం వంటిది. తవుడు ఉండవలగుడ్డలో చుట్టి పైనతాడుకి బెండు, కిందతాడుకి రాయికట్టి చేపలనాకర్షించి పట్టుకుంటారు (తె. 3).

ఎత్తురువల: ఉ. యెత్తురువల, యెత్తురొాల; పర్యా. పందిరివల: 1. ఈ వలకు పైన రెండు కర్ర లుంటాయి. ఒక బద్ద ఉంటుంది. ఈ కర్రలే విసురుకర్రలు. వలకన్ను పరిమాణం అరంగుళం నుంచి ఒకటిన్నర అంగుళాలదాకా ఉంటుంది. నాలుగువైపులా 300 కళ్ళు చొప్పున ఉంటాయి. వీటికి ముళ్ళేసి వెదురుబద్దవేసి కడతారు. కర్రలను పట్టుకుని ప్రవాహపు నీటిలోనుంచి అరగంట తర్వాత పైకి ఎత్తుతారు. వలలో చిక్కుకున్న చేపలను తీసుకుంటారు. కట్టచేపలు, పండుగప్పలు, పులసలు మొదలైన చేపలు పడతాయి. 2. నాలుగు కర్రలు వంచి వాటికి అడుగున ఒక చాపవంటిది పెట్టి తాడుకట్టి అందులో బరువైన రాయిపెట్టి నీళ్ళలోకిదించి చేపలుపట్టే వల (కో. 29, 31, 38, 49).

ఎత్తులు: పడవను నిర్మించే సమయంలో పడవ కదల కుండా పెట్టిన కొయ్యలు (కో. 47).

ఎత్తువల: ఉ. యెత్తాల, ఎత్తాల: ఒక కర్రకు చివర సంచివలె కట్టిఉన్న వల. కర్ర పట్టుకుని వలను నీటిలోనుంచి పైకెత్తితే చేపలు సంచివంటి ఈ వలలో పడతాయి. ఒక్కొక్కప్పుడు పెద్దచేపలు వలలో చిక్కుకుని గిలగిల తన్నుకుంటాయి. ఆ సమయంలో వల తెగిపోయే అవకాశం ఉంటుంది. అపుడు ఈ ఎత్తాలను ఉపయోగించి ఊసాలలోని చేపలను దీనిలో పడేట్లుచేసి బుట్టలో వేసుకుంటారు. దీనితో చేపలు పట్టరు. చేపలను ఎత్తుకోవటానికి ఉపయోగిస్తారు. కాబట్టి దీనికి ఎత్తాల అని పేరు వచ్చింది. చూ. చి. 6 (కో. 23, 30, 31, 44).

ఎత్తువాడు: ఉ. ఎత్తోడు, యెత్తోడు, యెత్తేడు; పర్యా. చూ. సొ్రర: సుమారు ఏడడుల వరకు పొడవు పెరిగే ఈ చేప పొడవుగా ఉండి నోటి వెడల్పులో సగం ఉంటుంది. దీని కళ్ళు చిన్నవి. పళ్ళు రంపపు పళ్ళు (serrated teeth) లాగా ఉంటాయి. పైభాగం బూడిద రంగులోనూ, పక్కలూ కిందిభాగం తెల్లగానూ ఉంటుంది. ముందు రెక్కల చివరిభాగం వెనుక రెక్కల చివరిభాగం తోక రెక్క అడుగుభాగం, వెన్నురెక్కల చివరి భాగాలూ నల్లగా ఉంటాయి. ముక్కు పొడవుగా ఉన్నందువల్ల నోటిభాగం కిందివైపు (Ventral mouth) ఉంటుంది. తోకభాగంలో వెన్నెముక వంగి తోకరెక్క పైభాగం పెద్దదిగానూ కింది రెక్క చిన్నదిగానూ ఉంటుంది. మొప్పలుండవు. పైచర్మం బిగుతుగా ఉన్నందువల్ల పొలుసులు ప్రస్ఫుటంగా కనిపించవు. శరీరం గరుకుగా ఉండి, తోక కత్తివాటంగా ఉంటుంది. ఇవి సముద్రంలో తప్ప మంచినీటిలో, ఉప్పుటేర్లలో లభించవు. సాధారణంగా దరికి దూరంగా నడిసముద్రంలో లోతైన నీటిలో అడుగుభాగంలో తిరుగాడు తుంటాయి. సామాన్యంగా ఈ చేపలు గుడ్లను కాక పిల్లలను కంటాయి. కొన్ని మనుష్యులకు హానికల్గిస్తాయి. (Chondropterygii (or) Plagio stomata) జాతికి చెందిన చేప ఇది. ఈ చేపలనుంచి Vitamin A కలిగిననూనె (Shark liver oil) తీస్తారు. దీన్ని బాలింతలకు వండి పెడితే పాలు పడతాయి (కో. 45).

ఎడకాయ: రూ. చూ. ఈదుకాయ (రా. 31).

ఎదటబరిక: గాలానికికట్టే వెదురుచువ్వ (తె. 34).

ఎదడసాల: ఉ. యెద్దడిసాల; రూ. చూ. ఎదరసవల (తె. 37-39).

ఎదర: ముందు (తె. 41).

ఎదరవాన: పడవ ముందు భాగంలో గుడిసె ద్వారం. దీనిద్వారా సరుకులు చేరవేస్తారు (కో. 16).

ఎదరపన్నా: 'కత్తెరగాడి' తర్వాత పడవ వెనుకభాగం (కో. 22).

ఎదరబరువు: ముందు భాగంలో ఎక్కువైన బరువు (కో. 22).

ఎదరమొత్త: సంగడి ముందుభాగం (తె. 41).

ఎదర్సవల: రూ. చూ. ఎదురువరుసవల (తె. 23).

ఎదురువరుసవల: ఉ. యెదర్సొాల, యెద్దర్సొాల, యెద్దర్సొాల, ఎదర్సవల; రూ. ఎదుర్సొాల, ఎదడసాల, ఎదరసాల; పర్యా. పదేనుచుట్టాల: విసురు వలల జాతి వల. ఈ వలకు 30 నెంబరు నూలు 4 పోగులతో వలలోని చేతాళ్ళు (నిలువుతాళ్ళు లేదా నిర్దాళ్ళు)కు ఎనతాళ్ళు (కుర్రతాళ్ళు లేదా కుర్దాళ్ళు)కు 10 నెంబరు నూలు వాడుతారు.

15 చుట్లుంటుంది. మొట్టమొదటి చుట్టు 30 కండ్లు ఉంటాయి. రెండోచుట్టు 60 కళ్ళుంటాయి. ఇట్లా ప్రతిచుట్టుకూ కళ్ళు రెట్టింపు అవుతాయి. 15 చుట్ల వరకు ఇదే పద్ధతిలో ఉంటుంది. వలముందు 7 చుట్లు ఆయపోల అనీ, కింది 8 చుట్టూ అడుగోల అనీ అంటారు. కన్నుపరిమాణం 6 లేదా 7 అంగుళాల దాకా ఉంటుంది. 3 లేక 4 కళ్ళకొక ఇనుపపూస చొప్పున కడతారు. ఇనుపపూస 1½ అంగుళాల పరిమాణంలో ఉంటుంది. పన్నెండు నిర్దాళ్ళు, 36 కుర్దాళ్ళు ఉంటాయి. ప్రతిరోజు వల ఆరేస్తారు. ఈ వలలో పరక, జెల్ల, చందమామ, గురక, గురిజెలు, పాపెర్లు, రొయ్యలు, మొయ్యలు మొ॥ పెద్దజాతి చేపలు (తె. 8, 15, 16, 18, 23-25, 27-29, 37, 38; రా. 24, 25, 27, 28, 34-36).

ఎద్దవరుసవలపురి: 20 నెంబరు నూలును మూడు పోగులు పురిపెట్టటం (తె. 18).

ఎదవకీళావ: ఒక రకం చేప (కో. 45).

ఎదుటివారు: ఉ. యెదరువారు; పర్యా. రెండోవారు: వేటనావ వెనుక భాగంనుంచి అడ్డుగా పడవకు బిగించబడిన బల్లడమాను తాడును వేసుకోవటానికి దీన్ని ఉపయోగిస్తారు (కో. 22).

ఎదుడెక్కు: రూ. చూ. ఎదురెక్కు (తె. 10).

ఎదురాకు: అంగుళంన్నర పొడవు, చిన్న మూతి తెలుపు రంగులో ఉండే చేప. శరీరంమీద నీలం రంగు గీతలు కన్పిస్తాయి (కో. 40).

ఎదురాకుపరిగ: శరీరమంతా చిన్న పొలుసులతో కప్పబడి ఎర్రగా ఉంటుంది. వెన్నుపై చిన్న ముల్లు ఉంటుంది (కో. 51).

ఎదురుకమాన్: రూ. చూ. వెదురుకమాన్ (కో. 31).

ఎదురుగపోవు: రూ. ఎదుర్పోవు; పర్యా. ఎదురెల్లు: చేప నీటిప్రవాహానికి ఎదురీదటం (తె. 5).

ఎదురుగా ఈదు: పర్యా. చూ. ఎదురెక్కు; చేప వరదకు ఎదురీదటం (తె. 36).

ఎదురుగాలి: పడవను కదలనీయకుండా ఎదురుగా వీచే గాలి (కో. 36, 38).

ఎదురుగుళ్ళు: కొడమ ముందుభాగం. ఈ భాగాన్ని నీటికెదురుపెట్టి చేపలు పడతారు (రా. 23).

ఎదురుతీయు: ఉ. యెదురుకుతీయు: వలను చేపలు పట్టటానికి నీళ్ళలో ఒక ఒడ్డునుంచి ఎదుటి ఒడ్డుకు లాగటం (కో. 4).

ఎదురుపోవు: రూ. ఎదుర్కుపోవు; పర్యా. చూ. ఎదురెక్కు: చేప వరదకు ఎదురీదటం (తె. 16, 21).

ఎదురెక్కు: పర్యా. ఎదురుగా ఈదు, ఎదురుపోవు: చేప వరదకు ఎదురీదటం (తె. 7, 20, 26).

ఎదురెల్లు: పర్యా. చూ. ఎదురుగాపోవు: చేప ప్రవాహానికి ఎదురీదటం (తె. 4).

ఎదురువల: 'దొచ్చిదివల' ముందుభాగం (కో. 38).

ఎదురువల పక్కతాళ్ళు: ఎదురొలకంగుకి, కర్రకు కట్టేతాళ్ళు (కో. 38).

ఎదుర్కుపోవు: రూ. చూ. ఎదురుపోవు (తె. 12).

ఎదుర్గెడ్డ: ఒడ్డు (తె. 12).

ఎదుర్సొల: రూ. చూ. ఎదరసవల (తె. 8, 11, 12).

ఎదుర్పోవు: రూ. చూ. ఎదురుగపోవు (తె. 19).

ఎదెక్కు: చేపలకు కామోద్రేకం కలగటం (తె. 10, 12).

ఎద్దడిసవల: పర్యా. పదారుచుట్టోల: విసురొలలో ఇదొక రకం. 20 నెంబరు నూలు గైపుతాళ్ళకు వాడుతారు. వల గట్టటానికి 30 నెంబరు నూలు వాడుతారు. నాలుగు కళ్ళకొక ఇనుపపూస వేస్తారు. పదహారు చుట్లుంటుంది. దీనికి పరక, జెల్ల పడతాయి. 36 నరాలుంటాయి. అనగా వల కిందిభాగం వరకూ ఉండే లోనినరాలు గైపుతాళ్ళు. పన్నెండు చుట్లొరకు పైవల, కిందిది కిందొల (తె. 39).

ఎద్దమరాయిచెరువు: పత్తికొండకు 30 మైళ్ళ దూరంలో ఉన్నచెరువు. ఇక్కడ చేపలు దొరుకుతాయి (రా. 28).

ఎద్దర్సొల: ఉ. యెద్దర్సొల, యెద్దర్సొల; రూ. చూ. ఎదర్సవల.

ఎద్దాడిమొత్తం: వల చివరి భాగంలో కట్టేతాడు (కో. 45).

ఎద్దాడు: రూ. యెద్దాడు; పర్యా. తీపుతాడు: 'ఇరగొల'కు రెండోవైపు కుడుంతాడులాగా కట్టిన తాడే ఎద్దాడు. ఇది 'చేవనార'తో అల్లినతాడు. వలను ఎద్దాడుతో తెప్పకు కడతారు. తెప్పకు వలకు కట్టే టెంకాయతాడు. లావుగా ఉంటుంది. దీనినే తీపుతాడు అంటారు. ఇది వల పైభాగంలో ఉంటుంది. 50 బారల పొడవుంటుంది. దీనిని ఒడ్డొలలో కట్టటానికి ఉపయోగిస్తారు (కో. 39, 45, 47, 49, 54).

ఎద్దుచేప: శరీరం బరకగా ఉండి నాలుగు అంగుళాల దాకా పొడవుపెరిగే పసుపురంగు చేప (కో. 3).

ఎద్దుతెడ్డు: ఉ. యెద్దుతెడ్డు: పెద్ద తెడ్డు (కో. 38).

ఎద్దుముల్లు: ఒకరకం పసుపురంగు చేప (కో. 4, 6).

ఎద్దులపండుగ: కనులపండుగ. ఈ రోజు భక్ష్యాలు

చేస్తారు. గోధుమలు పిండిచేసి బెల్లంవేసి ఉగ్గి చేస్తారు. కొమ్ములకు సున్నం పూస్తారు. ఎద్దులకు పరుగు పందెం పెడతారు (రా. 29).

ఎన: యెన; పర్యా. కొంటోల: (వలగుడ్డ. సంచివంటి చేపలు చిక్కుకునే భాగం. విసురోల వలలాగా మడతబడితే సంచివలె మడతపడిన భాగాన్ని 'ఎన' అంటారు. 2. కిందోలలో చేపలుచిక్కే గుడ్డ (కో. 3; తె. 1; రా. 28).

ఎనకకాన: పడవ వెనుక భాగంలోని గుడిసెద్వారం (కో. 16).

ఎనకయిరు: పర్యా. కిందొగ్గిర తాడు: పైఒగ్గిరవలె కిందివైపు పూసలు కట్టినతాడు. జనపోల, బొటారి వల, కండోల మొదలైన వలలకు ఈ తాడు ఉంటుంది (కో. 3; రా. 8, 17, 19).

ఎనతాడు: ఉ. ఎన్‌తాడు, యెనతాడు, యెన్తాడు, యెన్న తాళ్ళు; పర్యా. కుంటితాడు, కురుదాడు, గాయపు తాడు. గావుతాడు, బంతి: విసురోల చేతాడుకు చిక్కెం (రింగు)కు కలిపి కట్టిన మూరెడు తాడు. వల ఎక్కువ వెడల్పుకాకుండా ఈ నూలుతాడు చేస్తుంది. కొన్నిచోట్ల గయేపుతాడు అనికూడా అంటారు. ఇది వలగుంజేతాడు. దీన్ని మీదకులాగి తాటిని చేతికి చుట్టుకొని వలను నీళ్ళలోనికి విసురుతారు. అపుడు వల పరుచుకుంటుంది. ఎనతాడు లాగితే 'ఎనొస్తుంది' వలకు. ఎన అంటే మడత. అపుడు నీళ్ళలోని చేపలు ఈ ఎనలో చిక్కుకుంటాయి (కో, 19, 39, 47; తె 2, 26, 31; రా. 28, 32, 35).

ఎనపు: రూ. చూ. ఎనుపు (కో. 22).

ఎనభైనెంబరు గాలం: పర్యా. కోనాంగాలం అని కూడా అంటారు (కో. 39).

ఎనిమిదిమాల్లు: ఉ. యెన్మిదిమాల్గు: అన్కొలలో ఎనిమిదో మాల్గుచుట్టు (తె. 26).

ఎనిమిదార్వెచ్చుల మాసకలు: మొట్టోలలో ఆర్వెచ్చుల తరువాత చుట్టు 8 మాసకలుంటాయి. ఆర్వెచ్చులు ఎనిమిదుంటాయి (తె. 20).

ఎనిమిదేళ్ళాస్తివల: దీనికన్న ఎనిమిదేళ్ళ పరిమాణంలో ఉంటుంది. కంటెలోల జాతి ఎనిమిదేళ్ళ సైజు చేపలుమాత్రం పడతాయి (రా. 22).

ఎనిమిదివందలవల: దీనినే నదిపిరగవల అని అంటారు (కో. 45).

ఎనిమిదోడ్సెల్ పదులు: సన్నపువల, తరసనకవల, అనుకువల తర్సవాల్చొలల్లో ఇర్వదులు తరువాత చుట్టు (తె. 9).

ఎనిమిదోనెంబరు గాలం: పర్యా. చూ. వంజరం గాలం: వంజరం అనే జాతి చేపలుపడే గాలం, వంజరం గాలి అనికూడా అంటారు ఇందులో వోటేలు, జెల్లలు, గురకలు, మొదలైన చేపలు పడతాయి (కో. 39, 45, 49).

ఎనుకోలు: రూ. ఎనుంకోలు; పర్యా. ఎలుంకర్ర: దీనికి నూలుపెట్టి వల అల్లుతారు (రా. 35). సూది లాంటి పరికరం. ఇత్తడి, ఇనుము, కొయ్య మొ॥ వాటిలో తయారుచేస్తారు. టేకు కొయ్య వాడుతారు (రా. 15).

ఎనుంకోల: రూ. చూ. ఎనుకోలు (రా. 35).

ఎనుబద్ద: పడవలో ఉన్న గుడిసెపైన వేసినముద్ద (కో, 34).

ఎన్కతట్టు: ఉ. యెన్కతట్టు: పొండల వెనుగభాగం (తె. 16).

ఎన్తాడు: రూ. చూ. ఎనతాడు (కో. 39).

ఎన్నామీది నీటికమ్మి: అన్నంవండే ప్రదేశంలోనికి నీరు రాకుండా ఉండేందుకు కత్తెరకాలు పక్కన అంచుగా కట్టిన కమ్మి (కో. 22).

ఎప్పరి: నీటిలోని రాళ్ళల్లో నివసించే ఎరుపురంగు చేప. తోకదగ్గర ఒక చుక్క ఉంటుంది (కో. 45, 50).

ఎమలకర్ర: పర్యా. చూ. ఎలుంకర్ర: వల అల్లే సూదిలాంటి పరికరం. దీనికే నూలుపెట్టి వల ముడుస్తారు. ఇత్తడి, ఇనుము, కొయ్య మొదలైనవాటితో దీనిని తయారుచేస్తారు. కొయ్యకు టేకు వాడుతారు (కో. 16).

ఎమ్మనగారలు: కారజాతి చేప. తెల్లగా, గుండ్రంగా ఉంటుంది. గూబ, పళ్ళు ఉంటాయి (కో. 54).

ఎంపల: ఉ. ఎంపలి; పర్యా. చూ. పండుగురక: తల లావుగా తోక సన్నంగా ఉండే ఎర్రటి చేప (కో. 15, 49).

ఎంపలి: రూ. చూ. ఎంపల (కో. 49).

ఎయ్‌కాలం: ఎండాకాలం (కో. 7).

ఎర: చేపలను పట్టటానికి, చేపలను ఆకర్షించేందుకు వాడే చేపల ఆహారం. ఉర్రలు, చిన్నచేపలు, శనగ పిండి మొ॥ ఎరగా వాడుతారు (తె. 31, 36).

ఎరకపీత: రూ. అరకపీత, అర్రపాత, ఎరగలిపీత; పర్యా. 'కర్రెయ్యపీత', నాలుగు కాళ్లుండి, శరీరం ఎర్రగా ఉండే చిన్నరకం పీత, వెన్నుమీద రెండు లేక మూడు రెక్కలుంటాయి. చిన్నచిన్న పురు

గులు దీని ఆహారం (కో. 39, 45).

ఎరగలిపీత: రూ. చూ. ఎరకపీత (కో. 39, 45).

ఎరగాడి కొంగలు: ఉ. యెరగాడి కొంగలు; రూ. ఎరగాకి కొంగ. ఎర్రగా ఉంటుంది. చేపలను తింటుంది. (తె. 30; రా. 35).

ఎరదంపార: చూ. పార; పర్యా. చూ. పెంకపార; పారజాతి చేప. తెలుపురంగులో ఉంటుంది. పొడవు అడుగువరకు పెరుగుతుంది. ఇది పెద్దదైతే 'కలగడపార' అంటారు (కో. 39, 45).

ఎరపావు: పర్యా. చూ. ఎర్ర: చేపలు పట్టేటందుకు ఎరగా వాడబడే వానపాములు. ఇవి తడినేలలో ఎక్కువగా దొరుకుతాయి. కొన్ని తెల్లగా, కొన్ని ఎర్రగా, పొడవుగా ఉంటాయి. ముంతలో మన్ను వేసి లేదా తడిమట్టి గుడ్డచుట్టి అందులో వీటిని నిలువ ఉంచుతారు. వీటిని గాలం ముల్లుకుగుచ్చి చేపలు పడతారు (కో. 44, 48; తె. 3, 4, 7, 33, 35, 38; రా. 3, 28, 34).

ఎరికలచుక్క: తూర్పున తెల్లవారుజాము నక్షత్రం (వేగుచుక్క) వెనుక మిణుకు మిణుకుమని మెరిసే చిన్న చుక్క (రా. 7).

ఎరిణమ్మ: జాలర్ల కులదేవత (కో. 39).

ఎరుకలవారు: ఉ. యెరకలోల్లు; రూ. ఎరికలోల్లు; ఎరుకలకులంవారు అప్పుడప్పుడు చేపలుపడతారు (కో. 17, 18).

ఎరుపురంగు: రూ. ఎర్రరంగు; పర్యా. కెంపువాయ, చుట్టూ చెంగావిరంగు, జేగురు, జేగురురంగు, తొగరి: 1. పడవ అడుగుభాగానికి వేసేరంగు (కో. 4). 2. సముద్రంలో నీళ్ల కెలుకలుగా ఉండి బురదగాఉంటే ఎరుపురంగు అంటారు (కో. 54).

ఎర్రెలొయ్య: చూ. రొయ్య: పొడవు తక్కువ. కాళ్ళు, మీసాలు, ముళ్ళు ఉంటాయి. ఎరుపు రంగులో ఉంటుంది (కో. 52).

ఎర్ర ఎంగలి: పర్యా. గుడ్డి ఎంగల్లు, పుర్వాలెంగలి, చూ. ఎందళ్ళు: శరీరం కొద్దిగ పొడవుగ, వెడల్పుగా బాగుగా పక్కలకదుమబడి ఎరుపురంగులో ఉండే ఎంగల్లుజాతి సముద్రపు చేప. పక్కభాగాలు, పొట్ట కిందిభాగం తెల్లగా ఉండే ఈ చేపకు ముళ్ళెక్కువగా ఉంటాయి .కడుపు, మెడకింది భాగం రంపపు పళ్ళలాగుంటుంది. వెన్నుపైన చిన్నరెక్క, పెద్ద గుదంరెక్క, చీలికలుగా ఉండే తోకరెక్క ఉంటాయి. పొలుసుంటుంది. గుంపులు గుంపులుగా తిరుగుతూ చిన్నచేపలను తింటుంటాయి. మాంసం రుచిగా ఉంటుంది (కో. 45).

ఎర్ర ఎంట్రకాయ: ఎనిమిది కాళ్లుంటాయి. ఎండ్రకాయలలో ఎరుపురంగులో ఉంటుంది. చిన్నరకం పీత. గిట్టలుంటాయి (కో. 12).

ఎర్ర(లు): ఉ. ఎర; బ. ఎర్లు; ఎర్రలు; పర్యా. ఏరపావు, వానపాము: చేపలు పట్టేటందుకు ఎరగా వాడబడే వానపాములు. తడినేలలో ఎక్కువగా దొరుకుతాయి. తెలుపు, ఎరుపు రంగులలో ఉంటాయి. ముంతలో మన్నువేసి లేదా తడిమట్టికి గుడ్డచుట్టి అందులో వీటిని నిలువచేస్తారు. వీటిని గాలం ముల్లుకు గుచ్చి చేపలు పడతారు (తె. 3, 4, 7, 33, 35, 38; రా. 3, 28, 34).

ఎర్రకచ్చిరి: కొంచెం ఎరుపు రంగులో రెండు మూరలవరకూ పెరిగేచేప. వెన్నుమీద చిన్న ముల్లూ, రెండుపక్కలా రెక్కలూ ఉండే ఈ చేపలకు చిన్న పొలుసుంటుంది. ఎండా కాలంలో ఎక్కువగా దొరుకుతాయి (కో. 45, 49).

ఎర్రకచ్చేడి: రూ. చూ. ఎర్రకచ్చిరి (కో. 7).

ఎర్రకచ్చేలి: రూ. చూ. ఎర్రకచ్చిరి (కో. 6).

ఎర్రకప్ప: ఎర్రగా ఉండే చిన్నరకం కప్ప. చెరువులలో, బావులలో ఉంటుంది. చిన్నచిన్న పురుగులు దీని ఆహారం (కో. 45, 49).

ఎర్రకలిమింద: కడుపులో మసివర్ణం కలిగి ఎర్రగా, సంచిలాగా ఉండే కలిమింద జాతిచేప (కో. 49, 50).

ఎర్రకాయ: ఉ. ఎరకాయ, యెర్రకాయ: రెండు పెద్ద కళ్ళు, నాలుగునుంచి పదిదాకా కాళ్ళూ ఉంటాయి. ఎరుపు, నలుపు కలసిన రంగుల్లో ఉంటుంది. వీపు మీద అరలు అరలుగా ఉంటాయి. వలలలో పట్టుకుంటారు. కొన్ని ప్రాంతాలలో తింటారు (తె. 15, 21, 23).

ఎర్రకాళ్ళకొంగ: పర్యా. ఎర్రగల్లకొంగ, ఎర్రగాటి కొంగ: చేపలుతినే ఒకరకం పక్షి. దీని కాళ్ళు ఎత్తుగా, ఎర్రగా ఉంటాయి. మూతి పొడవుగా, ఎర్రగా ఉంటుంది. రెక్కలు నలుపు, కొంగకంటె కొంచెం పెద్దది. ఈకలు టోపీలకు వాడుతారు (కో. 22; రా. 2).

ఎర్రకాళ్ళబోద: చెరువులో చేపలను తింటుంది. పొడవైన ముక్కు, పొడవైన ఎరుపుకాళ్లు, రెక్కలు కలిగి తెల్లగా ఉంటుంది (రా. 27).

ఎర్రకొంగ: కొంగవలెనే ఉంటుంది. ఎరుపురంగులో ఉంటుంది (తె. 30).

ఎర్రకొలిక: ఇదొకరకం కొయ్య. దీన్ని తెప్పలకు

వాడుతారు. కొంచెం బరువుకొయ్య. దీనితో నిర్మించిన తెప్పపై ఒక మనిషి వెళ్ళవచ్చు (రా. 31).

ఎర్రగణస: ఎరుపురంగులో ఒకటిన్నర అంగుళాల పొడవుండే ఒకరకం చేప. శరీరంమీద ముళ్లుంటాయి (కో. 39, 45).

ఎర్రగల్లకొంగ: ఉ. యెర్రగళ్ళకొంగ; పర్యా. చూ. ఎర్రకాళ్ళ కొంగ: దీని కాళ్లు ఎత్తుగా, ఎర్రగా ఉంటాయి. మూతి పొడవుగా, ఎర్రగా ఉంటుంది. దీని రెక్కలు నలుపు. కొంగకంటె పెద్దగా ఉంటుంది. దీని ఈకలు టోపీలకు వాడుతారు. చేపలను తింటుంది (తె. 1; రా. 28).

ఎర్రగళ్ళమోసు: పర్యా. ఎర్రమోసు: మోసుజాతి చేప. జానెడుపైన, మూరెడులోపు పొడవుండే ఈ చేపపై ఎరుపురంగు చారలుంటాయి. పొలుసు ఎక్కువ. వెన్నుమీద ఒక రెక్క, కడుపు దగ్గర ఐదు రెక్కలుంటాయి. సన్నటి చేప (కో. 22).

ఎర్రగాటికొంగ: పర్యా. చూ. ఎర్రకాళ్ళ కొంగ: దీని కాళ్లు ఎత్తుగా, ఎర్రగా ఉంటాయి. మూతి పొడవుగా, ఎర్రగా ఉంటుంది. రెక్కలు నలుపు, కొంగకంటె పెద్దదిగా ఉంటుంది. దీని ఈకలు టోపీలకు వాడుతారు. చేపలను తింటుంది. (కో. 22; తె. 6; రా. 21).

ఎర్రగాలం: ఉ. యెర్రగాలం, యెర్రగేలం; పర్యా. చూ. చిన్నగాలం. పొడవైన సన్నటి వెదురు కర్రకు సన్నటి నూలు తాటినికట్టి దానికి గాలం కడతారు. కర్రనుంచి అరగజం దూరంలో తాడుకు బెండు కడతారు. తాడు చివరలో గాలం కడతారు. చేపలు పడగానే బెండు మునుగుతుంది. చేపను తీసుకుని బుట్టలో వేసుకుంటారు. దీనిలో అన్ని రకాల చేపలు పడతాయి (తె. 22).

ఎర్రగుంట: ఉ యర్రగుంట, యెర్రగుంట; పర్యా. చూ. ఎర్రచెరువు: చేపలుదొరికే ఒక చెరువు (తె. 3).

ఎర్రగుట్టుక్క: రూ. చూ. ఎర్రగొట్టు (రా. 26).

ఎర్రగులిబింద: రూ. చూ. ఎర్రగులిబింద (కో. 54).

ఎర్రగులిమింద: రూ. చూ. ఎర్రగులివింద (కో. 53).

ఎర్రగులివింద: ఉ. యెర్రగులివింద; చూ గులివింద: గులివింద జాతిచేప, జానపొడవుంటుంది. ఎరుపు చేప. వెన్నుకు ఒక ముల్లుటుంది. రెండు చిన్న రెక్కలు. చిన్న పొలుసుంటుంది. రుచిగలచేప. తోక పొడుగు. చిన్న పళ్ళుంటాయి. మీసా లుంటాయి. పక్క చారలుంటాయి (కో. 45, 49, 53, 54).

ఎర్రగెండ: చూ. గెండ; గెండజాతిచేప. ఎరుపు రంగు (తె. 35).

ఎర్రగొట్టు: రూ. ఎర్రగొట్టుకు, ఎర్రగుట్టుక్క (కో. 49; రా. 20).

ఎర్రగొట్టుకు: రూ. చూ. ఎర్రగొట్టు (కో. 39).

ఎర్రగొరక: చూ. గొరక; పర్యా. ఎర్రగొరస: గొరక జాతిచేప. ఎరుపు రంగులో ఉంటుంది పొడవుగా సన్నంగా ఉంటుంది (కో. 7, 36).

ఎర్రగొరస: చూ. ఎర్రగొరస: గొరసజాతిచేప. ఎరుపు రంగుగా ఉంటుంది. పొడవుగా, సన్నంగా ఉంటుంది (కో. 50).

ఎర్రచిత్తర: ఉ. ఎర్రచిత్తర, యెర్రజిత్తర, ఎర్ర చిత్తళ్ళు; చూ. చిత్తర జాతికి చెందిన చేప. మూర పొడవు ఉంటుంది. సన్నటి మూతి. గుండ్రని. చేప. తోక చీలిఉంటుంది వెన్ను నలుపు. పొట్ట తెలుపు. మూతినుంచి నడుంవరకు వెడల్పు, అక్కడ నుంచి చివరిదాకా సన్నగా ఉంటుంది. పొట్ట వెడల్పుంటుంది. వెన్నుమీద, బొత్తికింద రెండేసి రెక్కలుంటాయి. ఎరుపురంగులో ఉంటుంది (తె. 15, 23, 26-29, 39).

ఎర్రచెక్కులు: చేపమొప్పల లోపలి భాగాలు (రా. 20).

ఎర్ర చెరువు: ఉ. ఎర్ర సెరువు, యెర్ర సెరువు; పర్యా. ఎర్రగుంట: గుంటూరులో ఒక చెరువు. ప్రస్తుతం పూడ్చివేయబడింది (కో. 18, తె. 1).

ఎర్రచేప: ఎర్రరంగులో ఉండే పెద్దరకం నెత్తళ్ల జాతి చేప (కో. 50, తె. 26).

ఎర్రజాలిగండి: పర్యా. కిష్టబొచ్చె: బొచ్చెజాతి చేప మూరెడు నుంచి బారెడు పొడవువరకూ పెరిగే తెల్లటి చేప. బొర్రగా ఉంటుంది. మూతి, తోక సన్నగా ఉంటాయి (కో. 8).

ఎర్రజెల్ల: ఉ. యెర్రజల్ల, యెర్రజెల్ల; పర్యా. చిన్న జెల్ల; చూ. జెల్ల: ఒక రకం జెల్ల జాతిచేప. రెండించెలు పొడవుంటుంది. వేలంత వెడల్పు. పొలుసుండదు. చిన్నతోక, మట్టతోక గుండ్రని మూతి మూడు ముళ్ళుంటాయి. ఎరుపు, తెలుపు రంగులలో ఉంటుంది (కో. 7, 15, 18, 24, 35, 50, 54).

ఎర్రజొర్రికాయు: ఎర్రగా ఉంటుంది (కో. 47).

ఎర్రటేకి: చూ. టేకి: ఒకరకం టేకిచేప (కో. 49).

ఎర్రడాగులు: పొద్దుపొడవకముందు ఆకాశంలోని ఎర్రరంగులు (కో. 38).

ఎర్రతరుసువల: పర్యా. బుడ్డాటువల: విసురువలల జాతివల. దీనినే బుడ్డాటువల అంటారు. దీనికన్నా రెండువేళ్ళు దూరేటంత పరిమాణం ఉంటుంది (కో. 22).

ఎర్రతాడు: 'పీతుచ్చు'లో ఎరనుకట్టినతాడు (కో. 54).

ఎర్రనీరు: రూ. ఎర్రనీళ్ళు: ఎరుపురంగు నీళ్ళు (కో. 27, 42).

ఎర్రనీళ్ళు: రూ. చూ. ఎర్రనీరు (కో. 27).

ఎర్ర నెత్తళ్లు: ఉ. ఎర్రనెత్తళ్ల, యెర్రనెత్తలి, ఎర్రన్నెత్తలి: చూ. నెత్తళ్ళు; నెత్తళ్ల జాతి చేప. బెత్తెడు పొడవు. చిన్నచేప 3 అంగుళాలు ఉంటుంది. లోపలి ముల్లు బయటకు చారవలె కన్పిస్తుంది. వెన్నుపై బొడ్డుదగ్గర రెక్కలుంటాయి. పెద్దవలలో హెచ్చుగా పడతాయి. చేప గుండ్రంగా ఉంటుంది. ఎర్రగా ఉంటుంది. చేప పొడవుగా తెల్లగీతలుంటాయి. పొలుసు ఈ గీతల్లోనే ఉంటుంది. మూతి సూదిగా ఉంటుంది (కో. 30, 44, 45, 49).

ఎర్రదోలు: ఒకరకం ఎర్రని తాబేలు (తె. 11).

ఎర్రపరక: ఉ. ఎర్రబరక, యెర్రపరక, యెర్రబురక: సుమారు అంగుళం పొడవుండే ఈ చేప ఎరుపు రంగులో ఉంటుంది. శరీరంపై నల్లటి చుక్కలుంటాయి. పంగలితోక, పొలుసు కలిగిన చేప. దీన్ని చుక్కపరక అనికూడా అంటారు. వీటిలోని చేదు బుడ్డలనుంచి తీసిన చేదును కళ్ళుసకలకు తయారు చేసే మందులో ఉపయోగిస్తారు (తె. 2, 38).

ఎర్రపీత: ఉ. యెర్రిపీత, యెర్రిబీత, యెర్రబీత: సముద్రం ఒడ్డున ఇసుకలో కలుగులుచేసుకొని ఉండే ఒకరకం ఎర్రనిపీత. దీనికి పది కాళ్లుంటాయి. పారలతో తవ్వి పట్టుకొని కాల్చి తింటారు (కో. 15, 45, 50, 53, 54; రా. 26).

ఎర్రబాతు: రంగు ఎరుపు. ఆకారం బాతును పోలి ఉంటుంది (కో. 42).

ఎర్రబాము: సన్నంగా బారెడుపొడుగున సముద్రంలో ఉండే ఒక రకం ఎర్రని పాము. తల చిన్నది. దీన్ని తింటారు (కో. 12, 14).

ఎర్ర బుడ్డకోడి: చేపలుతినే పక్షి. నీటిలో మునిగి తేలుతుంది. చిన్నది. ఎర్రగా ఉంటుంది (తె. 1).

ఎర్ర బుడ్డరొయ్య: మూతి వెడల్పు. ఎరుపు రంగు. తోక సన్నం. చేప జానపొడవు, మూరపొడవు మీసాలతో ఉంటుంది. తల పెద్దది. పొట్టుంటుంది (కో. 39).

ఎర్రబుర్రకాయపిట్ట: చాలా పెద్దది. చేపలు దీని ఆహారం (కో. 42).

ఎర్రబొంతు: సుమారు రెండుబారల పొడవున నాలుగు గజాల ఎరుపురంగులో మచ్చలు కలిగిఉండే బొంతు జాతి చేప (కో. 39, 45).

ఎర్రమట్టి: ఉ. యెర్రమట్టి. దీని గుడ్డు రెండు మూడు రోజులకు పిల్లవుతుంది (తె. 8).

ఎర్రమన్ను: తెప్ప తయారుచేసే సమయంలో తెప్ప కొయ్యలు అంటుకోవటానికి మంటిని కలిపి దాని రంగు రాస్తారు (కో. 45, 53).

ఎర్రమలుగు: ఒకరకం చేప. దీని మాంసం బలమైన ఆహారం. తింటే నపుంసకత్వం పోతుంది (తె. 14).

ఎర్రమీసాలరొయ్య: తెలుపు రంగులో ఉంటుంది. ఎరుపురంగు మీసాలుంటాయి (కో. 14).

ఎర్రమురుబొడ్డు: రూ. ఎర్రమురుబొద్దు, ఎర్రమొర్రుబొడ్డు, పర్యా. చూ. ఎర్రమురుమొయ్య: ఎరుపు రంగులో ఉండే మొయ్యజాతిచేప. మూడురెక్కలు, వెన్నుమీద ఒక ముల్లు ఉంటాయి. పొలుసుంటుంది. మాంసం వాతం (కో. 45, 54).

ఎర్రమురుమొద్దు: రూ. చూ. ఎర్రమురుబొడ్డు (కో. 45).

ఎర్రమురుమొయ్య: పర్యా. ఎర్రమురుబొడ్డు: ఎరుపు రంగులో ఉండే మొయ్యజాతి చేప. మూడు రెక్కలు, వెన్నుమీద ఒక ముల్లు ఉంటుంది. పొలుసుంటుంది. దీని ముల్లుగుచ్చుకుంటే బాధ. దీని మాంసంలో వాతంచేసే గుణముంటుంది (కో. 46).

ఎర్రమూగుపీత: సముద్రంలో రాళ్ళలో కుంకుమ రంగులో ఉండే ఒక రకం పీత. గిట్టలు, రెక్కలు ఉంటాయి. మంచి రుచిగల చేప (కో. 22).

ఎర్రమేను: ఒకరకం చేప (కో. 36).

ఎర్రమైలా: తోకకింద రెక్కలు ఎరుపురంగులో ఉండే ఒకరకం చేప (కో. 22).

ఎర్రమొర్రుబొడ్డు: రూ. చూ. ఎర్రమురు బొడ్డు (కో. 45).

ఎర్రమోసు: పర్యా. చూ. ఎర్రగళ్ళమోసు, చూ. మోసు: మోసుజాతిచేప. జానెడునుంచి మూర పొడవువరకు ఉండే ఈ చేప ఎరుపురంగు చారలుంటాయి. పొలుసు ఎక్కువ. వెన్నుమీద ఒక రెక్క, కడుపుదగ్గర ఐదు రెక్కలుంటాయి. ఇది

సన్నటి చేప (కో. 52).

ఎర్రమ్మ: ఉ. యెర్రమ్మ: ఒక దేవత: కట్టమైశమ్మ పండుగనాడు ప్రాణాలతో ఉన్న కోడిని ఈ దేవత పేరుమీదుగా బలియిస్తారు (తె. 29).

ఎర్రరంగు: రూ. చూ. ఎరుపురంగు (కో. 54).

ఎర్రరొయ్య: ఉ. యెర్రరొయ్య, యెర్రొయ్య, యెర్రెయ్య, యెర్రరెయ్య, ఎర్రోయ్య, యెర రొయ్య: చూ. రొయ్య: ఎరుపురంగులో ఉండే రొయ్య, మీసాలు, ముల్లు ఉంటాయి (కో. 45, 17, 49, 54).

ఎర్రల్లు: తూర్పు తెల్లగ ఉండటం (కో. 54).

ఎర్రలముంత: ఉ. యెరలముంత: ఎర్రలుంచుకోవటానికి వాడబడే మట్టిపాత్ర (రా. 1).

ఎర్రలవల: సముద్రపు వేటకై ఉపయోగపడే ఎరలను (చిన్న చేపలను) ఒడ్డుననట్టేవల (కో. 45).

ఎర్రసప్పడిపీత: పదికాళ్ళుండి అరచేయి వెడల్పున ఎర్రగా ఉండే చిన్నరకం పీత. గిట్టలుంటాయి (కో. 39, 45).

ఎర్రసోడికుడుం: ఒక రకం చేప (కో. 39).

ఎర్రసొరంగి: శరీరం పొడవుగాను, గుండ్రంగాను ఉంటుంది. పైదౌడ పొడవుగా ఉంటుంది. మొప్పుకు చిన్నముల్లుంటుంది. రెండు వీపు రెక్కలుంటాయి. వెనుక వీపురెక్క తోకవరకు ఉంటుంది. కింది రెక్కనుంచి ఒక ముల్లుంటుంది. పక్కగీత తోకవరకు ఉండదు. మొదటి వీపురెక్క ఈకె చాలాపొడవుగా ఉంటుంది. వీపు భాగం గచ్చకాయ రంగులోను, పక్కలు కిందిభాగం లేత రంగులో ఉంటాయి. వెండిరంగుగీత పక్కభాగంలో ఉంటుంది. 1 అడుగు పెరుగుతుంది. గర్భిణీ స్త్రీలకు, చంటిపిల్లలు (బాలింతలకు) ఇది మంచిది. దీని మాంసం సొరచేప మాంసంకంటే బలమైనది (కో. 47).

ఏర్నావకళ్ళు: రూ. చూ. ఎర్రావుకళ్ళు (కో. 39).

ఎర్రాకు కన్ను: విసురొలమడికి పైభాగంలోని కన్నును 'ఎర్రాకు కన్ను' అంటారు (కో. 50).

ఎర్రాకు గువ్వు: ఏర్రాకుకన్ను (విసురొల) చుట్టూ ఉన్న తాడు (కో. 50).

ఏర్రాపీత: రూ. చూ. ఎర్రపీత (కో. 45, 53).

ఎర్రావ: రూ. ఎర్రోవ: నలుపురంగులో మూరెడు పొడవుదాకా పెరిగే ఒకరకం చేప. శరీరంనిండా ముళ్ళుండే ఈ చేపకు పొలుసుకూడా ఉంటుంది. బాలింతలకు దీని మాంసం పాలుపడటానికి పెడతారు (కో. 45, 53).

ఎర్రావకాడ: చాలాపొడవుగా సన్నంగా ఉండే ఎరుపు రంగు చేప (కో. 24).

ఎర్రావుకళ్లు: రూ. ఎర్నావకళ్లు: ఇరగొల, మేలిమిడ కిందిబాగంలో ఉన్నభాగం. చేపలు బయటకు పోకుండా ఇది అడ్డుపడుతుంది (కో. 39, 47).

ఎర్రికలిమింద: రూ. చూ. ఎర్రకలివింద (కో. 46).

ఎర్రిచెరుకుకొయ్య: దీనిని కొరమేని గాలానికి కడతారు. గాలంతాడుకు కట్టిన ఇది నీటిపై తేలుతుంది. ఇది మునిగితే చేప పడినట్లు గుర్తు (రా. 9).

ఎర్రిపొరవ: ఉ. యెర్రిపొరవ. యెర్రిపురవ; రూ. ఎర్రపొరవ; పొరవజాతిచేప: మూర పొడవు. చిన్న ముల్లుంటుంది. పచ్చగ, తెల్లగ ఉంటుంది. తోక చిన్నది. పొల్సుంటుంది. సముద్రంలో ఎప్పుడూ దొరికేది. రెక్కలుంటాయి (కో. 39, 45).

ఎర్రిబీత: రూ. చూ. ఎర్రపీత (రా. 26).

ఎర్లు: రూ. చూ. ఎర్రలు (తె. 8).

ఎర్రజరికాయ: బంగారం రంగులో చిన్నకళ్ళు కలిగి తాడువలె పొడవుగా సముద్రంలో ఉంటుంది. నాచు దీని ఆహారం. కుడుతుంది. తినరు (కో. 45).

ఎరుసువల: ఉ. యెర్సోల; యెర్సొల, యేర్సోల: విసురొలలో ఇదొక రకం. పదార్పట్టలవరకు ఆయపువల. అడుగువల చుట్టునుంచి అడుగువల. 24 నెంబరు నూలు మూడుపోగులువేసి ఆయపువల. అడుగువలలు కడతారు. 3 లేదా 4 కన్నులకొకటి చొప్పున ఇనుపపూస వేస్తారు. ఇనుపపూస సన్నపు వలకన్నా పెద్దది. అనుకువలకంటె చిన్నది. అనుకువలకంటె చిన్న కన్ను. సన్నపువల కన్ను కంటె పెద్దకన్ను. సన్నపువలతో పడని చేపలు, అనుకువలలోనుంచి తప్పించుకొనిపోయే చేపలు దీనిలో పడతాయి. కన్ను ఒక అంగుళం పరిమాణంలో ఉంటుంది (తె. 3, 4, 6, 7, 9, 17, 19, 22, 34, 35).

ఎర్రోవ: రూ. చూ. ఎర్రావ (కో. 45).

ఎల్మట్టు: రూ. చూ. ఎలమట్ట (తె. 14).

ఎలక: ఎలుకవలె నల్లగా ఉండే చేప. మానుమీద వస్తుంది. ఆలుచేపలకోసం దీన్ని ఎరగా వాడుతారు (కో. 34, 50).

ఎలంకర్ర: రూ. చూ. ఎలుంకర్ర (రా. 17, 22, 24, 25, 27).

ఎలమట్ట: రూ. ఎల్‌మట్ట, పర్యా. గుంజ; చూ. మట్ట: మట్టజాతి చేప. జానెడు పొడవు. కొంచెం వెడల్పుగా ఉండే నలుపురంగు చేప (తె. 8).

ఎలమొట్లు: ఉ. యెలమొట్లు: నలుపుమీద తెలుపురంగు ఉంటుంది. క్రొరమట్టవలె ఉండి దానికంటె చిన్నదిగా ఉంటుంది. రెండంగుళాల వెడల్పుంటుంది. పొట్టుంటుంది (తె. 16).

ఎలికిపాము: రూ. ఎలుగుపాము; పర్యా. చూ. వాన పాము: చేపలు పట్టటంకోసం వాడే ఒక ఎర. వాన పాము (కో. 35).

ఎలింగిసత్తి: ఒక దేవత. ఈ దేవతను శనివారం పూజిస్తారు (కో. 54).

ఎలిత కట్టె: రూ. చూ. ఎల్తికట్టె (తె. 3).

ఎలిం: రూ. చూ. ఎలుం (కో. 14, 23).

ఎలిమాగ: తెలుపురంగులో సుమారు మూరెడు పొడవున అరంగుళాల వెడల్పున ఉండేచేప. శరీరం మీద ముళ్ళుండవు గాని, వెన్నుమీద మాత్రం ఒక ముల్లుంటుంది. పొలుసుంటుంది. తోక సన్నం. ఎండాకాలంలో ఈ చేపలు ఎక్కువగా దొరుకు తాయి (కో. 15, 45).

ఎలివి: రూ. చూ. ఎలుం (కో. 23, 24).

ఎలుగుపాము: రూ. ఎలికిపాము; పర్యా. చూ. వాన పాము: చేపలు పట్టటంకోసం వాడే ఒక ఎర. వానపాము (కో. 26).

ఎలుగువంశం: వాల్మీకి వంశస్థులంలో ఇదొక కులం. వీళ్ళే ఎలుగు గోత్రపువాళ్ళు (కో. 41).

ఎలుం కర్ర: ఉ. ఎలుంగర్ర, ఎలంకర్ర, ఎలంగర్ర, ఎలుముకర్ర, ఎలువుకర్ర; యెలుంకర్ర; రూ. ఎల్లెంకర్ర. పర్యా: ఎమంకోల, ఎమలకర్ర, సొలుగు, సోరంగి: వల అల్లే పరికరం. కర్రముక్క రెండు చివరలా పంగలిగా ఉండేట్లు తయారు చేయ బడిన సాధనం. దీనికి నూలు పెట్టి వల ముడుస్తారు. దీనికి ఇనుము ఇత్తడి కొయ్యలతో చేస్తారు. కొయ్యకు టేకు వాడుతారు (కో. 21, 33, 38; రా. 2, 4, 13, 15–17, 20‹ 22, 24, 25, 27).

ఎలుంకాడ: బ. ఎలుంకాడలు: ఎలుములో సూదిగా ఉన్న భాగం (తె. 35).

ఎలుంకోర: పర్యా. చూ. ఎదురుబద్ద: రెండు వెదురు ముక్కలు పైనా కిందా ఉంచి, మధ్య కొంచెం ఖాళీ ఉంచి కడతారు. వలకన్ను పరిమాణం నిర్ణ యించేటందుకు ఉపయోగిస్తారు. మొదలు ఎంత పరిమాణం కావాలో నిర్ణయించి ఆ పరిమాణంలో దబ్బను తయారుచేసి ఆ వల అల్లుతారు. ఇది దీర్ఘ చతురస్రాకారంలో ఉంటుంది. గాలాల కమ్మీలు తగిలించుకునే పరికరం. వేటనుంచి తిరిగి రాగానే గాలాలు కమ్మీలను తగిలిస్తారు. ఇంతేకాక దీన్ని సన్నగుండాల దొడ్డు గుండాలల్లో వల మూతి చుట్టూ కడతారు. కొడమ వేయటానికి వెదురు బద్దలు వాడుతారు. ఊతకు నిలువుకట్టులోని పుల్లలుగా వాడుతారు. వీటికి పులిసేరి కర్రబద్దలు కూడా ఉప యోగిస్తారు. గర్రె తయారీకి కూడా ఈ బద్దలను వాడతారు (రా. 3, 7).

ఎలుంగర్ర: రూ. చూ. ఎలుంకర్ర (రా. 13).

ఎలుచుట: నూలును కదురు మీద పురిపెడతారని భావం (కో. 21).

ఎలుపు: వెడల్పు (రా. 24).

ఎలుపొచ్చు: వల వెడల్పు వచ్చుట (తె. 30).

ఎలుం పుడక: ఉ. యెలుంపుడక: ఎలుంకర్ర. దీనిని నూలుబోసి వలలు అల్లుతారు. వెదురు పేడుతో తయారు చేస్తారు (కో. 43).

ఎలుంపుల్ల: ఉ. యెలుంపుల్ల: వల అల్లే వెదురుపుల్ల. రెండు వైపులా చీలి ఉంటుంది. దీనికే నూలుపెట్టి వల అల్లుతారు (కో. 18).

ఎలుంబద్ద: పర్యా. చూ. ఎదురు బద్ద: రెండు వెదురు ముక్కలు పైనా కింద ఉంచి మధ్యలో కొంచెం ఖాళీ ఉంచి కడతారు. వల కన్ను పరిమాణం నిర్ణయించేటందుకు ఉపయోగిస్తారు. మొదట ఎంత పరిమాణం కావాలో నిర్ణయించి ఆ పరిమాణంలో దబ్బను తయారుచేసి తర్వాత వల అల్లుతారు. ఇది దీర్ఘ చతురస్రాకారంలో ఉంటుంది. గాలాల కమ్మీలు తగిలించుకునే పరికరం. వేటనుంచి తిరిగి రాగానే గాలాల కమ్మీలను తగిలిస్తారు. ఇంతేకాక దీన్ని సన్న గుండాల, దొడ్డు గుండాలల్లో వల మూతిచుట్టూ కడతారు. కొడమ వేయటానికి వెదురు బద్దలు వాడుతారు. ఊతకు నిలువు కట్టులోని పుల్లలుగా వాడతారు. వీటికి పులిసేర కర్రబద్దలు కూడా ఉపయోగిస్తారు. గర్రె తయారీకి కూడా ఈ బద్దలను వాడుతారు (కో. 26).

ఎలుంబల్ల: దీనిని జాజికర్రతో చేస్తారు. వల నేయ టానికి ఉపయోగపడుతుంది. మూడొంతులు, చద రంగా ఉంటుంది. పోగులు అడ్డంగా తిప్పుతారు (కో. 7).

ఎలుంబు: చూ. ఎలుంకర్ర: వల అల్లే పరికరం (కో. 5).

ఎలుంబోయు: ఉ. యెలుంబోయు: రూ. ఎల్మబోయు: ఎలుముకు నూలు చుట్టటం (తె. 9, 10, 15, 18-21, 27).

ఎలుం: రూ, ఎలిం, ఎలివి, ఎలుంబు, ఎలువు, ఎలుము, ఎల్మ, బెలుము; పర్యా. ఇరుము, ఎత్తేడు: రెండు చివరలూ పంగలుగా ఉండేట్లుగా తయారు చేయబడిన సాధనం. వల్లల్లటానికి వాడే పరికరాలలో ఇదొకటి. వల మరమ్మత్తు (వల కన్నులు చిరిగి పోతే తిరిగి అల్లటం)లో కూడా వాడుతారు. వల అల్లకంలో ఇది సూదిలాగా ఉపయోగ పడుతుంది. రెండు వైపులా పళ్ళుంటాయి. వ్యవసాయదారులు ఉపయోగించే 'పురికాలు'వలె ఉంటుంది. దీనిని తయారు చేయటానికి రాగి, ఇనుములనేకాక కొయ్యను గూడా వాడుతారు (కో. 6, 7, 10-12, 15, 16, 22, 34, 54; తె. 2-4, 6, 7, 9, 23, 34, 35, 40).

ఎలుము: రూ. చూ. ఎలుం (కో. 16; తె. 9, 14, 16).

ఎలుము మట్ట: ఉ. యెల్మమట్ట, యేల్మమట్ట; రూ. ఎల్లమొట్ట; చూ. మట్ట: మట్టజాతిచేప, మూతి గుండ్రంగా, తోక వెడల్పుగా, గుండ్రంగా జానెడు పొడవుండే ఈ చేప నల్లరంగులో ఉంటుంది. చుక్కలుంటాయి, పొట్టుంటుంది. ఇది రొయ్యలను తింటులది (తె. 22).

ఎలువు: రూ. చూ. ఎలుం (తె. 11, 30, 31, 33, 36).

ఎలువు క్రర: ఉ. యెలువుక్రర; రూ. చూ. ఎలుం క్రర (కో. 20).

ఎలువుకాడ: ఉ. యెలువుకాడ: రూ. చూ. ఎలుంకాడ (తె. 5, 11, 36).

ఎలేం: రూ. చూ. ఎలిం (కో. 14).

ఎలోనుకుంట: చేపలు దొరికే ప్రదేశం (తె. 30).

ఎల్చాం: తెల్లగా సన్నగా ఉండే చేప (తె. 14).

ఎల్ల: పర్యా. బద్ద: వల కన్నుల పరిమాణం నిర్ణయిలచటానికి ఉపయోగించే వెదురుకొయ్య. దీన్ని వల అల్లికలో వాడతారు. ఇది చిన్నగా, పొడవుగా ఉండి ఒక చివర పలకగానూ, రెండో చివర మొనదేలీ ఉంటుంది (కో. 4, 9, 16, 20, 23, 24, 28, 41; తె. 2-12, 15, 19-30, 32, 34, 35, 39).

ఎల్లికర్ర: దీనితో తెప్పతోసే గెడలు చేస్తారు (తె. 6).

ఎల్లకణస: రూ. ఎల్లకణిసి: అడుగుపొడవున, ఐదు అంగుళాల వెడల్పున ఉండే గొరస జాతి తెల్ల రంగు చేప. ఈ చేపలు ఇరగొలలో పడతాయి (కో. 45).

ఎల్లకణిస: రూ. చూ. ఎల్లకణస (కో. 53).

ఎల్లగల కొంగ; పర్యా. ఎరగాడి కొంగ: చేపలు తినే ఒక పక్షి. దీని కాళ్ళు ఎత్తుగా, ఎర్రగా ఉంటాయి. మూతి జంపుగా, ఎర్రగా ఉంటుంది. రెక్కలు నలుపు. కొంగకంటె పెద్దదిగా ఉంటుంది. దీని ఈకలు టీలకు వాడతారు (తె. 1).

ఎల్ల చేప: గొరస జాతి చేప (కో. 54).

ఎల్లడ: ఉ. వెల్లడ; రూ. చూ. ఎల్లడి (కో. 1, 3).

ఎల్లడి: ఉ. ఎలాడి, యెల్లడి, అల్లడి, వెల్లడి; రూ. ఎల్లడ; పర్యా. చూ. పారెం: వలకు అంచు భాగంలో కన్నుదారం కంటె కొంచెం మందపు దారంతో, వల కన్నుకంటె కొంచెం పెద్ద కన్నులతో రెండు, మూడు వరుసలు వేస్తారు. ఈ కళ్ళనే ఎల్లడి అంటారు. వల కన్నులకు, వలకు దెబ్బ తగులకుండా ఉండేందుకు వీటిని అల్లుతారు. పలు రకాల వలలలో పలురీతులలో ఉంటుంది ఎల్లడి. సీబొలలో ఇది కాతోల పై భాగాన ఉంటుంది. కొంబొలలో మడుగు తర్వాత ఉంటుంది. ఇరుగొలలో వలకు, కంగుకు మధ్యన ఉంటుంది. కొన్ని వలలకు పైన, కింది భాగాలలో ఉంటుంది. (కో. 7, 12, 22, 23, 26, 28, 31, 35, 36, 38, 39, 54).

ఎల్లడి కన్ను: 1. వల అంచులవద్ద ఉన్న వెడల్పు కళ్ళు; 2. పై వైపు పూసల వెంబడే ఉన్న వెడల్పు కన్ను వలకు దెబ్బ తగులకుండా ఉంటుంది; 3. కిందివైపుండే ఎల్లడి కన్ను (కో. 16, 23).

ఎల్లడి కట్టు: తెరచాపకు, గెడకు ఉన్న నూలుకుట్లు. చాప చుట్టూ 4 సన్నతాళ్ళుంటాయి (కో. 45).

ఎల్లడి తాడు: తెరచాపకు, చాపమానుకు కలిపి కట్టిన నూలుతాడు (కో. 29, 45).

ఎల్లడి మడక: 'కొంబొల' ఎల్లడి కన్ను. వలకు కింద పైన ఉంటులది. ఈ కళ్ళు పెద్దవి. వెడల్పుగా ఉంటాయి. లావుపాటి దారంతో అల్లుతారు. వల కన్నులు చిరిగి పోకుండా ఉండేట్లు చేస్తుంది (కో. 3).

ఎల్లం: పోటు (కో. 6).

ఎల్లమన్ను దిబ్బ: ఇసుకమేట (కో. 6).

ఎల్లమ్మ: జాలర్ల దేవత. ఈ తల్లిని ప్రతి మంగళవారంనాడు పూజిస్తారు. ఇల్లు అలికి, ముగ్గులుపెట్టి ఊదు బత్తీలు వెలిగించి టెంకాయ కొడతారు. పెద్యాలపల్లి (నల్గొండ జిల్లా)లో వెలసిన ఎల్లమ్మ తల్లి మూడేళ్ళ కిందట ఈ ప్రాంతానికి వచ్చి వేప చెట్టులో ప్రవేశించినట్లు చెప్పుకుంటారు. అందుకని

పొయ్యిలో వేప పుల్లలను పెట్టరు. అది వాళ్ళకు దోషమని చెబుతారు (తె. 38).

ఎల్లరి: పడవ మేకులు తయారు చేయటం కోసం కాసిన్ కర్రను కోసినప్పుడు ఏర్పడిన చదునైన భాగం (కో. 45).

ఎల్లర్జు: చేతి పొడవున, తెల్లగా ఉండే పెద్ద చేప (రా. 15).

ఎల్లవ: పర్యా. సీద: తెలుపు రంగులో వెడల్పుగా ఉండే చేప. చిన్నమూతి కొద్ది పొడవుతోక ఉంటాయి. వెన్నుమీద ఒక ముల్లుంటుంది (కో. 5; రా. 12).

ఎల్లసావాడ: రూ. చూ. ఎల్లసావడి (కో. 39).

ఎల్లసావడి: రూ. ఎల్లసావాడ; బ. ఎల్లసావళ్ళు: బారెడు పొడవుంటుంది. మట్టెపొడుగు, వెడల్పు చేప. పళ్ళుంటాయి. ఎరుపురంగు. నీటిలోనే గుడ్లు పెడుతుంది (కో. 39, 45, 49).

ఎల్లా: మావుల పై భాగంలో వేసుకొనే గుర్తులు. 'ఎల్లా' వలన ఎవరి మావు ఏదో తెలుస్తుంది (కో. 42).

ఎల్లాడి: రూ. చూ. ఎల్లడి (కో. 39).

ఎల్లారమ్మ: ఒక దేవత. కొత్త అమావాస్య వెళ్ళిన మరునాడు ఈ దేవతకు జాతర చేస్తారు (కో. 40).

ఎల్లారితల్లి: పేరంటాలు (కో. 42).

ఎల్లారుచుట్లు: విసురాలలో పర్సపది తర్వాతగల పది చుట్లు, వీటినన్నింటిని కలిపి ఎల్లారుచుట్లు అంటారు (రా. 25).

ఎల్తికట్టె: ఉ. యెత్తికట్టె, యెలితికట్టె; పర్యా. చూ. ఎత్తెపుల్ల: కొడమలు, గూడలను నిర్మించేటందుకై ఉపయోగించే ఒక రకం చెట్టుపుల్లలు (తె. 4, 6, 10, 12).

ఎల్తికట్టెపుల్లలు: కొడమ నిర్మాణానికి ఉపయోగించే పుల్లలు (తె. 14).

ఎల్తికామ: కదురుకాడ (తె. 9).

ఎల్లికొడద: రూ. చూ. ఎల్లికొరద (రా. 18).

ఎల్లికొరద: రూ. ఎల్లికొడద, ఎల్లుకొరద: ఎర్రగా, నల్లగా ఉండే ఈ చేప సుమారు మూరెడు పొడవున ఉంటుంది. మాలకొరదకంటె లావుగా ఉంటుంది. దీని మూతి తోక, సన్నగా ఉంటాయి. తోక చివర గుండ్రంగా ఉంటుంది (రా. 9, 21).

ఎల్లింకాయి: బల్లపరువుగా ఉండే ఒక రకం చేప (కో. 29).

ఎల్లిగొరస: గొరసజాతి చేప (కో. 38).

ఎల్లిరొయ్య: ఉ. ఎల్లిరెయ్య, యెర్రెయ్య, యెర్రొయ్య, ఎల్లురొయ్య; చూ. రొయ్య: రొయ్యలలో ఒకరకం. చిన్నది. పెద్దదైతే పేర్రొయ్య అవుతుంది. మీసాలు, పళ్ళు ఉంటాయి. ఎరుపురంగు, పూసలు, పూసలుగా ఉంటుంది. రుచి, పథ్యానికి వాడుతారు. (కో. 15, 35-39, 45, 50).

ఎల్చుకొను: ఉ. యెల్చుకొను; వలకు కావలసిన నూలును పురితీసి ఏ పోగుకాపోగు తీయటానికై నూలును కాలుకు చుట్టుకోవటం (తె. 41).

ఎల్మ: రూ. చూ. ఎలుం (తె. 21).

ఎల్మబోయు: ఉ. యెల్మబోయు, యెలుంబోయు: ఎలుంకు నూలుచుట్టటం (తె. 17, 19, 20-21).

ఎల్లుకొరద: రూ. చూ. ఎల్లికొరద (రా. 7, 8).

ఎల్తెపుల్ల: రూ. ఎత్తిపుల్ల; పర్యా. ఎత్తికట్టె: కొడమలు గూడలను నిర్మించేందుకు ఉపయోగించే ఒక చెట్టు పుల్లలు (తె. 9, 14).

ఎలెంకర్ర: రూ. చూ. ఎలుంకర్ర (కో. 33).

ఎల్తేడు: పర్యా. చూ. ఎలుం: రెండు చివరలూ పంగలుగా ఉండేటట్లు తయారుచేయబడిన సాధనం. వలలు అల్లటానికి వాడే పరికరాలలో ఇదొకటి. వల మరమ్మత్తు (వలకన్నులు చినిగిపోతే తిరిగి అల్లటం) లో కూడా వాడుతారు. వల అల్లకంలో ఇది సూదిలాగా ఉపయోగపడుతుంది. దీనికి రెండు వైపులా పళ్ళుంటాయి. వ్యవసాయదారులుపయోగించే 'పురికాలు' లాగా ఉంటుంది. దీనిని తయారు చేయటానికి ఇనుం, రాగి, కొయ్య మొదలైనవి వాడుతారు (తె. 4).

ఎర్రొయ్య: రూ. చూ. ఎల్లిరొయ్య (కో. 35).

ఎల్లోళ్ళు: చేపలుపట్టే, ఒక జాతివారు (రా. 4).

ఎళిసి చేప: ఇలసచేప (కో. 50).

ఎసాళం: బుధవారం (కో. 7).

ఎసువు: వలదారం పోగులలోని పోగు (కో. 15).

ఏ

ఏకండికోల: ఒకే కొయ్యలో అతుకులేకుండా రేకు, కామ అందులోనే వచ్చేటట్లు తయారుచేసిన కోల కర్ర చూ. చి. 103 (కో. 38).

ఏకండితెడ్డు: అతుకులు లేనితెడ్డు. రేకు, కర్రను ఒకే కొయ్యతో చేస్తారు (కో. 36).

ఏకండిదోనె: ఒకరకం దోనె చూ. చి. 91 (తె. 41).

ఏకాణం: ఆ. సొంతం (లేక) సంపూర్తిగా

(కో. 53).

ఏకాదశి: ఏకాదశి పండుగ. ఈ పండుగనాడు దేవునికి టెంకాయకొట్టి నైవేద్యం పెడతారు. కొందరు కోళ్ళనూ, మేకలనూ కోస్తారు (తె. 27, 38).

ఏగర్ర: ఉ. యేకర్ర, యేగర్ర: నూలు చుట్టుకోటానికి ఉపయోగించే కర్ర. వల అల్లేసూది (తె. 41).

ఎగిసకర్ర: ఉ. వేగికర్ర: ఏగిసజాతికర్ర. తెప్ప నిర్మాణానికి వాడుతారు (కో. 9).

ఏటడింగి: చేపలు పట్టటానికి వాడే డింగి. దీన్ని ఊకి కలపతో తయారుచేస్తారు (కో. 23).

ఏటి ఎండ్రకాయ: నలుపు, ఎరుపురంగుల్లో రెండు ళావుపాటి గిట్టల్ని కల్గి సముద్రంలో ఉండేపీత. ఎనిమిది కాళ్ళుంటాయి. మచ్చలుండవు (కో. 12, 44).

ఏటికట్టాలు: పర్యా. ఏటినాపు: ఏటిలో దీనిని కర్రలకు అడ్డంగా కడతారు. కట్టినపుడు దీనిని 'ఏటికట్టాల' అంటారు. ఏట్లో ఈ వలలు కట్ట కుండా లాగితే 'ఏటినాపు' అంటారు. ఇందుకు గాను సంవత్సరానికి రూ. 100లు పన్ను పడతారు (కో. 16).

ఏటికాలువ: ఉ. యేటికాల్వ: నిజాంసాగర్ పెద్ద కాలువ (తె. 17).

ఏటిగంగమ్మ: కొత్తవలలు కట్టి, ఏటి ఒడ్డున రాతి బొమ్మలుపెట్టి ఆమెకు పూజలు చేస్తారు. చెరువులో నీళ్ళు లేకపోతే ఈ అమ్మవారికి ఆకు పూజచేస్తారు. ఏటలుకోస్తారు. టెంకాయలు కొడతారు. బోనాలు తీసుకుని వెళ్ళి ఆమెను పూజచేస్తారు (రా. 24).

ఏటిగాలి: ఉత్తర దిశనుండి వీచేగాలి (రా. 27).

ఏటిగొరక: చూ. గొరక: గొరక జాతిచేప. ఏట్లో ఉంటుంది. తెలుపురంగు. నడుంమీద ఈక ఉంటుంది. గరుకుగా ఉంటుంది. చెక్కలుంటాయి (కో. 14).

ఏటిచేపలు: ఉ. యేటిసేపలు: వాలగలు, జెల్లలు, రొయ్యలు, బొచ్చెలు, చిత్తర, మోసు, పుల్లర్జులు, గోల్సం, బొర్మకుక్క, మలుగు మొదలైనవి ఏటిలో దొరికేవి. కాబట్టి ఏటిచేపలు అంటారు (తె. 29).

ఏటిజెల్ల: చూ. జెల్ల: తెలుపురంగు. వేలెడుపొడ వుంటుంది. ఏటిలో, సముద్రంలో దొరుకుతుంది. 3 అంగుళాల పొడవు ఉంటుంది. మూడు ముళ్ళుంటాయి. చాలా పొట్టిగా ఉంటుంది. మూతి చిన్నది (కో. 14, 16, 24).

ఏటితడికె: ఉ. ఏటితడిక, యేటి, తడక: యెదురు పుల్లలతోగానీ, మరేదయినా పుల్లలతోగానీ నిర్మించినది. తడకలు వెదురు బద్దలతో ఎత్తుగా కడతారు. ఈతడికెలను. ఏటిలో ప్రవాహానికి వేస్తారు. ప్రవాహాన్ని ఆపదు. చేపలను ఆపుతుంది. తడకల మధ్యలో 'మావులను' పెడతారు. 'చేపల మావులలో చిక్కుకుంటాయి. దీనికి 3 లేక 4 గురు మనుష్యులు అవసరం (కో. 27, 33) (చూ. చి. 57).

ఏటితరి: ఏటిలో నీరులేని ప్రదేశం (రా. 18).

ఏటినాపు: పర్యా. చూ. ఏటికట్టాలు: ఏటిలో దీనిని కర్రలకు అడ్డంగా కలుపుతారు' కట్టినపుడు దీనిని 'ఏటికట్టాల' అంటారు. ఏట్లో ఈ వలను కట్టకుండా లాగితే 'ఏటినాపు' అంటారు. ఇందుకుగాను సంవత్సరానికి రూ. 100 లు పన్ను కడతారు (కో. 16).

ఏటిందు: పెళ్ళి ఆఖరి రోజున ఏటలుకోసి పెళ్ళికి వచ్చినవారికి చేసే విందు (రా. 24, 27).

ఏటిపడవ: ఉ. యేటిపడవ: ఏటిలో మనుష్యుల దాటించటానికి ఉపయోగించే పడవ. 15 మంది వరకు ఎక్కవచ్చును. పొడవు 16 మూరలుంటుంది. వెడల్పు 3 మూరలు, ఎత్తు 2 మూరలు ఉంటుంది (కో. 47).

ఏటిపీతలు: తెలుపు, నలుపు, ఎరుపు, పసుపు, గోధుమ రంగుల్లో తాబేళ్ళవలె పెద్దవిగా ఉంటాయి. పెద్దవి 40 నుంచి 50 చ॥ అంగుళాలదాక వైశాల్యాన్ని కల్గి ఉంటాయి. ఇవి. చాలా రుచిగా ఉండటంవల్ల మార్కెట్టులో గిరాకీ హెచ్చు. నాగరికులు కూడా తింటారు. వీటిలో పసుపు పీతలు శ్రేష్ఠమైనవి (కో. 25).

ఏటిబొమ్మిడాలు: సుమారు మూడు అడుగుల పొడ వుంటుంది (కో. 26).

ఏటిమట్టఊకి: చూ. ఊకి: ఊకి జాతిచేప. పొడవు, వెడల్పయిన తోక. కుచ్చుకుంటుంది. తోక చివర మట్టవలె ఉంటుంది (కో. 12).

ఏటిరొయ్య: ఎర్రమీసపు రొయ్యకు మారు పేరు (కో. 14).

ఏటివల: 'ఇరగాల' భాగం. 'ఆటాల' కంటే చిన్న కన్నుంటాయి. వెడల్పు తక్కువ కండ్లుంటాయి. ఆటాల తర్వాత భాగం (కో. 47).

ఏంటువల: 'ఇరగవల'లో 'అరిటివల' అనే భాగం కింద ఉన్న మరొక భాగంపేరే ఏంటువల

(కో. 39, 49).

ఏడాది: పర్యా. చూ. సంవత్సర (తె. 23); పన్నెండు నెలల కాలాన్ని ఏడాది లేక సంవత్సరం అంటారు (తె. 9, 14, 18, 23).

ఏడుచుట్లవల: ఉ. యేడు సుట్లాల, యేడు చుట్లాల; పర్యా. చూ. చిన్న వరుసవల: ఇది విసురు వలల జాతివల. దీనికి 20 నెం. నూలుగానీ, 30 నెంబరు నూలుగానీ 6 పోగులు తాల్చి వల అల్లుతారు. ఈ వలలోని చేతాడుకు, నిర్దాళ్ళకు, కుర్దాళ్ళకు 10 నెంబరు నూలు వాడుతారు. ఈ వలకు 12 నిర్దాళ్ళు, 36 కుర్దాళ్ళు ఉంటాయి. మూడు కన్నులకొక ఇనుప ఊచ వేస్తారు. పై నాల్గు చుట్ల భాగాన్నీ ఆయపోల అనీ, కింది 3 చుట్ల భాగాన్ని అడుగోల అనీ అంటారు. దీని కన్నులు బొటనవేలు పట్టే పరిమాణంలో ఉంటాయి. మొదటి చుట్టుకు 30 కళ్ళు, రెండో చుట్టుకు 60 కళ్ళు మూడో చుట్టుకు 180 కళ్ళు, ఇట్లా రెట్టింపు అవుతూ ఉంటుంది. కింద పూసపోసి చుట్టు కడతారు. పెద్ద చేపలు, బొమ్మె చేపలు, వాలగలు, పూజేపలు, చిత్రలు, బొచ్చెలు, మొయ్యలు, రొయ్యలు, మూర్పు, పాపెర, మోసు, కొరమట్ల మొ॥ చేపలు పడతాయి (తె. 27-29).

ఏడు మాల్గు: అన్కాలలో ఏడోమాల్గు చుట్టు (తె. 26).

ఏడువరుసల పళ్ళసొ్ర: ఏడువరుసల పళ్ళు కల్గి ఉంటాయి (కో. 44).

ఏడేళ్ళాస్తి: రూ. ఏడేలాస్తి: ఏడువేళ్ళు దూరేంత కన్ను పరిమాణంగల వలలు. కండెలోల జాతికి చెందినవి. నీటిపై వీటిని వదలి నీటిలో చేత్తో చప్పుడుచేస్తే చేపలు చెదిరి వలకన్నులను చిక్కుకుంటాయి (రా. 20).

ఏడెవల: ఉ. యేడొల, ఏడివల, ఏడొల; రూ. ఏడెవల; పర్యా. గుండొల: తిత్తివల, సింగితం అనే వలలను పోలి ఉంటుంది. ఒదొకరకం వల. 20 నెంబరు నూలు 6 పోగులు పురిబెట్టి ఈ వల అల్లుతారు. చిన్నవల ఐతే 10 చుట్లు, పెద్దవలయితే 15 చుట్లు ఉంటుంది. వల మొదట్లో వెడల్పుగా ఉండి చివరకు వచ్చేటప్పటికి సన్నగా ఉంటుంది. వల చివరన, వలలోపల గుండ్రటి కట్టుకడతారు. ఇదేముడి. చేపలు వలలోనికి వస్తాయి. ముడివిప్పి తీసుకుంటారు. వంకలు, వాగులలో ఈ వలను ఉపయోగించి వరదలు వచ్చినపుడు ప్రవాహపు గతితోపాటు పోయే చేపలను పట్టటానికి వాడుతారు. గట్టుమీద కట్టెలుగానీ, మేకులుగానీ పాతి వలపక్కతాళ్ళు వాటికికట్టి వరదకు ఎదురుగా వలను ఉంచుతారు. చేపలు వలలో చిక్కుకుంటాయి. (చూ. చి. 7). (కో. 9; తె. 6, 8, 9, 12, 13, 19-21, 27, 29, 30; రా. 35).

ఏడోనెంబరుగాలం: పర్యా. చూ. పెదగాలం: పొడుగాటి తాడుకు అరగజానికొకగాలం చొప్పున కడతారు. దీనికి రెండు గజాల దారం, ఆరంగుళాల పేటగట్టి ఒక గాలం కడతారు. సీసం బుడిదికూడా కడతారు. ధానికి కప్పను గుచ్చుతారు. రెండుగజాల కొక పుల్లను నీటిలో గుచ్చుతారు. కప్ప కదలకుండా ఉంటుంది. కప్ప పొట్టలో గాలం ఉంటుంది. చేప కప్పను పట్టబోయి గాలానికి తగులుకుంటుంది. దారం భూమిమీద నీళ్ళలో నాటుతారు. గాలమున్న భాగాన్ని కప్ప పైకితేలుస్తుంది. దీనికి ముఖ్యంగా సొరచేపలు పడతాయి. ఈ చేపలను తాళాబద్దతో కొట్టి చంపుతారు. (కో. 49; తె. 38; రా. 9).

ఏతకోల: పడవ నడపటానికి ఉపయోగించే ఒక రకం కోలకర్ర (కో. 23).

ఏత ఉలి: పడవ తయారీలో, తర్వాతను ఉపయోగపడే ఒక పరికరం. ఇనుముతో చేస్తారు (కో. 16, 38; తె. 41) (చూ. చి. 112).

ఏదుంకొయ్య: 'కచ్చుడువల' కు రెండువైపులా ఉన్న మేకులు. ఇవి వలను కూర్చుకునేందుకుపకరిస్తాయి (తె. 6).

ఏనాదిరెడ్డి: ఉ. యానాదిరెడ్డి: ఒక వ్యక్తినామం. ఏనాదులకు మరొక పేరు (కో. 21).

ఏనాదులు: పర్యా. కొండోళ్ళు: చేపలుపట్టి మార్కెట్టులో అమ్ముకుని జీవించే ఒక జాతి (కో. 2, 17, 18; రా. 13).

ఏనిగటేకి: రూ. చూ. ఏనుగుటేకి (కో. 39, 45, 47).

ఏనిగరాయి: రూ. చూ. ఏనుగురాయి (కో. 47).

ఏనిగలమ్మోరు: ఒక దేవత (కో. 50).

ఏనిగికలిమింద: రూ. చూ. ఏనుక్కలివింద (కో. 45).

ఏనుక్కలివింద: ఉ. ఏనుక్కలిమింద, యేనిక్కలిమింద; రూ. ఏనిగికలిమింద, ఏనుగుకలిమింద: సుమారు బారెడు పొడవుండే ఈ కలివింద జాతి చేప నీలిరంగులో ఉంటుంది. దీని నడుంనల్లగా, గుదం తెల్లగా, చిగురులు పొడవుగా ఉంటాయి. దీనికి పళ్ళుండవు. దీని (మీసాలు) పొడవుగా ఉంటాయి, మాంసం తినరు (కో. 39, 45, 50,

53, 54).

ఏనుగుచేకి: ఉ. ఏనిగచేకి, ఏలిగచేకి, ఏనుగచేకు, ఏనిగిచేకు, యేలిగిచేకు, యేనుగుచేకి: ఏనుగు తొండంవలె మూతికి ముందుభాగాన రెండు తొండా లుంటాయి. తోక మూర పొడవుంటుంది. సముద్రంలో లభించే పెద్దచేప. 5 గజాలపొడవు, 4 గజాల వెడల్పు ఉంటుంది. పైభాగం నలుపు, కిందిభాగం తెలుపు రంగులో ఉంటుంది. 'కంచాల చేకు'కు గూడా మూడు రెక్కలుంటాయి. పక్క రెక్కలు వెడల్పుగాను, పొడవుగాను ఉంటాయి. మామూలుగానే కాకుండా తిరగలబడి నడుస్తుంది. ముఖ్యంగా ఆహారం వెల్లకిలబడి తింటుంది. బురద, కూనరొయ్యలు, నల్లులు తింటుంది. నెత్తి మీద ముక్కు (కో. 4, 38, 39, 44-47, 49, 50, 54).

ఏనుగుచేకు: రూ. చూ. ఏనుగుచేకి (కో. 44).

ఏనుగుతంకి: తలకు 'పొణికె' ఏనుగు చెవులవంటి పెద్దచెవులు ఉండే ఒకరకం చేప (కో. 45).

ఏనుగుతొండాడి: నలుపురంగు. ఒక అంగుళం నుంచి నాలుగంగుళాలవరకు పెరుగుతాయి (కో. 6).

ఏనుగుముడి: 'తేలోల'కు పైన బెండ్లకు వేసిన ముడిని 'ఏనుగుముడి' అంటారు. వల బద్దుతాడుకు, బెండుకువేస్తారు. బెండ్లు జారిపోవు (కో. 42).

ఏనుగురాయి: రూ. ఏనిగరాయి: సముద్రంలో ఉండే పెద్దరాయి (కో. 39).

ఏనుగెంకి: ఒకరకం చేప (కో. 53).

ఏపెనార: ఏపెచెట్టునార. దీనితో మావుపుల్లలు విడిపోకుండా కట్లు కడతారు (తె. 34).

ఏబది కచ్చులమానిక: ఉ. యాభై కచ్చులమానిక: 120 కళ్ళున్న బరువు వలభాగం (తె. 21).

ఏం మొక్క్ర: ఉ. యాం మొక్క. అణేం భాగంలో తాడు కట్టేందుకు ఏర్పాటుచేసిన మొక్కపుల్ల (కో. 34).

ఏరవ: ఉ. యేరవ, యేరవా; రూ. చూ. ఏరువ (కో. 47).

ఏరావ: రూ. చూ. ఏరువ (కో. 45, 47).

ఏరు: పారేనీటి ప్రవాహం (కో. 24, 51; తె. 31; రా. 15).

ఏరుకుతిను: ఉ. యేర్కతిను: పక్షులు భూమిమీద వాలి అక్కడి చేపలను ఏరుకుని తినటం (తె. 9).

ఏరునిలబడుట: పోటు, పాటు తర్వాత ఏట్లో నీరు ప్రవహించకుండా నిశ్చలంగా ఉండటం (కో. 24).

ఏరుబంక: సుమారు మనిషి అంత ఎత్తుంటుంది. ముక్కు ఎరుపు, రెక్కలు ఎరుపు. చేపలు తింటుంది (కో. 27).

ఏరువ: రూ. ఏరవ, ఏరావ, ఏరువా: పడవ నిర్మాణ సమయంలో పడవ అడుగు భాగాన అమర్చే చెక్క. దీనిపైన పడవ నిర్మాణం జరుగుతుంది. 9 నుంచి 11 మూరల పొడవుదాకా ఉంటుంది (కో. 32, 34, 37, 50, 53, 54).

ఏరువ: **A ship's keel.** ఓడ వెన్నుపలక. M. Br. 14.

ఏరువా: రూ. చూ. ఏరువ (కో. 34, 37).

ఏరువాకట్టు: ఏరుకాకి వేసినకట్టు (కో. 34).

ఏరువానిండీసులు: పడవ నిర్మాణంలో 'ఏరువా' కదలకుండా పెట్టిన కర్రలు (కో. 34).

ఏరువాపక్కచెక్క: ఏరువాను ఆనుకొని పడవపక్క భాగంలో ఉన్న చెక్క (కో. 37).

ఏరువామీదనపరా: ఏరువామీద ఎత్తుగా వేసిన పీట (కో. 37).

ఏరువామూర్తం: ఏరువామీద పడవ నిర్మాణం ఆరంభించేందుకు పెట్టిన సుమూహూర్తం (కో. 34).

ఏర్నాళ్ళు: పెళ్ళికొడుకు తరఫువారు పెళ్ళికూతురికి ఇచ్చే కొబ్బరికాయ, వక్క, కరివేపాకు, తమలపాకు, నగలు మొ॥ వాటిని ఏర్నాళ్ళు అంటారు (కో. 22).

ఏలం: రూ. చూ. ఏలాం (కో. 16).

ఏలాం: ఉ. యాలాం, యేళాము, యేలం; పర్యా. ఏళావుచేప: సొరచేపలలో ఒకరకం. మూర మొదలు రెండుబారలదాక పెరుగుతుంది. ఛాతీ వెడల్పు ఉంటుంది. గోధుమరంగులో ఉంటుంది. పొట్ట తెలుపు. మూతి కోలగా ఉండి, ముట్టె అడుగున చివర రంపపుకొమ్ము ముళ్ళుముళ్ళుగా ఉంటుంది. దీని మూతివద్ద ఉండే కత్తిలాంటి కొమ్మును మంత్రాలకు వాడుతారు. దీని మాంసం తింటే 'వాపు' తగ్గుతుందట. వెన్నుమీద పెద్ద రెక్క ఉంటుంది (కో. 4, 6, 7, 11, 12, 14-16, 23, 47).

ఏలాంముల్లు: ఉ. యేలాంముల్లు: ఏలాంచేప ముట్టె పైన రంపంలాగా ఉండే ముల్లు. దీనితో మంత్రం వేస్తే నొప్పులు, వాపులు తగ్గిపోతాయని వీరి నమ్మకం (కో. 16).

ఏలావుగుల్ల: ఉ. యేలావుగుల్ల; రూ. చూ. ఏళావుగుల్ల

(కో. 53).

ఏలిగిటేకి: రూ. చూ. ఏనుగుటేకి (కో. 45).

ఏలుపరిగ: పొట్టిగా పేరెడు పొడవున ఉండే చేప. పొలుసుకలిగి ఉంటుంది (కో. 38).

ఏలేశ్వరం మడుగు: చేపలు దొరికేస్థలం (కో. 20).

ఏల్మట్ట: రూ. చూ. ఏలమట్ట (తె. 14).

ఏళవగుల్ల: రూ. చూ. ఏళావుగుల్ల (కో. 54).

ఏళామాస: మొలకలపున్నమ. ముటుకోలపున్నమ తర్వాత వచ్చే అమావాస్య (కో. 45).

ఏళాము: రూ. చూ. ఏలాం (కో. 39, 45).

ఏళావగుల్ల: రూ. చూ. ఏళావుగుల్ల (కో. 45, 50).

ఏళావుగుల్ల: ఉ. ఏలావుగుల్ల, ఏళవగుల్ల, ఏలావగుల్ల: గుల్ల. 1. తెల్లగా పొడవుగా ఉంటుంది. ఒళ్ళంతా ముళ్ళుంటాయి. ఈ ముళ్ళు గుచ్చుకుంటే నొప్పి. ఔషధంగా ఉపయోగిస్తారు (కో. 45, 47, 50, 53, 54), 2. ఇది సొరజాతి చేప. మూర మొదలు రెండు మూరలవరకు పొడవుంటుంది. ఛాతీ వెడల్పుగా ఉండి, గోధుమరంగులో ఉంటుంది. పొట్ట తెలుపు. ముట్టె అడుగు చివర రంపపుకొమ్ము ఉంటుంది. దాని మూతిదగ్గర కత్తిలాంటి కొమ్మను మంత్రాలకు వాడతారు. దీని మాంసం తింటే వాపు తగ్గుతుంది (కో. 4, 6, 7, 11, 12, 14–16, 23).

ఏసంకర్రలు: పర్యా. ఏసెం: వలను ఆరవేసే కర్రలు. నిలువుగా 3 వాసాలు పాతి దానికి అడ్డంగా కర్ర కడతారు. ఈ విధంగా మూడు వరుసలు, 4 వరుసలు వల పొడవును బట్టి ఉంటాయి (కో. 23, 36, 38).

ఏసత్తెమ్మ: ఒక దేవత (కో. 49).

ఏసం: పర్యా. చూ. ఏసంకర్రలు: వలను ఆరవేసే కర్రలు. నిలువుగా 3 వాసాలు, పాతి దానికి అడ్డంగా కర్ర కడతారు. ఈ విధంగా మూడు లేక నాలుగు వరుసలు వల పొడుగును బట్టి ఉంటాయి (కో. 36, 38).

ఏసెలు: పర్యా. చూ. ఈనెలు: తాటిచెట్టు నల్లని ఈనెలు. (పుల్లలు). వీటితో క్రొమేను ఉట్టి తయారుచేస్తారు (కో. 27).

ఐ

ఐదుపోగులొల: పల్చనొల. కొంటొలజాతి. అదే ఆకారం (కో. 34).

ఐదేళ్ళాస్తి: పర్యా. ఐదేళ్ళాయం: ఐదేళ్ళ దూరేంత వెడల్పుగల కన్నులవల. కండెలొలజాతి (రా. 24), రూ. ఐదేళాస్తి వల.

ఐను: ఇంగిలా బెండవలకు కట్టినకట్లు (కో. 40).

ఐనుతాడు: పరమాను గెడ బొత్తానుకట్టిన చాపతాడు (కో. 38).

ఐనుబల్ల: పర్యా. చూ. అచ్చుబద్ద: 1. వలకన్ను పరిమాణం నిర్ణయించుకోవడానికి వల అల్లేటప్పుడు వాడే పరికరం. వెదురుబద్దతో దీనిని తయారు చేస్తారు, 2. నీటిని నెట్టుతూ, తెప్పలో కూర్చోవ టానికి అమర్చిన వెదురుకొయ్య (కో. 22, 45, 54).

ఐనుబల్లతాడు: ఐనుబల్ల నీటిలో పడిపోకుండా తెప్పకు కలిపి కట్టిన కొబ్బరితాడు (కో. 34, 54).

ఐదుఏళ్ళ అయం: పర్యా. చూ. ఐదేళ్ళాస్తివల: ఐదేళ్ళుదూరే వెడల్పుగల కన్నులుండే ఒకరకం వల. కండెలొలవంటిది (రా. 25).

ఐదుజానల కొడిమె: ఐదుజానల పొడవున్న నిలువు కొడిమె (తె. 2, 19; రా. 35).

ఐను: మంచుగడ్డ. చేపలు నిలువ ఉంచటానికి ఉపయో గిస్తారు. చేపల ఎగుమతి దిగుమతులలో ఈ మంచులో పెట్టి జాగ్రత్తపరుస్తారు (కో. 4, 44; తె. 6).

ఐల్ బోల్: పడవముందు భాగంలో చమురుబోసే రంధ్రం. పడవ చెక్కలను రాపిడి లేకుండా ఉండ టానికి చమురుపోస్తారు (తె. 41).

ఐలువల: పెద్ద చేపలను పట్టటానికి ఉపయోగించేవల. 10 మంది నుంచి 40 మందిదాకా కలసి ఈ వలతో చేపలు పడతారు. వలను నీటిలోవేసి ఒకవైపు నుంచి మరొకవైపుకు లాక్కుపోతుంటే చేపలు అందులో చిక్కుకుంటాయి (కో. 4).

ఒ

ఒకటొల: దీని కన్ను అరంగుళం పరిమాణంలో ఉంటుంది. దీనికి 1000 కళ్ళుంటాయి. కిందపూసలు, పైన కట్టె కడతారు (కో. 45).

ఒకటోనెంబరు గాలం: కోళావలు, గళావలు, వంజ రాలు మొదలైన చేపలు పడతాయి (కో. 7, 45).

ఒకనిద్దరయింది: రాత్రి 8 గంటలనుంచి అర్ధరాత్రి 12 గంటలలోపు నిద్ర (తె. 24).

ఒకేలు కంత: ఒక వేలు దూరేంత కన్ను పరిమాణం. కప్పుపొల కన్ను ఒకవేలు దూరేటంత వెడల్పు ఉంటుంది (కో. 17).

ఒకోడుగా పట్టు: ఒంటరిగా వెళ్ళి చేపలను పట్టటం (తె. 16).

ఒకోరు: పర్యా. చూ. ఒక్కరొక్కరే: ఒక్కడే. కొన్ని పర్యాయాలు విసురొాలలో ఒంటరిగా చేపలను పట్టుకుంటారు (రా. 28, 31).

ఒకోలు: పర్యా. చూ. ఒక్కల్లుపోవు: చేపలు పట్టటానికి ఒంటరిగా వెళ్ళటం (కో. 43).

ఒక్కటి తక్కువ ఇర్వైమాల్లు: సన్నపొల, ఎర్సొలల్లో పదారుమాల్లుచుట్టు తరువాత చుట్టు (తె. 17).

ఒక్కటి తక్కువ ముప్పైమాల్ల నర్కు: ఒక్కటి తక్కువ ముప్పయి మాల్లచుట్టు చివర (తె. 18).

ఒక్కటి తక్కువ ముప్పైమాల్లు: సన్నపొల, ఎదర్సొల, పల్చటొాలల్లో ఇర్వయ్యారుమాల్లు తరువాత చుట్టు. 26 మాల్లు లెక్క, మొత్తం ఒక్కటి తక్కువ ముప్పయిమాల్లు నర్కు (తె. 18).

ఒక్కడు పోవు: రూ. ఒక్కరుపోవు: చేపలు పట్టటానికి ఒంటరిగా వెళ్ళటం (తె. 18).

ఒక్కరు పోవు: రూ. చూ. ఒక్కొక్కడుపోవు (తె. 9; రా. 35).

ఒక్కొరొక్కరే: పర్యా. ఓడోదే, ఒకోరు: ఒక్కరే కొన్ని పర్యాయాలు విసురొాలల్తో ఒంటరిగా చేపలను పట్టుకుంటారు (తె. 29).

ఒక్కల్లు పోవు: పర్యా. ఒకోలు: చేపలు పట్టటానికి ఒంటరిగా వెళ్ళటం (తె. 32).

ఒగరు: ఉ. వగరు; పర్యా. చూ. తొాగరు: 1. పడవ అడుగు భాగానికి వేసే రంగు. 2. వల చీకిపోకుండా తొాగరు వేస్తారు. తొాగరు చెక్కకొని తెచ్చి, నలగగొట్టి నానవేసి, కాచి నల్లగా పూటదిగిన తర్వాత ఆ నల్లటి పూటను వలకు పెడతారు. దీనివల్ల వల గట్టిపడి చీకిపోకుండా ఉంటుంది. తొాగరు చెక్కగా తుమ్మచెక్క, గంౖడచెక్కలు వాడుతారు (కో. 16).

ఒగాసిగాలి: ఉత్తరానికి, తూర్పుకు మధ్య మూల నుండి వీచేగాలి (కో. 22).

ఒగిరు: రూ. చూ. ఒగ్గిర (రా. 32).

ఒగ్గం: ఉ. వొాగ్గయు; పర్యా. చూ. కొలికి: 1. గూడ, కొడమలకు, ఊతకు, ఎత్తిలికి పక్కల తగిలించుకునేందుకు ఉన్న గుంౖడని ఉంగరం తాడు. కౖరలు ఈ కొలికికి తగిలించుకొని వెళతారు. 2. విసురొాల, చేతాడుకు చివర ఉన్న గుంౖడని ఉచ్చు. దీన్ని వెలికి తగిలించుకుని వలను నీటిలోకి విసరుతారు, 3. చేపల బుట్టకుపైన పట్టుకొానేందుకు అమర్చిన తాళ్ళు. 4. 'ఏడొాలకు' మూలల ఉన్న ఉంగరాలవంటి తాళ్ళు. వీటికి కట్టెలు దూర్చి వలను ఏట్లో కడతారు (రా. 21).

ఒగ్గిరితాడు: విసురొాల (లేదా) కచ్చువలల్లో వలచుట్టూ ఉన్నతాడు (తె. 34).

ఒగ్గాం: రూ. చూ. ఒగ్గం (కో. 45, 49).

ఒగ్గాలగ: నోటినిండా పళ్ళుంటాయి. తెలుపురంగు, వెన్ను పచ్చగా ఉంటుంది. పొట్టకింద తెలుపు (కో. 14).

ఒగ్గావ: రూ. చూ. ఒగ్గావు (కో. 38, 39, 45, 49).

ఒగ్గావు: ఉ. వొాగ్గావు, వొాగ్గావ, వగ్గావు, వగ్గావా, రూ. ఒగ్గావ: తిప్పిడిలో వడికిన నూలు పురి ఎక్కించటానికిగాను బొటనవేలుకు చుట్టుకొానుట లేదా మోచేతికి చుట్టుకొానుట లేదా అరచేతిలో నూలుపోసుకోవటాన్ని ఒగ్గావు అంటారు (కో. 34, 39, 45, 49, 50).

ఒగ్గిర: ఉ. వొాగ్గిరి, వొాగ్గురి, వొాగ్గర; రూ. అగ్గిర, ఒగ్గిరం; పర్యా. చూ. ఒగ్గిరితాడు: 1. వలలకుపైన బెండ్లుకింద పూసలు కట్టిన తాడు. దీనికి 3, 4, నెంబరు సిల్కుదారాలు వాడతారు. దీపం వత్తి వాడుతారు. బలంగా ఉంటుంది. వల దెబ్బతినకుండా ఈ ఒగ్గిర కాపాడుతుంది. పై వొాలితాడు లాగితే వలచుట్ట చుట్టుకొానివస్తుంది. (కో. 3; తె. 33, 37; రా. 4, 16, 31, 34, 35). 2. తోపెలలో వల చుట్టూ ఉన్న తాడు. 3. చిక్కంలో ఉన్న తాడు.

ఒగ్గిరతాడు: ఉ. వొాగ్గిరితాడు, ఒగ్గిరితాడు; రూ. అగ్గిరి తాడు; పర్యా. చూ. అగ్నితాడు: వల పైభాగాన చుట్టూ కౖరలకు లోపలివైపున ఉన్నతాడు. దీనికి నూలుతాళ్లు లేదా నైలాన్‌తాళ్ల వాడుతారు. తోపువల ఏడెవల, పూసలవల, నైలాన్‌వల, రొాయ్యల తోపు వల మొదలయిన వలలలో ఉంటుంది. (కో. 3, 38; తె. 19–21, 28, 29, 38; రా. 4, 8, 17–19, 21, 24, 25).

ఒగ్గిరదాడు: రూ. చూ. ఒగ్గిరతాడు (తె. 29).

ఒగ్గిరం: ఉ. వొాగ్గిరం; రూ. చూ. ఒగ్గిర (కో. 19; రా. 16, 31, 35).

ఒగ్గిరికన్ను: చిటారివలలో ఒగ్గిరితాడు వెంబడి ఉండే వెడల్పు కన్ను (రా. 6).

ఒగ్గిరికల్లు: ఉ. వొాగ్గిరికల్లు: వల దెబ్బతినకుండా తాడు వెంబడే పెద్ద కన్నులుంటాయి, వీటినే ఒగ్గిరికల్లు అంటారు (కో. 12).

ఒగ్గిరిపారెం: పర్యా. చూ. పూసపారెం: తట్టొాలలో వెడల్పైన కన్ను. ఒగ్గిరతాడు వెంటనే ఒగ్గిరిపారెం

ఉంటుంది. 2. విసురొలలో అడుగుపూసల వెంబడి ఉండే వెడల్పు కన్ను (రా. 7).

ఒగ్గు: ఉ. వొగ్గు: 1. చేప గుడ్లు పెట్టటం (కో. 19). 2. చేప తన పిల్లలను వదలి వెళ్ళిపోవటం (తె. 11).

ఒగ్గురితాళ్ళు: రూ. చూ. ఒగ్గిరతాడు (రా. 4).

ఒగ్గెరతాడు: రూ. చూ. ఒగ్గిరతాడు (రా. 17-19).

ఒగ్గెరముడి: ఉ. వొగ్గెరముడి, వొగ్గెర్ముడి, ఒగ్గెర్ముడి; పర్యా. చూ. ముడి: వలలలో పలుచోట్ల తాడుతో వేసిన మెలికనే ముడి అంటారు. ఈ ముడివల్ల, రెండు కర్రలుగాని రెండు కళ్లుగాని, వలలో ఏవైనా రెండు భాగాలుగాని గట్టిగా ఉంటాయి. ఒకదాని కొకటి అతుకుకొని ఉంటాయి. ఒగ్గెర తాడుకు, ముట్టుతోపెలలో కర్రలకు, వస్తువులుదాచే సంచి మూతికి, తెప్పకు, గాలం కర్రకు; కన్నుకూ-కన్నుకూ; వలతాడుకు మరొకటి కలపటానికి, సింగితం తోకవద్ద, ఎత్తిలివద్ద చివరకు వలకన్ను ఏర్పడటానికి ముడులు వేస్తారు (తె. 29).

ఒగ్గెర్తాడు: రూ. చూ. ఒగ్గిరతాడు (తె. 28).

ఒంక: ఉ. వంక, వొంక: వాగుకంటే సన్నపాటినీళ్ళు పారెడు నీటిప్రవాహం. వంకరటింకరగా ప్రవహించే నదులు. వీటిలో చేపలు దొరుకుతాయి (రా. 12, 21).

ఒంకెం: ఉ. వొంకెం; పర్యా. చూ. ఉగ్గం: బుట్టకు మూతి దగ్గర పట్టుకొనటానికి కట్టిన (బొద్దులు) ఉండేతాడు. ఆరె నారతో చేస్తారు. తాటాకు బుట్టకు తాటాకుతో చేస్తారు. ఈ తాళ్ళనే ఉగ్గం అంటారు (తె. 37).

ఒంగలి నెత్తలి: పెద్దవలలో హెచ్చుగా పడుతుంది. చిన్నది. అనగా ప్రథమ దశలోనే ఈ చాపను ఒంగలి నెత్తలి అని అంటారు (కో. 44).

ఒంజు: గూబలదగ్గర రెండు ముళ్ళుంటాయి. వెన్నున ముల్లు. పళ్ళు బాగుగా ఉంటాయి. తోక ఎరుపు. మూరపైన పొడవు పెరుగుతుంది (కో. 22)

ఒటేలమాగ: ఉ. వొటేలమాగ; పర్యా. తేటమాగ; చూ. మాగ; మాగజాతిచేప. వెడల్పు చేప. తోక పొడుగు. దీని రంగు తెలుపు. పళ్లుండవు. మూతి రంపంవలె ఉంటుంది. మీసాలు పొడుగు. మూతి తెలుపు (కో. 45).

ఒట్టి: ఉ. వొట్టి: పడవపైన అక్కడక్కడా ఉండే కొయ్యముక్కలు. ఈ ముక్కలకు, తాడుకట్టి కోలలు తగిలిస్తారు (కో. 51).

ఒట్టి చేపలు: ఎండు చేపలు (రా. 33).

ఒట్టు: ఉ. వొట్టు, వట్టు: పడవలో అంచుకు, తన్ను కర్రకు కలిపి బిగించిన కొయ్యమేకులు. ఇవి నాల్గుంటాయి. కోల కర్రకు దీనిని కడతారు (కో. 45, 47, 50, 24, 39).

ఒట్టు కప్పు: ఒట్టు పుల్లలు (కొలకట్టేవి) పెట్టేందుకు తెప్పలో పక్కలనున్న రంధ్రాలు (కో. 45).

ఒట్టు కర్ర: ఉ. వొట్టుకర్ర, వట్టుకర్ర: తెప్ప మొదటి కొయ్యను వీరు 'ఒట్టుకొయ్య' అంటారు. 'బను కర్ర'తో చేస్తారు (కో. 14).

ఒట్టుకాలు: ఉ. వొట్టుకాలు, వట్టుకాలు: వంగు, పై భాగం (కో. 3).

ఒట్టుకోల కర్ర: ఉ. వొట్టుకోలకర్ర, వట్టుకోలకర్ర; చూ. తెడ్డు (కో. 39).

ఒట్టుచెక్క: 'పంగాయి' అనే పరికరానికి ఉన్న కొయ్య, సన్నగా, పొడవుగా ఉండి చివర కొద్ది వంకరగా ఉంటుంది (కో. 3).

ఒట్టుదిమ్మ: పడవ అంచున ఒట్టుపుల్ల పెట్టేందుకు అమర్చిన కొయ్యముక్క (కో. 47).

ఒట్టుబొక్క: ఉ. వొట్టుబొక్క; వట్టుబొక్క: అవరం, నడిగర్ర, వొక్కాలలను పెట్టుకోవటానికి కొట్టిన బెజ్జాలు (కో. 47).

ఒట్రుం: ఉ. వొట్రుం, వట్రుం: చీలలు మొ॥ సామాను తెగగొట్టే ఇనుపముక్క. దీనిని తెగవేయవలసిన దానిపైనుంచి పైన సుత్తెతో కొడితే ఆ వస్తువు సులభంగా తెగుతుంది (కో. 1).

ఒట్టెడుకన్ను: నాపుదొలకన్ను. దీని పరిమాణం వేలు దూరేంత ఉంటుంది. దీన్నే ఒట్టెడు కన్ను అంటారు (కో. 17).

ఒట్టేలు కంత: ఉ. వొట్టేలుకంత, వట్టేలుకంత; కన్ను ఒకవేలు దూరేంత పరిమాణంలో ఉంటుంది. బొందొల కన్ను పరిమాణం ఇంతే (కో. 17).

ఒడదవల: ఉ. వొడదవల, వడదవల: ఇదొక రకం వల. చాలా సన్నగా ఉంటుంది కన్ను. అటూ ఇటూ కర్రలు పాతి వరదకు దీని వేస్తారు. చేపలు సంచిలోనికి వస్తాయి. దీనిలోనికి వచ్చిన చేపలను వీరు చెరువులో పోసి అభివృద్ధి చేస్తారు (తె. 39).

ఒడలుకట్టు: కొడమలో ఆసుదగ్గర వెదురు పుల్లతో చేసిన కట్టు (రా. 30).

ఒడి: ఉ. వొడి, వడ: నీరు ప్రవహించే దిశ (కో. 15, 16; రా. 25).

ఒడిగ: ఉ. వొడిగ, వడిగ; పర్యా. చూ. ఒణగారిచేప; మూరెడు పొడవుంటుంది. ఆకుపచ్చరంగు. 3 రెక్కలు

లుంటాయి. పొలుసుండదు. తోక సన్నగా, గరకుగా ఉంటుంది. చిన్న నోరుంటుంది (కో. 45).

ఒడిగిచెక్క: తెప్పలో అడుగునుంచి మూడో చెక్క (కో. 45).

ఒడివట్టటం: రూ. చూ. ఒడిపెట్టు (కో. 15).

ఒడిబిల్ల: పర్యా. చూ. వడుకుడు బిల్ల: 1. నూలును వడుకుట కుపయోగించే పరికరం. తిప్పుడివలె ఉంటుంది. కొయ్యగాని, ఇత్తడిగానీ దీనికి వాడుతారు. 2. నూలుకు పురిపెట్టే కదురు (తె. 8).

ఒడిమీను: ఉ. వొడిమీను, వడిమీను: పైనుండి తోక వరకు కట్లుంటాయి. ముందర మూడు పళ్లుంటాయి. చేప రంగు తెలుపు. దీని శరీరంమీది కట్లు నలుపు, మూతి పొడుగు (కో. 45).

ఒడుకు: ఉ. వొడుకు: పడవలోపలివైపు మధ్యప్రదేశం (కో. 5).

ఒడుగాలి: ఉత్తరదిశనుంచి వీచేగాలి (కో. 11).

ఒడుగు[1]: బొద్దికింది రెండు రెక్కలకింది చెక్క. కొద్దిగా వంపుతిరిగి ఉంటుంది (కో. 35, 37).

ఒడుగు[2]: ఉ. వొడుగు; చూ. చుక్కొడుగు: 10 అంగుళాల పొడవుంటుంది. మూతి కురుచ. తోక మట్టవలె వెడల్పు. పళ్లుండవు. రెండు రెక్కలుంటాయి. ఈ రెక్కలు పొడవుగా ఉంటాయి (కో. 45).

ఒడుగుపని: చెక్కలు విడిపోకుండా లోపలివైపున కట్టే కొబ్బరితాడు (కో. 45).

ఒడుగుల్లో చెక్క: ఏరువాపక్క చెక్కపై చెక్క. ఈ చెక్కదగ్గరే నావ కొంచెం వంపుతిరుగుతుంది. (కో. 26, 35).

ఒడుచు: పేనుట: తాళ్లు మొదలైనవి పేనటం (కో. 47).

ఒడుచేయు: నీరు ప్రవహించటం (తె. 5).

ఒడుం: చాప రెండో భాగం. పైనుంచి ముర్రా ఒడుం అనే చాప మొదటి భాగం తర్వాత భాగం (కో. 24).

ఒడుమ: గుండ్రంగా పోగుపెట్టిన పురిగల దారం (తె. 30).

ఒడుములు: తెరచాప ముక్కలు. తెరచాపకు ముక్కలు వేసి కడతారు (కో. 53).

ఒడుసుమాగ: చూ. మాగ: మాగజాతిచేప. చిన్న మూతి. తోక ఉంటుంది. చేప మెత్తన. మాంసం రుచి. పసుపు, తెలుపు రంగుల్లో ఉంటాయి (కో. 39, 45).

ఒడేలు: 1. తెరచాప మధ్యలో వేసిన కుట్లు (కో. 45). 2. 1 దట్టవా. సుమారు 20 దట్టవాలయితే ఒక తెరచాప తయారవుతుంది (కో. 34).

ఒడోడే: పర్యా. చూ. ఒక్కరొక్కరే: ఒక్కడే. కొన్ని పర్యాయాలు విసురొాలల్లో ఒంటరిగా చేపలను పట్టుకుంటారు (రా. 34).

ఒడ్డి: సముద్రపు ఒడ్డు (కో. 45).

ఒడ్డివల: రూ. వడ్డివల: బట్టనేసే నూలుతో దీనిని తయారుచేస్తారు. వలకన్ను పరిమాణం 5, 6 అంగుళాలు ఉంటుంది. ముందుభాగంలో గుండ్రని గుండుకు వలకట్టి ఉంటుంది. వల ముందు భాగం తెరచుకున్నట్లు ఉంటుంది. దీని తోకభాగం దట్టంగా, చిక్కగా అల్లుతారు. దీని తాళ్ళతో తూముగండలకు కట్టి చేపలు పడతారు. చందవలు, బంజిరాలు, సొరలు, కాటికిమేను, వాలగచేపలు పడతాయి. ఈ వలను సముద్రంలో వాడుతారు. ఈ వల వాడటానికి ఒక పడవ ఇద్దరు లేక ముగ్గురు మనుష్యులు అవసరం (కో. 6, 38; రా. 23), (చూ. చి. 8).

ఒడ్డీలు: రూ. వడ్డీలు, పర్యా. తివర్లు: 1. చేపలు పట్టేవారు, 2. కాలువలపై రవాణా వ్యాపారంలో పాల్గొనే వాళ్లు (కో. 4, 8, 9, 44, 45).

ఒడ్డు: పర్యా. చూ. కాలువకట్ట: పడవ లాగుతూ కాలువ గట్టుమీద కళాసులు నడిచేదారి (తె. 9, 10, 16, 17, 20, 22, 26, 39).

ఒడ్డుకొమ్ములు: వలను రెండువైపులా ఇద్దరు మనుష్యులు పట్టి లాగేటందుకు అటూ ఇటూ అమర్చిన కొయ్యలు (కో. 50).

ఒడ్డుగడుపులు: 'కొంటొాల'లో పట్టుకుని లాగేందుకు అనువుగా రెండువైపులా రెండు కొయ్యలుంటాయి. ఇవే ఒడ్డుగడుపులు. ముందుగా ఉంటాయి (కో. 54).

ఒడ్డుగాలి: సముద్రపు ఒడ్డునుంచి వీచే పడమటిగాలి (కో. 45).

ఒడ్డుతగలటం: పర్యా. చూ. మెరకపట్టటం: ఇసుకలో పడవ కూరుకుని పోయినపుడు లేదా ఒడ్డు తగిలినప్పుడు ఉపయోగించే పరిభాష (కో. 17).

ఒడ్డుతాడు: 1. కొంటొాలలో ఎల్లడిపైన ఉండేతాడు. 2. వలకు కట్టేతాడు. ఎల్లడికి వేసేతాడు (కో. 33, 39, 54).

ఒడ్డువల[1]: ఉ. వొడ్డొాల, వడ్డొాల; పర్యా. చూ. తాటాకువల: ఇదొారకంవల. పెద్ద కళ్ళుంటాయి. దీనినే 'తాటాకు' వల అంటారు. 50 బారల పొడవుంటుంది. పైన తాడుకు తేలేందుకు బెండ్లు, కింద

బరువుకై రాళ్ళు కడతారు. ఇందులో ఎనిమిది రకాల వలలు ఉన్నాయి. ఈ వలలో కవ్వాలు చేపలు పడతాయి (కో. 46, 47).

ఒడ్డువల[2]: దీనిని తూములకు, నీరుపోర్లి ప్రవహించే సమయంలో ఉపయోగిస్తారు. నీరు వేగంగా ప్రవహించేటప్పుడు పెడితే ఇది ఆ వేగానికి తెరచుకుంటుంది. అప్పుడు చేపలు అందులో చిక్కుకుంటాయి. నీటిగట్టున గూటం పాతి తాడుతో దీనిని కడతారు. పొడవు 36 బారలు ఉంటుంది. వెడల్పు 3 బారలు, 800 కళ్ళు ఉంటుంది. చందవ, సొర్రలు, వంజరాలు, మేనులు పడతాయి. దీనిపై 4 గురు వేటకెళ్తారు. తిల్లతివ్వలు కడతారు. (కో. 37, 38, 45; రా. 24).

ఒడ్డువలపడవ: వొడ్డొలపడవ: చేపలు పట్టటానికి వాడే పడవ. ఎంత లోతుకైనా వెడుతుంది. దీనిలో ముగ్గురు మనుష్యులు ఎక్కవచ్చు. పొడుగు 14 మూరలు. వెడల్పు రెండు మూరలు. ఎత్తు మూరపైన జానెడుంటుంది (కో. 47).

ఒడ్డేం: ఉ. వొడేం, తెరచాప ఒక భాగం (కో. 50).

ఒడ్డోడికావిడి: తెల్లవారుజామున 3 గంటలకు పొడిచే నక్షత్రం (కో. 45).

ఒణగారపార: చూ. పార: పారజాతిచేప. వెన్నుపై చర్మం మృదువుగా ఉంటుంది. నల్లగా ఉంటుంది. సుమారు అడుగు వెడల్పుంటుంది (కో. 50).

ఒణగారిచేప: ఉ. వొణగారిచేప; పర్యా. చూ. ఒడీగ: మూరపొడవున ఆకుపచ్చ రంగులో ఉంటుంది. 3 రెక్కలు ఉంటాయి. పొలుసుండదు. తోక ఉంటుంది. తోక సన్నం. గరుకుగా ఉంటుంది. చిన్ననోరు (కో. 45).

ఒణగారిపార: రూ. చూ. ఒణగారిపార (కో. 51).

ఒణ్ణవల: ఇదొక రకమైనవల. 1000 కన్నులుంటాయి వరసకు. కన్నుపరిమాణం అంగుళమున్నర ఉంటుంది. అవసరాన్నిబట్టి పొడవు పెంచుకోవచ్చు. దీన్ని దారంతో ముడుస్తారు. వలను తేల్చటానికి పైభాగాన ఉండేతాడుకు 25 కట్టలు, వలను ముంచటానికి అడుగుభాగాన 25 రాళ్ళు కడతారు. ఈ వలతో చేపలవేటకు ఒకరు లేక ఇద్దరు వెళతారు (కో. 45).

ఒంటాసుకొడిమి: రూ. చూ. ఒంటాసుకొడిమె (రా. 32).

ఒంటాసుకొడిమె: రూ. ఒంటాసుకొడిమి: ఒకే ఆసుగలకొడిమెను ఒంటాసుకొడిమె అంటారు (రా. 28, 32).

ఒంటి: 60 కన్నులు (కో. 36).

ఒంటికన్నుపావిరం: విసురొల ఒకటే కన్నుంటుంది. పెద్దవి రాపుదారంతో వేస్తారు. వలకు దెబ్బతగులకుండా కాపాడుతుంది (రా. 28).

ఒంటికమ్మి తేలుగడి: ఇవి ఒకరకం గాలం. దీనికి బుడిది ఉండదు (కో. 50).

ఒంటిసొర్రగొరస: చూ. గొరస: గొరస జాతిచేప. ముట్టెపొడవుగా ఉంటుంది. ఒకే పన్నుంటుంది (కో. 38).

ఒంటివాల్లు: ఒక్కళ్ళు. వేటకు ఒక్కరే వెళ్ళి చేపలు పట్టటం(కో. 48).

ఒంటె: ఒక రకంచేప (కో. 46).

ఒండ: రూ. చూ. ఉండ (కో. 9).

ఒత్తుకట్టు: ఉ. వత్తుకట్టు: పూసలతాడుకు మధ్యవేసిన ముడి. పూసలు హత్తుకొనకుండా చేస్తుంది (తె. 41).

ఒద్దు: ఉ. వొద్దు. కొంచెం ఎరుపు. తోక ముద్దుగా ఉంటుంది. పెద్దది (రా. 30).

ఒద్దెపుల్లలు: ఊతను ఈ పుల్లలతో నిర్మిస్తారు. ఒద్దె' పుల్లలు అడవిలో ఎక్కువగా దొరుకుతాయి (రా. 10).

ఒన: ఉ. వన: వెడల్పుగా ఉండే ఉట్టి లేదా ఊత. కింది భాగాన్ని 'ఒన' అంటారు (కో. 27).

ఒనగిరి: అడుగుపొడవుదాక పెరిగే ఒకరకం చేప, తోక గరుకుగా ఉంటుంది (కో. 4).

ఒరపెట్టు: పురిపెట్టటం (కో. 43).

ఒరిసి: రూ. చూ. వరుస (కో. 54).

ఒరిసింటి అమ్మోరు: ఒక దేవత. అమ్మవారికి మొక్కి, కోళ్ళు గొర్రెపోతులు కోస్తారు. మంగళవారంనాడు కోకలు, ఫలారం పెడతారు. చిన్న ఓడ తయారుచేసి గంగలోవదలి దేవతను పూజిస్తారు. (కో. 54).

ఒరుసొల: రూ. వరిసొల; పర్యా. చూ. మోచేతివల: విసురువలల జాతివల. ఈ వలను 40, 60 నెంబరు నూలుతో అల్లుతారు. దాదాపు 1080 నుంచి 4000 దాకా కన్నులుంటాయి. కన్ను పరిమాణం చిటికెన వేలు మొదలుకొని బెత్తవరకుంటుంది. పోనుపోను కన్నుపరిమాణం పెరుగుతుంది. మోచేతికి తగిలించుకొని విసిరేది కాబట్టి మోచేతివల అని పేరు. వల కిందిభాగాన సీసంతో తయారుచేసిన పూసలు వలను ముంచటానికి వాడుతారు. నదులమీద, కాలువలమీద, చెరువులలో ఈ వలను వాడుతారు, కొల్లేరు

సరస్సులోకూడా వాడుతారు. ఈ వల వాడటానికి ఒక మనిషి సరిపోతాడు. సముద్రంలో నావమీద వెళ్ళి వలను ఒకడు వేస్తాడు. మరొకడు వల తీస్తుంటాడు. ఇందులో రొయ్యలు, కవ్వళ్లు, కణిసెలు, నెరుసులు, బొచ్చెలు, గెండిలు, కసిరాయిలు పడతాయి (కో. 28, 31, 35, 36).

ఒర్దాంపార: మూర పొడవుంటుంది. పచ్చరంగు పొల్సుంటుంది. తెల్లచేప. వెన్నున ఒక ముల్లుంటుంది. 2 చిన్న రెక్కలుంటాయి. కడుపు రెక్క ఉంటుంది. తోక పచ్చది. పారజాతిచేప. విసులొలతో ఒడ్డున పడతారు (కో. 45).

ఒర్రె: చిన్నగా పారే నీరు (తె. 16, 30).

ఒలగింగాలరాల్లు: ఇరగొలకు బరువుకోసం కట్టే రాళ్ళు (కో. 45).

ఒలికిచేప: గజం పొడవు, తెలుపురంగులో సన్నని తోకగల చేప (రా. 25).

ఒలికితట్ట: జానెడు పొడవు చేప. అరచేతి వెడల్పు, కిందిభాగం పల్చన. నల్లగా ఉంటుంది. కొన్ని తెలుపు. కొన్ని నలుపు, తెలుపు రంగులు కలిపి ఉంటాయి. చుట్టూ బొచ్చు ఉంటుంది. నోరు వెడల్పు. కింద పైన ఈకెలుంటాయి (రా. 2, 13, 18, 30).

ఒలిగాలు: ఉ. వొలిగాలు: కొదమకు వేసిన గుండు కట్టెలు. గుండ్రంగా వంచి కొడమకు కడతారు. వీటివల్ల కొడమపుల్లలు విడిపోకుండా ఉంటాయి. కొడమకు గట్టితనం ఆకారం ఇస్తాయి. ఒవి వోయిల కట్టెలు (రా. 35).

ఒలుగు: కొంచెం ఎరుపు. తోక ముద్దగా ఉంటుంది. పెద్దది (రా. 29).

ఒలుచుకొను: చేపలను వలనుంచి తీసికోవటం (కో. 18).

ఒలెందండి: కొడిమపక్కల ఉన్న వెదురుపుల్ల. పుల్లలు విడిపోకుండా కడతారు (తె. 2).

ఒలెం: చేపలబుట్టకు పైన పట్టుకునే తాడు పేరు (తె. 34).

ఒలొరులసయ్యి: వలచుట్టు. ఈ చుట్టుకిందికి పోను పోను వెడల్పవుతాయి. పైకి వచ్చేసరికి వెడల్పు తగ్గుతాయి (కో. 19).

ఒల్లంకి: తెల్లరంగులో మూరపొడవున పెరిగే మంచి నీటి చేప. పక్కల చిన్న రెక్కలుంటాయి. పొలుసుంటుంది. అన్ని కాలాల్లో దొరుకుతుంది. దీని మాంసం వాతంచేస్తుంది (కో. 45).

ఒల్లింకాయ: ఒక రకం చేప (కో. 33).

ఒల్లువు: పడవ పడిదిపక్కన ఉండే చెక్క. చదరంగా ఉండదు (కో. 53).

ఒల్లె: వేలులావుంటుంది తెల్లచేప, గుడ్డు నలుపు (తె. 33).

ఒళవ: రూ. ఒళావ: శరీరం గోధుమరంగులో ఉండి, ఛాతీ వెడల్పుగా ఉండే 'సొర' జాతి చేప. తోక సన్నగా, మూతి కోలగా ఉంటాయి (కో. 39, 45, 47).

ఒళావ: రూ. చూ. ఒళవ (కో. 45, 49).

ఓ

ఓంజావాడ: లేత నీలిరంగులో సన్నగా మూరెడు పొడవుండే ఒక రకం చేప. నోరు పెద్దది. పళ్ళు పెద్దవే (కో. 45).

ఓటు: 1. పెద్దగా పారే నీరు. 2. ఏరును వాగు అంటారు. 3. వడిగల ప్రవాహం. 4. చేపలు గుడ్లు పెట్టే ప్రదేశం (కో. 15, 53).

ఓటుకవురు: 'ముంగాకోల్' అనబడే తెరచాప కట్టిన వెదురుగడకు కట్టిన కొబ్బరితాడు (కో. 1, 3).

ఓటువల: రూ. ఆటువల; చూ. విసురువల: విసురు వలల జాతివల. కన్ను ½" పరిమాణంలో ఉంటుంది. 400 కన్నులుంటాయి. పొడవు 30 నుంచి 33 గజాలదాకా ఉంటుంది. ఇరగొల భాగం వెడల్పాటి కళ్ళు పల్చగా అల్లబడి ఉన్న భాగం. ఈ వలను నీటిలో విసరి నెమ్మదిగా లాగితే చేపలు పడతాయి. ఇనుప లేక సీసం పూసలు కింద కడతారు. కవ్వళ్ళు, రొయ్యలు, కణిసెలు పడతాయి (కో. 39, 52).

ఓట్టు: కెరటంపై ఉన్న ఉబ్బు (కో. 45).

ఓడచందవ: పర్యా. చూ. అటుకోడిచందవ; చూ. చందవ: వెడల్పుగా ఉండి, తెలుపు రంగుపై చుక్కలు కల్గి బంగారు కాంతిగల చందవరకం చేప. శరీరంపై బంకగా ఉంటుంది. దీనినే అటు కోడుచందవ అంటారు (కో. 15).

ఓడతాబేలు: ఉ. వాడతాబేలు, వోడతాబేలు: సుమారు 40 మణుగుల బరువుండే పెద్దతాబేలు, పైబొచ్చె నల్లగా ఉంటుంది. పొట్ట తెలుపు. చిన్న తల. సముద్రంలో ఉంటుంది (కో. 12).

ఓడపల్లెరేవు: చేపలు దొరికే ప్రదేశం (కో. 9).

ఓడబలిజులు: రూ. ఓడబలిజీలు, ఓడబజ్జీలు, వాడ బజ్జీలు, వోడబలీలు: 1. చేపలుపట్టే జాతుల్లో ఒక

జాతివాళ్ళు (కో. 15, 44, 46). 2. పడవలను తయారుచేసేవాళ్లు (కో. 47), 3. చేపలను పట్టడంతో పాటు వ్యవసాయం, వడ్రంగం, తాపీపని మొ॥ పనులుకూడా చేస్తారు (కో. 44).

ఒడబలిజసంఘం: బలిజెలు ఏర్పరచుకున్న సంఘం (కో. 47).

ఒడబలిజీలు: రూ. చూ. ఒడబలిజలు (కో. 15, 44, 46).

ఒడబల్జీలు: రూ. చూ. ఒడబలిజెలు (కో. 20, 26, 39, 43, 45, 53).

ఒడమీద అమ్మోరు: ఒక దేవత (కో. 50).

ఒడముక్కలు: జానెడు పొడవుంటుంది. పళ్ళుం టాయి. తెలుపురంగు (కో. 29).

ఒడరాయి: ఉ. వోడ్రాయి, ఒడ్రాయి: సముద్రంలో ఉన్న పెద్దరాయి (కో. 47).

ఒడవాళ్ళు: చేపలు పట్టేవారు. చేపలు పట్టేవాళ్ళలో గొప్ప కులం వీరిది (కో. 44).

ఒడిచేయు: రంపానికి పదును పెట్టటం (కో. 47).

ఒడీలు: పర్యా. చూ. ఒడబలిజలు; రూ. వాడీలు: పడవ నిర్మించే గౌడజాతివారు. నావలు నడుపుతారు. మరమ్మత్తు చేస్తారు (కో. 38, 47, 54; తె. 41).

ఒడుబోవు: చేపల వేటకు ఒంటరిగా వెళ్ళటం (తె. 3).

ఒడువాళ్ళు: చేపలు పట్టేవారు (కో. 39).

ఒదచేప: ఎరుపురంగు చేప. 1. వీశె బరువుంటుంది. దీని తలలో రాయి ఉంటుంది (కో. 3).

ఒదారమ్మ: ఒక దేవత. ఈమెకు మంగళవారంనాడు పూజ చేస్తారు (కో. 54).

ఒదారి: ఉ. వోదారి; పర్యా. చూ. మిడిమెలక: తుంటాలలో మధ్యవేసిన వలకర్రకు, తాడుకు వేసిన ముడి లేదా మెలిక (కో. 38; తె. 41).

ఒన: సముద్రంలోపల గడ్డలుగా ప్రవహించే నీరు (కో. 45).

ఒపనింగ్ బాల్: లాకు ఒక భాగం. (కో. 34),

ఒపుగొరస: చూ. గొరస; గొరసజాతి చేప (కో. 39).

ఒపయ్యా బడేమట్టు: ఒక రకం చేప (కో. 39).

ఒబిరాయి: జానపొడవు చేప. తెలుపు, గోధుమ రంగుల్లో ఉంటుంది. తోక సన్నగా ఉంటుంది. పొలుసుంటుంది. మూతి పొట్టిగా ఉంటుంది. మీసా లుంటాయి. మాంసం మెత్తన (కో. 15).

ఒమలతాడు: విసురు వలలో వలపై భాగంపై కనపడుతూ ఉండే తాడు (కో. 51).

ఒరచెక్కలు: కూర్చోవటానికి వీలుగా పడవలో అమర్చే ఖరీదైన చెక్కలు (కో. 45).

ఒరచేప: ఈ చేప నాలుగైదు రంగులలో ఉంటుంది (కో. 3).

ఒరం: ఇరగాలలో చందవచేపలు పడే భాగం (కో. 45).

ఒరి: రూ. చూ. ఒరు (కో. 50).

ఒరెగొరస: రూ. చూ. ఒలిగణస (కో. 46).

ఒరు: రూ. ఒరి: అణెం భాగంలో (తెప్ప) పైకిలేచి ఉండే కొమ్మ (కొయ్య). చివరిభాగంలోకూడ ఉంటుంది. పడవ నొక్కేయకుండా బలంగా ఉండేందుకు ఉపయోగిస్తుంది (కో. 38, 45, 47, 50).

ఒర్లు: పడవ పైభాగాన అడ్డంగా బిగించే చెక్కలు. పడవ ముందుభాగాన రెండు, వెనుక భాగాన రెండు ఉంటాయి. వీటిపైన కూర్చొని తెడ్లు లాగుతారు (కో. 47).

ఒల: చేపలలో ఒక రకం (కో. 45).

ఒలగిరి: పర్యా. చూ. ఒలగిరిపాము: చిన్న తలకాయ, సన్నటి తోక కలిగి సుమారు రెండు బారల పొడవున ఉండే నీళ్ళపాములు. శరీరం నల్లగా ఉండి పైన తెలుపు, నలుపు మచ్చలుంటాయి. ఇది కరిస్తే బ్రతుకరు, ప్రమాదం. సముద్రంలో ఉంటుంది. తినరు (కో. 11).

ఒలగిరిటేకి: టెంకి లేదా టేకి జాతి చేపలు. శరీరం పొడవుకంటె వెడల్పు ఎక్కువగా ఉంటుంది. తోక కొరడావలె ఉండి శరీరానికి నాలుగురెట్లు పొడవుంటుంది. తోక మొదలుభాగంలో ఒకటి లేక రెండు 8 అంగుళాల పొడవుగల ముళ్ళుంటాయి. శరీరం పైభాగం మొటిమలు కలిగి, వాటిలో మూడు పెద్ద మొటిమలు గూడా ఉంటాయి. పళ్ళు బల్లల వలె ఉంటాయి. శరీరం సీసం వర్ణంలో ఉంటుంది. తోక మధ్యభాగంనుండి నల్లగ ఉంటుంది. 6 అడు గుల వరకు పెరుగుతుంది. ఎక్కువగా రాళ్ళలోను, లోతు తక్కువ ప్రదేశాల్లోనూ ఉంటాయి. తోక చివర రెండు ముళ్లుంటాయి. బూడిద రంగు కల్గి ఉంటుంది (కో. 4, 39, 44, 45, 54) (చూ. చి. 170).

ఒలగిరిటేకు: రూ. చూ. ఒలగిరిటేకి (కో. 45).

ఒలగిరిపాము: రూ. ఒలగురుపాము; పర్యా. ఒలగిరి: చిన్న తలకాయ, సన్నటి తోక కలిగి, నల్లత్రాచు లాగ ఉండే నీళ్ళపాము. శరీరం నల్లగా ఉండి పైన తెలుపు, నలుపు మచ్చలుంటాయి. ప్రమాదకర

మైనది. ఇది కరిస్తే బ్రతుకరు. సముద్రంలో ఉంటుంది. తినరు (కో. 5, 10, 12, 14, 47).

ఓలవ: రెండడుగుల పొడవువరకు పెరిగే ఒక రకం చేప. బల్లపరుపుగా ఉండే దీని శరీరంమీద ముళ్ళు ఎక్కువగా ఉంటాయి (కో. 44).

ఓలి: ఉ. హోలి; హోళి: 1. హోళీపండుగ. ఆ రోజు రంగులు చల్లుకుంటారు (తె. 20, 25, 27). 2. కట్నం (dowry), పెళ్ళికొడుకువాళ్ళు పెళ్ళి కూతురుకు ఇచ్చే కట్నం (కో. 36, 41).

ఓలిగణస: ఉ. వోలిగనస, వోలిగణస; రూ. ఓలి గొరస; చూ. గొరస: గొరసజాతి చేప. ఒక అడుగు నుంచి 2 అడుగులదాకా పొడవు పెరుగుతుంది. ఎరుపు రంగులో ఉంటుంది. 3 పళ్ళుంటాయి. పైన రెండు, కింద ఒకటి పళ్ళుంటాయి. పొట్టి తోక, బుర్ర పొడవు. చిన్న పొలుసుంటుంది (కో. 45).

ఓలిచేప: ఉ. వోలిచేప: మూడు అడుగుల పొడవు ఉంటుంది. దాదాపు మణుగువరకు బరువుంటుంది. తెలుపురంగు ముళ్ళుంటాయి (రా. 25).

ఓలు: వలతాడుకు కట్టకు కలిపివేసిన ముడి (కో. 31).

ఓలుగుచేకి: ఉ. వోలుగుచేకి: రూ. చూ. ఓలగిరిచేకి (కో. 49).

ఓల్గు: ఉ. వోల్గు, వోల్గ; రూ. చూ. వాలగు (తె. 8, 36).

ఓళగాలం: ఉ. వోళగేలం: ఓళ చేపలుపట్టే గాలం (కో. 47).

ఓళవ: ఉ. వోళవ, ఓలవ, వోలవ, వోళవ; రూ. ఓళావ; పర్యా. పళ్ళచేప, ఓళ్ళచేప: దాదాపు 4 అడుగులవరకు పొడవు పెరుగుతుంది. నీలం రంగు చేప. 4 రెక్కలుంటాయి. పళ్ళుంటాయి. పొలుసుండదు. ఒళ్ళంతా ముళ్ళే. నోరు పొట్టి. తోక వెడల్పు (కో. 45).

ఓళ్ళచేప: ఉ. వోళచేప; పర్యా. చూ. ఓళవ: దాదాపు 4 అడుగుల వరకు పొడవు పెరుగుతుంది. నీలం రంగు చేప. 4 రెక్కలుంటాయి. పళ్ళుంటాయి. పొలుసు ఉండదు. ఒళ్ళంతా ముళ్ళుంటాయి. పొట్టి నోరుంటుంది. వెడల్పైన తోక ఉంటుంది. (కో. 39, 54).

క

కక్కోరు: చేతులకు చివరకట్టిన చెంకాయతాడు. దీనితో తెప్పలకు వలను కట్టారు. ఇవి రెండు చేతులకు రెండుంటాయి (కో. 12).

కక్కు: పర్యా. చూ. ఒగ్గు. చేపగుడ్లు పెట్టడం (తె. 38).

కంక: రూ. చూ. కంకకట్టె (తె. 25).

కంకకట్టె: ఇదొక రకంకట్టె. దీన్ని మొట్టుతోపెల, రొయ్యతోపెల, సన్నతోపెల మొదలైన తోపెల కర్రగా వాడతారు (తె. 21).

కంకణాలు: పెళ్ళిలో పెళ్ళికొడుకుకు, పెళ్ళికూతురుకు కట్టే కంకణాలు (కో. 53).

కంకణాల భోజనం: కంకణాలు కట్టేరోజున చేసే భోజనం (కో. 45).

కంకనాయి: పెద్దపిట్ట. నల్లగా, ఎత్తుగా ఉంటుంది. మెడ, ముక్కు కొంగకువలెనే పొడవు. కాళ్ళు సన్నగా ఎత్తుగా ఉంటాయి. ఇది చేపల్ని తింటుంది (కో. 5).

కంకపుల్లలు: ఒకరకం పుల్లలు. వీటిని 'మావు' తయారుచేయడానికీ, కదురుకామలు తయారుచేయడానికీ వుపయోగిస్తారు (తె 26).

కంకబద్ద: కంకపుల్ల. దీన్ని 'బురుపోల' పైన గుండ్రంగా కడతారు (తె. 21).

కంకాళమ్మోరు: కంకాళ అమ్మవారు; ఒక దేవత (కో. 50).

కంకిరొయ్య: రూ. కంకురొయ్య; చూ. రొయ్య. ఇది రొయ్యలలో పెద్దది. దీనికి రెండు రెక్కలు, ఎనిమిది కాళ్ళువుంటాయి. తలమీద ముళ్ళుంటాయి. చేప లావుగా ఉంటుంది (కో. 26, 28).

కంకురొయ్య: రూ. చూ. కంకిరొయ్య (కో. 16).

కంగు: వల పైభాగంలో బెండ్లు, కింది భాగంలో పూసలు కట్టేతాడు. మొదటి కంగుకు సొరుగులు కన్నులు గుచ్చివుంటాయి. రెండవది పైకంగు (కో. 22, 23, 31, 38, 41).

కంగుతాడు: బ. వ. కంగుతాళ్ళు; పర్యా. చూ. బడుతాడు. వలకు కట్టేతాడు. ఇవి వలకుపైనా, కిందా వుంటాయి. కొన్నిటికి ఒక వైపునే వుంటాయి. జనుపోల కింది భాగంలోనూ, పైభాగంలోనూ వుండేతాడు. పెద్దోల పైభాగాన కట్టే పెద్ద మోకు. ఈ తాటిని యిద్దరు మనుషులు అటూ యిటూ పట్టుకుని చేపల్ని వేటాడతారు (కో. 38); వారడీ (ఎల్లడి) పైనకట్టే వలతాడు (కో. 23), 'జరుగోల'లో పైపైపు బెండ్లు కట్టినతాడు (కో. 33, 36, 38).

కచిలాచేప: తెల్లగా ఉండి వెన్నుమీద ముళ్ళు పురి వుండే యీ చేపకు తోక రెక్కలుంటాయి

(కో. 47).

కచ్చ: ముళ్ళు కలిగివుండే 'ఇంగిలాయి' చేపల్ని పట్టి వుంచే పరికరం (కో. 33).

కచ్చచెక్క: రూ. చూ. కచ్చుచెక్క.

కచ్చపుగాలి: ఉ. కచ్చపగాలి, రూ. చూ. కచ్చింగాలి (కో. 15).

కచ్చాడి: కత్తిలి (తమిళం). తెలుపు రంగులో వెడల్పుగా ఉండే పొట్టి రకంచేప. దీని నోరు తోక చిన్నవి. పొట్టభాగం తెలుపు (కో. 5, 47).

కచ్చిగాలి: రూ. చూ. కచ్చింగాలి (కో. 53).

కచ్చింగాలి: రూ. కచ్చంగాలి, కచ్చపుగాలి, కచ్చాంగాలి, కచ్చిగాలి; పర్యా. కచ్చాం, సొలకంగాలి. 1. శీతగాలికి ఎదురుగా వచ్చేగాలి. ఈ గాలికి తుఫానువస్తుందని వీరి నమ్మకం. 2. దక్షిణ దిశ నుంచి గట్టిగా వీచే కసురుగాలి. 3. ఆగ్నేయ మూలనుంచి వీచేగాలి (కో. 45, 53).

కచ్చిరం: పర్యా. పెద్దపండు కప్పచేప (కో. 34).

కచ్చిరి: రూ. చూ. కచ్చిలి (కో. 49). జ. రూ. దరి—, నల్ల—.

కచ్చిల: రూ. చూ. కచ్చిలి (కో. 9).

కచ్చిలి: రూ. కచ్చిరి. కచ్చిల, కచ్చిళి, కచ్చేలి. తెలుపు, నలుపు, ఎరుపురంగుల్లో, నీళ్ళలోని రాళ్ళ మధ్య నివసించే పెద్దరకం చేప. రెండుమూరల పొడవుదాకా పెరిగే యీ చేపకు పెద్దపొలుసుంటుంది. పెద్దనోరు, వెడల్పైన తోక వుంటాయి (కో. 39, 44, 45). జ. రూ. (చూ. చి. 152). కాలర్— (Umbrina Russelli), తెల్ల— Crokers (Sciaena-Miles).

కచ్చిలిగొరక: శరీరంమీద ముళ్ళులేకుండా నలుపు రంగులో ఉండే ఒకరకం చేప. వెన్నుమీద మాత్రం ఒక ముల్లుంటుంది. పక్కల రెండు రెక్కలు కలిగి, పొట్టిగా ఉండి, వెడల్పైన తోక వుండే దీనికి పళ్ళుండవు. పొలుసుంటుంది (కో. 36, 45).

కచ్చిళి: రూ. చూ. కచ్చిలి (కో. 45).

కచ్చు: వల అల్లికలో కొన్ని కన్నులుండే భాగానికి చిహ్నం (తె. 10).

కచ్చుచెక్క: రూ. కచ్చుచెక్క. 1. పడవలోపలి వెనకభాగంలో కిందివైపు అమర్చిన చిన్నచెక్క (కో. 3). 2. తొట్టిపడవ పై అంచుచెక్క దీన్ని టేకి కర్రతో చేస్తారు (కో. 5).

కచ్చుడుపుల్లు: కచ్చుడు వలపై వుగ్గరితాడును వల తరువాత కొంతదూరం పొడిగించి దానికి రెండు వైపులా కట్టేపుల్ల. నీళ్ళలో ఈ పుల్లలను అటూ యిటూ గుచ్చి వలను నీటిలోనికి జారవిడుస్తారు. వల మడిచి వీటికే చుడతారు (తె. 38).

కచ్చుడువల: ఉ. కచ్చుడొల, కచ్చురొల, కచ్చులొల, కచ్చువల, కచ్చొల. పర్యా. నైలాన్‌వల, బెండ్లొల, సిలుకు పూసలొల, సిల్కొల. ఇది సుమారు డెభై బారలపొడవు, గజం వెడల్పు గలిగి దీర్ఘ చతురస్రాకారంగా ఉంటుంది. వెడల్పులో 16 కళ్ళు, పొడవులో లెక్కలేనన్ని కళ్ళుంటాయి. 16 కళ్ళకు ఒక పూస, 25 కళ్ళకు ఒక కార్కు కడతారు. ఒక్కొక్క కన్ను రెండు వేళ్ళనుంచి 8 వేళ్ళు పెట్టేటంత పరిమాణం కలిగి వుంటుంది. వల పైభాగంలో బెండ్లు కడతారు. పక్కలలో వల నీటిమీద తేలేందుకుగాను 'ఫ్లోట్స్' పెడ్తారు. నైలాన్ దారంతోనూ, సిల్కుదారంతోనూ అల్లుతారు కాబట్టి నైలాన్ వల అనీ, సిల్కొల అనీ, బెండ్లు, పూసలు కడతారు కాబట్టి బెండ్లొల, సిలుకు పూసలొల అనీ అంటారు. సాధారణంగా జిల్లేడు బెండ్లు వాడతారు. వల ఒకటోనెంబరు లేదా రెండోనెంబరు దారాలతో అల్లుతారు. రెండు మూడువేళ్ళ వెడల్పుకళ్ళు కలిగిన ఈ వలలో పుల్లర్లు, పూరం, మొయ్యచేపలు పడతాయి. నాలుగు వేళ్ళసైజు కళ్ళుగల వలలో సిత్తర, గంటె, వాలగచేపలు పడతాయి. అయిదువేళ్ళ దానిలో తెల్లచేపలూ, ఆరువేళ్ళ దానిలో బొచ్చె, మోసు, వాలగ, చేపలు పడతాయి. ఇవిగాక తేడవ, పాపెర, తెల్లపర్కి, మత్తె వొల్లెంక మొదలైన చేపలు కూడ పడతాయి. కలచిన్నసెరుగు గుడ్డిసెరుగు, వొంటిపోసెరుగు, కాసిరెక్కలసెరుగు, బొటేల సెరుగు మొదలైన వలలను 'కచ్చులొల్లు' అని కూడా అంటారు (తె. 23, 33, 34, 37, 40; రా. 31).

కచ్చురొయ్య: ఉ. కచ్చురెయ్య, కచ్రొయ్య. ఇది రమారమి $4\frac{1}{2}$ - $5\frac{1}{2}$ అంగుళాల పొడవుంటుంది. రొయ్య లక్షణాలన్నీ కలిగివుంటుంది. గుడ్లు (చెన) తొలుత నెత్తిమీదనుంచి క్రమంగా అవి పెరుగుతున్నకొద్దీ, పొదుగుదశ సమీపిస్తున్న సమయానికి కడుపుకిందికి దించి పిల్లల్ని చేస్తుంది. ఇది దీని ప్రత్యేకత. దీనికి మీసముంటుంది. చిన్న కాళ్ళు కలిగి తెల్లగ వుంటుంది. తలముందుకు పెరిగినముల్లు, తోక చివర ఒక ముల్లూ వుంటాయి

(కో. 35, 46).

కచ్చురొల: రూ. చూ. కచ్చుదొల (తె. 9, 12).

కచ్చులు: కణుపులున్న కఱ్ఱలను కోసినప్పుడు లోపల బోలులేకుండా గట్టిగా ఉన్నకఱ్ఱలు (కో. 34).

కచ్చులూరికడెమ్మ: ఒక దేవత (కో. 33).

కచ్చులొల: రూ. చూ. కచ్చుడువల (తె. 17, 33, 35; 36; రా. 31).

కచ్చువల: రూ. చూ. కచ్చుడువల (తె. 23, 33, 34).

కచ్చెలి: చేపలుపట్టే ఒక పరికరం. కొడమ, ఊతల వలె వుంటుంది. దీనికి ఆసువుంటుంది. పారే నీటిలో పెట్టి చేపలు పడతారు (రా. 5).

కచ్చేలి: రూ. కచ్చిలి (కో. 50). బహు. కచ్చేళ్ళు. జ. రూ. ఎఱ్ఱ—, నల్ల—, పళ్ల—, బళ్ల—, బుఱ్ఱ—.

కచ్చొలు: రూ. చూ. కచ్చుడువల (తె. 15, 23, 33, 38).

కచ్చువలబద్ద: పర్యా. 'యెదటిపేడు'. వల కన్ను పరిమాణం దీనితో నిర్ణయిస్తారు. మూదేళ్ళాడే దీనిలో భాగాలుండవు. దీనిమీద నెరువుచేస్తుంటారు. కచ్చుదొల కడతారు (తె. 38).

కచ్ఛాం: పర్యా. చూ. కచ్చింగాలి. 1. శీతగాలికి ఎదురుగా వచ్చేగాలి. ఈ గాలికి తుఫానువస్తుందని వీరి నమ్మకం. 2. దక్షిణ దిశనుంచి గట్టిగా వీచే కసురుగాలి. 3. ఆగ్నేయ మూలనుంచి వీచే గాలి (కో. 16, 47).

కచ్ఛాంకాత్: తూర్పు దిశనుంచి వీచేగాలి (కో. 3).

కచ్ఛాంగాలి: రూ. చూ. కచ్చింగాలి (కో. 1, 14).

కంచ: పర్యా. చూ. గురిజె. 3 అంగుళాలనుంచి 8 అంగుళాలపొడవూ, అంగుళంనుంచి 3 అంగుళాల వెడల్పూ, 2 నుంచి నాలుగంగుళాల ఎత్తూవుండే యీ చేపమూతి వెడల్పుగా, మాలపంకిడిగాడీవలె గుండ్రంగా ఉంటుంది. వెన్నుమీద, పక్కలకింద, చెంపలవద్ద రెండేసి ఈకెలుంటాయి. వెన్నుమీద, అడుగునవుండే ఈకెలు చివరిదాకా వుంటాయి. మీసాలుండవు. ముల్లుండదు. ఆకారం కొఱ్ఱమట్ట లాగా ఉంటుంది. అయితే దానికంటె చిన్నది. తోక జల్లిగా ఉంటుంది. పొట్టుండదు. పొట్టులాగా చిన్నచిన్న చుక్కలుంటాయి. నలుపు రంగులో ఉంటుంది. ఇవి ఎక్కువగా దొరుకుతాయి. పిల్లల్ని చేసి పెంచుతాయి (తె. 38).

కంచాలఈకు: ఉ: కంచాఈకి. రెండు మీసాలు కలిగి, మూతి తొండంలాగా ఉండే యీ చేప ఈకిజాతి చేపకు చెందింది (కో. 39, 54).

కంచిక: పర్యా. కంచికదిబ్బ. సముద్రపుటొడ్డున ఎత్తుగా ఉండే ఇసుకదిబ్బ; కంచికిసుక (కో. 50, 53, 54).

కంచికదిబ్బ: పర్యా. చూ. కంచిక (కో. 54).

కంచికిసక: సముద్రపుటొడ్డున వుండే ఇసుక (కో. 54).

కంచిపక్షి: తెలుపు, నలుపు, పసుపు రంగుల్లో ఉండే యీ పక్షి నీళ్ళమీద ఎగురుతూ నీళ్ళల్లోదూరి చేపను పడుతుంది (రా. 21).

కంచుగుల్ల: పైన గోపీరంగులో పొడుగాటి గుల్ల ఉంది. లోపల నత్త వుంటుంది. దీని మాంసంతింటారు (కో. 45).

కంచుబొంతు: ఒక రకంచేప (కో. 39).

కంచెకొడద: కొడదజాతికి చెందిన ఈ చేప నల్లగా, మూరెడు పొడవునవుండి మచ్చలు కలిగి వుంటుంది (రా. 25).

కంచెలు: పర్యా. జగ్గిరి. ఆరు అంగుళాలదాకా పొడవు పెరిగే ఒక రకం నలుపురంగు చేపలు (తె. 3).

కటకంపార: రూ. కటంపార. పసుపు తెలుపు వర్ణం కలిగివుండే యీ చేప పారజాతికి చెందినది. దీనికి తోకమీద గాడిగా ఉంటుంది (కో. 6,7).

కటంపార: రూ. చూ. కటకంపార (కో. 11).

కటమేపుట్టు: లేత ఎరుపురంగులో, సుమారు మూరెడు పొడవు పెరిగే యీచేప లావుగా ఉంటుంది (కో. 45).

కటారుమోసు: పర్యా. చూ. కఱ్ఱమోసు. ఇది మోసు జాతిచేప. చిన్నపొలుసు కలిగి తెల్లగా సన్నగా, పొడవుగా ఉంటుంది (కో. 18).

కట్ట: (లు): రూ. కట్న (లు). నీటిలో వలను తేల్చే సాధనం. కత్తిమందు చెట్టువెన్ను లేదా తిల్లకఱ్రలతో కట్టలు తయారుచేస్తారు. జాడిదచెట్టు కఱ్రలు, దేవదారి చెట్టుకొయ్యలు, చిల్లకొయ్యలు, పునుక్కఱ్రలు, సెమిడిగట్ట కొయ్యలతో కూడ తయారు చేస్తారు (కో. 10 - 12, 14, 22, 24, 31, 40, 45, 47, 50, 54). తాడుతో పీతలగూడుకు కట్టలు కడతారు. ఇది మునిగితే పీతలుగూడులో చిక్కినట్టు గుర్తు (కో. 47, 54). గుబాయినుంచి వచ్చే తోక లాంటిభాగం. ఈ భాగంలోని కన్నులు గుబాయి కన్నుల కంటె పెద్దవిగా ఉంటాయి (కో. 1). (చూ. చి. 28).

కట్టచేప: తెలుపురంగులో సుమారు జానెడు పొడవు పెరిగే పొట్టిరకం చేప. మూతి వెడల్పుగా ఉంటుంది

(కో. 15, 34, 36).

కట్టజెల్ల: ఉ. కట్టిజెల్ల. రూ.చూ. జెల్ల (కో.39, 45,50).

కట్టజోలు: వలకు ఎక్కువగా కట్టలు కడితే కట్టజోలు అంటారు (కో. 53).

కట్టటూకి: కట్టల రంధ్రాల్లో దూర్చి వలకు కట్టేదారం (కో. 14).

కట్టడం: వలపొరెం. వెడల్పుకన్ను కలిగివుంటుంది. వల చినుగుపట్టకుండా కాపాడుతుంది (కో. 15).

కట్టతాడు: పీతలగూడలో కొబ్బరికట్టి కట్టినతాడు. దీని పొడవు సుమారు 25 మూరలుంటుంది. గూడు నీటి అడుగున వుంటుంది. కట్టపైనె తేలుతుంటుంది. కట్ట మునిగితే పీతల గూడులో పీతలు చిక్కుకున్నట్లు గుర్తు (కో. 38, 47).

కట్టతూము: వల తేలేందుకు కట్టే కట్టలకు వుండే రంధ్రం. దారాన్ని ఈ రంధ్రంలో నుంచి దూర్చు తారు (కో. 39).

కట్టమయిశమ్మ: 1.ఈమె ఒక దేవత. ఒక బండరాయికి కుంకుమ బొట్లు పెట్టి, తీపివంట, కల్లు, నాలుగు పెద్ద చేపలు పెట్టి వూదుబత్తీలు వెలిగించి దేవతకు నివే దిస్తారు. గొర్రెముఖంకడిగి, పసుపుకుంకుమలు పెట్టి నైవేద్యంగా పెట్టినకల్లును గొర్రెనోట్లోపోసి, దాని చెవులుపట్టి పైకి లేవనెత్తి మొక్కుతారు. గొర్రెవూగు తుంది. అలావూగితేనే దేవత పలికినట్లు లెక్క. అప్పుడాగొర్రెను దేవతకు బలియిచ్చి ఆ ప్రసా దాన్ని అందరూ పంచుకుంటారు. ఒక మట్టిపళ్ళెంలో దీపంబెట్టి పసుపుకుంకుమలు రాసి, అత్తరు కొబ్బరి కాయపెట్టి నీళ్ళలో విడుస్తారు. రాత్రిపూ టఒంటరిగా తిరుగుతారు, గాలి (రోగం) తగులకుండా కాపాడ మని దేవతకు మొక్కుకుంటారు (తె. 25). 2. చెరువులో నాలుగు మాసాలు చేపలు పట్టుకున్న తర్వాత అక్కడ గట్టుమీద ఒక గొర్రెను బలియిచ్చి. ఆ ప్రసాదాన్ని పంచుకుంటారు. గట్టుదేవర యెర్రెమ్మ పేరు మీద ఒక కోడిని విడుస్తారు. చేప లకు కరువు, మనుషులకు రోగాలు రాకుండా యిట్లా చేసారు (తె. 29).

కట్టవలు: సముద్రంలోని నీళ్ళు కాలవలలాగా లోపలనే ప్రవహించడం (కో. 38).

కట్టాకురాయి: ముళ్ళు తక్కువగా ఉండే ఆకురాయి జాతి తెల్లరంగు చేప (కో. 36).

కట్టిచేప: సుమారు నాలుగున్నర అంగుళాల పొడవూ, ఒక అంగుళం వెడల్పూ వుండే తెలుపురంగు చేప. విసనకర్ర ఆకారంలో ఉండే దీని తోకమీద రెక్కలు వుంటాయి. వెన్నుమీద ఒక ముల్లుంటుంది (కో. 31).

కట్టినెరుసు: ఇది సన్నగా పొడవుగా ఉంటే మోసుజాతి చేప. చిన్న పొలుసు వుంటుంది (కో. 27).

కట్టిమొయ్య: పొట్టిగా, పొట్టతెల్లగా ఉండే ఒకరకం చేప (తె. 23).

కట్టు: బ.వ. కట్లు, పర్యా. గుండు. వలలో అవసరమై నచోట్ల కట్టే కట్టు. ఈ కట్టుకు నూలుతాడు, పాల తీగచుట్టు, నల్లతీగె (అడవితీగె), నులకతాడు, ఏపె నార, కొడిమెపుల్లలు, వూడపాలెతీగె, మొదలయినవి కట్టడానికి వాడతారు. ఈ కట్లు వలలోని అన్ని భాగాలలో కనిపిస్తాయి. కవురికి అమర్చి పుల్లలను కట్టడానికి కొడంలో వెదురుపుల్లలను కలిపేచోట, ఊదుపుల్లలను కలపడానికి, తిరికి, దోనెకు గూడలకు మధ్యన అడ్డకట్లు, తెప్పకు చేపలబుట్ట మూతికి, మావుకు మొదటి రెండు భాగాల్లో అడ్డంగా కట్టడానికి, తోపెల వెదురుకర్రలు కలిసినచోట, వూతకుఅడుగున ఎత్తిలికి, ఎత్తిలికట్టెలకు కలిపేచోట, కత్తావకి, రేకుకు కలిపేచోట, కాకెదురుకొయ్యలు దిండుకు కట్టుటకు మొదలయిన చోట్ల ఈ కట్లుకన్పిస్తాయి. (కో. 1, 22; 27, 38, 40, 46; తె. 4, 6, 9, 10, 12, 14, 18, 23, 27, 29; 34, 35, 37-40; రా. 1, 2, 6, 10, 11, 19, 24, 27, 31, 32, 34).

కట్టుఈనె: ఇది బుంగపైభాగాన వుంటుంది. బుంగ మూతికి రెండువైపులా అటొకటి, ఇటొకటి వుంటుంది. ఇందులో గుండా బుంగతాడును దూర్చు తారు. దీనిని తాటాకు ఈనెతోచేస్తారు (కో. 23).

కట్టుకర్ర: 1. త్రాసులాంటిది. దీనికి చివరగుడ్డ వుంటుంది. ఆ గుడ్డలో చేపలుపోసి, ఈ కర్ర చివర వుండే కొక్కెనికి ఆ మూట తగిలించి చేపలు తూచుతారు. దీనితో తూచిన మొత్తం బరువు 2 మణుగులుగా లెక్కిస్తారు (కో. 4). 2. సరుగుడు కొయ్యలు. ఏటిలో వీటిని పాతిపెట్టి వలను వీటికి కడతారు (కో. 4, 24).

కట్టుకవురు: కొండవలలో కిందివైపు వుండే జనపనార తాడు లేక కలబందతాడు (కో. 5).

కట్టుకిందకట్టుకునేతాడు: జనపనారతో చేసినతాడు. వలచుట్టూ వుంటుంది (కో. 23).

కట్టుగోడలు: తెప్ప కొమ్మలను విడివిడిగా ఉన్నవాటిని వేటకి వెళ్ళేటప్పుడు కలిపికట్టి తెప్పగా తయారు చేయడానికి గంటివలె చెక్కుతారు. ఆ గంటిలో

కట్టినతాడు నిలిచిపోయి ఎటువైపుకు కదలదు (కో. 54).

కట్టుతాడు: రూ. కట్టుతాడు పడవ, తెప్పలకు పంగాయిని కలిపి బిగించేతాడు. ఇది పంగాయికే అమర్చబడివుంటుంది (కో. 3).

కట్టుదాడు: రూ. చూ. కట్టుతాడు. 1. పడవలను ఆపినపుడు కట్టేతాడు (కో. 22), 2. పడవచెక్కల్ని బిగించేతాడు (కో. 45).

కట్టుదూద: చేపలు పట్టే సాధనం. ఇందులో జెల్లలు, రొయ్యలు మొదలైన చిన్నచేపలు పడతాయి. దీన్ని నీటికి అడ్డంగా కడతారు. పాటువడికి వెళ్ళేచేపలు ఇందులో ఉన్న కండ్లలో చిక్కుకుంటాయి. బయటికి రావడానికి మొప్పలు పట్టుకుంటాయి. ముందుకు వెళ్ళడానికి చేపమధ్య భాగం ఇందులో పట్టదు. ఆ విధంగా చేపలు కట్టుదూదలో ఇరుక్కుంటాయి (కో. 14, 24).

కట్టుదూదతాడు: వలకు కట్టినతాడు (కో. 14).

కట్టుపెండి: కొడమలో పుట్లలు విడిపోకుండా బిగించిన కొయ్యకట్ట (రా. 23).

కట్టుముడి: గేలంముల్లు కట్టినతాడు (రా. 1).

కట్టులోకఱ్ఱ: గోదావరి నదిలో వలలు కట్టేందుకై పాతిన కొయ్యలు, ఇవి కొబ్బరి మానులు (కో. 31).

కట్టువల: ఇందులో కట్టాల, కట్టుదూద అని రెండు భాగాలుంటాయి. కట్టాలను నీటిమట్టానికి కఱ్ఱలకు కడతారు. దీనికి వెడల్పు కళ్ళుంటాయి. కట్టుదూదను మరి రెండు కఱ్ఱలకు కట్టాలపైన కడతారు. నీటిపైభాగంలో వెళ్లే చేపలు కట్టాలనుంచి తప్పించుకోవడానికి పైకి ఎగిరినపుడు కట్టుదూదలో చిక్కుకుంటాయి (కో. 14).

కట్టువలతాడు: కట్టాలపైన కట్టబడిన జనపనార తాడు (కో. 14).

కట్టువెళ్ళి: నాలుగుదిశలలో ప్రకాశించే నాలుగు పెద్ద నక్షత్రాలు (కో. 3).

కట్టె¹: పర్యా. కొయ్య. దండి, పిడి. వలల వినియోగానికి వుపయోగించే కఱ్ఱ. పలురకాలుగా ఉపయోగపడుతుంది. పలురీతులుగా ఉంటుంది. తోపెలకు కట్టడానికి, వలలు ఎండవేయడానికి, కప్పెగేలానికి కట్టడానికి, మొఱ్ఱగేలానికి కట్టడానికి, లోతు నీళ్ళలో చేపలు పట్టడానికి, ఊతగా వాడటానికి, దాదిని గాలంతాడు కట్టడానికి, దామెర గాలానికి కట్టడానికి మొదలైన వాటిలో కఱ్ఱను వాడతారు. పెద్దగేలానికి వేసేకఱ్ఱ లావుగానూ, బలంగానూ, చిన్న గేలానికి వేసే కఱ్ఱ సన్నగానూ వుంటుంది (తె. 1, 3, 5, 6, 8, 14, 16; 17, 21-24, 35; రా. 9, 31, 35).

కట్టె²: త్రాసుకఱ్ఱ. తక్కెడలో ఉపయోగించే కఱ్ఱ. దీనికి సిబ్బులు వేలాడుకడతారు (తె. 17, 28; రా. 15).

కట్టెకవురు: కూనొలలో తల కడుపుకు కట్టే టెంకాయ తాడు (కో. 5).

కట్టెకొడిపె: ఉ. కట్టెగొడిపె. ఒకటి రెండంగుళాలు పొడవుండే యీ చేప లావుగా, తెల్లగా వుంటుంది. దీని మూతి గుండ్రంగా, చిన్నదిగా ఉంటుంది. మట్టతోక కలిగిన యీ చేప కొడిపెజాతికి చెందింది. పొలుసు వుంటుంది (తె. 13, 28).

కట్టెకొల్స: ఉ. కట్టెకోల్స. Catla. sp. పర్యా. చూ. ముక్కుపరక. సుమారు ఆరు అంగుళాల పొడవు పెరిగే తెల్లటిచేప. వీపు బూడిదరంగులో ఉంటుంది. సుమారు 70 కేజీల బరువు తూగుతుంది. తల వెడల్పుగా ఉండి, ముక్కుమీద పల్చటి చర్మం కలిగివుంటుంది. పైపెదవి వుండదు. కింద మొద్దుగా ఉంటుంది. గుదంరెక్క చిన్నది. పక్కరెక్క పూర్తిగా ఉండి తోకరెక్క వరకూ వుంటుంది. రెక్కలు నల్లగా ఉంటాయి. నదులలో మంచినీటి చెరువులలో నదీముఖద్వారాల్లో, ఉప్పునీటిలోనూ దొరుకుతుంది. చాల చురుకుగా ఉండి వలనుంచి దూకి తప్పించుకోగలదు. మొండి చేప. నత్తల్ని, నాచును తింటుంది (తె. 23).

కట్టెగాలం: ఒక పొడవైన కఱ్ఱకు, చివరనుంచి నాలుగైదంగుళాల దూరంలో తాడుకట్టి, తాడు చివరన ఒక బెండు కట్టి, మరికొంత దూరంలో పాస్కగట్టి పాస్కకు గాలం కడతారు. అదే కట్టెగాలం (తె. 16).

కట్టెతక్కెడ: కఱ్ఱతో తయారుచేయబడి దండెం కలిగిన త్రాసు (తె. 9).

కట్టెతట్టి: త్రాసు (తె. 7).

కట్టెతాడు: సింగితవలను, కట్టెలను కలిపి కట్టేతాడు (రా. 31).

కట్టెనాచు: ఇదొకరకం నాచుమొక్క (తె. 23).

కట్నె(లు): రూ. చూ. కట్ట (రా. 18).

కట్నార: వలకు, పూసలకు కట్టిన తాడు. (కో. 39).

కట్ల: రూ. చూ. కట్లా (కో. 20).

కట్లకోనేవ: రూ. చూ. కట్లా. కట్లాజాతికి చెందిన ఒక రకం చేప (కో. 39).

కట్లపాము: గోధుమరంగులో ఉండే మచ్చల పాము (తె. 40).

కట్లమీదతొక్కు: చేపలను గట్లమీద ఎండవేయడం (కో. 18).

కట్లరొయ్య: ఉ. కట్లురెయ్య. ఎర్రగా ఉండి 'కట్ల'ను పోలివుండే చేప. తోక కత్తెర లాగా ఉంటుంది (కో. 39, 45).

కట్లా Catla: : (ఉర్దూ). రాతిచేప. పెద్దపొట్టను గల్గి తెలుపురంగులో ఉండే బొచ్చెచేప. తోక వెడల్పుగా ఉండే ఈ చేపలు ఎప్పుడూ దొరుకుతాయి (తె. 14). ఎరుపురంగు రాతి చేప (కో. 36), బొచ్చెజాతి చేప (కో. 41, 45; తె. 14).

కట్లాబొచ్చె: బొచ్చెజాతి చేప (కో. 41, 45; తె. 14, 23).

కడ: ఎండిన చేపల్ని నిలవ వుంచడాని కుపకరించే కుండ (తె. 18).

కడకవురు: కడకు కట్టబడే పెంకాయతాడు (కో. 5).

కడగొమ్మ: పర్యా. చూ. మరవ, ఉ. కడగొమ్ము. చెరువుల నుంచి పంటపొలాలకు నీళ్ళు పారేటందుకు ఏర్పరిచిన తూములు. రాళ్ళతో వీటిని కడతారు. వీటివద్ద కొడములు బెగించి చేపలు పడతారు (రా. 28).

కడవరాయ: నలుపురంగులో మూరెడు నుంచి రెండు మూరల వరకూ పెరిగే చేప (కో. 4, 6).

కడవలతేకి: రూ. చూ. కరవల తేకి (కో. 45).

కడవోరం: వల (ఇరగాల) ముందరి భాగం (కో. 47).

కడాలు: రూ. చూ. కడెం. తూరు మెదలైన చేపలు పట్టే సాధనాలకు వేసిన గుండ్లు (రా. 32).

కడిచేప: ఒక రకం చేప. దీని మాంసాన్ని పథ్యాని కుపయోగిస్తారు (కో. 36)

కడిజెల్ల: రూ. జెల్ల. చిన్నరకం చేప. చాల అరుదుగా లభిస్తాయి. సుమారు ఎడెనిమిదంగుళాల పొడవుంటుంది. రెండు పక్కముల్లులు ఒక వెన్నుముల్లు ఉంటాయి. రెండు మీసాలుంటాయి. పైభాగం నలుపు. కింది భాగం తెలుపు. తల వెనుక రెండు రెక్కలు, వెన్నుమీద ఒక రెక్క, తోక రెక్క వుంటాయి (కో. 50, 51, 52, 54).

కడిదేలు: దీని శరీరం నల్లగా ఉంటుంది. సుమారు అడుగు పొడవుపెరిగే చేప (కో. 36).

కడిబింద: బ్రౌన్‌రంగులో ఉండే ఒక రకం చేప (కో. 45).

కడిం: రూ. కడేం, కడిమి, కడిమె, కడియ. 1. లంగరుకు పైనవుండే ఇనుపరింగు. దీనికి తాడు లేక గొలుసుకట్టి లంగరుపైకి లేపేటందుకు, కిందికి దించేటందుకు ఉపయోగిస్తారు (కో. 16). పర్యా. చూ. కప్పీ. 2. తెరచాప మానుకు, చాప లాగే టందుకు అమర్చిన కప్పీ (కో. 5, 22, 38; రా. 18).

కడింగుడ్డ: ఇసుగొలపైన వుండే 'కడిం' కు, వలకు కలిపి అల్లిన గుడ్డ (కో. 13).

కడిమి: రూ. చూ. కడిం (కో. 21).

కడిమె: రూ. చూ. కడిం (కో. 21).

కడియ: రూ. చూ. కడిం (కో. 16).

కడియాలు: జాలర్లు కాళ్ళకూ చేతులకూ ధరించే ఆభరణాలు (కో. 34).

కడిస: చేపలకు ఎరగా గాలానికి గుచ్చబడే చిన్నరకం చేప (కో. 53).

కడీలు: పర్యా. చూ. అవరం. పడవవెనుక భాగంలో చుక్కానిని అమర్చేచోటు (కో. 3).

కడుపు: పర్యా. పొట్ట, బొత్త. వల మధ్యలో అమర్చిన వెదురు కొయ్య. తెప్ప లోపలిభాగం (కో. 1, 3, 45, 50, 52, 54; తె. 6, 10, 12, 14, 15, 17, 18–23, 29, 39, 41; రా. 13, 14, 17, 19, 21, 24).

కడుపుగెరి: చేప కడుపుకింది రెక్కలు (రా. 22).

కడుపుగొరస: గొరసజాతి చేప, మూరెడు పొడవున వుండే యీ చేప పసుపురంగులో ఉంటుంది. పొలుసు చిన్నది. వెన్నుమీద ముల్లు కలిగివుండే యీ చేప తోక వెడల్పు. గాలానికీ ఇరుగొల లోనూ చేప పడుతుంది (కో. 45, 49).

కడుంపరిగ: సుమారు ఎనిమిది తొమ్మిది అంగుళాల పొడవు పెరిగే యీ చేప బల్లపరపుగా ఉంటుంది. వెన్నుమీద ముల్లు కలిగి, శరీరమంతా పెంకుల లాగా పేర్చబడిన పొలుసులతో నిండివుంటుంది. పక్కరెక్కలు, తోక చివరి రెక్కలు కలిగివుంటుంది (కో. 51).

కడుము(లు): పర్యా. గండిపరిగలు. తెలుపురంగులో అరడుగు పొడవున, నాలుగంగుళాల వెడల్పున పెరిగే చేప (కో. 42). తెలుపు రంగులో బల్లపరుపుగా జానెడు పొడవు పెరిగే చేప, సుమారు నాలుగంగుళాల వెడల్పు వుంటుంది (కో. 40).

కడెం: ఉ. కడేం, బహు. కడేలు, రూ. కడాలు, కడిం, కడిమి, కడియ. 1. ఊతకు కొడిమెకు లోపలివైపున గుండ్రంగా కడియంలాగా పుల్లల బిగింపుకై వేసిన

కట్టె. 2. ఊత పై భాగంలో చేతితో పట్టుకునే చోట వుండే గుండు. 3, తూరు మొదలైన చేపలు పట్టే సాధనాలకు వేసిన గుండు. 4. చేపల్ని వుంచే వల బుట్ట మూతిపై భాగాన గుండ్రంగా ఉండే భాగం. ఇసురాల పై భాగంలో గుండ్రంగా చక్రంలాగా ఉంటుంది. 5. సింగితంలో చేప తప్పించుకొని పోకుండా వుండేందుకై ఆసుదగ్గర గుండ్రంగా అమర్చిన కొయ్య. ఈ కడెంవల్ల సింగితానికి గట్టితనం వస్తుంది, 6. కొడిమెకు ముందు భాగంలో ఆకారం కోసం అమర్చిన గుండ్రని కొయ్య. 7. చిక్కంపైన గుండ్రటి భాగం. 8. నావలో చాపలేపేటందుకు కొయ్యకు అమర్చిన గుండ్రని ఇనుపరింగు (తె. 3, 40; రా. 29, 31, 32).

కడెమ్మ: ఒక దేవత. చేపలవేటకు వెళ్ళినపుడు ఈమెను పూజించి నమస్కరిస్తారు (రా. 12).

కడెల్లా: చర్మమంతా (కో. 45).

కడేకట్టు కవురు: తెప్ప వెనుకభాగాలను కొబ్బరి తాడుతో గట్టిగా కడతారు. 'కడే' అంటే వెనుక అని అర్థం: వెనుక కట్టే టెంకాయనార కట్టుతాడు (కో. 1).

కడేమారం: తెప్ప వెనుక భాగం (కో. 1).

కడేల్‌పడవు: పర్యా. చూ. అవరం. పడవ వెనుక భాగంలో చుక్కాని అమర్చేచోటు (కో. 1).

కడేలు: రూ. చూ. కడెం. (రా, 31).

కడేలుకవురు: తెరచాప కొయ్య పడిపోకుండా పడవ వెనుక భాగంలో కట్టిన కొబ్బరితాళ్ళు (కో. 3).

కడ్డీ: కదురుకాడ. దీనికి కింది భాగంలో బిళ్ళ, పై భాగంలో కొంకి వుంటాయి (తె. 40), లంగరు పై భాగంలో పొడవుగా ఉండే ఇనుపకడ్డీ (కో. 16).

కడ్తాల: విసురాలజాతి వల. మొయ్య, పీతలు, సొర చేపలు పట్టేవల ఇరువురి సహాయంతో పడతారు (కో. 1).

కణగారిపార(లు): రూ. చూ. కరగడబార. దళసరిగా గుండ్రంగా తెల్లటిరంగులో వెడల్పుగా ఉండే యీ చేపలు పారజాతికి చెందినవి (కో. 39, 54).

కణిసె: ఉ. కణస; కనస, కనిసె. పర్యా. చూ. బురద చేపలు. గొరస జాతి బురదచేప. సుమారు నాలు గంగుళాల పొడవున, సన్నపొట్టు గలిగి ఎరుపు నలుపు రంగుల్లో ఉంటుంది. దీనికి ముల్లుంటుంది (కో. 36, 39, 46, 49, 53; తె. 29).

కణుగు(లు): రూ. చూ. కనుగు, పర్యా. గెండి. తెలుపు లేక ఎరుపు రంగుల్లో మూడున్నర అంగుళాలదాకా పొడవు పెరిగి, వెడల్పుగా ఉండే పొట్టిరకం చేప (రా. 2).

కణుపుకర్ర: కుంటొలకు అడ్డంగా రెండు వైపులు కలపడానికి వుపయోగించే చిన్నకర్ర. వల రెండు వైపులా దీని రెండు చివరలు చేర్చి ముడివేస్తారు (కో. 45).

కణుపురాయి: కణుపుకర్ర దగ్గర కట్టేరాయి (కో. 45).

కణుపులు: కుంటొల మధ్యభాగంలో వల కుప్పబడి పోకుండా అమర్చిన వెదురు కర్రలు (కో. 45).

కణుముతోకసొర: సొరజాతి చేప. దీని చర్మం నలుపు (కో. 39).

కణ్ణంగాయ: తుళ్ళుచేప ఆకారంలో ఉండే ఒకరకం చేప (కో. 16).

కణ్ణాకట్టు: దోనె పైభాగంలో చాపకట్టేకొయ్య (కో. 16).

కంటముడిపట్టి: స్త్రీలు కంఠం (మెడ) చుట్టూ ధరించే గొలుసు (కో. 45).

కంటరాయి: సుమారు మూరెడు పొడువుదాకా పెరిగే తెలుపురంగు చేప (రా. 21).

కంట్లం: పర్యా. చూ. మొప్పలు. చేప చెంపలకింది లేదా లోపలిభాగం. ఎరుపురంగులో ఉంటుంది. ఊపిరిపీల్చే అవయవం (తె. 26).

కంఠముడిపట్టిడి: రూ. చూ. కంటముడి పట్టి (కో.43)

కండబాయి: శరీరం మీద మచ్చలు కలిగిన పొడవైన చేప (కో. 14), జ. రూ. కాళ్ళ —, బీపి —, బోకి —.

కండసుక్క: తెలుపురంగులో ఉండే చిన్నరకం చేప (కో. 7).

కండెలవల: రూ. కండెలొల. కండెలువల, కండెవొల, కండ్లెవల, కంవొల, కండ్లొల, కెండివల, కెండెలొల. పర్యా. కొరమేన్లవల. సుమారు 60 నుంచి 70 బారల పొడవు, 15 నుంచి 20 మూరల వెడల్పు వుంటుంది. పూర్వం జనపనారతో అల్లేవారు. ప్రస్తుతం నూలు లేదా నైలాన్‌దారంతో అలుతున్నారు. వల నీళ్ళల్లో మునగడానికి అర్ధశేరు రాళ్ళు కడతారు. వల కళ్ళు 1½ అంగుళాల చతురస్రంలో ఉంటాయి. పైభాగంలో బెండ్లు కడతారు. వలకు రెండు పక్కల కట్టెల కడతారు. మధ్యలో వల కొట్టుకొని పోకుండా ఈ కట్టెలు సహకరిస్తాయి. దాదాపు అన్నిటి కంటె పెద్దవల. 5 కంతల కొక కట్టె కడతారు (కట్టె-ముల్లు). మూడుకళ్ళు వదలి ఒక ఊస విడిచిపెడతారు. చేపలు పూసలలోనే

పడతాయి. ఇసురోల, కచ్చులోల లాగే అల్లుతారు. జనపోల, పెద్దోలతో పోలిక కలిగి వుంటుంది (కో. 2, 4, 17; రా. 9, 10, 16, 21, 25-27, 35). (చూ. చి. 10).

కండెవోల: రూ. చూ. కండెలవల (రా. 16).

కండోల: రూ. చూ. కండెలవల (రా. 2, 10, 17, 18).

కండ్ర: వలకన్ను (తె. 24-29),

కండ్రవల: రూ. కాండ్రెవల, కాండ్రోల. ఇదొక రకం వల. సిల్కు దారంతో ఈ వల అల్లుతారు. వలకన్ను రెండంగుళాల పరిమాణంలో ఉంటుంది. ఇష్టమున్నన్ని కన్నులు కడతారు. వల నిలువులో మాత్రం 20 కన్నులు కడతారు. వల పైభాగం నీళ్ళలో తేలడానికి వల పైవైపు తాడుకు తుంగబెండ్లు, జిల్లేడుబెండ్లు, రబ్బరుబెండ్లు కడతారు. వేరొక పెద్ద తాడుకు రాయికట్టి వల అడుగుభాగం తాడుకు కడతారు. వల అడుగుభాగం నీళ్ళల్లో మునుగుతుంది. సుమారు శేరునుంచి 4 శేర్ల వరకు బరువు తూగే చేపలు దీనిలో పడతాయి (తె. 14).

కండ్రెలు: ఇదొక రకం వల. వలనీటి మీద తేలడానికి పైభాగంలో బెండ్లు కడతారు. వల అడుగుభాగం నీటిలో మునగడానికి వల అడుగుతాడుకు మట్టి పూసలు కడతారు. దీనిలో పెద్ద చేపలు పడతాయి (తె. 16))

కండ్రోడుగూడ: ఎండ్రకాయలు పట్టే ఒకరకం సాధనం (కో. 53).

కండ్లపిల్లిచెరువు: చేపలు దొరికే ప్రదేశం (తె. 22).

కండ్లవల: పైభాగంలో జిల్లేడుబెండ్లు. కింది భాగంలో మట్టిపూసలు పెట్టి కట్టిన వల. దీర్ఘచతురస్రాకారంలో ఉంటుంది వల (కో. 3); (చూ. చి. 9).

కండ్లు: వలలో ఉండే కంతలు. వలనుబట్టి ఈ కళ్ళు 1,000 నుంచి 10,000 వరకు వుంటాయి (కో. 10, 11).

కండ్లెవల: రూ. చూ. కండెలవల (కో. 4).

కండ్లొడుగు: జానెడు పొడవున, లేతపచ్చరంగులో మెత్తని శరీరాన్ని కలిగిన ఒకరకం చేప. వెన్ను మీద ముల్లు, మూడు రెక్కలు కలిగివుంటుంది. తోక సన్నం. మాంసం ఎక్కువగా ఉంటుంది. మంచి రుచి కలిగిన చేప (కో. 45).

కండ్లోల: రూ. చూ. కండెలవల (కో. 9, తె. 1, రా. 35).

కతిలి: పడవలో తలుపున్న భాగం. తలుపు తీసి సామాను ఇందులో వేస్తారు (కో. 22).

కతుకు: 1. చేప తానుపెట్టిన గుడ్లను, అవి పిల్లలు కావడానికి చప్పరించడం. (తె. 36); 2. ఆడచేప మగచేప కడుపును పొడవడం (తె. 3).

కత్తవ: రూ. చూ. కత్తావ (కో. 15, 45).

కత్తావ: రూ. కత్తావ, కస్తావ; పర్యా చూ. తెడ్డు; తఱాబద్ద. నీటిని వెనుకకు నెడుతూ, పడవను ముందుకు నడపడానికి ఉపయోగించే కొయ్య పరికరం. ముందు భాగం సన్నగా, పొడవుగా, కిందిభాగం వెడల్పుగా ఉంటుంది. సాధారణంగా పడవ పరిమాణాన్నిబట్టి దీని పరిమాణం అధారపడి వుంటుంది (కో. 22, 45); (చూ. చి. 104).

కత్తావరేకు: కత్తావ చివర వెడల్పుగా ఉండే భాగం. ఇది నీటిని తోయడానికి వుపయోగపడుతుంది (కో. 22); తెడ్డు అడుగు భాగం. వెడల్పుగా ఉంటుంది. నీటిని వెనుకకు తోయడానికి ఉపయోగిస్తుంది (కో. 45).

కత్తి: 1. పడవ నిర్మాణ సమయంలో వాడే పరికరం (కో. 4, 9, 15). గొడ్డలి, బాడిత మొదలయిన వాటిల్లో పదునుగా ఉన్న ఇనుపభాగం (కో. 15). నూలును తెంపడానికి వుపయోగించే ఇనుప పరికరం. బెత్తెడు పైన పొడవుంటుంది. వల మరమ్మత్తులో వాడే ఒక పరికరం (కో. 4, 7, 9, 14, 23, 33, 45; తె. 27).

కత్తిగవ్వ: పైన కొంచెం నలుపు లోపల తెలుపురంగులో ఉండే వెడల్పాటి గవ్వ. చెరువుల్లో, మడుగుల్లో ఉంటుంది (రా. 18).

కత్తిపీట: పీటమీద అమర్చబడిన కత్తి; పెద్ద చేపల్ని ముక్కలుగా కోసేటందుకు వుపయోగించే సాధనం (కో. 51).

కత్తిబేడిసి: బేడిసెజాతి చేప (తె. 41).

కత్తిమణికట్ట(లు): పర్యా. చూ. కత్తిమందు పేడు. ఈ కత్తిమందు చెట్టుకొయ్యను వలకట్టెలలో వాడతారు. ఇది తేలికగా ఉండడంవల్ల వల తేలుతుంది (కో. 38).

కత్తిమందుకట్ట: పడవ నిర్మాణానికి వాడే కొయ్య (కో. 20).

కత్తిమందుకట్లు: కత్తిమందు చెట్టుకొమ్మలు. తవుడు చిట్టులో వీటిని వుడకబెట్టి సముద్రంలో నానబెట్టిన తరువాత ఇవి తేలికపడతాయి. వీటిని వలకు పైభాగాన్నే కడతారు. ఇవికూడా వలపైకి తేలడానికే సాయపడతాయి (కో. 46).

కత్తిమందుపేడు: బహు. కత్తిమందు పేళ్లు, పర్యా.

కత్తిమణకట్ట, కత్తిమందుబెండ్లు. ఈ కత్తిమందు చెట్టుపేడుతో వలకట్టలు తయారుచేస్తారు. తేలిక కొయ్య అగుటవలన వల నీటిలో తేలేటందుకే ఈ కొయ్యలను వాడుతారు (కో. 22, 39).

కత్తిమందు బెండ్లు: పర్యా. చూ. కత్తిమందుపేడు. వలతేలేటందుకై, కట్టిన కత్తిమందు చెట్టుకొయ్య. ఈ కొయ్య తేలికగా ఉండడం వలన వల తేలుతుంది (కో. 43).

కత్తిరకాలు: రూ. కత్తెరకాలు. తెరచాపగెడ నిలబెట్టేటందుకుపయోగపడే పడవ భాగం. రెండు కొయ్యలు కలిపి బిగించబడి వుంటాయి. వాటిమధ్య తెరచాప గెడ నిలబెడతారు (కో. 17).

కత్తిరిమాను: తెరచాప మానును నిలబెట్టే రెండు కొయ్యలు (కో. 22).

కత్తిరి సుక్కలు: గుంపుగా, దట్టంగా ఒకేచోటవున్న నక్షత్రాలు (కో. 13, 14).

కత్తెర¹: చిన్నసైజు కత్తెర. నూలు తెంచుకోవడానికి వుపయోగిస్తారు (తె. 25).

కత్తెర²: ఉగాది వెళ్ళిన రెండు నెలలకు వచ్చే కర్తరి (తె. 38).

కత్తెరకాలు: The upright cross pieces of wood in a duly or litter, that connect the bottom with the pole above (Br.). రూ. చూ. కత్తిరకాలు (కో. 5, 16, 22).

కదం: పెద్దొలలో పెద్దపెద్ద కన్నులుండే ప్రదేశం (కో. 49, 54).

కదంకివెళ్ళుట: వలను చుట్టగా చుట్టుకుని వెళ్ళడం (కో. 53).

కదంతాడు: పడవచెక్కల మధ్య కాళీలలో బిగించిన కొబ్బరిపీచుతాడు. త్వరగా చీకిపోదు. పడవలోకి చెక్కల కాళీలనుంచి నీరు రాకుండా దీన్ని పెడతారు (కో. 45).

కదాంపేట: సముద్రంలో చేపలు ఎక్కడున్నదీ కనుక్కోవడానికి వెళ్లేటందుకు అనేమాట. ఈదుకుంటూ వెళ్తారు (కో. 33).

కదిరి¹: రూ. చూ. కదురు (తె. 7, 10, 14).

కదిరి²: రూ. కదురు, బహు. కదుర్లు, కదుళ్ళు, పర్యా. హేష. శరీరం తెలుపు లేక నలుపు రంగులో ఉండి నాలుగు మూరల పొడవు. పైగా, సన్నగా పెరిగి పాము ఆకారంలో ఉండే ఒక రకం చేప. పొట్ట కిందిభాగం తెల్లగా ఉంటుంది. మూతి పచ్చగా సూదిలాగా పొడవుగా ఉండి, చివరి భాగం ఎర్రగా ఉంటుంది. పక్కభాగంలో రెండు రెక్కలో, వెన్ను భాగంలో రెండు రెక్కలూ తెలుపు పసుపు పచ్చ రంగుల్లో ఉంటాయి. తోకభాగం కత్తెరలాగా చీలి వుంటుంది. (కో. 38, 39, 44, 45, 50, 53; రా. 7); జ. రూ. తెల్ల—, తోలి—, దవుటు—, దుండి—, నల్ల—, పాద—, పాం—, బల్ల—, వరిముక్కు—, వంపు—, వాల—.

కదిరి³: చేపలుపెట్టి అమ్ముకునే పరికరం (కో. 45).

కదిరివల: రూ. చూ. కదురొల (కో. 46).

కదిరిబిల్ల: రూ. చూ. కదురుబిల్ల. కదురుకువేసే బిళ్ళ; రాతితోగానీ, రాచ్చిప్ప పెంకుతోగానీ, ఇనుంతో కానీ తయారుచేస్తారు (తె. 10, 16).

కదుడు: రూ. చూ. కదుడు (తె. 39).

కదుర్బిల్ల: రూ. చూ. కదురుబిల్ల (తె. 19).

కదురు¹: రూ. చూ. కదిరి²; జ. రూ. కర్ర—, కోలా—, తెల్ల—, దుండు—, నల్ల—, పాము—, పెద్ద—, బల్ల—, బొండు—, వాల—, సల్లిరు—, సీమ—.

కదురు²: రూ. కదిరి, కదుడు, ఖదురు; పర్యా. ఒడిబిల్ల, కదురుబిల్ల, తిప్పిడి, బిల్ల. నూలుపురి పెట్టేడానికి వాడే సాధనం. దీనికి కిందిభాగంలో సీసం బిళ్ళవుంటుంది. ఈ బిళ్ళను వడికోసం వాడతారు. పైన కామ అనే వెదురుపుల్లకానీ, ఇనుప కడ్డీగానీ వుంటుంది. పుల్లపైన పురిపెట్టే దారం జారిపోకుండా 'కొటుకు' (కొంకి) వేస్తారు (కో. 1, 3, 5-7, 10-13; 15-18, 21-24, 26, 28, 34-36, 38, 39, 47, 49; తె. 2, 3, 12, 16, 26, 29, 31; రా. 3, 6, 13, 18, 31).

కదురుకట్టె: ఎత్తువొల ఎప్పుడు తెరచుకొన్నట్లు వుండటానికై గుండుకు, వలకు కలిపి మధ్య వుంచే వెదురుకట్టె. సింగితంలో వల గుండు మధ్య అమర్చే వెదురుకట్టె (రా. 18).

కదురుకాడ: కదురుకు పైభాగంలో ఉండే వెదురు లేక ఇనుపచువ్వ. కదురుకామ (కో. 21, తె. 33).

కదురుకాంబు: కదురుకామ. ఈ కాడకే నూలుపెట్టి పురిపెడతారు (కో. 5).

కదురుకామ: కదురుకు పైభాగంలో ఉండే పుల్ల లేక ఇనుపచువ్వ (కో. 26, 28; తె. 28).

కదురుపుల్ల: నూలుకు పురిపెట్టే కదురుబద్ద (కో. 29).

కదురుబద్ద: కదురు పైభాగంలో ఉండే ఎదురుబద్ద (కో. 29).

కదురుబిల్ల: ఉ. కదురుబిళ్ళ; రూ. కదిర్బిల్ల,

కదిన్పిల్ల; పర్యా. కదురు, పెంకుడుబిల్ల, బిల్ల. నూలు తాలవడానికి (పురిబెట్టడానికి) వాడేబిళ్ళ. ఇది కదురు కింది భాగంలో ఉంటుంది. రాతితో గానీ, రాచ్చిప్పపెంకుతోగానీ, సీసంతోగానీ దీన్ని తయారుచేస్తారు (కో. 17, 18, 23, 24, 26, 29; తె. 1, 6, 20, 29; రా. 36).

కదురువల: రూ. కదిరవల, కదిరొల, కదురొల; పర్యా. చూ. పలసనొల: విసురువలల జాతివల. 20 నుంచి 40 బారలదాకా పొడవుండి, దాదాపు 30 వరుసలదాకా కళ్ళుంటాయి. వరుసకు 30 కళ్ళుంటాయి. కన్నుపరిమాణం నాలుగంగుళాల దాకా వుంటుంది. ఈవల పైభాగాన మూడు మడ తలుగా అల్లిన నూలుతాడు కడతారు. ఈ తాడుకు 25 నెంబరు నూలు వాడతారు. 40 నెంబరు నూలుతో వలను అల్లుతారు. ఈ వలకు కొయ్యక్రలను గజంగజం దూరంలో కడతారు. వలను మధ్యకు వంచి నీళ్ళను ఒడ్డుకు నెట్టుకుపోతుంటారు. అప్పుడు చేపలన్నీ ఒడ్డుకువస్తాయి. ఇది ఒకరకం. వలను సాయంత్రంపన్ని మరుసటిరోజు ఉదయం చేపలు తీయడం మరోరకం. వలతో పని అయిపోయిన తర్వాత దానిని ఆరవేసి, నూలుతాడు ఒక చివరగా కట్టిన కొయ్యతాడుకు ఈ వలను చుడతారు. ఈ వలలో మారుపు, తమరెట్ట, సవడ, మట్టపిల్ల, చేమ, మొత్తాడి, పరగలు, ఏడిసలు పడతాయి (కో. 47, 49).

కనకదుర్గ (అమ్మ): ఈమె ఒకదేవత. కొత్త తెప్పను, వలలను నీటిలో వదిలేటప్పుడు ఈ దేవతకు పూజలు చేసి పసుపు కుంకుమబొట్లు పెట్టి ఏటపోతులను నరుకుతారు. మఖాత్రైలో ఈ దేవతకు జాతరలుచేస్తారు. కొబ్బరికాయలు కొడతారు. ఏట పోతులను బలియిస్తారు. జాలరులు, యాదవులు వనభోజనానికి అడవికి వెళ్ళి వంటలు చేసుకుని తింటారు (కో. 6, 7, 16, 22).

కనకమహాలక్ష్మమ్మ: ఉ. కనకమాలచ్చిమి. ఒక దేవత. ప్రతి 'కొత్తమాస'కు ఈమెపూజ చేస్తారు (కో. 45).

కనమపండగ: సంక్రాంతి తర్వాతరోజు. కొత్త గుడ్డలు కట్టుకుంటారు. అప్పచ్చులు వండి దేవుడికి నైవేద్యం పెడతారు. పెద్దలకు బొట్టు పెడతారు (కో. 16).

కనవత: ఒకరకం చేప (తె. 41).

కనాదబొంగు: ఒక చెట్టుకొయ్య. తేలికగా ఉండడం వల్ల దీనిని పరుపుతాడు గేలం తేలడానికై కడతారు (తె. 41).

కనిగిచెక్క: విషపుచెక్క. పారుదలలేని నీళ్ళల్లో చల్లితే చేపలు దీనిని తిని చస్తాయి. ఈ మందు చల్లేటప్పుడు నోటికి (వాసన) గుడ్డకట్టుకుని మందు చల్లుతారు (కో. 22).

కనిమింద: రూ. చూ. కలిబింద (కో. 45).

కనిసె: ఉ. కనస; రూ. కణిసె: పర్యా. బురదమట్ట. నల్లగా సుమారు జానెడు పొడవుండే యీ చేప ఒక శేరుదాకా బరువు తూగుతుంది. ఎప్పుడూ బురదలో దాగివుంటుంది. కాబట్టి దీన్ని బురదమట్ట అంటారు. వీటికి ముళ్ళు, మీసాలు వుండవు. దీని శరీరం గుండ్రంగా, తల పల్లంగా పాము తలలాగా పొలుసు లతో కప్పబడి వుంటుంది. తక్కిన శరీరంమీద కూడ పొలుసు వుంటుంది. పెద్ద చేపంలో సూదిగా ఉండే పళ్లు కిందిదౌడలో ఉంటాయి. ఇది నీటిలో గాలిని, బయటిగాలిని పీల్చి బతకగలదు. రెక్కలకు ముళ్ళుండవు. వీపురెక్క, గుదంరెక్క పొడవుగా ఉంటాయి. కిందిరెక్క రొమ్ముస్థానంలో ఉంటుంది. ముందు పక్కరెక్కలు, తోకరెక్కల సహాయంతో భూమిమీద పాకుతుంది. భూమిమీద ఎంతసేపు అయినా బతకగలదు. మంచినీటిలో ఉండే చేపలు శుభ్రంగా రుచిగా ఉంటాయి. బురదలోని చేపలు కొంత వాసనకలిగి వుంటాయి. బావులలో, చెరువు లలో; పంటపొలాలలోకూడ దొరుకుతాయి. ఈ చేపలు చెరువు ఎండిపోయే సమయంలో బురదలో బొరియలు చేసుకుని వుండి, వర్షాలు పడినపుడు పైకి వస్తాయి. నాచు, కప్పలు, చిన్న చేపలు వీటి ఆహారం. ఆడ-మగ చేపలు జీవితాంతం కలిసి వుంటాయి. గుడ్లు పెట్టడానికి ముందు గూడుకట్టి, గుడ్లుపెట్టి అవి పిల్లలయ్యేవరకు ఆడ, మగ చేపలు సంరక్షిస్తాయి. చిన్నకప్పలను ఎరగా గాలానికి గుచ్చి వీటిని పడతారు. నెల్లూరు ప్రాంతంలో ఒకవిధమైన బుట్టతో పడతారు. రెండడుగుల పొడ వుండే బుట్టమూతి 'మట్టచేప' పట్టేటంత వెడల్పుంచి తాటాకుతో అల్లి రాత్రిళ్ళల్లో తక్కువలోతు నీళ్లున్న నాచుగుబురులో పెడతారు. మట్టచేపలు రాత్రిపూట ఆహారంకోసం తిరుగుతూ బుట్టలో పడతాయి. ఈ చేప కడుపు కడుపుతెల్లగా ఉంటుంది (తె. 29).

కనిసెల్లు: పర్యా. చూ. అందరూ కలిసెల్లు. అందరూ కలిసి చేపలు పట్టడానికి వెళ్ళడం (తె. 4).

కనుకురి సన్నపాల: విసురొలకు చెందిన వల. చిన్న

కళ్ళుంటాయి. చిన్న చిన్న చేపలు పడతాయి (తె. 1).

కనుగుచేప: రూ. కణుగు. బాగా పొడవుగా అరడుగు వెడల్పున తెలుపురంగులో ఉండే ఒక రకం చేప. తలకాయ కొంచెం పెద్దదిగా ఉంటుంది. తోక వెడల్పుగా, పంగలకర్ర ఆకారంలో చీలివుంటుంది. గుండ్రంగా ఉండే దీని మూతిమీద రెండు లేక నాలుగు మీసాలుంటాయి. వీపు రెక్క చిన్నదిగా ఉండి కిందిరెక్కకు వెనుకభాగంలో ఉంటుంది. గుదం రెక్కకూడ చిన్నదే. పక్కగీత కొన్నింటికి పూర్తిగానూ, కొన్నింటికి సగంవరకూ వుంటుంది. పెదిమలు మొద్దుగా ఉండే దీనికి పొలుసువుంటుంది. శరీరంమీదేకాకుండా మాంసంలోకూడ ముళ్లుంటాయి. మంచినీటి చెరువుల్లోనూ, నదుల్లోనూ ఉండే యీ చేపలు నాచును, విత్తనాలను వరిమొక్కలను మంచినీటి పీతలను, వానపాములను, నత్తలను తింటాయి (కో. 45; తె. 3, 5, 6, 14, 23-25, 27, 28, 32; రా. 24, 25, 27, 35).

కనుగువల: రూ. కనుగువల. కనుగుచేపలు పడే కండెలొల జాతివల. పైన బెండ్లు కడతారు. చిన్న వలలకు కింద పూసలు కడతారు. 4 వేళ్ళు దూరే టంత కన్ను పరిమాణం వుంటుంది. చిత్రలు, కనుగులు పడతాయి. సాయంత్రం వలవేసి మరలా ఉదయంపూట తీస్తారు (తె. 6; రా. 22).

కనుపు: కొంటొలకు కట్టే వెదురుకర్ర (కో. 46).

కనుపుకర్రలు: దట్టపొల మధ్యన అమర్చిన వెదురు కర్రలు, కొలపొల మధ్యలో వేసే కొయ్యలు (కో. 24, 43); వల కుప్పపడకుండా మధ్య అమర్చిన వెదురు కొయ్యలు, వలకు మధ్య అక్కడక్కడ అమర్చిన కర్రలు (కో. 16, 47); పక్కదేవువలకు మూలల్లో కట్టిన చిన్న కర్రలు (కో. 16, 24, 31 43, 47).

కనుమ: తెల్లగా ఉండే ఒకరకం చేప (కో. 52).

కను మసగలు: సాయంత్రం చీకటిపడే వేళ (కో.38).

కనుమాయ: రూ. చూ. కనువాయి (కో. 6).

కనుమాయి చేప: ఒక రకంచేప. మీద పొడవైన చిప్ప ఉంటుంది (కో. 43).

కనుమొరవ: ఉ. కన్నుమొరవ. వెన్నున నలుపు, పక్కల తెలుపురంగు కలిగిన యీ చేప మొరవ జాతికి చెందినది. దీని ఖరీదు ఒక అణా (కో. 39, 45, 46, 50, 54).

కనువాయి: రూ. కనుమాయ. తమి. కన్నుకాయ. వెన్నుమీద పెంకు లాగా వుండి, వెడల్పుగా ఉండే యీ చేప మూతిమీద మీసాలుంటాయి. తోక సన్నగా ఉండే దీనికి ముళ్ళుండవు (కో. 5).

కనెం: సుమారు రెండుమూరల పొడవు జానెడు వెడల్పువుండే యీ చేప మూతి పొడవుగా ఉంటుంది. వెన్నుమీద వెడల్పయిన రెక్క వుంటుంది. తల మీద కళ్ళుండే దీని తోక వెడల్పుగా ఉంటుంది (తె. 16).

కనక్క: దామెరతాడును కట్టడానికి వుపయోగించే కర్ర ముక్క; గోడకు దగ్గరగా పాతి వలలను ఎండ వేడానికి వుపయోగించే కర్రముక్క (తె. 20, 21).

కనక్కట్టె: రొయల్తోపెల, తర్మడ్తోపెల కుపయోగించే కర్ర (తె. 20, 21).

కనక్కపుల్ల: పర్యా. చూ. మేదరపుల్ల. వీటితో 'దూడ' అనే చేపల్ని పట్టే పరికరాన్ని తయారు చేస్తారు (తె. 21).

కనక్కబద్ద: ఉ. కనక్కబద్ది. గుంటొల మొదట్లో చుట్టూ కట్టిన కర్రబద్ద; దామెరతాడుకు మొదట్లో కట్టబడిన కర్రపుల్ల, పూసొలను మడిని పెట్టడానికి కట్టిన కర్రబద్ద (తె. 20, 21).

కన్న: రూ. చూ. కన్నం; పర్యా. కన్ను (తె. 20).

కన్నం: రూ. కన్న; బుంగలోనికి గాలి తగిలేటందుకు గాను అడుగున ఏర్పాటుచేసిన చిన్న ఖాళీ (కో. 4, తె. 20); వలకన్ను, వలచిరుగు, చింకి (కో. 41; తె, 20).

కన్నమాయ: పొడవుగా పెరిగే ఒకరకం చేప (కో. 7).

కన్నాలు: పొలంగట్లకుండే బొరియలు. వీటిల్లో చేపలు, పీతలు వుంటాయి (కో. 48).

కన్నింగ: రూ. కన్నెంగ. పెద్దగాపెరిగే ఒకరకం చేప (కో. 39, 45, 51).

కన్నింగాయ: తెలుపురంగులో వెడల్పుగా ఉండే చేప (కో. 23).

కన్నిర: వలలో ఒక కన్ను తెగినభాగం (కో. 45).

కన్ను: రూ. చూ. కనుగు (తె. 23, 27, 28).

కన్ను: రూ. కన్న, కన్నం, కన్నె కల్లు (బహు.) లేక కళ్ళు; పర్యా. వలకన్ను, కంత, డోలె. వల కన్ను. పోగుకు పోగుకు మధ్యవచ్చే ఖాళీ. నాలుగు వైపులా దారాలుంటాయి. చతురస్రంగా ఉంటుంది. పోగును నాలుగు మెలికలువేస్తారు. కన్నులోనుంచి చేప దూరిపోనంత పరిమాణంలో కన్నువుంటుంది. వలనుబట్టి వీటి సంఖ్యవుంటుంది (కో. 7, 15, 19-21, 26, 28, 31, 34, 35, 40, 45, 50-52;

తె. 6, 10, 11, 14, 16, 18, 22, 30, 32, 33, 35-37).

కన్నుకట్టుట: వల చిరిగినపుడు మళ్ళీ కళ్ళను కట్టడం (కో. 42).

కన్నుపరక: వెడల్పుగా, తెల్లగా ఉండే యీ చేప పరకజాతి చేప. శరీరంమీద ముళ్ళు మీసాలు, చుక్కలు వుండవు. ఎక్కువగా చెరువుల్లో దొరకుతుంది (తె. 1).

కన్నె: రూ. చూ. కన్ను, వలకన్ను (తె. 10, 14, 16).

కన్నెకారావు: పర్యా. చూ. చీకటి (తె. 16). చేపలు బాగా పడేసమయం, జాలరులు చేపల వేటనుంచి తిరిగివచ్చే వేళ (తె. 16).

కన్నెంగ: రూ. చూ. కన్నింగ (కో. 34, 39).

కన్నెవంశం: వాల్మీకి కులంలో ఇదొకవంశం; వీరిని కన్నెగోత్రికులు అంటారు (కో. 41).

కన్లేడి: పర్యా. చూ. సుక్ర. చేపలుతినే ఒకరకం పక్షి. దీని ముక్కు ఎర్రగా, కాళ్ళు సన్నగా ఉంటాయి. ఎప్పుడూ 'ఉత్తుత్తి వుత్తుత్తి' అని అరుస్తూ వుంటుంది. పెద్ద పెద్ద జంతువుల్ని, కుందేళ్ళనూ, కన్నులు పొడిచి గుడ్డిగా అవి తచ్చాడుతుంటే వాటిని పొడిచి పొడిచి తింటాయి. చేపల్ని వేటాడతాయి (కో. 19, 22).

కంత(లు): పర్యా. చూ. కన్ను. 1. కొడమలో చేపలు దూరే మార్గం. వీటి లోపల అసులుంటాయి. 2. వల చినిగిన భాగం. 3. పోగుకూ పోగుకూ మధ్య వచ్చే ఖాళీ. నాలుగువైపులా దారాలుంటాయి. చతురస్రంగా ఉంటుంది. పోగును నాలుగు మెలికలు వేస్తారు. ఈ కన్ను చేపలు పట్టడానికి వీలుగా వలకు తీస్తారు. వలలనుబట్టి వీటి సంఖ్య వుంటుంది. (కో. 17; తె. 40; రా. 21).

కంతతాడు: రూ. చూ. కంతదార (రా. 21).

కంతదారం: కొండలలో పూసలు కూర్చే దారం (రా. 21).

కంతె: గిడిసాల భాగం (కో. 16).

కందికర్ర: దీనితో వలబెండ్లు తయారుచేస్తారు (కో. 42).

కందిరొయ్య: అంగుళంనుంచి రెండంగుళాల పొడవు పెరిగే యీ చేప మూతికి మీసాలుంటాయి. రెండు చిన్నకాళ్ళుంటాయి (కో. 51).

కందురమ్మ: పర్యా. చూ. కనకదుర్గమ్మ. ఈమె ఒక దేవత. ఈ దేవతకు పొంగళ్ళు వండి నైవేద్యం పెడతారు. మఖకార్తెలో ఈమెకు జాతర చేస్తారు. ఏటపోతులు నరకుతారు. కొబ్బరికాయలు కొడతారు. జాలరులు యాదవులు వనభోజనానికి అడవికివెళ్ళి వంటలు చేసుకుని తింటారు. కొత్త తెప్పనుగానీ, వలనుగానీ నీటిలో వదిలేటప్పుడు పసుపుబొట్లు పెట్టి ఈ దేవతకు మొక్కుకుని యేటను కోస్తారు. ఇది వీరి ఆచారం (కో. 6).

కందూరు: ఏప్రియల్ మాసంలో పల్లెకార్లు బెజవాడ ప్రాంతంలో చేసుకునే ఉత్సవం. ఏటను తెచ్చి నాగులమీరాకు బలియిస్తారు. పలావ ఇస్తారు. ఆ సమయంలో కళాసులకి విందుచేస్తారు. ఇది వీరి ఆచారం (కో. 22).

కప్ప[1]: (Tetrodon Oblongus; Tetrodon patoca) రూ. కప్పకూరవ; శరీరం ముదురు గోధుమరంగులో ఉండి వీపుమీద నల్లని చారలు, మచ్చలు కలిగివుండే ఒక జాతి చేప. వీటికి పైదవడలో రెండు, కింది దవడలో రెండు పారల లాగా పళ్ళుంటాయి. వీపురెక్క ఒక్కటేవుండి చాల వెనుకభాగంలో గుదంరెక్కకు పైన వుంటుంది. శరీరం కురచగా ఉంటుంది. కొన్ని గాలిని గొంతులో బంధించి గాలిబుడగలాగా గొంతును ఉబ్బినట్లు చేస్తాయి. వీపు రెక్కకు ముళ్ళుండవు. కిందిరెక్క వుండదు. కాని ముందురెక్క పక్కరెక్కలుంటాయి. కొన్నిటికి కడుపుభాగంలోనూ, కొన్నిటికి శరీరమంతా ముళ్ళుంటాయి. మూతి చిన్నదిగా ఉండి, పక్షిముక్కులాగా ఉంటుంది. ఒడ్డున పడవేసినపుడు కప్పలాగా ధ్వనిచేస్తుంది. ఎక్కువగా పేదవాళ్ళు వీటిని తింటారు. అజీర్తి చేస్తుందని అందరూ తినరు. కొన్ని విషాన్ని కలిగి వుంటాయి. వీటిని ఆత్మహత్యకు ఉపయోగిస్తారు. సముద్రంలో, ఉప్పుటేర్లలో, కొన్ని మంచినీటిలోనూ దొరకుతాయి (కో. 14; తె. 8).

కప్ప[2]: చేపల ఆహారంగా వీటిని వాడతారు. కప్పపిల్లల్ని చేపల ఎరగా చేపలవేటలో ఉపయోగిస్తారు (కో. 4, 6, 9, 51; తె. 3. 6, 8-11, 14, 15, 19, 21-24, 26, 29, 30, 32, 35, 36).

కప్పకూరవ: (Tetrodon Lunaris) రూ. చూ. కప్ప.

కప్పగవ్వలు: పర్యా. చూ. కప్పసిప్పలు; చేపలతో సహజీవనంచేసే ఒక జలచరం. దీని చర్మం తాబేలు చర్మంలాగా ఉంటుంది. మూతి శంకు ఆకారంలో పెద్దదిగా ఉంటుంది. లోపలి పురుగు పెద్దదైనే తర్వాత బొచ్చెను విడిచి వెళ్ళిపోతుంది. పురుగు

బతికినంతకాలం నీళ్ళలోనే వుంటుంది. పురుగుచస్తే గుల్లపెంకులాగా తయారవుతుంది. దీనితో కుండలు మొదలయినవి గీక్కుంటారు (తె. 3).

కప్పగాలం: కప్పగేలం; ఒక లావుపాటి కర్రకు పొడవైన లావుదారం కడతారు. దారానికి బెండు కట్టి గాలానికి కప్పను ఎరగా గుచ్చుతారు. నీటి ఒడ్డున నిలబడి గాలాన్ని నీటిలోవిసిరి చేపల్ని పడతారు (తె. 14, 22, 33; రా. 21).

కప్పజెల్ల: ఉ. కప్పజల్ల. మూతి లావుగా, కడుపు పెద్దదిగా కలిగి పొట్ట పచ్చరంగులో ఉండే యీ చేపతల కప్పతలలాగా ఉంటుంది (కో. 15, 39, 44-46).

కప్పలు: చేపలకు ఒకరకం ఆహారం (కో. 45; రా. 36).

కప్పసిప్పలు: పర్యా. చూ. కప్పగవ్వలు. చేపలతో సహజీవనంచేసే యితర జలచరం. దీని చర్మం తాబేలు చర్మంలాగా ఉంటుంది. మూతి శంకు ఆకారంలో పెద్దదిగా ఉంటుంది. లోపలి పురుగు పెద్దదైన తరువాత బొచ్చెనువిడిచి వెళ్ళిపోతుంది. పురుగు బతికినంతకాలం నీళ్ళల్లోనే ఉంటుంది. పురుగు చస్తే గుల్లపెంకులాగా తయారవుతుంది. దీనితో కుండలు మొ॥నవి గీక్కుంటారు (తె. 1 రా. 28, 33, 36).

కప్పి: మాలుగు కర్రకుకట్టి అల్లే వలగుడ్డ (రా. 20).

కప్పితాడు: రూ. చూ. కుప్పితాడు (రా. 20).

కప్పిరి: పడవలకు రంగుపూసే కుంచె (కో, 24). (చూ. చి. 128).

కప్పీ: పర్యా. కడిం, గిలక, 1. తెరచాపమానుకు, చాప లాగేటందుకు అమర్చిన కప్పీ. దీనిని ఇనుముతో లేక కొయ్యతో తయారు చేస్తారు (కో. 3, 22, 24, 38); ఆరెతాళ్ళకు వున్న కొయ్య కప్పీ (కో. 5).

కప్పు: 1. మావు పైభాగం (కో. 40); బెంద పైభాగం (కో. 42); ఆణెం భాగంలో 'అండలకు' కట్టు నిలవడానికి వేసేది. ఇంలో నాలుగు కర్రలుంటే రెండు, ఐదుకర్రలుంటే మూడు అండలుంటాయి. ఇది లేసుగా ఉంటుంది (కో. 7).

కప్పుగుల్ల: గుండ్రంగా ఉండే గుల్ల (కో. 54).

కప్పుడువల: 20 నెంబరు నూలుతో అల్లుతారు. అడుగున చుట్టూ ఇనుపపూస వేస్తారు. వలంతా కన్నులుంటాయి. కన్నుపరిమాణం రెండేళ్ళ వెడల్పు వుంటుంది. విసురొాల లాంటిదే. విసురొాలకు మీద తాళ్ళుంటాయి. దీనికి పుండవు. బొద్దు దగ్గర ముడి వేసుకుని వలను బాగా లోతునీళ్ళలో పరుస్తారు చేపల వలలో తగులగానే చుట్టు చుట్టి బయటక లాక్కుని వస్తారు (కో. 17).

కప్పులెట్టు: కొయ్యను చెక్కడం (కో. 22),

కప్టేన్: పడవలోని పనివారి యజమాని (కో. 50) ఇం. కేప్టన్ (Captain).

కబడ్దార్: ఓడ ఎగుపతి దిగుమతి సందర్భంలో 'జాగ్రత్త' అని చేసే హెచ్చరిక (కో. 38).

కమద: పర్యా. ఇంద్రజిత్తు. రాళ్ళ సందుల్లో ఉండే చేప. శరీరం మీద మూడుముళ్ళు, వెన్నుమీద కింది భాగంలో రెక్కలు మూతిమీద ఆరు మీసాల ఉంటాయి (కో. 50).

కమాగుబుట్ట: తాటాకుతో తయారు చేయబడ్డ బుట్ట ఈ బుట్టకు తాటాకు మధ్యగడితో ఉగ్గం చేస్తారు ఈ బుట్టతో చేపలు తెచ్చుకుంటారు (తె. 38).

కమాన్: ఉండొాలలో పైభాగంలో వలకు వంచి కట్టి వెదురు కట్టె. దీనికే వలను కడతారు. దీనివల్ల వల ముందు భాగం తెరచుకుని చేపలు దానిలోనికి పోవే టందుకు వీలు కలుగుతుంది (తె. 21).

కమాను: చెరువుకు కట్టిన ఆనకట్ట (రా. 34).

కమ్మ: పరా. కాపు, నోరుగల దేవతలు (కో. 27).

కమ్మకార: కార జాతి చేప. ఈ కమ్మకార, ముళ్ళకార చేపలకు నాలుగు పక్కల ముళ్ళుంటాయి (కో. 44)

కమ్మగుల్ల: కింద వెడల్పుగా, మూతి దగ్గర సన్నగ ఉండే చేపలబుట్ట. తాటాకుతో వీటిని అల్లుతారు వీటిలో అన్నిరకాల చేతలు తెస్తారు (తె. 19, 26) (చూ. చి. 71).

కమ్మరేకు: తాటాకు (కో. 49).

కమ్మలబుట్ట: పట్టిన చేపల్ని వుంచుకునే ఒక రక తాటాకు బుట్ట (తె. 36).

కమ్మలినేత: తాటాకులతో చేపలబుట్టకు అల్లిన అల్లి (తె. 8).

కమ్మి: పర్యా. చూ. కొంకి. 1. కదురుకమ్మి, కదు పైభాగంలో నూలుచుట్టే భాగం. చివరగొాడుగు కట్టె లాగా వంగి వుంటుంది. ఈ కొంకివల్ల నూలు త్వ గా విడిపోదు; 2. గాలం వంపు; 3. జాలరు టోపీలలో ఉండే యినుపకమ్మి. వంకరగా గాల ముల్లులాగా ఉంటుంది (కో. 16, 26, 31, 50 54; రా. 3).

కమ్ముతగులు: గోదావరికి కొత్తగావచ్చి బురదనీర చేరడం (కో. 34).

కమ్ములు: మగవాళ్ళు ధరించే చెవిపోగులు (కో. 47).

కమ్మెలు: జాలరి స్త్రీ ముక్కున ధరించే పోగులు (కో. 39).

కంబడి: కన్నులు పెచ్చులు రావడానికి వేసే సాధనం (కో. 37).

కంబంసెరువు: కంబందగ్గర వుండే చెరువు. ఈ చెరువులో చేపలు దండిగా దొరుకుతాయి (రా. 36).

కయల: రూ. చూ. కయిలవల. గిడసాల (తోకవల) మొదటిభాగం (కో. 36).

కయలసుట్టు: గిడసాల (తోకవల)లో కయల అనే భాగం తర్వాతిసుట్టు (కో. 36).

కయిలము: రూ. కయల, గిడసాలలో తాటిమేకల్లు తర్వాతిభాగం కొద్దిగా చిక్కగా అల్లిన కన్నులుండే భాగం. ఇందులో రొయ్యలు పడతాయి (కో. 24); పెదివాలలో నోవల తర్వాతి భాగం (కో. 5).

కయిలు: చెక్కల్ని బిగగొట్టే ఇనుప పరికరం. మేకు ఆకారంలో ఉంటుంది (కో. 16).

కయ్య: బురద (కో. 27).

కయ్యాలగుల్ల: ముళ్ళు కలిగి తెల్లగా ఉండే గుల్ల (కో. 53).

కర(లు): రూ. చూ. కర్ర. రావనొలకు వేసిన కర్రలు. ఇవి మూడు వుంటాయి. త్రిభుజాకారంలో కడతారు (తె. 14).

కరకటతాడు: రూ. చూ. కరగడతాడు (కో. 17, 32,).

కరకట్టుగులివింద: చేప చిన్నది. తెల్లగా ఉంటుంది. వీపునముల్లు, వెన్నున పచ్చచార వుంటుంది. పొలుసు కలిగివుంటుంది. తోక చిన్నది (కో. 45).

కరకడ్తాడు: రూ. చూ. కరగడతాడు (తె. 41).

కరకట్టు: సముద్రం లోపలినుంచి వచ్చే వాడి (కో. 49); కెరటం తెప్పను పక్కకు లాగడం (కో. 54).

కరకాయగుల్ల: ఉ. కరకాయిగుల్ల. పైన తెల్లగా, లోపల ఎర్రగా, ఉండే కరకాయలాంటి ఒకరకం గుల్ల. మీద గీరలుంటాయి. రెండు గుల్లలు కలిసి వుంటాయి (కో, 7, 12).

కరగడతాడు: రూ. కరకటతాడు, కరకట్టుతాడు, కరకడ్తాడు, కర్కట్టుతాడు; పర్యా. సందాడ. కళాసీలు గట్టు మీద నడుస్తూ పడవను లాగేటందు కుపయోగించే జనపనార తాడు (కో. 5, 34, 35).

కరగడబార: ఉ. కరగడిపార, కరగాడిపార; రూ. కణగారిపార, కరగానిపార, కలగడపార. చాల పెద్దచేప. రెండు రెక్కలు జానెడు పొడవున వుండి, సన్నగా ఉంటాయి. తోక పచ్చగా వెడల్పుగా, గురుకుగా ఉంటుంది. నోరు వెడల్పు. చిన్న పొలుసు వుంటుంది. దీని ఖరీదు 15 నుంచి 20 రూ.ల వరకు వుంటుంది. తోక వెడల్పుగా, పొడవు తక్కువగా ఉండి రెండు ముళ్ళు కలిగివుంటుంది (కో. 45, 46).

కరగడి: రూ. కరగాడి. తెలుపు రంగులో చాల వెడల్పుగా ఉండే ఒకరకం చేప (కో. 48).

కరగవల: తెలుపు రంగులో నాలుగు అంగుళాల పొడవున రెండంగుళాల వెడల్పు ఉండేచేప (కో. 45).

కరగాడి: రూ. చూ. కరగడి (కో. 45).

కరగానిపార: రూ. చూ. కరగడబార (కో. 45).

కరటక్క: పర్యా. చూ. టక్కి(2). కర్రతో చేయబడిన సుత్తి. పడవకుచుట్టూ కట్టిన రెల్లుగడ్డి కట్టను దిట్టపనంకోసం కొట్టడాని కుపయోగించే పరికరం (కో. 47).

కరణిపార: పారజాతిచేప. నల్లగా ఉండే యీ చేప ఎత్తుగా ఉంటుంది. తోక దగ్గర కత్తిలాగా ఉంటుంది. ముళ్ళుండవు (కో. 50).

కరంతి: **(Diagramma sp.)**. తెలుపు, పసుపు లేత బూడిదరంగులో రెండు అడుగులదాకా పొడవు పెరిగే సముద్రపు చేప. పెదిములు మందంగా ఉండి వెనుకకు మడవబడివుంటాయి. మొప్ప చివరలు రంపంగా, తోకరెక్క విసనకర్రలాగా ఉంటాయి. రెండు వీపురెక్కలు కలిసివుంటాయి. గుదం రెక్కకు మూడు ముళ్ళువుంటాయి. గంజాం ప్రాంతంలో దొరుకుతాయి. మంచి రుచిగల చేప (కో. 15) (చూ. చి. 133).

కరమటాకొనుసావాడ: సావాడజాతిచేప. సుమారు అరమూరెడు పొడవున, రెండువేళ్ళ వెడల్పున వుండే యీ చేపనోరు వెడల్పు. చేప నీలిరంగులో ఉంటుంది (కో. 45).

కరమటావ: అల (Wave), 'కరమటావ (అల) అణిగిపోద్ది' అనడం వాడుక (కో. 45).

కరవగొడ్డు: పర్యా. కవరాగ; సముద్రపుటొడ్డు (కో. 15).

కరవలచేకి: ఉ. కరవలచేకు; రూ. కడవలచేకి; పర్యా. గుమ్మడిచేకి. ఒకరకం చేకిజాతి చేప. సుమారు బారెడుపొడవున, నల్లగా, గొడుగులాగా, వెడల్పుగా ఉండి సన్నటితోక కలిగివుంటుంది. పొలుసుండదు. పళ్ళుంటాయి. చిగుళ్ళగట్టి. ఈ జాతి చేపల్ని ఇరుగొలలతో పడతారు. చేప ఖరీదు

7 నుంచి 8 రూ.ల వరకు వుంటుంది (కో. 39, 54).

కరవాక: ఉ. కరవాకు, కరవాగ కరవాకదరి (Sea shore) సముద్రపుతీరం వెంబడివుండే యిసుక ప్రదేశం. సముద్రం మీదనుంచి వేటాడి తిరిగి రాగానే వలలను ఎండబెట్టుకునే ప్రదేశం (కో. 14, 39, 45).

కరవాకదరి: పర్యా. చూ. కరవాక. (Sea shore) సముద్రం ఒడ్డు వెంబడివుండే యిసుక ప్రదేశం (కో. 14).

కరిటికండవ: మొయ్యచేప ఆకారంలో ఉండే చిన్న రకం చేప (కో. 3).

కరితిలి: పర్యా. చూ. కత్రి. అర్ధరాత్రిపూట ఒకేచోట ఉండే పది-పదేను నక్షత్రాలగుంపు (కో. 54).

కరితిసుక్కలు: పర్యా. చూ. కత్రి. అర్ధరాత్రిపూట ఒకేచోటవుండే పది-పదేను నక్షత్రాలగుంపు (కో. 47).

కరిదిలు: రూ. చూ. కరిదెలు. పది నక్షత్రాలగుంపు (కో. 49).

కరిదీయు: నూలు తాల్చడం అంటే పురిబెట్టడం (తె. 18).

కరిదెలు: రూ. కరిదిలు; పర్యా. చూ. కత్రి. అర్ధరాత్రి పూట ఒకేచోట కనిపించే పది-పదేను నక్షత్రాల గుంపు (కో. 39).

కరిపి: రూ. కారుప్పి. (Pristipoma Maculatum) శరీరం బూడిదరంగులోనూ, పొట్ట కిందిభాగం తెల్లగానూ, తలభాగం నారింజపండు రంగులోనూ వుండి సుమారు అడుగున్నర పొడవుపెరిగే సముద్రపు చేప. ఈ జాతికిచెందిన చేపలకు గుదం రెక్కకు మూడు ముళ్ళుంటాయి. మెడమీద నల్లటి చార, వెన్నుమీద ముళ్ళు, శరీరం వెనుకభాగం మీద చదరంగపు గళ్ళలాగా ఆరు నల్లటి మచ్చలూ వుంటాయి. చిన్నవిగా ఉన్నప్పుడు ఉప్పుటేర్లలో కూడవుంటాయి. వీటి మాంసం తింటారు. వీటి గాలి తిత్తిని యెండబెట్టి 'ఇసిన్‌గ్లాసు (Isin glass) తయారుచేస్తారు. ఇవి ఏప్రిల్, మే నెలల్లో గుడ్లు పెడతాయి (కో. 45). జ. రూ. తెల్ల—.

కరిపిగొరస: గొరసజాతిచేప. నలుపురంగులో జానెడు పొడవున గట్టిగా ఉండే యీ చేపకు తోక సన్నగా ఉంటుంది (కో. 45).

కరిపెట్టు: పురిపెట్టడం (తె. 3).

కరింబిల్: వలకు కావలసిన నూలును పడిబెట్టడాని కుపయోగపడే సాధనం (కో. 45).

కరిసమట్టు: (Ophiocephalus sp.) రూ. కరిసెముట్టు, కరిసేమట్టు: మట్టజాతిచేప. శరీరం తెలుపు లేక నలుపురంగులో ఉండి అడుగుదాకా పొడవు పెరిగే పొట్టిరకం చేప. శరీరంమీద అక్కడక్కడా మచ్చలుంటాయి. తోక వెడల్పుగా ఉంటుంది (తె. 2; రా. 27).

కరిసలు: పర్యా. చూ. కత్రి. అర్ధరాత్రిపూట ఒకేచోట కనిపించే పది-పదేను నక్షత్రాలగుంపు (కో. 38).

కరిసెముట్టు: రూ. చూ. కరిసమట్ట (తె. 2).

కరిసేమట్టు: రూ. చూ. కరిసమట్ట.

కరుకిసక: గరుకుగా, లావుగా ఉండే ఇసుక (కో. 39).

కరువాల: పర్యా. ముల్లవాడ. పొడవుగా పెరిగే నలుగురంగు చేప. తోక వెడల్పుగానూ, నోరు పెద్దదిగానూ వుంటాయి (కో. 5).

కరుసుకును: వలనీటిని అంటిపెట్టుకుని వుండడం (కో. 19).

కరెక్కు: పురెక్కడం (తె. 38).

కరేటిరేవు: చేపలుదొరికే ప్రదేశం (కో. 9).

కర్కట్టుతాడు: రూ. చూ. కరగడతాడు (కో. 22).

కర్తి: పర్యా. కరితిరి సుక్కలు, కరితిలి, కరిదెలు, కరిసెలు. అర్ధరాత్రిపూట ఒకేచోట కనిపించే పది-పదేను నక్షత్రాలలగుంపు (కో. 45).

కర్ణగవ్వ: ఒక రకం చేప (కో. 46),

కర్ణంగి: తెలుపురంగులో బాగా పొడవుగా పెరిగే పెద్దరకం చేప (రా. 12).

కర్మటావ: అలలతాకిడికి సముద్రంనుంచి గట్టుకుచేరె చెత్త చెదారం (కో. 45).

కర్ర: 1. వెదురుకర్రలు (కో. 26), 2. ఎలుంకు అటూ యిటూ వున్న పంగలలకు మధ్యనుండే కర్ర (కో. 35). 3. విసురు గేలానికివుండే దండికర్ర. దీనికే తాడుకట్టి, ఆ తాడుకు గేలాం కడతారు. ఈ కర్ర పట్టుకుని గాలం విసురుతారు (కో. 26, 31, 35, 48, 50; రా. 7, 8), 4. మేకు. దీనిని ఒడ్డున పాతిపెట్టి దీనికి జానితాడు గేలం కడతారు (కో. 31), 5. కొంటాల కడ్డంగా కట్టేకర్రలు. కర్లాలకు చివరన కట్టిన కర్రలు, గాలానికి కట్టిన కర్ర, తట్టాలను నీటిలో కట్టే కర్రలు.

కర్రకదుళ్ళు: నలుపురంగులో సన్నగా సుమారు జానెడు పొడవున పెరిగే కదిరిజాతి చేపలు. పొట్టకింది భాగం తెల్లగా ఉంటుంది. సూదిలాగా సన్నని మూతి గలిగిన ఈ చేపల వీపుమీద ఎర్రగా ఉంటుంది (కో. 54).

క్రకలిమింద: రూ. క్రకలిబింద; తెల్లగా, చిన్నదిగా, గట్టిగా ఉండే యీ చేప కలిమిందజాతికి చెందింది. దీనికి పొలుసుండదు; ముళ్ళుండవు (కో. 45).

క్రకీళావ: సుమారు ఒకటిన్నర అడుగు పొడవు, ఒక అడుగు వెడల్పు ఉండే యీ చేప కీళావజాతికి చెందింది, ఈ చేప చర్మంమీద చారలుంటాయి (కో. 45).

క్రగాలం: పట్టుకోవడానికి క్రపిడి కలిగిన గాలం (కో. 20).

క్రగురుజు: కదురులో పైకి పొడుచుకుని వచ్చిన పూచ (తె. 11).

క్రతిమ్మ: కదురుబిల్ల పైభాగం (కో. 43).

క్రదండి: నీటిలో ఊత వొరిగిపోకుండా, వంగిపోకుండా ఉండడానికి పూతచుట్టూ కట్టిన కట్టు (తె. 36).

క్రనాచు: పర్యా. కర్నాసు. ఒకరకం నాచు. పొడవుగా ఉండి అంగుళానికొక కణుపు కలిగివుంటుంది (కో. 27).

క్రపిడి: రంపం, ఆకురాయి మొదలైనవి పట్టుకోవడాని కనువుగావేసే చెక్క పిడి (కో. 4).

క్రపుల్ల: నావగోలను ఒడ్డున కట్టడాని కుపయోగించే క్ర (కో. 17).

క్రబద్ద(లు): ఉ. క్రబద్దె. 1. విసురొలలో వలకు మధ్య వల కుప్పపడకుండా వుండేటందుకూ, తెరచుకుని వుండేటందుకూ వేసే క్రముక్కలు (కో. 48), 2. బరికెగాలానికి కట్టిన క్ర (కో. 20, 48; తె. 5), 3. గుంజువొలకు మూడు నాలుగు అడుగుల కొకటి చొప్పున కట్టిన క్రముక్కలు (కో. 20), 4. బల్ల. వల అల్లేటందుకు వల కన్నుపరిమాణాన్ని నిర్ణయించే పరికరం (కో. 41).

క్రబెత్తం: సెడికి కట్టిన క్ర (తె. 35).

క్రబొమ్మిడాయి: ఒకరకం బొమ్మిడాయి చేప (కో. 52).

క్రమటం: సముద్రపుగాలి బురద (తడి) గా ఉండి అనడం (కో. 50).

క్రమట్ట: రూ. చూ. కొర్రమట్ట: శరీరం నలుపు రంగులో ఉండే చేప. తలభాగం చదునుగా ఉండే యీ చేపకు రెక్కలుంటాయి. (తె. 33).

క్రముక్క: 1. వలనుతేల్చే సాధనం, 2. వల విసరిన తర్వాత తిరిగి చుట్టుకోవడాని కుపయోగించే సాధనం, 3. వైల్డకలో లోపల పడవ బలంగా ఉండడానికి వేసిన క్రలు, 4. కదురులో పైకి పొడుచుకుని వచ్చిన పూచ, 5. దాలెరగాలానికి కట్టిన క్ర (కో. 20; తె. 11, 30, 33).

క్రమోసు: పర్యా. కటారుమోసు. మోసుజాతిచేప. చిన్న పొలుసు కలిగి తెల్లగా, సన్నగా, పొడవుగా ఉంటుంది (కో. 18, 27).

క్రలవల: పర్యా. చూ. గుంజుడువల (కో. 20). రూ. చూ. క్రవల (కో. 33).

క్రవల: రూ. క్రలవొల, కర్లొల: పర్యా. కొంటొల, విసురొల జాతివల. వల 20 నుంచి 30 గజాల పొడవుదాకా, 5 నుంచి 8 గజాల వెడల్పు ఉంటుంది, కన్ను పరిమాణం చిటికెనవేలు పట్టేటంత ఉంటుంది. దాదాపు 20 వందలపైగా కళ్ళుంటాయి. 20 నెంబరు నూలు నాలుగు పోగులు పురిబెట్టి ఈ వల అల్లుతారు. వలపై కిందిభాగాలను కలుపుతూ క్రలు కడతారు. ఇవి గజం పొడవుంటాయి. గజానికి ఒకటి చొప్పున దాదాపు నలభైకి పైగా కడతారు. ఎల్లడి కన్నును జనపవారతో అల్లుతారు. తక్కిన కళ్ళనూలుతో అల్లుతారు. దీని ఖరీదు దాదాపు రు. 200 లు ఉంటుంది. ఏటిలో చేపలు పట్టడానికి వాడతారు. ముఖ్యంగా ఇందులో రొయ్యలు పడతాయి. 4 లేక 5 గురు మనుష్యులు అవసరం. మలుగు, మోసులు, బొచ్చె, కొరమేనులు, రొయ్యలు, పరిగెలు, మొయ్యలు, మట్టగుడిశలు, బొంతలు, బొరియలు, నెత్తాళ్ళు మొదలైన చేపలు పడతాయి (కో. 22, 27, 33, 36).

క్రసార: సొరజాతిచేప (కో. 45).

క్రిగణుము: నలుపురంగులో అడుగు పొడవుదాకా పెరిగే చేప. ముళ్ళుండవు. రెక్కలు చిన్నవి. నెత్తిమీద చిన్న రంధ్రం వుంటుంది. మూతి పొడవుగా ఉండే యీ చేపలను తినరు. గాలాలకు వలలకు తొందరగా చిక్కవు (కో. 39, 45; రా. 7).

క్రిగానుండు: నలుపుగా ఉండడం (కో. 19).

క్రిలు: కొంటాల చివర పట్టుకోవడానికి వేసేది (కో. 7)

కర్లకవలు. పర్యా. వరిపిండి సరుకు. గోధుమవర్ణం కలిగిన చేప. ఏజన్సీ ప్రాంతాలలో ఈ చేపలను వరిపిండిసరకులని పిలుస్తారు (కో. 44).

కలక: మడ్డిగా ఉన్న నీరు (కో. 6).

కలకత్తరావు: రూ. చూ. కలకత్తారవ్ (తె. 26).

కలకత్తాగేలాం: సుమారు 50 నుంచి 60 బారల

పొడవుండి, కమ్మి దగ్గర కొద్ది వంపు కలిగిన గేలం (కో. 50).

కలకత్తారవ్: ఉ. కలకత్తారౌ, రూ. కలకత్తరావు; పర్యా. చూ. మెరుగు. పొడవుగా వెడల్పుగా ఉండే యీ చేప ఎర్రగా ఉంటుంది. కత్తిరంగులలో కూడా వుంటుంది. శరీరం మీద ఎర్రరంగు చారలుంటాయి. రెక్కలు కలిగివుంటుంది. మచ్చలు, ముళ్ళు, మీసాలు వుండవు. దీనికి బిళ్ళతోక (అంటే తోక బిళ్ళ లాగా) వుంటుంది. పొలుసుండదు. పెద్దచేప సుమారు 10 కేజీల బరువు తూగుతుంది (తె. 26, 36).

కలకత్తారౌ: రూ. చూ. కలకత్తారవ్ (తె. 23).

కలగడపార: రూ. చూ. కరగడబార. తెలుపురంగులో ఉండే యీ చేప పొడవు తక్కువ; వెడల్పు ఎక్కువ తోకపైన రెండు ముళ్ళుంటాయి. ఇది పారజాతిచేప (కో. 45).

కలంగా: మూరెడు పొడవున, ముంజేయి లావున వుండే యీ చేప వెన్ను ఎత్తుగా ఉంటుంది (కో. 24).

కలగూడు: పిల్లను చూడడానికి వెళ్ళి అక్కడ అందరూ కలిసి చేసే భోజనం (కో. 34, 36).

కలగొందనార: రూ. చూ. కలబందనార (కో. 9).

కలప: పడవలు తయారు చేసేటప్పుడు పడవ చెక్కల మధ్య ఖాళీల్లో పెట్టే పీచు. దీనివల్ల పడవలోకి నీరు రాదు (కో. 17).

కలపగెడ్డ: నాలుగు మూరల పొడవున కొంచెం వెడల్పుగా ఉండే చేప. మూతిభాగం సన్నగా ఉంటుంది (తె. 33).

కలపతక్క: పడవచెక్కల మధ్య ఖాళీలతో పీచును కొట్టే పరికరం (కో. 37).

కలపతాడు: కొబ్బరి పీచుతాడు. చెక్కల మధ్య వుండే సందుల నుంచి పడవలోకి నీరు రాకుండా వుండేటందుకుగాను ఆ సందులలో ఈ తాడును పెట్టి గట్టిగా కొడతారు (కో. 16).

కలపతి: రూ. కలపది. 1. కలపతాడును పడవ బెజ్జాలలో పెట్టి నీళ్ళు రాకుండా చేసే పద్ధతి (కో. 16). 2. దోనెచెక్కల మధ్య నీళ్ళు రాకుండా కొట్టే తాటిపీచు (కో. 38).

కలపది: రూ. చూ. కలపతి (కో. 38).

కలపేను: ఉ. కలబేను నూలును కలిపి పేనడం (కో. 9; తె. 38).

కలబందనార: రూ. కలగొందనార: తాళ్ళు, మోకులు మొదలయినవి తయారు చేయడాని కుపయోగించే నార (కో. 4). కలబంద మట్టలను నానబెట్టి చీల్చి నార తీసి తాళ్ళు పేనుతారు. ఈ తాళ్ళను వలలకు, కొడిమెలకు ఉపయోగిస్తారు (రా. 34).

కలిబింద: రూ. కనిమింద. చేపలకు ఎరగా జెల్లల గాలానికి-గుచ్చబడే ఒక రకం చేప (కో. 36).

కలబిందతాళ్ళు: కలబందనారతో పేనిన తాళ్ళు. కలబంద మట్టలు నరికి తెచ్చి దానిని గుంతలో వేసి నాలుగైదురోజులు నానబెడతారు. తర్వాత మట్టల్ని బాగా చితకకొట్టి బాగా వుతుకుతారు. మెత్తగా ముద్ద వుతుంది. దాన్ని రేసిలుగ తీస్తారు. తెల్లగుంటుంది. రేసులన్ని మళ్ళీదగ్గర చీర్చి తాళ్ళు పేనుతారు. ఈ తాళ్ల తాటి తాళ్ళ లాగా తెల్లగా గట్టిగా ఉంటాయి (రా. 28).

కలబిందనారవొల్లు: కలబందనారతో అల్లిన వలలు (రా. 28).

కలమెలిగి కలుసుకును: ఆడ మగ చేప గర్భధారణ సమయంలో కలియడం (తె. 32).

కలవడిచక్రం: లాకులదగ్గర లాకుతలుపులు ఎత్తడానికి, దించడానికి ఉపయోగించే చెక్రం (కో. 34).

కలవతలపరిగ: ఒకరకం పరిగజాతిచేప (కో. 34).

కలాసు: రూ. చూ. కళాసీ (కో. 35).

కలి: గంజినీళ్ళు. అన్నం ఉడుకుతున్నపుడు వంచిన నీళ్ళు. తెల్లగా బంకగా ఉంటుంది (కో. 24).

కలిపిట్ట: ఉ. కల్లిపిట్ట, కల్లిపెట్ట: పర్యా. గిదుగుపిట్ట. చేపల్ని వేటాడి పట్టితినే తెల్లటిపిట్ట. దీని మూతి చిన్నది; రంగు ఎరుపు. చివరిభాగం తెలుపు. రెక్కలు నలుపు తెలుపురంగులు కలిసివుంటాయి. దీనినే గొరికాకి అంటారు. సముద్రంమీద నిలువెత్తు పైన ఎగురుతూనే గజంలోతు నీళ్ళలోని చేపను సైతం ముక్కున కరచుకుని ఎగిరిపోతుంది (కో. 15, 45, 47, 50, 53, 54); ఇది ఆడ పిట్ట, తెల్లగా ఉంటుంది. దీని ముక్కు పొడవు. చేపల్ని వేటాటి పట్టి తింటుంది (కో. 47).

కలిబంద: పర్యా కోమటినంచి. ఈ చేప రంగు తెలుపు. మీసాలమీద గుళ్ళగుళ్ళగా (పూసలు) ఉంటాయి. కళ్ళు పక్కలకు ఉంటాయి. చేప చాల ఖరీదు (కో. 53).

కలిబొందమట్టినీరు: సముద్రంలో కెలకులుగా ఉన్న నీళ్ళు (కో. 53).

కలింగెండ: గెండజాతిచేప. తెల్లపరక మూతిలాగా మూతి కలిగివుంటుంది. గజం పొడవున, అడుగు

వెడల్పున వుండే యీ చేప పొట్టు ఎరుపురంగులో ఉంటుంది (తె. 9).

కలిమింద: రూ. కలిబింద, కలమింద, కలివింద, పర్యా. కాటికి, కలివిందపాం. గంటకొక రంగు చొప్పున పంచరంగులలో కలిపించే యీ చేప సముద్రంలో డెబ్బయి బారల లోతు నీళ్ళలో దొరకుతుంది. చోళ్ళగింజల రంగులో నల్లగా ఉండే కలిమిందను 'కాటికి' అంటారు. కలిమింద చేపలో తెల్లని పెంకె వుంటుంది. పొలుసు, మట్ట వుండవు (కో. 38, 45, 50, 53). జ. రూ. ఎర్ర—, ఏనుగు—, కర్ర—, కోల—, కోలి—, నీరు—, పొట్టి—, బుడ్డ—, బొడ్డు—, మట్ట—, ముళ్ళ—, యెర్రి—, రాయి—, రెక్కల—.

కలిమిపొట్టి: ఎరుపురంగు రాతిచేత (కో. 45).

కలిమొయ్య: నలుపురంగు కలిగి; ఆకారంలో చోళ్ళ గింజలాగా ఉండే యీ మొయ్యజాతి సముద్రపు చేప సుమారు మూరెడు పొడవున, అడుగున్నర వెడల్పున ఉండి తోకపైన తెల్లటి చుక్క కలిగి వుంటుంది. దీనికి మూడు రెక్కలుంటాయి. చిన్న పొలుసుంటుంది. మూతి, తోక పొట్టిగా ఉంటాయి. పెదిమలు వేలెడు వెడల్పున వుంటాయి. ఇది సముద్రంలో రాళ్లుండేచోట నివసిస్తుంది (కో. 45).

కలిరొయ్య: రూ. చూ. రొయ్య. ఉ. కలిరొయ్య, కల్లిరెయ్య, కర్రెయ్య నల్లరంగులో ఉండే యీ చేప పొడవుగా ఉండి రెండు మీసాలు కలిగివుంటుంది (కో. 39, 44, 15, 49, 50, 53, 54).

కలివింద: రూ. చూ. కలిమింద (కో. 45).

కలివిందపాం: పర్యా. చూ. కలిమింద. గంటకొక రంగు చొప్పున పంచరంగుల్లో కనిపించే యీ చేప సముద్రంలో డెబ్బయి బారల లోతు నీళ్ళలో దొరుకుతుంది. చోళ్ళగింజ రంగు నల్లగా ఉండే కలిమిందను 'కాటికి' అంటారు. కలిమింద చేపలో తెల్లని పెంకె వుంటుంది. పొలుసు, మట్ట వుండవు (కో. 38, 45, 50, 53).

కలివియ్య: (Lutlanus Argentimaculatus) పర్యా. చూ. రంగు. రంగుతుండవ, కలివియ్య- ఇవి ఒకేజాతి చేపలు. వీటిని రంగు చేపలంటారు. తల సూదిగా ఉంటుంది. చిన్న పళ్ళుంటాయి. వీపు రెక్కలు ఒక్కటిగా కలిసివుండి, బలమైన ముళ్ళు కలిగివుంటుంది. తోకరెక్క చదరంగా ఉంటుంది. మొప్ప వెనుకభాగంలో చిన్న ముళ్ళుండి, రంపపు పళ్ళలాగా అంచు కలిగివుంటుంది. రకరకాల రంగులు కలిగివుంటాయి. సాధారణంగా తోకకు రెండువైపులా నల్లటి చారవుంటుంది. ఇది మాంసాహారి. రొయ్యల్ని, పీతల్ని చిన్న చేపల్ని తింటాయి. సముద్రమధ్యంలోనేకాక, ఒడ్డున వుండే రాళ్ళ సందులలోనూ నివసిస్తాయి. ఈ జాతిచేపలు కావలసిన విధంగా రంగులుమార్చి తక్కిన చిన్న చిన్న జంతువుల్ని యేమార్చి చంపితింటుంది. విశాఖపట్నం, భీమునిపట్నం, పూడిమడక మొదలైన ప్రదేశాలలో దొరకుతాయి. అలివివల, ఒలివివలలతో వీటిని పడతారు. పట్టి ఒడ్డున పడవేసినపుడు కింది దవడను, పైదవడను విసురుగా విసురుతూ కత్తెరలాగా ఆడిస్తాయి. రెండు మూడు అడుగులవరకూ పెరుగుతాయి. తినడానికి మంచి రుచిగా ఉంటాయి (కో. 45). •

కలిసిపట్టు: ఉ. కల్సిపట్టు. కలిసి చేపలు పట్టడం (తె. 26, 39).

కలుగు: బురదగా ఉన్న సముద్రపు నీళ్ళు (కో. 38).

కలుగోళ్ళు: ఒకేపంక్తిలో పెళ్ళికూతురు తరఫువాళ్ళు, పెళ్ళికొడుకు తరఫువాళ్ళు కలిపిచేసే భోజనాలు (కో. 38).

కలుమొయిపాము: సుమారు రెండు మూడు మూరల పొడవుండి, నల్లటి మచ్చలు కలిగిన చేప (కో. 45).

కలెల్లు: తెరచాపకొయ్య నిలబెట్టటందుకు ఉపయోగించే కత్తెర కొలుకు అమర్చిన ఇనపకడ్డీలు (కో. 17).

కల్ల: ఊత అడుగుకొయ్యలు (తె. 7).

కల్లజ్జు: రూ. కల్లట్టు. జానెడుదాకా పొడవు పెరిగే తెలుపురంగు చేప. మూతి పసుపురంగులోనూ, రెక్కలు ఎరుపురంగులోనూ వుంటాయి (రా. 2).

కల్లట్టు: రూ. చూ. కల్లజ్జు (రా. 12).

కల్లడి: 1. అల; కెరటం (కో. 5); 1. వల (చీకటివల) చివర బరువుకోసం కట్టిన రాయి (కో. 5).

కల్లతాబేలు: మెడ సన్నగా, పొడవుగా ఉండి వెడల్పాటి పెంకులిగిన ఒకరకం నల్లటి తాబేలు. నాలుగు కాళ్లు కలిగివుంటుంది. సముద్రంలో చేపలతో సహజీవనం చేస్తుంది (కో. 5).

కల్లనండు: పదికాళ్ళున్న చిన్నరకం పసుపురంగు పీత. నోరు, గిట్టలు ఉంటాయి. సముద్రంలో దొరుకుతుంది (కో. 5).

కల్లపరిగి: పరిగజాతి చేప (కో. 46).

కల్యాణం వెంకటేశసామి: చిత్తూరుజిల్లా నారాయణవనంలో వెలసిన కల్యాణ వేంకటేశ్వరస్వామి;

ఈ దేవుడి పెద్దదేవాలయం కట్టారు. ప్రతి సంవత్సరం వైయాసి (వైశాఖ) మాసంలో బ్రహ్మోత్సవం, 10 రోజులపాటు పండుగ చేస్తారు. (రా. 3). జాలరులు కొలిచే దేవుడు.

కల్పిరి: పర్యా. చూ. జమిల్పిరి. పురిని రెట్టింపుచేయడం (తె. 16).

కల్లిబాడి: ఇదొకరకం చెట్టు. దీని చెక్కను పొడిచేసి నీటిలోవేసి కాచి ఆరంగులో వలనుముంచి ఆరబెడతారు (కో. 49).

కల్సిపోవు: చేపలను పట్టడానికి చాలమంది కలిసి వెళ్లడం (తె. 25).

కల్నీరు: గంజినీళ్ళు; కలి. కల్నీటిలో దారం తడుపుతారు (కో. 36).

కల్లిపొగురు: సముద్రపు నురుగు (కో. 50).

కల్లిరువల: కట్లాలలోని భేదం. పీతికట్లాలకంటె చిన్నది. చిన్న కన్నుపరిమాణం. ఒక్కొక్క కన్ను ఒక అంగుళం ఉంటుంది. దీనిలో కలవ చేపలు పడతాయి. (కో. 54).

కల్లిరువలకలవ: కల్లిరువలలో పడేచేప (కో. 54).

కల్లు: ఏ. వ. కన్ను; పర్యా. 1. కల్లుపడిరాయి. 2. రాయి. వల మునగడానికి బరువుకోసం కట్టేది. మట్టాన్ని అంటిపెట్టుకుని ఉంటుంది (కో. 7, 45; తె. 1), లంగరు బరువుగా ఉండి నీటి అడుగుకు త్వరగా వెళ్ళటానికి కట్టిన పెద్దరాయి. ఈరాయి లేకపోతే లంగరు నీటిపైన తేలుతుంది (కో. 1).

కల్లుతాగుట: మద్యంసేవించడం. జాలరులు పెళ్ళిళ్ళలో పెళ్ళికివచ్చిన బంధువులతో కలిసి కల్లుతాగడం. ఇదొక ఆచారం (రా. 28).

కల్లుపడి: పర్యా. చూ. లంగరు. పడవ నాపేటందుకు ఉపకరించే కొయ్య లంగరు. దీనికి బరువుకోసం రాయికడతారు (కో. 45).

కల్లుపడిరాయి: పర్యా. చూ. కల్లు. లంగరు బరువుగా ఉండి నీటికి అడుగుకు త్వరగా వెళ్ళడానికి కట్టిన పెద్దరాయి. ఈరాయి లేకపోతే లంగరు నీటిపైన తేలుతుంది (కో. 47).

కల్లుపార: పారజాతిచేప (కో. 39).

కల్లురాగు: నలుపువర్ణం (కో. 6).

కల్రెయ్యపీత: పర్యా. చూ. ఎరకపీత. నాలుగు కాళ్ళుండి శరీరం ఎర్రగా ఉండే చిన్నరకంపీత. వెన్నుమీద రెండు లేక మూడు రెక్కలుంటాయి. చిన్నచిన్న పురుగులు దీని ఆహారం (కో. 39).

కళాంకొయ్యలు: తండుకర్రను కట్టే పక్కాయకొయ్యను అమర్చడానికి వీలుగా పడవ అంచున బిగించిన రెండు కొయ్యలు. ఈ రెండు కొయ్యలను నిలువుగా బిగించి వీటిమీద పక్కాయకొయ్యను అడ్డంగా అమర్చుతారు (కో. 1).

కళాసీ: రూ. కలాసు; పర్యా. రేవుకారీ. 1. పడవను నడిపేవాడు (తె. 41). 2. పడవమీద పనిచేసేవాడు (కో. 5, 13, 35). 3. సరకుల ఎగుమతి దిగుమతులలో పాల్గొనేవ్యక్తి (కో. 4, 17, 18, 22, 35, 50). 4. పడవను నెట్టేవాళ్ళు (కో. 22). 5. తెరచాప లాగేవాళ్ళు (కో. 38), రవాణా పడవలో గడలు మొదలైన పనులు చూచేవారు (కో. 34); A sailor; A lascar, కామాటి పనివాడు (M Br. 20)

కళ్ళేకప్పార: పర్యా. చూ. తళే (లే)పార. ఇది పారజాతిచేప. సుమారు అయిదడుగులపొడవు, రెండడుగుల వెడల్పుదాకా పెరిగే యీ చేప మూతి పొడవుగా ఉంటుంది. రెక్కలు మూడుంటాయి. పొలుసుండదు. నెమలికంఠం రంగు, పసుపు పచ్చరంగు కలిసివుంటుంది. పైభాగం సీసం-వెండిరంగు, కిందిభాగం వెండిరంగులో ఉంటుంది. శరీరంమీద చుక్కలుంటాయి. రెండు కిలోలవరకూ బరువు తూగుతుంది (కో. 39).

కళ్ళచుక్క: ఒక అంగుళం పరిమాణంలో ఉండే తెలుపురంగు చుక్క (కో. 4, 6).

కళ్ళనెత్తలి: రూ. చూ. నెత్తళ్ళు. నెత్తళ్ళ జాతిచేప (కో. 45).

కళ్ళపార: రూ. కళేపార. ఇది పారజాతిచేప సుమారు మూరెడు పొడవుండి ఆకుపచ్చ రంగులో ఉంటుంది. రెండు రెక్కలుంటాయి. వెన్నుమీద ముళ్ళవురివుంటుంది. పొలుసుండదు. దీని తోక పొట్టి. వెన్నుమీద ఒక ముల్లుంటుంది. రెక్కలు చిన్నవి. శరీరం మధ్యలో నలుపు తెలుపు మచ్చలుంటాయి (కో. 45).

కళ్ళం: చేపలు ఎండబెట్టడానికి సిద్ధంచేసిన ప్రదేశం (రా. 23).

కళ్ళవటుము: వటుంజాతిచేప. దీనికళ్ళు పెద్దవి (కో. 44).

కళ్ళవడుగు: ఒకరకం చేప (కో. 39).

కళ్ళవి: పర్యా. చూ. ఎంగల్లు. మూరెడుదాకా పొడవు పెరిగే తెలుపురంగు చేప. శరీరం పైభాగాన చిన్న చిన్న ముళ్ళతో గరకుగా ఉండి బోర కత్తిలాగా ఉంటుంది. తలపక్కన రెండు రెక్కలుంటాయి.

తోక చీలివుండే యీ చేపకళ్ళు గాజు కళ్ళలాగా ఉంటాయి. కడుపుభాగమూ, పొలుసూ తెల్లగా ఉంటాయి (కో. 54).

కళ్ళసొర్ర: సొర్రజాతి చేప (కో. 54).

కళ్ళుఎత్తు: వలకు కన్నులు అల్లడం (కో. 51).

కళ్ళవరస: వల కన్నుల వరుస (కో. 31).

కళ్ళవల: (కిందొల) పద్నాలుగు కన్నాలకంటె పెద్దది. కిందొల జాతివల (కో. 3).

కవరాగ: పర్యా. చూ. కరవగొడ్డు. సముద్రపుబొడ్డు (కో. 45).

కవరావ: ఇరగొలల్లో పడే సుమారు పది అంగుళాల తెల్లటిచేప. దీని కళ్ళు పెద్దవి. మూతి పొట్టిది. పళ్ళుంగవు. తోక మట్టలాగా ఉంటుంది. పొడవైన రెండు రెక్కలుంటాయి (కో. 45, 53).

కవరుమేని: వంజరం జాతిచేప. సన్నగా ఉంటుంది. దీని మూతికూడా సన్నగా ఉంటుంది (కో. 45).

కవల: **(Clupea-lele)** ఉ. కవలా, కవాల, కవాళ; బహు. కవళ్ళు, కవ్వాల్లు; పర్యా. మోచ్చేప. తెలుపు నీలం కలసిన వర్ణంలో ఉండే యీ చేప సుమారు ఆరంగుళాలపొడవు, రెండంగుళాల వెడల్పు ఉంటుంది. వెన్ను అరంగుళం దళసరి (మందం)గా ఉంటుంది. సముద్రంలో సుమారు నాలుగైదుమైళ్ళ దూరంలో నీటి పైభాగాన్నే దొరుకుతుంది (కో. 36, 45). జ. రూ. చిన్న—, చింతాకు—, నూనె—, పెద్ద—, పేడి—, బద్ద—, నాగబరి—, రామ్మూర్తి—, సొక్క.....

కవలదిమ్మలు: పడవలో 'పరమానుకొయ్య' ఎత్తేటందుకు వుండే రెండు నిలువుదిమ్మలు. కింద ఒకకర్ర, పైన ఒకకర్ర వుంటుంది. ఈ కర్రల మీదనుంచి నెమ్మదిగా కొయ్యను పైకి లేవనెత్తుతారు (కో. 34).

కవలపరిగి: చేపలకు ఎరగా జెల్లల గాలానికి గుచ్చబడే ఒకరకం చేప (కో. 39).

కవలా: రూ. చూ. కవల. సుమారు జానెడు పొడవుండే యీ చేపకు రెండు రెక్కలుంటాయి (కో. 47).

కవలాలపోస: మట్టితో కాల్చిచేసిన పూసలు, వలకు కడతారు (కో. 53).

కవలిసొర్ర: ఉ. కవలసొర్ర, కవలిచొర్ర; రూ. కవ్వలుచొర్ర. పసుపు రంగులో బారెడు పొడవున వుండి వెడల్పుగా ఉండే యీ చేపకు పక్కలలో రెండు రెక్కలు, వెన్ను మీద ఒకరెక్క, వెనుక రెండు చిన్న రెక్కలుంటాయి (కో. 50, 39, 44,).

కవల వల: ఈ వలకు 600 కళ్ళుంటాయి. ఇందులో కవ్వళ్ళు చేపలు పడతాయి. పైభాగంలో తిల్లు కట్టలు, కింది భాగంలో రాళ్ళు కడతారు (కో. 49).

కవళాలు: దుద్దులు; చెవులకు ధరించే ఆభరణాలు (కో. 33).

కవాళ **(Clupea Fimbriata)**: శరీరం కోలగ వుండి పక్కలకు అదమబడి వుంటుంది. వీపు రెక్కతో సమంగా కింది రెక్క వుండదు. కడుపు కిందిభాగం రంపపు పళ్ళలాగా ఉంటుంది. గుదం రెక్క ఉంటుంది. తోకరెక్క బాగా చీలి వుంటుంది. మంచి నీళ్ళలోనూ, ఉప్పు చేర్లలోనూ వుండే యీ రకం చేపల వీపు సముద్రంలో నివసించే వాటికన్నా వెడల్పుగా ఉంటుంది. అందుకు కారణం అవి గుడ్లు పెట్టడానికై మంచినీళ్ళలోకి రావడమే అని అంటారు (కో. 45).

కవిల: ఒక రకంవల (కో. 36).

కవిలి[1]: 1. పడవ చెక్కల మధ్య వున్న ఖాళీప్రదేశం (కో. 37), 2. గుడ గుడలో ఉన్న ఖాళీప్రదేశం (కో. 34).

కవిలి[2]: పడవ రంధ్రాలు సరిచేసే ఇనుప పరికరం. మేకులాగా ఉంటుంది, 2. పడవ నిర్మాణంలో వాడే పరికరం. సన్నగా అంబుకొన లాగా ఉంటుంది (కో. 37); (చూ. చి. 118).

కవిలి చిప్పలు: పడవ చెక్కల మధ్యగల ఖాళీలను పూరించే చెక్కలు. ఖాళీలను పూడ్చడానికి వీటిని ఉపయోగిస్తాయి (కో 37); (చూ. చి. 116).

కవిలి తొరపనం: మేకుల పరిమాణా న్ననుసరించి రంధ్రాలు చేసే తొరపనం (కో. 17).

కవిలి బొజ్జాలు: కవిలికి వున్న రంధ్రాలు (కో. 34).

కవిళ్ళు: రూ. చూ. కవుళ్ళు (కో. 32).

కవురు: 1. కొబ్బరితాడు లేక జనపనార తాడు (కో. 1); 2. తాడు కొబ్బరిపీచుతో తయారు చేయబడినది (కో. 7); కలబంద నారతాడు.

కవురి-బుట్టి: ఈక చెట్టు పుల్లలతో, తాళ్ళు వుపయోగించి పొలతీగె అనేదానితో కడతారు. నీళ్ళింకి పోయేటప్పుడు గానీ; నీళ్ళున్నపుడు గానీ చిన్న కాల్వలు తీసి, ఆ కాల్వలోనికి నీళ్ళు ప్రవహింపజేసి, ఆ ప్రవాహానికి అడ్డంగా నీటి ప్రవాహం వెళ్ళే దిశగా చిన్న కర్రలుపాతి ఆ కర్రలకు ఈ కవురిని కడతారు. ఈ కవురికి చిన్న బుట్ట తగిలిస్తారు. ఈ బుట్టలోనికి నీరు పోయి, ఆ నీటిలో ఉన్న చేపలు

బుట్టలో చిక్కుకుంటాయి. చిక్కుకునే టందుకు అనువుగా చిన్న వెదురు పుల్లలతో ఈ బుట్టను అల్లుతారు. చేపలు బుట్టలోనికి వెళ్ళగలవు కానీ బుట్ట బయటికి తిరిగి రాలేవు (రా. 1).

కవురెత్తింది: నీటిలో తెల్లరంగు రావడం (కో. 38).

కవుళ్ళు: రూ. చూ. కవిలి². కొయ్యబండలోని భాగాలు వద్దరా కదలకుండా దిగగొట్టే ఇనుపముక్కలు (కో. 35).

కవ్వచిప్ప: పైన తెలుపు లోపల బులుగురంగులో ఉండే రెండు వెడల్పాటి గవ్వలు కరచుకుని వుంటాయి. లోపల పురుగుంటుంది. ఇవి చెరువుల్లో దొరకుతాయి (రా. 29).

కవ్వలు చొర్ర: రూ. చూ. కవలిస్పొర్ర (కో. 44).

కవ్వాళ్ళు: ఉ.కవళ్ళు, కవాళ్ళు,కవ్వాల్లు.రూ. చూ. కవల; (I pea-lile): సుమారు జానెడు పొడవుండే యీ చేప కడుపుతెల్లగా, వీపు పచ్చగా ఉంటుంది. పొలుసు, రెక్కలు వుంటాయి (కో. 39, 45, 50, 53, 54); కవళ్ళు, కోగవలు, చిన్న గవలు అని యివి మూడు రకాలు. చిన్నగవలు లేత నీలిరంగు కలిగివుంటాయి. (కో. 44); జ. రూ. చిన్న —, తెరిపోల —, నడిపి —, పెద్ద —, సిరిగొల —, కర్ల —, కో —, తెల్ల —, నల్ల —, పెద్ద —, సురక్క,

కవ్వాడ: చేపలు పట్టే త్రి కిందిభాగం (కో. 42).

కవ్వాడి: గారి అనే చేపలుపట్టే పరికరం పైభాగం. ఈ భాగం నుంచే దీనిలో చిక్కుకున్న చేపల్ని వెలుపలికి తీస్తారు. ఈ భాగాన్ని తాటిబద్దలతో అల్లుతారు (కో. 42).

కవ్వాడి గుండు: తిరి పైభాగాన చుట్టూ కట్టిన కట్టు (కో. 40).

కవ్వాసు: పొడవుగా, ముక్కు బారుగా ఉండే ఒక రకం చేప (కో. 26).

కశాలు: రూ. చూ. కసిం. ఇసురొాలలో ఇవి రెండు విధాలుగా వేస్తారు. 8 చొప్పున రెండు వేస్తారు. వల అంతటికీ యివి ముఖ్యం (రా. 34).

కస: వల సంరక్షణకోసం వలకు పెట్టే రంగు. నల్లతుమ్మ చెక్క, నల్లజీడి చెక్కను పొడిచేసి నీటితో ఉడకబెట్టిన యేర్పడే ద్రవం (కో. 52).

కసకాయ: పర్యా. చూ. బొగడకాయ (కో. 35).

కసపెట్టుట: వలకు అల్లేదారం గట్టిగా, రంగురంగులుగా ఉండేటందుకు గాను తొగరుచెక్క, సిరిసించెక్కతో తయారుచేసిన ద్రవంలో ముంచుతారు. దీనినే కసబెట్టడం అంటారు (కో. 53, 54).

కసర్తీయుట: చేపల కడుపులో ఉండే మలినాన్ని తీసి వేయడం (తె. 14).

కసాయం: ఎండ్రకాయల రసం. వాతంచేయకుండా ఉండటానికై బాలెంతకు ఈ కషాయాన్ని ఇస్తారు (రా. 28).

కస్కెలు: రూ. చూ. కసెకలు. (తె. 8).

కసికి కర్ర: తెప్పకు మేకులు తయారు చేయడానికి వాడేకర్ర (కో. 45).

కసిం: రూ. కశాలు, కసిమ(లు), కసెలు; పర్యా. కాసాలు. 1. విసురొాల చేతాడుకు, వల ఉంగరానికి కలిపి కట్టిన చిన్న నూలు తాళ్ళు. ఈ కాసాలు వల ఎక్కువ వెడల్పు కాకుండా చేస్తాయి, 2. విసురొాలలో నిడిదాళ్ళకు ఎదురు వేసిన దారపుముళ్ళు, 3. పిల్లతాడుకు గేలానికి కలిపి బిగించబడిన ముడి (కో. 16, 23).

కసిమ(లు): రూ. చూ. కసిం. విసురొాలలో నిడుదాళ్ళనన్నిటినీ రెండు కాసిమలు చేస్తారు. ఒక్కొక్కదానిలో యేదేసిచొప్పున వుంటాయి. వీటన్నిటిని కలిపి బిగిస్తారు (రా. 36).

కసిమి: గాలంకట్టు. పిల్లతాడుకు, కమ్మితాడుకు కట్టేతాడు. దీనికి ఏనిగమెలిక వేస్తారు. కసిమికి పిల్లతాడు కడతారు. దీన్ని అనేక పోగులతో కలిపి కడతారు (కో. 31, 36).

కసిమిఃల్లి. తాడుకు, గేలానికి వేసిన ముడి (తె. 23).

కసిముల్లు: ఉ. కసిముళ్ళు. వలచేతాడుకు, గాలపు తాడుకు కలిపి వేయబడిన ముడి. విసురొాలలో ఇవి గాలంబొద్దు తాడుకు, గాలంతాడుకు కలిపి కడతారు. పెద్దొాలలో మొదట ఒకటి, కింద రెండు ఈ ముళ్ళు వుంటాయి. కింది రెండింటిలో ఒక్కొక్కదానికి 6 నిర్దాళ్ళు కడతారు. కొడిదాళ్ళు రెండుగాజేసి రెండు కసిముళ్ళకు కడతారు. ఇవి వలకు బలంకోసం కడతారు. (తె. 1, 3-8, 11, 15, 19, 21-27, 29, 30, 36; రా. 35).

కసింతాడు(ళ్ళు) పల్చనొాలలో చెయితాడుకు పక్కల ఉన్న చిన్న నూలుతాళ్ళు. వలనీటిలో ఎక్కువ ప్రదేశం ఆక్రమించకుండా యీ తాళ్ల వుపయోగ పడతాయి. దీనికి 20 నెంబరు నూలు 3 పోగులు పోసి పేనుతారు (కో. 26; రా. 3).

కసిందచెక్క: ఇదొక చెట్టుచెక్క. దీనిని పొడిచేసి నీటిలోవేసి కాచిన నల్లటి ద్రవం ఏర్పడుతుంది. వలలను ఇందులో ముంచి ఆరబెడతారు (కో. 51).

కసింపరిగ(లు): ఒక రకం పరిగజాతి చేపలు (కో. 54).

కసిరి: విసురొాలలోని దీనికి జివ్వతాళ్ళని కలిపి రెండు విధాలుగాచేసి కడతారు. వాటినే కసిరి అంటారు. వీటివలన వలంతా దిట్టంగా ఉంటుంది (కో. 18).

కసెలు: ఉ. కసేలు. రూ. చూ. కసిం. విసురొాలలో నిడిదాళ్ళకు ఎదురువేసిన దారపుముడులు (కో 13; తె. 1).

కసెలతాడు: తాబొాల (విసురొాల జాతివల) లో చేతాడుకు కలిపి ముడివేసే నూలుతాడు. ఈ తాడుకు అనేక చిన్నతాళ్ళు కలుపుతారు, వలను నీటినుంచి లాగేటందుకు ఉపకరిస్తుంది (రా. 13).

కసికలు: రూ. కస్కెలు. పర్యా. చూ. ఆలగుల్ల. సుమారు మూడంగుళాల పొడవు, ఒకటిన్నర అంగుళాల వెడల్పుకలిగి, మామిడికాయ ఆకారంలో ఉంటాయి. సాధారణంగా చిప్పపైన లోపల నీలి వర్ణాన్ని కలిగి గవ్వలాగా తేలికగా ఉంటాయి. నలుపు, గోధుమ వర్ణాలలోకూడ దొరకుతాయి. ఇవి సముద్రంలో లభిస్తాయి. చిప్పలోపలి పురుగును తీసి చిప్పను రెండు భాగాలుగాచేసి కుండలు మొదలైనవాటి మైలను గీకడానికి ఉపయోగిస్తారు. ఈ చిప్పలను మందుపోసుకునే పాత్రలుగా కూడ వాడతారు. వీటిని కాల్చి బూడిదచేసి నూనెతో కలిపి పుండ్లకు రాస్తారు. కొన్ని ప్రాంతాలలో లోపలి పురుగును కప్ప అంటారు. వాస్తవానికి అది కప్ప కాదు (తె. 9, 10; 12).

కంసాలిపిట్ట: చేపల్ని వేటాడి తన్నుకుపోయే ఒక పిట్ట (కో. 45, 48).

కంసె: సుమారు ఎనిమిదంగుళాల పొడవుదాకా పెరిగే తెల్లటి చేప. దీని శరీరంమీద కొన్ని నల్లటి మచ్చ లుంటాయి. సుమారు పావుశేరు బరువు తూగుతుంది (తె. 4, 6, 31). నల్లగా జానెడు పొడవునవుండే యీ చేపకు మీసాలుంటాయి. పొలుసుండదు. ఒక శేరుదాకా బరువు తూగుతుంది (తె. 3, 30, 36) ఇది తన పిల్లల్ని పెంచుతుంది; ఈ చేపల్ని బాలెంతలకు పెడతారు. కంసెపిల్లల్ని ఉబ్బసం ఉన్నవారు తింటే మంచిగుణం కనిపిస్తుందట (తె. 4, 6, 36).

కాకి: చేపల్ని తన్నుకుపోయే పక్షి. నల్లగా ఉండి 'కావ్ కావ్' అని అరుస్తూ ఎగురుతూవుంటుంది. ఒక కన్ను గుడ్డి (కో. 4, 9; తె. 9, 18, 20, 21, 24, 27–29, 37–39; రా. 17).

కాకికాయముక్క: రూ. చూ. కాటికాయముక్క. చెక్కలను నరికేటప్పుడు మోపుకోసం భూమిమీద వేసే కొయ్యదిమ్మ (కో. 37).

కాకిగుల్ల: చిప్పగుల్లను పోలి వెడల్పాటి డొప్పను కలిగివుంటుంది. గుల్ల చిన్నది. అనేక రంగుల్లో ఉంటుంది (కో. 12).

కాకిగెండ: ఉ. కాకిగెండె, పర్యా. చూ. నల్లగెండ: దాదాపు 3 అడుగులవరకూ పొడవు ఒక అడుగు వెడల్పు పెరుగుతుంది. పొలుసువుంటుంది. తోక పంగగా చీలివుంటుంది. ముళ్ళుంటాయి. వెన్ను ఈకకు 15 చిన్న ఈకలుంటాయి. నల్లగా ఉంటుంది. సుమారు 3 కిలోలదాకా బరువు తూగు తుంది. దీనిని కాగ్గెండ అంటారు. తెలుపురంగులో ఉంటే తెల్లగెండ అని అంటారు. కొన్ని కొంచెం ఎరుపు రంగులోకూడా వుంటాయి (తె. 12–14).

కాకిచిప్ప: రూ. కాగిసిప్పలు; పర్యా. చూ. ఆలగుల్ల, సుమారు మూడు అంగుళాలపొడవు, ఒకటిన్నర అంగుళాల వెడల్పు కల్గి చేయి ఆకారంలో ఉంటాయి. సాధారణంగా చిప్పపైన లోపల నీలివర్ణాన్ని కలిగి గవ్వలాగ తేలికగా ఉంటాయి. నలుపు, గోదుమ వర్ణాల్లోకూడ దొరకుతాయి. ఇవి సముద్రంలో లభిస్తాయి. చిప్పలోపలి పురుగులు తీసి, చిప్పను రెండు భాగాలుగా చేసి కుండలు మొదలైన వాటి మైలను గీకడానికి ఉప యోగిస్తారు. ఈ చిప్పలను మందుపోసుకోవడానికి కూడ వాడతారు. వీటిని కాల్చి బూడిదచేసి నూనెతో కలిపి పుండ్లకు రాస్తారు. కొన్ని ప్రాంతాలలో లోపలి పురుగును కప్ప అంటారు. వాస్తవానికి అది కప్పకాదు (రా. 2).

కాకిచేప: ఉ. కాకిసేప; పర్యా. నల్లమడ్. ఒకరకం చేప. వీటినివండి బాలెంతలకు పెడితే పాలు పడతాయట (కో. 20).

కాకితొర్రలు: సుమారు అరగజం పొడవున, ఒకటి నుంచి రెండడుగుల వెడల్పునవుండే నల్లటిచేప. మూతి బుడ్డగవుంటుంది. పొలుసువుంటుంది. తోక చీలివుంటుంది (తె. 16).

కాకినీరు: పూర్తి నల్లగా ఉన్ననీళ్ళు (కో. 45).

కాకినెత్తళ్ళు: రూ. చూ. నెత్తళ్ళు; నెత్తళ్ళ జాతిచేప (కో. 38).

కాకిపరక: నల్లగా ఉండే యీ పెద్దరకం చేప పరక జాతికి చెందింది (తె. 2).

కాకిబొందు: నల్లటిచేప. సుమారు నాల్గు కేజిలవరకు

బరువు తూగుతుంది. దీని మీసాలు సన్నగా ఉంటాయి (రా. 33).

కాకిముళాయి: రూ. కాకిమోళావ. ఎర్రనిరంగులో జానెడుకు పైగా పొడవునవుండే యీ చేపకు ఎర్రని చారలుంటాయి. ఇది మనిషికి తగిలితే విద్యుత్తును తగిలినట్లుగా ఉంటుంది. శరీరం రెండు రోజులదాకా వేడిగా ఉంటుంది. దీన్ని ఎవరూ తినరు (కో. 45).

కాకిమోళావ: రూ. చూ. కాకిముళాయి (కో. 50).

కాకిరాయిపరగ: పర్యా. చూ. చేదుపరిగ. ఇది పరిగ జాతికిచెందిన చేప. అంగుళంనుంచి అయిదారంగుళాలవరకూ పొడవు పెరిగే తెల్లటిచేప. చిన్న పొలుసువుంటుంది. పొట్టలో చేదు ఎక్కువగా ఉంటుంది. చాల రుచిగలచేప. పథ్యానికి వాడతారు. కొన్నిటికి శరీరమంతా ముళ్ళుంటాయి జూలై ఆగస్టు నెలలలో అధికంగా దొరుకుతాయి. గిడిస వలలో పడేచేపలివి (కో. 33).

కాకిరెక్క: మూడు అంగుళాలవరకూ పొడవు పెరిగే యీ చేప తెల్లగా శుభ్రంగా ఉంటుంది (రా. 12, 14).

కాకిసిత్తర: రూ. చూ. చిత్తర. ఇది చిత్తర జాతిచేప. మూరెడుపొడవున, అరడుగు వెడల్పున ఉంటుంది. మూతి చిన్నది; గుండ్రంగా ఉంటుంది తోక పంగలగా చీలివుంటుంది. పొట్టువుంటుంది. వెన్ను మీద ఈక, పక్కన రెండు ఈకలు వుంటాయి. నల్లగా ఉండే యీ చేప అడుగుభాగం తెల్లగా ఉంటుంది. దీనికి మీసాలుంటాయి (తె. 20, 24, 26–29).

కాకెదురుకొయ్య: పర్యా. సారవ. వలనీటిలో తేలేటందుకుగాను కాకెదురుకొయ్య బెండ్లుకడతారు. వీటి బెండ్లుతేలికగా ఉండి తెల్లగా ఉంటాయి (రా. 12).

కాగిసిప్ప రూ. చూ. కాకిచిప్ప (కో. 18).

కాగ్గెండ: కొంచెం ఎర్రగా ఉండి అరకిలో నుంచి మూడు కిలోల వరకూ బరువుతూగే యీ చేపకు మూతి పక్కన చిన్న మీసాలుంటాయి. తెల్లగెండ చేప అంటారు (తె. 35).

కాటా: 1. త్రాసు, 2. చేపల తూనిక (కో. 31, తె. 27).

కాటా కూలీ: సరకులు తూకం వేసేటప్పుడు పాల్గొనే కూలీ (కో. 13).

కాటాముల్లు: త్రాసుకర్ర మధ్యన అమర్చబడిన ముల్లు (తె. 37).

కాటావేయు: చేపలను తూచడం (కో. 9).

కాటికమేను: ఉ. కాటిక మేని. సుమారు మూరెడు పొడవున వుండే యీ సముద్రపు చేప తెల్లగా, వెడల్పుగా ఉంటుంది. వెన్ను మీద నల్లగా ఉంటుంది. దీని రెక్కలు వెడల్పు. తోక పంగచీలి వుంటుంది. దీనికి ముళ్ళు ఎక్కువగా ఉంటాయి (కో. 16, 23. 24, 29).

కాటికళ్ళ పులస: పులసజాతి చేప. మూరెడు పొడవున, దోసెడు వెడల్పున తెల్లగా ఉండే యీ చేప మూతి నల్లగా ఉంటుంది. ముళ్ళు కలిగివుంటుంది. దీని తోక సన్నం. రెండు రెక్కలుంటాయి. పొలుసు వుంటుంది. దీని మాంసం మెత్తగా రుచిగా ఉంటుంది (కో. 45, 46).

కాటికాయముక్క: రూ. కాకికాయ కొయ్య, పర్యా. కాటుమంగ చెక్కలను చెక్కేటప్పుడు లేక నరికేటప్పుడు మోపు కోసం భూమ్మీద పెట్టే కొయ్యదిమ్మ (కో. 37).

కాటికి చేప: నల్లగా ఉండే కలిమింద చేపను 'కాటికి చేప' అంటారు (కో. 53).

కాటిక్కళ్ళ తలంబార: పారజాతి చేప. జానెడు పొడవున, చేతెడు వెడల్పున, తెల్లగా ఉండే యీ చేప కళ్ళు పెద్దవి. పొలుసు వుండదు. కడుపు మీద ముల్లుంటుంది. తోక చిన్నది. (కో. 39, 45).

కాటిక్కళ్ళ నెత్తలి: రూ. చూ. నెత్తళ్ళు. నెత్తళ్ళ జాతి చేప (కో. 39).

కాటిక్కళ్ళపార: పారజాతి చేప. కళ్ళుకాటుకలాగా నల్లగా ఉంటాయి (కో. 50).

కాటినమేను: రూ. చూ. కాటిక మేను (కో. 16).

కాటిమేను ఉర్లాలు: ఒకరకం చేప (కో. 11).

కాటుకొయ్య: పర్యా. చూ. కాటికాయముక్క. చెక్కల్ని చెక్కేటప్పుడు లేదా నరికేటప్పుడు మోపు కోసం భూమ్మీద పెట్టే కొయ్యదిమ్మ (కో. 34).

కాటుదుంగ: పర్యా. చూ. కాటికాయముక్క చెక్కల్ని చెక్కేటప్పుడు లేదా నరికేటప్పుడు మోపు కోసం భూమ్మీద పెట్టే కొయ్యదిమ్మ (కో. 31).

కాటేసింది: తెప్ప ముందుకు పొరగడం (కో. 54).

కాడ్‌లివర్ ఆయిల్: కాడ్ అనే చేప లివరునుంచి తీసిన నూనె. ఈ నూనెతో పోపుపెడితే దగ్గు పోతుందట (కో. 20).

కాడ: కదురు పైభాగంలో పొడవుగా ఉండే ఇనుము లేదా కొయ్యముక్క; పురిపెట్టే నూలు దీనికి తగిలి

స్తారు (తె 7, 9, 23; రా. 2, 25, 32, 34, 35).

కాడబద్ద: కావడకి వేసే కొయ్యబద్ద (తె. 37).

కాడి: కదురుకు వేసిన పూచ (తె. 19).

కాడిలాతట్టు: తెరచాప వెడల్పుగా ఉండే పైపుభాగం. కొడి కింద భాగం (కో. 22).

కాణాగంత: సుమారు నాలుగంగుళాలు పెరిగే యీ చేప నలుపు తెలుపు కలిసిన రంగులో ఉంటుంది (కో. 6).

కాండ్లకుంట: చేపలు దొరికే ప్రదేశం (తె. 11).

కాండ్రవల: రూ. చూ. కండ్రవల (తె. 14).

కాండ్రాల: రూ. చూ. కండ్రవల (తె. 14).

కాత్: గాలి (కో. 3).

కాత: వెదురుపెట్టె; ఇందులో పెళ్ళికూతురుకు పప్పు, బియ్యం అరిసెలు, చీర, జాకెట్టు మొదలైన సరంజామా పెట్టి పంపుతారు (కో. 41).

కాతరాళ్లు: ఒకరకమైన రాళ్ళు. వీటిని ఇరగాలకు కడతారు (కో. 45).

కాతాతాడు: పర్యా. డొక్కతాడు. కొబ్బరిపీచుతో పేనిన తాడు (కో. 36).

కాతాబొక్క: నీళ్ళు గౌతుకన్నంలోనికి రావడానికి పడవలోపల ఏర్పాటుచేసిన రంధ్రం (కో. 22).

కతురాయి: పర్యా. చూ. కల్లు. లంగరు బరువుగా ఉండి నీటి అడుగుకు త్వరగా వెళ్ళడానికి కట్టిన పెద్దరాయి. ఈ రాయి లేకపోతే లంగరు నీటిపైన తేలుతుంది (కో. 50).

కతువల: వల అడుగున వెడల్పయిన కన్నులుంటాయి. ఈ భాగం నీటౌలలోని చిన్న కన్నులకు దెబ్బ తగులకుండా ఉంటుంది (కో. 1.)

కానగచ్చాళ్లు: ఒకరకం చేప (కో. 47).

కానాకదురు: కదురుజాతి చేప. సుమారు బారెడు పొడవుండే యీ చేప లావుగా ఉంటుంది. దీని మూతి పొడవుగా, కడుపు తెల్లగా, వెన్నుమీద నల్లగా ఉంటుంది. ఈ చేపలు ఆరోగ్యానికి మంచివట (కో. 39).

కానాగంత: సుమారు జానెడు పొడవున అరచేతి వెడల్పున బొంత అరటికాయంత లావువుండే యీ చేప నల్లగా ఉంటుంది. దీనిలో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. దీని వెన్నుమీద పసిమిగా నల్లగా ఉంటుంది (కో. 15, 16, 36).

కానాగడత: రూ. చూ. కానాగరప (కో. 39, 46).

కానాగరత: పర్యా. చూ. బుగ్గ(లు). 1. భూమిలో నుంచి నీరు ఊరే ప్రదేశం, 2. నురుగు, 3. కెరటం ఎత్తుగా వచ్చినపుడు ఏర్పడే యెత్తు, 4. వలతాడు (కో. 54).

కానాగరప: రూ. కానాగడత. తెల్లగా మూరెడు పొడవునవుండే యీ చేపకు ఒక ముల్లుంటుంది. పొలుసు, పళ్లవుండవు. వలలకు గేలాలకు దొరుకుతుంది. దీని మాంసం మెత్తగా రుచిగా ఉంటుంది (కో. 45).

కాను: 1. తూము. చెరువునుంచి పొలాలకు నీరు పోయేటందుకు ఏర్పరచిన మార్గం, 2. నావలో నీళ్ళు నిలిచేప్రదేశం (కో. 3, 5, 13, 31, 37; రా. 35).

కానుపు నెత్తలి: రూ. చూ. నెత్తళ్ళు, నెత్తళ్ళ జాతి చేప (కో. 49).

కాపచెరుపుచుక్క: ఉ. కాపచెరుపుసుక్క, పర్యా. కాపుచుక్క. అర్ధరాత్రిపూట తూర్పు దిక్కున కనిపించే పెద్దనక్షత్రం. దానిని చూచి ఒక కాపు తెల్లవారినదని పొలం వెళ్లాడట. కాపును చెరపినది కాబట్టి దానిని కాపచెరపు చుక్క అన్నారు (రా 12).

కాపరాలు అయిపోవు: అన్నదమ్ములు విడివడి వేర్వేరు కాపురాలు పెట్టడం (కో. 54).

కాపాయ: తెరచాప పైభాగం (కో. 1, 3).

కాపిసక: పర్యా. చూ. ఆలగుల్ల. సుమారు మూడంగుళాల పొడవు, ఒకటిన్నర అంగుళం వెడల్పుకల్గి మామిడికాయ ఆకారంలో ఉంటాయి. సాధారణంగా చిప్పపైన లోపల నీలివర్ణాన్నికల్గి గవ్వలాగ ఉంటాయి. నలుపు గోధుమవర్ణంలోకూడ దొరకుతాయి. సముద్రంలో లభిస్తాయి. చిప్పలోపలి పురుగునుతీసి చిప్పను రెండు భాగాలుచేసి, కుండలు మొదలైన వాటి మైలను గీకటానికి ఉపయోగిస్తారు. ఈ చిప్పలను మందుపోసుకునే పాత్రలుగాకూడ వాడుతారు. వీటిని కాల్చి బూడిదచేసి నూనెతోకలిపి పుండ్లకు రాస్తారు. కొన్ని ప్రాంతాలలో లోపలి పురుగును కప్ప అంటారు. వాస్తవంగా అది కప్ప కాదు (తె. 1-6, 11, 30).

కాపు: పర్యా. చూ. కమ్మ. నోరుగల దేవతలు: (కో. 27).

కాపుకాయుట: తొగరు (వలకువేసే రంగు) ను బాగా పురగబెట్టడం (కో. 43).

కాపుదారి సుక్కలు: వరుసగా ఉండే మూడు నక్షత్రాలు (రా. 7).

కాపురాలసుక్క: వేగుచుక్క; దీనిని చూస్తే ఆడ

వారిని కాపురానికి పంపరు (రా. 3).

కాపులు: రూ. కాపులోల్లు, కాపోల్లు; చేపలుపట్టే జాతి వాళ్లు (కో. 30).

కాపులోల్లు: రూ. చూ. కాపులు (తె. 15).

కాపుసుక్క: పర్యా. చూ. కాపచెరుపుచుక్క. అర్ధరాత్రి సమయంలో తూర్పుదిక్కున పొడిచే పెద్ద నక్షత్రం.

కాపోల్లు: రూ. చూ. కాపులు (తె. 16; 19, 21, 24).

కాం: రూ. చూ. కామ (కో. 38, 50, 52).

కామ: రూ. కాం, కాము, కావ్. 1. నూలు కదురు పైభాగంలో ఉండే సన్నటి వెదురుపుల్ల. దీనికే నూలు చుడతారు, 2. ఎత్తాలకు కట్టిన పొడుగుకర్ర. దీనిని చేతితో పట్టుకుని వలను నీటిలోనుంచి పైకెత్తినపుడు చేపలు పడతాయి, 3. కత్తావ (తెడ్డు) పుల్ల. చేతితో పట్టుకుంటారు. పొడవుగా ఉంటుంది. దీనికే రేకువుంటుంది. 4. బాడితకు అమర్చిన కర్ర. పట్టుకోవడానికి అనువుగా ఉండే కర్ర. దీనికి బిళ్ళ కర్రను ఉపయోగిస్తారు (కో. 12, 14, 16, 23, 37, 38, 45, 50, 52, 53; తె. 10, 12, 18, 27, 29, 31, 37, 41).

కామందు: పడవ యజమాని (owner); పడవ సొంతదారు (కో. 16, 22, 38).

కామమొదులు: కదురుపైన వుండే పుల్ల కామ, కదురుబిళ్ళ కిందకామ మొదలు (కో. 23).

కాము: రూ. చూ. కామ (కో. 10, 38, 45).

కామునిపున్నం: ఉ. కామనిపున్నం, కాముడిపున్నం, కావనిపున్నం; రూ. కాముని పండుగ; పర్యా. హోళీ. ఫాల్గుణమాసం పౌర్ణమిరోజున కట్టెలువేసి కాల్చి కామదహనం చేస్తారు. అన్నికులాలవాళ్లూ యీ పండుగ చేస్తారు. ఉదయంనుంచి మధ్యాహ్నం దాకా ఆడతారు. కాముని పిడకలు కాలుస్తారు. రంగులు చల్లుకుంటారు. మేకలుకోసి మొక్కుబళ్ళు చెల్లించుకుంటారు. కొమ్మాల, కొంటచన, భద్రాచలం, యాదగిరి, వేములవాడ మొదలైనచోట్లకు పోయి పండుగ జరుపుకుంటారు. ముడుపులు చెల్లిస్తారు (తె. 9, 16, 26, 37–39).

కాయచేమ: తెల్లగా, బద్దగా ఉండే ఒకరకం చేప (కో. 9).

కాయనాను: ఒకరకం నాచుమొక్క; దీని ఆకు వెడల్పుగా ఉంటుంది (తె. 40).

కాయముడి: వలలో ఒక కన్నుకు మరొక కన్నుకు వేసే ముడి (కో. 53).

కాయలం: రూ. చూ. కాయిలం; రెండువేళ్ళ వెడల్పునవుండే యీ చేప సుమారు రెండంగుళాల పొడవుంటుంది (కో. 21).

కాయలాపరిగి: పరిగజాతి చేప (కో. 34).

కాయి: పెళ్ళికూతురుకు ఇచ్చే ముప్పైరెండు రూపాయలు (రా. 28).

కాయితపు పర్క: పర్యా. కుమ్మరిచేప. పలకజాతి చేప (తె. 23).

కాయిరిపట్టడం: మనిషి కనపడనంతగా దట్టంగా ముంచుపట్టడం (కో. 33).

కాయిలం: రూ. కాయలం. సుమారు మూడు అంగుళాలు పెరిగే యీ చేప తెల్లగా, సన్నగా ఉంటుంది. దీని కళ్ళు పక్కలకు వుంటాయి. వెన్నుమీద నల్లగా, గట్టి యీక వుంటుంది. చెమికలదగ్గర రెండు ఈకలు, పొట్టకింద రెండు ఈకలు వుంటాయి. వెన్నుమధ్య మొదలయి తోకవరకు ఒక ఈక వుంటుంది. తోక పంగిలితోక. శరీరం మధ్య భాగంలో మూడు చారికలు నీలిరంగులో ఉంటాయి. తోక చిన్నదిగా గుండ్రంగా ఉంటుంది. మూతి చిన్నది. సన్నటి పొలుసు వుంటుంది. జానెడు పొడవున చెయ్యివెడల్పున వుండే కొన్ని చేపలు పచ్చరంగులో ఉంటాయి. జగ్గులదగ్గర అటూయిటూ ముళ్ళు పొడవుగా ఉంటాయి. తోక మొదటి నుంచి చివరిదాకా ఈకలుంటాయి (తె. 15, 23, 26, 37).

కార: (**Equula Fasciatus**): సుమారు నాలుగు నుంచి ఎనిమిది అంగుళాల పొడవు, మూడంగుళాల వెడల్పుగల తెల్లటి సముద్రపు చేప. దీని శరీరం కోలగవుండి పక్కలకు అదనుబడి వుంటుంది. మూతి ముందుకుసాగి వుంటుంది. మొప్పకింది అంచుభాగం రంపపు పళ్ళలాగా ఉంటుంది. దీనికి బొడ్డుదగ్గర ఒక ముల్లు, పైభాగంలోనూ కిందిభాగంలోనూ ముళ్లుంటాయి. కంటికి పైభాగంలోకూడా ముళ్ళుంటాయి. పళ్ళు మామూలుగ చిన్నవిగా వెండి 'చుక్క'లో మాత్రం కింది దవడకు రెండు పెద్దపళ్ళు వెండిరంగులో ఉంటాయి. వీపు రెక్క మొదటిముల్లు పెద్దదిగా ఉంటుంది. తోక రెక్క బాగా చీలివుంటుంది. శరీరం వెండిరంగులో ఉండి వీపునుంచి కడుపువరకు సన్నటి నల్లటి చారలుంటాయి. వీటిని **'Silver Vellies'** అంటారు. చేపలు గుండ్రంగా ఉంటాయి. కారలు, పారలు ఒకేజాతికి చెందిన చేపలు. సముద్రపుటొడ్డున ఇసుక

లోనూ, బురదనేలల్లోనూ దాగివుంటాయి. నాచు, చిన్న రొయ్యలు పీతలు వీటి ఆహారం. ఉప్పాడ, కళింగపట్నం, కోనాడ, గోపాల్‌పూర్, పుక్కిలి పేట, పూండి, పూడిమడక, పోలవరల, భీముని పట్నం మొదలైన ప్రదేశాల్లో ఆగస్టు నెలనుంచి ఏప్రిల్ నెలదాకా యీ చేపలు దొరకుతాయి. ఇరగ వల, పెద్దొల, అలివివల, మడివల మున్నగు వల లతో ఈ చేపల్ని పడతారు (కో. 4, 38, 44, 45, 50, 53); జ. రూ. ఉల్లి—, ఎమ్మన—, కమ్మ—, తొత్తు—,.

కారట్లబెండు: వల తేలేటందుకై వల పైభాగంలో కట్టిన బెండ్లు. ఇదొకరకం చెట్టుకొయ్యకు చెందినవి (తె. 9).

కారట్లు: రూ. కేరట్లు, పర్యా. చూ. బెండ్లు. జిల్లేడు, అవిసె, ములగ, బూరుగ, కాకెదురు, మలబారు, తిలకర్ర మొదలైన కొయ్యముక్కలను వలలకూ, చేపలు పట్టే యితర సాధనాలకు వాడతారు. ఇవి ఒక్కొక్కటి అయిదారంగుళాలుంటుంది, 1. గాలాల కొక్కెలుదారాన్ని నీటిలో ముంచకుండా దారం నీటిపై తేలేందుకు వాడతారు, 2. చేపలకెరగా వేసే తవుడుముద్దను ఈ బెండుముక్కలకు గుచ్చుతారు, 3. వలలు నీటిలో తేలేటందుకు బెండ్లు కడతారు, 4. చేపలు పడినట్లు గుర్తించడానికి బెండ్లు ఉపక రిస్తాయి, 5. కదురుకు పూచలోవేస్తారు, 6. పొడవు బెండ్లకు నూలు చుట్టడానికి వుపయోగిస్తారు (తె. 6, 33, 35).

కారడి: లడిగ; ముడినూలు చుట్ట (రా. 17).

కారతాడు: వినుకొలలో ఒక తాడు. నిలువుతాడుకు ఇలాంటివి మూడు వుంటాయి. పలచుట్టూ కూర్చ డానికీ, బలానికీ యివి కడతారు (తె. 36).

కారిక: ఏటి ప్రవాహం గట్టు కోసినవుడు యేర్పడ్డ కొత్త గడ్డ (రా. 23).

కారిపోవు: పర్యా. కారు. చేప వలనుంచి తప్పించుకు పోవడం (తె. 23).

కారు: పర్యా. చూ. కారిపోవు. చేప వలనుంచి తప్పించుకు పోవడం (తె. 15).

కారుపు: ఉ. కార్పు. 'బెంద' (మావులాంటి పరికరం) లో చేపలు దులుపుకునే భాగం; ఈ భాగంనుంచే బ్కెదలో చిక్కిన చేపలు వల వెలుపలికి తీస్తారు (కో. 27, 40, 42).

కారుప్పి: (Pristipoma Maculatus) : రూ. చూ. కరిపి.

కారువోయ్ పెరగాలు: బాలెంతలకు పెట్టే ఒకరకం ఎండు చేపలు (కో. 31).

కారెంద్రకాయ: లావుపాటి కాళ్ళను, కొండ్లనుకల్గి నల్లగా ఉంటుంది. శరీరం పైభాగాన తాబేలుకు లాగా బొచ్చె వుంటుంది. పుర్రె మీద చారలుంటాయి. సముద్రంలో దొరికేవి పెద్దవిగానూ, చెరువుల్లో వాగుల్లో దొరికేవి చిన్నవిగానూ వుంటాయి. చేపల తోపాటు వలలో చిక్కుకుని వస్తాయి (తె. 3, 9, 12, 14).

కారొయ్య: ఉ. కారెయ్య. ఎరుపు, పసుపురంగునామాలు కలిగి, రాళ్ళ సందుల్లో నివసించే రాతిచేప. దీనికి మీసాలుంటాయి (కో. 45, 50).

కార్క్‌ఫ్లోట్: పర్యా. చూ. బెండు. జిల్లేడు, అవిసె, ములగ, బూరుగ, కాకెదురు, మలబారు, తిలకర్ర మొదలైన కొయ్యముక్కలను వలలకూ, చేపలు పట్టే యితర పరికరాలకు వాడతారు. ఇవి ఒక్కొక్కటి అయిదారంగుళాల పొడవుంటాయి. గాలాల కొక్కెలు దారాన్ని నీటిలో ముంచకుండా, దారం నీటిమీద తేలేటందుకు వాడతారు. 2. చేపల కెరగావేసే తవుడు ముద్దను ఈ బెండు ముక్కలకు గుచ్చుతారు, 3. వలలు నీటిలో తేలేటందుకు బెండ్లు కడతారు; 4. చేపలు పడినట్లు గుర్తించడానికి బెండ్లు ఉపయోగపడతాయి, 5. కదురుకు పూచలో వేస్తారు, 6. పొడవు బెండ్లను నూలు చుట్టడానికుపయోగిస్తారు (తె. 14); (చూ. చి. 31).

కార్క్: వలలకు తేలేందుకు కట్టే పరికరం (కో. 16, 18); (చూ. చి. 30).

కార్కాబోటు: రవాణా పడవ (కో. 16).

కార్గో సరుకు: ఓడలోంచి పడవ మీదకు, పడవ మీద నుంచి ఓడలోకి ఎగుమతి దిగుమతి చేసే సరుకు (కో. 33).

కార్తీక పున్నమ: కార్తీక పవర్ణమి. కార్తీకమాసంలో వచ్చే పూర్ణిమ. ఆనాడు తోటకువెళ్ళి అంతాకలిసి వనభోజనాలు చేస్తారు (కో. 45, 53).

కార్తీక మాసం: ఈ మాసంలో వీరు రాత్రిపూట దేవుణ్ణి కొలుస్తారు (రా. 34).

కార్తెపెట్టు: నూలును పోగులుగా తీయడం (కో. 24).

కాల: రూ. చూ. కాల్వ (తె. 18).

కాలకండబాయి: ఒక రకం చేప. దీని కాళ్ళు చాల పొడవుగా సన్నగా ఉంటాయి. ఇది మనిషిని పట్టు కుంటే వదలదు (కో. 14).

కాలంగిబద్దు: ఒకరకమైన కొయ్య. దీని ముక్కను

వలపైభాగాన వల తేలడానికి కడతారు (కో. 22).

కాలమరల్: (ఉర్దూ). కొర్రమట్టచేప (తె. 14).

కాలమాకమ్మోరు: రూ. చూ. కాలికామ్మోరు (కో. 54).

కాలంగబొద్దు: వల తేలేటందుకు కట్టే ఒక సాధనం. ఇది కాలింగచెట్టు వేరునుంచి తయారుచేస్తారు. ఈ చెట్లు అడవిలో లభిస్తాయి. వీటి వేళ్ళు తెచ్చి చెక్క ఎండబెట్టి వాటిని వలలకు కడతారు. పులసజాతి వలలకు ఎక్కువగా వాడతారు. ఇతర జాతి వలలకు కూడా వాడతారు (కో. 31, 35).

కాలవకట్ట: పర్యా. ఒడ్డు, బాట. పడవలాగుతూ కళాసీలు నడిచే కాలువగట్టు (కో. 9).

కాలవగట్టువల: పర్యా. చూ. విసురువల, విసురోలల జాతివల. ఈ వల సుమారు పదిగజాల పొడవు, ఒకటిన్నర గజం వెడల్పు ఉంటుంది. అడ్డుగా 70, 80 పెద్ద కళ్ళు, పొడవు వరుసన 600-700 కళ్ళు ఉంటాయి. 20 నెంబరు నూలుతో ఈ వల అల్లుతారు. తోంబరలు, కడిచేపలు యీ వలలో పడతాయి (కో. 31).

కాలవగట్టుదారి: పడవలాగుతూ కాలువగట్టువెంట నడిచే దారి (కో. 34).

కాలాయి: (తమి.) తెల్లగా ఉండే పెద్ద రకం చేప. దీని పొలుసు చిన్నది. చర్మం మెత్తగా ఉంటుంది. దీని మూతి చిన్నదిగా, తోక పొడవుగా ఉంటుంది. దీన్ని మాగచేప అనికూడా అంటారు (కో. 5).

కాలికామ్మోరు: రూ. కాలమాకమ్మోరు. సీతానగరం (నేపాడ) పల్లీయులు పూజించే దేవత. మనిషి చనిపోయినప్పుడు అమ్మవారి పేరుపెట్టి బొమ్మలు చేయించి పెడతారు. మంగళవారంనాడు పూజ చేస్తారు (కో. 53).

కాలితాడు: ఉ. కాల్తాడు: రూ. కాల్లతాళ్ళు విసురోలలో లోపలివైపున పొడవుగా ఉండే లావుపాటి నూలు తాళ్లు. సాధారణంగా 12 లేక 13 తాళ్లుంటాయి. పైన వలపట్టి లాగితే ఈ తాళ్ళు వలను ముడుచుకునేటట్లు చేస్తాయి. తట్టోల, పురోల, పల్చనివల, కండోల మొదలైన వలలలో వాడతారు. ఈ తాళ్ళలో పూసలుకూడా కూరుస్తారు (తె. 1, 2; రా. 2, 3, 15, 27, 28, 31, 32, 34, 36).

కాలీవారు: పడవ వెనుకభాగం (అవరం) వైపు మనుష్యులు కూర్చునేటందుకు వేసిన చెక్క. వెడల్పుగా ఉండి, పడవకు అడ్డుగా వేయబడి ఉంటుంది (కో. 23).

కాలెగొట్టు: ఆడ మగ చేప కలిసి జననద్రవం గుడ్లు విడచడం (తె. 18).

కాలెండకిచ్చ: పెద్దచేప నల్లగా, లావుగా ఉంటుంది. చిన్నచేప తెల్లగా ఉంటుంది. కాయలాబడిన వాళ్ళకు అంటే జ్వరపీడితులకు వాతం చేస్తుందని యీ చేపల్ని ఆహారంగా పెట్టరు (రా. 33).

కాలెంజిబద్ద: రూ. చూ. కాళింజిబద్ద (కో. 38).

కాల్లతాళ్ళు: ఉ. కాలితాళ్ళు, కాలీతాళ్ళు, కాళ్ళతాళ్ళు, రూ. చూ. కాలితాడు (తె. 1, 2; రా. 28, 31, 32).

కాల్వ: ఉ. కాలవ, కాలువ; రూ. కాల, 1. పారేనీళ్ల (తె. 14, 16, 22, 28), 2. చేపలను పట్టుకోవ డానికి వాగునుంచి తీసిన బోదె (తె. 15). 3. పొలం గట్లకు పక్కన తీసిన బోదె (తె. 12), 4. పారే నీరు తక్కువగా ఉన్న కాలువ (తె. 10), 5. పారే నీరు ఎక్కువగా ఉండే కాలువ (తె. 9).

కాళింగిబొద్దు: రంగూనోల పైభాగంలో కట్టలుగాకట్టే ఒక రకం చెట్టువేరు. తీగలవలె వస్తాయి. వలకు కట్టే తిల్లకట్టలకు బదులుగా వీటిని వాడతారు. ధవళేశ్వరం (తూ.గో. జిల్లా) లో దొరుకుతుంది (కో. 22, 35).

కాళింజిబద్ద: రూ. కాలెంజిబద్ద. గీతలు గీయడాని ఉపయోగించే పరికరం. పైన చిన్న వెదురుబద్ద కింద ఒక పెద్ద వెదురుబద్ద ఉంటాయి. ఈ రెండ బద్దలమధ్య ఒక వెదురుపేడును పెడతారు. పై ఒక తాడు కడతారు. జేగురురంగులో దీన్ని ముం బల్లలమీద గీతలు గీస్తారు (కో. 37, 38) (చూ. చి. 123).

కాళ్ళకండబాయి: శరీరం నల్లగాఉండి, కాళ్లు బాగ పొడవుగా ఉండే ఒకరకం చేప. శరీరపైభాగ గట్టి పెంకెలాగా ఉంటుంది. కరిస్తే మిక్కిలి బాధ గుడ్లను కంపలలో పెడుతుంది. సూర్యరశ్మికి పగి పిల్లలవుతాయి. ఈ చేప ఆకారంలో బొకికండబాయి లాగా ఉంటుంది. దీని మాంసం తిన (కో. 16, 36).

కాళ్ళపీత: పర్యా. చాకరెయ్యపీత, నమ్మపీత, నాలుగ కాళ్ళను కలిగి, గోపీరంగులో పొడవుగా ఉంటుంది. శరీరంపైన చిన్న బొడికె ఉంటుంది. సముద్ర బురదలో దొరుకుతుంది. తినరు (కో. 39, 45).

కాళ్ళమొక్కమ్మోరు: పర్యా. చూ. కాలికామ్మో (కో. 54).

కాళ్లరొయ్య: ఉ. కాల్లరొయ్య, క్రొశెయ్య. పొ

గోధుమరంగులో, తోక నలుపురంగులో ఉండే యీ చేప కడుపుకింద రెండు కాళ్ళు, ఒక్కొక్కటి అడుగు పొడవున ఉంటాయి. తోక మూడుగా చీలి ఉంటుంది. మధ్యతోక కొద్ది పొడవుగా పక్కలలో ఉన్నవి కొద్ది పొట్టిగా ఉంటాయి. రెండు కాళ్ళతోనే అది ఆహారం తింటుంది. కాళ్ళతో మనిషి చేతిని నొక్కితే రక్తం వస్తుంది. ఆ పట్టు విడిపించుకోలేం (తె. 38). ముందుభాగంలో ఒక ముల్లు, తోకమీద ఒక ముల్లుంటుంది. పొడుగాటి మీసముంటుంది. శేరుకి 10, 12 రొయ్యలు తూగుతాయి (కో. 4, 51; రా. 14).

కాళ్లఎంట్రుకాయ: ఎక్కువ కాళ్ళుకల్గి నల్లగా ఉండే సముద్రం పీత. ఇది మనిషిని కరవదు (కో. 14).

కావ్: రూ. చూ. కామ. నూలు కదురు పైభాగంలో అంటే బిళ్ళకు పైనవుండే సన్నటి వెదురుపుల్ల. దీనికి నూలు చుడతారు (కో. 53).

కాఁవ: రూ. చూ. కామ. తెడ్డును చేతితో పట్టుకునే కాడ భాగం (కో. 22).

కావడి: ఉ. కావిడి. చేపలను మోసుకుని తీసుకుని రావడానికి వాడే సాధనం (తె. 37, 39).

కావబోయు: నూలును వుండగా చుట్టచుట్టడం (రా. 24).

కాలాయివల: కూనోల జాతివల. ఈ వలలో రెండు కర్రలు అటూ యిటూ వుంటాయి. ఆ కర్రలు పట్టుకుని యిద్దరు మనుషులు లాగితే చేపలు వలలో పడతాయి. తడపొల కన్నుల కంటె చిన్న పరిమాణంగల కన్నులుంటాయి. ఇందులో మాగచేపలు పడతాయి (కో. 5).

కావడిచుక్కలు: కావిడి సుక్కలు; 1. కావడి ఆకారంలో ఉండే చుక్కలు. రెండు చివరల గుంపుగానూ మధ్య కావడిబద్దలాగానూ సన్నగా, వరుసగానూ ఉండే చుక్కలు (కో. 14). 2. తూర్పున పుట్టిన పడమటి దిశగా పయనించే 3 వరుసచుక్కలు (కో. 16). 3. పిల్లకోడి చుక్కలు కుంకిన కొంత సేపటికి కుంకేచుక్కలు (35, 43).

కావిరి: దారి కన్పించనంతగా మంచు పట్టి వుండడం (కో. 34).

కావిరిచిప్ప: పడవ చెక్కలనూ, తాళ్ళనూ తెగవేసే ఇనుప పరికరం (కో. 38).

కావు: రూ. చూ. కామ (కో. 45).

కావు చిప్ప(లు): ఉ. కావు సిప్ప(లు); పర్యా. చూ. కాకిచిప్ప: సుమారు మూడంగుళాల పొడవు, ఒకటిన్నర అంగుళాల వెడల్పు కల్గి, మామిడికాయ ఆకారంలో ఉండేచిప్ప. సాధారణంగా చిప్పపైన, లోపల నీలివర్ణాన్ని కల్గి గవ్వలాగా తెలకగా ఉంటాయి. నలుపు గోదుమ వర్ణాల్లో కూడ దొరుకుతాయి. ఇవి సముద్రంలో లభిస్తాయి. చిప్పలోపలి పురుగును తీసి, చిప్పను రెండు భాగాలుగా చేసి కుండలు మొదలైన వాటి మైలను గీకడానికి ఉపయోగిస్తారు. ఈ చిప్పలను మందు పోసుకోవడానికి పాత్రలుగా కూడ వాడతారు. వీటిని కాల్చి బూడిద చేసి నూనెతో కలిపి పుండ్లకు రాస్తారు. కొన్ని ప్రాంతాలలో లోపలి పురుగును తింటారు. లోపలి పురుగును కొందరు కప్ప అని అంటారు. వాస్తవానికి అది కప్పకాదు (రా. 35).

కాసాలు: పర్యా. చూ. కసిం. విసురొల చేదాడుకు, వల ఉంగరానికి కలిపికట్టిన చిన్న నూలుతాళ్ళు. వల ఎక్కువ వెడల్పుకాకుండా చూస్తాయి (రా. 16).

కాసిన్‌గర్ర: ఉ. కాసింకర్ర; రూ. కాసినికర్ర. పడవ మేకులు తయారుచేయడానికి వుపయోగించే ఒక రకం కొయ్య. దీని మధ్యభాగం నల్లగా పక్కలు తెల్లగా ఉంటాయి (కో. 45).

కాసినికర్ర: ఉ. కాసినగర్ర. రూ. కాసిన్‌గర్ర. ఒక విధమైన చెట్టుకర్ర. రెయ్యిగర్ర తెప్పలో ఇనుప మేకులకు బదులుగా, వాటితో సమానంగా పనిచేసే యీ కర్రచెక్కను మేకులుగా వాడతారు (కో. 39, 45, 47).

కాసిముల్లు: పర్యా. కేసాలు. ఒకదానికి నాలుగేసి కాలితాళ్ళువేస్తారు. ఇవి మూడువుంటాయి. మూడూ ముడుస్తారు. వల వేసేటప్పుడు మూడు భాగాలుగా పరచుకుంటుంది (తె. 2; రా. 31).

కాసులపేరు: మెళ్ళో ధరించే ఆభరణం (కో. 34).

కాసులవల: దీనినే కిలుంవల అంటారు. వల తడికగా ఉంటుంది. అయిదు వలలను కలిపి నీటిమీదవెళ్ళిన తర్వాత వలలను బారుగా విడుస్తారు. పడవమీద బారుగా ఫర్లాంగుదూరం విడుచుకుంటూ వెళ్తారు. మొట్టమొదట వెళ్ళేటప్పుడు ఒక కుప్పకు రాయిని కడతారు. ఆ రాయిని లోపలికివేస్తారు. దానిపై ఒక చెండు కడతారు. తరువాత చివరన ఫర్లాంగుదూరం విడుచుకుంటూపోయిన తరువాత పదిగజాల తాడును నీళ్ళలోనికి దించుతారు. ఆ తాడు తెప్పకుకడతారు. అరగంట కూర్చుంటారు. మరలా తాడుతో ఆ వలను తెప్పలోనికి లాక్కుంటూ చెండువరకు

చేర్తారు. ఆ వలను లాక్కునేటప్పుడు వలసందులో ఇరుక్కున్న చేపలను బుట్టలో వేసుకుంటారు. ఈవిధంగా ఒడ్డుకు చేరతారు. ఈ వలలో ఎక్కువగా కానాగంత, గుడ్డింగాడ, రొయ్యలు, సొరచేపలు పడతాయి (కో. 15).

కాసేలు: పర్యా. చూ. కుంటెనకాసేలు. గాలం ముల్లుకు, గాలంతాడుకు కలిపి కట్టినతాళ్ళు (రా. 31).

క్యాగాలు: అడుగు కంగుతాడు (కో. 45).

క్యాగాలురాయి: వల మునగడానికై కట్టే రాయి (కో. 45).

క్యారికోబోటు: టాపులేని బోటు; రవాణాపడవ (కో. 13).

కిక్క్రడ: ఒక రకం చేప (కో. 34).

కిండొల: ఒక రకం వల. ఇందులో పైన బెండ్లు, కింద రాళ్ళు వుండవు. దీన్ని నీళ్ళల్లో పరచినప్పుడు చేపలు ఈ వలకనులలో చిక్కుకుంటాయి. దీనిలో చిన్న మొయ్యలు, చిన్నతుల్లు, అల్లాతిచేప మొదలైన చిన్నరకం చేపలు పడతాయి (కో. 3).

కితలాం: (Galeocerdo Tigrinus): సుమారు 15 నుంచి 20 అడుగులు పెరిగే యీ చేప పైభాగం ముదురు బూడిదరంగులోనూ, కిందిభాగం లేత బూడిదరంగులోనూ వుంటుంది. పళ్ళు పెద్దవిగానూ, త్రిభుజాకారంలోనూ, పదునుగానూ వుంటాయి. పై దవడచుట్టూనూ అంచు (**Lateral Fold**) లాగా ఉంటుంది. ముక్కుపొడవు మూతివెడల్పులో సగం ఉంటుంది. శరీరంమీద నల్లటి మచ్చలుంటాయి. ఇది సముద్రంలో అన్ని జంతువుల్ని - పాముల్ని ఇతర సొరచేపల్ని తింటుంది. దీని నూనెలో విటమిన్ 'ఎ' ఎక్కువగా ఉంటుంది. (కో. 49). జ. రూ. — సొ్రర.

కితలాంసొ్రర (**Galeocerdo Raynerii**) : జ. రూ. చూ. కితలాం, (కో. 39, 44, 45).

కిత్తానిపీసు: కలబందపీచు. పడవలకు కొట్టే మేకుల చుట్టూ దీన్ని చుడతారు. ఇందువల్ల మేకులు గట్టిగా బిగిసి పడవలోకి నీళ్ళు రావు (కో. 34).

కిన్ని: జర్మన్ సిల్వర్ గిన్నె. ఇందులో నీళ్ళుపోసి పచ్చి చేపల్ని వుంచుతారు (తె. 16).

కిందగడ: ఉ. కిందగడ, కిందిగెడ. గాలికి తెరచాప ఎగిరి పోకుండా కిందివైపు కట్టిన వెదురుగడ (కో. 39, 45, 49).

కిందగడతాడు: కిందిగెడకు కట్టిన చిన్నతాడు (కో. 49).

కిందగడస: కత్తెరకాలు కిందవుండే కొయ్య. దీనిలో తెరచాప కొయ్య అడుగును దిగవేస్తారు. కొయ్య పడకుండా ఉండడానికి యిది ఆధారం (కో. 22).

కిందగుండు: ఊదు కింది భాగంలో ఆకారంకోసం గుండ్రంగా వంచి అమర్చిన పూలికొయ్యగుండు (రా. 19).

కిందడమాన్‌తాడు: తెరచాపకు, మురాతాడుకు కలిపి బిగించిన తాడు. కొబ్బరి నులకతో చేసినది (కో. 47).

కిందతాడు: ఉ. కింతాడు (కో. 12); తెరచాప కింద వున్న తాడు (కో. 49).

కిందతాను: నాపొలలో కింద పూసలు కట్టిన భాగం (రా. 18).

కిందపాళం: వలబుట్ట కిందిభాగం (కో. 21).

కిందబగ్గిరికన్ను: చిటారి వలలో కిందివైపు, కిందబగ్గిరి తాడు వెంబడేవుండే వెడల్పు కళ్ళు (రా. 6).

కిందబగ్గిరితాడు: వలకు ఉండే నూలుతాడు. దీనికి పూసలు కూరుస్తారు. కండెలొల, చిటారి వలలకు ఇవి వాడతారు (రా. 6, 9).

కిందబొడ్డుతాడు: కొంటొలలో కిందివైపున నాలుగు పోగులతో అల్లిన తాడు (తె. 41).

కిందబొరుకు: తాబేటి అడుగు భాగంలో ఉండే చిప్ప (కో. 42).

కిందమొత్తాడు: వలకు కిందిభాగంలో వలపొడవునా వుండే తాడు. దీనిని 20 నెంబరు నూలు 12 పోగులు పోసి పేనుతారు. 'నాపదొల' భాగమిది (కో. 21).

కిందరేకు: పర్యా. చూ. కిందిచాప. తెరచాప కిందిభాగం (కో. 39).

కిందసందా: 'మావు'కు కిందివైపు అడ్డంగా వేసిన జముల కట్టు (కో. 27).

కిందఎల్లడి: వలకు ఉండే కిందివైపు వెడల్పుకన్ను (కో. 16).

కిందిఎంటి: పర్యా. కిందెంటితాడు, పరమాన్ కొడి చెంగు కిందిభాగం. దీనికి మూడు తాళ్ళు వుంటాయి (కో. 50).

కిందికంగు: పర్యా. కింది కంగుతాడు. వలకింది తాడు (కో. 33, 63).

కిందికంగుతాడు: పర్యా. చూ. కిందికంగు (కో. 33).

కిందికట్టు: తిరిలో నడుంకట్టు తర్వాతి కట్టు (కో. 40).

కిందిచాప: పర్యా. కిందరేకు, తెరచాప కిందిభాగం (కో. 5).

కిందిదరాగు(లు): పడవలోపలి భాగంలో మధ్య

అమర్చిన కొయ్య(లు) (కో. 24).

కిందిపర్నె: పర్యా. చూ. ఆర్వెచ్చులపర్నె; అనుకువల, ఎరుసువల, సన్నపువలల్లో గొబ్బిపర్నె తరువాతి చుట్టు. 60 కళ్ళు కూర్చి అరవై పెచ్చులు వేస్తారు. పైభాగంలో 60 కళ్ళూ, కిందిభాగంలో 120 కళ్ళూ వుంటాయి (తె. 22).

కిందిపాయిరం: రూ. కిందిపారెం. వలలకు కిందివైపు వుండే వెడల్పాటి (పెద్ద) కన్నులు. దడ్డుదారంతో వేస్తారు. ఇవి వలకు దెబ్బతగులకుండా కాపాడుతాయి (రా. 35).

కిందిపారెం: రూ. చూ కిందిపాయిరం (రా. 11).

కిందివల: రూ. చూ. కిందోల; జాలోలకు కిందివైపు కట్టే మరొకవల, కోలాపోల కిందిభాగం (కో. 43; రా. 25).

కిందివోగ్గిరి: రూ. చూ. కిందోగ్గిరి, కండెలోలలో కింది పైపు వుండే నూలుతాడు (రా. 35).

కింది ఎంటితాడు: పర్యా. చూ. కిందిఎంటి; పరమాన్ కొడిదెంగు కిందిభాగం; దీనికి మూడు తాళ్ళుంటాయి (కో. 50).

కిందోల: రూ. కిందివల; జాలోలకు కిందిభాగంలో ఉండే వల. కోపోలలో కిందిభాగం (కో. 14; తె. 29).

కిందోగ్గిరి: ఉ. కిందోగ్గిరా, కిందివోగ్గిరి; పర్యా. ఎనకయిరు, కిందోగ్గిరితాడు; పైవోగ్గిరిలాగా కిందివైపు అంటే పూసలు కట్టిన తాడు. కండోల, జనపోల, బొటారివల మొదలైన వలలలో ఈ తాడు ఉంటుంది (కో. 2; తె. 20, 40; రా. 6, 13, 17, 19, 24).

కిందోగ్గిరితాడు: ఉ. కిందోగ్గిరతాడు, కిందోగ్గిరి; పర్యా. చూ. ఎనకయిరు. పైవోగ్గిరిలాగా కిందివైపు పూసలు కట్టినతాడు. కండోల, జనపోల, బొటారివల మొదలైన వలలలో ఈ తాడు ఉంటుంది (కో. 3; రా. 8, 17, 19).

కిపలాయిగాలి: పడమటి దిక్కునుంచి వీచేగాలి (కో. 24).

కియ్యావుగర్ర: తెప్ప తయారుచేయడానికుపయోగించే ఒకరకం చెక్క (కో. 39).

కిరాయి: పడవను ఉపయోగించుకున్నందుకుగాను ఇచ్చే పైకం (కో. 35).

కిలవల: రూ. చూ. కిలివల (కో. 31, 36, 39; రా. 13),

కిలాయి(లు): రూ. చూ. కిల్లేయి (కో. 47).

కిలావ్: సొరజాతిచేప. శరీరంమీద పులిమచ్చలులాగా మచ్చలుంటాయి (కో. 38).

కిలితిరిపొరవ: పొరవజాతికి చెందిన చిన్నరకం చేప. దీని వెన్ను గోధుమరంగులోనూ, పక్కభాగం తెల్లగానూ ఉంటుంది. పొలుసు ఉంటుంది. తోక సన్నగా ఉంటుంది. తోక దగ్గర ముళ్ళు ఉంటాయి (కో. 51).

కిలిపోతు: (Therapon Sp.) పర్యా. చూ. బైకీలి.

కిలిమి: పులసచేపలాగా జానెడులోపు పొడవు ఉంటుంది. దీని ఒళ్ళంతా ముళ్ళే (కో. 36), కొన్ని సుమారు బారెడు పొడవుండి మూడు లేక నాలు గంగుళాల వెడల్పు ఉంటాయి (కో. 38).

కిలివల: ఉ. కిలవాల, కిలవల; రూ. కిలుమొల, కిలుంవల, కిలేవల; పర్యా. కాసులవల, సిలవాల. ఈ వలకన్ను పరిమాణం ఒకటిన్నర చదరపు అంగుళం ఉంటుంది. ఇటువంటివి 600 కన్నులుంటే ఒక పట్టి అంటారు. 3 పట్టీలుంటే ఒక గుది అంటారు. ఒక తెప్పకు 4 గుదుల వలను కడతారు. పొడవు దాదాపు 25 బారలపైన ఉంటుంది. వల పైభాగంలో వల తేలడానికి కత్తిమాను కట్టలుకడతారు. కింద రాయికడతారు. ఇద్దరు లేక ముగ్గురు కలిసి సముద్రంలో ఈ వలను ఒడ్డి చేపలు పడతారు. సముద్రంలో లోతులలో ఈ చేపలుంటాయి. ముదురు ఆకురాయి, వంజిరం, మాగ, రొయ్యలు, ఎంగళ్ళు, సొరలు, తెల్లలు మొదలైన చేపలు ఈ వలలో పడతాయి (కో. 15, 36, 39, 49)

కిలుమొల: రూ. చూ. కిలివల (కో 49).

కిలుంవల: రూ. చూ. కిలివల (కో. 15).

కిలేవల: రూ. చూ. కిలివల (కో. 39, 45).

కిలో: పర్యా. కేజీ. చేపల తూనికలో ఒక ప్రమాణం, (1000 గ్రాములు) (కో. 9, 19; తె. 1, 5, 8, 22, 25, 29; రా. 22, 23) కిలో చేపల ధర 2-50 (కో. 9), 1-10 (కో. 19), పచ్చి చేపలు 0-50; ఎండు చేపలు 1-25 (కో. 6); 0-50 నుంచి 0-75 (తె. 5); చిన్నవి: 2-00, తెల్లవి: 1-50 (తె. 9); 3-00 (తె. 10); చిన్నవి: 1-50; తెల్లవి: 1-00; నల్ల: 2-50 (తె. 12); 2-00 లేక 3-00 (తె. 13, 14); 10-00 (తె. 15); 3-00 లేక 4-00 (తె. 16); 5-00 (తె. 17); 4-00 (తె. 22); 10-00 (తె. 23).

కిల్లి: ఒక రకం చేప (కో. 46).

కిల్లిమిసరకాయ: కుంకుడుకాయ ఆకారంలో ఉండే

ఒక రకం కాయ. దీన్ని పొడిచేసి నీళ్ళలో కలిపితే చేపలు చస్తాయి. అపుడు వాటిని పట్టుకుంటారు (కో. 22).

కిల్లేయి: రూ. కిలాయి. నల్లగా ఉండే ఒకరకం చేప (కో. 7).

కిష్టజెల్ల: రూ. కిష్టావిజెల్లా, క్రిష్టజెల్ల. తెలుపురంగు చేప. ఇది ముళ్ళజెల్లకంటె పెద్దది. దీనికి ముళ్లుంటాయి. (రా. 11, 18), పొగమూతి కలిగి, గుండ్రంగా ఉండే యీ చేప పొడవుగా ఉండి గుడిజెల్ల ఆకారంలో ఉంటుంది. నడిదాల ముల్లుపక్కన ముళ్ళుంటాయి (కో. 9; రా. 11, 12, 18).

కిష్టబొచ్చె: పర్యా. చూ. ఎర్రజాలిగండి. మూరెడు నుంచి బారెడు పొడవు వరకూ పెరిగే తెల్లటి, బొచ్చెజాతి చేప. బొర్రగా ఉంటుంది. మూతి, తోక సన్నగా ఉంటాయి (కో. 4, 8).

కిష్టావిజెల్లా: రూ. చూ. కిష్టజెల్ల (కో. 9).

కీగాల్లు: కొంటాలకు కిందిభాగంలో, పైభాగంలో ఉండే కన్నుల భాగం. ఒరుసొలకు కిందిభాగంలో మాత్రమే ఉంటుంది. వీటికి వలలోని కన్నుల కుపయోగించే నూలుకంటె కొంచెం లావుపాటి నూలు వాడతారు. దీన్ని వలకళ్ళలాగా అల్లుతారు. వలకు రెండు మూడు వరుసలు అల్లుతారు. అంటే రెండుమూడు కన్నుల వెడల్పు అల్లుతారు (కో. 28).

కీగొలతాడు: కింది వలతాడు (కో. 38).

కీంగల: రూ. కీంగొల, ఇది ఇరగొలజాతి వల. ఆకారంలోనూ వలలోని భాగాల అమరికలోనూ ఇరగొలలాగే ఉంటుంది. కానీ కన్ను పరిమాణంలో తేడా ఉంటుంది. కొంటాల కిందిభాగం (కో. 5, 47).

కీంగలతాడు: వలకింది భాగంలో రాయికి కట్టిన తాడు (కో. 53).

కీంగలది: వలకిందిభాగంలో ఉన్నతాడు (కో. 53).

కీంగలిపన్ను: పెద్దొల, కిందొలలో భాగం (కో. 49).

కీంగొల: రూ. చూ. కీంగల (కో. 39, 50).

కీఛాయ: మూతి పొడవుగా ఉండి, పెద్దపులి మచ్చలు కలిగిన ఒకరకం చేప (కో. 9).

కీడాంకవురు: 'కీల్‌పాక్‌కోలు'కు కట్టిన కొబ్బరితాడు (కో. 1, 3).

కీడె(లు): పురుగులు; చేపలకు ఒకరకమైన ఆహారం (తె. 19).

కీతలము: దీని శరీరం పులిపెగ్గులు (మచ్చలు) కలిగిన ఒకరకం చేప (కో. 15).

కీల్‌కాత్: తూర్పు దక్షిణం మధ్యమూలనుంచి వీచేగాలి (కో. 3).

కీల్‌పాక్‌కోల్: ముంగాకోల్ అనే రెండు వెదురు కర్రల్లో తెరచాప కట్టిన వెదురుకర్ర (కో. 1, 3).

కీలి: ఉ. కీళి (Clupea Kanagurta) సుమారు ఒకటిన్నర అడుగు పొడవు, ఒక అడుగు వెడల్పు వుండే యీ సముద్రపు చేప వీపు నీలం-ఆకుపచ్చ కలిసిన రంగులో ఉండి, బంగారు రంగులో మచ్చలు కలిగివుంటుంది. వీపు భాగంలో మొప్ప వెనుకభాగం నుంచి 8 నల్లటి మచ్చలు ఒకే వరుసలో ఉంటాయి. దీని శరీరం కోలగా ఉండి పక్కలకు అదమబడి వుంటుంది. వీపురెక్కతో సమంగా కింది రెక్క వుంటుంది. కడుపు కిందిభాగం రంపపు పళ్ళలాగా ఉంటుంది. గుదంరెక్క వుంటుంది. తోకరెక్క బాగా చీలి వుంటుంది. మంచినీటిలో దొరికే చేపవీపు ఉప్పు పేర్లలో లభ్యమయ్యే చేప వీపుకన్న వెడల్పుగా ఉండడానికి కారణం అవి గుడ్లు పెట్టడానికి ఉప్పు పేర్లలో నుంచి మంచినీటిలోనికి రావడమే అంటారు. వీటి వీపుమీద ఉడుత మచ్చలను పోలిన మచ్చలుంటాయి. ముఖం మీద మూడు నామాలు, కడుపు మీద ఆరు నామాలను పోలిన నల్లటి చారలుంటాయి. వెన్నుభాగం అంతా ముళ్ళే (కో. 38, 39, 44, 45, 47, 50, 53,). జ. రూ. పాయ—, బ్ర —, బై —, సముద్ర—, సోమన్న—, సోమార—.

కీలిపోతు: ఉ. కీలుపోతు; పర్యా. చూ. కీసాంపోతు. ఒక రకం కీలిజాతి చేప (కో. 38, 46, 49).

కీలిబొట్టు: ఒక రకం చేవ (కో, 39).

కీలు: రూ. కీలి. పడవలకు వేసే నల్లరంగు. పడవ చెక్కల ఖాళీల నుంచి నీరు రాకుండా ఉండేందుకు దీన్ని పూస్తారు (కో. 16, 22, 37, 38).

కీలుకట్టు: చుక్కానికి, పడవకు కలిపి బిగించిన ఇనుపకట్టు (కో. 3).

కీలుకుండ: పడవలకు వేసేరంగు కాచే మట్టికుండ (కో. 24, 37).

కీలునాటు1: చుక్కాని కిందిభాగంలో - అంటే నీటి భాగంలో తెడ్డులాగా ఉండే కర్ర (కో. 22).

కీలునాటు2: చుక్కానికి పడవకు, చుక్కానికి బుర్రకు బిగించిన ఇనుపకట్లు (కో. 22).

కీలుపోతు (**Therapon Puta**): పర్యా. బైకీలి, సముద్ర కీలి. నామాలు కల్గిన కీలుజాతి చేప. ఇవి ముఖ్యంగా సముద్రంలో రాళ్ళ సందుల్లో ఉంటాయి.

సముద్రపు పోటు సమయంలో నదీముఖద్వారంలో ప్రవేశించి, కొన్ని సమయాలలో తిరిగి వెళ్ళలేక మంచినీటిలో మిగిలి అక్కడే బతుకుతాయి. పేద వాళ్ళు మాత్రం వీటిని తింటారు. మొప్పకు ముళ్ళుంటాయి. వీపురెక్క ఒకటి వుంటుంది. గుదంరెక్కకు మూడు ముళ్ళుంటాయి. శరీరం బూడిదరంగులో ఉండి నాలుగు నల్లటి చారలు కలిగివుంటుంది. మూతి ముందుకు చొచ్చుకొని వుంటుంది. పెదిమలు మందంగా ఉంటాయి. రొయ్యలు, పీతలు, నాచు, కీటకాలు (larvae) వీటి ఆహారం. కొంటోల, విసురోల, పెద్దోలలో పడే యీ చేపలు పూడిమడక, ఉప్పాడ, గంజాంకోనాడ, భీమునిపట్నం మొదలైన చోట్ల దొరుకుతాయి. (కో. 45).

కీళ: తెప్ప అడుగుభాగం (కో. 7).

కీళావ: జానెడుపైన పొడవుండే యీ చేప తెల్లగా ఉంటుంది. వెన్ను మీద రెండు గీత(చార)లు వుంటాయి. నల్లటి చేపలు కూడా కొన్ని వుంటాయి (కో. 45); జ. రూ. కఱ్ఱ—, నామాల—, సోమన్న—.

కీసాం: సుమారు మూడు అంగుళాలపొడవు, రెండు వేళ్ళ వెడల్పు పెరిగే యీ చేప వెన్నుమీద చార లుంటాయి. రెండు రంగుల్లో ఉంటుంది (కో. 3, 36; రా. 13).

కీసాంగొరక: (Therapon Jarbua) ఈ చేపలు ముఖ్యంగా సముద్రంలో ఉంటాయి. సముద్రం పోటు వచ్చిన సమయంలో నదీ ముఖద్వారంలో ప్రవేశించి కొన్ని సమయాల్లో తిరిగి వెళ్ళ లేక మంచినీటిలోనే మిగిలిపోయి బతుకుతాయి. పేద వాళ్ళు మాత్రం వీటిని తింటారు. మొప్పకు ముళ్ళుంటాయి. వీపురెక్క ఒకటి వుంటుంది. గుదంరెక్కకు మూడు ముళ్ళుంటాయి. దీని శరీరం మీద నీలం బూడిదకలిసిన రంగులోనూ, కిందిభాగం వెండి రంగులోనూ వుంటుంది. మూడు ఎరుపు చారలు అర్ధ చంద్రాకారంలో ఉంటాయి. మూతి ముందుకు చొచ్చుకుని వుంటుంది. పెదిమలు మందంగా ఉంటాయి. పీతలు, నాచు, రొయ్యలు, క్రిములు (Larvae) వీటి ఆహారం. గంజాం, కోనాడ, భీమునిపట్నం, పూడిమడక, ఉప్పాడలలో ఇవి దొరకుతాయి. కొంటోల, పెద్దోల, ఇరగోల వేసి పడతారు (కో. 38) (చూ. చి. 132).

కీసాంపోతు: పర్యా. చూ. కీలపోతు. తెల్లగా వేలెడు పొడవు వుండే యీ చేప శరీరంమీద నల్లటి జీరలుంటాయి (కో. 38).

కీసుగొర: ఇది గొరకజాతి చేప (కో. 38).

కుక్క: ఈ మాటమీద జాలరులు వాడే సామెతలు: 1. 'గాయిల్లుకుక్క, గాయిల్లుకుక్కతోన బన్నదు' - ఇంట్లో వారు ఇంట్లో వారికి పనికిరాదు. 2. 'కుక్క కల్సున్నకుక్క ల్కాడ్కెటోతది, యిడి కుక్కనటోదు' - మనిషి చేతికందుబాటులో ఉన్న దానికంటె అందుబాటులో లేని దానిని ఆసిస్తాడు (తె. 1).

కుక్కజెల్ల: జెల్లజాతిచేప. జెల్లకంటె చిన్నచేప. ఎఱ్రటి, తెల్లటి రంగులలో ఉంటాయి. మూర మీసా లుంటాయి (కో. 20; రా. 24).

కుక్కదడ్డు: జానెడునుంచి మూరడుపొడవు పెరిగే యీ చేప నలుపు రంగులో ఉంటుంది (కో. 4, 6).

కుక్కదుండావ: రూ. చూ. కుక్కదొండేవు (కో. 39).

కుక్కదొండేవు: రూ. కుక్కదుండావ. చేపంతా ఎరుపు రంగులో ఉండి తోకమాత్రం నలుపు రంగులో ఉండే యీ చేప దొండావ జాతిచేప (కో. 44).

కుక్కపొగాకు: పొగాకు ఆకారంలో ఉండే ఒకరకం ఆకు. ఈ ఆకుపొడిని నీటిలో చల్లితే చేపలు వస్తాయి. అపుడు వాటిని పట్టుకుంటారు (కో. 51).

కుక్కబొంతు: పర్యా. రాయబొంతు. సుమారు జానెడుపొడవున నల్లగా ఉండి, బొంతుజాతికి చెందిన యీ చేప శరీరంమీద మక్క (మచ్చ) లుంటాయి. పొలుసులుండవు. మూడు రెక్క లుంటాయి. ఇది నీళ్ళలోని రాళ్ళసందుల్లో ఉంటుంది (కో. 39, 45).

కుక్కమట్టు: ఒకరకం చేప (కో. 36).

కుక్కరొయ్య: ఉ. కుక్కరెయ్య. పొట్టకింద కుచ్చు వుండి, కాళ్ళు వెడల్పుగా ఉండే ఒకరకం చేప. దీనికి మీసాలుండవు. దీనిని తినరు (కో. 12, 38).

కుక్కసబేలు: చెక్కనుంచి మేకలు లాగే పరికరం (కో. 37, 38). (చూ. చి. 120).

కుక్కసావడాయి: ఉ. కుక్కసావడా, కుక్క సావిడాయి; పర్యా. కోకమట్ట, కోకసవారి, బొంబాయిసావడ. సావడజాతిచేప. మూరెడుపొడవు పెరుగుతుంది. చేప లావుగా ఉంటుంది. నోటి నిండా పళ్ళు. మూతి పొట్టిగా ఉంటుంది. అడుగు దవడ పెద్దది. తోకరెక్క మూడు వంకీలుగా, త్రిశూలాకారంలో ఉంటుంది. రెండు వీపురెక్క లుంటాయి. మొదటి వీపురెక్క పెద్దదిగానూ,

నడుంమధ్యగా, దానికిందనే కిందిరెక్క వుంటుంది. రెండోవీపురెక్క చిన్నది. దానికింద గుదంరెక్క ఉంటుంది. శరీరం పొడవుగాఉండి పక్కలకు అదమబడివుంటుంది. వీపు బూడిదరంగులోనూ, అడుగుభాగం తెల్లగానూ వుంటుంది. శరీరంమీద నక్షత్రాలవంటి మచ్చలుంటాయి. దీనినే **Bombay duck** అంటారు. నదులలో ఉప్పుటేర్లలో సముద్రాలలో దొరకుతాయి. మంచి రుచిగల చేప. ఎండబెట్టి, ఉప్పుచేపనుచేసి తింటారు (కో. 14, 15, 24, 38, 47, 49).

కుక్కతాళ్ళు: దొబ్బుడొాల కర్రలకు వలను కలిపి కట్టిన చిన్నతాళ్ళు (కో. 38).

కుక్కరిగుండెవటం: వటుంజాతి చేప. దీని గుండె దృఢంగా ఉంటుందట (కో. 44).

కుక్కడివల: ఇది కోటొాలలాగా ఉంటుంది. అదే ఆకారంలో, తాళ్ళు, పూసలు, బెండ్లుకలిగివుంటుంది. దీని కన్నుపరిమాణం చాల చిన్నది (రా. 29).

కుక్కురుగుండు: ఒకరకం చేప (కో. 45).

కుంకం: కుంకుమ. ముదురు ఎరుపు రంగు (కో. 50).

కుచ్చికొయ్య: లంగరుకు బదులుగా పడవను నీటిలో నిలపడానికి ఉపయోగించే కొయ్య. ఈ కొయ్యను నీటిలో పాతి పడవను దీనికి కడతారు (కో. 3).

కుచ్చీకర్రల కాడసుట్టు: దొబ్బిడొాలలో భాగం (కో. 36).

కుచ్చు: సుమారు కేజీనుంచి రెండుకేజీల బరువు తూగే యీ చేప కొడదచేపలాగా నల్లగా, పొడవుగా ఉంటుంది. మట్టిలోతు నీళ్ళల్లో నివసిస్తుంది. బురదనీటిలో కూడా బతుకుతుంది. దీని కడుపుకింద తెల్లటి పొడలుంటాయి. నోరు, తోకచివరల వెడల్పుగా ఉంటుంది. తోక మూతి చిన్నవి. దీని తలలో కందిబేడంత రాయి వుంటుంది. ఆది నేత్ర వ్యాధులకు పనిచేస్తుందంటారు. కంటిలో మచ్చలు, పువ్వులు ఏర్పడితే ఈ చేపరాయి ఆవుపాల నురుగు, సముద్రపుగుల్లతో కలిపి నూరివేస్తే ఆ జబ్బు తగ్గుతుందట. ఇది చిన్నచిన్న చేపల్ని, పాచి వగైరాలను తిని బతుకుతుంది. గాలాలతో వలలతో వీటిని పడతారు (రా. 21, 22, 24-26).

కుచ్చుకర్ర: దొబ్బుడొాలకు అటువైపు యిటువైపు కట్టిన వలకర్రలు (కో. 38).

కుచ్చుతాడు: విసురుగేలానికివుండే తాడు. గట్టిగా ఉంటుంది (రా. 48).

కుచ్చులతోడు: వలతాడు (కో. 31).

కుచ్చుళ్ళతాడు: ఇరగొాలలో మంజుళ్ళపైన వేసే తాడు (కో. 53).

కుచ్చెలు: చెరువు మధ్యలో ఉన్న రాళ్ళగుట్ట (తె. 14).

కుజాంతాడు: పరమానుగెడకు, మురాకు కట్టేతాడు (కో. 34).

కుంచం: ధాన్యం కొలత విశేషం (కో. 36).

కుంచమ్మ: ఈమె ఒక దేవత. ప్రతి కొత్తమాసకు పూజ చేస్తారు (కో. 45).

కుట్టు: 8 వలలో ఒక భాగాన్ని, మరొకభాగాన్ని కలుపుతూ కుట్టిన కుట్టు. ఈ కుట్టును దారంతో వేస్తారు (రా. 18), (తమి.) గేలాం ముల్లుకు గుచ్చే ఎర (కో. 3).

కుట్టుడుముల్లు: వల అల్లే పరికరం. వెదురుపుల్ల. దీనికి రెండు వైపులా సూదిలాగా ఉండి దారం పెట్టి వల అల్లుతారు (రా. 18).

కుడపరాయి: పర్యా. చూ. చిల్లపీత. కాళ్ళను, గిట్టలను కల్గినల్లగా ఉంటుంది. చిల్లకంప చెట్లమీద ఉంటుంది. ఆకారంలో చిన్నది (కో. 16).

కుడాం: రూ. చూ. కుడుం. ఎద్దాడుమొగం. పెద్ద తాడును వలకు కట్టేచోటు (కో. 45; రా. 6).

కుడికొమ్మ: తెప్ప కుడివైపు భాగం (కో. 39).

కుడిగోల: ఉ. కుడికోల. తోపెలలో పొడవుగా ఉండే కర్ర; అడుగు కర్ర కాక మిగిలిన మూడో కర్ర. నిలువు కర్ర కంటె చిన్నగా ఉంటుంది. సుమారు 3 అంగుళాల పొడవుంటుంది. ఎత్తాలలో పొడవుగా ఉండే కర్ర. వలకు కట్టబడి వుంటుంది (తె. 9, 11· 12, 23).

కుడిచాప: తెరచాప పైభాగం (కో. 16).

కుడిచేయికొమ్మ: తెప్ప కుడివైపు వుండే కొయ్య (కో. 53).

కుడితాడు: ఉ. కుద్తాడు. బహు. కుడీతాళ్ళు. కుడీదాల్లు, కుడిదాళ్ళు. విసురొాలలో నిడిదాళ్ళకు కట్టివుండే చిన్నతాళ్ళు. వీటి మొదలు భాగాలు నిడిదాళ్ళకు, చివరి భాగాలు వల అడుగున ఉన్న కాల్తాడుకు కడతారు. ఇవి నూలుతాళ్ళు. ఇవి వలను ముడుచుకునేటట్లు చేస్తాయి. సన్నొాల, యెద్దర్నొాల, అన్నొాలల్లో దీన్ని రెండు మడతలు చేసి వేస్తారు. ఇవి విసురొాలలో మూడు వుంటాయి (తె. 3, 6, 23, 24; రా. 12, 15, 21, 22, 25, 27, 36).

కుడితికొమ్ముసొర: పర్యా. చూ. కొమ్ముసొర. సొరజాతి చేప. అరగజం నుంచి 3 గజాల పొడవు

వరకూ పొడవు పెరిగే యీ చేప నోరు పెద్దది. పళ్ళుంటాయి. దీన్ని (Hammer head) అని అంటారు. ముక్కుతో గాలి పీల్చగలదు. తలమీద రెండు కొమ్ములు జానెడు పొడవుంటాయి. కొమ్ముల మీద కళ్లుంటాయి. వెన్నున రెండు, బొడ్డున రెండు రెక్కలు, తోక రెక్క వుంటాయి. తోక నిలువుగా బద్దలా ఉంటుంది. తెలుపు-నలుపు రంగులు కలిసివుంటుంది. ఎరుపు రంగులో కూడా ఉంటుంది. అన్ని రకాల చేపల్ని తింటుంది. పిల్లలను కడుపు లోనే పెంచుతుంది. పెద్దవయిన తర్వాత నీటిలోకి వదులుతుంది. ఈ చేపనూనెలో విటమిన్ 'ఎ' ఎక్కువ (కో. 15).

కుడిదారంకట్టు: ఎత్తుదొలలో ఒక భాగాన్ని మరొక భాగాన్ని కలుపుతూ కట్టిన దారం కట్టు (రా. 18).

కుడిపురి: నూలుకు కుడివైపుకు పెట్టిన పురి (కో. 9).

కుడిపొలక: వలను దగ్గరగాకుడి నిలువుగా వేసే పొలక (కో. 38).

కుడిబరిగె: ఇదొక రకం గాలం. ఒక పొడుగాటి కర్రకు సుమారు 1½ గజాల పొడవు నూలుతాడు కట్టి ఆ తాడు చివర గాలం కడతారు. దీనికి కప్పను ఎరగా గుచ్చి నీళ్ళలో పాతుతారు. ఈరకం గాలాలు ఒక్కొక్కరికి దగ్గర సుమారు 20 లేక 30 ఉంటాయి (తె. 9).

కుడివల: తోపెలలోని నిలువుకర్రలలో పొడుగాటి కర్ర (కో, 38).

కుడుం: రూ. కుడం, కుడాం. ఇరగొల పైభాగంలో ఉంగరంలాగా తాటితో గుండ్రంగా చేయబడి ఉంటుంది. దీనినే కుడుం అంటారు. కొబ్బరినారను వాడతారు. దీనిపై అడ్డంగా దారాన్ని చుడతారు. దీనికే ఎద్దాడును తగిలిస్తారు. మూడు పేటలుగా వేస్తారు. ఈ కుడుంకే మరొకతాడుకట్టి లాగుతారు (కో. 39, 45, 47, 50, 53, 54).

కుడుంజొర్రుసొర్ర: సొర్రజాతి చేప (కో. 39).

కుడుంబొక్క: తట్టుకింది భాగంలో కర్ర నిలబెట్టే బెజ్జం (కో. 38).

కుంట: గుంట; వాననీళ్ళతో నిండిన పల్లపు ప్రదేశం; పశువులు నీళ్ళుతాగే చోటు (రా. 12, 15).

కుంటితాడు: పర్యా. చూ. ఎనతాడు. ఇనురొల చేతాడుకు, చిక్కెం (రింగు) కు కలిపి కట్టిన మూరెడు తాడు. వల ఎక్కువ వెడల్పుకాకుండా ఈ నూలుతాడు చేస్తుంది. కొన్నిచోట్ల గయేపుతాడు అనికూడా అంటారు. ఇది వల గుంజేతాడు. దీన్ని మీదకులాగి, తాటిని చేతికి చుట్టుకుని వలను నీళ్ళ లోకి విసురుతారు. అపుడు వల పరుచుకుంటుంది. ఎనతాడు లాగితే వలకు మెనొస్తుంది. మెన అంటే మడత. అప్పుడు నీళ్ళలోని చేపలు ఈ మెనలో చిక్కుకుంటాయి (కో. 19).

కుంటివంటి మానుముక్కలు: ఒకదానివెంట మరొకటి వంకరటింకరగా పొడవుగా ఉన్న నక్షత్రాలు (రా. 1).

కుంటిముక్కు: ఉ. కుంటముక్కు. కుంటమొక్కు, కుంటాముక్కు, కుంటెముక్కు, కొంటిముక్కు, కొంటెముక్కు; పర్యా. సుబ్బన్నాడు. సన్నగా సుమారు రెండువేళ్ళ వెడల్పున వేలెడునుంచి మూరెడు పొడవుదాకా పెరుగుతుంది. కొన్ని ఎర్రగా, కొన్ని నల్లగా, మరికొన్ని పచ్చగా పాము ఆకారంలో ఉంటాయి. మూతి సన్నగా ఉంటుంది. శరీరం మధ్య ఎర్రటిదారం (చారిక) ఉంటుంది. చిన్న పొలుసుంటుంది. తోక సన్నగా, చిన్నదిగా ఉంటుంది. ముక్కు పొడవుగా ఉంటుంది. గేడి భాగం (వీపు) అంతా ముళ్ళుంటాయి. ఈ భాగం రాసుకుంటే బాగా గీసుకుపోతుంది. ఈ చేపను వొడ్డున పడవేసి కర్రతో బాది చంపుతారు (కో. 20; తె. 13, 16, 18, 23, 33; రా. 11, 12, 18, 21, 24, 25).

కుంటివల: రూ. చూ. కొంటివల (తె. 41).

కుంటెన: గాలంతాడు. దీనికి చివర గాలంముల్లు కడతారు (రా. 31).

కుంటెనకాసేలు: పర్యా. కాసేలు; గాలం ముల్లు పైభాగానికి, గాలంతాడుకు చుట్టు గట్టిగా వేసిన అనేక తాళ్ళను కుంటెన కాసేలు అంటారు (రా. 31).

కుంటెనతాడు: గాలం ముల్లుకు, గాలం తాడుకు మధ్యన కట్టిన తాడు. చేప తాడును కొరికివేయ కుండా ఉండేందుకు నాలుగైదు పోగులతో తయారు చేస్తారు (రా. 31).

కుండ: మట్టిపాత్ర. వీటిలో చేపలుంచి మార్కెటులో అమ్ముతారు. (కో. 24, 52; తె. 9, 12, 14, 15, 19-25, 27).

కుండపెంకు: చేపలను పట్టటానికి నిలువ ఉన్న నీటిని ఎగజల్లే వెడల్పయిన పెంకు (కో. 51).

కుండబోకి: పగిలిన కుండ. తవుడుముద్దలుంచటానికి ఉపయోగిస్తారు (తె. 30).

కుండమదురు: బెత్తె చేపలాగా గుండ్రంగా ఉండే

చేప (కో. 36).
కుండ్రసొర్ర: చూ. సొర్ర: సొర్రజాతి చేప. పైన నలుపు, పొట్ట తెలుపురంగులో ఉంటుంది (కో. 6).
కుండుంగి: రవాణా పడవలో పచ్చలమాకుకి రెండు వైపులా ఉన్న చెక్కలు (కో. 37).
కుండెంగపిట్ట: చేపలుతినే ఒక పక్షి, ముక్కు తెలుపు, పక్షి నలుపు (కో. 4).
కుతిక: చేప చెక్కలుండే ప్రదేశం (రా. 34).
కుతికలబంటి: గొంతులోతు నీరు, తోపెల కుతికల బంటినీటిలో వాడతారు (తె. 21).
కుతిని: రూ. చూ. కుతిలి (16, 22).
కుతిలి: ఉ. కుతిలీ, కుత్తిలి, కుత్తిలీ, కుత్తలీ; రూ. కుతిని. 1. పడవలోపల బస్తాలు మొదలైనవి వెయ్యటానికి ఉపయోగించే గదివంటి భాగానికుండే తలుపు (కో. 22). 2. అమరాం, అణేం భాగాలలో ఉండే తలుపు (కో. 37). 3. పుల్లలువేసుకునే భాగం (కో. 17, 34, 38).
కుతిలీగాసులు: కుతిలీకి ఉన్న ఇనుపగొళ్లేలు (కో. 34),
కుతిలీమూత: కుతిలీకి వేయబడిన మూత (కో. 22).
కుత్తికొమ్మిడి: చూ. సొర్ర: సొర్రజాతి చేప. కురుచ కొమ్ములు (కో. 38).
గుత్తిగంటు: పర్యా. చూ. కుంతిగంట: మధ్యమధ్య బంగారంవేసి తయారుచేసిన పూసలదండ (కో. 42)
కుత్తిలిబొత్త: అమరాం లేక అణేం భాగాలలోఉండే ద్వారం, సరుకులను వీటిగుండానే పడవలోపల వేస్తారు (కో. 35).
కుదుక: ఉ. కుద్క; త్రోసుపళ్లెం (తె. 9, 18).
కుదుపు: చేపలవాళ్లు ఏర్పరచుకున్న సంఘానికి కట్టే రుసుం (రా. 34).
కుద్ది: పొట్టిగా ఉండేవల (రా. 34).
కునుకుతూ: జరుపుకుంటూ. నాపుహోలను నీటిలో కునుకుతూ వెళతారు (కో. 17).
కుంతిగంట: పర్యా. కుత్తిగంట: పూసలతో మధ్య మధ్య బంగారంవేసి తయారుచేసే దండ (కో. 38).
కుందాము: పడవ తయారుచేసే సమయంలో పడవ కదలకుండా ఉండేందుకు పడవకు పోటీగా పెట్టిన కర్ర. రెండువైపులా రెండు ఉంటాయి (కో. 38).
కుందాళ్ళు: పర్యా. పిల్లతాడు: ఒక్కొక్క లోపలి తాడుకు చివరి భాగంలో మూరెడు పొడవుగల మూడేసి నూలుతాళ్ళు అతుకబడి ఉంటాయి. వాటికి కుందాళ్ల అనిపేరు. 10 నెంబరు నూలు 5 పోగులు రెట్టింపుపెట్టి తాడు పేనుతారు. ఇవి విసురొలలో మొత్తం 42 ఉంటాయి (కో. 26),
కుందేటిచుక్క: దీనినే పొద్దునడిపేచుక్క అంటారు. పొద్దుకుంకిన తర్వాత ఈచుక్క పడమటి దిక్కున పొడుస్తుంది (రా. 27, 35).
కుందేరు: ఒక ఏరు. ఇందులో చేపలు దొరుకుతాయి (కో. 15).
కుపిర్లు: రూ. చూ. కుపీరు (కో. 34).
కుపీరు: రూ. కుప్పిరెలు, కుపిర్లు: పడవలకు రంగు వేసేకుంచె. వెదురుబద్దకుగాని లేక కర్రకుగాని గుడ్డ కట్టి కుంచెవలె ఉపయోగిస్తారు (కో. 34).
కుప్పయిపోవు: చేపలు పట్టేందుకు చాలమంది గుంపుగా పోయేందుకు వాడేమాట. చెరువులకు మాత్రం గుంపుగా కలిసిపోతారు (తె. 1).
కుప్పలుగుప్పకొను: దారానికి కుప్పలు, కుప్పలుగా వలచుట్లను ఎక్కించుకొనటం (తె. 18).
కుప్పి: రూ. చూ. కుప్ప (రా. 11, 23).
కుప్పితాడు: రూ. కుప్పతాడు: వలను అల్లేటప్పుడు మాలక కట్టెకు వలనుకట్టే చిన్న తాడు (తె. 9, 26).
కుప్పిరెలు: రూ. చూ. కుపీరు (కో. 47).
కుప్ప: రూ. కుప్పి; పర్యా. పరిసె: 60 కన్నులుగల వలభాగాన్ని 1. కుప్ప అంటారు. విసురొలలో కన్నులకు సంబంధించిన ప్రమాణపదం (తె. 1, 4, 7, 29; రా. 16).
కుప్పతాడు: రూ. చూ. కుప్పితాడు (రా. 16).
కుప్పమావు: మావులలో ఇదొకరకం. దీనిలో చిన్న పరిగలు పడతాయి (కో. 4).
కుప్పపెట్టు: ఎండుచేపలను కుప్పపెట్టటం (తె. 16).
కుబళాసిపార: చూ. పార: ఒకరకం పారజాతిచేప (కో. 39).
కుమ్మరకప్ప: రూ. చూ: కుమ్మరికప్ప (కో. 36).
కుమ్మరపురుగు: చేపలను పట్టటానికి ఎరగా దీన్ని వాడుతారు (కో. 35).
కుమ్మరసారెచుక్క: విశాఖనక్షత్రం 248.
కుమ్మరి కప్ప: రూ. కుమ్మరకప్ప: ఒకరకం కప్ప (కో. 33).
కుమ్మరి చేప: పర్యా. చూ. కాగితపు పరక: పరక జాతి చేప (తె. 23).
కుమ్మరించు: వలలోనుంచి చేపలను బుట్టలోనికి పోయటం (తె. 29).
కుమ్మరిబల్ల: అణేం దగ్గరలో ఉన్న చిన్నబల్ల

(కో. 53, 54).

కుమ్మరిబొచ్చె: చూ. బొచ్చె: ఏటిచేపలలో ఒకరకం, బొచ్చెజాతి చేప, రెండడుగుల పొడవు, ఒక అడుగు ఎత్తు ఉంటుంది. తల గుండ్రంగా ఉండే చేప. దాని పక్కల వెంబడి చెమికలదగ్గర రెండు ఈక లుంటాయి. వీపుమీద నాల్గు అంగుళాల వెడల్పున ఈక ఉంటుంది. పంగలకర్రలాగా ఉంటుంది. పొలుసు అర్ధరూపాయిబిళ్ళ వెడల్పున ఉంటుంది (తె. 29).

కుమ్మకర్ర: పర్యా. పరమాన్‌గెడ, సవకకొయ్య: తెరచాపకు కట్టే కర్ర (కో. 47).

కుమ్మట: కొట్టు. నలగగొట్టు (రా. 25).

కుంపటి యెండ్రకాయ: శరీరం మధ్యభాగం తెల్లగా ఉండి, పైన నల్లని మచ్చలుంటాయి. పుర్రమీద మూడు మచ్చలుంటాయి. చుట్టూ అంచు తెల్లగా ఉంటుంది. (కో. 12).

కుంబాలగ్నం: < కుంభలగ్నం: పెళ్ళిముహూర్తం. రాత్రిపూట పెళ్ళిముహూర్తం నిశ్చయించే ఒక లగ్నం (కో. 54).

కురదాడు: రూ. చూ. కురుతాడు (కో. 45).

కురపటి ఎండ్రకాయ: మాగాణి ప్రదేశాల్లో, వాగుల్లో దొరికే గోధుమ రంగుపీత, కన్నాలు చేసుకొని వాటిలో ఉంటుంది (కో. 12).

కురమాను వంజరం: చూ. వంజరం: ఒక రకం వంజరంజాతి చేప (కో. 39).

కురిక్కడి: పొట్టిగా, తలలావుగా ఉండే ఒక రకం చేప (కో. 7).

కురిటి: కొద్దిపాటి పొడవున, దోసెడు వెడల్పున ఎర్రగా ఉండే చేప. వెన్నుమీద బొడ్డుపైన ముళ్ళుంటాయి. రెక్కలుంటాయి. పళ్ళుంటాయి. దీనికి చిగుళ్ళు గట్టి. దీనిమాంసం మెత్తగా ఉంటుంది. పొలుసు చిన్నది. ఎరుపు తెలుపు కలసిన రంగులో ఉంటుంది. నీటిలోపలి రాళ్ళలో దొరుకుతుంది (కో. 39, 44).

కురితిరిపారవ: చూ. పారవ: పారవజాతి చేప. జానెడు పొడుగు ఉంటుంది. సముద్రంలో, నదులలో నివసిస్తుంది, సముద్రంలో ఉండే చేప. ఎర్రగా ఉంటుంది. వెన్నున ఒక ముల్లు, పక్కల చిన్న 3 రెక్కలూ ఉంటాయి. పొట్టి తోక. పొల్సుంటుంది. మాంసం మెత్తగా, రుచిగా ఉంటుంది. నోరు వెడల్పు. ముళ్ళుండవు. జూన్ నెలలలో ఎక్కువగా ధొరుకుతుంది (కో. 45).

కురిబొటారి: బొటనవేలు దూరేంతకన్ను ఉంటుంది. కండెలవల జాతికి చెందిన వల. దీన్ని నీటిమీద వదలి చేతితో నీటిమీద చప్పుడు చేస్తారు. చేపలు బెదిరిపోయి వల కన్నులలో చిక్కుంటాయి (రా. 21).

కురిమేనిగొరక: చూ. గొరక: గొరకజాతి చేప. వళ్ళంతాముళ్ళే. నోరుచిన్నది (కో. 14).

కురుకునీళ్లు: బురద నీళ్ళు (రా. 21).

కురుకు రొయ్య: చూ. రొయ్య: నల్లరంగులో, కొద్దిగ పొట్టిగ, రెండు ముళ్లు మీసాలు కలిగి ఉండే రొయ్య (కో. 50).

కురుచకొమ్ముల సొర్ర: పర్యా. చూ. కొమ్మసొర్ర; సొరజాతి చేప: అరగజం నుంచి 3 గజాల పొడవు దాకా పెరుగుతాయి. నోరు పెద్దది, పళ్ళుంటాయి. తలసుత్తెవలె ఉంటుంది. తల చివర ముక్కురంధ్రాలుంటాయి. దీన్ని Hammer head అని అంటారు ముక్కుతో గాలి పీల్చుకుంటుంది. తలమీద రెండు కొమ్ములు జానపొడవుంటాయి. కొమ్ముల మీద కళ్ళుంటాయి. వెన్నున రెండు, బొడ్డుమీద రెండు, తోకకు రెక్కలుంటాయి. తోక నిలువుగా బద్దలా వుంటుంది. తెలుపు-నలుపు రంగులు కలిసి ఉంటుంది. ఎరుపు రంగుల్లో కూడా ఉంటుంది. అన్ని రకాల చేపలను తింటుంది. పిల్లలను కడుపులోనే పెంచుతుంది. పెద్దదయిన తర్వాత నీటిలోనికి వదులుతుంది విటమిను 'ఏ' గలచేప నూనె దీనిలో ఎక్కువ (కో. 45).

కురుతాడు: ఉ. కురదాడు, కుర్రతాళ్ళు, కురతాడు: కుర్దాడు; రూ. కురితాడు: పర్యా. ఎనతాడు; విసురొల చేతాడుకు చిక్కెం (రింగు)కు కలిపికట్టిన మూరెడు తాడు, వల ఎక్కువ వెడల్పు కాకుండా ఈ నూలు తాడు చేస్తుంది. కొన్నిచోట్ల గయేపుతాడు అనికూడా అంటారు. ఇది వలగుంజేతాడు. దీన్ని మీదలాగి తాటిని చేతికి చుట్టుకుని వలను నీళ్ళలోనికి విసురుతారు. అపుడు వల పరుచుకుంటుంది. ఎనతాడు లాగితే వలకు ఎనవస్తుంది. ఎన అంటే మడత. అపుడు నీళ్ళలోని చేపలు ఈయెనలో చిక్కుకుంటాయి (కో. 45; తె. 10, 26, 28, 29, 34, 37; రా. 16).

కురుదుకాలం: చలి కాలం (కో. 7).

కురుమేను: రూ. చూ. కొరమేను (కో. 3).

కురులు: తెలుపు-గోధుమ రంగులు కలిసిన రంగులో ఉండే చేప (కో. 44).

కురుచపాండి: ఇదొక రకం పాండివల, పొట్టిగా ఉంటుంది (రా. 31).

కుర్లికవల: సుమారు ఏడంగుళాల పొడవున, రెండంగుళాల వెడల్పున ఉండి, మూతి పొట్టిగా ఉండే పచ్చరంగు చేప. పొట్టితోక, వెన్ను మీద ఒక ముల్లుంటుంది. 3 రెక్కలుంటాయి. మాంసం మెత్తగా, రుచిగా ఉంటుంది (కో. 45).

కుర్రుముక్కు: దాదాపు ఒక అడుగు పొడవు, నాలుగు అంగుళాలు వెడల్పువ రాగిరంగులో ఉండే ఈ చేప మూతి నల్లగా ఉంటుంది. మూతికి ముళ్లుంటాయి. సూదివలె ఉంటుంది. పొలుసుంటుంది (తె. 12).

కులం తప్పుళ్ళు: బెస్తకులంలోని వాడెవడైనా తాగటం, వ్యభిచరించటం, కులానికి విరుద్ధంగా నడచుకోవటం వంటి పనులు చేస్తే అందరూ కలసి వానిని పిలిపించి 50 రూపాయలు జరిమానా విధిస్తారు (రా. 21).

కులము: చేపలలో చిన్న, పెద్ద జాతుల వివక్ష (తె. 24).

కులంపని: కులవృత్తి (రా. 36).

కులంపోవు: చేపలుపట్టేవాళ్ళంతా కలిసి చేపలు పట్టటం. (తె. 2, 3, 32, రా. 34, 35).

కులరాజు: కులపెద్ద (కో. 54).

కులంసాకీ: కులంవాళ్ళు పంచుకునే పెళ్ళిపందిరి ఖర్చు. పందిరి వేయించినందుకుగాను పెళ్ళి కొడుకుకిచ్చే డబ్బును కులంపెద్దలు పంచుకుంటారు (కో. 41).

కులి: సముద్రతీరంలోని గుంట (కో. 5).

కులితాడు: అన్కాల, ఎదర్నాల, సన్నాల, చిన్న వరుసొల, పెద్ద వరుసవలలలో చివరినుంచి చంక చేతిపొడుగున ఉంటాయి. 20 నెంబరు నూలు 8 పోగులుపెట్టి తాల్చి మరలా 8 పోగులుపెట్టి మొత్తం 16 పోగులు తాల్చి తయారుచేస్తారు. మొత్తం 26 తాళ్ళుంటాయి (తె. 25, 27).

కులింపాము: రూ. చూ. కులుంపాము (కో. 14).

కులిం: తెల్లగాఉండే ఈ చేపముక్కు జాతుముక్కు లాగా ఉంటుంది. ఆకారంలో పామునుపోలి ఉంటుంది. తోక సన్నగా ఉంటుంది. ఈకలుండవు. పళ్లుండవు (కో. 16).

కులీలు: చిన్నమావు గుమ్మాలనే కులీలు అంటారు. గుమ్మం అంటే అసు (కో. 33).

కులుకులగు: నీరు కెలుకులుకావటం, ఊతవేసి చేయి పెట్టినతర్వాత నీరు కెలుకులవుతుంది (రా. 21).

కులుంపాము: రూ. కులింపాము: చిన్న మూతి, సన్నని తోకకల్గి, తెల్లనిరంగులో పాము ఆకారంలో సముద్రంలోఉండే జలచరం; సన్నగా పొట్టుగా ఉంటుంది (కో. 14, 23). తింటారు.

కుల: వల వెడల్పు (రా. 34).

కుళ్లువచ్చు: వల నీట్లో విసిరి లాగేటప్పుడు సంచివలె ఏర్పడటాన్ని కుళ్ళువచ్చుట అంటారు.

కుశాగవాగు: నందింగా అనే ఊరిపక్కన పారే వాగు. ఇందులో చేపలు దొరుకుతాయి (కో. 21).

కూగవళ్ళాలు: పెద్దాలలో ఇది ఒక రకం. పెద్ద కవ్వళ్ళవలకంటె చిన్నవల (కో. 45).

కూడుతాడు: ఓటాల పై భాగాన వలకు, తాడుకు మధ్యలోఉన్న భాగం. తాడుతో వలను లాగినపుడు వలదగ్గరకు కూడ వస్తుంది (కో. 45).

కూంద్రరొయ్యల వల: జూదవలవలెనే ఉంటుంది. ఇద్దరు మనుషులు వాడుతారు (కో. 6).

కూనకొయ్య: ఉ. కూనిరొయ్య, కూనిరెయ్య; కూన్రొయ్య, కూన్రెయ్య, కూనరెయ్య; చూ. రొయ్య, అంగుళం పొడవుగాను, తెల్లగాను ఉంటాయి. ముల్లు, మీసాలూ ఉంటాయి. (కో. 7, 12, 15, 39; 45, 47, 50).

కూనవల: ఉ. కూనాల: రొయ్యలుపట్టే వల, ఇందులో చిన్నవి, పెద్దవి రొయ్యలు పడతాయి. ఈ వలకు రెండువైపులా రెండు కర్రలుంటాయి. మిగతాభాగం వల ఉంటుంది. ఆ కర్రలు పట్టుకొని ఇద్దరు మనుష్యులు వల లాగుతారు. అపుడు చేపలు వల లోని తోక భాగంలోనికి వెళ్లతాయి. తర్వాత తోక భాగం దగ్గరికంతనుంచి తోకలోచిక్కిన చేపలను వెలుపలికి తీస్తారు (5, 10, 16).

కూనిరొయ్య: రూ. చూ. కూనరొయ్య (కో. 45).

కూన్నుతాడు: విసురొలలో కాలితాడు కింద ఉండే నూలుతాడు (రా. 26).

కూరుముక్కు: (Mastacembellus Sp): ఉ. కూరిముక్కు, కూర్చుక్కు; రూ. కూరముక్కు: మంచినీటి కాలువల్లో, నదులలో దొరుకుతాయి. సుమారు ఒక అడుగు పొడవుండే ఈ చేపలు కొద్దిగ ఎరుపు రంగులో ఉంటాయి. వీటికి మీసా లుంటాయి. దీని శరీరం పామును పోలి ఉంటుంది. కింది దొడ పొడవుగా ఉంటుంది. వీపురెక్క ఒక్కటే ఉండి, రెక్కముందు భాగం విడివిడిగా ముళ్ళతో నిండి ఉంటుంది. గుదంరెక్కకు మూడు ముళ్లంటాయి. కిందిరెక్క ఉండదు (తె. 3, 6;

రా. 34).

కూర్కురాత్రి: నిద్రవేళ. రాత్రి 11 గంటల సమయం (తె. 15, 23).

కూర్చు: వలను పనిబన తర్వాత ముడవటం (కో. 4).

కూర్పుకలెం: చేపలు పేసికొనే చిక్కం అడుగుభాగం, ఇక్కడ దారం కూర్చి ఉంటుంది (తె. 40).

కూర్పుకన్ను: కూర్పుతాడుకు అల్లిన వలకన్నులు (తె. 40).

కూర్పుడు: వల ఒక భాగం మరొక భాగంతో కలిపి కుడుతారు. ఈ కుట్టిన అతుకును కూర్పుడు అంటారు. సామాన్యంగా తాటి లేక కొబ్బరి నారతో కుడుతారు. (కో. 2).

కూర్పుతాడు: రూ. కూపుతాడు; పర్యా. గుప్పుతాడు; 1. వల నేయటానికి ఆధారంగా పెట్టుకున్న కర్రకు (పూలుగకర్ర) వల మొదటి భాగానికి కట్టిన తాడు. 2. విసురొలలో పారెం అనే వెడల్పు కన్ను వెంబడి ఉన్న నూలుతాడు. కాలితాడుకు పైన ఉంటుంది (కో. 52; తె. 40; రా. 12, 16, 36).

కూర్చుట: వలను అల్లుట, (రా. 35).

కూరెక్క: సుమారు ఆరు అంగుళాల పొడవు, అంగుళం వెడల్పున ఉండే ఈ చేప తెల్లగా ఉంటుంది. దీని మూతి కొచ్చెగ (సూదిలాగ) ఉంటుంది. మట్టతోక. చిన్నది, పొలుసు చిన్నది (తె. 24).

కెట్టి: వలకు కింద, పైన గలతాళ్ళను కెట్టి అంటారు. (కో. 50).

కెట్టు: సన్నతాడును గుండ్రంగా చేసి వలకు కడతారు, దీనికి కెట్టుతాడు అని పేరు, ఇది పెద్దకన్ను. కూనొల; గిడసొలలకు మొదటి భాగంలో ఉంటుంది (కో. 5, 16, 24).

కెట్టుతాడు: ఇది కొబ్బరితాడు. ఇది కెట్టుకు కట్టి ఉంటుంది. ఈ తాడుతో గిడసొలను, కర్రలకు నీటిలో కడతారు (కో. 24).

కెడావు: పర్యా. చూ. అమరకం. పడవ వెనుక భాగం చట్టం పేరు (కో. 5).

కెడితాడు: ఉ. కెడిదాడు; వలకు పైభాగాన, కిందిభాగాన బంధించబడిన తాడు, కొబ్బరి పీచుతాడు చాలా లావుగాను, పొడవుగాను ఉంటుంది 14 నెంబరు నూలుతో కూడా చేస్తారు. కుంటొల, కదురొల, ఇరగొల, కట్లవల, కొంటివలలలో ఉంటుంది (కో. 29, 40, 45, 47, 49, 50, 53, 54).

కెండివల: రూ. చూ. కండెలవల (రా. 21).

కెమ్ము: చేతిపొడవున, చాల వెడల్పున ఉండే గోదుమ రంగుచేప. తోక వెడల్పుగా ఉంటుంది (రా. 29).

కెంపి: కట్టొలకన్నులకు వేస్తారు. కన్నుకు సాధారణంగా ఒకే పోగువేస్తారు. కాని 'కెంపి'కి రెండు పోగులు వేసి అల్లుతారు. 'కెంపి' వేయటంవల్లనే వల పెంపు జరుగుతుంది (కో. 50).

కెంపుచాయ: పర్యా. చూ. ఎరుపురంగు: పడవ అడుగు భాగానికి వేసేరంగు (కో. 4).

కెరటం: రూ. కెరటా: అల. జూన్, జూలై నెలలలో సముద్రంలో కెరటాలెక్కువగా ఉంటాయి. అందు వల్ల చేపలు ఎక్కువగా పడవు (కో. 44).

కెరటం విరుగుట: వచ్చేకెరటం మధ్యలోనే విరుగుట (కో. 49).

కెలుక: బురదనీరు (కో. 15).

కెలిమి: ఇది గుండ్రంగా జములున వేసిన ఉంగరం వంటితాడు. దీనికే గాలం ఉంటుంది. పిలకకు దీనిని తగిలిస్తారు (కో. 24).

కెలివలి: దీని కన్నుపరిమాణం 1½ అంగుళాలుంటుంది. కిలుముచేపలు, ఆకురాయి, పొరవ, చిన్నచేపలు, కానాగరత, గొరస మొదలైన చేపలు పడతాయి (కో. 38).

కెలీతలు: తెడ్డుపెట్టి నడపటానికి అనువుగా వైర్ల్ డక్‌కు ఏర్పరచినభాగం (తె. 33).

కెల్లు: (తమి.) చూ. జెల్ల (కో. 5).

కెవిట్లు: శ్రీకాకుళం జిల్లా ప్రాంతంలో చేపలు పట్టే జాతి (కో. 44).

కెసిలుతాడు: విసురొలలో, చేత్తాడుకు కట్టి ఉండే లోపలితాడు. నూలుతాడు (రా. 22).

కేజీ: పర్యా. చూ. కిలోగ్రాము: Kilogram (Weight in Metrics). చేపల తూకంలో ఈ ప్రమాణం వాడుతారు (కో. 20; తె. 4, 7, 8, 11, 14, 30–36; రా. 21, 36).

కేరట్లు: రూ. చూ. కారట్లు (తె. 7).

కేవు: పడవమీద సరుకు ఎత్తినందుకుగాను ఇచ్చే బాడుగ. టన్నుకు 'ఇంత' అని తీసుకుంటారు. సరుకు బరువునుబట్టి కేవు నిర్ణయిస్తారు (కేవు = 1 టన్నుకి — 1 మైలుకి — 15 పైసలు) (కో. 17, 22, 32, 35).

కేసాలు: పర్యా. కాసిముల్లు: 'ముక్కుడొల'లో వల లోపలివైపు తాళ్ళను కేసాలు అనీ కాసిముల్లు అనీ అంటారు (రా. 31).

కైయిల్లు: తెరచాపమాను పడిపోకుండా కత్తెరమానుకు బిగించే చీలలు (కో. 22).

కైలుచొక్కా: కత్తెరగాడికి కైళ్ళు తగిలించటానికి తొలచబడిన బెజ్జం (కో. 22).

కైళ్ళు: కత్తెరకాలుకుపైన, కింద ఉన్న రెండు ఇనుప ఊచలు (Iron Rods) సుమారు అడుగు పొడవుంటాయి. చివరమేకుకువలె గుబ్బ ఉంటుంది. రెండోచివర మరలుకోసి ఉంటాయి (కో. 22).

కైవారు: రూ. చూ. కైవారం (తె. 38).

కైవారం: రూ. కైవారు: వల చివరి రెండు కర్రలూ దగ్గరగాతెస్తే సంచివలె ఏర్పడేభాగం (కో. 20).

కొక్కు: 1. చువ్వ గుచ్చటానికి కదురుకు వేసిన రంధ్రం (తె. 39). 2. గాలంలో సూదివంటి భాగం (కో. 15). 3. గాలం చివర ఉన్నకొంకి, ఇనుపముక్కు. ఎరగుచ్చే ముల్లు (రా. 26).

కొక్కి: రూ. చూ. కొక్కెం (రా. 20).

కొక్కిరాయి: ఎవరూతినని ఒకరకం చేప (కో. 36).

కొక్కు: పర్యా. చూ. చిన్నముల్లుగాలం: దామెర గాలానికి కట్టిన మరొక గాలాన్ని చిన్నముల్లు గాలం అంటారు (తె. 11).

కొక్కుంటుసొర: చూ. సొర: పైన నలుపు. చేప పచ్చని రంగులో ఉంటుంది. పక్కల రెండు, వెన్నున ఒకటి, వెనుక రెండు చిన్న రెక్కలుంటాయి (కో. 50).

కొక్కురుసొర: చూ. సొర: సొరజాతిచేప. బారెడు పొడుగు. నలుపురంగు. బుర్రవెడల్పు, చిన్ననోరు, గట్టిపెదిమలు, పళ్ళుండవు, నడుంనుంచి తోకదాకా సన్నగా ఉంటుంది (కో. 39, 45).

కొక్కెం: ఉ. కొక్కి, కొక్కెము, పర్యా. కమ్మి, కొంకిడి: గాలంలో సూదివలె ఉన్న భాగం. కదురు పైభాగంలో వంకతిరిగిన భాగం. కదురు సహాయంతో నూలు పురిపెట్టేటప్పుడు దారం జారిపోకుండా ఇది ఆపుతుంది. గాలంలో ఈ కొక్కెనికి చేపలు తగులుకుంటాయి (కో. 44; తె. 40).

కొంకి: పర్యా. చూ. కమ్మి: 1. కదురువైపు నూలు చుట్టే భాగం. చివరగొడుగు కట్టెలాగా వంగి ఉంటుంది. ఈ కొంకివల్ల నూలు త్వరగా విడిపోదు. (కో. 8, 26; రా. 3) 2. గాలానికి వంకరగా, సూదివలెఉండే భాగం. చేపలు ఈ కొంకికి తగులుకుంటాయి (కో. 16, 53).

కొంకికత్తి: మావులు ఎత్తుకునేందు కుపయోగించే కత్తి. ఒక పొడుగాటి గడకు కత్తిని బిగిస్తారు. ఈ కత్తి వంకరగా ఉంటుంది (కో. 27). (చూ. చి. 124).

కొంకిజెల్ల: చూ. జెల్ల: రూపురేకలలో నారజెల్లవలె ఉంటుంది. దానికంటె చిన్నది. దీనికి పొట్టుంటుంది. (కో. 39; తె. 16).

కొంకిడి: పర్యా. చూ. కొక్కెం: గాలంలో సూదివలె ఉన్న భాగం. కదురు పైభాగంలో వంకతిరిగిన భాగం. కదురుసహాయంతో నూలు పురిపెట్టేటప్పుడు దారం జారిపోకుండా ఇది ఆపుతుంది. గాలంలో ఈ కొక్కెనికి చేపలు తగులుకుంటాయి (తె. 22).

కొంకెం: చేపలుతూచే కట్టుకర్ర చివర చేపల్ని తగిలించే కొక్కెం (కో. 14).

కొంగ: చేపలుతినే ఒక పక్షి. ఇది తెల్లగా ఉంటుంది. దీని ముక్కు, మెడ, కాళ్లు పొడవుగా ఉంటాయి. ఒంటికాలుమీద నిలబడి జపం చేస్తున్నట్లుగా కదలక మెదలక నిల్చుంటుంది. చేపలు, పీతలు కనుపించగానే ముక్కున కరచుకుని ఎగిరిపోతుంది (కో. 3, 27, 42). జ. రూ. తెడ్డుకొంగ, పెద్దకొంగ.

కొచ్చగఉండు: చేపమూతి మొనదేలి ఉండటం (తె. 23).

కొటం: తొట్టి పడవలో పడవవారు ఉండేందుకు గడ్డితో నిర్మించిన గుడిసె (కో. 5).

కొటుకు: ఉ. కొడుకు: కదురుతో నూలు వడికేటప్పుడు నూలు జారిపోకుండా వేసే దారంముడి (కో. 39, 49).

కొట్లగొరక: చూ. గొరక: గొరకజాతిచేప. కింద రెండు పళ్ళు, పైన రెండు పళ్ళు. ఎరుపురంగులో ఉంటుంది (కో. 6).

కొట్టి: చేపలు తినేపక్షి. కాకిలాగా ఉంటుంది. ముక్కు పొట్టి. తెలుపురంగులో ఉంటుంది. చేపలు తింటుంది. (కో. 3).

కొట్టు: పర్యా. చూ. గిడ్డంగిన సరుకులను జాగ్రత్త చేసేగది (కో. 32).

కొట్టు: 1. నూలును నీళ్ళలో శుభ్రం చేయటం (కో. 46).

కొట్టుకతిను: పక్షులు చేపలను తన్నుకుపోయి పొడిచి తినటం (తె. 9).

కొట్టుకపోవు: పక్షులు చేపలను తన్నుకుపోవటం (తె. 12).

కొట్టుకాకి: చేపలు తినేపక్షి. తెల్లగా ఉంటుంది. కాకి పరిమాణంలో ఉంటుంది. ముక్కు పొడుగు. రెక్కలు రెండు, కాళ్ళు రెండు ఉంటాయి. మెడ సన్నం. కాళ్ళుపొట్టి. నీటిలో ముక్కు ముంచి చేపలను తింటుంది (కో. 5).

కొట్టు మొకంబొక్క: గాలిరావటానికి వీలుగా

మూలకు అమర్చిన కిటికీవంటి రంధ్రం (కో. 22).

కొట్టుసింగితం: సింగితాలలో ఇదొకరకం. దీనికి మధ్యభాగంలో చేపలు పోయేందుకు కొడంకులాగా ఆసు ఉంటుంది. చేపలు తప్పించుకోవడానికి వీలు లేకుండా చుట్టూ కడెం ఉంటుంది. దానికి చిక్కం మాదిరిగా వలలో పన్ని పొలుగుతారు. కర్రలుపాతి వాటికి సింగితం కడతారు. మరునాటి పొద్దున విప్పి అందులో చిక్కుకున్న చేపలను తీసుకుంటారు (రా. 31).

కొడ: వరిసాల మాటుకు (మాటు = వలమొదటి భాగంలో ఉన్న గుండ్రనితాడు) వేసింది. వల వెనుకకు పోకుండా లాగి పట్టుకుంటారు. దీనిని గుంజకు వేస్తారు (38).

కొడద: ఉ. కొరద: సుమారు జానెడు నుంచి మూరెడు పొడవుండే ఈ చేపలు నల్లగా పట్టుకుంటే జారిపోయేటంత నునుపుగా, గుండ్రంగా ఉంటాయి. దీని పొట్టకింద తెల్లగా ఉంటుంది. దీని వీపుమీద మచ్చలుంటాయి. నోరు, తోక చిన్నవి. తోకవెడల్పుగా ఉంటుంది. కుచ్చు కంటె చిన్నచేప. 50 గ్రాముల నుంచి 200 గ్రాముల వరకు బరువు తూగుతుంది. బురదలో నీళ్ళు తక్కువగా ఉండే ప్రదేశంలో నివసిస్తుంది (రా. 22–26); జ.రూ. ఎల్లి—, కంచె— మట్ట—.

కొడము: రూ. చూ. కొడిమె (రా. 26).

కొడలు: సేగులు (కో. 3).

కొడవలి: చేపలను కోయటానికి ఉపయోగించే సాధనం (తె. 12).

కొడవాం: పదో నెంబరు నూలు. 40 పోగులు పురిపెట్టి పేనిన తాడు (కో. 28).

కొడమకూర్పుడు: పుల్లలకు, కలిపె కట్టినకట్టు, నూలు కట్టు (కో. 2).

కొడమతాడు: కొడమను నీటికాల్వ దగ్గర కొడమ నీటి ప్రవాహంలో కొట్టుకొని పోకుండా కట్టే జనపనార లేక కొబ్బరి పీచుతాడు (రా. 13).

కొడమాటు: గిడసాలకు అక్కడక్కడ ఉన్న గుండ్రని తాళ్ళు. ఇవి ఉంగరంవలె ఉంటాయి. వీటిలో కట్టెలు దిగవేసి వలను నీటిలో కడతారు (కో. 38).

కొడి: 1. తెరచాప పై మూల భాగం (కో. 13, 22,23); 2. పరమాను గడకట్టిన తెరచాపమూల (కో. 34,38) 3. పరమాను గడ చివర కట్టేతాడు (కో. 34).

కొడిచెంగు: పరమాన్ కర్ర కట్టినవైపు చాప కొసభాగం (కో. 50).

కొడితల: తెరచాప కింది భాగం (కో. 14).

కొడితాడు: ఉ. కొడీతాడు. కొడుతాడు, కొడుదాడు; బ. కొడిదాళ్ళు, కొడితాళ్లు; రూ. కుడీతాడు: విసురాలలో అడుగున నిడివి తాడుకు కట్టబడిన కురుచతాళ్ళు. విసురాలలో ఇవి మూడేసి ఉంటాయి. దీనికి 4 పోగులు వేస్తారు. పురి ఎక్కువగా పెడతారు. మొత్తం 36 తాళ్లు ఉంటాయి. ఈ తాళ్ళకు పూసలు ఒకటి లేక రెండు కడతారు. వల దీని వల్ల బలంగా ఉంటుంది (తె. 4–8, 11, 17, 30, 31, 35; రా. 34).

కొడిపె: (కోడిపలి: ఉర్దూ) ఉ. కొడిపి; పర్యా. చందమామ; సుమారు అంగుళం నుంచి ఆరంగుళాల పొడవు, ఒక అంగుళం వెడల్పు పెరిగే ఈ చేపలు కొన్ని తెల్లగా, కొన్ని నల్లగా ఉంటాయి. వీటిని మహాషీర్ (Mahseer) అంటారు. నదులలో, మంచినీటి చెరువులలో దొరుకుతుంది. దీని పెదిమలు మొద్దుగా, తల కొంచెం పెద్దదిగా ఉంటాయి. రెండు లేక నాలుగు మీసాలు ఉంటాయి. పొలుసు పెద్దగా ఉంటుంది. వీపురెక్క చిన్నదిగా ఉండి. కిందిరెక్క వెనుక భాగంలో ఉంటుంది. పక్క గీత కొన్నిటిలో సగం వరకూ ఉంటుంది. దీనికి మామూలుగా ఒక ముల్లుంటుంది. జెల్లముల్లులాగా ఇది గట్టిగా ఉండదు. దీనికి ఈకలు ఎక్కువగా ఉంటాయి. దీని మూతి కొచ్చెగ ఉంటుంది. తోక వెడల్పుగా ఉండి, పంగలి కర్రలాగా చీలి ఉంటుంది. వీపు కొంచెం నల్లగా ఉంటుంది. నత్తలు, విత్తనాలు, వరిమొక్కలు చిన్నచేపలు, వానపాములు మొదలయిన దీని ఆహారం. ఈ చేప చాలా రుచిగా ఉంటుంది. తిక్కకొడిపె, పాలకొడిపె అని ఇందులో రకాలు. బాలెంతకు వీటిని వండిపెడితే మంచిదట (కో. 33; తె. 1, 3, 8, 14, 16, 20, 23, 26, 29, 30, 33, 38, 39). జ. రూ: ఆకు—, కట్టె—, గన్నె—, చిన్న—, తిక—, నట్ట—, పాల—, మీస—, బొంగు—.

కొడిమె: బ. కొడమెలు; ఉ. కొడం; కొడమ, కొడము, కొడుం, కొడెమ; పర్యా. గూడబుట్ట: ఇవి నాల్గు రకాలు, 1. దబ్బుకొడిమె 2. ఎత్తుకొడము, 3. దేవుడుకొడము 4. వెదురుకొడము. శంఖు ఆకారం కల్గివుంటుంది. ముందరి భాగం విశాలంగా గుండ్రని ఆకారంలో రెక్కల వంటివి అమర్చబడి ఉంటాయి. ఈ భాగాన్ని "ఆసు" అనే పేరుతో కూడా పిలుస్తారు. వెనుక భాగం సన్నని గుండ్రని ఆకారంలో ఒక రంధ్రం ఉంటుంది.

ఇది తయారు చేయటానికి కొబ్బరి ఈనెలు, వెదురు బద్దయి, ఎత్తిపుల్ల మొదలైనవి వాడుతారు. ఒక గజం పొడవు ఉంటుంది. నీరు ఇంకిపోయిన తర్వాత బురదలో చిన్న కాలువను కొడమపరిమాణానికి తగినట్లు తీసి ఆ మిగిలిన నీరు ఆ కాలువలోనికి వచ్చేటట్లు చేస్తారు. కొడమను ఆ కాలువకు అడ్డంగా పెడతారు. ప్రవాహంవెంట చేపలు ఈ కొడమలోనికిచేరి అందులో చిక్కుకుంటాయి. ఈ కొడమలో ఉండే ఉక్కులు చేపలు తిరిగి బయటకు వెళ్ళకుండా అడ్డు పడతాయి. పైన చేయిపట్టే రంధ్రం ఉంటుంది దాని ద్వారా చేపలు తీస్తారు (కో. 2, 4, 9; తె. 1, 3, 5-10, 12, 15, 16, 23, 33; రా. 16, 19, 21, 23, 24, 26, 31, 34) (చూ. చి. 51).

కొడిమెపెట్టు: కొడిమెను నీటిలో ఉపయోగించి చేపలు పట్టటం (రా. 28).

కొడిమెవేయు: 1. కొడిమెలతో చేపలు పట్టటం (తె. 7). 2. కొడిమెలతోనూ, ఊతలతోనూ చేపలు పట్టటం (తె. 7).

కొడమెవేసికొట్టు: కొడిమె ఉపయోగించి చేపలుపట్టటం (రా. 34).

కొడిమోర: తెరచాప కుడిభాగం (కిందిభాగం) వెడల్పుగా ఉంటుంది (కో. 22).

కొడుతాడు: 1. ఒక నిడుతాడుకు ఇవి 3 ఉంటాయి. వీటికి పురి ఎక్కువగా ఉంటుంది (తె. 35). 2. విసురొల అడుగున ఉన్న కురుచతాళ్ళు (తె 5).

కొడుకు: రూ. చూ. కొటుకు (కో. 49).

కొడువల: చేపలు వలనుంచి తీయగానే దీనిలో వేసుకుంటారు. నూలుతో అల్లుతారు. ఇది చాలా పెద్దది (కో. 1).

కొడువా: రూ. కొడువాయి: చాలా పెద్దచేప. పై భాగం నల్లగా, పొట్టభాగం తెల్లగా ఉంటుంది. 10 వీశెల దాకా బరువు తూగుతుంది (కో. 3).

కొడువాయి: రూ. చూ. కొడువా (కో. 5).

కొడెలు: ఇదొకరకం వల. ఎలుకల బోనువలె ఉంటుంది (కో. 19).

కొడేయగొరక: పసుపుపచ్చ వర్ణంలో ఉండే ఈ చేప మూతి సన్నగా ఉంటుంది. దీనినేత్రం ఎర్రగా ఉంటుంది (కో. 12).

కొడోవల: కొంటివల జాతివల, చాలా పెద్దకన్ను. ఇంతకంటె పెద్ద కన్నులవల లేదు. దీనికళ్లు చాలా లావు. నూలుతో బలిష్ఠంగా చేయబడతాయి (కో. 3).

కొండ్రమేను: వర్యా. చూ. సావడా: సుమారు రెండు అడుగుల పొడవు పెరిగే యీ చేప శరీరం చాలా బలంగా ఉంటుంది. తల కొంచెం బల్లపరుపుగా ఉంటుంది. తోకవైపు క్రమంగా సన్నబడివుండి, తోక చివర రెక్క కలిగివుంటుంది. తల వెనుక భాగంలో రెండు రెక్కలు, వెన్నుమీద రెండు రెక్కలు ఉంటాయి. వెన్నుభాగం నలుపుగా ఉండి, శరీరంమీద మచ్చలు కలిగి ఉంటుంది. కింది భాగం తెల్లగా ఉండి, మెత్తగా ఉంటుంది. ఒక చేప ఖరీదు ఒక రూపాయినుంచి నాల్గు రూపాయలదాకా ఉంటుంది (కో. 51).

కొణదాం: దారానికి పురివేయటాన్ని కొణదాం అంటారు (కో. 54).

కొంటివల: ఉ. కొన్టొల, కొంటొల, కొంఠేల; రూ. కుంటివల; పర్యా. క్రరొల, గుంజురొల: విసురు వలల జాతివల. వల 20 నుంచి 30 గజాలదాకా పొడవూ, 5 నుంచి 8 గజాలదాకా వెడల్పూ ఉంటుంది. కన్ను పరిమాణం ఒక అంగుళం ఉంటుంది. దాదాపు 20 వందలకుపైగా కళ్లు ఉంటాయి. 20 నెంబరు నూలు నాలుగుపోగులు పురిబెట్టి ఈ వల అల్లుతారు. వలపై, కిందిభాగాలను కలుపుతూ క్రరలు కడతారు. ఇవి గజం పొడవున ఉంటాయి. గజానికి ఒకటి చొప్పున కడతారు. దాదాపు నలభైకి పైగా కడతారు. ఎల్లడి కన్నును జనపనారతో అల్లుతారు. తక్కిన కళ్ళు నూలుతో అల్లుతారు. ఖరీదు రూ. 200 లు ఉంటుంది. ఏటిలో చేపలు పట్టటానికి వాడుతారు. ముఖ్యంగా ఇందులో రొయ్యలు పడతాయి. నలుగురు లేక ఐదుగురు మనుష్యులు అవసరం. మలుగు, మోసులు, బొచ్చె, కొరమేనులు, రొయ్యలు, పరిగలు, మొయ్యలు, మట్టగుడిశలు, బొంతలు, బొరియలు, నెత్తళ్లు మొదలయిన చేపలు పడతాయి. (చూ. చి. 11) (కో. 3, 6, 7, 12, 16, 18, 20, 22-25, 28, 30, 36, 38, 39, 42, 44, 45, 50, 53; రా, 2, 9, 10, 17, 18).

కొంటివలకనుపు: ఉ. కొంటొలకనుపు; మధ్య మధ్య వల కుప్ప పడకుండా వెదురుకర్రలు అడ్డకర్రలుగా కడతారు. ఈ అడ్డకర్రలనే కనుపులు అంటారు. (కో. 23).

కొంటివలచువ్వలు: కొంటివలకు మధ్యవేసిన కర్రలు

(కో. 34).

కొంటివలచేగాలుకట్ట: కొంటివలకు మధ్యలో కట్టిన దుంగ (కో. 45).

కొంటెందారం: గాలం ముల్లుకు పైన కట్టినదారం. దీని పొడవు రెండు జానలుంటుంది (తె. 40).

కొంటెముక్కు: ఉ. కొంటెముక్కు: 'సుబ్బకుణ' చేపకన్న చిన్నచేప. ఈ చేప మూతి కొచ్చగ, తోక సన్నగా, గుండ్రంగా ఉంటుంది. తోకమీద రెండు నల్లటి చుక్కలుంటాయి. (తె. 23, 40; రా. 19).

కొండకర్రలు: కొంటివలలో మధ్య అమర్చే కర్రలు. 20 కర్రలదాకా ఉంటాయి. కర్ర రెండు మూరల పొడవుంటుంది. వల తెరచుకొనేటట్లు చేసేందుకు ఈ కర్రలు పెడతారు. ఇవి వెదురు లేక మరేదయినా జాతికొయ్య కర్రలు వాడుతారు. (కో. 49).

కొండకసివిందచెక్క: ఈ చెట్టు బెరడుతెచ్చి దంచి నీటిలో చల్లితే చేపలు చచ్చిపోతాయి. చేపలు నీటి పైన తేలిన తర్వాత గుమ్మిలోదిగి నీళ్ళను కళపెళ చేస్తారు. చేపకళ్ళు తేలిపోయిన తర్వాత పట్టు కుంటారు (కో. 41).

కొండకాత్: ఉత్తరం, తూర్పు దిక్కులమధ్య మూల నుంచి వీచేగాలి. (కో. 3).

కొండగాలి: 1. తూర్పునుంచి దక్షిణదిశగా వీచే గాలి (కో. 1, 16, 24). 2. తూర్పు, ఉత్తరం దిశల మధ్యనుంచి వీచే గాలి (కో. 5, 12). 3. ఉత్తర దిశనుంచి వీచే గాలి (కో. 33).

కొండగుర్తు: బ. కొండగుర్తులు: ఆనవాలుగా ఒక కొండను గుర్తుపెట్టుకోవటం. ఒకదరిని గుర్తుపెట్టు కుంటారు. పోయినకొలది సముద్రం ఎత్తు, కొండలుదిగువ కాబట్టి గుర్తు తెలుస్తుంది (కో. 20).

కొండతాబేలు: చూ. తాబేలు: నాలుగుకాళ్ళను కలిగి, నల్లగాఉండే చిన్నరకం తాబేలు. చెరువులలో ఉంటుంది (రా 25).

కొండదొరలు: చేపలుపట్టే ఒక జాతి (కో. 41, 52).

కొండబొమ్మిడాయి: మూరెడుపొడవున ఉండే ఈ చేపకు నల్లటి మచ్చలుంటాయి (కో. 35).

కొండలు: వీటిని గురుతుగా పెట్టుకుని తెప్పలు నడుపు కుంటూ సముద్రంమీద పోతారు. ఆ గుర్తువెంబడే తిరిగివస్తారు (కో. 39).

కొండవల: ఈ వలకు మధ్య అక్కడక్కడా వెదురు కర్రలు అమరుస్తారు. ఆవైపు, ఈవైపు రెండు కర్రలు పట్టుకొనేందుకు ఉంటాయి. ఆ కట్టెలుపట్టి వలను ఈడ్చుతారు (కో. 5).

కొండవీరాన్‌కాత్: దక్షిణం, తూర్పు దిక్కులమధ్య మూలనుంచి వీచే గాలి (కో. 1).

కొండసరెల్లి: ముఖ్యంగా కొండలను గుర్తుగాపెట్టు కుని దాని సహాయంతో అలవాటునుబట్టి, అంచనా లనుబట్టి ఇల్లు చేరుకోవటం (కో. 45).

కొండి: రూ. కొండ్లు, కొండెం, కొండె. 1. వల అల్లకంలో ఉపయోగించే ఓలగదబ్బ కొనను కొండి అంటారు. కదురుకాడకుపైన వంపుతిరిగిన భాగం. నూలువడికే సమయంలో జారిపోకుండాఉండేందుకు దీన్ని ఉంచుతారు. 2. గాలంముల్లు చివరిభాగం పదునుగా ఉంటుంది. ఇచ్చట ఎరను గుచ్చుతారు. (తె. 6, 9, 15, 23, 31; రా. 16, 25, 32) 3. తక్కెడ పైభాగంలో, మధ్యలో కర్రను బిగిం చిన ఇనుపకొక్కెం, కొండిపట్టుకుని తూకంవేస్తారు (రా. 13) 4. లంగరు పైభాగానికి, కిందిభాగానికి మధ్యఉన్న ఇనుపకడియం. దీనికే లంగరుగొలుసు కడతారు (కో. 34).

కొండికట్టు: రూ. కొండెకట్టు: ఏడెవలకు, కర్రలకు కలిపి కట్టినకట్టు. ఏడెవలను ఏట్లో అమర్చినపుడు ప్రవాహపు వేగానికి వల కొట్టుకొనిపోకుండా కర్ర లకు తాళ్ళతో బిగిస్తారు. ఆ కట్టే కొండికట్టు అంటారు (తె. 9).

కొండుగుడ్డ: పాగడా, పెళ్ళికొడుకు ధరించే తలపాగా (కో. 54).

కొండె: రూ. చూ. కొండి (తె. 34).

కొండెకట్టు: రూ. చూ. కొండికట్టు (తె. 12).

కొండెం: రూ. చూ. కొండి (తె. 40).

కొండెందారం: గాలంముల్లు కట్టిన గాలం తాడును కొండెందారం అంటారు (తె. 40).

కొండేడుగాలి: సముద్రపు పోటును సూచించే గాలి (కో. 15).

కొండోళ్ళు: పర్యా. చూ. యానాదులు: కొడిమెలు, ఊతాలు, విసురొలలు మొ॥ ఉపయోగించి చేపలు పట్టే జాతి (తె. 10).

కొండ్రమట్టు: ఉ. కొండ్రమెట్ట: పర్యా. చూ, కొండ్ర మేను: ఇది కొర్రమేను చేపకు మారుపేరు. ఇది పిల్లలను తనవెంట తిప్పుకుంటూ పెంచుతుంది (తె. 33, 36).

కొండ్రమేను: పర్యా. కొండ్రమట్ట, బొమ్మె: నల్లగా ఉండే ఈ చేప కొంచెం పొడవుగాఉండి గరుసులు, గరుసులుగా ఉంటుంది. పొట్టకింది భాగం తెల్లగా

ఉంటుంది (కో. 19). ఇది గోతుల్లో గుడ్లుపెట్టి పొదిగి పిల్లలనుచేసి వాటిని వెంటతిప్పుకుంటూ పెంచుతుంది (తె. 30, 31).

కొండ్లు: రూ. చూ. కొండి (తె. 26; రా. 16).

కొత్తకుంట: చేపలుదొరికే ప్రదేశం (తె. 5, 30).

కొత్తచెరువు: చేపలుండే ప్రదేశం (తె. 3).

కొత్తనీరు: కొత్తనీరు వచ్చినపుడు చేపగుడ్లు పెడుతుంది (కో. 20); (తె. 3-7, 11, 26, 29, 31, 36).

కొత్తమాస: సంవత్సరాది. 1. కొత్త అమావాస్యనాడు గంగమ్మ పండుగ చేస్తారు. వలలను పూజిస్తారు. 2. ఈ నెలలో చేపలు బాగా పడతాయి (కో. 20, 40, 45).

కొత్తమోసు: మోసుజాతికి చెందిన చేప (కో. 34).

కొత్తమ్మోరు: కలరా, మశూచికం, అమ్మవారు వస్తే పూజారికి పూనకం వస్తుంది. కొత్తమ్మోరు వచ్చినారు కాబట్టి ఆమెకు రోజూ నైవేద్యం అతి జాగ్రత్తగా చూచుకోండి అని చెబుతారు. 2. ఊరమ్మోరి పండుగ చేసేటప్పుడు ఈ దేవతకు కోడి పుంజులు బలియిస్తారు. ఆదివారంనాడు ఈ పండుగ జరుపుకుంటారు (కో. 28, 45; 46, 50).

కొత్తవల: ఉ. కొత్తాల: నూతనంగా ఉపయోగించే వల. కొత్తవలను వేటకు తీసుకుపోయేముందు గంగాదేవికి కొబ్బరికాయలు కొడతారు. వలకు పసుపు రాచి, కుంకుమబొట్టుపెట్టి, సాంబ్రాణి పొగవేస్తారు. కోళ్ళుకోస్తారు. కొంతమంది పాలుపోసి వండిన ప్రసాదం, పండ్లు మొదలైనవి నైవేద్యంగా గంగాదేవికి సమర్పిస్తారు. ఇట్లాచేస్తే చేపలు బాగా దొరుకుతాయని జాలరుల నమ్మకం (కో. 20, 36; తె. 37).

కొత్సాంగ: పర్యా. చూ. బోణపరిగ; చూ. పరిగ: పరిగజాతి చేపలలో ఒకరకం. బోణపరిగకు మారు పేరు (కో. 53).

కొద: తిప్పిడి చివరిభాగంలో అనగా 'కాం' పైభాగంలో నూలు వడకటానికి కర్రకు నూలు తగిలించటం (కో. 53).

కొద్దిలోనికివచ్చు: చెరువు ఎండిపోవటం (తె. 39).

కొన: 1. ఊతపుల్లల అడుగుభాగం. 2. గాలంలో పైకి మొనదేలినభాగం. 3. బద్దలో సూదిగా ఉన్నభాగం. 4. కొడిమె చివరిభాగం. 5. ఎలుం చివరికొనలు (తె. 3, 6, 7, 10, 14, 18, 20; రా. 35).

కొనకాడ: చెవిపోగు. స్త్రీలు చెవి మధ్యభాగంలో పెట్టుకునే పోగు (కో. 42).

కొనతాడు: ఉ. కొన్తాడు: విసురాల పైన ఉండే పొడుగాటితాడు. దీన్ని చేతికి చుట్టుకొని వలను నీటిలోనికి విసరివేస్తారు. దీన్నే కొన్నిచోట్ల చేతాడు అంటారు. ఇది నూలుతాడు (తె. 41).

కొనదోనె: ఒకరకందోనె. దీనిలో వేటకు వెళ్ళుతారు. సన్నగా, పొడవుగా ఉంటుంది (కో. 31) (చూ. చి. 92).

కొనబాటనవేలు వల: కొనబొటనవేలు దూరేటంత కన్నులుగల వల. పెద్దొలజాతివల. పెద్దొల ఆకారం (రా. 7).

కొనమూడేళ్ళవల: పెద్దొలజాతివల. పెద్దొల ఆకారం. కానీ దీనికన్ను పరిమాణం మూడేళ్ళకొన దూరేటంత ఉంటుంది (రా. 7).

కొనరెండేళ్ళాచివల: రూ. చూ. కొనరెండేళ్ళవల. (రా. 13).

కొనరెండేళ్ళవల: పెద్దొల ఆకారం. దీనికన్ను పరిమాణం రెండేళ్ళకొనలు దూరేటంత ఉంటుంది (రా. 7).

కొనిగపరిగ: చూ. పరిగ: ఒకరకం పరిగ జాతిచేప (కో. 38).

కొనింగాయి: చేపలు తినేపక్షి. పచ్చరంగు. ముక్కు, బొట్టు ఎరుపురంగులో ఉంటాయి (కో. 27).

కొప్పు: విసురాలలో పైన అన్నితాళ్ళు కేంద్రీకరించబడిన స్థలం. ఇక్కడే కొన్నింటికి రింగు ఉంటుంది (రా. 32).

కొప్పుతాడు: వల అల్లే సమయంలో, మూల కోలు కట్టెకు వలకు కట్టిన చిన్నతాడు (తె. 6).

కొప్పుమావు: ఇదొక రకం మావు. రెండాసులుంటాయి. కొబ్బరి పుల్లలతో, వెదురు దబ్బలతో కడతారు (కో. 31).

కొబ్బరిఈనలు: ఉ. కొబ్బరీనలు: 1. కొబ్బరి ఈనలతో కొడుం అల్లుతారు (తె. 8); 2. గర్రెకు నిలువు అల్లికం వీటితో అల్లుతారు (కో. 35).

కొబ్బరికమ్మ: పెళ్ళి పందిళ్ళకు కట్టే కొబ్బరి ఆకు మట్టలు (కో. 52).

కొబ్బరిచిప్ప: రూ. కొబ్బరికాయ చిప్ప; పర్యా. టెంకాయ చిప్ప; బుర్ర: ఎరలుంచు కోవటానికి వాడే కొబ్బరి పెంకుచిప్ప (కో. 4).

కొబ్బరిజుత్త: కొబ్బరిపీచు (కో. 47).

కొబ్బరితాడు: ఉ. కొబ్బెరతాడు; బ. కొబ్బరితాళ్ళు; పర్యా. అవరాం కట్టుతాడు: 1. గూడ పుల్లలకు కలిపివేసిన కొబ్బరి పీచుతాడు, 2. పీతుచ్చులో

కర్రలను కలిపి కట్టేతాడు (కో. 54; తె. 36).

కొబ్బరిపీచు: పడవ అడుగుభాగం చెక్కల మధ్య లోపలకు నీరు రాకుండా బిగకొట్టేందు కుపయోగించే పీచు (కో. 22, 38, 45).

కొబ్బరిపీత: చూ. పీత; డిప్పమీద సూదిలాగా రెండు ముళ్ళను కల్గి, ఎర్రని రంగులో ఉంటుంది (కో 50).

కొబ్బరి పుల్లలు: కొబ్బరిపట్టల నుంచి తీసిన పుల్లలు. వీటితో కొడిమెలు, గూడలు (గూడ అనుభాగానికి) తయారు చేస్తారు (తె. 6, 14).

కొబ్బరి బురిక: ఎరలుంచుకునే కొబ్బరికాయ. ఎండి పోయిన టెంకాయ (కో. 47).

కొమరమేను: రూ. కొమరిమేని: వంజరం జాతి చేప, గజం పొడవుంటుంది. తెలుపు. పొలుసు, ముళ్ల ఉండవు. రెండు రెక్కలు, వెన్నుమీద ఒక ముల్లు ఉంటాయి. రుచిగల చేప. ఎండాకాలంలో, వానా కాలంలో దొరుకుతుంది (కో. 44, 45).

కొమరిమేని: రూ. చూ. కొమరమేను (కో. 46).

కొమ్మ: 1. చెరువుగట్టున ఉండే చెట్టు. దీనికే గాలాల తాడునుకట్టి గాలాలను నీటిలోనికి వదులుతారు. అందువల్ల గాలాలను కొమ్మ గాలాలంటారు (కో. 45; రా. 31) 2. తెప్ప పక్కభాగంలో కుడి వైపు, ఎడమవైపు రెండు కొమ్మలుంటాయి. ఇవి తెప్పకొయ్యలు (కో. 54).

కొమ్మకార: ఉ. కోమ్మగార, కొమ్ముగార; పర్యా. సుదుంకొర; చూ. కార: కారజాతిచేప. సుమారు జానెడు పొడవుండి తెల్లగా ఉంటుంది. వెన్నుమీద చిన్న ముల్లుంటుంది. తోక చిన్నది. పొల్సుండదు. మంచి రుచిగల చేప. ఇరగొలలో పడతాయి (కో. 39, 45, 50).

కొమ్మగాలం: 1. అనగా విసురుగాలం. ఒక కొయ్యకు గాలంకట్టి దాన్ని నీటిలో విసురుతారు. దీనినే కొమ్ముగాలం అంటారు. 2. గట్టుమీద కొమ్మ ఒకటి పాతుతారు. నీటిలో 10 గజాలకొక గడ పాతుతారు. ఇవే గాలాలు. వీటికి చేపలు పడతాయి. ఎరలు, కప్పలు, చిన్న చేపలు ఎరగా వాడుతారు (రా. 31).

కోమ్మన: పర్యా. చూ. జెల్ల: నాలుగైదు అంగుళాల పొడవు, పెద్దమీసాలు, కత్తెరతోక (వెడల్పైన తోక)తో సున్నగాఉండే సముద్రపుచేప. పొలు సుండదు. వెన్నున ఒకటి, పక్కలకు రెండు ముళ్ళుంటాయి. ముళ్ల మాత్రం రంపంలా గుంటాయి. ఎరుపు, పసుపు, తెలుపు, నలుపు, నీలి రంగుల్లో ఉంటాయి. చిన్నవైతే ఎర్రరంగులో ఉంటాయి. పొట్టిమూతి, బురదపున్ను దీని ఆహారం. 20 గ్రాముల వరకు బరువుంటుంది. బంకగా ఉండి పట్టుకుంటే జారిపోతుంది. సముద్రంలో దాదాపు 70 బారల లోతులో సంచరిస్తుంటాయి. ఈ చేప గుడ్లు పెడుతుంది. నీటికి అడుగున ఉన్న రాళ్ళ బొక్కలలో, ఇసుకలోను గుడ్లు పెడుతుంది. మగచేప విడిచిన జననద్రవం తగిలిన వారానికి గుడ్లు పిల్లలవుతాయి. బాలింతలు ఈ చేప మాంసం తింటే పాలు పడతాయి (కో. 50).

కొమ్మలజత: రెండు చెవికమ్మలు (కో. 38).

కొమ్మిరాయిపాము: సన్ననితోక కలిగి, అరగజం పొడవున, గోధుమ రంగులో ఉంటుంది. ఆకారంలో రెండు తలల శిఖండిని పోలి ఉంటుంది. కాని తల మాత్రం ఒకటే. పొలుసులు, రెక్కలు, కాళ్ళు కనిపించవు. చెవులు, గూబలు కూడ లోనికే ఉంటాయి. ఉప్పు ఊర్లలో ఎక్కువగా ఉంటాయి. (కో. 16, 21).

కొమ్మిరొయ్య: రూ. చూ. కొమ్ముదొయ్య (కో. 39).

కొమ్మిళప: ఒకరకం చేప (కో. 46).

కొమ్ము: 1. రావనొలలో త్రిభుజాకారపు మూడు కర్రలు; 2. పుర్ణి గాలం కర్రకు గట్టిగా ఉండటా నికిది ఉపయోగిస్తారు; 3. వల అల్లే 'ఎలుం' చివరలను 'కొమ్ములు' అంటారు. ఈ భాగం చీలికగా ఉండి దారం పెట్టేందుకు అనువుగా ఉంటుంది (కో. 16, 18; తె. 1, 7, 40).

కొమ్ముకర్ర: ఉ. కొమ్ముగర్ర; పర్యా. తరగర్ర, దుడ్డుకర్ర: 1. వలలో అటూ ఇటూ ఉన్న రెండు కర్రలు. వీటి మొనలు పదునుగా ఉంటాయి. ఇవి పట్టి వలను లాగుతారు. వీటినే తరగర్ర లంటారు; 2. వేట కాగానే వల ముడవటానికి ఉపయోగపడే వెదురు కర్ర; 3. దుడ్డుకర్ర ఇరగవల మొదటి భాగాన్ని ఆరవేయటానికి కట్టే కర్ర; 4. తెరచాప ఎత్తే కర్ర (కో. 14, 39, 43, 50; తె. 41).

కొమ్ముకర్రబల్ల: కొమ్ముకర్ర నిలబెట్టేందుకు పడవలో అడ్డంగా వేసిన బల్ల. దీనికి మధ్యగల రంధ్రంలో కొమ్ముకర్ర దింపుతారు (కో. 50).

కొమ్ము కోనావ: రూ. కొమ్ము కోనేవ: ఈ చేప ముందుకు మూరెడు కొమ్ము, వెన్ను మీద పెద్దపురి కలిసి ఉంటుంది. ఈ పురి నెమలి పురిలాగా ఉంటుంది (కో. 50).

కొమ్ముకోను: రూ. కొమ్ముకోనేవ, కొమ్ముగూనవ;

సుమారు పది పన్నెండు అంగుళాల పొడవుపెరిగే ఈ చేప నెత్తిమీద కోసుగా ఒక కొమ్ము ఉంటుంది. ఈ చేపలు పచ్చగా, నల్లగా ఉంటాయి. పళ్ళు, పొలుసులు ఉండవు. ఖరీదు రూ. 100 లు దాకా ఉంటుంది. ఈ చేపమాంసం వాతం చేస్తుంది. సుఖ వ్యాధులు సోకినవారు వీటిని తినకూడదు. ఇరగాలతో పడతారు (కో. 45).

కొమ్ముకోనేవ: రూ. చూ. కొమ్ముకోను (కో. 45).

కొమ్ముగడ: పర్యా. చూ. యాలాం: సొరచేపలలో ఒక రకం. మూర మొదలు రెండు బారలదాకా పెరుగుతుంది. ఛాతీ వెడల్పు ఉంటుంది. గోధుమ రంగులో ఉంటుంది. పొట్ట తెలుపు, మూతి కోలగా ఉండి, ముట్టె అడుగున చివర రంపపు కొమ్ము ముళ్లు, ముళ్లుగా ఉంటుంది. దీని మూతిరద్ద ఉండే కత్తి లాంటి కొమ్మును మంత్రాలకు వాడుతారు. దీని మాంసం తించే వాపు తగ్గుతుందట. వెన్నుమీద పెద్ద రెక్క ఉంటుంది (కో. 54).

కొమ్ముగుల్ల: పర్యా. చూ. కొమ్మునత్త; చూ. నత్త: గుల్లపైన బుడుపులు బుడుపులుగా ఉండి, చాలా రంగుల్లో, కోలగ శంఖాకారంలో దొరికే పెద్ద రకం గుల్ల. కొన్నిగుల్లలమీద చుక్కలు కూడా ఉంటాయి. లోపల ఎర్రగా ఉంటుంది. కొమ్ములు, శరీరంపైన ముళ్లు ఉంటాయి (కో. 12, 45, 49; రా. 12).

కొమ్ముగూనవ: రూ. చూ. కొమ్ముకోను (కో. 45).

కొమ్ముజెల్ల: చూ. జెల్ల: గజం పొడవు ఉంటుంది. మూతి పొడవు. చేప వెడల్పు. పక్కల కళ్లుంటాయి. వెన్ను మధ్య ఈక, వెన్నుచివర ఈక ఉండి గట్టిగా ఉంటుంది. ముట్టెపై నలుపు, వెన్నున కిరుపై పుల పసుపురంగులో ఉంటుంది. పొట్ట తెలుపు. దాదాపు 10 కిలోలదాకా బరువుంటుంది (తె. 36, 37, 40).

కొమ్ముటేకి: చూ. టేకి: చాలా వెడల్పు చేప. ముట్టె మీద కొమ్ములుంటాయి. సగం శరీరం గరుకుగా ఉంటుంది. నల్లని రంగులో ఉంటుంది (కో. 7, 12).

కొమ్మునత్త: పర్యా. కొమ్ముగుల్ల: గుల్లపైన బుడుపులు బుడుపులుగా ఉండి చాలారంగులో కోలగా శంకు ఆకారంలో దొరికే పెద్దరకం గుల్ల. కొన్ని గుల్లల మీద చుక్కలుకూడా ఉంటాయి. లోపల ఎర్రగా ఉంటుంది. కొమ్ములు, శరీరంపైన ముళ్ళు ఉంటాయి (కో. 52).

కొమ్ముబుట్ట: చేపలు వేసుకునే తాటికమ్మలబుట్ట (తె. 26).

కొమ్మురొయ్య: రూ. కొమ్మిరొయ్య; చూ. రొయ్య తలకు పొడవైన ముల్లు ఉంటుంది. తెలుపురంగులో ఉంటుంది (కో. 35, 45).

కొమ్ములసొర్ర: రూ. చూ. కొమ్ముసొర్ర (కో. 47)

కొమ్ముసొర్ర: ఉ. కొమ్ముసొర; రూ. కొమ్ములసొర్ర (Hammer Shark) చూ. సొర్ర: సొర్రజాతి చేప. అరగజంనుంచి 3 గజాలవరకు పొడవు పెరుగుతాయి. నోరు పెద్దది. పళ్ళుంటాయి. తల సుత్తెవలె ఉంటుంది. తల చివర ముక్కురంధ్రాలున్నాయి. దీనిని (Hammer Head) అని అంటారు. ముక్కుతో గాలి పీల్చుకుంటుంది. తల మీద కళ్లుంటాయి. వెన్నున రెండు, బొడ్డుకు రెండు, తోకకు ఒకటి రెక్కలుంటాయి. తోక నిలువుగా బద్దలా ఉంటుంది. తెలుపు నలుపు కలిసిన రంగులోను, ఎరుపురంగులోను ఉంటాయి. అన్ని రకాల చేపలను తింటుంది. పిల్లలను కడుపులోనే పెంచుతుంది. పెద్దయిన తర్వాత నీటిలోనికి వదులుతుంది. విటమిను 'ఏ' గల చేపనూనె దీనిలో ఎక్కువగా లభిస్తుంది. (కో. 6, 7, 11, 12, 14–16, 23, 24, 36, 45, 46).

కొంపోతమ్మ: ఒక దేవత (కో. 49).

కొయ్యమూరుజెల్ల: చూ. జెల్ల: ఒక రకం జెల్లచేప (కో. 19).

కొయిన్‌చేప: సుమారు మూరెడు పొడవుండే తెలుపు రంగు చేప. మేవజాతికి చెందిన ఈ చేప వెడల్పుగా ఉంటుంది. (కో. 23).

కొయేపుతాడు: రూ. చూ. కోయతాడు (తె. 30).

కొయ్య: బ. కొయ్యలు. 1. కొంటివలల్లో మధ్య అక్కడక్కడా వేసిన కొయ్యలు. వల కుప్ప పడకుండా ఉండేందుకు వేస్తారు. పైగా ఈ కొయ్యల సహాయంతో వల తెరుచుకున్నట్లుగా ఉంటుంది. 2. కొడిమె అడుగున ఉండే పుల్లలు. 3. గుండొలకు కట్టే కర్రలు. 4. వలను నీటిలో జార్చడానికి, నూలు తాడును కట్టటానికి ఉపయోగించే వెదురు కర్ర. 5. కొయ్యగాలంలోని కర్ర. 6. దామెరకు పైన ఉండే కొయ్యముక్క. దీనికి గాలాలతాడు కడతారు. 7, ఏడెవలను నీటిలో కట్టే కొయ్యలు. (కో. 40; తె. 1, 8, 9, 12, 41).

కొయ్యకడిమి: కొయ్యకు తగిలించే ఇనుప కడియం (కో. 35).

కొయ్యకదురు: నూలుకు పురిపెట్టే కొయ్యసాధనం

(కో. 14).

కొయ్యకర్ర: 1. తెరచాపకు కట్టిన కర్ర. (కో. 15). 2. నావ వెనుకా, ముందూ పైకి పొడుచుకొచ్చిన కొయ్య (కో. 22). 3. పడవ నిర్మాణ సమయంలో 'బొద్దుముట్టులు' జారిపోయినా ఆపటానికి వీలుగా అణేంకి, అమరాంకి బలంగా ఉండేందుకు కింద వేసిన కర్ర (కో. 37).

కొయ్యకుడుం: వారు కిందిభాగంలో ఉండే కొయ్య దిమ్మ. వారువలె దీనికిగూడా మధ్యలో చాపమాను సరిపోయేటంత రంధ్రముంటుంది. వారులోనుంచి తెరచాపమానును ఈ కొయ్య కుడుం రంధ్రంలోనికి దిగివేస్తారు (కో. 24).

కొయ్యగడ: తెరచాపను కట్టేకొయ్య (తె. 41).

కొయ్యగాలం: ఒక కర్రకు తాడుకట్టి, ఆ తాడు చివర గాలం కడతారు. దీనినే కొయ్యగాలం అంటారు. (తె. 8).

కొయ్యగొరుబల్ల: చాప ఎత్తటానికి తెప్పలో పెట్టిన కర్ర (కో. 22).

కొయ్యగొరుబొక్క: తెరచాప ఎత్తే కొయ్యకుగల బొక్క. దీనిలో తాడువేసి చాప లాగుతారు (కో. 22).

కొయ్యంగ: సుమారు మూరెడుపొడవు పెరిగే యీ చేపలు పై భాగం నలుపు, కింద తెలుపురంగులు కలిగిఉంటాయి. దీని ముట్టె లావు. తోక వెడల్పు. ఉప్పుటేర్లలో తరచుగా దొరుకుతుంది. దీని జన ముదిరి గుడ్లుగా తయారైతే పిల్లలుపుట్టవని అంటారు. (కో. 4, 27, 36, 44, 53).

కొయ్యంగసొర: ఉ. కొయ్యింగసొర; చూ. సొర: 10 అడుగుల పొడవున తెల్లగా ఉంటుంది. కొంత చేపవలె ఉంటుంది. వెనుక మూడు, ముందు మూడు రెక్కలు ఉంటాయి (కో. 39, 44, 47).

కొయ్యతల: తెరచాప కిందిభాగం (కో. 12).

కొయ్యతాడు: ఉ. కొయ్యదాడు: 1. విసురొలలో అడుగున పూసలు వేయటానికి కట్టిన తాడు, 2. అన్కాల, ఎద్దర్సాల, సన్నపొల, అరిసొలలలో చేతాడుకు పక్కనే బయటకు కనపడుతూ ఉండే మరో తాడు. దీనికి 10 లేక 20 నెంబరు నూలు దారం వాడుతారు. 7 లేక 14 పోగులు పురిపెట్టి తయారుచేస్తారు. 3. తోసెలలో వలచుట్టూ కట్టినట్టి కర్రల లోపై పుభాగానఉన్న తాడు 4. దామెర గాలంలో గాలాలు వేలాడగదీయటానికి ఉపయోగించే పొడుగాటి నూలుతాడు. 5. కచ్చుపొలలో వలకు పైనా, కిందాఉన్న నూలుతాళ్ళు. 6. గుంపొలలో పంమొదట్లో చుట్టూఉన్న తాడు. 7. తోసెల అనే వంచుట్టూఉన్న తాడు. 8. గుంపొలలో కర్రకు పంమధ్యగా పైనకట్టిన తాడు. 9. ఏపొలలో దొడనుకట్టే తాడు (కో. 18, తె. 6, 9, 10, 12, 14, 15, 17–27, 21).

కొయ్యదిమ్మ: రూ. చూ. కొయ్యదిమ్మె (కో. 22).

కొయ్యపరమాలు: తెరచాప పక్కభాగంలో పొట్టిగా ఉండే కర్ర (కో. 7).

కొయ్యపీట: కోలకర్ర లాగేచోట కూర్చుండటానికి వేసకర్రతోచేసిన పీట (కో. 12).

కొయ్యబండ: పర్యా. చూ. కొయ్యదిమ్మె: తెరచాప మాను పడిపోకుండా నిలబెట్టటానికి వీలుగా పడవ మధ్యభాగంలో అమర్చిన కొయ్యదిమ్మె. దీని రంధ్రంలో తెరచాప మానును దిగకొడతారు (కో. 32).

కొయ్యబొక్క: కొయ్యదిమ్మెకు వేసిన రంధ్రం. తెరచాపమానును దీనిలో దిగగొడతారు (కో. 26, 35).

కొయ్యమొదలు: తెరచాపకట్టే పెద్దకొయ్య కింది భాగం (కో. 34).

కొయ్యలోబండి: నుయ్యికి గాడికొట్టి అందులో ఉంచే చక్రం (కో. 22).

కొయ్యలవల: ఉ. కొయ్యలవల: వలకు మధ్యలో (కొంటివల) 5 నుంచి 50 వరకు కొయ్యలుంచుతారు. అందుకే దీనిని కొయ్యలవలంటారు. 500 కన్నులు అల్లి 100 వరుసలు వచ్చేవరకు ఈ వల అల్లుతారు. ఇది 18 అంగుళాల వెడల్పు ఉంటుంది. (కో. 22).

కొయ్యవారు: పడవ ముందుభాగం. అనింవైపు కూర్చోవటానికి వీలుగా అమర్చిన అడ్డుకొయ్య (కో. 16, 24).

కొయ్యసెల: తెరచాపకట్టే పెద్ద కొయ్య పైభాగం (కో. 22, 34).

కొయ్యారు: పర్యా. చూ. కొయ్యదిమ్మె: తెరచాప మాను పడిపోకుండా నిలబెట్టటానికి వీలుగా పడవ మధ్యభాగంలో అమర్చిన కొయ్యదిమ్మ. దీని రంధ్రంలో తెరచాపమానును దిగకొడతారు (కో. 3, 26, 31, 35; తె. 41).

కొయ్యారుచెక్క: పర్యా. చూ. కొయ్యదిమ్మె: తెరచాపమాను పడిపోకుండా నిలబెట్టటానికి వీలుగా పడవ మధ్యభాగంలో అమర్చిన కొయ్యదిమ్మ. దీని రంధ్రంలో తెరచాపమానును దిగకొడతారు

(తె. 41).

కొయ్యారుపెట్టె: పర్యా. చూ. కొయ్యదిమ్మె: తెర చాపమాను పడిపోకుండా నిలబెట్టటానికి వీలుగా పడవ మధ్యభాగంలో అమర్చిన కొయ్యదిమ్మె. దీని రంధ్రంలో తెరచాపమానును దిగగొడతారు (తె. 41).

కొరద: జానెడు నుండి మూరెడు పొడుగు పెరుగుతుంది. తోక సన్నం, రెక్కలు ఎరుపు. జ. రూ. ఎల్లి—, ఎల్లు—, ఓల— (రా. 8).

కొరదలగాం: నీటి ఒడ్డున కర్రలపాతి తాళ్లు నీటిలో ఉండేటట్లు చేస్తారు. దీనికి కప్పలను కడతారు. అపుడు కొరదలు కప్పలను తింటానికి వచ్చి చిక్కుకొంటాయి (కో. 9).

కొరమాను: రూ. చూ. కొరమేను (కో. 4).

కొరముట్లు: చేపల వేటలో ఉపయోగించే పనిముట్లు (రా. 35).

కొరమేను: రూ. కొరమేని, క్రొరమేను, కొరమీను; పర్యా. కొండమీను: నలుపు రంగులోను, ఆకాశం రంగులోనూ ఉండే ఈ చేప సుమారు మూరెడు వరకు పొడవు పెరుగుతుంది. తలమీద నుంచి తోకదాకా వెన్ను మీద పావుఅంగుళం ఎత్తున ఈక ఉంటుంది. కంఠం కింద మూడు రెక్కలుంటాయి. ఆ రెక్కల వెనుకనుంచి తోక దాకా పొడుగాటి ఈక ఉంటుంది. ఈ చేపకు పళ్లుంటాయి. వెన్ను మీద ఒక ముల్లుంటుంది. నానుబోరు పక్కఎముకలు ఉంటాయి. పొట్టకింద చార ఒకటి ఉంటుంది. దీని మూతి గుండ్రంగాను, తోక చివరలు వెడల్పుగాను ఉంటాయి. దీని తల లావుగానూ, తోక సన్నగానూ, ఉంటాయి. శరీరం మీద మచ్చలుంటాయి. చిన్న పొలుసులు కలిగి ఉంటుంది. దీనికి పళ్ళు పక్కలకు ఉంటాయి. పథ్యాని కుపయోగిస్తారు. బాలెంతలకు మంచిది. దీని తలలో రాయి వంటి పదార్థం ఉంటుంది. దీనిని మణి అంటారు. దానిని నూరి పిల్లలకు పోస్తారు. దీనిని నూరి కంటిలోని పొరలు తగ్గేటందుకు కంట్లో కలికంగా వేస్తారు. ఈ చేపను తింటే వాతంచేస్తుంది. దీని పక్కలలో ఉండే చేదు బుడ్డను వైద్యులు మందులో ఉపయోగిస్తారు. పింజరం పాముకు ఉండే మచ్చలలాగా దీనికి మచ్చలుంటాయి. ఇది మట్టగిడస చేపనుపోలి ఉంటుంది. చిన్న చేపలను, కప్పలను తింటుంది. ఇవి వేసవి కాలంలో చెరువులలో ఎక్కువగా దొరుకుతాయి రోహిణీకార్తెలో గూడుచేసి గూటిలో గుడ్లు విడుస్తుంది. నెలరోజులలో ఆ గుడ్లు పిల్లలవుతాయి. తన పిల్లలను తింటుంది కూడ. ఈ చేపలు రాత్రి పూట దరికి వస్తాయి (కో. 3, 7, 15, 21, 25, 27, 28, 29, 30; తె. 4, 8, 11, 31, 32, 36, 40; రా. 2, 3, 9, 11, 13-15, 18, 19, 21, 24).

కొరమేనుగాలం: ఉ. కొరమేనిగాలం, క్రొరమేను గాలం: ఈ గాలం కొరమేను చేపలు పడటానికి అనువైన లావుగా ఉంటుంది. ఈ గాలపు చువ్వలు నీటిలో వరుసగా నాటి ఆ గాలాలకు చిన్న కప్పలు, చేపలు గుచ్చుతారు (కో. 4, 33; రా. 1, 6, 18).

కొరమేనులవల: పర్యా. చూ. కండెలోల: 60 నుంచి 70 బారల దాకా పొడవు 15 నుంచి 20 మూరల దాకా వెడల్పు ఉంటుంది. పూర్వం జనపనారతో అల్లేవారు. ప్రస్తుతం నూలు లేక నైలాన్ దారంతో కడతారు. వల నీళ్ళలో మునగటానికి అర్ధశేరు రాళ్ళు కడతారు. వలకళ్ళు 1½ అంగుళాల చతురస్రంలో ఉంటాయి. బెండ్లు పైన కడతారు. రెండు పక్కల వలకు కట్టెలు కడతారు. మధ్యలో వల కొట్టుకొని పోకుండా ఈ కట్టెలు సహకరిస్తాయి. దాదాపు వారంరోజుల వరకు వలను నీళ్ళలో ఉంచుతారు. ఇది దాదాపు అన్నిటి కంటే పెద్దవల. 5 కంతల కొక కట్టెకట్టాలి. మూడు కళ్ళువదలి ఒక ఊచ విడిచిపెట్టాలి. చేపలు ఊచలలోనే పడతాయి (రా. 19).

కొరవ: రూ. చూ. కొరమేను (కో. 5; రా. 8).

కొరవవల: పర్యా. చూ. బొటారి: కండెవలల జాతివల. సుమారు 40 బారల పొడవు, 4½ మూరల వెడల్పు ఉండే ఈ వలకన్ను పరిమాణం మాత్రం బొటన వేలు దూరేటంత ఉంటుంది. ఇది చిటారివల కంటే పెద్దది. నీళ్ళమీద ఈ వలను విసరుతారు. తర్వాత నీటిమీద చేతితోగానీ కర్రతోగానీ చప్పుడు చేస్తారు. అప్పుడు చేపలు బెదిరి వలకన్నులలో చిక్కిపోతాయి. 30 కన్నుల పొడవుంటుంది. నడుములోతు నీళ్ళలో ఈ వలవిసరి చేపలు పడతారు. ఐదు పోగుల దారం కలిపిపేని ఆదారంతో వల అల్లుతారు. ఇందులో ఎక్కువగా కొరవ చేపలు పడతాయి. పెద్దొలతో పోలిక ఉంటుంది. ఈ వలలకు పైన జిల్లేడు బెండ్లు, అడుగుభాగంలో మట్టిపూసలు కడతారు. నీటిమీద వదలి చేపలు పడతారు (రా. 19).

కొరి యారయ్య: కొరియారయ్య, భద్రకాళి అనే పేర్లుగల దేవతలకు కొరివూరులో జాతర చేస్తారు.

మొక్కుబడులు చెల్లించు కుంటారు (తె. 29).

కొరివిజాతర: పర్యా. కొరియారయ్య, భద్రకాళి: కొరియారయ్య, భద్రకాళి అనే పేర్లుగల దేవతలకు కొరవూరులో జాతర చేస్తారు. మొక్కుబళ్ళు చెల్లించు కుంటారు (తె. 29).

కొరుపు: ఒక రకం నాముల చేప (కో. 38).

కొర్రకొత్తపండుగ: ఒక పండుగ. ధాన్యం కోతలు ఐనతర్వాత చేసుకునే పండుగ (కో. 41).

కొర్రమట్ట: ఉ. కొరమొట్ట; రూ. కర్రపట్ట: సుమారు అరగజం పొడవున, నాలుగు అంగుళాల మందంలో నల్లగా ఉండే ఈ చేప కడుపుమీద తెల్లచారిక లుంటాయి. అందమైన చేప. ముట్టె వెడల్పుగా, లావుగా ఉంటుంది. దీనిని 'బొమ్మె' అనికూడా అంటారు. వెన్నుమీద నుంచి తోకవరకూ, కడుపు కిందనుంచి తోకదాకా పొడవైన ఈక లుంటాయి. పొలుసుంటుంది. తోక గుండ్రంగా ఉంటుంది. చెంపలకు రెండు ఈక లుంటాయి. చెత్తలో గూడు చేసి ఆ చేప గుడ్లుపెడుతుంది. మగచేప జనన ద్రవాన్ని విడుస్తుంది. మూడు రోజులలో అవి పిల్లలవుతాయి. మూడు, నాలుగు అంగుళాలయ్యే వరకు తల్లిచేప పిల్లలను కాపాడుతుంది. ఈ చేప కొడిమె చేపలను తింటుంది. ఉర్దూలో దీనిని 'కాల్‌మరల్' (కో. 20; తె. 3-16, 22, 23, 29, 31, 35; రా.36).

కొర్రమీనుగాలం: రూ. చూ. కొరమేనుగాలం (కో. 4).

కొర్రమేనుచ్చులు: కొరమేను చేపలుపడే ఉచ్చులు (కో. 33).

కొర్రమేనుట్టి: ఇది తాటిచెట్టు నల్లని ఈనెలతో తయారు చేస్తారు. కొర్రమేనులను పట్టుకోవటానికి ఉపయోగిస్తారు. కిందవెడల్పు, మధ్యసన్నం. దానిపైన కొద్దిగా సన్నం. అచ్చంగా ఉట్టివలె ఉంటుంది (కో. 27).

కొర్రమేనుట్టికన్నులు: కొర్రమేనుట్టి కన్నులు. ఒక పుల్లకు మరొక పుల్లకు మధ్య ఉన్న ఖాళీ ఈనెలను ఎదురుగా అడ్డంగా వేస్తారు (కో. 27).

కొలంగోడి: కోడిలాగా ఉంటుంది. ఎరుపురంగు. నడుస్తూనే ఎగురుతుంది. చేపలను తింటుంది (కో. 42).

కొలికి: ఉ. కొలికె, కోలుకు; పర్యా. ఒగ్గము: 1. గూడ కొడమలకు, ఊతలకు, ఎత్తిలికి పక్కల తగిలించుకునేందుకు ఉన్న గుండ్రని ఉంగరం వంటి తాడు. కర్రలు ఈ కొలికికి తగిలించుకొని పోతారు. 2. విసురొల చేతాడుకు చివర ఉన్న గుండ్రని ఉచ్చు. దీనిని వేలుకు తగిలించుకొని వలను నీటిలోనికి విసరుతారు. 3. చేపల బుట్టకు పైన పట్టుకొనేందుకు అమర్చిన తాళ్ళు. 1. ఏడొలకు మూలల ఉన్న ఉంగరాలవంటి తాళ్ళు. వీటికి కట్టెలుదూర్చి వలను ఏట్లో కడతారు. (తె. 6, 14, 21; రా. 21, 31).

కొలికిబెండు: 1. వలను తేల్చే సాధనం. 2. గాలాలకు, గాలం తాడుకు కడతారు. ఇది నీటిపై తేలుతుంది. బెండు మునిగితే చేప పడిందని భావం (తె. 32; రా 31).

కొలిమి: 1. బొగ్గులువేసి ఊది నిప్పులుచేసిన చోటు. 2. గుంట (కో. 27).

కొలుపులు: గ్రామదేవతలకు జరిపే తిరునాళ్ళు (రా. 35).

కొల్లలు: కరింబిల్‌కు లోపల దారం పట్టేందుకు ఉన్న 3 పుల్లలు. ఈ మూటికి దారంకట్టి పేనుతారు (కో. 45).

కొల్లాయ్: రాతాడు కట్టిన వలభాగం పేరు (కో. 7).

కొల్స: **Barbus sp.** : వీటిని Mahseer అంటారు. మంచినీటి చెరువులలో, నదులలో ఉంటాయి. మంచి రుచిగా ఉంటుంది. మొద్దు పెదిమలు కలిగి ఉంటుంది. తల కొద్దిగా పెద్దదిగా ఉంటుంది. 2 లేక 4 మీసాలుంటాయి. పొలుసులు పెద్దవిగా ఉంటాయి. వీపురెక్క చిన్నదిగా ఉండి, కిందిరెక్క వెనుకభాగంలో ఉంటుంది. గుదంరెక్క చిన్నదిగా ఉంటుంది. పక్కగీత కొన్నిటిలో పూర్తిగా, కొన్నిటిలో సగంవరకూ ఉంటుంది. నాచు, విత్తనాలు, దోమలు, రొయ్యలు, పీతలు, నత్తలు, వాన పాములు, వరిమొక్కలు దీని ఆహారం. కొన్ని బాగా పెరుగుతాయి. జ. రూ.: కట్టెకొల్స: (తె. 23).

కొల్లి: గాలం వంపుభాగానికి ఉండే సూదివంటి భాగం. ఇది చేప జారిపోకుండా సహాయపడుతుంది (తె. 38).

కొల్లిగాడు: అలికి కులస్థుడు (తె. 19).

కొల్లు: ఎండ్రకాయ గిట్టలు (రా. 34).

కొల్లెవ: ఒక రకం చేప (కో. 38)

కొళ: ముందుపైపు తాళ్ళకు పురిపెట్టే పేనే సాధనం. దీనికి తిప్పుకర్ర ఉంటుంది. తిప్పుకర్రకు మూడు పోగులు కలిపి కట్టి తిప్పితే ఆ పోగులు మడతబడి తాడు తయారవుతుంది (కో. 54).

కొవ: గాలంబిల్ల (చివర ఎరగుచ్చే కొంకి) పైన ఉండే కొస. సూదిగా, పదునుగా ఉంటుంది (కో. 45).

కొవ్వురుతాడు: కొబ్బరిపీచుతో అల్లిన తాడు. పడవ చెక్క ఖాళీలమధ్య నీరు రాకుండా ఉండేందుకు రెల్లు గడ్డివేసి ఈ కొవ్వురుతాడుతో పైన కడతారు (కో. 47).

కొవ్వురుపీచు: కొబ్బరిపీచు. పడవకన్నాలు, చెక్కల మధ్య ఖాళీలనుండి నీరు పడవలోనికి రాకుండా దీనిని పెట్టి బిగిస్తారు (కో. 47).

కొవ్వాసి: పర్యా. చేదు పరిగ; చూ. పరిగ: పరిగజాతికి చెందిన చేప. అంగుళంనుంచి ఆరంగుళాలవరకూ పొడవు పెరిగే ఈ తెల్లరంగు చేపముక్కు పిట్ట ముక్కులాగా ఉంటుంది. వెన్నుమీద ఎరుపుచార ఉంటుంది. ఇవి గిడసవలకు పడే చేపలు. జూలై, ఆగస్టు నెలలలో దొరుకుతాయి. (కో. 24, 25).

కొస: బ. కొసలు: 1. గాలానికి కట్టిన తాడు చివరి భాగం. 2. మావు పైభాగం. (కో. 20, 31, 42, 43; తె. 6).

కొసతాడు: కాలువగట్టు వలలో వలచివర తర్వాత ఇంకా ఉన్న వలతాడు. కట్టుకోవటానికి, పట్టుకోవటానికి, బిగించుకోవటానికి దీనినుపయోగిస్తారు (కో. 31).

కొసముక్కలు: తెప్ప ముందుభాగంలో పైకిలేచిఉండే కొయ్యలు. అండలు అని అంటారు (కో. 43).

కొసవెన్నురెక్క: ఒలిగె తట్ట చేపకు వెనుకవైపున ఉండే రెక్క (రా. 35).

కోకసవారి: పర్యా. చూ. కుక్క సావడాయి; చూ. సావడ: సావడజాతి చేప. మూరెడుదాకా పొడవు పెరుగుతుంది. లావుగా ఉంటుంది. పొట్టి మూతి, నోటినిండా పళ్ళు. అడుగు దవడ పెద్దది. తోక రెక్క మూడు వంకీలుగా త్రిశూలాకారంలో ఉంటుంది. రెండు వీపురెక్కలుంటాయి. మొదటి వీపురెక్క పెద్దదిగా, నడుం మధ్యగా ఉండి, దాని కిందనే కిందిరెక్క ఉంటుంది. రెండోవీపు రెక్క చిన్నది. దానికింద గుదంరెక్క ఉంటుంది. శరీరం పొడవుగా ఉండి పక్కలకు అదుమబడి ఉంటుంది. వీపు బూడిదరంగులోనూ అడుగు తెల్లగానూ ఉంటుంది. శరీరంమీద నక్షత్రాలవంటి మచ్చలుంటాయి. నదులలో, ఉప్పునీర్లలో, సముద్రాలలో దొరుకుతాయి. మంచి రుచిగల చేప. ఎండబెట్టి ఉప్పుచేపనుచేసి తింటారు. (కో. 11, 15, 24, 38).

కోగడాజెల్ల: చూ. జెల్ల, జెల్లజాతిచేప. లావుగా పెద్దగా ఉంటుంది (కో. 36).

కోగవలు: చూ. కవ్వళ్ళు: కవళ్ళుజాతి చేప (కో. 44).

కోగిరాయి: మూడు అంగుళాలపొడవు పెరిగే ఈ చేప ఎరుపురంగులో ఉంటుంది. నోరు, తోక సన్నగా ఉంటాయి (కో. 16).

కోగిలాయకవల: చూ. కవల: కవ్వళ్ళుజాతి చేప. జానెడు పొడవు, మూడంగుళాల వెడల్పుఉంటుంది. ఈ చేపరంగు పచ్చగా ఉంటుంది. పొట్టి తోక. మూడు రెక్కలుంటాయి. దీని మాంసం మెత్తగానూ, రుచిగాను ఉంటుంది. వెన్నుమీద ఒకే ముల్లుంటుంది (కో. 45).

కోగొల: విసురువలల జాతి వల. కవ్వళ్ళు జాతి చేపలు పడతాయి. 60 బారల పొడవుంటుంది. 50 నెంబరు నూలుతో వల అల్లుతారు. 6 నెంబరు నూలుతో చుట్టుతాడు పేనుతారు. ఎద్దాడు, వోగోరు తాళ్ళు కొబ్బరినారతాడుతో తయారుచేస్తారు. వల ముంచటానికి అడుగున రాళ్ళు, తేల్చటానికి పైన బిల్ల కట్లు, కత్తిమందుకట్లు కడతారు. దీనికి 600 కన్నులుంటాయి. కన్ను పరిమాణం చేతి బొటనవేలు పట్టేటంత అంటే 2 అంగుళాలుంటుంది. సిరకొక్కగొలకన్నా కొంచెం పెద్దకవ్వళ్లు పడతాయి. దీనిని ముగ్గురు మనుష్యులు లాగుతూపోతారు (కో. 46).

కోటపోలమ్మోరు: ఒక దేవత (కో. 53).

కోటరావు: మూతిమీద ముళ్ళు, పొడుగాటి మీసాలు కలిగిన నల్లరంగుచేప. పొట్టదగ్గర కళ్లుంటాయి (కో. 5).

కోటవాసిచేప: మూతి సూదిగా, పాము ఆకారంలో ఉంటుంది. ఈ చేప తెల్లగా పొడవుగా ఉంటుంది (కో. 3).

కోటిమొరవ: ఉ. కోటుమొరవ; రూ. కోడిమొరవ: జానెడుపొడవున తెల్లగా ఉంటుంది. చిన్న ముళ్ళుంటాయి. పొలుసు చిన్నది. రుచి తక్కువ. తోక దగ్గర చిన్న పొలుసుంటుంది (కో. 39, 45, 46, 50).

కోటివల: వల నీళ్ళలో వదలుతారు. గూటాన్ని ఒడ్డున పాతుతారు. పూసలు, బెండ్ల సహాయంతో వల నీళ్ళలో తేలియాడుతుంది. ఇది పెద్దాల. పొడవుగా వదలి ఒకపక్కకు వత్తుకుంటూ వస్తారు. వల కన్నులలో చేపలు చిక్కుకుంటాయి (రా. 29,30).

కోడకాత్: దక్షిణంనుంచి వీచే గాలి. పడమటిదిశ నుంచి వీచే గాలి (కో. 3, 5).

కోడగాలి: పడమటిదిశనుంచి వీచే గాలి (కో. 1).

కోడికూతపొద్దు: తెల్లవారుజామున 4 గంటలసమయం (తె. 26).

కోడికూతవేళ: పర్యా. చూ. గూడుజాములు: తెల్లవారుజామున 3 గంటలసమయం (తె. 12).

కోడికూయు: తెల్లవారుజామున కోడి కూయటం (తె. 22).

కోడిజెల్ల: ఉ. కోడ్జెల్ల; పర్యా. కోడిముక్కు జెల్ల: అరగజంనుంచి గజంవరకు పొడవుండే జెల్లజాతి చేప. పొడవైన మూతి. వెడల్పు తోక. తెల్లని రంగు. దాదాపు 5 కిలోలదాకా బరువుంటుంది. వెన్నుకు ఒకటి, పక్కలకు రెండు ముళ్ళుంటాయి. రెండు మీసాలుంటాయి. వెన్నున ఈకెవద్ద ఒక బొక్క ఉంటుంది. అంటే టెంకెగా, గట్టిగా ఉంటుంది. నీటి అడుగున భూమిమీద గుడ్లు పెడుతుంది. ఆ గుడ్డు వారంరోజులకు పిల్లలవుతాయి. పిల్లలు ఒక అడుగు ఎదిగేవరకు పెంచుతుంది (కో. 7; తె. 13, 20, 23, 28, 29, 35).

కోడిపిల్లలు: గుంపుచుక్కలు (రా. 13).

కోడిపుంజు: మూరెడుపొడవున ఎరుపురంగులో ఉండే యీ చేపకు కోడివలె వెన్నుమీద రెక్కలు ఎక్కువగా ఉంటాయి. వెడల్పు తక్కువ. పొలుసుంటుంది. శరీరంనిండా ముళ్ళే. బుర్ర గుండ్రంగా ఉంటుంది. తింటారు (కో. 45, 46).

కోడిపుంజు గులివింద: చూ. గులివింద; గులివింద జాతి చేప. పెద్దచేప. పక్కల చారలుంటాయి. కోలగ ఉంటుంది (కో. 39).

కోడిపేగులు: వీటిని చేపలుపట్టటానికి ఎరగా వాడుతారు (కో. 9).

కోడిముక్కుజెల్ల: పర్యా. చూ. కోడిజెల్ల; చూ. జెల్ల: అరగజంనుంచి గజందాకా పొడవుపెరిగే జెల్లజాతి చేప. మూతి పొడవుంటుంది. తోక వెడల్పు. తెల్లని రంగు. దాదాపు 5 కిలోల బరువుంటుంది. వెన్నుకు ఒకటి, పక్కలకు రెండుముళ్ళు ఉంటాయి. రెండు మీసాలుంటాయి. వెన్నున ఈకెవద్ద ఒక బెజ్జం ఉంటుంది. అంటే టెంకెగా గట్టిగా ఉంటుంది. నీటి అడుగుభాగాన భూమిమీద గుడ్లుపెడుతుంది. ఆ గుడ్డు వారంరోజులకు పిల్లలవుతాయి. పిల్లలు ఒక అడుగు పెరిగేవరకు పెంచుతుంది (కో. 7, 35, 38, 45).

కోడిమొరవ: రూ. చూ. కోటి మొరవ (కో. 45, 54).

కోడీక: కోడిఈక. ఇది ముందర సన్నగా చెక్కి చివరన పొడవైన దారం కడతారు. పూసలు, కొడదారం దీనికి గుచ్చుతారు. దీనికి పూసికపుల్ల అనికూడా అంటారు. దీనికి దారం కూర్చి పూసలు కట్టుకోవటానికి పనికి వస్తుంది (కో. 18).

కోణీవ: రూ. చూ. కోనావ (కో. 38, 45).

కోతరేకులు: తెరచాప గుడ్డను కోసి తయారు చేసిన గుడ్డముక్కలు. ఈ ముక్కలను కుట్టించి చాపగా తయారు చేస్తారు (కో. 39).

కోతిసావడి (Trichiurus) : ఉ. కోతిసావాడి; చూ. సావడ: సావడ జాతి చేప. మూతి సూదిలాగా కోసుగాను, తల వెడల్పుగాను, ఉంటాయి. తోక సన్నం. వెన్నుపైముళ్ళపురి ఉంటుంది. మూతి కోతిమూతి. పళ్ళుకోరగా ఉంటాయి (కో. 39, 45, 50, 51).

కోతిసొరావు: చిన్నది. మూతిలావు, మధ్య లావు, తోకసన్నం, రెక్కలుంటాయి. చర్మం మందం. మెత్తనికండ ఉంటుంది. చేప నలుపురంగులో ఉంటుంది. (కో. 5).

కోతిసొర: చూ. సొర: మూతి కోతిమూతివలె ఉంటుంది. తోక పాముతోక వలెవుండే సొరజాతి చేప. చర్మంమందం. మాంసం గట్టిగా ఉంటుంది. తింటారు (కో. 7, 12, 16, 24).

కోనమట్ట: జానెడు పొడవుండే ఈ చేపకు పళ్ళుంటాయి. పొలుసుండదు. వర్షాకాలంలో దొరుకుతుంది (కో. 45, 57).

కోనవల: పర్యా. చూ. చిన్నవల: ఒక రకమైన వల, వలలలో చిన్నది. ఇది తూములోదిగి పట్టటాని కుపయోగపడుతుంది. ముందు 3 మూరల పొడవు, వెనుక 6 మూళ్ళ వెడల్పుంటుంది. చివరలో తిత్తి ఉంటుంది. దీనికి చిన్న చిన్న కన్నులుంటాయి, వలఖరీదు రూ. 30 నుంచి 60 లదాకా ఉంటుంది. దీనికి అడ్డుగా ఏడుభాగాలు కడతారు. మొదటి భాగం నుంచి కన్నాలు పెడతారు. మొదటి భాగంలో చేపలు పడి క్రమంగా ఆడుగు తిత్తిలోనికి రాగానే పైకి తీసేస్తారు. వరదకు లేపి, తూములకు కట్టి ఈ వలతో చేపలు పడతారు (కో. 15).

కోనచందవ: వెడల్పు తక్కువగా ఉండే ఒకరకం చందవజాతి చేప (కో. 30).

కోనాపుతాడు: కొమ్ముగర్ర చిగురుకు వేసేతాడు (కో. 45).

కోనాంగాలం: ఉ. కోనాంగేలం: పర్యా. చూ. ఎనుబడి నెంబరుగాలం, కోనావచేపలు పడేగాలం (కో. 39, 54).

కోనాంతాడు: గాలానికి కట్టిన పొడవైనతాడు. ఈ తాడుకు చివర గాలం గుచ్చుతారు. కోనాం తాడును చేతిలో పట్టుకొని నీటిలో విసరుతారు. ఈ తాడు 30 పోగులు, 90 పోగులతో అల్లినది. బలంగా ఉంటుంది (కో. 45).

కోనాంనెత్తలి: చూ. నెత్తలి: నెత్తళ్ళ జాతి చేప: ఇది కొంటివలలో పడుతుంది, పెద్ద పరిమాణంగల చేప (కో. 44).

కోనాం: ఉ. కోణాం, కోనేం: వంజరంజాతి చేప. 5 అడుగులు పెరుగుతుంది. తోకరెక్క చీలి ఉంటుంది. తోకకిరువైపులా చిన్నగట్టువలె ఉంటుంది. గుదం రెక్కకు, వీపురెక్కకువెనుక 7 లేక 8 చిన్నచిన్న రెక్కలుంటాయి. రెండు వీపురెక్కలుంటాయి. వీపుభాగం ఉక్కురంగులో ఉండి, పొట్ట భాగం వెండిరంగులో ఉంటుంది. చిన్నచుక్కలు, చారలు కనపడీ కనపడనట్లు పక్కల ఉంటాయి. పొలుసులుండవు. పెద్దొల, ఇరగొల, కాళ్ళవల గాలాలతో వీటిని పడతారు. చిన్నచేపలు, రొయ్యలు వీని ఆహారం. ఒట్టిగల్లారు ముక్కు, పోలవరం, పట్టి సోనాపూర్, ఉప్పాడ, కళింగపట్నం, పుక్కిలి పేటలలో దొరుకుతాయి. తింటానికి రుచిగా ఉంటుంది (కో. 38, 44, 45, 49; రా. 9, 12).

కోనాంవంజరం: చూ. వంజరం: వంజరం జాతి చేపలలో ఒక రకం (కో. 46).

కోనావ: రూ. కోణీవ, కోనివ, కోనువ, కోనేవ; పర్యా. మోరగుడు: నల్లటిమచ్చలు కలిగి, తోకనుంచి బుర్రవరకు రెండు జీరలుకలిగిఉంటుంది. గీతనుంచి పైభాగం నలుపు, కిందిభాగం తెలుపు. ఇది వంజరంజాతి చేప, మంచి రుచిగల చేప, పథ్యానికుపయోగిస్తారు (కో. 38, 39, 45, 50).

కోనిపులినెత్తలి: చూ. నెత్తలి: నెత్తళ్ళజాతి చేప. పెద్దది (కో. 39).

కోనివ: రూ. చూ. కోనావ (కో. 45).

కోనువ: రూ. చూ. కోనావ (కో. 45).

కోనేం: రూ. చూ. కోనాం (కో. 45).

కోనేరు: మధ్యనీరుండి చుట్టూ మెట్లు కట్టబడినది (రా. 15).

కోనేవ: రూ. చూ. కోనావ (కో. 39, 45); జ. రూ: బోడికోనేవ,

కోనేంగాలం: రూ. చూ. కోనాంగాలం (కో. 45).

కోనేవ్కమ్మి: కలకత్తాకమ్మి: ఒకరకం గాలం.

కోపికవురు: పెదివలలో మోలాడ్మని తిత్తిన కలిపి కట్టే కలబందతాడు (కో. 5).

కోపిరికదం: "కోపిరి" గడితోవేసిన తాడు. పడవ చెక్కలమధ్య ఖాళీలనుపూడ్చే గట్టితాడు (కో. 54).

కోపుకడుపు: వలపొడిచే పుల్ల, వలను ఈ పుల్లకు చిక్కుపడకుండా దూర్చుతారు (కో. 3).

కోపుకర్ర: పర్యా. చూ. వలపొడిచే పుల్ల: 1. వల ఎండవేసిన తర్వాత చుట్టేటపుడు వలను దీనికి కూరుస్తారు. ఇది అడవికొయ్య. 2. కొంటివలకు రెండువైపులా ఉన్న పెద్ద కర్రలు. వీటిని పట్టుకొని ఇద్దరు వలను ఏట్లో ఈడ్చుతారు (కో. 3).

కోపుకవురు: దబ్బనం, దానిలో తాడు ఉంటుంది. పెద్ద చేపలను దీనికి గుచ్చుతారు (కో. 5).

కోపుతాడు: ఉ. కోపుదాడు: 1. చేపలను ఈ తాడుకు గుచ్చుతారు. దీనికి దబ్బనం ఉంటుంది. ఎర్ర గండెలనే చేపల కళ్ళలో గుచ్చుతారు. 2. పెద్దవలలో మడికి, బోనుకు కట్టేతాడు. 3. వల పైభాగంలో చేపలు కట్టుకునేతాడు. (కో. 6, 7, 49, 54; రా. 6, 21, 23, 33).

కోమటి చెరువు: చేపలుండే రేవు. (తె. 11).

కోమటిసంచి: పర్యా. చూ. కలిబంద: ఈ తెల్లరంగు చేపకు మీసాలుంటాయి. మీసాలపైన గుళ్ళు, గాళ్ళుగా ఉంటుంది. కళ్ళు పక్కలకుంటాయి. చాలా ఖరీదైన చేప. (కో. 54).

కోము: కదురులో పైవైపున పొడుచుకు వచ్చిన ఊచ (కో. 39).

కోంపరిగ: సన్నగా, కోణాకారంగా అంగుళమున్నర పొడవున ఉండే తెల్లటి పరిగజాతి చేప. మధ్య సన్నటి జీర ఉంటుంది. చిన్న చిన్న పొలుసులు కలిగి ఉంటుంది (కో. 40, 42).

కోయజెల్ల: చూ. జెల్ల: మామూలు చేపవలె ఉంటుంది. తెల్లని రంగు, తెల్లజాతి చేప. మీసాలుంటాయి (కో. 19).

కోయతాడు: ఉ. కోయితాడు; రూ. కొయ్యపుతాడు; పర్యా. చూ. పూసతాడు: పూస విడిపోకుండా, ఊడకుండా ఉండటానికిది బలం (తె. 8, 24, 25, 30, 32).

కోయింగ: పర్యా. చూ. బొంత: సుమారు రెండు అడుగుల పొడవుపెరిగే యీ చేప శరీరం సాధారణంగా వెండి రంగులో ఉంటుంది. శరీరం గుండ్రంగానూ, లావుగానూ ఉండి చేటలాగా తల వెడల్పుగా, ముక్కుదిబ్బగా ఉంటుంది. రెండు వీపురెక్కలు విడిగా ఉంటాయి. తోకరెక్క

మొద్దుగా చీలి ఉంటుంది. కింది రెక్కకు ముల్లుంటుంది. గుదంరెక్క వీపుమీది రెండోరెక్క కింద ఉంటుంది. నోటిలో పళ్లుండవు. పొలుసు పెద్దదిగా ఉంటుంది. సముద్రతీర ప్రాంతంలో ఉండే ఈ చేపలు నదీముఖాలద్వారా నదులలోనికి ప్రవేశించి బ్రతుకగలవు. చిన్నచిన్న పురుగులు, నాచు, నత్తలు, పీతలు మొదలయినవి వీటి ఆహారం. అక్టోబరు, నవంబరు నెలలలో ఉప్పుటేర్లలోనికి ఎగప్రాకి గుడ్లు పెడతాయి. పథ్యానికి పనికివచ్చే మంచి రుచిగల చేప. వీటి గుడ్లు విడిగా తీసి అమ్ముతారు. గుడ్లు చాలా రుచిగా ఉంటాయి. గంజాం, భీమునిపట్నం మొదలైన తీరప్రాంతాల్లో కొంటివల, మరవల, విసురువలలతో యీ చేపల్ని పడతారు (కో. 36).

కోరకత్తిలి: (తమిళం) పండుచేపలాగా ఉండే యీ చేప పెద్దది. వెడల్పు ఎక్కువగా ఉంటుంది (కో. 5).

కోరంగిమేకు: ఒకరకం మేకు (కో. 37).

కోరడి: గోరులికి పైనవేసిన ఇనుపకట్టు. గుండ్రంగా ఉంటుంది (కో. 34, 37).

కోరమట్ట: పర్యా. చూ. అల్లపుమట్ట: నీటినిబట్టి నలుపు లేక ఆకుపచ్చరంగులో ఒక అడుగుదాకా పెరిగే ఒకరకం చేప. వీపురెక్క, గుదంరెక్క, తోకరెక్క పలకరంగులో ఉంటాయి. తోక సన్నగా ఉండే ఈ చేప మాంసం రుచిగా ఉంటుంది (కో. 39).

కోరలు: ఎలుంకర్రకు రెండువైపులా కోసుగా ఉన్న భాగాలు (తె. 9, 33; 34).

కోరాడి: ఉలిపిడిలో ఎత్తుగా ఉన్న భాగం (కో. 22).

కోరారుబల్ల: పర్యా. చూ. కొయ్యదిమ్మ: తెర చాపమాను పడిపోకుండా నిలబెట్టటానికి వీలుగా మధ్యభాగంలో అమర్చిన కొయ్యదిమ్మ. దీని రంధ్రంలో తెరచాప మానును దిగగొడతారు (కో. 14, 22, 34).

కోరి: ఇరగొలలో చేపలు చిక్కుకునే తిత్తి. ఇది సన్న కళ్ళతో, దట్టంగా అల్లుతారు (కో. 5).

కోల: బ. కోలలు: 1. నీటిని వెనుకకు నెడుతూ పడవను ముందుకు నడపటానికి ఉపయోగించే కొయ్య పరికరం. ముందుభాగం సన్నగాను పొడవుగాను; కిందిభాగం వెడల్పుగానూ ఉంటుంది. సాధారణంగా పడవ పరిమాణాన్నిబట్టి దీని పరిమాణం ఆధారపడి ఉంటుంది (కో. 26, 35, 53, 54). 2. కోలకర్ర పైభాగం, 3. పడవను నీటినుండి ఒడ్డుకు, ఒడ్డునుంచి నీటిలోనికి నెట్టటానికి ఉపయోగించే కర్ర. 4. పొడుగాటి సింగితంపెట్టె, ఇవి రెండుంటాయి. వీటిని X ఆకారంలో సింగితానికి పైన కడతారు. లేకపోతే సింగితం నీటి పత్తిడికి కొట్టుకొనిపోయే అవకాశం ఉంది (కో. 54) (చూ. చి. 105).

కోలకట్టు: తోపెడలో రెండు కట్టెల కలుపుతూ కట్టిన కట్టుపేరు కోలకట్టు. కోల అనగా కొయ్య. కొయ్యకు కట్టిన కట్టు (తె. 14).

కోలకర్ర: పర్యా. చూ. తెడ్డు: నీటిని వెనుకకు నెడుతూ పడవను ముందుకు నడపటానికి ఉపయోగించే కొయ్యపరికరం. ముందుభాగం సన్నగాను, పొడవుగాను, కిందిభాగం వెడల్పుగాను ఉంటుంది. సాధారణంగా పడవ పరిమాణాన్నిబట్టి దీని పరిమాణం ఆధారపడి ఉంటుంది. (కో. 9, 14-16, 23, 24, 45, 47).

కోలకలిమింద: రూ. చూ. కోలుకలివింద (కో. 45, 46, 49, 54).

కోలగణప: ఒకరకం చేప (కో. 39).

కోలతెడ్డు: పర్యా. చూ. తెడ్డు: నీటిని వెనుకకు నెడుతూ పడవను ముందుకు నడపటానికి ఉపయోగించే కొయ్య పరికరం. ముందుభాగం సన్నగానూ, పొడవుగానూ, కిందిభాగం వెడల్పుగానూ ఉంటుంది. సాధారణంగా పడవ పరిమాణాన్నిబట్టి దీని పరిమాణం ఆధారపడి ఉంటుంది (కో. 31, 38).

కోలదిమ్మెలు: 1. కోలకర్రలు కట్టేందుకు కొన దోనెకు అమర్చిన కొయ్య ముక్కలు (కో. 31). 2. కోలను పెట్టుకొనే దిమ్మలు. పడవకు రెండు వైపులా ఉంటాయి. 3. కోలమొక్కనుదింపి చాప ఎత్తుకోవటానికి చేసిన రంధ్రం (కో, 22).

కోలపక్కి: సుమారు జానెడు పొడుగు, బెత్తెడు వెడల్పు ఉండే పక్కిజాతి చేప (రా. 7).

కోలపరిగ(లు): జానెడు పొడవున, పచ్చరంగులో ఉండే చేప. ముళ్లుండవు. వెన్నున ఒక ముల్లుంటుంది. పరిగజాతి సముద్రపు చేప. తోక చిన్నది (కో. 45, 54).

కోలముక్క: రూ. కోలమొక్క, కోలమొక్క: 1. కోలదిమ్మె బెజ్జంలోపెట్టే 1½ జానల పొడవుగల సన్నటి కర్రముక్క కోలకర్రకు ఆధారంగా ఉంటుంది. 2. కోలకర్ర మొదటి లేక కింది భాగం (కో. 22).

కోలమొక్క: రూ. చూ. కోలమొక్క (కో. 22).

కోలమొక్కు: రూ. చూ. కోలముక్కు (కో. 26).

కోలరేకు: పర్యా. చూ. తెడ్డు: 1. నీటిని వెనుకకు నెట్టుతూ పడవను ముందుకు నడపటానికి ఉపయోగించే కొయ్యపరికరం. ముందుభాగం సన్నగానూ, పొడవుగానూ; కిందిభాగం వెడల్పుగానూ ఉంటుంది. సాధారణంగా పడవ పరిమాణాన్నిబట్టి దీని పరిమాణం ఆధారపడి ఉంటుంది. 2. కోలకర్ర కామ కింది వెడల్పుభాగం (కో. 23, 39, 53, 54).

కోలలు తిప్పటం: కోలాటం వేయటం (కో. 29).

కోలాకదురు: పర్యా. బల్లకదురు: నలుపురంగులో సుమారు రెండుమూరల పొడవుదాకా పెరిగే కదిరి జాతిచేప. కడుపుభాగం తెల్లగా ఉండే దీనికి పొలుసుంటుంది (కో. 28).

కోలాపువల: ఉ. కోలాపొల; రూ. కోలాసువల: 20 నెంబరు నూలుతో అల్లినవల. మధ్యలో కర్ర ఉంటాయి. ఈ వలను నీటిలో ఈడ్చి చేపలు పడతారు. ఇద్దరు మనుష్యులు వలబారుగా వేసి, పరుగెత్తుకెళ్ళి నీటిలో లాగుతారు. ఒకదరికి లాగుతారు. మనిషిలోతు నీటిలో వేస్తారు. చిన్న చేపలు, రొయ్యపిల్లలు వస్తాయి (కో. 11, 15).

కోలాలమాస: యాదపున్నం తర్వాత వచ్చే అమావాస్య (కో. 45).

కోలాసు: పొడవైన ముక్కు కలిగిన యీ చేప శరీరం చిన్నది. దీని ముక్కు కడ్డీలాంటి ముక్కు (కో. 12, 38, 47).

కోలికలివింద: రూ. చూ. కోలుకలివింద (కో. 39, 50, 53).

కోలిరాయి: పర్యా. చూ. తోకపరిగ: పరిగజాతి చేప. ఎర్రగా ఉంటుంది. తోకపరిగ అనబడే ఈ చేప తోకపొడవుగా, సన్నగా ఉంటుంది. ఇది పథ్యాని కుపయోగపడుతుంది (కో. 15).

కోలుకలివింద: రూ. కోలకలిమింద. కోలికలిమింద: సుమారు జానెడుపొడవుండి కొద్దిపాటి వెడల్పుగా ఉండే ఈచేప కలివింద జాతికిచెందినది. వెన్నుమీద తెల్లగా, కమ్మలాగా ఉంటుంది. కడుపుభాగం తెలుపు రంగులో ఉంటుంది. వీపుభాగం తెలుపు, ఆకుపచ్చ కలిసిన రంగులో ఉంటుంది. మూతి కోసుగా ఉండి, నోటికిరువైపులా వేలెడు పొడవునా పక్కకు నాలుగు చొప్పున 8 మీసాలుంటాయి. వెనుక భాగంలో తోకదగ్గర రెండువైపులా రెండు రెక్కలుంటాయి (కో. 45, 47).

కోలె: తోటెలలో అడుగుభాగం. సన్నగా ఉంటుంది (తె. 19).

కోలేయు: కోలవేయు: కోలకర్ర ఉపయోగించి పడవను నడపటం (కో. 17).

కోల్స: సుమారు 4 అంగుళాలు పొడవు, ఒకడుగు వెడల్పు ఉంటుంది. తెలుపురంగు. మూతికొచ్చగ, సన్నగా ఉంటుంది. ఈకలు ఎరుపురంగులో ఉంటాయి. మధ్యనుంచి తోక వరకు ఒక ఈక ఉంటుంది. తోక కత్తెరతోక (తె. 15, 23),

కోళావ: సముద్రంలోని రాతికి రాతికి మధ్యగల గొయ్యి (కో. 53).

కోళ్ళమట్ట: పర్యా. చూ. బురద మట్ట: నల్లగా జానెడు పొడవుండే ఈ చేప శేరుదాకా బరువు తూగుతుంది. ఎప్పుడూ బురదలో దాగి ఉంటుంది. వీటికి ముళ్ళు, మీసాలుండవు. దీని శరీరం గుండ్రంగా తల పల్లంగా పాముతలలాగా పొలుసులతో కప్పబడి ఉంటుంది. తక్కిన శరీరం మీద పొలుసు ఉంటుంది. పెద్ద చేపలలో సూదిగాఉండే పళ్ళు కిందిదౌడలో ఉంటాయి. ఇది నీటిలోగాలిని, బయటిగాలిని పీల్చి బతకగలదు. రెక్కలకు ముళ్ళుండవు. వీపురెక్క, గుదంరెక్క పొడవుగా ఉంటాయి. కిందిరెక్క రొమ్ముస్థానంలో ఉంటుంది. ముందుపక్క రెక్కలు, తోకరెక్కల సహాయంతో భూమిమీద పాకుతుంది. భూమిమీద ఎంతకాలమైనా బతుకగలదు. మంచినీటిలోఉండే చేపలు శుభ్రంగా, రుచిగా ఉంటాయి. బురదలోని చేపలు కొంత వాసనకలిగి ఉంటాయి. బావులలోను, చెరువులలోను, పంటపొలాలలోను దొరుకుతాయి. ఈ చేపలు చెరువు ఎండిపోయేసమయంలో బురదలో బొరియలుచేసుకునిఉండి, వర్షాలుపడినపుడు పైకివస్తాయి. నాచు, కప్పలు, చిన్నచేపలు వీటి ఆహారం. మగ-ఆడచేపలు జీవితాంతకలిసి జీవిస్తాయి. గుడ్లుపెట్టటానికిముందు గూడుకట్టి, గుడ్లుపెట్టి అవి పిల్లలయ్యే వరకు ఆడ-మగ చేపలు సంరక్షిస్తాయి. చిన్న కప్పలను ఎరలుగా గాలానికికూర్చి పడతారు. నెల్లూరుప్రాంతంలో ఒకవిధమైన బుట్టతో పడతారు. రెండడుగుల పొడవుండే బుట్టను మూతి 'పట్టచేప' పట్టేటంత వెడల్పుంచి తాటాకుతో అల్లి రాత్రిళ్ళలో తక్కువ లోతునీళ్ళున్ననాచు గుబురులో పెడతారు. మట్టిచేపలు రాత్రిళ్ళు అహారంకోసం తిరుగుతూ బుట్టలో పడతాయి. కడుపు తెలుపు రంగులో ఉంటుంది (కో. 53).

కోవ: విసురాలలో వలకుపైన ఉన్న ఉంగరం

(తె. 41).

కోవిటిబాతు: తెలుపురంగు గల నీటిబాతు. చేపలు దీని ఆహారం (కో. 42).

కోవిలి: పసుపురంగులో ఉండే ఒకరకం చేప (కో. 46).

కోవురం: దీని ఈకెలన్నీ ఎరుపురంగులో ఉంటాయి. పొట్ట తెలుపురంగులో ఉంటుంది. వెన్ను చామన చాయలో ఉంటుంది. దీని మూతి ఎరుపు. కోడి జెల్ల మూతికంటె పొట్టిమూతి, పొలుసుంటుంది. (తె. 13).

కౌను: పర్యా. చూ. పొలుసు: చేప శరీరంమీద తెల్లగా నిగనిగలాడుతూ బిళ్ళలు, బిళ్ళలుగాఉండే పొట్టు. పట్టుకుంటే ఊడివస్తుంది. దీన్ని ఎరువుగా వాడుతారు (తె. 18).

గ

గంగ: 1. రూ. చూ. గంగమ్మ (కో. 39, 45). 2. నీటిప్రవాహం. 3. నిలువఉన్న నీరు (కో. 38).

గంగగాలి: ఉత్తరదిశనుంచి వీచే గాలి (తె. 9).

గంగతల్లి: రూ. చూ. గంగమ్మ (తె. 39).

గంగపుస్తెలు: ఒకరకం చేపలు. పొట్టకింద, వెన్నుపైన ముళ్ళుంటాయి. మచ్చలుంటాయి (తె. 3, 6).

గంగపూజ: చేపలకోసం చెరువులో దిగటానికి ముందుగా గంగమ్మకుచేసే పూజ. ఇది బెస్తల ఆచారం. ఆమెకు నమస్కరించి, టెంకాయకొట్టి, బాణంపట్టి, చెరువులోదిగి చేపలు పడతారు. లేకపోతే చేపలు దొరకవని వీరి నమ్మకం (రా. 21,22).

గంగబాయి మేస్త్రి: ఓడమీది బస్తాలకు, కింది బస్తాలకు మేస్త్రి (కో. 50).

గంగమ్మ: రూ గంగ, గంగతల్లి, గంగాదేవి, గంగానమ్మ, గంగాలమ్మ; పర్యా. పోచమ్మ, అమ్మవారు: గంగమ్మ జాలరుల కులానికి ముఖ్య దేవత. ఏడాదికొకసారి కార్తీక శుద్ధవిదియనాడు గంగమ్మపండుగ చేస్తారు. ఒక గొర్రెను చెరువు గట్టుకు తీసుకువెళతారు. కులపెద్ద గట్టుమీది నిలువు బండను కడిగి, పసుపు కుంకుమబొట్లుపెట్టి సుమారు గంటసేపు పూజిస్తాడు. అందరూ కుంకుమబొట్టు పెట్టుకుంటారు. గొర్రెముఖాన్ని కడిగి పసుపురాసి, కుంకుమబొట్లుపెట్టి, గంగమ్మకు కొబ్బరికాయకొట్టి, కొబ్బరినీళ్ళు గంగమ్మమీద చల్లుతారు. గొర్రెను పైకెత్తి గంగమ్మకు గొర్రెముఖాన్ని చూపించి దానిని పక్కనపెట్టి, బలియిచ్చేచోట సాగిలబడి మొక్కి, గొర్రెనుతెచ్చి బలియిస్తారు. ఆ రక్తాన్ని నీళ్ళలో చల్లుతారు. ఒక మట్టిపళ్ళెంలో పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, అగరువత్తులుపెట్టి నీళ్ళ (గంగ)లో కలిపి ఇంటికి తిరిగివస్తారు. ఈమెను పోచమ్మ అమ్మవారు అనికూడా అంటారు. కొత్త వలలు వేసినపుడు ఈ అమ్మవారిని కొలుస్తారు (కో. 20, 31; తె. 11, 14, 30-32; రా. 12, 18, 31, 33-36).

గంగమ్మజాతర: ఉ. గంగమ్మజాతర: చిత్తూరు జిల్లా, వాయల్పాడు తాలుకా, పాళెం అనే గ్రామంలో గంగదేవత ఉంది. ఈమె బోయవాళ్ళ కులదేవత. ప్రతి సంవత్సరము మొలకలపున్నమ నాడు ఈమెకు జాతరచేసి యేటలుకోస్తారు. అట్లే నారాయణవనం అనే గ్రామంలో దేవతవెలసింది. ఈమెకు ఆడి నెలలో ఉత్సవం చేస్తారు. ఈమె వీరి కులదేవత (రా. 3).

గంగమ్మదేవర జాతర: పర్యా. చూ. గంగమ్మ తంతు: చిన్నగుడిసె నిర్మించి అందులో గంగమ్మను కూర్చోబెడతారు. మూడు నాల్గు రోజులు ఉత్సవం చేస్తారు. ఆఖరిరోజున దున్నను బలియిస్తారు. కోళ్ళు, మేకలు, కుంభాన్నాలు మొదలైనవి నైవేద్యంగా సమర్పించి మొక్కుకుంటారు. బలిచేట ఎత్తుకొని చీకటిలో ఊరుచుట్టూ తిరిగి తెల్లవారుజామున అమ్మవారిని ఊరి పొలిమేరలో వదలిపెడతారు (రా. 15).

గంగమ్మతంతు: పర్యా. గంగమ్మదేవతజాతర: చిన్నగుడిసె నిర్మించి అందులో గంగమ్మను కూర్చోబెడతారు. మూడు నాల్గు రోజులు ఉత్సవం చేస్తారు. ఆఖరిరోజున దున్నను బలియిస్తారు. కోళ్ళు, మేకలు, కుంభాన్నాలు మొదలైనవి నైవేద్యంగా సమర్పించి మొక్కుకుంటారు. బలిచేట ఎత్తుకొని చీకటిలో ఊరుచుట్టూ తిరిగి తెల్లవారుజామున అమ్మవారిని ఊరి పొలిమేరలో వదలిపెడతారు (కో. 11).

గంగమ్మను చేయుట: ముంగారి కాలంలో చెరువులో నీరు లేకపోతే గంగమ్మను చేస్తారు. ఆరోజు బోనాలువండి, రెండు పొట్టేళ్ళను తీసుకుని చెరువుగట్టుకు చేరుకుంటారు. గట్టున ఒక రాతి ప్రతిమను తూర్పు ముఖంచేసి, మూడు ప్రతిమలను పడమటి ముఖంచేసిపెట్టి, వాటిని కడిగి పసుపురాసి, కుంకుమబొట్లు పెడతారు. ఊదుబత్తీలు వెలిగించి, సాంబ్రాణి పొగవేసి,

కొబ్బరికాయలుకొట్టి, విస్తళ్ళలో బోనాలుపెడతారు. పొట్టేళ్ళకు పసుపు, కుంకుమ బొట్లుపెట్టి గంగమ్మకు బలియిస్తారు. గుత్తివగ్గర చెరువుగట్టున గంగమ్మ పాదముద్రలు ఉన్నాయి (రా. 27).

గంగరావి: ఈచెట్టు ఆకులు పెద్దవిగా గుండె ఆకారంలో ఉంటాయి. పచ్చటిపూలు పూస్తుంది. దీని కొయ్యతో పడవ వాంగులు తయారుచేస్తారు (కో. 14).

గంగరేగు: రూ. గంగరేణి: ఒకరకం రేగుచెట్టు. ఆకులు, కాయలు పెద్దవిగా ఉంటాయి. మాను కూడా చాలా పెద్దదిగా పెరుగుతుంది. దీని కలపను పడవనిర్మాణ పరికరాలకు ఉపయోగిస్తారు (కో. 1).

గంగరొయ్య: చూ. రొయ్య: ముందు మూరపొడవైన రెండు కాళ్ళూ, పది చిన్నకాళ్ళూ ఉంటాయి. తెలుపురంగు. వీపు గట్టిగా ఉంటుంది (తె. 25, 28).

గంగరొయ్య పిల్ల: ఆరంగుళాల పొడవువరకు పెరుగుతుంది. తోకవద్ద కొంచెం వంకరగా ఉంటుంది. కాళ్ళు పొడవుంటాయి. మూతివద్ద మీసాలు. ముక్కు మీద ముల్లు. తెలుపురంగులో ఉంటుంది (తె. 24).

గంగాదేవి: రూ. చూ. గంగమ్మ (తె. 15, 23).

గంగానమ్మ: రూ. చూ. గంగమ్మ (కో. 27).

గంగాలమ్మ: రూ. చూ. గంగమ్మ (కో. 33, 39).

గంగిరెడ్డి పరిగలు: చూ. పరిగ: పరిగజాతికి చెందిన రంగురంగుల చేపలు (కో. 29).

గంగిరెద్దు: ఒకరకం చేప. ఎక్కువగా పడవు. పైన ఒకటి' కింద రెండు ముళ్ళుంటాయి. నిలబెడితే అలాగే నిల్చుంటుంది (కో. 36).

గంగిరేణి: రూ. చూ. గంగురేగు (కో. 3).

గంగుమోసు: పర్యా. చూ. గాడిదమోసు; చూ. మోసు: బొచ్చెచేపను పోలిఉంటుంది. వెడల్పుగా మూరెడు పొడవున ఉంటుంది. దీని మూతి గాడిద మూతిని పోలిఉంటుంది. వెన్నుమీద గోధుమ రంగులోనూ, మిగిలిన చేపంతా తెల్లగానూ ఉంటుంది. వెన్నుమీద ఈకె ఉంటుంది. తలకింద రెండు ఈకెలు, పొట్టకింద ఈకెలు ఉంటాయి. తోక పంగ చీలి ఉంటుంది (కో. 18).

గంగెరుగ్గాలి: రూ. చూ. గంగెర్రుగాలి (తె. 21).

గంగెర్రుగాలి: రూ. గంగెరుగ్గాలి: దక్షిణ దిశనుంచి వీచేగాలి (తె. 20).

గంగోల: ఒకరకం చేప. మూరపొడవు చేప. వెడల్పు ఎక్కువ. పొట్టిమూతి. పంగతోక. పొట్టుండదు. ఎరుపురంగులో ఉంటుంది (తె. 14).

గచ్చు: మంచినీటి చెరువుల్లో, నదులలో ఉంటుంది. ఆహారంకొరకు ఉపయోగింపబడి చాలా రుచిగా ఉంటుంది. ముద్దు పెదిమలు, తల కొద్దిగా పెద్దదిగాను ఉంటాయి. రెండు లేక నాల్గు మీసాలుంటాయి. పొలుసులు పెద్దవిగా ఉంటాయి. వీపురెక్క చిన్నదిగా ఉండి, కిందిరెక్కకు వెనుకభాగాన ఉంటుంది. గుదంరెక్క చిన్నదిగా ఉంటుంది. పక్కగీత కొన్నిటిలో పూర్తిగను, కొన్నింటిలో సగం వరకుంటుంది. నాచును, వరిమొక్కలను, విత్తనాలను, వానపాములను, పీతలను, నత్తలను, దోమలను. రొయ్యలను తింటాయి. కొన్ని పెద్దవిగా పెరుగుతాయి. వీటిని 'Mahseer' అంటారు (కో. 21); జ. రూ. గిర—, పండు—, పొట్ట—.

గజం: కదురుబిళ్ల పైకాడ (కో. 18, 43; రా. 34, 36).

గజం రంపం: చిన్నచిన్న చెక్కలను కోయటానికి ఉపయోగిస్తుంది. ఒకవైపు మాత్రమే పిడిఉంటుంది (కో. 37).

గజిగలు: రూ. గలిగలు, గెలిగాలు: చేప చెక్కలు లేక మొప్పలు లోపల వైపుండే భాగం (రా. 33).

గజ్జలు: పర్యా. చూ. మొప్పలు: చేప చెవులకింద లేక లోపలిభాగం. ఎరుపు రంగులో ఉంటాయి. ఊపిరి పీల్చే అవయవం (తె. 3).

గజ్జికప్ప: పర్యా. చూ. ముళ్ళకప్ప: శరీరమంతా ముళ్ళను కల్గి కొద్దిపాటి నల్లరంగులో ఉండే పెద్ద కప్ప (కో. 36, 45).

గజ్జితామెర: నీటితామర; తెల్ల పూలుపూస్తుంది (తె. 40).

గజ్జెంట్రుకాయ: రెండుగిట్టలు, 12 కాళ్ళుగల్గి నల్లని రంగులో గట్టిగా ఉండే ఒకరకం ఎండ్రకాయ (రా. 18).

గంజ: మార్కెట్టు (తె. 35).

గంజం: రంపం మధ్యభాగం. ఇనుప ఊచ (కో.51).

గంజల్లు: మార్కెట్టులో అమ్మేచేపలు (తె. 3).

గట్టికార: పర్యా. చూ. ముళ్ళుగార; చూ. కార: కారజాతికి చెందినచేప. కొద్ది ఎరుపురంగులో చర్మం గట్టిగా ఉంటుంది ముళ్ళు ఎక్కువగా ఉంటాయి (కో. 44, 50).

గట్టుదేవర: కట్టమైశమ్మ పండుగలనాడు ప్రాణాలతో ఉన్న కోడిని ఈ దేవుని పేరుమీద విడిచిపెడతారు (తె. 29).

గట్టురొయ్య: మచ్చలు మచ్చలుగా జానమొదలు

మూరవరకు పొడవుంటుంది (కో. 9).

గట్లు: చేతులతో చేపలను పట్టటంకోసం చెరువునుంచి ప్రవహించే నీటికి అడ్డంగావేసిన అడ్డుకట్టలు. నీళ్ళుపోవటానికి గట్టుకు చిన్న రంధ్రం మాత్రం చేస్తారు (తె. 24).

గట్టెలు: రూ. చూ. గిట్టెలు. (కో. 18).

గడ: తెరచాపను కట్టే కొయ్య. పడవను నెట్టే వెదురు గడ (కో. 22).

గడకర్ర: పడవతోసే వెదురు కర్ర. (తె. 41).

గడగాలం: చిన్న చేపలనుగా, రొయ్యలను ఎరగా గుచ్చి ఈ గాలాన్ని వాడుతారు (కో. 9).

గడగుడాలు: అనేం భాగంలో లంగరు అమర్చే ప్రదేశం (కో. 16).

గడిబిడిచేయు: చేపలు గర్భధారణ సమయాన నీటిని కలచటం (తె. 21).

గడిసవల: దీని కన్నులు చిన్నవి. ఇది చిన్నవల (కో. 16).

గడుములు: ఒక రకం చేప. తినరు (కో. 50).

గడ్డపార: కొన్ని వలలు ఉపయోగించేటప్పుడు గడ్డపారలతో వలను బలంగా కడతారు (కో. 9; తె. 41).

గడ్డపొలము: నీరుండే పొలం. చేపలు గుడ్లు పెట్టే ప్రదేశం (తె. 8).

గడ్డం: గాలం చివర ముల్లుకుపైన ఎరగుచ్చే చేటవలె ఉన్న ముక్క (కో. 38).

గడ్డంపారవ: ఉ. గెడ్డప్పారవ, గెడ్డాం పారవ; చూ. పారవ; పారవజాతి చేప. జానెడు పొడవుంటుంది. వెన్ను గోధుమరంగు, పొట్ట తెలుపు రంగులో ఉంటుంది. తోక పొట్టిగా సన్నగా ఉంటుంది. పొలుసుంటుంది. మాంసం మెత్తగా రుచిగా ఉంటుంది (కో. 54).

గడ్డాపుకేకి: చూ. కేకి: గజం పొడవు పెరుగుతుంది. వెన్ను నలుపు, పొట్ట తెలుపు. గుండ్రటి ఆకారం. తోక సన్నంగా, చాలాపొడవుగా ముళ్ళుగలిగి గరుకుగా ఉంటుంది. ఎక్కువ వెడల్పు పెరుగుతుంది (కో. 6).

గడ్డాం: పంద్రకాలం చివర సూదిగా ఉన్న పళ్లు (కో. 4).

గడ్డి: చేపలను ఎండపెట్టటానికి పరచిన పరకలు. పొలుసు పోవటానికి చేపలను గడ్డిపరకలపై రాస్తారు. (తె. 19-22, 24, 25).

గడ్డిజెలగ: చూ. జెలగ: నల్లనిరంగులో మూడు లేక నాలుగు అంగుళాల పొడవుండి చెరువులోఉండే ఒకరకం జెలగ. నోటితో గట్టిగాపట్టుకొని రక్తాన్ని పీలుస్తుంది (కో. 36, 45).

గడ్డిపోచ: కట్టెగాలంలో గడ్డిపోసను వాడుతారు (తె. 16).

గణిసొర్ర: రూ. చూ. గనుముసొర్ర (కో. 45).

గండమీను: రూ. చూ. గండుమేను (కో. 31).

గండవా: రెప్పలు (పూవులో ఆసులు) తయారుచేయటానికి ముందువాడేవి (కో. 27).

గండవా కన్నం: మద్దిలగర్రిలో చేపలు దులిపే భాగం (కో. 27).

గండవాయు: రూ. చూ. గండవాయి (కో. 31).

గండవాయి: రూ. గండవాయ: "కొప్పుమావు", "మద్దిలగర్రి" లలో చేపలుదూరే మార్గాన్ని గండవాయి అంటారు (కో. 31).

గండి[1]: ఊతకు మధ్యలో లోపల గుండ్రంగా వేయబడిన కట్టు. పులిసేరికర్రతో ఈ కట్టువేస్తారు (తె. 33).

గండి[2]: రూ. చూ. గెండ (కో. 22, 23, 29).

గండిగలు: మావుబొక్కలు (కో. 15).

గండిపీత: రూ. చూ. గండ్రపీత.

గండిపేట చెరువు: పర్యా. చూ. ఉస్మాన్‌సాగర్: హైదరాబాదు సమీపంలోఉన్న పెద్దచెరువు. ఇందులో చేపలు దొరుకుతాయి (తె. 7).

గండిమీనుమావు: మావులలో ఇదొకరకం. దీనిలో బొమ్మిడాయిలు పడతాయి (కో. 4).

గండిమేనిపరిగ: చూ. పరిగ: తెలుపు రంగులో అరడుగు పొడవున, నాలుగు అంగుళాల వెడల్పున పెరిగే చేప (కో. 33).

గండిరుచ్చులు: గండిచేపలు పట్టే ఉచ్చులు (కో. 33).

గండిలుపాల: దీనికి కర్రలు కడతారు. గండెచేపలు దీనిలో పడతాయి (కో. 33).

గండుమీన: రూ. చూ. గండుమేను (కో, 34; రా. 10).

గండుమీను: రూ. గండమీను, గండిమీను, గండిమేను, గండమీన, గండుమీను: కొరమేనుజాతిచేపలు. ఒక అడుగునుండి మూడు అడుగుల వరకు పెరుగుతుంది. ఆ రంగుళాలనుండి తొమ్మిదంగుళాల వరకు వెడల్పుటుంది. శరీరం కొంచెం పొడవుగా ఉండి, పొట్టభాగం గుండ్రంగా ఉంటుంది. మూతికొద్దిగా కిందికి ఉంటుంది. పెదవిలోపల పెంకువలె గట్టిగాను, పదునుగాను, కదులుటకు వీలుగాను చిన్నఎముక

అమర్చి ఉంటుంది. ముక్కు గుండ్రంగా ఉండి నోరుకన్నా ముందుకు చొచ్చుకుని వచ్చి ఉంటుంది. రెండు లేక నాల్గు మీసాలు పైపెదవి పైనా, ముక్కు పైనా ఉంటాయి. ఒక వీపురెక్క ఉండి, ముందు రెక్కకంటే కొంచెం ముందుకు జరిగి ఉంటుంది. గుదంరెక్క చిన్నదిగాను, తోకరెక్క చీలి ఉంటుంది. దాదాపు అన్ని రంగుల్లో ఉంటాయి. ఎక్కువగా తెల్లరంగులో ఉంటాయి. రుచిగల చేప. రెక్కలు నల్లగా ఉంటాయి. దీనిలోని చేమ కట్టు వాతానికి పనిచేస్తుంది, దీని తలకాయ తింటే ముక్కువెంట రక్తంకారటం తగ్గుతుంది. డిసెంబరు, జనవరి నెలల్లో దొరుకుతాయి. ఈ చేపలు మంచి నీటిలో దొరుకుతాయి (కో. 4, 10, 25, 27, 29, 31, 33, 41, 42; తె. 41; రా. 10); జ. రూ. నల్లగండుమీను.

గండుమేనువల: కుంటొల జాతివల రెకడు చివరలు తలకర్రలు, మధ్యన కర్రలూ ఉంటాయి. 45 మూరల పొడవుంటుంది. ఈ వలలోని కర్రలుపట్టి ఇద్దరు మనుష్యులు ఏటిలో లాగితే చేపలు పడతాయి (తె. 41).

గండె: కొరమేను జాతిచేప. దాదాపు ఆరంగుళాలు వెడల్పుంటుంది. ఎనిమిదంగుళాల పొడవుటుంది. ఈకలుంటాయి. 1 కిలో బరువుంటుంది (కో. 19; తె. 19, 36; రా. 35); జ. రూ: రాగిగండె.

గండెతొట్లు: పడవలకు బలంకోసం ఉపయోగించే చెక్కలు (కో. 19).

గండెపరక: చూ. పరక: పరకజాతి చేప. దాదాపు పది అంగుళాల వరకు పొడవుండి, పావుకిలో బరువుంటుంది. తెల్లరంగులో, పొలుసుతో ఉండే ఈ చేపకు మీసాలుంటాయి (తె. 30).

గండెపోనమ్మ: ఒకదేవత (కో. 33).

గండెముత్తేలమ్మ: ఒక దేవత (కో. 33).

గండొలమావు: చూ. మావు. గండెలు పడతాయి. అందుచే దీనిని గండొల మావు అంటారు (కో. 33).

గండ్రికలు: చేప గవదల దగ్గర ఉన్న ఈకలు (రా.28).

గండ్రచెక్క: ఇది ఒకరకం చెట్టుబెరడు. దీనితో వలకు రంగుబెడతారు. దీనిని నలగగొట్టి కాచితే ఎర్రగా వస్తుంది. అందులో వలను తడుపుతారు. వల త్వరగా చెడిపోదు (కో. 47, 50).

గండ్రపీత: రూ. గండిపీత; చూ. పీత; తెల్లగా ఉండే ఒకరకం పీత (కో. 33).

గతుకు: పర్యా. చూ. ఇంద్రియం విడచు: మగచేప జనన ద్రవాన్ని విసర్జించడం (తె. 38).

గదమ: చేప చెక్కల దగ్గర ఉండే ఈకె (తె. 34).

గదరుచెక్క: రూ. చూ. గెద్దరుచెక్క (కో. 16).

గదబలు: చేపలు పట్టే జాతి (కో. 41).

గది: పెద్దొలలో సంచివలె ఉండే ఒకభాగం. వలలో ఒకభాగం (కో. 22, 34, 36; తె. 38, 41).

గదితాడు: 'వరిసొల' పైభాగంనుండి, కిందిభాగం వరకు ఉండేతాడు. ఇది అన్ని కలుపుతూ ఉంటుంది. ఈతాడు లాగితే వలలో చేపలు తప్పించుకోలేక చిక్కుపడతాయి (కో. 38).

గద్ద: < గ్రద్ద. ఉ. గెద్ద: మెడకింద తెల్లగా మిగిలిన భాగం నల్లగా ముక్కు వంకరగా, బలిష్ఠంగా ఉండేపక్షి. దీని రెక్కలు వెడల్పుగా, పొడవుగా, ఎర్రగా ఉంటాయి. ఇది చేపలను తన్నుకుపోతుంది. కొన్ని గద్దలు ఒకరకం చేపలను నీళ్ళలో దిగి పట్టుకుపోతాయి (తె. 2).

గద్దతేకి: రూ. చూ. గెద్దతేకి (కో. 15, 30, 36).

గద్దరుచెక్క: రూ. చూ. గెద్దరుచెక్క (కో. 9).

గద్దుకొన: గద్దుపుల్లకట్టిన కచ్చువల కిందిభాగం (తె. 33).

గద్దుపుల్ల: కచ్చువల పక్కకట్టిన వెదురుపుల్ల. వల మార్చుకునేందుకు ఉపయోగం (తె. 33).

గనుము: రూ. గనువు: పళ్ళుంటాయి. వెన్నురెక్కలుంటాయి. బారెడు పొడవుంటుంది (కో. 45).

గనువు: రూ. చూ. గనుము (కో. 45).

గనుముసొర్ర: ఉ. గణములసొర్ర, గనుముసొర్రి; రూ. గణిసొర్ర; చూ. సొర్ర: పది అడుగులపొడవు ఏడు అడుగుల వెడల్పు ఉండి, పొట్ట తెల్లగా ఉంటుంది. పెద్దపళ్ళు రెండు వరుసలుంటాయి (కో. 45).

గన్నాలు: ఒకరకం చేప. తెలుపురంగు. మూరపొడవు, నోరు నునుపు. ఒకపక్క తెలుపు ఒకపక్క ఎరుపు ఉంటుంది (రా. 17).

గన్ని: చుక్కాని మొగులు (పెద్దకర్రకు) కిందతడికె భాగానికి కలిపివేసే అతుకు కొయ్యతో వేస్తారు (కో. 37).

గన్నెగొడిపె: రూ. చూ. గెండగొడిమె (తె. 16, 18, 25).

గన్నేరుకర్ర: గన్నేరుచెట్టు చెక్క. తయారుచేస్తారు దీనితో (కో. 15, 39, 43).

గంతలు: 1. వలలో ఒకభాగం, మరొకభాగం మధ్య గల ఖాళీ ప్రదేశాలు. వీటి పొడుగు 14 ఉంటుంది.

2. గంతలు అనేది వల పొడవుకు ఉపయోగించే ప్రమాణపదం కావచ్చు (తె. 1).

గందిలు: లాంతరు తెప్పలలో 4 తెప్పల కలిపికట్టిన కొయ్యలను 'గందిలు' అంటారు (కో. 38).

గంధం చిప్పగుల్ల: తెల్లని రంగులో వెడల్పుగా ఉండే సముద్రం గుల్ల. లోపల పురుగుంటుంది (కో. 16).

గంప: ఈతగాని, వెదురుగాని పుల్లలతోగాని, మరేదైనా జాతిచెట్టు పుల్లలతో అల్లిన పరికరం. లోతు నీళ్ళలో ఈ గంపపైనుండి చేపలు పడతారు. చేపలు నిలువ ఉంచటానికి వాడుతారు (కో. 54; తె. 37; రా. 35) (చూ. చి. 75).

గబ్బుచేపలు: చెడువాసనగల చిన్న చేపలు. తినరు (తె. 1).

గమాత: అన్నం వండుకోవటానికి, నీళ్ళు పారబోయటానికి అణేం భాగంలో కత్తెరకాలు దగ్గర ఉలు వలె లోతుగా ఉండే పడవ పైభాగం (కో. 22).

గంపలెక్క: చేపలను అందాజుగా గంపలలో పెడిగంప రూ. 14 లేక 15 లకు అమ్ముతారు (కో. 17).

గయికట్టె: రూ. గాయికట్టె: ఆరుగజాల పొడవుండే తెప్పతోసే వెదురుగెడ (తె. 9, 12).

గయిబాల: తెప్పను నీటిలో నడపటాని కుపయోగించే పొడవైన కర్ర (తె. 16).

గయేపుతాడు: రూ. చూ. గాయపుతాడు (తె. 3–8, 11; రా. 31, 36).

గయ్యి: రూ. గాయి: తెప్పను నడిపే పొడుగాటి కర్ర. 6 గజాలపొడవు (తె. 12, 14, 16, 18, 20, 21).

గయ్యికట్టె: పర్యా. బొంకట్టె: 12 లేక 15 అడుగుల పొడవు ఉండే వెదురుబొంగు. దీనిని ఇంటిముందర పాతి, దీనిమీద వలలు ఎండబెడతారు (తె. 12).

గరకపోచలు: గరికపోచలున్నచోట. చేపలను ఇచ్చట ఎండబెడతారు (తె. 38).

గరగచ్చిలి: పెద్దచేప. ఎరుపురంగు. పళ్ళు పదునెక్కువగా ఉండి, వలతాళ్ళను కొరికేస్తుంది. తోక వెడల్పు. పొలుసులు వెడల్పుగా ఉంటాయి (కో. 45).

గరి: రూ. గ్రరి, గ్రరె; గారి. పురుగుడుచెట్టు కర్రలను తెచ్చి గుండ్రంగా వంచి కడతారు. తరువాత కొబ్బరి లేక తాటిఈనెలు తెచ్చి అడ్డ అల్లిక అల్లుతారు. ఈ గ్రరె బోర్లించిన కుచ్చుటోపీవలె ఉంటుంది. దీనిని గిడిసాలలోపెట్టి కడతారు. మూతిద్వారా ప్రవేశించిన చేపలు తిరిగి వెలుపలకు పోకుండా ఉండటానికి చివరినుండి మూతివైపుకు వెదురు ఈ నెలతో నిలువు అల్లకం అల్లుతారు. ఎక్కువగా దీనిని తోక భాగంలో వాడుతారు. (కో. 4, 15, 24, 26, 33, 35; రా. 30).

గరికె: గడ్డి. చెరువులదగ్గర గరికమీద వలలు ఎండేస్తారు (తె. 16).

గరిబొందుతాడు: నూలుతో చేయబడిన తాడు. గరుకు గుంట్లు దీనితో కలిపి కడతారు (కో. 21).

గరిముఖము: చేపలు ప్రవేశించే మార్గం (కో. 24).

గరివటుము: తోక రంపపు ఆకారంవలె ఉంటుంది (కో. 44).

గరుకు గుంట్లు: ఇది గరిమూతిన గుండ్రంగా కట్టబడి ఉంటుంది. దీనిని ఎదురుబద్దలు వంచి చేస్తారు (కో. 21).

గరుకుచేకి: రూ. గెరికచేకి; పర్యా. చూ. గ్రరిచేకి; చేకిజాతిచేప. శరీరం గరుకు. నలుపురంగు తోక సన్నగా, పొడవుగా బెత్తంవలె ఉంటుంది. మచ్చలుంటాయి. నోరు కిందిభాగంలో, ముక్కు పైభాగంలో ఉంటుంది. ముక్కు ముందు కళ్ళుంటాయి. (కో. 38).

గరుకుపోతు: పర్యా. చూ. నమిలి ఎలిక: లేత ఆకుపచ్చరంగులో, వెడల్పుగా చేప ఆకారాన్ని పోలి ఉంటుంది. పొలుసులుంటాయి. వలలతో పట్టుకుంటారు, తింటారు (కో. 45).

గరుకురాయి: ఆకురాయిలో గరుకుగా ఉన్న భాగం (కో. 4).

గరుడగంగ: పంజీరానది (తె. 12).

గర్జలు; చిన్న చేపలు. నలుపురంగు. చిన్న పొట్టుంటుంది (తె. 26).

గర్చంతాడు: విసురాల లోపలిభాగాన ఉంటాయి. వల ముడవటానికుపయోగపడతాయి. రెండువైపుల ఏడు చొప్పున ఉంటాయి (తె. 38).

గ్రరి: తెప్పతాడు కట్టేందుకు ఉన్న గాడి (కో. 53).

గ్రరిచేకి: పర్యా. గరుకుచేకి; చూ. చేకి; చేకిజాతి చేప. శరీరం గరుకు, నలుపు రంగు తోక సన్నగా, పొడవుగా బెత్తంవలె ఉంటుంది. మచ్చలుంటాయి. నోరు కిందిభాగంలోనూ, ముక్కు పైభాగంలోనూ ఉంటాయి. ముక్కుముందు కళ్ళుంటాయి (కో. 34, 45; రా. 13).

గ్రరె: రూ. చూ. గరి (కో. 4, 35).

గ్రరెటుం: రూ. చూ. గ్రరొటుం (కో. 45).

గ్రొటుం: రూ. గ్రెటుం: దాదాపు మూడు అడుగుల పొడవుంటుంది. పచ్చరంగు. చిన్న పొలుసుంటుంది. పొట్టి తోక. పళ్ళుంటాయి. మాంసం మెత్తన. ముళ్ళుంటాయి. (కో. 45).

గ్రొడుగు: పొట్టిది. తెలుపు. పొలుసుండదు. చిన్న తోక. పళ్ళుంటాయి. మాంసం మెత్తన. రుచిగల చేప (కో. 39).

గలిగలు: రూ. చూ. గజిగలు (రా. 33, 34).

గలుగూసలు: రూ. గలుగుపూస: వలమీద నేయటానికి 150 ఊచలు కావాలి. వీటిని గలుగూసలంటారు. మూడు కన్నులు విడిచిపెట్టి ఒక పూస విడిచి పెట్టాలి. ఊచకు చుట్టూ అంచు మెత్తగా చేయాలి. ఊచలను నీళ్ళలో వేస్తారు. బాగుగా నానాలి. లేక పోతే ఊచకు అంచురాదు (తె. 1).

గలుగుపూసలు: రూ. చూ. గలుగూసలు (తె. 1).

గల్మ: పర్యా. చూ. ఆసు: 1. చేపలు వలలోనికి వెళ్ళి చిక్కుకోవటానికి ఏర్పాటుచేసిన మార్గం (తె. 3, 7,-10, 12, 13, 29, 39; రా. 1, 31). 2. కొడిమెలోనికి చేపలు దూరేదారి (తె. 1, 2; రా. 2, 6, 10, 13, 18, 19, 21, 23, 24, 27, 28, 30, 31, 34, 36). 3. మావుకు రెండు అసులు ఉంటాయి. అందులో ఒకటి చేపలు మావు లోనికివెళ్ళే మార్గం (కో. 21; తె. 26, 34, 40). 4. సింగితంలో చేపలుదూరే మార్గం. (రా. 31, 32) 5. జాలువలలోనికి చేపలువెళ్ళే మార్గం. ఈ దారి గుడ్డతో కట్టబడిఉంటుంది. చేపలు తిరిగి తప్పించు కొని పోలేవు. (రా. 28). 6. ఊత, కొడిమె, గూడ, తిర్రి మొదలైనవాటిలో లోనికివెళ్ళే మార్గం (తె. 3, 14, 40). 7. ఆసువెత్తలిలో చివర చేపలు చిక్కుకునే చిక్కటి కన్నులభాగం (రా. 13) 8. కొడిమె, గూడ మొదలైనవాటిలోనికి చేపలు వెళ్ళే మార్గం. ఈ మార్గంద్వారా చేపలు లోనికి వెళ్తాయి. కాని తిరిగిరాలేవు. కొబ్బరిపుల్లలను పేర్చి మొగిలినన్నుతో కడతారు (తె. 9).

గవదలు: చేప చెక్కులు లేక చేప మొప్పలు (కో. 15; తె. 34; రా. 36).

గవనోల్లు: పర్యా. చూ. గూండ్లోల్లు: బెస్తలలో ఒక తెగ. చేపలు పట్టేవారు (తె. 36).

గవర: ఒక అడుగునుంచి అడుగున్నరవరకు పొడవు పెరుగుతుంది. ఆరంగుళాలు వెడల్పు, తెల్పు రంగులో ఉంటుంది చేప (తె. 13).

గవరజెల్ల; చూ. జెల్ల: ఇది పలుచగా జానెడుపొడవున ఉంటుంది. దీనికి మీసాలుండవు. జెల్లజాతి చేప, ముళ్ళుమాత్రం ఉంటాయి (కో. 28).

గవర్నమెంటు చిప్ప: తప్పటగా ఉంటుంది. మంచి రుచి, గవర్నమెంటువారు తెచ్చి విడిచిపెట్టిన చేపలగుటవల్ల వీటికి గవర్నమెంటు చేపలని పేరు. వెడల్పుగా ఉంటుంది. పెసరబేడలవలె చుక్కలుంటాయి. శరీరమంతా ముళ్ళుంటాయి (కో. 28).

గవరుకాకి: రూ. చూ. గవురికాకి (కో. 15).

గవాయి: రవాణా పడవలో నీరునిలిచే ప్రదేశం (కో. 16).

గవినివల: పెద్దది. జరుగొలవలె ఉంటుంది. బొటన వేలంత కన్ను. ఒక్కొక్క గదికి 7 పూసలు. పది బారల పొడుగు. రెండుబారల వెడల్పు. 8 బారల వలలు, 18 బారలనుంచి 22 బారలవరకు వలలుంటాయి (కో. 36).

గవిరికాకి: రూ. చూ. గవురికాకి (కో. 26, 31).

గవుతలు: రూ. చూ. గవదలు (రా. 28).

గవురికాకి: రూ. గవరుకాకి, గవిరికాకి; గెవురికాకి, గౌరుకాకి: తెల్లగా, కొంగవలెఉంటుంది. దీని ముక్కు మొనదేలిఉంటుంది. రెక్కలుంటాయి. మెడ సన్నం. కాళ్ళు సన్నం. చేపలు తింటుంది. (కో. 7, 23, 24).

గవురిపొందాలు: పర్యా. చూ. గవురికాకి: తెల్లగా, కొంగవలె ఉంటుంది. దీనిముక్కు మొనదేలి ఉంటుంది. రెక్కలుంటాయి. మెడ సన్నం. కాళ్ళు సన్నం. చేపలు తింటుంది (కో. 16).

గవురుకాకి: రూ. చూ. గవురికాకి (కో. 28).

గవ్వ: కొన్ని పొడవుగా, కొన్ని వెడల్పుగా తెల్లని రంగులో ఉంటాయి. గవ్వలోపల పురుగుంటుంది. సాధారణంగా వీటిని పట్టుకోరు (కో. 8, 15; తె. 1, 4, 5, 39; రా. 14).

గవ్వచిప్పలు: పర్యా. చూ. ఆలగుల్ల, సుమారు మూడు అంగుళాల పొడవు, ఒకటిన్నర అంగుళాల వెడల్పుకల్గి చేయి ఆకారంలో ఉంటాయి. సాధారణంగా చిప్పపైన, లోపల నీలివర్ణాన్నికల్గి గవ్వలాగ తేలికగా ఉంటాయి. నలుపు, గోధుమరంగులలో కూడ దొరుకుతాయి. సముద్రంలో లభిస్తాయి. చిప్పలోపలి పురుగునుతీసి, చిప్పను రెండుభాగాలుగా చేసి కుండలు మొ॥ వాటి మైలను గీకటానికి ఉపయోగిస్తారు. ఈ చిప్పలను మందుపోసుకునే పాత్రలుగాకూడా వాడుతారు. వాటినికాల్చి బూడిదచేసి నూనెతోకలిపి కురుపులకు రాస్తారు. కొన్ని ప్రాంతా

లలో లోపలిపురుగును కప్ప అంటారు. కానీ వాస్తవంగా ఇది కప్పకాదు (రా. 34).

గాజుచేప: పర్యా. చూ. దువ్వెనచేప: పొడుగుచేప. ఒక బెత్త వెడల్పుంటుంది. దీనికి ఒళ్ళంతా ముళ్లుంటాయి. దువ్వెనపళ్ళవంటివి ఉంటాయి. నల్లచుక్కలుంటాయి. బంగారు రంగుల్లో ఉంటుంది. చక్రం వలె ఉంటుంది (తె. 14).

గాజునీరు: తెల్లటి నీరు (కో. 42).

గాజుపోరిస: వల మునగటానికి బరువుకోసంకట్టేదే రాతిపోరిస. ఒక కొబ్బరితాడు చిక్కంలో రాతి పోరిసనుబెట్టి పైన గొళ్ళెంతో కట్టివేసి వలకు కడతారు (కో. 38).

గాజురొయ్య: ఉ. గాజురెయ్య, గాజురెయ్యి, గాజు రొయ్యి: జానెడు పొడవుండి, మూతి దగ్గర ముళ్లు కలిగి మూడు మీసాలుంటాయి. 8 కాళ్ళుంటాయి. వీటికి రెక్కలుండవు కాబట్టి కాళ్ళతోటే ఈదుతుంది. ఇది కొంచెం లావు. పొట్టదగ్గర పొక్కు ఉంటుంది. గుండ్రని మచ్చలు పసుపుపచ్చని రంగులో ఉంటాయి. కొంచెం నల్లగా కూడా ఉంటాయి. రుచిగల చేప. చూడటానికి పైకి గాజు వలె కన్పిస్తుంది. కాబట్టి గాజురొయ్య అనిపేరు. (కో. 4, 5, 8, 28, 31, 35, 36, 38, 41, 42, 45, 50, 53).

గాడి: దోనెలో తాటి మొదటిభాగాన్ని నరికి దానిమధ్య భాగం తొలుస్తారు. ఇలా తొలచిన భాగం గాడి అంటారు (కో. 26, 38).

గాడిదమోసు: పర్యా, గంగమోసు, బోల్సం; చూ. మోసు: బొచ్చె చేపనులి మూరెడు పొడవున, వెడల్పుగా ఉంటుంది. దీని మూతి గాడిదమూతిని పోలి ఉంటుంది. వెన్నుమీద గోధుమరంగులోనూ, మిగిలిన చేపంతా తెల్లగానూ ఉంటుంది. వెన్నుమీద ఈకె ఉంటుంది. తలకింద రెండు ఈకెలు, పొట్టకింద రెండు ఈకెలు ఉంటాయి. తోకపంగ చీలి ఉంటుంది (కో. 18, 22; తె. 37).

గాడిలమ్మోరు: ఒకదేవత. ఆదివారంనాడు ఈమె పండుగ చేస్తారు (కో. 45).

గాడ్డిమొయ్య: చూ. మొయ్య: చిన్నమొయ్యకంటె పొడవు, లావు ఎక్కువ. చేప బాణంవలె ఉంటుంది. తెలుపురంగు. చిన్నచేప. సన్నమూతి. పందిమూతి వలె ఉంటుంది. తోక చీలి ఉంటుంది. వెన్నున ఈకె. బొత్తకింద రెండీకలు (తె. 27).

గాత: కొడిమలు పెట్టేందుకు తీసిన చిన్న కాలువ. (రా. 23).

గాదరొయ్య: రూ. చూ, గాదిరొయ్య (కో. 47).

గాదిరొయ్య: రూ. గావరొయ్య; చూ. రొయ్య: నలుపు రంగు. మీసాలుంటాయి. నెత్తిమీద ముళ్లుంటాయి (కో. 24, 47).

గాబిడీ: పర్యా. చూ. గాబిడీముక్క: పడవ సింధుచెక్క కింద గట్టిదనంకోసం వేసే చెక్కముక్క. పడవ చెక్కకు, చెక్కకువేసే అతుకు; (కో. 34).

గాబిడీముక్క: పర్యా. గాబడీ: పడవ సింధుచెక్క కింద గట్టివనంకోసం వేసే చెక్కముక్క. పడవ చెక్కకు చెక్కకువేసే అతుకు (కో. 34, 37).

గాబు: దోవ. మేడిలో ఈ గాబుద్వారానే చేపలు లోనికి పోతాయి (తె. 27).

గాయగాలి: రూ. గాయిగాలి: ఉత్తరదిశనుంచి వీచే గాలి (కో. 24).

గాయతాడు: రూ. చూ. గాయపుతాడు (తె. 26).

గాయపుతాడు: రూ. గయేపుతాడు, గాయంతాడు, గాయతాడు; పర్యా. ఎనతాడు: విసురొల చేతాడుకు, చెక్కకు కలిసి కట్టిన మూరెడు తాడు. వల ఎక్కువ వెడల్పుకాకుండా ఈ నూలుతాడు చేస్తుంది. ఇది వలగుంజేతాడు. దీనిమీదకు లాగి తాటిని చేతికి చుట్టుకుని వలను నీళ్ళలోనికి విసురుతారు. అపుడు వల పరచుకుంటుంది. ఎనతాడు లాగితే వలకు ఎనవస్తుంది. ఎన అంటే మడత. అపుడు నీళ్ళలోని చేపలు ఎనలో చిక్కుకుంటాయి. వలలో చేతాడు ఆనుకుని ఉండేతాడు. మొదటిచుట్టువరకే ఉంటుంది. చేతాడు ముడివేస్తారు. 10 లేక 20 నెంబరు నూలును 6 నుంచి 10 పోగులదాకా పురిపెట్టి, దానికి రెట్టింపు పోగులు అంటే 12 నుంచి 20 పోగులదాకా తీసుకుని పురిబెట్టి చేస్తారు. ఇవి వల వెడల్పు కాకుండా చేస్తుంది. వల ముడుచుకునేటందుకు తోడ్పడుతుంది. విసురొల, పెద్దొల, సన్నొల, ఎదర్వొల, వన్కొల, అన్కొల, అరిసొల మొదలయిన వలలలో వాడుతారు (తె. 3-12, 15, 18, 19, 21-26, 28-30).

గాయంతాడు: రూ. చూ. గాయపుతాడు (తె. 14).

గాయి: రూ. చూ. గయ్యి (తె. 6).

గాయికట్టె: రూ. చూ. గాయికట్టె (తె. 14).

గాయిగాలి: రూ. చూ. గాయగాలి: శీతగాలి (కో. 35).

గార: నీటిలోని చేపలను చంపి పట్టుకోవటం కోసం చల్లే ఒక దినుసు. గారచెట్టుముక్క (తె. 4).

గారచెక్క: రూ. గొరిచెక్క; పర్యా. గారె: గారచెట్టు చెక్క. దీన్ని మెత్తగా నలగగొట్టి ఇసుకతో కలిపి నీటిలో చల్లితే చేపలకు మత్తు వస్తుంది. గిరగిర తిరుగుతూ అన్నీ ఒడ్డుకు వస్తాయి. అపుడు విసురొల వేసి చేపలను పడతారు (తె. 2, 30).

గారచెట్టు: 1. ఒకరకం చెట్టు: ఈ చెట్టు ఆకును మెత్తగా నలగగొట్టి చిన్న మడుగులలో చల్లితే చేపలు మత్తెక్కి పడిపోతాయి. అపుడు వాటిని పట్టుకుంటారు. (తె. 14). 2. గారచెట్టు చెక్కను జెమ్మడిపాలతో కలిపి బావులలో కలిపితే చేపలకు మత్తెక్కి నీటిపై తేలుతాయి. అపుడు వలనువేసి చేపలను పడతారు (తె. 1).

గారి: దీనిని నీటికి అడ్డంగా పెట్టి చేపలు పడతారు. దీనిలో 'సింగలు' అని రెండాసులుంటాయి. ఒకటి ముందు భాగంలో మరొకటి మధ్యభాగంలో ఉంటాయి. కిందిభాగం వెడల్పుగా పైభాగం సన్నగా ఉంటుంది. దీనిని గుండు పాలతివ్వ, పూరుడు కొయ్యతో చేస్తారు. వెదురు పుల్లలతో నిర్మిస్తారు. బుల్లకొక్కు అనే చేపలు పడతాయి (కో. 42) (చూ. చి. 58).

గారె: పర్యా. చూ. గారచెక్క: గారచెట్టు చెక్క, దీన్ని మెత్తగా నలగగొట్టి ఇసుకతో కలిపి నీటిలో చల్లితే చేపలకు మత్తు వస్తుంది. గిరగిర తిరుగుతూ అన్నీ ఒడ్డుకు వస్తాయి. అపుడు విసురొలవేసి చేపలు పడతారు (తె. 7).

గాలపుకొక్కెం: పర్యా. గాలంకొమ్ము, గాలంబిల్ల: గాలానికి చివర ఉన్న ముల్లు. ఇనుపది. కొక్కెము వలె వంగి పదునుగా ఉంటుంది. దీనికి చివర ఎరను గుచ్చుతారు (కో, 15).

గాలపుతాడు: రూ. చూ. గాలంతాడు (కో 7, 15, 45, 53; రా. 13, 14, 18, 31).

గాలపు తాళ్ళపన్ను: గాలపుతాళ్ళు వేసేదానికి చెల్లించే పన్ను ఒక్క రూపాయి (కో. 38).

గాలపు బెండు: గాలపు తాడుకు మధ్యలో కట్టిన బెండు (కో. 15).

గాలం: ఉ. గాలాం, గాలము, గేలం, గేలాం, గేలము, గేలాము: ఇనుముతో తయారుచేయబడి కొంకిలా వంకరగా ఉంటుంది. ఇనుము, ఇత్తడి, రాగి, లోహాలతో చేస్తారు. ఏ లోహాన్ని వాడితే ఆ లోహంతో ఉంటుందాగాలం పేరు. పొడుగాటి కర్రకు నూలుతాడు కట్టి నూలుతాడుకు చివర ఒక బెండుకట్టి, తాడు చివర గాలంకడతారు. గాలం కొంకికి ఎరను గుచ్చి నీటిలో వదులుతారు. బెండు కట్టటంవల్ల గాలం నీటిలో తేలుతుంది. చేపలు ఎరను తింటానికి వచ్చి గాలానికి తగులుకుంటాయి. అపుడు బెండు మునుగుతుంది. అపుడు చేపలు పడినట్లు గుర్తించి చేపను తీస్తారు. గాలం ముఖ్యంగా లోతు నీటిలో ఉండే చేపలను పట్టటానికి ఉపయోగిస్తారు. దిగుడు బావులు, నూతులు, చెరువులు, కాలువల్లో చేపలు పట్టటానికి గాలాలు వాడుతారు. వలలలో, కొడమలతో పట్టటానికి సాధ్యపడని చేపలను గాలంతో పడతారు. (కో. 15, 19, 26, 28, 39, 44; తె. 1, 3, 6, 8, 14-16, 21 23; రా. 15, 19, 28, 31); (చూ. చి. 64).

గాలంకట్టె: వ్య. గాలంబర్ర, గాలంచువ్వ: మొదలు కొంచెం లావుగా ఉండి చివర సన్నంగా ఉండే పది-పదిహేను అడుగుల పొడవు కట్టె. దీనికి తాడుకట్టి, ఆ తాడుకు గాలం కడతారు. సాధారణంగా వెదురుకర్ర లేక వాయిలకట్టెను వాడుతారు. (తె.14).

గాలంకర్ర: గాలంతాడు కట్టిన కర్ర (కో. 33, 41).

గాలంకమ్మి: రూ. చూ. గాలంకొమ్ము: (కో. 38, 39).

గాలంకొమ్ము: రూ. గాలంకొంకె, గాలంకమ్మి; పర్యా. చూ. గాలపు కొక్కెం, గాలంబిల్ల; గాలానికి చివర ఉన్న ముల్లు. ఇనుపది. కొక్కెంవలె వంగి పదునుగా ఉంటులది. దీనికి చివర ఎరను గుచ్చుతారు (రా. 35).

గాలంకొంకెం: రూ. చూ. గాలంకొమ్ము (కో. 42).

గాలంచిల్ల: పర్యా చూ. గాలంకొమ్ము: గాలానికి చివర ఉన్న ముల్లు. ఇనుపది, కొక్కెమువ వంగి పదునుగా ఉంటుంది. దీనికి చివర ఎరను గుచ్చుతారు (కో. 33, 39, 45; తె, 14).

గాలంచువ్వ: ఉ. గాలంసువ్వ, గేలంసువ్వ; పర్యా. చూ. గాలంకట్టె: మొదలు కొంచెం లావుగా ఉండి, చివర సన్నగా ఉండే పది పదిహేను అడుగుల కట్టె దీనికి తాడుకట్టి ఆ తాడుకు గాలం కడతారు. సాధారణంగా వెదురుకర్ర లేక వాయిలకట్టెను వాడుతారు.

గాలంతమ్మి: అరికట్లు. గాలంతాడుని, కమ్మిని కలిపి తొమ్మిది చుట్లుతో వేసినముడి (కో. 33).

గాలందిప్ప: రూ. చూ. గాలంతమ్మి: (కో. 42).

గాలంతాడు: ఉ. గాలాంతాడు. గాలందాడు, గాల్నాడు, గేలంతాడు రూ. గాల్తాడు, గాలపుతాడు, పర్యా. దామెరతాడు, గాయపుతాడు: 1. ఇదొకరకం గాలం. దీనికి కర్ర ఉండదు. ఈ గాలానికి కట్టిన తాడు

లావుగా, పొడవుగా ఉంటుంది. తాడుపట్టుకొని విసిరి చేపలు పడతారు. నాలుగు బారల పొడవుంటుంది. 80 లేక 90 పోగులతో అల్లుతారు. 2. గాలపుతాడుకు చేంతాడు అని పేరు. 50 బారల పెద్దతాడుకు బార కొక్కటి చొప్పున, చిన్నమూర పొడవుగల తాళ్ళను వేలాడగట్టి, ఆ తాళ్ళకు గాలాలు కడతారు. గాలాలకు ఎరలు కట్టి, పడవలమీద వెళ్ళి నదిలో వదులుతారు. గంట తర్వాత చివరితాడు (పట్టుకొని ఉన్న)ను చేదుకుంటారు. ఈ తాడును తయారు చేయటానికి ఆరో నెంబరు నూలు పది పోగులనుంచి తొంబై పోగుల దాకా పురిపెట్టి చేస్తారు. 3. జనపనారతో 200 బారల పొడవుగా చేస్తారు. దీనికి గాలాలు తగిలిస్తారు (కో. 15, 16, 23, 24, 28, 31, 33, 35, 45. 47, 50; తె. 8, 11, 14, 16, 32, 34; రా. 13, 17, 31).

గాలంపగ్గం: గాలంతాడు. గాలం దీనికి చివర కడతారు (రా. 31).

గాలంపన్ను: గాలానికి సంవత్సరానికి చెల్లించే పన్ను, రూ. 500లు.

గాలంబరికె: ఉ. గాలంబరిగె; రూ. చూ. గాలంబుర్ర

గాలంబుర్ర: రూ. గాలపుబుర్ర, గాలంబరికె; పర్యా. చూ. గాలంకట్టె; మొదలు కొంచెం లావుగా ఉండి చివర సన్నగా ఉండే పది పదిహేను అడుగుల పొడవు కట్టె. దీనికి తాడుకట్టి, ఆ తాడుకు గాలం కడతారు. సాధారణంగా వెదురుకర్ర లేదా వాయిల కట్టెను వాడతారు (రా. 19, 21, 24).

గాలంతాడుబుంగ: గాలంతాడుతో పట్టిన చేపలను వేసుకునే చేపల బుట్ట. ఇది తాటాకులతో అల్లుతారు. కాని దీనికి పెద్ద బుంగవలె ఆకురరుకు ఉండదు. ఒకే భాగంగా అల్లుతారు (కో. 12).

గాలంబొద్దు: ఉ. గాలంబొద్దు, గేలంబొద్దు, గేలం బొద్దు: విసురొలలో పైభాగం. ఆ చుట్టుతాడును బొద్దుతాడనికూడా అంటారు. గుర్తుకు రంగు కూడ వేస్తారు. వల కంతకు బలంగా ఉండటానికి ఇది బలంగా కడతారు (తె. 36).

గాలంముడి: గాలంకు, గాలంతాడుకు కలిపివేసే ముడి (కో. 41).

గాలంముల్లు: బ. గాలంముళ్ళు, గాలం ముల్లులు: గాలంలో సూదిగాఉన్న భాగం. ఎరలు తగిలించే ఇనుపభాగం (కో. 19, 20; తె. 5, 8, 35).

గాలంవంకిణి: గాలంకమ్మి; గాలంచువ్వ (కో. 42).

గాలంసూది: గాలంగెడ్డం. అంటే ఎరగుచ్చేదానికి పైన సూదివలె వంగిఉండే మొన (కో. 42).

గాలరుకుంటగండి: చేపలుదొరికే ప్రదేశం (తె. 30).

గాలాపుతాడు: రూ. చూ. గాలంతాడు (కో. 7, 53; రా. 14).

గాలాపుబుర్ర: రూ. చూ. గాలంబుర్ర (రా. 19, 21, 24).

గాలాలాడు: గాలా లుపయోగించి చేపలు పట్టటం (రా. 35).

గాలి: గాలికాలం. సముద్రంలోనికి వెళ్ళేటప్పుడు గాలి వాటును గుర్తుగాపెట్టుకుని అదేగుర్తువెంట తిరిగి వస్తారు (తె. 9, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26).

గాలిఅజ్జా: గాలిగుర్తు (కో. 47).

గాలిజోరు: గాలి జోరుగా వీచటం (కో. 45).

గాలితడ: ఇల్లపు చేప నీటిమీద గాలి అలలకు ఈనుతుంది (తె. 29).

గాలిదువారం: పెద్దగా గాలి వీచటం (తె. 25).

గాలిపల్లగ ఐపోతుంది: గాలిజోరు తగ్గిపోవటం (కో. 54).

గాలిరిప్ప: రెక్కలు బారుగా ఉంటాయి. ముక్కు పొడవుగా ఉంటుంది. నలుపు, తెలుపురంగులలో దీని శరీరంఉంటుంది. ఇది సముద్రంపై తిరుగుతుంది. ముక్కుతో చేపలుపట్టి తింటుంది (కో. 14).

గాలివాన: తుఫాను. గాలితోకూడివచ్చే వాన (రా. 13, 15).

రాలివారసావ్వ: పుబ్బులపట్టి, ఊరికి తూర్పున మెరిస్తే వేటనుంచి తిరిగి రావటం (కో. 22).

గాలిసావడాలు: చూ. సావడ: మూడు అడుగుల పొడవుఉండే చేప. తెలుపురంగు. ముట్టె సన్నంగా ఉంటుంది (కో. 15).

గాలెంటి: పరమానుకట్టిన భాగానికి ఎదురుగాఉన్న చాప భాగానికి కట్టిన తాడు (కో. 34).

గాలెంటితాడు: తెరచాప లోపలి అంచులోఉన్న తాడు (కో. 34).

గాల్తాడు: రూ. చూ. గాలంతాడు (కో. 50).

గాల్లు: పర్యా.చూ. గవదలు, (Gills): చేప చెక్కులు లేక చేప మొప్పలు. ఇవి ఎర్రగా ఉంటాయి (తె. 19).

గావుతాడు: పర్యా. చూ. గాయపుతాడు: విసురొల చేతాడుకు; చిక్కెంకు కలసికట్టిన మూరెడు తాడు. వల ఎక్కువ వెడల్పుకాకుండా ఈ నూలుతాడు చేస్తుంది. ఇది వలగుంజే తాడు. దీన్ని మీదకులాగి

తాటిని చేతికిచుట్టుకుని వలను నీళ్ళలోనికి విసురుతారు. అపుడు వల పరుచుకుంటుంది. ఎనతాడు లాగితే వలకు "ఎన" వస్తుంది. "ఎన" అంటే మడత. అపుడు నీళ్ళలోని చేపలు ఈ ఎనలో చిక్కుకుంటాయి. (తె. 18) సన్నపోల, ఎదర్నాల, పల్చటోల, అనుకోల, అర్నాలలో 10 నెంబరు నూలు ఐదుపోగులు పురిబెట్టి దీన్ని తయారు చేస్తారు. (తె. 18).

గావు: గుండిగ; తొగరుకాచేది. బాన (కో. 34, 45).

గాసు: తెరచాప ఎత్తినపుడు తాళ్ళు చాపను పట్టుకోకుండా చాపను కట్టిఉండేది. అందువలన గాలి తెరను బాగా పడుతుంది (కో. 22).

గిగ్గిలు: చేప మొప్పల లోపలిభాగం (తె. 23).

గిట్టెలు: రూ. గట్టెలు. ఎండ్రకాయ డెంక్కలు.

గిడస: పర్యా. చూ. కొయ్యదిమ్మె; 1. తెరచాపకొయ్య పడకుండా ఆపే కత్తెరమానుకు కొయ్యకు బిగించే కొయ్యదిమ్మ. 2. చెక్కలను నునుపు చేసే చిత్రిక గుల్లపై నున్న పుల్ల (కో. 16, 22, 37).

గిడసరొయ్య: చూ. రొయ్య: రొయ్యలలో ఒకరకం (కో. 49).

గిడసవల: రూ. గిడసోల; పర్యా. తోకవల: సముద్రపు వేటలో పెద్దపెద్ద చేపలను పట్టటానికి ఉపయోగించే వల. 20 నెంబరు నూలు 7 పోగులపురి బెట్టి ఈ వల అల్లుతారు. 1440 కళ్ళుంటాయి. కంటిపరిమాణం బొటనవేలు పట్టేటంత ఉంటుంది. పొడవు దాదాపు 7 నుంచి 10 బారల వరకు, వెడల్పు 3 నుంచి 5 బారలవరకు ఉంటుంది. నాలుగు పలకలుగా ఉంటుంది. పలక 3 బారలు, మొత్తం 12 బారలు ఉంటుంది వల. దీనికి 40 కర్రలు, 12 తాళ్ళు ఉంటాయి. దోనెలలో వెళ్ళి ఈ వలలో చేపలు పడతారు. ఇది కొట్టాముపలె గుండ్రంగా ఉంటుంది. దీనిలో ఒక పక్క గర్రిని దూర్చి కడతారు. ఆ గర్రి ఉండుటచే లోనికి వెళ్ళిన చేపలు వెలుపలకు రావటానికి వీలులేదు. ఈ వలకు రెండుకర్రలు కడితే దీని నోరు తెరుచుకున్నట్లు ఉంటుంది. చేపలు వలలో ప్రవేశించి సంచివంటి వల భాగంలో చిక్కుకొని పోతాయి (కో. 16, 18, 22, 24, 26, 35, 36, 38), (చూ. చి. 12).

గిడసవలకర్రలు: ఇవి "సరుగుడు" కర్రలు. వీనిని నీటిలో పాతి పీటికి కెట్టుతాడుతో గిడసోలకు కలిపి కడతారు (కో. 16, 24).

గిడసోల: రూ. చూ. గిడసవల (కో. 16; 25, 30).

గిడదలు: బెజ్జాలగుండా పడవ లోపలకు నీరు రాకుండా వేసిన పీచులు (కో. 53),

గిడిదికట్టు: తెప్పకొయ్యల కలుపుతూ కట్టిన కట్టు. తాడుతో కడతారు (కో. 45).

గిడిదిపిట్ట: రూ. చూ. గిడుగుపిట్ట: (కో. 45).

గిడుగుపిట్ట: రూ. గిడిదిపిట్ట; పర్యా. చూ. కలిపిట్ట: చేపలుతినే పక్షి, తెల్లగా ఉంటుంది. మూతి చిన్నది. ఎరుపురంగు, చివరిభాగం తెలుపు. రెక్కలు నలుపు తెలుపు కలసిన రంగులో ఉంటాయి. దీనినే కలిపిట్ట అని కూడా అంటారు. సముద్రం మీద నిలువెత్తు పైన ఎగురుతూనే గజంలోతు నీళ్ళలోని చేపను సైతం ముక్కున కరచుకొని ఎగిరిపోతుంది (కో.45)

గిడ్డంగి: పర్యా. కొట్టం: సరుకులను భద్రపరిచే గది (కో. 22, 32).

గిండెపక్కి: చూ. పక్కి: పొట్టిగా ఉండి, మూడువేళ్ళ వెడల్పున తెల్లగా ఉండే పక్కిజాతి చేప. మూతి సన్నంగా ఉంటుంది. అంగుళం వెడల్పుండే తెల్లని చిన్నచేప. ఈ రకం చేపల పులుసు తింటే బాలింతలకు పాలుపడతాయి (కో. 8).

గిద్ద: 1. చిన్నకత్తి. చేపల కడుపులో ఉన్న చెదు తీయటానికి ఉపయోగిస్తారు (కో. 33). 2. 'క్రొమేనుఉట్టి' మధ్యభాగం. ఒనకంటె సన్నం. ఒన - క్రొమేనుఉట్టి కింద వెడల్పుభాగం (రా. 16). 3. 'ఉట్టి' మధ్యభాగం నుండి నుండి పైభాగం వరకు గల ప్రదేశాన్ని గిద్ద అంటారు (కో. 27).

గిన్నె: లోహంగిన్నె: పడవలోని నీళ్ళను బయటకు తోడిపోసే సాధనం (కో. 9).

గిరజాలు: అణేం భాగంలో మూకు గింద వేసిన డిజైను (కో. 34).

గిల్ నెట్: గవర్నమెంటు వారు ఇచ్చే నైలాన్ వలలు (కో. 16).

గిలక: పర్యా, చూ. కప్పీ: లంగరు ఆమర్చే కప్పీ. లంగరును దించాలన్నా, పైకి లాగాలన్నా దీని మీదినుంచి లాగుతారు (కో. 16-18).

గిలిగిజ్జిక: రూ. చూ. గులిగుచ్చిక (రా. 26).

గిలిమిట్టి: రూ. చూ. గిలిమీటి (కో. 45, 53, 54).

గిలిమీటి: రూ. గిలిమిటి, గిలిమీటు; పర్యా. చూ. బరమా: కర్రమేకులు కొసేసాధనం. పైభాగంలో పట్టుకునేందుకు కొయ్య ఉంటుంది. దానికి ఇనుప పూస ఉంటుంది. ఆ ఊచకింద భాగంలో మెలికలు తిరిగిన భాగం 'చుట్టు' ఉంటుంది. ఆ చుట్టుకింద మొన ఉంటుంది (కో. 45, 53, 54) (చూ. చి. 119.)

గీత: చేప శరీరంమీద మధ్యపొడవుగా ఉండేగీత (రా. 15).

గిరగచ్చు: చూ. గచ్చు: గచ్చుజాతి చేపలలో చిన్న చేప (కో. 21).

గిసు(లు): తాళ్ళుకట్టేందుకు పడవలో అమర్చిన ఇనుపకడియాలు. గుండ్రంగా ఉంటాయి (కో. 17).

గుంకుడం: చేపలు తినే చిన్నపిట్టలు. దీనిరంగు నలుపు (కో. 42).

గుచ్చుకొను: చేప వలలో చిక్కుకొనుట (కో. 46).

గుచ్చుతాడు: చాపచుట్టు తొట్టావులతో కుట్టేతాడు (కో. 53).

గుజ్జలగోత్రం: బోయవాళ్ళలో ఒకతెగ వారిగోత్రం (రా. 24).

గుంజ: పర్యా. చూ. ఎలమట్ట: మట్టజాతి చేప. జానెడుపొడవు, కొంచెం వెడల్పుగా ఉండే నలుపు రంగు చేప (తె. 8).

గుంజకపోవు: నీరు తగ్గటం (తె. 7).

గుంజలు: కర్రలుకోసే అడితిలో నాలుగువైపులా ఉన్నకొయ్యలు (కో. 34; రా. 36).

గుంజు: 1. గాలాన్ని నీటినుంచి పైకి తీయటాన్నే గుంజటం అంటారు. 2. చేపలను నీటిలో శుభ్రంగా కడగటం (కో. 26; తె. 4, 5, 9, 10, 21, 26, 30, 32).

గుంజుడువల: పర్యా, చూ. కొంటోల: విసురువలల జాతివల. వల 20 నుంచి 30 గజాలదాకా పొడవు, 5 నుంచి 8 గజాలదాకా వెడల్పుంటుంది. కన్ను పరిమాణం చిటికెన వేలు పట్టేటంత ఉంటుంది. దాదాపు 20 వందలకుపైగా కళ్ళుంటాయి. 20 నెంబరు నూలు నాలుగుపోగులు పురిబెట్టి ఈవల అల్లుతారు. వలపైభాగాలను కలుపుతూ కర్రలు కడతారు. ఇవి గజం పొడవుంటాయి. గజానికి ఒకటి చొప్పున కడతారు. దాదాపు నలబైకి పైగా కడతారు. ఎట్లడి కన్నును జనపనారతో అల్లుతారు. తక్కిన కళ్ళు నూలుతో అల్లుతారు. ఖరీదు దాదాపు రూ. 200 లు ఉంటుంది. ఏటిలో చేపలు పట్టటానికి వాడుతారు. ముఖ్యంగా ఇందులో రొయ్యలు పడతాయి. నాలుగు లేక ఐదుగురు మనుష్యులు అవసరం. మలుగులు, మోసులు, బొచ్చెలు, కొరమేనులు, రొయ్యలు, పరిగలు, మొయ్యలు, మట్టగుడిసెలు, బొంతలు, బొరియలు, నెత్తళ్ళు మొదలయిన చేపలు పడతాయి (కో. 20).

గుట్ట: రాళ్ళకుప్ప. ఈ కుప్పకు గాలంతాడు కడతారు. గుట్టగాలం అనేపేరు దీనివల్లనే వచ్చింది (తె. 10, 18, 39; రా. 31).

గుట్టగాలం: గుట్టనాపరాళ్ళు పేర్చి, గుట్టకు ఒక కొమ్మపాతి దానికి తాడును కడతారు. అంటే పగ్గం చుడతారు. దీనికి పుండేస్తారు. తాడు గోగునార తాడు. ఆ తాడుకి ఓ గాలం కడతారు. దీనిని పెద్ద గాలం అంటారు. నీళ్ళలో ఉంటుంది. రెండు మూడు రోజులు చేపను ఎరగావేస్తారు. దీనికి అన్ని చేపలు పడతాయి (రా. 31).

గుడగడాలు: అవరం వైపుండే రెండు చిన్న కొయ్యలు. వీటిమధ్య కప్పీ. చుక్కానీలను అమర్చుతారు (కో. 16).

గుడికట్టు: గోత్రంలాంటిది (రా. 24).

గుడు: పడవ మధ్యభాగంలో తాటాకులతో వేసిన గుడిసె (కో. 35).

గుడ్క: రూ చూ. గూడ (తె. 9).

గుడ్డ: కొడమలో పిర్రకు అడ్డుగా గుడ్డకడతారు. చేపలు పిర్రమార్గంద్వారా తప్పించుకొనిపోకుండా కడతారు. 2. కొంటోలలో కిందికి వేలాడబడిఉన్న వల భాగాన్ని గుడ్డ అంటారు. ఇక్కడ చేపలు చిక్కుకుంటాయి. 3. తట్టాలలో పదులు అనే భాగం తర్వాత గల కళ్ళనే గుడ్డ అంటారు. 4. రెండు పొలకల మధ్యభాగం (కో. 31; తె. 1, 4, 6, 10, 11, 14, 23, 30, 31, 35, 38; రా. 28, 31, 36).

గుడ్డతిత్తి: ఎత్తిలికిపెట్టిన గుడ్డసంచి. తోకవలె ఉంటుంది. చేపలు దీనిలోనికి వెళ్ళుతాయి. దీని వెనుకఉన్న కంతవిప్పి చేపలు తీస్తారు (రా. 21).

గుడ్డవారువల: విసురోలజాతికి చెందిన ఒకరకం వల (తె. 33).

గుడ్డసొమ్ముగుట్టం: చేపలగంప తలమీద పెట్టుకున్నప్పుడు తల వత్తుకొనకుండ తలకూ, గంపకూ మధ్యన ఉంచుకునే గుడ్డచుట్ట (కో. 45).

గుడ్లగూడి బందావ: పిట్ట తెల్లగా, మూతి నల్లగా ఉంటుంది. అడుగున్నర ఎత్తు ఉంటుంది. ఇది పడవలమీదికి రాదు. సముద్రంలోని చేపలనుపట్టి తింటుంది (కో. 47).

గుడ్లగొరస: చూ. గొరస: గొరసజాతి చేప (కో. 38).

గుడ్లనుపెట్టు: పర్యా. చూ. గుడ్డిడుచు: చేప గుడ్లు పెట్టటం (తె. 31).

గుడ్లరొయ్య: చూ. రొయ్య: కొంచెం ఎరుపు ఎక్కువగా ఉంటుంది. మీసాలుంటాయి (కో. 54).

గుడ్డి ఆకురాయి: చూ. బోరకత్తి: బోరకత్తివలె ఉంటుంది. కురచచేప. ఎరుపురంగు (కో. 23).

గుడ్డి ఎంగల్లు: ఉ. గుడ్డెంగలి, గుడ్డెంగల్లు, గుడ్డెంగళి. పర్యా. జంగార్లు: శరీరం కొద్దిగా పొడవుగా బాగుగా పక్కల కదుమబడి ఎరుపురంగులో ఉండే ఎంగల్లు జాతి సముద్రపు చేప. దీనిని 'Indian Herring' అంటారు. పక్కభాగాలు పొట్ట కిందిభాగం తెల్లగా ఉండే ఈ చేపకు ముళ్ళెక్కువగా ఉంటాయి. కడుపు, మెడ కిందభాగం రంపపు పళ్ళవలె ఉంటాయి. వెన్నుపైన చిన్నరెక్క, పెద్దగుదం రెక్క, చీలికలుగా ఉండే తోకరెక్క ఉంటాయి. పొలుసుంటుంది. గుంపులు గుంపులుగా తిరుగుతూ చిన్నచేపలను తింటాయి. మంచిరుచి (కో. 45, 46, 49, 50).

గుడ్డికన్నంగి: పర్యా. చూ. గుడ్డింగాని: తెలుపు, పసుపు రంగుల్లో ఉంటుంది. వెడల్పుచేప. కత్తి ఆకారం. పైశరీరం వెడల్పు, వచ్చేకొద్దీ శరీరం పల్చన, కళ్ళుపల్చన, వెన్నులావు (కో. 15).

గుడ్డికొంగలు: పర్యా. గూడకొంగ: ఒక కన్ను గుడ్డిది. పక్షి. తెల్లగా ఉండి, సన్నని ముట్టెకలిగి ఉంటుంది. చెరువుగట్టు వెంట ఉంటాయి. కొన్ని కవురు రంగులో ఉంటాయి (కో. 57; తె. 4, 8, 23, 30, 33, 35, 40; రా. 35).

గుడ్డికొయిలం: కోయిలం జాతిచేప. దీనినే చిన్నకొయిలం అనికూడా పిలుస్తారు. ఒక అంగుళం పొడవున ఉండే ఈ చేప చిన్నమూతి, మట్టతో కలిగి ఉంటుంది. సన్నటి పొలుసు ఉంటుంది (తె. 38).

గుడ్డింగాడి: రూ. చూ. గుడ్డింగాని (కో. 7).

గుడ్డింగాడు: రూ. చూ. గుడ్డింగాని (కో. 15).

గుడ్డింగాని: రూ. గుడ్డింగాడి, గుడ్డింగాడు; పర్యా. ఎంగళి, గుడ్డికన్నంగి: తెలుపు, పసుపురంగుల్లో ఉంటుంది. వెడల్పు చేప. కత్తిఆకారం, పైశరీరం వెడల్పు. చివరకు వచ్చేకొద్దీ శరీరం పల్చన. కళ్ళు పల్చన, వెన్నులావు (కో. 12, 15).

గుడ్డిచుక్క: 1. సాయంత్రం 7 గంటలకు, పడమటి దిశన ఉండే పెద్ద నక్షత్రం (రా. 6, 17, 19); 2. తెల్లవారు జామున పొడిచే పెద్దనక్షత్రం. వేగుచుక్క (రా. 6, 7, 21); 3. తెల్లవారిచుక్క. ఈ చుక్కపొడిస్తే తెల్లవారవచ్చినట్లు లెక్క (కో. 38).

గుడ్డిచేప: మూడు మూరల పొడుగు, రెండు మూరల లావు ఉంటుంది. నలుపు, తెలుపు రంగులచేప, తోక రెండు చీలికలుగా ఉంటుంది. పెద్దచేప. నోరు వెడల్పుగా, సన్నకళ్ళు (రా. 29, 30).

గుడ్డిజెల్ల: ఉ. గుడ్డిజల్ల; చూ. ఏటి చేపలు, బురద చేపలు: జెల్ల ఐదారు అంగుళాల పొడవు. రెండు మీసాలు, రంగు తెలుపు. వెన్నుక ఒకటి, పక్కలకు రెండు ముళ్ళుంటాయి. పొట్టుండదు. నోరు వెడల్పుగా ఉండి పాము పడగవలె ఉంటుంది. కండ్లు చిన్నవి. కిలో 20 రూపాయల వరకు ఉంటుంది (తె. 14, 16, 27–29; రా. 12).

గుడ్డిడుచు: రూ. గుడ్లిడుచు, గ్రుడ్డిడుచు, పర్యా. గుడ్లనుపెట్టు, గుడ్లుపెట్టు, గుడ్డొగ్గు, గుడ్డుపోయు (తె. 4, 6, 18, 38).

గుడ్డిపాము: నల్లని శరీరంమీద త్రాచుపాము కున్నట్లు మచ్చలు ఉంటాయి. వీపుమీద నల్లనిపొలుసు, పొట్ట కింది తెల్లని పొలుసుంటుంది. సాధారణంగా ఉప్పు నీళ్ళలో ఉంటుంది (కో. 14, 24).

గుడ్డిపీత: చూ. పీత: రెండు చెవులు, రెండు గిట్టలు, ఎనిమిది కాళ్ళు కలిగి నల్లని రంగులో పాలపీత కంటె కొంచెం పెద్దదిగా ఉంటుంది. శరీరంపై డిప్ప చాలా గట్టిగా ఉంటుంది. సముద్రంలో లభిస్తుంది. తింటారు (కో. 16, 26).

గుడ్డిపోతు: పర్యా. చూ. కొమ్ముసొర: సొరజాతి చేప. అరగజం నుంచి 3 గజాల వరకు పొడవు పెరుగుతాయి. నోరు పెద్దది, పళ్ళుంటాయి. తల సుత్తివలె ఉండి, తలచివర ముక్కు రంధ్రా లుంటాయి. ముక్కుతో గాలిని పీలుస్తుంది. తలమీద రెండు జాన పొడవుండే కొమ్ములుంటాయి. కొమ్ములమీద కళ్ళుంటాయి. వెన్నున రెండు, బొడ్డుకురెండు, తోకకు రెక్కలుంటాయి. తోక నిలువుగా బద్దలా ఉంటుంది. తెలుపు, నలుపు రంగులుకలిసి ఉంటుంది. ఎరుపు రంగులో కూడా ఉంటుంది. అన్నిరకాల చేపలను తింటుంది. పిల్లలను కడుపులోనే పెంచుతుంది. పెద్దయిన తర్వాత నీటిలోనికి వదులుతుంది. విటమిను 'ఏ' గల చేపనూనె దీనిలో ఎక్కువ (కో. 50).

గుడ్డిరొయ్య: చూ. రొయ్య: ఇది కంకిరొయ్య కంటె చిన్నది. రెండు డెక్కలు, ఎనిమిది కాళ్ళుంటాయి, మీసాలుంటాయి. పసుపురంగులో ఉంటుంది. కళ్ళు చిన్నవి (తె. 16).

గుడ్డిసొర: చూ. సొర: సొర జాతిచేప. కన్నుగుడ్డిగా మూసుకపోయి ఉంటుంది. రెండోకన్ను బాగుగనే

ఉంటుంది. కన్ను గుడ్డిది కాబట్టి గుడ్డిసొర్ర అంటారు (కో. 12).

గుడ్లిడుచు: రూ. చూ. గుడ్డిడుచు (తె. 3, 5, 11, 18).

గుడ్లుబోయు: పర్యా. చూ. గుడ్డిడుచు; చేపలు గుడ్లు పెట్టటం (తె. 22).

గుడ్లు: రూ. గ్రుడ్లు; చేపగుడ్డు. చేపగుడ్డును 8 దినాలలో విడుస్తుంది. కొర్రపట్ట సంవత్సరానికి రెండుసార్లు గుడ్డు విడుస్తుంది (కో. 17; తె. 1, 19, 25).

గుడ్లుపెట్టు: రూ. గుడ్డెట్టు; పర్యా. చూ. గుడ్డిడుచు: చేపలు గుడ్లు పెట్టటం (తె. 11).

గుడ్లుసేర: జనకండెము. చేప శరీరంలో, గర్భంలో కండ్ల కంటుకొని ఉండే చిన్న గుడ్లు (కో. 45).

గుడ్లొగ్గు: పర్యా. చూ. గుడ్డిడుచు: చేపలు గుడ్లు పెట్టటం (తె. 7).

గుణుపు: నాచు మొక్కకు ఉండే కణుపు (కో. 42).

గుంట(లు): రూ. గుంట్లు: 1) తక్కువనీరు నిలువ ఉండే ప్రదేశం. చేపలు లభిస్తాయి. చేపలుండే చిన్నగుంటలు (కో. 48).

గుంటకట్టు: పడవ నిర్మాణసమయంలో ఏరువాను అవసరంఉన్న వైపుకు తిప్పుకోవటానికి వీలుగా ఏరువాకింద అమర్చిన కర్ర (కో. 34, 37).

గుంటకట్టు ముక్కలు: గుండుకట్టుకు అడ్డుగావేసిన కొయ్యలు (కో. 34).

గుంటగొట్టు: రూ. గుంతకొట్టు; పర్యా. చూ. గూడు చేయు: చేప నీటిఅడుగున నాచుమొక్కలున్నచోట గుడ్లుపెట్టటానికి గుంటలు ఏర్పరచుకోవటం(తె.18).

గుంటతాబేలు: రూ. గూటితాబేలు; చూ. తాబేలు: నాలుగు కాళ్ళు, చిన్న మూతి, సన్నని మెడ కలిగి నలుపు, ఎరుపురంగుల్లో ఉండే చిన్నరకం తాబేలు. శరీరంపైన డెంకెఉంటుంది. సాధారణంగా చెరువులలో, బావులలో, సముద్రంలో ఉంటాయి. మెట్ట ప్రదేశాలలోకూడా ఉంటాయి. గుడ్లుపెట్టును. పిల్లల్ని కంటుంది (కో. 5, 12, 16, 33).

గుంటతాంబేలు: రూ. చూ. గుంటతాబేలు (కో. 5, 12, 16, 33).

గుంటలుచేయు: రూ. గుంతలుసేయు; పర్యా. చూ. గూడుచేయు. చేప నీటి అడుగుభాగాన నాచుమొక్కలున్నచోట గుడ్లుపెట్టేందుకు గుంటలు ఏర్పరచుకోవటం (తె. 8).

గుంటికర్ర: ఊతమధ్యలో వేసిన గుండు. ఈ గుండును గుంటకర్రతో చేస్తారు (కో. 27).

గుంటు: వీశె: చేపలతూకంలో ఒక ప్రమాణం (కో. 53).

గుంటుకట్టు: ఊదుకు నడుంకట్టు తర్వాత కట్టు.

గుంట్లు: రూ. చూ. గుంటలు (కో. 18).

గుండ: కొడమలో చేపలునిలిచే ప్రదేశం (రా. 26).

గుండం: సుమారు నాలుగు నిలువుల లోతువున్న మడుగుప్రదేశం (తె. 41, రా. 15, 34).

గుండకొట్టు: నలగగొట్టు. తుమ్మచెక్కను, గండ్ర చెక్కను గుండ కొడతారు (కో. 47).

గుండా మరగ తాంబేలు: నాలుగు కాళ్ళు, చిన్న మూతి, సన్ననిమెడ కల్గి గుండ్రంగా ఉండే చిన్నరకం తాబేలు. సాధారణంగా చెరువుల్లో ఉంటాయి. వీటిని తింటారు (రా. 30).

గుండి: 1. ఊతమధ్యలో లోపైపున వేసిన గుండ్రటి కట్టె. 2. కొడమ ముందుభాగంలో ఆకారంకోసం వేసినకట్టె. గుండ్రంగా ఉంటుంది. 3. సుత్తి పైభాగం. బలంగా కర్రతో చేస్తారు (తె. 5, 6, 33).

గుండిగ: అన్నం వండుకునేందు కుపయోగించే ఇత్తడి, రాగి లోహాలతో చేసినపాత్ర (కో. 14).

గుండీకర్ర: మావులోపలి పక్కభాగంలో కట్టే వెదురు బద్దలపేరు (కో. 21).

గుండు: బ. గుళ్ళు, గున్లు. 1. వలలో గుండ్రంగా కట్టబడిన కట్టు. 2. తెప్పతట్ట మూతికి కట్టు కట్టబడిన కట్ట. 3. గూడలకు మధ్యలో లోపల గుండ్రంగా వేయబడిన కట్టు. 4. కొడుంకు చుట్టూ బలంగా ఉండటానికి కట్టినకట్టు. 5. ఊతపైన గుండ్రంగా వంచివేసిన వోయిలకట్టె. ఇక్కడే చేతితో పట్టుకుంటారు. 6. ఏదెవలలో తోకకు లోపలివైపున వేసిన గుండ్రటికట్టె. 7. తట్టాల ముందుభాగంలో వలకుకట్టిన వెదురుకట్టె—గుండు. దీనివల్ల తట్టాల నోరు తెరచుకున్నట్లుగా ఉండి చేపలు సులభంగా లోపలకు జారబడతాయి. 8. కదురుబిళ్ళ కింద ఉండే గుండ్రని సాధనం. 9. అసెత్తలి పైభాగంలో గుండ్రంగా ఉండే 'పూలిచెట్టు' కొయ్య గుండు. 10. సింగితంలో ముందు భాగంలో అమర్చిన వెదురుకట్టె గుండు. 11. ఒడ్డాలలో ముందుభాగాన కడతారు. ఒక కర్రను వంచి వల టాకాలలో దూర్చుతారు. వల తెరచుకుంటుంది. 12. కవురిబుట్ట మూతి తెరచుకున్నట్లు—ఆకారం వచ్చేందుకు అమర్చిన కొయ్య. ఊడగకొయ్య అనే అడవికొయ్య (కో. 3, 23, 31, 42; తె. 6–10, 12, 14, 16, 17, 19–21, 25, 27, 29, 31, 36;

రా. 1, 2, 10, 13, 18. 19, 21-24, 27, 35).

గుండుకట్టె: ఉ. గుండుకట్ట. 1. 'గూడ' అనే చేపల బట్టే పరికరానికి పైనవేసిన గుండుకట్టె. గుండ్రంగా ఉంటుంది. 'గూడ' ఆకారంకోసం పుల్లలు విడిపోకుండా ఉండేందుకు గుండుకట్ట కడతారు. 2. 'U' ఆకారంలో వంచి ఎత్తుడొలకు ముందు భాగంలో అమర్చిన వెదురుకట్టె (తె. 21; రా. 19).

గుండుకొడిమె: 'గుండుకొడిమె' కైతే ఒకే ఆసుంటుంది. మీద గుండ్రంగా ఉంటుంది. వెదురు కర్ర తడకలాగాకట్టి అల్లుకుంటారు. దానికి బద్దలు పెట్టి, తడక అల్లి, అల్లిన తర్వాత వచ్చి కట్టెను చుట్టుకుంటుంది. ఇక్కడ వెడల్పుగా వచ్చి, చివర కోసుగవస్తుంది. తడిక కట్టినతర్వాక లోపల నాలుగైదు కడీలు (గుండులు) పులికట్టె అనే కట్టెలువేస్తారు. పైన తాడుకడతారు. అక్కడక్కడ కట్టెకి, తాడుకి కలిపి నాట్లేస్తారు. (నాట్లు = ముడులు). దీన్ని చెరువులలో నీళ్ళు తక్కువ పారేచోట వేస్తారు. సన్నగా జీలు (ప్రవాహం) పోతుంది. నీళ్ళకు ఎదురుగా పెడతారు. ఒక్కొక్కప్పుడు నీళ్ళెక్కువ పోతుంటే దీన్నేసి (కట్టవేసి) రాళ్ళతో కొడిమెను నిలవేస్తారు. చేపలు కొడిమె ఆసులద్వారా వెళ్ళి చిక్కుతాయి (రా. 31).

గుండుగది: 'మద్దిలగర్రి'లో గండవా (చేపలు దులిపే భాగం) లోపలవేసిన బద్దలు (కో. 27).

గుండుగవ్వ: నల్లని రంగులో శంకువు ఆకారంలో ఉంటుంది. లోపల పురుగుంటుంది. సాధారణంగా చెరువుల్లో, మడుగుల్లో నివసిస్తుంది (రా. 18).

గుండుజార: ఇరగొలలో పడే చేపలు (కో. 53).

గుండుతాబేలు: ఒకరకం తాబేలు (తె. 41).

గుండుబద్ద: మావు రెండు భాగాలను దీనితో కలిపి మధ్యన అడ్డుగా కట్టుకడతారు (తె. 26).

గుండుబార: నల్లగ, పొట్టిగ, వెడల్పుగా ఉంటుంది. పారజాతికి చెందిన చేప (కో. 39, 50).

గుండువల: పర్యా. చూ. ఏడొల: 20 నెంబరు నూలుతో 8 పోగులతో మరో 8 పోగులు కలిపి (8+8=16) లేదా (6+6=12) వల అల్లుతారు. వల మొత్తం ఆరుచుట్లుంటాయి. పై మూడు చుట్లను పరుపు అంటారు. చెరువుల్లోనూ, ప్రవాహాల్లోను దీన్ని అడ్డంపెట్టి నీళ్ళను కర్రలతోటి చప్పుడు చేస్తారు. ఆ చప్పుడుకు చేపలు అటూ ఇటూ చెదిరిపోయి వలలో చిక్కుకుంటాయి. చేపలు పట్టే సమయంలో గుండ్రని గోలికి కడతారు. చేపలు ఈ గుండులోనికి వస్తాయి. గోలిదగ్గరకు వచ్చేసరికి వల సగం పోగులతో అల్లుతారు. పారెం కన్ను పెద్దగా ఉంటుంది. రాను రాను కళ్ళు పరిమాణం తగ్గుతుంది (కో. 24; తె. 9, 14, 20, 21; రా. 30) (చూ. చి. 13).

గుండువలగుదప: కోడిగుడ్డు ఆకారంలో పెద్దగా ఉన్న లావు కొయ్యముక్క. చేపలు సన్నగుండొల, దొడ్డుగుండొలలోనికి రావటానికి నీళ్ళను దీనితోకొట్టి చప్పుడు చేస్తారు (తె. 18).

గుండేం: కొడమ ముందుభాగం తెరచివుంచటానికి కొడమకు ఆకారం ఇచ్చేందుకు ఇది ఉపయోగిస్తుంది. వాగులికొయ్య అనే ఒకరకమైన కొయ్యతో ఈ గుండేం చేస్తారు (కో. 2).

గుండేంకట్టు (లేక) గుండుకట్టు: మధ్యలో ఊత ఆకారంకోసమై అమర్చిన గుండేంకు పైపైపు కలిపి కట్టిన నూలుతాడు కట్టు (కో. 22).

గుండ్లకమ్మ ఏరు: గుండ్లకమ్మనది. ఇందులో చేపలు దొరుకుతాయి (రా. 35).

గుత్త: హక్కుదారుకు కొంతడబ్బు చెల్లించి చెరువులో చేపలు పట్టుకొనటం (రా. 24).

గుత్తదారు: ఉ. గుత్తెదారు: చేపలను మొత్తంగాకొనే వర్తకుడు (తె. 10, 12).

గుడపకట్టె: దర్పుగుండొలకు ముందుభాగాన పెట్టేది. ఇది పెడితే వల తెరచుకున్నట్లుగా అవుతుంది. 1 గజం ఉంటుంది. (తె. 21).

గుదికట్టెలు: తట్టొలను నీటిలో ఉపయోగించునప్పుడు వలలు ఈ గుదికట్టెలకు కడతారు. ఏ కొయ్య కట్టెలైనా పనికివస్తాయి (రా. 7).

గుదురుముక్కు: పడవకు బలంకోసం బిగించే జాయంటు చెక్కలు (కో. 31).

గుదులు: ఏరువాపైన నిలబెట్టిన చెక్కలు (కో. 7).

గుద్ద: 1. కొడిమె చివరిభాగాన్ని గుద్ద అంటారు. కొడిమెలో పడిన చేపలను ఈ భాగంనుండి తీస్తారు. కొడిమెను నీటిలో పెట్టినపుడు ఈ భాగాన్ని మూసేస్తారు. గుడ్డతో లేక పీచుతో. తర్వాత కొడిమెను వెలుపలికితీసి ఆ భాగం విప్పి చేపలుతీసి మరలా దాన్ని మూసివేస్తారు. కొడిమెలో పడిన చేపలు తీసే మార్గంపేరు గుద్ద. 2. సొరకాయ బుర్రలు (ఈదుకాయలు) అడుగుభాగాన్ని 'గుద్ద' అని 'బొద్దు' అని అంటారు. 3. తొటెకు చేపల బుట్టి అడుగు భాగం (కో. 16, 45; రా. 8, 28, 31, 32, 34).

గుద్దకొట్టుతాడు: లంగరు రాయికి కట్టిన తాడు (కో. 49).

గుద్దతాడు: ఇరగొల మడికి కట్టిన తాడునే మడితాడని గుద్దతాడని అంటారు (కో. 43).

గుద్దముట్టు: చేపలేసుకునే బుంగ అడుగు భాగం (కో. 33).

గుద్దమోడి: బుట్ట అడుగు భాగం (కో. 12).

గుద్దరాయి: గాలానికి కట్టిన బుడిది బరువు చాలక పోతే అవసరంగా బరువుకోసం కట్టిన రాయి (కో. 50).

గుద్దరాయికట్టు: గాలం బుడిదిని, రాతినిబిగించే కట్టు (కో. 50).

గుద్దాసు: కొడిమె పైభాగం, ఈ భాగంలోనుంచి కొడిమెలోపడిన చేపలను తీస్తారు (తె. 1).

గుద్దుతాడు: వలలో అడుగుభాగాన పూసలుగాని, మట్టిమణిగాని కట్టిన నూలుదారం (కో. 29).

గున్నస్రాఁర: (**Carcharias Melanopterus**) ఉ. గునస్రాఁర: 7 అడుగులవరకు పెరుగుతుంది. ముక్కు పొట్టిగ గుండ్రంగాను నోటితో సమానమైన వెడల్పుగా ఉంటుంది. ముక్కుతో గాలి పీలుస్తుంది. ఏడొరసల పళ్ళుంటాయి. కిందిదౌడకు పళ్ళు త్రికోణాకారంగా ఉంది, పై పళ్ళకన్న చిన్నవిగ ఉంటాయి. ముందుపక్క రెక్కలు (**Pecto al Fin**) "కొడవలి" ఆకారంలో ఉంటాయి. వీపు కాఫీ రంగు, లేక నీలంబూడిదరంగు (**Bluish grey**)లో ఉంటుంది. వెన్నున ఒకరెక్క ఉంటుంది. కిందిభాగం తెల్లగఉంటుంది. చేపనుండి నూనె తీస్తారు. ఇది చిన్నచేపలను, రొయ్యలను తింటుంది. రెక్కచివరలు నల్లగ ఉంటాయి. రొయ్యలను ఎరలుగా ఉపయోగించి వీటిని గాలాలతో పడతారు. తోక బద్దలాగుంటుంది. పిల్లలను కడుపులోనే పెంచి నీటిలోకి వదులుతుంది (కో. 7, 11, 12, 14, 16, 35, 45, 46) (చూచి 179).

గున్నోళ్ళు: ఒకరకం చేప (కో. 39).

గుంతకొట్టు: రూ. చూ. గుంటకొట్టు: చేప నీటి అడుగున ఇసుకలో గుడ్లుపెట్టేందుకు స్థలం ఏర్పరచుకోవటం (తె. 12).

గుంతచేయు: రూ. చూ. గుంటలుచేయు (తె. 3).

గుంతలుచేయు: రూ.చూ. గుంటలుచేయు (తె. 2, 6).

గుంద: ఉట్టు అడుగున అంటే కిందవేయబడిన ముడి (కో. 40).

గుపరాఫేడు: చుక్కాని కదలకుండా పెట్టే పేడు (కో. 39).

గుపుజెల్ల: చూ. జెల్ల: ఐదారు అంగుళాల పొడవుంటుంది. మూతివద్ద రెండు మీసాలు. ఒక వెన్నుముల్లు; రెండు పక్కలముల్లు ఉంటాయి. తోకరెక్క, వెన్నుమీద ఒక రెక్క ఉంటుంది. దీనిని రెంట అంటారు. దీని రంగు నలుపు (కో. 57).

గుప్పి: రూ. చూ. గుప్పు (తె. 41).

గుప్పిగుచ్చు: వలకన్నులు లెక్కపెట్టి అల్లటం (కో. 9).

గుప్పితాడు: రూ. చూ. గుప్పుతాడు (కో. 22, 31, 34, 36, 38, 50, 52; తె. 41).

గుప్పు: రూ. గుప్పి: 1. వలను క్రిందపొడుగునా నేసి మరలా వెనక్కువెళ్ళి మరలా నేసుకుంటూవెళ్ళటం గుప్పెత్తటం అంటారు. వల వేసేటప్పుడు వల బారు అయితే గుప్పకొని అంటే ముడిచి అల్లుతారు. 2. వల అన మొదటిభాగానికి పేరు. ఇది వల అల్లేటప్పుడు గుత్తిలా పోగుబడిఉంది (కో. 4, 22, 26, 36, 52; తె. 30).

గుప్పుతాడు: పర్యా. చూ. కూర్పుతాడు: వలను నేయటానికి పెట్టుకున్న మాలగకర్రకు వలకు కలిపి కట్టిన తాడు, దీనినే కూర్పుతాడు అంటారు. చిక్కం పైభాగంలో ఉంటుంది (కో. 22, 34, 36, 38, 50, 52).

గుప్పుముడి: కట్లవల ముడి. 80 బారలు పొడవుండి 700 కళ్ళ పొడవుంటుంది. కవ్వలు, కలవచేపలు పడతాయి (కో. 50).

గుప్పెత్తు: వలను కన్నులు అల్లినపుడు ఎలేనికి నూలు పెట్టి కన్నులు అల్లటం (కో. 12).

గుబాయి: పర్యా.చూ.మడి ఇది వలకింది భాగంలో వలయంగా సంచివలె ఉంటుంది 35 పోగులతో దీనిని తీస్తారు. 600 నుంచి 750 వరకు కళ్లుంటాయి. కన్ను పరిమాణం బొటనవేలు పడుతుంది. ఈ ప్రదేశంలో చేపలు చిక్కుకుంటాయి (కో. 1).

గుబాయితాడు: గుబాయికి పైన గుండ్రంగా ఉన్న తాడును వీరు గుబాయితాడు అంటారు. కొబ్బరి తాడు (కో. 1).

గుబ్రెలాయి: సముద్రంలో ఉండే చిన్నరాయి. నలుపు రంగులో ఉంటుంది (కో. 47).

గుబ్బ: రూ. గుబ్బం: 1. రాగి తీగెకు, కిందిగాలం తాడుకు కలిపి కట్టిన ముడి. 2. వేసవికాలంలో ఉక్కపెడుతుంది. ఆ సమయంలో చేపలు నీటిపైకి వస్తాయి (కో. 50; తె. 7).

గుబ్బదాండ్లు: తెరచాప 'మీవగడ' కు కట్టిన తాళ్ళు. (కో. 45).

గుబ్బనదాన: ఎరుపు. పొట్ట సన్నం. మూతి సన్నం. నీళ్ళవన్నెలో ఉంటుంది (తె. 14).

గుబ్బం: రూ. చూ. గుబ్బ (కో. 12).

గుబ్బలు: పడవముందు వెనుక ఉన్న కొయ్య ముక్కలు, పెద్ద చెక్క మేకులు. వీటికి తెరచాప తాళ్ళు కడతారు (కో. 17).

గుబ్బు: పీకివేసిన నాచుగుట్ట (కో. 52).

గుబ్బుకును: గూడతో నీరు ఎగజల్లటం (తె. 4).

గుబ్బుతాడు: ఎల్లడి లేకుండా ఉన్న వలలకిపైన ఉండే నూలుతాడు. సన్నతాడు. ఎల్లడిస్థానే ఈ తాడుంటుంది (కో. 54).

గుమెజాం చుక్కలు: గుంపుగా ఉండే నక్షత్రాలు (కో. 47).

గుమ్మడర్ర: వెడల్పుంటుంది. కింద ముల్లు, బొత్తకింద ముల్లు, వీపుమీద ముల్లు ఉంటాయి. తోక సన్నం. పొట్టుండదు. మూతి సన్నం. తెలుపురంగులో ఉంటుంది (తె. 26, 28).

గుమ్మడికాయ: ఎండిన గుమ్మడికాయకు తాళ్ళు కట్టి నడుముకు కట్టుకుని లోతునీళ్ళలోకి వెళ్ళి వలలు వేస్తారు (రా. 31).

గుమ్మడి చుక్కలు: ఈ చేపలు గుమ్మడికాయవలె గుండ్రంగా ఉంటాయి. పైభాగాన వీటికి రకరకాల చుక్కలుంటాయి. అరచేతి పరిమాణంలో ఉంటాయి ఇవి. చూడ ముచ్చటగా ఉంటుంది. వీటి ఆకారాన్ని బట్టి గుమ్మడిచుక్కలు అనిపేరు వచ్చింది. ఇవి తెలుపు, ఎరుపు, పసుపు రంగులలో దొరుకుతాయి. ఇవి లకుపచ్చని, తెల్లని, పసుపు పచ్చ మచ్చలు కల్గి ఉంటుంది. వరదలు వచ్చినపుడు ఇవి విరివిరిగా దొరుకుతాయి (కో. 25),

గుమ్మడిత్తు: చిన్నచిన్న చేపలు. బాలింతలకు పథ్యంగా పెడతారు (కో. 26).

గుమ్మం: పందిరిమావు ఒక పక్కభాగం. అంటే ముందుభాగం. ఈ భాగం వైపే ఆసువుంటుంది. చేపలు ప్రవేశించే మార్గం ఇదే (కో. 31).

గుమ్మరిపార: రూ. చూ. గుమ్ముడుపార (కో. 38).

గుమ్మాలు: మావులోనికి చేపలు ప్రవేశించే భాగం. ఈ భాగంలోనుంచి చేపలు వెళ్ళగలవు గాని వెనుకకు రాలేవు. ఆ విధంగా తయారుచేసిన భాగం. ఆసు (కో. 33).

గుమ్మి: బ. గుమ్మలు. 1. ఆసుభాగం మినహాయించి మిగతా కొడం పైభాగం పేరు గుమ్మి. 2. రెండు ఇసుకదిబ్బల మధ్య ఉండే గొయ్యి. 3. ఎండు చేపలను నిలువ ఉంచేగది. (కో. 33, 51; తె. 9; రా. 30).

గుమ్మడిచేకి: పర్యా. చూ. కరవలచేకి; చూ. చేకి. ఒకరకం చేకి జాతిచేప. గొడుగువలె వెడల్పు. తోక సన్నంగా బారెడు పొడవుంటుంది. పొలుసుండదు. పళ్ళుంటాయి. చిగుళ్ళుగట్టి. ఈ జాతి చేపలను ఇరగాలతో పడతారు (కో. 39).

గుమ్మిడిపార: రూ. చూ. గుమ్ముడుపార (కో. 6).

గుమ్ము: 1. వలను అల్లేబల్ల. దీన్ని చేకి చేప ముల్లుతో చేస్తారు. 2. చేపలను పట్టటం కోసం నీటిని ఎగజల్లే ఒక పరికరం. 3. ఏరుప్రవాహం కోయటంవలన ఏర్పడిన గండి. వర్షంలేనపుడు గూడా నీరుంటుంది (కో. 41, 50, 54).

గుమ్ముడుపార: రూ. గుమ్మరిపార, గుమ్మడిపార, గుమ్ముడుపొర, గుమ్మెడిపారు. ఇది పొట్టిగ, లావుగ, పసుపు-నలుపు రంగులలో ఉంటుంది. తోకదగ్గర రంపం మాదిరిగ ఉంటుంది. మూరెడు పొడవుంటుంది. మచ్చలుండవు. రెండు పక్కలు కొంచెం ఎత్తుగా ఉంటుంది (కో. 7, 15, 38).

గుమ్ముడుపార: రూ. చూ. గుమ్ముడుపొర (కో.35).

గుమ్మెడిపార: రూ. చూ. గుమ్ముడుపార (కో. 4).

గుంపలోడు: పర్యా. చూ. 'గొరక' నాలుగు గజాల వరకు పొడవు పెరుగుతుంది. వెడల్పుచేప. తోక వెడల్పు. ముళ్ళుంటాయి. చాలా పెద్దచేప. తల లావు. మూతి చిన్నది. పొట్టలావు. పళ్ళుంటాయి. వెన్నుమట్టపై ముళ్ళు, పొట్టకింద ముళ్ళుంటాయి, 10 మణుగుల బరువువరకు తూగుతాయి. తెలుపు, ఎరుపు, నలుపు రంగులలో ఉంటుంది. సముద్రపు చేప. దీని తలలోని రాయితో పిల్లలు ఆడుకుంటారు (కో. 50).

గుంపుజెల్ల: చూ. జెల్ల. ఒకరకం జెల్లజాతి చేప (కో. 29).

గుంపుపార: పసుపు-తెలుపు రంగుల కలయికతో ఉంటుంది. పారజాతి చేప (కో; 6).

గూండ్లోల్లు: పర్యా. గవనోల్లు, గూసులకులం, గూలలు; రూ. గుండ్లవాళ్ళు, గూన్లవాళ్ళు, గూన్లోళ్ళు. 1. బెస్తలలో ఒక తెగ. చేపలు పట్టేవారు (తె. 19-21). 2. నిర్మల ప్రాంతంలో చేపలు పట్టే ఒక జాతి. బెస్తలు వీరికన్న తక్కువ కులం.

గురక: రూ. చూ. గొరక (కో. 29, 33).

గురజ: రూ. చూ. గురిజె (తె. 14).

గురజెల్ల: చూ. జెల్ల: ఒకరకం జెల్లజాతి చేప (కో. 38).

గురప్ప: పర్యా. దానప్ప: ఒక అవతార పురుషుడు. సీతానగరం పల్లీయులు ఈయనకు ఇంటిరేకు (ఇంటిపైకప్పు) పైకుండపెట్టి, ఇంట్లో పూజ చేస్తారు (కో. 53).

గురిజె: రూ. గురజ, గురుజ, గురుజు; పర్యా. కంచె, దోక్ (ఉర్దూ), మొట్టకిస్కెలు: పొడవు 3 అంగుళాలనుంచి 8 అంగుళాలవరకూ; వెడల్పు అంగుళంనుంచి 3 అంగుళాలవరకూ; ఎత్తు రెండు నుంచి నాల్గు అంగుళాలవరకూ ఉంటుంది. మూతి వెడల్పుగా, మాలపంకిడుగాడివలె గుండ్రంగా ఉంటుంది. వెన్నున, పక్కలు కింద వెంపలవద్ద రెండూ ఈకెలుంటాయి. వెన్నున, అడుగున ఉండే ఈకలు చివరిదాకా ఉంటాయి. మీసాలుండవు. ముల్లుండదు. ఆకారం కొర్రమట్టవలె ఉంటుంది. కాని దానికంటె చిన్నది. జల్లిగా ఉంటుంది తోక. పొట్టుండదు. పొట్టువలె చిన్నచిన్న చుక్కలుంటాయి. నలుపు రంగులో ఉంటుంది. ఎక్కువగా దొరుకుతాయి. పిల్లలను చేసి పెంచుతుంది (తె. 7, 11–13), 25, 30, 38).

గురుగులు: ఒక జాతిచేప. ఒళ్ళంతా గట్టి ముళ్ళుంటాయి. నోరు చిన్నది. చేప చిన్నది. పైన మూడు ముళ్ళుంటాయి. నల్లని చేప (రా. 30).

గురుజ: రూ. చూ. గురిజె (తె. 11).

గురుజు: రూ. చూ. గురిజె (తె. 7, 11, 30).

గురుజులుపొరవ: చూ. పొరవ: పొరవజాతి చేప (కో. 39).

గురుపవు: చెరువులను వేలంపాట పెట్టేటప్పుడు కొన్ని చెరువులను కలిపి సమూహంగా పెట్టటం (తె. 9).

గుర్రపుడెక్క: ఇదొకరకం నీటిమొక్క. ఆటిన్ ఆకారంలో ఉంటుంది. దీనికి పొడుగాటి సన్నని కాడ ఉంటుంది (తె 6).

గుర్రపుమోసు: చూ. మోసు: ఇది తెలుపురంగు చేప. పొలుసెక్కువ. బొచ్చకంటె సన్నగా ఉంటుంది. దీని తల గుర్రపు తలవలె ఉంటుంది (కో. 29).

గుర్రపురాయి: సముద్రంలో ఉండేరాయి. గుర్రం ఆకారంలో ఉంటుంది (కో. 47).

గుర్రంపార: చూ. పార: పారజాతి చేప. తెల్లగా ఉండే పెద్దచేప (కో. 50).

గులక: నత్త గవ్వలపైనున్న పెంకుగుల్ల. Shell (తె. 2, 3).

గులి గుచ్చిక: ఐదు కాళ్ళు కలిగి అరచేతి వెడల్పున తెల్లని రంగులో ఉండే ఒకరకం సముద్రపు పీత. గట్టిబొమికను కలిగి ఉంటుంది (కో. 45).

గులిగుచ్చు: రూ. చూ. గులిగుచ్చిక (కో. 39).

గులిపరి ఏరు: ఇదొకచెట్టు పేరు. దీనితో గుడ్కమొ॥ వాని పుల్లల బిగిస్తారు (తె. 9).

గులిపార: రూ. చూ. గులిపార (కో. 38).

గులిబింద: రూ. చూ. గులివింద (కో. 44, 45).

గులింపార: చూ. పార; రూ. గులిపార: పారజాతికి చెందిన చేప (కో. 39).

గులిమింద: రూ. చూ. గులివింద (కో. 53).

గులివింద: రూ. గులిబింద, గులిమింద: మూడు అంగుళాలనుంచి ఆరంగుళాలవరకు పెరుగుతుంది. రెండేళ్ళ వెడల్పు. దీనిపై రంగు గీరలు ఉంటాయి. ఇవి పులిచారలవలె ఉంటాయి. ఈ నామాలు పచ్చని, ఎర్రని రంగుల్లో ఉంటాయి. పొలుసుంటుంది, మీసాలుంటాయి. చేప ఎరుపు, ఆకుపచ్చ పసుపుపచ్చ రంగుల్లో ఉంటుంది. (కో. 38, 39, 45, 50, 53, 54); జ. రూ: అరితి—, ఎర్ర—, కరకట్టు—, కోడిపుంజు—, చండి—, జల్లోరిపార—, నల్ల—, నల్లమారి—, నామాల—, పొట్టి—, పొలుసు—, బద్ద—, బండి—, బుడ్డ—, రాతి—, రాయి—, లామ—, సల్లేరు—, సాదా—.

గులివిందపార: చూ. పార: పారజాతికి చెందినచేప (కో. 49).

గులివిందమోసు: చూ. మోసు; మోసుజాతి చేపలలో ఒకరకం (తె. 41).

గులివిందలగాలం: గులివిందచేపలు పట్టే గాలం (కో. 39).

గులుగుపార: చూ. పార: పారజాతికి చెందిన చేప (కో. 39).

గుల్ల: మొదలు చివర కొంచెం సన్నగా మధ్య గుండ్రని ఆకారంలో తెల్లగా ఉండే నత్తగుల్లలు. గుల్లలోపల పురుగుంటుంది. పురుగు పెద్దదైన తర్వాత బొచ్చె పగిలి పురుగు బైటకు వెళ్ళిపోతుంది. ఈ గుల్లల్ని మామిడికాయల చెక్కు తీయటానికి ఉపయోగిస్తారు (కో. 1, 2, 7, 8; రా. 32). జ. రూ: బొట్టగుల్ల.

గుల్లపడి: మాలు (పడవలోగుడిసె) దగ్గర ఉన్న రెండు కొయ్యదిమ్మలు (కో. 34).

గుల్లరొయ్య: ఉ. గుల్లరెయ్య, గుల్లరొయ్యి, గుల్రొయ్య; చూ. రొయ్య: ఒక రకం రొయ్య. గిట్టటంటాయి, గుల్లమందం, గాజువలె ఉంటుంది. తెలుపు రంగులో ఉంటుంది. నీటిలో ఉన్నపుడు మాత్రం ఎర్రగా కనుపిస్తుంది (కో. 16, 45).

గుల్లేపల్లిచెరువు: గుల్లేపల్లి దగ్గరున్న చెరువు. చేపలు దొరుకుతాయి (తె. 31).

గుల్లసొర: చూ. సొర: సొర్రలలో చిన్నది (కో. 24).

గుళ్ళు: 1. గర్రెలో గుండ్రంగా రింగువలె వంచి కట్టబడిన పురుగుడు చెట్టుకర్రలు: 2. ఇవి గర్రికి ముందు భాగాన ఉంటాయి. దానికి సుమారు కొంచెం దూరంలో రెండోది ఉంటుంది (కో. 26, 35).

గువ్వరాలు: సముద్రంలో వలకు తగిలేరాళ్ళు(కో. 38).

గువ్వలు: చెరువులలో, వాగులలో ఉంటాయి. చెరువులలో ఉండే గువ్వలు మట్టిలో పాకుడుబట్టి నల్లగా ఉంటాయి. వాగులలో ఉండేవి ఇసుకలో నడవటంవలన పాకుడు లేక తెల్లగా ఉంటాయి. లోపలి పురుగును కప్ప అంటారు. వాస్తవంగా ఇది కప్ప కాదు. పిల్లలు వీటితో ఆడుకుంటారు (తె. 9, 10, 12).

గూటం: 1. ఏడివంటి వలలు వాడటానికి కట్టు కొయ్యలుగా ఉపయోగించే కర్ర, 2. గాలం తాడు కట్టేకొయ్య. దీన్ని గెడ్డపై పాతి గాలంతాడు దీనికి కట్టి గాలాలు నీటిలో ఉండేటట్లు చేస్తారు, 3. కొబ్బరి మట్టలు నలగగొట్టే కొయ్యలు (కో. 17, 45, 47; రా. 1, 24, 28, 29, 31, 36).

గూటంగు: ఉ. గూటుంగు: దోనె (ముక్కుదోనె) మధ్యలో కూర్చుండేందుకై అడ్డుగా వేసిన చెక్కబల్ల (కో. 38).

గూటంతాడు: కవురికి పక్కకటి ఉలడేది. ఈ తాడును గూటానికి తగిలిస్తారు (రా 1).

గూటిపెండు: నావ అంచున కట్టిన మొదటిచెక్క. నిద్రగన్నేరు కొయ్యతో తయారు చేసింది (కో. 14).

గూటు: వలను చుట్టగాచుట్టి పైన తాటేకు గుడిసెగా వేస్తారు. అదేగూటు (కో. 24).

గూడ: రూ. గుడక, గూడం; పర్యా. పింజర (ఉర్దూ), చేపలగూడు, గూడబుట్ట: చేపలుపట్టే సాధనాలలో ఇదొకటి. వెదురుబద్దను గట్టిగా చీరి తయారు చేస్తారు. ముందుభాగం వెడల్పుగా ఉంటుంది. అంచుల గట్టికోసం పైన, కింద వెదురుబద్దలువేసి కడతారు. ఈ బద్దలే రెండువైపులా కొమ్ములవలె ఉంటాయి. వాటికి గూడుతాడును కడతారు. చెరువులలోనూ, చిన్న చిన్న కాలువలలోనూ అడ్డంగా గట్టుపోసి గూడలతో ఎత్తుభాగానికి నీరు ఎగజల్లుతారు. చేపలు పల్లంలో ఉండిపోతాయి. అపుడు పల్లంలోని చేపలు పట్టుకుంటారు. తాటాకుతో, కొబ్బరి ఈనెలతో, బొందు పుల్లలతో తయారు చేస్తారు. 2. జాలరులు వేటకు వెళ్లేటపుడు ధరించే టోపి. తాటాకుతో చేస్తారు. చుట్టలు, అగ్గిపెట్టెలు మొదలైన సామానులు తడువకుండా ఉండేందుకై దీనిలో దాచుకుంటారు. దీనివల్ల తలకు ఎండ తగులదు. సముద్రపు ఇసుక నెత్తిన పడదు (కో. 4, 17, 50, 54; తె. 3, 4, 6, 9, 16, 17, 26, 30; రా. 31, 34, 35) (చూ. చి. 54).

గూడక: రూ. చూ. గూడ (తె. 9).

గూడకొంగ (లేక) గూడతోట: పర్యా. చూ. గుడ్డికొంగ: కన్నొకటి గుడ్డిగా ఉంటుంది. పక్షి తెల్లగా ఉండి సన్నగా ముట్టె కలిగిఉంటుంది. చెరువుగట్టు వెంట ఉంటాయి ఈ చేపలు. కొన్ని కవురు రంగులో ఉంటాయి (కో. 9).

గూడకొట్టు: గూడవేయటం (కో. 17).

గూడకొప్పు: గూడతో నీరు ఎగజల్లుట (రా. 28).

గూడచల్లు: గూడ ఉపయోగించి నీటిని ఎగచల్లి చేపలు పట్టటం (రా. 35).

గూడచాప: కొడేలు, ఊడలు వేస్తున్నప్పుడు ఇవి తలపైన వేసుకుంటారు. అపుడు తడువకుండా ఉంటుంది. దీన్ని గూడచాపంటారు. జంబు దబ్బలు వేరి ఎండేసి నార కట్టేసి బిగిస్తారు. ఇంకా వర్షం వస్తే, నీళ్లెక్కువైతే లోతునీళ్ళలో గంపలమీద నిలుచుండి చువ్వాడిస్తున్నపుడు గూడచాపలు వాడుతారు (రా. 35).

గూడచుట్టుకట్టు: గూడకుచుట్టూ వేయబడిన కట్టు (రా. 9).

గూడచేటవేయు: గూడవేయటం (రా. 35).

గూడతట్ట: చేపలను పట్టటంకోసం నీటిని ఎగజల్లే బుట్టవంటి ఒక పరికరం (తె. 30).

గూడతడికె: వెదురు బద్దలతో అల్లినది. దీనికి తాడు కట్టి అటూ-ఇటూ మనుష్యులు నిల్చొని నీరు తోడివేసి చేపలు పడతారు. బొక్కెనవలె నీళ్ళతోడి పారబోస్తారు (రా. 31).

గూడతాడు: గూడపైభాగాన్ని కట్టటానికి గూడలో గుండుకు ఇరువైపులా కట్టబడిన తాడు (తె. 4, 13; రా. 1).

గూడబాతు: చేపలు తినే పక్షి. తెల్లగా ఉంటుంది.

బురదలో, నీటిలో, మూతిముంచి చేపలు వేవుకుని తింటుంది. ముక్కూ, మెడ పొడవుగా ఉంటాయి (కో. 16).

గూడబుట్టి: పర్యా. చూ. గూడ; 1. చేపలుపట్టే సాధనాలలో ఇదొకటి. వెదురుబద్దను గట్టిగా చీరి తయారు చేస్తారు. ముందుభాగం వెడల్పుగా ఉంటుంది. అంచులకోసం పైన కింద వెదురుబద్దలు వేసి కడతారు. ఈ బద్దలే రెండువైపులా కొమ్ములవలె ఉంటాయి. వాటికిగూడ తాడును కడతాడు, చెరువుల్లోనూ, చిన్న చిన్న కాలువల్లోనూ అడ్డంగా గట్లువోసి గూడలతో ఎత్తుభాగానికి నీరు ఎగజల్లుతారు. చేపలు పల్లంలో ఉండిపోతాయి. అపుడు పల్లంలోని చేపలు పట్టుకుంటారు. తాటాకుతో కొబ్బరి ఈనెలతో, బొంబుపుల్లలతో, పుబ్బపుల్లలతో చేస్తారు (తె. 7).

గూడవేయు: 1. గూడలతో నీటిని ఎగజల్లి చేపలు పట్టటం, 2. గూడకు తాళ్ళు గట్టటం (తె. 7, 30).

గూడాలు: చేపలు తినే పక్షులు. ఇదొక రకం కొంగలు. గంపెడు చేపలను తింటుంది. తెల్లగా ఉంటుంది. మూతి బాతు మూతివలె ఉంటుంది. లావుగా ఉంటుంది (రా. 35).

గూడు: 1. తిరెముందు భాగంలో గుండ్రంగా అమర్చిన "నల్లబురుగుడు" కర్రగుండు, 2. వలలు వానకు తడువకుండా, జారిపోకుండా ఉండేందుకు వలలపైన వేసిన గూడు. దీని ఎత్తు 1 గజం లేక 1½ గజాలు ఉంటుంది. తాటాకుతో గుడిసెవలె వేస్తారు (కో. 7, 12, 31, 36).

గూడుచేయు: పర్యా. గుంటకొట్టు, గుంటలుచేయు, గొయ్యిచేయు, గోతులుచేయు, పొర్రెగొట్టు, పొర్రెజేసికొను, బొందచేయు, బొక్కలుచేయు: చేప నీటి అడుగు భాగాన నాచుమొక్క ఉన్నచోట గుడ్లు పెట్టేందుకు గుంటలు ఏర్పరచుకోవటం (తె. 10, 19-21).

గూడుపడవ: ముఖ్యంగా సరుకు రవాణాకు ఉపయోగించే పడవ, పడవలో వేసిన సరుకు తడుపకుండా ఉండటానికి పైన గూడు ఉంటుంది (కో. 32).

గూడూరు చెరువు: గూడూరు చేరువలో ఉన్న చెరువు. చేపలు దొరుకుతాయి (తె. 31).

గూండ్లవాళ్ళు: రూ. గూండ్లోల్లు (తె. (21.).

గూండ్లోళ్ళు: రూ. గూన్లవాళ్ళు, గూండ్లవాళ్ళు: చేపలు పట్టేవారు. బెస్తలు వీరికన్న తక్కువ కులం (తె. 17, 18).

గూడకచ్చురొయ్య: చూ. రొయ్య: ఒక అంగుళం పొడవు, రెండు డెక్కలు, ఎనిమిది కాళ్ళు, మీసాలూ ఉండే చిన్న రొయ్యలు (కో. 26).

గూన: తొగరు కాచే మట్టికుండ; మట్టిబాన (కో. 33, 50, 54).

గూనలు: మట్టిపాత్రలు. ఉప్పులో వేసిన చేపలను ఈ పాత్రలలో ఊరవేసి నిలువ చేస్తారు (కో. 51).

గూనుల కులం: పర్యా. చూ. గూండ్లోల్లు: నల్లగుట్ట ప్రాంతంలో చేపలు పట్టేవారు. బెస్తలలో ఒక తెగ. బెస్తలు వీరికన్న తక్కువ కులం (తె 6).

గూనిగుర్రపుపార: చూ. పార: పార జాతికి చెందిన చేప (కో. 39).

గూనోడు: గాలం కమ్మి: (కో. 49).

గూన్లవాళ్ళు: రూ. చూ. గూండ్లోల్లు (తె. 21).

గూబ(లు): శంకువు; మొప్పలు; నోటి దగ్గర రెండు దొడలకు ఉండేవి (కో. 22; తె. 41).

గూరుంగాడు: ఎర్రగా మొక్కజొన్న కండెవలె ఉంటుంది. ఇది భూమిలో ఉంటుంది (కో. 21)

గూర్సిమాగ: చూ. మాగ: రూ. చూ. బూర్సిమాగ (కో. 39).

గూలలు: ఉ. గోలాలు; పర్యా. చూ. గూండ్లోల్లు: 1. బెస్తలలో ఒక తెగ, చేపలు పట్టేవారు. 2. నిర్మల ప్రాంతంలో చేపలుపట్టే ఒక జాతి. బెస్తలు వీరికన్న తక్కువ కులం (కో. 51).

గూల్లు: అల్గ, కొర్రపట్ట' మొదలయిన చేపలు గూళ్లు చేసి అందులో పిల్లలుపెట్టి సాకుతాయి. నాచ, పీచు, చెత్తలో గూళ్ళు పెడతాయి. చేపలు గుడ్లుపెట్టి, పిల్లల్నిచేసి నాచుపీచు గూళ్ళనే గూల్లు అంటారు (రా. 28).

గెగ్గెరతాడు: దాలిని గాలాలు కట్టటాని కుపయోగించే నూలుతాడు. పాంపాల, కండ్రెల, అర్సొల, మొ॥ వలలలో ఉంటాయి (తె. 16).

గెచ్చు: ఉ. గెచ్చె: దాదాపు ఆరు అంగుళాల పొడవు పెరుగుతుంది. నోరు గుండ్రంగా, సన్నగా ఉంటుంది. రెండేళ్ళ వెడల్పుంటుంది. పొట్టుంటుంది. జల్లి పట్టతోక. పొట్టిరోక. తెలుపు రంగులో ఉంటుంది. చేపంతా పక్కలకు బొక్కలుంటాయి (తె. 25; రా. 18).

గాగుగెచ్చెలు: మీద నల్లగ, కిందకు వచ్చేకొద్దీ చిన్న చిన్న చుక్కలు ఉంటాయి. నల్లటిచుక్కలివి. మీద, కింద, పక్కలలో రెక్కలుంటాయి,

| జానెడు పొడవుంటుంది (తె. 11).

గెడ: పర్యా. వెదురుకొయ్య: 1. పడవను తోసే వెదురుకర్ర. 2. ముక్కట్టుకు కట్టిన గెడ. 3. గాలాలుకట్టే కొయ్య (కో. 16, 24, 31; రా. 31).

గెడకర్ర: పర్యా. చూ. గెడ: పడవను తోసే వెదురు కర్ర (కో. 42).

గెడిజెల్ల: చూ. జెల్ల: జెల్ల జాతి చేప. మూడుముళ్లుకల్గి నల్లగా ఉంటుంది (కో. 50).

గెడతాడు: గెడలకు రెండువైపులా కట్టే తాడు. కింద దొడ్డుకు (గెడ మధ్యభాగం) వేసిన తాడు (కో. 38, 45).

గెడ్డ: పర్యా. చూ. ఏరు: 1. పారేనీరు; 2. నిలువ నీరు (కో. 45, 51; రా. 18).

గెడ్డపార: రూ. చూ. గెడ్డపార (కో. 9).

గెడ్డపారు: గెడ్డపార: పడవ నిర్మాణానికీ, మరమ్మత్తుకూ వాడే ఇనుప పరికరం (కో. 19).

గెడ్డం: రూ. చూ. గెడ్డాం; పర్యా. చూ. తల (కో. 31, 50; తె. 41).

గెడ్డంరెక్క: చేప ముందుభాగంలో కడుపుకింద వైపు చెక్కలదగ్గర ఉండే రెక్క (కో. 45).

గెడ్డవేయు: వలను ఎండలో వేయటం. వల ఎండలో వేస్తే త్వరగా చీకి, చినిగిపోకుండా ఉంటుంది (తె. 1).

గెడ్డాపుటేకి: రూ. చూ. గడ్డాపుటేకి (కో. 7).

గెడ్డాం: రూ. గెడ్డం: ఇనుపకొక్కెనికి చివర ముల్లు వలె లావుగా వంకరగా ఉన్న చీలిక. ఇదేగాలం మొన. పైభాగంలో చేపల మొప్పలకు తగులుకొని వదలకుండా ఉండే గాలం భాగం. (కో. 26, 28, 31, 34, 50; తె. 41).

గెడ్డాం పొరవ: రూ. చూ. గడ్డం పొరవ (కో. 45, 49).

గెడ్డాంమోసు: తెల్లగాఉండే యీ చేప మూతి పొడవుగా, వెడల్పు తక్కువగా ఉంటుంది. దీనికి పొలుసు ఎక్కువ (కో. 33).

గ్రెడెసులు: 'దబరా' పక్కల ఉండే కర్రలు (కో. 34).

గెండ: బ. గెండ్లు; గండి, గండె, గెంది; గెండేల్: ఒకడుగునుంచి మూడు అడుగులదాకా పొడవు పెరుగుతుంది. ఒకడుగు వెడల్పుంటుంది. చాలా లావుగా ఉంటుంది. ముట్టెలావు. పొట్టిమూతి. కొద్దిగా కిందికి ఉంటుంది. పెదవిలోపల పెంకువలె గట్టిగాను, పదునుగాను, కదిలేందుకు వీలుగా చిన్న ఎముక అమరి ఉంటుంది. ముక్కు గుండ్రంగా ఉండి నోరుకన్నా ముందుకు చొచ్చుకుని ఉంటుంది. మూతి సన్నగా ఉంటుంది. పై పెదవిపైన, ముక్కుపైన 2 లేక 4 మీసాలుంటాయి. ఒకే వీపురెక్క ఉండి, కొద్దిగా కింది రెక్కకన్న ముందుకు ఉంటుంది. గుదంరెక్క చిన్నదిగానూ; తోకరెక్క వెడల్పుగానూ ఉండి పంగగా చీలి ఉంటుంది. పొలుసు వెడల్పుగా ఉంటుంది. పొలుసుమీద నడుమ ఎర్రని చుక్కలుంటాయి. మచ్చలుండవు. శరీరమంతా ముళ్ళుంటాయి. తెలుపు, నలుపు, ఎరుపు రంగులలో ఉంటుందీచేప. వెన్ను నలుపు. పొట్ట తెలుపు. పథ్యానికి మంచిచేప. మంచినీటిలో ఉంటుంది. సంయోగంవల్ల గుడ్లు పెడుతుంది (కో. 12, 16, 22, 28; తె. 3, 6, 8, 9, 12-14, 16, 20, 21, 33, 39, 40; రా. 3, 7, 11, 12, 14, 17, 35). జ. రూ. ఎర్ర—, కలిం—, కాకి—, నల్ల—, పంది—, పెద్ద—, బొంత—.

గెండగొడిపె: రూ. చూ. గన్నిగొడిపె (తె, 18).

గెండపక్క: తల గుండ్రం. పొట్ట వెడల్పు. ఎరుపు రంగుచేప. గెండజాతి చేప (రా. 13).

గెండి: రూ. చూ. గెండ (కో. 16).

గెండె: రూ. చూ. గెండ (తె. 14, 40; రా. 11).

గెండేరు: కట్ట తెంచుకొని ప్రవహించే నీటి ప్రవాహం (రా. 13).

గెండేల్: రూ. చూ. గెండ (తె. 39).

గెండ్లవల: కచ్చెలోల (సిల్కోల)లో ఒక రకంవల. గెండిచేపలు పట్టేది (తె. 7).

గెదరుచెక్క: ఉ. గెరదపెక్క: రూ. చూ. గెద్దరు చెక్క (కో. 11, 34, 37).

గెద్దటేకి: రూ. గద్దటేకి: రెండు రెక్కలు గద్దరెక్కల వలె ఉంటాయి. నల్లగా ఉంటుంది. బారెడుపొడవు ముల్లు ఉంటుంది. తోక ముల్లు తోక చుట్టుకొని ఉంటుంది. పెద్దతల. నలుపు, ఎరుపు రంగులలో లభిస్తుంది. టేకి జాతిచేప (కో. 12, 15, 22, 24, 30, 36, 38, 47).

గెద్దరుచెక్క: ఉ. గెద్దర్పెక్క, గెద్దర్సెక్క, గెద్దరిసెక్క, గెద్దరసెక్క: రూ. గెదరచెక్క; పర్యా. తొవురుచెక్క: గదరు, తుమ్మపాల చెక్కలలో వలగట్టితనానికి వాడుతారు. వీటిలో ఏదో ఒక చెక్క

తీసుకొని బాగుగా నలగగొట్టి నీరుపోసి, కాచి ఆ నీటిలో వలను ముంచుతారు. ఈ నీటిలో రంగులుకూడా కలిపి వలలకు రంగులు పట్టిస్తారు. ఈ నీటిలో తడిపిన వల చాలా గట్టిగా ఉంటుంది. చీకదు (కో. 6, 7, 9-11, 15, 16, 34, 36, 38, 49).

గనిగాలు: రూ. చూ. గజిగలు (తె. 32).

గరి: చేప వెన్నుపూసపై ఉండే రెక్కలు (రా. 22).

గరికటేకి: రూ. చూ. గరుకుటేకి (కో. 7).

గరిగండ్లు: రూ. గరిగాండ్లు; పర్యా. చూ. మట్టగిడస: మట్టజాతి చేప. జానెడు పొడవుంటుంది. చాలా లావుగా ఉంటుంది. క్రొరమేనువలె ఉంటుంది. వెన్నుమీద ఒకటి, పక్కలలో రెండు కలిసి మొత్తం మూడు ముళ్ళుంటాయి. కొరమేను కంటే కొంచెం పొట్టి పళ్ళుంటాయి. వెడల్పైన తోక ఉంటుంది. పొట్ట కింద తెల్ల చారలుంటాయి. నల్ల రంగులో ఉంటుంది. ఇది ఏటిచేప. చెరువుల్లో కూడా దొరుకుతుంది (రా. 2, 3).

గరిగాండ్లు: రూ. చూ. గరిగండ్లు (రా. 3).

గవురికాకి: రూ. చూ. గవురికాకి (కో. 12, 14).

గసిక: ఎండ్రకాయ బొక్కాలలో ఎండ్రకాయల పొడిచి చంపేకర్ర. వెదురు, ఇతర జాతికర్రలు వాడుతారు (రా. 18).

గెడల: రూ. చూ. గేదెవల (కో. 15).

గేడివల: రూ. చూ. గేదెవల (కో. 15).

గేడెముక: చేప ముల్లు (రా. 28).

గేదెవల: ఉ. గేదాల: దీనిని ఎదురొన్నెలవలె అల్లుతారు 20 నెంబరు నూలు దాదాపు 10 పోగులు ముప్పురిన (30 పోగులు) వేసి అల్లుతారు, ఎదురొన్నెల కంటె కళ్ళుచిన్నవి. సముద్రపు వేటకుపయోగపడే వలలలో ముఖ్యమైనది. దాదాపు 800 కన్నులుంటాయి. కన్ను పరిమాణం 1 అంగుళం ఉంటుంది. దీని పొడవు 30 గజాల నుంచి 40 గజాల వరకుంటుంది. దీనికి మధ్యలో కర్రలు అమర్చబడి ఉంటాయి. కర్రలు దాదాపు 26 నుంచి 35 దాకా ఉంటాయి. ఇవి వల పరిమాణాన్ని బట్టి ఉంటాయి. వల వెడల్పు 3 గజాలు ఉంటుంది ఇది దీర్ఘ చతురస్రాకారంలో ఉంటుంది. దీనిలో మొయ్యలు, జెల్లలు, రొయ్యలు మొదలయినవి పడతాయి (కో. 10, 14-19, 24).

గేదెవల కర్రలు: వెదురు కర్రలు గేదెవలలో వాడేవి (కో. 14).

గేదెవల కళ్ళు: గేదెవలలో ఉన్న చిన్నకళ్ళు (కో. 14).

గేదెవల కిందితాడు: గేదెవలకు కింద కట్టిన తాడు (కో. 14).

గేదెవల తూర్లు: కూనొల మొటిభాగంలో ఉన్నకళ్ళు: వీటిని గేదెవల తూర్లు అంటారు (కో. 16).

గేదెవల పైతాడు: గేదెవలకు పైభాగాన కట్టిన తాడు కనుక ఈ పేరు (కో. 14).

గేది జలగ: రూ. చూ. గేదెజెలగ (కో. 36, 52).

గేదె: పర్యా. నల్లచందవ; చూ. చందవ: చందవజాతి చేప. ఒక అడుగు నుండి 6 అడుగులదాకా పొడవుంటుంది. అడుగు వరకు వెడల్పుగాను, గుండ్రంగాను ఉంటుంది. సన్నమూతి. వెన్నున రెక్క, కింద, పక్కలలో రెక్కలుంటాయి. తోక రెక్క పెద్దది. తోక చీలి ఉంటుంది. వీపురెక్కలు నల్లగా ఉంటాయి. ముదురు గోధుమ, నీలిలోహపు రంగుల్లో కనపడుతుంది. ఒడ్డున నల్లరంగుల్లో కనపడుతుంది. నాచు, రొయ్య, నత్తను తింటుంది. ఇరగవల, పెద్దవల, మడివలలతో పడతారు. కోస్తా ప్రాంతాలలో దొరుకుతుంది. మార్చి సెప్టెంబరు నెలలలో దొరుకుతాయి. ఈ చేపలను తింటే వాతం చేస్తుంది (కో. 53; రా. 2).

గేదెకొమ్ములసొర: 6 అడుగులుంటుంది. తెల్లగా ఉంటుంది. ముళ్ళుండవు. వెన్నుముల్లు ఒకటుంటుంది పొలుసుండదు. మాంసం మెత్తన. రుచిగలచేప. ఖరీదు రూ. 40 లనుంచి రూ. 50 లు ఉంటుంది. ఎల్లప్పుడు దొరుకుతుంది. పథ్యానికి వాడుతారు. దీనిగుండె వైద్యోపయోగం (కో. 39, 45).

గేదెజలగ: రూ. గేదిజెలగ; చూ. జెలగ: పొడవుగా, నల్లని రంగులో ఉండే ఒక రకం జెలగ (కో. 33. 42, 52).

గేరిచెక్క: రూ. చూ. గార చెక్క (తె. 23).

గేరువారంగు: బూడిదరంగు (కో. 42).

గైకట్టు: తెప్పను తోసే తోతకర్ర. ఏకుకొయ్య. 12 అడుగులు ఉంటుంది (తె. 21).

గైపుతాడు: పర్యా. చూ. తంగుసు: గాలానికి కట్టిన తాడును తంగుసు అంటారు. ఇది సామాన్యంగా నైలాన్ తీగ అయి ఉంటుంది. కొరదంగాలం, విసురు గాలాలలో ఉంటుంది (తె. 39).

గొగ్గరాయి: పర్యా. చూ. దువ్వెన చేప: పొడుగు చేప. బెత్త వెడల్పుంటుంది. దీనికి శరీరమంతా ముళ్ళుంటాయి. దువ్వెన పళ్ళమాదిరిగా ఉంటాయి. బంగారపు రంగులో ఉంటుంది. నల్లమక్కలుంటాయి. చక్రం వలె ఉంటుంది (రా. 18).

గొగ్గాలగ: వళ్ళంతాముళ్ళు. పొడవుగా ఉంటుంది. వెన్ను నలుపు. పొట్ట తెలుపురంగు (కో. 24).

గొగ్గిరామ: చూపుడువేలు లావు. కొంచెం నలుపు-తెలుపు రంగులో ఉంటుంది (కో. 24).

గొగ్గిరాయి: గుండ్రంగా, పల్చగా ఉంటుంది. వీపుమీద ముల్లుంటాయి. కొన్ని పచ్చగా, తెల్లగా ఉంటాయి (రా. 18).

గొగ్గివాలగ: చూ. వాలగ: వాలగజాతి చేప. ఒక గజం పొడవు, ముళ్ళు ఎక్కువ. తెలుపు. తోక వెడల్పు. సన్నగా వుంటాయి. గొగ్గిపళ్ళుంటాయి (కో. 16)

గొగ్గుదమ్మి: రూ. చూ. గొగ్గుదుమ్మి: జానెడు పొడవు పెరుగుతుంది. రెండంగుళాల వెడల్పుంటుంది. ఒళ్ళంతా ముల్లు ఒక్కటే ఉంటుంది. పక్కముళ్ళు రెండుంటాయి. అన్ని చేపలకున్నట్లే తోక ఈక రెక్కలుంటాయి. ముట్టి రెక్కలవద్ద ఎరుపులోనూ చివరిదాకా తెలుపుగానూ ఉంటుంది (కో. 28; తె. 41).

గొగ్గురుగాడు: ఫేగిరి (ఉర్దూ): మార్పువలె ఉంటుంది. ఒకడుగు వరకు పెరుగుతుంది. తోలు మందంగా ఉంటుంది. వెడల్పు 6 అంగుళాలుంటుంది. మూతి వెడల్పు. తల వెడల్పు. చెంపలకు, పక్కలకు రెండు ముళ్ళుంటాయి. వెన్నుకు ముల్లుంటుంది. మీసాలుంటాయి. తోక వెడల్పు. పొట్టుండదు. పసుపుపచ్చ రంగులో ఉంటుంది (తె. 13, 14).

గొంగలి: నెత్తలి చేపలలో చిన్నది. తెలుపు. మధ్య నలుపురంగు (కో. 53).

గొట్టం: పర్యా. చూ. గొట్టంచుట్టు: దొబ్బిడొలలో తోకకు ముందుగాగల వలభాగం పేరు. గొట్టంచుట్టు అంటారు (కో. 38).

గొట్టంచుట్టు: పర్యా. గొట్టం: దొబ్బిడొలలో తోకకు ముందుగల వలభాగం పేరు. గొట్టంచుట్టు అంటారు. (కో: 36, 38).

గొట్టాం: రూ. చూ. గొట్టం (కో. 34).

గొట్టిడి బద్దలు: మావుల పైభాగాన జంటగా వేసిన వెదురుబద్దలు (కో. 12).

గొట్టుచేప: నెత్తళ్ళజాతి చేప (కో. 50).

గొడస: రూ. చూ. గొరస (కో. 4).

గొడిపెంగు: తెరచాప పైభాగం (కో. 50).

గొడుగు తాబేలు: పర్యా. చూ. చిలుకమూతి తాబేలు: సన్నమూతి, నాలుగు రెక్కలు, నాలుగు కాళ్ళు కలిగి పచ్చరంగులో, సముద్రంలో దొరికే పెద్దరకం తాబేలు. తింటారు. మంచి రుచి (కో. 39).

గొడ్డలి: ఇనుపపరికరం. దోనెకు కావలసిన కొయ్యలను నరికే సాధనం. కట్టెకు ఇనుపగొడ్డలిని దూర్చి తారు (కో. 42).

గొడ్లపుంత: గుంపుగా ఉండే నక్షత్రాలు (కో. 33).

గొడ్డుపాపెర: పర్యా. పెద్దపాపెర: మూతి కొచ్చెగా ఉంటుంది. పొట్ట పొడవు. చిన్న తోక. రెక్కలుంటాయి. పొలుసుంటుంది. వీపున ముల్లుంటుంది. చిన్న చేప. (తె. 19, 21, 25).

గొండెం: గొళ్ళెం, బుట్టపైన ఉండే తాడు (కో. 34).

గొద్దిలినాచు: ఒక రకం నాచుమొక్క (కో. 33).

గొంతు: గిడిసవల ముందుభాగం. వెడల్పుగా, గుండ్రంగా తెరుచుకుని ఉంటుంది. దీనిలోనికి చేపలు పోతాయి. (కో. 16).

గొంతులు: చేప మొప్పల ప్రాంతంలో లోపలి వైపుండేవి (కో. 33).

గొంద: ఉట్టు పొడవు. కిందనుంచి పైవరకు దాని పొడవును గొంద అంటారు (కో. 42).

గొప్పనెత్తలి: రూ. గొప్ప నెత్తళ్ళు; చూ. నెత్తళ్ళు: నెత్తళ్ళ జాతికి చెందిన చేప (కో. 48).

గొబరినులక: ఉ. గొబరనులక; పర్యా. గొబరిబెండ: కొబ్బరిపీచుతో తయారుచేసిన తాడు. దీనిని కట్లు కట్టటానికి ఉపయోగిస్తారు (కో. 47).

గొబ్బి: పర్యా. గొబ్బికండ్లు, మచ్చెం, మచ్చెకండ్రలు: అరిసెల, అన్కొల, ఎదర్వాల, సన్వాల మొదలైన వలలలో మొట్టమొదట ఉండే చుట్టు. కళ్ళు పెద్దగా ఉంటాయి. 6 కన్నులుంటాయి (తె. 15-17, 19, 21, 23, 25).

గొబ్బికండ్రలు: రూ. చూ. గొబ్బికండ్లు (తె. 24).

గొబ్బికండ్లు: రూ. గొబ్బికండ్రలు; పర్యా. చూ. గొబ్బి: అరిసెల, సన్వాల, ఎదుర్వాల, అనుకొలల్లో మొట్టమొదటిచుట్టు. కళ్ళు పెద్దవి. 6 కళ్ళుంటాయి (తె. 23, 24).

గొబ్బితాడు: విసురొలల్లో చేతాడుకు ఆనుకుని ఉన్న తాడు (తె. 14, 17).

గొబ్బిపర్సె: సన్నపొల, అనుకొల, ఎర్వాలల్లో మొట్టమొదటిచుట్టు. 30 కన్నులూ, 30 పెచ్చులూ ఉంటాయి (తె. 22).

గొబ్బిచేయు: పర్యా. చూ. గూడుచేయు: చేప నీటి అడుగుభాగాన నాచుమొక్కలున్నచోట గుడ్లు పెట్టేందుకు గుంటలు ఏర్పరచుకోవటం (తె. 4, 31).

గొరకచేప: ఈ జాతి చేపలకు గుదపురెక్కకు మూడు ముళ్ళుంటాయి. సముద్రంలో ఉంటుంది. చిన్నవిగా

ఉన్నపుడు ఉప్పు పేర్లగూడా లభిస్తాయి. తింటారు. వీటి గాలితిత్తిని ఎండబెట్టి 'ఇసిన్‌గ్లాసు' తీస్తారు. ఏప్రిల్, మే నెలలలో గుడ్లు పెడతాయి. రేక రెక్క చదరంగా ఉంటుంది. శరీరం వెండి రంగులో ఉండి వీపుభాగం నల్లగా ఉంటుంది. మొప్పపై నల్లగా మెరిసే మచ్చ ఉంటుంది. ముక్కు నల్లగా ఉంటుంది. 2 అడుగులపొడవు నుంచి నాల్గు గజాలపొడవు వరకుంటుంది. దాదాపు 10 మణుగుల బరువువరకు తూగుతాయి. తెలుపు, ఎరుపు, నలుపు రంగులలో ఉంటుంది. దీనితలలో రాయి ఉంటుంది. ఈ రాయితో పిల్లలు ఆడుకుంటారు (కో. 14-16, 22, 23, 27, 28, 33, 35, 36, 45, 46; 49). జ. రూ. ఆల—, ఊద—, ఎర్ర—, ఏటి—, కాట్ల—, కీసు—, కురిమేని—, చప్పిడి—, చెంగలం—, తెల్ల—, నల్ల—, పంది—, పళ్ళ—, పీసా—, పులిమందం—, పూత—, పెద్ద—, పొట్టి—, బుడ్డ—, మచ్చల—, మంచి—, యాద—, ముర్రి—, రంగపు—, రాతి—, సాని—.

గొరక్కాయలు: పర్యా. చూ. గొర్రికొయ్యలు: ఆకాశంలో ఒకేచోట కనుపించే మూడు పెద్ద చుక్కలు. తెల్లవారుఝామున తూర్పు, దక్షిణ దిశలమధ్య మూలన పొడుస్తాయి. వీటికి కొంచెం దూరంలో ఒక పెద్ద నక్షత్రం ఉంటుంది. కొద్ది మీదకు వచ్చేసరికి తెల్లవారుతుంది. మూడు నెలల కాలం నడుపుతాయి. చలికాలంలో సూర్యాస్తమయం కాగానే తూర్పుదిక్కున పొడుస్తాయి. నెత్తిమీదకు వచ్చేసరికి అర్ధరాత్రి అవుతుంది పడమర కుంగేసరికి తెల్లవారుతుంది (కో. 16).

గొరస: రూ. గొర్స: రెండు అడుగులవరకు పెరుగుతాయి. వెడల్పు 8 అంగుళాలు. గుండ్రంగా ఉంటుంది. మూతి సూదివలె సన్నగా ఉంటుంది. వెన్నుపట్టె నలుపు. వెన్నున రెండు రెక్కలు. మొదటి వీపురెక్కకు 9 లేక 10 ముళ్ళుంటాయి. గుదంరెక్కకు ఒకటి రెండు ముళ్ళుంటాయి. గాలి తిత్తి ఉంది. ఈ తిత్తితో ఇది ఒకవిధమైన ధ్వనిచేస్తాయి. ముక్కు గుండ్రంగా ఉంటుంది. పైదౌడ, కింది దౌడలపై పళ్ళుంటాయి. రొయ్యలను, చిన్నచేపలను, పీతలను తింటుంది. శరీరం వెండి రంగులో ఉంటుంది. సముద్రంలో ఉంటాయి. గాలంతోను, అలివివల, ఒడ్డివల, ఇరగొల, పెద్దొల, నెత్తళ్ళవల, కీలివలలతో పడతారు. విశాఖపట్నం, కళింగపట్నం, గంజాం, ఉప్పాడ, కోనపావపేటలో దొరుకుతాయి. మంచి ఖరీదుగల చేప. మంచి బలమైన ఆహారం. (కో. 15, 22, 29, 34, 38, 39, 45, 47, 53, 54; తె. 41). (చూ. చి. 150); జ. రూ: ఆల—, ఉల్లిపాయ—, ఊ—, ఊటాం—, ఎర్ర—, ఎల్లి—, ఒంటెసొర్ర—, ఓపు—, కడుపు—, కరిపి—, గోటాం—, గోటం—, చార—, చిన్న—, తెల్ల—, నల్ల—, పత్తి—, పల్లి—, పిట్ట—, పొట్టి—, పొడుగు—, పొణికి—, పొనుకు—, పోతు—, బల్లి—, బుడదా—, బుడదావ—, బుదేవా—, బుడ్డ—, బొద్ద—, మాద—, మదలాం—, రాయి—, సర్కారు—.

గొరికాళ్ళు: ఒక రకం చేప. జానెడు పొడవుంటుంది. ఎరుపు (కో. 6).

గొరుకోలు: రూ. చూ. గొర్రికొయ్యలు (తె. 38).

గొరుముక్కు: ఒక రకంచేప. దీని పొట్ట తెలుపు రంగులో ఉంటుంది. 8 అంగుళాల పొడవుంటుంది (తె. 26).

గొర్స: రూ. చూ. గొరస (కో. 45, 47).

గొర్తిచుక్కలు: పర్యా. చూ. గొర్రికొయ్యలు: ఆకాశంలో ఒకేచోట కనుపించే మూడు పెద్ద చుక్కలు. తెల్లవారుఝామున తూర్పు దక్షిణ దిశల మధ్య మూలన పొడుస్తాయి. వీటికి కొంచెం దూరంలో ఒక పెద్దనక్షత్రం ఉంటుంది. కొద్ది మీదకు వచ్చేసరికి తెల్లవారుతుంది. మూడు నెలలకాలం నడుపుతాయి. చలికాలంలో సూర్యాస్తమయం కాగానే తూర్పుదిక్కున పొడుస్తాయి. నెత్తిమీదకు వచ్చేసరికి అర్ధరాత్రి అవుతుంది. ఇవి పడమట కుంగేసరికి తెల్లవారుతుంది (రా. 1, 19).

గొర్తికోగులు: రూ. చూ. గొర్తికోళ్ళు (రా. 9).

గొర్తికోళ్ళు: పర్యా. చూ. గొర్రికొయ్యలు: ఆకాశంలో ఒకే చోట కన్పించే మూడు చుక్కలు. తెల్లవారుఝామున తూర్పు దక్షిణ దిశలమధ్య మూలన పొడుస్తాయి. వీటికి కొంచెం దూరంలో ఒక పెద్ద నక్షత్రం ఉంటుంది. కొద్ది మీదకు వచ్చేసరికి తెల్లవారుతుంది. మూడు నెలలకాలం నడుపుతాయి. చలికాలంలో సూర్యాస్తమయం కాగానే తూర్పు దిక్కున పొడుస్తాయి. నెత్తిమీదకు వచ్చేసరికి అర్ధరాత్రి అవుతుంది. ఇవిపడమట కుంగేసరికి

తెల్లవారుతుంది (రా. 11, 13).

గొర్తినాట్లు: రూ. చూ. గొర్రునాట్లు (రా. 7).

గొర్రికొయ్యలు: రూ. గొరుకోలు; ఉ. గొర్రుకొయ్యలు, గోరొయ్యలు, గొరక్కాయలు, గొర్రికాయలు; పర్యా. గొరకోళ్ళు, గొర్తికోళ్ళు, గొర్రునాట్లు, గొర్తిచుక్కలు: ఆకాశంలో ఒకే చోట కనిపించే మూడు పెద్దనక్షత్రాలు. తెల్లవారుఝూమున తూర్పు దక్షిణ దిశల మధ్య మూలన పొడుస్తాయి. వీటికి కొంచెం దూరంలో ఒక పెద్ద నక్షత్రం ఉంటుంది. కొద్ది మీదకు వచ్చేసరికి తెల్లవారుతుంది. మూడు నెలలకాలం నడుపుతాయి. చలికాలంలో సూర్యాస్తమయం కాగానే తూర్పు దిక్కున పొడుస్తాయి. నెత్తిమీదకు వచ్చేసరికి అర్ధరాత్రి అవుతుంది. అవి పడమట కుంగేసరికి తెల్లవారుతుంది (రా. 22, 24, 25, 27).

గొర్రుకొయ్యలు: రూ.చూ. గొర్రికొయ్యలు (రా. 25).

గొర్రుకోళ్ళు: రూ. చూ. గొరకోలు (రా. 15).

గొర్రునాట్లు: రూ. గొర్తినాట్లు; పర్యా చూ. గొర్రికొయ్యలు: ఆకాశంలో ఒకే చోట కనిపించే మూడు పెద్ద చుక్కలు. తెల్లవారుఝూమున తూర్పు, దక్షిణ దిశలమధ్య మూలన పొడుస్తాయి. వీటికి కొంచెం దూరంలో ఒక పెద్ద నక్షత్రం ఉంటుంది. కొద్దిమీదకు వచ్చేసరికి తెల్లవారుతుంది. మూడు నెలల కాలం నడుపుతాయి. చలికాలంలో సూర్యాస్తమయం కాగానే తూర్పు దిక్కున పొడుస్తాయి. నెత్తిమీదకు వచ్చేసరికి అర్ధరాత్రి అవుతుంది. ఇవి పడమట కుంగేసరికి తెల్లవారుతుంది (రా. 6).

గొర్రొక్కయ్యల మడిమె: గొర్రొక్కయ్యలకు కొంత దూరంలో ఉండే పెద్ద నక్షత్రం (తె. 29).

గొలారి: రూ. గొల్లారి; పర్యా. చూ. పొట్టికణస: పై, కింది దౌడలకు మామూలు పళ్ళు ఉంటాయి. ముందరి వీపురెక్కకు 9 లేక 10 మెత్తని ముళ్ళుంటాయి. గాలితిత్తి ఉంటుంది. ఆహారంగా ఉపయోగిస్తారు. గాలితిత్తినుండి ఐసిన్ గ్లాసు చేస్తారు. వెండి రంగులో ఉంటుంది. వీపు నలుపు రంగులో ఉంటుంది. శరీరంపై నాలుగు నల్లని చారలుంటాయి. 2½ అడుగుల పొడవు పెరుగుతుంది. విశాఖ పట్నంలో ఎక్కువగా దొరుకుతాయి (కో. 50).

గొలుసు(లు): రూ. గొల్సులు: చేపల బుంగపై అంచు పట్టుకోవటానికి వీలుగా గొలుసులు ఆ పక్క ఈ పక్క ఉంటాయి. వీటిని తాటాకు ఈనెలతో అల్లుతారు (కో. 16, 22, 35).

గొలుసుతాడు: గుండ్రంగా ఉండే తాడు. తెరచాపను ముడిచి, దీనిలో దూర్చుతారు. లేకపోతే చాప నీటిలో పడుతుంది. రాగిచెక్కకు దీనిని కట్టి ఉంటారు (కో. 47).

గొల్లకావిడి: రూ. చూ. గొల్లోడి కావిడి (కో. 38).

గొల్లగూడంకుంట: చేపలు దొరికే ప్రదేశం (తె. 32).

గొల్లల కావిడి: 4 చుక్కలుంటాయి. వీనిలో రెండు కొమ్ములు, రెండు కుండలుంటాయి (కో. 33).

గొల్లవారి బుడ్డడు: పర్యా. చూ. గొల్లారి: రాతిచేప, నలుపురంగు (కో. 50).

గొల్లాడి కావిడి: రూ. చూ. గొల్లోడికావిడి (కో. 49).

గొల్లారి: రూ. చూ. గొలారి (కో. 50).

గొల్లోడి కావిడి: రూ. గొల్లాడికావిడి, గొల్లోడుకావిడి; రాత్రిపూట, తూర్పున పొడిచి పడమరకుపోయే మూడువరుస నక్షత్రాలు (కో. 23, 45, 49).

గొళ్ళలు: చూ. గొళ్ళెం: చుక్కానిపైన తాడు తగిలించే రింగులు, గొళ్ళేలు (కో. 34).

గొళ్ళెం: 1. తెప్పముక్కలు (కట్టలు) వలలో వేసిన తర్వాత వాటిని మూసివేయటానికి ఉన్నదానినే 'గొళ్ళెం' అంటారు. గొళ్ళెంతో మూసిన తర్వాత తూంకుతో కడతారు. 2. బోయీ పైన ఉండేది (కో. 38).

గోకిరి: బ. గోకుళ్ళు: రెండు చిప్పలతో ఉంటుంది. కడుపు తెలుపు. దాన్ని విప్పితే దోసెడు ఉంటుంది. పైన నలుపు. దీనిని 'అలుచిప్ప' అంటారు (కో. 52).

గోగుతాడు: ఈ తాడుకు, కవురికి కట్టిన తాడుకి కలిపి బిగిస్తారు. దీనివల్ల కవురికి బుట్టి పట్టుకొని ఉంటుంది (రా. 1).

గోగునార: గోగుచెట్లనుండి తీసిన నార. వీటితో తాడు అల్లి కొడిమెలకు; వలలకు కడతారు (రా. 34).

గోగునారతాడు: తూచటానికిగాను పట్టుకునేందుకు త్రాసుకర్రకు మధ్యకట్టిన గోగునారతో వేసినతాడు (తె. 38).

గోగునారవల: కుందేళ్ళు, జింకలు పట్టుకోవటాని కుపయోగిస్తారు (కో. 20).

గోగులం: జెల్లజాతి చేప. జెల్లలో ఇది ఒకరకం (తె. 41).

గోగులంజెల్ల: చూ. జెల్ల. ఇదొక రకంచేప. దీనిని చేతాడు గాలానికి ఎరగా గుచ్చుతారు (తె. 41).

గోటాంగొరస: చూ. గొరస: గొరసజాతి చేప. పొట్టిగా ఉంటుంది. తెలుపు. వెన్నునలుపు. 1½ అడుగుల

పొడుగు. 8 అంగుళాల వెడల్పుంటుంది (కో. 45).

గోడ: జాలరులు ధరించేటోపి. తాటేకుతో తయారు చేస్తారు. కిందిభాగంలో తాటేకు ఈ నెలతో కట్టు వేస్తారు. కొన్నింటికి వేస్తారు. కొన్నింటికి వెయ్యరు (కో. 50).

గోడ ఉలి: కర్రలకు, చెక్కలకు చిన్నచిన్న బెజ్జాలు చేసే ఇనుపసాధనం (కో. 16).

గోడబడి: రూ. గోడబాడి: గజము పొడవు పెరువుతుంది. వెడల్పుండదు. మూతి సన్నగా పొడవుగా ఉంటుంది. వెన్నుపై ముల్లుంటుంది. ఎక్కువ మాంసం ఉంటుంది. మంచి రుచి. ఇరగొలతో పడతారు (కో. 45, 46, 53).

గోడబాడి: రూ. చూ. గోడబడి (కో. 39).

గోడి: దర్పుగొండొలలో తోకభాగం (తె. 21).

గోంద్రుడుకప్ప: రూ. గోంద్రకప్ప, గోందురుకప్ప: నాలుగుకాళ్ళు, పెద్దకళ్ళు వెడల్పునోరు కల్గి సుమారు జానెడు ఎత్తున ఉండే పెద్దరకం కప్ప. శరీరమంతా రంగురంగుల మచ్చలుంటాయి. కొన్నింటికి నెత్తిమీద నామాలుంటాయి. చెరువులలో, నీటి గుంటలలో నివసిస్తాయి. గోంద్రుమని అరుస్తుంది (రా. 21, 22, 24; తె. 14).

గోతాపాణికి: గొరసజాతి చేప. ఒక అడుగు పొడవుంటుంది. ఎర్ర రంగులో ఉంటుంది (కో. 50).

గోతాము: బ. గోతాలు; ఉ. గోతాం; పర్యా. గోనె. గోనెసంచి: చేపల ఎగుమతి దిగుమతులలో వాడే జనపనారసంచి (కో. 15, 43).

గోతులుచేయు: పర్యా. చూ. గూడుచేయు: చేప నీటి అడుగుభాగాన నాచు మొక్కలున్నచోట. గుడ్లు పెట్టేందుకు గుంటలు ఏర్పరచుకోవటం (తె. 7).

గోడజెల్ల: చూ. జెల్ల: పక్క రెండుముళ్ళు, వెన్నుమీద ఒక ముల్లుంటుంది. కడుపు తెల్లగా ఉంటుంది (కో. 31).

గోధుమపులుగులు: గోధుమ రంగులో నీళ్ళలో ఉండే సన్న పురుగులు. వీటికి రెక్కలుంటాయి (రా. 7).

గోన: వల తొగరువండే తొగరుకుండ (కో. 49).

గోని: ఉ. గోనె: డబ్బాల తెప్పకుపయోగించే గోనె (తె. 7, 15).

గోనిపేలిక: తెప్పకూచుట్టూ ఉన్న గోనిసంచి (తె. 35).

గోనె: పర్యా. చూ. గోతాము: ఎగుమతి దిగుమతులలో వాడే జనపనార సంచి (కో. 4, 44; తె. 6, 12).

గోనెసంచి: పర్యా. చూ. గోతాము: ఎగుమతి దిగుమతులలోవాడే జనపనారసంచి (కో. 6).

గోందురుకప్ప: రూ. చూ. గోంద్రుడుకప్ప (రా. 13, 15, 18).

గోపరంగ: రూ. చూ. గోపరంగు (కో. 4, 44).

గోపరంగు: రూ. గోపరంగ; గోపిరంగా, గోపురంగా: శరీరం కొద్దిగా కోలగ ఉంటుంది. దౌడలు పొట్టిగ ఉంటాయి. ముందుపక్క రెక్కలు బాగుగా పక్షిరెక్కలవలె పెరిగి ఎగురుటకనుకూలిస్తాయి. వీపురెక్క, గుదంరెక్క కొద్ది వెనుకగ ఒకేచోట ఉంటాయి. తోకరెక్క చీలిఉంటుంది. కిందిరెక్కలుంటాయి. వీపు నీలంగాఉండి, పక్కలు, కడుపు వెండిరంగులో ఉంటుంది. కళ్ళు పెదవిగా, పక్కల నుంటాయి. చిన్న చేపలు, చేపగుడ్లు, రొయ్యలు దీని ఆహారం. సొర్రలు మొ॥ శత్రువులు వెంట బడినపుడు తోకతో వాటిని అటూఇటూకొట్టి పైకి ఎగిరి వెంటనే పక్కరెక్కలను, విసనకర్రవలె విప్పితూనీగవలె గాలిలో 200 గజాల వరకు ప్రయాణం ముక్కుకు సూటిగాచేసి మరలా నీటిలో దిగేటప్పుడు ముందు తోకభాగంతో దిగుతుంది. సముద్రం ఉపరితలాన గుంపులు గుంపులుగా ఉంటాయి. మే-జూలై నెలలలో గుడ్లు పెడతాయి. అపుడు ఒడ్డుకివస్తాయి. దీనినే Flyihg Fish అంటారు (కో. 39, 45) (చూ. చి. 158).

గోపిరంగా: రూ. చూ, గోపరంగు (కో. 49).

గోపిరంగుల గాలం: దీనినే పదమూడో నెంబరు గాలం అంటారు (కో. 39).

గోపురంగా: రూ. చూ. గోపరంగు (కో. 45).

గోబి ఉలి: మేకుల తల భాగాలు సరిచేయటానికి ఉపయోగించే ఇనుప పరికరం (కో. 16).

గోమ్మకర్ర: ఇదొక రకం కొయ్య. దీనితో వలబెండ్లు చేస్తారు (కో. 42).

గోరి: రూ. చూ. గోలి (రా. 21).

గోరులి: మేకు తలలోపలికి దిగటానికిగాను మేకు దించేభాగం చుట్టూ చెక్కటానికి ఉపయోగించే పరికరం (కో. 22).

గోరు ఉలి: 1. బొత్తకు కైవారం కొట్టటానికి మేకు వేయటానికి ఉపయోగించే పరికరం (కో. 38) 2. కొయ్యలకు కంతలుచేసే పరికరం (కో. 37) 3. మేకులు బిగించటానికి బుర్రలు కోసేందుకు బెజ్జాలు వెడల్పుగా కోసేది (కో. 34) (చూ.చి.109).

గోరు ఎత్తిలి: చూ. తక్కిడి ఎత్తిలి (రా. 21) (చూ. చి. 49).

గోరుచెక్క: రవాణా పడవలోపడి (అంచు) పక్క ఎత్తుగా అలుకు ఉండే చెక్క (కో. 38).

గోరుముడి: 1. దారం తెగితే మరలావేసే ముడి (కో. 50) 2. కదురుపై దారం జారిపోకుండా వేసిన ముడి (కో. 34, 38) 3. పురిపెట్టవలసిన పోగును గోటిలో కదురుకు ముడివేయటం (కో. 45).

గోర్వ: చేపలను తన్నుకుపోయే పక్షి. ఎరుపుగా ఉంటుంది. మెడవద్ద తెలుపుగా ఉంటుంది. మూతి వంకర. కాళ్ళు పొడుగు. రెక్కలుంటాయి (రా. 29).

గోల్: రూ. చూ. గోలి (తె. 6, 23).

గోల్‌డబ్బా: చేపలను దీనిలోపెట్టి ఎగుమతి చేస్తుంటారు. దీన్ని రేకుతో తయారుచేస్తారు (తె. 6) (చూ. చి. 79).

గోల్‌తాడు: జాలరులగూడ (టోపీ)కి గల తాడు. టోపీ కిందపడకుండా గాలికెగురకుండా దీన్ని గడ్డానికి కట్టుకుంటారు (కో. 50).

గోల్‌పీస్: పొట్టిగా ఉంటుంది. రెక్కలుంటాయి. ముల్లు, మీసాలు ఉండవు, కొద్దిగా తెల్లని, ఎర్రని రంగులలో ఉంటుంది (తె. 7).

గోలు: పర్యా. చూ. బుగ్గ: 1. భూమిలోనుండి నీరు ఊరే ప్రదేశం. 2. సురుగు. 3. కెరటం ఎత్తుగా వచ్చినపుడు ఏర్పడే ఎత్తు. 4. వలతాడు (తె. 12).

గోలాం: తొగరు పెట్టటానికి చేపలను ఉప్పులో ఊర వేయటానికి ఉపయోగిస్తారు. మట్టితో తయారు చేస్తారు. కిందిభాగం ఒక అడుగుకు పైన వెడల్పుంటుంది. పైభాగం 3 అడుగుల వెడల్పుంటుంది (కో. 50).

గోలి: రూ. గోరి, గోల్; సన్నగుండౌల, దర్నుగుండౌల, దొడ్డుగుండౌల, ఏకౌల, తోపెడ మొ॥ వలలలో తోకభాగం కిందికి వేళ్ళాడుతూ ఉంటుంది. ఎత్తిలో చేపలుపడే తోకభాగం (తె. 5, 6, 8, 9, 12, 14-16, 18, 20, 21, 23-25; రా. 21).

గోలిదారం: "ఏడవల" తోకకు కట్టిన తాడు (తె. 21).

గోలె: 1. తోపెలలో వల అడుగుభాగం (తె. 10); 2. కొడిమె చివరి భాగం (తె. 9).

గోలెం: రూ. చూ. గోళెం (కో. 45; 47; తె. 37).

గోలెమాసెక్క: "ఏడెవల"లో తోకచివరి భాగం. ఈ భాగంనుండి వలలోపడిన చేపల తీస్తారు (తె. 21).

గోల్సం: చూ. ఏటిచేపలు: ముక్కు కొంచెం ఎత్తుంటుంది ఎరుపురంగు. గుండ్రంగా ఉంటుంది. ఎత్తు నాల్గంగుళాలుంటుంది. అడుగు వరకు పొడవు పెరుగుతుంది (తె. 29).

గొల్సాలు: ఆరు అంగుళాల పొడవు మూడంగుళాల వెడల్పు ఉండి వెన్నుమీద రెండు అంగుళాల వెడల్పున రెక్క ఉంటుంది. తోక రెండు అంగుళాల వెడల్పు. తెలుపురంగు. పొట్టుంటుంది (తె. 16).

గోల్లోడుకావిడి: రూ. చూ. గొల్లోడికావిడి (కో. 54).

గోళెం: రూ. గోలెం, గోళం: చేపలను నీటిలో నిలువ చేయటానికి మార్కెట్టులో వాడే తొట్టివంటి (మట్టి) పాత్ర. దీని కిందిభాగం చిన్నగ ఉండి పోను పోను పైభాగం వెడల్పుగ ఉంటుంది. మట్టి, సిమెంటు, ఇనుపరేకులు మొదలైన వాటితో గోళాలు తయారు చేస్తారు (కో. 50, 52, 54).

గోవరొయ్య: చూ. రొయ్య: పైన తెల్లగ ఉంటుంది, సుమారు 2½ అంగుళాలు పొడవుంటుంది (కో. 30).

గోస్‌తాడు: రూ. గోసితాడు: తెరచాపకు కుడివైపు మూలకి కట్టేతాడు (కో. 22).

గోస్‌బోరు: పడవను పక్కకు తిప్పటం (కో. 38).

గోసి: తెరచాప కుడిపక్క భాగం (కో. 16, 20).

గోసిగడ: కళ్ళింగడ, దీని తాడు ఆజాంతాడు దగ్గర ఉంటుంది (కో. 38).

గోగిచాప: కర్రకుకట్టిన ఒక రకం తెరచాప (కో. 15).

గోసితాడు: రూ. చూ. గోస్‌తాడు (కో. 3, 12, 14).

గోసిపరమాన్‌గడ: గోసి అనే తెరచాప భాగంవైపు కట్టిన పరమానుగడ, ఇది వెదురు గడ (కో. 12).

గోసిపరమాల: తెరచాప రెండోవైపు. అనగా గోసితాడు కట్టిన చాప భాగం (కో. 12).

గోసిబోం: ఆజాంతాడుకు కట్టే చిన్నతాడు (కో: 38).

గోసిమర: రూ. చూ. గోసిమురి (కో. 22).

గోసిమురి: రూ. గోసిమర: తెరచాప కిందవైపు 'పరమాను' గడకు తెరచాపకు కలిపి బిగించిన ప్రదేశం. ఈ విధంగా బిగించటం వలన చాప ఎగిరి పైకిపోదు (కో. 22, 23).

గోసు: తెరచాప అడుగున కొద్ది వంపు తిరిగిన కుడివైపు మూల భాగం (కో. 5, 22).

గోసుతాడు: 1. తెరచాపముందు భాగంలో కట్టేతాడు (కో. 17). 2. గోసుకు కట్టిన కొబ్బరితాడు (కో. 5). 3. గోసునుంచి బయలుదేరి తెరచాప చుట్టూ ఉన్నతాడు (కో. 22).

గోసెగాలి: ముఖంమీదనుంచి వస్తుంది. ఒక పక్కనే దమానులో తగులుతుంది (తె. 41).

గోసెతాడు: 'కొడిమె' పొక్క అనే పైభాగానికి కట్టిన తాడు (తె. 33).

గోస్నెప: ఎదురుగా ఉన్న చాప కొడిని, చాపను

ఎదురుగా పోకుండా లాగి పట్టుకుని ఉంటుంది (కో. 22).

గౌకట్టె: తెప్పతో సెగెడ. ఇది ఎత్తైకట్టెతో చేస్తారు. పొడవు 8 లేక 9 అడుగులుంటుంది (తె. 6).

గౌతుకన్నం: పర్యా. గౌత్తుకానా: పడవలో ప్రవేశించే నీరు ఒకచోట చేరటానికి ఏర్పాటు చేసిన పల్లపు ప్రదేశం (కో. 22).

గౌత్తుకానా: పర్యా. చూ. గౌతుకన్నం: పడవలో ప్రవేశించే నీరు ఒకచోట చేరటానికి ఏర్పాటుచేసిన పల్లపు ప్రదేశం (కో. 16, 22).

గౌర: బ. గౌరలు: పర్యా. సంట్కోల్; కలనరౌన: అడుగు పొడవు, అరచేతి వెడల్పు ఉంటుంది. గుండ్రని చిన్నమూతి. తోక ఎరుపురంపు, చిన్న పైతే వెడల్పు తోక, తోక చీలి ఉంటుంది. పొట్ట సన్నగా ఉంటుంది. పాకుడు మన్ను తింటాయి. తెలుపురంగు (తె. 14, 16).

గౌరమ్మ: గ్రామదేవత. కలరా వచ్చినపుడు ఈమెను కొలుస్తారు. కోకలు మొక్కుబళ్ళుగా పెట్టుకుంటారు (కో. 54).

గౌరీపున్నమ: 1. కోలాల అమావాశ్య దాటిన నెల రోజులకు వచ్చే పౌర్ణమి (కో. 45). 2. చేపలు పడకపోతే సీతానగరం పల్లీయులు గంగకు గౌరీ పున్నమరోజు పూజలు చేస్తారు (కో. 53).

గ్రామమ్మ: ఒక దేవత. గొల్లపల్లి దాడితల్లి. ఈ దేవతకు 12 గ్రామాలు ఆధారం (కో 52).

చ

చక్కనిగాలం: గాలం ముల్లు చక్కగాఉన్న దానిని చక్క(ని)గాలం అంటారు (రా. 31).

చక్రం: ఉ. చెక్రం, సెక్రం: 1. కదురుకు అడుగున ఉండే బిళ్ళ. ఇది మట్టితోగాని, ఇనుముతోగాని, రాగితోగాని, లేక సీసంతోగాని చేస్తారు. 2. ముక్కట్టులో బల్లలుకలసినచోట మధ్య బిగించబడిన చక్రాకారం కలిగిన బల్ల (కో. 41, రా. 3).

చంక: ఉ. సంక: లంగరుచివర వంకరగాఉండే భాగం. నీటిలోని ఇసుకలో కూరుకుని పడవను కదల నీయదు (కో. 24).

చంకకర్ర: లంగరుకు కట్టే కర్ర (తె. 30).

చంకతాడు: ఉ. సంకతాడు; పర్యా. చూ. చేతాడు: పొడవైన తాడు. వలను నీటిలోనికి విసరటానికి, వలను నీటినుంచి లాగటానికి ఉపయోగపడుతుంది. వల విసరేటప్పుడు చేతాడును చేతికి చుట్టుకుంటారు. అందుచేత చేదాడు అని పేరు. ఈ తాడు వలలను బట్టి ఉంటుంది. పెద్దపెద్ద వలలలో కొబ్బరినార తాడు, చిన్న వలలలో నూలు 20 నుంచి 100 పోగులదాకా పోసి తయారుచేస్తారు. 10 నెంబరు నూలు 14 నుంచి 30 దాకా పోగులుపోసి తయారు చేస్తారు. ఒరుసోల; పురోల, పెద్దోల, సన్నోల, ఏడోల, ఎదుర్నోల, అన్కోల, పల్చటోల, ఆర్నోల మొదలైన వలలకు ఈ చేతాడు ఉపయోగపడుతుంది (తె. 1, 2, 7; రా. 19).

చంకాం: తెలుపు, ఎరుపురంగులో శంఖు ఆకారంలో ఉండే ఒకం గుల్ల. పైన గీరలుకూడా ఉంటాయి (కో. 14).

చట్టురేకు: త్రాసుకు కట్టిన రేకుపళ్ళేలు (తె. 39).

చంటిపిల్ల తినేవేళ: సూర్యాస్తమయ సమయం (తె. 12).

చండిగులివింద: చూ. గులివింద: గులివిందజాతి చేప (కో. 45).

చండు: చాప ఎల్లడి (కో. 53).

చదరపువల: నాలుగుపలకలా కర్రలు కట్టిఉంటాయి. దీని కన్ను $\frac{1}{4}$" పరిమాణంలో ఉంటుంది. బొచ్చెలు, చిన్న చేపలు పడతారు (కో. 41).

చదివింపులు: బహుమతులు, పెళ్ళిళ్ళలో నూతన వధూవరులకు ఇచ్చే కానుకలు (కో. 33).

చందమబ్బు: చందమామ అస్తమించిన తర్వాత ఏర్పడే మబ్బు. చేపలుపడే సమయం (రా. 35).

చందమామ: ఉ. సందమామ, సందమావ, సద్ద మామ (Barbus Sp.) పర్యా. బొమన చేపలు, వేల్పు: జానెడు పొడవుంటుంది. మొద్దు పెదిమలు. తల లావు. సన్నమూతి. చీలిన తోక. మీసాలుండవు. రెక్కలుంటాయి. పొట్టుంటుంది. తెలుపు రంగులో ఉంటుంది. ముట్టె కొంచెం ఎరుపురంగులో ఉంటుంది. మంచినీటి చెరువుల్లో, నదుల్లో ఉంటుంది. మంచి రుచి. నాచు, విత్తనాలు, వానపాములు, దోమలు, నత్తలు, చిన్న చేపలు, పీతలు దీని ఆహారం (తె. 5, 8, 16, 22-28, 30, 31, 36-40).

చందమామ కోలడిబోగు: చంద్రునికో నూలుపోగు (తె. 20).

చందమామ చేప: ఉ. సందమావసేప: పర్యా: బేన్సు: సుమారు జానెడు పొడవున తెల్లగా, దొడ్డుగా ఉంటుంది. మూతి సన్నం. మూతికింద అటూ ఇటూ రెండు ఈకలుంటాయి. కడుపుమీద రెండు ఈకలు (అంటే మధ్యభాగంలో) చివరలో ఒక ఈకె,

వెన్ను చివర పైభాగానికి సరిగ్గా కిందివైపున ఒక ఈకె ఉంటుంది (తె. 38).

చందమామవచ్చుల: చందమామ చేపలపట్టే కచ్చు వల. 1" పరిమాణం గల కన్ను ఉంటుంది (తె. 34).

చందమామ గాలం: ఉ. సందమామ గాలం. చందమామ చేపలు పట్టేది (తె. 34).

చందమామ పరికె: ఉ. సందమామ పరిక: రూ. చూ. చందమామ పరిగ (కో. 33; తె. 40).

చందమామ పరిగ: రూ. చందమామ పరికె: చందమామ జాతిచేప. సన్నరొయ్యలను, నీటి పురుగులను తింటుంది (కో, 30, తె. 40).

చందమామ పోర: ఇరగొలలో పడే చేపలు (కో. 53).

చందమామ బేడిస: తెల్లగా ఉంటుంది. చెరువులో ఎక్కువగా దొరుకుతాయి. 6" పొడవుంటాయి (కో: 8, 21).

చందమామ సేద: ఉ. చందమామ సేద; రూ. చందమావ సేద: తెలుపు, పసుపు రంగుల మిశ్రమంలో ఉంటుంది. మూరపొడవుంటుంది (కో. 4).

చందవ: బ. వ. చందవలు; ఉ. సందవ, సందవా, సందావ, సందువ; రూ. చందువ, చందువాయి: 8 అంగుళాల పొడవు, 8 అంగుళాల వెడల్పు ఉంటుంది. అంటే దాదాపు పొడవు, వెడల్పులు సమానంగా ఉంటాయి. చందవజాతి చేపలన్నిటికి బుర్రకేసి అడ్డుగా, ముందుకు తిన్నగా ఉంటుంది. రెండు పక్కల రెండు కళ్ళు, మధ్యలో ముక్కు ఉంటాయి. వెన్నుమీద రెక్క ఉంటుంది. కడుపు కింద రెక్క, పక్కలలో రెక్కలూ ఉంటాయి. తోక ఉంటుంది. ముల్లు మెత్తగా ఉంటుంది. మధ్యలో మాత్రమే ముల్లు ఉంటుంది. నలుపు, తెలుపు, ఎరుపు రంగుల్లో ఉంటుంది. రుచికరంగా ఉంటుంది. సుఖవ్యాధులు ఉన్నవారు దీని మాంసం తినరాదు (కో. 5-7, 12, 16, 24, 35, 36, 44-47, 50, 53, 54).

చందవ: జన్యరూపాలు: అటుకుల—, అటుకొయ్య—, అటుకో—, అటుకోడి—, ఇటుకోర—, కాహి—, తెల్ల—, నల్ల—, బంక—, వాడ—, సూది—, సొర్ర—, సొర్రి—.

చందువాయ: ఉ. సందువాయ, రూ. చూ. చందప (కో. 45).

చందువాయి: ఉ. సందువాయి, చందవాయి, సందవాయి; రూ. చూ. చందవ (కో. 36).

చందువాయిచుక్క: పథ్యానికుపయోగించే చందవ జాతి చేప (కో. 36).

చంద్రిక: ఒక రకం చేప. బాలింతలకు కాల్చిపెడతారు (కో. 4-7).

చంద్రికటేకి: పర్యా. చూ. పులిమచ్చలటేకి: ఒక రకం టేకిజాతి చేప. వెడల్పుగా ఉంటుంది. శరీరంపై పులిమచ్చల వంటి మచ్చలుంటాయి. కాబట్టి పులిమచ్చలటేకి. ఇవి ఎరుపురంగులో ఉంటాయి. కిందిభాగం తెలుపు. తోక సన్నగా ఉంటుంది (కో. 6).

చంద్రతిరికి (తమిళం): చంద్రటేకి (తె): పర్యా. చిందిరిపిటేకి: 4 గజాల పొడవుంటుంది. తెల్ల రంగుచేప. వీపు ఎర్రగా ఉంటుంది. వెన్నుపై ముళ్ళుంటాయి. తోక రెక్కలూ, తోకమీద రెండు ముళ్ళూ, తలమీద రెండు ముక్కలూ ఉంటాయి. మంచి రుచిగలచేప (కో. 5).

చంద్రుడు: ఉ. సంద్రుడు; పర్యా. చందమామ: చంద్రుడు (కో. 45).

చప్పడిపీత: రూ. చప్పిడిపీత, చప్పళ్ళపీత: ఒకరకం పీత (కో. 49).

చప్పనీళ్ళరొయ్య: చూ. రొయ్య; పర్యా. బొంగు రొయ్య: ఉప్పు నీటిలో ఉండేరొయ్య (కో. 22).

చప్పళ్ళపీత: రూ. చూ. చప్పడిపీత (కో. 54).

చప్పసొర్ర: పర్యా. చూ. కొమ్ముసొర్ర: సొరజాతి చేప. అరగజంనుంచి 3 గజాలవరకు పొడవు పెరుగుతాయి. నోరుపెద్దది. పళ్ళుంటాయి. తల సుత్తెవలె ఉంటుంది. దీన్ని Hammer Head అని అంటారు. తల చివర ముక్కు రంధ్రాలుంటాయి. ముక్కుతో గాలి పీలుస్తుంది. తల మీద రెండు కొమ్ములు జానపొడవున ఉంటాయి. కొమ్ముమీద కళ్ళుంటాయి. వెన్నుమీద రెండు, బొడ్డుకు రెండు, తోకకు రెక్కలుంటాయి. తోక నిలువుగా, బద్దలా ఉంటుంది. ఎరుపు, తెలుపు-నలుపు రంగులు కలసి ఉంటుంది. అన్ని రకాల చిన్న చేపలను తింటుంది. పిల్లలను కడుపులోనే పెంచుతుంది. పిల్లలు పెద్దయిన తర్వాత నీటిలోనికి వదులుతుంది. 'ఏ' విటమినులుగల చేప నూనె దీనిలో ఎక్కువ (కో. 4, 5, 50).

చప్పిడి: పర్యా. చూ. బొచ్చె[2]: తాబేటి శరీరంమీద ఉండే పెంకు. చాలా గట్టిగా ఉంటుంది. శరీరాన్ని ఇందులో దాచుకొని శత్రువులనుండి తనను తాను రక్షించుకుంటుంది. వైద్యానికి పనికివస్తుంది.

ఈ పెంకును నీళ్ళతో రాతిపై అరగదీసిపోస్తే పిల్లల విరోచనాలు తగ్గుతాయి. నడుం నొప్పులకు, మలలకు, చెంప నొప్పులకు ఉపయోగిస్తారు. దీన్ని కాల్చి పెర్ల చీడలకు పొగవేస్తే చీడలు నశిస్తాయి (కో. 43).

చప్పిడి గొరక: చూ. గొరక: గొరక జాతిచేప. దీనికిమీద రెక్కముల్లు, ముందర చిన్న ముల్లుంటాయి. చాలా చిన్నరకం చేప. సన్నగా 2½" పొడవుంటుంది. తింటే చప్పగా ఉంటుంది. అందు చేత దానికాపేరు (కో. 31).

చప్పిడి చేపలు: ఉ. సప్పడిసేప: ఎండబెట్టిన చేపలు. (కో. 10). చేపలను సముద్రంనుంచి తెచ్చి ఎండ వేస్తారు. తక్కువ చేపలు ఉంటే కల్లాం ముందు ఎండవేస్తారు. మరిన్ని చేపలు దొరికితే వాటిని కరవాకమీద కల్లాంచేసి ఎండవేస్తారు. వీటిని చప్పడి చేపలంటారు (కో. 12).

చప్పిడిటేకి: ఉ. సప్పడిటేకి, సప్పిడిటేకు, చప్పిడి టేకు: ఎర్రగా తాటగా ఉంటుంది. టేకిజాతి చేప. (కో. 38).

చప్పిడి పీత: రూ. చూ. చప్పిడిపీత (కో. 54).

చప్పిదుండాల్ల పండుగ: ప్రత్యేకంగా వేంకటేశ్వర స్వామికోసం చేసేపండుగ, ముడుపులు కడతారు. మొక్కులు చెల్లించుకుంటారు (తె. 26).

చమురు ఆకురాయి: పర్యా. చూ. చిన్న ఆకు రాయి: ఆకురాయి జాతికి చెందిన చేప. సన్నగా, నాలుగు అంగుళాల పొడవున ఎర్రగా ఉంటుంది. కొవ్వు ఎక్కువ (కో. 16).

చమురుకాకి: చేపలు తినేపక్షి. నల్లగా కాకివలె ఉంటుంది. మూతి పొడవుగా ఉంటుంది. ఎప్పుడూ నీళ్ళలో ఉంటుంది. రెక్కలు కొంచెం ఎర్రగా ఉంటాయి (తె. 1).

చమురుచుక్క: ఒక రకం చేప. ఇది వెడల్పుగాను, కొద్ది పొట్టిగాను, ఉంటుంది. 'పొరవ' అని గూడ అంటారు (కో. 15).

చమురుపక్కి: ఒళ్ళంతా ముళ్ళుకలిగిన పక్కిజాతి తెల్లనిచేప (కో. 14).

చమురుపొరవ: ఉ. సమురు పొరావ; రూ. చూ. చమురు పోరాలు (కో. 11).

చమురుపోరాయి: ఉ. సమురు పోరాయి; రూ. చమురుపొరవ: వెడల్పుగా ఉంటుంది. వేలు పొడవుంటుంది. ముళ్ళుంటాయి. జిడ్డుజిడ్డుగా ఉంటుంది. పొరవజాతి చేప (కో. 12, 47).

చరపునాలు: విసురొాలలో ఉన్న వెడల్పుకన్ను అనగా పారెంపేరు (తె. 41).

చర్మం: అరిగొల, పుట్టిలకు అడుగున నీళ్ళురాకుండా బెస్తుగావేసిన పశుచర్మం (కో. 20; రా. 31).

చలిశెగసొర్ర: ఉ. సలిసేగసొర్ర: మూరెడు పొడవుంటుంది. చలికాలంలో పడే చేప. ఆకుపచ్చ రంగులో ఉంటుంది. 5 రెక్కలుంటాయి. దీని మాంసం మెత్తగా ఉంటుంది (కో. 45).

చలికాలం: పర్యా. చూ. శీతాకాలం: ఈ కాలంలో దామెర గాలాలకు కొర్రమేను చేపలు పడతాయి (తె. 30). బొమ్మె, కంసె, మార్పు చేపలు కూడా పడతాయి (తె. 30). చలికాలంలో చేపలు పడటం తక్కువ (తె. 4, 7, 9, 10, 12, 14, 16, 18, 33).

చలిగున్నసొర్ర: తెలుపురంగు చేప. మూరనుండి బారవరకు పొడవు పెరుగుతాయి. పళ్ళు చాలా ఉంటాయి. తోక పొడుగు. బుర్రభాగం (మూతి) గుండ్రంగా ఉంటుంది. కడుపు తెలుపు, వెన్ను నలుపు (కో. 39, 45).

చలిదిపండుగ: ఉ. సద్దులపండగ; పర్యా. చూ. బతకమ్మ పండుగ: గౌరీదేవిని గురించి చేసే పండుగ. భాద్రపద అమావాశ్యకు మూన్నాళ్ళు ముందు ఈ పండుగ మొదలు పెడతారు. సాయంత్రం నాలుగు గంటలకు ఆడవాళ్ళు పెద్దపెద్ద పళ్ళెరాలలో తంగేడి పూలుకొని గుడికివెళ్ళి పళ్ళెరాలు కిందబెట్టి, వాటిచుట్టూ చప్పట్లు చరుస్తూ, పాటలు పాడుతూ తిరుగుతారు. ఈ విధంగా ఆశ్వయుజ శుద్ధ షష్టివరకు తొమ్మిది రోజులు ఆడిపాడి పదో రోజున విశ్రాంతి తీసుకుని, పదకొండో రోజున తిరిగి ఆడిపాడి ఒకగంట కూర్చుని సత్తుపిండి ఒకరికొకరు ఇచ్చుకుని పూలను నీట గలిపి ఇళ్ళకు తిరిగి వస్తారు (తె. 27).

చల్లగాలి: ఉ. సల్లగాలి: దక్షిణం దిశనుంచి వీచేగాలి (తె. 16).

చల్లాలమ్మ: ఒక దేవత (కో. 27).

చల్లులు: పర్యా. చూ. బతకమ్మ పండుగ: గౌరీదేవిని గురించి చేసే పండుగ. భాద్రపద అమావాశ్యకు మూన్నాళ్ళుముందు ఈ పండుగ మొదలు పెడతారు. సాయంత్రం నాలుగు గంటలకు ఆడవాళ్ళు పెద్ద పెద్ద పళ్ళెరాలలో తంగేడుపూలు పెట్టుకుని గుడికి వెళ్ళి, పళ్ళెరాలు కిందబెట్టి, వాటిచుట్టూ చప్పట్లు చరుస్తూ పాటలు పాడుతూ తిరుగుతారు. ఈ విధంగా ఆశ్వయుజశుద్ధ షష్టివరకు తొమ్మిది రోజులు

ఆడిపాడి, పదోరోజున విశ్రాంతి తీసుకుని పదకొండో రోజున తిరిగి ఆడిపాడి ఒక గంట కూర్చుని సత్తుపిండి ఒకరికొకరు ఇచ్చుకుని పూలను నీట గలిపి ఇళ్ళకు తిరిగి వస్తారు (తె. 25).

చల్లు: చేపలను దూరదూరంగా ఎండవేయటం (తె. 38).

చల్లుట: గూడలలో నీరు ఎగజల్లుట (తె. 3).

చవితి: కార్తీక మాసంలో వచ్చే తొలి సోమవారం. ఆ రోజు చవితి పండుగ.

చవుడు ఎంట్రకాయ: ఉ. సవిటెంట్రకాయ: పరిమాణంలో కారెండ్రకాయ కంటె కొంచెం చిన్నది. తెల్లగా ఉంటుంది. దీని మాంసం ఉడకబెట్టి చేసిన కషాయం వాత రోగాలకు ఉపయోగిస్తారు (తె. 14).

చాకరొయ్యపీత: ఉ. చాకరెయ్యపీత; పర్యా. చూ. కాళ్ళపీత: నాల్గు కాళ్ళుకలిగి గోపీ రంగులో పొడవుగా ఉంటుంది. శరీరంపైన చిన్న బాణికె ఉంటుంది. సముద్రం బురదలో దొరుకుతుంది తినరు. తెలుపు, నలుపు, ఎరుపు రంగుల్లో దొరుకుతాయి (కో. 25, 45, 47).

చాకలి: బ. చాకల్లు; రూ. చాకలోళ్ళు: అప్పుడప్పుడు చేపలు పట్టే ఒకజాతి. చాకలివారు (తె. 40, 41).

చాకలి ఎండ్రకాయ: రూ. చాకలెంటకాయ; పర్యా. మచ్చలపీత. ఒళ్ళంతా చుక్కలున్న ఒక రకం ఎండ్రకాయ. ఒక చిన్నగిట్టకు, ఒక పెద్ద గిట్టను కల్గి ఉంటుంది. చాకలి గుడ్డలుతికేటప్పుడు పెద్ద గిట్టెను తిప్పుతుంది (కో. 12, 15).

చాకలి గవ్వ: శరీరంపై గుల్ల కొంచెం లావుగా, వెడల్పుగా తెలుపు రంగులో ఉంటుంది. చుట్టూ గీరలుంటాయి. నీళ్ళలోనుండి బయటకువస్తే పురుగు చచ్చిపోతుంది. గవ్వను శరీరంపైన పెట్టుకొని లోపలి పురుగు నడుస్తుంది. పురుగు పెద్దదైనకొద్దీ గవ్వ పెరుగుతుంది (రా. 35).

చాకలి రొయ్య: రెండు పెద్ద డెక్కలుంటాయి. తేలు డెక్కలవలె ఉలటాయి. ఎరుపు రంగులో ఉంటుంది. మీసాలుంటాయి (కో. 50).

చాకలెంటకాయ: రూ. చూ. చాకలి ఎండ్రకాయ (కో. 12, 15).

చాకలోళ్ళు: ఉ. సాకలోల్లు; రూ. చూ. చాకలి (కో. 17; తె. 18).

చాకళ్ళు: ఉ. సాకళ్ళు: రవాణా పడవల వ్యాపారంలో పాల్గొనే జాతి (తె. 41).

చాకిరేవులు: ఉ. సాకిరేవులు: గుండ్రంగా, శంకు మాదిరిగా ఉంటాయి. నాలుక పొడవుగా చాపుకుంటూ ఉంటుంది. నీటిలో మూత వేసికొని ఎప్పుడూ ఉంటుంది.

చాకిగోత్రం: బెస్తకుల గోత్రం (రా. 24).

చాకు: ఉ. సాకు: వల, నూలుతో అల్లేటప్పుడు ఎంత వరకు తెంచవలెనో అంతవరకు కోసేందుకు, ఇంకా వల అల్లకాలలో నూలును తెంచటానికి అవసరమైనచోట్ల వాడే పరికరం. ఇనుంతో చేస్తారు. దీనికి పట్టుకోవటానికి పిడి ఉంటుంది (కో. 3).

చాకుకవ్వడి: పర్యా. చూ. సొక్కవల: కవ్వళ్ళజాతి చేపలలో చిన్నచేప. సుమారు జానెడు పొడవున మూడు వేళ్ళ వెడల్పున ఉంటుంది, తోకపొట్టిగా ఉండి వెన్నున ఒక ముల్లు మూడు రెక్కలు కలిగి ఉంటుంది (కో. 49).

చాకురొయ్య: చూ. రొయ్య: రూ. చూ. శాకరొయ్య (కో. 49).

చాటలు: లంగరు చివర రెండువైపులా బాణం మొనవలె ఉండే భాగం. ఇవి ఇసుకలో కూరుకుని పడవను కదలనీయవు (కో. 16, 31).

చాటుదిమ్మ: ఉ. సాటుదిమ్మ: తెరచాప కట్టె పెద్ద కొయ్య పడిపోకుండా దిగవేయటానికి పడవలోపలి భాగంలో అమర్చిన పీట (కో. 16).

చానుమట్ట: విమానం ఆకారంలో ఉంటుంది. జెగ్గలకు రెండు ముళ్ళుంటాయి. తోకకు సన్నని ఈక ముల్లువలె ఉంటుంది. పట్టుకుంటే ఆ ముల్లు గుచ్చుతుంది (తె. 33).

చాప: ఉ. సాప; పర్యా. చూ. తెరచాప: తెడ్ల సహాయం లేకుండా గాలి తాకుడువలన పడవముందుకు వెళ్ళేందుకు వీలుగా పడవ మధ్యభాగంలో అమర్చిన స్తంభానికి కట్టిన ముతక గుడ్డ. పడవసైజును బట్టి తెరచాప పొడవు, వెడల్పు ఆధారపడి ఉంటాయి (కో. 22, 53; రా. 35); 2. ఈతాకులతో తాటాకులతో అల్లుతారు. ఎండు చేపల ఎగుమతి, దిగుమతులలో వాడుతారు (రా. 13).

చాప అర్చేయు: చాప దించటం (కో. 38).

చాప ఎంటితాడు: పరమాని కర్రను, చాపకు కట్టిన వైపు ఉండే నూలుతాడు. చాలా లావుగా ఉంటుంది (కో. 24).

చాపకుట్టిననూలు: ఉ. సాపకుట్టిన నూలు: చాప రెండు భాగాలను కలుపుతూ కట్టిన నూలుతాడు (కో. 24).

చాపకొడి: తెరచాప కిందిభాగం (కో. 24).

చాపకొయ్య: 1. తెరచాపను కట్టే పెద్దకొయ్య. దీన్ని పడవ మధ్యభాగంలో నిలబెడతారు (కో. 22); 2. అజాం పోటుకి తగిలించే కొయ్య (కో. 7).

చాపగడ: ఉ. సాపగడ: చాపకుపై వైపు కట్టిన సవకకొయ్య (కో. 3).

చాపచేర: ఉ. సాపసేర: పడవపని చేసేటప్పుడు ఎండ తగులకుండా గుడారంవలె వేసుకునే 'టార్పాలిన్‌పట్ట' (కో. 37).

చాపచేరు: ఉ. సాపసేరు; పర్యా. చూ. తెరచాప: తెడ్ల సహాయం లేకుండా గాలి తాకుడువలన పడవ ముందుకు వెళ్ళేందుకు వీలుగా పడవ మధ్యభాగంలో అమర్చిన స్తంభానికి కట్టిన ముతకగుడ్డ. పడవ సైజును బట్టి తెరచాప పొడవు వెడల్పులు ఆధారపడి ఉంటాయి (కో. 34).

చాపచీరు: ఉ. సాపసీరు: చినిగిన తెరచాప భాగం (కో. 34).

చాపదించు: ఉ. సాపదించు: తెరచాప దించటం (కో. 16, 22).

చాపతాడు: తెరచాపకు నాలుగువైపులా ఉండేతాడు (కో. 7).

చాపదట్టవా: చాపగుడ్డభాగం. 7 గుడ్డలకు కలిపి ఒకటిగా కడతారు. 1 గుడ్డముక్కను దట్టవా అంటారు (కో. 22).

చాపదుప్పటి: పర్యా. చాపచేరి: తెరచాప (కో. 39).

చాపపీతాలుమార్చు: తెరచాపను అన్ని దిక్కులకు తిప్పటం (కో. 22).

చాపమాను: పర్యా. చాప స్తంభం: తెరచాపను కట్టే పెద్ద స్తంభం. దీనిని వారులో దిగవేస్తారు. పడవ మధ్యభాగంలో ఉంటుంది (కో. 3, 24).

చాపలేపు: ఉ. సాపలేపు: తెరచాపను పైకి ఎత్తటం (కో. 13).

చాపవదులు: ఉ. సాపవదలు: చాపను దించటం (కో. 13).

చాపసేరి: పర్యా.చూ. చాపదుప్పటి: తెరచాప (కో.39).

చాపస్తంబం: పర్యా. చూ. చాపమాను: తెరచాపను కట్టే పెద్దమాను, దీన్నివారులో దిగవేస్తారు. పడవ మధ్యలో ఉంటుంది (కో. 5).

చాపాకు: ఉ. సాపాకు: తాటి ఆకు. దీనితో చేపల బుట్ట అల్లుతారు (తె. 11).

చాపెత్తు: తెరచాప ఎత్తుట (కో. 22).

చాఫేమేకు: పడవకర్రను, కర్రను అతికే మేకు (కో. 37).

చామర: ఉ. చేమర; చామళ్ళు; బ. చామర్లు, చేమర్లు. చేమళ్ళు, చామళ్ళు: సన్నటిగూతి, దీన్నే ఎంపల మూతి అంటారు. ఇవి 3 రకాలుగా ఉంటాయి. పెద్దవి 1½ గజాల పొడవు, మధ్యరకం ½ గజం పొడవు, చిన్నవి 1 అడుగు పొడవులలో ఉంటాయి. తోక వెడల్పుగా ఉంటుంది. ఎరుపు (కెంపు) తెలుపు రంగుల్లో ఉంటాయి. రాతిచేప అనిగూడా అంటారు (కో. 44).

చట్టిచామర: జ. రూ. చూ. చామర.

చామరాయి పరిగ: ఒకరకం పరిగజాతి చేప (కో. 37).

చార: రూ. చూ. చారెడి (కో. 49).

చారగొరస: చూ. గొరస: చేపలలో గొరసజాతి చేప (కో. 54).

చారడి: రూ. చూ. చారెడి (కో. 34).

చారలజెర్రిపోతు: చూ. జెర్రిపోతు: చారలుండే జెర్రిపోతు (చూ. చి. 157).

చారెడి: రూ. చార, చారడి: ఎల్లడి. వల కింది భాగంలోఉన్న వెడల్పుకన్ను (పారెం) (కో. 34, 49, 50).

చాలదొంతు: పొడవుగాను, సన్నంగానుఉండి ఎర్రగా ఉండే ఒకరకం చేప (తె. 26).

చాలమంది: ఉ. సాలమంది: ఎక్కువమంది (తె.38).

చాలుసేకడ: ఒకరకం చేప. ఇసుకదొందు అంటారు (తె. 14).

చావాళ్ళు: ఇవి మూడురకాలు. చిన్న, మధ్య, పెద్ద చావళ్ళని మూడు రకాలు. వీటి రంగు తెలుపు. పెద్ద చావళ్ళు 1½ గజాలవరకూ, మధ్యరకం చావళ్ళు ½ గజంవరకూ, చిన్నవి ఒక అడుగువరకూ పొడవు పెరుగుతాయి (కో. 44).

చిక్కనోల: ఉ. సిక్కనోల; పర్యా. సిరగోల: కొంటాల జాతివల. పొడవు 20 బారలనుండి 60 బారలదాకా ఉంటుంది. 50, 60 నెంబరు నూలుదారాలతో దీన్ని తయారుచేస్తారు. కన్ను పరిమాణం ఒక వేలు నుండి 3 వేళ్ళు పట్టేంతవరకూ ఉంటుంది. చుట్టూ తాడు 6 నెంబరు నూలు నాలుగుపోగులు పురిబెట్టి పేనుతారు. ఎద్దాడు కొబ్బరినులకతో తయారు చేస్తారు. వల మునగటానికి కింద రాళ్ళు, పైభాగాన టిల్లకట్లు "కత్తిమందుకట్లు" కడతారు. వరుసకు 30 కళ్ళు, 30 వరుసలు ఉంటాయి. ఇందులో సేసి పరిగి, చిన్న మట్టపిల్ల, చిన్నజెల్ల, బులకొక్క-

మొదలైన చేపలు పడతాయి (కో. 22).

చిక్కుపుజెల్ల: చూ. జెల్ల: జెల్లజాతి చేప. పచ్చరంగు. దీని పొడవు మూరెడులోపే ఉంటుంది. తింటారు (కో. 30).

చిక్కం: ఉ. సిక్కం, సిక్కిం, సిక్కెం, సెక్కెం, సిక్కెము, సిక్కేము; రూ. చిక్కెం, చిక్కేం: 1. చెడిపోయిన వలలతో దీనిని తయారుచేస్తారు. పంచివలె ఉంటుంది, వలలవలె కళ్ళు ఉంటాయి. పట్టినచేపలు ఇందులోవేసుకుంటారు. ఈ చిక్కాన్ని తాటాకుతోగూడ అల్లుతారు. 2. డబ్బాలతో కట్టిన తెప్పలో మనిషి కూర్చొనే భాగం. అనపకాయ, బుర్రకాయ, సొరకాయబుర్రలను ఉంచి తాళ్ళతో అల్లుతారు. 3. వలలో రంగుగాఉన్నచోటు మొదలు వల మొదటివరకు ఉన్న భాగం. దీన్నిబట్టి వల ఇచ్చట మూతి బిగించవచ్చు 4. విసురొలలో ఒక భాగం. ఇక్కడే అన్ని తాళ్ళు కేంద్రీకరించబడి ఉంటాయి. 5. కావడి తాళ్ళను తట్ట పెట్టటానికి అనుగుణంగా ఏర్పరచిన భాగం (కో. 9, 12, 34, 53, 54; తె. 3, 5, 15, 21, 23, 30-33, 36, 39; రా. 30-32) (చూ. చి. 70).

చిక్కంతాడు: 1. ఈదకాయ అనబడే సొరకాయకు పైన బిగించిన టెంకాయ లేక జనపనారతాడును చిక్కంతాడు అంటారు. ఈ తాడును వీరు నడుముకు తేలేందుకు కట్టుకుంటారు (రా. 24). 2. చేపలను వేపికొనే చిక్కంపైన ఉన్నతాడు. ఈతాడు లాగితే చిక్కెం మూతి మూసికొని పోతుంది (కో. 12; తె. 21).

చిక్కనూల్గ: ఉ. సిక్కమూల్గ: సన్నపొల (విసురొల జాతి)లో ఇదొకభాగం. పైపైవుండే భాగం. ఈ భాగంలో చిక్కని కళ్ళు అల్లబడి ఉంటాయి (తె. 1).

చిక్కు: ఉ. సిక్కు. కొమ్మ (తెప్పకొయ్య) కుడి పక్కభాగంలో కర్రను మరోకర్రకు అతికేటప్పుడు పల్లి ఏర్పడుతుంది. ఇది అమరం వైపుండదు. వలను నీటిలో వేసేటప్పుడు గానీ, తీసేటప్పుడు గాని వల తగులుకోకుండా వేసిన గొడుగు చువ్వ (కో. 54; తె. 19).

చిక్కుమూల్గ: ఉ. సిక్కుమూల్గ: విసురొలలో చిక్కగా అల్లిన కన్నులభాగం పేరు (తె. 1).

చిగురు: బ. సిగుర్లు. 1. గోడ చిగురు (జాలరుల టోపి). గోడ పైభాగం. 2. వల అల్లేటప్పుడు ఇంకళ్ళు అల్లిన తర్వాత గుర్తుగా పెట్టే ఒక చిహ్నం (కో. 50; తె. 9, 23, 31).

చింకం: ఉ. సింకం, సింగం: చినిగిపోయిన వలను వేటలో దొరికిన చేపలు వేసుకునేందుకు సంచివలె తయారుచేస్తారు (కో. 39, 45, 47; తె. 6).

చింకాలపీత: నల్లటి గుల్లమీద తెల్లటి మచ్చలున్న ఒకరకం ఎండ్రకాయ (కో. 50).

చింకి: ఉ. సింకి; పర్యా. సిడదాయె, సింపురు: వల చిరిగిన భాగం (కో. 53).

చింకి అయిపోయింది: చినిగిన వలను బాగుచేయటం (కో. 53).

చింకికట్టు: చినిగిన వలకళ్ళను మరమ్మత్తు చేయటం (కో. 34).

చింకిజెల్ల: సింకిజెల్ల; పర్యా. చూ. తెల్లజెల్ల; చూ. జెల్ల: చింతజెల్ల, తెల్లజెల్ల, తొగడం, నల్లజెల్లలు ఒకే జాతిచేపలు. తలపై సన్నని చర్మం. మూతి చివరనుండి పైదౌడ పెద్దదిగా ఉంటుంది. ఒక జత పైదౌడకు, రెండు జతలు కింది దౌడలకు మొత్తం 6 మీసాలుంటాయి. 7 మెత్తని ముళ్ళు, పక్క రెక్కముల్లు బలంగానూ, ముళ్ళు కలిగి ఉంటుంది. తోక రెక్క చీలి ఉంటుంది. జానకుపైన పొడ వుంటుంది. జగ్గలకాడ రెండు ముళ్ళుంటాయి. తోక రెండుగ చీలి ఉంటుంది. నీలిరంగులో ఉంటాయి. బరువు ఒక వీశెనుండి రెండు వీశెల వరకు ఉంటుంది. పథ్యాని కుపయోగిస్తారు. (కో. 36, 40, 50, 51).

చింకి తెగుట: వల చిరిగిపోవుట (కో. 34).

చింగారు వలలు: గుండ్రని వలలు (తె. 1).

చింగిడి రొయ్య: ముల్లు రొయ్యకు మారుపేరు (కో. 50).

చింగిరి: పర్యా. ఇంగిలీకం: దాదాపు ఒక అడుగు పొడవు మూడు నాల్గు అంగుళాల వెడల్పులో ఉండే చేప. మూతి సన్నగా ఉంటుంది. చెంపలకు రెండు ముళ్ళు, వెన్నుకు ఒక ముల్లు ఉంటాయి. మార్పు తోక. పొట్టుంటుంది. ప్రాంత వాతావరణాన్నిబట్టి, నీటి తీరునుబట్టి పసుపు, నలుపు, ఎరుపు రంగుల్లో లభిస్తాయి. చిన్నగా ఉన్నప్పుడు మాత్రం ఎరుపు రంగులో ఉంటుంది. చెంపల ముళ్ళుతాకినట్లయితే తేలు కుట్టినంత నొప్పి కలుగుతుంది (తె. 13, 14).

చిటక: రూ. చిట్క: విసురొల చేతాడుకు చివరవేసిన ఉంగరంలాంటి గుండ్రనిపుడి. వలను నీటిలో విసిరేటప్పుడు దీన్ని వేలుకు చుట్టుకుంటారు. అపుడు వల నీటిలోనికి జారకుండా ఉంటుంది (తె. 6).

చిటామావు: టెంకాయ (లేక) వెదురు పుల్లలతో నిర్మిస్తారు. చేపల పట్టేందు కుపయోగించే పరికర మిది. నీటిలో పెట్టి చిక్కిన చేపల వెలుపలికి తీసి మరలా వేస్తారు. దీని ఆకారం దీర్ఘచతురంగా ఉంటుంది (కో. 27); (చూ. చి. 60).

చిటారి: చిటికెన వేలు దూరేటంత కన్ను. బొటారివల కంటె చిన్నది. కండె జాతివల. దీని కన్నులు చిటికెన వేలు దూరే పరిమాణంలో ఉంటాయి. చిటారివల అంటే చిన్నవల అని అర్థం. ఆకారంలో 'బొటారి' వలవలె ఉంటుంది చెరువులో వల వదలి నీటిని చెల్లాచెదురు చేస్తారు. చేపలు తాకిడికి భయపడిపోయి ఈ వలలో పడతాయి. వలనుండి బయట పడేందుకు తన్నుకుంటాయి. అపుడు వల మడతపడి చిక్కుకుని పోతాయి (రా. 4, 6-9, 13, 17, 18-23).

చిటికె: ఉ. చిటిక, చిట్క, చిక్కె: విసురోల చేతాడు చివర ఉన్న గుండ్రని ముడి. ఉంగరంవలె ఉంటుంది. దీన్ని వేలికి తగిల్చుకొని వల విసురు తారు. అపుడు వల నీటిలోనికి జారి పడదు. చిటికెను సందెవేళ నీటిలో వేస్తారు. చేపలు ఉంటే చిటికెను కొడతాయి. అక్కడ చేపలు ఉంది లేనిదీ దీనివల్ల తెలుస్తుంది (తె. 9, 23, 26; రా. 21).

చిటిబొటారి: కండెలోల జాతివల. ఇది అన్నిటికంటె చిన్నవల. అర్జులు, చిన్న బుడ్డపక్కలు పడతాయి (రా. 24).

చిటిబొటి నేలాయంవల: కండె జాతివల, కన్ను పరిమాణం బొటనవేలు దూరేటంత ఉంటుంది (రా. 25).

చిట్క: రూ. చూ. చిటక (తె. 6).

చిట్ట: ఉ. చిటా: వలలో చేరుకట్లు వెంబడి ఉన్న కన్ను. వల కన్నుకంటె పెద్దది (కో. 52).

చిట్టారు: రూ. చూ. చిటారి (రా. 20).

చిట్టికప్ప: కొంచెం తెల్లగా ఉండే చిన్నరకం కప్ప. చెరువులలో, గుంటలలో ఉంటుంది. చిన్నచిన్న నీటి పురుగులు దీని ఆహారం (రా. 14).

చిట్టిగుల్ల: తెల్లగా ఉండే చిన్నరకం గుల్లలు. సముద్రపు ఒడ్డు ఇసుకలో పడి ఉంటాయి (కో. 16).

చిట్టిజెల్ల: ఉ. సిట్టిజెల్ల: జెల్లజాతిచాప. 2 అంగుళాల పొడవు. మూతికి రెండు, చెంపలకు రెండు రంపం లాంటి ముళ్ళుంటాయి. వెన్నున ఒక ముల్లుంటుంది. మీసాలుంటాయి. కత్తెరతోక, పొలుసు ఉండదు. తెలుపురంగు చేప (తె. 13, 23).

చిట్టిపరద: చేపలు తినే తెలుపురంగు పిట్ట (కో. 27).

చిట్టిబలిజీలు: రూ. చూ. శెట్టి బలిజీలు (కో. 42).

చిట్టి ఈత: ఈత చెట్లలో ఒక రకం. ఈ చిట్టిఈత పుల్లలతో తడికెలు చేపలుపట్టే సాధనాలు తయారు చేస్తారు. ఇవి తమిళనాడు రాష్ట్రంలోని కాంచిపురంలో ఎక్కువగా లభిస్తాయి (రా. 2).

చిట్టివల: కుంటోల జాతివల. వలమధ్యలో కణుపులు (కొయ్యలు) ఉంటాయి. వీటివల్ల వల కుప్పపడదు. తెరచుకున్నట్లు ఉంటుంది. రెండు పక్కల రెండు పెద్దకర్రలుంటాయి. వీటిని ఇద్దరు మనుష్యులుపట్టి వలను నీటిలో లాగితే చేపలు పడతాయి (తె. 41).

చిట్టె: వల నూలుకొలత ప్రమాణపదం (తె. 3).

చిడత: గాలానికి మొదట్లో తాడుకట్టేచోట బిళ్ళగా ఉండే భాగం (కో. 22; తె. 39).

చిడుం: ఒక రకం చేప. దీనినే భగవంతుని చేప అంటారు (కో. 47).

చితుక: ఒక రకం చేప. అంగుళం పొడవుండే రొయ్య. మీసాలుంటాయి, తింటారు. దీనిని ఆకు మళ్ళకు ఎరువుగా వేస్తారు. ఇది ఆకుమళ్ళ తెగుళ్ళకు బాగా పని చేస్తుంది (కో. 30).

చిత్తకార్తె: ఉ. సిత్తకారిత: కార్తెలలో ఇదొకటి. ఈ కార్తెలో చేపలు ఎక్కువగా దొరుకుతాయి (రా. 33).

చిత్తడాయులు: ఇవి చిత్తకార్తెలో విరివిగా పడ తాయి. చిన్న సైజులోనే ఉంటాయి. 2½ లేక 3 అంగుళాల పొడవుంటాయి. 1 అంగుళం వెడల్పుం టాయి. చిన్న చేపలలో ఇవి రుచిగా ఉంటాయి. మార్కెటులో వీటికి గిరాకి హెచ్చు. నలుపు, తెలుపు రంగులలో ఉంటాయి (కో. 25).

చిత్తడి: మూడు నాలుగురోజులపాటు ఎడతెరిపిలేని వర్షంకురిస్తే చిత్తడి అంటారు (రా. 18).

చిత్తమెరుగు: తూర్పున పొడిచి పడమటి అస్తమించే పెద్ద నక్షత్రం (కో. 16).

చిత్తర: ఉ. సిత్తర, చిత్ర, సిత్ర; బ. చిత్తర్లు; రూ. చిత్తరి, చిత్రి; చూ. వాల్గ, మొయ్య, బొచ్చె, మూర పొడవుంటుంది. వెడల్పుంటుంది. బుడ్డమూతి, వెన్నుమీద మూడువేళ్ళవెడల్పున ఈక ఉంటుంది. తోక నాలుగువేళ్ళ వెడల్పున ఉంటుంది. బరువు 6 శేర్లు బరువుంటుంది. మూతి కొంచెం పొడవుగా ఉంటుంది. మొత్తంమీద చేప గుండ్రంగాఉంటుంది. పొట్టు ఉంటుంది. చేప తెల్లరంగులో ఉంటుంది.

అక్కడక్కడా నల్లమచ్చలుంటాయి. కళ్ళు ఎర్రగా ఉంటాయి. రేగడిమట్టి తింటుంది. దీని తలలో కొవ్వుపదార్థం ఉంటుంది. మంచి రుచి. బలమైన ఆహారం, వీటిని వలలతో, గాలాలతో పడతారు. మబ్బుపట్టి ఉరుము ఉరిమే సమయాల్లో కొత్తనీటికి ఎదురుగాను ఆడచేప మగచేపకలిసి తిరుగుతుంటాయి. ఆడుచేప గుడ్లుపెడుతుంది. మగచేప జనన ద్రవం విడుస్తుంది. ఈ జననద్రవం గుడ్డును తాకగానే పిల్ల ఏర్పడుతుంది. చేపపిల్లలు స్వతంత్రంగా పెరుగుతాయి. ఈ చేపలు పిల్లలను పెంచవు (కో. 46; తె. 31, 32, 39, 40; రా. 9, 18, 21, 22, 24-26; 34); జన్యరూపాలు: ఎర్ర—, కాకి—, తెల్ల—, నల్ల—, పూల—.

చిత్తరి: రూ. చూ. చిత్తర (రా. 9).

చిత్తరువల: చిత్తర చేపలు పడేకచ్చువల. దీని కన్ను పరిమాణం 2 అంగుళాలు ఉంటుంది (తె. 34).

చిత్తరుగాలం: చిత్తర చేపలు పట్టేగాలం (తె. 34).

చిత్తరొయ్య: దీనినే కందిరొయ్య అనిగూడ అంటారు. 1 అంగుళం నుంచి 1½ అంగుళం వరకు పొడవు పెరుగుతుంది. రెండు మీసాలుంటాయి. దీనికి రెండు కాళ్ళుంటాయి (కో. 51).

చిత్ర: రూ. చూ. చిత్తర (తె. 23, 40, 41; రా. 24).

చిత్తారివల: ఉ. చిత్తారువల, సిత్తారువల: పొడవు 50, 60 మూరలు ఉంటుంది. కండెలోల జాతివల. చెరువులో నీటిమీద వదలి చేపలను బెదిరిస్తే అవి వచ్చి వలకన్నులలో తగుల్కొంటాయి. నీళ్ళలోతు ఎక్కువగా ఉంటే సొరకాయ బుర్రలపై వేస్తారు. ఈడుపోల జాతికి చెందిన వల మట్టి పూసలు అడుగున, బెండ్లు పైన కడతారు (రా. 20, 21, 23).

చిత్తి: ఉ. సిత్తి; రూ. చిత్తె: వలలో పడిన చేపలను తీసేందుకు వల ఆఖరి భాగంలో అల్లేది (కో. 8; తె. 33).

చిత్తిరాయి: ఉ. సిత్తిరాయి: చిన్నతల, పంగతోక కలిగి గూబల దగ్గర రెండు రెక్కలుంటాయి. పసుపురంగులో ఉంటుంది. నీటిలో అన్ని ప్రదేశాలలో దొరుకుతుంది (కో. 22).

చిత్రివల: ఉ. సిత్రివల; సిత్రాల; పర్యా.చూ. చిన్నవల: ఒకరమైన వల. వలలలో చిన్నది. ఇది తూములో దిగి పట్టటానికి ఉపయోగించే వల. ఇది ముందు 3 మూళ్ళ పొడవు, వెనుక 6 మూళ్ళ వెడల్పు ఉంటుంది. చివర చిత్తుంటుంది. దీనికి చిన్న చిన్న కలలుంటాయి. వలఖరీదు రూ. 30 లు, రూ. 50 లు ఉంటుంది. దీనికి అడ్డుగా 7 భాగాలు కడతారు మొదటి భాగం నుంచి రంధ్రాలు పెడతారు. మొదటి భాగంలో చేపలు పడి క్రమంగా అడుగు చిత్రిలోనికి రాగానే పైకితీసేస్తారు. వరదకు తూముల వద్ద ఈ వలతో చేపలు పడతారు (కో. 8).

చిత్రిక: రూ. చూ. చిత్రికర్ర (కో. 4, 53).

చిత్రికర్ర: రూ. చిత్రిక: పడవ చెక్కలను చెక్కి, నునుపు చేయటానికి ఉపయోగించే పరికరం. దీనిని కొయ్యపై పెట్టి అటు ఇటూ రుద్దితే ఆ రాపిడికి హెచ్చు తగ్గులుపోయి చెక్క నునుపుగా వస్తుంది (కో. 37).

చిత్రికార: చూ. కార: కారజాతి చేప. మచ్చలు మచ్చలుగా ఉంటుంది. బొడ్డుదగ్గర ముల్లు గాలంవలె ఉంటుంది. ఆ ముల్లు వలకు తగులుకుంటుంది (కో. 53).

చిత్రిగుల్ల: ఉ. సిత్రిగుల్ల; పర్యా. చూ. చిత్రిక: చెక్కను నునుపు చేసే సాధనం. దీని అడుగుభాగాన ఉన్న ఇనుప ముక్క కత్తిలాగ ఉండి చెక్కను హెచ్చుతగ్గులు లేకుండా సరి చేస్తుంది (కో. 37).

చిత్రిగుల్ల నోరు: చిత్రగుల్ల అడుగుభాగం (కో. 37).

చిత్రుపుల్ల: పర్యా. తోపుడు. చెక్కను నునుపు చేసే సాధనం. దీని అడుగుభాగాన ఉన్న ఇనుంముక్క కత్తివలె ఉండి చెక్కను హెచ్చు తగ్గులు లేకుండా సరి చేస్తుంది (కో. 16).

చిదిమి: ఉ. సిదిమి; రూ. చూ. చిదుం (కో. 38, 45).

చిదిమికార: చూ. కార; రూ. చూ. సుదుంకార (కో. 45).

చిదుం: ఉ. సిదుం; రూ. చిదిమి, సుదివి, సుదుము; పర్యా. మెత్తని చేప. తెలుపురంగు. పొట్టి చేప. 4 అంగుళాల పొడవు ఉంటుంది. వెడల్పు 2 అంగుళాలుంటుంది. మెత్తని చేప. మూతి చిన్నదిగా, సన్నగా ఉంటుంది. పొలుసుండదు. గరుకు శరీరం (కో. 14, 45).

చిద్రిం: ప్లాస్టిక్ బంతిలో తాడు దూర్చటానికి అనువుగా ఏర్పరచబడిన ఉంగరం వంటి భాగం (తె. 12).

చిన అప్పం: చేతితో తీసిన సన్నని కాలువ (కో. 40).

చిన కర్రలు: ఉ. సినకర్రలు: కర్రలోలలో 'పయ్యోల' కు అడ్డుగా వేసిన చిన్న కర్రలు (కో. 22).

చినపుశాల: పుష్యమి నక్షత్రం (తె. 38).

చినరొయ్య: ఉ. సినరెయ్య: అంతా పెద్దరొయ్యవలె ఉంటుంది. ఒక అంగుళం పొడవు మాత్రమే ఉంటుంది (కో. 40).

చినాలమ్మ: జాలర్ల దేవత (కో. 34).

చినుకులు: ఉ. చినుకులు: వానజల్లు; సన్నగా కురిసే వర్షం (రా. 17, 18).

చిన్న ఆకురాయి: పర్యా. చమురు ఆకురాయి: ఆకురాయి జాతికి చెందిన చేప. సన్నగా నాలుగు అంగుళాల పొడవున ఎరుపురంగులో ఉంటుంది. కొవ్వు ఎక్కువ (కో. 16).

చిన్నకట్టెలు: కదిరొల్లల్లో వలపైభాగాన్ని తేల్చటానికి కట్టే చిన్న చిన్న దుంగలు (కో. 45).

చిన్న కప్ప: ఎర్రగా ఉండే చిన్నరకం కప్ప. నీటి గుంటల్లో ఉంటుంది (కో. 3).

చిన్నకర్ర మెలిక: చిన్నకర్రకు తాడుకు పయ్యోలలో వేసిన ముడి (కో. 22).

చిన్నకళ్లు: కదిరొల్లల్లో వలపైభాగాన్ని, కిందిభాగాన్ని కలుపుతూ ఉండే ఇసుక దూరనంతటి చిన్న కళ్ళు గల భాగం (కో. 45).

చిన్నకవ్వళ్లు: ఉ. సిన్నకవ్వాలు: సుమారు జానెడు పొడవుంటుంది. పసుపు రంగులో ఉండే కవ్వళ్ల జాతి చేప. దీని నోరు చిన్నది, మంచి రుచిగల చేప. ఇరగొలలో పడతాయి (కో. 38, 44, 45, 47, 49).

చిన్న కురుమేను: చూ. కురుమేని: వేలు పొడవుండి తెల్లగా ఉండే కురుమేని ఆకారపు చేప (కో. 3).

చిన్నకొయ్య: పరమాను కిందపడకుండా ఆపే ఆధారపు కొయ్య (కో. 16).

చిన్నకొడిపె: సిన్నకొడిపె, సిన్నగొడిపె: రెండునుంచి రెండున్నర అంగుళాల పొడవుండే ఈ చేప రంగు నల్లగా, పొట్టకింద తెల్లగా ఉంటుంది. ఇది తిక్క కొడిపె కన్న లావు తక్కువగా ఉంటుంది. దీని మూతి కురుచగ, సన్నగా రెండు మీసాలు కలిగి ఉంటుంది. తోక చీలి ఉంటుంది. చిన్న పొలుసుంటుంది (తె. 18, 24, 27).

చిన్నగవ్వలు: ఉ. సిన్నగవ్వలు: పైన చిప్ప ఉంటుంది. లోపల పురుగుంటుంది. పురుగు పెద్దదైతే చిప్పనుంచి పురుగు వెలుపలికి వస్తుంది (రా. 33).

చిన్నగాలం: ఉ. సిన్నగేలం, సన్నగాలం; పర్యా. ఆటగాలం, ఎర్రగాలం, బుడ్డగాలం, రేజర్‌గాలం: పొడవైన సన్నటి వెదురు కర్రకు సన్నటి నూలు తాటినికట్టి దానికి గాలం కగతారు. కర్రనుంచి దాదాపు అరగజం దూరంలో తాడుకు బెండు కడతారు. చేప పడగానే బెండు మునుగుతుంది. చేపను తీసుకుని బుట్టలో వేసుకుంటారు. అన్నిరకాల చేపలు పడతాయి. (తె. 22, 24, 26, 39).

చిన్నగూడ: ఉ. సిన్నగూడ: గూడలలో చిన్నది. మొత్తం 7 కట్లు. వెల్తిపుల్లలు, జల్‌తో కడతారు. నారతో కట్లు కడతారు. గుండు మధ్యకు ఐదోకట్టు వస్తుంది, నాల్గోకట్టు వద్దగూడ తాడు ప్రారంభమవుతుంది. ఈ గూడలో ఆసు (చేపలు పోయే మార్గం) ఉంటుంది. ఆసు దగ్గరలో తాడు ఉండను ఉంచుతారు. చేపలు తౌడు తినేందుకు వచ్చి దానిలో చిక్కుతాయి. కొబ్బరి పుల్లలతోగూడ నిర్మిస్తారు. దీని గుండ్లు ఊడల సెరకొయ్యలతో చేస్తారు. దీనిలో కొడిపెలు, చిన్న పరకలు పడతాయి (తె. 14).

చిన్నగొరస: గాలానికి పడుతుంది. గొరసజాతి చేపల కంటే భిన్నంగా ఉంటుంది. ఎరుపు రంగులో ఉంటుంది. పొలుసు ఎక్కువగా ఉంటుంది (కో. 53).

చిన్నచెక్క: పడవ అంచునుండి మూడో చెక్క. అన్నింటికంటే కింద ఉంటుంది (కో. 5).

చిన్నచెరుకు: పెద్ద చెరుకువలెనే ఉంటుంది. చిన్నది. పొడవు అరడుగు, ఎత్తు రెండంగుళాలు. తెలుపు రంగులో ఉంటుంది. పొట్టుండదు (తె. 12).

చిన్న చెరువు: ఉ. సిన్న సెరువు: సంద్యాలలో చేప లుండే ఒక చెరువు (రా. 34).

చిన్న చేపలు: ఉ. సిన్నసేపలు: పెద్ద చేపలకు ఆహారంగా ఉపయోగపడే చేప పిల్లలు (కో. 42, 50; రా. 14).

చిన్నజెలగ: జలగలలో చిన్నది (కో. 33).

చిన్నజెల్ల: ఉ. సిన్న జెల్ల; పర్యా. చూ. ఎర్రజెల్ల: రెండంగుళాలు పొడవు, వేలంత వెడల్పు ఉంటుంది. పొలుసుండదు. చిన్న మట్ట తోక, గుండ్రని మూతి. మూడు ముళ్లుంటాయి. ఎరుపు, తెలుపు రంగులలో ఉంటుంది. జెల్లజాతి చేప. (కో. 15; తె. 19).

చిన్నటేకి: ఉ. సిన్నటేకి, సిన్నటేకు, చిన్నటేకు: టేకిజాతి చేప. నలుపురంగులో ఉంటుంది. రెండు రెక్కలు గద్దకువలె వెడల్పుగా ఉంటాయి. తోక సన్నగా, పొడవుగా బెత్తంవలె ఉంటుంది. పులి మచ్చలుంటాయి. బురద. కూర్లొయ్య, నల్లులు మొ॥ దీని ఆహారం. నోరు కిందిభాగాన, ముక్కు పైభాగాన ఉంటాయి. ముక్కుముందు కళ్లుంటాయి

(కో. 46).

చిన్నతండీలు: రవాణా పడవలో చుక్కాని దగ్గర ఉండే తాడు (కో. 38).

చిన్న తెప్ప: చేపలు పట్టటానికి ఉపకరించే సాధనం. దీనిలో ఒక్కరే వెళ్ళి వేటాడుతారు (కో. 45).

చిన్న దామెర: చిన్నచేపలుపట్టే దామెరతాడు గాలం. నడుం లోతునీళ్ళలో, మోకాలి లోతునీళ్ళలో, బొడ్డు లోతునీళ్ళలో ఉపయోగించి చేపలు పడతారు. బుడ్డపరక చేపలను ఎరలుగా గుచ్చుతారు (తె. 14).

చిన్న నది: పర్యా. చూ. ఏరు: మూసీనది (తె. 31).

చిన్న నావ: చిన్నసైజు నావ. చేపలు పట్టటానికి, ప్రయాణానికి పనికి వస్తుంది (కో. 31).

చిన్న నెత్తళ్లు: చూ. నెత్తళ్ళు. నెత్తళ్ళు జాతి చేప (కో. 38, 46).

చిన్న పట్టిడి: ఆడవాళ్ళు మెడలో ధరించే ఆభరణం (కో. 42).

చిన్న పడవ: కాలవల్లోనూ, నదుల్లోనూ వాడే చిన్న పడవ (కో. 31).

చిన్న పరక: ఉ. సిన్నపర్క, సిన్నవర్క: నడుమ కొద్దిగా వెడల్పుగా, తోక సన్నగా, మూతి గుండ్రంగా ఉండి వేలెడు పొడవు ఉండే తెలుపు రంగు చేప. పొలుసు కలిగిఉంటుంది. మెట్టతోక రెండేళ్ళ వెడల్పున ఉంటుంది. బాలింతలకు వీటిని తింటే పాలుపడతాయి (తె. 9, 22).

చిన్న పరిగ: ఉ. చిన్నిపరిగె, సిన్నిపరిగె, సిన్నపరిగ, సిన్నిపరిగ; పర్యా. చేదు పరిగ: దీనినే చేదు పరిగ అనికూడా అంటారు. దీనినుంచి కొవ్వుతీసి కాచి దీపాలను వెలిగించుకుంటారు. దీనినుండి నల్లటి నూనె వస్తుంది. చేపలకు వీటిని ఎరగా వాడుతారు (కో. 4, 27).

చిన్నపరిసె: ఉ. సిన్నపర్సె, సిన్నపరిసె, సిన్న పార్సి; రూ. చిన్నపడ్సె; పర్యా. ముప్పెచ్చులు: విసురొలలో మచ్చెపు కండ్రల తరువాతిభాగం. మచ్చెపు కండ్రలు కుప్ప, (కుప్ప అంటే రెండు వరుసలు వస్తుంది) మూడోవరుసగట్టి ఒక కండ్ర గట్టి ఒక పెచ్చేయ్యాలి. తరువాత మూడు కండ్రల కొక పెచ్చేయ్యాలి. అట్లా 10 కండ్రలకు పెచ్చేస్తే 30 కండ్రలకు 40 పెచ్చులు అవుతాయి. తరువాత ఒక వరుసగట్టి కడపటి రెండు కండ్రలు గట్టి ఒక పెచ్చేసి దాని తర్వాత నాలుగు కండ్రల కొకటి వేయాలి. మరలా ఆ వరుసమీద పది కండ్రలు పెచ్చవుతాయి. మరొక్క వరుసగట్టి మరలా 3 కండ్రలు కట్టాలి. మరలా పెచ్చెయ్యాలి. తరువాత 5 కండ్రలకొక పెచ్చెయ్యాలి. చివరకు 10 కండ్రలు పెచ్చులిస్తాయి. మొత్తం 60 కండ్రలు అవుతాయి. పైన ముప్పయి కింద అరవై కండ్రలతో చిన్నపరిసె అవుతుంది. ఇంతవరకు ఒకచేచుట్టు ఉంటుంది (తె. 9, 10, 12, 15, 17-21, 23, 25).

చిన్నపాసూలు: 'కొనదోనె'లో చివరన వెనుకవైపు ఉన్న కొయ్య దిమ్మలలో చిన్నదిమ్మ (కో. 31).

చిన్నపిల్ల: ఉ. సిన్నపిల్ల; పడవ పెద్దపిల్లి అనే పడవ చెక్కపైన ఉండే ఒక చెక్క. పొడవు 7 మూర లుంటుంది. వెడల్పు తక్కువ ఉంటుంది (కో. 50).

చిన్నపురుగులు: చేపల ఆహారం (కో. 17, 18).

చిన్నపొరవ: చూ. పొరవ: పొరవజాతి చేప. చిన్నది. వెన్నుగోధుమ రంగు. పక్కల తెల్లగా ఉంటుంది. తోక సన్నం. పొల్సుంటుంది (కో. 49, 54).

చిన్నబడిక్ర: చిన్న తెడ్డుకుండే పొడవైన కొయ్య కాము (కో. 37).

చిన్నబాడిత: రూ. చిన్నబాడిద: చెక్కలను చెక్కే చిన్నరకం బాడిస (కో. 9, 54).

చిన్నబాడిద: రూ. రూ. చిన్నబాడిత (కో. 54).

చిన్నబాడిది: పర్యా. చేబాడిద: ఒక మనిషి చేతితో ఉపయోగించే చిన్న బాడిదను చేబాడిత అంటారు. దీనితో తెప్ప, దోనె చెక్కల నరుకుతారు. ఇనుముతో చేస్తారు (కో. 9, 47, 54).

చిన్నబుట్టి: వెదురు పుల్లలతో అల్లిన చిన్నబుట్ట. అందులో తూకంరాళ్ళు ఉంచుకుంటారు (రా. 13).

చిన్నబెండ్ల చెరుగు: ఉ. సిన్నంబెడ్ల సెరుగు; రూ. చూ. సన్నబెండ్ల చెరుగు (రా. 28).

చిన్నబోటు: ఉ. సిన్నబోటు: చేపలు పట్టేందుకు ఉపయోగించే చిన్నపడవ (కో. 45).

చిన్నముక్క సొర: చూ. సొర; సొరజాతి చేప. ముక్కు జానెడు పొడవుంటుంది. చేప నల్లగా ఉంటుంది (కో. 45).

చిన్నముల్లు: చేప శరీరంలో వెన్నుముల్లుకు పక్కల ఉన్న చిన్నముల్లులు. ఇవి చాలా ఉంటాయి (కో. 50).

చిన్నముల్లుగాలం: పర్యా. కొక్కు: దామెర గాలానికి కట్టిన మరొక గాలాన్ని చిన్నముల్లు గాలం అంటారు (తె. 11).

చిన్నమూలకోనుచుక్క: తెల్లవారుజామున నక్షత్రం వెంట ఉండే చిన్న నక్షత్రం (రా. 9).

చిన్నమొయ్య్య: ఉ. సిన్నమొయ్య్య: సుమారు మూరెడు పొడవున ఉండే ఈ చేప మూతి సన్నగా బాణం లాగా ఉంటుంది. మూతి పంది మూతిని పోలి ఉంటుంది. తోక చీలి ఉంటుంది. వెన్నున ఒక ఈక, బొత్తకింద రెండు ఈకలు ఉంటాయి (తె. 27).

చిన్నరవాతి: చెక్కల ఖాళీల నుండి పడవలోనికి నీరు రాకుండా చెక్కలమధ్య తాడు అమర్చే ఇనుప పరికరం. ఉలివలె ఉంటుంది దీని మొన మొద్దుగా ఉంటుంది (కో. 38; రా. 12); (చూ. చి. 14).

చిన్నరొయ్య్య: ఉ. సిన్నరెయ్య. ఒక అంగుళం పొడవున, పది చిన్నపొడవాటి కాళ్ళు, మూతికి రెండు వైపులా మీసాలు కల్గిన చిన్నరొయ్య్య. తెల్లగా ఉంటుంది. ఎండబెడితే ఎర్రగా మారుతూ ఉంటుంది. పొట్టు, తోక ఉండవు. వెన్ను గట్టిగా ఉంటుంది (తె. 13, 14, 16, 22, 26–28).

చిన్నల్లెక్క: చేపలను విడివిడిగా అమ్మటం (తె. 10).

చిన్నవంజరం: ఉ. సిన్నొంజరం, సీనాంవంజరం: తెలుపురంగులో మూరపొడవున ఉండే ఈ చేపకు నోటిలో పళ్ళుంటాయి. రెండు కళ్ళు, తోకకు పైన, కింద రెక్కలుంటాయి. తల వద్ద రెండు రెక్కలూ వెన్నుపురి పైన ఒక రెక్క ఉంటుంది. శరీరంపైన చుక్కలుంటాయి (కో. 45).

చిన్నవంజరాలగాలం: ఉ. సిన్నొంజరాల గాలం. ఇదొక రకమైన గాలం. ఈ గాలంతో చిన్నచిన్న వంజరాలు పడతారు (కో. 45).

చిన్నవరునవల: ఉ. పినర్నొల, సిన్నరునొల: పర్యా. ఏడు చుట్లొల: ఈ వలకు 20 నెంబరు నూలుగానీ, 30 నెంబరు నూలుగానీ 6 పోగులు తాల్చి వల అల్లుతారు. ఈవలలోని చేతాడుకు, నిర్దాళ్ళకు, కుర్దాళ్ళకు 10 నెంబరు నూలు వాడుతారు. ఈ వలకు 12 నిర్దాళ్ళు, 36 కుర్దాళ్ళు ఉంటాయి. మూడు కన్నులకొక ఇనుప ఊచ వేస్తారు. పై నాలుగు చుట్ల భాగాన్ని ఆయపొల అనీ, కింది 3 చుట్ల భాగాన్ని అడుగొల అనీ అంటారు. దీని కన్నులు బొటనవేలు పట్టే ప్రమాణంలో ఉంటాయి. మొదటి చుట్టుకు 30 కళ్ళు, ఇట్లా రెట్టింపు పెరుగుతూ ఉంటాయి. కింద పూస బోసి చుట్టు కడతారు. పెద్ద చేపలు, బొమ్మెచేపలు, వాల్గలు, పూజేపలు. చిత్తలు, బొచ్చెలు, కన్నులు, మొయ్యలు, పెదరొయ్యలు, మార్పు, పాపెర, మోసుల, కొర్రమట్ట మొదలైన చేపలు పడతాయి (తె. 27–29).

చిన్నవల: ఉ. సిన్నొల; పర్యా. చిత్తొల: ఒకరకమైన వల. చిన్నది. తూములలోదిగి పట్టటానికి ఉపయోగించే వల. ఇది ముందున 3 మూరల పొడవు, వెనుక 6 మూరల వెడల్పు ఉంటుంది. చివర చిత్తుంటుంది. దీనికి చిన్నచిన్న కలలుంటాయి. ఈ వల ఖరీదు రూ. 30/–లు నుంచి 50/–లు దాకా ఉంటుంది. దీనికి అడ్డుగా 7 భాగాలు కడతారు. మొదటిభాగంనుంచి రంధ్రాలు పెడతారు. మొదటి భాగంలో చేపలుపడి క్రమంగా అడుగుచిత్తిలోకి రాగానే పైకి తీసేస్తారు. వరదకు, తూములవద్ద ఈ వలవేసి చేపలు పడతారు (కో. 15).

చిన్నవారు: పడవలో మనుష్యులు కూర్చుండి కోల లాగే అడ్డుచెక్కలు (కో. 14).

చిన్నవొగ్గిరి: కచ్చువలపైన ఉన్నట్టి చిన్న తాడు (తె. 33).

చిన్నసావళ్ళు: ఉ. సిన్నసావాడ: సావళ్ళజాతి చేపలలో చిన్నది. పళ్ళు కోరగాఉంటాయి. వెన్నుమీద ముళ్ళపురి ఉంటుంది. తోక సన్నగా ఉంటుంది (కో. 50, 54).

చిన్నారిజెల్ల: ఉ. సిన్నాజెల్ల: మూతి వెడల్పుంటుంది. జగ్గిల్లుదగ్గర రెండు ముళ్ళుంటాయి. వీపున ఒక ముల్లుంటుంది. మీసాలుంటాయి. తెలుపురంగు (తె. 21).

చిన్నారు: నావ ముందుభాగాన అడ్డంగా బిగించిన నాలుగోచెక్క (కో. 26, 85).

చిన్న ఇరగవల: ఒకరకమైన వల. దీనికి సుమారు 600 కళ్ళు ఉంటాయి. ఈ వలతో రాళ్ళమీద చేపలు పడతారు. అంటే తీరాన్నుంచి 200 నుంచి 250 గజాలలోపున పడతారు (కో. 45).

చిన్నికల్లు: వలలోని కళ్ళు. చేపలు చిక్కుకొని, వల నుంచి తప్పించుకోకుండా సహాయపడతాయి (కో. 14).

చిన్నికార: పర్యా. సిరిగార; చూ. కార: కారజాతి చేప. మూతి సన్నగా, పొడవుగా ఉంటుంది. ముళ్లుంటాయి (కో. 50).

చిన్ను: కొండవలలో తోకవెంబడిఉన్న వెడల్పుకన్ను (కో. 5).

చిన్నొంజు: చాలా నున్నగాఉండే చిన్నరకం చేప. పొలుసు ఉంటుంది. ఒకే ముల్లుఉంటుంది (కో. 33).

చింతకాయ: తెరచాపకోసం ఉపయోగించే కడెంలో ఒక భాగం. ఇది గాలంవలె ఉంటుంది, ఇనుపరింగు (కో. 22).

చింతజెల్ల: ఉ. సెంతజెల్ల, సింతజెల్ల, సింతజల్ల, చింతజల్ల: జెల్లజాతి చేప. నల్లగా ఉంటుంది. 3 ముళ్ళుండి, పొడవుగా ఉంటుంది. పొట్ట తెలుపు. జెల్ల కొంచెం ఎరుపు. సూదిమూతి. సముద్రంలో దొరుకుతుంది. మూతి వెడల్పుగా ఉండి, తలపై గరుకుగా ఉంటుంది. తలపై మధ్యభాగాన నిలువుగా ఉంటుంది. పైదొడమీద ఉండే మీసం కిందిరెక్క వరకుంటుంది. వీపురెక్క బలంగా ఉండి పళ్ళుకలిగి ఉంటుంది. పక్కరెక్క ముల్లుగూడా బలంకలిగి ఇరువైపులా రంపపు పళ్ళలాగా ఉంటుంది. తోక రెక్క బాగా చీలిఉంటుంది. వీపుమీద సీసపురంగు కలిగి మిగిలిన శరీరమంతా తెల్లగానూ, పక్కరెక్క కిందిరెక్క నల్లగానూ, వీపురెక్కపై నల్లనిమచ్చలు కలిగిఉంటుంది (కో. 39, 44, 45, 49, 50).

చింతపువ్వుగెండ: ఉ. సింతపువ్వుగెండ; చూ. గెండ: గెండజాతి చేప. పొట్టుంటుంది (తె. 13).

చింతలచెరువు: చేపలు లభించే ఒక చెరువు (తె. 11).

చింతాకు కవల: పర్యా. చూ. సొక్కవల; చూ. కవ్వళ్ళు: కవ్వళ్ళు జాతిచేపలలో చిన్నచేప. సుమారు జానెడు పొడవున, మూడువేళ్ళ వెడల్పున ఉంటుంది. తోక పొట్టిగా ఉండి, వెన్నున ఒక ముల్లు, మూడు రెక్కలు కలిగి ఉంటుంది (కో. 45).

చింతాకుగడ్డి: కొడిమె పైభాగాన్ని కప్పేగడ్డి. చేపలు తప్పించుకోకుండా దీనితో కొడిమె పైరంధ్రం కప్పేస్తారు (తె. 33).

చింతాకుపొరవ: చూ. పొరవ: పొరవజాతి చేప (కో. 39).

చింతాకుమదురు: ఉ. సింతాకుమదురు; పర్యా. పొట్టుమదురు; చూ. మదురు: మదురుజాతి చేప. తెల్లగా ఉంటుంది. పొట్టుమదురుకు మారుపేరు (కో. 36).

చింతాకువల: రూ. చింతాకొల: దీనిని ముగ్గురు మనుష్యులులాగుతూ వెడతారు. పొడవు 60 బార లుంటుంది. పెద్దనడిపి వలలో కవ్వళ్ళకన్న కొంచెం పెద్దవి పడతాయి. 50 నెంబరు నూలు 3 పురులు బెట్టి యీ వల అల్లుతారు. చుట్టుతాడు 6 నెంబరు నూలు 4 పురులుబెట్టి తయారు చేస్తారు. ఎద్దాడులో గోరుతాడుకు కొబ్బరితాడును 4 పురులుబెట్టి తయారుచేస్తారు. వలను ముంచటానికి కిందరాళ్ళు, వలను తేల్చటానికిపైన టిల్లకట్లు, కత్తిమందు కట్లు కడతారు. దీనికి 700 కన్నులుంటాయి. దీని కన్ను చేతి బొటనవేలు పట్టే పరిమాణంలో ఉంటుంది (కో. 46).

చింతాకువల: ఉ. సిన్తాకొల: వద్దొలజాతి వల. ఆకారంలో 'వద్దొల' వలె ఉంటుంది. 50 బారలు పొడవుంటుంది. పెద్ద కళ్ళుంటాయి. వలకు కింద రాళ్లు కడతారు. పైన బెండ్లు కడతారు. (కో. 45, 47).

చిందాడ: ఉ. సిందాడ: నీటిమొక్క. మంచి నీటిలో పెరుగుతుంది (తె. 6).

చిందిరపుటేకి: ఉ. సిందిరపుటేకి: టేకిజాతి చేప. 4 గజాల పొడవుంటుంది. తెలుపురంగు. వీపు ఎరుపు రంగులో ఉంటుంది. వెన్నుపై ముళ్లుంటాయి. తోక మీద రెండు ముళ్లుంటాయి. నెత్తిపై ముక్కుం టుంది. రుచిగల చేప (కో. 39, 45).

చిప్ప: తాబేలుపైన కవచంలాగా ఉండే పొలుసు. ఇది శత్రువులనుండి తాబేలు ఆత్మరక్షణ చేసుకోవటానికి ఉపయోగపడుతుంది. వైద్యులు ఈ చిప్ప భస్మాన్ని కొన్ని మందులు చేయటానికి ఉపయోగిస్తారు (రా. 18).

చిప్పగవ్వ: పైన ఆకుపచ్చరంగు, లోపలివైపు తెల్లని రంగు కల్గి చాలా బరువుగా ఉండే ఒకరకం గుల్ల. గుల్లలోపల పురుగుంటుంది. సముద్రంలో ఉంటుంది. (కో. 23).

చిప్పగుల్ల: తెల్లని రంగులో చాలా వెడల్పుగా చొప్పలాగా ఉండే ఒకరకం గుల్ల (కో. 12).

చిప్పటేకి: ఉ. సిప్టేకి, చిప్టేకి: ½ జానపొడవున ఉండే ఒక చిన్నచేప. ఒకేరకమైన వెడల్పు ఉంటుంది. మీసాలుండవు. పొట్టుంటుంది. వెన్నుమీద రంపం లాంటి ముళ్ళుంటాయి. కింద, పైన రెక్కలుంటాయి. తోకముందు రెక్కలుంటాయి. ఎలుక చెవుల్లాంటి చెవులుంటాయి. ఇవి బురదగట్లలో ఉంటాయి. పొలాలలో నీరు ఇంకిపోతే గట్ల బొరియల్లో చేరుకుంటాయి (తె. 11, 30).

చిప్పలరాయి: సముద్రంలో పలకలుగా ఉండే రెండు రాళ్ళు (కో. 47).

చిప్పవల: కొంటొల జాతివల. అటూ ఇటూ రెండు పెద్దకర్ర లుంటాయి. మధ్య చిన్నకర్ర లుంటాయి. పెద్ద కర్రల పట్టుకుని అటూ ఇటూ ఇద్దరు మనుష్యులు లాగితే రొయ్యలు పడతాయి.

చింప: పర్యా. చింపు: చేపలు కొరికినందువలనగానీ, రాళ్ళకుగానీ, ముల్లలకుగానీ తగులుకొని చినిగిన వల

భాగాన్ని చింప అంటారు (కో. 7).

చింపిరివల కత్తి: వలను మరమ్మత్తు చేసేటప్పుడు ఉపయోగించే సాధనాలలో ఇదొకటి. ఇనుపకత్తి (కో. 36).

చింపు: పర్యా. చింప: వలను, చేపలు కొరికినందు వల్లగాని, వల నీటిలోని రాళ్ళకు, పుల్లలకు తగులు కొనిగాని చినిగిన వల భాగాన్ని చింపు అంటారు (కో. 12, 29, 36, 56).

చింపుకట్టు: వల చినిగినచోట అతుకులు వేసి మరమ్మత్తు చేయటాన్నే చింపుకట్టు అంటారు (కో. 29, 36, 52; రా. 4, 13, 15).

చింపుకపోవు: ఉ. సింపకపోవు: చేప వలకన్నును తెంచి పారిపోవటం (తె. 18).

చిరవర: ఒకరకం చేప. తెలుపు. పొట్టుండదు. కింద, మీద ముళ్ళుంటాయి (తె. 23).

చిరుత: 1. వెదురుకర్ర. దీనిమధ్యకు వలకు కలిపి చిరుతతాడు కడతారు. ఈ కర్ర సహాయంతో వలను త్వరగా చుట్టగలుగుతారు. వల చిక్కుపడకుండా చుట్టటానికి వీలుపడుతుంది. 2. దోనె వెనుకభాగం. సన్నగా ఉంటుంది (కో. 16, 23, 26).

చిరుతకట్టె: ఉ. సిట్టకట్టె, తెప్పకొయ్యల రెంటిని కలిపికట్టే కట్టె (తె. 6).

చిరుత కర్రలు: పడవను కరగటతాళ్ళతో లాగటానికి వీలుగా ఆ తాళ్ళకుకట్టే కర్రలు. ఈ కర్రలను తాళ్ళుకట్టి కర్రలు భుజానవేసికొని లాగుతారు (కో. 17).

చిరుతతాడు: చిరుతకు, వలకు కలిపికట్టిన కొబ్బరి తాడు (కో. 23).

చిరునాగ: ఉ. సిరునాగ: చిన్నకెరటం (కో. 43).

చిరుమడంగు: ఉ. సిరుమడంగు: సన్నకళ్ళకు దెబ్బ తగులకుండా ఒంగోరుపక్కనేఉన్న పెద్ద కన్నులు. కొన్నిచోట్ల ఎల్లడి అంటారు (కో. 1).

చిరుమాను: ఉ. సిరిమాను, ఇదొక కొయ్య. తెప్పల మేకులు మొదలైనవానిని దీనితో చేస్తారు (తె. 40).

చిలకట్లు: వలకు, వలగుండుకు కలిపి బిగించిన దారపు కట్లను చిలకట్లు అంటారు. ఎత్తుదొల, సింగితాలలో వాడుతారు (రా. 18).

చిలప: ఉ. సిలప; పర్యా. చూ. ఎలుం: రెండుచివరలూ పంగలుగా ఉండేటట్లుగా తయారుచేయబడిన సాధనం. వల అల్లటానికి వాడే పరికరాలలో ఇదొకటి. వల మరమ్మత్తుకూడా (వల కన్నులు చినిగిపోతే తిరిగి అల్లటాలలో) వాడుతారు. వల అల్లకంలో ఇది సూదిలాగా ఉపయోగపడుతుంది. రెండువైపులా పళ్ళుంటాయి. వ్యవసాయదారు లుపయోగించే 'పురికొలు'వలె ఉంటుంది. దీనిని తయారుచేయటానికి రాగి, ఇనుములనేగాక కొయ్యనుగూడా వాడుతారు (కో. 4, 26, 52; తె. 4).

చిలవల: ఉ. సిలవం; పర్యా. కింపల: కిలవల మారు పేరు. 25 బారల పొడవు. పైకంగు, కిందికంగు ఉంటాయి. 22 బారల వెడల్పు, 3 వేళ్ళ వెడల్పు కన్ను ఉంటుంది. మదురు, ఆకురాయి, వంజరం, మాగచేపలు పడతాయి (కో. 36).

చిలుకచేకి: ఉ. సిలుకచేకి, చిలకచేకి, చిలకచేకు, సింపచేకి, సిలకచేకు. చేకిజాతి చేప చిలకవలె పచ్చనిరంగులో ఉంటుంది. తోకన ప్రమాదాన్ని కలిగించే ముళ్ళు, వెన్నునముల్లూ ఉంటాయి (కో. 42).

చిలుకమూతి చేప: మూతి చిలుకవలె ఉండే సముద్రపు చేప (కో. 44).

చిలుకమూతి తాబేలు: పర్యా. గొడుగు తాబేలు: సన్నమూతి, నాలుగు రెక్కలు, నాలుగు కాళ్ళు కల్గి పచ్చరంగులో సముద్రంలో దొరికే పెద్దరకం తాబేలు. తింటారు. మంచిరుచిగలది (కో. 45, 49).

చిలుప: సముద్రం నుంచి స్వతస్సిద్ధంగా కాలువగా వచ్చే నీళ్ళు (కో. 34).

చిలుం: దగ్గరగా పేర్చిపెట్టబడిన పడవలోని సరుకు (కో. 50).

చిలువ: ఉ. సిలవ; బ. చిలవాలు; రూ. చిలవ; పర్యా. బుడ్డకోళ్ళు: చేపలు తినే పక్షి. నల్లగా, బాతులాగా ఉంటుంది. ఎరుపు, నలుపు రంగుల్లో ఉంటాయి. కొన్ని ముదురు నీలం, ఎరుపు కలిసిన రంగుల్లో ఎత్తుగా ఉంటాయి. మెడ, ముక్కు పొడవుగా ఉంటాయి. మూతి ఎర్రగా ఉంటుంది. కోళ్ళ కంటె చిన్నవిగా, నీటి పట్టున ఉంటాయి. నీళ్ళలో బుడకొడుతూ నీటిలో తిరుగాడుతూ చేపల్ని పట్టి తింటుంది (కో. 15, 18, 22, 42).

చిల్ల: ఉ. చిల, సిల్ల; రూ. సిల్లాయ్, చిల్లాయ్, చిల్లాయి: 1.వల బెండ్లుగా జపాన్‌తుమ్మ కొయ్యవాడుతారు. విరివిగా అన్నిచోట్లా కనబడే ముళ్ళచెట్టు. తెల్లటి ముళ్లు ఉంటాయి. తుమ్మచెట్టువలె ఉంటుంది. దీని చెక్క తేలిక. 2. గాలం పదునైన వంకర భాగం. కోసుగా ఉంటుంది. ఇచ్చటనే ఎరగుచ్చుతారు. 3. గాలం పైపుకు సూదిగా ఉన్నభాగం, 4. గాలం కట్టెపైన

పంగలుగా చీలి ఉన్న భాగం. దారం పూసి పోకుండా ఉండేందుకు దీన్ని అమర్చుతారు (కో. 16, 39, 45; తె. 6, 14, 16, 21).

చిల్లకట్టె: వలను నీటిపై తేల్చేసాధనం (కో. 5).

చిల్లకార: చూ. కార; కారజాతి చేప (కో. 46).

చిల్లతాళ్ళు: ఉ. సిల్లతాళ్ల: విసురొవలలో చేదాడుకు అతికిన తీపి తాళ్ళవలెనే వలలో వల ఒక్కొక్క తీపి తాడుకు మూడేసి చిన్నచిన్న తాళ్లు అతుకబడి ఉంటాయి. ఆ చిన్నతాళ్ళకే చిల్లతాళ్ళని పేరు (కో. 21).

చిల్లనెత్తలి: ఉ. చిల్నెత్తలి, సిల్నెత్తలి, సిల్లనెత్తలి; చూ, నెత్తలి; నెత్తళ్ళజాతి చేప (కో. 39).

చిల్లపీత: పర్యా. చూ. కుడపరాయి: కాళ్ళను, గిట్టలను కల్గి నల్లగా ఉంటుంది. చిల్లకంప చెట్ల మీద ఉంటుంది. ఆకారంలో చిన్నది (కో, 16).

చిల్లబెండు: చిల్లచెట్టుకొయ్య. దీనికొయ్యను ముక్కలుగా చేసి వల తేలేందుకు, వలపైన కడతారు (కో. 16).

చిల్లాయ్: రూ. చూ. చిల్ల (కో. 49).

చిల్లాయి: రూ. చూ. చిల్ల (కో. 49, 54).

చిల్లెంగార: చూ. కార. కారజాతికి చెందిన చేప (కో. 39).

చివర: వల అల్లటానికి ఉపయోగించే బద్దలో సూదిగా ఉండే భాగం (తె. 29).

చివరగుడ్డ: వల మొదటి భాగం (కో. 33).

చివరిచేతులబల్ల: దీనితో వల పెద్ద కన్నుల పరిమాణాన్ని నిర్ణయిస్తారు. ఈ చిల్ల పరిమాణంలో ఉండే వలకన్ను ఆ పరిమాణంలో ఉంటుంది (కో. 14).

చివరిచేయి: ఇరగోల చివరిభాగం (కో. 14).

చివరిరాయి: పరుపుతాడు గాలానికి చివర బరువు కోసం కట్టినరాయి (తె. 41).

చివరిగుబ్బాం: వలలో ఒక భాగం. తొండొలచుట్టు వలెనే వలలో ఇదొక ప్రదేశం (కో. 12).

చివరిభాగం: ముట్టు తోపెలలో వల చివరిభాగం (తె. 29)

చివ్వకట్టె: దీని సహాయంతో చేపలు పట్టేవారు ఎంత లోతుకైనా వెళ్ళవచ్చు. ఇది వెదురుగెడ. దీని పొడవు 7 అడుగులు ఉంటుంది. దీనితో పోటు వేసుకుంటూ వెళతారు (రా. 14, 22).

చీకటి: ఉ. సీకిటి, సీకటి; పర్యా. కన్నెకొరావు: చీకటి వేళలో చేపలు బాగా పడతాయి. జాలరులు చేపల వేట నుంచి తిరిగి వచ్చే సమయం (కో. 6, 45, 47; తె. 5, 7-19, 22-29, 37, 38).

చీకటివల: ఒక తెప్పకు ఈ వలను రాత్రిపూట కడతారు. సొర చేపలు ఎక్కువగా ఈ వలలో పడతాయి. ఈ వలను ముఖ్యంగా రాత్రివేళలు వాడుతారు కాబట్టి చీకటివల (కో. 5).

చీకస్రొర: రూ. చూ. సీకస్రొర (కో. 45).

చీకిడం: పర్యా. చూ. సీకొక్కడం: శరీరం చాలా సన్నగా ఉంటుంది. 1½" నుండి 2½"ల వరకు పొడవు కలిగి ఆకారంలో బొమ్మిడాయిని పోలి ఉంటుంది (కో. 51).

చీకిడాయిలు: 2 అంగుళాలు పొడవుంటాయి (కో. 29).

చీకిదత్తు: చిన్న చేపలను తింటాయి (తె. 40).

చీకిలు: తెరచాపకొయ్యకు చాపకు కట్టే తాళ్ళు (కో. 38).

చీకు: చేప వలలో చిక్కుకొనుట (తె. 35).

చీమదుత్త: చూ. జెల్ల: దాదాపు 5 మూళ్ళ వరకు పొడవుండే నల్లటిచేప. రాతిజెల్ల చేపలక్షణాలు కలిగి ఉంటుంది (కో. 9, 22).

చీకుమట్ట: పర్యా. దొగ్గె (ఉర్దూ); గజం నుంచి రెండు గజాల వరకు పొడవు పెరుగుతుంది. మూతి వెడల్పుగాను, పొట్టిగాను ఉంటుంది. మూతి వద్ద వెనుకకు తిరిగి రెండు ముళ్లుంటాయి. పండ్లు రంపం వలె ఉంటాయి. తోక పంగగా ఉంటుంది. నెత్తిన రంధ్రం ఉంటుంది. చెంపల వద్ద రెండికలుంటాయి. కడుపు పసుపురంగులో ఉంటుంది. పొట్టుండదు. గుండ్రంగా ఉంటుంది. కన్ను చిన్నది, కట్లుకట్లు ఉంటాయి (తె. 13, 14).

చీకులు: గెడకు, ఎల్లడికి కలిపి కట్టిన దారపు కట్లు (కో. 49).

చీకొక్కడం: పర్యా. చీకిడం: శరీరం చాలా సన్నంగా ఉంటుంది. 1½" నుండి 2½" వరకు పొడవు. ఆకారం బొమ్మిడాయిని పోలి ఉంటుంది (కో. 51).

చీడవ: పర్యా. పార్కి: పొడవు రెండు అడుగులుంటుంది. వెడల్పు 10 అంగుళాల దాకా ఉంటుంది. మూతికి, వెన్నీకకు మధ్యన లావుగా ఉంటుంది. ఉర్దూలో చెక్‌మన్ అంటారు. 5, 10 కిలోల బరువుంటుంది. పొట్టుండదు. తెలుపు, ఎరుపు రంగులలో ఉంటుంది. కింది పెదవి నిక్కబొడుచుకొని పైకి ఉంటుంది. ఈకలు నారింజ రంగులో ఉంటాయి. తోక పంగచీలి ఉంటుంది (తె. 13); జన్యరూపాలు: బొక్క—, మంచి—.

చీడువాజెల్ల: చూ. జెల్ల: వాలగ ముల్లు పొడవుండదు. దీని ముల్లు పొడవుండదు. రంపం ఉండదు. తెలుపు రంగులో ఉంటుంది. ఆరు అడుగుల పొడవుంటుంది దాదాపు 25 కిలోల బరువు తూగుతుంది (తె. 23).

చీద: తెలుపు చేప. చాలా పొడవు, వెడల్పులు కలిగి ఉంటుంది (కో. 45).

చీపురుచేకి: ఉ. సీపురుచేకి, సీపిరిచేకి, చీపురుచేకు, చీపిరిచేకు, సీపురుచేకు, సీపిరిచేకు; చూ. చేకి: చేకిజాతి చేప. నలుపు. గద్దకున్నట్లు రెండురెక్కలు వెడల్పుగా ఉంటాయి. తోక సన్నగా, పొడవుగా బెత్తంవలె ఉంటుంది. పులిమచ్చలుంటాయి. బురద, కూర్రొయ్య, నల్లులను తింటుంది. నోరు కింది భాగాన, ముక్కుమీదిభాగాన ఉంటుంది. ముక్కుముందు కళ్ళుంటాయి (కో. 46).

చీమకదురు: ఉ. సీమకదురు, సీమకదిరి: తెలుపు లేక పచ్చరంగులో రెండుగజాలపొడవుదాకా పెరిగే కదురుజాతి చేప. కడుపు కిందిభాగం తెల్లగా ఉంటుంది. మూతి సన్నగాఉండి, పైభాగం పొడవుగానూ, కిందిభాగం పొట్టిగానూ ఉంటుంది. తోక చివరిభాగం పంగలకర్రవలె చీలి ఒకభాగం పొడవుగానూ, రెండోభాగం పొట్టిగానూ ఉంటుంది (కో. 39).

చీమకేసికెల్తుంది: పడవ తెరకు ఎదురుగా గాలి తగులటం (కో. 34).

చీమంటిగాలం: అరోనెంబరు గాలం అని కూడా అంటారు. దీనికి వాగ, జెల్ల, సొర, చేకి మొ॥ చేపలు పడతాయి (కో. 15).

చీమాల ఎండ్రకాయ: రూ. చూ. సివాల్ ఎండ్రకాయ (కో. 11).

చీమిడిముక్కు: పర్యా. అటుకొయ్య: ఇరగోలలో పడే చందవజాతి చేప. వెన్నున రెక్క, అడుగున రెక్క, పక్కలు రెక్కలుంటాయి. చిన్న మూతి. పొట్టితోక. పొల్సుండదు. మాంసం మెత్తన. చాలా వెడల్పుగాఉంటుంది. చందవలన్నింటిలోకి మంచి రుచిగల చేప. గోధుమరంగు. తెలుపు, ఎరుపు రంగుల్లో ఉంటుంది (కో. 54).

చీమిడిచీద: ఉ. సీమిడిసీద: నల్లగా ఉంటుంది. తోక పంగలుగా చీలిఉంటుంది. 12 నుండి 15 అంగుళాలు వెడల్పుంటుంది. వెన్నున ఒక ముల్లుంటుంది. చేప బంకగా ఉంటుంది. తల సొల్లుగా ఉంటుంది (కో. 14, 16).

చీరమేను: చూ. కొర్రమేనుజాతి చేపలు (కో. 33).

చిరికలుచేయు: ఎండబెట్టటంకోసం చేపలను ముక్కలుగా కోయటం (తె. 12).

చీరు: రూ. చీరు: పర్యా. చీల్చు; చూ. సేరు 1. బెండలుగాని, మావులుగాని పట్టుకునేందుకు పైనఉన్న పట్టుతాడు. నారతాడు 2. ఉప్పులో ఊరవేయటానికీ, ఎండలో ఎండబెట్టటానికీ ముందుగా చేపలను కోయటం (కో. 26, 42; తె. 11, 31).

చీరుట: ఎండబెట్టేముందు చేపలను కోయటం (తె.1).

చీర్ణం: ఒకరకం ఉలి. కొయ్యలను చీల్చటానికి ఉపయోగించే పరికరం (కో. 53).

చీల(లు): ఎదురుముక్కతోచేసిన మేకు. వీటితో తెప్ప కొయ్యలను బిగిస్తారు. తెప్పలో అవసరం వచ్చిన చోట వేయబడిన చెక్కమేకు (కో. 38, 39, 45, 50, 53, 54; తె. 38).

చీలకర్ర: తెప్పకొయ్యల బిగించే మేకు 'కాసిం' కర్రతో చేస్తారు (కో. 47).

చీలపట్టు: చూ. రొయ్య: రొయ్యలలో చాలా చిన్న రొయ్య (కో. 36).

చీలపాంబు: చుక్కలుంటాయి. సన్నగా ఉంటుంది. తోక సన్నం. మూతి చిన్నది. కరవదు. దీనికి కళ్ళు మసకగా ఉంటాయి. సముద్రంలో ఉంటుంది. చాలాపొడవు. దాదాపు 2 బారలుంటుంది. (కో. 5).

చీలపేకీ ఉలి: దీనిని ఇనుముతో చేస్తారు. పంగలుగా పైభాగం చీలి ఉంటుంది. తెప్పచీలలు పీకుతారు (కో. 47).

చీలపేడు: తెప్పకొయ్యలు బిగించే కొయ్యమేకులు (కో. 39).

చీలరొయ్య: తెల్లగా ఉంటుంది. మీసాలుంటాయి. ముల్లుంటుంది (కో. 29, 52).

చీలిక: పర్యా. చూ. పిల్లకాలువ: రెండు పెద్దకాలువలను కలిపే చిన్నకాలువ (కో. 9).

చీల్చు: పర్యా. చూ. చీరు²: ఉప్పులో ఊరవేయటానికీ, ఎండలో ఎండబెట్టటానికీ ముందుగా చేపలను కోయటం (కో. 38; తె. 35).

చుక్క: ఉ. సుక్క; చూ. కోమకారీ: మూతి, తోక సన్నగా ఉంటాయి. పొట్టభాగం వెడల్పుగా ఉంటుంది. తెలుపురంగు చేప 1½' ఉంటుంది (కో. 16, 22, 45; రా. 13).

చుక్కకార: ఉ. సుక్కకార, సుక్కగార: మూడేళ్ళ వెడల్పున తెల్లగా ఉండే గుండ్రని పెద్దచేప. గూబలు, పళ్ళుంటాయి (కో. 38, 46, 54,).

చుక్కజెల్ల: ఉ. సుక్కజెల్ల; చూ. జెల్ల: నల్లగా

ఉంటుంది. తోక చీలి ఉంటుంది. ½ జానెడు పొడవు ఉంటుంది. అన్నివైపులా రెక్కలుంటాయి. మూడు ముళ్ళు మూడు పక్కల్లో ఉంటాయి. వెన్నుమీద మీసాలుంటాయి. మూతి వద్ద సన్నగా ఉండి, కడుపు దగ్గర నుంచి తోక వరకు వెడల్పుంటుంది (తె. 11).

చుక్కదూరింది: చుక్కపొడిచిన గంటకు తెల్లవారటం (కో. 53).

చుక్కనాయి: ఉ. సుక్కనాయి: చుక్క జాతిచేప. నడినెత్తిమీది చుక్క. కొంచెం నలుపు రంగులో ఉంటుంది (రా. 18).

చుక్కపక్కెలు: ఉ. సుక్క పక్కెలు: చుక్కజాతి చేప (తె. 40).

చుక్కపరక: ఉ. సుక్కవర్క, సుక్క పర్క; పర్యా. చూ. ఎర్రపరక: ఈ చేపలు తింటే బాలింతలకు పాలు పడతాయి. ఎర్రగా వంటిమీద ఎర్రటి పొలుసు కలిగిన పరకజాతి చేప. సుమారు అంగుళం పొడవు ఉంటుంది. తోక పంగల కర్ర లాగా ఉంటుంది. దీన్ని చుక్కపరక అంటారు (కో. 22).

చుక్కపీత: రూ. చుక్కలపీత: చెట్ల మీదకు గూడా పాకుతుంది. దీన్నే తిక్కపీత అంటారు (కో. 36,49).

చుక్కప్పళి ఉ. సుక్కప్పళి; మనిషి లావున ఉండే చేప. ఎరుపురంగు. వెన్నుమీద, తోకమీద రెండు నల్లని మచ్చలుంటాయి. తోకపొట్టి, నోరు వెడల్పు వెన్నున ఒక ముల్లుంటుంది. 3 రెక్కలుంటాయి (కో. 45).

చుక్కబద్ద: ఉ. సుక్కబద్ద: నీటిమట్టాన్ని తెలియజేసే కొలబద్ద. అణింమూకుకు ఉంటుంది (కో. 34).

చుక్కబొడిచింది: పర్యా. మాపిటిబంటె; రాత్రి 2 గంటలసమయం (తె. 25).

చుక్కం: ఉ. సుక్కం. తెప్ప వెనుకభాగం (కో. 10).

చుక్కయ్యప్పళి: ఉ. సుక్కయ్యప్పళి; రూ. చూ. చుక్కప్పళి (కో. 39).

చుక్కలకార్ల: చిన్నచుక్కలు శరీరంపై నల్లగా ఉంటాయి. చేప తెలుపురంగులోఉంటుంది. పొలుసుంటుంది. సముద్రపుచేప, చిన్నది (కో. 38).

చుక్కలటేకి: పర్యా. చూ. పులిటేకి; చూ. టేకి: ఒకరకం టేకిజాతిచేప. శరీరం ఆకుపచ్చరంగులో ఉంటుంది. శరీరంపై పెద్దపులి మచ్చలవంటి పెద్ద తెల్లని, నల్లని మచ్చలుంటాయి. కడుపుభాగంలో మచ్చలుండవు, వెన్నుపై ముళ్ళుంటాయి (కో.38).

చుక్కలతాబేలు: ఉ. సుక్కల్తాంబేలు, సుక్కల్తాబేలు: ఈ తాబేలు వీపుపై చుక్కలుంటాయి. మాంసం వాసనఉంటుంది (తె. 21).

చుక్కలతిరికి: ఉ. సుక్కలతిరికి: చాలా పెద్ద చేప. చుక్కలుంటాయి. తోకపొడవు. నోరు చిన్నది. రెండుముళ్ళు తోకనఉంటాయి. చేప ఎరుపురంగులో ఉంటుంది (కో. 5).

చుక్కలపీత: రూ. చూ. చుక్కపీత (కో. 49).

చుక్కలబొంత: ఉ. సుక్కలబొంత; చూ. బొంతు: బొంతుజాతికిచెందిన యీ రకం పెద్దచేపలు నల్లగా ఉంటాయి. శరీరంమీద నల్లటి, పచ్చటి మచ్చలుంటాయి. నోరు వెడల్పు. పళ్ళుంటాయి. వెన్ను ముల్లుంటుంది. తోకచివర వెడల్పు. మాంసం మెత్తన (కో. 45).

చుక్కలు: నక్షత్రాలు. సముద్రంమీద చేపలవేటకు వెళ్ళేటప్పుడు నక్షత్రాలను కొండగుర్తుగా చూసుకుంటూవెళ్ళి, అదేగుర్తువెంట తిరిగివస్తారు (కో.38).

చుక్కవంజరం: ఉ. సుక్కొంజరం; చూ. వంజరం: శరీరంపైన చుక్కఉంటుంది (కో. 38).

చుక్కాణి: రూ. సుంకాణి, సుంకాని: 1. చుక్కాణి ఆధారంతో పడవ ఎటుపోవలెననుకుంటే అటువైపు పోవటానికి తిప్పుకుంటారు 2. తెప్పదిశ మార్చే చుక్కాని (కో. 9).

చుక్కాణిబావు: ఉ. సుక్కానిబావు: చుక్కానిని తిప్పటానికి వీలుగా దాని తలపై ఒక రంధ్రంచేసి, దానిలో బిగించిన మూడుగజాల పొడవైన మద్దికర్ర (కో. 35).

చుక్కాని: రూ. చుక్కాణి, సుంకాణి, సుంకాని: పడవ దిశనుమార్చే సాధనం. పడవకు వెనుక అవరం భాగంలో అమర్చుతారు. కొయ్యతో తయారుచేస్తారు (కో. 13, 17, 19, 23; తె. 40).

చుక్కానికట్టు: ఉ. సుక్కానికట్టు: 1. చుక్కాని పెద్ద కర్రకువేసే తాడుకట్టు. (కో. 34, 37). 2. చుక్కానికి వేసిన ఇనుపకట్టు (కో. 16, 22); 3. చుక్కానికి, పడవకు కలిపివేసిన కొయ్యముక్క (కో. 3).

చుక్కానిచట్టం: తట్టుపలక, వాలపలక మొదలైన చుక్కానీ భాగాలను కలిపే చట్రం (కో. 3, 5).

చుక్కానితడక: ఉ. సుక్కానితడక: చుక్కాని అడుగుభాగం. ఈ భాగం వెడల్పుగా ఉండి నీళ్ళలో ఉంటుంది. పైన చుక్కాని బావుకర్ర పట్టి తిప్పితే ఈ చట్రం కదలి నీటినికోసి పడవ దిశను మార్చటానికనుకూలిస్తుంది (కో. 31).

చుక్కానితలుపు: నీటిలో ఉండే చుక్కాని వెడల్పు

కొయ్య భాగం (కో. 3).

చుక్కానితివ్వు: పడవ పోయే దిక్కును మార్చటం (కో. 22).

చుక్కానితెడ్డు: ఉ. సుక్కానితెడ్డు: పడవను తిప్పటానికి వీలుగా వెనుకభాగంలో అమర్చిన తెడ్డు వంచే భాగం (కో. 26, 31, 35).

చుక్కానిపిడి: ఉ. సుక్కానిపిడి; చుక్కానికి పడవకు కలిపి అతికిన కొయ్య (కో. 22).

చుక్కానిబల్ల: ఉ. సుక్కానిబల్ల: రొయ్యగర్ర; తెప్పలో చుక్కాని ఏర్పరచటాని కుపయోగించే భాగం (కో. 39).

చుక్కానిబావ: రూ. చూ. చుక్కానిబావు (కో. 22).

చుక్కానిబావు: ఉ. సుక్కానిబావు; రూ. సుక్కానిబావ: చుక్కానికి తగిలించిన కొయ్య. దీన్ని పట్టి తిప్పితే చుక్కాని ఎటు కావాలంటే అటు తిరుగుతుంది (కో. 17, 22, 34).

చుక్కానిబుర్ర: ఉ. సుక్కానికి అడుగున అంటే నీటిలో ఉండే వెడల్పుకొయ్య. బావుకొయ్య పట్టి తిప్పితే ఇది తిరిగి నీటినికోసి పడవ దిశను మార్చటాని కనుకూలిస్తుంది (కో. 5, 22, 34).

చుక్కాని బుర్రమాను: ఉ. సుక్కానిబుర్రమాను: చుక్కానికి సంబంధించిన పెద్దకొయ్య. దీనికే చుక్కాని తలుపు ఉంటుంది (కో. 3).

చుక్కానిబెజ్జం: ఉ. సుక్కానిబెజ్జాం: చుక్కాని పెద్ద కొయ్యకు పైన ఉండే రంధ్రం. ఇందులో బావుకొయ్య తగిలించి చుక్కాని తిప్పుతారు (కో. 34, 37).

చుక్కానిమాను: పర్యా. చూ. చుక్కానీ పెద్దకొయ్య. దీనికే చుక్కానిచట్రం తగిలిస్తారు (కో. 22).

చుక్కానిమానుకట్టు: చుక్కానిమానుకి వేసే ఇనుప కట్టు (కో. 22).

చుక్కానిసరంగు: పడవ సరియైన మార్గంలో నడిచే ట్లుగా కళాసీలకు ఆజ్ఞనిచ్చేవాడు (కో. 41).

చుంచుముట్టెజెల్ల: ఉ. సుంచుముట్టెజెల్ల, సుంసుముట్టె జెల్ల; చూ. జెల్ల: చుంచుఎలుక ముట్టెవలె ముట్టె పొడవుగా ఉంటుంది. తోక పొడవుగా ఉంటుంది. నీలిరంగు చేప. వెన్నుమీద పక్కల ముళ్ళుంటాయి. జెల్లజాతి చేప (కో. 14).

చుంచోళ్ళు: చేపలు పట్టేవారు (తె. 19).

చుట్టపిడి: వలను ఆరవేసి ఎండిన తర్వాత చుట్టిన చుట్టను చుట్టుపిడి అంటారు (తె. 26).

చుట్ట సంబధం: ఒకరికొకరు చుట్టరికాన్ని కలుపుకునే ఆధారం (కో. 53).

చుట్టు: ఉ. సుట్టు; పర్యా. చూ. వరుస: వలలో ఒక చుట్టు. వరుసగా అల్లబడిన కన్నులు. వలకళ్ళ నిడువు (తె. 30); వలలో ఉండే భాగం. విసురొలలో ఒక భాగంతో మరొక భాగాన్ని కలుపుతూ వేసిన కుట్టు (కో. 21, 38; తె. 10, 11, 14, 15, 17, 18, 22–28, 35–37; రా. 2, 11, 22).

చుట్టుకట్లు: ముట్టుతోపెలలో వలకు వెదురుకర్రకు కలిపివేసిన ముడి (తె. 29).

చుట్టుకైవారం: నావ మొత్తం చుట్టుకొలత (తె. 41).

చుట్టుదండి: తాటాకుబుట్టచుట్టు ఉన్న అంచు (కో. 48).

చుట్టబద్ద: మావుబలంగా ఉండటానికి కట్టే బద్దలు (తె. 36).

చుట్లు: కమాగుబుట్ట మధ్యభాగంలో విభాగాల లెక్క. ఇవి బుట్టకు ఐదు చుట్లు ఉంటాయి. 2. విసురొలలో గుడ్డలు, వల భాగాలు (కో. 54; తె. 38; రా. 27).

చువ్వ: చేపలు పట్టే సాధనాలలో గాలం ఒకటి. ఈ గాలం ఒకదారానికి, ఆదారం ఒక కర్రకు కడతారు. ఆ కర్రనే చువ్వఅని కూడా అంటారు. వెదురుజాతి కర్రలు వాడుతారు (రా. 17).

చువ్వగాలం: ఉ. సువ్వగాలం, సువ్వగాలాం; రూ. సోగ్గాల; పర్యా. తాడుగాలం, రవ్వగాలం, సువ్వె దాఁవెర, రింగుగాలం: ఒకరకమైన చిన్నతరగతి గాలం. 20 నెంబరు నూలు 8 పోగులుపోసి వడికిన మూడుబారల దారాన్ని, మూడుబారల చువ్వకు కడతారు. ఈ దారానికి మధ్యలో బెండూ, చివరన గాలం కడతారు. వానపాములు, శనగపిండి ఎరగా వాడుతారు. బుడ్డపక్కెలు మొదలైన చిన్న చేపలు పడతాయి. చువ్వచేతపట్టి గాలాన్ని నీటిలో విసరుతారు. బెండు నీటిమీద తేలుతుంది. చేప పడ గానే బెండు కదులుతుంది. అది గుర్తుగా గమనించి చేపను తీసుకుంటారు. (కో. 7, 20, 22, 50; తె. 30; రా. 31, 35) (చూ. చి. 65).

చువ్వతడిక: ఉ. సువ్వతడికె: అరిగోలు లోపల వేసిన వెదురుపుల్లల తడక. పడవకు మధ్యన కూర్చు నేందుకు ఆధారం. దీనికి నీళ్ళురాకుండా అడుగున పశువు చర్మం వేస్తారు (రా 31

చువ్వదారం: ఉ. సువ్వదారం: నాటుగాలం చువ్వకు దారం కడతారు. ఈ దారం నైలాన్‌గాని లేక మామూలు నూలుదారంగాని కడతారు (రా. 18).

చువ్వదాఁవెర: ఉ. సువ్వదాఁవెర; పర్యా. చూ. చువ్వ

గాలం: ఇది ఒకరకమైన చిన్న తరగతి గాలం. 20 నెంబరు నూలు 8 పోగులుపోసి వడికిన మూడు బారల దారాన్ని మూడుబారల చువ్వకు కడతారు. ఈ దారానికి మధ్యలో బెండూ, చివరన గాలం కడతారు. వానపాములు, శనగపిండి ఎరగా వాడుతారు. బుడ్డపక్కెలు మొదలైన చిన్న చేపలు పడతాయి. చువ్వ చేతపట్టుకొని గాలాన్ని నీటిలో విసరుతారు. బెండు నీటిమీద తేలుతుంది. చేప పడగానే బెండు కదులుతుంది. అది గుర్తుగా గమనించి చేపను తీసుకుంటారు (తె. 30).

చెక్‌మన్ (ఉర్దూ): చూ. పార్సి (తె. 14).

చెకుముకిపిట్ట: ఉ. శకమున పిట్ట, జెకుముకి పిట్ట, జకమక పిట్ట, శకుముకి పిట్ట: చేపలను తినే ఒక పక్షి. పచ్చగా ఉంటుంది. మూతి వంపుగా ఉంటుంది. పిట్ట సన్నగా గవరగవరగ (లేత ఎరుపు) రంగులో ఉంటుంది. ముక్కు పొడవుగా ఉంటుంది. పైనుంచీ చేపనుచూసి తన్నుకుపోతుంది (తె. 1, 6, 10, 18).

చెక్క: ఉ. సెక్క: 1. వల అల్లేటప్పుడు నూలు చిక్కుపడకుండా ఉండేందుకై నూలుచుట్టే పలక. చెక్కతో దీన్ని చేస్తారు (కో. 43). 2. తెప్ప కొయ్య. బూరుగకొయ్య లేక బొనికకొయ్యతో చేస్తారు. 3. తెప్పలో కూర్చునేందుకు వేసిన బల్ల. దీనిపై కూర్చుని తెడ్డువేస్తారు. మామూలుగా కూర్చోవటానికి, సంచులు వేసుకోవటానికి వైల్డ్ దక్‌లో ఏర్పరుచబడిన భాగం (కో. 43; తె. 1, 31).

చెక్కబిళ్ళ: వల అల్లకంలో వాడే ఒక సాధనం (తె. 36).

చెక్కముక్క: వల అల్లకంలో వాడే ఒక చెక్క పరికరం (కో. 31; తె. 33),

చెక్కల్: వలను ఇంటివద్ద జాగ్రత్తపరచటానికి చేయబడిన పరికరం. మునగకొయ్యతో చేస్తారు. చిక్కుపడకుండా ఎలుకలు కొట్టకుండా దీనిలో జాగ్రత్త పరుస్తారు (రా. 17).

చెక్కల జాయింటు: రెండు చెక్కలను నలిపి బిగించటం (కో. 19).

చెక్కలు: పడవలో 'వరస' అనే భాగంకింద ఉన్న చెక్కలు (కో. 34).

చెక్కలి: ఉ. సెక్కిల్లు, చెక్కిల్లు; రూ. చెక్కులు; పర్యా. చూ. మొప్పలు: చేప చెంపలకింద లేక లోపలి భాగం. ఎరుపురంగులో ఉంటాయి. ఊపిరి పీల్చే అవయవం (తె. 5, 12; రా. 15).

చెక్కిళ్ళు: రూ. చూ. చెక్కులు (రా. 35).

చెక్కుడుపుల్ల: ఉ. చెకుడుపుల్ల: వలలను గుచ్చుకునే పుల్ల. వలలు చిక్కుపడకుండా ఈ పుల్లలకు కూర్చుతారు. ఇవి వలకు చివరలో తాడుకు కడతారు (రా. 16).

చెక్కులు: పర్యా. చూ. మొప్పలు: చేప చెంపల కింద లేక లోపలిభాగం. ఎరుపురంగులో ఉంటాయి. ఊపిరిపీల్చే అవయవం (రా. 6, 9, 11, 21, 22, 36).

చెక్క: 'పంగాయి' అనే దానికి కిందఉన్న వెడల్పు బల్ల. నీటిని తోసేందు కుపకరిస్తుంది (కో. 3).

చెంగలంగొరక: చూ. గొరక: గొరకజాతి చేప. నలుపురంగులో ఉంటుంది (కో. 36).

చెంగు: ఉ. సెంగు: వల చివరిభాగం. వల నాలుగు చెంగులు కలిపి నీటిలో ముంచి చేపలు పడతారు. ముఖ్యంగా నాపచాలలో ఈ పద్ధతి ఉంటుంది (కో. 17; తె. 41).

చెంగుడుపొట్ట: బాలింతరాలికి పథ్యానికి వాడే చేప (రా. 1).

చెటారి: బ. చెటార్లు: బారెడు పొడవుంటుంది. తోక సన్నం. ఆరు రెక్కలుంటాయి. మూతి వెడల్పు. వెన్నున ఒక ముల్లుంటుంది. బంద (రెక్కలుండే ప్రదేశం) వెడల్పుగా ఉంటుంది. ఇటుకరాయి రంగులో ఉంటుంది (కో. 45).

చెట్లబెరడు: ఒకరకం చెట్టు బెరడును నలగగొట్టి నీటిలో చల్లితే చేపలు చచ్చి పైకి తేలుతాయి. అపుడు వాటిని తీసుకుంటారు (కో. 41).

చెట్టి అమావాస: ప్రతి సంవత్సరం నవంబరు నెలలో వచ్చే అమావాస్య. ఆ రోజు ఓళిగలు చేసుకుంటారు. రామలింగేశ్వరస్వామిని పూజిస్తారు (రా. 29).

చెట్టు: పెద్దచేపలను చెట్లమీద ఎండవేస్తారు (తె. 16).

చెట్టుతట్టు: చెట్టు అడ్డుకొనటం (తె. 27).

చెట్టునాచు: ఒకరకం నాచుమొక్క (కో. 33).

చెడాం: కంగుబారుగా ఉండీ, కొన్ని వలలకు అతుకు వేస్తారు (కో. 38).

చెడు: ఉ. సెడి: ఇది ఒకరకం పెద్దగాలం. ఒక పొడుగాటి లాకుకర్రకు ఒక చివర నూలుతాడు గట్టి, ఆతాడు చివరగాలం కడతారు. ఒకరకం గాలానికి ఒకే గాలాన్ని కడతారు. మరోరకం గాలానికి 3 గాలాలు కడతారు. చేయిపట్టుకునే

చోట కర్రకు ఒక నూలుకండె కడతారు. ఈ కర్రకు ఎత్తెకట్టె, తీసరకమ్మ జాతి కర్రను వాడుతారు (తె. 1, 5, 7, 9, 20).

చెండు: రబ్బరుగోలలో బంతిగా ఉన్న కిందిభాగం. వలను తేల్చేందుకు ఉపయోగపడుతుంది (తె. 12–14: రా. 18).

చెత్త: నీటిలో చెత్తచేరినచోట చేపగుడ్లు పెడుతుంది. చేపలు నీటిలో ఉండే చెత్తపదార్థాలను తింటాయి (తె. 29; రా. 34).

చెత్తలకట్ట: 'కొడిమె'ను ఉపయోగించేందుకు తీసిన కాలువకు అటు – ఇటు ఉండే మట్టిగట్టు (తె. 14).

చెదరిపోవు: పగచేప విడిచిన జనన ద్రవం తగులని గుడ్లు చనిపోవటం (తె. 5).

చెన్నమ్మసూచికం: గుంపుగా ఉండే (పిల్లలకోడి) చుక్కలు (రా. 27).

చెన్నాపట్నంగాలం: కమ్మిదగ్గర వంపుగా ఉంటుంది (కో. 50).

చెందువాయి: రూ. చూ. చందువాయి Br. 303.

చెప్పల్‌మచ్చి: రూ. చూ. నచ్చువ: నచ్చువ చేప నంటారు (తె. 14).

చెప్పతట్ట: కన్నువారమే ఉంటుంది. సన్నం. పొట్టుంటుంది (తె. 25).

చెమాస్ప్రుర్కకాయ: ఒకరకం కాయ. ఈ కాయను నలుగగొట్టి పొడిని నీళ్ళలో చల్లితే చేపలు చస్తాయి. అపుడు వాటిని తీసుకుంటారు (తె. 23))

చెమికలు: ఉ. చెమ్కలు, సెమికలు; రూ. చూ. శంకలు (తె. 25, 29, 37).

చెమికిరొయ్య: గోధుమరంగులోఉండే పెద్దరొయ్య, ముల్లూ, మీసాలూ ఉంటాయి (కో. 54).

చెముడుకాడ: చెముడుచెట్టుకాడ. ఈ కాడల పొడిని నీళ్ళలోకలిపితే చేపలు చస్తాయి. అపుడు వాటిని తీసుకుంటారు (కో. 51).

చెముడురొయ్య: ఉ. సెముడురొయ్య; చెమిడీ రొయ్య; చూ. రొయ్య: దీనినే కుచ్చురొయ్య అని కూడా అంటారు. కడుపువద్ద కుచ్చుఉంటుంది. చిన్నది. ఎరుపు. మీసాలుంటాయి (కో. 45).

చెమ్కలు: రూ. చూ. శంకలు (తె. 28).

చెమ్మచేయు: నూలును తడుపుట (తె. 7).

చెమ్మిడివాళ్లు: చేపలుపట్టేవారు. వలలు అల్లేవారు (రా. 5).

చెంప: వల మరమ్మత్తులో ఉపయోగించే ఒక పరికరం, దీనికి నూలు గుచ్చుతారు (కో. 6).

చెంపలు: ఉ. చెంపులు; పర్యా. చూ. మొప్పలు: చేప చెంపలకింద లేక లోపలిభాగం. ఎరుపురంగులో ఉంటాయి. ఊపిరిపీల్చే అవయవం (తె. 5, 12).

చెంపార: చూ. పార: పారజాతికిచెందిన చేప. పసుపు తెలుపు వర్ణాలకలయికగా ఉంటుంది (కో. 6).

చెంబురావు(త.): చిన్నరొయ్య(తె.): చూ. రొయ్య. సన్నరకం. మూడు మీసాలు. కాళ్ళుఉంటాయి (కో. 5).

చెయ్యితాడు: ఉ. సెయ్యితాడు; చూ. చేత్తాడు: 1. పల్చనొల (విసురొలజాతి) తాడు. ఈ తాడు పట్టుకుని వలను నీటిలోనికి విసురుతాను. ఇది నూలుతాడు (రా. 3, 4); 2. విసురొలలో పైన పట్టుకొనిలాగే నూలుతాడు (రా. 7, 28, 31).

చెరక్: చేప లాగుతున్నపుడు వదలటానికి గాలం కర్రను పట్టుకునేచోటఉన్న దారపు ఉండ (తె. 7).

చెరగలు: ఒకరకం చేప (తె. 6).

చెరవ: రూ. చూ. చెరువు (రా. 13).

చెరివివాలగ: చూ. వాలగ: వాలగజాతి చేప. నలుపు. కప్పలను తింటుంది. 3 కిలోలవరకు బరువుంటుంది (కో. 3).

చెరిసగంరాత్రి: ఉ. సెర్సగంరాత్తిరి, సెర్సగరేత్తిరి, సెరిసగంరేత్తిరి; పర్యా. చూ. నడిజాము: అర్ధరాత్రి, పన్నెండు గంటల సమయం (తె. 15, 22, 23, 26).

చెరుకు: ఉ. సెరుకు: నూలును బాగుచేయటం (తె. 13, 14). జన్యరూపాలు: పెద్దచెరుకు, చిన్న చెరుకు (తె. 12).

చెరుగుపుల్లు: వలలకుపక్కల తాడుతో కట్టబడిన మూరెడుపుల్ల. దీనికి వలను చిక్కుపడకుండా గుచ్చుతారు (తె. 40).

చెరువు: రూ. చెరవ; పర్యా. తలాబు: నీరు నిల్వ ఉన్న విశాలమైన ప్రదేశం. కట్టవేయబడిఉంటుంది. ఈ చెరువుల్లో చేపలు ఎక్కువగా దొరుకుతాయి (కో. 4, 8, 28, 44, 51; తె. 39; రా. 21).

చెరువు ఇచ్చినది: చేరువులో చేపలు బపోవటం (రా. 5).

చెరువుకోడి: నలుపు. కాళ్ళు ఎరుపు. చెరువులలోని చేపలనుతినే ఒక పక్షి (రా. 21).

చెరువుగట్టు: చెరువునీటి ఒడ్డు. ఇచ్చట చేపలు గుడ్లు పెడతాయి (తె. 8).

చెరువు బొమ్మిడాయి: చూ. బొమ్మిడాయి: బొమ్మిడాయి రకానికి చెందిన చేప. ఇది నల్లగా,

మూతిపొడుపుగా, ముక్కుపై ముక్కువలె ఉంటాయి. తోకదగ్గర చిన్న చుక్కఉంటుంది (కో. 21).

చెరువుకిపోవు: చేపలవేటకు చెరువుకు వెళ్ళటం (తె. 6).

చెరువురొయ్య: చూ. రొయ్య: తెల్లగా సుమారు రెండంగుళాల పొడవుండే చేప (రా. 2).

చెరువుసవాలా: చెరువుల వేలంపాటలు (రా. 19).

చెర్వుకట్ట: చెరువుకుచుట్టూ ఎత్తుగాపోసిన కట్ట (తె. 18).

చెర్లొంది: చూ. నల్లమట్ట: ఒకరకం చేప (కో. 54).

చెలకవురు: ఉ. సెలకవురు: రింగువలె గుండ్రంగా తయారుచేసిన తాడు. దీనిలో తెరచాపకొయ్యను దూర్చుతారు (కో. 1, 3).

చెలగ: ఉ. సెలగ: చేపలుతినే పక్షి. నీళ్ళలో తిరుగాడుతుంది. బాతుముక్కువలె ముక్కు పొడవుగా ఉంటుంది. గోధుమరంగు. ముక్కు ఎరుపు (తె. 6, 32).

చెలగపార: పడవ మరమ్మత్తులో వాడే పరికరం (కో. 9).

చెలంకార(తె): తుల్లుచేప (తె): చేప చదరంగా ఉంటుంది. సన్నని పొలుసుంటుంది. 1 వీశె బరువుంటుంది. తెల్లనిరంగులో ఉంటుంది. తోక సన్నగా ఉంటుంది (కో. 5).

చెలమకాకి: ఉ. సెలవకాకి: చేపలుతినే ఒక పక్షి (కో. 48).

చెలిమ: చూ. చెలిమి: ఏటిఇసుకలో తీసే గుంట. ఈ చిన్న గుంటను చెలిమ అంటారు. నీరు త్వరగా ఊరుతుంది (రా. 13, 15).

చెలిమేలు: ఉ. చెల్మెలు; పర్యా. చూ. మొప్పలు: చేప చెంపలకింద లేక లోపలిభాగం. ఎరుపురంగులో ఉంటాయి. ఊపిరి పీల్చే అవయవం (తె. 33).

చెల్లకపోవుట: చేపలు అమ్ముడుపోకపోవటం (రా. 33).

చెల్కాతాడు: ఉ. సేల్కాతాడు: దమాన్‌గడకి కింద వైపు కట్టిన ఉచ్చును పోలిన తాడు. గుండ్రంగా ఉంటుంది. దీనిని దమాన్‌తాడును ముడివేస్తారు (కో. 45).

చెల్లాతమ్మ: ఒక దేవత. తడలో పట్టపువాళ్ళు ఈమెను పూజిస్తారు. తడలో ఈమెకు ఒక దేవళం ఉంది. జంతు బలిఇస్తారు. చైత్రమాసంలో ఈమెకు ఏటేటా జాతరచేస్తారు (కో. 3).

చెల్లిపోతయి: చేపల అమ్మకంలో వాడే పదం. అమ్ముడుపోతాయి అని అర్థం (తె. 1, 3; రా. 35, 36).

చెల్లుబడు: చేపలు పూర్తిగా అమ్ముడగుట (కో. 18; తె. 35).

చెవిటికొమ్మ పాతుట: కొత్త వలను నీటిలో తడిపేటప్పుడు చెరువుగట్టున ఈ కొమ్మను పాతి కోడిపిల్లను కోస్తారు. తర్వాత వలను తడుపుతారు (కో. 53).

చెవిరెక్కలు: చేపమొప్పల దగ్గర ఉండే రెక్కలు (రా. 33).

చెవుడురొయ్య: ఉ. సెవుడురొయ్య, సెవిటిరొయ్య, సెవిడిరొయ్య; పర్యా. చూ. సెంకిరొయ్య; చూ. రొయ్య: రెండు పొడవైన మీసాలుంటాయి. 1. మూతిముల్లు, ఒక తోకముల్లు ఉంటాయి. వెన్నునగుద్దు ఉంటుంది. ఎర్రగా ఉంటుంది. వేలు పొడవుంటుంది (కో. 49).

చెవులదిమ్మలు: ఉ. చెవల దిమ్మలు: ఇవి బొండలకు బిగించి ఉండే దిమ్మలు. బొండలకు పైభాగంలో ఒకటి, కిందిభాగంలో ఒకటి ఉంటాయి (కో. 35).

చెవులపాము: ఉ. సెవులబాం: ఈ చేపలు తింటే జబ్బుచేయదు (కో. 49).

చెవులపార: ఉ. సెవులపార, సెవలపార, సేవలపార, చెవలపార; చూ. పార: పారజాతికి చెందిన చేప. నాల్గు అడుగుల వెడల్పుంటుంది. నోరు చిన్నది. సన్నం. గరుకుగా ఉంటుంది. చేప తెలుపు, లేత నలుపు రంగుల్లో ఉంటుంది. పొడవైన రెక్కలు. చిన్న పొల్సుంటుంది. మెత్తని మాంసం. రుచిగల చేప. గాలం తాళ్ళతో పడతారు. ఖరీదు రూ. 6 నుంచి 7 వరకుంటుంది (కో. 39, 45).

చెవులపిల్లలు: చెవులపిల్లి (కుందేలు). జాలర్లు తీరిక సమయాలలో కుందేళ్ళను వేటాడుతారు.

చెవులరెక్క: చేపమొప్పలదగ్గరుండే రెక్క (కో. 16; తె. 33).

చెవులు: తెడ్లుపెట్టటానికుపయోగించే భాగాలు. తెడ్లు ఇచ్చటపెట్టి పుట్టిని నడుపుతారు (కో. 20).

చెవుళ్లు: చూ. చెందిగాళ్లు: చెందిగాళ్ళు చేపకు మారుపేరు (కో. 54).

చెవ్వలు: చెవ్వులు. పువ్వారం. చేప చేవులు. (కో. 42).

చేకట్టు: కొడిమెకు పైన చేతులతో పట్టుకోటానికి తనువుగా కట్టిన కట్టు (కో. 2).

చేకం: వల వెడల్పును చేకం అంటారు (రా. 34).

చేకరొయ్య: చూ. రొయ్య: నలుపురంగు, కాళ్ళుంటాయి. మీసాలుంటాయి (కో. 4).

చేకు: ఉ. సేకు, శేకు: కర్రలు చెక్కటాని కుపయోగిస్తారు. వల అల్లటంలో దీని అవసరం ఉంటుంది. ఇనుముతో చేస్తారు (కో. 40, 42; తె. 24, 28, 29).

చేకుదొడ్డెలు: పొట్టుండదు. నలుపురంగు. మూతి వెడల్పు. నెత్తిమీద కళ్ళు. వెన్నుమీద పొడవైన ఈనె ఉంటుంది. తోకకు సన్నని ముడి ఉంటుంది. మూర పొడవు ఉంటుంది (తె. 16).

చేగరి: ఎరుపురంగు గల ఒకచేప (కో. 50).

చేగళ్ళపారలు: ఉ. సేగళ్ళపార: వెన్నుమీద బొడ్డు దగ్గర ముళ్ళుంటాయి. పారజాతి చేప (కో. 54). మూరనుండి బారవరకు పొడవుంటుంది. ఎరుపు, పచ్చరంగులో ఉంటాయి. తోక పొట్టిగా ఉంటుంది. గరుకుతోక. చిన్ననోరు (కో. 45).

చేగుడ్డు: ఉ. చేగుడ్డవు: ఆడచేప గుడ్లు మగచేప జనన ద్రవం తగలకపోవటంవల్ల చనిపోవటం (తె. 12).

చేగుండు: ఊదు పైభాగంలో చేతిలో పట్టుకునే పేము అల్లికను చేగుండు అంటారు (రా. 6).

చేగూడ: రూ. చూ. చేతిగూడ (కో. 51).

చేట: 1. గాలంలో అరికట్టు, లేదా వివదాడుకట్టే ప్రదేశంలో చేటవలె ఉంటుంది. గాలంలో ఒక భాగం (కో. 40). 2. లంగరు అడుగుభాగం. ఈ భాగం ఇనుకలో కూరుకుని పడవను కదల కుండా చేస్తుంది. (కో. 22, 35, 50).

చేడిషికార్: గాలం వేట (తె. 6).

చేడు: పల్లపుప్రాంతం (కో. 26).

చేతలతాడు: ఇరగగొల పట్టుకొని లాగేతాడు.

చేతాడు: ఉ. చేత్తాడు, చేదాడు, చేద్దాడు, చాతాడు, చాత్తాడు, సేతాడు, సేత్తాడు, సేదాడు, సేద్దాడు, సాత్తాడు, సాతాడు, శేతాడు, శేదాడు, శొద్దాడు, శేత్తాడు, సాదాడు, సొద్దాడు; రూ. చెయితాడు, చేంతాడు, చేతితాడు; పర్యా. వలతాడు, చంకతాడు, మొలతాడు: పొడవైనతాడు వలను నీటిలోనికి విసరటానికి వలను నీటినుంచి లాగటానికి ఉపయోగపడుతుంది. వల విసిరేటప్పుడు చేతాడును చేతికి చుట్టుకుంటారు. అందుచేత చేతాడు అని పేరు. ఈతాడు వలలనుబట్టి ఉంటుంది. పెద్దపెద్ద వలలలో కొబ్బరి నారతాడు, చిన్న వలలలో నూలుతాడు వాడుతారు. 20 లేదా 30 నెంబరు నూలు 20 నుంచి 100 పోగులదాకా పోసి తయారు చేస్తారు. 10 నెంబరు నూలు 14 నుంచి 30 దాకా పోగులుపోసి తయారుచేస్తారు. ఒరుసొల, పురొల, పెద్దొల, సన్నొల, ఏడెల, ఎదురొన్నల, అన్కొల, పల్చటొల, అక్నొల మొదలైన వలలకు ఈ చేతాడు ఉపయోగం ఎక్కువగా ఉంటుంది (కో. 13, 18, 19, 21, 23, 24, 26, 28, 33–36, 38; తె. 1, 7, 9, 11, 12, 14, 15, 23, 25, 26, 30–32, 34, 39; రా. 2, 11–16, 21, 22, 25, 27, 32, 34, 36).

చేతాడుగాలం: ఇదొకరకం గాలం. చేతాడు అంటే పొడవైనతాడు. దాదాపు 50 బారలుంటుంది. దీనికి చివర గాలాలు ఉంటాయి. దీన్ని చేతితో పట్టుకుని గాలాన్ని నీటిలోవదలి చేపలు పడతారు (తె. 41).

చేతికట్టె: వెదురుకర్ర. ఎత్తుడొల ఉపయోగించేటప్పుడు చేపలను తోలటానికి వాడుతారు (రా. 18).

చేతిగాలం: మనిషి నీటి ఒడ్డున నిల్చొండిగాని, లేక పడవకు కట్టిగాని చేపలు పట్టేగాలం. ఇది చిన్న గాలం. దీనికి ఊచ ఉండదు (కో. 24).

చేతిగూడ: చేపలు పట్టటానికి నీరు కొద్దిగా ఉన్న చోట నీరు గట్టుమీదకు ఎగజల్లుతారు. ఈ నీటిని ఎగజల్లటానికి కుపయోగించే పరికరం గూడ. వాటిలో చేతిగూడ ఒకరకం (కో. 51).

చేతిబాడిత: దోనెను తొలచటానికి ఉపయోగపడే చిన్నబాడిత (కో. 27).

చేతిబుట్ట: చేపలు ఉంచుకునే తాటేకుబుట్ట (తె.9) (చూ. చి. 74).

చేతివల: ఉ. చేతొల. విసురువలల జాతివల. 1. పెది వల చేతులవలె ఉండే వలభాగం. ఈ భాగమే పడవకు కడతారు. కొబ్బరిపీచుతో వలను అల్లుతారు. 2. ఇరుగొలలో తెప్పకు కట్టే భాగం (కో. 5, 7).

చేతివలత్రాళ్లు: చేతులకు ఉండే తాళ్ళు. మనిషికి రెండు చేతులున్నట్లుగానే యివి రెండు వుంటాయి. వీటిని జనపనారతో చేస్తారు (కో. 43).

చేతులు: ఉ. సేతులు. ఇరుగొల చేతులు. వీని ద్వారా చేపలు మడిలోకి వెళ్తాయి. ఈ చేతులనే తెప్పలకు వీరు కట్టారు (కో. 12).

చేద: కొన్ని తావులలో చేపలు పట్టడానికి నీళ్లు ఎగజల్లడం కోసం వాడే పరికరం. దీన్ని తాటాకుతో అల్లుతారు (కో. 15, 16).

చేదుపక్కె: చిన్నగా ఉండి, ముళ్ళు అధికంగా కలిగి

వుండే పక్షిజాతి చేప (కో. 21).

చేదుపరిగ: ఉ. చేదుపరిగి, చేదుపరిగ; పర్యా. శాకిరాయి పరిగ, కొవ్వాను, చేసుపరిగ, పిత్తనపరిగ పరిగజాతికి చెందిన చేప. అంగుళం నుంచి అయిదారంగుళాల వరకు పొడవు పెరిగే తెల్లటి చేప. చిన్నపొలుసు వుంటుంది. పొట్టలో చేదు ఎక్కువగా ఉంటుంది. చాలా రుచిగా ఉంటుంది. పథ్యానికి వాడతారు. కొన్నిటికి శరీరమంతా ముళ్ళుంటాయి. జూలై ఆగస్టు నెలల్లో అధికంగా దొరుకుతాయి. గిడసవలలో పడే చేపలివి (కో. 25-28, 33-35, 54).

చేదుచేప: ఒకరకం చేప (తె. 41).

చేదుడుదారం: వలలో పైన ఉండే దారానికి కట్టిన లోపలికాడు. వలను చేదటానికి ఈ తాడు ఉపకరిస్తుంది. ఈ తాడుచేయటానికి నూలు వాడుతారు (రా. 18).

చేదుపాయ: రూ. చూ. చేదుబావి (కో. 23).

చేదుబావి: రూ. చేదుపాయ: తాటిఆకులతో చేసిన బుట్ట. పడవలో చేరిన నీళ్ళను తోడి పారబోసే పరికరం (కో. 17).

చేదుపలక: పైన నలుపు కింద తెలుపు. బారపొడవు ఉంటుంది (కో. 6).

చేనాకూనివల: సీడొల ఆకారంలో ఉంటుంది. దానికి దీనికి కళ్ళలో భేదం ఉంటుంది. సీవొల కన్ను పరిమాణం పెద్దది. సీవొల కన్ను పరిమాణం చిన్నది. సముద్రంలో రొయ్యలు పడతారు (కో. 1).

చేంతాడు: ఉ. చెంతాడు; రూ. చూ. చేంతాడు (రా. 16).

చేంతాళ్ళపాము: ఉ. సేంతాళ్ళపాము: నలుపు, 1½ బారల పొడవు, తోకసన్నం, మూతి వెడల్పుగా ఉండే చేప. సముద్రంలో ఉంటుంది. ఇది కుడితే నొప్పి ఎక్కువ (కో. 5).

చేప: చిన్నచేపలు పెద్దచేపల కాహారం. చిన్నచేపలు ప్రవాహానికి ఎదురీదుతూ గుడ్లుపెడతాయి. ఇవి పిల్లలను పెంచవు. పెద్దచేపలను పట్టటానికి చిన్నచేపలను ఎరగా వాడుతారు (కో. 19, 20, 43; తె. 3, 4, 6, 8-10, 14-16, 22, 24, 25, 28, 30, 32, 33, 35, 38).

చేప కషాయం: జబ్బుచేసిన వారికి ఇచ్చే చేపల రసం (రా. 33).

చేపగుడ్డు: చేపలు ఎక్కువగా జూన్, జూలై నెలలలో గుడ్లను నీటి అడుగుభాగంలో పెడతాయి.

చేపగుల్ల: చేప శరీరానికి బలమివ్వడు (కో. 31).

చేపచదర: మార్కెట్టులో ఎండు చేపలను ఉంచటానికి ఉపయోగించే చాప (తె. 16).

చేపచముదు: చేపనూనె రాస్తే నడుంనొప్పులు, వాతం నొప్పులు, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి (కో. 20).

చేపజోరు: చేపజాడ. నీటిలో చేపజాడను వీరు గుర్తిస్తారు (కో. 43).

చేపతోక: "ఉకె" చేప తోకను ఉకె తోక అంటారు. ఇది పొడవుగాను, పోనుపోను సన్నంగా ఉంటుంది. చాలా గరుకుగాఉండి ఇనుమునుగూడా కోయటానికి వీలవుతుంది. తోకపై ముల్లుంటుంది (కో. 15).

చేపదారం: విసురుగాలంలో చేపలు తగుల్కొనే గాలంకట్టిన తాడు. ఇది నూలుతాడు (రా. 18).

చేపనీడ: వలలో చేపలుపడిన కదలికను చేపనీడ అంటారు (కో. 18).

చేపనూనె: చేపనూనె శరీరానికి రాసుకుంటారు. తిను బండారాలలోకూడా వాడతారు (కో. 19).

చేపపుట్టుక: ఆడచేప కొత్తనీళ్ళకు జన విడుస్తుంది. మగచేప జన తొక్కుకుంటూపోతుంది. శరీరం నుండి ఇంద్రియం వదులుతుంది. ఆ గుడ్లు మగ చేపవిడిచిన ఇంద్రియం తగిలి పగిలి పిల్లలవుతాయి (కో. 18).

చేపపొడి: చేపలపొట్టును పొలాలకు ఎరువుగా వేస్తారు (రా. 33).

చేపబొంతు: చూ. బొంతు: బొంతుజాతికిచెందిన చేప (కో. 39).

చేపముక్కలు: ఎరలుగా గాలాలకుగుచ్చి వాడబడే పెద్దచేప ముక్కలు (కో. 43).

చేపరాయి: చేపకన్నులోని రాయి. కళ్ళు జబ్బుచేస్తే దీని అరగదీసి కన్నులలో పెడతారు. కళ్ళజబ్బులు తగ్గుతాయి (తె. 27).

చేపలకూర: ఈ చేపలకూర ఉడికేసమయంలో ఆవిరి పీల్చితే జలుబు, దగ్గు, పడిశెం తగ్గుతాయి (రా. 24).

చేపలకోపు: బుట్ట నిండినపుడు చేపలను చేపల కోపు అనే ఈ తాడునుగుచ్చి ఒకచోట నీళ్ళలో వేసేస్తారు. మరల ఇంటికివెళ్ళేటపుడు తీసుకొనిపోతారు. వీటికి గుర్తుగా పుల్ల నీటిపై తేలుతుంది (రా. 1).

చేపలగూడు: పర్యా. చూ. గూడు: చేపలుపట్టే సాధనాలలో ఇదొకటి. వెదురుబద్దను గట్టిగాచీరి తయారు చేస్తారు. ముందుభాగం వెడల్పుగాఉంటుంది. అంచుల గట్టికోసం పైన, కింద వెదురుబద్దలువేసి కడతారు. ఈ బద్దలే రెండువైపులా కొమ్ములవలె ఉంటాయి. వాటికిగూడ తాడును కడతారు. చెరువులలోనూ,

చిన్నచిన్న కాలువల్లోనూ అడ్డంగా గట్లుపోసి గూడ లలో ఎత్తుభాగానికి నీరు ఎగజల్లుతారు. చేపలు పల్లంలో ఉండిపోతాయి. అపుడు పల్లంలోని చేపలు పట్టుకుంటారు (తె. 7; రా. 13).

చేపలచారు: చేపలతోకాచిన చారు తాగితే పడిశెం వదులుతుంది (రా. 27).

చేపలతట్టి: చేపలను ఉంచుకొనేందుకు "వెదురు పుల్ల"లతో తయారుచేసిన పరికరం. దీనినే తట్ట అంటారు (రా. 6).

చేపలపంపకం: పట్టుకున్న చేపలను జాలరులు పంచుకోవటం. పట్టుకున్న చేపలలో సగం వల భాగం. మిగిలిన సగం వేటగాళ్ళకు (కో. 38).

చేపలపులుసు: చేపలతోపెట్టిన పులుసు. దగ్గుతో, పడిశెంతో బాధపడేవారికి వాడతారు.

చేపలబుంగ: పర్యా. చేపలబుట్ట: పట్టిన చేపలను ఉంచుకునే తాటాకుబుట్ట. చెరువులదగ్గరనుండి, ఏటి దగ్గరనుండి దీనిలో చేపలు మోసుకువస్తారు (తె.11).

చేపలబుట్ట: ఉ. సేపలబుట్టి; పర్యా. సింగలబుట్ట: చేపలువేసుకునే బుట్ట. తాటాకుబుట్ట, చెరువులదగ్గర నుండి, ఏటిదగ్గరనుండి దీనితో చేపలను మోసుకు వస్తారు (కో. 45; తె. 4-7, 35, 37; రా. 34) (చూ. చి. 13).

చేపలబుట్టి: రూ. చూ. చేపలబుట్ట (రా. 14).

చేపలవాళ్లు: రూ. చేపలోళ్ళు; చేపలుపట్టేవారు, జాల రులకంటె హెచ్చుకులం వీరిది (కో. 44, 45).

చేపలుతీసెబొక్క: 1. దీనిలో చేయిపెట్టి చేపలను వెలుపలికి తీస్తారు. 2. 'కొడమ'లో చేపలు తీసే మార్గం (రా. 1).

చేపలోళ్లు: రూ. చూ. చేపలవాళ్లు (రా. 31).

చేపసడి: చేప చప్పుడు (రా. 34).

చేపాటలు: 6 అంగుళాలు పొడవుండి తెల్లరంగులో ఉండే చేపలు. చిన్నపొట్ట ఉంటుంది (తె. 3).

చేబాడిత: రూ. చేబాడిద: ఒక మనిషి చేతిలో ఉపయోగించే చిన్న బాడిదను చేబాడిత అంటారు. దీనితో తెప్ప దోనెచెక్కలు నరుకుతారు. ఇనుముతో చేస్తారు (కో. 26, 53, 54).

చేబాడిద: రూ. చూ. చేబాడిత (కో. 53).

చేబొత్త: దోనెకు ముందుభాగంలో ఉండే చిన్నచిన్న బెజ్జాలు. వీటిలో తాళ్లుగుచ్చి ఒడ్డున కడతారు (కో. 26).

చేమరి: బ. చేమర్లు; రూ. చూ. చామర (కో. 45).

చేమర్లగాలం: చేమరు చేపలను పట్టేగాలం (కో. 39).

చేయి: రంపాన్ని లాగటానికి గాను చివర చెక్కతో అమర్చిన గుండ్రంగా ఉండే భాగం (కో. 25).

చేరంపం: చేతిరంపం. తెప్పకొయ్యలు కోసే చిన్న రంపం. పిడి ఒకేవైపు ఉంటుంది. ఒక మనిషి ఉపయోగించేది కాబట్టి చేరంపం అంటారు (కో. 34, 38, 47).

చేరడి: వల కింది తాడు (సెరగోల); (కో. 53).

చేరుకల్లు: వలలో ఒడ్డుతాడు వెంబడే ఉన్న కల్లు (కో. 52).

చేలకొర్రమట్ట: ఒక అడుగు పొడవు పెరుగుతుంది. గుండ్రంగా మూడేళ్ళ వెడల్పుంటుంది. గోధుమ రంగు. మూతి గుండ్రంగా ఉంటుంది. కళ్లు తలపైన ఉంటాయి. మట్టతోక. పొట్టుంటుంది. వీపుమీద ఒక ఈక ఉంటుంది. జగ్గల దగ్గర రెండీకలుంటాయి, రెండు పక్కలా తల లావుగా ఉంటుంది (తె. 23, 25).

చేలువాయి: నలుపు, తెలుపు కలిసిన రంగులో, ధార వెడల్పున ఉండే పెద్ద చేప (కో. 6).

చేళ్లు: 1. దీనికి నీరు తగ్గితే దానికి నీరు వదులుతారు (కో. 34, 54); 2. చేప మీసాలు.

చేవ: 1. తాటితొట్టి భాగం. బుర్రవలె గుండ్రంగ ఉండే దాన్ని చేవ అంటారు (తె. 40); 2. కాసిమ్కర్ర (పడవ మేకులు తయారుచేసే కర్ర)లోని నల్లని భాగం (కో. 45).

చేవరాయిమోసు: ఐదారంగుళాల పొడవు పెరిగే యీ చేప తెల్లగా ఉంటుంది. కాలువలలో దొరుకుతుంది (కో. 30).

చేవాలపీత: శరీరంపైన అక్కడక్కడ ఎర్రని చుక్కలున్న నల్లరంగు డిప్పను కలిగి ఉంటుంది. గిట్టలు, కాళ్ళు ఉంటాయి. సముద్రంలో ఉంటుంది. తింటారు (కో. 24).

చేసిపరిగలు: ప్రాణంతో ఉన్న ఈ రకం చేపలను ఎరగా గాలానికి గుచ్చుతారు (కో. 42).

చేసుకట్టు: చేపల శరీరంలో ఉండే చేదు. గుండెదగ్గర ఉంటుంది. చేసు కట్టుకు సాయిపసుపు కలిపి మాత్రలు చేసి బాలింతలకు ఇస్తారు. స్త్రీలకు ఆరోగ్యం, వేడిని కలిగిస్తుంది (కో. 15).

చేనుపరిగలు: పర్యా. చూ. చేదుపరిగ; చూ. పరిగ: పరిగజాతికి చెందిన చేప. అంగుళం నుంచి ఐదారంగుళాల వరకు పొడవు పెరిగే తెల్లటి చేప. చిన్న పొలుసుంటుంది. పొట్టలో చేదు ఎక్కువగా ఉంటుంది. చాలా రుచిగల చేప.

పథ్యానికి వాడుతారు. కొన్నింటికి శరీరమంతా ముళ్ళుంటాయి. జూలై, ఆగస్టు నెలలలో అధికంగా దొరుకుతాయి. గిడస వలలోపడే చేపలివి (కో. 42).

చొప్పఊచ: ఉ. సొప్పఊస: జొన్నబెండు. గాలానికి కడతారు. ఇది మునిగితే చేపపడినట్లుగా గుర్తుపడతారు (తె. 6).

చొప్పబెండు: ఉ. సొప్పబెండు; గాలానికికట్టే జొన్న బెండు. ఇది మునిగితే చేప తగులుకొన్నదని అర్థం (తె. 34).

చొరక: ఊదు పైభాగం. చేతితో పట్టుకొనేభాగం (రా. 16).

చొర్ర: రూ. చూ. సొర్ర (కో. 44).

ఛోటెలచెరువు: కర్నూలుకు చేరువలో ఉన్న ఒక చెరువు. ఇందులో చేపలు లభిస్తాయి (రా. 32).

చౌదరి చెరువు: చేపలుదొరికే ఒక చెరువు (తె. 36).

ఛంబర్: **Chamber**: ఖాలువ (కో. 34).

జ

జగడాలగవ్వ: సముద్రంలోదొరికే ఒకరకం గవ్వ. దీన్ని కాల్చి భస్మాన్ని పుండ్లపై వేస్తే పుండ్లు మానిపోతాయి. దీన్ని ఇంట్లో ఉంచుకుంటే జగడాలు వస్తాయనే నమ్మకం ఉంది (కో. 39, 45).

జగ్గిరి: పర్యా. చూ. కంచెలు: ఆరు అంగుళాల పొడవు దాకా పెరిగే నలుపురంగు చేపలు (తె. 3).

జగ్గిల్లు: ఉ. జగ్గిలి, జగులు, జగుల్లు; రూ. జెక్కి, జెగ్గిల్లు; పర్యా. చూ. మొప్పలు: చేప చెంపలకింద లేక లోపలిభాగం. ఎరుపురంగులో ఉంటుంది. ఊపిరిపీల్చే అవయవం (తె. 9, 10, 14, 16-18, 20-22, 25).

జంగార్లు: పర్యా. చూ. గుడ్డి ఎంగల్లు: శరీరం కొద్దిగా పొడవుగా, వెడల్పుగా బాగా పక్కల కదుమబడి ఎరుపురంగులో ఉండే ఎంగల్లు జాతిచేప. దీనిని Indian Herring అంటారు. పక్కభాగాలు, పొట్ట కిందిభాగం తెల్లగా ఉండే ఈ చేపకు ముళ్ళెక్కువగా ఉంటాయి. కడుపు, మెడ కింది భాగం రంపపు పళ్ళలాగుంటాయి. వెన్నుపైన చిన్నరెక్క, పెద్ద గుదంరెక్క, చీలికలుగా ఉండే తోకరెక్క ఉంటాయి. పొలుసుంటుంది. గుంపులు గుంపులుగా తిరుగుతూ చిన్న చేపలను ఆహారంగా తీసుకుంటాయి. మాంసం రుచి (కో. 39).

జంగాలపల్లి చెరువు: జంగాలపల్లి దగ్గర ఉన్న చెరువు. చేపలు దొరుకుతాయి (తె. 26).

జంగిడి: రూ. చూ. జంగెడ (కో. 53).

జంగెడ: రూ. జంగిడి: మార్కెట్టులో చేపలుంచుకునేందుకు ఉపయోగించు వెదురు బద్దలబుట్ట. దీని పొడవు, వెడల్పులు సమానంగా ఉంటాయి (కో. 52, 53) (చూ. చి. 72).

జట్టుకూలీ: సరుకుల ఎగుమతి దిగుమతులలో పాల్గొనే వారికూలి (కో. 22, 32, 35).

జట్టుతాడు: చేపలు సింకంనుండి బయటకుపోకుండా సింకం మూతికిఉండే తాడు (కో. 45).

జట్టుమేట్రి: రూ. చూ. జట్టుమేస్త్రి (కో. 35).

జట్టుమేస్త్రి: రూ. జట్టుమేట్రి: జట్టుకూలీలమీద అధికారంవహించేవాడు (కో. 32).

జట్టువాయిమోసు: సుమారు 2 అడుగుల పొడవుండే తెల్లని యీ చేప గోదావరిలో దొరుకుతుంది (కో. 30).

జట్లు: చేపలను పట్టడంకోసంవెళ్ళే గుంపులు (కో. 22).

జడాన్లు: జడివానలు: ఎడతెరిపిలేకుండా వర్షంకురవడం (తె. 10).

జడి: పర్యా. దడి: 1. నాలుగైదురోజులపాటు ఎడతెరిపిలేకుండా వర్షం కురవడం (రా. 17, 22, 24) 2. ముసురుపట్టడం.

జడ్డువాయి: పొడవు రెండు గజాలుండి మూతి లావుగా ఉండే తెలుపురంగు చేప. తోక ఎరుపురంగులో ఉంటుంది (కో. 4).

జత: చేపలవేటకు కలసికట్టుగా వెళ్ళడం (తె. 12, రా. 28, 34).

జతన: పర్యా. చూ. ఆసు: 1. చేపలు వలలోనికివెళ్ళి చిక్కుకోవటానికి ఏర్పాటుచేసినమార్గం (తె. 3, 7, 10, 12, 13, 29, 39; రా. 1,31). 2. కొడిమెలలోనికి చేపలుదూరే దారి (తె. 12; రా. 2, 6, 10 13, 18, 19, 21, 23, 24, 27, 28, 30, 31, 34-36). 3. మావుకు రెండు ఆసులుంటాయి. అందులో ఒకటి చేపలు మావులోనికివెళ్ళే మార్గం (కో. 21; తె. 26; 34). 4. సింగితంలో చేపలుదూరే మార్గం (రా. 31, 32). 5. జాలువలలోనికి చేపలువెళ్ళే మార్గం (రా.28). ఈ దారి గుడ్డతో కట్టబడిఉంటుంది. చేపలు తిరిగి తప్పించుకొని పోలేవు. 6. ఊత, కొడిమె, గూడ, తిర్రి మొదలైనవాటిలో చేపలు లోనికివెళ్ళే మార్గం (తె. 3, 14, 40) 7. ఆసు ఎత్తిలిలో చివర చేపలుచిక్కుకునే చిక్కటికన్నుల భాగం (రా. 13). 8. కొడిమె, గూడ మొదలైన వాటిలోనికి చేపలువెళ్ళే మార్గం. ఈ మార్గంద్వారా

చేపలు లోనికి వెళ్తాయి. కాని తిరిగిరాలేవు. కొబ్బరి పుల్లలనుపేర్చి మొగిలిసన్నులో కడతారు (తె. 9).

జతనకొయ్య: 'గూడ' ఆసులతో తవుడుఉండ నిలబెట్టటానికి ఉంచిన పుల్ల (తె. 14).

జన: ఉ. చన, సెన: చేప పొట్టలో చిన్న గుడ్లు ఉంటాయి. ఇవి ఆవగింజకంటె చిన్నవి. పసుపు పచ్చరంగులో ఉంటాయి (కో. 52-54).

జనగొట్టు: రూ. శనగొట్టు: ఆడచేప గుడ్లు పెట్టడం (తె. 24).

జనపతాడు: బ. జనపతాళ్ళు: వలకు కట్టేతాళ్ళు, జనపనారతో అల్లినతాళ్ళు (కో. 18, 36, 49).

జనపనార: ఉ. జనుపనార: తాళ్ళు, నులక తయారు చేయటానికి ఉపయోగించే నార. జనుము చెట్టునుండి తీస్తారు (కో. 4, 15, 18).

జనపనారతాడు: వలలకు పైన కట్టేతాడు (రా. 43).

జనపెట్టు: పర్యా. చూ. జనిడుచు: ఆడచేప గుడ్లు పెట్టడం (తె. 32).

జనపవల: ఉ. జనపల, జనుపొల: జనుపనారతో అల్లుతారు. నువ్వనూలుతో కూడా చేస్తారు. 12 బారల నుంచి 40 బారల దాకా పొడవుంటుంది. వెడల్పు ఒక బారనుంచి 4 బారలదాకా ఉంటుంది. 4'' ల నుంచి ఉంటుంది. 8 పుంజాలు ఉంటాయి (పుంజు కర్ర). 800 కన్నులుంటాయి. ఈ వలను కుందేళ్ళు, జింకలు పట్టటానికి ఉపయోగిస్తారు. ఈ వలను సముద్రంలో చేపలు పట్టటానికి ఉపయోగిస్తారు. మొయ్యలు, పెద్దతుళ్ళు, పెద్దఅతులు. జెల్లలు మొదలైన పెద్దచేపలు ఇందులో పడతారు. ఈ వలను మరొక వలకు బరువు కోసం కింద కడతారు. ముఖ్యంగా పెద్దొలకు కడతారు. వెదురు కొయ్యలు తయారుచేసి దీనికి తగిలిస్తారు. రెండు పక్కల కొసలుంటాయి. కంప్లొల, పెద్దొలలతో పోలిక ఉంటుంది (కో. 2, 7, 15, 16, 20, 34, 50, 54; తె. 1).

జనప్పురి: కొడమ రెండుభాగాలు విడిపోకుండా కట్టిన తాడు (కో. 2).

జనప్పురితాడు: కంపొలచుట్టూ కింద పూనలు, పైనబెండ్లు కట్టినతాడు. దీనిని జనపనారతో చేస్తారు (రా. 10).

జనంమడి: పెద్దొలలో చేపలు పడేభాగం. ఈ భాగంలో కన్నులు చిక్కగా ముతక నూలుతో అల్లబడి ఉంటాయి. వల కిందిభాగం. జనపనారతో చేస్తారు (కో. 49).

జనవిడుచు: రూ. చూ. జనిడుచు: ఆడచేప గుడ్లు పెట్టడం (తె. 24).

జనిడుచు: ఉ. జనిడుసు; చనిడుచు, జనయిడుచు, శనయిడుచు: పర్యా. జనగొట్టు, జనపెట్టు, జనకార్చు, జనపోయు, జనపిరుగు: ఆడచేప గుడ్లు పెట్టటం (తె. 10, 11, 36).

జనుముతాడు: పర్యా. చూ. అవరాం కట్టుతాడు: తెప్ప వెనుకభాగం (అవరాం)లో కొయ్యలను కలిపి కట్టిన "జనుము" లేక కొబ్బరితాడు (తె. 9).

జన్నిల్లు: చాప, చెట్లకొమ్మలు మొదలైనవాటిమీద పెద్ద చేపలను ఎండబెట్టటం (తె. 19).

జన్నిదాలు: పర్యా. చూ. వడిగల: వడిగలకు మారు పేరు (కో. 53).

జన్మిసావడాలు: పర్యా. జల్మనీసావడాయి: సావడాయి జాతికిచెందిన చేప. గజం పొడవు, అరచేతి వెడల్పు ఉంటుంది. కుక్కపళ్ళవంటి పళ్ళుంటాయి. వీశె వరకు బరువుంటుంది. నల్లనిరంగు, నెత్తిమీద, వెన్నుమీద జూలు ఉంటుంది (కో. 15).

జమనా: పడవ కుడిభాగం (కో. 38).

జమనాకొమ్ము: తెప్పకొయ్య (కో. 54).

జమనా ఒరుగుట: తెప్ప ఒకపక్కకు ఒరగటం (కో. 54).

జమనాబోడిద: తెప్పకు కుడిపక్కఉండే కొయ్య (కో. 54).

జమయించు: ఉ. జమాయించు: పురిని రెట్టింపు చేయటం, దగ్గరకులాగటం (తె. 13, 39).

జమవు: పర్యా. జములువేయు: పురిలో పోగులను రెట్టింపుచేయటం (తె. 14).

జమల్పిరి: పర్యా. కలివిరి: పురిని రెట్టింపుచేయటం (తె. 16).

జమీందారుమోస్: పర్యా. బారుబోస్: మోసుజాతి చేప. సొరకాయవలె కింద మీదు సమంగా ఉంటుంది (కో. 19).

జములు: రూ. చూ. జవులు (కో. 36, 38).

జములు కళ్ళు: వలకన్ను దిగుబడికి పెరుగుదల కోసం వేసిన జములు కళ్ళు (కో. 39).

జములుచేయు: పురిని రెట్టింపుచేయటం (తె. 9).

జములు వేయు: పర్యా. చూ. జమవు: పురిలో పోగులను రెట్టింపు చేయటం (తె. 18).

జమ్మబండ: జమ్మిచెట్టు దగ్గర ఉన్న బండరాయి (తె. 37).

జమ్మి: 1. ఒక రకం చేప. 2. జమ్మిచెట్టు

(తె. 19, 29).

జమ్ము: చెరువుల్లోను, కాలువల్లోను నీటివరిన పెరిగే నీటిమొక్క. పొడవుగా, ఆకుపచ్చగా, చక్కగా ఏపుగా పెరుగుతుంది. దీనితో తెప్ప కడతారు. చాపలు అల్లుతారు. (తె. 6, 40, 42).

జముకఱ్ఱ: పెద్ద చేపలను గుచ్చిన కఱ్ఱ. చేపలు గుచ్చిన ఈ కఱ్ఱను రూ. 200 లకు అమ్ముతారు (రా. 18).

జమ్ముగడ్డి: నీటిలో మొలిచే జమ్ము. గొరామి అనే చేప ఈ జమ్ముగడ్డి గూటిలో పిల్లలు చేస్తుంది (రా. 33.)

జమ్ముగూడు: జమ్ముగడ్డిని నోటితో సన్నగ చీల్చి ఒక గూడు మాదిరిగా నీటిపైన పెట్టుకొని అందులో గుడ్లు పెడుతుంది గొరామిచేప. (రా. 31).

జమ్ముతెప్ప: జమ్ముగడ్డితో తెప్పకట్టి లోతునీటిలోనికి దీనిమీద వెళ్ళి విసురొలతో వేటాడుతారు. పొడవు 1½ గజాలు, వెడల్పు 1 గజం, ఎత్తు మూర ఉంటుంది. (రా. 23) (చూ. చి: 85).

జంపలేరు: కంభం దగ్గరలో ఉన్న ఒక ఏరు. దీనిలో ముత్తరాసులు చేపలు పడతారు (రా. 35).

జంపు: 1. పొడుగు, జంపువల = పొడుగువల. పైభాగంలో ఊగుతూ ఉండే ఆభరణం (కో. 42; రా. 28).

జంపుకొడిమె: రెండు ఆసులు ఉన్న కొడిమెను జంపు కొడిమె అంటారు. దీనిలో రెండు పక్కల రెండాసులుంటాయి. ఎక్కువ చేపలుపడే అవకాశం ఉంది (రా. 28).

జరుగువల: ఉ. జరుగోల: పర్యా. పాయెల; పొడవు 100 బారలుంటుంది. 10 బారలకు 1 గుడ్డ ఉంటుంది. 1 గుడ్డ మూడు పిళ్ళుంటుంది. వలకన్ను బొటన వేలు నుంచి 6 వేళ్ళ పరిమాణం వరకూ ఉంటుంది. కింద పూసలు, పైన కట్టలు కడతారు. దాదాపు 10 నెంబరు నూలుతో నేస్తారు. వేట నావపై వెళ్ళి ఈ వలతో చేపలు పడతారు. ఈ వల లాగడానికి ఆరేడుగురు అవసరం. ఏవైనా దుంగలకు తగులుకుంటే ఒక మనిషి నీటిలో మునిగి తప్పిస్తాడు. ఈ వలలో అన్ని రకాల చేపలు పడతాయి. పెద్దొల, పూసలపాయి వలలతో పోలిక ఉంటుంది (కో. 18, 23, 34, 36; తె. 41).

జఱ్ఱదంఱ్ఱదపార: పార జాతికి చెందిన సముద్రపు చేప. దీని మాంసం ఆరోగ్యకరమైనది. ఈ చేపలు ఆగష్టునుండి జనవరి వరకు దొరుకుతాయి. అలివి వల, వద్దొల, కిలివల, మురవల, మడివల, ఇరగొలలను ఉపయోగించి పడతారు. రొయ్యలు, పీతలు, నత్తలు ఈ చేపల ఆహారం. నాచును, చిన్న చేపలనుగూడా తింటాయి. పూడి మడక, విశాఖపట్నం, భీమునిపట్నం, ఉప్పాడ, గంజాంలలో దొరుకుతుంది. 1 అడుగు పెరుగుతుంది. శరీరం పైభాగం ఆకుపచ్చగను, కిందిభాగం తెల్లగను ఉంటుంది. మొప్పపై మిగతావానికివలె నల్లని మచ్చ ఉండదు (కో. 38).

జలగ: ఉ. జెల్ల; రూ. చూ. జెలగ (తె. 15). జన్య రూపాలు: ఆకు—, గేదె—, చిన్న—.

జలగావ: రూ. చూ. జీలావ (కో. 45).

జలతెప్ప: పెద్ద తెప్ప (కో. 45).

జలపువల: పర్యా. చూ. పెద్దవల: విసురొలల జాతి వలలలో పెద్దది. ఈ వలకు 20, 24 నెంబరు నూలును వాడుతారు. 7 నుంచి 16 పోగులదాకా పేని రెట్టింపుచేసి పురిబెట్టి తాల్చిన తాటితో వల అల్లుతారు. దీని కన్ను నాల్గు అంగుళాలు ఉంటుంది. నాల్గుకళ్ళ కొకటి చొప్పున ఇనుపపూసలు కడతారు. సుమారు 1000 కళ్ళనుంచి 1600 కళ్ళదాకా ఉంటాయి. మొట్టమొదట నల్లొలలుంటాయి. దీనికి 200 కళ్ళుంటాయి. దానివెనుక 400 కళ్ళుంటాయి. దాని వెనుక పెద్దొలమడి ఉంటుంది. ఆ మడికి 1000 కళ్లుంటాయి. 20 బారలుంటుంది. నావలపైన, పెద్ద పడవలపైన ఈ వలలతో వెళ్ళి చేపలు పడతారు. ఈ వలలలో వాల్గలు, నెత్తళ్లు, నల్ల చేపలు, బొచ్చెలు, జెల్లలు, చిత్తరలు, పరకలు, కొడిపెలు, పేడిసలు, సూరళ్ళు మొ॥ చేపలు పడతాయి (కో. 20, 22).

జలయేట: జాలరుల ఆచారాలలో ఒకటి. సంవత్సరానికొకసారి ఒక గొఱ్ఱెను తీసుకువెళ్ళి నీటిదగ్గర కోసి, ఆ రక్తాన్ని నీళ్ళలో కలుపుతారు. జూలై, డిసెంబరు నెలలలో చేస్తారు (తె. 29).

జలుగు: బ. జలుగులు: తెల్లగా వంటినిండా ముళ్ళుంటాయి. ఇది పెద్ద చేప. రుచిగా ఉంటుంది (కో. 9, 26).

జలుబు: ఇంచుమించు తొల్లిలాగా ఉంటుంది. కొంచెం వెడల్పుగా ఉంటుంది (కో. 7).

జల్మనీ సావడాయి: ఉ. జెల్మనీ సావడాయి; పర్యా. చూ. జన్నిసావడాయి: సావడాయి జాతికి చెందిన చేప. గజం పొడవుంటుంది. దీని పళ్ళు కుక్కపళ్ళ వలె ఉంటాయి. అరచేతి వెడల్పుంటుంది. 1. వీశె

బరువుంటుంది. నెత్తిమీద, వెన్నుమీద జాలు ఉంటుంది. నల్లగా ఉంటుంది (కో. 14, 45).

జల్ల: రూ. చూ. జెల్ల (కో. 27, 45; తె. 14, 19, 21, 23, 33, 40; రా. 26).

జల్లాజచేపలు: నాలుగు కాళ్ళు, నాలుగు రెక్కలు, వెడల్పాటి గట్టి డిప్పను కల్గి పచ్చగా ఉండే ఒక రకం తాబేలు. సముద్రంలో దొరుకుతుంది (కో. 39, 45).

జల్లుగు: ఉ. జలుగు; పర్యా. జిన్నగోవ: వీపు బల్లపరుపుగా ఉండి, ఒకే వీపురెక్క కిందిరెక్కకు పైన ఉంటుంది. మొప్ప దగ్గర పక్కరెక్కలుంటాయి. శరీరం పొడవుగను, పక్కలనదమబడి ఉంటుంది. మూతి వెడల్పుగా ఉండి, కిందిదౌడ ముందు ఉంటుంది. చిన్న పొలుసులుంటాయి, తోక రెక్క, బాగుగా చీలి ఉంటుంది. పక్కగీత బాగుగా కనబడుతుంది. శరీరం వెండిరంగులో ఉండి, రెక్కలు పసుపుపచ్చగా ఉంటాయి. పెద్దదిగా పెరుగుతుంది. తింటారు (కో. 9, 26); (చూ. చి. 160),

జల్లురు¹: పాకుడు. ఒకరకం చేపలతిండి (తె. 16).

జల్లురు²: ముల్లు బాపెర శరీరం మీద బంక (తె. 16).

జెల్లు: పర్యా. తిమిరి: తిమిరిచేపకు మారుపేరు (కో. 54).

జెల్లెడ: ఎండుచేపల జల్లించేసాధనం (రా. 13).

జల్లేయు: ఎండవేయడం. చేపలను జల్లేయడ అంటారు (కో. 45).

జల్లోరిపారగులివింద: ఎర్రగా ఉంటుంది. మూరకంటె ఎక్కువగా పెరగదు. తలచిన్నది, మూతిపొట్టి, పళ్ళుంటాయి (కో. 45).

జవిలి: ఒక దేవత (రా. 17).

జవుకు: చప్పరించడం (తె. 30),

జవుటు: నల్లగా ఉంటుంది. తెల్లజీరలుంటాయి. రాతిచేప.

జవులు: రూ. జములు: వల అల్లికలో 120 కన్నులు ప్రమాణంగా గల భాగానికి చిహ్నం (కో. 26, 28, 35).

జాకీ: పడవను పైకి లేపడానికి ఉపయోగించే పరికరం (కో. 37).

జాగరి: ఎర్రగా ఉండే ఒకచేప (కో. 49).

జాడిమీనులు: ఈ చేపలను ఎవ్వరూ తినరు (కో. 50).

జాణి: కమ్మగుల్లకు కట్టిన అడ్డకట్లు (తె. 19).

జాణ్కట్టు: కమ్మగుల్లకు కట్టిన మూతి కట్టు (తె. 19).

జాతర: దేవతలకు చేసే తిరునాళ్ళు. జంతుబలి ఇచ్చి మొక్కుబళ్ళు చెల్లించుకుంటారు (కో. 43).

జాతిబొంతు: ఎరుపు రంగు కలిగి ఉండే తెల్లని చారలు కలిగి ఉండే యీ చేప బొంతుజాతికి చెందింది (కో. 6, 44).

జానమ్మకుంట: చేపలు దొరికే కుంటలో ఒకటి(తె.14).

జానితాడు: ఉ. జామితాడు, జాముతాడు, జానికితాడు, జాంతాడు; పర్యా. నాల్గో నెంబరు గాలం: దాదాపు 800 బారల పొడవు కలిగి ఉండి 4 నుంచి 5 వందల గాలాల దాకా కట్టబడే పెద్దతాడు. నూలుతో ముప్పిరిన సన్నగా వేస్తారు. గాలాల కమ్మలన్నింటిని కలిపి ఈ తాటితో కట్ట కడతారు. ఈ తాటికి కట్టబడిన గాలాలు నీటిలో వదలి చేపలు పడతారు. దీనికి బిగువుకోసం తుమ్మరంగు వేయటం వల్ల నల్లగా ఉంటుంది (కో. 25, 33, 45, 49).

జాంతాడు: రూ. చూ. జానితాడు (కో. 39).

జాప్తపురం చెరువు: చేపలు లభించే ఒక చెరువు (తె. 22).

జాముచుక్క: తెల్లవారుఝామున పొడిచే పెద్ద నక్షత్రం (కో. 27).

జాయ: పర్యా. చూ. జాలు: సన్నగా ప్రవహించే నీటికాలువ. ఈ కాలువల్లో కొడిమెలు పెట్టి చేపలు పడతారు. (రా. 36).

జారావా: రెండు ముళ్ళు, మూడు చుక్కలుండే ఒకరకం పీత (కో. 54).

జారుకన్ను: ఉ. జారకన్ను; రూ. జారడుకన్ను: వలకన్ను ఏర్పడటానికి ముళ్ళువేస్తారు. అవి సరిగా పడకపోతే కన్ను జారిపోతుంది. ఇదే జారుకన్ను. ఒక దానితో ఒకటి ముడివేసి వరుసగా అల్లినకన్ను. త్రిభుజాకారంలో ఉంటుంది (కో. 31, 42, 53; రా. 16, 32).

జారుకంత: వలలో త్రిభుజాకారపుకన్ను (తె. 33).

జారుకప్ప: చిన్న మూతిని కలిగి శరీర మధ్యభాగం వెడల్పుగా ఉండే ఎరుపురంగు చిన్నరకం కప్ప (కో. 39).

జారుకార: పర్యా. చూ. తట్టకార: కారజాతికి చెందిన చేప. కొద్దిపాటి పొడవున, దోసెడు వెడల్పున తెల్లగా ఉంటుంది. నామాలవలె చుక్కలుంటాయి. ముళ్ళుంటాయి. దీని గూబపళ్ళు గుండ్రంగా, పెద్దవిగా ఉంటాయి. శ్రీకాకుళం జిల్లాలో ఎక్కువగా దొరుకుతాయి (కో. 39).

జారుడుకన్ను: రూ. చూ. జారుకన్ను (కో. 41).

జారుబొమ్మిడాయి: జారిపోయే తత్త్వం కలిగిన యీ బొమ్మిడాయిచేప సన్నగా, పొడవుగా, గోధుమవర్ణం కలిగి ఉంటుంది. ఒకే ఒక ముల్లుంటుంది (కో. 33).

జారుముడి: కదురు కాయకుపైన నూలు జారి పోకుండా వేసినముడి (కో. 31).

జారుమోసు: పర్యా. చూ. జమిందార్ మోసు: మోసు జాతిచేప. సొరకాయవలె అంతా సమానంగా ఉంటుంది (కో. 34; తె. 41).

జారుస్రార: సొరజాతి చేప. బారెడు ముక్కుంటుంది. 1' పొడవుంటుంది. తెలుపురంగు. 5 రెక్కలుంటాయి. పొల్సుండదు మాంసం రుచిగా గట్టిగా ఉంటుంది (కో. 45).

జాలమ్మ జాతర: పర్యా. చూ. జాలమ్మ సంబరం: జాలమ్మ ఈతముక్కల గ్రామదేవత. జాలరులు ఈమెను పూజచేస్తారు. గ్రామస్థులు మొక్కుబళ్ళు చెల్లించుకోవడానికి కోళ్ళు పొట్టేళ్ళు మొ॥ బలి యిస్తారు (కో. 11).

జాలమ్మ సంబరం: పర్యా. జాలమ్మ జాతర: జాలమ్మ ఈతముక్కల గ్రామదేవత. జాలరులు ఈమెను పూజిస్తారు. గ్రామస్థుల మొక్కుబళ్ళు చెల్లించుకోవటానికి కోళ్ళు, పొట్టేళ్ళు మొ॥ బలియిస్తారు (కో. 10).

జాలరి: బ. జాలర్లు: చేపలను పట్టేవారు (కో. 10).

జాలరివాళ్ళు: పర్యా. చూ. జాలార్లు: చేపలు పట్టే వారు. వీరిలో రెండు తెగలున్నాయి. 1. చిన్న జాలరులు. 2. పెద్దజాలరులు. ఒకరి పిల్లను మరొకరు పెళ్ళాడరు. పెళ్ళాడితే జరిమానా విధిస్తారు (కో. 44).

జాలరులు: ఉ. జాలర్లు, జాలరులు; రూ. చూ. జాలార్లు (కో. 38, 41, 45, 47; రా. 21).

జాలాపీత: రూ. జీలాపీత, జీలావపీత, జేలాపీత; పర్యా. చూ. జాలావ, సిలావ ఎండ్రకాయ: పైభాగంలో ఒక పెంకు, కిందిభాగంలో ఒక పెంకు ఉంటుంది. పైభాగం చాలా గట్టిగాను, పక్కభాగం గరుకుగాను ఉంటుంది. ముందు భాగంలో రెండు వైపులా రెండు గట్టిముళ్ళు, వెనుకభాగంలో చుక్కలు ఉంటాయి. 12 కాళ్ళు, కాళ్ళకుగోళ్ళు చాలా సున్నితమైన రంపపు పళ్ళవంటి పండ్లను కలిగి ఉంటుంది (కో. 47).

జాలార్లు: రూ. జాలర్లు, చేపల వేటలోను, అమ్మకంలోను పాల్గొనే జాతి. వీరు పడవనుకూడా తయారుచేస్తారు (కో. 38, 41, 45, 47; రా. 21).

జాలావ: రూ. జాలావపీత; పర్యా. చూ. జాలాపీత, సివాల ఎండ్రకాయ. పైభాగంలో ఒక పెంకు, కింది భాగంలో ఒక పెంకు ఉంటుంది. పైభాగం చాల గట్టిగాను, పక్కభాగం గరుకుగాను ఉంటుంది. ముందు భాగంలో రెండు వైపులా రెండు గట్టి ముళ్ళలాంటి కొమ్ములు, వెనుక భాగంలో మూడు చుక్కలు ఉంటాయి. 12 కాళ్ళు, 5 గోళ్ళు, చాలా సున్నితమైన రంపపు పళ్ళవంటి పండ్లను కలిగి ఉంటుంది (కో. 15, 39, 45, 49).

జోలి: రూ. చూ. జాలి (తె. 21).

జాలి: ఉ. జాలె; రూ. జేలి, జోలి: ఇదొక రకంవల. గవర్నమెంటునుంచి ఈ గుడ్డను 1. మీ. 8 రూ. చొప్పున కొంటారు. కర్రతో నీళ్ళను చప్పుడు చేస్తారు. అపుడు చేపలు కంగారుగా చెదరి దీని లోనికి వస్తాయి (తె. 20, 35).

జాలు: పర్యా. జాయ: సన్నగా పారే నీటి ప్రవాహం. ఈ కాలువల్లో కొడిమెలు పెట్టి చేపలు పడతారు (తె. 20, 41; రా. 12).

జాలెవల: రూ. చూ. జాలువల (తె. 1).

జాలువల: బ. జాలొల్లు; రూ. జాలెవల: విసురువలల జాతివల, పారేనీళ్ళలో ఉపయోగిస్తారు. 40 నెంబరు దారం వడికిగానీ, పురిబెట్టిగానీ వేస్తారు. పాయిరం ఉంటుంది. దీనికి మూతి అనే భాగంనుండి చేపలు వలలోనికిపోయి చిక్కుకుంటాయి. దీనిలో ఆసు అనే భాగం ఉంటుంది. ఆసులోనుంచి చేపలు లోపలికి వెళ్ళిపోతాయి. వల అడుగును పర్చుకొనిఉంటుంది. ఆసుకి దెబ్బతగులకుండా గుడ్డవేస్తారు. ఇంకోవలను దీనికి కలుపుతారు. దీన్ని కిందివల అంటారు. చివరభాగం తోక అంటారు. తోకభాగం సన్నగా ఉంటుంది. చేపలు ఆసులోనుంచి ఇక్కడకువచ్చి చేరిపోతాయి. తోకలోనుంచి బయటకుతీస్తారు. చేపలు తప్పించుకొనిపోకుండా తోక భాగం దారంతో కడతారు. వల నీటిలోవదలి కొట్టుకొనిపోకుండా ఒడ్డున గూటాలుపాతి వలను బంధిస్తారు. నీళ్ళు దండిగావచ్చి మళ్లా తగ్గినపుడు దీన్ని నీటికి ఎదురుగావేస్తారు. చేపలు ప్రవాహానికి ఎదురు ఈదివచ్చి వలలో పడతాయి (రా. 28).

జావికితాడు గాలం: పెద్ద తాడుకు వరుసగా పది ఇరవై గాలాలు కట్టి, నీటిలో కడతారు. ఇదే జావికి తాడు గాలం (కో. 16).

జింకుమొయ్య: మొయ్యజాతి పెద్దరకం తెల్లటి చేప.

దీని నోరు పెద్దది. కొండెలు, గిట్టలుంటాయి. తోక కొంచెంగా ఉంటుంది (రా. 29, 30).

జింజరు: రూ. చూ. జింజారి (కో. 17).

జింజారి: రూ. జింజరు, జింజారు: లంగరు కడెంకు కట్టిన ఇనుపగొలుసు (కో. 16, 34).

జింజారు: రూ. చూ. జింజారి (కో. 34).

జిట్ట(లు): రూ. చూ. జిట్టె (తె. 9).

జిట్టె: రూ. జిట్ట: నూలుచుట్ట (తె. 9).

జిత్తమొయ్య: వేలెడుపొడవున తెల్లగాఉండే యీ చేప మొయ్యజాతికి చెందింది. వెన్ను మసకగా ఉంటుంది. పక్కన ఈకలుంటాయి (తె. 34).

జినుగుబెండు: రూ. చూ. జీలుగుబెండు (రా. 35).

జిన్నిచెట్టుగడి: గోదావరినది గట్టువెంటపెరిగే ఒక విధమైన గడ్డిమొక్క (తె. 41).

జిమ్మ: ఒకరకం చేప (తె. 18).

జిమ్మడపాలు: రూ. జెమ్మడపాలు: 1. ఒకరకం చెట్టుపాలు. ఈ పాలనునీటిలో కలిపితే చేప మత్తెక్కి పైకి తేలుతుంది. అపుడు వాటిని పట్టుకుంటారు. 2. ఈ పాలను గారచెట్టు చెక్కతోకలిపి నీటిలో చల్లి చేపలను పడతారు (తె. 1).

జిమ్మలగుల్ల: మార్కెట్టులో చేపలను ఉంచటానికుపయోగించే మేదరి (తె. 18).

జిర్రుగార: ఉ. జెర్రుగార; పర్యా. చూ. సుదుంకార: కారజాతికిచెందిన చిన్న చేప. సన్నగా ఉంటుంది. సన్న మచ్చలుంటాయి (కో. 39-45).

జిల్ల: ఈ పుల్లకు వలను కూర్చి తగిలించి "బెత్తుల"లో దూర్చేస్తారు (రా. 8).

జిల్లాలకుంట: చేపలు లభించే ఒక కుంట (తె. 11),

జిల్లగార: సుమారు మూడేళ్ళ వెడల్పున, చూపుడువేలు పొడవున ఉండే తెల్లటికారజాతి చేప. శరీరం మీద నల్లటి మచ్చలుంటాయి. మూతి సూదివలె సన్నగా ఉంటుంది. వెన్నుమీద ముళ్ళుంటాయి (కో. 30).

జిల్లుడుకర్రలు: పర్యా. జిల్లేడుబెండు: జిల్లేడుకర్రను 2" పొడవుగల ముక్కలుగా నరికి, పూసలుగా తయారుచేసి ఉడకబెట్టి, ఎండబెట్టి కొన్ని వలలకు పైన కడతారు. వలను తేల్చే సాధనం. ఇవి కుళ్ళవు, పగలవు. గట్టిగా ఉంటాయి. వలకు సుమారు 100 పూసలుంటాయి (కో. 35).

జిల్లేటిపుల్ల: వలను తేల్చే సాధనం (కో. 19).

జిల్లేడు: ఇది తెల్లని ఆకులతో ఇసుకప్రదేశాలలో ఉండేది. ఆకులు వెడల్పు, పెళుసు. దీనిపాలు కంట్లో పడితే కళ్ళు పోతాయి. దీని ఆకులను నిప్పులపై వాడ్చి, రసం పిండి పిల్లల ముక్కులలో పోస్తే అన్ని రకాల జలుబు, దగ్గు మొ॥ వ్యాధులు తగ్గుతాయి. తెల్లజిల్లేడు కొయ్య తేలిక కనుక దీనిని వల బెండుగా కడతారు (రా. 18).

జిల్లేడుపూస: వల తేలేందుకు కట్టే జిల్లేడుకొయ్య ముక్కలు. ఈ బెండ్లు తెల్లగ తేలికగా ఉంటాయి (కో. 17, 31; రా. 25).

జిల్లేడుబెండు: రూ. చూ. జిల్లేడుబెండు (కో. 21); ఉ. జిల్లేమబెండు: జిల్లేడుచెట్టును కొట్టి దాని నుండి 2" ముక్కలను నరికి ఉడకబెడతారు. తర్వాత ఎండబెడతారు. అవి అపుడు తేలికగా ఉండి వలను తేల్చుతాయి. ఇది కుళ్ళదు, పగలదు, గట్టిగా ఉంటుంది. సుమారు వలకు 100 ఉంటాయి (తె. 14, 32, 38-40; రా. 13, 20, 28) (చూ. చి. 29).

జివ్వతాళ్ళు: విసురొలతాళ్ళు. ఇవి ఉంటేనే వలకు దొడ్డు పస్తుంది (సంచివలె ఏర్పడుతుంది). అంటే ఎన ఏర్పడుతుంది. దొడ్డులో చేప పడుతుంది (కో. 18).

జీడికంటి పున్నమి: పర్యా. జీడి కంటిరాములారు. ఒక పండుగ. ఆ రోజు దీపాలు వెలిగించి టపాకాయలు పేలుస్తారు. జీడికంటి రాములవారి పేరుమీద ఫలహారాలు పంచిపెడతారు (తె. 29).

జీడికంటిమూలగాలి: పడమర, ఉత్తర దిశల మధ్య మూల నుంచి వీచేగాలి (తె. 38).

జీడికంటి రాములారు: పర్యా. చూ. జీడికంటి పున్నమి: ఒక పండుగ, ఆ రోజు దీపాలు వెలిగించి టపాకాయలు పేలుస్తారు. జీడికంటి రాములవారి పేరుమీద ఫలహారాలు పంచిపెడతారు (తె. 29).

జీడికర్ర: తెప్పలకు ఈ చెట్టుకొయ్య వాడుతారె (కో. 45).

జీని^{2}: పర్యా. చూ. తెరచాప: తెడ్ల సహాయం లేకుండా గాలి తాకుడువలన పడవముందుకు వెళ్ళేందుకు వీలుగా పడవ మధ్యభాగంలో అమర్చిన స్తంభానికి కట్టిన ముతకగుడ్డ. పడవపై జును బట్టి తెరచాప వెడల్పులు ఆధారపడి ఉంటాయి. ఇదే లంగరు (కో. 45).

జీనికొంబు: పర్యా. జీనుపుల్ల: లంగరు పైభాగాన ఉండే ఇనుపకొయ్యకడ్డీ. దీనికి చివరిభాగంలో లంగరు ఉంటుంది.

జీనితాడు: జీనికి (లంగరుకు) పైపైపున కట్టిన కొబ్బరితాడు (కో. 1).

జీను: గాలపుతాడును వదలటాన్నే పిలిచే పేరు

(కో. 15).

జీనుగుతెప్ప: ఈతకట్టెలు మూడు నాలుగు దగ్గరకు లాగికట్టి దానిలో లోతుచెరువుల్లో చేపలు వేటాడుతారు. ఒక్కరు, లేదా ఇద్దరుమాత్రం దీనిమీద వెళ్ళవచ్చు (తె. 14).

జీనుపుల్ల: పర్యా. చూ. జీనికొంబు: లంగరు పైభాగాన ఉండే కడ్డీ. దీనికి చివరిభాగంలో లంగరుఉంటుంది (కో. 12).

జీరకబెండు: రూ. చూ. జీలుగుబెండు (తె. 26).

జీరావ్‌పెట్ట: మూతి ఒక అడుగుపొడవుంటుంది. మూతి తెలుపు, ఎరుపురంగుల్లో ఉంటుంది. పిట్టరంగు, తెలుపు, నలుపు కల్సినట్లుగా ఉంటుంది (కో. 53).

జీరావ్‌పీత: పదికాళ్ళనుకల్గి, శరీరంమీద మూడు చుక్కలుఉన్న ఒకరకంపీత (కో. 50).

జీరికలు: 1. తెరచాప ముక్కలు (కో. 38) 2. చినిగిపోయిన తెరచాపగుడ్డభాగం (కో. 53).

జీల: బారెడు పొడవుంటుంది. తెలుపు నలుపు కలిసిన రంగులో ఉంటుంది. మూతి సన్నగా సూదివలె ఉంటుంది. రెండుపళ్ళుంటాయి (కో. 44, 45).

జీలగకొయ్య: నీటిలోతేలే దిండుకుపైన ఈ జీలగ కొయ్యలు కడతారు. జీలగకొయ్యలు చాలా తేలిక. అందువల్లే వీటిని దిండుకు కడతారు (రా. 10).

జీలగపీత: 12 కాళ్ళను, రెండు రెక్కలను, 5 గోళ్ళనుకల్గిన ఒకరకం పీత. దీని పొణుకుమీద చందవాయి ఆకారంలో రెండు మచ్చలుంటాయి (కో. 47).

జీలాపీత: ఉ. జీలాపాత; రూ. చూ. జాలాపీత (కో. 49).

జీలావ: బార పొడవుంటుంది. పళ్ళు చిన్నవి. రెండు రెక్కలుంటాయి. వెన్నురెక్క ఉంటుంది. తెలుపు చేప (కో. 45, 49).

జీలావపీత: రూ. చూ. జాలాపీత (కో. 39).

జీలికట్టెలు: వలపైభాగం వలె తేల్చేందుకు కట్టే కొయ్యముక్కలు (కో. 47).

జీలు: కాలువ, తక్కువనీరుపారే కాలువ (రా. 21,31).

జీలుగలు: వల నీటిలో తేలటానికి కట్టే తిల్లకట్టె బెండులవంటివి. "జీలగ" చెట్టుకొయ్యలతో చేసిన బెండ్లనే జీలుగలు అంటారు (కో. 52).

జీలుగుబెండు: ఉ. జీలుగుబెండి; జీలగబెండు, జీలగబెండి, రూ. జీలుబెండు, జీనుగుబెండు: 1, వలను తేల్చటానికి ఉపయోగించే సాధనం. తేలిక కొయ్యబెండ్లు. తవుడుముద్ద గాలానికికట్టే బెండు (తె. 26) 3. జీలుగచెట్టుకొయ్య, దీనికొయ్య తేలిక. వల తేలేందుకు కట్టెలుగా వీటిని కడతారు (కో. 36; తె. 3, 13; రా. 34).

జీలుగుబెండు తెప్ప: జీలుగకొయ్యతో చేస్తారు. దీనితో లోతు నీటిలోనికివెళ్ళి చేపలు పడతారు. పొడవు, 5 అడుగులు వెడల్పు 3 అడుగులు ఉంటుంది (తె. 14) (చూ. చి. 33).

జీలుబెండు: రూ. చూ. జీలుగుబెండు (కో. 36).

జుంకావల: ఈ వల కన్నుపరిమాణం 1¼ అంగుళాలుంటుంది, సంధువా, కాటుకమేను చేపలు దీనిలో పడతాయి (కో, 38).

జుట్టు: రూ. జుత్తు: 1. విసురువలలో చివరిభాగాన్ని జుట్టు అంటారు. దీనికి గుర్తుగా కొందరు రంగు వేస్తుంటారు (రా. 34) 2. కొడమ పైభాగం. ఈ భాగంలోనుండి కొడమలోపడిన చేపలను వెలుపలికి తీస్తారు (తె. 6, 14). 3. బెండు తెప్ప పైభాగం. కోసుగా ఉంటుంది (తె. 14). 4. తెప్ప తాడు కట్టిన భాగాన్ని జుట్టు అంటారు (కో. 45).

జుట్టుతాడు: కొడవ పైభాగం పేరు జుట్టు. జుట్టుకు కట్టినతాడు జుట్టుతాడు. చేపలు తప్పించుకొనకుండా జుట్టుతాడుతో జుట్టును గట్టిగా బంధిస్తారు (తె. 6).

జుత్తు: రూ. చూ. జుట్టు (తె. 6).

జుమ్మదారుండు: చెరువులను వేలం పాటలో కొంటానికిగాను, కొంతమంది మనుష్యులు తరఫున గానీ, సంఘం తరఫునగానీ వాటిని కొలుగోలు చేసే వ్యక్తి (తె. 12).

జులుకు: గాలం ముల్లుకట్టిన చిన్న నూలుతాడును జులుకు అంటారు (రా. 31).

జువ్వగాలం: గోదావరి రోజులలో ఈ గాలం వేస్తారు. ఎరగా రొయ్యలు గుచ్చుతారు. జెల్లి, ఇంగిలాయి, గురకలు పడతాయి (కో. 36).

జువ్వలు: కొంటాల మధ్యలో కట్టేకర్రలు. మూర కొకటి చొప్పున కడతారు (కో. 34).

జూదవల: ఇదొకరకం వల. సంధ్యవేళ వెళ్ళి ఈ వల వేసి తాళ్ళకు కట్టివస్తారు. పొద్దున్నేపోయి చేపల వలలు తీసుకువస్తారు (కో. 6).

జూరసంచి: పర్యా. తాటిసంచి: చేపలను ఎగుమతి చేయటాని కుపయోగించే బియ్యం సంచి (తె. 12).

జూలు: చేప వెన్నుపొడవునా ఉండే చిన్నచిన్న వెంట్రుకలు (రా. 20).

జెక్కి: రూ. చూ. జగ్గిలు (తె. 40).

జెగ్గలు: ఉ. జెగ్గిలి, జెగ్గిలు; రూ. చూ. జెగ్గిల్లు

(తె. 35, 40).

జెగ్గిలు: రూ. చూ. జెగ్గిల్లు (తె. 6, 40).

జెగ్గిలి: రూ. చూ. జగ్గిల్లు (తె. 3).

జెంకుపాలు: ఒకరకం చెట్టుపాలు. పాలబరి చెక్కతో కలిపి నీటిలో చల్లితే చేపలు మత్తెక్కి నీటిమీద తేలుతాయి. అపుడు విసురొల వేసి చేపలు పడతారు (రా. 35).

జెడ్డిజెల్ల: చూ. జెల్ల. 3 అడుగులు పెరుగుతాయి. పళ్ళు మొద్దుగా ఉండి, అంగిలికి ఇరుపక్కల రెండు కీల గుంటలుంటాయి. పైదౌడ మీసాలు తలంత పొడవుగా ఉంటాయి. తలపై ఉండే నిడుపు తొత్తలోతుగా ఉంటుంది. పైదౌడ పొడవుగా ఉండి, మూతి వెడల్పుగా ఉంటుంది. తల వెనుకభాగం గరుకుగా ఉంటుంది. వీపురెక్క ఎత్తుగా ఉండి, దానిముల్లు పొడవుగ ఇరుపక్కల రంపంవలె ఉంటుంది. పక్కరెక్క ముల్లు, వీపురెక్క ముల్లు కంటె చిన్నదిగా ఉండి దానిబయట అంచు రంపం వలె ఉంటుంది. వీపు నీలరంగులోనూ, పక్కలు, కడుపు లేత వర్ణంలోనూ, రెక్కలు నల్లగానూ ఉంటాయి. సముద్రపు దోసకాయలు, నత్తలు, పీతలు, రొయ్యలు, చిన్న చేపలు, పురుగులు దీని ఆహారం. ఆడచేప గుడ్లను మగచేప నోటిలో ఉంచుకొని, ఆహారం తినక, గుడ్లుపిల్ల లయ్యేవరకు పొదుగుతుంది. ఇవి చాలా ప్రమాదకరమైన చేపలు. వలలను చింపివేస్తాయి. భీముని పట్నం, కళింగపట్నం, విశాఖపట్నం, ఉప్పాడ, అదిరామ్ పురాలలో దొరుకుతాయి. అలివివల, ఇరగవల, పెద్దవల, కీలివల, గాలాలతో పడతారు (కో. 16; తె. 12).

జెమ్మడపాలు: రూ. చూ. జిమ్మిడపాలు (తె. 2, 6; రా. 34).

జెమ్మడిపాలు: రూ. చూ. జమ్మడపాలు (తె. 6).

జెర్రిగొడ్డు: పెద్దమూతి, సన్నతోక కల్గి లేత గోధుమ రంగులో ఉండే ఒక రకం పొడుగాటి పాము. శరీరంమీద మచ్చలుంటాయి. కడుపు కిందిభాగం తెల్లగా ఉంటుంది. సాధారణంగా చెరువుల్లో ఉండి, చిన్న చిన్న కప్పలను ఆహారంగా తింటుంది (తె. 40).

జెర్రిపోతు: శరీరం కోలగ ఉంటుంది. రెండు కళ్ళు కుడివైపున ఉండి పైకన్ను కొద్దిగా ముందు కుంటుంది. నోరు చిన్నదిగా ఉండి, ఎడమవైపు తిప్పబడి ఉంటుంది. చిన్న పళ్ళు ఎడమవైపు మాత్రమే ఉంటాయి. కొన్నిటిలో రెండుపక్క రెక్కలుంటాయి. కొన్నిటిలో ఎడమవైపునమాత్రం ఉంటుంది. పక్కగీత తిన్నగా ఉంటుంది. కొన్నిటికి కంటికి దగ్గరగా చిన్న మీసముంటుంది. పక్కరెక్క మొప్పకు అనుమబడి ఉంటుంది. బూడిదరంగు కూడి గోధుమరంగు ఉండి, 10 ఎర్రని గోధుమ రంగు చారలు 'జీబ్రా' గుర్రానికున్నట్లు, వీపురెక్క నుండి గుదంరెక్క, వరకు వచ్చి, అక్కడకు వచ్చే సరికి చారలు నల్లరంగు కలిగి ఉంటుంది. తోకరెక్క నల్లగా ఉండి, వాటి పైఅంచుకు చిన్న తెల్లని మచ్చ లుంటాయి. 6 అంగుళాలు పెరుగుతుంది. చారల జెర్రిపోతుకు ఒక్కచేపక్క రెక్క ఎడమవైపున ఉంటుంది (తె. 40) (చూ. చి. 156).

జెర్రిపోతు పొడుగుమోసు: ఎర్రగా ఉండే యీ చేపకు వెన్నుమీద ఒక్కటే ముల్లు ఉంటుంది. మొత్తం 6 రెక్కలుంటాయి (కో. 24, 26; తె.18; రా. 35).

జెర్రులవల: చిన్న కళ్ళవల. ఈ వల కళ్ళలో చిన్న చేపలు చిక్కుకుంటాయి (రా. 29).

జెర్రి: బ. జెర్రెలు: వానపాము. చేపలు పట్టటానికి ఉపయోగించే ఎర (తె. 9).

జెలగ: రూ. జల్గ, జెనగ: సుమారు జానెడు పొడవున నల్లరంగులో ఉండే నీటి జంతువు. నోటివైపు భాగం, తోకభాగం దాదాపు ఒకేరకంగా ఉంటుంది. కాబట్టి కనుగొనటం కష్టం. ఇది పాకేటప్పుడు శరీరం రబ్బరులాగ సాగుతుంది. నీటిలో దిగినప్పుడు మనుష్యుల, పశువుల శరీరాన్ని పట్టి రక్తాన్ని పీలుస్తుంది. తొందరగా వదలిపెట్టదు. సున్నం దాని మూతిదగ్గర పెడితే వెంటనే వదలిపెడుతుంది. రక్తపుపోటు బాధ ఉన్నవాళ్ళు బాధగా ఉన్నచోట దీన్ని తగిలిస్తే ఇది చెడురక్తాన్ని పీల్చివేస్తుంది. (కో. 33, 42, 45; తె. 11).

జెలలగాలం: రూ. చూ. జెల్లలగాలం (కో. 45).

జెల్ల: ఉ. జెల్ల, జిల్ల; బ. జెల్లలు; పర్యా. కొమ్మన్న, ముట్టిచేప: నాలుగైదించీల పొడవు, పెద్ద మీసాలు కత్తెరతో (వెడల్పయిన తోక) సన్నగా ఉండే సముద్రపు చేప. పొలుసుండదు. వెన్నుమీద ఒకటి, పక్కలకు రెండు ముళ్ళుంటాయి. ముళ్ళు మాత్రం రంపంలాగుంటాయి. ఎరుపు, పసుపు, తెలుపు, నలుపు, నీలంరంగులలో ఉంటాయి. చిన్నవైతే ఎర్ర రంగులో ఉంటాయి. పొట్టి మూతి. బురదమన్ను తింటుంది. 20 గ్రా॥ బరువుంటుంది. బంకగా ఉండి

పట్టుకుంటే జారిపోతుంది. సముద్రంలో దాదాపు 70 బారల లోతులో సంచరిస్తుంటుంది. ఈ చేప గుడ్లు పెడుతుంది. నీటికి అడుగున ఉన్న రాళ్ళ బొక్కలలో, ఇసుకలో గుడ్లు పెడుతుంది. మగచేప విడిచిన జననద్రవం తగిలిన వారానికి ఈ గుడ్లు పిల్లలవుతాయి. బాలింతలు ఈ చేప మాంసం తింటే పాలు పడతాయి (కో. 4, 6, 8, 12, 15, 16, 19, 20, 26, 27, 29, 33-36, 42, 45, 46, 48, 50, 52-54; తె. 3, 8, 12, 14-16, 19,-23, 30-33, 36, 39, 40; రా. 2, 3, 7, 9, 13, 15, 18, 19, 21, 22, 24-26, 29, 30).

జెల్ల: జన్యరూపాలు: అక్కు—, ఆకు—, ఈ—, ఎర్ర—, ఏటి—, కట్ట—, కడి—, కప్ప—, కిష్ట—, కిష్టాలి—, కుక్క—, కొంకి—, కొమ్ము—, కొంపమూరు—, కోడి—, కోడి ముక్కు—, కోయ—. గడ్డిజెల్ల—, గవర—, గుడ్డి—, గుపు—, గుంపు—, గుర—, గూద—, గెడి—, చిక్కపు—, చింకి—, చిట్టి—, చిన్న—, చిన్నారి—, చింత—, చిరప—, చిలితి—, చీదువా—, చీరప—. చీర్ల—, చుక్క—, చుంచు—, ముట్టె—, జెడ్డి—, టెంకాయ—, తంకు—, తంబక—, తెడ్డు—, తెల్ల—, దెడ్డి—, నక్క—, నట్ట—, నల—, నల్ల—, నాటు—, నామాల—, నార—, నీరు—, పంక—, పండు—, పందిముక్కు—, పసరిక—, పసిడి—, పసిరి—, పసుపు—, పొండవ—, పారెపు—, పాలెపు—, పి—, పిరితి—, పిల్లాకు—, పిల్లాయి—, పిల్లారి—, పిళ్ళవారు—, పెంకు—. పెద్ద—, పెద్దబుర్ర—, పొంతగుంట—, పొందగ—,బక్కి—, బంక—, బంగారు—, బండ—, బందారు—, బుడ్డ—, బుర—, బురము—, బుర్ర—, మంచి—, మట్టి—, మడ్డి—, మద్ది—, మాగ—, మార—, మిరప—, మీసాల—, ముకిలి—, ముక్కు—, ముగు—, ముట్టి—, ముల్ల—, మూతి—, మొగి—, మొన—. మో—, మోర—, రాతి—, వంజె—, సన్న—, సికారు—, సింకి—, సున్నపు—, సూకు—.

జెల్లకొయిదులు: ఒకర రకం జెల్లజాతికి చెందిన చేప (కో. 33).

జెల్లమాగ: ఒక రకం జెల్లజాతికి చెందిన చేప(కో. 39)

జెల్లంగాలం: చూ. తెలుగాలం దీనినే 12 నెంబరు గాలం అంటారు. దీనిలో ఎక్కువగా జెల్లలు పడతాయి (కో. 39, 45).

జెల్లవంజరం: చూ. వంజరం: వంజరంజాతి చేప (కో. 45).

జెల్నాటి తాబేలు: పరిమాణంలో పెద్దగా ఉండే ఒక రకం తాబేలు (కో. 45).

జెల్లాటగులివింద: పర్యా. నల్లీరు గులివింద: గులివింద జాతి చేప. జానెడు పొడవుంటుంది. బెత్తెడువెడల్పు ఉంటుంది. మెత్తని దూది వంటి శరీరం. ఎర్రగా పొలుసు ఉంటుంది. ఎర్రగా ఉంటుంది. తోక పొట్టిది, పక్కలు చారలుంటాయి. మూతిపొట్టి (కో. 45; రా. 6).

జేగిరి: రూ. చూ. జేగురు (కో. 53).

జేగురు (లేక) జేగురురంగు: రూ. జేగిరి; పర్యా. చూ. ఎరుపురంగు: 1. పడవ అడుగుభాగానికి వేసే రంగు (కో. 31). 2. చెక్కలమధ్య సందులేర్పడినపుడు అతుక్కోవటానికి ఉపయోగించే రంగు (కో. 22).

జేగురుకమ్మ: పడవకు రంగువేయటానికి కొబ్బరి మట్టతోచేసిన కుంచె (కో. 38) (చూ. చి. 127).

జేగురుకమ్మి: రంగుపూసే కమ్మి, తాటికమ్మ (కో. 34, 37).

జేగురుతొట్టి: జేగురురంగు కలుపుకునే తొట్టి, పలకలుగాఉండి పట్టుకొనటానికి పిడి ఉంటుంది (కో. 34, 37).

జేరుడుకొయ్య: తెప్పమధ్యన రెండో కొయ్యపేరు మయావుకర్ర అనిగూడా మారుపేరుఉంది (కో.12).

జేలాపీత: రూ. చూ. జాలాపీత (కో. 47).

జొన్నబెండు: పర్యా. జొన్నబొంగు: జొన్నబెండును గాలానికి మధ్యలో తాడుకు కడతారు. చేప పట్టుకోగానే ఆ బరువుకు బెండు మునుగుతుంది. బెండు మునగగానే చేప పడినట్లు గుర్తు. ఇది తెల్లగాఉండి నీటిమీద తేలుతుంది (రా. 17, 21, 31).

జొన్నబొంగు: పర్యా. చూ. జొన్నబెండు: జొన్నబెండును గాలానికి మధ్యలో తాడుకు కడతారు. చేప పట్టుకోగానే ఆ బరువుకు బెండు మునుగుతుంది. బెండు మునగగానే చేప పడినట్లు గుర్తు. ఇది తెల్లగా, తేలికగాఉండి నీటిమీద తేలుతుంది (రా.28).

జొన్నలగాలి: తూర్పుదిశనుంచి వీచే గాలి, ఈ గాలి జొన్నపంటకూ, మనుష్యులకూ మంచిది (తె. 9).

జొప్పబెండు: విసురుగాలాలకు గాలంతాటికి వీటిని కడతారు. ఇవి నీటిపై తేలుతుంటాయి. చేప

గాలానికి తగుల్కొనగానే బెండు ఆ బరువుకు మునుగుతుంది. అపుడు చేప పడినట్లు గుర్తు (తె. 40).

జొరబెట్టు: గర్రిని చేపలవేటకై గండ్లలో ఉంచటం (కో. 15).

జొరుకొను: చేప తప్పించుకుపారిపోవటం (తె. 5).

జొర్రు: చేపలుపట్టే సాధనంలోనికి చేపలు ప్రవేశించటానికి ఏర్పరచినమార్గం (తె. 3, 5, 6, 8).

జొర్రుటి: వలలో చిక్కుకొనటం. చేపలు కొడిమెలో దూరటం (రా. 35).

జోకు: చేపలను తూచటం (తె. 5, 7–18, 22, 24, 25, 27, 31, 39).

జోగి: 1. కుంటొలలో చేపలు చిక్కుకునే భాగం. వెనుకభాగం. 45 మూరలుంటుంది. 2. ముప్పిరిన అల్లిన తాడును 'జోగి' అంటారు (కో. 36, తె.41).

జోగు: ఏరుదాటే సాధనం Br. 365.

జోగివేయటం: తాడు వేయటాన్ని జోగేయటం అంటారు (కో. 15).

జోడా: రెండు; జత; మావుపై ఉన్న రెండు బద్దలు (కో. 27, 54).

జోడి: రూ. జోడు: చేపలవేటకు ఇద్దరిద్దరుగా కలిసి వెళ్ళటం (కో. 31).

జోడు: రూ. చూ. జోడి; బ. జోళ్ళు (కో. 51).

జోడుచుక్కలు: ఉ. జోడుసుక్కలు: పర్యా. జోళ్ళు: ఒకేచోట జంటగాఉండే రెండు నక్షత్రాలు. అపుడు రాత్రి రెండుగంటల సమయం అవుతుంది (కో. 45, 49, 53).

జోడువాట: చేపలను అమ్మే ఒక పద్ధతి (కో. 38).

జోడోళ్లు: రూ. జోలోల్లు: చేపలను పట్టడంకోసం జతగా వెళ్ళేవాళ్ళు (కో. 45).

జోపు: నీటిని చేపలకొరకు దెబ్బకొట్టి చప్పుడుచేయటాన్నే జోపు అంటారు (తె. 18).

జోల్‌తాడు: 'కత్తావరేకు'కు ఉన్నతాడు. కత్తావకామ (కొయ్య)కు వీటిని కడతారు (కో. 38).

జోలి: చేపలను ఎండబెట్టటానికి ఈచ కర్రలతో కట్టిన చాప. దీనిపై చేపలను ఎండబెడతారు (కో. 54).

జోలితాడు: బ. జోలితాళ్ళు: 1. 'సంగడి' (దోనె)పై చెక్కలకు కట్టినతాళ్ళు. వీటికి తెడ్డుకర్రలు కడతారు (తె. 41). 2. గడ తగిలించటానికి రెండు దోనెలు కలిపి కట్టటానికి దోనె అంచున ఉన్న తాళ్ళు (తె. 41).

జోలిమావు: చూ. మావు: మావులలో ఇదొక రకం (కో. 27).

జోలోల్లు: రూ. చూ. జోడోళ్ళు (కో. 48).

జోల్తాళ్ళు: మాలు (పడవలోగుడిసె) ఎగిరిపోకుండా ఉన్న తాళ్ళు (కో. 34).

జోళ్ళు: పర్యా. చూ. జోడుచుక్కలు: ఒకేచోట జంటగా ఉండే రెండు నక్షత్రాలు. అపుడు రాత్రి రెండు గంటల సమయమవుతుంది (కో. 45, 47).

జౌపుల్లు: గూడంకు, కొడమలకు వాడేపుల్లలు (తె. 14).

ట

టక్క: రూ. తక్క: టెంకాయ చెక్కల నుండి పీచుతీసి తాళ్ళు అల్లేటప్పుడు కింద నానిన కొబ్బరి మట్టపెట్టి పైన కొట్టేచెక్క. కొబ్బరిపేడు చితగ్గొట్టేది. వేప, నేరేడు చెక్కలతో చేస్తారు (కో. 23, 45, 47,); (చూ. చి. 106).

టక్కి: ఉ. టక్కీ; రూ. తక్కి, తక్క; పర్యా. కరటక్క. సాధారణ కొయ్య: 1. కర్రతో తయారుచేయబడిన సుత్తి. రెండు అంచులకు ఇనుప కట్టు వేయబడి వుంటుంది. కిందకామ (పట్టుకునేందుకు వీలుగా) కొయ్య వుంటుంది. మేకులు మొదలైనవి దిగకొట్టడానికి వుపయోగిస్తారు. 2. పడవకు చుట్టూ కట్టిన రెల్లుగడ్డి కట్టును దిట్టదనం కోసం కొట్టడానికి వుపయోగిస్తారు (కో. 47).

టంకమెత్తు: చేపల తూనికలో ఒక ప్రమాణం (తె. 24–26, 28).

టంగోజీ: నరం. దీనిలో దుప్పటి అంచును గట్టిగా దారం కుడతారు (కో. 45).

టన్ను: తూనిక కొలమానం. పడవలకెత్తిన సరుకుల బరువును టన్నులలో చెప్తారు (కో. 32).

టరబనం: కర్రనుండి మేకులను కోయడానికి ఉపయోగించే పరికరం (కో. 38).

టపాకు: పర్యా. చూ. పటాకు: టపాకాయ (తె 29).

టాకా: వస్త్రాలకు ఉండే దారం పీచులు. టెంకాయనార దారం పీచులు. వీటితోనే వల గుండును బిగిస్తారు (రా. 24).

టాపుపడవ: 15 టన్నుల బరువు మోసే పడవ. దీని అడుగుభాగం చదరంగా బల్లపరుపుగా ఉంటుంది. కాలువలపై సరుకులు తీసుకొని పోవడానికి ఉపయోగిస్తారు. దీనికి పైన కప్పు కూడా ఉంటుంది (కో. 17).

టాసీలు: తహసీళ్ళు సంవత్సరాని కొక్కసారి కట్టే శిస్తు (తె. 18).

టమిరిటెక్కి: చూ. టేకి: ఒక రకం టేకిజాతి చేప. దీనిమీద తిమ్మిరికాలుపెడితే కరెంటు షాక్ కొట్టినట్లు కొట్టి క్షణంలో తిమ్మిరి లాగేస్తుంది (కో. 45).

టిల్లకట్లు: టిల్ల చెట్టువేరు. ఎండబెట్టగానే చొప్ప బెండు వలె తేలికగా వుంటుంది. వీటిని వలకు పైనకడితే వలపైకి తేలటానికి సాయపడతాయి (కో. 23, 45, 46) (చూ. చి. 26).

టిళ్ళపీత: చెట్లకుపయోగిస్తారు (కో. 39).

టీక: సింగితం కట్టెలను కలిపి కట్టే పగ్గంతాడు (రా. 31).

టీటరివ్వ: పర్యా. చూ. రివ్వ: చేపలు వీటి ఆహారం. ముక్కు, కాళ్ళు ఎరుపు, కాళ్ళు సన్నం, మెడ పొడుగు, ముక్కు ఉలింగపిట్టల ముక్కును పోలి ఉంటుంది. రెక్కలు పొడుగు. ముక్కు నీళ్ళలో ముంచి చేపలనుపట్టి తింటుంది. సముద్రంమీద ఎగురుతూ బెస్తల చేపలను, బుట్టలో వేసుకునే సమయంలో తప్పించుకున్న చేపలను నేర్పుతో తన్నుకుపోతుంది. పిట్ట తెలుపు. బూడిదరంగుల్లో ఉంటాయి (కో. 51).

టూకిబెజ్జాం: కట్టలు వలకు కట్టటానికి వీటికి మధ్య పైభాగంలో రంధ్రాలు వుంటాయి. ఈ రంధ్రాలలో దారందూర్చి కట్టలను వలకు కడతారు. ఈ కట్టలకు దారం దూర్చేందుకు వున్న బెజ్జంపేరే 'టూకీ బెజ్జాం' (కో. 14).

టెంకపార: టెంకిపార; పర్యా. మొరదంపార: పార జాతి చేప. చేపంతా తెలుపురంగులోనే వుంటుంది. అడుగు పొడవుంటుంది (కో. 45).

టెంకాయ ఈనె: పర్యా. టెంకాయపుల్ల: కొబ్బరి ఈనెలు. 'కోడమ, తిరి' మొ॥ పరికరాలను ఈ పుల్లలతో నిర్మిస్తారు (రా. 1, 10, 11, 13, 21, 23).

టెంకాయచిప్ప: పర్యా. చూ. కొబ్బరిచిప్ప. ఎరలుంచుకోడానికి వాడే కొబ్బరిపెంకు చిప్ప (రా. 19).

టెంకాయ జెల్ల: చూ. జెల్ల; ఉ. టెంకాయజల్ల, టెంకాయజెల్ల: ఎర్రగా, లావుగా వుంటుంది. వెన్నుమీద ఒకే ముల్లుంటుంది. పక్కల రెండు ముళ్ళుంటాయి. మీసాలుంటాయి. జెల్లజాతి చేప (కో. 7).

టెంకాయ నారకట్టు: కోడమ పుల్లలను కలుపుతూ టెంకాయనారతో కట్టిన కట్టు (రా. 6).

టెంకాయపార: పసుపు వర్ణము + తెలుపువర్ణము కలిసి ఉంటుంది. లావు తలకాయ, టెంకాయ కుదిరిగా వుంటుంది. పారజాతి చేప (కో. 6).

టెంకాయపాళ: టెంకాయ ఆకులతో చేసిన బుట్ట. పడవలోపల చేరిన నీటిని ఎత్తి పారబోయడానికి ఉపయోగిస్తారు (కో. 3).

టెంకాయపురి: కొబ్బరిపీచు బొట్లాలకు వాడుతారు (కో. 9).

టెంకాయపుల్ల: పర్యా. చూ. టెంకాయ ఈనె: కొబ్బరి ఈనెలు. కోడమ, తిరి మొదలైన పరికరాలను ఈ పుల్లలతో నిర్మిస్తారు (రా. 13, 21, 24).

టెంకాయమట్ట: టెంకాయ మట్టలు నానబోస్తారు. మూడు నెలలకు పీచవుతుంది. అపుడు దానిని వడుకుతారు (కో. 4, 6).

టెంకాయల పండగ: వినాయకచవితి పండుగ; ఆ రోజు ఉండ్రాళ్ళు చేస్తారు. వినాయకుడి బొమ్మను పూజిస్తారు (రా. 9).

టెంకి: రూ. చూ. టేకి (రా. 31); The fish called a ray, (Br-373).

మూకరటెంకి: జ. రూ. చూ. టేకి.

వెలుగురిటెంకి: జ. రూ. చూ. టేకి.

టెంకిపార: రూ. టెంకపార. జానెడు పొడవుంటుంది. తెలుపు. తోక సన్నం, కడుపు తెలుపు. ముళ్లుండవు. మిగతా పారలవలె ఉంటుంది (కో. 39, 45).

టెంకోవల: కన్ను ½ అంగుళం పరిమాణంతో మొత్తం 2400 కళ్ళుంటాయి (కో. 53).

టెంబిట్టుండలు: పిండి విసిరి, దానికి బెల్లంకలిపి, రోట్లోవేసి దంచి తయారుచేసిన వుండలు (రా. 29).

టేకి: బ. వ. టేకులు; ఉ. టేకె; రూ. టెంకి, టేకు; పర్యా. సంకోదం, తోక పెరిమళ్ళు: తాబేలు ఆకారంలో బారపొడవున ఒక గజం వెడల్పున ఉంటుంది. నోరు వెడల్పు. తోక పొడవుగానూ, సన్నగానూ వుంటుంది. ముళ్ళుంటాయి. కొరడావలె వుంటుంది. శరీరం తప్పిటగా ఒత్తబడి పక్కలు వినసకర్రలవలె పెరుగుతాయి. మూతి భాగం gills సముద్రగర్భంలో, బురదలో నివసిస్తాయి. ఎక్కువగా ఈదవు. నత్తలను, పీతలను తింటాయి. వెన్నురెక్క చిన్నదిగానూ, పక్కరెక్కలు రెండు కలిసి శరీరాన్నంతా కప్పి ముక్కు ముందుభాగాన కూడా వచ్చి కలుస్తాయి. ఇవి ఈదుతుంటే పక్షి ఎగిరినట్లు వుంటుంది. నలుపురంగు. ఎరుపు మచ్చలుంటాయి. పొలుసుండదు (కో. 4, 6, 12, 15, 16, 23, 24, 35, 36, 44, 45, 50, 54; రా. 31).

అంబడిటేకి: జ. రూ. చూ. టేకి.
అళాపుటేకి: జ. రూ. చూ. టేకి.
ఆలటేకి: జ. రూ. చూ. టేకి.
ఆలవటేకి: జ. రూ. చూ. టేకి.
ఇసకటేకి: జ. రూ. చూ. టేకి.
ఇసకరాతిటేకి: జ. రూ. చూ. టేకి.
ఇసరాసిటేకి: జ. రూ. చూ. టేకి.
ఇసికటేకి: జ. రూ. టేకి.
ఇస్తరాకు టేకి: జ. రూ. చూ. టేకి.
ఎర్రటేకి: జ. రూ. చూ. టేకి.
ఏనుగుటేకి: జ. రూ. చూ. టేకి.
ఓలగిరిటేకి: జ. రూ. చూ. టేకి.
కంచాలటేకి: జ. రూ. చూ. టేకి.
కడవలటేకి: జ. రూ. చూ. టేకి.
కరవలటేకి: జ. రూ. చూ. టేకి.
కొమ్ము టేకి: జ. రూ. చూ. టేకి.
గడ్డాపుటేకి: జ. రూ. చూ. టేకి.
గద్దటేకి: జ. రూ. చూ. టేకి.
గమ్మిడిటేకి: జ. రూ. చూ. టేకి.
గరుకుటేకి: జ. రూ. చూ. టేకి.
గర్రిటేకి: జ. రూ. చూ. టేకి.
గెడ్డాపుటేకి: జ. రూ. చూ. టేకి.
గెద్దటేకి: జ. రూ. చూ. టేకి.
గెరికటేకి: జ. రూ. చూ. టేకి.
చిట్కటేకి: జ. రూ. చూ. టేకి.
చుక్కలటేకి: జ. రూ. చూ. టేకి.
చిందిరిపిటేకి: జ. రూ. చూ. టేకి.
చెంద్రికటేకి: జ. రూ. చూ. టేకి.
టమిరిటేకి: జ. రూ. చూ. టేకి.
తివిరిటేకి: జ. రూ. చూ. టేకి.
తొడలటేకి: జ. రూ. చూ. టేకి.
దావుడుటేకి: జ. రూ. చూ. టేకి.
దాసరిటేకి: జ. రూ. చూ. టేకి.
నమలిపోతుటేకి: జ. రూ. చూ. టేకి.
నల్లటేకి: జ. రూ. చూ. టేకి.
నెతికళ్ళటేకి: జ. రూ. చూ. టేకి.
పనసటేకి: జ. రూ. చూ. టేకి.
పురిటేకి: జ. రూ. చూ. టేకి.
పులిగరగల టేకి: జ. రూ. చూ. టేకి.
పులిటేకి: జ. రూ. చూ. టేకి.
పులిమచ్చలటేకి: జ. రూ. చూ. టేకి.
పెద్దమచ్చలటేకి: జ. రూ. చూ. టేకి.
పెద్దటేకి: జ. రూ. చూ. టేకి.
పొదిటేకి: జ. రూ. చూ. టేకి.
బగ్గిలిటేకి: జ. రూ. చూ. టేకి.
బూరగటేకి: జ. రూ. చూ. టేకి.
బూరిపిటేకి: జ. రూ. చూ. టేకి.
బూలిసిటేకి: జ. రూ. చూ.
బొరిసిటేకి: జ. రూ. చూ. టేకి.
మచ్చలటేకి: జ. రూ. చూ. టేకి.
మట్టటేకి: జ. రూ. చూ. టేకి.
ముక్కుటేకి: జ. రూ. చూ. టేకి.
ముక్కుడుటేకి: జ. రూ. చూ. టేకి.
యేటటేకి: జ. రూ. చూ. టేకి.
యిసకరాపుటేకి: జ. రూ. చూ. టేకి.
యిసికటేకి: జ. రూ. చూ. టేకి.
యేటిమట్టటేకి: జ. రూ. చూ. టేకి.
వాలటేకి: జ. రూ. చూ. టేకి.
వాలుగురిటేకి: జ. రూ. చూ. టేకి.
వాట్టేకి: జ. రూ. చూ. టేకి.
వేలుగుటేకి: జ. రూ. చూ. టేకి.
సంకోజీటేకి: జ. రూ. చూ. టేకి.
సప్పిడిటేకి: జ. రూ. చూ. టేకి.
సిన్నటేకి: జ. రూ. చూ. టేకి.
సిందిరపుటేకి: జ. రూ. చూ. టేకి.
సిందుగుటేకి: జ. రూ. చూ. టేకి.
సింబోతుటేకి: జ. రూ. చూ. టేకి.
సింపోతుటేకి: జ. రూ. చూ. టేకి.
సెందిరపుటేకి: జ. రూ. చూ. టేకి.
సేపిరిటేకి: జ. రూ.చూ. టేకి.
సోటారిటేకి: జ. రూ. చూ. టేకి.
టేకు: రూ. చూ. టేకి (కో. 36, 43, 44).
టేకుకొయ్య: పర్యా. చూ. టేకు: పడవ నిర్మాణానికి ఉపయోగించే శ్రేష్ఠమైన కలప (కో. 16).
టేకుబద్ద: దోబ్బదోలకు పైభాగాన 6" వెడల్పుగతే టేకుబద్ద (కో. 35).
టేకె: రూ. చూ. టేకి (కో. 15).
టేకెముల్లు: చూ. టేకి: టేకిచేప తోకనవున్న ముల్లు. చాలా ప్రమాదంగావుంటుంది. గుచ్చుకుంటే ప్రమాదం. తోకపైన వుంటుంది (కో. 15).
టేక్కట్టె(లు): రూ. తేక్కట్టె: తోపెడకు కట్టిన టేకుకర్ర (తె. 16).
టోకు: పర్యా. చూ. టోకున గుత్త కమ్మకం: ఉన్న చేపలన్నిటిని గుత్తపద్ధతిమీద అమ్మడం (కో. 31;

తె. 9, 14, 33).
టోకున గుత్తకమ్మ: పర్యా. టోకు: ఉన్న చేపలన్ని టిని గుత్తపద్ధతిమీద అమ్మడం (తె. 14).
టోపిబుట్ట: జాలరులవేటకు వెళ్ళేటప్పుడు తలపై ధరించే తాటాకుబుట్ట (కో. 47).
ట్వయిన్‌తాడు: గాలానికి కట్టినదారం. దీని చివర గేలం ముల్లుంటుంది. ఆ ముల్లుకు ఎర గుచ్చుతారు (రా. 21).

డ

డక్క: ప్రమాదం. వరదడక. వరదప్రమాదం (కో. 42).
డంగ: రూ. డంగా; కడింలో తాడుకట్టే భాగం, రింగు ఆకారంలో ఉంటుంది (కో. 22).
డంగా: రూ. చూ. డంగ (కో. 16).
డబరా: పడవకు రెండుపక్కల వెలుపలవైపుకట్టే పెద్ద తాడుచుట్ట. పడవ-పడవ రాసుకున్నప్పుడు దెబ్బ దినకుండా ఉండడంకోసం దీన్ని కడతారు (కో. 47).
డబల్‌జేయు: రెట్టింపుచేయడం (తె. 39).
డబులవు: రెట్టింపవడం (తె. 22).
డబుల్జేయు: రెట్టింపుచేయడం (తె. 28).
డబ్బా: ఎరలుంచేకునే పరికరం (కో. 9).
డబ్లివిల్లపోవుట: తలకిందు అవడం (కో. 15).
డబ్లీపడవ: 40 టన్నులబరువు మోసే పడవ (తె. 44).
డమాన్: తెరచాప కిందిభాగం (కో. 13).
డమాన్‌కప్పీ: డమాన్‌తాడుకువున్న కప్పీ (కో. 34).
డమాన్‌కుయ్యి: తెరచాపకింది చివరిభాగం (కో. 23)
డమాన్‌గుబ్బ: గాలి వీచినప్పుడు తెరచాపను లాగి తాడుతోకట్టే కొయ్యగుబ్బ (కో. 22).
డమాన్‌చాప: తెరచాపకింది మూలభాగం (కో. 16).
డమాన్‌తాడు: రూ. డమానుతాడు, డవానుతాడు: తెరచాపకు కిందిమూలన కట్టినతాడు. తెరచాప గాలికి ఎగిరిపోకుండా కట్టేది (కో. 12, 14, 16, 22-24, 34, 50, 53).
డనూన్‌పరమాలు: తెరచాప పక్కభాగంలో పోడవుగావుండే కఱ్ఱ (కో. 7).
డనూన్‌బెజ్జం: పడవ వెనుకనున్న బెజ్జం (కో. 34).
డమాన్‌లాగు: తెరచాపను కుడివైపుకు తిప్పడం (కో. 38).
డమాన్‌వారు: అవరాంవైపుగల కొయ్యపీట. దీనిపై మనుష్యులు నిల్చొని కోలకఱ్ఱ లాగుతారు (కో. 16).
డమాన్‌వొడుం: చాప కిందిభాగం (కో. 24).
డమాని: రూ. చూ. డమాను (కో. 45).
డమాను: రూ. డమాని: 1. తెరచాపపై కుడివైపు మూల; 2. బోటును లాగేతాడు (కో. 45); 3. తెరచాపకు కట్టినతాడు (కో. 35).
డమానుగడ: పరమాన్ గడికి ఎదురుగావున్న చిన్న గడ. దీనికి తెరచాప కడతారు (కో. 53).
డమానుతాడు: రూ. చూ. డమాన్‌తాడు (కో. 5, 16, 32).
డమాను తరకాయించు: పడవను ఆపడం (కో. 16).
డమానుతల: తెరచాప ముందుభాగం మూల. ఇక్కడనే డమాన్‌తాడు కడతారు (కో. 16).
డమాను యిడిపిపెట్టు: పడవ నడకను తగ్గించడం (కో. 35).
డమానులాగు: రూ. డమాల్లాగు, పడవవేగం హెచ్చించడం (కో. 35).
డమానొదులు: పడవ వేగమును తగ్గించడం (కో. 22), (డమాను = తెరచాప).
డమాల్లాగు: రూ. చూ. డమానులాగు (కో. 22).
డమా్రనేకు: తెరచాపలో ఏతతాడు వైపున్న బట్ట భాగం (కో. 45).
డంబరముక్కు: తెప్ప ఎడమచేతి వైపుండే రెండో చెక్క. ఇది త్రికోణాకారంలో ఉంటుంది (కో. 54).
డవాన్‌తాడు: చూ. డమాన్‌తాడు (కో. 16).
డాగుబోడిద: తెప్ప రెండో వైపుకొయ్య (కో. 54).
డాపా: ఉ. డాప: మావు పక్కభాగం. మావుచుట్టు కొద్ది వెడల్పుగా వున్నబద్ద (కో. 27, 33).
డిబ్బా: ఉ. డబ్బాల్; బ. డబ్బాలు; పర్యా. చూ. ఎత్తు 1. నైలాన్ వలకు పైభాగాన కడతారు. వల అడుగున చేప చిక్కుకున్నప్పుడు ఈ డబ్బాలు కదులుతాయి. 2. కిరసనాయిలు ఖాళీ డబ్బాకు సీలువేసి, మధ్యలో చిక్కంగట్టాలి. అటొకటి, ఇటొకటి డబ్బాలు చివరన కడతారు. మధ్యలో కూర్చొని నడుపుకుంటూ వెడతారు. ఈ డబ్బాలు తెప్పవలె నీటిలోనికి వెళ్ళేందు కుపయోగపడతాయి. కాళ్ళాడిస్తే ఇది సైకిలులాగా ముందుకుపోతుంది. నదిలో చేపలవేటకు బెత్తాదెవల, కచ్చాల, మొదలైన వలలు వాడుతారు (కో. 20; తె. 31, 33, 38).
డామనితాడు: ఒక పొడుగాటి తాడుకి చాలా గాలాలు

కట్టి నీటిలో పాతిన కొయ్యలకు కడతారు. దీన్నే డామనితాడు అంటారు. ఎరలుగా రొయ్యల కడతారు. జెల్లపిల్లలు, మొయ్య, బుడంచేపలు పడతాయి (కో. 3).

డామనిముళ్ళు: జనపనారతాడుకు గాలాలు వరుసగా కట్టి నీటిమీద విడుస్తారు (రా. 4).

డామె: రూ. చూ. డావు (కో. 20).

డావు: రూ. డామె: ఆనకట్ట (నాగార్జునసాగర్ డామ్) (తె. 33).

డావుబోడిద: పర్యా. చూ. డావు: పడవ ఎడమభాగం (కో. 54).

డింగి: రూ. డింగీలు; పర్యా. వేటనావ, వేటపడవ, దిండి: చేపలు పట్టేందు కుపయోగించే చిన్ననావ. 7 టన్నుల బరువుదాకా మోస్తుంది. సాధారణంగా దీన్ని టేకు కర్రతో తయారుచేస్తారు. 7½ గజాల పొడవు, 3½ అడవుల వెడల్పు వుంటుంది (కో. 13, 17, 45) (చూ. చి. 94).

డింగీలు: రూ. రూ. డింగి (కో. 22).

డింజిపడవ: పెద్దసైజు పడవ.

డిండిడావు: దిండి ఆనకట్ట. ఇందులో చేపలు దొరుకుతాయి (తె. 33).

డిప్ప: గేలం ముల్లు పైభాగం. గుండ్రంగా వుంటుంది. ఇక్కడే తాడు కడతారు (కో. 31).

డిశెంబరు: ఆగష్టు - డిసెంబరు మధ్యకాలంలో ఎక్కువగా గేలాలతో చేపలు పడతారు (కో. 45).

డీకుమేస్త్రి: పది మనుష్యులకంటే ఎక్కువమందిని అజమాయిషీ చేసేవాడు (కో. 50).

డుంపు: వలను నీటిపై వదలినప్పుడు చేపలను కంగారుపెట్టి వలలో పడేటట్లుచేస్తారు. చేపలను కంగారు పెట్టటానికి వీరు నీటిమీద కట్టెతోగానీ, చేత్తోగానీ చేసే చప్పుడును 'డుంపు' అంటారు (రా. 24).

డులి(లేదా)డుళి:ఆడతాబేలు. A female tortoise, (Br. 373).

డెక్కలు: ఎండ్రకాయల గిట్టలు (కో. 34).

డెక్కరాయి: చేపలు తినేపిట్ట. పచ్చని రెక్కలుంటాయి. పొట్ట తెలుపురంగు. ముక్కు చిన్నది. రెక్కలు పచ్చగా ఉంటాయి (కో. 27).

డెనూనుతాడు: తెరచాప ముందున్న పరమాను చువ్వకు కట్టేతాడు (కో. 17).

డైలమెటుపద్ధతి: చేపలను కాల్చిచంపే పద్ధతి (రా. 31).

డొలక: నత్త గుల్లపైనవున్న గుల్ల. బొచ్చె లేక పెంకు (Shell) (తె. 3).

డొల్ల: 'దోనె' లోపలి ప్రదేశాన్ని 'దొల్ల' అంటారు (కో. 27).

డొల్లగ: కొడమ అనుపైన వుండే ప్రదేశం. అంతా కలిపి డొల్లగ అంటారు (రా. 23).

డోక్(ఉర్దూ): పర్యా. గురిజె: పొడవు 3 అంగుళాల నుండి 8 అంగుళాల వరకూ, వెడల్పు అంగుళం నుంచి 3 అంగుళాలవరకూ, ఎత్తు 2 నుంచి 4 అంగుళాల వరకూ ఉంటుంది. మూతి వెడల్పుగా, మాల పంకిడిగాడివలె గుండ్రంగా ఉంటుంది. వెన్నున, పక్కలు, కింద, చెంపల వద్ద రెండు ఈకలుంటాయి. వెన్నున, అడుగున వుండే ఈకలు చివరిదాకా ఉంటాయి. మీసాలుండవు, ముల్లుండదు. ఆకారం క్రొరమట్టవలె ఉంటుంది. దానికంటె చిన్నది. తోక జల్లిగా ఉంటుంది పొట్టుండదు. పొట్టులాగా చిన్నచిన్న చుక్కలుంటాయి. నలుపు రంగులో ఉంటుంది. ఎక్కువగా దొరుకుతాయి. పిల్లలను చేసి పెంచుతుంది (తె. 14).

డోన్గర్: లోతు (తె. 10).

డోంముళ్ళు: ఇరగోల భాగం. వల పైభాగం కింది భాగం కలసివుండే ప్రదేశం. ఇచ్చట వేయబడిన ముళ్ళే 'డోంముళ్ళ'ంటారు. ఇది చేపలు పోయే మార్గం (కో. 47).

డోయిరతోపాల: తోపాలల్లో ఇదొక రకం (తె. 8).

డోర: దీనికి అంకెకు (బారకు) 5 గాలాలుంటాయి. దీని దారం 30 బారలుంటుంది దీనికి రెండు చివరలకు కట్టె వేస్తారు. గట్టున ముడేసి దీన్ని నీళ్ళల్లో వేస్తారు. అట్లా ఒకరోజుదాకా నీళ్ళల్లో ఉంచుతారు. పొద్దున గాని, పొద్దుకుంకిన తర్వాతగాని తీసుకుంటారు (రా. 35).

డోరల్: కర్ర లేకుండా వాడేగేలం. తాటిని లావుగా పేనుతారు. కొండిదగ్గిర దూది బెట్టి ఈ తాడును గేలానికి కడతారు. చెరువుల్లోనూ, వాగుల్లోనూ, నాచులేని చోట దీన్ని వాడతారు. కప్పను ఎరగా గుచ్చుతారు. చేతిలోని తాడును గట్టునపెట్టి, రాయ పెడతారు (తె. 15, 23).

డోరియామొక్క: ఇది తెప్పమానుకు, (కొయ్య) మానుకు మధ్య వుండే చిన్నకొయ్యముక్క. 'రెయు' కర్రతో చేస్తారు (కో. 45).

డోరు: తాడు (తె. 32).

డోర్లుగేలం: దీన్ని ఆగష్టు నెలనుంచి వాడతారు. దీనిలో

బంకజెల్ల పడుతుంది. 20 నెంబరు నూలుతో నేస్తారు. ఢోర్లు నావమీన అట్టే పెట్టుకుని చివర రాయినిగాని, ఇనుపగుండుగాని కట్టి ఏట్లోకి విసురుతారు. ఒక పొడవు తాడుకు మధ్య మధ్యన గాలాలు కడతారు. దీన్ని డోర్లుగాలం అంటారు. ఇందులో బుర్రమట్టలు, జెల్లలు పడతాయి (కో. 22).

డోల: వలకన్ను (తె. 19).

డోలాపున్నమ: వైశాఖమాసంలో వచ్చే పౌర్ణమి రోజున జరుపుకునే పండుగ. దీపాలు వెలిగించి పాటలు పాడుతుంటారు. మరునాడు కోనేటిలో స్నానం చేసి సింహాచలం వెళ్ళి మొక్కులు చెల్లించుకుంటారు (కో. 46).

డోలీ: ఉ. డోలీ; పర్యా. చూ. డోలీదామెర: ఇది ఒక రకం దామెరగాలం. కర్రకు పొడవుతాడు కడుతారు. ఒకే గాలంకడతారు (తె. 11).

డోలీదామెర: పర్యా. ఢోలీ: ఇది దామెర గాలాల్లో ఒకరకం. కర్రకు పొడవుతాడు కడతారు. ఒకే గాలం కడతారు (తె. 11).

డోలుముచ్చు: వెడల్పుగా నల్లగా వుంటుంది. ఒకరకం చేప (కో. 7).

డోలుమొత్తతడికి: మూలు బొక్క (కిటికీ) ని మూసేందుకుపయోగించే తడిక (కో. 22).

డోలె: పర్యా. చూ. కన్ను: వలకన్ను. పోగుకి పోగుకి మధ్య వచ్చే ఖాళీ నాలుగువైపులా దారాలుంటాయి. చతురంగా వుంటుంది. పోగుని నాలుగు మెలికలు వేస్తారు. ఈ కన్ను చేపలు పట్టడానికి వీలుగా వలకు తీస్తారు. ఇవి వలలనుబట్టి ఉంటాయి (తె. 19).

డొక్కతాగు: 1. 'జానితాడు' గేలంలో ముక్కట్టు అనే దానికి కట్టిన తాడు (కో. 31); 2. కొబ్బరితాడు (కో. 36).

ఢిల్లావపీత: నల్లని శరీరంపైన చుక్కలను కల్గిన ఒక రకం పీత (కో. 45).

త

తకిడేకర్ర: రూ. చూ. తకిలీకర్ర (తె. 4, 36).

తకిరీ: రూ. చూ. తకిలీ (కో. 15).

తకిలీ: రూ. తకిళ, తకిరీ, తక్కిలి; పర్యా. చూ. తక్కె: 1. నూలును ఏ పోగుకాపోగును కాలికేసుకుని తీయడాన్నే తక్కె అంటారు. 2. నూలును కదురుతో పురిబెట్టబోయేముందు చేతికి చుట్టుకుంటారు. చేతికి చుట్టుకున్న ఈ దారాన్నే తక్కీ అంటారు (తె. 36).

తకిలీకర్ర: రూ. తకిడీకర్ర: కదురుకుపైకి పొడుగ్గా వుండే వూచ (తె. 4, 36).

తకిలీబిళ్ళ: కదురుకు వేసిన గుండ్రటి బిళ్ళ. సీసంగానీ, ఇనుముగానీ వేయవచ్చు (తె. 36).

తకిళ: ఉ. తకిళీ; రూ. చూ. తకిలీ (కో. 51).

తక్క: చూ. టక్క: టెంకాయ చెక్కలనుంచి పీచు తీసి తాళ్లు అల్లేటప్పుడు, కింద నానిన కొబ్బరిమట్ట పెట్టి పైనకొట్టే చెక్క. కొయ్యతో చేస్తారు. కొబ్బరి పేడు చితగ్గొట్టే పరికరం (కో. 36, 53, 54).

తక్కగుదులు: పడవలో పక్కన నిలబెట్టిన చెక్కలు (కో. 37).

తక్కడి: రూ. చూ. తక్కెడ (తె. 15, 16, 18, 23, 31).

తక్కి: రూ. చూ. తక్కె (కో. 16, 30, 36).

తక్కిడి: రూ. చూ. తక్కెడ (తె. 17; రా. 24).

తక్కిడి ఎత్తిలి: దీన్నే 'గోరు ఎత్తిలి' అంటారు. మేదరి తడికలతో నిర్మిస్తారు. దీంతో చేపలు పడతారు. ముందుభాగం త్రిభుజాకారంతో వెడల్పుగా ఉండి, వెనుకభాగం కోసుగా, సన్నగా ఉంటుంది (రా. 21); (చూ. చి. 49).

తక్కిడిబిల్ల: కదురుకు వేయబడిన బిళ్ళను తక్కిడి బిళ్ళ అంటారు (తె. 4, 30).

తక్కిలి: రూ. చూ. తకిలీ (కో. 26).

తక్కీ: ఉ. తక్కె; రూ. చూ. తక్కె (కో. 15, 16, 30, 33, 36, 38).

తక్కె: రూ. టక్కి, తక్కి, తక్కీ; పర్యా. తకిలీ: 1. నూలును ఏ పోగు కాపోగును కాలికేసుకొని తీయడాన్నే తక్కె అంటారు. 2. నూలును కదురుతో పురిబెట్టబోయే ముందు చేతికి చుట్టుకుంటారు. చేతికి చుట్టుకున్న ఈ దారాన్నే తక్కు అంటారు (కో. 16, 24, 30, 33, 36, 38).

తక్కెడ: రూ. తక్కడి, తక్కిడి, తొక్కిడి; పర్యా. త్రాసు: 1. చేపలను తూకం వేయడానికుపయోగించే కదనం. ఇనుముతో తయారు చేస్తారు (కో. 10, 15, 16, 45; తె. 9, 12, 32; రా. 12–15, 18, 21, 22, 25); 2. ఒకవీశె. తూనికలో ఒక ప్రమాణం (తె. 22–24).

తక్కెడకుడుక: పర్యా. చూ. తక్కెడపళ్ళెం, శిబ్బి: త్రాసు పళ్ళెం. ఇనుపరేకుతో తయారుచేస్తారు (తె. 12); ఇవి రెండు వుంటాయి. వీటిని దండి కర్రకు రెండువైపులా వేలాడకడతారు. ఈత,

వెదురు బద్దలతో కానీ, రేకులతో కానీ వీటిని తయారుచేస్తారు. ఒకవైపు చేపలు, మరొక వైపు తూనికరాళ్ళు వేసి తూకం తూస్తారు (తె. 12).

తక్కెడపళ్ళెం: పర్యా. చూ. శిబ్బి: ఇవి రెండు వుంటాయి. వీటిని దండిక్రకు రెండువైపులా వేలాడకడతారు. ఈత వెదురు బద్దలతో కానీ, రేకుతో కానీ, వీటిని తయారుచేస్తారు. ఒకవైపు చేపలు, మరొకవైపు తూనికరాళ్ళు వేసి తూకం తూస్తారు.

తక్కెడపుల్ల: తక్కెడపైనవుండే పుల్ల. దీనికి శిబ్బులు కడతారు (రా. 13).

తక్కెడబాటు: ఒక వీశె తూచే రాయి (తె. 22).

తక్కెడి: రూ. చూ. తక్కెడ (రా. 7, 24).

తక్కోలుబల్ల: పడవలో కూర్చునేందుకు, కోల లాగేందుకు వేసిన బల్ల (కో. 54).

తగిరిపెట్టు: వలను తయారుచేసిన తరువాత వలకు రంగుపెడతారు. ఈ పద్ధతిని తగిరిపెట్టడం అంటారు (కో. 43).

తగురుసెక్క: వలను తయారుచేసేటప్పుడు వలకు రంగుపెట్టటాని కుపయోగపడే చెక్క. సామాన్యంగా కొందరు గెద్దర్చెక్క, తుమ్మచెక్క వాడుతారు (కో. 43).

తగులు: రూ. తగులుకొను, తగుల్కొను: గాలం విసరినతర్వాత చేప గాలంలో చిక్కుకుంటుంది. దీనినే చేప తగులుకుంది అంటారు (కో. 6, 20, 35, 41).

తగులుకొను: రూ. చూ. తగులు (తె. 6, 41).

తగుళ్ళు: సముద్రంలో అక్కడక్కడావుండే రాళ్ళు, కొండలు. వీటికి పడవ తగులుతుంది. తగుళ్ళు తగులకుండా జాగ్రత్తపడతారు (కో. 45, 50, 53, 54).

తగుల్కొను: రూ. చూ. తగులు (తె. 35).

తంకుజెల్ల: చూ. జెల్ల: జెల్లజాతి చేప (కో. 54).

తంగసు: గేలానికి కట్టినతాడును తంగసు అంటారు. ఇది సామాన్యంగా నైలాన్‌తీగె అయివుంటుంది, కొరదలగేలం, విసురుగేలాలలో ఉంటుంది (రా.19).

తంగిస: రూ. తంగసు: గాలానికి కట్టిన తాడును తంగిస అంటారు (రా. 1).

తంగేడు ఆకు: తంగేడుచెట్టు ఆకులు. వీటిని కొడమ పిర్ర (వెనుక)కు, చేపలు తప్పించుకొనిపోకుండా వుండేందుకై అడ్డుగాపెడతారు (రా. 20, 23).

తంగోజ్‌తివ్వ: గాలాలకుకట్టే సిల్కు, నైలాన్ దారాలను తంగోజీతివ్వ అంటారు (కో. 39).

తచ్చు: కొడిమెకు పైపైపు రెండుఅంచులు కలిపి బిగించిన వెదురుకట్టె (లేక) తాడును తచ్చు అంటారు. గట్టిగ ఉండేందుకు, కదలకుండా వుండేందుకు దీనిని కడతారు (తె. 2).

తట్ట: రూ. తట్టి: గంప లేక బుట్ట. ఎగుమతిదిగుమతులలో పచ్చి చేపలను చేరవేయడానికి, ఎండుచేపలను నిల్వ ఉంచడానికి అల్లిన ఈతాకు లేదా తాటాకు బుట్టలు (కో. 3, 16) (చూ. చి. 76).

తట్టకొర: పర్యా. చూ. బొద్దుగొర: కొరజాతికి చెందిన చేప. మూరెడుపొడవున, దోసెడువెడల్పున వుండే యీ చేప తెల్లగా, వెన్నుమీద ముల్లుకలిగివుంటుంది. శరీరంమీద నామాలవలె చుక్కలుంటాయి. పట్టుకుంటే చేతినుంచి జారిపోతుంది (కో. 50).

తట్టడ: పర్యా. చూ. ఆసుకొడిమె: వలల రకానికి చెందింది. ఏటిలో, కాలువల్లో, చెరువుల్లో దీన్ని వాడుతారు. ఈంకాయపుల్లలతో దీన్ని చేస్తారు. చేపలు ఎత్తలిలో పడిన తర్వాత కట్టె ఎత్తుతారు. ఉల్స, జెల్ల, కొరద, ఇసుకదొందు, పాపెర, కుంటి ముక్కు, కుచ్చు, చిత్తర, కనుగు మొదలైన చేపలు పడతాయి (రా. 21).

తట్టడ ఎత్తలి: పర్యా. చూ. ఆసుకొడిమె: వలలరకానికిచెందింది. ఏటిలో, కాలువలలో, చెరువులలో దీన్ని వాడుతారు. ఈంకాయపుల్లలతో దీన్ని చేస్తారు. చేపలు ఎత్తలిలో పడినతర్వాత కట్టెపట్టుకొని ఎత్తుతారు. ఉల్స, జెల్ల, కొరద, ఇసుకదొందు, పాపెర, కుంటిముక్కు, కుచ్చు, చిత్తర, కనుగు మొదలైన చేపలు పడతాయి (రా. 21) (చూ. చి. 48).

తట్టపాము: పర్యా. చూ. నీటిపాము: నల్లని కట్లను కల్గి, నలుపు, పసుపురంగుల్లో ఉండే ఒకరకం నీటి పాము. చేపలను పట్టేటప్పుడు వలతోపాటువస్తుంది. తినరు (కో. 45, 47).

తట్టాపు: బ. తట్టావులు: తెరచాప గుడ్డకు, కర్రకు కలిపివేసిన ముడి (కో. 45).

తట్టి[1]: అరచేయి వెడల్పుంటుంది. జానెడు పొడవుంటుంది. తెల్లగ, పచ్చగ ఉంటుంది. పొల్సుండదు. తోకచిన్నది, సన్నగా ఉంటుంది. గోరు చిన్నది. మాంసం మెత్తగాఉంటుంది, చేప పల్చగాఉంటుంది. రెక్కలుంటాయి (కో. 39, 45, 47).

తట్టి[2]: రూ. చూ. తట్ట (తె. 16).

తట్టు: పర్యా. తట్టుబల్ల: అవరం లేక అనింపైపు చివర వెడల్పుగావున్న భాగం, దీని కిందిభాగం

గూడువలె ఉంటుంది. దీనిపై మనిషి నిల్చొని గెడ వేసి పడవ నడుపుతాడు (కో. 16, 21, 47, 53, 54).

తట్టుకొను: చేపగాలానికి చిక్కుకొనడాన్నే తట్టుకొనడం అంటారు (తె. 10).

తట్టుచెక్క: వాలుపలక పైభాగాన నీటిలో ఉండే వెడల్పు పలక. చెక్కది. పడవ దిశను మార్చడానికి ఉపయోగిస్తుంది (కో. 5).

తట్టుబల్ల: పర్యా. చూ. తట్టు: అవరం లేక అనిం వైపు చివర వెడల్పుగా వున్నభాగం. దీని కింది భాగం గూడువలె ఉంటుంది. దీనిపై మనిషి నిల్చొని గెడవేసి పడవను నడుపుతాడు (కో. 45).

తట్టులు: పడవ రెండువైపులు (కో. 54).

తట్టువల: ఈ వలను బెంగుళూరు దగ్గర చింతామణి, శ్రీనివాసపురం అనేచోట కొంటారు. దీనిలో అన్ని రకాల చేపలు పడతాయి. ఈ వలకన్ను సూది మొన దూరేంత పరిమాణంలో ఉంటుంది. దీనికి చివర గుడ్డతో కట్టిన సంచివంటి భాగం వుంటుంది. ఈ భాగంలో చేపలు చిక్కుకొంటాయి. చిన్న కర్రతో చేపలను నీటినుంచి తరుముతారు. అపుడు చేపలు భయపడి నీటిలో గూడులాగా వున్న ఈ వలలో దూరిపోతాయి. వలను కర్రలకు కడతారు (రా. 7, 9, 27).

తట్టుసాగలా: చుట్టగా చుట్టినతాడు (కో. 38).

తట్టొరు: అవరం తట్టు దగ్గరున్న ఓరు (కర్ర) (కో. 50).

తడ: తెప్పకు అమర్చే పరికరాలలో ఇది ఒకటి. తండు కర్రతో నీటిలోతోస్తూ ప్రయాణంచేసినట్లు దీనితో నీటినితోస్తూ వెళ్ళవచ్చు. నీటిని నెట్టుతూ తెప్పను కదలించేది. దీర్ఘ చతురస్రాకారపు కొయ్య పలక (కో. 11, 49).

తడక: రూ. తడక, తడికి: 1. నావలలో చేసిన వెదురుబద్దల తడిక. దీనిపై మనుష్యులు కూర్చుంటారు (కో. 31); 2. మాలు (గుడిసె) వాకిలికి అడ్డం బెట్టడానికి వెదురుబద్దలతో తయారుచేసిన తడిక (కో. 34).

తడకబద్దలు: నావ పైభాగంలో ఉంటాయి. వెదురు బద్దలు. వాటిని ఒకదాని వెంబడి మరొకటి బిగించి తడకవలె చేస్తారు. దీనిపై పండుకోవడానికి అనుకూలంగా ఉంటుంది (కో. 22).

తడకబొచ్చె: ఇవి ఏటి చేపలలో ఒకరకం. సుమారు ఒకటిన్నర అడుగుల వెడల్పు, రెండడుల పొడవుండే తెల్లటి చేప. దీనిముట్టు గుండ్రంగా ఉండి దానిపక్కల వెంబడి చెమికల దగ్గర రెండు ఈకలు ఉంటాయి. వీపుమీద నాలుగు వేళ్ళ వెడల్పున ఈక వుంటుంది. పొట్ట అర్ధరూపాయి వెడల్పున ఉంటుంది. తోక పంగల కర్రలాగా చీలి ఉంటుంది (తె. 29).

తడత: ఉ. తడ్డ: 'గూడ'లో అనుపక్కనే ఉన్న పుల్లల అడుగుభాగం పేరు 'తడత' అంటారు. ఈ భాగం నేల అని ఉంటుంది (తె. 13, 14).

తడకబెట్టుట: చేపలను ఉప్పులలో ఊరవేసి తడిక మీద ఎండబెట్టడం (కో. 53).

తడప: తాటి మట్టలనుండి తీసిన తాటినార. దీనితో తిల్లికట్ట కడతారు. ఇది పడవ మరమ్మత్తులో వాడుతారు (కో. 38, 45).

తడపవల: కూనొలవలె ఆకారం. తోక భాగంలో చేపలు పడతాయి. అవి పట్టుకుని లాగితే చేపలు వలలో పడతాయి. చిన్నకళ్ళు. కూనొలకంటె చిన్నకళ్ళు. మొయి చేపలు పడతాయి (కో. 5).

తడమడకలసొ్ర: సొరజాతి చేప (కో. 39).

తడి: తెరచాపను కట్టే పెద్ద మానుకొయ్య (కో. 1).

తడిక: రూ. చూ. తడక (కో. 22, 34, 37).

తడికలు: వెదురు బద్దలతో అల్లినవి. నీటిమీద చేపలు ఎండబెట్తారు. (కొ. 50).

తడికగూడ: చేపలను పట్టటంకోసం ఉపయోగించే తడికతో తయారుచేసిన గూడలు (తె. 36).

తడికబద్దలు: చూ. తడక: వెదురు బద్దలతో చేసిన తడికలు. ఈ తడికెలపైన వీరు పడుకొంటారు (కో. 23).

తడికె: 1. రూ. తడక, బ.వ. తడికెలు: ఈతపుల్లలతో నిర్మిస్తారు. దీనిని పారే నీటిపైపెట్టి, నీళ్ళను పారిస్తారు. చేపలు అపుడు తడికెచివర అమర్చిన "తట్ట" లోనికి వెళ్ళిపోతాయి. గుండు అనే అడవి తీగె ఆకారంకోసం పెడతారు. అన్నిరకాల చేపలు ఇందులో పడతాయి; 2. మొలలోతు నీళ్ళలో దీనిని ఉపయోగిస్తారు. 1000 పుల్లలుంటాయి. "చిట్టి యీత" పుల్లలు తడికెనిర్మాణంలో వాడుతారు. ఇవి కాంచీపురంనుంచి తెప్పిస్తారు. ఒక మనిషికి 1 తడికె చొ॥న చెరువు ఒకపక్కనుంచి తడికెను కాలితో తోసుకుంటూ పోతారు. అదేవిధంగా చాలమంది వెళ్తారు. ఇంకోపక్కనుంచి కొందరు అదేవిధంగా తడికెలను కాలితో నెట్టుకొంటూవస్తారు. రెండు పక్కలవారు ఒకచోట తడికెల నిలబెడతారు. ఆ మధ్యప్రదేశంలోవున్న చేపలను పట్టుకుంటారు. 7

దారంకట్లుతో తడికెపుల్లలను కడతారు. తడికెలు 19 అడుగుల పొడవు, 7 అడుగుల వెడల్పు ఉంటాయి. చేపలు ఎండబెట్టేందుకు వాడుతారు (కో. 27, 50; తె. 6, 30, 33, 35; రా. 2, 6, 31, 32).

తడితగుల్చు: వల అల్లటానికి కావలసిన నూలును తడపటాన్నే తడితగుల్చుట అంటారు (కో. 18).

తడిమట్టి: పర్యా. తడిమన్ను: చేసిపెట్టిన ఎరలు చావకుండా కాపాడడానికి తడిచేసిపెట్టిన మట్టి (కో. 19; తె. 11).

తడిమన్ను: పర్యా. చూ. తడిమట్టి: ఎరలు చావకుండా కాపాడడానికి తడిచేసిపెట్టిన మట్టి (తె. 30, 31, 33, 36).

తడిసక: ఉ. తడియిసుక: ఎరలు చావకుండా కాపాడే తడిమట్టి (తె. 3, 5, 8).

తడుసు: పడవచెక్కల మధ్యనుంచి నీరు లోనికి రాకుండా కట్టిన కట్టు. టెంకాయపీచు ఆ రంధ్రాలలోవేసి బిగిస్తారు (కో. 54).

తడేపార: చూ. తళేపార: పారజాతికిచెందిన చేప.

తడ్డచెక్కలు: పడవ కిందివైపు వేసిన 3 చెక్కలు (కో. 45).

తణుకుకట్టు: వలను నీటిలో పన్నినపుడు వల మునిగిపోకుండా నీటిపై తేల్చడానికి బెండ్లుకడతారు. ఈ బెండ్లను తణుకుకట్ట అంటారు (తె. 41).

తండ: 1. దోనె అడుగు భాగాన్ని తండ అంటారు; 2. తెప్పనీటిలో మునిగిన అడుగుభాగాన్ని తండ అంటారు; 3. చేపలబుట్ట అడుగు భాగాన్ని తండ అంటారు (కో. 15, 26, 34, 38, 39, 50).

తండమాడి: ముదుగుగా వుంటుంది (కో. 44).

తండవ: పసుపురంగు చేప. జానెడు పొడవుంటుంది (కో. 12).

తండా: రూ. తండ: 1. పడవ కిందిభాగం. నీటిలో మునిగి ఉంటుంది (కో. 3, 5, 14, 16, 24, 37, 53, 54); 2. పడవ రెండు భాగాలను కలిపే పడవ భాగం. సిరిసిమకొయ్యతో చేస్తారు (కో. 22, 34, 45).

తండాడి: ఒకరకం చేప (కో. 11).

తండాసరి: తెప్ప అడుగుభాగాన్నే తండాసరి అంటారు (కో. 12).

తండితాడు: పీతలగూడుకు కట్టినతాడును తండితాడు అంటారు (కో. 47).

తండీలు: 1. చుక్కానిని తిప్పేతాడు (కో. 38, 50); 2. పడవ అజమాయిషీ చేసే వ్యక్తి (కో. 16); 3. లెక్కలు రాసేవ్యక్తి (కో. 16).

తండు: బ. తండ్లు; పర్యా. చూ. తెడ్డు: నీటిని వెనుకకు నెడుతూ పడవను ముందుకు నడపడానికి ఉపయోగించే కొయ్య పరికరం. ముందుభాగం సన్నగా పొడుగ్గాను, కిందిభాగం వెడల్పుగానూ ఉంటుంది. సాధారణంగా పడవ పరిమాణాన్ని బట్టి దీని పరిమాణం ఆధారపడి ఉంటుంది (కో. 15).

తండుకర్ర: ఉ. తండుకర్ర; బ. తండుకర్రలు: తండుగుచెట్టు కర్రలు. ఇవి అడవిలో ఉంటాయి. తెప్పను నీటిలో నెట్టుకొనిపోయే తెడ్డుకు ఈ జాతి కర్రను వాడుతారు (కో. 10, 12, 14, 16, 26, 28).

తండేలు: పడవవాళ్ళ మేస్త్రీ (కో. 22).

తనప: చూ. తనాపి: కాలువలో నీటికోతవల్ల యేర్పడిన మెరక ప్రదేశం (కో. 21).

తనాపి: పడవ ముందుభాగంలోని తట్టు లోపలి గూడు వంటి భాగం. వర్షంవస్తే గుడ్డలు పెట్టుకునేందుకు, మనుష్యులు కూర్చునేందుకు ఉపయోగిస్తుంది (కో. 24).

తనివి: సముద్రపు ఒడ్డున నీటి తాకిడికి యేర్పడిన గుంట (కో. 12).

తన్ని: చేపలు పట్టేటప్పుడు నదిలోగానీ, సరస్సులోగానీ నీరు తెప్పను ఢీ కొంటుంది. దీనినే నీరు తన్నింది అంటారు (కో. 7).

తన్నిపాము: ఉ. తన్నిపాంబు: చిన్న మూతి, సన్నని పొడుగాటి తోక కల్గి సుమారు రెండు బారల పొడుగుండే నీటిపాము. శరీరం పైన మచ్చలుంటాయి. సాధారణంగా సముద్రంలో ఉంటుంది (కో. 5).

తన్ను: పడిదివాలిపోకుండా వెనుకభాగాలలో లోపలివైపున బలంకోసం వేసిన చెక్కలు (కో. 39).

తన్నుసీలు: తెప్ప ముందు భాగాలలో వుండే చీల ముక్క (కో. 43).

తన్నెసిరి: రెండు గర్ర తెప్పలో ముందుభాగంలో అడ్డంగా వేయబడిన సన్నటి చెక్క. ఇది పైన కిందవున్న రెండు చెక్కలను కలిపి బిగించి పడుతుంది (కో. 39).

తందూన్: (ఉర్దూ): గాలం దారాన్నే ఉర్దూలో తందూన్ అంటారు (తె. 6).

తప్పి: పర్యా. చూ. సుర్దాలు: గూడు పడవలో వంట వండుకునే ప్రదేశం (కో. 22).

తప్పికగా ఉండడం: బద్దగా ఉండడం (రా. 18).

తప్పు: భర్త భార్యను విడిచిపెడితే తప్పు. తప్పు

చేసినవారికి విధించే రుసుం; అధికారి (బోయుడు) దండన విధిస్తాడు (కో. 50; రా. 27).

తప్పుకొను: రవాణా పడవలో చెక్కలమీద పడుకునే చోటు (కో. 37).

తప్పుచెక్కలు: పడవలో మనుష్యులు నీళ్ళలో నిల్చోకుండ ఉపయోగించే చెక్కలు (కో. 22).

తమరుకట్టె: ఉ. తమరకట్టె: ఎత్తిడి ముందుభాగంలో పెట్టిన పంగలు కట్టెను తమరుకట్టె అంటారు. దీనివల్ల 'ఎత్తిడి' ముందుభాగం తెరచుకొన్నట్లు ఉంటుంది. దీన్ని పట్టుకునే 'ఎత్తిని' ఉపయోగించి చేపలు పడతారు (రా. 21).

తమ్మసేప: వైద్యకారి. దీని బంకను గోధుమపిండిలో కలిపి మాత్రలుచేసి వాడితే పురుషత్వం పోయిన వానికి తిరిగివస్తుంది (కో. 22).

తమ్మి: రూ. తమ్మె: గాలం ముల్లు బల్లపరుపుగావున్న పైభాగం. ఈ భాగం వెడల్పుగా ఉండి తాడుకట్టడానికి అనుకూలిస్తుంది. వెడల్పుగా ఉన్నందువల్ల కట్టినతాడు జారిపోదు (కో. 31, తె. 18).

తమ్మిలాయ: చేపలు తినే పిట్ట (కో. 27).

తమ్మె: రూ. చూ. తమ్మి (తె. 18).

త్రమేలు: తాంత్రేలుడబ్బ. దీన్ని ఎరలుంచుకోవడానికుపయోగిస్తారు (తె. 8).

తంబకజెల్లా: ఉ. తంబకజల్ల; చూ. జెల్ల: బద్దగా వుంటుంది. చేప ముఖం తెలుపు. తెల్లజాతి చేప (కో. 9).

తంబరొట్టె: బ. వ. తంబరొట్టెలు; రూ. తంబారట్టి, తంబరెట్ట, తంబరొట్లు, తొంబరొట్టె, తొంబరొట్లు. తొమ్మరెట్టి; పర్యా. చూ. అదలంకాకి. కళ్ళు రెండు ఎడమపక్కనుంటాయి. ముక్కు ముందుభాగం పొడవుగా ఉండి కిందికి కొక్కెం ఆకారంలో వంచబడి ఉంటుంది. నోరు చిన్నదిగా ఉండి సరిసమానంగా ఉండదు. చిన్నపళ్ళు కుడిభాగాన మాత్రం ఉంటాయి. పక్కరెక్కలుండవు. గుదం రెక్క, వీపురెక్క తోకచుట్టు ఉంటాయి. రంగు ఉండే దానిపైభాగాన 2 లేక 3 పక్కగీతలుంటాయి. కొన్ని ఒకటిన్నర అడుగులు పెరుగుతాయి. సముద్రంలో, ఉప్పుటేర్లలో ఉంటాయి (కో. 7, 24; రా. 16).

తంబరొట్లు: రూ. చూ. తంబరొట్టె (కో. 7, 24; రా. 13, 17).

తంబారట్టి: రూ. చూ. తంబరొట్టె (కో. 7).

తంబి: తాటేకు బుట్టపైభాగంలో పట్టుకొనే తాళ్ళను తంబి అంటారు (రా. 3).

తంబు (ఉర్దూ): పర్యా. చూ. మలుగుబాపెర: ఇవి ఎరుపు, నలుపురంగులలో ఉంటాయి. ఎరుపురంగు మలుగులలో రెండు అడుగుల పొడవుంటుంది. నల్ల మలుగు దాదాపు ఐదారు అడుగుల పొడవు వరకు ఉంటుంది. ¼ గజం వెడల్పు ఉంటాయి. వెన్ను మధ్యనుంచి తోకవరకు ఈకెలుంటాయి. జగ్గలవద్ద రెండు ఈకెలుంటాయి. సన్నగా, పొడవుగా తలవద్ద రెండు చిన్నరెక్కలుంటాయి. ఆకారం, మూతి పాములాగుంటుంది. చెంపలకింద రెండు చిన్న చిల్లులుంటాయి. తోకవద్ద వెడల్పు ఈకె ఉంటుంది. పొట్టుండదు. రుచిగా ఉంటుంది. రోగగ్రస్తులకు వాడుతారు. కరుస్తుంది. పెద్ద నొప్పి కలుగుతుంది. వెన్నుమీద ఎక్కువగా ముళ్ళుంటాయి. దీనిలో కొంచెం నూనె వస్తుంది. తోక సన్నగా ఉంటుంది. మలు శరీరంమీది జిగటను గోధుమపిండితో కలిపి మాత్రల రూపంలో తింటే మగతనం తక్కువైన వారికి అది తిరిగివస్తుంది. ఈ చేపలు సముద్రంలో, ఉప్పుకయ్యలలో లభిస్తాయి. కప్పలను, చేపలను, ఎండ్రకాయలను తింటుంది. కోడిపిల్లలను, పక్షి పిల్లలను తింటుంది (తె. 13, 14).

తంబె: గేలం ముల్లుపైభాగం. ఈ భాగంలో సేతాడు కడతారు (రా. 16).

తంబోజిగాళ్ళు: తెలుపు. జెల్ల ఆకారంలో ఉంటుంది. 3 ముళ్లుంటాయి. ఒక రకం చేప (రా. 2).

తయారవు: నిల్వచేయడానికి సిద్ధంగా చేపలు ఎండడం (తె. 12, 18).

తరకమట గిడస: మట్టజాతి చేప. మట్టగిడస చేపలలో ఒక భేదము. బాగా నల్లగా ఉంటుంది (కో. 35).

తరపడు: బరువెక్కువై నావ ఒక పక్కకు ఒరగడం (కో. 22).

తరపనం: పర్యా. చూ. తొరపడం: పడవ చెక్కలకు రంధ్రాలువేసే సాధనం. పైభాగంలో పట్టుకునేందుకు కొయ్య వుంటుంది. దానికి ఇనుపవూచ వుంటుంది. ఆ వూచ కిందిభాగంలో మెలికలు తిరిగిన భాగం, 'చుట్టు' ఉంటుంది. ఆ చుట్టుకింద 'మొన' ఉంటుంది. చెక్కమీదపెట్టి తిప్పితే రంధ్రం ఏర్పడుతుంది (కో. 47).

తరపెల: రూ. చూ. తరిపెల (రా. 18).

తరమాణి: (పిడి) 40 నెంబరు, 10 నెంబరు నూలు తెచ్చి నానవేయడం (కో. 54).

తరమాణివేయడం: 'తరమాణి' లో నూలువేయడం

కాళ్ళకె త్తడం (కో. 54).

తరమానదాగ: నూలు నానవేయడాని కుపయోగించే తొట్టివంటి వస్తువు (కో. 45).

తరంబడు: సరకు ఎక్కువై పడవ పక్కకి వాలడం (కో. 22).

తరసనకొల: చూ. తర్సన్కొల (తె. 30, 37).

తరాకు: పరమాన్గడ కట్టిన వైపుండే చాపభాగం (కో. 38),

తరాజు: రూ. చూ. త్రాసు (తె. 16, 22, 24-26, 28, 29, 38).

తరాసు: రూ. చూ. త్రాసు (కో. 16; రా. 3).

తరికోలబల్ల: పడవలో అడ్డుగా వేసిన బల్ల. దీనిపై కూర్చుని 'తలికోల' తాగుతారు (కో. 45).

తరిపి: వల ఒక పక్కభాగాన్ని తరిపి అంటారు (కో. 43).

తరిపెల: రూ. తరపెల: 1. ఏటిలో నీరునిలిచిన గుంట 2. ఏటికాలువ (రా. 14, 15, 17, 18).

తరుగు: తెప్పకు వాడే కొయ్యలకు ఒకదానికి, మరొక దానికి పరిమాణ భేదాలవల్ల వచ్చే హెచ్చు తగ్గులు (కో. 7).

తరుగుడు: ఒరుసాల మొదటిభాగాన గల లోహంతో చేయబడిన రింగు. దీనిని రాగితో తయారు చేస్తారు. తాటియాకెంతో కూడా తయారుచేస్తారు. ఇనుప కడియం ఉపయోగిస్తారు (కో. 28, 35).

తరుడు: ఇది ఇనుంతోగాని మరేదైనా వంగెడి వేరుతో గాని, దారంతోగాని గుండ్రంగా కంకణాకారంలో చేయబడి వుంటుంది. ఇది ఇసురొలకు మొట్టమొదట వుంటుంది (కో. 22, 26).

తరుడుగుబ్బ: వలను అల్లేసమయంలో అల్లబడిన కొంతభాగం 'తరుడుగుబ్బ' అంటారు.

తరుముడు తోపెల: రూ. చూ. తర్మద్తోపెల (తె.21).

తరుసువల: చూ. పదారు సుట్లొల మారుపేరు. విసురు వలజాతి వల (కో. 22, 26).

తర్ల: చేతెడు పొడుగుంటుంది. ఈ చేప రంగు తెలుపు. నోరు చిన్నది. మూడు రెక్కలుంటాయి. చిన్న పొల్సుంటుంది. పళ్ళుండవు, మాంసం మెత్తగా, రుచిగా ఉంటుంది. ఇరగొలతో పడతారు (కో. 45, 53).

తర్సనకొల: రూ. చూ. తర్సన్కొల (తె. 30).

తరుసునాచువల: పర్యా. చూ. తరుసుఅనుకువల: విసురువలల జాతివల. 30 లేక 40 నెంబరు నూలు 3 పోగులపురి బెటి ఈ వల అల్లుతారు. సన్న పొలకన్ను కంటె కొంచెం పెద్దగా ఉంటుందీ వల కన్ను. కన్ను ఒక చదరపు అంగుళం పరిమాణంలో ఉంటుంది. ఈ వలకు 14 చేదాళ్ళుంటాయి (చేదాడు అంటే నిలువుదాడు). ఒక్కొక్క నిలువు తాడుకు 3 కుర్దాళ్ళుంటాయి. మూడు కండ్లకొక ఇనుపడూచ ఉంటుంది. ఇది 13 చుట్లొల, 7 చుట్లు పైవల. 6 చుట్లు కిందివల. ఈ వల అన్నికాలాల లోను ఉపయోగడుతుంది. ఈ వలలో బురదమట్ట, జెల్ల, పరక మొదలయిన చేపలు పడతాయి (తె. 32).

తర్సనావల: విసురు వలల జాతికి చెందిన వల (తె. 3).

తరుసుఅనుకువల: ఉ. తర్సన్కొల, తరసనకొల, తర్సనకొల; పర్యా. తరుసునాచువల, తరుసనువల, పదమూడుచుట్లవల: విసురువలల జాతివల. 30 లేక 40 నెంబరు నూలు 3 పోగులపురిబెట్టి ఈ వల అల్లుతారు. సన్నపువల కన్నుకంటె కొంచెం పెద్దగా ఉంటుందీవల కన్ను. కన్ను ఒక చదరపు అంగుళం పరిమాణంలో ఉంటుంది. ఈ వలకు 14 చేదాళ్ళుంటాయి (చేదాడు అంటే నిలువుతాడు). ఒక్కొక్క నిలువుతాడుకు 3 కుర్దాళ్ళుఉంటాయి. మూడు కండ్లకు ఒక ఇనుపడూచ ఉంటుంది. ఇది 13 చుట్లవల, 7 చుట్లుపైవల, 6 చుట్లు కిందివల. ఈ వల అన్ని కాలాలలోను ఉపయోగపడుతుంది. ఈ వలలో బురదమట్ట, జెల్ల, పరక మొదలైన చేపలు పడతాయి (తె. 9, 30, 32, 37, 39).

తర్తాటొల: విసురువలల జాతివల. అదే ఆకారం. దీని కన్ను బొటనవేలు దూరేంత పరిమాణంలో ఉంటుంది (కో. 22).

తర్మ: చేప పొలుసు నూడదీయడం (తె. 20).

తరుముడుతోపువల: ఉ. తర్మద్తోపెల: రొయ్యల్తోపు వలవలెనే వుంటుంది. 20 నెంబరు నూలుతో తయారుచేస్తారు. పరక, జెల్ల, గురిజెజాతి చేపలు పడతాయి. గరకల మీద ఉపయోగించేది (తె. 20, 21).

తర్సుకన్నుమారొల: రూ. చూ. పెద్దమారొల(రా.25).

తర్సుతోపొల: మొట్టతోపొల వలెనే ఉంటుంది. ఈ వల కళ్ళు సన్నపొలవలె కళ్ళు చాలా సన్నగా వుంటాయి (తె. 11).

తర్సువల: రూ. చూ. తర్సొల (రా. 16).

తర్సొల: ఉ. తరుసొల, తర్సువల; పదారు చుట్లొల: విసురువలల జాతివల. అన్నిటికంటె చిన్నకళ్ళు ఉంటాయి. చిటికెన వేలు పట్టేంత పరిమాణంలో ఉంటాయి కళ్ళు. పదారు సుట్లొలకు మారుపేరు

(కో. 22, 36; తె. 30; రా. 2, 3, 11-16, 22).

తల: సేనంలో పైభాగం. తెగులిపైభాగం (కో. 22; తె. 41); కొయ్య "టక్కు" పైభాగం (తె. 41).

తలకట్టు: పర్యా. చూ. వడెం: 1. తోపెలలో పై రెండు కర్రలు కలసినచోట వేసినముడి. 2. మావు పైభాగం. 3. కనూగుబుట్ట మూతి దగ్గరకట్టిన కట్టు. ఈ కట్టు తాటి ఈనెలతో కడతారు (కో. 21; తె. 9, 10).

తలకట్టె: తెప్ప (పొన్కి-తెప్ప) ముందు భాగంలో తెప్పకొయ్యల నాల్గింటిని కలుపుతూ పైనవేసిన కొయ్య (తె. 14).

తలకడుపు: కూనొల, కొండవలలలో అటూయిటూ మనుష్యులు పట్టిలాగే వెదురుకర్రలు. చాలా లావుగా, దృఢంగా వుంటాయి. వీటినిపట్టి వల లాగుతారు. వీటినే పలకకొయ్యలు అంటారు (కో. 5).

తలకప్ప: లావుపాటితల, సన్ననితోక కల్గి ఎరుపు రంగులో ఉండే చిన్నరకం కప్ప. కొన్నాళ్ళకు తోకపోతుంది. తోకపోయిన కప్పనే తలకప్ప అంటారు. ఇది పెరిగితే పెద్దకప్ప అవుతుంది. (కో. 9, 51, 52; తె. 30, 32; రా. 7, 21, 27).

తలకర్రలు: ఉ. తలగర్రలు: 1. ఈ కర్రలు పట్టుకుని మనుష్యులు వలను లాగుతారు. 2. తెడ్డు· తెప్పని నీటిలో తోసేవి. పైన కర్రవలె వుండి కింద చెక్క వెడల్పుగా వుంటుంది (కో. 7, 16, 22). 3. కోలాపొలలో అటూయిటూ చివరల వున్న పట్టు కర్రలు. వీటిని ఇద్దరు మనుష్యులు పట్టి వలను లాగుతారు (కో. 43).

తలకాయ: గేలం ముల్లు (అరికట్టు దగ్గరున్న పై భాగం. గుండ్రంగా వుంటుంది. దీనినే తల కాయ అంటారు (కో. 34; తె. 4).

తలగర్రలు: రూ. చూ. తలకర్రలు (కో. 7).

తలపట్టె: పారేనీరు (తె. 31).

తలపార: రూ. చూ. తళేపార.

తలమలి: పసుపు కుంకుమ కలిపిన బియ్యం. కొత్త దంపతులను దీవించడాని కుపయోగించే అక్షతలు (కో. 41).

తలమాకు: పడవ ముందు భాగానవుండే టేకు చెక్క (కో. 35).

తలమాకుగిడస: తలమాకు మీద పంగలా వుండే టేకు చెక్క. దీనిపైన తెరచాప కొయ్యను ఉంచు తారు (కో. 35).

తలమాను: పడవ నీటిలో పోయేటప్పుడు లేచే మొదటి భాగం (కో. 7).

తలమారం: పడవ ముందుభాగం (కో. 5).

తలముల్లు: వల అల్లేటప్పుడు బద్దకుగుచ్చిన వల కన్నుల ముడులు (తె. 26).

తలంపార: రూ. చూ. తలంబార (కో. 6).

తలంబార: రూ. తలంపార, తలంబారు: పారజాతి చేప. మూరపొడవు, అడుగు వెడల్పు ఉంటుంది. మూతికి కొద్దిదూరాన రెక్కలుంటాయి. తోకకు కొద్దిగ ముందు రెక్కలుంటాయి. వెన్ను నలుపు. తోక పసుపు పచ్చరంగులో ఉంటుంది. మూతిపైన నలుపు, మూతి కింద తెలుపురంగు ఉంటుంది. కొన్ని చేపలు పూర్తి తెలుపురంగుల్లో ఉంటుంది. నీటిలో 25 బారల లోతులో తిరుగుతుంది. పొలు సుండదు (కో. 4, 6, 39, 44, 46).

తలంబారు: రూ. చూ. తలంబార (కో. 45).

తలయపడవు: పడవ ముందు భాగం (కో. 1).

తలయీకలు: చేప ముందు భాగంలో కిందవుండే ఈకలు (రా. 35).

తలరెక్క: చేప పైభాగంలో తలపక్క వుండే రెక్క. (రా. 13).

తలవొలెం: కొడిమెచుట్టు ఉండే కట్టెను తలవొలెం అంటారు (తె. 2).

తలావుకట్టు: తోపెలలో ఎగువకుపోయే రెండు కర్రలు కలసినచోట వేయబడిన కట్టు (తె. 12).

తలాబోజ: రూ. తలబోయ: 1. వల కంగు (తాడు) మీద కట్టిన డబ్బా. 2. తెప్పలకు వలలకు కట్టే బరువు (కో. 38).

తలాబోయ: రూ. చూ. తలాబోజ: తెప్పలకు, వలలకు కట్టేబరువు (కో. 38).

తలారోళ్ళు: పర్యా. రూ. ముత్తరాసులు: చేపలు పట్టే జాతి (రా. 17).

తలికోల: పడవలో ముఖం దగ్గర వుపయోగించే చిన్న తెడ్డు (కో. 45).

తలుగోల: పడవ ముందు భాగంలో (అణేం) మాకుకి అంటిపెట్టుకొని వుండే చెక్క (కో. 50, 54).

తలుపు: తెప్ప లాంతరుభాగం. ఈ భాగంలో మూత తీసి చమురుపోస్తారు (కో. 38).

తలుపులు: లాకు తలుపులు (కో. 34).

తలేకట్టు కవురు: తెప్ప ముందుభాగంలో కొయ్యలను కలిపికట్టే కొబ్బరితాడు (కో. 1).

తలేకర్రలు: వేటకి వెళ్ళినపుడు తడిసిన ఇరగొలను

ఎండవేయడానికి రెండు వైపులా కట్టిన కర్రలు (కో. 50).

తలేకిపార: పారజాతి చెందిన చేప (కో. 49).

తలేమారం: పర్యా. చూ. అండ; తెప్ప ముందు భాగం. నీటిని, గాలిని చీల్చుకుని ముందుకు పోవడానికి ముందు భాగంలో ఎత్తుగా అమర్చిన కొయ్య (కో. 1).

తలేబార: రూ. చూ. తళేపార (కో. 39).

తలేవ: ఒకరకం చేప (కో. 45).

తలేవపార: రూ. చూ. తళేపార (కో. 45).

తలేవుపార: రూ. చూ. తళేపార (కో. 45).

తల్లబాత: పదికాళ్ళను కల్గి తెలుపురంగులో ఉండే ఒకరకం పీత (కో. 45).

తల్లమాయు: పర్యా. తల్లమాగ: మాగజాతి చేప. కడుపు గుండ్రంగా ఉంటుంది. తల కొద్దిగా అవనమబడి ఉంటుంది. పై పెదవి ఉండదు. కింది దౌడ పెద్దదిగా ఉండి, నోరు వెడల్పుగా ఉంటుంది. వీపు రెక్క చిన్నదిగా ఉండి, గుదం రెక్కకు ముందుగా ఉంటుంది. కింది రెక్క వీపు రెక్కకు ముందుగా ఉంటుంది. పక్కగీత పూర్తిగా ఉండదు. తోక రెక్క చీలి ఉంటుంది. పక్కల వెండిరంగు పట్టి వెడల్పుగా ఉంటుంది. నల్లని మచ్చలు, రెక్కలపై ఉంటాయి (కో. 36) (చూ. చి. 169).

తల్కాయ: పర్యా. చూ. తల: చేపలుంచుకునే బుట్టకు మూతిచుట్టూ కట్టినకట్టు (తె. 9, 16, 18, 24, 27, 28).

తల్లికణుపులు: కొంటొల్లలో అటూఇటూ పట్టుకొని లాగే పెద్ద కర్రలు (కో. 36).

తల్లికాళ్ళు: పీతకుండే పెద్దకాళ్ళు. ఇవి రెండు ఉంటాయి (కో. 36).

తల్లిపిట్టలు: చేపలను తన్నుకపోయే పిట్టలు (కో.45).

తల్కొను: చేప గేలంలో చిక్కుకొనడం. చేప మొప్పలలో పూసాలనూలు చిక్కుకొంటాయి (తె. 20, 24).

తళ: రూ. చూ. తడ (తె. 19).

తళాపార: రూ. చూ. తళేపార (కో. 54).

తళాబద్ద: పర్యా. చూ. కత్తావ: నీటిని వెనుకకు నెడుతూ పడవను ముందుకు నడపడానికి ఉపయోగించే కొయ్యపరికరం. ముందుభాగం సన్నగా, పొడవుగానూ, కిందిభాగం వెడల్పుగానూ ఉంటుంది. సాధారణంగా పడవ పరిమాణాన్నిబట్టి దీని పరిమాణం ఆధారపడిఉంటుంది (కో. 54).

తళ్ళుకవురు: పర్యా. లాసు 1. తెరచాప వెదురు గెడలకు, చాపకు కలిపికట్టిన నూలుతాడు 2. తెరచాప ఎగిరిపోకుండా కొయ్యను చాపకుకట్టిన తాళ్ళు (కో. 1.)

తళేపార: ఉ. తలేపార, తలేబార, తళాపార; రూ. తదేపార, తలపార, తెలేపారు; పర్యా. కళేకప్పార, దుమ్మల్లి, మచ్చలోడు: పారజాతికిచెందిన చేప. 5 అడుగుల పొడవు, రెండు అడుగుల వెడల్పువరకు పెరుగుతుంది. మూతి పొడుగు. మూడు రెక్కలుంటాయి. పొల్సుండదు. నెమలికంఠం రంగు, పసుపుపచ్చరంగు కలసిఉంటుంది. పైభాగం నీసరంగు; కిందిభాగం వెండిరంగులో ఉంటుంది. పైన చుక్కలుంటాయి. బరువు 2 కిలోలవరకు తూగుతుంది (కో. 39, 43, 45, 46, 50, 54).

తవలాకు: తమలపాకు వేరడం జాలరుల ఉపవృత్తి (రా. 31).

తవిటిముద్ద: రూ. చూ. తవుడుముద్ద (తె. 30).

తవిటివుండ: రూ. చూ. తవుడుఉండ (రా. 16).

తవుకులు: సారె (కో. 45).

తవుటిపీత: 1. దీని పైభాగం గట్టిగా ఉంటుంది. రెండు డెక్కలుంటాయి. పొట్టకింద ఎనిమిదికాళ్ళుంటాయి. దీనిని తింటారు. 2. రెండు డెక్కలు, ఎనిమిదికాళ్ళు ఉంటాయి. పైభాగం చర్మం చాలా గట్టిగా ఉంటుంది. గోధుమరంగు. తింటారు (కో. 25, 26).

తవుడిసక: తవుడులాగాఉండే మెత్తని ఇసుక. సన్నగా ఉంటుంది. దీనినే బుసక అని కూడా అంటారు (కో. 53).

తవుడు: 1. చేపల కెరగా వాడతారు (కో. 6, 9, 19, 20; తె. 9) 2. ఉడికించిన తవుడును ముద్దగా చేసి ఎరగా వాడుతారు (తె. 15, 23, 27, 29, 39).

తవుడువుండ: ఉ. తవుడు ఉంట; రూ. తవిటి ఉండ, తవుడుండ: తవుడుతెచ్చి, వేపి, ఉడకబెట్టి, గట్టిగా ఉడికినతర్వాత రోటిలోవేసి దంచుతారు. చెక్కలు కడుతుంది. బాగా పిసికి చిన్నచిన్న (నిమ్మకాయల పరిమాణం) ముద్దలు తయారుచేస్తారు. ఈ ఉండను బెండుతాడుకు పుల్లతోకట్టి నీళ్ళలో వదులుతారు. ఈ ఉండలను తింటానికివచ్చిన చేపలు పట్టుకుంటాయి. అపుడు బెండు కదులుతుంది. అది గమనించి వలపన్ని చేపలు పడతారు (తె. 3, 14; రా. 16, 20, 23).

తవుడుండ: రూ. చూ. తవుడు ఉండ (తె. 18,

25, 27).

తవుడు ఉంట: రూ. చూ. తవుసు ఉంట (రా. 16, 20, 23).

తవుడుముద్ద: రూ. తవిటిముద్ద, తౌడుముద్ద: తవుడు ఉండగాచేసి చేపలు పట్టేందుకు ఉపయోగిస్తారు. దీన్ని వలగుడ్డలోపెట్టి పుల్లకుగుచ్చి చేపలు పడతారు (తె. 3, 26).

తవులు: రూ. తవ్వలు: పడవ చెక్కలకున్న బెజ్జాలు. ఈ బెజ్జాలలో నులకతాడు దూర్చి పడవచెక్కలు కడతారు (కో. 47, 50, 51).

తవ్వ: కంత, కన్నం, తెప్పసీలలు బిగించే కంతలు (కో. 45, 47).

తవ్వలు: రూ. చూ. తవులు (కో. 45, 47).

తవ్వ: చిన్న బాడిసలో కొయ్య దిగగొట్టటానికి అనువుగా ఉన్నబెజ్జం. 2. చెక్కలకు వేసిన బెజ్జం (కో. 47).

తవ్వ(లు): 1. తెప్పలో మేకులు బిగించే రంధ్రాలు. 2. వలకి కట్టే రాళ్ళకి, కట్టలకి, తాడు దూర్చే రంధ్రాలు (కో. 45, 47).

తసీలు: ఉ. తాసీలు: ఆదాయానికి చేపలు అమ్మకం వల్ల వచ్చే ఆదాయం చెల్లించే పన్ను (తె. 10).

తస్మి: తగాదాలు వస్తే పెద్దమనుష్యులు ఉభయుల మధ్య చేసే రాజీ (తె. 2).

తాగపెట్టుట: తెప్పను ఒడ్డున పెట్టడం. దరికి చేర్చడం (కో. 10).

తాట: చెట్టు బెరడు; కొమ్మపై పొర (రా. 35).

తాటకమ్మ: తాటాకు. దీనితోనే 'తొత్తి' అనే చేపల బుట్టను అల్లుతారు (తె. 21).

తాటాకు: రూ. చూ. తాటేకు (కో. 15).

తాటాకు తడక: బుట్ట తాటాకుతో అల్లిన భాగాన్ని అంతా కలిపి తాటాకు తడక అంటారు (కో. 48).

తాటాకు నేత: పర్యా. తాటేకుపేనుపు: చేపల బుట్టకు అల్లిన తాటి ఆకుల అల్లిక (తె. 7).

తాటాకు బుట్ట: రూ. తాటాకుల బుట్టి; పర్యా. తాటి బుట్ట: చేపలుంచు కుంటానికి తాటేకులతో అల్లిన బుట్ట. సొరకాయ ఆకారంలో ఉంటుంది (కో. 4, 6, 9, 11).

తాటాకుల బుట్టి: ఉ. తాటేకుబుట్ట; పర్యా. తాటేకు బుంగ, తాటిబుట్ట. తాటాకుతో అల్లిన బుట్ట. ఎండు చేపలను చేరవేయడానికి వాడే తాటాకు బుట్ట (తె. 26).

తాటిఈనె: బ. తాటిఈనెలు; ఉ. తాటిఈను, తాటీనె; పర్యా. తాటేకు ఈన: తాటేకు మధ్యభాగంలో గట్టిగా ఉండేదానికి 'ఈనె' అనిపేరు. బుంగచుట్టూ అల్లుతారు. దీనితో బుంగకు కట్లు కడతారు. వల మరమ్మత్తులో వాడే ఒక పరికరం. వీటితో బుట్టలకు కట్లువేస్తారు. గరినిర్మిస్తారు (కో. 15, 24, 26, 35).

తాటి ఏసు: తాటి వేరు (కో. 15).

తాటికమ్మ: తాటి ఆకు. వీటితో జాలరులు చేపలబుట్ట లను, గూడల (టోపీలు)ను అల్లుకుంటారు (కో. 50; తె. 26).

తాటికాయ: తాటిమాను. దీనిలో తొగరు పోస్తారు. తాటిచెట్టు మొదలు తొలిచి అదిమిలో తొగరుపోసి వలను తొగరుపెడ్తారు (కో. 36).

తాటిచిప్ప: పడవతాళ్ళు, చెక్కలు మొ॥ నరికే ఇనుప పరికరం (కో. 38) (చూ. చి. 117).

తాటి జిగడలు: ఉ. తాటిజిగుళ్ళు: ఒక రకం చేప. (కో. 41).

తాటిజిగుళ్ళు: ఉ. తాటిజిగడలు: తెల్లగవుండి చేతికి దొరకవు. దొరికినా జారిపోతుంది. ఇది తెలుపు. ఇసుకలో దొర్లిపోతుంది. చిన్న మచ్చలుంటాయి (కో. 48).

తాటితాళ్ళు: తాటి నారతో తయారుచేయబడిన తాళ్ళు (కో. 15, 31).

తాటితెప్ప: చేపల వేటకు లోతునీటిలో ప్రయాణించ టానికి సాధనం. తాటిమానును మధ్యకు నరికి మధ్యభాగాన గుల్లగా తొలిచి రెండు మానులను ఇనుపరేకులతో అతుకుతారు. ఇది తాటితెప్ప (తె. 36).

తాటితొట్టి: తాటిచెట్టు మొదలు నుండి మూడు గజాల ముక్కను చేసి దానిలో పొట్టును తొలిచి పైభాగాన గాడిచేస్తారు. ఆ రెండు తాటి మొదుళ్ళను కలిపి రెండు వెదురు కర్రలను కడతారు. వాటిపై కూర్చోవటానికి చెక్కలు వేస్తారు. వాటిమీద లోతు నీటిలోకి ఆరుగురు, ఏడుగురు వేటకువెళ్తారు (తె. 40) (చూ. చి. 86).

తాటిదిమ్మెలు: ఒక వేలుపొడవుండే చేప. చెవులు, తోక ఎరుపురంగులో ఉంటాయి (కో. 42).

తాటినడికట్టు: చేపలబుట్టకు నిలువుగా తాటాకుతో వేసిన నిలువుకట్లు (తె. 10).

తాటినార: తాళ్ళు, నులక మొ॥ తయారుచేయడం కోసం తాటిమట్టలనుండి తీసిన నార (కో. 9).

తాటిపట్టి: తాటిచెట్టుమొదలు చీల్చిన భాగం. దీనిలో తొగరుపోసి వలలు ముంచుతారు. తొగరుపట్టిగా

ఉపయోగిస్తారు (కో. 31).

తాటిపడవ: రూ. చూ. తాటితెప్ప (తె. 36).

తాటిపేడు: తాటిదబ్బలుచీల్చి వీటిలో దెంద, గారి మొదలైనవాటి పై భాగం తయారుచేస్తారు (కో.42).

తాటిపలకదోనె: పర్యా. తాటిబుర్రదోనె: చేపల షికారుకు వెళ్లేందుకూ, ఏటిలో మనుషులను దాటించ డానికుపయోగించే తాటిదోనె. చేవవున్న తాటిచెట్టు సమానంగా రెండుగా చీలుస్తారు. రెండుమూడు రోజులతర్వాత లోపలి గుజ్జును తీసేస్తారు. బొడిపె వైపునిల్చొని దీన్ని నడుపుతారు. ఎక్కువమందిని ఏరు దాటించాలంటే ఇలాంటి దోనెలను రెండింటిని కలిపి తాళ్ళతో కడతారు (కో. 6).

తాటిబుట్ట: తాటాకుతో అల్లినబుట్ట, ఎండుచేపలను చేరవేయడానికి వాడే తాటాకుబుట్ట (కో. 12).

తాటిబుర్రదోనె: పర్యా. చూ. తాటిపలకదోనె: చేపల షికారుకు వెళ్ళేందుకూ, ఏటిలో మనుషులను దాటించడానికుపయోగించే తాటిదోనె. చేవవున్న తాటిచెట్టును సమానంగా, రెండుగా చీలుస్తారు. రెండు మూడురోజుల తర్వాత లోపలిగుజ్జును తీసేస్తారు. బొడిపెవైపు నిల్చొని దీన్ని నడుపుతారు. ఎక్కువ మందిని ఏరు దాటించాలంటే ఇలాంటి దోనెలను రెండింటినికలిపి తాళ్ళతో కడతారు (కో. 16).

తాటిటోణకు: తాటి పైడిప్ప (కో. 15).

తాటిమట్ట: చీల్చిన తాటిమట్టనారతో తాళ్ళు తయారు చేస్తారు. ఊత పైభాగంకూడా తయారుచేస్తారు (కో. 15, 42, 51).

తాటిమట్టగిడిస: మట్టజాతిచేప. మట్టగిడస చేపలలో ఒక భేదం (కో. 21).

తాటిమాను: తాటి తెప్పను తయారుచేయడానికుపయో గించే కొయ్య (తె. 26).

తాటిమిట్ట: రూ. తాటిమెట్ట. ఎర్రగా ఉంటుంది. (Spindle shaped body). ఆరు లేదా ఏడంగు ళాల పొడవుంటుంది. తలవెనుక రెండు రెక్కలు, వెన్నుపై ఒక రెక్క, తోకచివర ఒక రెక్క ఉంటాయి. శరీరం బంకగాఉండి చేతినుండి జారి పోతుంది. వాతపుచేప (కో. 51).

తాటిమీదకళ్ళు: రూ. చూ. తాటి మేకల్లు (కో. 38).

తాటిమెట్ట: రూ. చూ. తాటిమిట్ట (కో. 52).

తాటి మేకల్లు: రూ. తాటిమీద కళ్ళు: గిడసాలలో పెద్దపెద్ద కళ్ళు. ఇవి వెడల్పుగా అల్లుతారు. ఇవి దండితాడుకి పక్కనఉంటాయి. వరిసాలతాడుకు వేసే కళ్ళు (కో. 24).

తాటిమేను: ఉ. దాడిమేను, తాడిమేను, తాటిమీన, దాడిమీన: 25 గజాల పొడవు, 8 గజాల వెడల్పు ఉంటుంది. తలమీద కన్నం ఉంటుంది. పైభాగం నలుపు. కిందిభాగం తెలుపురంగుకల్గి ఉంటుంది. ఎక్కువలోతు నీటిలోఉంటుంది. సంక్రాంతికాలంలో ఒడ్డువైపు వస్తుంది. దీనిననుసరించి చాలరకాల చేపలు వస్తాయి (కో. 45).

తాటిరివ్వ: పర్యా. చూ. రివ్వ: చేపలు వీటి ఆహారం. తెల్లగానూ, బూడిదరంగులోనూ ఉంటాయి. ముక్కు, కాళ్ళు ఎరుపు. కాళ్ళు సన్నం, మెడ పొడుగు, ముక్కు ఉలింగపిట్టల ముక్కునుపోలి ఉంటుంది. రెక్కలు పొడుగు, ముక్కు నీళ్ళలో ముంచి చేపలనుపట్టి తింటుంది. సముద్రంమీద ఎగురుతూ బెస్తలు చేపలను బుట్టలోవేసుకునే సమ యంలో తప్పించుకున్న చేపలను నేర్పుతో తన్నుకు పోతుంది (కో. 51).

తాటిరేకు: తాటేకు, వీటితో చేపల బుట్టలను అందంగా అల్లుతారు (కో. 42).

తాటివల: రూ. తాటివల, తాడువల, తాడాల: విసురు వలల జాతివల. పెద్దాలను పోలి ఉంటుంది. 20 నెంబరు నూలు 10 పోగులు పురిబెట్టి, దాన్ని రెట్టింపుజేసి, తాడు తయారుచేసి, ఆ తాడుతో కన్లు చేస్తారు. వల అల్లుతారు. అన్ని వలల కళ్ళకంటె దీని కన్నుల పరిమాణం పెద్దది. ఈ వలను వాడ టానికి పదిమంది కావాలి. అన్ని రకాలలో వాడు తారు. దీనిలో పెద్దగెండిలు, పెద్దబొచ్చెలు, వాలగలు వెల్లరు, పెద్దకలువలు మొదలైన చేపలు పడతాయి (కో. 53; తె. 1, 9; రా. 2, 3, 11-15, 21-24, 27, 31, 34, 36).

తాటిసంచి: పర్యా. చూ. జూరసంచి: చేపల ఎగుమతి చేయడానికుపయోగించే సంచి (తె. 12).

తాటిసుక్కలు: రూ. తాడిసుక్కలు: తాటిచెట్టు ఆకా రంలో ఉండే కొన్ని నిలువుచుక్కలు. ఒకదాని వెంబడి మరొకటి వరుసగా ఉంటాయి. వరుసగా ఉన్న మూడు చుక్కలు తూర్పున పొడిచి పడమటికి చేరుకుంటాయి (కో. 12, 14, 16).

తాటేకు: బ. తాటేకులు; రూ. తాటాకు: 1. దీనితో బుంగ అల్లుతారు. 2. తాటాకుతో వలచుట్టు అల్లు తారు (కో. 15, 21, 26, 28).

తాటేకు ఈనలు: పర్యా. చూ. తాటిఈనె: తాటేకు మధ్యభాగంలో గట్టిగా ఉండేదాన్ని తీసినదానికి ఈన అని పేరు. దీనితో బుంగచుట్టూ అల్లుతారు

(కో. 26).

తాటేకు చేప: (**Trichiurus Sp.**): శరీరం పల్చగా, పొడవుగా, తాటేకువలె ఉండి తోకదగ్గర సన్నగా ఉంటుంది, తోకరెక్క ఉండదు. ఒక వీపురెక్క ఉండి, అది తలనుండి తోకవరకు ఉంటుంది. శరీరంపై పొలుసులుండవు. నున్నగా ఉంటుంది. దవడలు బలమైన పళ్ళు కలిగి చిన్నచేపలు, రొయ్యలు తింటానికి అనుకూలంగా ఉంటుంది. శరీరం వెండిరంగులో ఉంటుంది. కిందిరెక్క వక్షం కింద ఉంటుంది. గాలితిత్తి ఉంటుంది. సెప్టెంబరు, అక్టోబరు నెలలలో గుడ్లు పెడుతుంది. 3-5 అడుగుల పొడవు వరకు పెరుగుతుంది. ఉప్పులో ఎండబెట్టి తింటారు. కళింగపట్నం, విశాఖపట్నం, ఉప్పాడలలో దొరుకుతాయి. కొవ్వలువల, ఇరగోల, పెద్దోల, అలివి వలలతో పడతారు, జనవరి, ఫిబ్రవరి నెలలలో బాగా దొరుకుతాయి. గుప్పిడిపేట (విశాఖ జిల్లా), నెల్లితూరుపాలెం (నెల్లూరు జిల్లా)లో దొరుకుతాయి (కో. 14).

తాటేకుతాడు: తాటి ఆకుల ఈనెల నుండి తీసిన పీచుతో తాడుగా పేనుతారు (కో. 24).

తాటేకుపేనుపు: పర్యా. చూ. **తాటాకునేత:** చేపల బుట్టకు అల్లిన తాటిఆకుల అల్లిక (తె. 5).

తాటేకుబుట్ట: ఉ. తాటేకు బుట్టి; రూ. చూ. **తాటాకు బుట్టి** (కో. 2, 16, 31; రా. 1).

తాటేకుబుంగ: పర్యా. చూ. **తాటాకుల బుట్ట:** తాటాకుతో అల్లిన బుట్ట. చేపల ఎగుమతికి ఉపయోగించే బుట్ట (తె. 33).

తాటేకుబుట్టి: రూ. చూ. **తాటాకు బుట్ట** (రా. 1).

తాటేకుమోగాకు: తాటేకుచెట్టు మొదట్లో విప్పారని లేతతాటేకు (రా. 4).

తాడిపీలు: ముదిరిన తాటినార. మావుల పుల్లలు విడిపోకుండా దీనితో కడతారు. ఇది చాలా గట్టిది. (కో. 42).

తాడివాళ్ళు: అగ్నికుల క్షత్రియులు. రవాణా పడవ వ్యాపారంలో పాల్గొనే జాతి (కో. 51).

తాడిచుక్కలు: రూ. చూ. **తాటి సుక్కలు** (కో. 35).

తాడు: నారతోగాని, నూలుతోగాని తయారుచేసిన తాడు. అన్ని రకాలవలలలో ఇది వాడుతారు. అన్ని గాలాలకు వాడుతారు. ఇంకా కావడికి, తాడు వలలు తయారుచేయడంలోనే కాక చేపలు పట్టే ఇతర పరికరాలకు, వేటకు సంబంధించిన అన్ని రకాల పరికరాలకు ఉపయోగింపబడుతుంది (కో. 4, 6, 8, 9, 11, 16, 26, 28, 36, 44; తె. 3, 8-10; 12, 14-18, 20, 21, 23, 24, 26-28, 31, 32, 39).

తాడుకట్టలు: వలను లాగటానికి కట్టిన తాడును గుర్తించటానికి ఆ తాడువెంబడి అక్కడక్కడ కట్టిన కట్టలు లేక దుంగలు (కో. 45).

తాడుకట్టు: పన (కొయ్యలంగరు)లో పన్ను అనే భాగానికి, దండి కర్రకు కలిపి కట్టిన తాడు (కో. 54).

తాడుగాలం: ఉ. తాడుగాలం; పర్యా. చూ. **సువ్వ గాలాం:** ఇది ఒక రకమైన చిన్నతరగతి గాలం. 20 నెంబరు నూలు 8 పోగులుపోసి వడికిన మూడు బారల దారాన్ని మూడుబారల చువ్వకు కడతారు. ఈ దారానికి మధ్యలో బెండు చివరన గాలాలు కడతారు. వానపాములు, శనగపిండి ఎరగా వాడుతారు. బుడ్డపక్కెలు మొ॥ చిన్నచేపలు పడతాయి. చువ్వచేత పట్టుకొని గాలాన్ని నీటిలో విసురుతారు. బెండు నీటిమీద తేలుతుంది. చేపపడగానే బెండు కదులుతుంది. అదిగమనించి చేపలను తీసుకుంటారు (తె. 30, 33).

తాడుతోడడం: తాడును పీకివేయటం (కో. 34).

తాడుపరిగె: విసురొల ఉంగరం ఉండే ప్రదేశంలో పెద్దగా కళ్ళున్న భాగం. ఇక్కడే వలతాళ్ళన్నీ కేంద్రీకరించబడి ఉంటాయి (తె. 6).

తాడురౌతు: కాంగ్రెవలకు రాయికట్టిన తాడు (తె. 14).

తాడువల: ఉ. తావొల; రూ. చూ. **తాటొల** (కో. 15).

తాంతాడు: విసురొలలో చేతాడుకు కట్టిఉండే నూలు తాడు. ఈ తాడు లాగితే చేపలు వలలోపడవు. వల ముడుచుకొనిపోతుంది (రా. 21).

తావు: పర్యా. చూ. **తిరుగుతీయు:** ఒక పక్క ఎండిన చేపలను రెండోవైపు ఎండడం కోసం తిరుగ వేయడం (తె. 18).

తాబేలీ: ఈ చేప తాబేలు ఆకారంగా ఉంటుంది. నాలుగు రెక్కలుంటాయి. గుండ్రంగ ఉంటుంది (కో. 7).

తాబేలు: రూ. తాంబేలు: నాలుగు కాళ్ళకు రబ్బరువలె సాగే పొడుగాటి మెడను, శరీరం పైభాగం మీద నల్లని గట్టి పెంకను కలిగి గోలుగా, గుండ్రంగా ఉంటుంది. శరీరం కిందిభాగం సాధారణంగా తెల్లగా ఉంటుంది. కొన్నిటికి మచ్చలు కూడా ఉంటాయి. సుమారు నాలుగు అంగుళాల ఎత్తున ఎనిమిది లేక తొమ్మిది అంగుళాల వెడల్పున ఉంటుంది

పెద్ద తాబేలు ఐదు లేక ఆరు కిలోలదాకా బరువుంటుంది. భూమిమీద నడిచేటప్పుడు, లేక నీళ్ళలో ఈదేటప్పుడు తప్ప మిగిలినప్పుడు తలను, కాళ్ళను డెంకె లోపలకు ముడుచుకుంటుంది. నీళ్ళల్లో ఉన్నవాటిని వలతోగాని లేక గాలంతో గాని పట్టుకుంటారు. భూమిమీద ఉన్నవాటిని చేతితో పట్టుకుంటారు. ముఖ్యంగా సముద్రంలో ఉండే తాబేళ్ళు పౌర్ణమి రోజుల్లో, నీళ్ళనుంచి బయటకువచ్చి, దాని రెక్కలతో సుమారు నాలుగు మూరల లోతు గుంటను తీసి అందులో గుడ్లను పెట్టి మట్టితో కప్పేస్తుంది. ఇట్లా మూడు సార్లు అదేగుంటలో గుడ్లుపెట్టి తిరిగి కప్పుతుంది. కోడి పొడిగినట్లే పదిరోజులు గుడ్లను పొదిగి అమావాస్య వచ్చేటప్పటికి పిల్లలను చేస్తుంది. తనకు అడ్డం వచ్చిన కొన్ని పిల్లలను తింటుంది. కొన్ని పిల్లలు నీళ్ళలోనికి వెళ్ళిపోతాయి. వాటిని పెంచుతుంది. నీళ్ళలో ఉడకబెడితే పైడెంకె లోపలి మాంసం విడిపోతాయి. మాంసం రుచిగా ఉంటుంది (కో. 6, 15–45, 46, 51, 54; తె. 3, 15, 16, 23, 24, 27–29, 36).

తాబేలుపుచ్చ: పర్యా. తాంబేటి సిప్ప: తాబేలు శరీరం పైభాగాన డెంకెలాగగట్టిగా ఉన్న భాగం. దీన్ని నిప్పులోకాల్చి, అభస్మాన్ని కొబ్బరి నూనెతో కలిపి తలమీద లేచేకురుపులకు రాస్తే మాడిపోతాయి. తలమీద వెంట్రుకలు ఊడిపోతుంటే దీన్ని అరగ రాచి ఆ గంధాన్ని తలమీద రాస్తారు. ఆ తర్వాత వెంట్రుకలు ఊడవు. కండ్లలో గంధం పెడితే కండ్లమసకలు తగ్గుతాయి. గంధాన్ని పసుపుతో కలిపి కూడ ఉపయోగిస్తారు (తె. 1, 27).

తాబేలుపొనక: దీనిలో కొబ్బరిపీచు నానేస్తారు. ఇది తాబేలుపైపెంకు (కో. 45); (చూ. చి. 126).

తాబేలుమాంసం: చాలా రుచిగా ఉంటుంది. బాలింతలకు దీని మాంసం చాల శ్రేష్ఠం. అతిపేడి చేస్తుంది (తె. 41).

తాబేలు సేసుకట్టు: ఔషధంగా ఉపయోగిస్తారు. ముఖం, చేతులు వాచిన వాళ్ళు తింటే వాపుతగ్గుతుంది. ఖరీదు ఎక్కువ (తె. 41).

తామర: ఉ. తామెర: దామర: నీటిలో ఉండే తామర. ఎరుపురంగు పూలుపూస్తుంది (తె. 6, 14).

తామరరొయ్య: ఇది చిన్నరొయ్య. మీసాలుంటాయి. ముళ్ళుంటాయి. పచ్చగ ఉంటుంది. పెద్దదయితే శంకిరొయ్యగా మారుతుంది (కో. 39, 50).

తాంబేటిసిప్ప: పర్యా. చూ. తాబేలుపుచ్చ: తాబేలు శరీరం పైభాగం. డెంకెలాగ గట్టిగా ఉన్న భాగం. దీన్ని నిప్పులో కాల్చి, ఆ భస్మాన్ని కొబ్బరి నూనెతో కలిపి. తలమీద లేచే కురుపులకు రాస్తే మాడిపోతాయి. తలమీది వెంట్రుకలు ఊడిపోతుంటే దీన్ని అరగదీసి, ఆ గంధాన్ని తలమీద రాస్తే వెంట్రుకలు ఊడిపోకుండా ఉంటాయి. దీని గంధం కంట్లో పెడితే కండ్లమసకలు తగ్గుతాయి. ఈ గంధాన్ని పసుపులో కలిపి గూడ ఉపయోగిస్తారు (రా. 34).

తాంబేలు: రూ. చూ. తాబేలు (కో. 26, 28, 33; తె. 3–6, 9. 14, 21, 31, 32).

తాంబేలు చేదుకట్టు: రూ. చూ. తాబేలు సేసకట్టు (కో. 33).

తారంట్లాయి చేప: చేపలకెరగా దీనిని వాడుతారు (కో. 4).

తారమేవ: చాల వెడల్పు అయిన చేప. ముట్టె వెడల్పు, వెన్నుమీద చార ఉంటుంది (కో. 23).

తారీవాళ్ళు: పడవ మీద లెక్క రాసేవారు (కో. 38).

తారు: పర్యా. కీలు, నల్లరంగు: పడవలకు వేసే నల్ల రంగు. పడవ చెక్కల ఖాళీలనుండి నీరు రాకుండా ఉండేందుకు దీన్ని పూస్తారు (కో. 53).

తార్చు: పురిపెట్టడం. పేనడం (కో. 38).

తాలం: వెడల్పుగా ఉండే ఒక రకం గుల్ల (కో. 38).

తాలు: నూలు తాల్చడం (తె. 7, 18).

తాలుబొట్టుచుక్క: పల్చగా ఉండే చేప. ముళ్ళు పొడవుగా ఉంటాయి (కో. 7, రా. 17).

తాల్చుట: నూలును కదురుతో పురిపెట్టుట. వలను నూలు తీసేటప్పుడు దాన్ని కదురుకు వేసి పురిపెట్టి పోగులుగా తీసే పద్ధతిని తాల్చుట అంటారు (తె. 1; రా. 13, 14, 16, 27, 36).

తాల్లు: రూ. చూ. తాళ్ళు (తె. 9, 10, 16,24–27).

తాళ్ళచెరువు: వనపర్తిలో ఉండే చెరువు. ఇందులో ముత్తరాసి వారు చేపలు పడతారు (తె. 2).

తాళాబద్ద: తెప్పనడిపే తెడ్డు. కావడి బద్దవలె ఉంటుంది. దీని చివర పిడి మూడు మూరల వెడల్పుగా ఉంటుంది. వెదురుకొయ్య. 'కత్తావ' అని కూడా అంటారు.

తాళోరు: తట్టుదగ్గర ఉన్న పడవభాగం (కో. 53).

తాళ్ళు: రూ. తాల్లు: తక్కెడ శిబ్బలను వేలాడదీయడానికి కట్టే నూలుతాళ్ళు. లేదా నులకతాళ్ళు (కో. 12; రా. 13–24).

తావచుక్క: ఒకరకం చేప (కో. 11).

తాసీలు: ఉ. చూ. తసీలు: చేపలపై కట్టే పన్ను (తె. 16).

తిక్కకొడిపె: సుమారు మూడు అంగుళాల పొడవుండే ఈ చేప నల్లగా ఉంటుంది. బొత్తకొంచెం తెల్లగా ఉంటుంది. మూతి కురుచగ ఉంటుంది. మీసాలు రెండు సన్నగా ఉంటాయి. చేప గుండ్రంగా ఉంటుంది (తె. 27).

తిక్కతిత: మూతి (ముక్కు) నలుపు. పిట్ట చిన్నది. కిందికి కిందనుంచే ఎగిరి చేపలు తింటుంది (రా.33).

తిక్కసొర: మూరపొడవున, నల్లగాఉంటుంది. చిన్న నోరు. మూడురెక్కలుంటాయి. శరీరంపై మూడు చారలుంటాయి (39, 45).

తిక్కడాలు: ఒకరకం చేప (కో. 31).

తిక్కడి: 1. వలకు కావలసిన ముడినూలునుండి పోగులుతీసే సాధనం. రాట్నంవలె ఉంటుంది. దీనికి ముడినూలువేసి కావలసినన్ని పోగులుతీస్తారు. "వెదురు" పుల్లలతో తయారుచేస్తారు (కో. 7, 16) 2. కదురు (తె. 11) 3. నూలుచుట్టుకునే నూలు పలక (కో. 50).

తిక్కడిపెట్టు: ఉ. తిక్కిడిపెట్టు: నూలుకు పురిపెట్టడం (తె. 8, 11).

తిక్కడిబిళ్ళ: కదురువేయబడిన గుండ్రటి బిళ్ళ (తె. 11).

తిండి: చేపలు వలను కొరికివేయటాన్నే తిండి అంటారు (కో. 38).

తిత్తి: నూలుతో అల్లినది. పట్టిన చేపలను ఉంచుకునే సంచి 2. వల చివరిభాగం. చేపలు ఈ తిత్తిలోనికి చేరుతాయి. ఈ భాగంలో కళ్ళు చిక్కగాఉంటాయి. పెడివల, జరుగొాల, తట్టొాల, చిటారివల మొదలైన వలలేకాక ఇంకా ఎన్నో వలలలో ఉంటుంది. (కో. 5-7, 9, 10, 15, 16, 43; రా. 6, 7, 9, 18, 31).

తిత్తిబోదలు: బెడసకోడిలాగా ఉంటుంది. కొద్దిగా నలుపు. కాళ్ళు, మూతి తెలుపు. మూతి పొడవుగా, లావుగా ఉంటుంది. చేపలు దీని ఆహారం (రా. 21).

తిత్తివల: ప్రవాహం విసురుగా ఉన్నప్పుడు అడ్డుగా ఈ వలవేసి చేపలు పడతారు. ఎదురు గడ్డపారలతో బలంగాపట్టుకుని అక్కడనుంచి దూరంగా కర్రలు పాతుతారు. రెండుపక్కలు సమానదూరంలో తాడు బొంగులకు దగ్గరగా కడతారు. చేపలు ఎదురుగా వచ్చి క్రమంగా తిత్తిలోనికి వస్తాయి. అపుడు చేపలను తీసుకుంటారు. అవసరాన్నిబట్టి ఇవి 4 లేక 5 వలలు వాడుతారు (కో. 9, 15).

తిన్నటి చెయ్యికట్టె: తోపెలకర్రలలో కుడివైపున్న కట్టె (తె. 21).

తిప్ప: కదురుతో అల్లడానికి చేతిలో చుట్టుకొన్న నూలుచుట్టు. (రాట్నం) (కో. 29); ఇసుక తిన్నె.

తిప్పకోసివేయు: ఇసుకను నీరు కోసేయడం (కో. 34).

తిప్పణం: నూలు తగిలించి, తిప్పితే పోగులు వేరు వేరుగా తీయవచ్చు. ముడినూలు చిలప దీనికి తగిలిస్తారు (కో. 12).

తిప్పతీగె: మావుపిల్లల కలిపి కట్టినకట్టు. దీనితోనే కడతారు. ఇదొకరకం అడవితీగ (కో. 41).

తిప్పాయిపాలెం చెరువు: మార్కాపురం దగ్గర్లో ఉన్న చెరువు. ఇందులో చేపలు దొరుకుతాయి (రా. 36).

తిప్పిడి: పర్యా. చూ. కదురు: నూలుపురిపెట్టే సాధనం. దీనికి కింద సీసంబిళ్ళ ఉంటుంది. ఈ బిళ్ళను పడికోసం వాడుతారు. పైన కామ అనే వెదురుపుల్ల ఉంటుంది. పుల్లపైన పురిపెట్టేదారం జారిపోకుండా కొటుకు వేస్తారు (కో. 45, 46, 53, 54) (చూ. చి. 41).

తిప్పుకర్ర: కొళ అనే తాళ్ళు తయారుచేసే పరికరంలో ఒక భాగం. దీనికి పోగులుపెట్టి తిప్పుకర్ర తిప్పితే మెలికలుపడి తాడుగా తయారవుతుంది (కో. 54).

తిమిరి: రూ. తిమిరు; పర్యా. చూ. జెల్ల: శరీరం గుండ్రంగ ఉంటుంది. తోకభాగం పొడుగు. రెండు వీపు రెక్కలుంటాయి. పళ్ళు బల్లపరుపుగా ఉండి మధ్యభాగం మొనవలె లేచిఉంటుంది. శరీరం, రెక్కలు పైభాగాన ఎరుపువర్ణంలోను, గోధుమ వర్ణంలోను ఉండి పెద్ద మచ్చలుకల్గి ఉంటాయి. కిందిభాగం తెల్లగా ఉంటుంది. విద్యుద్ఘాతము కల్గించు పరికరం శరీరంలో ఉంటుంది. పట్టుకుంటే చేతులు తిమ్మిరెక్కుతాయి. ఈ చేప చర్మం మెత్తగా ఉంటుంది. ఇరగొాలలో పడతాయి (కో. 44, 46, 54).

తిమిరు: రూ. చూ. తిమిరి (కో. 53).

తిమ్మాపురం చెరువు: గద్వాల దగ్గర తిమ్మాపురంలో ఉండే చెరువు. చేపలుండేది (తె. 1).

తియ్యకపారు: నీరు తగ్గకుండా ప్రవహించడం (రా. 34).

తిరగతిపెయ్యు: పర్యా. చూ. తిరగేయు: ఒకపక్క

ఎండిన చేపలను రెండోపక్క ఎండటానికి తిరుగ వేయటం (తె. 16).

తిరగవేయు: రూ. తిర్గేయు; పర్యా. తాపు, మర్రేయు, మర్రలసేయు, మల్దిప్పు, మలుచు; తిరగతిప్పెయ్యి: ఒకపక్క ఎండిన చేపలను రెండోపక్క ఎండటానికి తిరుగవేయటం (తె. 15, 22, 24, 38).

తిరిగళ్ళుగాలం: చివరకర్రకు కట్టినతాడు. ఆతాడుకు గాలం ఉంటుంది.

తిరిగికట్టుట: పంపోటిపై నేయటానికి అనువుగా ఉండదు. మామూక్కర్ర పొడవు అయిన వెంటనే పనిను తిప్పిపెడతారు. (కో. 50).

తిరిపెట్టు: పర్యా. చూ. పోగుపెట్టు: చమురుతో నూలుకు పురిపెట్టుటను 'తిరిపెట్టుట' అంటారు (కో. 43; తె. 8; రా. 31).

తిరుగు: కెరటంలోని సుడులు, సుడులుగా కెరటం తిరగడం (కో. 51).

తిరుగుకర్ర: 'ఏరువా'ను పడవనిర్మాణ సమయంలో తిప్పేకర్ర. గుంట కట్టుకున్న తాడులో కర్రవేసి తిప్పుతారు (కో. 37).

తిరుగుడి: కదురు. నూలువడికే సాధనం. ఇనుముతో చేస్తారు (కో. 33).

తిరుగుడు గాలం: చేపలుపట్టే గాలాలలో ఇదొక రకం. వంకతిరిగి లావుగా ఉంటుంది (కో. 24).

తిర్రి: చేపలుపట్టే సాధనాలలో ఇదొకరకం. వాయి పుల్లలు, టెంకాయ ఈనెలు, తాటి ఈనెలు ఈ సాధనం తయారుచేయటానికి వాడుతారు. పైన గుండ్రని బద్ద ఉంటుంది. దీన్ని రెండువైపులా రెండు చేతులతో పట్టుకుని నీటి అడుగునుంచి నీరు, చేపలతోకూడా వచ్చేటట్లు లాగుతారు. తిర్రిలోనికి వచ్చిన చేపలను పట్టుకుంటారు. పట్టిన చేపలను ఉంచటానికి వాడుతారు. వలలో పడిన చేపలను ఎత్తి బుట్టలో వేసుకునేందుకు సాధనంగా ఉపయోగిస్తారు. (కో. 3, 12, 15, 22, 31, 34, 40, 42, 50-52; రా. 10) (చూ. చి. 45).

తిర్రికట్టు: 'తిర్రి'కి పైభాగంలో కట్టినటువంటి కట్టు (కో. 27).

తిర్రు: 'రావనాల' తోకభాగం. ఇది చేపలు చిక్కుకునే సంచివంటి వలభాగం (కో. 16).

తిర్రె: రూ. చూ. తిర్రి (కో. 12).

తిర్గేయు: రూ. చూ. తిరగవేయు (తె. 26).

తిల్లకట్టలు: వల తేలేందుకు వలపైభాగంలో కట్టే 'తిల్లవేరు' కొయ్యలను తిల్లకట్టలు అంటారు (కో. 22, 31, 38, 45, 49).

తిల్లకట్టు బెండు: వలపైభాగాన వల తేల్చటానికికట్టే 'తిల్లమందు చెట్టు' కొయ్యలు (కో. 23).

తిల్లతెప్ప: తిల్లకట్ట బెండు. వలతేలేందుకు కట్టిన తిల్ల కొయ్య (కో. 38).

తిల్లమందచెట్టు: ఈ చెట్టు కొయ్యలు వలను తేల్చే బెండ్లుగా ఉపయోగిస్తారు. చాలా తేలికగా, తెల్లగా ఉంటుంది.

తిళ్ళకోరు: వేలుపొడవున ఉండే చిన్నచేప (కో. 36).

తివర్లు: పర్యా. చూ. ఒడ్డీలు: 1. చేపలు పట్టేవారు. 2. కాలవలపై రవాణా వ్యాపారంలో పాల్గొనేవాళ్ళు (కో. 42).

తివలు: రూ. తివ్వ: చేపల ఎండవెట్టే తడికెను అడ్డుగానూ, నిలువుగానూ కట్లుగా వేసిన తీగలు (కో. 50).

తివచుట్టు: ఉ. తివ్వచుట్టు, తివసుట్టు: ఆరగజం పొడవున సన్నగా ఉంటుంది (కో. 45, 49).

తివిరి: చూ. తివిరిటేకి. టేకిజాతిచేప (కో. 45).

తివిరిటేకి: రూ. ఆవిరి. శరీరంమీద మచ్చలుంటాయి. ఇవి నల్లని మచ్చలు. 2 అంగుళాల వెడల్పు, పొడవుంటుంది. రెక్కలు, పొలుసులు ఉండవు. తోలుంటుంది. తోక సన్నగా, పొడవుగా ఉంటుంది. మాంసం మెత్తగా, రుచిగా ఉంటుంది. బాలింతలకు పథ్యంగా వాడుతారు (కో. 39, 45).

తివ్వ: రూ. తివలు: చేపల ఎండబెట్టడం కోసం వాడే ఇనుప తీగ (కో. 45).

తివ్వచుట్టు: సన్నగా, తెల్లరంగులో ఉండే చేప (కో. 44); జబ్బెడు పొడవు, పొల్సుండదు. పెద్ద పళ్ళు రెండువరుసలుగా ఉంటాయి.మాంసం మెత్తన. రుచి. అన్నికాలాల్లో దొరుకుతుంది (కో. 15, 39, 45).

తివ్వచుట్టుసొర్ర: సన్నగా ఉండే సొర్రజాతి చేప (కో. 44).

తివ్వసొర్ర: సొర్రజాతి చేప (కో. 45).

తీకసార: సొరజాతిచేప. ఇది ఎర్రగా ఉంటుంది. ముట్టె జల్లిగా ఉంటుంది (కో. 14).

తీగ: ఉ. తీగె; రూ. తీగి: సెడిలోగాలానికి తీగకట్టి ఆ తీగకు నూలుతాడు కడతారు. గాలంలో పడిన చేప దారం కడితే కొరికి తప్పించుకోకుండా ఈ తీగ కడతారు. ఈ తీగకు రాగి లేక ఇత్తడిలోహాలు వాడుతారు (కో. 45; తె. 35).

తీగనాచు: ఒకరకం నాచుమొక్క. పొడవుగా, పూలు

పూలుగా ఉంటుంది (తె. 6).

తీగసొర్ర: ఉ. తీగసొర్ర, తీగెసొర్ర: బొర్రలావు, తోకసన్నం, పొడవుగా ఉంటుంది. తెల్లగా ఉంటుంది. వెన్నుమీద ఒకరెక్క, దాని వెనుక ఒక రెక్క, రెండుపక్కల రెండురెక్కలు ఉంటాయి. తోక నిలువుగా బద్దవలె ఉంటుంది. అన్నిరకాల చేపలను తింటుంది. పిల్లలను కడుపులోనే ఉంచుకుంటుంది. పిల్లలు పెరిగిన తర్వాత నీళ్ళలోనికి వదులుతుంది (కో. 38, 45, 46).

తీగిమోసు: పొడవుగా ఉండి, మోసుజాతికి చెందిన యీ చేప చాల రుచిగా ఉంటుంది (కో. 26).

తీగిరాయి: చేపలు తినే పక్షి. దీని కాళ్ళు పొడవు. రంగు తెలుపు (కో. 42).

తీగిరొయ్య: రొయ్యలన్నిటి కంటె దీనికి పొడవైన మీసాలుంటాయి. రుచితక్కువ. చిన్నరొయ్య (కో. 35).

తీగ[1]: పెద్ద తెరచాపకొయ్య పడకుండా బిగించే లావు ఇనుప తీగ. దబరాకు వాడే తీగ (కో. 16, 34).

తీగె[2]: నల్లగా ఉంటుంది. వీటితోనే "మావు" పుల్లలను బిగిస్తారు. కట్లుగా ఉపయోగిస్తారు (కో. 33).

తీగెకూర్పుడు: అడవిలో దొరికే తీగతో దీని పుల్లలకు కడతారు. పుల్లలు విడిపోకుండా కట్టేకట్టు. "నల్లతీగె" అనే అడవి తీగతో ఈ కూర్పుడు చేస్తారు (కో. 2).

తీగెసొర్ర: రూ. చూ. తీగసొర్ర (కో. 38).

తీతకోల: పర్యా. చూ. తెడ్డు: నీటిని వెనుకకు నెడుతూ పడవను ముందుకు నటపటానికి ఉపయోగించే కొయ్య పరికరం. ముందు భాగం సన్నగా, పొడువుగా, కిందిభాగం వెడల్పుగానూ ఉంటుంది. సాధారణంగా పడవ పరిమాణాన్ని బట్టి దీని పరిమాణం ఆధారపడి ఉంటుంది (కో. 23); (చూ. చి. 101).

తీదువలు: ఒకరకం చేప (తె. 6).

తీపిఉలవి: పర్యా. ఉలవి, నూల్ ఉలవి. శరీరం నలుపు, తెలుపు, ఎరుపు, బూడిద రంగుల్లోను, కింది భాగం తెల్లగానూ ఉండి, ఆరడుగులదాకా పెరిగే సముద్రపు చేప. ఆకారంలో 'టేకి, సొర' చేపలకు మధ్యస్థంగా ఉంటుంది. అంటే తోకభాగం 'సొర' చేపలాగ. శరీరనిర్మాణం 'టేకి' చేపలాగా ఉంటుంది. దీనికి వీపు భాగంలో పెద్ద నల్లని మచ్చలు చుట్టూ తెల్లని మచ్చలూ ఉంటాయి. రంపం లాంటి కొమ్ములు, పొడువైన సన్నముక్కు గల దీనికి పళ్ళు చిన్నవిగా ఎక్కువగా ఉంటాయి. పొలుసు ఉండదు. సముద్రంలో నత్తల్ని, సముద్రంలో అడుగున ఉన్న మట్టిలోని పురుగులను తింటుంది. దీని మాంసం, గుడ్లు తింటారు (కో. 7).

తీపితాళ్ళు: విసురొాలలో వలబయటఉండే చేతాడుకు అతికి వలలోపల పదహారు పిల్లతాళ్ళుంటాయి. ఆ పిల్లతాళ్ళను తీపి తాళ్ళంటారు (కో. 21).

తీపిదాడు: మానితివ్వ (తీగ)తో వేసే తాడు. మేవ రంగు, దరాగుకి మధ్యగల ఖాళీని కోపిగడ్డితాడుతో, ఈ తీపితాడుతో కడతారు (కో. 54).

తీపిరొయ్య: తియ్యంగా ఉంటుందీరొయ్య. చిన్నది. మంచి రుచి (కో. 45).

తీపుదాడు: పర్యా. చూ. ఎద్దాడు: 'ఇరగొాల'కు రెండోవైపు కుడుంతాడులాగా కట్టిన తాడు. ఇది చేప నారతో అల్లిన తాడు. వలను ఎద్దాడుతో తెప్పకు కడతారు. తెప్పకు వలకుకట్టే టెంకాయతాడు. లావుగాఉంటుంది. వల పైభాగంలోఉండే తాడు. ఏభై బారల పొడవుంటుంది. దీనిని వడ్డాలలో కట్టటానికి ఉపయోగిస్తారు (కో. 54).

తీల్నాటిచెక్క: చుక్కానికి కింద నీళ్ళుపట్టటానికి ఉన్న చెక్క (కో. 22).

తీసరకమ్మకట్టె: ఇదొకరకం చెట్టుకొయ్య. గాలం కట్టెగా వాడుతారు (తె. 9).

తుకడ: అరవై వలకన్నులున్న వల లోపలిభాగానికి గుర్తు (తె. 14, 18).

తుక్కు: వలకు అంటుకొన్న మట్టి. దీన్ని ఉతికి ఆరేస్తారు (కో. 17).

తుంగ: నీటిలో పెరిగే గట్టిమొక్క. ఈ గడ్డిలో చేపలు గుడ్లు పెడతాయి. గూడకు తాటికి ఇది గుర్తుకోసం కడతారు. ఇది నీటిపై తేలితే దాన్నిబట్టి నీటితోగూడ ఉనికి తెలుస్తుంది (తె. 6).

తుంగకట్ట: తుంగతెప్ప కట్టటానికి కట్టిన తుంగ మోపు (తె. 9).

తుంగగడ్డి: గోదావరి గట్టువెంటపెరిగే ఒకవిధమైన గడ్డిమొక్కలు (తె. 41).

తుంగజెర్లు: తుంగమొలచిన చెరువులు. ఈ చెరువుల్లో చేపలు ఎక్కువగా దొరుకుతాయి (తె. 40).

తుంగతెప్ప: తుంగతో తయారుచేసిన తెప్ప. వెదురు బొంగులువేసి కడతారు. ముందుభాగం పైకిలేచి సన్నగా ఉంటుంది. లోతునీటిలోనికి వెళ్తారు (తె. 9, 10, 12, 39).

తుంగబెండు: వలను నీటిలోతేల్చే సాధనం (తె. 14).

తుంగభద్ర: తుంగభద్రానది. ఇందులో 'సుంకేసుల' బెస్తలు చేపలు పడతారు (రా. 31).

తుట్ట: పూర్తిగా, చెరువు తుట్ట ఎండినది (రా. 36).

తుండువ: ఉ. తుండు; పర్యా. చూ. రంగు; రంగు, తుండువ, కలినియ్య మొ॥ ఒకేజాతికిచెందిన చేపలు. వీటిని రంగుచేపలు అంటారు. తల సూదిగా ఉంటుంది. చిన్న పళ్ళుకలిగి ఉంటాయి. వీపు రెక్కలు ఒకటిగా కలిసిఉండి, బలమైన ముళ్ళు కలిగిఉంటాయి. తోకరెక్క చదరంగాఉంటుంది. మొప్ప వెనుకభాగంలో చిన్నముళ్ళుండి రంపపు పళ్ళలాగా అంచుకలిగిఉంటాయి. రకరకాల రంగులు కలిగిఉంటాయి. సాధారణంగా తోకకు రెండు వైపులా నల్లటిచారఉంటుంది. రొయ్యలను, నత్తలను, పీతలను, చిన్న చేపలను తింటుంది. సముద్రంలో దొరుకుతుంది. సముద్ర మధ్యంలోగాక ఒడ్డునఉండే రాళ్ళసందులలో, మణిద్వీపాలలో ఉంటాయి. ఈ ద్వీపాలలోని ఈ జాతిచేపలు కావలసినవిధంగా రంగులుమార్చి తక్కిన చిన్న చిన్న జంతువుల్ని ఏమార్చితింటాయి. విశాఖపట్నం, కోనాడ, భీమునిపట్నం, పూడిమడక మొ॥ ప్రదేశాలలో దొరుకుతాయి. అలివి వల, ఒలివి వలలలో పడతారు. వీటినిపట్టి ఒడ్డున పడవేసినపుడు కిందిదవడను, పైదవడను విసురుగా విసురుతూ కత్తెరలాగా ఆడిస్తాయి. రెండు, మూడు అడుగులవరకూ పెరుగుతుంది. మంచి రుచిగల చేప (కో. 45).

తునికికాయ: తునికికాయను నలుగగొట్టి నీటిలోకాచి గాలంతాడుకు తొగరుపెడతారు (కో. 33, 36, రా. 13, 14).

తునికితొగరు: తునికికాయను చితుకగొట్టి ఆ తొగరులో చేత్తాడు గాలాన్ని ముంచితే రంగుపట్టి గాలంతాడు చాలా రోజుల పాటు మన్నుతుంది (తె. 41).

తుఫాను: సముద్రంలో వాయుగుండ ఏర్పడినపుడు వచ్చే గాలివాన. ఎక్కడైనా 14 రోజులు వరుసగా వానకురిసి మరొక దిక్కు చలిగాలి వీచడం (తె. 37).

తుమ్మచెక్క: ఉ. తుమ్మసెక్క; రూ. తుంబచెక్క; చూ. గద్దర్చెక్క: నల్లతుమ్మచెట్టు చెక్క లేదా బెరడు. ఈ చెక్కను నలగ్గొట్టి నీరుపోసి, కాచితే రంగు వస్తుంది. ఆ రంగులో ముంచి బాగుచేస్తారు. వల చీకిపోకుండా దీనిని వాడుతారు (కో. 4, 6, 7. 9, 10, 12, 29, 42, 43, 45, 49).

తుమ్మచెరువు: చేపలుండే ప్రదేశం (తె. 8).

తుమ్మమండ: బుట్టను నీటిలో బోర్లించి దీనిపైన వీటిని ఉంచుతారు (కో. 8).

తుమ్మాలపాటిరేవు: చేపలు దొరికే ప్రదేశం (కో. 9).

తుమ్ము: చేపలవేటకు వెళ్ళేటప్పు డెవరైనా తుమ్మితే వీరు వెళ్ళరు. అది అపశకునమని వీరినమ్మకం (రా. 15).

తుమ్మెదవంశం: వాల్మీకి కులంలో ఇదొక తెగ. వీళ్ళను 'తుమ్మెదగోత్రం' వాళ్ళు అని కూడా అంటారు (కో. 41).

తుంపిరిగాలి: జోరుగా వీచేగాలి. వానవచ్చే ముందు వీచేగాలి (కో. 24).

తుంపోతు: చేపలు తినేపక్షి. నల్లగా ఉంటుంది. బుర్ర తెలుపు. నుదిటి మీద చుక్క ఉంటుంది (కో. 42).

తుంపోతుపరస: నలుపురంగు పిట్ట. చేపలు దీని ఆహారం (కో. 42).

తుంబచెక్క: రూ. చూ. తుమ్మ చెక్క (కో. 53).

తురకమూతివంజరం: పర్యా. చూ. తురకవంజరం: జబ్బెడు పొడుగుంటుంది. నీలంరంగులో ఉంటుంది. 3 రెక్కలుంటాయి. తోక సన్నంగా ఉంటుంది. పొలుసుండదు. శరీరంపై 3 గీతలుంటాయి. ఈ గీతలపై చుక్కలుంటాయి (కో. 45).

తురకమోర: వంజరంజాతి చేప (కో. 44).

తురకలు: పర్యా. చూ. తురకోల్లు: మహమ్మదీయులు. వీరు అప్పుడపుడు చేపలు పడతారు. వలలు అల్లుతారు. (తె. 6).

తురకవంజరం: ఉ. తురకొంజరం; పర్యా. తురకమూతి వంజరం: జబ్బెడు పొడవుంటుంది. నీలిరంగు. 3 రెక్కలుంటాయి. తోక సన్నంగా ఉంటుంది. పొలుసుండదు. శరీరంపై 3 గీతలుంటాయి. ఈ గీతలపై చుక్కలుంటాయి (కో. 45).

తురకవారు: పర్యా. తురకలు, సాయిబులు; ఉ. తురకాల్లు, తుర్కోల్లు, ముస్లింలు. అపుడపుడు చేపలు పడతారు. వలలు అల్లుతారు (తె. 15, 18, 22-25).

తురంగుండుసొర: సొరజాతి చేప (కో. 50).

తుల్లు: రూ. చూ. తుళ్ళు (కో. 7, 26; రా. 17).

తుల్లుచేప: రూ. తుళ్ళుచేప: చాలా పెద్దచేప. తెలుపు రంగు. చాలా ఎత్తువరకు ఎగురుతుంది (కో. 3, 27; రా. 6).

తుళ్ళుచేప: రూ. చూ. తుల్లుచేప (కో. 28).

తుసపాము: సన్నతోక, చిన్నమూతి, పెద్దతలకాయ కల్గి ఎరుపు, గోధుమ రంగుల్లో సముద్రంలో ఉండే

ఒకరకం పాము. తినరు (కో. 12, 10).

తూకంబద్ద: చెక్కల పరిమాణం కొలచేబద్ద. దీని పైకాపువలకు వేసుకునే ఊచ ఒక టుంటుంది (కో. 34).

తూకానఅమ్ము: తూకంవేసి అమ్మడం (కో. 45).

తూకినాసి: తెలుపు. చేతివెడల్పు ఉంటుంది (కో. 4,6).

తూకు: రూ. తూంకు, తూన్కు: 1. పాలతీగబుట్ట పైభాగాన పట్టుకునేతాళ్ళకు పేరు 2. వలకు కట్టే కట్టలకు దూర్చిన దారం (లేక) తాడు (కో. 38; రా. 2).

తూగులు: బిల్లకు కన్నం ఉంటుంది. దానికి తాడుం టుంది. బిల్లపైవేసిన వలను తూగుపైకి లాగి కడ తారు. ఈ బిగించిన దారపుపోగులు, దారం కట్టు తూగులు అంటారు (కో. 45, 46, 50, 53, 54).

తూగుతాడు: తూగుకు ఒకచివర కట్టెడితాడు. వల అల్లేటప్పుడు కన్నులు విడిపోకుండా గుత్తగాఉండ టాని కుపయోగపడుతుంది (కో. 46).

తూగుదారం: పెద్దొలలో వల అడుగుభాగాన కట్టిన నూలుతాడు, పూసలు కడతారు (రా. 7).

తూంకు: రూ. చూ. తూకు (కో. 38).

తూచు: చేపలను తూనికవేయడం (తె. 26, 28).

తూటికాడలు: నీటిలో పెరిగే కాడ. నీటిమధ్యలో చేపలుంటాయి (కో. 42).

తూటికారపిట్ట: తూటకోరుపిట్ట: బెస్తలు చేపల్ని పట్టేటపుడు చేపలను తన్నుకుపోతుంది. పిట్ట ఆకు పచ్చగా ఉంటుంది (కో. 4, 27).

తూటుకాడ: ఇదొక చెట్టుకాడ. దీన్ని 'ఉట్టు'కు కడ తారు. రెండువైపులా రెండు కడతారు (కో. 42).

తూటుకొన: 'తూటుకాడ' అడుగుభాగం. ఈ భాగమే "ఉట్టు"కు కడతారు (కో. 42).

తూటుకోరుపిట్ట: రూ. చూ. తూటికూరపిట్ట (కో. 27).

తూటుబొద్దు: తూటుకాడ భాగం (కో. 42).

తూన్కు: రూ. చూ. తూకు (కో. 38).

తూము: చెరువునుంచి కాలువల్లోనికి నీరు పోవటానికి కట్టిన నీటిమార్గం (తె. 22, రా. 35).

తూముకాల: కాలువనుంచి ఏర్పడిన చిన్నబోదె (తె. 18).

తూముగండి: పంటపొలాలకు నీరుపారే కాలువ. దీనికి అడ్డంగా వడ్డెవల. కొడిమెలుపెట్టి చేపలు పడతారు (రా. 23).

తూర: బ. తూట; రూ. తోర: తూరమాంసం వాతానికి మంచిది. ముట్టెపొడుగు. ముట్టెకింద పల్లం. ఈ చేప పిల్లలను ఈనుతుంది. దీనిచమురు కాస్తారు. వాతముచేసినవారు కాళ్ళకు రాసుకుంటారు. వెన్ను రెక్కలుండవు. తోకరెక్క ఒక్కటే ఉంటుంది. నెత్తిపై చుట్టుకుమురువలె ఉంటుంది. ఎక్కువగా తింటే వాతంకూడా చేస్తుంది (కో. 14, 36, 38).

తూరపారా: గుండ్రంగా, పొడవుగాఉండే పారజాతి చేప (కో. 7).

తూరసొర్ర: దీన్ని తినరు. సొర్రజాతి చేప (కో. 7).

తూరు: 1. వల ముందుభాగం 2. చేపలుపట్టే ఒక సాధనం. ఈంకాయపుల్లలతో చేస్తారు (కో. 35; రా. 31).

తూరుతాడు: "ఇరగోల" మడికి కట్టేతాడు. దీన్ని 14, 20, 30, 40 నెంబర్ల నూలుతో నేస్తారు. 3, 5, 6 పోగులదారంతో వల అల్లుతారు (కో. 50).

తూరుపు అకరాబు: పర్యా. చూ. తూరుపుగాలి. ఉండుండి అకరాబులోకెళ్ళింది. తూర్పుగాలి కొంచెం దక్షిణంగా వీచడం. అపుడు వర్షంవస్తుందని భయం. తుఫానుకూడా రావచ్చునని వీరి అనుమానం (కో. 35).

తూరుపుకచ్చాం: ఉత్తరం దిశనుంచి వీచే గాలి (కో. 47).

తూరుపుకమ్మ: పర్యా. తూరుపుగాలికొమ్ము. తెప్ప. తూర్పువైపు కొయ్యను తూర్పుకమ్మ అంటారు (కో. 50).

తూరుపుకాలం: తూరుపుగాలివీచే కాలం (కో. 16).

తూరుపుగాలి: తూర్పుదిశనుంచి వీచేగాలి. ఈగాలి తగిలితే చేపలు దొరుకుతాయి. సాయంత్రంనుంచి వీస్తుంది (కో. 12, 14–16, 23, 26, 28, 33, 39; తె. 22, 24, 26, 37; రా. 2, 13, 14, 17, 21–24).

తూరుపుగాలి అకరాబు: తూర్పుగాలి కొంచెం దక్షిణంగా వీచడం. తుఫానుకూడా రావచ్చునని వీరి అనుమానం (కో, 35).

తూరుపుగాలి కొమ్ము: పర్యా. చూ. తూరువుకమ్మ: తూర్పువైపు కొయ్యను తూర్పుకమ్మ అంటారు (కో. 45).

తూరుపుగాలి వేస్తుంది: తూరుపుగాలి వీచడం. ఈ గాలి వీస్తే వర్షం వస్తుందని వీరి అనుమానం (కో. 35).

తూరుపుచుక్క: రాత్రి రెండుగంటల సమయంలో ఉదయించే నక్షత్రం (కో. 45).

తూరుపుడిసి: మద్రాస్ వైపునుంచి వీచే గాలి

(కో. 38).

తూరుపున చుక్క పుట్టింది - పడమరకొస్తుంది: రాత్రి రెండు గంటల సమయంలో తూర్పున పొడిచిన చుక్క పడమరగా పయనించడం (కో. 9).

తూరుపుమూల: తూర్పు దక్షిణ దిశల మధ్యమూల (తె. 28).

తూరుపుఒడి: ఉ. తూరుపోడి: సముద్రపు ఆటుపోటు సమయంలో నీరు ప్రవహించే దిశ (కో. 16. 49).

తూర్తర్వాత: సూర్యుడు ఎరుపుగా రావడం (కో. 50).

తూర్నీరు: ఒక కొండ గుర్తు. వేటకు వెళ్ళినపుడు ఈ కొండ గుర్తులతో ఒడ్డుకు చేరుకుంటారు. (కో. 54).

తూర్పుకాపులు: చేపలుపట్టే జాతి (కో. 29).

తూర్పుగాలి: రూ. చూ. తూరుపుగాలి (కో. 9, 12, 14; తె. 16, 18-21).

తూర్పుమూలగాలి: పర్యా. చూ. పైరగాలి: తూర్పు దక్షిణ దిశల మధ్యనుంచి వీచేగాలి. మేనెలలో వస్తుంది. సావళ్లు, ఓనావంజులు మొ॥ చేపలు బాగా పడతాయి. ఈ కాలంలో చెట్లు ఆకురాల్చి చిగురించి పూలు పూస్తాయి (తె. 29).

తూలు: చూ. తూర. వైద్యానికి పనికివచ్చే చేపలు (కో. 29).

తూలువల: ఇరగొలకు మారుపేరు. దీనిలో సముద్రంలో అన్ని రకాల చేపలు పడతాయి. ఖరీదు రూ. 1000 లు ఉంటుంది. తెప్పపై వెళ్ళి దీనితో 4 గురు పడతారు. ఎక్కువగా చేపలు ఉన్నపుడు వీటినుపయోగిస్తారు (కో. 1).

తెగనూకు: దోమతెర గుడ్డను రొయ్యతోపెలకు సరిపడేట్టు కత్తిరించటం (తె. 15, 23).

తెగిసేనాం: పర్యా. చూ. తెగులి: పడవ నిర్మాణంలో వాడే ఇనుపపరికరం. పైభాగం మొద్దుగా కిందభాగం పదునుగా ఉంటుంది. పడవ చెక్కలు, తాళ్లు మొదలైనవాటిని నరకటానికి ఉపయోగిస్తారు (కో. 38) (చూ. చి. 115).

తెగులి: పడవ నిర్మాణంలో వాడే ఇనుపపరికరం. పైభాగం మొద్దుగా కిందిభాగం పదునుగా ఉంటుంది. పడవ చెక్కలు మొదలైనవాటిని ఉపయోగిస్తారు (కో. 34, 37, 38; తె. 41) (చూ. చి. 111).

తెగుఉలి: రూ. చూ. తెగులి (కో. 38).

తెంచుకుపోవు: రూ. తెంపుకుపోవు: చేప వలను చించుకుని పారిపోవటం (తె. 23).

తెట్టుమూటు: వరిసాల గెడకింద కట్టేందుకు వాడుతారు (కో. 38).

తెట్టెకుంట: చేపలుండే ప్రదేశం (తె. 5).

తెడ్డి: రూ. తెట్టి: 1. గాలం ముల్లుకుపైన తాడు కట్టేందుకు వీలుగా వెడల్పుగా ఉన్న భాగం, 2. గాలం కమ్మి (కో. 45, 46).

తెడ్డి: రూ. చూ. తెట్టి (కో. 46).

తెడ్డు: పర్యా: కత్తావ, కోలకర్ర, కోలతెడ్డు, కోలరేకు, తండుకర్ర, నీటిని వెనుకకు నెడుతూ పడవను ముందుకు నడపటానికి ఉపయోగించే కొయ్య పరికరం. ముందుభాగం సన్నగా పొడవుగాను, కిందిభాగం వెడల్పుగానూ ఉంటుంది. సాధారణంగా పడవ పరిమాణాన్ని బట్టి దీని పరిమాణం ఆధారపడి ఉంటుంది (కో. 5: 9, 16, 17, 19, 20, 26, 31 35, 39, 45; తె. 40, 41); (చూ. చి. 100).

తెడ్డుకట్టు: కోలకర్ర మధ్యలో కట్టిన తాడుకట్టు (కో. 23).

తెడ్డుకర్ర: తెడ్డుపై భాగం. దీన్ని చేతితో పట్టుకొని తెడ్డు వేస్తారు (కో. 31).

తెడ్డుకొంగ: చూ. కొంగ: ఒకరకం జాతికొంగ. చేపలు తినేపక్షి. దీని మూతి తెడ్డుకర్రలాగా ఉంటుంది (తె. 33).

తెడ్డుగొడి: డింగి వెనుక భాగాన ఉన్న కొయ్యముక్క (కో. 22).

తెడ్డుజెల్ల: పర్యా. చూ. చింతజెల్ల: జెల్లజాతి చేప, నల్లగా ఉంటుంది. 3 ముళ్లుంటాయి. పొడవుగా ఉంటుంది. పొట్ట తెలుపు, ఎరుపు రంగులో ఉంటుంది. సముద్రంలో దొరుకుతుంది. సూదిమూతి. మూతి వెడల్పుగా ఉండి, తలపై గరుకుగా ఉంటుంది. తలపై మధ్యభాగాన నిలువుగుంట ఉంటుంది. పైదౌడ మీద ఉండే మీసం కిందిరెక్క వరకుంటుంది. వీపు రెక్క ముల్లు బలంగా ఉండి పళ్లకలిగి ఉంటుంది. పక్కరెక్కముల్లు గూడా బలం కలిగి ఇరువైపులా రంపపు పళ్ళలాగా ఉంటుంది. తోకరెక్క బాగా చీలి ఉంటుంది. వీపుమీద సీసపురంగు. మిగిలిన శరీరమంతా తెల్లగ ఉంటుంది. వెనుకవీపు రెక్కపై నల్లని మచ్చ ఉంటుంది. పక్కరెక్క, కిందిరెక్క నల్లగా ఉంటాయి (కో. 39).

తెడ్డుమూతికోడి: చేపలు తినేపక్షి. మూతిజంపు. మెడపొడుగు. రంగు నలుపు. రెక్కలు తెలుపు. కాళ్ళు సన్నం. నీటిలోని చేపలను పట్టి తింటుంది (రా. 27).

తెండాకోడ: పర్యా. చూ. తెన్నాకోడ: 1. దక్షిణం,

పడమర దిశల మధ్యమూల నుంచి వీచేగాలి (కో.3); 2. దక్షిణంలేదా తూర్పు దక్షిణం మూల నుంచి వీచేగాలి (కో. 5).

తెండి: ఉత్తరం నుంచి దక్షిణంవైపు పారే సముద్ర ప్రవాహం (కో. 15, 49, 54).

తెండివాడి: పోటు సమయంలో నీరు ప్రవహించే దిశ. పడమటవాడి (కో. 16).

తెండొడుచు: సముద్రం నుంచి బారుగ వీచేగాలి (కో. 33).

తెన్నాకోడ: పర్యా. తెండా కోడ: 1. దక్షిణం, పడమర దిశల మధ్యమూల నుంచి వీచేగాలి. 2. దక్షిణం తూర్పు మధ్య మూలనుంచి వీచేగాలి (కో. 1).

తెన్నాటిజాము: రూ. చూ. తెల్లాటిజాము. తెల్లవారు ఝామున 3 లేక 4 గంటల సమయం (తె. 19).

తెన్నారె: తెల్లవారుఝామున (తె. 19).

తెన్గువాండ్లు: రూ. చూ. తెలుగువాళ్ళు: చేపలు పట్టే వారు (తె. 25).

తెప్ప: 1. లోతునీటిలోకి చేపలు పట్టే సాధనం. 6 నుంచి 12 దాకా కట్టెలు దగ్గరగా పేర్చి బలంగా కట్టి దీనిని తయారు చేస్తారు. పొడవు 10 మూరలుంటుంది. వెడల్పు 3 మూరలుంటుంది. ఎత్తు రెండు అడుగులుంటుంది. పొనికి, ముల్లుమోతు, బూరగ, మొదలైన జాతికర్రలతో తెప్పను తయారు చేస్తారు. రెండు గూడు బాడిసదుంగలను కలిపి తెప్పను తయారు చేస్తారు. 2 వలలకు పైభాగంలో వలతేలేందుకు కట్టేకొయ్యముక్కలు. తిల్లవేరు కడతారు. 3. గాలానికి కట్టే బెండును తెప్ప అంటారు (కో. 6, 16, 36, 38, 42, 43, 47, 50; తె. 10, 14-18. 20, 21, 23, 29, 41; రా. 21, 22, 24). (చూ. చి. 81).

తెప్పకట్టు: వలను నీటిపైతేల్చే సాధనం (కో. 9).

తెప్పకట్టె: తెప్పలకువేసిన కొయ్యలు (తె. 14).

తెప్పకొమ్మ: రూ. చూ. తెప్పకొమ్ము (రా. 31).

తెప్పకొమ్ము(లు): రూ. తెప్పకొమ్మ: తెప్పకొయ్యలు. నీటిమీదవెళ్ళి జాలర్లు చేపల వేటాడుతారు. మునగ బెండ్లు అరింటినితెచ్చి వరుసగావేసి, పగ్గంతో బిగించి దగ్గరగా కడతారు. మరలా అంచుల్ని తాళ్ళతో కడతారు. ఇది ఒకరు, ఇద్దరు వెళ్ళటాని కుపయోగపడుతుంది. దీనిమీదవెళ్ళి వలలువేస్తారు. మనుష్యుల దాటవేయటానికి, చేపలవేటకు వాడుతారు. దీనిమీదకూర్చొని చేపల వేటాడుతారు. ఇది చంకలోపెట్టుకొని, ఎదకిందపెట్టుకొని, దీనిమీద పండుకొని ఈదుకుంటూ వెళతారు (రా. 31).

తెప్పగడి: తెప్పనుతోసే "వెదురు" లేక మరేదైనా పొడవుగాఉండే కర్ర (రా. 24).

తెప్పతట్ట: చేపలనుంచుకునే బుట్ట. చిన్న చేపలను ఇందులో పెడతారు (తె. 29).

తెప్పతాళ్ళు: తెప్పను లాగేందుకు కట్టిన తాళ్ళు (కో. 45).

తెప్పతిరనాళ్ళు: చెరువులో తెప్పలుకట్టి దేవుణ్ణి కూర్చోబెట్టి ఉత్సవంచేయటం (రా. 25).

తెప్పదాడు: ఉ. తెప్పతాడు; బ. తెప్పతాళ్ళు: 1. జనపనార, సాగనార, కొబ్బరినారతో, పత్తితో తాళ్ళు వేస్తారు. తెప్పకు కట్టేతాటిని తెప్పతాడు అంటారు. 2. తెప్పకు వలను కట్టేందుకు వాడుతారు. 3. తెప్పకొమ్మలను కట్టేందుకు, కట్టెలను వలకు కట్టేందుకు వాడుతారు (కో. 36, 39, 45, 47, 49, 50, 51).

తెప్పమడక: తెప్పమీద తళా బద్దలు వేసేందుకై అనేం, అమరాం భాగంలో ఉన్న బల్లలను తెప్పమడక లంటారు (కో. 54).

తెప్పరేకుచిప్ప: తండు కర్రచివర ఉన్న వెడల్పు భాగం. కొయ్యతో చేసినది. నీటిని వెనుకకు నెట్టుతూ తెప్పముందుకు వెళ్ళటానికి సహాయపడుతుంది (కో. 14).

తెప్పలాంతరు: చీకట్లో విడిచే తెప్పకు ఉన్న లాంతరు (కో. 38).

తెప్పవల: పర్యా. చూ. ఇరగవల; సుమారు నాల్గు చ॥ అంగుళాల వెడల్పుగల కన్నులలో 30 నుండి 70 బారలదాకా పొడవుంటుంది. దీన్ని అల్లటానికి 20, 40 నెంబరు నూలు వాడుతారు. 750 నుంచి 2000 దాకా కళ్ళుంటాయి. దీని వెనుక మేలమల్లు ఉంటాయి. దీనివెనుక మడుం ఉంటుంది. ఈ మడికి 400 కన్నులదాకా ఉంటాయి. వల చివరకు పోయినకొద్దీ కన్నులు సన్నగాను, గట్టిగాను ఉంటాయి. ఈ చివరి భాగం సంచి లాగుంటుంది. దీనినే తిత్తి లోనికి చేరుతాయి. ఈ వలను రెండు తెప్పలకు కట్టి సముద్రంలో చేపలు పడతారు. రెండు పడవలలో ఒక్కొక్కదానికి ఇద్దరు చొప్పున 4 మనుష్యులు చొప్పున వెళతారు. రెండు "కుచ్చు"లను చెరొకరు తీసికొని అటు ఇద్దరూ, ఇటు ఇద్దరూ పట్టుకొని వెళతారు. బాగా లాగిన తర్వాత ఆ రెండు దగ్గరగా కలుసుకుంటాయి. తర్వాత ఆ కుచ్చుళ్ళతో దానికి తగిలి ఉన్న సంచిని తెప్పలోకి లాక్కుంటారు. కుచ్చులులాగే కొలది చేపలు సంచిలోనికి పోతాయి.

ఈ వలను సముద్రంలోతు ప్రదేశంలో వాడుతారు. ఎంగల్లు, పుణసలు, చందవలు, వంజరాలు, సొర్రలు, సావళ్ళు, సుడువులు, మాగలు, పీతలు, కప్పలు, పాములు, ఉకులు, ఏడావలు, రొయ్యలు, సావడాలు, తంబరొట్టలు, వాలుమట్టలు, గొరస, చిదుం మొదలైన చేపలు పడతాయి (కో. 7).

తెప్పవాటా: తెప్పమీద చేపలవేటకు వెళ్ళినపుడు వలలో పడిన చేపలలో తెప్పయజమాని కిచ్చేభాగం (కో.53)

తెప్పె: పర్యా. చూ. మేఘం: 1. రాత్రి సమయం. చీకటిమబ్బులో చేపలు పడతాయని జాలరుల నమ్మకం. 2. ఆకాశంలో మబ్బు కమ్ముకున్నపుడు చేపలకు గర్భధారణం జరుగుతుంది (తె. 25).

తెమ్మెకర్రలు: పర్యా. చూ. గండెతొల్లు: పడవకు బలం కోసం ఉపయోగించే జాయింటు చెక్కలు (కో. 19).

తెంపుకుపోవు: రూ. చూ. తెంచుకుపోవు: చేపవలను - చించుకుని పారిపోవటం (తె. 12, 15, 24).

తెంబ: చేపలు తినే పక్షి (తె. 12).

తెర: అల, కెరటం (కో. 39, 45, 47, 49, 50. 54).

తెరగడ్డ: ఏటిలో నీరులేని ప్రదేశం (రా. 12).

తెరచాప: పర్యా. జీని²: పడవముందుకు తెడ్లసహాయం లేకుండా గాలి తాకుడువలన వెళ్ళేందుకు వీలుగా పడవ మధ్యభాగంలో అమర్చిన స్తంభానికి కట్టిన ముతకగుడ్డ. పడవ సైజునుబట్టి తెరచాప పొడవు వెడల్పులు ఆధారపడి ఉంటాయి (కో. 9, 17, 26, 35).

తెరచాపగుంజ: తెరచాపను కొయ్యకు బిగించే లావు తాడు (తె. 40).

తెరచాపమోకు: తెరచాపను కొయ్యకు బిగించే లావు తాడు (తె. 40).

తెరపాయ: తల వెడల్పుగా ఉంటుంది. తోక సన్నంగా ఉంటుంది. గోధుమరంగులో ఉంటుంది (కో. 24).

తెరరోజులు: ఏప్రిల్‌నుంచి అక్టోబరు నెలవరకు మధ్య గల రోజులు. ఈ మధ్యకాలంలో సముద్రంలో అలలు ఉధృతంగా ఉంటాయి. కెరటాలు పెద్దగా వస్తాయి (కో. 53).

తెరలు: మూతి సన్నంగా ఉండి, గుండ్రని ఆకారంలో ఉంటుంది (కో. 44).

తెరలకాయుం: తొగరును మరగ పెట్టడం, తెర్ల కాయటం.

తెరచాపలేసింది: ఉవ్వెత్తుగా అల లేవడం (కో. 54).

తెరవిరగటం: ఉవ్వెత్తుగా లేచిన అల విరిగిపడటం (కో. 39).

తెరసాపకొయ్య: రూ. చూ. తెరచాపకొయ్య: పెద్ద 'సరిగ' కొయ్య. దీనికే తెరచాపను కడతారు (కో. 14; తె. 41).

తెరసాపగడ: తెరచాపనుకట్టే పొడుగాటికొయ్య. పడవ మధ్యలో నిలబెడతారు (కో. 22).

తెరాసువెళ్ళి: తూర్పున పొడిచి పడమట చేరుకునే మూడు వరుస చుక్కలు (కో. 3).

తెరిపిగవ్వ: పైన చుక్కలు ఉండే ఒక రకం గవ్వ (కో. 39).

తెరిపివల: 7 మూరలనుంచి 25 మూరల వరకు పొడవుంటుంది. దీనికన్ను 2" పరిమాణంలో ఉంటుంది. 500 కన్నులుంటాయి. దీనికి 30 కణుపులకంటె ఎక్కువ ఉండవు. ఇది కొంటొాల జాతివల. మాగ, పొలుసు మొ॥ చేపలు ఈ వలలో పడతాయి (కో. 50).

తెరిపివల కవ్వాళ్ళు: తెరిపొలలోపడే కవళ్ళజాతి చేప. ఇది సుమారు ఆరు అంగుళాలు పొడవుంటుంది (కో. 58).

తెర్ల: రూ. చూ. తెరలు: నురుగు (కో. 45).

తెలగ: జట్టు కూలీలలో పాల్గొనే ఒకకులం (కో. 32).

తెలగాలు: వడ్డాది ప్రాంతంలో చేపలు పట్టే ఒక జాతి (కో. 48).

తెలివి: నల్ల నీరు (కో. 45).

తెలివి తగిలింది: సముద్రంలోని నీరు నల్లగా ఉండటం (కో. 39).

తెలుగుపేట: తెలుగువారు ఉండే ప్రదేశం (రా. 34).

తెలుగువాళ్ళు: రూ. తెన్గువాండ్లు, తెలుగువాల్లు, తెలుగోళ్ళు; పర్యా. చూ. ముత్తరాసులు. చేపలుపట్టే జాతివారు (కో. 43; తె. 7; రా. 34).

తెలుగోల్లు: రూ. చూ. తెలుగువాళ్ళు (తె. 1, 2, 6, 15, 23; రా. 34).

తెలుపులి: పర్యా. చూ. సావళ్ళు: బారపొడవుంటుంది. వెడల్పు ఉంటుంది. పళ్ళుంటాయి. సన్నగా, నలుపు, తెలుపు రంగుల్లో ఉంటుంది. నోరు పెద్దది. తోక సన్నం. వెన్నుమీద ముల్లు ఉంటుంది. ఆరోగ్యానికి మంచిది (కో. 54).

తెలువంజరం: వంజరాలలో ఒకరకం. దంతములు తక్కువ (కో. 45).

తెలేపార: రూ. చూ. తళేపార (కో. 43).

తెల్లి: చేపలబుట్ట అడుగుభాగం గట్టిగా ఉండేందుకై వేసే కొలికిలి కట్టె (తె. 1).

తెల్లకచ్చిలి (Sciaenna Miles): రెండు వీపు రెక్కలుంటాయి. మొదటి వీపు రెక్కకు తొమ్మిది లేక పది ముళ్ళు, గుదం రెక్కకు ఒకటి, రెండు ముళ్ళుంటాయి. ముక్కు గుండ్రంగా ఉండి మూతిని కన్పించనీయదు. పైదవడ, కింది దౌడలకు పళ్ళుంటాయి. రొయ్యలను, పీతలను, నత్తలను, చిన్న చేపలను తింటుంది. దీనికిగల ప్రత్యేకమైన గాలితిత్తితో ధ్వనులు చేస్తుంది. గాలంతోను, అలివి వల, కీలివల, నెత్తళ్ళవల, పెద్దొల, ఇరగొల, వద్దొలలలో ఈ చేపలను పడతారు. ఈ చేపలు గంజాం, కళింగపట్నం, ఉప్పాడ, కోనపాప పేటలలో దొరుకుతాయి. రుచిగలచేప (కో. 44).

తెల్లకదిరి: రూ. తెల్లకదురు: తెలుపు రంగులో మూరెడు పొడవుదాకా పెరిగే కదిరిజాతిచేప. మూతి పొడవుగా ఉండే ఈ చేపకు వెన్నుమీద ఒక ముల్లుంటుంది. పొలుసు, పళ్ళు ఉండవు. ఆరు రెక్కలుంటాయి. కింది దవడ పొట్టిగానూ, పైదవడ పొడవుగానూ ఉంటాయి (కో. 39, 45).

తెల్లకదురు: రూ. చూ. తెల్లకదిరి (కో. 44).

తెల్లకరిపి: తెలుపు రంగులో జానెడు పొడవుదాకా పెరిగే కరిపిజాతిచేప. మూడు రెక్కలుండే ఈ చేపకు పొలుసుంటుంది. వెన్నుమీద ఒక ముల్లు మాత్రం ఉంటుంది. నోరు చిన్నది, పళ్ళుండవు, మాంసం గట్టిగా ఉంటుంది (కో. 39, 45).

తెల్లకవాలు: కవ్వళ్ళ జాతిచేప (కో. 49).

తెల్లకుడుప్పాం: ఒకరకం చేప (కో. 39).

తెల్లకొలిక: ఇదొకరకం కొయ్య. తెప్పలకి వాడుతారు. చాలా మంచిది. తేలికగా ఉంటుంది (రా. 31).

తెల్లకోడి: కొంచెం పొడవుగా, తెల్లగా కోడినిపోలి ఉంటుంది. రెక్కలు తెలుపు. కాళ్ళుపొట్టి. ముక్కు కొద్దిగా పొడుగు. చేపలను తింటుంది (కో. 27).

తెల్లగాలం: నైలాన్ దారంతోఉన్న వలనే తెల్లగాలం అంటారు (తె. 31).

తెల్లగున్నస్రాుర: చూ. స్రాుర: స్రాురజాతి చేప (కో. 39).

తెల్లగుల్ల: తెల్లగాఉండే ఒకరకం గుల్ల. కిందిభాగంలో డొల్ల పెద్దదిగా ఉంటుంది (కో. 50).

తెల్లగొరక: చూ. గొరక: తెలుపురంగు, గొరకజాతి చేప (కో. 7, 36).

తెల్లగొరస: చూ. గొరస: గొరసజాతి చేప (కో. 38).

తెల్లచందువ: రూ. చూ. తెల్లచందవ (కో. 15).

తెల్లచిత్తర్లు: ఉ. తెల్లజిత్తర, తెల్లసిత్తర: 1. చూ. ఏటిచేపలు 2. చూ. చిత్తర: అడుగుపొడవు 6 అంగుళాల వెడల్పుఉండి తెల్పురంగులో ఉంటాయి. కళ్ళు ఎర్రగాఉండే చిత్తరజాతి చేప. పక్కలవెంట రెండు ఈకలుంటాయి. చెక్కలవద్ద, దాని వీపుమీద వెడల్పు ఈక ఉంటుంది. మూతి సన్నగా ఉంటుంది (తె. 27, 29; రా. 21).

తెల్లజిమ్మ: పర్యా. పరకచేప: సుమారు ఆరంగుళాల పొడవు, మూడంగుళాల వెడల్పుగల గుండ్రటి తెల్లనిచేప. మూతి పొట్టిగా, సన్నగా, తోక చిన్నదిగాఉంటుంది. జల్లిమట్టతోక, చిన్న పొలుసుంటుంది. కొసుంటుంది. వెన్నుమీద, పక్కల రెక్కలుంటాయి. వీపురెక్క చిన్నదిగాఉండి, కింది రెక్కకు వెనుకభాగంలో ఉంటుంది. గుదంరెక్క గూడా చిన్నది. పక్కగీత కొన్నిటిలో పూర్తిగా, కొన్నిటిలో సగంవరకూఉంటుంది. నాచుమొక్కలు, విత్తనాలు, పీతలు, చిన్న చేపలు తింటుంది (తె. 23).

తెల్లచందవ: ఉ. తెల్లసందవ, తెల్లసందువ, తెల్ల జందవ, తెల్లసందావ, తెల్లసంద్వ: చివర చిన్న మూతి, చీలినతోక కలిగిన చందవజాతి చేప. ఒక వీపురెక్క, పెద్దతోక రెక్క ఉంటాయి. నాచు, రొయ్యలు, నత్తలు దీని ఆహారం. కోస్తా ప్రాంతంలో దొరుకుతుంది. ఇరగొల, పెద్దొల, మడివలలతో పడతారు. చాలా రుచిగల చేప. మార్చి, సెప్టెంబరు నెలలలో దొరుకుతుంది. శరీరం పక్క గీతవరకు వెండిరంగు, బూడిదరంగు కలసి ఉండి, గోధుమరంగు మచ్చలు కలిగి ఉంటుంది. రెక్కలు శరీరం రంగులో ఉండి, అంచులనల్లగా ఉంటాయి (కో. 15, 44, 45). వానపాములు, నత్తలు, దోమలు మొ॥ వాటిని తింటుంది. కొత్త నీళ్ళు వచ్చినపుడు ఆడ మగ చేపలు కలసి తిరుగుతాయి. ఆడచేప గుడ్లు పెడుతుంది, మగచేప జనన ద్రవం విడుస్తుంది. అవి కలసి పిల్లలవుతాయి. ఇది మంచి రుచిగల చేప. ఈ చేపలు తింటే బాలింతలకు పాలు పడతాయి (తె. 18);

తెల్లజెల్ల: ఉ. తెల్లజెల్ల, తెల్లజెల్లి; పర్యా. సింకిజెల్ల: జెల్లజాతి చేప. తలపై సన్నని చర్మం. మూతి చివరనుండి పైదౌడ పెద్దదిగా ఉంటుంది. ఒక జత పై దౌడకు, రెండు జతలు కింది దౌడకు మొత్తం 6 మీసాలుంటాయి. 7 మెత్తని ముళ్ళు. పక్క రెక్కముల్లు బలంగానూ, ముళ్ళు కలిగి ఉంటుంది. తోకరెక్క రెక్క చీలి ఉంటుంది. జానకుపైన పొడవుంటుంది. జగ్గలకాడ రెండు ముళ్ళుంటాయి.

తోక రెండీకలుగా ఉంటుంది. నీలం రంగులో ఉంటాయి. బరువు ఒక వీశెనుండి రెండు వీశెల వరకుంటుంది. పథ్యానికి ఉపయోగిస్తారు (కో. 9, 35, 38, 44-46 49; తె. 18, 28).
ల్లచేప: రూ. చూ. తెల్లచేప (తె. 39).
ల్లచేతసొర: చూ. సొర: సొరజాతి చేప (కో. 39).
ల్లజోర: ఒకరకం చేప (తె. 39).
త ర : తెల్లరంగు.
తెప ట్టు: చూ. తిమ్మట్టు తిమ్మట్టులో ఇదొకరకం. తెల్లగా ఉంటుంది (కో. 45).
ల్లనాచు: తెల్లనాచు మొక్క చేపలు ఆహారంగా ఉపయోగపడుతుంది. (కో. 34; తె. 10).
ల్లపంత తెల్లగా, కొంగలాగా ఉంటుంది. ముక్కు రెక్కలుపొడుగు. పైనడిప్ప ఉంటుంది. నీటిలో చేపలు తింటుంది (రా. 7).
ల్లపరక: ఉ. తెల్లబరక; పర్యా. తెల్లవర్క: పరక జాతికి చెందిన యీ చేప తెల్లగా పొలుసు కలిగి ఉంటుంది. పొలుసు మబ్బురంగులో ఉంటుంది. తోక చీలి ఉంటుంది (తె. 14, 38).
ల్లపరిగి: ఒకరకం పరిగజాతి చేప (కో. 36).
ల్లపాము: ఉ. తెల్లబాం. రూ. తెల్లబాము: అరబారెడు పొడవు, 8 అంగుళాలు వెడల్పు ఉంటుంది. వెన్నుమీద నలుపుచారలు కల్గి, కడుపుకింద తెలుపు రంగు ఉంటుంది. ఈ చేపలు నలుపు, పసుపుపచ్చ రంగులో ఉంటాయి. దీనినే కులుంపాలు అంటారు (కో. 9, 12, 15, 24, 45, 53).
ల్లపార: జానెడు పొడవుచేప. వెన్నుపై చిన్న ముళ్ళపురి ఉంటుంది. ఆకు పచ్చరంగు. పొలుసుండదు. వెన్నుపై 1 ముల్లు ఉంటుంది. తోక పొట్టి. చిన్న రెక్కలుంటాయి. పారజాతి చేప (కో. 45).
ల్లపీత: పర్యా. చూ. తెల్లెంట్రకాయ: రెండు రెక్కలు, నాల్గుగోళ్ళు, ఎనిమిది పొడవాటి కాళ్ళు కల్గి తెల్లగాపెట్టె ఆకారంలో ఉంటుంది. సముద్రపు ఒడ్డున ఇసుకలో కలుగులు చేసుకొని నివసిస్తుంది (కో. 39, 45, 47, 49, 50, 53, 54; రా. 26).
ల్లపులుగు కట్టె: దీనితో లోతు నీటిలోనికి వెళ్ళి చేపలు పడతారు. తక్కువమంది వెళ్ళేందుకే ఇది వాడుతారు (కో. 18).
ల్లబాము: ఉ. తెల్లబాం: రూ. చూ. తెల్లపాము (కో. 15, 39, 45, 47, 49).
ల్లబడ్డరొయ్య: ఉ. తెల్లబుడ్డరెయ్య; చూ. రొయ్య.
తెల్లది. చిన్నది (కో. 39).
తెల్లబొక్కసొర: చూ. సొర; సొరజాతి చేప. (కో. 39).
తెల్లమాగ: జ. రూ. చూ. మాగ; తెలుపు. పెద్దగా పెరుగుతుంది. (P... mu ...) (కో. 36).
తెల్లముర్రుమొయ్య: రూ. చూ. తెల్లమురురొయ్య (కో. 46, 47).
తెల్లమొరపు: వెన్ను నలుపు పక్కలు తెలుపు రంగులో ఉండే యీ చేప మొ... జాతికి చెందినది. పొట్టిగా ఉంటుంది (కో. 39 51).
తెల్లమొ...: ...మీద తెల్ల చుక్కలుండే ... రకం మొసలి. దీని ఖరీదు 70 రూపాయలువాకా ఉంటుంది (తె. 41).
తెల్లరంగు: పడవకు వేయటాని కుపయోగించే తెలుపు రంగు (కో. 26 51).
తెల్లరాయి: సముద్రంలో కొంచెం తెల్లగా ఉండే పెద్ద రాయి (కో. 47).
తెల్లరొయ్య: ఉ. తెల్లరెయ్య: తెల్లగా పొట్టిగా ఉండే రొయ్య. ముల్లు, మీసాలూ ఉంటాయి. ముందరికి వంగి ఉంటుంది. చిన్నది (కో. 7, 43, 53).
తెల్లరెక్కలమాగ: మాగజాతి చేప. కడుపు గుండ్రంగా ఉంటుంది. తలకొద్దిగా అణమబడి ఉంటుంది. పైపెదవి ఉండదు. కింది దౌడ పెద్దదిగా ఉండి, నోరు వెడల్పుగా ఉంటుంది. వీపురెక్క చిన్నదిగా ఉండి, గుదంరెక్కకు ముందుగా ఉంటుంది. కిందిరెక్క, వీపురెక్కకు ముందుగా పక్కగీత పూర్తిగా ఉండదు. తోకరెక్క ఉండి, రెక్కలన్నిటిపై నల్లటి మచ్చలుంటాయి. పక్కల వెండి రంగుపట్టి వెడల్పుగా ఉంటుంది (కో. 39, 45; రా. 7).
తెల్లవర్క: పర్యా. చూ. తెల్లపరక: సుమారు అడుగు పొడవున అరచేతి వెడల్పున తెల్లగా ఉండే యీ చేప పరకజాతి చేప. వెన్నుమీద ఈక ఉంటుంది. మూతిగోలుగ ఉంటుంది. తోక నాలుగు వేళ్ళ వెడల్పున కత్తెరలాగ ఉంటుంది. పెద్దపొలుసు ఉంటుంది. కడుపు కింద రెక్కలుంటాయి (తె. 9, 16).
తెల్లవారేచుక్క: పర్యా. చూ. తెల్లవారి జాముచుక్క: వేగుచుక్క. వేకువ ఝామున 3 గంటలకు తూర్పున మిక్కిలి కాంతితో వెలిగే నక్షత్రం. సూర్యోదయం వేళలో ఈ చుక్క కన్పించదు. రాత్రిపూట వేటకు వెళ్ళిన జాలరులు ఈ చుక్కసహాయంతో తిరిగి

వస్త్రారు (రా. 11).

తెల్లచందవ: ఉ. తెల్ల సందవ, తెల్ల సందావ, తెల్ల సందువా; రూ. తెల్లచందువ, తెల్లచందువాయి: చందవజాతి చేప తెల్లరంగులో ఉంటుంది. చిన్న నల్ల చుక్కలు కూడా ఉంటాయి. పొట్టి చేప. గుండ్రంగా ఉంటుంది. కింద ఒకటి, వెన్నున ఒకటి పక్కలు రెండు రెక్కలుంటాయి. పొలుసుంటుంది. రుచికరమైన చేప (కో. 14, 15, 30, 36, 38, 39, 45, 46, 49, 50, 54).

తెల్లచందువాయి: రూ. చూ. తెల్లచందవ (కో. 30).

తెల్లసావడాయి: బ. తెల్ల సావడాలు; రూ. తెల్ల సావడ: సావడజాతి చేప. మూరపొడవు, అడుగువెడల్పు ఉంటుంది. నోరుసన్నగా ఉంటుంది. పళ్ళుంటాయి. తల చిన్నది. వెండివలె మెరిసే తెలుపురంగు. దీని మాంసం తింటే బాలింతలకు పాలుపడతాయి (కో. 12, 14, 15, 38, 47).

తెల్లచుక్క: పర్యా. చూ. తెల్లచందవ: చందవ జాతి చేప. తెల్ల రంగులో ఉంటుంది. చిన్న నల్ల చుక్కలు కూడా ఉంటాయి. పొట్టిచేప. గుండ్రంగా ఉంటుంది. కింది ఒకటి, వెన్నున ఒకటి, పక్కలు రెండు రెక్కలుంటాలు. పొలుసుంటుంది (కో. 38; రా. 35).

తెల్లచేప: ఉ. తెల్ల సేప, తెల్ల జేప: కొత్తనీరు వచ్చినపుడు ఆడచేప గుడ్లు పెడుతుంది. మగచేప జననద్రవం వదలి పెడుతుంది. ఆ ద్రవం తగులగానే చేపగుడ్లు పగిలి పిల్లలవుతాయి (తె. 9, 10, 12, 15, 21, 23-25, 37).

తెల్లాజాముచుక్క: పర్యా. చూ. తెల్లవారి జాముచుక్క: వేగుచుక్క. తెల్లవారుజామున 3-4 గంటల మధ్యకాలంలో తూర్పున మిక్కిలి కాంతితో వెలిగే పెద్దనక్షత్రం. సూర్యోదయం వేళలో ఈ చుక్క కన్పించదు. రాత్రిపూట వేటకు వెళ్ళిన జాలరులు ఈ చుక్క సహాయంతో తిరిగి వస్తారు (రా. 35).

తెల్లాయం: చూ. నల్లాయం: నల్లాయం వలె ఉంటుంది. తెలుపు, ఎరుపు రంగులో ఉంటాయి (తె. 13).

తెల్లారిజాముచుక్క: రూ. తెల్లారిచుక్క; పర్యా. తెల్ల వారే చుక్క, తెల్ల చుక్క, తెల్లాజాము చుక్క, తెల్లారిచుక్క, తెల్లారుచుక్క: వేగుచుక్క. తెల్లవారు ఝామున 3-4 గంటలప్రాంతంలో తూర్పున మిక్కిలి కాంతితో వెలిగే పెద్దనక్షత్రం. సూర్యోదయం వేళలో ఈ చుక్క కన్పించదు. రాత్రిపూట వేటకు వెళ్ళిన జాలరులు ఈ చుక్క సహాయంతో తిరిగివస్తారు (రా. 12-15, 17, 19, 21, 22).

తెల్లారిచుక్క: పర్యా. చూ. తెల్లారి జాముచుక వేగుచుక్క, తెల్లవారు జామున 3-4 г ప్రాంతంలో తూర్పున మిక్కిలి కాంతితో వె చుక్క. సూర్యోదయం వేళలో కనిపించదు. ర పూట వేటకువెళ్ళిన జాలరులు ఈ చుక్క స యంతో తిరిగివస్తారు. (కో. 15, 33, 39, రా. 2, 13).

తెల్లారిచుక్క పొడుచు: క్రి. తెల్లవారుజావ 4 గం॥ ప్రాంతాన చుక్క ఉదయించు (తె. 25

తెల్లారుచుక్క: పర్యా. చూ. తెల్లారిజాముచుక వేగుచుక్క. తెల్లవారుజామున 3-4 గంటల మ కాలంతో తూర్పున మిక్కిలి కాంతితోవెలిగే నక్షత్రం. సూర్యోదయంవేళలో ఈ చుక్క కని చదు. రాత్రిపూట వేటకువెళ్ళిన జాలరులు ఈ చుక సహాయంతో తిరిగివస్తారు (కో. 54).

తెలుపుమాసడి: ఒకరకం చేప. ప్రవాహానికి ఎ రీదుతూ ప్రసవిస్తాయి (తె. 19).

తెల్లెంద్రకాయ: పర్యా. తెల్లపీత: రెండు రెక్క నాలుగు గోళ్ళు, ఎనిమిది పొడుగాటికాళ్ళను తెల్లగా పెట్టె ఆకారంలో ఉంటుంది. సముద్రంఒడ్డ ఇసుకలో కలుగులుచేసుకొని నివసిస్తుంది (కో. 1

తెళిమికిండొల: కిండొల కన్నులకంటె కొంచెం పె కన్నులుంటాయి (కో. 3).

తెవడస్రార: చూ. స్రార: జబ్బెడు పొడుగుంటుం రంగు తెలుపు. బక్కగా ఉంటుంది. ఎక్కు మాంసం ఉండదు. తోక పొడుగు. పళ్ళుంటా (కో. 39, 45).

తేక్కట్టె: చూ. ఉక్కట్టె: తోపెడ కుపయోగిం కర్రలు. ఉకుజాతి కర్రలు (తె. 14).

తేట: నీరు తెల్లగా స్వచ్ఛంగాఉండడం (కో. 38,49

తేటగాఉండు: సముద్రం నీలవర్ణంగా ఉండట చేపలు బాగాపడతాయి (కో. 54).

తేటన్నుట్టు: ఇరగొలలో ఇది ఒక భాగం. 4 అంగు లుంటుంది (కో. 7).

తేటనెత్తళ్ళు: చూ. నెత్తళ్ళు: నెత్తళ్ళజాతి చేప. ఒ కొంటెవలలో పడుతుంది. తెల్లగా ఉంటుంది. పొలు ఉండదు (కో. 44).

తేటమాగ: పర్యా. చూ. ఒంటేలమాగ: మాగజా చేప, వెడల్పు చేప. తోక పొడవు, దీనిరం తెలుపు, పళ్ళుండవు, మూతి రంపంవలె ఉంటుం మీసాలు పొడవు (కో. 39).

తేటు: తేటు అంటే పెద్దకన్ను అని భావం (రా. 25

ుబొటారి: రూ. తేటుబొట్టారు: కండెలొల జాతికి చెందిన వల. నీటిమీద దీన్నివదలి చేతితో చప్పుడు చేస్తే చేపలు బెదిరిపోయి వలకన్నులలో చిక్కుకుంటాయి. దీని కన్ను బొటనవేలు దూరేంత ఉంటుంది (రా. 21).

ుబొట్టారు: రూ. చూ. తేటుబొటారి (రా. 20).

ురొయ్య: కంకిరొయ్యకంటె చిన్నదిగా ఉంటుంది. రెండు డెక్కలు, ఎనిమిదికాళ్ళు ఉంటాయి. తలమీద ముళ్ళుంటాయి (కో. 28).

డవ: ఉ. తేడవా, తేడువ; రూ. తేడ్వ: ఒక అడుగు పొడవు, 3 లేక నాల్గు అంగుళాల వెడల్పువరకు పెరుగుతుంది. మూతికి మీసాలుంటాయి. వెన్ను మీద, పక్కలకు కలిపి 3 ముళ్ళుంటాయి. తల వెడల్పుంటుంది. తోక సన్నగాను చివర చీలి ఉంటుంది. పొలుసు ఉండదు. రొయ్యలు దీని ఆహారం. తెలుపు, ఎరుపురంగులలో ఉంటుంది. చేప అల్లుమాదిరిగా ఉంటుంది. చిన్నవి, పెద్దవి ఉంటాయి (తె. 3, 9, 13, 14; 16, 38).

ల్లతేడవ: జ, రూ. చూ. తేడవ.

డువ: రూ. చూ. తేడవ (తె. 14, 16).

నుచెరువు: చేపలుదొరికే ప్రదేశం (తె. 31).

నెగవ్వ: సముద్రంలో దొరికే ఒకరకం గవ్వ. వీటిని కాల్చి, ఆ భస్మాన్ని పుండ్లమీదవేస్తే నొప్పి తగ్గి పుండ్లు మానిపోతాయి (కో. 45).

ప: వల చినిగినచోటవేసే అతుకు. మాసిక (రా. 24).

ల: ఒక జాతిచేప. తోలు గట్టిగా ఉంటుంది. ముల్లు ఉంటుంది. తోక రెండు చీలికలుగా చీలి ఉంటుంది. పసుపు, ఎరుపు, తెలుపు రంగులలో ఉంటాయి. మాంసం గట్టిగా ఉంటుంది. రుచి తక్కువ (కో. 14, 16, 24).

లపార: రూ. చూ. తేళపార (కో. 7, 15).

లావా చేప: పలుచగాను, తెల్లగాను, దళసరి చర్మంతోను, మూర పొడవు ఉంటుంది (కో. 44).

లు: పర్యా. చూ. కొమ్ముసొర: సొరజాతిచేప. అర గజం నుంచి 3 గజాలవరకు పొడవు పెరుగుతాయి. నోరు పెద్దది. పళ్లుంటాయి. తల సుత్తెవలె ఉంటుంది. తల చివర ముక్కురంధ్రాలుంటాయి. దీన్ని Hammer Head అని అంటారు. ముక్కుతో గాలి పీల్చుకుంటుంది. తలమీద రెండు జానల పొడవు, కొమ్ములుంటాయి. కొమ్ములమీద కళ్ళుంటాయి. వెన్నున రెండు, తోకకు రెక్కలుంటాయి. నిలువుగా బద్దలా ఉంటుంది. తెలుపు నలుపు రంగులు కలిసి ఉంటుంది. ఎరుపు రంగులోకూడా ఉంటుంది. అన్నిరకాల చేపలను తింటుంది. పిల్లలను కడుపులోనే పెంచుతుంది. పిల్లలు పెద్దయిన తర్వాత నీటిలోనికి వదులుతుంది. 'ఏ' విటమిను గల చేపనూనె దీనిలో ఎక్కువ (కో. 51).

తెలుకర్రముక్క: బ. తేలుకర్రముక్కలు: వలను తేల్చే సాధనం. బెండు, దేవగిరి, కొత్తమందు, నల్లమందు మొ॥ జాతికర్రలు వాడుతారు (కో. 20).

తేలు చేప: ఉ. తేలుసేప; దవడవద్ద ముళ్ళుంటాయి. నల్లగా ఉంటుంది. చిన్నమూతి. మండ్రగబ్బవలె ఉంటుంది. కుట్టేగుణం ఉంది. ఇది కుడితే తేలుకంటే బాధ (రా. 7, 24).

తేలుమాయ: పర్యా. చూ. తేలుమేను: జానెడుపొడవు చేపలు. ముళ్ళు కలిగిన చిన్నమూతి. మీసాలుంటాయి. మామిడిఆకు రంగులో ఉంటుంది. నలుపు, ఎరుపు రంగుల కలయికగానూ ఉంటుంది. ఇది కుడితే తేలుకుట్టినంత బాధ, తలనొప్పికూడా కల్గుతుంది (రా. 2).

తేలు మేను: బ. తేలుమేన్లు; ఉ. తేలుమాను; పర్యా. తేలుమాయ: జానెడు పొడవు చేపలు. మూతివద్ద ముళ్ళుంటాయి. మీసాలుంటాయి. చిన్నమూతి. మామిడిఆకు రంగులో ఉంటుంది. నలుపు, ఎరుపు రంగుల కలయికగానూ ఉంటుంది. ఇది కుడితే తేలుకుట్టినంత బాధ. తల నొప్పికూడా కలుగుతుంది. (కో. 8, 9, రా. 18, 19, 21).

తేలువల: రూ. తేలొల, తేళ్ళొల; పర్యా. బెడిసుల వల: పెద్దొలలో ఇది ఒక భాగం. ఇది పెద్ద వెడల్పైన కన్నులతో అల్లిన వలభాగం. అన్ని పెద్దచేపలుపడే వల పెద్దొల అంటారు. అందులో చిన్న కన్నులతో అల్లినభాగం తేళ్ళొల అంటారు. (కో. 42, 47) (చూ. చి. 16).

తేలుస్సొర: చూ. సొర: రెండు కొమ్ములుంటాయి. రెండుబారల పొడవుంటుంది. గుండ్రంగఉంటుంది. వెన్నున 1, పక్కల 2, వెనుక 2 రెక్కలుంటాయి (కో. 50).

తేలుపార: రూ. తేలపార, తేళాప్పార, తేళ్ళాపార; చూ. పార: పారజాతిచేప. ఒక అడుగు వెడల్పుంటుంది. పలుచగాను, పొడవుగాను ఉంటుంది. రంపం పళ్ళవలె ఎదురుబొదురుగా ఉంటుంది. తెల్లనిరంగులోను, ఎర్రని మచ్చలతోను ఉంటుంది (కో. 4, 7, 15, 50).

తేళప్పార: రూ. చూ. తేళపార (కో. 50).

తేళాలు: పర్యా. చూ. రొయ్యలు (కో. 51).
తేళావ: ఒకరకం పెద్దచేప (కో. 39).
తేళ్ళాపార: రూ. చూ. తేళపార (కో. 7).
తేళ్ళొల: రూ. చూ. తేలువల (కో. 49).
తేడ్వ: రూ. చూ. తేడవ (తె. 9).
తేవలు: ఒకరకం తాబేలు. తింటారు (తె. 2).
తైన్‌దోరి: కమ్మడొల అడుగున పూసలు కూర్చిన దారం (తె. 34).
తొక్కసింగితం: కొన్నిచోట్ల వీటిని 'ఏడె' అంటారు. అంటారు. వీటిలో 'కొట్టుసింగితం' అని ఇంకొక రకంఉంది. నీరు సన్నగా పారేచోట వేస్తారు. అక్కడ కంత వదిలేస్తారు. చుట్టూ రాళ్లేసి మరలా హద్దుగా అడ్డువేస్తారు. దానికి (సింగితం) సరిపోయి నంత వలని (సింగితాన్ని) కర్రలుపాతి దానికి కడతారు. నీటి ఎదురుగ కడతారు. తోకలో చేపలు చిక్కిపోతాయి (రా. 31).
తొక్కు: రూ. చూ. తొల్కు (కో. 18, తె. 19).
తొక్కుడుకట్టె: పొనికి తెప్ప వెనుకభాగాన తెప్ప కొయ్యలను కలుపుతూ పైన అడ్డుగావేసిన కొయ్య (తె. 14).
తొక్కుడుచెక్క: పడవలో ఎగుమతి, దిగుమతిజరిగే కాలంలో నడవటానికి వీలుగా పడవకు ఒడ్డుమీదకు వేసిన బల్ల (కో. 34).
తొక్కుడుతెప్పవల: మొట్టతోపొలవలెనే ఉంటుంది. కాని దీని వలకళ్ళు దానికన్న చిన్నవి (తె. 8, 11).
తొక్కుడువలపురి: 20 నెంబరు నూలును 10 పోగుల పురిబెట్టటాన్నే తొక్కుదొలపురి అంటారు (తె: 18).
తొక్కుడుతోపెడ: మూడుకర్రలు త్రిభుజాకారంగా కట్టి; అడుగుకర్రకు వల అల్లి దానిచుట్టూ తాడుకట్టి ఈ తాడును పైకితెస్తారు. ఈ తాడును పైకిలాగితే వల పైకొస్తుంది. రొయ్యతోపెడకన్న ఇది చిన్నగా ఉంటుంది. 20 నెం॥ నూలు మూడుపోగులతో ఈ వల అల్లుతారు. 8 చుట్లుంటాయి. 30 కళ్ళకు ఒక పరిమాణంలెక్క. నాచు, తుంగ ఉన్నచోట్ల దీన్ని తొక్కి చేపలు పడతారు. తోపెలలో అడుగుకర్ర తరువాతఉన్న వలభాగం (తె. 9).
తొగడం: పర్యా. జెడ్డిజెల్ల: 3 అడుగులు పెరుగుతాయి. పళ్ళు మొద్దుగాఉండి అంగిలికి ఇరుపక్కల రెండు కీలగుంటలుంటాయి. పైదౌడ మీసాలు తలంత పొడవుగా ఉంటాయి. తలపైఉండే నిడువులొత్త లోతుగా ఉంటుంది. పైదౌడ పొడవుగాఉండి, మూతి వెడల్పుగా ఉంటుంది. తల వెనుకభాగం గరుకుగా ఉంటుంది. వీపురెక్క ఎత్తుగాఉండి, దాని ము పొడవుగ ఇరుపక్కల రంపంవలెఉంటుంది. పక్క రెక్క ముల్లు వీపురెక్క ముల్లుకన్న చిన్నది ఉండి, దాని బయటఅంచు రంపంవలె ఉంటుం వీపు నీలంరంగులోనూ, పక్కలు, కడుపు తె వర్ణంలోనూ, రెక్కలు నల్లగానూఉంటాయి. స ముద్రపు దోసకాయలు, నత్తలు, పీతలు, రొయ్య చిన్నచేపలు, పురుగులు దీని ఆహారం. ఆడ గుడ్లను, మగచేప నోటిలోఉంచుకుని ఆహా తినక పిల్లలయ్యేవరకు పొదుగుతుంది. ఇది చా ప్రమాదకరమైనది. వలలను చింపివేస్తాయి. భీమ పట్నం, కళింగపట్నం, విశాఖపట్నం, ఉప్పా అదిరామ్‌పురాలలో దొరుకుతాయి. అలివివల, ఇ వల, పెద్దవల, కలివలగేలాలతో పడతారు (కో.16
తొగరు: పర్యా. చూ. ఎరుపురంగు, వగరు: 1. వ అడుగుభాగానికి వేసేరంగు 2. వల చీకిపోకుం తొగరువేస్తారు. తొగరుచెక్క కొనితెచ్చి నలగకొ నానవేసి, కాచి నల్లగా ఊటదిగినతర్వాత ఆ నల్ల పూటను వలకు పెడతారు. దీనివల్ల వల గట్టి చీకిపోకుండా ఉంటుంది. తొగరుచెక్కగా తుమ చెక్క, గండ్రచెక్కలను వాడుతారు (కో. 14, 2 31, 53).
తొగరుచెక్క: ఉ. తొగరచెక్క, తొగరచె, తొగ చెక్క: అడవిలోని గెదరచెట్టుతోలు. దీనిని పిండి గొట్టి ఊరవేసి వలకు పెడతారు. వల చీకిపోకుం గట్టిగాఉంటుంది (కో. 35).
తొగరుపట్టి: వలలకు రంగువేయటానికి ఉపయోగిం తాటిపొదె. దీన్ని చీల్చి తొలచి దీనితో తొగ పోస్తారు. ఇందులో వలలను ముంచుతారు (కో. 2 31, 38) చూ. చి. 42).
తొగరుబట్టలు: పెళ్ళికూతురికి, కాత (పెట్టె)లో పె పెళ్ళికొడుకు పంపే నీరుపోసుకునే బట్టలు (కో. 41
తొగరుకుండ: తొగరుకాచే బిందె. పూర్వకాలంల కుండలలో కాచేవారు (కో. 38).
తొట్టి: 1. పట్టిన చేపలనుంచుకునే బుట్ట. తాటాకుతొ అల్లుతారు. అడుగున వెడల్పుగాఉండి పైకివచ్చే సరికి కొద్ది సన్నబడుతుంది. పట్టుకోటానికి బొంద లాగా మూతిదగ్గర తాడొకటి కడతారు 2. తాటిచెట్టు మొదలు లోపల తొలిచినదానిని 'తొట్టి' అంటారు వీటిమీద వేటకెళ్తారు 3. పడవకువేసే రంగులన కలుపుకోవటానికి తొట్టి ఉపయోగిస్తారు 4. సము ద్రంలో రాతికి మధ్యఉండే పల్లపుప్రదేశాన్ని తొ

అంటారు (కో. 22, 50; తె. 17, 40).

తొట్టాదాడు: పరమాన్కర్రకి, పొరవాడుకివేసే తాడు (కో. 53).

తొట్టావులు: 1. తెరచాప గుడ్డలోపెట్టి కుట్టేతాళ్ళు, 2. తెరచాపకర్రకు, ఎల్లడితాడుకి బిగించే తాళ్ళు (కో. 45, 53).

తొట్టితెప్ప: చేపలవేటకు లోతునీటిలో ప్రయాణించటానికి సాధనంగా వాడుతారు (కో. 15).

తొట్టిపడవ: సరుకు, కాలవలపై రవాణాచేసే పడవ. 10–12 టన్నుల బరువు మోస్తుంది. దీని అడుగు భాగం గోళాకారంగా ఉంటుంది (కో. 5, 13, 17).

తొట్టు: వలకు తొగరుపెట్టటానికి ముందు మట్టి రొట్టిలో రంగుపోసి వలను ముంచుతారు. మట్టితో కుమ్మరివాళ్ళు తయారుచేసిన రొట్టి (కో. 23).

తొట్టుట: వలను ఎండవేసినతర్వాత చుట్టగా చుట్టటాన్నే తొట్టడం అంటారు (కో. 21).

తొడ: 1. నూలు లెక్కకు సంబంధించిన పదం. తొడ అంటే 4 పోగులు అని అర్థం 2. బండినుంచి నూలు తీసికోవటం 3. తోడిన నూలు చేతికి దగిలించుకొని తాడు పేనటానికి తొడను రాసుకుంటారు (కో. 9; తె. 41; రా. 3).

తొడలచుకి: తోకపొడవు. పులిమచ్చల ఉకిపలె ఉంటుంది. ఉకిచేతి చేప. తొడలుంటాయి. ఒకే ముల్లు ఉంటుంది. నలుపురంగు. ఆకారాన్నిబట్టి గుర్తించవచ్చు (కో. 16, 24, 30).

తొడి: 1. లంగరుకు ముక్కువలె కోసుగా, వంకరగా ఉండేభాగం. ఈ భాగం ఇసుకలో కూరుకొని పడవను కదలనీయదు (కో. 54). 2. పిడిని, కింది పదునైన ఇనుపభాగాల్ని కలిపి గట్టిగా బిగించటం కోసం పిడికివేసే ఇనుపకట్టు (కో. 47); (రూ. తొడిపె).

తొడిపె: రూ. చూ. తొడి (రా. 22).

తొడిమెపిడి: గాలం ముల్లుపైన గుండ్రంగా గుబ్బగా ఉన్నభాగం. ఇక్కడే తాడు కడతారు (తె. 21).

తొడుగు: ఇరగొలమడికి పైపైపు ఒక సంచివలె దీనిని కడతారు. దీనివల్ల వలలో చిక్కుకున్న కొన్ని పెద్ద చేపలు మడిని చించి పారిపోవటానికి ప్రయత్నించిన పెద్దపండు చేపలు, ఈ తొడుగులో చిక్కుకుంటాయి. గట్టికోసం తొడుగుకు జనపనారతో కన్నులు కడతారు. బాగా వెడల్పైన కన్నులుంటాయి. చేప తప్పించుకోవటానికి వీలులేకుండా ఈ తొడుగుంటుంది (కో. 12).

తొడుము: రూ. రొడుపు: ఊజి లేదా ఊత లేక ఊడు పైభాగం. గుండ్రంగా ఉంటుంది. దీనిలోనే చేయి పెట్టి పడిన చేపను తీస్తారు. తాటిపట్టతో తీస్తారు (కో. 42).

తొడువు: రూ. చూ. రొడుము (కో. 42).

తొడెలు: రూ. చూ. తొడి (తె. 19, 26; రా. 7).

తొండ: దీని బుర్ర జానెడు పొడవుంటుంది. తోక చిన్నది. 3 రెక్కలుంటాయి. ఎరుపు చేప (కో. 45).

తొండము: రూ. చూ. తొండాం (కో. 15).

తొండాడి: ఒక అంగుళంనుంచి నాల్గు అంగుళాల వరకు పెరుగుతుంది. నలుపు, తెలుపు రంగులలో ఉంటాయి (కో. 6, 7).

ఏనుగు తొండాడి: జ. రూ. చూ. రొండాడి (కో. 6).

తొండాడిచుట్టు: ఇరగొలలో రొండాడి చేపలు పడేందుకు అనువుగా అల్లినభాగం. 1 అంగుళం పరిమాణం. పదివందలనుంచి పన్నెండు వందల దాకా కన్నులుంటాయి (కో. 7).

తొండాం: బ. తొండాళ్ళు; రూ. తొండము; పర్యా. చూ. మొరవ. దీనినే Rain-bow Sardine అంటారు. సముద్రంలో దొరికే యీ చేప సుమారు ఏడెనిమిది అంగుళాలపొడవు, రెండు మూడంగుళాల వెడల్పు ఉంటుంది. ఒక వీపు రెక్క ఉంటుంది. శరీరం పొడవుగా ఉండి, పక్కలకు అణుమబడి ఉంటుంది. ముక్కు సూదిగా ఉంటుంది. చిన్న పళ్ళుంటాయి. కిందిరెక్క వీపురెక్క కింద ఉంటుంది. గుదంరెక్క వీపురెక్క వెనుకగా ఉంటుంది. తోకరెక్క బాగా చీలి ఉంటుంది. శరీరం చక్కటి ఆకుపచ్చ రంగులో ఉండి నీలరంగు మరపు కలిగి ఉంటుంది. తోకరెక్క నీలం, ఆకు పచ్చ, బంగారు రంగుల్లో ఉంటుంది. దీనికళ్ళు తెల్లగా ఉంటాయి. కొన్ని చేపలు బంగారు రంగులో కూడా ఉంటాయి. ఇవి సముద్రంలో గుంపులు గుంపుగా తిరుగాడుతుంటాయి. ఇది తినేందుకు రుచిగా ఉంటాయి. ఏకకణ జీవులు, చిన్నచిన్న జలచరాలు వీటి ఆహారం. మార్చి, సెప్టెంబరు నెలల్లో ఇవి గుడ్లు పెడతాయి. పెద్దవల, బడి వలలతో వీటిని పడతారు. ఫిబ్రవరి, నవంబరు నెలల్లో ఇవి ఎక్కువగా దొరుకుతాయి (కో. 7, 15, 16, 47; రా. 17).

తొండాలచుట్టు: ఇరగొలలో 'తొండాలు' అనే చేపలు పడటానికి అనువుగా కొంచెం పెద్దకన్నులతో అల్లిన ప్రదేశం (కో. 12).

తొండాలు దూరేచుట్టుబల్ల: వేలుదూరేంత వల కన్నులకోసం ఈ బల్లతో ముందుకొలత చూసుకొని తర్వాత కన్నులు అల్లుతారు (కో. 14).

తొండెం: ఏపొలలో గుండు తరువాత భాగం (తె. 13).

తొత్త: రూ. తొత్తి: చేపలను ఉంచుకునేబుట్ట. తాటాకుతో తయారుచేస్తారు. అడుగుభాగం వెడల్పుగా ఉండి, మూతి దగ్గరకు వచ్చేసరికి కొద్ది సన్నబడుతుంది. పెద్దబుట్టలు, చిన్నబుట్టలు ఉంటాయి (తె. 20, 21).

తొత్తి: రూ. చూ. తొత్త (తె. 18, 21).

తొత్తిదారం: చేపలుంచుకునే 'తొత్తి' అనే బుట్టకుపైన పట్టుకునేందుకు ఉన్నదారం. పట్టుతాడు (తె. 21).

తొత్తుకార: కారజాతికి చెందిన చేప. నదులలోనికి చొచ్చుకుని వస్తుంది. వెండి రంగునుండి పక్కగీతవద్ద బూడిద రంగుంటుంది. వీపునుండి కింది వరకు నల్లని సన్నని చారలు ఉంటాయి. 10 అంగుళాలు పెరుగుతాయి (కో. 50).

తొన్క: చూ. చూ. తొల్క (తె. 18, 20, 21).

తొందరగాపట్టు: వేగంగా చేపల పడవను నడపటం (కో. 13).

తొమ్మర: ఒకరకం చేప. పథ్యానికి పనికివస్తుంది (కో. 38; రా. 12).

తొమ్మరెట్టి: రూ. చూ. తంబరొట్టె (కో. 38).

తొమ్మిదిచుట్లవల: పర్యా. తొమ్మిదొరసాల: దీన్నే తొమ్మిదొరసాల అంటారు. విసురొల జాతివల (కో. 18; తె. 25).

తొమ్మిది పెచ్చులచుట్టు: ఉ. తొమ్మిది బెచ్చుల చుట్టు. సన్నొల, ఎదురొలలో, ఇరుబోదుచుట్టు తరువాతచుట్టు. తొమ్మిది పెచ్చులుంటాయి. పెచ్చుకొక్క కన్ను ఎక్కువౌతూ ఉంటుంది. మీద 60 అయితే కింద 69 ఉంటాయి. ఒక్కొక్క మాన్కకు ఈ విధంగా పదహారు చుట్లున్నర ఉంటుంది. విసురొలలో కన్నులభాగం (తె. 12; రా. 22).

తొమ్మిది పెచ్చులు: ఉ. తొమ్మిది బెచ్చులు, తొమ్మిది బెచ్చుల్: పెద్దొల, ఎద్దరొల, ఎడొల, అన్కొల, సన్నొలల్లో ఇర్వోదిచుట్టు తరువాతచుట్టు. పైన 60 కింద 60 కళ్ళుంటాయి (తె. 10, 12, 15,20, 21, 23, 27).

తొమ్మిదిబట్టల్: వలలలో ఆర్మెప్పెచ్చుల్ తరువాత చుట్టు. పైన 60 కింద 60 కళ్ళుంటాయి. సన్నొల, ఎదురొల, అన్కొల, తర్సనొల, పెద్దొలలో ఇవి ఉంటాయి. మొత్తం 540 కళ్ళు ఉంటాయి (తె. 9, 10, 15, 17, 20, 22-24, 27).

తొమ్మిదిబోడలు: విసురొలభాగం. దీనికి పెచ్చులుండవు (రా. 3, 36).

తొమ్మిది మాల్గలు: విసురొలకన్నులకు సంబంధించిన భాగం. 1 మాల్గ=30 పెచ్చులు (రా. 36).

తొమ్మిదిమాల్గు: రూ. చూ. తొమ్మిదిమాల్లు (తె. 26).

తొమ్మిదిమాల్లు: రూ. తొమ్మిదిమాల్గు: సన్నొల, ఎద్దరొల, అన్కొలల్లో తొమ్మిదిబట్టల్ తరువాతి చుట్టు, 1080 కన్నులుంటాయి (తె. 25).

తొమ్మిదిముప్పయిపెచ్చులు: రూ. చూ. తొమ్మిది ముప్పెచ్చుల్ (తె. 9).

తొమ్మిదిముప్పెచ్చులు: రూ. తొమ్మిదిముప్పయి పెచ్చులు: సన్నపొల, ఎద్దరొల, పల్చటొల, అనుకొల, ఉప్పొలల్లో తొమ్మిదిబట్టల తర్వాత చుట్టు. బెత్తలోకట్టి, పెచ్చులేసి 6 కళ్ళమీద పదిపెచ్చులు వేస్తారు. దానికి 10 కచ్చులు కడతారు. మరల బెత్తలో 3 కట్టి, 7 కళ్ళమీద పెచ్చులేస్తారు. 10 పెచ్చులు కడతారు. మరలా బెత్తలో 4 కళ్ళు అల్లి ఒక పెచ్చువేస్తారు. మరలా 8 కళ్ళకు ఒక పెచ్చు. అవే 10 పెచ్చులుంటాయి. మొత్తం 30 కచ్చులు. మొత్తంపైన 60 కళ్ళు కింద 90 కళ్ళు ఉంటాయి (తె. 10, 15, 17, 18, 20-23).

తొమ్మిదిముప్పెచ్చులమాల్లు: సన్నపొల, ఎర్రొల, అన్కొలల్లో తొమ్మిది ముప్పెచ్చులచుట్టు తరువాత చుట్టు (తె. 17).

తొమ్మిదివరుసల వల: తొమ్మిది చుట్లొలనే ఈ పేరుతో పిలుస్తారు. విసురొలజాతివల (కో. 18).

తొమ్మిదోచుట్టు: అన్కొల, ఎద్దరొల, చిన్నరొల, పెద్దొలల్లో తొమ్మిదిపెచ్చుల తరువాతనూ, సన్నొలలో నలుబోదులు తరువాతనూ ఉండేచుట్టు. ఇవి రెండు చుట్లుంటాయి. ఒకదానికి 810, రెండోదానికి 957 కన్నులూ ఉంటాయి (తె. 27).

తొంబరొట్లు: రూ. చూ. తంబరొట్టె (కో. 36).

తొంబోదులు: అన్కొల, ఎద్దరొల, సన్నొలల్లో పదార్పట్టల్ తరువాతచుట్టు. 960 కన్నులుంటాయి (తె. 25).

తొరపడం: ఉ. తొరపటం; రూ. తొరపనం, తొరపణం; పర్యా. తరపనం: పడవచెక్కలకు రంధ్రాలువేసే సాధనం (కో. 38, 45) (చూ. చి. 107);

తొరపణం: రూ. చూ. తొరపడం (కో. 37).

తొరపనం: రూ. చూ. తొరపడం (కో. 38, 45).

తొరం: నడపటానికి వీలుగా పడవపైనున్న అంచు

చెక్క (కో. 37).

తొరవ: దోనెకు రెండువైపులా గట్టువలెఉండే భాగం పేరే తొరవ (కో. 38).

తొరుగ్గర: తోళ్ళకు రంగువేసేకఱ్ఱ (కో. 45).

త్రొర: రబ్బరుగోలలో తొడుగు దూర్చటానికనువుగా ఉంగరంవలె ఉన్న భాగం (తె. 13).

తొలకరి: వర్షాలు ప్రారంభమైన తొలిరోజులు. ఈ సమయంలో చేపలు బాగా పడతాయి. చేపలు గుడ్లు పెడతాయి (కో. 17, తె. 5, 36; రా. 35).

తొలకరికప్ప: తొలకరికాలంలో అరిచే కప్ప (కో.36).

తొలి: గాలానికి తాడుకట్టేచోట బల్లపరుపుగా ఉన్న భాగం (తె. 22).

తొలిగుద్ద: కొడిమె వెనుకభాగం. కొడిమెలోపడ్డ చేప లనుతీసే భాగం (రా. 32).

తొలివాన: ఉ. తొలి ఆన: చేపలు గుడ్లుపెట్టే తొలకరి వానల సమయం (రా. 31).

తొలేకాదశి: తొలి ఏకాదశి; హిందువుల పండుగ (కో. 12).

తొల్లెల్లు: ఊరమ్మవారి పండుగనాటి రాత్రి అంతా ఒకరుచేసిన నటనను అనుకరిస్తూ అందరూ పండుగ చేసుకోవటం (కో. 46).

తొల్లిక: రూ. చూ. తొలిక (కో. 48).

తొల్కు: రూ. చూ. తొన్కు (తె. 9, 14, 17, 23).

తొల్లు: ఈజాతి పెద్దచేప ఐదు అడుగులదాకా ఉంటుంది. తల గుండ్రం. మీసాలుంటాయి. పొట్టకింద నలుపు, ఎరుపు రంగులు కలిసి ఉంటుంది. చేప నల్లగా ఉంటుంది (కో. 9, 19).

తొళ్ళు: రూ. చూ. తొడి (రా. 2).

తొవురుచెక్క: తుమ్మచెక్కను తొవురుచెక్కగా వాడు తారు. తొవురుచెక్కను ఒక తొట్లో ఉడకపెట్టి, దానిలో వలను కొంతసేపు నానబెట్టి తరువాత ఎండ బెడతారు. గదర్చెక్కతో కూడా వలను ఇలాగే సంరక్షిస్తారు (కో. 15).

తొవురుపెట్టటం: చూ. తొవురుచెక్క (కో. 15).

తోక: రూ. తోకె; పర్యా. తోవక: ఏడెల, మెట్టుతో పెల, కొడిమెల, రొయ్యతోపెల, ఈడుపొల, కప్పదొల, దొబ్బుడొల, గిడసొల, తట్టొల, వడ్డొల, ఎత్తొల మొదలైన వలలలో సింగితం అనేదాన్ని వెనుక పొడవుగా, సన్నగా చిక్కని కళ్ళతో అల్లుతారు. దీనిలో చేపలు చిక్కిపోతాయి. తర్వాత తోక చివర ఉండే కంతతీసి చేపలు తీస్తారు (కో. 3, 5, 7, 15-17, 21, 23, 24, 36, 45, 54; తె. 6, 8-10, 12, 14-24, 26-29; రా. 6, 7, 18, 19, 21, 24, 27, 29, 31, 34, 35).

తోకఎంగలి: ఒక మూరపొడవు, అరచేతి వెడల్పు ఉండే ఎంగల్లు జాతిచేప. పరిమాణంలో పెద్దది (కో. 49).

తోకకప్ప: చిన్న దశలో ఉన్నకప్ప. కప్పజీవిత దశలో ఒక దశ (కో. 36).

తోకతాడు: పర్యా. పిల్లగుండుతాడు: 1. 'దొబ్బుడొల' తోక దగ్గర ఉన్నతాడు. దామెరతాడుకు దగ్గర ఉన్న తాడు. ఈతాడు బిగిస్తే తోకలోని చేపలు తప్పించు కొనిపోవు. 2. కొడం పైభాగాన పొక్కకి కట్టిన తాడు. గోపె తాడనిగూడా వ్యవహరిస్తారు (కో. 36; తె. 33; రా. 31).

తోకదిబ్బాని: పర్యా. చూ. గుద్దెంగలి; చూ. ఎంగలి: ఎంగలి జాతిచేప (కో. 39; రా. 7).

తోకదుబ్బాయి: ఎంగల్లు జాతిచేప. తెలుపు. 3 ముళ్ళుంటాయి. గాజు కన్నువలె కన్నుంటుంది. రెండు రెక్కలు తోకన ఉంటాయి. (కో. 45; రా. 6).

తోకపరిగ: ఉ. తోకపరిగి; పర్యా. కోతిరాయి: పరిగ జాతిచేప. ఎర్రగా ఉండి, తోక పొడవుగా, సన్నగా ఉండే చేప. ఇది పథ్యాని కుపయోగపడుతుంది. (కో. 36).

తోకపార: పారజాతి చేప. చాలా పొడవుగా ఉంటుంది. తోక పొడవుగా ఉంటుంది. కొద్దిగా, వెడల్పుగా ఉంటుంది. మూతి పొట్టిగా ఉంటుంది. తెలుపు చేప. మెత్తని మాంసం ఉంటుంది. 3 రెక్కలుంటాయి. చిన్న పళ్ళుంటాయి. రవ్వ పొల్సుంటుంది (కో. 39, 45).

తోకపెరిమళ్ళు: పర్యా. చూ. టేకి: గుండ్రంగా తాబేలు ఆకారంలో బారపొడవున, ఒక గజం వెడల్పున ఉంటుంది. నోరు వెడల్పు. తోక పొడవు గాను, సన్నంగాను ఉంటుంది. ముళ్ళుంటాయి. కొరడావలె ఉంటుంది. శరీరం తప్పిటగా ఒత్తబడీ పక్కలు విసనకర్రలవలె పెరుగుతాయి. సముద్ర గర్భంలో బురదలో నివసిస్తాయి. ఎక్కువగా ఈదవు. నత్తలను, పీతలను తింటుంది. వెన్ను రెక్క చిన్నదిగానూ, పక్కరెక్కలు రెండు కలసి శరీరాన్నంతా కప్పి ముక్కు ముందుభాగాన కూడా వచ్చి కలుస్తాయి. ఇవి ఈదుతుంటే పక్షి ఎగిరి నట్లు ఉంటుంది. నలుపురంగు, ఎరుపు మచ్చ

లుంటాయి. పొలుసుండదు (కో. 50).

తోకపాలక: తోకకు వేసిన అల్లిక. ఎల్లడి (కో. 38).

తోకపోరాయి: చూ. పోరాయి: పోరాయి జాతిచేప. జానెడు పొడవున, ఆకుపచ్చ రంగులో, పొట్టి మూతితో, పొడవు తోకతో ఉండేచేప. పళ్ళు, పెద్ద పొలుసు ఉంటాయి. రెండు మీసాలుంటాయి. మాంసం మెత్తన (కో. 7, 45).

తోకబల్సు: చేప తోకపై ఉండే రెక్క (కో. 16).

తోకమట్టు: చేప చివరిభాగంలో మట్టవలె ఉండే తోక (కో. 53; తె. 41).

తోకయాక: పర్యా. చూ. తోకరెక్క: చేపతోక చివర ఉండేరెక్క (రా. 19).

తోకరెక్క: పర్యా. తోకయాక: చేపతోక చివర ఉండే రెక్క (కో. 4, 13, 22, 54; రా. 8, 9, 33, 35).

తోకవల: రూ. తోకొల; పర్యా. చూ. గిడసాల: సముద్రపు వేటలో పెద్దపెద్ద చేపలను పట్టటాని కుపయోగించే వల. 20 నెం॥ నూలు 7 పోగులు పురిబెట్టి ఈవల అల్లుతారు. 1410 కళ్ళుంటాయి. కంటిపరిమాణం బొటనవేలు పట్టేటంత ఉంటుంది. పొడవు దాదాపు 7 నుంచి 10 బారలవరకు, వెడల్పు 3 నుంచి 5 బారలవరకు ఉంటుంది మొత్తం 12 బారలుండే వల. దీనికి 40 కర్రలు, 12 తాళ్ళు ఉంటాయి. దోనెలలో వెళ్ళి ఈ వలలో చేపలు పడతారు. ఇది కొట్టామువలె గుండ్రంగా ఉంటుంది. దీనిలో ఒకపక్క గర్రిని దూర్చి కడతారు. ఆ గర్రి ఉండుటచే లోనికి వెళ్ళిన చేపలు వెలుపలకు వచ్చే వీలులేదు. ఈ వలకు రెండు కర్రలు కట్టితే దీని నోరు తెరచుకున్నట్లు ఉంటుంది. చేపలు వలలో ప్రవేశించి సంచివంటి వలభాగంతో చిక్కుకొని పోతాయి (కో. 29, 33, 36).

తోకసల్లేరుకురిటి: ఒకరకం చేప (కో. 39).

తోకసావాడి: చూ. సావడి: సావడిజాతికిచెందిన చేప. తోక ఉంటుంది (కో. 46).

తోకచుక్క: ఉ. తోకసుక్క: ఎరుపురంగు చేప. తోక పొడవు. తల లావు. చివరిశరీరం సన్నం. వేలెడు పరిమాణంలో ఉంటుంది (కో. 12).

తోకచుట్టు: తోకవైపుగల వలభాగం. ఇందులో పది మాడలచుట్టు, ఇరవై మాడలచుట్టు ఉంటుంది. గిడసాల (తోకవల)లో చివరి తోకభాగందగ్గర ఉన్నవి తోకచుట్లు (కో. 16, 36).

తోకసుత్తి: మేకులను గట్టిగా బిగగొట్టటానికి మేకు మీదపెట్టి పెద్ద సుత్తితోకొట్టే సన్నటి ఇనుప పరికరం. దీని కిందిభాగం సన్నంగా ఉంటుంది. దీనిని మేకుమీద మోపుపెట్టటంవల్ల మేకు సరిగ్గా బిగుస్తుంది (కో. 34, 38).

తోకస్రార: చూ. స్రార; స్రారజాతి చేప (కో. 39).

తోకె: రూ. చూ. తోక (తె. 41).

తోకొల: రూ. చూ. తోక వల (కో. 29).

తోగుదాడు: పర్యా. చూ. పారెం: వల అడుగునఉండే చుట్టు. ఇది పెద్ద కన్నుకలిగిఉంటుంది. మామూలు కన్నుకంటే 3 రెట్లు పెద్దది. వలకు దెబ్బతగుల కుండా లావుదారంతో అల్లుతారు. బలంగా ఉండ టానికి పూసతాడుకు, పూసపదులకు కలిపి కడతారు. చేపలను బుట్టమూతికి జారుముడితో బిగించిన తాడు. వలమొదట కసిముల్లుకు, చేదాడుకు కలిపిఉండే తాడు.

తోడు: నూలును నూలుబిళ్ళకు చుట్టటం (కో. 26, 35, 39, 45, తె. 1).

తోడుకొను: నూలును పోగులుగా తీసికొనుట (కో. 23).

తోడేసుకొను: వలను నావమీదకు లాగటం (కో. 35).

తోటగెడ: పడవను నెట్టటాని కుపయోగించే వెదురు గెడ (కో. 14, 32, 34; తె. 41).

తోది: చూ. తోదు(లు): ఇరగాల కిందభాగంలో రాయికి కెడిదాడుకు కట్టే తాడు. ఇది జములునవేసి ఉంటుంది (కో. 50).

తోదు(లు): రూ. తోది: 1. కెడితాడుపైన ఉన్న తాడు. దానిపైననే కట్లవలకట్టను కడతారు 2.తాడుకి, ఎల్లడికి కలిపి బిగించిన దారపుకట్లు (కో. 22, 50).

తోపాతు: పడవను లాగుతూ, కాలవపక్క కళాసులు నడిచే దారి (కో. 13).

తోపుడు: పర్యా. చూ. చిత్రుపుల్ల: చెక్కను నునుపు చేసే సాధనం. దీని అడుగుభాగానఉన్న ఇనుప ముక్క, కత్తిలాగఉండి చెక్కకు హెచ్చుతగ్గులు లేకుండా సరిచేస్తుంది (కో. 1).

తోపుడువల: పర్యా. చూ. తోపెడ, తోపొల: విసురు వలల జాతివల. మూడు కర్రలు త్రిభుజాకారంగా కట్టి అడుగుకర్రకు వల అల్లి, దానిచుట్టూ తాడుకట్టి, ఈ తాడును పైకితెస్తారు. ఈ తాడును పైకిలాగితే వల పైకొస్తుంది. వల కన్ను వేలుపట్టే పరిమాణంలో ఉంటుంది. 20, 40 నెంబరు నూలుతో వల అల్లుతారు, పరగలు, రొయ్యలు, గెచ్చలు, జెల్లలు, కొడిపెలు పడతాయి (తె. 2, 32).

తోపుడువలవొలెం: తోపుడొలకుపైన గుండ్రంగా

ఉండే కట్టె. ఇది 'పరికి' చెట్టుకొయ్య. దీనికి కింది వలను కడతారు (తె. 2).

తోపెడ: (<తోపు + ఎడ): ఉ. తోపెట; రూ. తోబెడ, తోబెల: విసురుజాతివల. 20, 40 నెంబరు నూలుతో తయారుచేస్తారు. మూడుకర్రలు త్రిభుజాకారంగా కట్టి అడుగుకర్రకు వల అల్లి, దానిచుట్టూ తాడుకట్టి ఈ తాడును పైకితెస్తారు. ఈ తాడును పైకిలాగితే వల పైకివస్తుంది. సన్నపొల కన్నుపరిమాణంలో ఉంటుంది దీనికన్ను. ఇందులో రొయ్యలు, పరిగలు, గెచ్చలు పడతాయి (తె. 6, 12, 14, 16, 19, 32) చూ. (చి. 23).

తోపెడదగ్గరి తాడు: తోపెడ వలచుట్టూరా ఉన్న తాడు (తె. 14).

తోపుడువల: ఉ. రోపొల; పర్యా. తోపెడ, తోపుడు వల: విసురువలల జాతివల. మూడుకర్రలు త్రిభుజాకారంగా కట్టి అడుగుకర్రకు వల అల్లి, దాని చుట్టూ తాడుకట్టి, ఈ తాడును పైకితెస్తారు. ఈ తాడును పైకిలాగితే వల పైకివస్తుంది. కన్ను వేలు పట్టే పరిమాణంలో ఉంటుంది. 20, 40 నెంబరు నూలుతో వల అల్లుతారు. పరగలు, రొయ్యలు, గెచ్చలు, జెల్లలు, కొడిపెలు పడతాయి (తె. 5, 6, 15, 21, 24, 28, 30; 32 రా. 15).

తోబెడ: రూ. చూ. తోపెడ (తె. 16).

త్రోయు: తెప్పను నడుపుట (తె. 16).

తోర: రూ. చూ. తూర (కో. 14).

తోరణాలు: ఉ. తోర్నాలు, దోర్నాలు: మామిడి, నేరేడు ఆకులతో పెళ్ళి పందిళ్ళలోకట్టే తోరణాలు (కో. 27).

తోల్‌సార: రూ. చూ. తోలుపార.

తోలసందా: ఉ. తోలసంద, తోలచంద: 1. కొర్రమేనుట్టి అడుగుభాగం 2. చిటామావు అడుగుభాగం (కో. 27).

తోలికదిరి: సన్నగాపెరిగే కదిరిజాతి చేప (కో. 39; రా. 7).

తోలిపార: బ. తోలిపారలు; రూ. చూ. తోలుపార (కో. 45).

తోలు: 1. గాలివీచటం (తె. 26, 29, 37) 2. వాన రావటం (తె. 37) 3. పంపివేయటం (తె. 29).

తోలుకుపోవు: చేపలను మరొకచోటకు తీసుకొని పోవటం (తె. 7; రా. 33).

తోలుగణిసి: ఇరగొలలోపడే ఒకరకం చేప (కో.53).

తోలుజెలగ: తెల్లగాఉండే చిన్నరకం జెలగ (కో.52).

తోలుతాబేలు: వెన్నుపట్టిపైన గుల్లఉండే పెద్దరకం తాబేలు. దీన్ని పట్టుకోవటం చాలా కష్టం. వలలను తెంచుకొని పారిపోతుంది (కో. 33, 45).

తోలుపార: రూ: తోల్‌పార, తోలిపార: పారజాతి చేప, సముద్రంలో దొరికేవి. ఆగస్టునుండి జనవరి వరకు దొరుకుతాయి. ఇరగొల, పెద్దొల, మడివల, మరవల, కిలివలలతో పడతారు. విశాఖపట్నం, భీమునిపట్నం, గంజాం, ఉప్పాడ, పూడి మడక లలో దొరికేవి. చిన్నచేపలు, నాచు, నత్తలు, రొయ్యలు వీటి ఆహారం. శరీరం పక్కలకు అదుమ బడిఉంటుంది. మొదటి వీపురెక్కకు కొన్ని ముళ్ళు విడిగా ఉంటాయి. దీని చర్మం సులువుగా విడి వచ్చుటవలన 'తోలుపార' అనే పేరు గల్గినది. 4 అడుగులవరకు పెరుగుతుంది. శరీరం పైభాగం ఆకుపచ్చగను, కిందిభాగం మెరుగులేని వెండిపలె ఉంటుంది. పక్కగీతపై 6 లేక 8 కోలగ ఒకే పరిమాణం మచ్చలు ఉంటాయి. కిందిరెక్క నల్లగా ఉంటుంది (కో. 45, 51) (చూ. చి. 138).

తోలుబొమ్మలాటలు: అగ్నికుల క్షత్రియుల వినోదాలలో ఇది ఒకటి (కో. 25).

తోలువ: రూ. చూ. తోలె (తె. 14).

తోలె: రూ. తోలే, తోలువ, తోల్వ, తొలె: నాలుగు కాళ్ళను, డాలులాగ గట్టిగా ఉండే పెద్దతలను, పొడుగాటి మూతిని కల్గి దాదాపు బండి చక్రమంత పెరిగే తాబేలు జాతికి చెందిన ఒకరకం పెద్ద నీటి జంతువు. ఎక్కువగా నలుపు, పసుపు రంగుల్లో ఉంటాయి. గాలారతోగాని లేక వలలతోగాని పట్టుకుంటారు. కొన్నిమార్లు వలను తెంపుకునిపోతుంది (కో. 14, 20, 21, 29).

తోలే: రూ. చూ. తోలె (రా. 30).

తోల్వ: రూ. చూ. తోలె (తె. 16).

తోల్తాడు: ఇరగొల చివర ఎర్రావగళ్ళు అనే భాగానికి కట్టినతాడు. ఈ తోల్తాడును ఒక కర్రకు కట్టి వలను ఎండబెడతారు (కో. 47).

తోవక: పర్యా. చూ. తోక: ఏడెల, మెట్టుతోపెల, కొడిమెల, రొయ్యతోపెల, ఈడుపొల, కప్పుపొల, దొబ్బుపొల, గిడసొల, తట్టొల, తర్తొల, ఎత్తొల మొదలైన వలలలో సింగితం అనేదాని వెనుక పొడవుగా, సన్నగా చిక్కని కళ్ళతో అల్లుతారు. దీనిలో చేపలు చిక్కుతాయి. తర్వాత తోక చివర ఉండే కంత తీసి చేపలు పడతారు (కో. 3, 46).

తోరబట్టు: చేపలు గుడ్లుపెట్టిన తర్వాత వాటిని వదలి

పెట్టి వెళ్ళటం (తె. 9).

తౌడుముద్ద: ఉ. తవుడుముద్ద. గాలానికి ఉపయోగించే ఎర. తవుడుఉండ (తె. 7).

తౌడుఉండ: రూ. చూ. తవుడు ఉండ. (తె. 5).

తౌడుండ: బ. తౌడుండలు. రూ. చూ. తవుడు ఉండ (కో, 43; తె. 4, 7; రా. 36),

త్యాగరొయ్య: చూ. రొయ్య (కో. 45). రొయ్యల్లో ఒకరకం.

త్రాసు: రూ. తాసు; పర్యా. చూ. తక్కెడ. 1. చేపలను తూకం వేయటాని కుపయోగించే సాధనం. ఇనుముతో తయారుచేస్తారు. 2. ఒకవీశె. తూనికలో ఒక ప్రమాణం. ఒకవీశె చేపల ధర. రూ. 6-00 లు ఉంటుంది (కో. 45; తె. 10).

ద

దక్షిణంగాలి: ఉ. దక్షిణపుగాలి, దచ్చనంగాలి, దచ్చిణంగాలి, దచ్చిణంగ్గాలి, దచ్చినంగాలి, దచ్చినగ్గాలి, దచ్చినపుగాలి, దశ్చినంగాలి, దక్షిణాదిగాలి: దక్షిణదిశనుంచి వీచేగాలి. చల్లగా ఉంటుంది. మనిషికి మంచిది (రా. 2, 6, 7, 13-15, 22, 27).

దగ్గరకువచ్చు: ఉ. దగ్గరకొచ్చు: నీరు తగ్గిపోవటం (తె. 12, 32).

దగ్గరగు: చెరువులో నీరు ఎండిపోవుచున్నపుడు చేపలు బయటపడిపోవటం (తె. 8).

దగ్గరవేయు: ఎండిన చేపలను దగ్గరకు తీయటం (తె. 28).

దగ్గు: విసురొల చుట్టూకైవారాన్ని దగ్గు అంటారు (రా. 16).

దటువు: రూ. చూ. దట్టవా (కో. 22).

దట్టపువల: రూ. దట్టపోల: కొంటొలవలె ఆకారం. అవే భాగాలు. అవేతాళ్ళు. కాని దీనికళ్ళు చిక్కగా, దట్టంగా ఉంటాయి. అన్నిరకాల చిన్న చేపలూ, రొయ్యలూ పడతాయి (కో. 7, 16, 24),

దట్టవచేయు: చేపలను రెండు ముక్కలుగా చేయటం (కో. 45).

దట్టవా: బ. దట్టవాలు: 1. తెరచాపలో భాగం. 20 దట్టవాలైతే తెరచాప తయారవుతుంది (కో. 35); 2. తెరచాపకు అతుకు వేసే గుడ్డలు (కో. 22, 34).

దడ: 5 చీలికలు, నూలు కొలత (కో. 47).

దడి: పర్యా. చూ. జడి: నాలుగైదు రోజులపాటు ఎడతెరిపిలేకుండా వర్షం కురవటం. 2. ముసురు పట్టటం (రా. 13-15).

దడెం < ధడెం < ధడియం: చేపల తూకంలో వాడే ప్రమాణపదం (రా. 18, 21).

దడ్డునూలు: లావుపాటినూలు. వలలల్లేది (రా. 31).

దంటు: పొట్టి దంటునూలు (రా. 28).

దండ: రూ. చూ. దండి (తె. 12, 18).

దండమాస: కార్తీకమాసంలో వచ్చే అమావాస్య (కో. 45).

దండి: బ. దండ్లు; రూ. దండె: 1. గాలం వంపుకు బిల్లవంటి భాగానికి మధ్యఉన్న చువ్వ (కో. 39, 45, 51, 54). 2. ముక్కట్టి చివరకట్టిన బిల్లలు (కో. 31). 3. విసురొలలో అడుగున చుట్టూఉన్న తాడు. దీనికి పూసలు గుచ్చుతారు (కో. 19). 4. వల ఆరవేయటానికి అమర్చిన కొయ్యలు. 5. గాలాలలో పైభాగం వెడల్పుగా ఉంటుంది. ఇక్కడే దీన్ని తాడుకు కడతారు (కో. 19, 24, 31, 39, 45, 48, 51, 54; తె. 1, 3, 33). 6. లంగరు కిందిభాగాన ఉన్న పొడుగాటి ఇనుప ముక్క. దీనికే చివర కొంకివంటిదుంటుంది. ఆ కొంకిభాగం నీటిలోని ఇసుకలో కూరుకొని పడవను కదలనీయదు. 7. ఊతపైభాగం. 8. చేపలబుట్ట పైభాగం. 9. గాలంచువ్వను దండి అంటారు. 10. నది-సముద్రం కలిసేచోటు. నదీముఖద్వారం (కో. 16, 19, 22, 24, 31, 39, 40, 49, 50, 51, 53, 54; తె. 1, 3, 9, 16, 22, 24-26, 33, 37).

దండికట్టె: పర్యా. చూ. దండికర్ర. త్రాసుపుల్ల. దీనికి సిబ్బులు వేలాడగడతారు (రా. 24).

దండికట్లు: ఎత్తిలికి పైన గుండ్రంగా వేసిన దబ్బదండెకు, వలకు కలిపి బిగించిన కట్లు. దారం పోగుకట్లు (రా. 31).

దండికర్ర: పర్యా. దండీకట్టె, దండిగొమ్మ, దండెం, దండెంకట్టె, దండిపుల్ల: త్రాసుపుల్ల, దీనికి సిబ్బులు వేలాడగడతారు (కో. 12, 16).

దండిగొమ్మ: పర్యా. చూ. దండికర్ర: త్రాసుపై కర్ర. దీనికి సిబ్బులు వేలాడగడతారు (కో. 15).

దండిచేపలు: దండి (ఎక్కువ) గా పడిన చేపలు (రా. 24).

దండితాడు: రూ. దండెంతాడు: 2. ఇది గిడిసొల చుట్టూ ఉండేతాడు. స్టీమర్లకు సంబంధించిన 'మనేల పోగు' అనేది తెచ్చి ఈ తాడు చేస్తారు (కో. 24, 38). 2. పెద్ద గాలపుతాడు. దీనికే వరుసగా గాలాలు కడతారు. దీనిని నీటిలో వదిలితే చేపలు పడతాయి.

3. దండికర్రకు మధ్యలో కట్టిన నూలుతాడు. దీన్ని పట్టుకుని తూకంవేస్తారు. (కో. 11, 12, 15, 24, 26, 38, 44; రా. 12).

దండితైనారం: చిక్కంచుట్టూ ఉన్నతాడు (తె. 33).

దండిపుల్ల: పర్యా. చూ. దండికర్ర: త్రాసుపుల్ల. దీనికి సిబ్బులు వేలాడగడతారు (కో. 14, రా. 7).

దండిపోగు: బుట్ట చినుగకుండా ఉండేందుకు ఉపయోగించబడిన తాటి ఈనె. బుట్టను దీనితో అల్లుతారు (కో. 48).

దండుకర్ర: రా. దన్నుగర్ర: 1. కొయ్యకర్ర. తెర చాపను లేపటానికి వాడే ఎత్తయిన కర్ర. ఇరుగు చెట్టుకర్ర (కో. 45). 2. పడిదులు లోపలకు వంగకుండా ఆధారంగా, వెనుక, ముందు భాగంలో పడుదుల కలుపుతూ కట్టినకర్ర (కో. 45).

దండుగ: జరిమానా, కులంలో తప్పుచేస్తే కులంపెద్ద విధించే దండన (కో. 54).

దండె: చూ. రూ. దండి (తె. 9, 10, 15, 17, 23, 27, 29, 39).

దండెకట్టె: రూ. చూ. దండెంకట్టె (తె. 38).

దండెంకట్టె: రూ. దండెకట్టె; పర్యా. చూ. దండికర్ర: త్రాసుపుల్ల. దీనికి సిబ్బులు వేలాడగడతారు (రా. 12, 22, 24, 25).

దండెంతాడు: రూ. చూ. దండితాడు (రా. 12, 21).

దండెం: రూ. దండి; పర్యా. చూ. దండికర్ర: త్రాసుపై కర్ర. దీనికి సిబ్బులు వేలాడగడతారు. (రా. 12, 22, 24).

దండొరస: పందిరొలలో కళ్ళవరుసను దండొరస అంటారు (కో. 48).

దనువు: రూ. దన్వు: వలకన్నులు రెండున్న భాగం (తె. 27).

దన్ను: కొడిమెను నీటిలో అమర్చేందుకు నీళ్ళకు అడ్డుగా వేసిన కట్ట లేక గట్టు (రా. 31).

దన్నుగర్ర: ఉ. దన్నుకర్ర. పడవ ముందుభాగంలో కూర్చునేందుకు ఉన్న 4 బల్లలు. వీటిమీద కూర్చొని తెడ్డువేస్తారు (కో. 9, 45, 47).

దన్వు: రూ. చూ. దనువు.

దఫ్తరు: ఉర్దూ - దఫ్తర్: ప్రభుత్వ మత్స్యశాఖా కచేరీ (తె. 35).

దబయించు: ఊతను నీళ్ళలో భూమి తాకేటట్లు పొడవటం (తె. 35).

దబరా: పడవను నీటిలోనుంచి ఒడ్డుకు లాగేయంత్రం (కో. 34).

దబరా కప్పీలు: దబరాకు ఉన్న 2 కప్పీలు (కో. 34).

దబరాచుట్టు: ఓడపక్క చెక్కలకు బయటవైపు అమర్చిన పెద్ద తాటినారచుట్ట. పడవకు ఇంకొక పడవ తగిలితే చెక్కలు దెబ్బతగులకుండా ఉండేందుకు దీనిని కడతారు (కో. 38).

దబ్బ: వెదురుపేడును నునుపుచేసి ఉపయోగిస్తారు. వలకన్ను ఎంత పరిమాణంలో ఉండవలెననుకంటే అంత పరిమాణంగల దబ్బను ఉపయోగిస్తారు. వలకన్ను పరిమాణం నిర్ణయిస్తారు. వెదురు పుల్లను చెక్కుతారు. కన్నుకు తగిన పరిమాణంలో దీనిని తయారుచేస్తారు. దీనితో మొదట కన్నులు కొలిచి తర్వాత కన్నులు కడతారు. 2. చేపలవేట లోతు నీటిలో చేయవలసి వచ్చినపుడు ప్రయాణించటానికి ఉపయోగించే దబ్బాల తెప్ప. లేదా వెదురుదబ్బలు. లేదా వోయిలపుల్లలు (కో. 17, 18; తె. 5, 32; రా. 3, 13-18, 22, 24, 25, 27, 32-35).

దబ్బకట్టు: చిన్నవెదురు పుల్లలతో కొడమ పుల్లలను బిగించి కడతారు. ఈ విధంగా కట్టినకట్టు దబ్బకట్టు (రా. 19).

దబ్బకర్ర: వలకన్నుల సైజు నిర్ణయించే దబ్బ (రా. 32).

దబ్బగడి: 'దర్భగడ్డి': ఈ గడ్డిని పడవ చెక్కల మధ్యగల ఖాళీలో పెట్టి నులకతాడుతో బంధిస్తారు. లేకపోతే నీరులోపలకు వస్తుంది. (కో. 54).

దబ్బణం: కోపుతాడుకు చేపలు గుచ్చుతారు. దబ్బనానికి తాడు గూర్చి ఉంటుంది. చేపలను దబ్బనానికి గుచ్చుతారు (రా. 23).

దబ్బా: రూ. చూ. దబ్బ (తె. 20, 22, 25, 30, 31).

దబ్బాలతెప్ప: దబ్బాలతో తయారుచేయబడిన తెప్ప. లోతు నీటిలో చేపలు పట్టటానికి దీనిమీద వెళ్ళుతారు (తె. 35).

దబ్బాలు: లోతైన నీటిలో చేపలను పట్టటం కోసం ఉపయోగించే ఒకరకం తెప్ప (తె. 6).

దబ్బిచిప్పలు: మేకులలాగటానికి చెక్కను చేరకట్టటాని కుపయోగించే పరికరం (కో. 34).

దబ్బిడిచెక్క: పడవపై అంచుచెక్క. చాలా దిట్టంగా ఉంటుంది (కో. 24).

దబ్బుకొడము: పెట్టెవలె దీర్ఘచతురస్రంగ, ఘనం కలిగి రెండు అడుగుల పొడవుంటుంది. 'అసులు' ఇరువైపుల ఉంటాయి. చేపలు దూరే కొడమ భాగం 'అసు' అంటారు. 'అసుల'లో ఉండే రంధ్రం 'దోను' అంటారు. దీనిగుండా చేపలు

లోపలికి వెళ్ళుతాయి. ఈ 'దోను' చేపలు పోవటానికి వీలుపడుతుంది. కాని చేపలు బయటకి రావటానికి వీలుపడదు. లోపలి చేపలు నిలిచే ప్రదేశం 'గుండ' అంటారు. దీనిని వెదురు, ఈంకాయ పుల్లలతో దారంపెట్టి అల్లుతారు. రెండు వైపులనుంచి చేపలు దీనిలోనికి ప్రవేశించటానికి వీలవుతుంది. కాలువలో స్థిరంగా నాటుతారు (రా. 26).

దబ్బుడువల: రూ. చూ. దొబ్బువోల (రా. 18).

దమదములు: ఏరు నిశ్చలంగా ఉన్నప్పుడు నీటిలోని చేపలు తోకలతో కొట్టినపుడు వచ్చేశబ్దం (కో. 24).

దమాన్‌తాడు: తెరచాపకు దమాన్‌గడకు కట్టినతాడు. తెరచాప ఎగిరిపోకుండా ఉండేందుకు దీనిని కడతారు (కో. 45).

దమాయించు: బలంగా ఉండ (తె. 30).

దమ్ము: ఊపిరి (తె. 12).

దయ్యంచేప: నాల్గు అంగుళాలపొడవు, ఒక అంగుళం వెడల్పు ఉంటుంది. దేహంనిండుగ ఈకెలుంటాయి. ఇవే ముళ్ళు. దేహమంతా నల్లటి మచ్చలు మచ్చలుగా ఉంటుంది. నల్లనిరంగులో ఉంటుంది (తె. 16).

దరచాప: రూ. దరివాప: 1. తెరచాప మధ్యభాగం. (కో. 12, 13). 2. తెరచాప కిందిభాగం (కో. 16).

దరాగ: రూ. చూ. దరాగి (కో. 22).

దరాగా: రూ. చూ. దరాగి (కో. 22).

దరాగి: రూ. దరాగ, దరాగా, దరాగు: పర్యా. ఓడ పప్పడం. 1. వంగులపై నావ లోభాగంలో చుట్టూ మేకులతో బంధించిన 1½" మందం, 4" వెడల్పు కలిగిన పొడుగాటి ఉకుకర్ర (కో. 26, 35, 47). 2. పడవ పక్కన అమర్చబడిన మేడికర్ర. బిగువు కోసం లోపల బిగించే చెక్క (కో. 47).

దరాగిచుట్టు: బోటు బోటుకొట్టుకుంటే దరాగి విరిగిపోకుండా దానికి ఆధారంగా లోపలివైపు అతికిన మరొక చెక్క. దీన్ని గట్టిగా ఉండే 'నల్లమద్ది కర్ర'తో చేస్తారు (కో. 47).

దరాగిచెక్క: రూ. చూ. దలాగి (కో. 45).

దరాగు: రూ. చూ. దరాగి (కో. 22, 37, 45, 53, 54).

దరాగుచెక్క: రూ. చూ. దరాగు; దరాగి (కో. 16, 53, 54).

దరాసొకలు: విసురొలల్లో ఇదొకరకం. నేతలో కళ్ళు చిన్నవిగా వస్తాయి. మందంగా ఉంటుంది (తె. 4).

దరి: నీటిమధ్యలో ఏర్పడే ఇసుక మేటలు (కో. 15; తె. 15, 23-25, 27, 28).

దరికచ్చిలి: పర్యా. బొడ్డుకచ్చిలి: చాలపొడవు, వెడల్పు కలిగిన నల్లటి చేప. మూడు రెక్కలుంటాయి. నోరు పెద్దదిగా పొలుసులు వెడల్పుగా ఉంటాయి. వెన్నుమీద పెద్దముల్లు ఉంటుంది. ఒక్కొక్క చేప ఖరీదు దాదాపు రూ. 15-00 ల వరకు ఉంటుంది.

దరికట్టు వేయు: పడవను ఆపు (కో. 16).

దరి యు: చుక్కానిని ఒడ్డువైపుకు తిప్పు (కో. 16).

దరిత తిరిగిపచ్చు: పడవను ఒడ్డుపట్టించు (కో. 16).

దరిగాలి: ఏదేని ఒక ఒడ్డునుంచి సముద్రంలోనికి వీచేగాలి (కో. 15, 39, 49, 50, 53).

దరిచాప: రూ. చూ. దరచాప (కో. 5).

దరిమమ్ము: ఉత్తర దిక్కున మేఘాలు కమ్మినప్పుడు వీచేగాలి (కో. 50).

దరునుగుండువల: తర్నుగుండొల. కొద్దిగా వెడల్పు పరిమాణం గల కన్నులుంటాయి. పెద్దచేపలు పడతాయి. దీనికి తోకుంటుంది. ముందుభాగం వెడల్పుగా ఉండి పోను పోను సన్నగా ఉంటుంది. నీటికి ఎదురుపెట్టి గూటానికి కట్టి చేపలు పడతారు (తె. 21) (చూ. చి. 14).

దరునువల: సన్నపొలమీద బలంగా ఉంటుంది. కొద్దిగా పెద్దసైజు చేపలు పడతాయి (తె. 30).

దళారి: రవాణాలో సరుకును అమ్మే ఆసామి. సరుకులు బేరం చేసే వ్యక్తి (కో. 4).

దవడ(లు): పర్యా. చూ. మొప్ప: చేప చెంపలకింద లేక లోపలిభాగం. ఎరుపురంగులో ఉంటాయి. ఊపిరి పీల్చే అవయవం (తె. 38).

దవని: తెరచాపకు అడుగున అడ్డుగా కట్టినతాడు (కో. 15).

దవళకాకి: పర్యా. చూ. నీటికాకి: చేపలు తినేపక్షి. కాకిలాగా నల్లగా ఉండి ఎగిరేశక్తి కలిగి ఉంటుంది. కాకికంటె కొంచెం పెద్దగా ఉంటుంది. మూతి పొడుగు. నలుపురంగు, నీటిలో ఒకచోట మునిగి మరొకచోట తేలుతుంది. చేపకోసం నీళ్ళలో మునిగి వెతికి పట్టుకుంటుంది. ఎంతసేపయినా నీటిలో దాక్కుంటుంది. ముక్కు, కళ్ళు, కాళ్ళు కొద్దిగా ఎరుపు. మెడపొడుగు. బాతును పోలి ఉంటుంది. నీటిలో చేపలు తేలితే ముక్కుతో పొడిచి తింటుంది. పాపెరలను తింటుంది. శేరు బరువున్న చేపలయినా పట్టుకు తింటుంది. ఇవి పొగరు (ఏరు, సముద్రం

తలిపే చోటున కాచుకుని ఉంటాయి (తె. 5).

దవసపోరు: పొక్కులోరు తరువాత పడవ వెనుక భాగాన అడ్డంగా వేసే చెక్కబల్ల (కో. 47).

దనాని: తెరచాపకు అడుగున అడ్డుగా కట్టిన తాడు (కో. 15).

దవుటుకదిరి: లేతనీలిరంగులో సన్నగా రెండు మూరల పొడవు దాకా పెరిగే కదిరిజాతి చేప. నడుము వెడల్పుగా ఉండే దీనిమూతి జానెడుపొడవున సన్నగా ఉంటుంది. వెన్నుముల్లు మీద ఒక మచ్చ ఉంటుంది. ఐదు చిన్నరెక్కలు ఉంటాయి. వెన్నుమీద, తోకమీద మచ్చలుంటాయి (కో. 45).

దశమిపండుగ: గుర్రప్ప స్వామి. వేంకటేశ్వరునికి దశమినాడు చేసే పూజలు (రా. 27).

దసరా: ఉ. దసర, దశరా; చూ. పండుగలు: ఆశ్వయుజ శుద్ధ దశమినాడు జరుపుకునే పండుగ; జమ్మిచెట్టు దగ్గరలో ఉన్న బండరాతిలో నరసింహస్వామి ఆవేశిస్తాడని వీరినమ్మకం. సాయంత్రం 4 గంటలనుంచి 6 గంటలదాకా తిరుణాళ్ళు చేస్తారు. కాగితం మీద ఎవరి కోరికలు వాళ్ల రాసి ఆ రాయి దగ్గర పెట్టి వెళ్తారు. స్వామి మొర ఆలకిస్తాడని వారి విశ్వాసం. వలలు అన్నీ ఒకచోట చేర్చి చేపముందు మేకను కోసి, ఆ నెత్తురు వాటిమీద చల్లుతారు. అలా చేస్తే చేపలు బాగా దొరుకుతాయని వారి నమ్మకం (తె. 39); సాయంత్రం 4 గంటలకు ఊరుమ్మడిగా కలసి ఊరిబయటకు వెళ్ళి పాలపిట్టను చూచి, గుడికివెళ్ళి శమీపూజ చేసి దైవదర్శనం చేసుకుని తిరిగివస్తారు (తె. 27, 29); ఆ రోజురావిచెట్టు దగ్గర మేకను నరికి, ఆరక్తంతో అందరూ బొట్టుపెట్టుకుంటారు. అలాచేస్తే ఏడాది పొడుగునా మేలు జరుగుతుందని వీరి విశ్వాసం (తె. 26, 28).

దసల్లవితి: కంకణం కట్టిన రాత్రిచేసే భోజనం (కో. 45).

దాగ: చట్టి (కో. 46).

దాగర: చినిగిపోయిన వల (కో. 52).

దాడచేప: ఒకరకం చేప. ఎరుపురంగులో ఉంటుంది. ½ వీశె బరువుంటుంది (కో. 53).

దాడుము: దారము (తె. 10).

దాడిమీన: ఇరగొలలోపడే చేపలు. ఆరేడు అడుగుల పొడవు పెరుగుతాయి. శరీరం చాలా వెడల్పుగా ఉంటుంది. వెన్నున ఒక చిన్న రెక్కఉంటుంది. తోక బారెడు పొడుగుంటుంది. లేత నీలం, నలుపు రంగులలో ఉంటుంది. నోరు చిన్నది, మాంసం గట్టిది. తినరు. దీనిముల్లు ద్వారాలకు వాడుతారు (కో. 45).

దానప్ప: పర్యా. చూ. గురవ్వ: ఒక అవతారపురుషుడు. సీతానగరం పల్లీయులు ఈయనకు ఇంటి రేకు (ఇంటి పైకప్పు)పై కుండపెట్టి ఇంట్లో పూజ చేస్తారు (కో. 53, 54).

దానితాడు: ఉ. దాన్తాడు, జానితాడు; పర్యా. చూ. గాలపుతాడు: గాలంపేరు. కాలువకు అడ్డంగా అటు ఇటు రెండుకర్రలను పాతి ఆ కర్రలకు ఈ దాని తాడు కడతారు. ఇది సుమారు 40 బారల పొడుగు వరకుంటుంది. ఈ పొడుగాటి తాడుకు కసింతాళ్ళు కడతారు. ఆ కసిందాళ్ళ చివరిదాకా గాలాలు కడతారు. చివరలో బరువుకోసం ముక్కట్టు కడతారు. దాని తాడునకు 10 నెంబరు 30 పోగులుపోసి పేనిన పొంతాలు ముప్పురిని పేనుతారు. అంటే మూడు పొంతాళ్ళనుకలిపి పేనిన తాడునకు దాని తాడని పేరు. దీనికి రొయ్యలు, వానపాములు, ఎరలుగా గుచ్చుతారు. నల్లజెల్లలు, పాములు మొదలగు చేపలు పడతాయి (కో. 24, 26, 31, 36).

దాపు: తెప్పభాగం (కో. 39).

దాపెట్టు: దాచిపెట్టు. భద్రముచేయటం. వలలు మొ॥ వానిని ఎలుకలు తినకుండా మరేవిధంగానూ పాడై పోకుండా జాగ్రత్తపరచటాన్ని దాపెట్టటంఅంటారు (రా. 28).

దామ: గాలంలో బిళ్ళవలెఉన్న భాగం 2. కదురులో పైకిఉన్న ఊచ (తె. 14, 16).

దామరతాడు: రూ. చూ. దామెరతాడు (రా. 31).

దామరొయ్య: పర్యా. చూ. పీచురొయ్య; చూ. రొయ్య: చిటికెనవేలు పరిమాణంలో ఉంటుంది. పసుపురంగు. ఏట్లో దొరుకుతుంది (కో. 38).

దామెన్లు: రూ. చూ. దామెర (తె. 14).

దామెర: బ. దామెర్లు, ఉ. దామర, దావెర; పర్యా. చూ. గాలంతాడు: 1. ఇదొకరకం గాలం, దీనికి కర్ర ఉండదు. ఈ గాలానికి కట్టినతాడు లావుగా, పొడవుగా ఉంటుంది. తాడుపట్టుకొని విసరి చేపలు పడతారు. నాలుగుబారల పొడవుంటుంది. 30 లేక 90 పోగులతో అల్లుతారు 2. గాలపుతాడుకు చాంతాడు అని పేరు. 50 బారల పెద్ద తాడుకు బార కొక్కటిచొప్పున చిన్న మూరపొడవుగల తాళ్ళను వేలాడగట్టి, ఆ తాళ్ళకు గాలాలు కడతారు. గాలాలకు ఎరలుకట్టి పడవలమీదవెళ్ళి నదిలో వదులుతారు. గంటతర్వాత చివరితాడు (పట్టుకొనిఉన్న)ను

చేసుకుంటారు. తాడును తయారుచేయటానికి 6 నెంబరు నూలు 10 పోగులనుంచి 90 పోగులదాకా పురిబెట్టిచేస్తారు (తె. 3, 4, 6, 7, 9, 14, 15, 18, 20, 21, 23, 35, రా. 35).

దామెరగాలం: రూ. దామెర్లు; పర్యా. గాలంతాడు, పొడవైన తాడుకు 30 నుంచి 60 దాకా గాలాలు కడతారు. తొడలోతు నీళ్ళలో అక్కడక్కడ కర్రపుల్లలు గుచ్చి, ఈ తాడు కర్రలకుకట్టి గాలాలను నీటిలోనికి విసరుతారు. ఈ తాడు 60 నుంచి 90 గజాలదాకా పొడవుంటుంది. ఈ గాలాలకు ఎర్రలు, ఎండ్రకాయలు, చిన్నచేపలు, కప్పలు ఎరలుగా వాడుతారు. సరస్సులలో, చెరువులలో, నదులలో, జలాశయాలలో, కాలువలలో ఈ తాడును వాడుతారు. వాలగలు, కంసెలు, మార్పులు, పూమొట్టచేపలు మొదలైన చేపలు పడతాయి, (తె. 3, 4, 6, 7, 9, 14, 15, 18, 20-23, 35, 40; రా. 35) (చూ. చి. 66).

దామెరచెక్క: పర్యా. దామెరబద్ద, దామెరబొందు: దామెరగాలాలు చిక్కుపడకుండా ఉండేందుకు తగిలించుకునే కొయ్య (తె. 40).

దామెరతాడు: ఉ. దామరతాడు, దామరెతాడు, దామెడతాడు, దాఁవెరతాడు; పర్యా. దామెర, గాలంతాడు: పొడవైన తాడుకు 30 నుంచి 60 దాకా గాలాలు కడతారు. తొడలోతు నీళ్ళలో అక్కడక్కడ కర్రపుల్లలు గుచ్చి ఈ తాడును ఆ కర్రలకు గట్టి గాలాలను నీటిలోనికి విసరుతారు. ఈ తాడు 60 నుంచి 90 గజాలదాకా పొడవుంటుంది. ఈ గాలాలకు ఎర్రలు, ఎండ్రకాయలు, చిన్నచేపలు, కప్పలు ఎరలుగా వాడుతారు. సరస్సులలో, చెరువులలో, నదులలో, జలాశయాలలో, కాలువలలో ఈ తాడును వాడుతారు. వాలగలు, కంసెలు, మార్పులు, పూమొట్టచేపలు మొదలైన చేపలు పడతాయి. (తె. 1, 4, 9, 14, 21, 35, 40; రా. 3).

దామెరబద్ద: పర్యా. చూ. దామెరచెక్క: దామెరగాలాలు చిక్కుపడకుండా ఉండేందుకు తగిలించుకునే కొయ్య (తె. 21).

దామెరబొందు: పర్యా. చూ. దామెరచెక్క: దామెరగాలాలు చిక్కుపడకుండా ఉండేందుకు తగిలించుకునే కొయ్య (తె. 40).

దామెరముల్లు: దామెరతాడుకు కట్టిన గాలం (తె. 4).

దామెరవేయు: చేపలను పట్టటంకోసం దామెరగాలాన్ని నీటిలో వేయటం (తె. 3).

దారం: వల్లో చాలాచోట్ల ఇది ఉపయోగం. గాలాలలో చివర కట్టటానికి, కొడుంలో వలకు, గాలానికి కట్టటానికి, వలకు రాయిని కట్టటానికి ఉపయోగిస్తారు. ఇది నూలుదారం (తె. 1, 3-6, 8, 9, 11, 15, 20, 23, 26, 34, 38, 39; రా. 19, 28, 35).

దారంకండె: దీనికి నూలుపెట్టి వల అల్లుతారు. సూది లాగా ఉపయోగపడుతుంది. ఎదురుబద్దను అటూ ఇటూ సూదిలాగాచేసి వల అల్లుతారు (రా. 18).

దారంబిళ్ళ: కదురు. పురిబెట్టే సాధనం (రా. 24).

దారావ్: 'దోనె' పైకి తేలినప్పుడు కనపడే పైచెక్క (కో. 38).

దారి: కళాసీలు, కాలువపక్క పడవను లాగుతూ నడిచే దారి (కో. 16, 42, 45).

దారిబద్దలు: వెదురుబద్దలు. వీటితో 'గారి' అనే చేపల బట్టే పరికరం నిర్మిస్తారు (కో. 42).

దారుబట్టి: ఉ. దారుపట్టీ: బాడితపదునుగా ఉండేభాగం (కో. 47).

దాలవచెక్కలు: ఉ. దాలవసెక్కలు; పర్యా. దాలవదవడలు; చేపచెక్కులు, గూబ లేదా మొప్పలు (కో. 4; రా. 13, 18).

దాలవదవడలు: పర్యా. దాలవచెక్కలు: చేపచెక్కులు లేక గూబ లేక మొప్పలు (రా. 35).

దావినిగాలాలు: రూ. చూ. దామెరగాలాలు (తె. 16).

దావుటుటేకి: చూ. టేకి: ఇది సముద్రంలో పైకెగురుతుంది. నలుపు (Brown). రెండురెక్కలు గద్దలా వెడల్పుగా ఉంటాయి. తోక సన్నగా, పొడవుగా బెత్తంవలె తింటుంది. పులిమచ్చలుంటాయి. బురదరొయ్యలు, నల్లులు మొదలైనవి తింటుంది. నోటి కిందిభాగాన, ముక్కు పైభాగానఉంటాయి. ముక్కు ముందు కళ్ళుంటాయి (కో. 46).

దాసంకార: చూ. కార: కారజాతిచేప. ఐదంగుళాలు పొడవు పెరిగే ఈ చేప శరీరం వెండిరంగులో ఉండి, బంగారు రంగుచార ఒకటి, శరీరం మధ్యభాగంలో నోటినుంచి తోకవరకు ఉంటుంది. వీపు రెక్కకింద నల్లటిగీత, వీపురెక్కకు, మెడకు మధ్యన త్రికోణాకారంగల నల్లటి మచ్చలుంటాయి (కో. 46);

దాసరికార: ఉ. దాసరకార, దాసరిగార, దాసలకార, చూ. కార: కారజాతికిచెందిన చేప. తెలుపురంగు. దీని శరీరంమీద పసుపురంగు మచ్చలుంటాయి. ఎర్రని నామాలు (3 గీతలు) బుర్రమీదనుంచి తోకవరకూ ఉంటాయి. మూడురెక్కలుంటాయి. వెన్ను

మీద బొడ్డుదగ్గర ముళ్ళుంటాయి. పళ్ళుండవు (కో. 44, 46, 50).

దాసరిటేకి: చూ. టేకి: టేకిజాతికిచెందిన చేప. చర్మంనిండా చుక్కలు, జీరలు ఉంటాయి. నెత్తిమీద ముక్కుంటుంది. శరీరంనిండా ముళ్ళుంటాయి. అనేక రంగులలో ఉంటుంది. కింద తెలుపు పైన ఎరుపురంగులలో ఉంటుంది (కో. 50).

దాసరి తాబేలు: పైభాగం పసుపురంగు, పొట్ట తెలుపు రంగుకల్గి, మూడు చారలు, నామాలుకల్గిఉన్న పెద్ద రకం తాబేలు. పైడిప్ప గట్టిగాఉంటుంది. పొణికె పెద్దది. మాంసం రుచి ఎక్కువ. సముద్రంలో ఉంటుంది. వలలతో పట్టుకుంటారు. కొన్నిసార్లు వలలనుకూడా తెంచుకుపోతాయి (కో. 12, 27, 39, 45, తె. 40, 41).

దాసరిబొమ్మిడాయి: పర్యా. మచ్చల బొమ్మిడాయి, ముళ్ళబొమ్మిదాయి: సుమారు మూరెడు పొడవుండి నల్లగాఉండే ఈ చేప శరీరంమీద మచ్చలుంటాయి. పాములాగా ఉంటుంది. వెన్నుమీద పొట్టకింద ముళ్ళుంటాయి (కో. 4, 8, 22, 27-29).

దాసలకార: రూ. చూ. దాసరికార (కో. 45).

దిక్కు: సముద్రంలో లోతునీటి ప్రదేశానికి చేపల వేటకు వెళ్ళుతున్నప్పుడు గుర్తుగాపెట్టుకునే భాగం (తె. 35).

దిగపొడుచు: గడకర్రను, వల నుపయోగించేటప్పుడు బురదలో కొంత లోతుకుపోవటం (కో. 31).

దిగిపట్టు: నీరు తక్కువగాఉండే ప్రదేశంలో దిగి చేపలుపట్టటం (తె. 27).

దిగిపోవు: చేప నీటిప్రవాహంతోపాటు పోవటం (తె. 29).

దిగుడు: నీటిప్రవాహంసాగే దిక్కు. చేపలు గుడ్లు పెట్టే ప్రదేశం (తె. 9).

దిగుడు అసు: ఎక్కుడుదిగుడు కొడమలో కిందివైపు చేపలుపోయే మార్గంపేరు (రా. 13).

దిగుడుగుండు: పర్యా. చూ. పూలిగుండు: ఊతలకు, కొడమలకు పుల్లలు విడిపోకుండా ఉండేందుకు ఆకారంకోసం గుండ్రంగా వంచికట్టిన అడవికొయ్య (రా. 13).

దిగుమట్టం: 1. కాలువలాకు పైనుంచి కిందకుఉన్న నీటిమట్టం. 2. పడవ ఎగువనుంచి దిగువకు దిగాలంటే దిగువవైపుచేసిన నీటిమట్టం (కో. 22, 34).

దిగుమతి: ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన సరుకును ఓడరేవులో పడవనుంచి దించటం (కో. 23, 32, 35).

దిగ్గిరికొస: గాలానికి కట్టిన రెండు వరుసలతాడు. బుడిది దగ్గరనుంచి ఇవతలకు అంటే జానెడు పొడవు ఉంటుంది. దీనిని బలంగా ఉండటాని కుపయోగిస్తారు (కో. 53).

దించుకొను: చేపలను పట్టిన తర్వాత ఒడ్డునపోయటం (తె. 9).

దిండి: పర్యా. చూ. డింగి: చేపల వేటలో చేపలుపట్టేటందు కుపయోగించే చిన్ననావ. 7 టన్నుల బరువు దాకా మోస్తుంది. సాధారణంగా దీన్ని టేకు కర్రతో తయారుచేస్తారు 7½ గజాల పొడవు 3½ గజాల వెడల్పు ఉంటుంది (కో. 31).

దిండిగం: రూ. జిండిగం: దోనె ఒకవైపు వెడల్పు, మరొవైపు సన్నగా ఉంటుంది. సన్నగా ఉండే భాగం దిండిగం ముట్టి. దీనిలో చెక్కలు పెడతారు (కో. 27).

దిండు: నీటిలో లోతుకువెళ్ళి చేపలు పట్టవలెనన్న ఈత మీద వెళ్ళటం సాధ్యంకాదు. అందువల్ల "దిండు" అనే ఒక తేలేపదార్థం (తేలికైనది) మీద ఎక్కి వెళ్తారు. అనేకమైన తేలిక వస్తువులతో దీనిని నిర్మిస్తారు (రా. 10).

దిండుమేన: పర్యా. చూ. దిండు పాము: చాలా పెద్ద చేప. వెడల్పుగా, చాలా పొడవుగా, నల్లగా ఉంటుంది. మచ్చలుంటాయి. రెక్కలు చిన్నవి, మూతి చిన్నది. ఇది తెప్పలను తిరుగగొట్ట కలదు. బెస్తవాళ్ళను తరిమిభయపెట్టగలదు. దీన్ని తినరు (కో. 45).

దిండుపాము: పర్యా. దిండుమేన: చాలా పెద్దచేప. వెడల్పుగా, చాలా పొడవుగా, నల్లగా ఉంటుంది. మచ్చలుంటాయి. రెక్కలు చిన్నవి, మూతిచిన్నది. ఇది తెప్పలను తిరుగగొట్ట కలదు. బెస్తవాళ్ళను తరిమి భయపెట్టగలదు. దీన్ని తినరు (కో. 45).

దిన్నెం: పొడవు ఎక్కువగా ఉంటుంది. అంతే వెడల్పు ఉంటుంది. వెన్ను వెడల్పు, మూతిపైకి నిక్కబొడుచుకుని ఉంటుంది. నారింజరంగు ఈక లుంటాయి. కండ్లవద్ద నారింజరంగు, చేప తెలుపురంగు, పొట్టుంటుంది (తె. 13, 14),

దిప్పకాయ పార: చూ. పార: పారజాతిచేప. జానెడు పొడవుంటుంది. 3 రెక్కలు కలిగి లేతనీలం రంగులో ఉంటుంది. మాంసం గట్టిగా ఉంటుంది. దీని ముల్లు గట్టిగా ఉంటుంది. వెన్నున ఒకముల్లు ఉంటుంది. నోరుచిన్నది. తోకపొట్టిగా, సన్నగా

ఉంటుంది (కో. 45, 49).

దిప్పళవ: ఒకరకం చేప (కో. 39).

దిబ్బ: ఉ. దిబ్బ: ఎత్తుగా ఉన్న ఇసుకగుట్ట (కో. 38, 45).

దిబ్బజెమ్మడపాలు: ఒకరకం చెట్టుపాలు. ఈ పాలను ఇసుకలో కలిపి నీటిలో జల్లితే చేపలు చచ్చి పైకి తేలుతాయి. అపుడు విసురొలతో ఈ చేపలను తీసుకుంటారు (రా. 28).

దిబ్బారి: కొద్దిగ పొట్టిగ ఉంటుంది. ఎంగల్లుజాతి చేప (కో. 39).

దిబ్బావు: ఎగంల్లుజాతి చేప. వెడల్పుగ, పొట్టిగ తెల్లగా ఉంటాయి (కో. 45, 46).

దిబ్బె: రూ. చూ. దిబ్బ (కో. 6).

దిమిస: పంటి అడుగుభాగం. కొయ్య. దీనికే పంటి తగిలించి ఉంటుంది (రా. 2).

దిమ్మ: ఉ. దిమ్మె: పర్యా. దిమ్మచెక్కలు: 1. కర్ర దిమ్మిస. సరుకులు వేసుకుంటారు. తెప్పల ముందు భాగంలో మానులపై ఉన్న చెక్కలు. గాలానికి పైన ఉన్న ఇనుప భాగం. గాలానికి, వలకు బరువు కోసం వాడుతారు (కో. 23, 26, 39, 48; తె. 33).

దిమ్మమొకము: తెప్పముందు వైపు చదునుగా, వెడల్పుగా ఉన్న భాగం (కో. 45).

దిమ్మచెక్కలు: పర్యా. అండదిమ్మలు, తలేమారం: తెప్పముందు భాగంలో ఉండే రెండు కొయ్యలు. వీటినే అండలు అంటారు. తెప్ప నీటిని చీల్చుకొని ముందుకు వెళ్ళుటకిది ఉపయోగపడుతుంది 'రెయి' కొయ్యతో చేస్తారు (కో. 45).

దిమ్మె: రూ. చూ. దిమ్మ (కో. 5).

దిమ్మెస: ఒక గజంపొడవు, ఒక అడుగు వెడల్పు ఉండి, పొట్టిమూతి, పంగతోక కల్గి ఉంటుంది. పొట్టుంటుంది. తెలుపు, ఎరుపు, నారింజరంగులలో ఉంటుంది. ఈకెలు గట్టిగా ఉంటాయి. లోపల ముల్లుంటుంది (తె. 14).

దింపటం: సరుకు దిగుమతి (కో. 16).

దింపు: చేపలను పట్టటానికి వలను నీటిలో దింపటం (కో. 4; తె. 35).

దింపుకోటం: దిగుమతి చేసుకోవటం (రా. 28).

దింపుడుముహూర్తం: కొత్తపడవను నీటిలోనికి తోయటానికి పెట్టే సుముహూర్తం (తో. 34).

దిరిసాపుకొయ్య: బూడిద వర్ణంలో ఉండే తేలిక కొయ్య. దీనితో పడవలు నిర్మిస్తారు (కో. 5).

దిరిసిన బల్ల: రెయ్యిగర్ర తెప్పమధ్యలో ఒక పక్కగా అమర్చబడిన బల్ల. తెప్ప అటూ ఇటూ పోకుండా ఉండటానికిగాను ఒక బల్లను దీనిలో నుంచి నీళ్ళ లోనికి దింపుతారు (కో. 39).

దిరిశెనచెక్కలు: తెప్పల తయారీకి వాడే కొయ్యలు (కో. 15).

దిస్తిం: పెద్దవలను నీటిలో దించటం (కో. 46).

దింసిం: అర అడుగుపొడవు, అరడుగు వెడల్పు ఉంటుంది. పొట్టుంటుంది. మూతి పొట్టి, ముల్లు లావుగా ఉంటుంది. తెలుపురంగు. పంగతోక (తె. 14).

దీపాలపండుగ: రూ. చూ. దీపావళి (కో. 47).

దీపాలమాస: రూ. చూ. దీపావళి (కో. 24; రా. 17, 18).

దీపావళి: ఉ. దీపాళి, దీపావలి; రూ. దీపాలమాస, దీపావలమాస, దీవెలపండుగ, దీపాలపండుగ, దీవలపండుగ: ఆశ్వయుజ మాసం అమావాస్య నాడు జరుపుకునే పండుగ. టపాకాయలు పేల్చి, తలంటుపోసుకుంటారు. దేవుణ్ణి పూజిస్తారు. తీపి వంటలు చేసుకుంటారు. కొందరు కోళ్ళను కోస్తారు. సాయంత్రం మట్టిపిడతలలో దీపాలు వెలిగిస్తారు (కో. 41; రా. 3).

దీవెలపండుగ: రూ. చూ. దీపావళి (తె. 28).

దుక్క(లు): 1. పడవ మరమ్మత్తు చేసే సమయంలో పడవకింద కదలకుండా ఆధారంగా పెట్టేకొయ్య (కో. 16). 2. తెప్పను సముద్రపు ఒడ్డున ఉంచే టపుడు తెప్ప పడిపోకుండా అడుగున ఆధారంగా పెట్టే తాటిమానులు (కో. 12, 14). 3. టెంకాయ మట్టలనుండి పీచు తీసేటప్పుడు వీటిపైన టెంకాయ మట్టలు పెడతారు (కో. 12, 14, 54).

దుగ్గిబొనిగిడి: ఒకరకం చేప. ఏటి గడ్డలలో ఉంటుంది (కో. 52).

దుగ్గిరి: పర్యా. దుగ్గిరితాడు: గాలం బుడిదికి ఒక అడుగుపైన పొడవు జములు తాళ్ళుంటాయి. ఆ తాళ్ళే 'దుగ్గిరి'. ఈ తాటికి గాలాలు కడతారు (కో. 39, 45, 49, 50).

దుగ్గిరితాడు: పర్యా. చూ. దుగ్గిరి: గాలం బుడిదికి ఒక అడుగుపైన పొడవు జములు తాళ్ళుంటాయి. ఆ తాళ్ళే దుగ్గిరి (కో. 49).

దుగ్గునాచు: నీటిలో పెరిగే ఒకరకం నాచుమొక్క. కాడలు వంకరగా ఉంటాయి. పొట్టిగా పెరుగు తుంది. చిన్న ఆకులుంటాయి (తె. 6, 23).

దుంగ: నీటిలో కూరుకుపోయిన లావుకొయ్య

తె. 41).
-ంకర్ర: పర్యా. చూ. కొమ్ముకర్ర: 1. వలలో -టూ ఇటూ ఉన్న రెండు కర్రలు. వీటి మొనలు -దునుగా ఉంటాయి. వీటినిపట్టి వలను లాగు-రు. వీటినే తల గర్రలంటారు. 2. వేటకాగాగే -ల ముడవటానికి ఉపయోగపడే వెదురుకర్ర. . ఇరగవల మొదటి భాగాన్ని ఆరవేయటానికి -ట్టేకర్ర. 4. తెరచాప ఎత్తేకర్ర (కో. 14, 39, 3, 50; తె. 41).
-ాప: జానెడు పొడుగుంటుంది. ఎరుపురంగు. రెక్కలుంటాయి. వెడల్పున ఒక ముల్లుంటుంది. -కపైన ఒక నల్లమచ్చ, వెన్నున ఒక మచ్చ -ంటాయి. చిన్న పొలుసుంటుంది. తింటారు. గట్టి -ంసం (కో. 39, 45); జ. రూ. అంటి -య—, కుక్క—.
-డికదిరి: రూ. చూ. దుండుకదురు (కో. 39, 45).
-డుకదిరి: రూ. చూ. దుండుకదురు (కో. 45).
-డుకదురు: రూ. దుండికదిరి, దుండుకదిరి; -ర్యా. బొండుకదురు: తెలుపురంగులో సన్నగా మూరెడు పొడవుదాకా పెరిగే కదిరిజాతి చేప. -ముద్రంలో ఉంటుంది. శరీరంమీద మూడు నల్లని పచ్చలుంటాయి. నడుం వెడల్పుగా ఉండే ఈచేప -క సన్నం, నోరు చిన్నది. చిన్న పొలుసు -డా ఉంటుంది (కో. 38, 44, 49, 54).
-డుపాము: పొలాలలో ఎక్కువగా దొరుకుతాయి. -ొడవుగా, నల్లగా ఉంటాయి (కో. 48) చూ. -ాము.
-శమ్మ: ఒక దేవత. ఈ దేవతను వీరు కొలుస్తారు కో. 40).
-: కండ్లాల (జనుపొల)లో పైనకట్టే ములగచెట్టు -య్య. వల తేలేందుకు కడతారు (తె. 1).
-ప్పటి: పర్యా. చూ. తెరచాప: తెడ్లసహాయం -కుండా గాలి తాకుడువలన పడవ ముందుకు వెళ్ళేందుకు వీలుగా పడవ మధ్యభాగంలో అమర్చిన స్తంభానికి కట్టిన ముతకగుడ్డ. పడవ సైజును బట్టి తెరచాప పొడవు వెడల్పులు ఆధారపడి ఉంటాయి (కో. 45).
-ప్పటిగడగొలుసు: మీదిగెడకు తాడేకు నారతో వేసినతాడు. ఇది గొలుసువలె ఉంటుంది (కో. 39).
-ప్పటిరేకులు: దుప్పటి (తెరచాప) ముక్కలు (కో. 45).
-ప్ప: చెరువుమధ్యలో గడ్డి ఎత్తుగా ఉన్నచోట (తె. 18).
దుమసరమ్మోరు: ఒక దేవత. పూజలో కోకపెట్టి, టెంకాయ కొడతారు (కో. 53).
దుమారం: రూ. చూ. దూమారం: ఆగకుండా జోరుగా వీచేగాలి (కో. 15).
దుమ్మల్రి: పర్యా. చూ. తళాపారచేప; చూ. పార: పారజాతికి చెందిన చేప. 5 అడుగుల పొడవు, రెండడుగుల వెడల్పు వరకు పెరుగుతుంది. మూతి పొడుగు. మూడు రెక్కలుంటాయి. పొలుసుండదు. నెమలికంఠం రంగు, పసుపు పచ్చరంగు కలిసి ఉంటుంది. పైభాగం సీసం, వెండిరంగు, కింది భాగం వెండిరంగులో ఉంటుంది. పైన చుక్కలుంటాయి. బరువు 2 కిలోలవరకు తూగుతుంది (కో. 54).
దుమ్ము: పీపాకు రెండువైపులా పట్టుకొనే కొక్కెలను దుమ్ములంటారు (కో. 38).
దురగాలమ్మ: పర్యా. చూ. దుర్గమ్మోరు: దుర్గమ్మ దేవత. ప్రతి 'కొత్తమాసకు' జాతరచేస్తారు (కో. 39, 45, 49).
దుర్గమ్మపండుగ: దుర్గదేవత పండుగ. పోశమ్మ పండుగతో కలిపిచేస్తారు. రెండు భోజనాలు ఒకే సారి జరుగుతాయి. దుర్గమ్మకు, పోశమ్మకు మొక్కలు వేరువేరుగా చెల్లిస్తారు (తె. 9).
దుర్రుచేప: ఉ. దుర్రుసేప; పర్యా. చూ. పిత్రగాసి: వేలు పొడవుంటుంది. చుక్కలుంటాయి. వెడల్పుగా ఉండే ఈ చేప పసిమిరంగులో ఉంటుంది. దీన్నే పొరవ అంటారు. శరీరం కోలగ ఉండి పక్కలు నొక్కబడి ఉంటాయి. ఒక వీపురెక్కఉండి, ముళ్ళ భాగం పెద్దదిగ ఉంటుంది. గుదం రెక్కకు 7 ముళ్లుంటాయి. తల, వీపు, పక్కలు నల్లని గోధుమ రంగులో ఉంటాయి. తలపైన, వీపుపైన చిన్న లేత ఆకాశంరంగు మచ్చలుంటాయి. ఈ మచ్చలు పక్కభాగంలో పెద్దవిగా ఉండి, కడుపు భాగంలో చారలవలె ఏర్పడతాయి. సముద్రంలో ఉంటుంది. తోకరెక్క అర్ధ చంద్రాకారంలో ఉంటుంది (కో. 9).
దులుపు: ఉ. దుల్పు; పర్యా. దుల్పుకొను: చేపలను వలలోనుంచి విదిలించి తీసుకోవటం (తె. 38).
దులుపుకునేబొర్రు: కొప్పుమావు పైభాగాన చేపల తీసే బొక్క (కో. 31).
దులుపుకొను: పర్యా. చూ. దులుపు: చేపను వలలో నుంచి విదిలించి తీసుకోవటం (తె. 21).

దువాను: పందాం చెక్కకింద గూడువంటి భాగం (కో. 5).

దువ్వలబైన: జానెడు పొడవుంటుంది. దోసెడు వెడల్పుంటుంది. రాతిచేప. ఎరుపురంగు. 3 రెక్కలుంటాయి. వెన్నున ఒక ముల్లుంటుంది. మంచి రుచిగలచేప. మాంసం మెత్తగా ఉంటుంది. చిన్న మూతి. పొట్టితోక. చిన్న పొలుసుంటుంది (కో. 45).

దువ్వానిచుక్క: ఒక రకం చేప. వెడల్పుగా, నల్లగా ఉంటుంది (కో. 7).

దువ్వెనచేప: పర్యా. గొగ్గరాయి చేప, గాజుచేప: పొడుగు చేప. నాల్గంగుళాల వెడల్పుంటుంది. దీనికి పళ్ళంతా ముళ్ళుంటాయి. దువ్వెనపళ్ళమాదిరిగా ఉంటాయి. బంగారపు రంగులో నలుపురంగు చుక్కలుంటాయి. చక్రంవలె ఉంటుంది (కో. 12; తె. 14; రా. 18).

దువ్వెనపక్కి: చూ. పక్కి: పక్కిజాతికి చెందిన చేప. పురుగులు తింటుంది (తె. 40).

దువ్వెనపరిగ: చూ. పరిగ: ఒకరకం పరిగజాతి చేప (తె. 40).

దుసారితీగె: అడవిలోఉండే 'దుసారిచెట్టు' అనేదాని తీగె. చాలా గట్టిగా, సన్నగా ఉంటుంది. త్వరగా తెగిపోదు. ఇనుపతీగవలె ఉంటుంది. అందువల్ల దీనిని ఊతపుల్లలను కలిపి కట్టేందుకు కట్టుగా ఉపయోగిస్తారు (రా. 13).

దూడ: రూ. దోడ: చేపలుపట్టే పరికరం. కొడిమె, మావు మొ॥ పరికరాలను పోలివుంటుంది. దీన్ని కణికపుల్లలతో తయారుచేస్తారు. వీటికి అడ్డుగాపెట్టి చేపలుపడతారు. దీని పొడవు 3 అడుగులుంటుంది. ఆరంగుళాల వెడల్పుంటుంది (తె. 21).

దూద: పూసలపాయివల కళ్ళున్న భాగం, వలభాగం, మధ్యభాగాన్ని దూద అంటారు (కో. 18, 22).

దూదలతాడు: ఉ. దూదతాడు, దూత్తాడు: బెండ్లుకట్టిన పైవలతాడు. ఇది జనుపనార తాడు (కో. 16).

దూదలవల: రూ. చూ. దూదవల (కో. 15).

దూదవల: ఉ. దూదొల; రూ. దూదలవల: మూడు బారల పొడవు, 20 గజాల వెడల్పువల. ఈ వలను సముద్రంలోనికి 5 ఫర్లాంగుల లోతుకు తీసుకొని పోయి మోకు చివరరాయికట్టి పైన బెరడుకట్టి అది కనపడకుండా నీళ్ళలోనికి వదలివేస్తారు. ఆ మోకుకు వలకట్టి పొడవుగా వదులుకుంటూ చివరకు పెద్ద బెండు కట్టి వదలివేస్తారు. ఇది సాయంత్రం వేసి పొద్దున తీస్తారు. ఇది నీటిలో నిలువటానికి బెండ్లు, కింద రాళ్ళు కడతారు. అపుడిది నీ తడకవలె నిల్చుంటుంది. చేపలు అటూ వెళ్ళేవి ఆ వలకన్నులలో చిక్కిపోతాయి. సొరలు, గున్నంగులు, కానాగుంటలు, రొం పడతాయి (కో. 4, 5, 15, 16).

దూదాడు: వేటనావముందునుంచి అడ్డుగాఉన్న (కో. 22).

దూదివలతాడు: (దూద+వల) ఉ. దూదల 1. ఇది మనేలపోగుతో చేసిన తాడు (కో. 2. జనపనారతాడు. బెండ్లు కట్టినది (కో. 16)

దూదేకుల సాయిబులు: పర్యా. దూదేకుల దూదేకులు: చేపలుపట్టేవారు (రా. 8).

దూదేకులు: పర్యా. చూ. దూదేకుల సాయి చేపలుపట్టేవారు (కో. 19; తె. 10).

దూదేకులవాళ్ళు: పర్యా. చూ. దూదేకుల సా బులు: చేపలుపట్టేవారు (తె. 15, 19-22, 24

దూబరచినుకులు: పర్యా. చూ. దూమారం: ఈ గాలితోకూడిన చిన్న చినుకులు (కో. దుమారం రేగినపుడు చేపలు పడతాయి. కానీ వె వెళ్ళరు (రా. 18).

దూమారం: రూ. దుమారం; పర్యా. దూబరచిను ఆగకుండా వీచేగాలి. ఈదురుగాలితోకూడిన చినుకులు. దుమారం రేగినపుడు చేపలుపడతా కానీ వెళ్ళరు (రా. 35).

దూలివతి: మాపటివేళ గుర్రము తిరిగి భో (కో. 45).

దూస: వల పైభాగానఉన్న వెడల్పాటి కళ్ళు. భాగాన 'ఎల్లడి' అనే పేరుతో పిలుస్తారు. పై ల్పాటికళ్ళను 'దూస' అంటారు. కుచ్చులు కట్టనుంచి కిందికి వేలాడుతూఉండే తాడు కల (కో. 23, 31).

దూసాటతీగ: ఇదొక చెట్టుతీగ. దీనితో గూడ లైనవాటికి కట్లు కడతారు (రా. 35).

దెడ్డి: గాలం పైభాగంలో నరంకట్టటానికి వీ ఉంటుంది. ఈ నరాన్నే సంగోజితివ్వ అం (కో. 49).

దెడ్డిజెల్ల: చూ. జెల్ల: Arius Jella: విసురు గాలాలతో పడతారు. దీనినే తెల్లజల్ల అనిక అంటారు. పైదౌడకు మీసాలు తలపొడ ఉంటాయి. నోటిలో మొద్దుపళ్ళు రెండు గుంటలలో ఉంటాయి. వీపురెక్క ముల్లుక

పక్క-రెక్క-ముల్లు బలంగాఉండి, బయటి అంచు పళ్ళు, లోపలి అంచు రంపంవలె ఉంటాయి. వీపు లేత బూడిదరంగులో ఉంటుంది. పక్క-లు, కింది భాగం తెల్లగాఉంటుంది. రెక్క-లు లేత బూడిద రంగులో ఉంటాయి. రెండోవీపురెక్క-కు నల్లటి మచ్చఉంటుంది. సముద్రతీరాలలో, ఉప్పుటేర్లలో ఉంటుంది. నత్తలు, పీతలు, రొయ్యలు, చిన్న చేపలు వీటి ఆహారం. ఆగష్టునుంచి జనవరి నెలవరకు ఉప్పుటేర్లలో గుడ్లుపెడుతుంది. ఒక అడుగుపొడవు పెరుగుతుంది. ఆడచేప గుడ్లనుపెట్టగనే, మగచేప ఆ గుడ్లను నోటిలోపెట్టుకుని పిల్లలయేవరకు ఒక నెలపాటు పొదుగుతుంది. పిల్లలైనపిదప అవి పెద్ద వయ్యేవరకు మరొకనెల నోటిలోనే పెంచుతుంది. ఆడచేప 50 గుడ్లవరకు పెడుతుంది. ఈ రెండు నెలలు మగచేప ఆహారం తీసుకోదు (కో. 45, 46, 49).

గాలి: పొడిగాలి, తూర్పునుంచి వీచేగాలి (కో. 45).

మ్యపురొయ్య: చూ. రొయ్య: తల లావు. మీసం పొడుగు (కో. 12).

ఎతూవెళ్లు: పడవ మట్టికితగులుతూ వెళ్ళటం (కో. 34).

ర: తాటాకుతో అల్లుతారు. నాలుగుమూల లుంటాయి. అడుగున చిల్లులుంటాయి. నీళ్ళు పోతాయి. తెప్ప మీద దీనిపెట్టుకుని. వలలోనుంచి చేపలను ఏరు కుంటారు. వీటిలో పెద్దవి, చిన్నవి ఉన్నాయి (తె. 14).

గోక్(ఉర్దూ): పర్యా. చూ. (మాల) పంకిడిగాడు: నల్లగా ఉండే ఈ చేప జానెడు లోపు పొడవు, సుమారు ఒకటిన్నర అంగుళాల వెడల్పు దాదావు అంతే లావు ఉంటుంది. మూతి, తోక చిన్నవి. తోక చివర ఎర్రగా ఉంటుంది. గురిజ చేపను పోలి ఉంటుంది. తెలుపు-ఎరుపు కలిసిన రంగులో ఉంటుంది. నీటిపైకి ఎగురగలిగిన శక్తి ఉంటుంది. ఏటికి ఎదురీదుతూ ఎగురుతూ పోతుంది. పొట్టుజాతి చేప. నాలుగు అంగుళామించి పొడవు పెరుగదు. కొర్రమొట్ట మూతి వంటి మూతి. తోక పొట్టుకలిగి ఉంటుంది. నాల్గంగుళాల పొడవు, ఒకంగుళం వెడల్పు ఉంటుంది (తె. 14).

వగిరి: పడవల తయారీలో వాడే ఒకరకం కొయ్య (కో. 20).

వతరకర్ర: దేవదారు కర్ర. చాలా తేలికగా ఉంటుంది. తెప్ప నిర్మాణానికి శ్రేష్ఠం. ఏజన్సీప్రాంతంలో దొరుకుతుంది (కో. 45).

దేవదేరి: దేవదరు చెట్టుకొయ్యతో కట్టలు తయారు చేస్తారు (కో. 50).

దేవు: చేపలను నీటిలో ముంచి కడిగి తీయు (కో. 52).

దేవుడిబంతి: పెళ్ళికి ముందు రోజు సుమారు వెయ్యి మంది కులపువాళ్ళు కలసి చేసే భోజనాల పంక్తి. ఆ రోజు మాత్రం మాంసం ముట్టరు. పూజలు చేయిస్తారు, పెళ్ళికొడుకు కాలి, చేతివేళ్ళ గోళ్ళు తీయిస్తారు (కో. 16).

దేవుడుకొడము: దీనిని ఈంకాయ పుల్లలతో, నూలు దారం ఉపయోగించి తయారుచేస్తారు. దీనికి అను, దోను, గుండ ఉంటాయి. చేపలు తీయటానికి వెనుక రంధ్రం ఉంటుంది. వెనుక రంధ్రానికి గుడ్డకడతారు. పడిన చేపలు తప్పించు కొనకుండా చివరన ఆ గుడ్డ విప్పి చేపలు తీస్తారు (రా. 26).

దేవుడునాలుక: ఉ. దేవుడినాలుక, దేవుడినాలిక: మూర పొడవున నలుపురంగులో ఉండే ఒకరకం చేప (కో. 6).

దేవుడువల: దాదాపు 20 గజాల పొడవు 12 గజాల వెడల్పుతో తయారు చేస్తారు. 20 నెంబరు నూలు 4 పోగులు పురిబెట్టి ఈ వల అల్లుతారు. ఐదు లేక ఆరు వందలు కళ్ళుంటాయి. కన్నుపరిమాణం ఒక అంగుళం ఉంటుంది. రొయ్య, కదిచేపలు, పీతలు పడతాయి. ఈ వలకు ముందు వెనుక భాగాలలో రెండు కొసలుంటాయి. వెనుకభాగపు కొసలను నావకు కడతారు. ముందుభాగపు కొసలకు వెదురు కర్రలు కడతారు. వాటిని పట్టుకుని లాగితే చేపలు పడతాయి. దీని ముందు కొసలకు జనపనార తాడు వాడుతారు (కో. 35; రా. 26).

దేశవాడి బొమ్మిడాయి: ఒకరకం బొమ్మిడాయి చేప (కో. 29).

దేశవాళిమట్టగిడస: మట్టజాతి చేప. మట్టగిడస చేప లలో ఒక భేదం (కో. 29).

దేశితల్లి: ఒక దేవత. మశూచికం, కలరా మొదలైన అంటువ్యాధులు వ్యాపించినపుడు ఆదివారం దేవతను కొలుస్తారు (కో. 52).

దేసేరా: ఒకరకం చేప (తె. 23).

దొక్కతాడు: కొబ్బరితాడు. వలలకు పైన కట్టినతాడు (కో. 31).

దొక్క-పేడు: కొబ్బరిపేడు, దీనినుంచి పీచుతీసి తాళ్ళు అల్లుతారు (కో. 36).

దొంగలచుక్కలు: 12 వరుస నక్షత్రాలు. ఒకదాని తర్వాత ఒకటి బంగారు పట్టెమంచాలను లాగుకొని పోయినట్లుండే చుక్కలు (కో. 33).

దొంగల మంచం: వరుసగా ఒకదానివెంబడి మరొకటి ఉండే మూడు చుక్కలు (కో. 2).

దొడ: ఏడొాలలో తొండానికి తగిలించేది. చేపలు దీనిలోనికి వస్తాయి. (తె. 14, 19-21).

దొడొల: రూ. చూ. దొడ్డాల (తె. 16).

దొడు: మీద గెడ, కింద గెడలమధ్య భాగం.

దొడ్డితాడు: రూ. దొడ్డుతాడు: తెరచాప మొదట్లో రెండు వైపులను బిగించి కట్టినతాడు. ఇది తెగితే తెరచాప తెగిపోతుంది. అందువలన చాలా బలంగా పేనుతారు. (కో. 39, 45; తె. 8; రా. 32).

దొడ్డిరేకు: తెరచాపమధ్యముక్క (కో. 39).

దొడ్డుగుండొల: (దొడ్డు + గుండువల): ఆకారంలో సన్న గుండొలవలెనే ఉంటుంది. మూడు చుట్లుం టుంది. అల్లే దీన్ని వాడతారు (తె. 18).

దొడ్డుతాడు: రూ. చూ. దొడ్డితాడు (కో. 39, 45).

దొడ్డె(ఉర్దూ): పర్యా. చూ. సీకు మొట్ట: గజం నుంచి రెండు గజాల దాకా పొడవు పెరుగుతుంది. మూతి వెడల్పుగానూ, పొట్టిగానూ ఉంటుంది. మూతివద్ద వెనుకకు తిరిగిన రెండు ముళ్ళుంటాయి. పండ్లు రంపంవలె ఉంటాయి. తోక పంగగా ఉంటుంది. నెత్తిన రంధ్రం ఉంటుంది. చెంపలవద్ద రెండేక లుంటాయి. పొట్ట తెలుపురంగులో ఉంటుంది. పొట్టుండదు, గుండ్రంగా ఉంటుంది. కన్నుచిన్నది. కట్లుకట్లుగా ఉంటాయి (తె. 14).

దొడ్డువల: (దొడ్డు+వల): విసురొాలల్లో ఇదొకరకం. 20 నెంబరు నూలు 6 పోగులు పురిబెట్టి దాన్ని రెట్టింపు చేసి పురిబెట్టి వల అల్లుతారు. పదిహేను పెచ్చుల చుట్టు చివరలకు ఆయపొల. అంగుళంన్నర కంటే ఎక్కువ పరిమాణంలో ఉంటుంది కన్ను. ఐదుకళ్ళ కొకటి చొప్పున ఇనుపపూస కడతారు. పెద్దచేపలు దాదాపు శేరుబరువుండేవి కూడా పడతాయి. చిన్నచేపలు పారిపోతాయి. ఎండకా లంలో ఎక్కువగా ఉపయోగపడుతుంది. అన్కొల (అనుకువల)కు వేసే పూసకంటే పెద్దపూస. పెద్దాల (పెద్దవల)తో పోలిక ఉంటుంది (తె. 14, 16).

దొండపాటిరేపు: చేపలు లభ్యమయ్యే ఒక రేవు (కో. 9).

దొండావ: రూ. చూ. దొండేవ (కో. 45).

దొండావులగాలం: పర్యా. సోగాలం, మవ్వగాలం: దొండావ చేపలు పట్టేగాలం. దీనినే సోగా అంటారు (కో. 39).

దొండి: తాటిమానును మధ్యకు చీల్చినపుడు ఆగా వచ్చిన పొట్టు లేదా పీచును దొండి అం (కో. 18).

దొండేవ: ఉ. దొండావ, దొండేవు; రూ. దుం మూరపొడవుంటుంది. వెడల్పు ఎక్కువ. వెను ముల్లుంటుంది. తోక పొట్టిగా, వెడల్పుగా ఉంట బొడ్డు ముల్లు ఉంటుంది. రాతిచేప. పొలుసుంట పచ్చరంగు, ఎరుపురంగు లుంటాయి. తోక క టికి నలుపు, కొన్నిటికి పచ్చరంగులలో ఉంట పొట్టకింద తెలుపు రంగు ఉంటుంది. వెన్ను బొరియవలె మొప్పలుంటాయి. కళ్ళుగుండ్ర కుంకుడు కాయలంత ఉంటాయి. వీపు చ లుంటాయి. మాంసం రుచిగా ఉంటుంది. సముద్ర ఒడ్డు ప్రాంతాలలోనే దొరుకుతాయి. కుంట విసురొాలలతో పడతారు (కో. 39, 45, 50).

దొండేవు: రూ. చూ. దొండేవ (కో. 45).

దొండేవ: జ. రూ: కుక్క—, నేప్పలి—, పంజర. బకి—, పండుమొయమూతి—.

దొనె: దీనికి పన్ను యాబైపైనలుంటుంది (కో. .

దొంతు: రూ. చూ. దొందు (కో. 31).

దొందు: రూ. దొంతు: ఈ చేపను వైద్యవినియోగ వాడుతారు. జ. రూ. ఇసుక—, పెద్ద (కో. 30).

దొందిరామ: తల లావుగాను, తోక సన్నగానూ లావు ఉండే చేప (కో. 24).

దొబ్బాకు: ఒకరకం నీటిమొక్క, తుంగ ఉంటుంది (తె. 6).

దొబ్బుకుంటూ: వలను నెట్టుకుంటూ (రా. 13).

దొబ్బుడువల: రూ. దబ్బుడొల, దొబ్బిడొల: నెంబరు నూలు 3 పోగులపురి బెట్టి ఈ వల తారు. మొత్తం మూడువందల పైన కళ్ళుంటా కన్నుపరిమాణం ఒకంగుళం ఉంటుంది. అడ భాగం త్రిభుజాకారం ఏర్పడేటట్లు వెదురుకర్ర కట్టి నీటిపై భాగాన పేకుబల్లలు కడతారు. చివరలు పట్టుకుని నీటిలో ముంచి పైకిలేపితే చే పడతాయి. దీనిలో చిన్నచిన్న రొయ్యలు పడతా (కో. 35, 38; రా. 13) (చూ. చి. 17).

దొబ్బుడువలకర్రలు: దొబ్బుడొలకు కట్టేకర్ర (కో. 36).

దొమ్మచేప: జానెడు పొడవుంటుంది. ఎరుపుర

నాల్గంగుళాల వెడల్పు. తల లావుగా ఉంటుంది చేపకు (రా. 18).
దొమ్మరగండు: చేపలు దొరికే స్థలం (కో. 20).
దొరగుల్ల: నల్లరంగులో గొగ్గులుగొగ్గులుగా ఉండే పెద్ద రకం గుల్ల (కో. 16).
దొరువు: ఏటి కాలువనుంచి తీసి చుట్టూరాతితో మెట్లు కట్టి నీటిని కాలువలద్వారా పంటపొలాలకు పెడతారు. ఇదే దొరువు (రా. 15).
దొల: కర్రెకు కన్నంలో చెక్కుడుకు వేసిన తాడు (కో. 53).
దొలక: తొగరుపట్టి తొలచిన మధ్య ఖాళీప్రదేశం (కో. 38).
దొల్లు: దోనెను దొలుచుట (కో. 27).
దోగుడువల: ఎక్కడి కక్కడే చేపలను దేవుచూలాగే వలను దోగుడువల అంటారు (కో. 25).
దోడ: రూ. చూ. దూడ (తె. 21).
దోడె: ఏడెవల తోకభాగంలో పెట్టే కొడమను బోలిన పరికరం. కొబ్బరిపుల్లలతో చేస్తారు. దీని గుండ్లు పురిసేరి కట్టెతో చేస్తారు. 'ఏడె'లో నుంచి వచ్చిన చేపలు 'దోడె'లో చిక్కుకుంటాయి. దీనిలో భాగం గుండ్రంగా, వెడల్పుగా ఉండి వెనుకభాగం సన్నగా ఉంటుంది (తె. 9).
దోతకర్ర: పడవ నెట్టే వెదురుగడ. సాధారణంగా ప్రతిపడవకు ఇటువంటివి 4 గడలుంటాయి (కో.22).
దోతారి: కొబ్బరిపీచును చెక్కల మధ్య విరిగించటానికి ఉపయోగించే ఉలివంటి ఇనుపపరికరం (కో. 16).
దోనగిచ్చలు: పెద్ద కప్పలు (తె. 1).
దోన్డ: కఠినశిల. ఆనేక పరిమాణాలలో ఉంటుంది (తె. 19).
దోని: రూ. చూ. దోనె (కో. 26, 54).
దోనితాబేలు: చూ. తాబేలు: పైన గుల్ల ఉంటుంది (కో. 45, 49).
దోను: రూ. చూ. దోనె (కో. 49; రా. 26).
దోనె: రూ. దోని, దోను: 1. తాటిచెట్టు మొదలు తొల్చి దీన్ని తయారుచేస్తారు. ఒకవైపు వెడల్పుగా, రెండో వైపు సన్నగా ఉంటుంది. పొడుగాటి గెడసహాయంతో దీన్ని నడుపుతారు. వేటాడటానికి, కాలువలు దాటేందుకుపయోగిస్తారు. అంతేకాకుండా వలలకు కన (రంగు) పెట్టేందుకు ఈదోనెను ఉపయోగిస్తారు. ఈ దోనెలో రంగులు పోసివలను ముంచుతారు (కో. 6, 16, 26, 27, 42, 49, 54; తె. 24) (చూ. చి. 89).
దోనెగెడ: దోనెను నీటిలో తోయటాని కుపయోగించే వెదురు బొంగు (కో. 27).
దోన్గర్: లోతు (తె. 19).
దోన్గరెల్పోవు: చేపగుడ్లు పెట్టటానికి నీటిలో చాలా లోతుకు పోవటం (తె. 19).
దోపెడ: 1. ఒకరకం వల. 20 నెంబరు నూలుతో దీనిని తయారుచేస్తారు. 25 గుడ్డలుంటాయి. చెరువులలో దీనిని వాడుతారు (తె. 10); 2. మూడు కర్రలు త్రిభుజాకారంగా కట్టి అడుగు కర్రకు వల అల్లి దానిచుట్టూ తాడుకట్టి ఈ తాడును పైకి తెస్తారు. ఈ తాడును పైకిలాగితే వల పైకొస్తుంది (తె. 10).
దోబిడాయిపరిగ: పర్యా. చూ. ఆటపరిగ; తెల్లటి ఒక రకం పరిగజాతి చేపలు. నీళ్ళపై తిరుగుతుంటాయి. చిన్న చేపలు (కో. 22).
దోమదొండిగాడు: పర్యా. ఎంచిక: తొమ్మిదంగుళాల పొడవు పెరుగుతుంది. ఒక అంగుళం వెడల్పుంటుంది. తెలుపురంగు, వెన్ను నలుపురంగులో ఉంటుంది. దోమలు దీని ఆహారం. చలిజ్వరానికి పథ్యంగా వాడుతారు (తె. 13).
దోమరొయ్య: ఉ. దోమరెయ్య; చూ. రొయ్య: ఇది చాల తెల్లగా ఉంటుంది. మెత్తగా ఉంటుంది. పథ్యానికుపయోగిస్తారు (కో. 14, 24, 36).
దోమలమందు: డి.డి.టి. పౌడరు. మడుగుల్లోనూ, కుంటల్లోనూ ఉన్న చేపలను చంపి పట్టుకోవటం కోసం ఉపయోగిస్తారు (తె. 15, 23).
దోర: నూలు (తె. 19).
దోరెము: పర్యా. చూ. మడుగు: 1. వాగులలో నుంచి నీరు విడిగాపోయి నిలిచిన చోటు (తె. 15; రా. 21); 2. వాగులో (ఏటిలో) లోతైనకుంట (తె. 5, 21; రా. 34). 3. పెద్దచెరువు లేక కుంట (తె. 4).
దోరెంగాలం: మట్టగుడిసెలు. ఎరగా గుచ్చి ఈ గాలం వాడుతారు (కో. 9).
దోరెంతాడు: దోరెంగాలానికి కట్టేతాడు (కో. 9).
దోలగుడ్డలచేప: పర్యా. చూ. కానాగరత: ఒక రకం చేప (కో. 53).
దోవరొయ్య: బురదలో పెరుగుతుంది (కో. 31).
దోస్క: పర్యా. చూ. తల: కన్నులు, నోరుండే భాగం (తె. 19).
దోసపల్గుట్టుకోన గేదగుడైనొక్కటి: ఒక సామెత: తల పగులగొట్టుకోవటానికి ఏరాయైనా ఒకటే (తె. 19).
ధనముడి: వలలో కళ్ళభాగం. ధనముడి అనగా 25

కళ్ళు. 30 ధనముళ్ళు = 60 కళ్ళు (తె. 34).

ధనమ్మ: అందరూ పూజించే ఒక దేవత (కో. 34).

ధర్మాకోల్‌ఫ్లోట్: వలలకు కట్టే ఒకరకం కొయ్య బెండు (తె. 14) (చూ. చి. 38).

న

నకిడీబొంత: రూ. చూ. బొంత: బొంతచేపల రకానికి చెందిన చేప. తోకమాత్రం పసుపురంగులో ఉంటుంది. ఇవి రొయ్యలను తింటుంది (కో. 45).

నక్క ఎండ్రకాయ: పర్యా. నక్కడ గజ్జెండ్రకాయ: కళ్ళు, కాళ్ళు, గిట్టలు శరీరంపైన బొప్పి ఉండి, ఎరుపు, తెలుపు రంగులలో చెరువులలో దొరికే చిన్నరకం పీత. బొచ్చుబొచ్చుగా ఉంటుంది (రా. 22, 24).

నక్కజెల్ల: ఉ. నక్కజల్ల; చూ. జెల్ల. మూడంగుళాల పొడవుంటుంది. ముళ్ళు ఉంటాయి. కుడితే తేలు కుట్టినట్లు పోటు పుడుతుంది. జెల్లజాతి చేప (కో. 21).

నక్కడగజ్జ ఎండ్రకాయ: పర్యా. చూ. నక్క ఎండ్రకాయ: కళ్ళు, కాళ్ళు, గిట్టలు శరీరంపైన బొప్పి ఉండి ఎరుపు-తెలుపు రంగులలో చెరువులలో దొరికే చిన్నరకం పీత. బొచ్చుబొచ్చుగా ఉంటుంది (కో. 12).

నక్కబసరాకు: ఒకరకం చెట్టు ఆకు. ఈ ఆకు పొడిని నీళ్ళలో కలిపితే చేపలు చచ్చి పైకి తేలుతాయి. అపుడు పట్టుకుంటారు (తె. 36).

నక్కు: రంపం కిందిభాగంలో కోలగ ఉండేది (కో. 34).

నక్కెరకట్ట: ఇదొక చెట్టుకొయ్య. దీన్ని గాలం కట్టెగా వాడుతారు (తె. 21).

నంగారు: ఉ. నంగారి; పర్యా. చూ. లంగరు: 1. చివర వంకర తిరిగి ఉండే పరికరం. ఇనుకలో ఈ భాగం కూరుకొన్న పడవను నీటిలో నిలపటానికి పనికి వస్తుంది (తె. 33). 2. కొయ్యతోకూడా దీన్ని తయారుచేస్తారు. సముద్రం మధ్యలో తెప్పను పూర్తిగా ఆపవలసి వచ్చినపుడు ఈ లంగరును నీళ్ళలో దించేస్తారు. తెప్ప నిలబడుతుంది (కో. 39; తె. 33).

నంగారు లెబద్దాడు: జారాడుకొన. దీనికే రాళ్ళు కడతారు (కో. 43).

నంగారేయు: లంగరు వేయటం (కో. 20).

నట్టు: రూ. చూ. నత్త (తె. 8).

నట్టగవ్వ: రూ. చూ. నత్తగవ్వ (తె. 3, 4, 6).

నట్టగుల్ల: రూ. చూ. నత్తగుల్ల (తె. 32).

నట్టగువ్వ: రూ. చూ. నత్తగవ్వ (తె. 4, 30, 35).

నట్టగొడిపె: అరంగుళం వెడల్పు ఉండి, మూడంగుళాల పొడవువరకూ పెరిగే కొడిపె జాతిచేప. తెలుపురంగు. పొట్ట ఉబ్బుగా ఉంటుంది. దీనిలో నట్టలు (పురుగులు) ఉంటాయట. మూతి చిన్నది. పొలుసుంటుంది. తోక పంగచీలి ఉంటుంది. దీన్ని ఎక్కువమంది తినరు (తె. 13).

నట్టజెల్ల: ఉ. నట్టజల్ల, నట్టజెల్లా, నట్టుజెల్ల, నాజ్జెల్ల; పర్యా. పెంకుజెల్ల; చూ. ఏటిచేపలు, బురద చేపలు: ఇది చూపుడు వేలు పొడవుండే జెల్లజాతిచేప. వెన్నుమీద ముల్లుంటుంది. పక్కల రెండు ముళ్ళుంటాయి. పంగతోక. రెండు మీసాలుంటాయి. పసుపు, నలుపు, నలుపు-ఎరుపు కలసిన రంగులలో ఉంటాయి. తెలుపురంగులో కూడా ఉంటాయి. కుడుతుంది. తల తినరు (కో. 6, 22; తె. 9, 16, 24, 29, 39; రా. 25).

నట్టుజెల్ల: రూ. చూ. నత్తజెల్ల (రా. 25).

నడ: బస్తా తీసుకెళ్ళటం (కో. 50).

నడక: సూర్యుడు. నడక నెత్తిమీదకు వచ్చినది. అంటే మధ్యాహ్నం 12 గంటలయిందని అర్థం (రా. 36).

నడపడవ: పర్యా. చూ. పెద్దపడవ: 1. పెద్ద ఓడల దగ్గరకు సరుకులను రవాణా చేయటానికి ఉపయోగించే పడవ. పడవలోని సరుకుల బరువుకాక 20 మందివరకు ఎక్కవచ్చు. పొడవు 23 మూరలు, వెడల్పు 4 మూరలు, ఎత్తు 3 మూరలు ఉంటుంది (కో. 35). 2. చేపలవేట కుపయోగించే పడవ (కో. 47).

నడరాయి: పన (కొయ్యలంగరు) పైభాగంలో కట్టిన రాయి. దీనిబరువువల్ల లంగరు కిందికి వెళ్తుంది (కో. 50).

నడామారగం: కిందినుంచి ఐదోపడవ చెక్క. మూడామారగం పైచెక్క. మామిడిచెక్కతో చేస్తారు. తేలికగా ఉంటుంది (కో. 47).

నడికట్టు: ఉ. నడుకట్టు; రూ. నడింకట్టు, నడుంకట్టు: 1. కొడిమెకు మొదటిభాగం, రెండోభాగాలకు అడ్డుగా వేసినకట్టు (తె. 16).

నడికట్టుతాడు: తెప్ప మధ్యభాగంలో బడిక్రకు, మొక్కపుల్లకు, తెప్ప కొయ్యలకు కలిపి బిగించిన కొబ్బరితాడు. నూలుతాడు (కో. 12, 14).

నడికోత తొరపణం: చూ. తొడపనం: మధ్యరక తొరపనం (కో. 34).

నడిగ్ర: పడవకు మధ్యభాగంలోని పడవ పక్క చెక్కకు కొట్టబడిన బెజ్జంలో పెట్టేకర్ర. ఇది తెడ్డు ఆకారంలో ఉంటుంది. దీనితో నీటిని వెనుకకు నెట్టటంవలన పడవ ముందుకుపోతుంది (కో. 35).

నడిగొయ్యి: తెప్ప మధ్యలో ఉండేకొయ్య. మూడో కొయ్య (కో. 1).

నడింకట్టు: రూ. చూ. నడింకట్టు (కో. 7).

నడిజాము: అర్ధరాత్రి పన్నెండు గంటల సమయం (తె. 16, 18, 25, 27).

నడితడప: పడవ చెక్కలను కలిపి కట్టటంకోసం ఉపయోగించే తాటినార (కో. 47).

నడినెత్తికొచ్చిన ఎండ: పర్యా. చూ. నడిపొద్దు: మిట్టమధ్యాహ్నం 12 గంటల సమయం (తె. 24).

నడిపికవ్వళ్ళు: ఇరగొలలోపడే మధ్యరకం కవళ్ళు జాతి చేపలు (కో. 53).

నడిపిబల్ల: పడవలో 'బట్టుల' దగ్గర ఉన్నబల్ల. పడవ మధ్యభాగంలో ఉంటుంది. (కో. 50).

నడిపిబాడిత: మధ్యరకం బాడిత (కో. 45).

నడిపిరకం: మధ్యరకం చేప (కో. 52).

నడిపిరగొల: ఈ వలకు 300 కన్నులుంటాయి. ఈ వలతో రాళ్ళులేని ప్రాంతంలో చేపలు పడతారు (కో. 45).

నడిపిసావడ: ఉ. నడిపిసావడి, నడిపిసావాడ, రూ. నసిమిసావడ; చూ. సావడ: సావడజాతి చేప. సొవళ్ళ చేపలలో మధ్యరకానికి చెందింది. మూర పొడవు, అడుగు వెడల్పు ఉంటుంది. నోరు వెడల్పు, వెన్నుకు ముళ్ళపురి ఉంటుంది. తెల్ల రంగులో ఉంటుంది (కో. 39, 45, 50, 53).

నడిపొద్దు: పర్యా. నడినెత్తికొచ్చిన ఎండ: మిట్ట మధ్యాహ్నం 12 గంటల సమయం (తె. 16).

నడిపోల: (నడిపి + వల) కొంటొల జాతివల. లోతు నీళ్ళలో వెళ్ళి వలవేస్తారు. వల ఎత్తుగా ఉండేందుకు 30 కర్రలు వల మధ్యభాగాన పెడతారు. దీనిలో కవళ్ళు చేపలు పడతాయి. 60 బారల పొడవుంటుంది (కో. 53, 54).

నడిపోలకవల (నడిపి + వల + కవల): చూ. కవళ్ళు: కవ్వళ్ళజాతిచేప. నడిపొలలో పడతాయి. సముద్రంలో ఉంటాయి. వేలుపొడుగుంటుంది. పచ్చగా ఉంటుంది. తోక పొట్టిది. మాంసం మెత్తగా ఉంటుంది. రుచిగల చేప, వెన్నున ఒక ముల్లు ఉంటుంది. 3 రెక్కలుంటాయి (కో. 45, 50, 54).

నడిమిగుండు: పర్యా. చూ. పూలిగుండు: ఊతలకు, కొడమలకు వుల్లలు విడిపోకుండా ఉండేందుకు ఆకారంకోసం, గుండ్రంగా వంచికట్టిన అడవి కొయ్య (రా. 27).

నడిమిపెండె: ఎదురుమావుకు వుల్లలు కదలకుండా మధ్యనవేసిన ఎదురుకట్టెకట్టు (తె. 40).

నడివల: చిక్కనికన్నులతో అల్లింది. దీనిలో చిన్న చేపలు పడతాయి. అంగుళం పరిమాణంగల కన్ను, 25 లేక 30 గదులు, 3 గజాలపొడుగు ఉంటుంది (కో. 29).

నడివీపుముల్లు: చేప వెన్నుమీదఉండే ముల్లు (రా.8).

నడుంకట్టు: ఊదుకు బుడదకట్టుకు తరువాత కట్టిన కట్టు (కో. 40).

నడుత్ర: సముద్రంలో మెరకప్రదేశం (కో. 5).

నడుపు: తల్లి చేప పిల్లలను తనవెంట నడుపుకుంటూ పెంచటం (తె. 9, 12).

నడుముబంటి: నడుంలోతు నీరు. ఈ లోతునీళ్ళలో 'తోపెల'వేసి చేపలు పడతారు (తె. 21).

నడుము ఈకెలు: గండిచేపకు గుదమువద్ద ఉండే ఈకలు (రా. 35).

నడోరు: తాళోరు, అణేం మధ్యభాగం (కో. 53).

నడ్డిముల్లు: పర్యా. చూ. అన్నత్తిముల్లు: చేపశరీరం పైభాగానఉండే పొడుగాటి గీత (రా. 35).

నంటివల: 1. ఇరగొల పైభాగం 'ముంటొల' పైన ఉంటుంది. (కో. 49) 2. ముంటొలకంటె పరిమాణంవెడల్పు తక్కువగల కన్నులుంటాయి. 'ముంటొల' తర్వాతభాగం 3. ఇరగొలలో ఏంటొల కిందివలభాగం. 1400 కన్నులుంటాయి (కో. 39).

నత్త: శరీరంపైన గుల్లఉండి లోపల పురుగుంటుంది. సాధారణంగా తెల్లగా ఉంటాయి. ఎరుపు, గోధుమ రంగులలోకూడా ఉంటాయి. వలలో పడతాయి. తినరు. పైగుల్లను సున్నం తయారుచేయటానికి ఉపయోగిస్తారు (కో. 18, 26-28, 39, 44).

నత్తకాయ: పర్యా. చూ. నత్తగవ్వ: శరీరంపైన గుల్లఉండి లోపల పురుగుంటుంది. సాధారణంగా తెల్లగా ఉంటాయి. ఎరుపు, గోధుమ మొదలైన రంగులలోకూడా దొరుకుతాయి. వలలో పడతాయి. తినరు. పైగుల్లను సున్నం తయారుచేయటాని కుపయోగిస్తారు (కో. 51).

నత్తగవ్వ: పర్యా. నత్తకాయ, నత్తగుల్ల, నత్తరు గుల్ల, నట్టగుల్ల: శరీరంపైన గుల్లగాఉండి లోపల

పురుగుఉంటుంది. సాధారణంగా తెల్లగా ఉంటాయి. ఎరుపు, గోధుమరంగు మొదలయిన రంగులలో దొరుకుతాయి. వలలో పడతాయి. తినరు. పై గుల్లను సున్నం తయారుచేయటానికి ఉపయోగిస్తారు (రా. 13).

నత్తగుల్ల: పర్యా. నత్తకాయ, నత్తగవ్వ, నత్తరుగువ్వ, నల్పుగువ్వ: శరీరంపై గుల్లఉండి లోపల పురుగుంటుంది. సాధారణంగా తెల్లగాఉంటాయి. ఎరుపు, గోధుమరంగులలోకూడా ఉంటాయి. వలలో పడతాయి. తినరు. పైగుల్లను సున్నం తయారుచేయటానికి ఉపయోగిస్తారు (కో. 14, 15, 45, 49; రా. 2).

నత్తగువ్వలు: చేపల ఆహారం (రా. 35).

నత్తగొట్టు: చేపలుతినే కొంగజాతికిచెందిన పక్షి. పొడవైన మూతికలిగిఉంటుంది (కో. 51).

నత్తరుగుల్ల: పర్యా. చూ. నత్తగుల్ల: శరీరంపైన గుల్లఉండి, లోపల పురుగుంటుంది. సాధారణంగా తెల్లగా ఉంటాయి. ఎరుపు, గోధుమ మొదలైన రంగులలో దొరుకుతాయి. వలలో పడతాయి. తినరు. పై గుల్లను సున్నం తయారుచేయటాని కుపయోగిస్తారు (కో. 38; రా. 12).

నత్తరొయ్య: చూ. రొయ్య: రొయ్యలలో ఒక రకం (కో. 49).

నత్తళ్ళు: ఇక్కడ తినరు. సాధారణంగా ఇక్కడ పట్టరు (కో. 8).

నత్తినీలు: రెండంగుళాలు పొడవుంటాయి. మూతి చిన్నది. తోక చిన్నది. తెలుపురంగులో ఉంటుంది. పొలుసుంటుంది (తె. 23).

నదరఖరీదు: చేపలను చూచినతర్వాత నచ్చినచేపను చెప్పినఖరీదుకు కొనటం (కో. 52).

నది: పర్యా. చూ. ఏరు, గంగ: చేపలు లభిస్తాయి. వడిగా నీరు పారుతాయి. చేపలు గుడ్లుపెట్టే ప్రదేశం (తె. 11).

నమ్మపిత: పర్యా. చూ. కాళ్ళపీత; చూ. పీత: నాలుగుకాళ్ళనుగలిగి గోపీరంగులో పొడవుగా ఉంటుంది. శరీరంపైన చిన్నబొణకె ఉంటుంది. సముద్రం బురదలో దొరుకుతుంది. తినరు. 'నమ్మ' అంటే బురద. బురదలో దొరికేదికాబట్టి ఈ పేరు (కో. 45).

నమ్మ: 1. సముద్రంలో మెత్తని ఇసుక (కో. 53) 2. సముద్రంలో రాతికిరాతికి మధ్యగల ఖాళీ (కో. 54) 3. సముద్రంఒడ్డున ఉండే గడ్డి, నాచు మొదలైన మొక్కలు (కో. 54).

నమ్మసన్ను: మూరెడుపొడుగున పది అంగుళాల వెడల్పున పాము ఆకారంలోఉండి, బురదలోదొరికే ఒకరకం గుల్ల. శరీరం ఒకవైపునుంచి మరోవైపుకు బెజ్జంఉంటుంది. నాచు దీని ఆహారం (కో. 45).

నమ్మలక: మూరెడు పొడువున ఏడెనిమిది అంగుళాల వెడల్పుంటుంది. నల్లగా ఉంటుంది. పొల్సుండదు. పైన తొక్క ఉంటుంది. చిన్న నోరు, తోకసన్నం. మాంసం గట్టిగా ఉంటుంది (కో. 39, 45; రా. 7).

నంబూరుకాలువ: నంబూరు దగ్గరనుంచి గుంటూరు ప్రాంతం ప్రవహించే కాలువ. ఇందులో చేపలు లభిస్తాయి (కో. 18).

నయంవల: పర్యా. చూ. తర్వోల: విసురు వలల జాతివల. తర్వోలకు మారుపేరు. అన్నిటికంటే చిన్నకళ్ళు ఉంటాయి. ఒక అంగుళం పరిమాణంలో ఉంటాయి కళ్ళు. ఇదే పదహారు చుట్లాల. చిన్న చేపలు పడతాయి (రా. 14, 24).

నరం: బ. నరాలు: పర్యా. చూ. తంగసు: గాలానికి కట్టిన తాడును తంగసు అంటారు. ఇదిసామాన్యంగా నైలాన్ తీగై ఉంటుంది. కొరదంగాలం, విసురు గాలాలలో ఉంటుంది (తె. 39).

నరదలు: విసురుగాలం, చువ్వకు తాడుకట్టటానికి ఉన్న చిల్లులు (రా. 28).

నరాలతాడు: పర్యా. సూలతాడు: ఈ నరాలతాళ్ళు వల చుట్టూ ఉంటాయి. చేత్తాడు లాగినపుడు ఇవి కింది వలను గుంపుగా లాగుకుంటూ వచ్చి ముడుచుకు నేట్లు చేస్తాయి. 20 తాళ్ళుంటాయి. ఉంగరానికి పూసల తాటికి వీనిని కడతారు. నూలుతో వీటిని చేస్తారు (కో. 21-23).

నరుకు: పర్యా. చూ. పొలక: 1. వలలోని రెండు భాగాలను కలిపి వేసే అల్లిక (నేతను) పొలక అంటారు. ప్రతిచుట్టులోను ఇవి ఉంటాయి. మాలుకు చెరోవైపునా ఉంటాయి. ఇవి నిలువుగా ఉంటాయి. 2. వలకన్నుల అల్లకాన్ని పొలక అంటాలు. 3. ఒక వలను మరొకవలకు అతుకు వేయటాన్ని పొలక అంటారు (తె. 11).

నర్కలు: ఎత్తిలిలో వలభాగం. గుడ్డలుగా అల్లబడిన భాగం. ఒక గుడ్డ మరొక గుడ్డకలిపితే వలపూర్తవుతుంది (తె. 23).

నల: రూ. చూ. నల్ల (కో. 45, 50).

నలజెల్ల: పర్యా. కప్పజెల్ల. పెద్దదైతే నల్లజెల్ల అవుతుంది (కో. 45).

నలబైకన్నులనరుకు: ఇరవై సన్నపొల, ఎర్నొలల్లో ఒకటి తక్కువ ఇరవై మల్లుమట్టు చివర (తె. 17)

నలమరిచెక్క: ఒకరకం చెట్టుచెక్క. ఈ చెక్కపొడిని నీటిలో చల్లితే చేపలు చస్తాయి. అపుడు వాటిని పట్టుకుంటారు (తె. 5).

నలరెక్కసొర: రూ. చూ. నల్లరెక్కలసొర్ర (కో.47).

నలిపిడి: రూ. చూ. నలిబిని (కో. 53, 54).

నలిపిని: రూ. చూ. నలిబిని (తె. 10).

నలిపిరి: రూ. చూ. నలిబిని (తె. 16).

నలిబిని: ఉ. నలుబిని: రూ. నలిపిడి, నలిపిని, నలిపిరి: నూలును నాలుగు సార్లు పురిపెట్టటం (కో. 15, 46).

నలిసి: రూ. చూ. నలుసు (కో. 24).

నలుగురుదొంగలు: 4 దిశలలో ఉండే 4 పెద్దనక్షత్రాల వెంబడి ఉన్న నాలుగు చిన్ననక్షత్రాలు (రా. 13).

నలుగురుపోవు: నలుగురు కలిసి చేపల వేటకువెళ్ళ (తె. 5).

నలుగురు ముగ్గురు: ఎక్కువ మంది కలిసి చేపలు పట్టటం (తె. 39).

నలుపుడాగునాచు: ఒకరకం నాచుమొక్క. దీనిలో రొయ్యలు పడతాయి (కో. 34).

నలుబదుచుట్టు: సన్నపు వలలో పదహారుతొమ్మిదుల తర్వాతి చుట్టు. 840 కన్నులుంటాయి (తె. 24).

నలువదులు: రూ. చూ. నలుబదులు (తె. 27).

నలుబదులు: రూ. నలువదులు: విసురొలలో ఒక భాగం (తె. 4).

నలుసు: రూ. నలిసి: తళ్ళువలె అందంగా రుచిగా ఉంటాయి. మేవ చేపలలో చిన్నది. రంగు నలుపు (కో. 26).

నల్లఇసుక: ఉ. నల్లిసిక, నల్లిస్క, నల్లిసక: నల్లగా ఉన్న ఇసుక (కో. 39, 45).

నల్లకచ్చలి: నలుపురంగులో మచ్చలు కలిగిన కచ్చలి జాతి చేప (కో. 6, 44).

నల్లకణగారిపార: చూ. పార: ఒకరకం పారజాతిచేప (కో. 39).

నల్లకణస: జానెడు పొడవుంటుంది. అరచేతెడు వెడల్పుంటుంది. తెల్లగా ఉంటుంది. పొలుసు ఎక్కువగా ఉంటుంది. పొట్టితోక. మూతి పొట్టి. నోరు కొద్దిగా వెడల్పు. 3 రెక్కలుంటాయి. తింటారు. మెత్తని మాంసంగల రుచికలిగిన చేప (కో. 39, 45).

నల్లకదిరి: రూ. చూ. నల్లకదురు (కో. 45).

నల్లకదురు: నలుపు లేక ఆకుపచ్చ రంగులో నాలుగు మూరల పొడవుదాకా పెరిగే కదిరిజాతి చేప. పొట్ట కిందిభాగం తెల్లగా ఉంటుంది (కో. 38, 39, 44).

నల్లకప్ప: నల్లగా ఉండే పెద్దరకం కప్ప (కో. 45, 49).

నల్లకవ్వళ్ళు: కవ్వళ్ళుజాతి చేప (కో. 49).

నల్లకితలాం: పెద్దచేప. వెన్ను నలుపురంగులో ఉంటుంది. పొట్ట తెలుపురంగులో ఉంటుంది. రెక్కలు నలుపురంగు. మూడు పళ్ళ వరుసలుంటాయి (కో. 47).

నల్లకుట్టు: చేపలు దీని ఆహారం. కోడిపుంజువలె ఎత్తుగా ఉంది, నల్లముక్కు, ఎరుపు రెక్కలు కలిగిన తెల్లపిట్ట (కో. 27).

నల్లకుడుపాము: ఒకరకం చేప (కో. 39; రా. 7).

నల్లకుంట: పర్యా. నల్లగొండకుంట: చేపలుండే ప్రదేశం (తె. 7).

నల్లకొంగ: నల్లరంగు కొంగ. మెడ పొడవు. మూతి బారెడు పొడవు. కాళ్లు ఎత్తుగా ఉంటాయి. చేపలను పట్టి తింటుంది (కో. 23; తె. 1).

నల్లకొలిక: తెప్పలకు ఉపయోగించే కొయ్య (రా. 31).

నల్లగడ్డి: చేపలను ఆరవేయటానికి కిందపరిచే ఒకరకం గడ్డి (కో. 53).

నల్లగుండుబారు: పర్యా. చూ. నల్లగులుగుపార; చూ. పార: పారజాతికి చెందిన చేప. రాళ్ళలో ఎక్కువగా లభిస్తుంది. చాలా వెడల్పుగానూ, మూర పొడవుగానూ ఉంటుంది. పచ్చరంగు. రెండు పొడవు రెక్కలూ, ఒక చిన్న రెక్క ఉంటాయి. పొట్టి తోక. చిన్న పొలుసుంటుంది (కో. 45).

నల్లగనుము: 10 అడుగుల పొడవు పెరిగే ఒక రకపు సముద్రపు చేప, చాలా వెడల్పు. నోరు కొంచెం వెడల్పుగాను, మూతి పొడవుగాను, మూరెడునోరు కలిగి ఉంటుంది. పళ్ళు రంపంలాగుంటాయి. వాతం చేసినవారికి పథ్యానికి వాడుతారు. వలకు, గాలానకి ఈ చేపలు పడవు (కో. 39, 45; రా. 7).

నల్లగాలం: నూలుదారం ఉపయోగించిన గాలం. నల్లగా ఉంటుంది (తె. 31).

నల్లగున్నసొర్ర: చూ. సొర్ర; సొరజాతి చేపలలో ఒక రకం (కో. 39).

నల్లగులివింద: బారెడు పొడవు పెరుగుతుంది. కొంచెం వెడల్పుగా, లావుగా ఉంటుంది. ఎక్కువ మాంసం ఉంటుంది. రుచిగల చేప. నలుపు, ఎరుపు రంగుల్లో ఉంటుంది. పొల్సు పెద్దది. పొట్టిమూతి, వెడల్పు తోక (కో. 45).

నల్లగులుగుపార: పర్యా. నల్లగుండుపార; చూ. పార: పారజాతి చేప. రాళ్ళలో ఎక్కువగా లభిస్తుంది. మూరెడు పొడవున చాలా వెడల్పుగా ఉంటుంది. ఒక చిన్నరెక్క, రెండు పొడవు రెక్కలు ఉంటాయి. పొట్టితోక. పొలుసు చిన్నది (కో. 39, 45).

నల్లగుల్ల: చేతి వెడల్పున శంకు ఆకారంలో ఉండి నల్ల రంగుపైన చుక్కలున్న ఒకరకం నత్తగుల్ల. మాంసం తక్కువ. తింటారు (కో. 45, 49).

నల్లగెండ: చూ. గెండ: మూడు అడుగులవరకు పొడవు పెరుగుతుంది. వెడల్పు ఒక అడుగుదాకా ఉంటుంది. తోక పంగగా చీలి ఉంటుంది. పొలుసూ, ముళ్ళూ ఉంటాయి. వెన్ను ఈకకు 15 ఈక లుంటాయి. 3 కిలోలదాకా బరువుంటుంది. దీనిని కాగ్గెండ అంటారు. నలుపురంగులో ఉంటుంది. తెలుపురంగులో ఉంటే తెల్లగెండ అంటారు. కొంచెం ఎరుపురంగులో కూడా ఉంటాయి (తె. 13, 35; రా. 33).

నల్లగొడుము: అడుగున్నర పొడవు పెరుగుతుంది. తెలుపురంగులో ఉంటే బొల్లిగడుము అంటారు (కో. 44).

నల్లగొండకుంట: పర్యా. చూ. నల్లకుంట: చేపలు దొరికే ప్రదేశం (తె. 32).

నల్లగొరక: చూ. గొరక: గొరకజాతి చేప. పండ్లు వెడల్పు. నలుపురంగులో ఉంటుంది (కో. 9).

నల్లగొరస: పర్యా. చూ. పొణుకుగొరస: గొరసజాతి చేప (కో. 38, 46).

నల్లచందవ: ఉ. నలసందువా, నల్లసందవా, నల్ల సందావ, నల్లసందువ, నల్లసందువా, నల్లజందవ, నల్లజందువ; రూ. నల్లచందువ, నల్లచందువాయి; చూ. చందవ: చందవజాతి చేప. ఒకడుగునుంచి 6 అడుగులదాకా పొడవు ఉంటుంది. అడుగువరకు వెడల్పుగాను, గుండ్రంగాను ఉంటుంది. సన్న మూతి. వెన్నురెక్క, కిందరెక్క, పక్కల రెక్కలు ఉంటాయి. తోకరెక్క పెద్దది. తోక చీలి ఉంటుంది. వీపురెక్కలు నల్లగా ఉంటాయి. ముదురుగోధుమ, నీలి, లోహపురంగుల్లో కనపడు తుంది. ఒడ్డున నల్లరంగుల్లో కనపడుతుంది. నాచు, రొయ్య, నత్తలను తింటుంది. ఇరగవల, పెద్దవల, మడివలతో పడతారు. కోస్తాప్రాంతంలో దొరుకు తుంది. మార్చి-సెప్టెంబరు నెలలో దొరుకుతాయి. ఈ చేపను తింటే వాతం చేస్తుంది (కో. 5, 14, 15, 30, 36, 38, 39, 45-47, 50-53, 54).

నల్లచందువ: రూ. చూ. నల్లచందవ (కో. 36).

నల్లచందువాయి: రూ. చూ. నల్లచందవ (కో. 30).

నల్లచిత్తర: ఉ. నల్లసిత్తర, నల్లజిత్తర, నల్లసిత్ర, నల్లజిత్ర; చూ. చిత్తర: అడుగుపొడవు ఉండి, సన్నపొట్టు, పొట్టుమీద నల్లటిచుక్కలు, వెన్ను పొట్ట నలుపుగా ఉండే చిత్తరజాతి చేప. మూతి పొడవుగా ఉంటుంది. తోక పంగర కలిగి ఉంటుంది. మూతినుంచి సగందాకా వెడల్పుగాను, అక్కడనుంచి తోకదాకా సన్నగానూ ఉంటుంది. వెన్ను ఈక మెత్తగా ఉంటుంది. ముక్కులవద్ద రెండు, నోటివద్ద రెండూ మీసాలుంటాయి. పొట్ట తెలుపు ఎరుపురంగులలో ఉంటుంది. రేగడి మన్నుతింటుంది (తె. 37, 39, 40).

నల్లచెరువు: చేపలు దొరికే ఒక చెరువు (తె. 2, 36).

నల్లచేప: ఉ. నల్లజేప, నల్లసేప: నలుపు రంగులో ఉంటుంది. ఎగిరే స్వభావం గలది. కొత్తనీరు వచ్చి నపుడు నీటిలో గడ్డి ఉన్నచోట గూడు చేస్తుంది. అచట ఆడచేప గుడ్లను, మగచేప జననద్రవాన్ని వదులుతాయి. మూడురోజులకు గుడ్లు పిల్లలవుతాయి. నెల రోజులవరకు పిల్లలను చేప పెంచుతుంది. పురుగులను, కప్పలను, ఎర్రలను తింటుంది. పాకుడు కూడా తింటుంది. మందుతో పాటు పథ్యంగా వాడుతారు (తె. 25-27; రా. 7).

నల్లజెల్ల: తల వెడల్పుగ, తప్పిటగా ఉంటుంది. కళ్ళు చిన్నవిగాఉండి తలముందు సగంలో ఉంటాయి. పళ్ళు అంగుటిలో గుండ్రంగాఉంటాయి. పైదౌడకు మీసాలు ముందుపక్క రెక్కవరకుంటాయి. తల వీపు సీసంరంగులో ఉంటాయి. పొట్ట, గొంతు, తోకభాగాలు తెల్లగాఉంటాయి. నల్లని చిన్న మచ్చ లుంటాయి. 10 అంగుళాలు పెరుగుతాయి. కోస్తా ప్రాంతంలో దొరుకుతాయి. నల్లరంగు,తెల్లరంగుల్లో ఉంటాయి. దీని మాంసం వాతంచేస్తుంది. సుఖ వ్యాధులున్నవారు, జబ్బుచేసి తగ్గిపోయినవారు దీనిని తినకూడదు (కో. 15, 24, 26, 28, 29-31, 35, 36, 38, 44-46, 50, 53, 54, 58; తె. 30,36).

నల్లజెతస్రార: ఎనిమిదినుంచి పది అడుగులదాకా పొడవు పెరుగుతుంది. చాలా లావుగా, తెల్లరంగులో ఉంటుంది. నోరు పెద్దది. మూడువరుస రంపం వంటి పళ్ళుంటాయి. మాంసం చాలా ఉంటుంది. రెండు రెక్కలుంటాయి. తలవద్ద రెండు కొమ్ములుంటాయి (కో. 45).

నల్లజొర్రుసొర్ర: చూ. సొర్ర; సొరజాతి చేపలలో ఒకరకం (కో. 39),

నల్లజోర: చూ. సొర్ర: సొరజాతిచేప, నాలుగయిదడుగుల పొడవు, ఒక అడుగులవెడల్పు ఉంటుంది. తల వెడల్పు. నడుం వెడల్పు తోక సన్నం. మూడు రెక్కలుంటాయి. లేత నీలంరంగులో ఉంటుంది. పొట్ట, పొలుసు తెల్పురంగులో ఉంటుంది. పొట్టిమూతి. మాంసం గట్టి. వాతంచేప (కో. 39, 45).

నల్లచేకి: చూ. చేకి; నాలుగైదడుగులపొడవు, దాదాపు అంతేవెడల్పులో ఉంటుంది. నలుపురంగులోను, తెలుపురంగులోను ఉంటాయి. తోక సన్నగా, పొడవుగా ఉంటుంది. మాంసం మెత్తగా దూదివలె ఉంటుంది. మాంసం జీరలుగాఉంటుంది. రుచిగల చేప. వెన్నున ఒక ముల్లుంటుంది (కో. 38, 45).

నల్లతాబేలు: రూ. నల్లతాంబేలు; చూ. తాబేలు: నాలుగు కాళ్ళు, వీపుపైన డొప్పఉండి, కడుపుకింద నల్లగా ఉండే పెద్దరకం తాబేలు. చెరువులలో, గుంటలలో ఉంటుంది. తింటారు. రుచి ఎక్కువ (రా. 22).

నల్లతివ్వచుట్టు: చూ. తివ్వచుట్టు: తివ్వచుట్టులో ఇదొకరకం· నల్లగాఉంటుంది (కో. 45).

నల్లతీగకట్టు: 1. కొడమపుల్లలను కలుపుతూ 'నల్లతీగ' అనే అడవితీగెతో కట్టుకడతారు. (రా. 10) 2. ఊతను ఈ నల్లతీగతో కడతారు. ఇది అడవితీగ. గట్టిగాఉంటుంది. త్వరగా పాడైపోదు (రా. 10).

నల్లదేవి: ఒకరకం చేప. నోరుపెద్దది (కో. 50; రా. 3).

నల్లదోలు: ఒకరకం తాబేలు (తె. 41).

నల్లతాంబేలు: రూ. చూ. నల్లతాబేలు (కో. 3).

నల్లతొండ: ఒకరకం చేప. తల జానపొడవున ఉంటుంది. తోకచిన్నది. మూడు రెక్కలుంటాయి. నల్లగా ఉంటుంది (కో. 45).

నల్లనీటికాలువ: ఎండాకాలంలోని గాలువ నీరు (కో. 34).

నల్లనీరు: తేటనీరు (కో. 27, 42).

నల్లపాము: ఉ. నల్లపాం, నల్లబాం, నల్లబాము: ఒక బారనుంచి రెండు బారల దాకా పొడవుంటుంది. ఆకారంలో పామువలె ఉంటుంది. నల్లరంగు. నీటిలో ఉన్నంతకాలం పొడవు పెరుగుతుంది. నడుంనొప్పి ఉన్నవారు తింటే వాతం చేస్తుంది (కో. 15, 24, 39, 45, 53; రా. 2, 7, 26).

నల్లబురుగుడు కొయ్య: తిర్రిలో దీనిని వంచి, గుండుగా ఉపయోగిస్తారు. ఇది నల్లటికొయ్య. బాగుగా వంగుతుంది. విరుగదు (కో. 12).

నల్లబొంత: చూ. బొంతు, బొంతుజాతి చేప. సుమారు ఆరు అడుగుల పొడవు, చాలా వెడల్పుగా ఉండే ఈ చేప తెల్లగా ఉంటుంది. పొలుసుంటుంది. బొడ్డున చిన్న ముళ్ళపురి ఉంటుంది. దీని మాంసం మెత్తన. ఈ చేపను తింటేవాతం చేస్తుంది. నీళ్ళలోని రాళ్ళ సందుల్లో దొరుకుతాయి (కో. 45).

నల్లమట్ట: రూ. నల్లమొట్ట; పర్యా. సముద్రమట్ట; చూ. మట్ట: ఒకరకం మట్టజాతి చేప, నల్లగా చారలు కలిగి ఉంటుంది. కళ్ళలో పువ్వులుంటే దీని కంటి రాయిని గంధం తీసి కంటిలో పెడతారు. పువ్వులను కోస్తుంది. వాతానికి మంచిదికాదు (కో. 15, 46, 49).

నల్లమద్ది: పడవల నిర్మాణానికి వాడే ఒకరకం కొయ్య (కో. 4, 9).

నల్లమద్దికర్ర: పడవ చెక్కలకు వాడే గట్టిరకం కర్ర. చేవదేలి నల్లగా ఉంటుంది (కో. 47).

నల్లమయ్య: పర్యా. చూ. కాకిచేప: ఒకరకం చేప. బాలెంతలకు ఈ చేపలు వండిపెడితే పాలుపడతాయంటారు (కో. 20).

నల్లమాగ: చూ. మాగజాతిచేప. మూరెడు పొడవుంటుంది. నల్లగా ఉంటుంది (కో. 45).

నల్లమారమ్మోరు: ఈమె ఒక దేవత. ఊరమ్మోరు పండుగలో ఈ దేవతకు మచ్చలేని మేకపోతును బలిస్తారు (కో. 46).

నల్లమారి గులివింద: ఉ. నల్లమోరగులివింద; చూ. గులివింద. గులివిందజాతి చేప. మోర నల్లగా పొడవుగాను, చేప నాల్గు అడుగుల పొడవుగను కొద్ది వెడల్పుగను ఉంటుంది. నలుపురంగు. రెక్కలుండవు. పొలుసుంటుంది. వెన్నున ఒక ముల్లు ఉంటుంది. పక్కల చారలుంటాయి (కో. 39, 45).

నల్లముర్రుమొయ్య: చూ. మొయ్య. ఒక రకం మొయ్యజాతి చేప (కో. 47).

నల్లమేను: మూర పొడవుంటుంది. వెడల్పుంటుంది. పొట్టిమూతి. మట్టతోక. చేపమీద మచ్చలుండవు. వెడల్పైన పొలుసుంటుంది. నల్లగా, గుండ్రంగా ఉంటుంది (తె. 26, 28).

నల్లమొట్ట: రూ. చూ. నల్లమట్ట (తె. 16, 18).

నల్లమొరవ: ఇది బొమ్మిడాయి చేపలాగా ఉంటుంది. చేపరంగు నలుపు. మూడురెక్కలుంటాయి. మూతి కొద్దిగ పొడవు. తోక చిన్నది. రుచిగలచేప. పొల్సుండదు (కో. 39, 45).

నల్లముర్రుబొడ్డు: ఒక జాతిచేప. దీని శరీరమంతా ముళ్ళుంటాయి. రెక్కలుంటాయి. నల్లగా ఉంటుంది. దీని ముల్లు గుచ్చుకుంటే బాధ (కో. 45).

నల్లరంగు: పర్యా. చూ. తారు: పడవలకు వేసే నల్ల రంగు. పడవ చెక్కల ఖాళీలనుంచి నీరు రాకుండా ఉండేందుకు దీన్ని పూస్తారు (కో. 54).

నల్లరావ: రావజాతిచేప. చిటికెన వేలు లావున, నల్లగా పొడవుగా ఉంటుంది (కో. 24).

నల్లరెక్కలగున్నసొర: చూ. సొర: సొరజాతిచేప. దీని వెన్ను నలుపుగా ఉంటుంది (కో. 15).

నల్లరెక్కలరాజుసొర్ర: చూ. సొర్ర: సొరజాతిచేప (కో. 39).

నల్లరెక్కలసొర్ర: పర్యా. పిల్లికళ్ళసొర్ర; చూ. సొర్ర: సొరజాతిచేప. బారెడు పొడవుంటుంది. కొద్దివెడల్పు. మూడు రెక్కలు. చివరలు నల్లరంగులో ఉంటాయి. చేప తెల్లగా ఉంటుంది. వెన్నుపట్టెనలుపు, పొల్సుండదు, పళ్ళుంటాయి. దీని కళ్ళు పిల్లికళ్ళవలె ఉంటాయి (కో. 12, 38, 39, 44-47, 49).

నల్లరొయ్య: చూ. రొయ్య: మూరెడు పొడవుంటుంది. ఎర్రగా ఉంటుంది. కాళ్ళు, మీసాలు పొడవుగా ఉంటాయి. శరీరంపై కట్లుంటాయి. వెన్నుపొడవునా బొడిపెలుంటాయి (కో. 15, 42, 44, 45, 53, 54).

నల్లవాగర: వాగరజాతి చేప (తె. 41).

నల్లశిలువ: నల్లగా ఉంటుంది. పెద్దరెక్కలుంటాయి కాళ్ళుపొడుగు. ఏటిలోని చేపలను తినేపక్షి (కో.16).

నల్లసవ్వాకు: సన్నగా, నల్లగా, మూరెడు పొడవున ఉంటుంది. జానెడు మూతి ఉంటుంది. ఐదురెక్కలుంటాయి. రుచిగల మెత్తని మాంసం ఉంటుంది. చలికాలంలో దొరుకుతుంది (కో. 45).

నల్లసావడ: చూ. సావడ: నోరు సన్నగా, 1½" వెడల్పుగా, పొడవుగా ఉంటుంది. రంగునలు (కో. 15, 47, 49).

నల్లసొడికుడుం: ఒకరకం చేప (కో. 39).

నల్లసొర: చూ. సొర: సొర జాతి చేప (కో. 45).

నల్లల్ల: మెల్లమెల్లగ (రా. 35).

నల్లవల: పెద్దవలలో 200 కన్నులున్న భాగం (కో.46).

నల్లాయం: ఒక అడుగు వెడల్పు, మూరపొడవు ఉంటుంది. పొట్ట వెడల్పుగా ఉంటుంది. మూతి పొడవుగాను, చిన్నదిగాను ఉంటుంది. తోక వెడల్పుంటుంది. పొట్టుంటుంది (తె. 13).

నల్లాలు: పొద్దుకుంకటం (కో. 45).

నల్తివ్వ: చేపల ఎండ బెట్టేతీగ (కో. 49).

నల్లి: చూపుడు వేలు పరిమాణంలో ఉంటాయి. ఈ చేపలకు బొడ్డుదగ్గర చిన్నరెక్కలుంటాయి. రెండు రెక్కలు వేలు పొడవున ఉంటాయి. లేతనలుపు రంగుచేప. వెన్నున ముల్లుండదు (కో. 45, 53).

నల్లిముద్ద: బ. నల్లముద్దలు (కో. 4).

నవత: ఒకరకం చిన్నచేపలు (కో. 36; రా. 13).

నవలినాల్క: ఐదారంగుళాల వెడల్పున, ఎరుపు రంగులో ఉండే ఒకరకం చేప (కో. 24).

నవిలిపొజు: ఒకరకం చేప (కో. 46).

నవిలిఎలుక: ఈ చేప బద్దగా ఉంటుంది. పొట్ట తెలుపు, వెన్ను నలుపు రంగులలో ఉంటాయి. సముద్రంలో 25 బారల లోతు నీరున్నచోట్ల దొరుకుతుంది (కో. 45).

నసిమిసావడి: రూ. చూ. నడిపిసావడి (కో. 46).

నసుంబావాళ: మూరెడు పొడవుంటుంది. తెలుపు రంగులో ఉంటుంది (కో. 47).

నాగబరికవల: పర్యా. నూనెకవల: వీపునలుపు, పక్కలు తెలుపురంగు కలిగిన పొడవైన చేప. ఉడుతపైని చారలవలె దీని వీపుపైన చారలుంటాయి. గూబలదగ్గర మచ్చలుంటాయి. శీతాకాలంలో ఇవి అధికంగా దొరుకుతాయి (కో. 39).

నాగబుడదావ: చూ. చందవ. ఒకరకం చేప (కో. 49; రా. 9).

నాగమొయ్య: చూ. మొయ్య: సుమారు మూరెడు పొడవు, ఐదు అంగుళాల వెడల్పు ఉండే తెల్లరంగు మొయ్యజాతి చేప. మూతి కొంచెం పొడవుగా ఉంటుంది. తోక పంగచీలి ఉంటుంది (తె. 14).

నాగరం: ఒక ఆభరణం. జడలోపెట్టుకునే బంగారు చేమంతిబిళ్ళ (కో. 52).

నాగరం అమావాస: పర్యా. చూ. నాగులచవితి: ఆరోజు చలివిడి పిండివిసిరి బెల్లంకలిపిన నూగుల పిండిని చేసుకుంటారు. పుట్టలో పాలుపోస్తారు. పాయసం, పప్పుచారు వండుకుంటారు. పూజ చేస్తారు (రా. 29).

నాగలాలచెరువు: మార్కాపురం దగ్గరలోఉన్న ఒక చెరువు, చేపలు దొరికేది (రా. 36).

నాగలి: పర్యా. చూ. లంగరు: 1. చివర వంకరతిరిగి ఉండే ఇనుప పరికరం. ఇసుకలో ఈ భాగం కూరుకొనిఉంటుంది. పడవను నీటిలో నిలపటానికి పనికి వస్తుంది 2. కొయ్యతోకూడా దీన్ని చేస్తారు. సముద్రం మధ్యలో తెప్పను పూర్తిగా ఆపవలసి వచ్చినపుడు ఈ లంగరును నీళ్ళలో దించేస్తారు.

తెప్ప నిలబడుతుంది (కో. 49).

నాగవంశము: వాల్మీకి కులంలో ఇది ఒక వంశం. దీనిని నాగగోత్రం అంటారు (కో. 41).

నాగిరెడ్డికుంట: చేపలుండే ఒక పెద్ద కుంట (తె. 9).

నాగు: తెడ్డుతో తెప్పను నడపటం (కో. 39).

నాగుజోడు: ఆడవాళ్ళు చెవులకు ధరించే ఆభరణం. ఇవి ఇత్తడి, రాగి, బంగారాలతో చేయించు కుంటారు (కో. 45, 47).

నాగులకుంట: నంద్యాలలో ఒక చిన్న నీటి కుంట. దీనిని అక్కడి మహమ్మదీయులు అద్దెకుతీసుకుని చేపలు పడతారు (రా. 34).

నాగులచవితి: పర్యా. నాగారం అమావాస: ఆరోజు వీళ్ళు చలివిడి బెల్లంకలిపిన నూగులపిండి చేసు కుంటారు. పుట్టలలో పాలుపోస్తారు. పాయసం, పప్పువారు వండుకుంటారు. ఛెంకాయకొట్టి నాగు లకు పాలుపోస్తారు (రా. 18, 25, 27).

నాగుల మీరాసాయిబు: పడవను మొట్టమొదటి సారిగావాడే ముందు పూజించే దేవత. నాగుల పట్నంలో ఈ దేవాలయం ఉంది (కో. 4, 9, 22, 38).

నాగులచెరువు: చేపలుండే ఒక చెరువు. గద్వాల ప్రాంతంలోనిది (తె. 1).

నాగూస: రూ. నాగోసం: అనేంగూటిమీదఉన్న ఇనుప ముక్క. దీనికి తాడుకట్టి పడవను కదలకుండా కట్టి వేస్తారు (కో. 14, 38).

నాగెంజలు: మొయ్యలవలెఉండే చేపలు. మొయ్యల కంటే కొంచం పెద్దవి. తెలుపురంగులో ఉంటాయి (తె. 13).

నాగేంద్రం: తెల్ల బూజురంగులో ఉంటుందీ చేప. పైన పొలుసుంటుంది. ముల్లుంటుంది. పొడవుగా ఉంటుంది. పెద్ద మూతి (రా. 33).

నాగోసం: రూ. చూ. నాగూస (కో. 38).

నాచు: నీటిలో నల్లగాపెరిగే ఈ నాచు కొన్నిచేపలకు ఆహారంకూడా. చేపలు దీనిలో గుడ్లు పెడతాయి (కో. 4, 33, 34, 40, 45, 52; తె. 8, 12, 29).

నాటు: పుట్టు చేపలనుతెచ్చి చెరువులో పోయటం (తె. 15, 23, 38).

నాటుగాలం: నీటిలో వరుసగా ఈ గాలాలను నాటు తారు. వీటి తాళ్ళు నీటిలో ఉంటాయి (రా. 4).

నాటుజెల్ల: చూ. జెల్ల: జెల్లజాతిచేప. జానెడు పొడ వుంటుంది. జగ్గలవంటి రెండు ముళ్ళుంటాయి. వెన్నుముల్లు, మీసాలూ ఉంటాయి. చిన్న కత్తెర తోకుంటుంది. తెలుపురంగు చేప (తె. 9).

నాటుతొరపనం: చూ. బరమ; పడవచెక్కలకు, చీలలువేసేందుకు రంధ్రాలుచేసే పరికరం (కో. 37).

నాటుబొంగు: చేపలపట్టే తడికను నీటిలోకట్టేందుకు ఉపయోగించే వెదురుబొంగు (రా. 32).

నాట్లు: పర్యా. ముళ్ళు: కొడమపుల్లలు విడిపోకుండా వేసిన దారపుకట్లు. వీటినే ముడులు (ముళ్ళు) అంటారు (రా. 31).

నాడుగుండు: అధికంగా ఉండటం (తె. 38).

నానబెట్టు: నూలును గంజిలో ఒకరోజు తడిపిఉంచ టాన్ని నానబెట్టటం అంటారు (కో. 24).

నాను: ఆడవాళ్ళు మెడలోధరించే ఆభరణం (కో. 42).

నానుకోల: రూ. చూ. నానువల (తె. 6).

నానుజోడె: స్త్రీలు, పురుషులు (జాలరులు) చెవులకు ధరించే పోగులు (కో. 39).

నానుతాడు: పక్కకు 15 మందిచొప్పున మొత్తం 30 మంది ఉంటారు (కో. 49).

నానుబారు: రూ. చూ. నానుబోర (కో. 22).

నానుబోర: రూ. నానుబారు: 1. చేప వెన్నుపూస 2. పొట్టకు పైభాగం (కో. 35, 39).

నానువల: ఉ. నానోల; రూ. నానుకోల: విసురు వలల జాతివల. అన్నింటికంటె పెద్ద కళ్ళుగల వల. దీనికన్ను ½ అంగుళం పరిమాణంలో ఉంటుంది. బొమ్మెలు, క్రొరమట్టలు, పెద్దచేపలు, కుంచెమార్పు, ఇంగిలీకం మొదలైన చేపలు పడ తాయి (తె. 3, 30, 33).

నాపవల: రూ. చూ. నాపుడువల (కో. 15).

నాపు: వలను నీటిలోవేసి గట్టుకు రెండువైపుల మను ష్యులు నిలబడి వలను లాగటం (కో. 24).

నాపుకొంటూ: వలను నెట్టుకుంటూ (రా. 13).

నాపుడువల: ఉ. నాపడోల; రూ. నాపవల; ఈ వల పొడవుగా ఉంటుంది. 20 నెంబరు నూలుతోచేస్తారు. కన్ను ఒక అంగుళంపట్టే పరిమాణంలో ఉంటుంది. పొడవు పదిబారలదాకా ఉంటుంది. పై తాటికి బెండ్లు, కిందితాటికి మట్టిపూసలు కడతారు. లోతు నీళ్ళలో అడుగునుంచి వేస్తారు వల. ఒడ్డున కర్రనుపాతి వల కర్రకుకట్టి నీళ్ళలో వల వేస్తారు. లేదా ఒక మనిషి నీటిలో నిలబడి వలను పట్టుకుంటాడు. రెండో మనిషి వల జరుపుకుంటూ పోతాడు. ఇట్లా చేపలు పడతారు (కో. 17, 21, 43, రా. 18).

నాపవల: రూ. చూ. నాపుడువల (రా. 18).

నాభితాడు: బ. నాభితాళ్ళు: విసురొలలో పైపైపు

వేలికిచుట్టుకొని వలను నీటిలోనికివిసిరే నూలుతాడు (కో. 14, 16; రా. 7).

నామతీర్థం: పర్యా. నామదారి. ఎవరైనా చనిపోతే శవంచుట్టూకూర్చొని మాంసం వండుకుతిని శవాన్ని తీసుకపోతారు. ఇది బెస్తకులంవాళ్ళ ఆచారం (రా. 21).

నామదారి: బ. నామదార్లు (రా. 21); పర్యా. చూ. నామతీర్థం (రా. 25) ఎవరైనా చనిపోతే ఆ శవం చుట్టూకూర్చొని మాంసం వండుకుతిని ఆతర్వాత శవం తీసుకపోతారు. ఇది బెస్తకులంవాళ్ళ ఆచారం (రా. 21, 25).

నామరివంజరం: ఉ. నామరవంజిరం; రూ. నేమరి వంజరం. మూరెడుపొడవున ఉంటుంది. కింద, పైన నల్లచుక్కలుంటాయి. చేప తెలుపురంగులో ఉంటుంది. పొట్టి తోక. 3 రెక్కలుంటాయి. పొలుసుండదు (కో. 45).

నామాలకీళావ: కీళావజాతి చేప. తెల్లటి ఈ చేప శరీరంమీద ముళ్ళెక్కువగా ఉంటాయి. చిన్న మూతి. వెన్నుమీద మూడువరుసల గీతలుంటాయి. వీటినే నామాలంటారు (కో. 45).

నామాలగులివింద: ఉ. నామాలు గులివింద; చూ. గులివింద: గులివిందజాతి చేప. దీని వెన్నుపక్కల రెండువైపుల 3 బారలు ఉంటాయి. పచ్చగా, ఎర్రగా ఉంటుంది. జానెడు పొడవు. మూతి చిన్నది. పొలుసుంటుంది. దీనిపై ఉన్న బారలవల్ల దీనికి నామాల గులివింద అనిపేరు (కో. 38, 39, 44-46, 49).

నామావజెల్ల: రెండు అంగుళాల పొడవుండే జెల్లజాతి చేప. నడుమ చారలుంటాయి. సన్నగా ఉంటుంది. పొట్టుండదు (తె. 16).

నామాలనెత్తలి: చూ. నెత్తళ్ళు: నెత్తళ్ళజాతి చేప. వెన్నుపైన నామాలుంటాయి. తెలుపురంగు చేప (కో. 38).

నామాల బొంతు: చూ. బొంతు: బొంతుజాతికి చెందిన ఒకరకం చేప (కో. 45).

నామాలసొర్ర: పర్యా. యావాసొర్ర: సొరజాతి చేప. మచ్చలుంటాయి. తల లావు (కో. 1, 12).

నామాలు చేప: ఒక రకం నామాలుగల చేప (కో. 38).

నాయనికుంతం: మొసలివంటి మూతి. పొడవుగా వుంటుంది. మూతి గట్టిగా ఉంటుంది. పొలుసుండదు. తెలుపు, ఎరుపు రంగుల్లో ఉంటుంది (తె. 23, 25).

నాయనికొడదం: ముట్టె అంగుళమున్నర పొడవున మొసలిమూతివలె ఉంటుంది. తలనుంచి చివరివరకు ఒకటే ముల్లు. దాదాపు అడుగు పొడవుంటుంది. ఎరుపు, లేతఆకు పచ్చరంగులలో ఉంటుంది. నోటి పొడవునా లోపల ముల్లు ఉంటుంది (తె. 26, 37).

నాయనవాళ్ళు: కదిరి ప్రాంతంలో చేపలుపట్టే ఒక జాతి (రా. 21).

నాయరువారం: ఆదివారం (కో. 7).

నాయికట్ట: ఇరగాల మడి తర్వాత భాగం. అంటే బోను అనేదానికి కట్టిన పెద్దబెండు.

నాయుడు: కులపెద్ద (కో. 42).

నారకట్లు: 1. ఊతపుల్లలు ఊడిపోకుండా బిగించిన కట్లు. ఇది ఆరెచెట్టునార (రా. 35). 2. గూడ చాపకు కట్టేకట్లు (రా. 34).

నారజెల్ల: ఉ. నారజల్ల, నారజెల్లా, నారిజెల్ల, నార్జెల్ల; పర్యా. సున్నపు జెల్ల; చూ. జెల్ల: ఏడెనిమిదంగుళాల పొడవుండి, మూతికి రెండుముళ్ళు, చెంపలకు రెండు ముళ్ళు కలిగిఉంటుంది. ముళ్ళు మాత్రం రంపంలాగుంటాయి. వెన్నున ఒక ముల్లుంటుంది. పొలుసుండదు. మూతి కొంచెం పొడవుగా, సన్నగా వుంటుంది. రెండు మీసాలుంటాయి. మట్టతోక. తెలుపు, నలుపు రంగులలో ఉంటాయి. రెక్కలుంటాయి. తలవెనుక రెండు, వెన్నుపైన ఒక రెక్క, తోకకు ఒక రెక్క ఉంటాయి. పైన నలుపు, కింద తెలుపు రంగులో ఉంటుంది. సన్నని గీతలు పక్కలనుంచి పొట్టభాగందాకా ఉంటాయి (కో. 4, 8, 9, 22, 34, 39, 51, 54; తె. 6, 11, 13, 23, 25, 30, 38, 41; రా. 12, 25, 27).

నారతాడు: బ. నారతాళ్ళు; పెద్దాలలో కట్టినతాడు. ఈ తాడు కట్టి వల లాగుతారు. తాటినారతో చేస్తారు (కో. 18, 47; తె. 36).

నారదారం: గాలానికి కట్టిన గాలపుతాడు (తె. 9).

నారపక్కి: మూతి సూదిగా, తోక పొట్టిగా వేలెడు పొడవున తెల్లగా ఉండే పక్కిజాతి చేప (రా. 18).

నారబొమ్మిడాయి: చూ. బొమ్మిడాయి: బొమ్మిడాయి జాతికి చెందిన చేప (కో. 29).

నాల్: గాలంలో సూదిగా మొనదేలిన భాగాలు (తె. 12).

నాలి: చిన్న కాలువ (కో. 24).

నాలిక: 1. గాలంముల్లు చివరిభాగం. కోసుగా, పదునుగా ఉంటుంది. దీనికే ఎరను గుచ్చుతారు (రా. 31). 2. దొబ్బుడాల తోకపైభాగాన వలకు

తోకకు వేసిన అతుకు (కో. 38).

నాలుక: బ. నాలుకలు; ఉ. నాలిక: వీటి శరీరాకృతి నాలుకను పోలిఉంటుంది. శరీరం పల్చగా ఉండి రెండు కళ్ళు ఒకేవైపున ఉంటాయి. చేప ఒకభాగం ఎప్పుడూ నేలపైననూ, ఒక భాగం ఎప్పుడూ ఆకాశంవైపుకూ ఉంటుంది. పైభాగం రంగుకలిగి, రెండు కళ్ళు ఉంటాయి. పైభాగాన రెండు, మూడు పక్కగీతలుంటాయి. కిందిభాగాన ఒక పక్కగీతుంటుంది. తోక రెక్క కొన్నిటికి విడిగా ఉంటుంది. కొన్నిటికి వీపురెక్క, గుదంరెక్క, శరీరానికి రెండువైపులా తలనుంచి తోకదాకా ఉండి, తోకరెక్కతో కలసిపోతాయి. రెండు దౌడలు సమంగా పెరుగుతాయి. కొన్నిటికి దౌడకిందిభాగం కొంచెం పొడవు పెరుగుతుంది. సాధారణంగా సముద్రమట్టాన ఉండి, కొన్ని నెలలలో మాత్రం సముద్రంపైకి వచ్చి ఈదుతుంది. కొన్నిటికి పొలుసులు ఉంటాయి. ఈ చేపలు ఏకకణవృక్షాలని, సముద్రంలో తేలే చిన్నకణజీవులను తింటాయి. ఈ చేపలు పుట్టినవుడు మరొకవిధంగా ఉంటాయి. గుడ్డు నుంచి పిల్లవచ్చినపుడు తక్కిన చేపలవలె కనులు రెండువైపులా ఉంటాయి. రెక్కలు తక్కిన చేపల వలెనే ఉంటాయి. బాగా ఈదగలవు. కాని అవి పెద్దవయేటప్పటికి ఈ చేపపిల్లలు నేలపై ఒకవైపున అంటే కుడివైపునగాని, ఎడమవైపునగాని పడు కొనుట ప్రారంభిస్తాయి. మూతికూడా ఒకవైపుకు తోయబడి ఉంటుంది. కిందివైపున ఉన్న కుడిభాగం రంగుపోతుంది. శరీరం పక్కలు అదుమబడి ఉంటాయి (కో. 16).

నాలుగుకోళ్లు: పర్యా. చూ. నాలుగుచుక్కలు: నాలుగు దిక్కుల ఉండే నాలుగు పెద్దనక్షత్రాలు. నాలుగు చుక్కలను నాలుగు జాములకింద జమకడతారు (కో. 22; రా. 33).

నాలుగుచుక్కలు: పర్యా. నాలుగుకోళ్ళు: నాలుగు దిక్కుల ఉండే నాల్గు పెద్దనక్షత్రాలు. నాలుగు చుక్కలను నాలుగుజాములకింద జమకడతారు. వీటిని బట్టి వేటకువెళ్ళి తిరిగి వస్తారు (కో. 34).

నాలుగుపెచ్చులు: పన్నెండు పెచ్చుల తర్వాత పల్చనొల భాగం (రా. 3).

నాలుగేళ్ళాయంవల: నాలుగేళ్ళు దూరేంత కన్ను పరిమాణంగల వల. ఇది కండెలొల జాతివల (రా. 27).

నాలుగేళ్ళాస్తివల: నాలుగేళ్ళు దూరేటంత కన్ను ఉంటుంది. అందుకనే దీనిని నాలుగేళ్ళాస్తి అంటారు (రా. 9, 22, 24).

నాలుగో నెంబరుగాలం: దీనితో సేమర్లు, కచ్చిళ్ళు పడతారు (కో. 45).

నాల్గాసులకొడిమె: నాలుగు ఆసులున్న కొడిమెను నాల్గాసుల కొడిమె అంటారు (రా. 28).

నాల్గాసులమావు: వెదురు పుల్లలతో తయారుచేస్తారు. దీనికి నాల్గు ఆసులుంటాయి. పారేనీళ్ళకు అడ్డంగా పెట్టిచేపలు పడతారు (తె. 49).

నాల్గుచుట్లవల: పర్యా. నాల్గువరుసలవల: విసురువలల జాతికి చెందిన వల. పెద్దచేపలు పడతాయి. దీనిని నాల్గొరుసలవల అంటారు (కో. 18).

నాల్గుజానల కొడిమె: దీనికి ఆసులుంటాయి. అడ్డంగా ఉంటుంది. కాబట్టి అడ్డకొడిమె అంటారు (రా. 35).

నాల్గుబట్టల్: అన్కొల, సన్నపొల, ఎత్తొలల్లో మూడిర్వెచ్చుల తర్వాత చుట్టు. పైన 60 + 60 కన్నులు, కింద 90 + 90 కన్నులూ ఉంటాయి (తె. 19–21).

నాల్గుమాల్గలు: ఉ. నాల్గుమాల్గు, నాల్గుమాల్లు: విసురొలలో ఒక భాగం. అన్కొల, ఎదర్లొల, చిన్నర్లొల, పెద్దొలల్లో మూడుమాల్గుల తరువాత చుట్టు. ఒక మాల్గ = 30 పెచ్చులు. అంటే ముప్పదులు 240 నుంచి 960 దాకా కళ్ళుంటాయి (తె. 24–27; రా. 36).

నాల్గుముప్పెచ్చులు: ఉ. నాల్గుముప్పెచ్చుల్: సన్నపొల, ఎదర్లొల, పల్చటొల, అనుకొల, అర్లొల, ఉత్తొలల్లో మూడిర్వైపెచ్చుల తరువాతచుట్టు. బెత్తలోకళ్ళుకట్టి, ఒక్కపెచ్చు వేసి, ఆరు కళ్ళమీద 10 పెచ్చులు కడతారు. దీనికి పది కచ్చులు కడతారు. మరలా బెత్తలో 3 కళ్ళు అల్లి, 7 కళ్ళమీద పెచ్చు లేస్తారు. పదిపెచ్చులు కడతారు. మరలా బెత్తలో 4 కళ్ళు అల్లి ఒక్క పెచ్చువేస్తారు. మరలా 8 కళ్ళ కొక పెచ్చు. ఇదే పది పెచ్చులుంటాయి. మొత్తం 30 కచ్చులు. పైన 60 + 60, కింద 90 + 90 కళ్ళు ఉంటాయి (తె. 18).

నాల్గెచ్చులు: విసురొలలో 64 కన్నులుగల భాగం. దీనినే నాల్గెచ్చు అంటారు (తె. 1).

నాల్గేలచ్చు: అచ్చు అంటే కన్ను. నాల్గేల అచ్చు అంటే నాలుగు వేళ్ళ పరిమాణంగల కన్ను (తె. 4).

నాల్గొరసలవల: నాల్గుచుట్లొలకు మారుపేరు (కో. 18).

నాల్గోనెంబరుగాలం: పర్యా. చూ. జానితాడు: దాదాపు 800 బారల పొడవు కలిగిన 4 నుంచి 5 వందల

దాకా గాలాలు కట్టబడే పెద్దతాడు. నూలుతో ముప్పురిన సన్ననా వేస్తారు. గాలాల కమ్మలనన్నింటిని కలిపి ఈ తాటితో కట్టకడతారు. ఈ తాటికి కట్టబడిన గాలాలు నీటిలో వదలి చేపలు పడతారు. దీనికి బిగువు కోసం తుమ్మరంగు వేయటంవల్ల నల్లగా ఉంటుంది (కో. 23).

నావ: చిన్నరకం పడవ. సాధారణంగా టేకు చెక్కతో తయారుచేస్తారు. కాలువలను దాటటానికి, చేపలను వేటాడటానికి ఉపయోగిస్తారు (కో. 17, 26, 31 32, 35); (చూ. చి. 93).

నావకట్టేకర్ర: పడవను కదలకుండా తాడుతో కట్టటానికి ఒడ్డున పాతిన కర్ర (కో. 14).

నావకట్టేతాడు: నావను దరి దగ్గర ఉంచి నీటిప్రవాహానికి కొట్టుకొని పోకుండా ఉండేందుకు కట్టేకొబ్బరి తాడు (కో. 24).

నావాలకరిపి: జానెడు పొడుగుంటుంది. బెత్తెడు వెడల్పుంటుంది. చిన్ననోరు. ఆకుపచ్చ రంగులో ఉంటుంది. పొట్టితోక, పొట్టిమూతి. మాంసం గట్టి (కో. 39, 45; రా. 7).

నావాలగణుము: వలలకు, గాలానికి పడని పెద్దచేప. (కో. 39; రా. 7).

నావాలసోర: రూ. చూ. నామాలసొర్ర (కో. 39).

నావికులు: పర్యా. నాయకులు: నావలను నడిపేవారు (కో. 22).

నాసిసుక: సన్నగా ఉన్న ఇసుక (కో. 39).

నాచుబడేమట్ట: సుమారు మూరెడుపొడవున కొన్ని నల్లగా, మరికొన్ని నల్లరంగులో ఉంటాయి. పెద్ద నోరు. వెడల్పుగా ఉంటుంది. పొలుసుంటుంది. మూడు రెక్కలుంటాయి. తోక సన్నగాఉంటుంది. పళ్ళు పొడవుగా పాములాగా ఉంటాయి. దీని మాంసం మెత్తగా ఉంటుంది (కో. 39, 45).

నాచుపొరవ: ఉ. నాచుపురవ, నాసుపొరవ, నాసుపురవ, చూ. పొరవ: పొరవజాతి చేపలలో ఒక రకం (కో. 39).

నిజకత్తెర: కృత్తికానక్షత్ర ప్రవేశం. ఎండలు తీవ్రమవుతాయి. గాలిదుమారాలు లేస్తాయి. కొంప గోళ్ళు లేచిపోతాయి. అందుకే నిజకత్తెర అంటే భయమంటారు జాలరులు (తె. 38).

నిట్టాళ్ళు: మావులోపల అడ్డంగా రెండుపక్కలకు తన్నిపట్టిఉండేవి. ఇవి 3 వెదురుబద్దలు (కో. 21).

నిడిగోల: 'తోపెడ'లో నిలువుగావేసిన కట్టెలలో పొడుగుకట్టె, దీని చివరిభాగం పొడవుగాఉంటుంది. వలను ఉపయోగించేసమయంలో ఇక్కడ పట్టుకుంటారు (తె. 6).

నిడితాడు: రూ. చూ. నిలుతాడు (రా. 24, 25).

నిడుకొడిమె: కొడి ఎత్తుగాఉంటుంది. ఒకటే ఆసుంటుంది (రా. 36).

నిడుతాడు: రూ. చూ. నిలువుతాడు (కో. 13; తె. 3-8, 11, 22-25; రా. 21).

నిడువుతాడు: రూ. చూ. నిలువుతాడు (తె. 36).

నిడువుకట్టె: తోపెలలో నిలువుకర్రలలో పొడుగాటిది (తె. 30).

నిడ్డాడు: రూ. చూ. నిలువుతాడు (తె. 24).

నిండు బొటనవేలువల: పెద్దొలజాతి వల. బొటనవేలు పూర్తిగా దూరేటంత కన్నుపరిమాణంగల వల (రా. 7).

నిదురపొద్దు: అర్ధరాత్రి 12 గంటలనుంచి తెల్లవారుఝాము 3 గంటలదాకాగల సమయం (తె. 26).

నిదుర వేళ: రాత్రి 10-11 గంటలసమయం (తె. 19).

నిద్రగన్నేరు: వృక్షవిశేషం. దీనిచెక్క పసుపువర్ణంలోఉండి, తేలికగా ఉంటుంది. నావల నిర్మాణానికి ఉపయోగిస్తుంది (కో. 14).

నిద్రగాలం: పర్యా. చూ. పరుపుతాడు గాలం: ఇదొక గాలం. ఒక తాడుకు రెండుబారలకు ఒక గాలం చొప్పున కడతారు. 10 నుంచి 20 గాలాలదాకా కడతారు. దీనికిపైన ఒక బోజా(బెండు) తేలేందుకు కడతారు. గాలం మునగకుండా దోనెమీదవెళ్ళి పరుపుతాడుకు ఎర్రపురుగులు బోయాకట్టి వదిలి వేస్తారు. బోయాతాడుకు రాయి, తేలటానికి బెండ్లు కడతారు. దానిని రాయికి కడతారు. సాయంత్రం దీనిని నీటిలోవేసి, తెల్లవారుజామున తీసుకుంటారు (తె. 41).

నిద్రమానుకర్ర: ఈ కొయ్య తెప్పలకు వాడుతారు (కో. 45).

నిమిటీబిళ్ళ: నూలు పురిబెట్టటానికి కదురుబిళ్ళను వాడుతారు. ఇది కదురుకిందఉంటుంది. దీనిని రాతితో గానీ, రాచిప్పతోగానీ తయారుచేస్తారు (తె. 38,41).

నిమ్ములు: పడవ చెక్కలను నరికేమేకులు. రెండు వైపులాసన్నగా, మధ్యలావుగా ఉంటాయి (కో.37).

నిరితాడు: రూ. చూ. నిలుపుతాడు (తె. 26, 28, 29).

నిరుతాడు: రూ. చూ. నిలుపుతాడు (తె. 34).

నిర్డాడు: రూ. చూ. నిలువుతాడు (తె. 17).

నిలుగోల: 1. తోపెలలో చాలా పొడవుగా ఉన్నకర్ర. తొక్కుడు తోపెలలో చేతికంటె ఎక్కువ పొడ

వుంటుంది. రొయ్యలతోపెలలో బారెడు పొడవుంటుంది (తె. 9).

నిలుతాడు: రూ. చూ. నిలువుతాడు (తె. 23, 34).

నిలువు: నీళ్ళలో రెండుగజాల లోతు (రా. 14).

నిలువుకట్టె: తోపెలలోని పైకర్రలు (తె. 10, 32).

నిలువుకొడిమె: కొడిమెలలో ఇదొకరకం (రా. 35).

నిలువుకొయ్య: పడవ వెనుకభాగంలో పడవకు అతికి ఉండే కొయ్య. దీనికి చుక్కానిని బంధిస్తారు (కో. 5).

నిలువుకోల: తోపెలలోని పొడుగాటి కర్ర. 4 అడుగుల పొడవుంటుంది (తె. 12).

నిలువుతాడు: రూ. నిడుతాడు, నిడుదాడు, నిడువుతాడు, నిర్దాడు, నిరిదాడు, నిరుదాడు, నిలుతాడు, నిల్దాడు: వల పొడవుగా ఉండే నూలుతాడు. ఈ తాడును లాగితే వల ముడుచుకుంటుంది. వలలో పడిన చేపలు తప్పించుకొని పోకుండా ఈ తాళ్ళు ఉపయోగపడతాయి. 20 నెంబరు నూలు 8 నుంచి 16 పోగులదాకా కలిపి పురిపెట్టి తాడుగా వేస్తారు. వలలో 10 నుంచి 20 దాకా ఈ తాళ్లుంటాయి. అన్కాల, ఎదర్వాల, సన్నపోల, చిన్నర్వాల, పెద్దవల, పల్చటొాల, అనుకొల, అర్వాల, దొడ్కాల, మొట్టొల మొదలైన వలలలో ఈ తాళ్లు ఉంటాయి (కో. 13; తె. 3–12, 14, 15, 17–31, 35, 36; రా. 12, 21–25, 27, 35, 36).

నిలువుపారవ: ఉ. నిలువుపురవ; చూ. పొరవ: పొరవ జాతి చేప (కో. 49).

నిషాని: గుర్తు. గూడపైన తాటికికట్టిన తుంగగడ్డి. ఇది నీటిపై తేలుతుంది. దీనినిబట్టికూడా ఉనికి తెలుస్తుంది (తె. 6).

నీటిఅజ్జ: నీటి తెములును బట్టి చెబుతారు. నీటిలో ఒక కెరటం (కో. 34).

నీటికిపాము: బ. నీటికిపాములు: చేపలకెరగా వాడేవి. వానపాములవలె ఉంటాయి (కో. 20).

నీటిపురుగు: నీటిలో తిరుగాడే పురుగు. ఒకరకం చేపల ఆహారం (కో. 35).

నీటికాకి: రూ. నీరుకాకి; పర్యా. దవళకాకి: చేపలు తినేపక్షి. కాకిలాగా నల్లగా ఉండి, ఎగిరేశక్తి కలిగి ఉంటుంది. కాకికంటె కొంచెం పెద్దగా ఉంటుంది. మూతి పొడుగు, రంగునలుపు. నీటిలో ఒకచోట మునిగి మరొకచోట తేలుతుంది. ఎంత సమయమైనా నీటిలో దాగుంటుంది. చేపకోసం నీళ్ళలో మునిగి వెతికి పట్టుకుంటుంది (తె. 33, 35).

ముక్కు, కాళ్ళు, కళ్ళు కొద్దిగా ఎరుపు. మెడ పొడుగు, బాతును పోలిఉంటుంది. పాపెరలను తింటుంది. చేపలు నీటిలో తేలితే ముక్కుతో పొడిచి తింటుంది. ఇవి పొగరు (ఏరు, సముద్రం కలిసే చోటు)ను కాచుకొని ఉంటాయి (కో. 4, 6, 9, 24, 42; తె. 5, 6, 8; రా. 36).

నీటికుక్క: రూ. నీరుకుక్క; పర్యా. నీరుసిల్లి, సిరి: చేపలను తినే జంతువు. ఊరకుక్కలాగే ఉంటుంది. పొట్టిగా, నల్లగా, నడుంసన్నగా తోకపొడవుగా ఉంటుంది. నక్కమూతివలె ఉంటుంది. ముఖంమీద ఎర్రటి మచ్చ ఉంటుంది. కోరలు పొడవుగా, గోళ్ళు నల్లగా, పెద్దగా ఉంటాయి. శరీరమంతా బొచ్చు ఉంటుంది (కో. 19). కొన్ని తెల్లగా, కొన్నిపుల్ల (లేతఎరుపు)గా ఉంటాయి. మనుష్యుల అలికిడి వినబడితే మూతి బయటకు పెట్టినీటిలో దాగి ఉంటుంది. బయట రాళ్ళసందుల్లో, పగుళ్ళమధ్యలో కూడా దాగి ఉంటుంది; దీని చర్మం తీసి అమ్ముకుంటారు. దీని బొచ్చు సాంబ్రాణి, ఆకులు కలిపి జబ్బుచేసిన పశువులకు పొగవేస్తారు (కో. 18; తె. 32; రా. 28, 35).

నీటికోడి: రూ. నీరుకోడి; పర్యా. బుడ్డకోళ్ళు: చేపల తినేపక్షి. బాతులాగా ఉంటుంది. నలుపు, ఎరుపు రంగులలో ఉంటాయి. కొన్ని ముదురునీలం, ఎరుపు కలిసిన రంగులలో ఎత్తుగా ఉంటాయి. మెడ, ముక్కుపొడవుగా ఉంటాయి. మూతి తెల్లగా ఉంటుంది. కోళ్ళ కంటె చిన్నవిగా నీటిపట్టున ఉంటాయి. నీళ్ళలో బుడకొడుతూ నీటిలో తిరుగాడుతూ చేపల్నిపట్టి తింటుంది (కో. 19).

నీటిపాము: ఉ. నీటిపాం, నీటిపావు; పర్యా. తట్టపాము, నీటికొయ్య, నీరుపాము: పెద్దనోరు, పొడవైనతోక కలిగి నల్లని కట్లుకలిగి, తెలుపు, నలుపు, పసుపు రంగులలో ఉండే ఒకరకం నీటిపాము చేపలను పట్టేటప్పుడు వలతోపాటు వస్తుంది. తినరు (తె. 22, 30).

నీటిపిల్లి: రూ; చూ. నీరుపిల్లి (కో. 34, 42).

నీటిబాతు: రూ. నీరుబాతు; పర్యా. బుడి బుంగలం, బులుపిచ్చికి, సులవబాతు: చేపలు తినే పక్షి. చిన్నపిట్ట. కాళ్ళు, ముక్కు ఎర్రగా ఉంటాయి. మూతి, కాళ్ళు బాతును పోలి వుంటాయి. కొన్ని ఎర్రగా, కొన్ని తెల్లగా, కొన్ని నల్లగా ఉంటాయి. ఎక్కువగా తెల్లగానే ఉంటాయి. రెక్కలసాయంతో ఎగిరిపోతుంటాయి. నీళ్ళలో ఒకచోట మునిగి మరొక

చోట తేలుతుంది. అందుకే వీటిని నీటిబాతులన్నారు. ఎక్కువగా నీటిలోనే ఉంటాయి. తలపొడుగు (రా. 33, 36).

నీటిబిల్లి: రూ. చూ. నీటిపిల్లి (తె. 6).

నీటిబుడ్డకోడి: రూ. నీరుబుడ్డకోడి; పర్యా. చూ. బుడ్డకోడి: చేపలు తినే పక్షి. బాతులాగా ఉంటాయి. నలుపు, ఎరుపు, తెలుపురంగులలో ఉంటాయి. కొన్ని ముదురునీలం, ఎరుపు కలసిన రంగులో ఉంటాయి. మెడ, ముక్కు పొడవుగా ఉంటాయి. మూతిఎర్రగా ఉంటుంది. కోళ్ళ కంటె చిన్నవిగా, నీటిపట్టున ఉంటాయి. నీళ్ళలో బుడకొడుతూ నీటిలో తిరుగాడుతూ చేపల్నిపట్టి తింటుంది (తె. 1; రా, 31, 33).

నీటిమనిషి: కాళ్ళు, చేతులను కలిగి మూరెడు పొడవున మనిషి ఆకారంలో నాచును పట్టి ఉంటుంది (కో.34).

నీడచేప: దుమ్ముకు మెత్తగా ఉంటుందీ చేప. మూతి సూదివలె ఉంటుంది. నీడలలో ఎక్కువగా లభిస్తుంది (కో. 44).

నీడవల: నూలుతో అల్లుతారు. పదిమంది మనుష్యులు తెప్పలమీద వెళ్ళి దీనినుపయోగించి చేపలు పడతారు. దీనిని పదిమంది భాగాలు వేసుకుని వల అల్లుతారు. వల మొత్తం ఖరీదు రూ. 1500-లు ఉంటుంది. భాగానికి కొంత డబ్బు వేసుకొని దీనిని తయారు చేస్తారు (కో. 1).

నీరయిపోవు: చెరువులలో నీరు ఎండిపోవటం (తె. 8).

నీటిగిట్టిపాము: సన్ననిమూతి, పొడుగాటి సన్నని తోకకలిగి అనేక రంగులలో తాచుపామును పోలి ఉండే ఒకరకంపాము. నీటిలో ఉంటుంది (రా. 7).

నీరుకట్టు: వలతోపాటువచ్చే ఒకరకం నీటిపాము (తె. 14).

నీరుకలివింద: చిన్నదిగా నల్లగాఉండే ఈ చేప కళ్లు పెద్దవిగా ఉంటాయి. దీని టెంకె తెలుపు (కో. 39).

నీరుకాయలు: ఒకరకం చేపల ఆహారం (రా. 35).

నీరుకుట్టిపాము: రూ. చూ. నీరుగుట్టిపాము (రా.18).

నీరుకొక్కు: రూ. నీరుగొక్కు: నాలుగుకాళ్ళను, పొడుగాటి తోకనుకల్గి పందికొక్కు ఆకారంలో నల్లగాఉండే ఒకరకం నీటి జంతువు. చేపలు దీని ఆహారం. వలలనుకూడా చింపుతుంది (రా. 21).

నీరుకోడి: రూ. చూ. నీటికోడి (రా. 28, 34).

నీరుకోళ్ళు: రూ. చూ. నీటికోడి (రా. 28).

నీరుగుంజకపోవు: నీరు తగ్గిపోవటం (తె. 5).

నీరుగుట్టిపాము: రూ. నీరుకుట్టిపాము; పర్యా. నీరుగుట్టి పురుగు: సూదిలాగా కోసుగాఉండే చిన్నమూతి, పొడవైన సన్ననితోకకలిగి సుమారు గజం పొడవున పసుపు, ఎరుపురంగులలో నీళ్ళలోఉండే ఒకరకం పాము. చిన్న కప్పలు, చేపలు, పురుగులు దీని ఆహారం (రా. 11, 13, 14, 18, 19, 21, 25, 27).

నీరుగొక్కు: రూ. చూ. నీరుకొక్కు (రా. 24).

నీరుజిమ్మి: గోదావరిలోఉండే ఒకవిధమైన గడ్డి (తె. 41).

నీరుతాబేలు: ఉ. నీరుతాబేలు, నీటి తాబేలు; రూ. నీటి తాబేలు: నాలుగు కాళ్ళు, ఎర్రని గట్టిపొణికనుకల్గి పైభాగం నల్లగా, కిందిభాగం తెల్లగాఉండే ఒక రకం తాబేలు. శరీరం పైభాగాన బొప్పిఉంటుంది, తింటారు (రా. 18, 24, 27).

నీరుతాబేలి: రూ. చూ. నీరుతాబేలు (రా. 24).

నీరుదగ్గరవు: నీరు తగ్గిపోవటం (తె. 4).

నీరు ఒల్లేసింది: సముద్రకెరటంతో ఒడ్డుతడపటం (కో. 53).

నీరుపాము: పర్యా. నీటికొయ్య, తట్టపాము: పెద్ద నోరు, పొడుగాటి తోకకలిగి నల్లనికట్లతో తెలుపు, నలుపు, పసుపురంగులలో బారెడుపొడుగున ఉండే ఒకరకం పాము. నీటిలో ఉంటుంది. చేపలను పట్టేటపుడు వలలో చేపలతోపాటు వస్తుంది. తినరు (రా. 13).

నీరుపిల్లి: ఉ. నీరుబిల్లి; పర్యా. చూ. నీటికుక్క: చేపలను తినే ఒక జంతువు. ఊరకుక్కలాగానే ఉంటుంది. పొట్టిగా, నల్లగా, నడుంసన్నగా తోక పొడవుగా ఉంటుంది. నక్కమూతివంటి మూతి. ముఖంమీద ఎర్రటిమచ్చ ఉంటుంది. కోరలు పొడవుగా, గోళ్ళు నల్లగా, పెద్దగా ఉంటాయి. శరీరమంతా బొచ్చుఉంటుంది. కొన్ని తెల్లగా, కొన్ని లేత ఎరుపుబొచ్చుకలిగి ఉంటాయి. మనుష్యుల అలికిడి వినపడితే మూతి బయటకుపెట్టి నీటిలో దాగి ఉంటుంది. బయట రాళ్ళ సందుల్లో, పగుళ్ళ మధ్యలో కూడా దాగి ఉంటుంది. దీని చర్మంతీసి అమ్ముతారు. దీని బొచ్చు సాంబ్రాణి, ఆకులుకలిపి జబ్బుచేసిన పశువులకు పొగవేస్తారు (తె. 14, 23, 33).

నీరుపులి వెంజరి: శరీరంపైన నలుపు, తెలుపు, ఎరుపు కట్లను కలిగి 1½ గజాల పొడవున నీళ్ళలో ఉండే ఒకరకం పాము. కప్పలు, చేపలు దీని ఆహారం (రా. 21).

నీరుబాతు: రూ. చూ. నీటిబాతు (రా. 27).

నీరుబిల్లి: రూ. చూ. నీరుపిల్లి: (తె. 10-12,

16, 33).

నీరుబుడ్డకోడి: రూ. చూ. నీటిబుడ్డకోడి (తె. 1; రా. 31, 33).

నీరుముల్లు: పరిమాణంలో పెద్దది. ఇది వలలోపడితే చేపలు పడవు. ఇది కుడితే గంటలకొద్దీ చలివస్తుంది (కో. 50).

నీరువిల్లి: రూ. చూ. నీరుపిల్లి (తె. 18).

నీరుజెల్ల: చూ. జెల్ల: తెల్పురంగులో ఉంటుంది. చిన్న మూతి. మీసాలుంటాయి. పొడవు రెండు మూడంగుళాలుంటుంది. అంగుళం వెడల్పుంటుంది. పంగతోక. పొట్టుండదు (తె. 14).

నీరొటుం: గజం పొడవుంటుంది. ఎరుపు, నలుపు రంగులలో ఉంటుంది. 3 రెక్కలుంటాయి. 2 పెద్దవి. ఒకటి చిన్న రెక్క. తోక సన్నగా, గరుకుగా ఉంటుంది (కో. 39, 45).

నీలకంఠరొయ్య: ఉ. నీలకంటరొయ్య, నీలకంటి రొయ్య. నీలకంఠిరొయ్య, నీలకంటరెయ్య: ఒకడుగు పొడవు, రెండు పొడుగాటి రెక్కలు కలిగి, పొడవైన మీసాలు కల్గిన ఈ రొయ్య నలుపు, నీలం, పసుపుపచ్చ రంగులలో ఉంటుంది (కో. 4, 22, 27, 35, 36, 38; తె. 41).

నీలగండిపీత: రూ. నీలగొండుపీత: నల్లరంగుపైన తెల్లచుక్కలుకల ఒక రకం పీత (కో. 50, 54).

నీలగొండు పీత: రూ. చూ. నీలగండిపీత (కో. 54).

నీలపాదకజాతి: పర్యా. నీలపాదకులు: చేపలుపట్టే వారు (తె. 16).

నీలపాదకులు: పర్యా. చూ. నీలపాదకజాతి: గూన్ల వారు. చేపలు పట్టేవారు (తె. 16).

నీలబందులు: పర్యా. చూ. ముత్తరాసులు (తె. 6).

నీలమాసిగాడు: చేపలు తన్నుకుపోయే ఒక పక్షి (తె. 14).

నీలమ్మ: ఒక దేవత: ప్రతి సంవత్సరం కొత్త అమావాస్యకు జాతర చేస్తారు (కో. 45).

నీల్లవంపులు: తడిగా ఉన్న చోటు (తె. 26).

నీళ్ళపాము: శరీరంపైన రంగురంగుల కట్లు ఉండి అనేక రంగులలో ఉండే ఒక రకం పాము. నీటిలో ఉంటుంది. చిన్న తల, లావుతో కుంటుంది (కో. 3).

నీవివెలకలు: మూరెడు పొడవున ఉంటుంది. పైన పచ్చగా, కింద తెల్లగా ఉంటుంది. తోక సన్నం. చిన్న పొలుసుంటుంది. మాంసం మెత్తన (కో. 45).

నీసుకడుపు: చేప తెలుపు. రెక్కలు ఎరుపు (కో. 9).

నీసునీరు: చేపలు కడిగిన నీరు. ఎరువుగా ఉపయోగిస్తారు (కో. 10).

నుచ్చు: సముద్రపు కెరటాలలో వచ్చే తెల్లని నురుగు (కో. 53).

నునాసి: నష్టం (కో. 42).

నురగ: రూ. చూ. నురుగు (కో. 35).

నురుగు: రూ. నురగ, నుర్గు; పర్యా. పొంగు, బురుగు, నొడె. కెరటాలు ఒకదానికొకటిగాని, ఒడ్డుకు గాని కొట్టుకొనటంచేత తెల్లగా ఏర్పడిన తడిపొడి లేని ఒకరకం పదార్థం (కో. 35; తె. 24, 25, 27-29, 41).

నులక: పడవచెక్కల కలిపికట్టే పేనినతాడు. సాధారణంగా కొబ్బరిపీచుతో పేనుతారు (కో. 45).

నులకజుత్తు: చూ. నులక. కొబ్బరినులకతాడు. పడవ చెక్కలనుకలిపికట్టటానికి ఉపయోగిస్తారు (కో.47).

నులకతాడు: ఊతకుపైన చుట్టుకట్టిన తాడు. కట్టలు మధ్యకట్టే నులకతాడు. కర్రగాలానికి కట్టిన తాడు (తె. 33, 35).

నులకలు: చూ. సావళ్ళు: సావళ్ళజాతి చేపలలో చిన్న చేపలను నులకలు అంటారు. జానెడు చేపలు. పళ్ళు కొంచెం పెద్దవి. తెలుపు. వెన్నుపూసమీద ముళ్ళుంటాయి (కో. 53).

నులకసావడ: చూ. సావడ: సావడజాతి చేపలలో చిన్నది (కో. 49).

నులెట్టు: పేటవేయటం. తాడుకు మూడుపేటలుంటాయి (కో. 22).

నువ్వులపండుగ: కార్తీక పౌర్ణమినాడు చేసుకునే పండుగ. ఆరోజున వీరు బెల్లంతోకలిపి దంచిన నువ్వులపిండి తింటారు (కో. 12).

నువ్వులబిళ్ళ: నాలుగుపలకలుగ, చదరంగాఉంటుంది. బండిచిప్పలవలె ఉంటుంది. మధ్యభాగంలో కన్నం ఉంటుంది (కో. 53).

నుసి: నున్నగాఉండే చేప. దీని నునుపు మరిదేనికి ఉండదు. తెలుపురంగు. చాలా పెద్దచేపలుంటాయి (రా. 24).

నూక(లు:) గోధుమలు, జొన్నలు, బియ్యంవంటి వాటి ముక్కలు. ఇవి చల్లి రొయ్యలను ఆకర్షించి వలపన్ని వాటిని పడతారు (కో. 34).

నూకాలతల్లి: పర్యా. చూ. నూకాలమ్మ: ఈమె జాలరుల ఇలవేల్పు. కులదైవం. చిన్న అమ్మవారు. కొత్తమావాస్యనాడు పండుగచేసుకుని గంగదగ్గరకు

(దగ్గరలో ఉన్న చెరువుదగ్గరకుగానీ) వెళ్ళి ఈమెను పూజిస్తారు. 'ఈయేళ మేం నీ జోలికిరాం. నువ్వే మాకు రోజూ చేపలు ముందుకు తెప్పించు' అని ప్రార్థిస్తారు. శక్తికొద్దీ గొర్రెపోతులనూ, మేక పోతులనూ బలియిచ్చి ఆ రక్తాన్ని ఇంటినుంచి తెచ్చిన పిడతన్నంలో కలిపి 'పొలిపోలీ' అంటూ ఒడ్డుపొడువునా చల్లుతారు. ఆ రోజు మాత్రం గంగలోదిగి చేపలు పట్టరు (కో. 42, 49).

నూకాలమ్మ: పర్యా. నూకాలతల్లి: ఈమె జాలరుల ఇలవేల్పు, కులదైవం. చిన్నఅమ్మవారు. కొత్త అమావాశ్యనాడు పండుగ చేసుకుని- గంగ దగ్గరకు (దగ్గరలో ఉన్న చెరువు దగ్గరుగానీ) వెళ్ళి ఈమెను పూజిస్తారు.'ఈయాళమేంనీ జోలికిరాం. నువ్వేమాకు రోజూచేపలు ముందుకు తెప్పించు' అని ప్రార్థిస్తారు. శక్తికొద్దీ గొర్రెపోతులనూ, మేకపోతులనూ బలి యిచ్చి ఆ రక్తాన్ని ఇంటినుంచి తెచ్చిన పిడతన్నంలో కలిపి, 'పొలిపోలీ' అంటూ ఒడ్డు పొడవునా చల్లుతారు. ఆ రోజుమాత్రం గంగలోకి దిగి చేపలు పట్టరు (కో. 15, 39, 40, 45, 54).

నూతు: నుయ్యి. చేపలు దొరికే ప్రదేశం (కో. 44; తె. 20, 21).

నూనికవ్వళ్ళు: చూ. కవల: కవ్వళ్ళజాతి చేప. కవ్వాలకు కొవ్వుపెరిగితే నూనికవ్వళ్ల అని పిలుస్తారు (కో. 46).

నూనెకవల: చూ. కవల; పర్యా. చూ. నాగబరి కవల: కవ్వళ్ళజాతి చేప. వీపు నలుపు. పక్కలు, పొట్ట తెలుపు. పొడవైన చేప. ఉడుతపైని చారల్లాగా దీని వీపుపైన చారలుంటాయి. గూబల దగ్గర మచ్చలుంటాయి. శీతాకాలంలో ఇవి అధికంగా దొరుకుతాయి (కో. 39).

నూనెతాబేలు: నాలుగు కాళ్ళు, సన్ననిమెడ, శరీరం పైన వెడల్పయిన డిప్పకల్గి ఎరుపు రంగులో గుండ్రంగా ఉండే ఒకరకం నీటి తాబేలు. చెరువులలో ఉంటుంది. పట్టుకుంటే జిడ్డుగా ఉంటుంది. తింటారు (రా. 30).

నూనెబిళ్ళ: కదురు, దీనికి నూలు వేసి పురిపెడతారు (రా. 36).

నూనెవల: పర్యా. చూ. మోచేతివల: విసురువలల జాతి వల. ఈ వలను 40, 60 నెంబరు నూలుతో అల్లుతారు. దాదాపు 1080 నుంచి 4000 దాకా వల కన్నులుంటాయి. కన్ను పరిమాణం చిటికెనవేలు మొదలు బొత్త వరకుంటుంది. పోనుపోను కన్ను పరిమాణం పెరుగుతుంటుంది. మోచేతికి తగిలించుకొని విసిరేది కాబట్టి మోచేతివల అని పేరు. వల కింది భాగాన సీసంతో తయారుచేసిన పూసలు వలను నీట ముంచటానికి వాడుతారు. నదులమీద, కాలువల మీద, చెరువులలో ఈ వలను వాడుతారు. కొల్లేటి సరసులో కూడా ఈ వలను వాడుతారు. ఈ వల వాడటానికి ఒక మనిషి సరిపోతాడు. సముద్రంలో నావలమీద వెళ్ళితే ఒకడు వల వేస్తుంటాడు మరొకడు వల తీస్తుంటాడు. ఇందులో రొయ్యలు, కవ్వళ్ళు, కణిసెలు, నెరుసులు, బొచ్చెలు, గెండలు, కసిరాయిలు పడతాయి (కో. 28).

నూరొరిసి: నూరుపరుసల కన్ను అని అర్థం (కో. 54).

నూర్రాయి: ఉలులు, బాడిసలు మొదలగు వానిని పదునుపెట్టటానికి నూరేరాయి (కో. 34).

నూలు: గాలం తాడుకు వేసిన నూలుదారం. దీనికి చివర గాలంముల్లు గుచ్చుతారు. 20 నెంబరు నూలు బాగుగా పేని కడతారు (కో. 28, 45).

నూలుఎత్తి: నూలు పోయటానికి, వడివేయటానికి గుండ్రంగా పోయటానికి ఉపయోగించే సాధనం (కో. 54).

నూలుకదురు: నూలు వడికేసాధనం. ఒక వెదురు బద్దకింద గుండ్రంగా, బరువుగ ఉన్న కొయ్యబిళ్ళ ఉంటుంది. వెదురుబద్ద బిళ్ళ నుంచి పైకి పోనుపోను కొనగా, సన్నగా పోతుంది. ఇనుము, సీసంతో కూడా చేస్తారు (కో. 34, 52; తె. 41).

నూలుకర్ర: ఉ. నూలుగర్ర: ఇది వలఅల్లే సూది లాంటి పరికరం. దీనికి రెండువైపులా పళ్ళుంటాయి. ఆ పళ్ళలో నూలుచుట్టి వల అల్లుతారు. కింది భాగంలో రెండు చీలికలుంటాయి. వీటినే నూలుక్కర్రపల్లు అంటారు. ఈ నూలుకర్రను తయారు చేయటానికి కొయ్య, ఇనుము వాడుతారు (కో. 22, 34, 38, 45-47, 49, 50, 53, 54; తె. 41) (చూ. చి. 44).

నూలుచుట్టు: నూలును పోగులుగా చుట్టుకొనే గుండ్రని వెదురుకట్టె. దీనికి చుట్టుకొంటే నూలు చిక్కుపడదు. ఇది గుండ్రంగా ఉంటుంది. దీనికి చుట్టిన తర్వాత కదురుతో పురిపెడతారు (కో. 22, 24, 31).

నూలుటుక్కి: అరచేతిలో పోనుకొన్న నూలుచుట్ట (కో. 36).

నూలుతాడు: ఉ. నూలుదాడు, నూల్దాడు, నూల్తాడు; బ. నూలుతాళ్ళు: 1. నూలుతాడు చేపలు పట్టేసాధ

నాలలో చాలచోట్ల వాడుతారు. వాసానికి కట్టేతాడు. 10 నెంబరునూలుతో 40 పోగులుపురి బెట్టి పేనుతారు. ఈపేనిన తాడుకు 'కోడదాం' అని పేరు, ఇలాటి కోడదాములు మూడుకలిపి ఒకే తాడుగా పేనుతారు. 2. కోరదల గాలానికి. 3. ఏడోలమోకుకు. 4. కండోలకు 5. గ్రరెలో అడుకట్టు కట్టటానికి వాడుతారు (కో. 19, 20, 22, 26, 28, 35; తె. 30, 33, 38; రా. 9, 10, 21),

నూలుతిప్పుడు: కదురు (కో. 4).

నూలుతొడి: చేతికి నూలు పోసుకుంటారు. దాన్ని నూలుకదురుతో వడుకుతారు. చేతికి పోసుకున్న నూలునే 'ఒగ్గావ' అని కొన్నిచోట్ల పిలుస్తారు (కో. 52).

నూలుదారం: దూదితో వడికిన నూలుదారం (కో. 26).

నూలుపుల్ల: వల అల్లటంలోవాడే ఒక పరికరం (కో. 51).

నూలుబల్ల: రూ. నూలుబిల్ల: వలకన్నుల పరిమాణం నిర్ణయించే ఒక పరికరం. ఇది ఎంత పరిమాణం ఉంటే కన్ను అదే పరిమాణంలో అల్లటానికి వీలు పడుతుంది. ముందుగా కన్ను ఎంతకావాలో నిర్ణయించి ఆ పరిమాణంలో చేస్తారు (కో. 38; తె. 41; 47; రా. 7, 14, 15).

నూలుబిల్ల: రూ. చూ. నూలు బల్ల (రా. 32).

నూలుబిళ్ళ: కదురుకు కింద ఉన్న బిళ్ళ. నాలుగు పలకలుగాను, గుండ్రంగాను ఉంటుంది. ఇనుము, రాగి, కొయ్యలతో దేనితోనైనా చేస్తారు (కో. 39; తె. 21; రా. 28, 32).

నూలుమెల్లె: చూడటానికి ఎలుం లావున ఉంటుంది. అరగజం పొడవుంటుంది. నూలు చిక్కుపడకుండా నూలుమెల్లెమీద కడగట్టుకుంటారు (తె. 29).

నూలుపంతా: నూలుచుట్టు. బాగుచేయని ముడినూలు (కో. 24).

నూలుబండి: ఇనుము లేక వెదురుకర్రతో చేయబడినది. కదురుకు రెండువైపుల రెండేసి వెదురుబద్దలను ఒకదానిపై ఒకటి అడ్డంగా వేసి అవి కలుసుకొనే కేంద్రంనుంచి రెండో పక్క దాని కేంద్రంలో నుంచి పోయేటట్లుగా ఒక వెదురు పుల్లను మరలా కొడతారు. '×' ఇట్లు అడ్డంగా ఒకదానిపై ఒకటి వేసిన వెదురుకర్రల చివరలకు నులకతాళ్ళను రెండు పక్కలను అంటే ఈ పక్కనుంచి ఆ పక్కకు, ఆ పక్కనుంచి ఈ పక్కకు కడతారు. దీనిపై నూలు చిలపలను చుడతారు. ఎన్ని పోగులు కావాలనుకుంటే అన్ని చిలపలను చుట్టి వాటి కొనలను పట్టుకుని చేతికి చుట్టుకుంటారు (కో. 26).

నూలువడికేబిళ్ళ: కదురు (రా. 20).

నూలుసిత్తి: రూ. చూ. నూలుసుత్తి (కో. 54).

నూలుసిత్తు: రూ. చూ. నూలుసుత్తి (కో. 45).

నూలుసుట్టు: రూ. చూ. నూలుసుట్టె (కో. 26).

నూలుసుట్టె: రూ. నూలుసుట్టు: నూలుపోగులు పురిబెట్టి దీనికి చుడతారు. గుండ్రంగావంగే వేరును తెచ్చి గుండ్రంగావంచి ఉంగరంవలె చుట్టి, దానికి గుడ్డ చుడతారు. ఆ గుడ్డవలను జరుగకుండా ఉంచుతుంది (కో. 35).

నూలుసుత్తరసుత్తి: నూలును వల అల్లబోయేముందు పోగులుగాతీసి దీనికి చుట్టుకుంటారు. ఇది వెదురు బద్దలతో గుండ్రంగాచేస్తారు (కో. 1).

నూలుసుత్తి: రూ. నూలుసిత్తి, నూలుసిత్తు, నూలుసుత్తు: పోగులుగాతీసిన నూలును చుట్టుకొనే వెదురు బద్దల పరికరం. దీనికి నూలుచుడితే చిక్కుగాకుండా ఉంటుంది (కో. 3, 34, 49).

నూలుసుత్తు: రూ. చూ. నూలుసుత్తి (కో. 34, 49).

నూలెలుం: నూలుపోసి వలఅల్లే ఎలుంబద్ద. వలనేసే సాధనం. రెండువైపులా పళ్ళుంటాయి. ఆ పళ్ళ మధ్యలో నూలుఎక్కించి వలనేస్తారు (కో. 34,38).

నూల్కదురు: నూలు పురిబెట్టుకుంటారు. తొడమీద తాల్చుకుంటారు (తె. 26).

నూల్తాడు: రూ. చూ. నూలుతాడు (కో. 34, 38).

నూల్దారాలు: త్రాసుకు పళ్ళేలను వేలాడదీసిన నూలు తాళ్ళు (తె. 28).

నూల్బిల్ల: రూ. చూ. నూలుబిల్ల (తె. 15, 17, 18, 22, 23).

నూళ్ళు: బల్లలపై గాలాలు బిగించేతాళ్ళు. వీటిని రంగులోముంచి పడవచెక్కలపై అద్దితే గీతలు పడతాయి (కో. 34).

నెగళ్ళుపారు: తెల్లవారుజామున 4 గంటల తరువాత సూర్యోదయం కాక మునుపువేళ (తె. 10).

నెగేతి: రూ. చూ. నెగేతు (కో. 47).

నెగేతు: చూ. నెగేతి, నేగేతు; పర్యా. నెగేతు చెక్క: పడవలో మాగావచెక్క పైన ముదా మారగంకింద ఉండే చెక్క. కిందినుంచి రెండోది. సిగిసేమి కర్రతో చేస్తారు (కో. 54).

నెగేతుచెక్క: పర్యా. చూ. నెగేతు: పడవలో మాగావ చెక్కపైన ముదామారగం కిందఉండే చెక్క. కింది నుంచి రెండోది. సిరిసేమికర్రతో చేస్తారు (కో.45).

నెగేసి: పడవ 3-4 చెక్కల మధ్యభాగం (కో. 45).

నెంగేతులుమునుగు: పడవ నీటిలోమునిగిన భాగం (కో. 47).

నెత్తళ్లు: (ఉ. నెత్తాళ్ళు, నెత్తల్లు); పర్యా. ఆకుళ్ళు, సిరిమిని; రూ. నెత్తాడి: పెద్దచేపలు బెత్తెడు (ఆరు అంగుళాల) పొడవుంటాయి. చిన్నవి రెండు లేక మూడు అంగుళాల పొడవుంటాయి. వెన్నుమీద, గూబవద్ద, రెండుపక్కల రెండు రెక్కలుంటాయి. తోకరెక్క ఉంటుంది. తెలుపురంగుచేప. చనిపోయిన తర్వాత తల ఎరుపురంగుగా మారుతుంది. శీతాకాలంలో ఎక్కువగా దొరుకుతాయి. తెల్ల పొలుసుంటుంది. పథ్యానికి వాడుతారు. ఈ చేప మాంసం బాలింతలకు పాలుపడటానికి వాడుతారు (కో. 7,31, 35, 36, 38, 39, 45) జ. రూ: ఉలాసి—, చిల్ల—, సన్న—.

నెత్తళ్ళువల: జూదవలవలెనే ఉంటుంది. ఇద్దరు మనుష్యులు దీనిని వాడుతారు (కో. 6).

నెత్తాడి: రూ. చూ. నెత్తళ్ళు (కో. 7, 15).

నెత్తి: పర్యా. చూ. తల: తల, కన్నులూ, నోరూ ఉండే స్థానం (తె. 9, 12, 14, 16).

నెత్తికళ్ళచేకి: చూ. చేకి: చేకిజాతిచేప. ఆకుపచ్చ రంగుచేప. మూరెడుపొడవు, ఎక్కువ వెడల్పు ఉండే చేప. తోక పొడవుగా, సన్నగాఉంటుంది. రెక్కలుండవు. నెత్తిపైన కళ్ళుంటాయి (కో. 39, 45).

నెత్తికల్లసేప: ఇసుకదొంతుకు మారుపేరు (తె. 35).

నెత్తికళ్ళబొంతు: చూ. బొంతు: బొంతుజాతికి చెందిన ఒకరకం చేప (కో. 39).

నెత్తితాడు: వల పైభాగంలో బెండ్లు కట్టిన నూలు తాడు (రా. 29).

నెత్తిపొద్దుకొచ్చు: పగలు (తె. 39).

నెత్తిలివల: రెండు వైపులా పట్టుకొని లాగేందుకు వెదురు కర్రలుంటాయి. వల మధ్యభాగంలో చిన్న అడ్డుకర్రలు ఉంటాయి: కొండపల జాతివల. ఇందులో మెత్తళ్ళు పడతాయి. ఏటిలో, సముద్రంలో ఈ వలను ఈడ్చుతారు (కో. 5).

నెత్తుంగు: రూ. చూ. నెత్తొంగు (కో. 38).

నెత్తురుసూర: సూరజాతి చేప. ఎండబెడితే బాగా ఆరుతుంది (కో. 38).

నెత్తొంగు: రూ. నెత్తుంగు: దోనె ముందుభాగంలో గూడువలె ఉన్న చెక్కలముందు భాగం (కో. 38).

నెనతాళ్ళు: పినుపొలలో కిందివైపు వల అడుగు భాగానికి కట్టిన చిన్నతాళ్ళు (కో. 45).

నెప్పలిదొండేవ: పసుపు రంగులో మధ్య తెలుపు పచ్చ. వెడల్పు ఎక్కువ. దాదాపు గజం పొడవుంటుంది (కో. 45).

నెమక: రెండు ఇసుక దిబ్బల మధ్య ఉన్న పల్లపు ప్రదేశం (కో. 45).

నెమలి ఎలుక: ఉ. నమలిపోతు; పర్యా. గరుకుపోతు: లేత ఆకుపచ్చ రంగులో వెడల్పుగా చేప ఆకారాన్ని పోలి ఉంటుంది. పొలుసులుంటాయి. వలలతో పట్టుకుంటారు. తింటారు (కో. 44).

నెమలిపోతుచేకి: ఉ. నమిలిపోతుచేకి, నమిలిపోతుచేకు; చూ. చేకి: చేకిజాతి చేప. వీటిని బాలింతలు తింటే పాలుపడతాయి (కో. 50).

నెమలిఈక: గాలం తాడుకు కడతారు. ఇది తేలిక కనుక నీటిమీద తేలుతుంది. చేప గాలానికి చిక్కగానే బరువుకు ఇది మునుగుతుంది. ఇది మునిగితే చేప పడినట్లు గుర్తిస్తారు (తె. 6; రా. 21).

నెమలిబెండు: గాలం తాడుకు గుర్తుకోసం కట్టిన నెమలిఈక (తె. 9).

నెమ్మి: పర్యా. చూ. వెదురు చీల: పడవ, తెప్ప కొయ్యల్ని బిగించే కొయ్యముక్క. ఇనుప మేకు లాగా ఉపయోగపడుతుంది (కో. 38).

నెంబరుచెక్క: పడవ వెనుకభాగం. కుడివైపు అంచుకువేసిన చెక్క. పడవ మోయగల శక్తిని దీనిమీదచూస్తారు. (Capacity Board) (కో. 37, 38).

నెంబరుగాలం: పర్యా. చూ. పెద్దగాలం; దీనినే పన్నెండో నెంబరుగాలం అనికూడా అంటారు. గాలంతాడు పెద్దగా ఉంటుంది. కాబట్టి దీనికి పెద్ద గాలం అనిపేరు. బారనుంచి రెండు బారల పొడవు ఉన్నదాకా అంగుళం లావు, రెండు బారల పొడవుండే నూలుతాడు గట్టి, దానికి గాలం కడతారు. గాలం పెద్ద పరిమాణంలో ఉంటుంది. చాలా బలంగా ఉండి రెండు మణుగుల బరువుదాకా ఉండే చేపలను కూడా ఆపుతుంది. పండుగప్పలు, బురదమట్టలు, ఎర్రలు, జలగలు, తారంట్లాయి చేపలు ఎరగాగుచ్చుతారు. గాలానికి కొరమేనులు, సావడ, ఇంకా పెద్ద చేపలు పడతాయి (తె. 39).

నెంబోలు: పడవ రెండు చెక్కలను కలిపేమేకులు. రెండువైపులా మొనలుంటాయి (కో. 34).

నెయిలువాళ్ళు: రూ. చూ. నెయ్యిలువాళ్ళు (కో. 44).

నెయ్యలవారు: రూ. చూ. నెయ్యిలువాళ్ళు (కో. 52).

నెయ్యలవాళ్ళు: రూ. చూ. నెయ్యిలువాళ్ళు (కో. 51).

నెయ్యిలువాళ్ళు: రూ. నెయ్యలవారు, నెయ్యల వాళ్ళు, నెయిలువాళ్ళు, నెయ్యిలోల్లు, నెయ్యిలోలు: చేపలు పట్టేవారు (కో. 44, 45).

నెయ్యిలోలు: రూ. చూ. నెయ్యిలువాళ్ళు (కో. 51).

నెయ్యిలోల్లు: రూ. చూ. నెయ్యిలువాళ్ళు (కో. 48).

నెయ్యేతిచెక్క: తెప్పలో భాగంలో అడుగునుంచి రెండోచెక్క (కో. 45).

నెరువు: వెడల్పు (తె. 37).

నెరువుచేయు: పరిమాణం, కన్నుపరిమాణం సరి జూచుట (తె. 38).

నెల: 1. మాసం ముప్పై రోజులు. 2. చంద్రుడు, వెన్నెల. 3. నెలలో రెండు అష్టములు వస్తాయి. ఒక పున్నమ, అమావాస్య వస్తుంది. పున్నమనుంచి పున్నమవరకూ లేదా అమావాస్య మొదలు అమావాస్యవరకూ ఒకనెల (కో. 3, 16; తె. 9, 10, 18, 19, 22, 24, 25, 37, 45).

నెలంటి: రూ. చూ. నెలంటు (కో. 53).

నెలంటు: రూ. నెలంటి: పరమాస్ గడవైపుగల చాప లోపల ఉన్నతాడు. గుడ్డ అంచులో పెట్టి తాడును పైన కట్టువేస్తారు (కో. 50, 53).

నెలపొడుపు: చంద్రోదయారంభం. అమావాస్య వెళ్ళిన విదియ (తె. 38).

నెలబాలుడు: చంద్రుడు (తె. 38).

నెలపొడుచు: చంద్రుడు ఉదయించడం: వెన్నెల కాయడం (తె. 26).

నెలవంక: చంద్రరేఖ (తె. 19).

నేగేతు: రూ. చూ. నెగేతు (కో. 47, 50).

నేత: వల అల్లకం (తె. 4).

నేతతాడు: దమాను కిరువైపుల కట్టే నూలుతాడు (కో. 45).

నేతలేక: ఎర్రగా, జానెడు పొడవున ఉంటుంది కొంచెం లావు. మాంసం గట్టిగా, రుచిగా ఉంటుంది. పొలుసు పెద్దది. మూడు రెక్కలుంటాయి. రంగుల గీతలు శరీరంపై ఉంటాయి (కో. 45).

నేతిబొమ్మిడాయి: చూ. బొమ్మిడాయి: అడుగు పొడవుండి, పట్టుకుంటే జారిపోయే యీ చేప గోధుమ వర్ణంలో ఉంటుంది. రుచిలో నేతిపోలిక ఉంటుంది (కో. 27).

నేత్తిబార: చూ. పార: పారజాతిచేప. ఇరగొలలో పడే చేపలు (కో. 53).

నేనపువల: గుండాలకు మరోపేరు. గుండుకుకాకుండా నీటిమీద మామూలుగావేస్తే నేనపువల అంటారు (రా. 30).

నేపాకుట్లు: తెరచాప ఎంటితాడుకు గాలెంటితాడుకు కట్టేకట్లు. 3 అంగుళాలకొక కట్టుఉంటుంది (కో. 34).

నేపాలంకర్ర: ఇదొకకొయ్య. దీనితో వల బెండ్లు తయారుచేస్తారు (కో. 42).

నేమరం: రూ. నేవరం; పర్యా. నేవరంచెక్క: పడవ ఎత్తుగా ఉండటానికి ఏర్పాటుచేసిన భాగం. ఇదే పడవ మొదటిచెక్క. దీనిని సలివిడి కర్రతో చేస్తారు. సన్నగా ఉండి వలలు లాగుకోవడానికి వీలుగా మేకులు లేకుండా ఉండేభాగం (కో. 45).

నేమరివంజరం: రూ. చూ. నామరివంజరం (కో. 45).

నేయు: వల అల్లడం (తె. 8, 11).

నేరేడు: ఇది సాధారణంగా ఇసుక ప్రదేశాలలోను, ఎర్ర నేలలలోను పెరిగే పెద్దవృక్షం. దీనిబోదె తెల్లగా ఉంటుంది. ఆకులు దళసరిగా ఉండి, పెళుసుగా ఉంటాయి. కొమ్మలుగూడా పెళుసు. దీనిపండ్లు నల్లగా ఉండి, తింటానికి రుచిగా ఉంటాయి. దీనిబెరడును వలకు రంగుపెట్టటానికి ఉపయోగిస్తారు (కో. 3).

నేరేడుకమ్మ: పెళ్ళిలో పందిళ్ళకు కట్టే నేరేడు కొమ్మలు (కో. 52).

నేరేడుకర్ర: పడవ నిర్మాణానికి వాడే నేరేడు చెట్టు కొయ్య (కో. 47).

నేలగుప్పటి: వెడల్పు మూతి, సన్న తోక, వెడల్పు నడుం కలిగి బారెడు పొడుగున పాము ఆకారంలో ఉండే జలచరం. సముద్రం దగ్గర బురదలో ఉంటుంది. తినరు (కో. 45).

నేలచాప: తెరచాప అడుగుభాగం (కో. 23).

నేలంటు: ఉలికిజాతి చేప. నేలంటుకొని గుండ్రంగా ఉంటుంది (కో. 36, 38, 54).

నేలపాం: ఏటి చేపల కెరగా గాలానికి గుచ్చబడే వాన పాము (కో. 39).

నేలమురా: పడవ ముందుభాగం (కో. 38).

నేల్క: గాలం లోపలివైపుకు తిరిగి ఉన్న సూదివంటి భాగం (తె. 18).

నేల్కమాసెక: ఏడెపల తోక మొదటి భాగంలో త్రిభుజాకారంలో అల్లిన కన్నుల భాగం పేరు నేల్కమాసెక (తె. 21).

నేవడి: ఒడ్డునుంచి లోపలికి వెళ్ళే సముద్రపువడి

(కో. 49).

నేవరం: రూ. చూ. నేమరం (కో. 45).

నేవరంచెక్క: పర్యా. చూ. నేవరం: పడవ ఎత్తుగా ఉండడానికి ఏర్పాటు చేసిన భాగం. పడవ మొదటి చెక్క ఇది. దీన్ని 'సలివిడి' కర్రతో చేస్తారు. సున్నగా ఉండి వలలు లాగుకోవడానికి వీలుగా మేకులు లేకుండా ఉండే భాగం (కో. 45).

నేవుపల్లం: ఎత్తు పల్లాలు (కో. 53).

నేస్తాలమ్మోరు: ఒక దేవత. లక్ష్మీవారం రోజున ఈమెకు పండుగచేస్తారు (కో. 45).

నైటుకచ్చాడి: ఒకరకం చేప. నోరు వెడల్పుగా ఉంటుంది (కో. 7; రా. 17).

నైలానువల: (< ఇం. నైలాను + వల) రూ. నయలాన్ వల, నైలానొల; పర్యా. చూ. కచ్చుడొల: ఇది సుమారు డెబ్బై మూరలపొడవు, గజం వెడల్పు కలిగి దీర్ఘ చతురస్రాకారంగా ఉంటుంది. వెడల్పులో 16 కళ్ళుంటాయి. పొడవులో లెక్క లేనన్ని కళ్ళుంటాయి. 16 కళ్ళకు ఒక పూస, 25 కళ్ళకు ఒక కార్కు కడతారు. ఒక్కొక్క కన్ను రెండు అంగుళాలనుంచి ఎనిమిది అంగుళాలు పట్టేటంత పరిమాణం కలిగి ఉంటుంది. వల పైభాగంలో బెండ్లు కడతారు. నైలాన్‌దారం తోనూ, సిల్కు దారంతోనూ అల్లుతారు. కాబట్టి నైలానొల అని అంటారు. సాధారణంగా జిల్లేడు బెండ్లు వాడుతారు. ఒకటో నెంబరు, రెండో నెంబరు దారంతో అల్లుతారు. రెండు, మూడంగుళాల పరిమాణం కళ్ళుగల వలతో పుల్లర్లు, పూరం, మొయ్యచేపలు పడతాయి. నాలుగేళ్ళ పరిమాణం కళ్ళుగల వలలో చిత్తర, గంటె, వాలగచేపలు పడతాయి. ఐదంగుళాల కన్ను పరిమాణంగల వలల్లో తెల్లచేపలు, ఆరంగుళాల కన్ను పరిమాణం గల వలలో బొచ్చె, మోసు, వాలగచేపలు పడతాయి. ఇవిగాక తేడవ, పాపెర, తెల్లపర్క, వల్లెంక, మట్ట మొదలైన చేపలు కూడా పడతాయి. కలచిన్నసెరుగు, గుడ్డిసెరుగు, ఒంటిపోగుసెరుగు మొదలైన వలలను 'కచ్చులొలలు' అని అంటారు (కో. 7, 11, 20; 38; తె. 32).

నైలాన్‌రేశం: నైలాన్‌దారము. దీనితో సుత్తె అల్లుతారు (తె. 33).

నైలానుబిట్టు: నైలానుదారం (కో. 4, 9).

నైవేద్యం: జాతరల సమయంలో గ్రామ దేవతలకు అర్పించే కోళ్ళు, పొట్టేళ్ళు మొదలయినవి (కో. 43; తె. 27, 28, 38).

నొదె: పర్యా. చూ. నురుగు: కెరటాలు ఒకదాని కొకటిగాని, ఒడ్డుకుగాని కొట్టుకొనడం చేత తెల్లగా ఏర్పడిన తడిపొడి లేని ఒక రకం పదార్థం (కో. 6).

నొయ్యు: లోతు (కో. 45).

నోటికట్టు: కొడమలో పుల్లలు విడిపోకుండా వెదురు బద్దలతో కట్టినకట్టు (రా. 30).

నోటిగండిక: ఇరగొలలో బెత్తెకన్ను తర్వాత వల భాగం (కో. 14).

నోటిచుట్లబల్ల: నోటి చేతులబల్లకంటె చిన్నది. దీనితో చిన్న కన్నులు నిర్ణయిస్తారు. ఇది ఎంత పరిమాణమో, కన్నులుకూడా అంతపరిమాణంలో ఉంటాయి. చిన్న కన్నులు అల్లడానికి దీనితో మొదట కొలత తీసికొని వల అల్లుతారు (కో. 14).

నోటిచేతులబల్ల: వల కొద్దికన్నులు ముడిచేందుకు పరిమాణం నిర్ణయించేది. దీని కొలతతో కన్నులు నిర్ణయిస్తారు. ఇది కన్ను పరిమాణానికి సరిపడే టట్లు ఉంటుంది (కో. 14).

నోటిసొర్ర: చూ. సొర్ర: ఎనిమిది అడుగులదాకా పొడవు పెరుగుతుంది. ముక్కు బాగా పొడవుండి, ముక్కు రంధ్రాలు నోటి దగ్గరగా ఉంటాయి. పైపళ్ళు నిటారుగను, వెడల్పుగను, గరుకుగను ఉంటాయి. కిందిపళ్ళు సున్నగా ఉంటాయి. శరీరం బూడిదరంగు కలిగి ఉంటుంది. చేపనూనె తీస్తారు (కో. 39).

నొడపప్పుడం: పర్యా. చూ. దరాగి: పడవ పక్కన అమర్చబడిన మేడికర్ర. బిగువుకోసం లోపల బిగించే చెక్క (కో. 45).

నోములపండుగ: అట్లతద్ది. ఆడవాళ్ళు నోచుకునే నోములపండుగ. గౌరమ్మను పూజిస్తారు (రా. 9).

నోరినాలుక: చూ. తంబరొట్టె.

నోరు: 1. గుహలాంటి 'బలారి' వల ముందుభాగం. ఈ భాగం తెరచుకొన్నట్లుంటుంది. దీనిలోనుంచే చేపలు వలలో ప్రవేశిస్తాయి. ఇదేనోరు (రా. 18). 2. చేపలుంచుకునే పాలతీగ బుట్టపై మూతి భాగం (రా. 2, 3).

నొల్లేసింది: సముద్రంలోని నీరు అలలుగా ఒడ్డుకు రావడం (కో. 54).

నోవల: పెదిమలలో ఒకభాగం. చేతివల పైభాగంలో ఉంటుంది (కో. 5).

నౌనంబర్గాలం: చిటికెన వేలు లావున్న మూడు

మూరల కర్రకు, గజమున్నర పొడుగు తాడుకట్టి యీ తాడు చివర 9 నెంబరు గాలాన్ని కడతారు. కప్పను ఎరగా గుచ్చుతారు. పెద్దమట్ట చేపలు పడతాయి (తె. 18).

ప

పక్కకర్రలు: తెప్పకు రెండువైపులా పక్కల ఉన్న రెండు తెప్పకొయ్యలు (కో. 10).

పక్కకవురు: పర్యా. చూ. పక్కతాడు: తెరచాపమాను పడిపోకుండా పడవ అంచుకు కలిపికట్టే కొబ్బరి తాడు. ఇటువంటివి ఆరు తాళ్లుంటాయి (కో. 5).

పక్కగాలి: 1. తూర్పు-ఉత్తరం దిశల మధ్యమూల నుంచి వీచేగాలి. 2. ఏమూలనుంచైనా వీచేగాలి (తె. 37),

పక్కట్టు: పర్యా. చూ. కాలువగట్టు వల: ఈ వల 10 గజాల పొడవు, 1½ గజాల వెడల్పుఉంటుంది. అడ్డంగా 70-80 కళ్ళుంటాయి. పొడుగువరుస కళ్ళు ఆరేడువందలుంటాయి. ఈ వలను 20 నెంబరు నూలుతో అల్లుతారు. ఈ వలలో తొంబరలు, కదిచేపలు పడతాయి (కో. 31).

పక్కతాడు: ఉ. పక్కదాడు; బ. పక్కతాళ్ళు; పర్యా. పక్కకవురు: తెరచాపమాను పడిపోకుండా పడవ అంచుకు కలిపికట్టే కొబ్బరినారతాడు. ఇటువంటివి ఆరుతాళ్ళుంటాయి (కో. 3).

పక్కదేవువల: తెప్ప లేక నావకుకట్టి చేపలు పడతారు. రొయ్యలు, చిన్నచేపలు పడతాయి (కో. 31) (చూ. చి. 18).

పక్కపేడులు: తెప్పలో మానులకు పక్కల ఉన్న వాటిని పక్కపేడులంటారు (కో. 39).

పక్కపొలుసు: చేప పక్కభాగంలో ఉండే పొలుసు (కో. 54).

పక్కముక్కలు: తెప్పకు పక్కలవేసిన కొయ్యలలో రెండువైపులా ఉండే చిన్న కొయ్యలు (చెక్కలు) (కో. 43, 45, 47).

పక్కముల్లు: చేపకు పక్కభాగంలో వెన్నుపూసకు కొద్ది దగ్గరలో ఉండే ముల్లు (కో. 50, 54; తె. 32).

పక్కరెక్క: చేప పక్కభాగంలోని రెక్కలు (ఈకలు) (కో. 7, 15, 23, 34, 54; తె. 32; రా. 22).

పక్కలు: చేప పక్కభాగాలు (తె. 12).

పక్కానికివచ్చు: చేప సంతానోత్పత్తికి సిద్ధం కావటం (తె. 31).

పక్కాయకొయ్య: తండుకర్రను అమర్చటానికి వీలుగా పడవ అంచున ఏర్పాటుచేసిన కొయ్య (కో. 1).

పక్కాలతరం: పడవ కుడివైపు భాగం (కో. 47).

పక్కి: రూ. పక్కె: 1. కొద్దిపాటి పొడవుగా, తెల్లగా ఉండే చేప. సుమారు బెత్తెడు వెడల్పుంటుంది. నదులలో, మంచినీటి చెరువులలో దొరుకుతుంది. చాల రుచిగా ఉం మంచి ఆహారంగా ఉపయోగ పడుతుంది. పెదవులు మొద్దుగా ఉంటాయి. తల కొంచెం పెద్దదిగా ఉంటుంది. రెండు లేక నాలుగు మీసాలుంటాయి. పొలుసులు పెద్దవిగా ఉంటాయి. వీపురెక్క చిన్నదిగా ఉండి, కిందిరెక్కకు వెనుక భాగంలో ఉంటుంది. గుదంరెక్క చిన్నదిగా ఉంటుంది. పక్కగీత కొన్నిటిలో పూర్తిగాను, కొన్నిటిలో సగంవరకూ ఉంటుంది. నాచును, విత్తనాలను, చిన్నచేపలను, వరిమొక్కలను, మంచినీటి పీతలను, చిన్నచిన్న జలచరాలను, వానపాములను తింటుంది. దోమలను, నత్తలను కూడా తింటాయి. కొన్ని చాలా పెద్దవిగా తయారవుతాయి (కో. 5; తె. 8; రా. 7, 18, 26, 34) జ.రూ. ఇల్లారి—, కోల—, గిండ్ల—, గిండె—, చమురు—, చార—, చెద—, చేదు—, దువ్వెన—, నార—, బుర్ద—, మోర—,

పక్కిగాలం: చేపలు పట్టేగాలాలలో ఇదొకటి. పక్కి చేపలు పడే గాలం (రా. 1).

పక్కిదేవకర్రలు: పక్కిదేవువలకు ఉండే కర్రలు. తెప్పమీదనుంచి మనిషి దిగకుండానే ఈ వలను నీటిలోవేసి చేపలు పట్టేందుకుపయోగించే కర్రలు (కో. 36).

పక్కిదేవువల: పక్కనే దేవుకుంటూ వెళ్ళేవల. గోదావరి ఒడ్డుననే ఈ వలను దేవుకుంటూ వెళతారు. ఈ వలను అణిం, అవరాంలకు కడతారు. నావ బొద్దుపై రెండు కర్రలుంటాయి. కర్రలు నీటిలో మునగవు. కిందివల నీటిలో మునుగుతుంది. అడ్డంగ ఒక కర్ర బొద్దుకి కడతారు. ఇద్దరు రెండు వైపులా పట్టుకుంటారు. వల కిందకు దిగకుండా పైనఉండే ఉపయోగించేందుకు కర్రలు ఉపయోగ పడతాయి (కో. 36).

పక్కిపిల్ల: పక్కిజాతిపిల్ల. తెల్లగా, చిటికెనవేలు ప్రమాణంలో ఉండే చెరువుచేప (రా. 8).

పక్కిలోకర్ర: పక్కిదేవువలకు నావకు కలిపికట్టే కర్ర (కో. 31).

పక్కలు: పర్యా. చూ. పొలుసు: చేప పొలుసులు (రా. 8).

పక్కె(లు): రూ. చూ. పక్కి (రా. 13, 24, 25).

పక్కోలబల్ల: రూ. పక్కోలుబల్ల: అణెంలో రెండో వారుకు (పట్ట) వేసే బల్ల. 10 లేక 11 మూరల పొడవుంటుంది. దీనిమీద కూర్చొని తెడ్డువేస్తూ పడవను నడుపుతారు (కో. 50, 53, 54).

పక్కోలు బల్ల: రూ. చూ. పక్కోలబల్ల (కో. 50, 53).

పక్కోలుబోడిద: అణెం కుడివైపున ఉన్న పడవ భాగం (కో. 50).

పగటివేళ: పర్యా. చూ. పగలు: పగలు 12 గంటల నుంచి మధ్యాహ్నం 2-3 గంటల వరకు (తె. 18, 29).

పగలు: రూ. పవులు; పర్యా. పగటేల: ఉదయం 12 గంటల నుంచి మధ్యాహ్నం 2-3 గంటలదాకా గల సమయం. (కో. 4; తె. 14, 15, 26, 31, 37, 38).

పగురు: ఉ. పగర, పగారి: వల అల్లకంలో వలకన్ను పరిమాణాన్ని సరిచూసుకుని, వల అల్లటాని కుపయోగిస్తారు. మొత్తం పలకలుగా ఉండి రెండంగుళాల వెడల్పుంటుంది. ఒక చివర పలకగా ఉండి, రెండోచివర మొనదేలి ఉంటుంది. ఇవి 5 రకాలుంటాయి. ఈ సాధనం వెదురుదబ్బతోగాని ఎముకతోగాని తయారుచేస్తారు (తె. 14, 16-18, 21, 40; రా. 31, 32).

పగ్గం: 1. సింగితం అనే వలభాగంలో ఉన్న తాడు. 2. వలలోవాడే తాడు. కొడమలకు, ఈదుకాయలకు కడతారు (రా. 32).

పగ్గొయ్య: తెప్ప మొదటికొయ్య. రెండోవైపునుంచి మొదటి కొయ్యలను పగ్గొయ్యలంటారు (కో. 12).

పంకజెల్ల: ఉ. పంకాజెల్ల, పంగజెల్ల, పంగాజెల్ల, పంకాజెల్ల; రూ. పంకాలిజెల్ల; చూ. జెల్ల: జెల్లజాతి చేప. చిన్నదిగా ఉంటుంది. జానపొడుగుంటుంది. వెన్నుకిందుగా పొట్ట దిగి ఉంటుంది. వెన్నుమీద ఒక రేక, కొద్దిదూరంలో మరొక రేక ఉంటాయి. వెన్నుమీద ఒకటి, కంఠం దగ్గర రెండు ముళ్ళుంటాయి. ఎరుపురంగులో ఉంటుంది. ఆరు మీసాలుంటాయి (కో. 22, 54).

పంకాలిజెల్ల: రూ. చూ. పంకజెల్ల (కో. 45).

పంకిడిగాడు: సుమారు జానెడు పొడవు ఒకటిన్నర అంగుళాల వెడల్పు దాదాపు అంతేలావు ఉంటుంది. మూతి, తోక చిన్నవి. తోక చివర ఎర్రగా ఉంటుంది (తె. 18). గురిజచేపను పోలి ఉంటుంది. తెలుపు, ఎరుపు కలసిన రంగులో ఉంటుంది. నీటి పైకి ఎగురకల్గిన శక్తి ఉంటుంది. ఏటికి ఎదురీదుతూ పోతుంది. పొట్టుజాతిచేప. నాలుగు అంగుళాలను మించి పొడుగు పెరగదు (తె. 13); జ.రూ. భూత—, మాల—.

పంగతాళ్ళు: విసురొాలలో ఇవి మూడుంటాయి. నూలు తాళ్ళు. మీది తాళ్ళకు కలుపబడి ఉంటాయి (రా. 35).

పంగలపూటులు: ఇవి కర్రతో చేస్తారు. వలను దగ్గరగా తెచ్చేవి. ఇవి పంగలకర్రలవలె ఉంటాయి (కో. 22).

పంగలు: ఎలుం చివర పంగలభాగం (కో. 23, 35; తె. 31).

పంగలుసుత్తె: మేకులుపీకే ఇనుప సాధనం. వట్టుకోవటానికి వీలుగా ఒకవైపు కొయ్యపిడి ఉంటుంది. మేకులను పీకటానికి వీలుగా ఇనుపభాగం చివర రెండు పంగలుగా చీలి ఉంటుంది (కో. 16).

పంగానిచాప: రెండు కర్రల తెరచాప (కో. 15).

పంగాయం: రూ. చూ. పంగాయి (కో. 3).

పంగాయి: రూ. పంగాయం: పడవ వెనుకవైపు ఉండే చేకు కొయ్య. క్రికెట్ బ్యాట్ ఆకారంలో ఉంటుంది. పడవవెళ్ళే దిశను మార్చటానికి ఉపయోగిస్తుంది (కో. 1).

పచ్చకణుస: పర్యా. చూ. అల్లకణుస: మూడు రెక్కలు కలిగి జానెడు పొడవున పసుపు రంగులో ఉంటుంది. నోరు చిన్నది. పొలుసుంటుంది. తోక సన్నగా ఉంటుంది. మాంసం మెత్తన, రుచిగలచేప (కో. 45).

పచ్చకప్ప: చిన్న కళ్ళను కలిగి పచ్చగా ఉండే చిన్నరకం కప్ప. పాచినీళ్ళలో ఉంటుంది (కో. 45; రా. 19, 24).

పచ్చనాచు: పచ్చగా బంగారు వర్ణంలో ఉండేనాచు. దీనిలో 'గండుమేను' చేపలు దొరుకుతాయి (కో. 34).

పచ్చనీళ్ళు: పర్యా. చూ. తేటనీళ్ళు: నిర్మలమైన నీరు (కో. 15).

పచ్చపిట్ట: చిన్న రెక్కలు, పొట్టికాళ్ళు, పొడుగైన ముక్కు కలిగిన ఉదారంగుపిట్ట. ముక్కు నీటిలో ముంచి చేపలపట్టి తింటుంది. ముక్కు తెల్లగా, పిట్ట ఆకుపచ్చ, నలుపు రంగులలో ఉంటుంది

(రా. 34).

పచ్చరంగు: నావకువేసే పసుపు పచ్చరంగు (కో. 26).

పచ్చరెక్కలు: రెక్కలు పచ్చగా ఉండే తెల్లనిచేప. దీని బరువు సుమారు ఒకటిన్నర మణుగు ఉంటుంది. వెడల్పయిన గట్టి పొలుసు ఉంటుంది (కో. 50).

పచ్చలమాకు: రూ. పచ్చలమాను; పర్యా. పచ్చలమ్మొక్కట్టు: పడవ వెనుక బీతాచెక్క మధ్యలో పొడవుగా ఉండే చేకు కొయ్య. దీనికే చుక్కానిని అమర్చుతారు (కో. 34, 35, 37, 38).

పచ్చలమాకుబద్దీ: పచ్చలమాకుకు ఉండే రెండు బద్దలలో ఒకటి (కో. 34).

పచ్చలమాను: రూ. చూ. పచ్చలమాకు (కో. 22).

పచ్చలమ్మొక్కట్టు: పర్యా. చూ. పచ్చలమాకు: పడవ వెనుక బీతా చెక్కమధ్యలో పొడవుగా ఉండే చేక్కొయ్య. దీనికే చుక్కానిని అమర్చుతారు (కో. 22).

పచ్చసొర్ర: ఉ. పచ్చొర్ర; చూ. సొర్ర: సొర్రజాతి చేప. వెన్ను నీలం రంగులోను, పొట్ట తెలుపు రంగులోను ఉంటుంది. తోక పొడవు. మూతి పొడుగు. 5 రెక్కలుంటాయి (కో. 45, 49).

పచ్చసోడికుడుం: రంగు రంగులచేప (కో. 39).

పచ్చావ: చుక్కాని పెద్దకొయ్య. భారుగా లావుగా ఉంటుంది (కో. 16).

పచ్చిచేపలు: నీటినుంచి అప్పటికప్పుడు పట్టితెచ్చిన చేపలు (కో. 16; రా. 13, 22–24, 27).

పచ్చినూలు: ముడినూలు పోగులు తీయని నూలును పచ్చినూలు అంటారు (రా. 17).

పచ్చిమాడు: ఆవులను ఎగుమతి చేయటం (కో. 13).

పచ్చిరి: పర్యా. పచ్చిరిపేడు, పచ్చిరిముక్క: 1. చిత్రిగుల్ల పన్నుమీద ఆధారంకోసం వేసే కొయ్య లేక ఇనుపమేకు (కో. 37); 2. కాళింజ బద్దల మధ్యన బిగించే పేడు (కో. 37); 3. పడవ నిర్మాణ సమయంలో పడవ కిందపెట్టిన కొయ్య కర్ర ఎత్తు చాలకపోతే ఏరువాకిందపెట్టే కొయ్య ముక్క (కో. 37); 4. కొయ్యలను రంపంలో కోసేటప్పుడు తెగిన కొయ్య భాగంలో రంపం బిగిసి పోకుండా సులభంగా వచ్చేందుకు పెట్టే కొయ్యపేడు (కో. 34).

పచ్చిరిపేడు: పర్యా. చూ. పచ్చిరి[4]: కొయ్యలను రంపంతో కోసేటప్పుడు తెగిన కొయ్య భాగంలో రంపం బిగిసిపోకుండా సులభంగా వచ్చేందుకు పెట్టే కొయ్యపేడు (కో. 34).

పచ్చిరిముక్క: పర్యా. చూ. పచ్చిరి[3]: పడవ నిర్మాణ సమయంలో పడవకింద పెట్టిన కొయ్య కర్ర ఎత్తు చాలకపోతే ఏరువా కిందపెట్టే కర్ర ముక్క (కో. 37).

పంచములు: కాలువలలో చేపలుపట్టే ఒక జాతి (కో. 35).

పంచరంగ: తెల్లగా ఉండి కదుర్ల జాతికి చెందిన చేప (కో. 39).

పంచులు: ఈతపుల్లల కలుపుతూ కట్టిన కట్లను 'పంచులు' అంటారు. చెట్ల తీగలతో లేక నులకతో కడతారు (కో. 27).

పంచె: తెరచాపగుడ్డ. గూడచాప (తె. 41).

పంజరదొండేపు: పొడవు ఎక్కువ. పసుపు, తెలుపు కలసిన రంగు. తోక పూర్తిగా పసుపు రంగులో ఉంటుంది (కో. 45).

పంజరంపాము: వెడల్పు నోరు, పొడుగాటి తోక కలిగి సుమారు ఐదు అడుగుల పొడవు ఉండే నల్లని పాము. శరీరంపైన మచ్చలుంటాయి. ఎప్పుడూ నీళ్ళలోనే ఉంటుంది. చిన్న చిన్న కప్పలు, చేపలు దీని ఆహారం (రా. 29).

పంజసొర: చూ. సొర: ఒక రకం సొరజాతి చేప (కో. 39).

పటన్: (ఉర్దూ): వాలకచేప (తె. 14).

పటాకు: రూ. చూ. టపాకు (తె. 29).

పటాసు: పర్యా. చూ. పటాకు: టపాకాయ (తె. 27).

పటికలేటిరేవు: చేపలు లభ్యమయ్యే ప్రదేశం (కో. 9).

పటియా: పడవ ముందు భాగంలో వెనుక భాగంలో ఉండే తట్టు (కో. 47).

పటిలగూడెంకుంట: చేపలుండే ప్రదేశం (తె. 5).

పట్ట: గోనెసంచి పట్ట. ఎగుమతి చేసేటప్పుడు చేపలు బుట్టలో పెట్టి పైన పట్టలు కట్టి ఎగుమతి చేస్తారు.

పట్టపుకాపులు: పర్యా. చూ. పట్టిపోళ్ళు: చేపలు పట్టే ఒక జాతివారు. అనాగరీకులు. చెరువులో పీకల వరకు నీరున్నపుడు వీరిచేత దేవిస్తారు (కో. 6) (మాతృభాష తమిళం).

పట్టపురాజులు: పర్యా. చూ. పట్టిపోళ్ళు: 1. చేపలు పట్టే ఒకజాతివారు. అనాగరీకులు. చెరువులో పీకల్ల వరకు నీరున్నపుడు వీరిచేత దేవిస్తారు. 2. మాతల

భాష తమిళం (కో. 15).

పట్టపోళ్ళు: రూ. చూ. పట్టిపోళ్ళు (కో. 3).

పట్టాణిరాసి: కింద సన్నం, పైన వెడల్పుగా ఉండి తెల్లని రంగులో శంకువులాగ ఉండే ఒకరకం గుల్ల (కో. 3).

పట్టిచామర: తెల్లరంగులో ఉండే చామర జాతిచేప (కో. 44).

పట్టిడితాడు: చేపల బుట్టమీద కట్టిన తాడు. బుట్టను తగిలించుకునేందుకు లేక పట్టుకునేందు కిది ఉపయోగం (కో. 48).

పట్టిడి: బ. పట్టీలు: కాళ్ళకు ధరించే వెండి గొలుసులు (కో. 34, 45).

పట్టిడీ: వలలో 'కెడితాడు' కింద (ఇరగొలలో) ఒక అంగుళం పొడవున వలకు దెబ్బ తగులకుండా వేసిన దారపు కట్టు. వెడల్పుంటుంది (కో. 50).

పట్టిపోళ్ళు: ఉ. పట్టపోల్లు; రూ. పట్టపోళ్ళు; పర్యా. పట్టపు కాపులు, పట్టపురాజులు, మద్రాసోళ్ళు: 1. చేపలుపట్టే ఒక జాతివారు. అనాగరీకులు. చెరువులలో పీకలదాకా నీరున్నపుడు వీరిచేత దేవిస్తారు. 2. మాతృభాష తమిళం (కో. 3, 7, 8, 43).

పట్టిసావడి: ఉ. పట్టిసావాడి; బ. పట్టిసావళ్ళు; చూ. సావడ: ఒక రకము సావడ జాతిచేప (కో. 39, 49).

పట్టు: 1. వలకర్ర పొడుగు అల్లేటప్పుడు వెళ్ళే పట్టు. తిరిగి మరలా వచ్చినదాన్ని రెండోపట్టు అంటారు (రెండుపట్లు అల్లాం) (కో. 54); 2. కిందనుంచి పైదాకా అల్లిన వలను పట్టు అంటారు (కో. 50).

పట్టుకర్ర: పడవ చెక్కలకు కట్టే తాడు. వదులు లేకుండా బిగువుగా ఉండేట్లు తాడును మెలివేసి కట్టటానికుపయోగించే వెదురుకర్ర. సుమారు మూరెడు పొడవుంటుంది (కో. 47).

పట్టుడుపుల్ల: పర్యా. చూ. లంగరు: చివర వంక తిరిగి ఉండే ఇనుప పరికరం. ఇసుకలో ఈ భాగం కూరుకొని పడవను కదలనీయదు (కో. 12).

పట్టుతాడు: ఉ. పట్టుదాడు: విసురుగాలానికి ఉన్న గాలం చువ్వకు చివర కట్టినతాడు. చేపగాలాన్ని లాగకుండా దీనిని చేతికి తగిలించుకుంటారు. ఈ తాడు కొడమను పట్టుకోవటానికి, కర్రకు తగిలించటానికి, ఇంట్లో మేకుకు తగిలించుకోవటానికి ఈ తాడు అనుకూలిస్తుంది (కో. 48; రా. 1).

పట్టుబద్ద: వల అల్లటంలో వాడే ఒక పరికరం(కో.38).

పట్టుబుడిది: పట్టుకొని విసిరే బుడిదీ (కో. 50).

పట్టె: వలలకు రంగుబోసే తొంటి (కో. 36).

పట్టెమంచం: పర్యా. పట్టెమంచం చుక్కలు, పట్టెమంచం: 1. నాలుగు దిశలలో కాంతివంతంగా ప్రకాశించే నాలుగు పెద్ద నక్షత్రాలు (రా. 1, 18; 21; కో. 16). 2. ఇందులో ఏడు చుక్కలుంటాయి. వీటి గమనాన్ని బట్టి వేసవికాలం నిర్ణయిస్తారు (తె. 40). 3. ముందు వరుసగా మూడు నక్షత్రాలు అటుపై త్రిభుజాకారంలో మూడు నక్షత్రాలు ఉంటాయి. వేసవిలో వీటి జాడను బట్టి పొద్దులెక్కిస్తారు (తె. 39).

పట్టెమంచంచుక్కలు: నెల తిరిగిన తర్వాత ఇవి ప్రకాశిస్తాయి. ఈ చుక్కల ఉనికిని బట్టి చేపల వేటకు వెళ్ళి తిరిగివస్తారు (కో. 22, 33).

పడ: రూ. పడి, పలి: పర్యా. చూ. లంగరు: లంగరు చివర వంకరతిరిగి ఉండే ఇనుప పరికరం. ఇసుకలో ఈ భాగం కూరుకొని పడవను కదలనీయదు (కో. 53).

పడకణస: ఒకరకం చేప (కో. 39).

పడక బద్దలు: ఆసులో సరుకులు వేసుకునేందుకు అమర్చిన వెదురుబద్దల తడికలు (కో. 22).

పడతాడు: లంగరుకు కట్టేతాడు. ఈ తాడుకు ఎద్దాడు కడతారు (కో. 53).

పడమటకొమ్మ: పర్యా. పడమటిగాలికొమ్మ: తెప్ప పడమటి భాగంలోని కొయ్యను పడమటి గాలికొమ్మ అంటారు (కో. 50).

పడమటగాలి: ఉ. పడమటి గాలి, పడమరగాలి, పటమటగాలి, పనమటిగాలి, పర్మటగాలి. పర్యా. మెట్టగాలి: వేసవిలో పడమటి దిశనుంచి వీచేగాలి. ఈ గాలి వీస్తే ఎండాకాలంలో బాగా ఎండలు కాస్తాయని, వడదెబ్బ తగులుతుందని వీరి భయం. వేటకువెళ్ళరు. దీనినే మెట్టగాలి అంటారు. ఇది వీస్తే సముద్రపు నీళ్ళు బురదగా ఉంటాయి (కో. 12, 14, 23, 35, 40; తె. 9, 22, 39; రా. 2, 6, 7, 15, 18, 22, 24, 27).

పడమటిగాలికొమ్మ: పర్యా. చూ. పడమటకొమ్మ: తెప్ప పడమటి భాగంలోని కొయ్యలను పడమటి కొమ్మ అంటారు (కో. 45).

పడమటిచుక్క: పడమట దిక్కున పొడిచే చుక్క (కో. 45).

పడమటి మూల: దక్షిణ, పడమర దిశల మధ్య (తె. 18).

పడవ: చేపలు పట్టటానికి కుపయోగించే పడవ.

మానుతో చేస్తారు. పడవను ప్రత్యేకంగా తయారు చేస్తారు. బూర్జు, మామిడి, నేరేడు, మద్దికర్రలలో ఏదో ఒకదానితో తయారుచేస్తారు (కో. 6, 9, 51); (చూ. చి. 95).

పడవకాచేతీగ: పడవకు తగిలించిన తీగ (కో. 34).

పడవగుమస్తా: లెక్కలు, తూనికలు, రాతకోతలు, కాలువల నీటి మట్టం మొదలయినవి పరిశీలించే వ్యక్తి (కో. 22).

పడవతల: పడవ ముందు భాగం (కో. 3).

పడవతిప్పు: పడవ దిక్కును మార్చు (కో. 13).

పడవనువదలు: పడవను ప్రయాణం కోసం వదలి పెట్టటం (కో. 22).

పడవబొంది: పడవ నిర్మించేటప్పుడు ఎత్తు ఎక్కువైతే పడవ కింది తవ్వేగొయ్యి (కో. 37).

పడవమేస్త్రీ: పడవను నడిపే వాళ్ళమీద అజమాయిషి చేసే వాడు (కో. 32).

పడవమోయు: పడవ కింది ఇసుక తగులు లేదా పడవ ఇసుకమీద మోయు (తె. 41).

పడవలోతు: పడవ నీటిలో ఉన్నప్పుడు అదిమునిగే లోతు సాధారణంగా చేపలు పట్టే పడవలు నీటిలో మునిగే లోతు ఒకగజం ఉంటుంది (కో. 54).

పడవవలందరాజులు: చేపలు పట్టే ఒక జాతివారు (కో. 7).

పడవ ఒడ్డుకోయు: పడవ ఇసుకలో కూరుకోవటం (కో. 45).

పడవఒరుగు: పడవ ఒకవైపుకు ఒరగటం (తె. 41).

పడి: రూ. పడిది; పర్యా. పడిచెక్క: 1. పడవ అంచు చెక్క. దీనిమీద కళాసీలు నడుస్తూగెడలతో పడవను నెడతారు (కొ. 37, 38). 2. రూ. చూ. పడ (కో. 47).

పడిచెక్క: పర్యా. చూ. పడి: పడవ అంచుచెక్క. దీనిపై కళాసీలు నడుస్తూ గెడలతో పడవను నెడతారు (కో. 22, 34, 36).

పడితాడు: లంగరుతాడు (కో. 49).

పడితిచెక్క: రూ. చూ. పడిది (కో. 39).

పడిది: ఉ. పడితి, పడిదు, పడుదు; రూ. పడిదిచెక్క, పడిదికట్టు; తెప్పకొయ్య (కొమ్మ)ల పైభాగంలో ఉండే చెక్క. ఇవి రెండుపైపులా, పక్కల ఎత్తుగా అంచుచెక్కలుగా కడతారు. ఇవి మామిడి కొయ్యతో చేస్తారు (కో. 39, 45, 50; 53, 54).

పడిబోడిద: పడవ పక్కకు లాగటం (కో. 34).

పడిమేలు: మనిషి మోయలేని బరువున ఉండే చేప (కో. 53).

పడిరాయి: లంగరుకు బరువుకోసం కట్టిన పెద్దరాయి (కో. 46).

పడు: చేపవలలో చిక్కుకొనటాన్ని పడు అంటారు (తె. 37).

పడుదు దన్నుముక్క: పడుదు కొయ్యలకు ముందు ఉండే చిన్నకొయ్య. దీని తర్వాత పడుదులు ఉంటాయి (కో. 45).

పడ్నె: బ. పడ్నెలు: విసురొలలో పొరెం నుంచి నిలువు తాడు ప్రారంభమయ్యేవరకు ఉన్న తాడు. ఇది వల చుట్టులో అంతర్భాగానికి చిహ్నం (తె. 9).

పణం: పర్యా. పొణాలు: చేపల తూనికలో ఒక ప్రమాణం (కో. 38, 45).

పణుకు: గొరస జాతికి చెందిన చేప (కో. 46).

పణ్ణుకపురు: తెప్పను నీటిలో నుండి ఒడ్డుకు మోసుకు వచ్చే కొబ్బరితాడు. చాలా లావుగా, బలంగా ఉంటుంది (కో. 1).

పంటకర్ర: బరిసె. నీటిపిల్లుల వేటాడే సాధనం. పొడుగాటి కర్రకు, కిందివైపు పదునుతో ఉన్న ఇనుపముక్క ఉంటుంది (కో. 42).

పంటకాలువ: ఉ. పంటకాలవ: చేపలుండే ప్రదేశం. పడవలు నడిచే కాలువ (కో. 28, 30).

పంటి: ఉ. పంటె; రూ. పంటి; పర్యా. చూ. రాటి: 1. ఇది రాట్నంవలె గుండ్రంగా ఉండి మూడేసి వెదురు బద్దలు రెండువైపులా కట్టబడి ఉంటాయి. (* ఆకారంలో ఉంటుంది) ఆ రెంటిని కలుపుతూ మధ్య ఒక కర్ర తగిలించి ఉంచుతారు. వెదురుబద్దల చివరలకు నులకతాళ్ళు రెండు వైపులకు కడతారు. దీనిమీద నూలు చిలపలను చుట్టి ఎన్నిపోగులు కావాలనుకుంటే అన్ని పోగులు చివరను పుచ్చుకొని చేతికి చుట్టుకుంటారు. దీనినే రాటి అనికూడా అంటారు (కో. 14); 2. వలకు తొగరు పెట్టటానికి ముందు తొగరును తాటిచెట్టు బోదె (మొదలుతొలచి నది)లో పోసి అందులో వలను ముంచుతారు. ఈ తొగరు పోసే చెట్టుబోదెనే 'పంటి' అంటారు (రా. 2, 3, 7, 13-15, 21, 32).

పంటికర్ర: నూలును ఏపోగు కాపోగు తీసే సాధనం. వంకరగా ఉండే కర్ర (కో. 52).

పంటకోల: బిళ్ళలు గల ఉలుగులు మూడు-నాల్గు అడుగులకర్ర. చేపల పొడిచేది (కో. 21).

పంట్లు: బండ్లు, కార్లు, లారీలు మొదలయిన పెద్దవాహనాలను దాటించటానికి ఉపయోగించే పెద్ద పడవ,

ఇవి పెద్ద సంస్థల యాజమాన్యంలో లేక ప్రభుత్వ యాజమాన్యంలో ఉంటాయి (కో. 32).

పండాలమ్మోరు: ఒక దేవత. ఈమెకు ఇటుకతో గుడికట్టి సీతానగరం పల్లీయులు పూజిస్తున్నారు. ఈమెకు గొర్రెలను, మేకలను బలియిస్తారు. చేపలు పడని కాలంలో ఈ అమ్మవారికి పూజలు చేస్తుంటారు (కో. 53).

పండుకప్ప: ఉ. పండుగప్ప. పండుగొప్ప; పర్యా. పండుచెక్క, పక్కమీను: సుమారు బారెడు పొడవున ఉండి కడుపుకింద తెల్లగా ఉండే నల్లని చేప. ఏటిలోఉండే చేపలు ఎర్రగా తెల్లగా ఉంటాయి. దీని వళ్ళంతా ముళ్ళుంటాయి. వెన్నుమీద రెక్క, తోకరెక్కలుంటాయి. వెన్నుమీద ముల్లుండి, వీపు గరుకుగా ఉంటుంది. మూతి పందిముట్టెలాగా కొంచెం ముందుకు ఉంటుంది. కొవ్వు ఎక్కువగా ఉంటుంది. నవంబరు, డిశెంబరు మాసాల్లో ఎక్కువగా దొరుకుతాయి. సుమారు మణుగు బరువుండి, బలంగా ఉండే యీ చేపలు వల్లలను సైతం తెంచుకుని పోగలవు. వీటిని పట్టుకోవటానికి పల్లీయులు మిక్కిలి శ్రమపడతారు. మంచి రుచిగల చేప. మార్కెట్టులో దీనికి గిరాకీ హెచ్చు. పెద్దచేప ఖరీదు రూ. 8 ల దాకా ఉంటుంది (కో. 4, 16, 24, 25, 31).

పండుకప్పలగాలం: ఉ. పండకప్పగాలం, పండగప్పలగాలం, పండిగొప్పలగాలం; పర్యా. చూ. పెద్దగాలం: దాదాపు రెండు బారల పొడవుండే కర్రకు చిటికెనవేలు లావు రెండుబారల పొడవు ఉండే నూలుతాడు గట్టి, దానికి గాలం కడతారు. గాలం పెద్ద పరిమాణంలో ఉంటుంది. చాలా బలంగా ఉంటుంది. రెండు మణుగుల బరువున్న చేపలుగూడా పడతాయి. ఈ గాలానికి కప్పలు, బురదమట్టలు, కోడిపేగులు, మేక నెత్తురు, ఎర్రలు, జలగలు, తారంట్లా చేపలు ఎరగా ఉపయోగిస్తారు. గాలానికి కొరమేనులు, సావడచేపలు పడతాయి (కో. 26, 38).

పండుగచ్చ: చూ. గచ్చ: గచ్చచేపలలో పోతుచేప. మగచేప (కో. 21).

పండుగురక: పర్యా. ఎంపల: తల లావుగా, సన్నంగా ఉండే ఎర్రటి చేప (కో. 15).

పండుచెక్క: పర్యా. చూ. పండుకప్ప: సుమారు ఐదడుగుల పొడవుపెరిగే సముద్రపు చేప. ఉప్పుటేర్లలో, నదీముఖ ద్వారాలలో దొరుకుతుంది. రొయ్యలను ఎరగావేసి పడతారు. ముందు, వెనుక రెక్కలకు ఏడు పెద్దముల్లులుంటాయి. తోకరెక్క విసనకర్రలాగా విచ్చుకుంటుంది. దీని గాలి తిత్తిని ఇసిన్గ్లాస్ (Isinglass) తయారీకి ఉపయోగిస్తారు. మంచి రుచిగల చేప. సుమారు 200 పౌండ్లవరకు తూగుతుంది. రొయ్యలను ఇది పట్టేటప్పుడు దీని జాడను తెలుసుకుంటారు (కో. 29).

పండుచేప: ఉ. పండుజేప, పండుచాప, పండుసేప, పొండుసేప, బద్దపరుపుగా ఉండి, నోరు వెడల్పుగా ఉండే లేత ఎరుపురంగు చేప. సుమారు రెండు మూరల పొడవు పెరుగుతుంది. బలం కలిగిన చేప. మణుగు చేపల ధర రూ. 20/-ల దాకా ఉంటుంది. గోధుమ వర్ణం కలిగిన యీ చేప గోదావరి ప్రాంతంలో ఎక్కువగా లభ్యమవుతుంది. ముట్టె కొంచెం సన్నగా, తోక వెడల్పుగా, తెల్లగా, పొడవుగా ఉంటుంది యీ చేప. వెన్నుమీద మెడ దగ్గరనుంచి తోకదాకా ఒక బెత్తెడు ఎత్తుగల రెక్క ఉంటుంది. లంఖణాలు చేసి నిస్సత్తువగా ఉన్న వారికి పథ్యానికి పనిచేస్తుంది (కో. 6, 7, 9, 11, 16, 23, 35, 39, 44).

పండుచేపగాలం: పర్యా. చూ. దామెరగాలం; పొడవైన తాడుకు 30 నుంచి 60 దాకా గాలాలు కడతారు. తొడలోతు నీళ్ళలో అక్కడక్కడ కర్రపుల్లలు గుచ్చి ఈ తాడును ఆ కర్రలకు కట్టి గాలాలను నీటిలోనికి విసురుతారు. ఈ తాడు 60 నుంచి 90 గజాలదాకా పొడవుంటుంది. ఈ గాలాలకు ఎర్రలు, ఎండ్రకాయలు, చిన్న చేపలు, కప్పలు ఎరలుగా వాడుతారు. సరస్సులలో, చెరువులలో, నదులలో, జలాశయాలలో, కాలువలలో ఈ తాడును వాడుతారు. వాలగలు, కంసెలు, మార్పులు, పూమొట్ట చేపలు మొదలైన చేపలు పడతాయి (కో. 31).

పండుజెల్ల: చూ. జెల్ల: నాల్గంగుళాల పొడవు, ఒక అంగుళం వెడల్పుగా ఉంటుంది. చిట్టిజెల్లవలె ఉంటుంది (తె. 13).

పండుగలు: సంవత్సరంలో జాలరులు జరుపుకునే పండుగలు. ఏకాదశి, దసరా, దీపావళి, కోర్ల పున్నం, కాముని పున్నం, సంక్రాంతి, శివరాత్రి, ఉగాది మొ॥ జరుపుకుంటారు (కో. 43).

పండుమీను: పర్యా. చూ. పండుకప్ప: సుమారు ఐదడుగుల పొడవుపెరిగే సముద్రపు చేప. ఉప్పుటేర్లలో, నదీముఖద్వారాలలో దొరుకుతుంది.

రొయ్యలను ఎరగావేసి పడతారు. ముందు వెనుక రెక్కలకు ఏడు పెద్ద ముళ్ళుంటాయి. తోకరెక్క విసనకర్రలాగా విచ్చుకుంటుంది. దీని గాలితిత్తిని ఇసిన్‌గ్లాస్ (I. inglass) తయారీకి ఉపయోగిస్తారు. మంచి రుచిగల చేప. సుమారు 200 పౌండ్లవరకూ తూగుతుంది. రొయ్యలను ఇది పట్టేటప్పుడు దీని జాడను తెలుసుకుంటారు (కో. 16) (చూ.చి. 130).

పండుమొయ్య: ఉ. పండుమొయ: మొయ్యజాతికి చెందిన యీ ఎరుపురంగు రాతిచేప సుమారు బారెడు పొడవుంటుంది. కచ్చిలితే వలలో పోటెక్కువ (కో. 45).

పండువల: దీని పొడుగు 15 బారలు. వెడల్పు 9 మూరలు. కన్ను పరిమాణం 4 చదరపు అంగుళాలుంటుంది. దీనిని సముద్రంలో లోతులో వాడుతారు (కో. 15).

పంద్రకొలుం: చెరువులో చేపలను పట్టటానికి ఉపయోగించే సాధనం. చేప తేలగానే గట్టిగా చేపపైని దీనితో పోటుపొడుస్తారు. దీని కన్ను ఇనుపముళ్ళు చేపకు గుచ్చుకుంటాయి. అప్పుడా చేపను పైకి తీస్తారు (కో. 14).

పండ్లదబ్బ: 'కొడమ' పుల్లల కలుపుతూ కట్టినదబ్బ (రా. 16).

పండ్లు: ఎలుముకర్రకు ఆ వైపు ఈ వైపుగల పల్లు (తె. 14, 21).

పంద్రెండు పోగులగాలం: చేపలు పట్టేగాలాలలో ఇదొకటి. దీనికి పన్నెండు పోగులుంటాయి (కో. 45).

పతి: చిన్ననీటి గుంట; వర్షంనీళ్ళు నిలిచే పల్లపు ప్రదేశం (కో. 23).

పత్తికణస: ఒక రకం చేప (కో. 39).

పత్తికొండచెరువు: పత్తికొండలో చేపలుపట్టే చెరువు. (రా. 31).

పత్తిగొరస: చూ. గొరస; గొరసజాతి చేప (కో. 39).

పత్తిచేపవల: పత్తిదారంతో తయారుచేస్తారు. పొడవు 8 గజాలు. వెడల్పు 6 గజాలు (కో. 38).

పత్తితాడు: వలకుపైన లేక కిందకట్టే నూలుతాడు (కో. 33, 41).

పత్తిపాణికి: సుమారు అడుగు పొడవుండే ఎరుపురంగు చేప (కో. 50).

పత్తిమడి: పత్తిదారంతో తయారుచేస్తారు. 'జనం మడి' పైన ఉండే భాగమే 'పత్తిమడి'. ఇది పెద్దాలలో ఒక భాగం (కో. 49).

పదకొండుమాల్లు: అన్కాలలో పదకొండో మాల్గ చుట్టు (తె. 26).

పదకొండు చుట్లవల: పర్యా పదకొండు వరుసలవల విసురువల జాతికి చెందినవల (కో. 18).

పదకొండు వరుసలవల: పర్యా. చూ. పదకొండు చుట్లవల: విసురువలల జాతికి చెందిన వల (కో. 18).

పదకొండోనెంబరు గాలం: చేపలుపట్టే గాలాలలో ఇదొకటి. నడిపి గాలం. మధ్యరకం. పెద్దది, చిన్నది గాకుండా మధ్యరకం గాలం (కో. 42).

పదమూడుచుట్లవల: పర్యా.చూ. తర్సన్కాల: విసురువలల జాతివల. 30 లేక 40 నెంబరునూలు 3 పోగులు పురిబెట్టి ఈ వల అల్లుతారు. సన్నపొలకన్నుకంటె కొంచెం పెద్దదిగా ఉంటుందీ వలకన్ను. కన్ను ఒక చదరపు అంగుళం పరిమాణంలో ఉంటుంది. ఈ వలకు 14 చేదాళ్ళుంటాయి. (చేతాడు అంటే నిలువు తాడు). ఒక్కొక్క నిలువుతాడుకు 3 కుర్దాళ్ళుంటాయి. మూడుకళ్ళకొక ఇనుపడుచ ఉంటుంది. ఇందులో 7 చుట్ల పైవల, 6 చుట్ల కిందివల. ఈ వల అన్నికాలాలలోను ఉపయోగపడుతుంది. ఈ వలలో బురదమట్ట, జెల్ల, పరక మొదలయిన చేపలు పడతాయి (తె. 37, 39).

పదమూడు కళ్ళనర్కు: సన్నపొల, ఎర్నాల, అన్కాలల్లో తొమ్మిది ముప్పెచ్చుల మాల్లు చుట్టు చివరను పదమూడు కళ్ళనర్కు అంటారు (తె. 17).

పదమూడు పదిహేనులు: సన్నపువల, ఎదర్నాలల్లో తొమ్మిదిమాల్లు తరువాత చుట్టు. 975 కన్నులుంటాయి (తె. 24).

పదమూడు పాయుని పెచ్చులు: సన్నపొల, అన్కాల, ఎదర్నాలల్లో తొమ్మిది ముప్పెచ్చులు తరువాత చుట్టు. 975 కన్నులుంటాయి (తె. 22).

పదమూడు మాల్గలు: విసురాలలో కన్నుల లెక్కకు సంబంధించిన ప్రమాణపదం. 1 మాల్గ = 12 పెచ్చులు (రా. 36).

పదమూడు మాల్లనర్కు: పదిహేను పెచ్చుల చుట్టులో చివర (తె. 18).

పదమూడో నెంబరుగాలం: పర్యా. చూ. చిన్న గాలం: పొడవైన సన్నటి వెదురు కర్రకు సన్నటి నూలుతాటిని కట్టి, దానికి గాలం కడతారు. కర్ర నుంచి అరగజం దూరంలో తాడుకు బెండు కడతారు. తాడు చివరలో గాలం కడతారు.

చేప పడగానే బెండు మునుగుతుంది. చేపను తీసుకుని బుట్టలో వేసుకుంటారు. అన్ని రకాల చేపలు పడతాయి (కో. 42; తె. 39).

పదహారు ఇరువదులు: సన్నపువల, తర్సన్కొల, అన్కొల, తర్సనాల్బొలలో పన్నెండు పెచ్చుల చుట్టు. చుట్టుతరువాత చుట్టు. ఇవి వట్టి చుట్లు (తె. 9).

పదహారు చుట్లవల: చూ. విసురువల: తర్బొల అంటారు. విసురువలల జాతివల. మరీ చిన్నదిగ ఉంటుంది. కన్ను ఈతఆకు పరిమాణంలో ఉంటుంది. సన్నచేపలు పడే వల. ఈ వలలో పదారు చుట్లుంటాయి (కో. 18, 22; తె. 39).

పదహారు తొమ్మిది పెచ్చులు: సన్నపువల, తర్సన్కొల, అన్కొల, తర్సనాల్బొలలో పదహారు ఇరువదులు చుట్టు తరువాత చుట్టు. 16 మాల్లు, మాలుగకు తొమ్మిది తొమ్మిది పెచ్చులూ ఉంటాయి (తె. 9).

పదహారు తొమ్ముదులు: సన్నపువల, ఎదర్బొలల్లో పదహారు బట్టల తరువాత చుట్టు. 1104 కన్నులుంటాయి (తె. 24).

పదహారుబట్టలు: సన్నపువల, ఎదర్బొలల్లో పదమూడు పదిహేనుల తరువాతచుట్టు. 960 కన్నులుంటాయి (తె. 22, 24, 25).

పదహారుమాల్గలు: విసురువలలో కన్నుల లెక్కకు సంబంధించిన ప్రమాణపదం. 1 మాల్గ = 15 పెచ్చులు (రా. 36).

పదహారుమాల్లు: సన్నపువల, ఎర్బొలలో తొమ్మిది ముప్పెచ్చులమాల్లుచుట్టు తరువాతచుట్టు (తె. 17).

పదాలు: ముక్కుడొలలో కిందివైపుగల అనేక చిన్న తాళ్ళు (రా. 31).

పదికళ్ళపరిసె: ఎదర్బొలలో ఒకభాగం. ఈ చుట్టులో పదికళ్ళ వరుసలుంటాయి (రా. 28).

పదిచుట్లవల: పర్యా. చూ. పలుచననుకొల: చేపలు పట్టే వలలో ఇదొకరకం. చేతాళ్ళుంటాయి. చేతాడుకు మూడు కుర్రతాళ్ళుంటాయి. వల పది చుట్లుంటుంది. పెద్దనుకొలలో పడని చేపలు ఈ వలలో పడతాయి. కన్ను తరస ననుకొలకన్న పెద్దది. దీనిలో పడని చేప తరసననుకొలలో పడుతుంది (తె. 37).

పదిమంది కూడిపోవు: చాలామంది కలిసి చేపలను పట్టటానికి వెళ్ళటం (తె. 18).

పదిమాల్గు: అన్కొలలో పదోమాల్గుచుట్టు (తె. 26).

పదిమూళ్ళచుట్టు: గిడిసొలలో 12 మూరలచుట్టు తర్వాతభాగం. 12 మూరలచుట్టుకంటే చిన్న కళ్ళుంటాయి (కో. 24).

పదిహేడుమాల్లపర్కు: పదిహేనుమాల్ల చుట్టులో చివర (తె. 18).

పదిహేడుమాల్లు: సన్నపువల, ఎదర్బొల, పల్చటొలలో పదిహేను పెచ్చుల తరువాత చుట్టు. 15 పెచ్చులు, 3 పెచ్చులూ ఉంటాయి. తరువాత 3 పెచ్చులువేస్తారు. మొత్తం 30 పెచ్చులుంటాయి. పదిహేడుమాల్లనరుకు దీని తరువాత ఉంటుంది. (తె. 18).

పదిహేనుచుట్లవల: పర్యా. చూ. ఎదర్బొల: విసురువలల జాతివల. ఈ వలకు 30 నెంబరు నూలు 4 పోగులులతో వలలోని చౌదాళ్ళ (నిలువుతాళ్ళు లేదా నిర్దాళ్ళ)కు, ఎనతాళ్ళ (కర్రతాళ్ళు లేదా కుర్దాళ్ళ)కు 10 నెంబరు నూలు వాడుతారు. 15 చుట్లుంటుంది. మొట్టమొదటిచుట్టు 30 కళ్ళుంటాయి. రెండోచుట్టు 60 కళ్ళుంటాయి. ఇట్లా ప్రతిచుట్టుకూ కళ్ళరెట్టింపు అవుతాయి. 15 చుట్ల దాకా ఇదే పద్ధతిలో ఉంటుంది వల. ముందు 7 చుట్లు ఆయపొల అనీ, కింది 8 చుట్లూ అడుగు వల అనీ అంటారు. పరిమాణం ఆరేడు అంగుళాల దాకా ఉంటుంది. మూడు-నాలుగు కళ్ళకొక ఇనుప పూస చొప్పున కడతారు. ఇనుపపూస 1½ అంగుళాల పరిమాణంలో ఉంటుంది. పన్నెండు నిర్దాళ్ళు, 36 కుర్దాళ్ళు ఉంటాయి. ప్రతిరోజు వల ఆరవేస్తారు. అన్ని కాలాలలో దీన్ని వాడుతారు. ఈ వలలో పరక, జెల్ల, చందమామ, గురక, గురిజె, పాపెర్లు, గంగరొయ్యలు, మొయ్యలు మొదలైన పెద్దజాతి చేపలు పడతాయి (తె. 28, 29).

పదిహేనుతచ్చులు: విసురొలల్లో ఇది ఒక కళ్ళ భాగం. ముక్కుడొలలో ఇదొకభాగం. ఈ భాగం వల పైపైపు ఉంటుంది (తె. 1, 18).

పదిహేను పెచ్చులచుట్లు: విసురువలలో ఒకభాగం (రా. 22).

పదిహేను పెచ్చులు: ఉ. పదియేను పెచ్చుల్, పదియేను యెచ్చులు, పదియేను బెచ్చుల్: ఇది వలలనుబట్టి వస్తుంది. కొన్నింటిలో 20, 30 పెచ్చుల తరువాతచుట్టు సన్నపొల, ఎద్దర్బొల, పల్చటొల, అనునొల, ఉద్దొలలో తొమ్మిది ముప్పెచ్చుల్ తరువాతచుట్టు. 10 కచ్చులుకట్టి 5 పెచ్చులు

వేస్తారు. మరలా 20 కచ్చులుకట్టి 5 పెచ్చులు వేస్తారు. మరలా 8 కచ్చులుకట్టి 5 పెచ్చులు వేస్తారు. అక్కడకు 15 మూలు 30 కళ్ళకు నరుకొస్తుంది (తె. 12, 14, 16, 18).

పదునాలుగు కన్నులవల: కిందివల జాతిదే. మెలివలకంటె కొంచెం పెద్దకన్ను (కో. 3).

పదునాలుగో నెంబరుగాలం: పర్యా. చూ. చిన్నగాలం; ఆటగాలం, ఎర్రగాలం, బుడ్డగాలం, రేజర్ గాలం: పొడవైన సన్నటి వెదురు కర్రకు సన్నటి నూలు తాటినికట్టి దానికి గాలం కడతారు. కర్ర నుంచి అరగజం దూరంలో తాడుకు బెండు కడతారు. తాడు చివరలో గాలం కడతారు. చేప పడగానే బెండు మునుగుతుంది. చేపను తీసుకొని బుట్టలో తీసుకుంటారు. అన్ని రకాల చేపలు పడతాయి (తె. 38).

పదునాలుగో నెంబరుచుట్టు: గిడిసొలలో 15 నెంబరు చుట్టుకింద ఉండే వలభాగం (కో. 36).

పదును: 1. ఏకాదశినుంచి పంచమివరకు మధ్యగల కాలం (కో. 24). 2. సముద్రంనుంచి కెరటం వచ్చి దరిని తాకి వెళ్ళటం (కో. 45). 3. చేపలు పడేకాలం (కో. 27). 4. ప్రతి అమావాస్యకూ, పౌర్ణమికీ సముద్రం నీరు పొంగి ఒడ్డుకు తగలటం (కో. 45).

పదునుభాగం: చాకులలో పదునుగా ఉన్నభాగం (కో. 40).

పదులు: ఏ. పది—; బ. పదులు: రూ. పదుళ్ళు; పర్యా. పూస పదులు వలలో ఒకభాగం. విసురాలలో 60 కళ్ళు, 10 వరుసలు ఉండేభాగం పేరు పది. ఇదే చివరిచుట్టు. ఎక్కువ మాల్గలుంటాయి. మీదివల దెబ్బతినకుండా ఉండేందుకు, వేస్తారు. పచ్చునివలలో పారెం వెంబడి కన్నులుగల ప్రదేశం పది (కో. 16, 18; తె. 2, 3, 6, 7, 35; రా. 3, 7, 9, 16, 34–36).

పదో నెంబరుగాలం: అన్నిటికంటే పెద్దగాలం. జెల్లలుపడతాయి (కో. 42, 45).

పద్దెనిమిదిచుట్లవల: చూ. విసురొల: విసురొలల జాతివల. ఇందులో పద్దెనిమిది చుట్లుంటాయి (తె. 37, 38).

పద్దెనిమిదిపోగుల మడుగువల: చూ. కొంటివల: కొంటివల జాతివల. ఆకారం కొంటివలవలెనే ఉంటుంది. పెద్దపెద్ద చేపలు పడతాయి (కో. 34).

పద్దెనిమిదిమాల్లనరుక్కు: పద్దెనిమిదిమాల్లు చుట్టులో చివర (తె. 18).

పద్దెనిమిదిమాల్లు: సన్నపొల, ఎద్దర్పొల, పల్చటొలల్లో పదిహేడుమాల్లు తరువాతచుట్టు. 15 కచ్చులు కట్టి 3 పెచ్చులువేస్తారు. 28 కచ్చులుకట్టి 3 పెచ్చులు వేస్తారు. మొత్తం 30 కచ్చులు, పద్దెనిమిదిమాల్ల నరుక్కు (తె. 18).

పద్దెనిమిదో నెంబరుగాలం: వేలాడగట్టే గాలం. ఏటికి రెండువైపుల రెండుకొయ్యలపాతి ఏటిలో అడ్డంగా ఆ కొయ్యలకు ఒక తాడుకట్టి దానికి చాలా గాలాలు వేలాడగడతారు. వీటికి పెద్దచేపలు పడతాయి (కో. 25).

పన: తెప్పలను నిలపటానికి ఉపయోగించే కొయ్య; లంగరు, దీనికిపైన బరువుకోసం పెద్ద రాయి కడతారు (కో. 50, 54).

పనతాడు: వలచుట్టూఉన్న కర్రలోపలిభాగాన ఉన్నట్టి పైకివచ్చిన తాడు. వలను పైకిలాగినపుడు ముడి వేయటానికి ఉపయోగించే తాటి భాగం. మొట్టుతోపెల, రొయ్యతోపెల, సన్నతోపెల మొదలైన తోపెలలో ఉంటుంది. నూలుతోగానీ, నారతోగానీ అల్లిన తాడు (తె. 15, 23–25, 29).

పనసతేకి: ఒకరకం తేకిజాతి చేప (కో. 38).

పని: దర్భగడ్డి, పడవచెక్కల ఖాళీలనుంచి పడవ లోనికి నీరురాకుండా దీనితో ఆ ఖాళీలను పూడుస్తారు (కో. 50, 53).

పనికట్టు: పడవ ఖాళీలను దర్భతోపూడ్చి, దానిమీద కట్టే నులకతాడు కట్టు (కో. 53).

పనుకట్టు: నూలుపెట్టి అల్లే 'ఎలుం' రెండుచివరల పన్ను. సూదివలెఉండే భాగం. ఇక్కడే నూలు పోసి వల అల్లుతారు (కో, 34).

పన్నచెక్కలు: పన్నాయిభాగంలో ఉండే చెక్కలు (కో. 34).

పన్నపువల: విసురువలలుజాతికి చెందిన వల. దీన్నే నానుచువల అంటారు. కన్నుపరిమాణం $1\frac{1}{2}$ అంగుళాలుంటుంది. బొమ్మెలు, వాలుగలు పడతాయి (తె. 23).

పన్నా: రూ. పన్నాయి; పర్యా. చూ. తట్టు: 1. వలలు మొదలైనవి ఉంచుకోవటానికి వీలుగా పడవముందు, వెనుకభాగాలలో ఏర్పాటుచేసిన చోటు (కో. 16, 22, 24) 2. రవాణాపడవలో వెనుక లేక ముందు నిల్చోటానికి వీలుగాఉన్న చదునైన ప్రదేశం (తె. 41).

పన్నాయి: రూ. చూ. పన్నా.

పన్ను: బ. పన్నులు: వలలో ఎలుంకర్రకు అటూ, ఇటూ నూలుపెట్టేందుకు పళ్ళవలె కోసుగాఉన్న భాగం. నీటిలోపల వలను అంటిపెట్టుకునిఉంటుంది. మనిషి నోటివలె ఇది వలకు ఉపయోగపడుతుంది (కో. 5, 16, 31, 38, 45, 53).

పన్నుకవురు: పన్నుపాయ అనే తెరచాప కింది భాగంలో కట్టిన కొబ్బరినారతాడు (కో. 1, 3).

పన్నుగిరచలు: పర్యా. పరుగ: మూరెడు పొడవుంటుంది. మీసాలుంటాయి. కొద్దిగా ఎరుపు+నలుపు కలసిఉంటుంది చేప వెన్ను. పొట్ట తెల్లగా ఉంటుంది (కో. 50).

పన్నుపాయ: తెరచాప కిందిభాగం (కో. 1, 3).

పన్నెండుచుట్లవల: పర్యా. చూ. అనుకువల: విసురు వలలజాతికిచెందిన వల. ఈ వల ఇరవై నెంబరు నూలుతోను, నలభై నెంబరు నూలుతోను అల్లుతారు. ఈ వలలో పన్నెండుచుట్లు ఉంటాయి. పై భాగం ఎనిమిదిచుట్లు ఆయపువల, కిందిభాగం నాల్గుచుట్లు అడుగువల. కొన్నిచోట్ల పదకొండుచుట్లు మాత్రమే ఉంటాయి. వలకన్ను వేలుదూరే పరిమాణంలో ఉంటుంది. నానువల కళ్ళకంటె కొద్ది చిన్నకళ్ళు. చిన్న వరుసవలలాగనే దీనిని అల్లుతారు. అడుగు వలకు పూసలుకడతారు. ఇవి 230 నుంచి 250 దాకా ఉంటాయి. ఈ వల అల్లికకు కనీసం రెండునెలలు పడుతుంది. సుమారు 10 లడీల నూలు పడుతుంది. మూడేసిపోగులువేసి అల్లుతారు. ఇరవై నెంబరు నూలు పది కట్లుంటాయి. తరసునానువలకన్న కొంచెం పెద్దది. తాటివలకంటె చిన్నది. ఎద్దవరుస వలకంటె కొంచెంపెద్దది. సన్నపువలకంటె దడ్డుగా ఉంటుంది. ఈ వల అరవై బారల పొడవు, పదిబారల వెడల్పు ఉంటుంది (కో. 50, 53; తె. 2, 6, 11, 13, 32, 34, 37, 47, 58; రా. 2, 3, 7, 11–13, 16, 22, 24, 27, 34–36).

పన్నెండుపెచ్చులచుట్టు: సన్నపువల, అన్కొల, తర్సనాల్చొలల్లో తొమ్మిది ముప్పదిపెచ్చుల చుట్టు తరువాతచుట్టు. 12 మాల్లు. మాలుగుకు 30+30 కన్నులుంటాయి (తె. 9).

పన్నెండుపెచ్చులు: 1. పదమూడున్నర చుట్లుంటుంది. ఇది పల్చనాలలో 9 మాలగల, 30 పెచ్చుల తర్వాత వలభాగం (రా. 3, 22, 31) 2. ముక్కుడొలలో ఒక భాగం.

పన్నెండుమూర్లచుట్టు: గిడసాలలో పన్నెండు మూరల వెడల్పుభాగం. కయ్యోలవలె ఇది ఒక భాగం. కయ్యోలకంటె దంటమైన కళ్ళుంటాయి (కో. 24).

పన్నెండోనెంబరుగాలం: పర్యా. చూ. పెద్దగాలం: గాలంతాడు పెద్దగాఉంటుంది. కాబట్టి పెద్దగాలం అని పేరు. బారనుంచి రెండుబారల పొడవుఉన్న కర్రకు, చిటికెనవేలు లావు రెండుబారల పొడవు ఉండే నూలుతాడుగట్టి, దానికి గాలం కడతారు. గాలం పెద్ద పరిమాణంలో ఉంటుంది. చాలా బలంగా ఉండి, రెండుమణుగుల బరువుండే చేపలనుకూడా ఆపుతుంది. ఈ గాలానికి కప్పలు, బురదమట్టలు, కోడిపేగులు, మేకనెత్తురు, ఎర్రలు, జలగలు, తారంట్లాయి చేపలు ఎరగా గుచ్చుతారు. ఈ గాలానికి కొరమేనులు, సావడచేపలు, ఇంకా పెద్దచేపలు పడతాయి (కో. 39, 45).

పంత: 1. సముద్రపునీటితో తడిసిన ఇసుకప్రదేశం 2. తాళ్ళుపీకే మోజాకిఉన్న వంపు (కో. 37, 38).

పంతాలు: వలనుపన్నే పోగులు: నూలుపోగులు లేదా తాళ్ళు (కో. 24).

పంతెకాగ్గండ: నల్లగా జెగ్గలుజెగ్గలుగాఉండే ఒకరకం చేప (కో. 19).

పందాంచెక్క: అనేంపై పున ఉన్న చెక్కబల్ల. దీని కిందిభాగం గూడువలెఉంటుంది. దీనిపై నిల్చొని పడవ కదలటానికి గెడవేస్తారు (కో. 5).

పందికట్లు: 'అడితి'లో చెక్కలు కోసేటప్పుడు మనుష్యులు పడకుండాఉండేందుకు ఆధారంగా పెట్టుకొనే బొంగు. దీనిని నిలువుకర్రలపై కడతారు (కో. 34).

పందిగెండ: చూ. గెండ :గెండజాతి చేప. కలింగెండ చేపవలె ఉంటుంది.రెండు గజాల పొడవు, కలింగెడ కంఠ వెడల్పు ఉంటుంది. పొట్టెక్కువ. పెద్దపొట్టు. తెలుపురంగులో ఉంటుంది (తె. 9).

పందిగొరక: చూ. గొరక: గొరకజాతిచేప. మూతి ఎర్రగా ఉంటుంది. చేప నలుపు. మూరెడు పొడుగు. ముళ్లెక్కువ (కో. 7, 21).

పందిచేప: రకరకాల పొడవుల్లో, సుమారు పావుశేరు బరువు తూగే నలుపురంగు చేప. దీని మూతి పైభాగం, తోక పైభాగం పొడవుగా కిందిభాగం పొట్టిగా ఉంటుంది (తె. 38).

పందిపరక: ఉ. పందివర్క, పందిపర్క: సుమారు ఆరంగుళాల పొడవున ఉండే గుండ్రటిచేప. శరీరం మీద నల్లటి మచ్చలుంటాయి. మూతి పందిమూతి. నోరు వెడల్పు. కళ్లు నెత్తిమీద ఉంటాయి. పక్కల్లో చెమికలదగ్గర ఉండే ఈకలు, వీటికిందుగా పొట్ట

మీద ఉండే రెక్కలు వెడల్పుగా ఉంటాయి. వెన్ను మీది రెక్క పొడవుగా చివరల వెడల్పుగా ఉంటుంది. ముళ్ళుంటాయి. వీపుమీది ముల్లు రంపం లాగా ఉంటుంది, తోకదగ్గర, పొట్టకు, వెన్నుకు సమానాంతరంగా ఒక రెక్క ఉంటుంది. తోక కుచ్చుతోక. కొన్నిటి తోక చిన్నదిగ, గుండ్రంగా ఉంటుంది. చిన్న పొలుసు ఉంటుంది. దాదాపు అరకిలోదాకా బరువు పెరుగుతుంది (తె. 14, 15, 23, 26, 28, 37, 40).

పందిపరస: చాలా పెద్దది. బాతులాగా ఉంటుంది. రంగు నలుపు. చేపలు దీని ఆహారం (కో. 42).

పందిముక్కు జెల్ల: గజం నుంచి రెండుగజాల పొడవుంటుంది. మూర వెడల్పుంటుంది. తోక జాన పొడవుంటుంది. చీలికలుగా ఉంటుంది. మూతి పొడవుగా ఉంటుంది. పొట్టు, మీసాలుంటాయి. గుదం ముల్లు ఉంటుంది (తె. 14).

పందిముట్టె పరక: చూ. పరక: కొంచెం పొట్టిగా, వెడల్పుగా ఉంటుంది. నలుపురంగు చేప. రెక్కలుంటాయి. మూతి పందిమూతి (తె. 2).

పందిరి: వలను ఉతికి ఇంటిముందట పందిరిమీద ఎండేస్తారు. ఇంటిముందు వేసిన వసారా. తాటాకు, జమ్ము, తుత్తురుకట్టెలతో పందిరివేస్తారు (తె. 22).

పందిరికట్టు: పందిరివలకు, దాని కర్రలకు కలిపి కట్టిన కట్టునే పందిరికట్టు అంటారు (కో. 31).

పందిరిమావు: చూ. మావు: పందిరివలె చదరంగా ఉండే మావు. దీనికిగూడా ఆసులుంటాయి. ఈ ఆసులను గండవాయి అంటారు. తిప్పతీగతో మావుకు కట్లువేస్తారు. దీనిలో పెద్దబొచ్చెలు పడతాయి (కో. 4, 31, 33) (చూ. చి. 61)

పందిరివల: ఉ. పందిరొల; పర్యా. ఎత్తొల: 1. ఈ వలకు పైన రెండు కర్రలుంటాయి. ఒక బద్ద ఉంటుంది. ఈ కర్రలే విసురుకర్రలు. 4 వైపులా 300 కళ్ళ చొప్పున ఉంటాయి. వీటికి ముళ్లేసి వెదురుబద్దవేసి కడతారు. కర్రలను పట్టుకొని ప్రవాహపు నీటిలోముంచి అరగంట తరువాత పైకి ఎత్తుతారు. వలలో చేపలను తీసుకుంటారు. 2. నాలుగు కర్రలు వంచి వాటికి అడుగున ఒక చాప వంటిది పెట్టి తాడుకట్టి అందులో బరువురాయి పెట్టి నీళ్ళలోనికిదించి చేపలు పట్టేవల (కో. 29, 31, 38, 48).

పందిరివల కర్రలు: పందిరివలకు ఉండే రెండు కర్రలు. ఇవి పైన ఉంటాయి. దీనికే వల అల్లబడి ఉంటుంది. వీటిని పట్టుకొని వలను నీటిలో ముంచుతారు (కో. 29).

పప్పడం: రొయ్యకర్ర తెప్పలో పడితిచెక్క చివరి భాగం (కో. 39).

పప్పడంచెక్క: అపామారగంను నలిపి అంటిపెట్టుకొని ఉండే చెక్క. పైకిఉంటుంది (కో. 50).

పప్పరమీన: సుమారు నలభై అడుగుల పొడవుకల్గిన నలుపురంగు చేప. మిక్కిలి వాసనగలది (కో. 45).

పప్పరముయిలు: సామాన్యంగా వలకూ, గాలానికీ పడని ఒకరకం చేప (కో. 39).

పప్పురొయ్య: మచ్చల శరీరం (కో. 38).

పబ్బ: పబ్బచెట్టు పుల్లలు. మాపులు, కొడవలు, త్రిరులు, ఊతలు, గూడలు వీనిలో చేస్తారు (తె. 9).

పబ్బచువ్వ: పబ్బచెట్టు చువ్వలు. దీనితో మాపులు అల్లుతారు. ఈ చువ్వ మునేట్లో దొరుకుతుంది. మునేరు నందిగామలో ఉంది (కో. 21).

పబ్బరి పుల్లలు: పబ్బచెట్టు పుల్లలు. వలలోని మావును ఈ పుల్లలతో నిర్మిస్తారు (తె. 34).

పబ్బలు: చెరువుగట్లు. నీటిలో చేపలు ఈ గట్లను రాచుకుంటూ పోతాయి (తె. 1).

పబ్బులు: చెట్లు. పెద్దచేపలను వీటిపై ఎండవేస్తారు (తె. 26).

పమిడిచేప: కోయబడిన పెద్దచేప (కో. 53).

పమ్మిరొయ్య: చూ. రొయ్య: రొయ్యలలో ఒకరకం (కో. 50).

పంపరేడు: వెన్నుమీద మచ్చలుకలిగి తెలుపు నలుపు రంగులు కలిసినచేప. దీనికి వెన్నుమీదనుంచి తోక దాకా రంపంలాగా ఉంటుంది (తె. 33).

పంపుతాడు: తోబెడలో వలచుట్టూ ఉండి, కర్రలకు లోపలివైపున ఉన్నతాడు (తె. 16).

పంబదూది: పంబచెట్టుదూది. ఇదొకరకం దూది. ఈ దూదిలో సిల్కులకు కొలితాళ్ళు అల్లుతారు (తె. 12):

పయ్యొల: వలలో పైభాగం. కర్రలోలలో ఉంటుంది (కో. 22).

పరక: ఉ. పర్క; రూ. పరిక, పరికి, పరికె; సుమారు ఆరంగుళాల పొడవు; మూడంగుళాల వెడల్పుగల గుండ్రటి తెల్లనిచేప. మూతి పొట్టిగా, సన్నగా ఉంటుంది. చిన్న జల్లిమట్టతోక. చిన్న పొలుసు, కొసు ఉంటాయి. వెన్నుమీద, పక్కల రెక్కలుంటాయి. వీపురెక్క చిన్నదిగా ఉండి, కింది రెక్కకు వెనుక భాగంలో ఉంటుంది. గుదంరెక్క

కూడా చిన్నది. పక్క గీత కొన్నిటిలో పూర్తి గానూ, కొన్నిటిలో సగం వరకూ ఉంటుంది. నాచుమొక్కలు, విత్తనాలు, పీతలు, చిన్న చేపలు, వానపాములు, నత్తలు, దోమలు మొదలయినవాటిని తింటుంది. కొత్త నీరు వచ్చినపుడు ఆడ-మగ చేపలుకలిసి తిరుగుతాయి. ఆడచేప గుడ్లుపెడుతుంది. మగచేప జననద్రవం విడుస్తుంది. అవి కలిసి పిల్ల లవుతాయి. ఇది మంచి రుచిగలచేప. బాలెంతలకు దీని మాంసం తింటే పాలుపడతాయి (తె. 2-6, 8, 18-23, 25, 27, 29-31, 33. 35-37; రా. 30, 31): జ. రూ. ఎర్ర—, కన్ను—, కాకి—, కాగితపు—, గండె—, చిన్న—, చుక్క—, తెల్ల—, పంది—, పందిముట్టె—, పూస—, పొట్టు—, బుడ్డ—, మంగలి—, ముక్కు—, రాతి—, సంది—.

పరంచెక్క: రూ. చూ. పరందా చెక్క (కో. 32).

పరండాచేప: వేలెడుపొడవు పెరిగే యీ చేప మొయ్య జాతికి చెందింది (కో. 3).

పరండావల: మొయ్యచేపలు పట్టేది. సిడోల ఆకారం. కన్నుపరిమాణం వేరు (కో. 1).

పరదేశమ్మ: రూ. పరిదేశమ్మ: ఒక దేవత. మూడు సంవత్సరాలకు ఒకసారి ఈమెకు పండుగచేస్తారు. ఊరమ్మోరు పండుగలో ఈ దేవతకు ఎనుబోతును బలియిస్తారు (కో. 42).

పరందాచెక్క: రూ. పరంచెక్క: పడవమీదనుంచి గట్టుమీదకు వేసేచెక్క. నీళ్ళల్లో కాళ్ళుపెట్టకుండా ఒడ్డుమీదకు నడవటానికి ఉపయోగిస్తుంది (కో. 16).

పరమాను: ఉ. తరమాని, పరవాణి, పరవాను: తెరచాప పైభాగంలో కట్టే వెదురుకర్ర. కొన్ని ప్రాంతాలలో చేకు కర్రనుకూడా ఉపయోగిస్తారు. తెరచాపను పైకి లేపటానికి, కిందకు దించటానికి ఉపయోగిస్తుంది (కో. 3, 16, 23, 35; తె. 31, 41).

పరమానుకర్ర: పర్యా. పరమాని, పరమాన్‌గడ, పరమానికొయ్య, పరమానుచువ్వ, మీదగడ; రూ. పరమాన్‌కర్ర, పరమానికర్ర, పరమానకర్ర: తెరచాప పైభాగంలో కట్టే వెదురుకర్ర కొన్ని ప్రాంతాలలో చేకు కర్రనుకూడా ఉపయోగిస్తారు. తెరచాపను పైకి లేపటానికి, కిందకు దించటానికి ఈ కర్ర ఉపయోగిస్తారు (కో. 16, 22, 24, 60).

పరమానుకొయ్య: పర్యా. చూ. పరమానుకర్ర: తెరచాప పైభాగంలో కట్టే వెదురుకర్ర. కొన్ని ప్రాంతాలలో చేకు కర్రనుకూడా ఉపయోగిస్తారు. తెరచాపను పైకి లేపటానికి, కిందకు దించటానికి ఈ కర్ర ఉపయోగపడుతుంది (కో. 31; తె. 41).

పరమానుగడ: ఉ. పరమానగడ, పరమానిగడ, పరానుగడ; పర్యా. చూ. పరమానుకర్ర: తెరచాప పైభాగంలో కట్టే వెదురుకర్ర. కొన్ని ప్రాంతాలలో చేకు కర్రకూడా ఉపయోగిస్తారు. తెరచాపను పైకి లేపటానికి, కిందకు దించటానికి ఉపయోగిస్తుంది (కో. 5, 12, 22, 38, 53).

పరమానుచువ్వ: పర్యా. చూ. పరమానుకర్ర: తెరచాప పైభాగంలో కట్టే వెదురుకర్ర. కొన్ని ప్రాంతాలలో చేకు కర్రనుకూడా ఉపయోగిస్తారు. తెరచాపను పైకి లేపటానికి, కిందకు దించటానికి ఈ కర్ర ఉపయోగిస్తుంది (కో. 17).

పరసనుకొల: దీని కన్నుపరిమాణం ¼ చదరపు అంగుళం ఉంటుంది. ఇందులో గండెలు, పెద్దపెద్ద కంచెలు పడతాయి (తె. 30).

పరి: తాటాకు మొవ్వాకుతో అల్లినబుట్ట. చేపలను ఇందులో వేసుకుంటారు (కో. 5, 15).

పరికలకులం: ముషీరాబాద్ ప్రాంతంలో చేపలు పట్టే ఒక కులం (తె. 6).

పరికి: పర్యా. చూ. పొలుసు: రూ. పరికె; చేపపొలుసు (రా. 20-25).

పరికె: రూ. చూ. పరికి (రా. 22, 24, 25).

పరికెలవాళ్ళు: పర్యా. చూ. బోయీలు: చేపలు పట్టే వారు (తె. 12).

పరిగ: ఉ. పరగ, పరిగి: కొన్ని నల్లగా, కొన్ని తెల్లగా మరికొన్ని నలుపు-తెలుపు కలిసిన రంగులో సుమారు వేలెడు పొడవున, అరంగుళం వెడల్పున ఉంటాయి. పెసరగింజ పరిమాణంలో పొలుసు ఉంటుంది. మూతి కోసుగా, తోక పొట్టిగా ఉంటుంది. రెక్కలు కలిగి ఉంటుంది. ఈ చేపలు వండిపెడితే బాలింతలకు పాలుపడతాయంటారు (కో. 15, 20, 38, 48, 54; రా. 2, 22). జ. రూ. ఆట—, ఇల్ల—, ఇల్లం—, ఈరిస—, ఎదురాకు—, ఏలు—, కడం—, కలవతల—, కల్ల—, కసిం—, కాకిరాయి—, కాయలా—, కోనిగ—, కోము—, కోల—, గంగిరెడ్డి—, గండిమేని—, చందమామ—, చాంద్—, చామరాయి—, చిన్న—, చేదు—, చేసు—, తెల్ల—, తోక—, దువ్వెన—, దోబిడాయి—, పాల—, పిత్త—,

పిత్తన—, పూస—, పొట్టి—, పొత్తి—, బుడ్డ—, బేడిస—, బోణ—, సేసి—.

పరిగి: రూ. చూ. పరిగ (కో. 48).

పరిటి: రూ. చూ. పంటి (రా. 21, 22, 24).

పరిది: తెప్పచెక్క వాలిపోకుండా తన్ను చీలకాడ పెట్టేభాగం. ఇదొక చిన్నకొయ్య (కో. 43).

పరిపానుగతిరుగ: చేపలు నీటిలో పిచ్చిపిచ్చిగ తిరగటం (తె. 32).

పరిసిపది: రూ. చూ. పరిసెపది (రా. 28).

పరిసె: ఉ. పర్శి, పర్సె; రూ. పర్మి; పర్యా. కుప్ప, సిగ: విసురొలలో ఒకచుట్టు. దీనికి మూడు తాళ్ళు పేనబడి ఉంటాయి. ఇవి ఒక మూరపొడుగు చొప్పున ఉంటాయి. వీటివల్ల వల గుండ్రంగా ఉంటుంది. విసురువలకు ఇవి 39 ఉంటాయి (కో. 19; తె. 2-4, 6, 7, 32, 34, 35).

పరిసెపది: రూ. పరిసివది: దీనికి ఇక్కడ ఒక్కటే మూల్గ ఉంటుంది. దీనినే కొందరు చిక్కం, సిగ అంటారు. ఇవి విసురువలల జాతి వలలలో ఒక భాగం. చుట్టూ చిన్నటి కళ్ళతో ఉంటుంది. వల అల్లకం అల్లటం ఇచ్చటనుంచి మొదలు పెడతారు. దీనికి ఒక మూల్గ ఉంటుంది. 1 మూల్గ చుట్టుంటుంది (రా. 28, 36).

పరుగ: పర్యా. చూ. పన్నుగిరచల: ఒకరకం చేప. మూరెడు పొడవుంటుంది. మీసాలుంటాయి. కొద్దిగా ఎరుపు + నలుపు కలసి ఉంటుంది చేప వెన్ను. పొట్ట తెల్లగా ఉంటుంది (కో. 20).

పరుచుకొను: వల విసిరినపుడు అది విస్తరించటం (కో. 31).

పరుపు: ఉ. పర్పు; పర్యా. చూ. పారెం: ఏతొలలో వెడల్పుగాఉన్న ముందుభాగం, అందులో కన్నులు వెడల్పుగా అల్లబడిఉంటాయి (తె. 20, 21).

పరుపుతాడు: పర్యా. నిద్రగాలం, ఒక తాడుకు రెండు బారలకు ఒక గాలంచొప్పున కడతారు. 10 నుంచి 20 దాకా గాలాలు కడతారు. దీనికిపైన ఒక బోజా (బెండు) తేలేందుకు కడతారు. గాలం మునగకుండా వుంటుంది. దోనెమీదవెళ్ళి పరుపుతాడికి ఎఱ్ఱ పురుగులు, బోయాకట్టి వదలివేస్తారు. బోయాతాడుకి రాయి, తేలటానికి కనాడబెండు కడతారు. దానిని రాయికి కడతారు. మాపుల దీన్ని నీటిలో పడవేసి కోడికూసేజామున ఎత్తుకుంటారు. ఇదొక గాలం (కో. 34; తె. 4).

పరుపుబండ: బల్లపరుపుగా ఉన్న రాయి. చేపలను వీటిపై ఎండబెడతారు (తె. 25).

పఱ్ఱ: సముద్రపు నీరుపాటు, పోటులువచ్చే నెల. Br. 562.

పఱ్ఱలు: పంటచేలలో మురుగునీరు చేరిన పల్లపు ప్రాంతం. ఇందులో చేపలుంటాయి (కో. 30).

పర్వతరాజకులం: చేపలుపట్టే ఒక జాతి (రా. 2).

పర్సపది: విసురువలలో ఉంగరంవెంబడి కన్నుల భాగం (రా. 11, 25).

పర్నాంచేప: తెల్లగా బద్దపారుగాఉండే చేప (కో. 9).

పర్నావుకడిసె: సుమారు మూరెడుపొడవు కొద్దిపాటి లావు ఉండే తెల్లరంగుచేప. మూడురెక్కలుంటాయి. వెన్నుమీద ఒక ముల్లుంటుంది. నోరు చిన్నది. తోక సన్నగా, పొడవుగా ఉంటుంది (కో. 45).

పర్నావులు: తెల్లగాఉండే పొట్టిరకం చేపలు (కో. 50).

పర్కాలి: (ఉర్దూ): పర్యా. చూ. బుడ్డపరక: మూడు నాల్గు అంగుళాల పొడవు, ఒకటి రెండంగుళాల వెడల్పుఉండే తెల్లటిచేప. మూతి సన్నగా, గుండ్రంగా పెదిమలు ముద్దుగానూ ఉంటాయి. రెండు లేక నాల్గు మీసాలుంటాయి. పొలుసు వెడల్పుగాఉంటుంది. వీపురెక్క చిన్నదిగా, కింది రెక్కకు వెనుకభాగంలో ఉంటుంది. పక్కగీత కొన్నిటిలో సగంవరకూ, కొన్నిటిలో పూర్తిగానూ ఉంటుంది. కత్తెరవలతోక. తోక సన్నగా, మధ్య వెడల్పుగా ఉంటుంది. నాచు, విత్తనాలు, వరి మొక్కలు; మంచినీటి పీతలు, నత్తలు, దోమలు, రొయ్యలు, నీటిపురుగులు దీని ఆహారం. రుచిగా ఉంటాయి. ఈ చేపలుతింటే బాలింతలకు పాలు పడతాయి. చేపలవేటలో చేపలకు ఎరగా వీటిని ఉపయోగిస్తారు జ. రూ: చాంద్‌పర్కాలి (తె. 14).

పలక: వల కన్నులసైజు నిర్ణయించేది. ఏ పరిమాణం కన్ను కావాలంటే ఆ పరిమాణం పలకతోకొలిచి వల అల్లుతారు. ఇది 'ఊకి' కొయ్యపలక. దీర్ఘ చతురస్రాకారంగా ఉంటుంది (కో. 1, 3, 5, 7, 12, 34; తె. 41) 2. జరుగొలలో 'చారడి' కింది భాగం. కన్నుకిపైన ఉంటుంది (కో. 34) 3. రెండు వలలను కలిపేది. వేటకు సాధారణంగా రెండు వలలనుకలిపి ఏకంచేసి తీసుకొనిపోతారు (కో. 7). 4. చిక్కంలో ఒక భాగం. సముద్రంమీద చేపల బుంగ నిండినపుడు ఈ చిక్కంలో చేపలువేసి ఉచ్చు బిగిస్తారు. ఇది వలలాగే నూలుతో అల్లుతారు.

పలకల ఊకి: పడవచెక్కలకు పనికివచ్చే ఊకుకఱ్ఱ

(కో. 9).
పలకలతాబేలు: ఒకరకం పెద్ద తాబేలు (కో. 39).
పలం: చేపలను తూకంవేసే ఒక ప్రమాణం. 10 పలాలు=1 సవాశేరు (కో. 3).
పలంత్రిరి: ఇది చేపల వేసుకొనే బుట్ట. చదరంగా ఉంటుంది. వెదురు బద్దలతో తయారుచేస్తారు. పైన పట్టుకోవటానికి బుంగకువలె తాటిని కడతారు (కో. 27).
పలుచదబ్బలు: అరిగోలు నిర్మించేందుకు సన్నగా చీల్చిన వెదురు బద్దలు (రా. 31).
పలుచన నాలుగుపోగుల వల: నాల్గోనెంబరు దారంతో నేసిన వల (కో. 39).
పలుచననుకోల: పర్యా. పనిచుట్లవల: ఈ వలలో చేదాళ్ళుంటాయి. చేతాడు 3 కుర్రతాళ్ళుంటాయి. వల పదిమట్లుంటుంది. పెద్దనుకోలలో పడని చేపలు దీనిలో పడతాయి. కన్ను తరసననుకోలకంటే చిన్నది. ఈ వలలో పడని చేపలు తరసననుకోలలో పడతాయి (తె. 37).
పలుచనవల: ఉ. పలసనోల, పలసనవల, పల్సనోల; పర్యా. కదిరివల (కదురోల): విసురు వలల జాతి వల. 20 నుంచి 40 బారలదాకా పొడవుండి, దాదాపు 30 వరుసలదాకా ఉంటాయి. వరుసకు 30 కళ్ళుంటాయి. కన్ను పరిమాణం నాలుగు అంగుళాల దాకా ఉంటుంది. ఈ వల పైభాగాన మూడు మడతలుగా అల్లిన నూలుకాడు కడతారు. ఈ తాడుకు 25 నెంబరు నూలును వాడుతారు. 40 నెంబరు నూలుతో ఈ వలను అల్లుతారు. ఈ వలకు కొయ్య కర్రలను గజం గజం దూరంలో కడతారు. వలను మధ్యకువంచి నీళ్ళను ఒడ్డుకు నెట్టుకుపోతుంటారు. అప్పుడు చేపలన్నీ ఒడ్డుకు వస్తాయి (ఒక రకం). వలను సాయంత్రం పన్ని ఉదయం చేపలు తీయటం (మరొక రకం) కూడా ఉంది. వలతో పనయిపోయిన తరువాత దాన్ని ఆరవేసి, నూలు తాడు ఒక చివరగా కట్టిన కొయ్యతాడుకు ఈ వలను చుడతారు. ఈ వలలో మారుపు, తమరెట్ట, సావడ, మట్టపిల్ల, చేదు, మెత్తాడి, పరిగలు, బేడిసలు పడతాయి (కో. 7, 15, 40, 42, 52; రా. 2, 3, 22).
పలాస్: కట్టుకర్ర (పడవను ఒడ్డునకట్టే కర్ర) కు తాడుకు వేసేది (కో. 34).
పలి: రూ. చూ. పడ (కో. 47).
పల్కు: తెప్పకువేసిన కొయ్యల వెంటిలో పెద్దకొయ్యను పల్కు అంటారు (తె. 6).
పల్ల: గచ్చకాయవర్ణం కలిగిన ఒక జాతిచేప. కడుపు కింద వెండిరంగును పోలిఉంటుంది. మీసాలుంటాయి (కో. 19).
పల్లంగు: తండుకర్ర చివర చేటవలె వెడల్పుగా ఉండే భాగం. రేవు-నీటిలో తోయటానికి ఉపయోగిస్తుంది (కో. 1).
పల్లతాళ్ళు: 1. విసురోలలో కింద ఉన్న సన్నని వల తాళ్ళు. వల ముడుచుకునేందుకు ఇవి ఉపయోగిస్తాయి: నూలుతాళ్ళు (తె. 1). 2. విసురువలలో పైన చెయ్యితాడుకు వలకు కట్టిన చిన్న నూలుతాడు (తె. 1).
పల్లపసెటారి: సుమారు బారెడు పొడవుండే తెలుపు రంగు చేప. ఐదు రెక్కలుంటాయి. పొడుగుమూతి. వెడల్పయిన నడుం. సన్నని తోక. పొలుసుండదు. మాంసం రుచిగా ఉంటుంది (కో. 39, 45).
పల్లపుకోనుము: కోనుము చేపలలో ఇదొకరకం. నలుపు చారలుంటాయి. లోతు నీళ్ళలో దొరుకుతుంది (కో. 45).
పల్లపుబార: సముద్రంలో లోతు ప్రదేశం (కో. 16).
పల్లపుసోర: చూ. సోర: 8 అడుగులపొడవు 4 అడుగుల వెడల్పుండే సొరజాతి చేప. బునుగు రంగులో ఉంటుంది రెండు రెక్కలుంటాయి. రెక్కల చివరల నలుపు. పెద్దరెక్కలు. మూతి వెడల్పు (కో. 45).
పల్లము: నీరు లోతుగా ఉన్న ప్రాంతం (కో. 35).
పల్లవ: సముద్రం లోపలి ప్రాంతము (కో. 45).
పల్లిక: ఈత ఈనెలతో చేసినబుట్ట. బజారులో పల్లికలో చేపలు తీసుకొనిపోయి విక్రయిస్తారు (కో. 23, 24).
పల్లింక: పర్యా. చూ. పల్లెంక: బల్లపరుపుగా అరచేయి పరిమాణంలో ఉంటుంది. రమారమి ఎనిమిది తొమ్మిదంగుళాల పొడవు ఉండి వెన్ను నలుపు రంగులో, పొట్టభాగం తెలుపురంగులో ఉంటుంది. చిన్న పొలుసులతో తోక కప్పబడి ఉంటుంది. తోక రెక్క పెద్దది (కో. 51).
పల్లిగొరస: చూ. గొరస: గొరసజాతి చేప (కో. 49).
పల్లీలు: రూ. పల్లీయులు, పల్లోల్లు; పర్యా. చూ. అగ్నికుల క్షత్రియులు: చేపలుపట్టే పల్లెజాతివారు. పడవలను తయారుచేయటం, మరమ్మత్తులు చేయటం కూడా వీరి వృత్తి. కాలువలపై పడవ రవాణా వ్యాపారంలో కూడా వీరు పాల్గొంటారు (కో. 23, 24, 26, 28, 29, 36, 38, 44, 53;

తె. 41).
పల్లియులు: రూ. చూ. పర్లీలు (తె. 41).
పల్లుమెరక: లోతుపాతులు (కో. 15).
పల్లు: రూ. చూ. పళ్ళు (కో. 35, 40, 50, 52, 54; తె. 3).
పల్లెకాపులు: పర్యా. చూ. అగ్నికుల క్షత్రియులు. చేపలుపట్టే జాతివారు. పడవలను తయారుచేయటం, మరమ్మత్తు చేయటం కూడా వీరికి వృత్తి, కాలువలపై పడవ రవాణా వ్యాపారంలో కూడ పాల్గొంటారు (కో. 6, 22).
పల్లెకార్లు: పర్యా. చూ. అగ్నికులక్షత్రియులు. చేపలు పట్టే పల్లెజాతివారు. పడవలను తయారుచేయటం, మరమ్మత్తులు చేయటంకూడా వీరి వృత్తి. కాలువలపై పడవరవాణా వ్యాపారంలోకూడ పాల్గొంటారు (కో. 4, 9, 15, 17, 31, 32).
పల్లెకుంట: చేపలుండే ప్రదేశం (తె. 11).
పల్లెం: త్రాసుపళ్ళెం (తె. 39).
పల్లేరుకాయ: గుల్లనిండా ముళ్ళుండి, అనేక రంగుల్లో దొరికే ఒకరకం గుల్ల. ఇవి గుచ్చుకుంటే బాధ ఎక్కువ (కో. 12).
పల్లోల్లు: రూ. చూ. పల్లీలు (కో. 51).
పళ్ళకచ్చెలి: తెలుపురంగులో ఉండే కచ్చెలిజాతి చేప (కో. 6).
పళ్ళగొరక: చూ. గొరక: గొరకజాతి చేప. పళ్ళు ఎక్కువగా ఉంటాయి. నడుం లావుగా ఉంటుంది (కో. 7).
పళ్ళజీలావ: వెడల్పుగా, తెల్లగాఉండే చేప. సుమారు మూరెడుపొడవు రెక్కలు రెండుఉంటాయి. మచ్చలుంటాయి. బొనికె ఉంటుంది. పొలుసుండదు (కో. 39, 45).
పళ్ళబంతి: లాకులలో ఒక భాగం (కో. 34).
పళ్ళబిందులు: 'దబరా' యంత్రానికున్న పళ్ళచక్రం (కో. 34).
పళ్ళసావడ: చూ. సావడ: సావడ జాతిచేప. మూర పొడవుగా ఉంటుంది. రెక్క పచ్చగా ఉంటుంది. పళ్ళుజాస్తిగా ఉంటాయి (కో. 12).
పళ్ళసొర: చూ. సొర; సొర జాతిచేప. పళ్ళు పెద్దవి ఉంటాయి (కో. 39).
పళ్ళావి: పర్యా. ఒళ్ళ: నాల్గు అడుగుల పొడవు నీలం రంగులో ఉండే చేప. పళ్ళుంటాయి. 4 రెక్కలు, పొట్టినోరు, వెడల్పు తోక. పొలుసుండదు. ఒళ్ళంతా ముళ్ళే (కో. 54).
పళ్ళు: రూ. పల్లు; పర్యా. పడ: 1. ఎలుముకర్రకు రెండు వైపులా నూలు పెట్టేందుకు ఉన్న భాగాన్ని 'పల్లు' అంటారు (తె. 41). 2. లంగరు చివర వంకర తిరిగి ఉండే ఇనుప పరికరం. కోసుగా ఉండి ఇసుకలో ఈ భాగం కూరుకొని తెప్పను కదలనీయదు (కో. 1, 22, 39, 45, 49, 54; తె. 19, 22, 27, 29, 37, 39; రా. 15).
పళ్ళులేనిసొర్ర: చూ. సొర్ర: తోకసన్నం. బొడ్డు నుంచి కిందిదాకా తోక సన్నంగా ఉంటుంది. తెలుపురంగు. ఐదు రెక్కలుంటాయి. మూడు అడుగుల పొడవుంటుంది. నోరు కొద్ది వెడల్పు. పళ్ళుండవు (కో. 45).
పవురు: వల అల్లే సాధనాలలో ఇదొకటి. వల కన్నుల పరిమాణం నిర్ణయించే దబ్బ (తె. 33).
పసరమారమ్మ: ఒక దేవత. గోవుల క్షేమంకోసం సంవత్సరానికొక పర్యాయం పండుగ చేస్తారు (కో. 42).
పసరు కప్ప: తెలుపుమీద పచ్చ చుక్కలుండే ఒక రకం కప్ప (కో. 50).
పసరుచుట్టి: తలగుడ్డను గట్టిగా, దిట్టంగా చుట్టటం (కో. 54).
పసిడిజెల్ల: రూ. చూ. పసిరిజెల్ల (కో. 45).
పసిపీత: రూ. చూ. పసిమీత (కో. 50).
పసిమీత: రూ. పసిపీత; చూ. పీత: పదికాళ్ళను, రెండు చెవులను, గిట్టలను కల్గి సుమారు ఆరు అంగుళాల వెడల్పున లేత పసుపు పచ్చరంగులో ఉండే ఒక రకం సముద్రం పీత. చిన్నచిన్న పురుగులు దీని ఆహారం. తింటారు (కో. 16, 24).
పసిరిక: రూ. చూ. పసిరిగ (తె. 14).
పసిరిగ: రూ. పసిరిక: పసుపు రంగులో ఉండే ఒక రకం తాబేలు, కరుస్తుంది. తోలువ కంటె పరిమాణంలో కొంచెం చిన్నది (తె. 14).
పసిరిజెల్ల: ఉ. పసరీజెల్ల, పసురుజెల్ల; రూ. పసిడిజెల్ల, పసిరికజెల్ల, పసిరీవజెల్ల; చూ. జెల్ల: మూరెడు పొడవు, మూడు ముళ్ళు, 6 మీసాలు ఉండి పసుపు రంగులో కనుపించే జెల్ల జాతిచేప (కో. 39, 44, 45; రా. 6, 7).
పసిరికజెల్ల: రూ. చూ. పసిరిజెల్ల (రా. 7).
పసిరితాబేలు: చూ. తాబేలు: పచ్చగా ఉండే ఒక రకం తాబేలు. చాలా తొందరగా ఉరుకుతుంది (తె. 14).
పసిరీవజెల్ల: రూ. చూ. పసిరిజెల్ల (కో. 49).

పసుంజేత: ఒకరకం సొర్రచేప (కో. 49).

పసుపుకప్ప: పర్యా. చూ. పసురుకప్ప: ముందువైపు రెండు పెద్ద పళ్ళను కలిగి కొద్దిపాటి వెడల్పున, జానెడుపొడవున పసుపు పచ్చగా ఉండే ఒకరకం చేప. సముద్రంలో ఉంటుంది (కో. 33).

పసుపుజెల్ల: చేపల వేటలో చేత్తాడు గాలానికి గుచ్చబడే ఒకరకం చేప (తె. 41).

పసుపుపీత: అడుగు వెడల్పున పచ్చగా ఉండే ఒకరకం పీత.

పసుపు జేతసొర్ర: చూ. సొర్ర; సొర్రజాతి చేప (కో. 39).

పసుపు బొద్దు: పసుపుదారం లేక పసుపుకొమ్ము కట్టిన పసుపుదారం (కో. 42). పసుపుబొద్దు మెడలో వేస్తారు.

పసుపుపార: ఉ. పసుప్పార; పర్యా. చూ. తళేపార; చూ. పార: పారజాతికి చెందిన చేప. ఐదు అడుగుల పొడవు, రెండడుగుల వెడల్పు వరకు పెరుగుతుంది. మూతి పొడుగు. మూడు రెక్కలుంటాయి. పొల్సుండదు. నెమలికంఠం రంగు పసుపుపచ్చ రంగు కలసి ఉంటుంది. పైభాగం సీసం వెండిరంగు, కిందిభాగం వెండిరంగులో ఉంటుంది. పైన చుక్కలుంటాయి. బరువు 2 కిలోలవరకుంటుంది (కో. 33, 39, 45, 46, 50).

పసుపురంగుకప్ప: పర్యా. చూ. పసురుకప్ప; చూ. పసుపు కప్ప. పసుపుపచ్చగ జానెడు పొడవున, కొద్దిగా వెడల్పు కలిగిఉంటుంది. రెండు ముందరి పళ్ళు పెద్దగా ఉంటాయి. సముద్రంలో ఉంటుంది (కో. 33).

పసుపురొయ్య: ఉ. పసుపురెయ్య; చూ. రొయ్య: ఎరుపురంగు జానపొడవున ఉండే రొయ్య. ఎక్కువగా దొరుకుతుంది (కో. 1, 24, 36-39).

పసుపురోజావ: ఒక జలచరం. ఇది చర్మంమీద పడినంత మాత్రాన చర్మం పొక్కిపోతుంది. కుడితే మరునటిరోజు పుట్టినవేళవరకు బాధ తగ్గదు. నిద్ర రాదు (కో. 50).

పసుపుసొర్ర: ఉ. పసుపుసొర్ర: మూరెడు పొడుగుంటుంది. పచ్చగా ఉంటుంది. ఐదు రెక్కలుంటాయి (వెన్నున 1, పక్కల 2, వెనుక 2) నోరు చిన్నది. తోక చిన్నదిగా ఉంటుంది. తెలుపు రంగు (కో. 45, 50).

పసురుకప్ప: పర్యా. పసుపుకప్ప: ముందువైపు రెండు పెద్దపళ్ళను కలిగి కొద్దిపాటి వెడల్పున, జానెడు పొడవున పసుపుపచ్చగా ఉండే ఒకరకం చేప. సముద్రంలో ఉంటుంది (కో. 45; రా. 22, 24).

పసువులపుంత: మధ్య ఖాళీప్రదేశముండి రెండు వైపులా చుక్కలు చిక్కగా ఉండటం. ఆ ఖాళీభాగం దారి అనీ, ఆదారిన కృష్ణుడు పశువులను తోలుకు పోయాడనీ అంటారు (కో. 23).

పాకలు: సముద్రపు ఒడ్డున పెద్దవలలమీద సంరక్షణకై వేసే గుడిసెలు. తాటాకులతో లేక కొబ్బరి ఆకులతో వేస్తారు (కో. 49).

పాకాలచెరువు: చేపలుండే ప్రదేశం. పాకాల అనే చోట ఉన్నది (రా. 5).

పాకాలరేవు: చేపలు లభించే ఒక ప్రదేశం (కో. 9).

పాకిటిమారం: నీటినుంచి తెప్పను బయటకుతెచ్చి సముద్రపు ఒడ్డున ఇసుకలో ఉంచుతారు. అప్పుడు తెప్ప అటూ ఇటూ పడిపోకుండా తెప్పకిందపెట్టే కొయ్యముక్క. ఇది 'తాటిమాను' కొయ్య (కో. 1)

పాకిలి: ఉ. పాకిలి, పాకీళి: మీద నల్లచారలు కలిగి ఉండే తెలుపురంగు రాతిచేప (కో. 45, 50).

పాకుడు: ఒకరకం చేపల ఆహారం (తె. 27).

పాగడా: కొండుగుడ్డ. పెళ్ళికొడుకు ధరించే తలపాగ (కో. 54).

పాగోరుపోవు: సముద్రం బాగా లోతుకుపోవటం (తె. 38).

పాచి: ఉ. పాసి: నీటిమీద తెట్టెలు, తెట్టెలుగా తేలే పచ్చని మురికి. దీనిని చేపలు తింటాయి (కో. 17, 18; రా. 19, 34, 35).

పాట: సొరచేప, కాటికమేను మొదలైన చేపలను వేలంపాట పెట్టి విక్రయిస్తారు (కో. 38).

పాటపెట్టు: పర్యా. చూ. హర్రాసుపెట్టు: చెరువులను వేలంపాట పెట్టటం (తె. 37).

పాటు: నీరు తగ్గిపోవటం. పోటువచ్చిన తర్వాత వెనుకకు తగ్గిపోవం. ఫిబ్రవరినుంచి ఏప్రిల్దాకా సముద్రంపాటుగా ఉండేసమయం. చేపలుబాగా దొరుకుతాయి. అమావాస్యకూ, పౌర్ణమికీ పోటు వస్తుంది. ఉదయం ఆరుగంటలకు పోటువస్తే నీరు ఒడ్డుకు అనుకుంటుంది. మధ్యాహ్నం 11-12 గంటలకు తగ్గుతుంది. అంటే పోటులో వచ్చిన నీటిజోలు పాటులో తగ్గిపోతుంది (కో. 15, 24, 35, 38, 44, 54).

పాటు అరిపోవు: నీరు తగ్గిపోవటం (కో. 35).

పాటుగాలి: తూర్పు దిశనుంచి వీచేగాలి (తె. 27).

పాటుపోటు: ఆటుపోటు (కో. 15, 31).

పాటోడు: సముద్రంలోనికి నీరు వెళ్ళిపోవటం (కో. 47).

పాటోడుజాగావా: ఉ. పాటోడిజాగా: సముద్రం ఒడ్డున తడిసిన ఇసుక ప్రదేశం (కో. 53, 54).

పాడు: చెరువులు వేలంపాటలో పాడుకోవడం. కొనుగోలు చేయటం. ఇలా చేయటంవల్ల ప్రతి వలకు పన్ను చెల్లించవలసిన అవసరం ఉండదు (తే. 37).

పాండవజెల్ల: చూ. జెల్ల: జెల్లజాతి చేప. ఇది చాలా పెద్దచేప. ఒక పడవమీదగానీ, రెండు బళ్ళమీద గానీ వచ్చేటంత పెద్దది. ఉప్పునీటిలో మాత్రం రాదు. పెద్దవలలలో పడుతుంది (కో. 22).

పాండవులచెరువు: 'వడ్డాది'లో ఉన్న ఒక చెరువు. చేపలుంటాయి (కో. 48).

పాండివల: ఉ. పాండివల, పాండోల, పాండీలు, పాండెలు: వెనుకభాగం బల్ల పరువుగా ఉండి రానురాను కోణాకరంగా తిరిగి ఉంటుంది. వల కన్ను ఎనిమిదేళ్ళ పరిమాణంలో ఉంటుంది. వలతాళ్ళు పొడవుగా ఉంటాయి. కొంతమంది వీటితో తెప్పమీద బయలుదేరుతారు. వలను నీటిలోపలకు జారవిడుస్తారు. రెండు తెప్పలు సమాంతరంగా ఒడ్డుకు రావాలి. ఇనుపపూసలు కడతారు. ఈ వలలో మెరిగలు, బొచ్చెలు, గెండలు, జెల్లలు మొదలయిన చేపలు పడతాయి (తె. 6, 37; రా. 31, 36) (చూ. చి. 19).

పాండురంగడు: జాలరులు కొలిచే ఒక దేవుడు (కో. 32).

పాతగోదావరి: వేసవికాలంలో కుప్కించి ప్రవహించే గోదావరి (కో. 33).

పాతపట్నం అమ్మోరు: ఒక దేవత (కో. 50, 53).

పాతబొచ్చేరి: ఒక గ్రామదేవత. 24 గ్రామాలకు ఆధారం. పండుగ రోజున వేషాలు వేసుకొని తమాషాలు చేస్తారు (కో. 52).

పాడుతువల: దీనిని నీటిలో పాతుటవలన 'పాతుడు వల' అనే పేరు వచ్చింది. దీనికన్ను పరిమాణం అరంగుళంనుంచి ఒక అంగుళందాకా ఉంటుంది. దీనిపొడవు సుమారు 10 గజాలు, వెడల్పు రెండు గజాలు. వలపైభాగాన తేలేందుకు మునగ బెండ్లు, వెదురుగొట్టాలు అమర్చబడి ఉంటాయి. దీనిని నూలుదారంతో చేస్తారు. ఈ వలను ఒకచోట ఇదుకుప్రదేశంలో నీటిలో పాతుతారు. అవలవైపు చేపలు పోయేటట్లు మరొక వైపునుంచి సోపుతారు. అప్పుడు జాలరులు వలపైకెత్తి చేపల బయటకు తీస్తారు. పెద్దచేపలు గూడా పడతాయి (రా. 26).

పాద: కర్రను తొలిచినవి (కో. 34).

పాదకదిరి: చూ. కదిరి: కదిరి జాతిచేప (కో. 45).

పాది: పర్యా. చూ. పాదిగి: కెరటం ఒడ్డుకు వచ్చి వెనక్కు వెళ్ళటం. ఒడ్డునుంచి నీటిని సముద్రంలోనికి లాగుకొనిపోవటం (కో. 45).

పాదిగి: పర్యా. పాది: కెరటం ఒడ్డుకు వచ్చి వెనక్కు వెళ్ళటం. ఒడ్డునుంచి నీటిని సముద్రంలోనికి లాగుకొనిపోవటం (కో. 49).

పాదుగొట్టు: చేపగుడ్డు పెట్టటానికి గుంటదగ్గర చేరటం (తె. 37).

పాదులు: 1. ఎద్దర్పొల, అన్కొల, సన్నపువలల్లో ఇరువదోచుట్టు తరువాతనూ, దొడ్డొలలో ఇర్వై పెచ్చుల తరువాతనూ అర్పొలలో ఇరువోదులు తరువాతనూ ఉన్నచుట్టు (తె. 16). 2. 'అరిగోలు' తోసేందు కుపయోగించే బొంగుకుందేకట్లు (తె. 14; రా. 31).

పానగల్లుచెరువు: చేపలు దొరికేప్రదేశం (తె. 32).

పాను: నూలుపేట; నూలుపోగు (కో. 24).

పానుతాడు: ఉ. పాన్దాడు, పాన్‌తాడు: 1. ఏడిలో వల చుట్టూరా ఉండి వెదురుకర్రల వెంట లోపక్కగా వచ్చేతాడు. వలచుట్టూ ఉండే తాడుకు లోవైపున ఉంటుంది. 2. ఎత్తిలిలో పాయిరం వెంబడి ఉన్న తాడు (తె. 12, 23, 37).

పాపర: రూ. చూ. పాపెర (కో. 21, 46; తె. 5-8, 30-32, 36, 40; రా. 11, 18).

పాపెర: ఉ. పాపరి, పాపిరి; రూ. పాపర: ఆకారం పాములాగా ఉంటుంది. దాదాపు 3 నుంచి 4 అడుగులదాకా ఉంటుంది. రెండువేళ్ళ వెడల్పు ఉంటుంది. మూతి సన్నగా సూది మొనదేలినట్లుండి ముళ్ళతో ఉంటుంది. తోక సన్నం. నల్లటి చిన్న మచ్చలుంటాయి. వెన్నుమీద రంపపు పండ్లలాంటి ముండ్లు దాదాపు 30 దాకా ఉంటాయి. పొట్టకింద ఒక ముల్లుంటుంది. పొలుసుటుంది. నలుపు, గోధుమ రంగు, పసుపు, ఎరుపు రంగులలో ఉంటాయి. పొట్టకింద తెలుపురంగు ఉంటుంది. అర్ధశేరు బరువుంటుంది. రొయ్యలు చేపలు దీని ఆహారం. అన్ని కాలాలలో గుడ్లు పెడుతుంది. గుడ్లు నీటిపై తేలవు. వర్షాకాలంలో చెరువులో మోకాటి లోతు నీళ్ళలో ఉంటాయి. కొద్దిగ నూనె వస్తుంది దీనిలో, ఈ చేపపిల్లలనుకూడా పెంచుతుంది (తె. 9, 13,

14, 16, 18, 22, 23, 26, 38-40) జ. రూ. గొడ్డు—, పెద్ద—,

పామీనుచేప: సుమారు నాలుగుమూరల పొడవుండి, సన్నగా గడ్డపారవలెఉండే ఒకరకమైన చేప. దాదాపు 4 వీశెల బరువుంటుంది (కో. 3).

పాము: రూ. పావు, పాం; పర్యా. చూ. నీటిపాము: పెద్దనోరు, పొడుగాటి తోకకల్గి తెలుపు, నలుపు, పసుపు రంగులలోఉండే ఒకరకం నీటిపాము. కొన్నింటికి శరీరంపైన కట్లుంటాయి. చేపలను పట్టేటప్పుడు వలతోపాటు వస్తుంది. తినరు (కో. 4, 6, 9; 53; తె. 30; రా. 2).

పాముకదురు: తెలుపు లేక ఎరుపురంగుకలిగి పాము ఆకారంలో రెండుమూరల పొడవుదాకా పెరిగే కదిరిజాతిచేప. మూతి పొడవుగా, సన్నగాఉంటుంది. వెన్నుమీద రెండూ, పక్కల రెండూ రెక్కలు పచ్చగా, తెల్లగా ఉంటాయి. శరీరంమీద నల్లని మూడు మచ్చలుండే ఈ చేప పొలుసు చిన్నవి (కో. 50).

పాముచేప: ఆకారం పాములాగుంటుంది. నోరు చిన్నది. రెండు, మూడు అడుగుల పొడవుంటుంది. మూతిదగ్గర ముల్లుంటుంది. మూతిభాగం కూడా సన్నగా ఉంటుంది. వీపుమీద తోకదాకా ముల్లుంటాయి. రెక్కలాంటిది ఒకటుంటుంది. అంతేకాని రెక్కలుండవు. నలుపురంగులో నిగనిగలాడుతూ పట్టుకుంటే జారిపోతుంది. 500 గ్రాములవరకు బరువుంటుంది. కొడువలతో, వలలతో, చాలాలతో వీటిని పడుతుంటారు (కో. 19; రా. 30) (చూ. చి. 175)

పాములనారి: రూ. పాములనారిగాడు: బూడిద రంగులో, తల జంపుగా, జంతువులాగా ఉంటుంది. రెక్కలుంటాయి. ఎత్తుఉంటుంది. గాలిలోనికి ఎగిరి పోగలదు. కొంగజాతికి చెందినది (తె. 2, 30).

పాములనారిగాడు: రూ. పాములనారి: కొంగజాతికి చెందినది. మెడ పొడుగు. నలుపు, తెలుపురంగులలో ఉంటుంది. చేపలు దీని ఆహారం (తె. 6).

పాములమింగుట: చెరువులలోని చేపలను, పాములను తినేదిది. బూడిదరంగులో ఉంటుంది (రా. 21).

పాయకీలి: ఉ. పాయికీలి: కీలిజాతి చేప. నల్లటి చారలుకలిగిన ఎరుపురాతి చేప (కో. 39, 45, 46, 53).

పాయరం: రూ. చూ. పాయిరం (తె. 11, 23, 30).

పాయువల: ఉ. పాయొల; పర్యా. చూ. జరుగువల: వందబారల పొడవుండి, 10 బారలకు 1 గుడ్డ ఉంటుంది. 1 గుడ్డ 3 పిళ్ళుంటుంది. వలకన్ను బొటనవేలునుంచి 6 వేళ్ళ పరిమాణందాకాఉంటుంది. కింద పూసలు, పైన కట్టలుకడతారు. దాదాపు 10 నెంబరు నూలుతో నేస్తారు. వేటనావపైవెళ్ళి ఈ వలతో చేపలు పడతారు. ఈ వల లాగటానికి ఆరేడుగురు కావాలి. ఏదైనా దుంగలకు తగులుకుంటే ఒక మనిషి నీటిలోమునిగి తప్పిస్తారు. ఈ వలలో అన్నిరకాల చేపలు పడతాయి. కొయ్యంగ, తెల్లగండుమేను, కడీలు మొదలైనవి పడుతుంటాయి. పెద్దొల, పూసలపాయి వలలతో పోలిక ఉంటుంది (కో. 33).

పాయి: వర్షపునీళ్ళు ప్రవహించే కాలువ.

పాయిరం: ఉ. పాయరం, పాయెరం, రూ. పావిరం; పర్యా. చూ. పారెం; వల అడుగునఉండే పూస పారెం తాడుచుట్టు. ఇది పెద్ద కన్నుకలిగిఉంటుంది. వలకు దెబ్బతగులకుండా లావుదారంతో అల్లుతారు. బలంగా ఉండటానికి, పూసలతాడుకు, పూసపదులకు కలిపి కడతారు. వలకు దెబ్బ తగులకుండా ఉపయోగపడుతుంది. ఈ కళ్ళు పెద్దగా ఉంటాయి. 2. చేపలబుట్ట మూతికి జారుముడితో బిగించినతాడు. 3. వల మొదట కసిముల్లుకు, చేదాడుకు కలిపిఉండే తాడు (కో. 17, 33, 43; తె. 1-8, 11, 23, 25, 30, 32; రా. 28, 31, 32, 34, 35).

పాయిరం ఎత్తు: కుప్పలు గుచ్చుట (తె. 27).

పాయిరం కళ్ళు: విసురొలలో పాయిరమనే భాగపు వల కళ్ళు (తె. 5).

పాయిరంతాడు: పాయిరం అంటే వెడల్పుకన్ను. దానివెంబడి ఉన్న నూలుతాడు (రా. 35).

పార: పారలు, కొరలు ఒకే కుటుంబానికి చెందిన చేపలు. సముద్రంలో ఉంటాయి. వీటిని తింటారు. చాలా రకాలున్నాయి. ఈ చేపలు ఆగష్టునుంచి జనవరిదాకా దొరుకుతాయి. ఇరగవల, పెద్దవల, కిలివల, మరవల, మడివల, ఒడ్డివలలతో పడతారు. చిన్న చేపలు, రొయ్యలు, నత్తలు, పీతలు, నాచు వీటి ఆహారం. శరీరం కోలగా, ఎత్తుగా, గుండ్రంగా లేక పక్కలకదుమబడి ఉంటుంది. ఒకటి చిన్నది, మరొకటి పెద్దది. మొత్తం రెండు వీపురెక్కలుంటాయి. కొన్ని చేపలకు వీపురెక్క, గుదంరెక్క వెనుకభాగాన చిన్న చిన్న రెక్కలు 2 నుంచి 7 దాకా ఉంటాయి, గుదంరెక్కకు ముళ్లి

రెక్కకుగాని, రెక్కముందుగాని ఉంటాయి. కింది రెక్క వక్షాన ఉంటుంది. తోకకిరుప్రక్కల పక్కగీతపై మొసలిముళ్ళవలె ముళ్ళు (scates) ఉంటాయి. పక్కగీత వలయాకారంగా ఉండి, శరీర మధ్యభాగంనుంచి తిన్నగా తోకదాకా ఉంటుంది. నిడివిభాగాన పెద్దపొలుసులు ఉంటాయి. తోకరెక్క చీలిఉంటుంది. పొడవు ½ గజముంటుంది. వెడల్పు ఒక అడుగు ఉంటుంది. పచ్చగ ఉంటుంది (చూ.చి. 137) (కో. 11, 15, 38, 45, 50). జ. రూ: అకిన్—, అంటికాయ—, అన్నాప—, అరతాళం—, అరదాం—, అలదాం—, ఆకిన—, ఎకల—, ఎరదం—, ఒణగారి—, ఒర్దాం—, కటం—, కటకం—, కణగారి—, కరగడ—, కరగాని—, కరణి—, కలగడ—, కల్లు—, కశే—, కశేరపు—, కళ్ళ—, కాటుకకళ్ళ—, కుబళాసి—, కురూగు—, గుండు—, గుంపు—, గుమ్మడి—, గుమ్మరి—, గుమ్మడు—, గుర్రం—, గులి—, గులిం—, గులివింద—, గులుగు—, గూనిగుర్ర—, చెము—, చెవుల—, చేగళ్ళ—, జర్రదంద్ర—, టెంక—, టెంకాయ—, తడే—, తల—, తలము—, కాటుకకళ్ళతలము—, తలేకి—, తలేవ—, తళే—, తూర—, తెల్ల—, తేలే—, తేళ—, తేళాపు—, తోక—, తోలు—, దిప్పకాయ—, నల్లకణగారి—, నల్లగులుగు—, నల్లగుండు—, నేత—, పసుపు—, పెంకి—, పెద్ద—, పేకముచ్చి—, పొల్లు—, పొలుసు—, పొటుం—, బటుం—, బండ—, బవదాం—, బొట్ల—, బొప్పాయి—, బొప్పాసి—, మట్ట—, మరమన్న—, మస—, మసి—, మాతా—, ముకిలి—, ముక్కిడి—, మెత్త—, మైన—, వనగర—, సవల—, సేడి—, సౌర—.

పారకం: పారేనీరు (కొడిమెలను ఉపయోగిస్తారు) (తె. 9; రా. 36).

పారకర్ర: దోనెను తొలిచేసాధనం. పొడుగాటికర్రకు వంపులేకుండా ఉన్న ఇనుపసాధనాన్ని కడతారు. ఇదే పారకర్ర (కో. 42).

పారంకట్టు: 'తోపెల'లో చుట్టూఉన్న వెడల్పుకన్ను (తె. 6).

పారగొట్టేవాళ్ళు: ఓడనుంచి సరుకులను దింపేవారు. దిగుమతిలో పాల్గొనేవారు (కో. 38).

పారం; రూ. చూ. పారెం (రా. 16, 32).

పారిసి: చేప పక్కభాగం (కో. 54).

పారుదలనీరు: ప్రవహించే నీరు. ఈ నీటిలో కొడమలు, సింగితాలు, ఈడ్పువలలువేసి చేపలుపడతారు.

పారెంగట్టు: పారెమనే భాగాన్ని అల్లటం (తె. 18).

పారెపుజెల్ల: రూ. చూ. పాలెపుజెల్ల (తె. 41).

పారెం: రూ. పారం, పారెం; పర్యా. తోగుతాడు, పరుపు, పాయిరం, పూసతాడు: 1. వల అడుగున ఉండే చుట్టు. ఇది పెద్ద కన్నుకలిగి ఉంటుంది. మామూలు కన్నుకంటె 3 రెట్లు పెద్దది. వలకు దెబ్బతగులకుండా లావుదారంతో అల్లుతారు. బలంగా ఉండటానికి పూసతాడుకు, పూసపదులకూ కలిపి కడతారు 2. చేపలబుట్ట మూతికి జారుముడితో బిగించిన తాడు 3. వలమొదట కసిముల్లుకు, చేతాడుకు కలిపిఉండే తాడు (కో. 13; తె. 4-10; 12, 14, 16, 18, 20, 31, 35; రా. 2, 3, 9, 12, 13, 16, 21, 22, 25, 32).

పారెంఎత్తు: వల అల్లిక ప్రారంభించటం (కో. 9).

పారేనీళ్ళు: ప్రవహించే కాలువనీళ్ళు. ఈ నీటికి అడ్డంగా మావును ఉపయోగించి చేపలు పడతారు (తె. 34).

పారోడి: దోనెను తొలిచే సాధనం. ఒక గజంపొడవు కర్రకు కింద బాడితవలెఉన్న ఇనుపసాధనం. గుండ్రంగా ఉంటుంది. దీనికి పదును ఎక్కువగా ఉంటుంది (కో. 27) (చూ. చి. 125)

పార్లగాలం: 'పార' చేపలుపడే గాలం (కో. 39).

పార్మాలు: మావులకు పక్కగా ఎదురుగా నిలబెట్టిన పుల్లలు (కో. 42).

పార్సి: పర్యా. చూ. చీడవ: పొడవు రెండు అడుగుల దాకా ఉంటుంది. వెడల్పు 10 అంగుళాలదాకా ఉంటుంది. మూతికి వెన్నెకకుమధ్యన లావుగా ఉంటుంది. ఉర్దూలో 'చెక్‌మన్' అంటారు. 5-10 కిలోల బరువుంటుంది. పొట్టుండదు. తెలుపు, ఎరుపు రంగులలో ఉంటుంది. కిందిపెదవి నిక్కపొడుచుకొని పైకిఉంటుంది. ఈకలు నారింజరంగులో ఉంటాయి. తోకపంగ చీలిఉంటుంది (తె. 13, 14).

పాల: పడవలోని నీరు ఎత్తిపారబోసే రబ్బరుపరికరం (కో. 5).

పాల ఎండ్రకాయ: పర్యా. చూ. పాలపీత; చూ. ఎండ్రకాయ: రెండు డెక్కలు, ఎనిమిది లేక పది కాళ్ళుఉండి తెలుపు లేక ఎరుపురంగుల్లో దొరికే పీత. శరీరం మెత్తగాఉండి తింటానికి రుచిగా ఉంటుంది. దీన్ని చిదిపితే తెల్లగా పాలుకారుతాయి,

చెరువులలో ఉంటుంది (కో. 14; రా. 18, 21).

పాలకణిసె: ఒకరకం చేప (కో. 39).

పాలకాయవటుం: మూడడుగుల పొడవున లేతనీలం రంగులోఉండే చేప. తోక గరుకుగాఉండి, చివరి భాగం ఎరుపుగాఉంటుంది. 3 రెక్కలు ఎరుపు రంగులో ఉంటాయి (కో. 45).

పాలికొడిపె: ఉ. పాల్కొడిపె: పరిమాణంలో గన్నె గొడిపెకంటె చిన్నదిగా ఉంటుంది. ఒక అంగుళం పొడవున తెల్లగా ఉంటుంది. పావు అంగుళంపొడవు కలిగిన మట్టతోకఉంటుంది. మూతి పాము మూతి లాగా ఉన్నా లావుగా ఉంటుంది. దీనిని బాలెంతలకు పాలుపడటానికి వాడుతారు (తె. 25, 28, 39).

పాలగుండముక్క: విషపుచెట్టు బెరడు. దీన్ని నలగ కొట్టి నీటిలోచల్లి చేపలను చంపుతారు. చేపలు పట్ట టానికి ఇదొక పద్ధతి (కో. 41).

పాలచెక్క: పర్యా. తొవురుచెక్క; దగ్గర్చెక్క: వలకు తొగరుపెట్టటానికి ఉపయోగపడుతుంది. ఈ చెక్కను ఒక తొట్లో ఉడకబెట్టి, దానిలో వలను కొంతసేపు నానబెట్టి తరువాత ఎండబెడతారు (కో. 6).

పాలచొర్ర: రూ. చూ. పాలసొర్ర (కో. 44).

పాల తాబేలు: రూ. పాలతాంబేలి, పాలతాంబేలు, పాలతాబేలి; చూ. తాబేలు: నాలుగు కాళ్ళు, శరీరం పైన ఎర్రగా లేక నల్లగా ఉండే వెడల్పాటి గట్టి డిప్పకల్గిన ఒకరకం తాబేలు. కడుపు కిందిభాగం తెల్లగా ఉంటుంది. కడుపుకింద బిళ్ళలుంటాయి. చెరువులో ఉంటుంది (రా. 22, 24, 25).

పాలతాబేలి: రూ. చూ. పాలతాబేలు (రా. 21).

పాలతాంబేలి: రూ. చూ. పాలతాబేలు (రా. 18, 21, 24, 25).

పాలతాంబేలు: రూ. చూ. పాలతాబేలు (రా. 18)

పాలతివ్వ: ఇదొక అడవితీగ. దీనితో ఊత, కొడమ, గారి మొదలగువానికి గుండ్లు తయారుచేస్తారు. పరికరాల పుల్లలు విడిపోకుండా వీటితో కట్లువేస్తారు (కో. 42).

పాలతీగె: మావుకట్టుకోసం వాడే అడవితీగ. జంగా రెడ్డి గూడెం, రెడ్డిపోలారంనుంచి దీనిని తెస్తారు (కో. 27).

పాలతీగెబుట్ట: ఇందులో చేపలు వేసుకుంటారు. 'పాలతీగె' అనే అడవి తీగెతో తయారుచేస్తారు (రా. 1, 2).

పాలనండు: గిట్టలు, కాళ్ళుకలిగి పసుపురంగులో ఉండే చిన్నరకం సముద్రం పీత (కో. 5).

పాలపరిగ: చూ. పరిగ: సుమారు వేలెడుపొడవున తెల్లగాఉండే పరిగజాతి చేప. దీని మూతి చిన్నది. పొట్ట సన్నగా ఉంటుంది. మధ్య తెల్లటి చార ఉంటుంది. పురిటి స్త్రీలు పదకొండు రోజులు దాటిన తర్వాత వీటిని వండుకుని తింటే పాలుపడతా యంటారు. కొత్తనీరు వచ్చినపుడు ఈ చేపల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది (కో. 52, 53; రా. 18).

పాలపీత: పర్యా. పాలఎండ్రకాయ; చూ. పీత: రెండు డెక్కలు, ఎనిమిది లేక పదికాళ్ళు ఉండి, తెలుపు లేక ఎరుపు రంగులో దొరికే పీత. శరీరం మెత్తగా ఉంటుంది. మంచి రుచిగల చేప. దీన్ని చిదిపితే తెల్లగా పాలుకారుతాయి. చెరువులలో ఉంటాయి (కో. 26).

పాలబరిచెక్క: ఇదొక చెట్టుచెక్క. దీన్ని జెంకు పాలతో కలిపి నీటిలోచల్లితే చేపలు మత్తెక్కి నీటిమీద తేలుతాయి. అపుడు విసురొలవేసి వాటిని పట్టుకుంటారు (రా. 35).

పాలెబొంత: చూ. బొంత: వీపు, తల నీలంగాను, కిందిభాగం తెల్లగానూ ఉండే ఈ చేప సుమారు మూడు అడుగులదాకా పొడవు పెరుగుతుంది. శరీరం పొడవుగాఉండి పక్కలకు అదుమబడి ఉంటుంది. గుండ్రంగా, వీపు ధనుస్సులాగా ఉంటుంది. మూతి సూదిగా, చిన్నదిగా ఉంటుంది. పళ్ళుండవు, కింది రెక్క, వీపురెక్కకు కిందిభాగంలో ఉంటుంది. తోకరెక్క బాగుగా చీలిఉంటుంది. పక్కగీత ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. 'హైదర్అలీ' అనే మైసూర్ మహారాజు దీనిని సముద్రంలోనుంచి, ఉప్పుటేర్లలో, నదులలో ప్రవేశపెట్టించాడు. నాచును సముద్రంమీద తేలియాడే చిన్న చిన్న జంతువులను తింటుంది. బాగుగా ఈదగలదు. సముద్రంమీది నుంచి 10 అడుగులు పైకి 40 అడుగులు దూరం గాలిలోనిలోదూకి వలలనుంచి, శత్రువుల బారినుంచి తప్పించుకుపోగలదు. ఇరగవల, కొంటివలలతో వీటిని పడతారు. మంచి రుచిగల చేప. మార్చి ఏప్రిల్ నెలలలో గుడ్లు పెడుతుంది (కో. 45) (చూ.చి. 161).

పాలసొర్ర: ఉ. పాలసొర; రూ. పాలచొర్ర; చూ. సొర్ర: సొరజాతిచేప. మూర పొడుగుంటుంది. సన్నగా ఉంటుంది. ముక్కు కొంచెం పొడుగు. ముక్కు రంధ్రాలు మూతిదగ్గరగా ఉంటాయి. గాలి పీలుస్తుంది. కిందిపళ్లు సున్నగాను, నిటారుగాను

ఉంటాయి. బూడిదరంగులో ఉంటాయి. తోకరెక్క చివరిభాగం నల్లగా ఉంటుంది. వెన్నున ముళ్ళుంటుంది. 3 రెక్కలుంటాయి. తెలుపు, ఎరుపు రంగులలోకూడా ఉంటుంది. అన్ని రకాల చేపలను తింటుంది (కో. 14).

పాలిమాలి జనం: అజ్ఞానులు, మోటువారు (రా. 35).

పాలు: మగచేప విడిచే జనన ద్రవం (తె. 23, 24, 25, 32; రా. 36).

పాలుఒగ్గు: మగచేప జననద్రవాన్ని విసర్జించటం (తె. 7).

పాలుతాగు: చేపగుడ్లు జననద్రవంతో కలవటం (తె. 28).

పాలుపంచుకొను: చెరువులను సొసైటీ పేరుమీద వేలంపాటలో కొని, చేపలు పట్టినతర్వాత తగు పాళ్ళలో పంచుకుంటారు (తె. 25).

పాలు పరిగె: చూ. పరిగ చేప (Br. 554).

పాలుపెట్టు: చేపలను పంచుకొనటం (తె. 16).

పాలుపెట్టుకొను: పట్టిన చేపలను పంచుకోవటం (తె. 36).

పాలుపోయు: పర్యా. చూ. పాలువిడుచు: మగచేప జననద్రవాన్ని విడవటం (తె. 9, 16, 27, 28).

పాలువిడుచు: ఉ. పాలిడుసు, పాలిడ్సు; పర్యా. పాలుపోయు, పాలుఒగ్గు: మగచేప జననద్రవాన్ని వదలిపెట్టటం (తె. 4, 6, 11, 15, 19–21, 23, 24, 28, 37).

పాలెపుజెల్ల: ఉ. పాలిపజెల్ల, పాలిపిజెల్ల; రూ. పారెపు జెల్ల; చూ. జెల్ల: మూరెడుపొడవున, పొట్టిమూతి, చిన్నతోక కలిగి ఉంటుంది. ఆరు ముళ్ళుంటాయి. ఈ ముల్లు గట్టిగా ఉండటంవలన వీటిని కొమ్ము లంటారు. మూతి సూదివలె ఉంటుంది. మీసాలు కొద్దిగ ఉంటాయి. ఇవి తెలుపు, ఎరుపు, పసుపు రంగులలో ఉంటాయి (కో. 20, 30, 36, 45, 50, 54; రా. 43).

పాలెం: పైన ఎరుపు–తెలుపు రంగులు కలిసి ఉంటుంది. చేపకింద తెలుపు. మీసాలుంటాయి (కో. 19).

పాలేరుచెరువు: చేపలుదొరికే ప్రదేశం (తె. 36).

పాలోజ: పర్యా. చూ. బొక్కచీడవ: ఒకరకం చేప. 8 అంగుళాలపొడవు, రెండు అంగుళాల వెడల్పుండే చీడవ జాతిచేప (తె. 13).

పాల్కా: కతిలీ (రవాణాపడవ) పైన తలుపువలె ఉన్నభాగం (కో. 38).

పాల్టీమురా: పర్యా. నేలమురా; పడవ ముందుభాగం (కో. 38).

పాల్లు: చెరువులలో, దొరువులలో పట్టిన చేపలను వాటాలప్రకారం పంచుకోగా వచ్చినభాగం (తె. 23).

పాల్లుపెట్టుకును: చేపలను పంచుకోవటం (తె. 32).

పావుతక్కెడ: వీశెలో నాల్గోవంతు. చేపల తూనికలో ఒక ప్రమాణం (తె. 22).

పావుతక్కెడబాటు: వీశెలో నాల్గోవంతు తూనిక రాయి (తె. 22).

పావుశేరు: శేరులో నాల్గోవంతు. చేపల తూనికలో ఒక ప్రమాణం (తె. 18, 26–28).

పావుశేరుబాటు: పావుశేరు తూనికరాయి (తె. 28).

పావుసూరు: తెరచాప కొయ్యను ఎత్తి వెనుకకు లాగి కట్టటానికి బిగించబడిన చెక్క. సాధారణంగా ½ గజంపొడవు 6 అంగుళాల ఎత్తు ఉంటుంది (కో. 35).

పానిక(లు): ఉ. పాస్కలు: విసురాల చేతాడుకు, నిలువుతాడుకు బొడ్డుతాడుకు కలిపివేసిన ముడులు. 40 నెంబరు నూలు 3 పోగుల పురిబెట్టి దీన్ని తయారుచేస్తారు (తె. 9, 12, 14, 16–18, 23, 33).

పానింజరుపడవ: ప్రయాణానికి ఉపయోగించే పడవ (కో. 9).

పానూరి: కొయ్యకర్ర దొల్చుకునేది (కో. 34).

పానూలు: 'దోనె'లో వెనుకవైపు చివరఉన్న కొయ్య దిమ్మలు (కో. 31).

పిగిలి: దోనె వెనుకభాగాన్ని 'పిగిలి' అంటారు. సన్నగా ఉంటుంది (కో. 42).

పింగళాయి: ఒకరకం నలుపు రంగుచేప (కో. 9).

పిచ్చ: నూలును చిక్కుపడకుండా చేతికి ఏ పోగుకా పోగు ఉండేటట్లు చుట్టుకొనటం (రా. 13, 15).

పిచ్చిరొయ్య: చూ. రొయ్య: కొమ్మురొయ్య అంటారు. అరవేలు పొడుగు. ఎరుపురంగు. ముల్లుంటాయి. బొడ్డుదగ్గర కుచ్చు ఉంటుంది. తింటారు (కో. 11).

పిచ్చు: చేప గుండెకాయ కరచుకొని ఉంటుంది (కో. 21).

పింజజెల్ల: చూ. జెల్ల: జెల్లజాతి చేప. 1½ అడుగుల పొడవున నల్లగా ఉండి, మూడు ముళ్ళు, ఆరు మీసాలు కలిగి ఉంటుంది (కో. 39, 45).

పింజపెట్టు: వలను మడతపెట్టుట లేక చుట్టుచుట్టటం (తె. 6).

పింజర: పర్యా. చూ. గూడ: ఉర్దూలో గూడపేరు

పింజర అంటారు. చేపలుపట్టే సాధనాలలో ఇదొకటి. వెదురుబద్దను గట్టిగా చీరి తయారుచేస్తారు. ముందు భాగం వెడల్పుగాఉంటుంది. అంచుల గట్టికోసం పైన కింద వెదురుబద్దలువేసి కడతారు. ఈ బద్దలే రెండువైపులా కొమ్ములవలె ఉంటాయి. వాటికి గూడ తాడును కడతారు. చెరువులలోను, చిన్న చిన్న కాలువలలోను అడ్డంగా గట్టుపోసి గూడలతో ఎత్తుభాగానికి నీరు ఎగజల్లుతారు. చేపలు పల్లంలో ఉండిపోతాయి. అపుడు పల్లంలోని చేపలు పట్టుకుంటారు. తాటాకుతో, కొబ్బరిఈనెలతో, బొందుపుల్లలతో, పబ్బుపుల్లలతో తయారుచేస్తారు 2. జాలరులు వేటకువెళ్ళేటప్పుడు ధరించే టోపీ. తాటాకుతో చేస్తారు. చుట్టలు, అగ్గిపెట్టెలు మొదలైన సామానులు తడవకుండా ఉండేందుకు దీనిలో దాచుకుంటారు. దీనివల్ల తలకు ఎండతగులదు. సముద్రపు ఇసుక నెత్తినపడదు (తె. 6).

పిట్టకొమ్ముసొర: చూ. సొర్ర; సొరజాతిచేప (కో.11).

పిట్టగొరస: చూ. గొరస: గొరసజాతి చేప (కో. 46).

పిట్టు: పర్యా. చూ. పిడుతుం: కొడమ పైభాగం. ఈ భాగంనుంచే కొడమలో చిక్కిన చేపలను వెలుపలకు తీస్తారు (రా. 16).

పిడకమొసలి: పొడవుమూతి, నూటనలభై పళ్ళు కలిగి సుమారుగా గజమున్నరపొడవున నల్లగా ఉండే ఒకరకం మొసలి. దీని ఆకారం ఈతమట్టలాగఉంటుంది (తె. 13, 40, 41).

పిడతడికె: మావు అడుగుభాగాన్నే పిడతడికె అంటారు (కో. 21).

పిడాలు: నూలును రాతిబిళ్లతో వడకటం (తె. 1).

పిడి: 1. చాకు చేతితో పట్టుకోవటాని కనువుగాఉన్న భాగం 2. కదురుకువేసిన ఊచ 3. అల్లబడిన కొంత భాగం వల 4. గాలంతాడు అనే గాలానికి ఉన్న భాగం. ఈ గాలాన్ని ఇక్కడే చేతితోపట్టుకొని గాలం విసురుతారు 5. వలను చిక్కుపడకుండా చుట్టుగా చుట్టటం 6. రంపంచివర పట్టుకొనే కొయ్య పిడి 7. వల కన్నులభాగం (కో. 16, 27, 31, 40, 45; తె. 3, 4, 8, 11, 14, 15, 20–24, 26,27, 30).

పిడిగొలు: తోపెల నిలువుకర్రలలో పొట్టిది (తె. 5).

పిడిగొలకర్ర: తోపెల్లో పొడవుగాఉన్న నిలువు కర్ర (తె. 11).

పిడితట్టం: 1. కవురిబుట్టి అడుగుభాగం (రా. 1) 2. కొడమ అడుగుభాగం. ఈ భాగంలోనుంచే చేపలను బయటకుతీస్తారు. ఈ చేపలుతీసే మార్గాన్నే పిడితట్టం అంటారు (రా. 10) 3. ఊత పైభాగాన చేతితోపట్టుకొనే గుండును పిడితట్టం అంటారు (రా. 1, 10).

పిడితట్టంతలుపు: కొడమ వెనుకభాగంలో చేపలు తీసే మార్గంపేరు పిడితట్టం. కొడమను చేపలకై నీట్లో పెట్టినపుడు పిడితట్టంద్వారా చేపలు తప్పించుకోవటానికి వీలులేకుండా ఈ పిడితట్టాన్ని తలుపుతో బంధిస్తారు (రా. 13).

పిడితట్టంమూత: పిడితట్టం తలుపు (రా. 13).

పిడితడక: ఉ. పిడిదడక; పర్యా. పిరమట, పిర్ర, పిర్రతడిక, కొడమ పైభాగం. ఈ భాగంనుంచి చేపలు వెలుపలికితీస్తారు. దీనిని మిగతా సమయాలలో తంగేడుఆకులతో మూసివేస్తారు (తె. 2, 33; రా. 27).

పిడిదడకొలెం: చేపలుతీసే పిడిదడకం అనే కొడుం భాగంలోఉన్న గుండుకట్టె. ఇది కొడుముకు ఆకారం ఇస్తుంది (తె. 2).

పిడితుం: ఉ. పిడ్తుం; పర్యా. పిట్టు: కొడమ పైభాగం. ఈ భాగంనుంచే కొడమలోపడిన చేపలు తీస్తారు (రా. 16).

పిడులు: చూ. పిడి: 1. వల కన్నులభాగం (కో. 36). 2. వలను పిడిగా నేసేటప్పుడు కడతారు. వలను చుట్టటం (కో. 22).

పిండు: చేపలోని మకిలి తీసివేయటం (తె. 15).

పిండేట: రొయ్యకోసం వేట. లైటు, బద్ద, వల, బుట్ట భుజానవేసుకొని వేటకుపోతారు. కిరసనాయిలు బుడ్డిలేనప్పుడు చిన్నరొయ్య తీసి అందులో దులుపుతారు (కో. 22).

పితడిపరిగ: ఉ. పిత్తపరిగ; రూ. పిత్తనపరిగ: సుమారు రెండునుంచి మూడు అంగుళాలు పొడవుండి కిందిభాగం వెడల్పుగా ఉండి, బల్లపరుపుగా ఉండే తెల్లటి పరిగజాతి చేప. పేర్చబడిన పెంకుల్లాగా తెల్లటిమెరుపు కలిగిన పొలుసు కలిగి ఉంటాయి. పక్కల రెండురెక్కలు, తోక చివర ఒక రెక్క ఉంటాయి. తల ముందుభాగం సన్నగా ఉంటుంది (కో. 4, 36, 41–54).

పిత్తనపరిగ: రూ. చూ. పిత్తపరిగ (కో. 31).

పిత్తరకాసు: ఉ. పిత్తరకాసి,, పిత్రగాసు, పితరగాసు, పిత్రగాసి: పర్యా. సొరవ, దుర్రు: వేలు పొడుగున, వెడల్పుగా ఉండే చేప. శరీరం కోలగ ఉండి పక్కలు నొక్కబడి ఉంటాయి. ఒక వీపు

రెక్క ఉండి ముళ్ళభాగం పెద్దదిగా ఉంటుంది. గుదం రెక్కకు 7 ముళ్ళుంటాయి. తల, వీపు, పక్కలు నల్లగోధుమ రంగులో ఉంటాయి. తలపైన చిన్న లేత ఆకాశరంగు మచ్చలుంటాయి. ఈ మచ్చలు పక్కభాగాన పెద్దవిగా ఉండి, పొట్ట భాగాన చారలవలె ఏర్పడతాయి. సముద్రంలో ఉంటుంది. తోకరెక్క అర్ధచంద్రాకారంలో ఉంటుంది (కో. 3, 5; రా. 2).

పిన: తాళ్ళు అల్లటానికి 'కొళ' అనే పరికరంలో కట్టిన దారంపోగు (కో. 51).

పిన్నపెద్ద: కులపెద్దకు సహాయకుడు (రా. 27).

పిమ్మలు: పక్కిదేవువల వెనుకవైపు భాగం. ఈ భాగాన్ని నావకు కడతారు (కో. 31, 35).

పియ్యబిండు: చేపల్లోని మకిలి తీసివేయటం (తె. 23).

పియ్యేపకర్ర: రూ. పియ్యేపుకర్ర: తెప్ప నిర్మాణానికి వాడేకర్ర (కో. 47).

పియ్యేపుకర్ర: రూ. చూ. పియ్యేపకర్ర (కో. 4).

పిరమట: పర్యా. చూ. పిడితడక: కొడిమెలో చేపలు వెలుపలికి తీసే మార్గం పేరు. ఇది కొడిమె పైభాగాన ఉంటుంది. దీన్ని విప్పి చేపలు తీసి మరలా బిగిస్తారు (రా. 35).

పిరాయించు: పడవముఖాన్ని తిప్పటం (కో. 32).

పిరాయితాడు: ఉ. పెరాయితాడు: వలకు, తెప్పకు కలిపి కట్టేతాడు. తెప్పను నీటిలోనికి, నీటినుంచి ఒడ్డుకు మోసేతాడు (కో. 53, 51).

పిరిబండి: కదురు; పురిబెట్టేకొయ్య లేక ఇనుప సాధనం (రా. 4).

పిర్ర: పర్యా. చూపిడి తడక: కొడమకు పైభాగం. ఈ భాగంనుంచి చేపలు వెలుపలికి తీస్తారు. ఈ భాగాన్నే పిర్ర అంటారు. దీనిని మిగతా సమయంలో తంగేడు ఆకులతో మూసివేస్తారు (రా. 20, 21, 23).

పిర్రకార: చూ. కార: మచ్చలుకలిగి, చిన్నరకానికి చెందిన కారజాతి చేప (కో. 50).

పిర్రగుడ్డ: కొడంలో చివరిపైపు చేపలు తీసేమార్గం. ఈ మార్గానికి అడ్డుగా చేపలు తప్పించుకోకుండా గుడ్డ పెడతారు. ఈ గుడ్డనే పిర్రగుడ్డ అంటారు (రా. 21).

పిర్రతడిక: పర్యా. పిడితడక: కొడమపైభాగంలో చేపలుతీసే రంధ్రం. ఆ భాగంపేరు పిర్రతడికె అంటారు. వెదురుపుల్లలతో కట్టినభాగం. దీనిని విప్పి చేపలుతీసి మరలా బిగిస్తారు (రా. 19).

పిలక: జానికి తాడుకు చిన్నతాడు కడతారు. ఈ తాటికే గాలం కడతారు (కో. 24).

పిలకజుత్తుగాడు: టేకిచేపకు మారుపేరు (కో. 45).

పిలకొక్కసలు: గాలానికి, దుగ్గిరికిమధ్య ఉన్న చిన్న తాళ్ళు (కో. 45).

పిలతాడు: గిడిసొలతోకకు కట్టిన రెండు తాళ్ళలో పొట్టితాడు. ఈ తాళ్ళు తెప్పకు, దేనికయినా కట్టుకుంటారు. లేక కట్టెలు కడతారు (కో. 38).

పిల్ల: చేపపిల్ల (కో. 43).

పిల్లఎంటితాడు: తెరచాప అంచు లోపలపెట్టి కుట్టిన తాడు. పరమాన్ తాడుకు ఎదురుగా ఉంటుంది (కో. 50).

పిల్లఒగ్గిరి: సన్నని నూలుదారం. పెద్దఒగ్గిరి పక్కన ఉంటుంది (రా. 30).

పిల్లఒగ్గిరితాడు: కోటొలలో కిందివైపుకట్టిన వల తాడు. నూలుతో తయారుచేస్తారు (రా. 30).

పిల్లఒడుగు: ఉ. పిల్లొడుగు: జానెడు పొడుగుంటుంది. నీలంరంగు. 3 రెక్కలుంటాయి. పొలుసుండదు. సన్నతోక (కో. 39, 45).

పిల్లకాక: చిన్నపిట్ట. తెలుపురంగులో, పొడుగు ముక్కుతో, రెక్కలు, కాళ్ళుకలిగిఉంటుంది. కాళ్ళు పొట్టి, మెడ సన్నం, ముక్కుతో చేపలుపట్టి తింటుంది (కో. 5).

పిల్లకాలువ: పర్యా. చీలిక: రెండు పెద్దకాలువలను కలిపే చిన్నకాలువ (కో. 4, 22).

పిల్లకొయ్య: పెద్దకొయ్యను పైకి ఎత్తటానికి ఉపయోగపడే చిన్నకొయ్య. ఈ చిన్నకొయ్యమీదకు పెద్దకొయ్యనుఎత్తి తర్వాత పైకిలేపుతారు (కో.16).

పిల్లకోడి: రూ. చూ. పిల్లలకోడి (కో. 35).

పిల్లగడచుక్కలు: పర్యా. చూ. పిల్లలకోడి: తల్లి కోడిచుట్టూచేరిన పిల్లలలాగా (ఒక పెద్దచుక్క; దానిచుట్టూఉన్న చిన్నచిన్న చుక్కలు) గౌరి కొయ్యల (చుక్కలు)కన్న రెండుగంటలుముందుగా పొడుస్తాయి పిల్లలకోడి చుక్కలు. రోజురోజుకు పదినిముషాలు ముందుగా పొడుస్తూఉంటాయి. గౌరి కొయ్యలు కుంకేసరికి ఈ చుక్కలు నడినెత్తిమీదకు వస్తాయి. అటుతర్వాత పొద్దు ఎక్కువగా ఉండదు. ఆకాశంలో అర్ధరాత్రిపూట గుంపుగా కనుపించే నక్షత్రాలు. పెద్దచుక్కను తల్లికోడిగా, చిన్నచుక్కలను పిల్లలుగా భావిస్తారు (కో. 16).

పిల్లగాళ్ళు: చేపలుపట్టే జాతులలో ఒకటి (కో. 44).

పిల్లగుండుగాడు: పర్యా. చూ. తోకతాడు: 1. దొబ్బుదొల తోకదగ్గర ఉన్నతాడు. దామెరతాడుకు తర్వాత ఉంటుంది. ఈ తాడు బిగిస్తే తోకలోని చేపలు తప్పించుకొనిపోవు. 2. కొడిమె పైభాగాన పొక్కకి కట్టినతాడు. గోసెతాడు అనికూడా వ్యవహరిస్తారు (కో. 36).

పిల్లగొంటుతాడు: 'వరిసొల' చివరభాగంలో కట్టిన చిన్నతాడు (కో. 38).

పిల్లంగోరిచుక్కలు: పర్యా. చూ. పిల్లలకోడి: తల్లి కోడిచుట్టూ చేరిన కోడిపిల్లలులాగా (ఒక పెద్ద చుక్క, దానిచుట్టూఉన్న చిన్నచిన్న చుక్కలు) గొరికొయ్యలు (చుక్కలు) కన్న రెండు గంటలు ముందుగా పొడుస్తాయి పిల్లలకోడి చుక్కలు. రోజు, రోజుకు పదినిముషాలు ముందుగా పొడుస్తూ ఉంటాయి. గొరికొయ్యలు కుంకేసరికి ఈ చుక్కలు నడినెత్తిమీదకు వస్తాయి. అటు తర్వాత పొద్దెక్కువగా ఉండదు. ఆకాశంలో అర్ధరాత్రిపూట గుంపుగా కనుపించే నక్షత్రాలు. పెద్దచుక్కను తల్లి కోడిగా, చిన్నచుక్కలను పిల్లలుగా భావిస్తారు (కో. 23).

పిల్లచెక్క: ఉ. పిల్లసెక్క, పిల్చెక్క: పడవలో తండా మధ్యన అమర్చిన చిన్నచెక్క. పడవ అలలతాకిడికి ఊగకుండా ఉపయోగపడుతుంది (కో. 45).

పిల్లడి: ఎల్లడిపైన వలలో ఉండేతాడు (కో. 7).

పిల్లంటు: తెరచాప కిందిభాగం (కో. 3).

పిల్లతాడు: ఉ. పిల్దాడు, పిల్తాడు; పర్యా. చిన్నతాడు: వలలో అడుగున ఉండే తాడునుంచి పైకి పొట్టిగా ఉండేతాడు. ఈ తాడు 20, 40 నెంబరు నూళ్ళతో 10, 12, 15 పోగులువేసి రెట్టింపువేసి చేస్తుంటారు. ఈ తాడు మూరపొడవుంటుంది. వలనుబట్టి ఈతాళ్లు 42, 45, 54 ఇట్లా 60 దాకా ఉంటాయి. పైన చేతాడులాగితే వల ఈ పిల్లతాళ్ళ సహాయంతో ముడుచుకొని పోతుంది. 2. గాలపుతాడుకు, గాలానికి మధ్య తాడును పిల్లతాడు అంటారు. (కో. 23, 28, 35, 36, 38; తె. 9, 14-23, 26, 33; రా. 32).

పిల్లనండు: కాళ్ళను గిట్టలను కలిగి పసుపుపచ్చ రంగులో ఉండే చిన్నరకం సముద్రపుపీత (కో. 5).

పిల్లమణుగులు: ఉ. పిల్లమడుగులు: చిక్కంపైన పట్టుకొనే తాళ్ళు 'చిక్కం' (చేపలు వేసుకొనేది) కి, పెద్ద మణుగులకు మధ్య గొలుసుకొక్కెలవలె ఉంటుంది. పెద్ద మణుగులకు, వీటికి పరిమాణంలో తేడా ఉంటుంది (కో. 39, 49, 53, 54).

పిల్లరెక్క: చేపతోకకు, కడుపుకు మధ్య ఉండే రెక్క (కో. 12).

పిల్లలకోడి: ఉ. పిల్లల్కోడి; రూ. పిల్లకోడి; పర్యా. పిల్లంగోరి చుక్కలు, పిల్లగడచుక్కలు; ఒక తల్లి కోడి చుట్టూచేరిన కోడిపిల్లలలాగా ఒక పెద్ద చుక్క, దానిచుట్టూ ఉన్న చిన్నచిన్న చుక్కలు. గొరి కొయ్యలు (చుక్కలు) కన్న రెండు గంటలు ముందుగా పొడుస్తాయి పిల్లలకోడి చుక్కలు. రోజు రోజుకు పదినిముషాలు ముందుగా పొడుస్తూ ఉంటాయి. గొరికొయ్యలు కుంకేసరికి ఈ చుక్కలు నడినెత్తిమీదకు వస్తాయి. అటు తర్వాత పొద్దు ఎక్కువగా ఉండదు (తె. 27). ఆకాశంలో అర్ధ రాత్రిపూట గుంపుగా కనుపించే నక్షత్రాలు. పెద్ద చుక్కను తల్లికోడిగా, చిన్న చుక్కలను పిల్లలుగా భావిస్తారు (కో. 2, 12; రా. 1, 3, 7, 9, 13, 16, 17, 19, 25, 33).

పిల్లలకోడి మడిమె: పిల్లలకోడి నక్షత్రానికి కొద్ది దూరంలో వెనుకవైపున ఉన్న పెద్ద నక్షత్రం (తె. 29).

పిల్లలచుక్క: ఉ. పిల్లలసుక్క: పర్యా. చూ. పిల్లల కోడి: తల్లికోడి చుట్టూచేరిన కోడిపిల్లలులాగా (ఒక పెద్దచుక్క, దానిచుట్టూ ఉన్న చిన్నచిన్న చుక్కలు) గొరికొయ్యలు (చుక్కలు) కన్న రెండుగంటలు ముందుగా పొడుస్తాయి పిల్లలకోడి చుక్కలు. రోజు రోజుకూ పదినిముషాలు ముందుగా పొడుస్తూ ఉంటాయి. గొరికొయ్యలు కుంకేసరికి ఈ చుక్కలు నడినెత్తిమీదకు వస్తాయి. అటుతర్వాత పొద్దు ఎక్కువగా ఉండదు. ఆకాశంలో అర్ధరాత్రిపూట గుంపుగా కనిపించే నక్షత్రాలు. పెద్ద చుక్కను తల్లి కోడిగా, చిన్న చుక్కలను పిల్లలుగా భావిస్తారు (రా. 6).

పిల్లలసొ్రం: చూ. సొ్రం: మూరపొడవున తెల్లగా ఉంటుంది. సొ్రజాతిచేప. వెన్నుమీద ఒకదానివెంట మరొకటిగా రెండు రెక్కలూ, పక్కల రెండు రెక్కలూ ఉంటాయి. తోక నిలువుగా బద్ద లాగుంటుంది. తల దగ్గర ముక్కుతో గాలి పీల్చుకుంటుంది. అన్నిరకాల జలజంతువులను తింటుంది. పిల్లలను కడుపులోనే ఉంచుకొని ఆ పిల్ల పెద్దదైన తరువాత నీటిలోనికి వదులుతుంది (కో. 36, 46).

పిల్లవాడివాటా: జనుపవలతో వెళ్ళిన పిల్లవానికి ఇచ్చే భాగం. రూపాయిలో 12 పైసల భాగం ఇస్తారు (కో. 53).

పిల్లాకుజెల్ల: రూ. పిల్లాయిజెల్ల; చూ. జెల్ల: జానెడు పైన పొడవుంటుంది. దీని రంగు ఎరుపు. మూడు ముళ్ళు, అరుమీసాలు ఉంటాయి. పొల్సుండదు. తోక సన్నం. మాంసం రుచి (కో. 36, 45; రా. 13).

పిల్లాయిజెల్ల: రూ. చూ. పిల్లాకు జెల్ల (కో. 28, 30, 35).

పిల్లికళ్ళసొర్ర: పర్యా. చూ. నల్లరెక్కలసొర్ర; చూ. సొరజాతి చేప. బారెడుపొడవున, కొద్ది వెడల్పున మూడురెక్కలు కలిగి ఉంటుంది. రెక్కలు చివరల నల్లగా ఉంటాయి. చేప తెల్లగాను, వెన్ను నల్లగాను ఉంటుంది. పొల్సుంటుంది. పళ్ళుంటాయి. కళ్ళు పిల్లి కళ్ళవలె ఉంటాయి (కో. 39, 49).

పిల్లికొమ్ములసొర్ర: చూ. సొర్ర: సొర్రజాతి చేప (కో. 39).

పిల్లిమట్టి: ఒకరకం చేప. రాతిచేప. ఎరుపురంగు (కో. 45).

పిల్లోతు: తెడ్డువేసేందుకు, తెడ్డుకట్టేందుకు అమర్చిన ఇనుపముక్క. దీనిలోనుంచి తెడ్డును దూర్చి వేస్తారు (కో. 24).

పిళ్ళారిపండుగ: వినాయకచవితి (రా. 3).

పిళ్ళవారుజెల్ల: చూ. జెల్ల: జెల్లజాతిచేప. నలుపు-ఎరుపు రంగుల మధ్యస్థంగా ఉంటుంది. 3 ముళ్ళుంటాయి (కో. 50).

పీకలు: ఒకరకం చేప. ఎరువుగా వాడుతారు (కో. 6).

పీచు: కొబ్బరి మట్టలనుంచి తీసిన కొబ్బరిపీచు. దీనితో తాళ్ళు అల్లుతారు (కో. 45, 47).

పీటలు: 1. పడిదికింద (తెప్పలో) ఉన్నచెక్కలు. ఈ పీటలు ఇరికలపై ఉంటాయి. 2. కొమ్ముగర్ర తెప్పలో నిలువటానికి మోపుగా పెట్టేచెక్క. 3. చేపల పడవ వెనుకభాగం (కో. 7, 39, 50, 51, 53, 54; తె. 38).

పీటకోడు: దీనిమీద తెప్పలో మనుష్యులు కూర్చుండి తండుకర్ర లాగుతారు. ఇది టేకిచెక్క లేక మరేదైనా చెక్కతో చేస్తారు (కో. 14).

పీటముడి: 1. కట్లవలలో 'కుకుం' అనే చోటవేసే దారంముడి (కో. 50). 2. కదురుతో నూలు వడికేటప్పుడు నూలు జారిపోకుండా కదురుకు వేసేముడి (కో. 42). 3. కన్నుకు, కన్నుకు వేసేముడి (తె. 40).

పీటు: చేప పైభాగం (తె. 19).

పీటేలు: దామెరతాడుకు వేలాడగట్టిన తాళ్ళు. వీటికి గాలాలు కడతారు (తె. 35).

పీంట్లు: రెయ్యిగర్ర తెప్పలో మగసిరి దిమ్మలో భాగం. ఇక్కడే తెడ్డునువేస్తారు (కో. 39).

పీడరొయ్య: రూ. చూ. పేటిరొయ్య (కో. 49).

పీత: పర్యా. చూ. ఎండ్రకాయ: ఎనిమిది లేక పది కాళ్ళుంటాయి. ఎరుపు లేక తెలుపు రంగులో ఉంటుంది. శరీరంపైన డిప్ప ఉంటుంది. గిట్టెలుంటాయి. కొండ్లతో రక్తం వచ్చేటట్లు కరుస్తుంది. ఒక్కొక్కప్పుడు ఓడల్నికూడా కత్తరిస్తుంది. ముఖ్యంగా సముద్రం ఒడ్డున ఇసుకలో కలుగులు చేసుకొని ఉంటుంది. చేపలను పట్టటానికి ఎరగా వాడుతారు. మాంసం తింటారు. దీని కషాయం ఔషధంగా ఉపయోగిస్తారు. ముఖ్యంగా బాలింతలకు వచ్చే వాతరోగాలకు వాడుతారు. దీని తలనుంచి తీసిన రసం కాచి, కాళ్ళు, నడుం, చేతుల నొప్పులకు తాగిస్తారు. మసితో కలిపి ముద్దచేసి తలకు రాస్తారు (కో. 15, 20, 31, 44; తె. 3, 4, 11, 30, 35, 36, 39).

పీతఉచ్చు: ఉ. పీతుచ్చు: పర్యా. చూ. పీతవల: పీతలుపట్టేటందు కుపయోగించే వల. ఈ పీతవలకు పెద్దతాడు కట్టి, తాడు చివర కట్టకడతారు. కట్ట నీటి పైన తేలుతుంది. వల మధ్యలో ఎరనుకట్టి వలను నీటిలోనికి దించుతారు. అడుగున రాళ్ళు కట్టినందు వల్ల వల అడుగుకు జారిపోతుంది. వల మధ్యలో ఉన్న ఎరనుచూచి ఎండ్రకాయ (పీత)లు చిక్కుకుంటాయి. ఈవల సుమారు 7 బారలపొడవు 5 మూరల, జానెడు వెడల్పు ఉంటుంది. 500 కన్నులుంటాయి (కో. 54).

పీతగుల్ల: ఎండ్రకాయ శరీరంపైన ఉండే డిప్ప (కో. 45).

పీతముడి: వడ్లాల కన్నులకు వేసినముడి (కో. 38).

పీతలుగూడు: పర్యా. చూ. పీతవల: పీతలు పట్టేటందుకు ఉపయోగించేవల. ఈ పీతవలకు పెద్ద తాడుకట్టి, తాడు చివర కట్టకడతారు. కట్ట నీటిపైన తేలుతుంది. వల మధ్యలో ఎరనుకట్టి వలను నీటిలోనికి దించుతారు. అడుగున రాళ్ళు కట్టినందువల్ల వల అడుగుకు జారిపోతుంది. వల మధ్యలో ఉన్న ఎరనుచూచి ఎండ్రకాయ (పీత)లు చిక్కుకుంటాయి. ఈవల సుమారు 7 బారలపొడవు, 5 మూరల, జానెడు వెడల్పు ఉంటుంది. 500 కన్నులు ఉంటాయి (కో. 47) (చూ. చి. 56).

పీతవల: ఉ. పీతొల; పర్యా. పీతతుచ్చు; పీతల గూడు: పీతలుపట్టేందు కుపయోగించే వల. వల మధ్యలో ఎరనుకట్టి వలను నీటిలోనికి దింపుతారు. ఈ పీతలకు పెద్దతాడు కట్టి, తాడుకు చివర కట్ట కడతారు. కట్ట నీటిపైన తేలుతుంది. అడుగున రాళ్ళు కట్టినందువల్ల వల అడుగుకు జారిపోతుంది. వల మధ్యలో ఉన్న ఎరను చూసి, ఎండ్రకాయలు చిక్కుకుంటాయి. ఈవల సుమారు పొడవు 7 బారలుంటుంది. వెడల్పు 5 మూర్ల, జానెడుంటుంది. 500 కన్నులుంటాయి (కో. 47, 50).

పీతికట్టువల: 50 బారలపొడవు, 500 కన్నుల వెడల్పుంటుంది. బొటనవేలు దూరేటంత పరిమాణంగల కన్నులుంటాయి. ఈ వలతో ఇద్దరు ఒక తెప్పమీద వేటకుపోతారు. దీనిలో కలవ, పొరవ, మాగ మొదలయిన చేపలు పడతాయి (కో. 54).

పీతిపొట్ట: పరిగజాతి చేప. మూరెడు పొడవుంటుంది. మూడు రెక్కలుంటాయి. నీలంరంగు చేప. తోక, మూతి పొట్టిగా ఉంటాయి. పెద్ద పొలుసుంటుంది (కో. 45).

పీతిమొయ్య: చూ. మొయ్య: మొయ్యజాతికి చెందిన ఈ చేప ఎరుపురంగులో ఉంటుంది. దీని పొట్ట సన్నగా ఉంటుంది (తె. 23).

పీతిరిగద్ద: గద్దజాతికి చెందిన పక్షి. శరీరం నలుపు. ముక్కు వంకర. మెడకింద తెలుపు మచ్చ ఉంటుంది. చేపలను తన్నుకుపోతుంది (రా. 7).

పీని: పెళ్ళి మండపం (కో. 41).

పీపా: బ. పీపాలు: సముద్రంలో వేటకెళ్ళేటప్పుడు నీళ్ళు పీపాలో పోసుకుపోతారు (కో. 38; తె. 31).

పీలి: రూ. చూ. పీలు (కో. 38).

పీలిపాటు: పడవ అమరం తట్టు కిందిభాగం (కో. 34).

పీలు: దోనె (ముక్కుదోనె) వెనుకభాగం (కో. 38).

పీలుగాడి: దోనె వెనుకభాగంలో ఉన్న కొయ్య. ఈ కొయ్యమధ్య గాడిఉంటుంది. లంగరు, చుక్కాణి అమర్చుకొనేందుకు వీలుగా ఉంటుంది (కో. 38).

పీలునాటు: చుక్కానికి నీటిలో అడ్డంగాఉండే చెక్క (కో. 32).

పీసాగొరక: చూ. గొరక: గొరకజాతి చేప (కో. 47).

పీసిరొయ్య: <పీచురొయ్య: చిటికెనవేలు పరిమాణంలోఉంటుంది. పసుపురంగు. ఏట్లో దొరుకుతుంది (కో. 45).

పుచ్చుకర్ర: దొబ్బిడొల కర్రలను పట్టుకొనే కర్ర. పంగలు ఆకారంలో ఉంటుంది (కో. 38).

పుచ్చుం: ఈ భాగాన్ని కొడం నీటిలో పెట్టినపుడు గుడ్డతో కడతారు. ఇది చేపలుతినేమార్గం (రా. 30).

పుచ్చె: ఉ. పుచ్చ: తాబేలుశరీరం పైభాగాన గట్టిగా ఉండే డిప్ప లేక పొణికె (తె. 14, 27).

పుంజా: వరుస (కో. 42).

పుంజెం: ఉ. పుంజం; బ. పుంజెలు: చేపలు తూనిక ప్రమాణం (కో. 45,46,48). పుంజెం రొయ్యలు = 4 రొయ్యలు (కో. 54).

పుటక: ఉ. పుటిక: చిన్న వెదురుగంప (రా. 25).

పుటకమొసలి: సుమారు గజంన్నర పొడుగునఉండే చిన్నరకం మొసలి. శరీరంమీద ముళ్ళుంటాయి. మనిషిని ఏమీ చేయదు (రా. 30).

పుటాసు: చేపలుతినే పక్షి. రంగు నలుపు. కాళ్ళు, మూతి ఎర్రగాఉంటాయి (తె. 33).

పుట్టకాలరొయ్య: చూ. రొయ్య: కంటికిందరెక్కలూ, కంటిమీద ముక్కు ఉంటాయి. మీసాలుంటాయి. పొట్టకింద కాళ్ళుంటాయి. పొడుగు తక్కువ (కో. 31).

పుట్టపింజెర: పర్యా. చూ. పెంజర: కాడిమానులాపున సుమారు బారెడు పొడవుంటుంది. నల్లటి శరీరం పైన రూపాయిబిళ్ళంత తెల్లటిపొడవున్న నీటిపాము. కన్ను చిన్నది. నోరుపెద్దది. ఇద్దరు మనుష్యులు మోసేటంత బరువుంటుంది. ఇది కరిస్తే ప్రమాదం (రా. 25).

పుట్టబాతు: మూరెడుపొడుగు మెడ, తెల్లగ-కొంచెం బూడిదరంగులలో ఉండే బాతు. చేపలు తింటుంది (తె. 35).

పుటి: లోతునీటిలోనికి వెళ్ళి చేపలనుపట్టటంకోసం ఉపయోగించే చిన్నబోటు (కో. 20, 54).

పుట్టికైవారం: పర్యా. చుట్టుకైవారం: నావమొత్తం కైవారం (కో. 20).

పుట్టిచెండు: దామెరకుకట్టిన గుండ్రటిఉండ (రా.35).

పుట్టుగోడ: చేపల ఎగుమతిలో ఉపయోగించే గంప (కో. 15).

పుడిగాల్లకట్టె: తోపెలలో నిలువుకర్రలలో పొట్టిది (తె. 30).

పుడుక: పర్యా. చూ. కిబ్బి; తక్కెడపళ్ళెం. ఇవి రెండు ఉంటాయి. వీటిని దండికర్రకు రెండు వైపులా వేలాడగడతారు. ఈత, వెదురుబద్దలతో కానీ, రేకుతోగానీ, వీటిని తయారుచేస్తారు. ఒక వైపు చేపలు, మరొకవైపు తూనికరాళ్ళువేసి తూకం

తూస్తారు (తె. 25).

పుణసలు: పర్యా. చూ. బొంత: సుమారు రెండు అడుగుల పొడవు పెరిగే ఈ చేప శరీరం సాధారణంగా వెండిరంగులో ఉంటుంది. వీటిని ముల్లెట్స్ (Mullets) అంటారు. వీటి శరీరం గుండ్రంగానూ, లావుగానూ ఉండి, చేటలాగా తల వెడల్పుగా, ముక్కు దిబ్బగాఉంటుంది. రెండు వీపు రెక్కలు విడిగా ఉంటాయి. తోకరెక్క మొద్దుగా చీలిఉంటుంది. కిందిరెక్కకు ముల్లుఉంటుంది. గుదం రెక్క వీపుమీది రెండోరెక్కక్రింద ఉంటుంది. నోటిలో పళ్ళుండవు. పొలుసు పెద్దదిగా ఉంటుంది. సముద్రతీర ప్రాంతాలలోఉండే ఈ చేపలు నదీ ముఖాలద్వారా నదులలోనికి ప్రవేశించి బతుకగలవు. చిన్నచిన్న పురుగులు, నాచు, నత్తలు, పీతలు మొదలైనవి వీటి ఆహారం. అక్టోబరు, నవంబరు నెలలలో ఉప్పుటేర్లలోనికి ఎగపాకి గుడ్లుపెడతాయి. వీటి గుడ్లు విడిగాతీసి అమ్ముతారు. మంచి రుచిగల చేప. ఇది పథ్యానికి పనికివస్తుంది. గంజాం, భీమునిపట్నం మొదలయిన తీరప్రాంతాలలో కొంటివల, మరవల, విసురువలలలో ఈ చేపలు పడతాయి (కో. 54).

పుణుకు: 1. తాటిమానులోని గుజ్జు తీసివేయటం (కో. 6) 2. బురదను చేతులతో కెలకటం (కో. 4).

పునామదులు: పర్యా. చూ. అన్నత్తిముల్లు: చేప వెన్నుమీదఉండే పొడవుగీత లేక చార.

పువిసొర్ర: చూ. సొర్ర: సొర్రజాతిచేప. పులిమచ్చలనుబోలిన మచ్చలుంటాయి (కో. 45).

పునుకొను: బురదలో చేపలకోసం కెలకటాన్ని పునుకొనటం అంటారు (కో. 15).

పునుగుకర్ర: తేలికగా, తెల్లగాఉండే పునుగుచెట్టు కొయ్య. తెప్పలు, వలకట్టలు దీనితో తయారు చేస్తారు (కో. 12).

పునుగుకొయ్య: పడవ నిర్మాణానికివాడే పునుగుచెట్టు కొయ్య (కో. 9).

పునుదుమిల్ల: తెలుపురంగు, మొయ్యజాతికి చెందిన చేప (కో. 9).

పున్నపువెన్నెల: పౌర్ణమినాటి వెన్నెల (రా. 15).

పున్నం: ఉ. పున్నమ, పున్నమి, పున్నము, పున్నవి, పున్నెం; పర్యా. పౌర్ణమి: చందమామ నిండుగా వచ్చినరోజు (తె. 9-12; 15, 20-29).

పుంతమ్మ: జాలరుల దేవత (కో. 4).

పురవ: చూ. పొరవ: 2½ నుంచి 8 అంగుళాలదాకా పెరుగే చేప. గుంపులుగా తిరుగుతూ జూన్-జనవరి మధ్యనెలలలో ఎక్కువగా పడతాయి. వీటిని ఎండబెట్టి లేక ఉప్పుచేపలుగాచేసి తింటారు. ముఖ్యంగా తక్కువచేపలు పట్టటానికి వీటిని ఎరలుగా ఉపయోగిస్తారు. ఇరగవల, అలివివల, పెద్దవల, కొంటివల ఉపయోగించి చేపల వడతారు. శరీరం కోలగాఉండి పక్కలకదుమబడి ఉంటుంది. తోకరెక్క చీలి ఉంటుంది. ఒకే వీపురెక్క, కిందిరెక్క ఉంటాయి. గుదంరెక్క పెద్దదిగా ఉంటుంది. ముక్కు పెద్దదిగా ఉంటుంది. కడుపుభాగం అంచు రంపపుపళ్ళవలె ఉంటుంది. పైదౌడ పెద్దది. పొలుసులు పెద్దవిగా ఉంటాయి. వీపు ఇత్తడిరంగులో, పొట్ట బంగారు రంగులోఉండి వెండిచార ఒకటి, రెంటినీ విడదీస్తూ పక్కభాగాన ఉంటుంది. రెక్కలు పసుపుపచ్చగా ఉంటాయి (కో. 30, 39, 44, 45, 47, 54).

పురి: 1. దామెరతాడు లేక చెడి అనే గాలాలకు కట్టిన పొడుగాటితాడు. ఈ తాడును కొయ్యకుకట్టి దారం చివర గాలం ముల్లును కడతారు (తె. 1). 2. దారాన్ని కదురుతో తిప్పగా ఏర్పడినది (తె. 41).

పురిఎక్కించు: ఉ. పురెక్కించు: దారానికి కదురుతో పురిపెట్టటాన్ని పురెక్కించటం అంటారు (రా.34).

పురిచేయు: పర్యా. చూ. పురిపెట్టు: నూలుకు పురిపెట్టటాన్ని పురిచేయటం అంటారు (తె. 22, 23).

పురిటేకి: ఉ. పురిటేకి: టేకిజాతిచేప. నల్ల మచ్చల మీద తెల్ల మచ్చలుంటాయి (కో. 4).

పురితాడు: పెదదామెరకు కట్టిన పొడుగాటి తాడు (తె. 11).

పురిపెట్టు: ఉ. పురెట్టు; పర్యా. పురిచేయు: నూలుకు పురిపెట్టటం (తె. 3, 4, 11; రా. 31).

పురిబిల్ల: కదురు ఇనుముతో లేక కొయ్యతో చేస్తారు. దీనితో నూలుకు పురిపెడతారు (రా. 18).

పురివంజరం: చూ. వంజరంజాతిచేప. మూరెడు పొడవుంటుంది. తెలుపు లేక నీలంరంగులో ఉంటుంది. 3 రెక్కలుంటాయి. వెన్నున ఒక ముల్లుంటుంది. తోక కొంచెం సన్నగా ఉంటుంది (కో. 44, 45, 49).

పురివల: విసురువల జాతికిచెందిన వల. అన్నింటి కన్నా దీనికళ్ళు పెద్దవి (తె. 3).

పురిపెడికట్ట: గుండొలలో మూతికిచుట్టూ వేయబడిన బద్ద (తె. 14).

పురుగు: నీటిలోఉండే చిన్న క్రిములు (కో. 40, 43; తె. 9-16, 25-28).

పురుచుట్టువేయు: వలను దాచేందుకు, కమ్మరేకులతో, కొబ్బరి ఆకులతో గజం ఎత్తున గుండ్రంగా గూడులాగా వేస్తారు. దీనిలోనే వలను దాస్తారు (కో. 54).

పురుటు: ఒకరకం చేప (కో. 49).

పురుటుకొయ్య: ఇదొకరకం చెట్టుకొయ్య. దీన్ని ఊతగుండగా ఉపయోగిస్తారు (కో. 42).

పురుటుచెక్క: పురుటుచెట్టు బెరడు. దీనిని పొడిగా కొట్టి నానబెట్టి నూలుకు పూస్తారు (కో. 38).

పురులు: పెద్దవలమీదవేసే గుడిసె. కొబ్బరి ఆకులతో వేస్తారు. ఇది వలను రక్షిస్తుంది (కో. 50).

పురులువేయు: ఉ. పురువేయు. పర్యా. చూ. పురిపెట్టు: నూలుకు పురిపెట్టటం (తె. 14).

పురుసుత్తం: మొయ్యజాతి చేప. ఎరుపురంగు. వెన్నున, గూబలలో ముళ్ళుంటాయి. ముల్లు గుచ్చుకుంటే నొప్పి ఎక్కువగా ఉంటుంది. రెక్కలు పొడుగు (కో. 54).

పురోదిగణము: చాల పెద్దచేప. సంవత్సరానికి ఒకమారు ఒడ్డుకొస్తుంది. ఎక్కువ లోతునీటిలో ఉంటుంది. తెరచాపవలె ఉంటుంది (కో. 45).

పురోదు: గాలాలకు, వలలకు పడనిచేప. మనుష్యులు తినరు. పెద్దచేప (కో. 39, 50).

పుర్రచెయ్యికట్టె: తోపెలలో కట్టిన కర్రలలో ఎడమవైపు కట్టిన కట్టె (తె. 21).

పుర్లి: గాలం కర్రకు తాడుకట్టినచోట గుర్తుగా కట్టిన బెండు. దీనికి లక్కపూస్తారు (తె. 7).

పుర్రె: తల ఎముకలగూడు (తె. 20, 21).

పులస: రూ. పొలస; పర్యా. చూ. ఇలస: 3 అడుగుల దాకా పొడవు, ఒక అడుగు వెడల్పు పెరిగే చేప. మూతి సన్నం. వెన్ను, తోక నల్లగా, పొట్ట తెల్లగా ఉంటాయి. తల గుండ్రంగా ఉంటుంది. కళ్ళు ముందు భాగంలో ఉంటాయి. తలకింద రెండు ఈకలు, తోకదగ్గర కిందిభాగంలో ఒక ఈక, పొట్టకింద మధ్యన రెండు ఈకలు ఉంటాయి. సముద్రం నుంచి నదులలోనికి వస్తాయి. ఈ చేపలను తింటే వాతం చేస్తుంది (కో. 16, 22, 24, 33, 34, 36. 53; తె. 37). జ. రూ: కాటుకకళ్ళ పులస.

పులసవల: రూ. పులసలవల; పులసచేపలు పట్టేవల: 20 నెంబరు నూలు 5 పోగులతో ఈ వల అల్లుతారు. 30 బారల పొడవుంటుంది. కన్ను పరిమాణం ఐదంగుళాలనుంచి ఎనిమిదంగుళాలదాకా ఉంటుంది. దీనిలో పులసలేకాక జెల్లలు, గొరకలు, సొర్ర చేపలుకూడా పడతాయి. దీనికి పైభాగాన కాలింగబొడ్లు కడతారు. అవి వలను తేలుస్తాయి. ఈ వలను నావమీద తీసుకువెళ్ళి చేపలు పడతారు (కో. 30, 35, 53).

పులసలవల: రూ. చూ. పులసవల (కో. 30).

పులికట్టె: పర్యా. చూ. పులిబుర్ర: ఇదొకరకం అడవికట్టె. దీన్ని కొడమలకు, మావులకు ఎత్తులికి గుండులాగ ఉపయోగిస్తారు (రా. 16, 31).

పులికట్ సరస్సు: బంగాళఖాతానికి దగ్గరలో ఉన్న సరస్సు. ఇక్కడ చేపలు ఎక్కువగా దొరుకుతాయి (కో. 3).

పులిగరగలటేకి: ఉ. పులిగరిగలటేకి; పర్యా. చూ. పులిమచ్చల టేకి; చూ. టేకి: ఒకరకం టేకిజాతి చేప. వెడల్పుగా ఉంటుంది. శరీరంపై పులిమచ్చలవంటి మచ్చలుంటాయి. కాబట్టి పులిమచ్చలటేకి అన్నారు. ఎరుపురంగులో వెన్ను, తెలుపు రంగులో పొట్ట ఉంటాయి. తోక సన్నంగా ఉంటుంది (కో. 39).

పులిటేకి: ఉ. పులిటేక, పులిటేకు; పర్యా. మచ్చలటేకి: శరీరం పొడవు, వెడల్పులు సమానంగా ఉంటాయి. ముక్కు సూదివలె ఉంటుంది. తోక శరీరానికి మూడురెట్లు పొడవుంటుంది. రంపాన్ని పోలిన ముళ్ళు తోకమధ్య పైభాగంలో ఉంటాయి. శరీరంపై మొటిమలుంటాయి. వయస్సునుబట్టి దీని రంగు మారుతుంది. పెద్దటేకి రంగు గచ్చకాయవలె ఉండి, బారపొడవు మూడు అడుగుల వెడల్పు పెరుగుతుంది. శరీరం ఆకు పచ్చరంగులో ఉండి, శరీరంపై పెద్దపులి మచ్చలవంటి పెద్ద తెలుపు, నలుపురంగు మచ్చలుంటాయి. పొట్టభాగంలో మచ్చలుండవు. వెన్నుపై ముళ్ళుంటాయి. తోకపై ముళ్ళుండి, తోక పొడవుగా ఉంటుంది (కో. 39, 44, 45, 47, 49, 54) (చూ. చి. 172).

పులిటేకు: రూ. చూ. పులిటేకి (కో. 44),

పులిపన్నుగొరప: పులిలాగా వళ్ళంతా మచ్చలుంటాయి. తోక చేటవలె వెడల్పుంటుంది (కో. 24).

పులిపిరి: తూరు అనే చేపలనుపట్టే సాధనంలో ఉన్న కదెంగుండు. పులిపిరికొయ్య. గుండ్రంగా వచ్చేందుకు దీన్ని ఉపయోగిస్తారు (రా. 32).

పులిపెట్టటం: అన్నంవార్చిన గంజిలో నూలును నానబెట్టటాన్నే పులిబెట్టటం అంటారు (కో. 54).

పులిబుర్రలు: పర్యా. పులికట్టె: ఇదొక అడవికట్టె. వీటిని గుండ్రంగావంచి కొడిమెలకు, మావులకు,

ఎత్తిలికి గుండులాగా ఉపయోగిస్తారు (రా. 21, 28).

పులిబొక్కుసొర్ర: చూ. సొర్ర: దీన్నే పొట్లావ అంటారు. వళ్ళంతా మచ్చలుంటాయి. కొద్ది తెలుపు రంగులో ఉంటుంది (కో. 45, 49).

పులిబొగ్గులసొర్ర: పులిమచ్చలవలె మచ్చలుంటాయి. చాలా పెద్దది. దీని పరిమాణం ఓడకు సరిపోతుంది. వెనుక రెండు, పక్కల రెండు, వెన్నున ఒకటి రెక్కలుంటాయి (కో. 50).

పులిమచ్చలచేకి: పర్యా. పులిగరగలచేకి; చూ. చేకి: ఒకరకం చేకిజాతి చేప. వెడల్పుగా ఉంటుంది. శరీరంపై పులిమచ్చలవంటి మచ్చలుంటాయి. కాబట్టి పులిమచ్చల చేకి అంటారు. ఇవి ఎరుపు రంగులో ఉంటాయి. తోక సన్నం. కిందిభాగం తెలుపు (కో. 7, 15, 16, 24, 39).

పులిమచ్చలబొంతు: చూ. బొంత: పులిమచ్చలు కలిగి తెల్లగా ఉండే ఈ చేప బొంతుజాతికి చెందింది (కో. 36).

పులిమందంగొరక: చూ. గొరక: గొరక జాతిచేప. సన్నని ఎరుపు మచ్చలుంటాయి. తోక, ముట్టె సన్నగా ఉంటాయి.

పులిమేకం: పులిబగ్గిల మోస్తారు మచ్చలు ఎరుపు, నలుపు, పసుపు రంగులలో ఉంటాయి. తోక పొడుగు. చిరుతపులివలె ఉంటుంది (కో. 47).

పులిరొయ్య: ఉ. పుర్రెయ, పుర్రొయ్య; పర్యా. పొట్టి రొయ్య; చూ. రొయ్య: అంగుళం పొడవుంటుంది. చేపలలో ఉంటాయి (కో. 22).

పునివంశం: వాల్మీకి కులస్థులలో ఇదొక వంశం. వీళ్ళను పులిగోత్రం వాళ్ళు అంటారు (కో. 41).

పులిసేరికట్టె: ఉ. పులిసేర్కట్టె; పర్యా. పులిసేరి పెండె: దీనితో కొడిమె, ఊత, దోడె మొదలగు వాని గుండ్లు తయారుచేస్తారు (తె. 3, 9).

పులిసేరికడిం: కొడమకు ముందుభాగంలో వేసే పులిసిరి చెట్టుకడిం. గుండ్రంగా ఉంటుంది (రా. 32).

పులిసేరిగుండు: ఇదొకరకం అడవికట్టె. దీన్ని కొడిమెకు వేస్తారు. కొడిమె ఆకారంకోసం దీనిని ఉపయోగిస్తారు (తె. 14).

పులిసేరితీగలు: వీటితో చేపలబుట్ట అల్లుతారు (తె. 33).

పురిసెరిబరిక: ఇదొక చెట్టుకొయ్య. దీని కొయ్యతో కొడమపుల్లలు విడిపోకుండా కట్టువేస్తారు (తె. 6).

పులుగుబద్ద: మావు అడుగున దీనిలో అడ్డంగా కట్టు కడతారు (తె. 26).

పులుముట: ఒక గుడ్డను, వలను నీడితో తడిపి మురికి పోయేటట్లుగా చేతితో బాగుగా రుద్దుట. లేదా కలియ ఉదుకుట (రా. 18).

పులుసోరింగి: చూ. సోరింగి: సోరింగజాతి చేపలు. మూరెడు పొడవుంటుంది. కొద్దిగా తెలుపు రంగులో ఉంటుంది. 3 రెక్కలు, పొలుసు, ఉంటాయి. తోక సన్నం. మాంసం రుచి (కో. 45, 46).

పుల్ల: వెదురుకర్రతో చేసిన పుల్ల: 1. పోతరిలో తాడు ఊడిపోకుండా పోతరికి, తాడుకు పెట్టినపుల్ల. 2. వల అల్లే సూదివలె దీని నుపయోగిస్తారు. దీనికి నూలుపెట్టి వల కన్నులు అల్లుతారు. 3. వల కన్నుల పరిమాణం నిర్ణయించే పరికరం. 4. నూలు వడికే రాట్నం పుల్ల. 5. చెక్కల్‌లో వల కూర్చే పుల్ల. 6. ఎక్కుడు దిగుడు కొడమపుల్లలు. దీనికి టెంకాయపుల్లలు కూడా వాడుతారు. వీటితో కొడమ కడతారు. (కో. 14, 38, 47; రా. 13, 14, 17, 19).

పుల్లఎత్తలి: పర్యా. చూ. ఆసుకొడిమె: వల రకానికి చెందింది. ఏటిలో, కాలువలలో, చెరువులలో దీన్ని వాడుతారు. టెంకాయ పుల్లలతో తయారుచేస్తారు. చేపలు ఎత్తిలిలో దూరిన తర్వాత కట్టె పట్టుకుని ఎత్తుతారు. మరొక మనిషి బుట్టపట్టుకొని ఉంటాడు. ఎత్తిలి పట్టినవాడు చేపల్ని బుట్టలో పోస్తాడు. ఉల్చ, జెల్ల, కొరద, ఇసుక దొందులు, పాపెర, కుంటిముక్కు, కుచ్చు, చిత్తర, కనుగు మొదలయిన చేపలు పడతాయి (రా. 21) (చూ. చి. 50).

పుల్లట్లు: రూ. చూ. పుల్లర్జు (రా. 12, 13).

పుల్లనీళ్ళు: అన్నం వార్చిన గంజిలో ఉప్పువేసి మరుసటి రోజువరకు వుంచితే పుల్లగా తయారవుతాయి. ఇవి తాగుతారు. వీటిలో నూలును నాన వేస్తారు (కో. 5).

పుల్లమేకు: రెండు కొయ్యలు విరిగినపుడు రెంటిని కలిపి బిగించే మేకులు. కొయ్యతోచేస్తారు (కో. 7).

పుల్లర్జు: రూ. పుల్లట్లు: అర్జు చేపలలో ఒకరకం. సుమారు ఆరంగుళాల పొడవు, అంగుళం మందం, సన్నగా ఉండే పొట్టకల్గిన తెల్లరంగు చేప. శరీరమంతా గుండ్రని ఆకారంలో ఉంటుంది. పొలుసు చింతాకులాగ సన్నగా, మెత్తగా ఉంటుంది (తె. 28, 29; కో. 9, 22).

పుల్లరొయ్య: ఉ. పు(ల్లెయ్య, పు(ల్రొయ్య; చూ. రొయ్య: అర అంగుళం పొడవుంటుంది. నీలిరంగు. మీసాలుంటాయి. మూతి ముందు ముళ్ల కొచ్చెగా ఉంటాయి. తోక కత్తెరతోక. కాళ్ళుంటాయి (తె. 23).

పుల్లారెడ్డిచెరువు: పర్యా. చూ. పుల్లేటిచెరువు: చేపలు దొరికే (ప్రదేశం (తె. 36).

పుల్లు: చేప మొప్పల లోపలిభాగం (తె. 23).

పుల్లు: పడవచెక్కల మధ్య ఉండే కంతలగుండా పడవలోనికి నీరు రాకుండా పెట్టేగడ్డి (కో. 5).

పుల్లేటిచెరువు: పర్యా. పుల్లారెడ్డిచెరువు: చేపలు దొరికే (ప్రదేశం (తె. 36).

పుళస: మూరెడు పొడుగుంటుంది. పచ్చగా ఉంటుంది. వెన్నున ఒక ముల్లుంటుంది. వళ్ళంతా ముళ్ళుంటాయి. పెద్ద పొల్సుంటుంది. తోక కొద్దిగా పొడుగు (కో. 46, 47).

పువరెంగలి: రూ. చూ. పువ్వారెంగలి.

పువరెంగళ్ళు: చూ. రూ. పువ్వారెంగలి (కో, 46. 54).

పువ్వ: పర్యా. చూ. పువాళ్ళు: చేప మొప్పల లోపలి భాగం (తె. 6).

పువ్వాడెంగలి: రూ. చూ. పువ్వారెంగలి (కో. 39, 45, 50, 53).

పువ్వార: బ. పువ్వాళ్ళు: చేప మొప్పల లోపలిభాగం (రా. 10).

పువ్వారిఎంగళ్ళు: రూ. చూ. పువ్వారెంగలి (కో. 44).

పువ్వారశంకులు: పర్యా. చూ. పువ్వాళ్ళు: చేప మొప్పల లోపలి ఎ(రటి భాగం (కో. 47).

పువ్వారెంగలి: రూ. పువరెంగలి, పువ్వాడెంగలి, పువ్వారెంగళి, పువ్వారి ఎంగలి; పర్యా. ఎ(రెంగలి, గుడ్డిఎంగల్లు: శరీరం కొద్దిగా పొడవుగా, వెడల్పుగా బాగా పక్కల కదుమబడి ఉంటుంది. ఎరుపు రంగులో ఉండే సముద్రపు చేప. ఎంగల్లు జాతిచేప. Indian Herring అంటారు. పక్కభాగాలు, పొట్ట కిందిభాగం తెల్లగా ఉండే ఈ చేపకు ముక్కెక్కువగా ఉంటాయి. కడుపు, మెడకిందిభాగం రంపపు పళ్ళలాగుంటాయి. వెన్ను పైన చిన్నరెక్క, పెద్దగుదం రెక్క, చీలికలుగా ఉండే తోకరెక్క, ఉంటాయి. పొలుసుంటుంది. గుంపులు, గుంపులుగా తిరుగుతూ చిన్న చేపలను ఆహారంగా తింటాయి. మాంసం రుచికి బాగుంటుంది (కో. 44, 46, 54).

పువ్వాళ్ళు: ఉ. పువ్వళ్ళు; రూ. పువ్వు, పువారము; పూవండ్లు; పర్యా. పువ్వారశంకులు: చేప మొప్పల అడుగున ఉండే ఎ(రటిభాగం (కో. 45, 54).

పువ్వు: గాలం ముల్లుమొన. ఇక్కడే ఎరను గుచ్చుతారు (కో. 38; తె. 6).

పువ్వుమొట్ట: రూ. చూ. పూలమట్ట (తె. 13).

పువ్వులమేను: పూజాతిచేప. దీని నెత్తిమీద రాయి ఉంటుంది. ఆ రాతిని బంగారంలో పొదిగి ఆభరణాలు ధరిస్తారు (కో. 54).

పుస్తుకట్టు: ఊడుకు పైభాగాన చుట్టూకట్టిన కట్టు (కో. 40).

పూచేప: ఉ. పూసేప; పర్యా. పువ్వులమట్ట: మట్ట జాతి చేప. గజం పొడవు, కొంచెం వెడల్పుగా, గుండ్రంగా ఉంటుంది. సన్నమూతి, వెడల్పుతోక కలిగిన పెద్దచేప. కన్ను ఎరుపు. చేపమీద తెల్లని చుక్కలుంటాయి. అవి పూలవలె ఉంటాయి. కాబట్టి పూచేప అంటారు. కింద తెలుపు, పైన నలుపు. ఈకలు పొడవుగాను వెన్నువరకూ ఉంటాయి. వళ్ళంతా మట్టలుమట్టలుగా ఉంటుంది. పొట్టుండదు. గుడ్డు రోజుకు సగంచొప్పున రెండు రోజులు పెడుతుంది. దీని తలలోని రాయి కండ్ల పొరలు, కండ్లమంటలు మొదలైన కండ్లజబ్బులకు ఆవుపాలనురుగుతో చాది వేస్తారు (తె. 3, 7-9, 28, 33, 35, 36; రా. 7-9, 14, 18, 21, 22, 24).

పూజ: పండుగనాడు దేవుడికి టెంకాయకొట్టి పూజ చేస్తారు (రా. 29).

పూచేపకచ్చు: పర్యా. చూ. పూచేపగాలం: ఇదొక రకం గాలం. చాలా లావుగాఉంటుంది. పూచేపలు పట్టటాని కుపయోగిస్తారు. దీనికి గట్టినూలు కడతారు (రా. 21).

పూజీకిబుట్ట: శరీరమంతా ముళ్ళుగాఉండి ఆడవాళ్ళ లోలాకు [కర్ణాభరణం] లాగ ఉండే తెల్లటిగుల్ల (కో. 14).

పూచేపగాలం: పర్యా. పూచేపకచ్చు: ఇదొక రకం గాలం. చాలా లావుగాఉంటుంది. పూచేపలు పట్టడానికి ఉపయోగించే గాలం. గట్టినూలు కడతారు (రా. 6, 22).

పూటి: లంగరుకు పైనఉన్న కడియం. దీనికి తాడును లేక గొలుసును కడతారు (కో. 22).

పూటు: 1. చినిగిన వల. పనికిరాని వలను కట్టకట్టి బరువుకోసం వలకు రెండోవైపు కడతారు 2. వల అడుగుభాగాన్ని పూటు అంటారు 3. వల అడుగు

భాగాన బరువుకోసం కట్టినది (కో. 7, 11, 16, 17, 42; తె. 21).

పూటుకొనేటక్క: పడవచెక్కలను, మేకులపైన కొట్టే కొయ్యపరికరం. సుత్తిలాంటిది (కో. 47).

పూడ(ల)సెరకొయ్యలు: 'గూడ'లోపల గుండ్రంగా వంచిచేసిన కొయ్యలు. ఇవి పూడ(ల)సెరకొయ్యలు. ఒకరకం చెట్టుకొయ్యలు (తె. 14).

పూడిగుండు: తిరికి అడుగుభాగాన చుట్టూవేయబడిన కట్టు (కో. 40).

పూడిపోవుట: 1. నీరు తగ్గిపోవటం. ఎండిపోవటం 2. మట్టి, రాళ్ళురప్పలచేత కుంటలు, చెరువులు, బావులు నిండిపోవడం (కో. 21).

పూడు¹: కట్టు బిగించడానికి తాడుమీద కొట్టడం (కో. 47).

పూడు²: <పూడిక: నీటి అడుగుభాగంలోని బురద (రా. 36).

పూండు: ఉలి ఇనుపభాగానికీ, పిడికి మధ్యలో కలిపి వేసిన ఇనుపరింగు: పొన్ను (కో. 1).

పూతగొరక: చూ. గొరక: గొరకజాతి చేప. నలుపు రంగులో ఉంటుంది.

పూతరబల్ల: టెంకాయతాళ్ళు తయారుచేసే బల్లను పూతరబల్ల అంటారు.

పూనుఎద్దాడి: ఉ. పూనెద్దాడి: తెరచాప కుమ్మకర్రకు చాపకు కలిపికట్టిన తాడు (కో. 47).

పూనుక: అవనీరు ఎక్కువగా రావడం (కో. 42).

పూన్పు: ఉ. పూన్పు: పాటెం కళ్ళనే పూన్పు అంటారు. వలలో చివరఉండే పూసబోదు తర్వాత ఉండే చుట్టు. ఈ కన్ను పెద్దదిగాఉంటుంది. ఈ కళ్ళు నాలుగైదుంటాయి. విసురువలలు, పెద్దాల, వన్కాల ఎద్దరొన్నల, సన్నపువల, అన్కాల, పల్చబొల, ఉస్తాల, ఎర్నాల, దొద్దాల, తోపెల మొదలయిన వలలలో ఉంటుంది (తె. 6, 14, 16–19, 21, 24–26, 29).

పూన్పుతాడు: పర్యా. చూ. పూసతాడు: వల అడుగుభాగాన పూసలలోనుంచీ, కన్నులలోనుంచీ గుచ్చబడి వలచుట్టూఉండే తాడు. 10 లేక 20 నెంబరు నూలు 30 నుంచి 40 దాకా పోగులువేసి పురిబెట్టి ఈ తాడు తయారుచేస్తారు. ఈ తాడు దాదాపు అన్ని వలలలో ఉంటుంది. ముఖ్యంగా ముట్టు తోపెల చుట్టుఉండే తాడు.

పూమట్ట: రూ. పూమొట్ట; పర్యా. పూలమట్ట, మరచేప, ఫుల్‌మరల్ (ఉర్దూ): పూలజాతి చేప. మూరపొడవుంటుంది. జానవెడల్పు. పొడుగు మూతి. వెన్నునుంచి తోకదాకా ఒక్కటే ఈక, చెంపలకు రెండీకలూ ఉంటాయి. గుండ్రటితోక. నల్లరంగుపై తెల్లచుక్కలుంటాయి.చుక్కలనుబట్టి దీనిని పూమట్ట అంటారు. పొట్టుంటుంది. నీటిలో గడ్డిఉన్నచోట గుడ్లుపెట్టి గుడ్లను పొదుగుతుంది. పిల్లలు నాలుగంగుళాలు పెరిగేదాకా తల్లి పెంచుతుంది. రెండు, మూడు కిలోలదాకా బరువుంటుంది (కో. 22; తె. 6, 9, 14, 15, 18, 23, 29).

పూమేను: పూజాతి చేప: రెండు అడుగుల పొడవుగా, వెడల్పుగా, గుండ్రంగాఉంటుంది. మూతి అరచేతి వెడల్పుండి, కప్పమూతివలె ఉంటుంది. వెన్నునుంచి తోకదాకా ఈకె ఉంటుంది. అడుగున సగంనుంచి తోకదాకా ఈకె ఉంటుంది. పక్కన రెక్కలుండి, తోక పొట్టిగానూ, వెడల్పుగానూ ఉంటుంది. పొట్టుండదు, నలుపు–తెలుపు కలిసిగాని, నలుపు లేక నారింజరంగులోగాని ఉంటుంది. దానిపై తెల్లమచ్చలుంటాయి. వీటినే పూలు అంటారు. మణుగుదాకా బరువుంటుంది. చెరువులలో, నదులలో ఉంటుంది. పోతు పెంటిని, పిల్లలను వెంటవేసుకు తిప్పుతుంది. చిన్న చేపలను, కప్పలను తింటుంది. తలలో రాయి ఆకుపచ్చరంగులో ఉంటుంది. దీన్ని సానబెట్టి నగలలో పొదిగించి ధరిస్తారు (కో. 21, 22, 34; తె. 26–28, 37, 39).

పూమొట్టు: రూ. చూ. పూమట్ట (తె. 9).

పూరుడు రొయ్య: ఇదొక అడవిచెట్టు. దీని కొయ్యలతో ఊత, కొడిమె, గారి మొదలయినవానికి గుండ్లు తయారుచేస్తారు.

పూలచిత్తర: పర్యా. పూగండె: దీనిని పూగండె అంటారు. తెల్లగ, పొట్టిగ ఉంటుంది. జన కొంచెం విడుస్తుంది. మీద మచ్చలు పూలవలె ఉంటాయి (రా. 33).

పూలచెండ్లు: పూలజాతిచేప. తెల్లగా ఉంటాయి. కింద ఎరుపు, తెలుపు రంగులుంటాయి. మొయ్యకువలె పొట్టుంటుంది (తె. 33).

పూలచేప: నాలుగు అడుగుల పొడవు పెరుగుతుంది. గుడ్లను, పిల్లలను కాపాడుకొంటానికి దేనితోనైనా పోరాడుతుంది. దీని రంగు వయస్సుబట్టి, నీటిస్థితిని బట్టి మారుతుంది. వీపు బూడిద ఆకుపచ్చరంగు కలిసిఉంటుంది. వయసులోఉన్న చేపకు ఐదు లేక ఆరు చారలు కిందిభాగందాకా ఆ చివరనుంచి ఈ చివరదాకా ఉంటాయి. పొట్ట నారింజరంగులో ఉంటుంది. శరీరం వెనుకభాగాన తోకరెక్క,

గుదంరెక్క, వీపురెక్కలపై ముత్తెపురంగు చుక్కలుంటాయి. తోకరెక్క పైభాగాన ఒక నల్లటి పెద్ద చుక్క ఉంటుంది (తె. 28).

పూలబరిక: ఇదొక చెట్టుతీగ. దీనితో కొడమపుల్లలు విడిపోకుండా కట్టువేస్తారు.

పూలమట్ట: రూ. పువ్వుమొట్ట, పువ్వులమట్ట, పూలమొట్టు, పూలుమట్ట; పర్యా. పూచేప; చూ. మట్ట: మట్టజాతిచేప. గజం పొడవుంటుంది. వెడల్పు తక్కువ. గుండ్రంగా ఉంటుంది. మూతి సన్నం. తోక వెడల్పు. పెద్దచేప. కన్ను ఎరుపు. చేపమీద తెల్లని చుక్కలుంటాయి. అవి పూలులాగా ఉంటాయి. కాబట్టి పూచేప అంటారు. కింద తెలుపు, పైన నలుపు. ఈకలు పొడవుగాను, వెన్నువరకూ ఉంటాయి. వళ్ళంతా మట్టలు మట్టలుగా ఉంటుంది. పొట్టుండదు. గుడ్డు రోజుకు సగం చొప్పున రెండు రోజులు పెడుతుంది. తలలోని రాయి కండ్లపొరలు, కండ్లమంటలు మొదలైన కండ్లజబ్బులకు అవుపాల నురుగులో చాది వేస్తారు (తె. 13, 16; రా. 18, 34).

పూలమొట్ట: రూ. చూ. పూలమట్ట (తె. 16).

పూలికొయ్యగుండు: ఊత మధ్యభాగంలో ఆకారం కోసం అమర్చిన అడవికొయ్య. 'పూలి' అనే చెట్టు కొయ్య (రా. 10, 21).

పూలిగుండు: పర్యా. దిగుడుగుండు: ఊతలకు, కొడమలకు పుల్లలు విడిపోకుండా ఉండేందుకు ఆకారం కోసం గుండ్రంగా వంచికట్టిన అడవికొయ్య (రా. 21, 23).

పూలు: పర్యా. చూ. పువ్వాళ్ళు: మొప్పలలోపల ఎర్రటి భాగం (తె. 16).

పూలుగు: పర్యా. చూ. పువ్వాళ్ళు: చేపమొప్పల లోపలి ఎర్రటిభాగం (తె. 16).

పూలుమట్ట: రూ. చూ. పూమట్ట (రా. 34).

పూల్మరల్: పర్యా. చూ. పూమట్ట: పూలజాతిచేప. మూర పొడవుంటుంది. జానెడు వెడల్పు. మూతి పొడవు. వెన్నునుంచి తోకదాకా ఒక్కటే ఈక ఉంటుంది. తోక గుండ్రంగా ఉంటుంది. చెంపలకు రెండు ఈకలుంటాయి. నల్లరంగు, తెల్లచుక్కలుంటాయి. చుక్కలనుబట్టి దీనిని పూమట్ట అంటారు. పొట్టుంటుంది. నీటిలో గడ్డిఉన్నచోట గుడ్లుపెట్టి గుడ్లను పొదుగుతుంది. నాలుగు అంగుళాలు పెరిగేదాకా పిల్లలను పెంచుతుంది. బరువు 2-3 కిలోలదాకా తూగుతుంది (తె. 13).

పూల్లంబ: పూలజాతిచేప. తోకదగ్గర పూలు పూలుగా ఉంటుంది. వీపుమీద నలుపురంగు. తోక సన్నం. బరువు ఒక మణుగుంటుంది (రా. 13).

పూవండ్లు: రూ. చూ. పువ్వాళ్ళు (కో. 4). చేప మొప్పల అడుగున ఎర్రటి భాగం (కో. 50).

పూస: వల బరువుకోసం, వలను నీటిలో ముంచటానికి వల అడుగున కట్టిన పూసలు. ఈ పూసలు 3 లేక 4 అంగుళాలుంటాయి. రాగి, ఇనుము, సీసం, మట్టితో చేస్తారు. వలకు 500 నుంచి 8000 దాకా ఉంటాయి. దాదాపు అన్ని వలలలో ఇవి కడతారు (కో. 2-4, 17, 19, 22-24, 26, 28, 31, 35, 38, 45, 47; తె. 3-6, 8-12, 14, 30-33, 35, 36; రా. 2, 6, 8, 14, 16-18, 24, 25, 34-36).

పూసబగ్గిరితాడు: పూసలు కట్టిన అడుగుతాడు. నూలుతో అల్లినది (కో. 2).

పూసకట్టు: పూసలు కట్టినతాడు. 20 నెంబరు నూలుతో అల్లిన 16 పోగులతాడు (తె. 40).

పూసకంటితాడు: పర్యా. పూసకండ్ర: పూసలు కూర్చిన వల అడుగుతాడు (రా. 30).

పూసకండ్ర: పర్యా. చూ. పూసకంటితాడు: పూసలు కూర్చిన వల అడుగుతాడు (తె. 26).

పూసకన్ను: వలలో పూసలవెంబడి, బెండ్లవెంబడి ఉన్న పారెం (రా. 20).

పూసకన్నుతాడు: పూసలుకూర్చిన తాడు (రా. 32).

పూసతాడు: ఉ. పూస్తాడు, పుస్తాడు, పూత్తాడు, పూదాడు, పూన్తాడు; రూ. పూసలతాడు; పర్యా. కాలితాడు, పూన్పుతాడు, సేరుతాడు: వల అడుగు భాగాన పూసలలోనుంచీ, కన్నులలోనుంచీ గుచ్చబడి వలచుట్టూ ఉండేతాడు. 10 లేక 20 నెంబరు నూలు 30 నుంచి 40 దాకా పోగులువేసి పురిబెట్టి ఈ తాడు తయారుచేస్తారు. ఈ తాడు దాదాపు అన్ని వలలలో ఉంటుంది (కో. 2, 3, 18, 23, 26, 28, 35, 36, 38, 51; తె. 1, 3, 4, 15, 21, 23, 25, 28, 29, 32, 37, 39; రా. 2, 15, 28, 34, 35).

పూసదారం: పూసలు దూర్చడానికి వలకుండే భాగం (రా. 20).

పూసపదులు: పర్యా. చూ. పదులు: వలలో ఒకభాగం. విసురొలలో 65 కళ్ళు, 10 వరుసలు ఉండే భాగం పేరు పది. ఇదే చివరిచుట్టు. ఎక్కువ మాల్లలుంటాయి. మీదివల దెబ్బతినకుండా ఉండేందుకు వేస్తారు. వల్చనొలలో పారెం వెంబడి కన్నులుగల

ప్రదేశం పది (తె. 3-7, 30, 35; రా. 35).

పూసపరిక: ఉ. పూసపరిగ, పూసపరికి; పర్యా. చూ. అక్కరాతి: సముద్రంలోనే కాకుండా మంచినీళ్ళల్లో కూడా జీవించే ఒకరకం చేప. సాధారణంగా ఆరంగుళాల పొడవుండి, పసుపు లేక బూడిదరంగు శరీరాన్ని కలిగిఉంటుంది. శరీరంమీద తెల్లటి మచ్చలూ, రెక్కలముళ్ళ మొదళ్ళలో నల్లటి మచ్చలూ ఉంటాయి. పల్చగా ఉండడంవల్ల మాంసం తక్కువగా ఉంటుంది. ఉప్పులేకుండా ఎండబెట్టుకుని పేదవాళ్ళు తింటారు. కొన్నిచోట్ల ఎరువుగాకూడా వాడుతారు (కో. 15, 31).

పూసపాయిరం: రూ. చూ. పూస పారెం (రా. 35).

పూసపారెం: రూ. పూసపాయిరం, పూసపావిరం; పర్యా. ఒగ్గిరిపారెం: 1. విసురువలలలో పూసల వెంబడే ఉండే వెడల్పు కన్నులు. 2. తట్టాల కొల్తాడు వెంబడిఉన్న వెడల్పుకన్ను. ఒగ్గిరితాడు వెంబడే ఉంటుంది (రా. 24, 27).

పూసపారెంకన్ను: 1. తట్టాలలో వెడల్పయిన కన్ను. ఒగ్గిరితాడు వెంబడే ఒగ్గిరిపారెం ఉంటుంది. 2. విసురువలలలో అడుగుపూసల వెంబడిఉన్న వెడల్పుకన్ను (తె. 33).

పూసపారెంతాడు: కండెలోల పైభాగంలో జిల్లేడు దొయ్య బెండ్లుకట్టిన లావుపాటి నూలుతాడు (రా. 2, 5).

పూసపావిరం: రూ. చూ. పూసపారెం (తె. 33).

పూసపూయు: విసురొలలలో అడుగున ఇనుప పూసలు వేయుట పూసపూయుట అంటారు (తె. 4).

పూసబోతు: ఉ. పూసబోది, పూస్పోదు; పర్యా. చూ. పూసబోదుచుట్టు: అన్కొల, ఎద్దొర్పొల, సన్నపు వల, చిన్నవరుసవల, పెద్దవలలలో ఇరుబోదు చుట్టు తరువాతచుట్టు. అంటే వల అడుగునుంచి మొదటిచుట్టు. 60 దాకా పూసబోదులుంటాయి (కో. 2, 3, 12, 17).

పూసబోదుచుట్టు: పర్యా. పూసబోదు: అన్కొల, ఎద్దొర్పొల, సన్నపువల, చిన్నవరుసవల, పెద్ద వలలలో ఇరుబోదుచుట్టు తరువాతచుట్టు. అంటే వల అడుగునుంచి మొదటిచుట్టు. 60 దాకా పూసబోదులుంటాయి (తె. 15, 18, 22-24, 27, 28),

పూసలతాడు: రూ. చూ. పూసతాడు (కో. 16).

పూసలపాయి(వల): రూ. పూసపాయవల, పూసాయవల: దీనినే జరుగువల అనికూడా అంటారు. దీనిమీద బెండ్లు కడతారు. అడుగున ఎనవద్ద పూసలుమీదికి కడతారు. దీనిని తిత్తి అంటారు. ఈ తిత్తిలో చేపలు పడతాయి. దీనిని 20 నెంబరు దారం 4 పోగులతో అల్లుతారు. చిన్న కన్నంటుంది. బెండ్లు తక్కువ ఉంటాయి. పూసలెక్కువ. బెండ్లు లేకపోతే వల మునిగి పోతుంది. నాల్గంగుళాల కొక పూస కడతారు. బెండ్లు గజానికొకటి కడతారు. దీనికి అన్ని చేపలు బొచ్చె, వాల్గ, కొర్రమీను మొదలయిన చేపలు పడతాయి. చెరువులో, గుంటలో దీనిని పరుస్తారు. పెద్ద వలయితే చుట్టూ 50 మంది ఉంటారు. అందరు కలిసి నీటిలో వలవేస్తారు. చేపపడితే చేప కదలి కలనుబట్టి వల కదులుతుంది. అపుడు వల నాల్గు పక్కలు ఎత్తి వలను లాగి చేపలు దులుపు కుంటారు (కో. 18, 22).

పూసలవల: రూ. చూ. పూసవల (తె. 19).

పూసవల: రూ. పూసలవల: పొడవుగా ఉంటుంది. పైనాకిందా తాడు ఉంటుంది. మధ్యన వల ఉంటుంది. 40 నెంబరు నూలుతో అల్లుతారు. వలను తేల్చ టానికి పైభాగాన తాడుకు అడుగుకొక బెండు చొప్పున కడతారు. అడుగుభాగాన తాడుకు వలను ముంచటానికి ఆరు కన్నులకొక్క మట్టిపూస వేస్తారు. కన్ను బొటనవేలు పట్టే పరిమాణంలో ఉంటుంది. జిల్లేడు కర్రను (లోపలిభాగాన్ని లాగి వేసి) కడతారు. 30 కన్నుల నిలువు (కో. 23, 36; తె. 20).

పూసపాయవల: రూ. చూ. పూసలపాయి(వల) (కో. 23).

పూసాయవల: రూ. చూ. పూసలపాయి(వల) (కో. 23).

పూసికపుల్ల: కోడి ఈకెకు దారం గుచ్చి, వలకు పూసలు కూర్చుతారు. ఈ పూలు కూర్చే కోడి ఈకెనే పూసికపుల్ల అంటారు (కో. 18).

పూసింకలు: రూ. పూసెంకు: చేపమొప్పల లోపలి భాగం (కో. 31).

పూసెంకు: రూ. చూ. పూసింకలు (కో. 31).

పెంకిపార: చూ. పార: ఒకరకం పారజాతి చేప (కో. 39).

పెంకుజెల్ల: చూ. జెల్ల; పర్యా. చూ. నట్టజెల్ల: జెల్ల జాతిచేప. చూపుడు వేలు పొడవుంటుంది. వెన్ను మీద ముల్లుంటుంది. పక్కల రెండు ముళ్ళుం టాయి. తోకకు పంగ ఉంటుంది. రెండు మీసాలు, తెలుపు, నలుపు, నలుపు-ఎరుపు కలిసిన రంగులలో

ఉంటాయి. ఈ చేప కుడుతుంది. తల తినరు (కో. 22).

పెంకుడుబిళ్ళ: పర్యా. చూ. కదురుబిల్ల, బిల్ల: నూలు తాలవడానికి కదురు బిళ్ళను వాడుతారు. తాలవడం అంటే పురిబెట్టడం. ఇది కదురుకింద ఉంటుంది. దీనిని రాతితోగాని, రాచిప్పతోగానీ తయారుచేస్తారు (రా. 20).

పెచ్చావాడ: రూ. చూ. పెచ్చావాడి (కో. 45).

పెచ్చావాడి: రూ. పెచ్చావాడ, పెచ్చావాళ: బారెడు పొడవున, పది అంగుళాల వెడల్పున తెల్లగా ఉంటుందీ చేప. నీలి రంగులో కూడా ఉంటాయి. పెద్ద పళ్ళుంటాయి. నోరు అరచేతి వెడల్పు. సుఖవ్యాధులున్నవారు దీనినితినరాదు (కో. 45,47).

పెచ్చావాళ: రూ. చూ. పెచ్చావాడి (కో. 45, 47).

పెచ్చులు: 1. నూలు లెక్కను పెచ్చులు అంటారు. 2. వలలో ఒకభాగం. ఈ భాగంలో కన్నులు ఒక దానితో మరొకటి కలిపి ముడివేస్తారు. పెచ్చుల వల్ల వల కిందిభాగం చక్రంలాగా వెడల్పుగా వస్తుంది (తె. 9, 10, 12, 14, 18, 22, 24, 28, 29; రా. 2, 3, 7, 21).

పెచ్చుగుతాడుగాలం: ఒకరకం గాలం (కో. 45).

పెంచల నరసింహులు: జాలరులు కొలిచే దేవుళ్ళలో ఒకరు. నెల్లూరుకు పడమట కొండలలో 'పెంచల కోన' అన్న ప్రదేశంలో ఈ దేవుడి ఆలయం ఉంది. మొలకల లేక ఏరువాక పున్నమనాడు ఈ దేవుడి ఉత్సవం జరుగుతుంది (రా. 18).

పెంజర: పర్యా. పుట్టపెంజర: కొడిమానులావున సుమారు బారెడు పొడవుగుండి నల్లటి శరీరంపైన రూపాయ బిళ్ళలంత తెల్ల పొడలున్న నీటిపాము. కన్ను చిన్నది. నోరు పెద్దది. ఇద్దరు మనుష్యులు మోసేటంత బరువుంటుంది. కరిచేగుణం లేదు. కాని కరిస్తే చాలా ప్రమాదం (రా. 18).

పెంజెల్ల: రూ. చూ. పింజెల్ల (కో. 39, 45).

పెట్టమారిమోసు: చూ. మోసు: ఒకరకం మోసు జాతిచేప (తె. 41).

పెట్టిగుల్ల: పెట్టెవలె రెండు గుల్లలుంటాయి. మధ్యలో పురుగు ఉంటుంది. ఈ రెండు గుల్లలు ముడుచు కొని పోయుంటాయి (కో. 50).

పెట్టుబడిదారు: బెస్తవాళ్ళు చేపలు పట్టుకోవడానికి అవసరమయ్యే డబ్బు పెట్టుబడిగాపెట్టేవాడు (కో. 43).

పెట్టె: నూలుకొలత. ఉదా: నాలుగుపెట్టెల నూలు (కో. 15).

పెట్టెలు: కొయ్యపెట్టెలు. వీటిలో చేపలు మంచు ముక్కలుపెట్టి ఎగుమతి చేస్తారు (కో. 3).

పెడ: గాలం వంపుతిరిగినభాగాన్నే పెడ అంటారు (తె. 38).

పెడకోల: 'ఎత్తిలి'లో పైనవేసిన మూడుకొయ్యలలో పొడుగు కొయ్యపేరు (తె. 23).

పెడగాలం: ఉ. పెడగాలెం, పెడగేలం; పర్యా. పెడ దామెర, ఏడోనెంబరు గాలం, సొర్రలకమ్మి, సొర్రగాలం: పొడుగాటి తాడుకు అరగజానికొకటి చొప్పున కడతారు. దీనికి రెండుగజాల దారం; ఆరంగుళాల పీటగట్టి గాలం కడతారు. సీసం బుడిది కూడా కడతారు. దానికి కప్పనుగుచ్చుతారు. రెండు గజాలకొక పుల్లను నీటిలో గుచ్చుతారు. కప్ప కదలకుండా ఉంటుంది. చేప కప్పను పట్టబోయి గాలానికి తగులుకుంటుంది. కప్పపొట్టలో గాలం ఉంటుంది. దారం భూమిమీద నీళ్ళలో నాటుతారు. గాలమున్న భాగాన్ని కప్ప పైకి తేలుస్తుంది. దీనికి ముఖ్యంగా సొరచేపలు పడతాయి. ఈ చేపలను తాళాబద్దలతో కొట్టి చంపుతారు (తె. 11, 38).

పెడదామెర: పర్యా. చూ. పెడగాలం: పొడుగాటి తాడుకు అరగజానికొక గాలం చొప్పున కడతారు. దీనికి రెండుగజాల దారం, ఆరంగుళాల పీటగట్టి ఒకగాలం కడతారు. సీసం బుడిదికూడా కడతారు. దానికి కప్పను గుచ్చుతారు. రెండుగజాలకొక పుల్లను నీటిలో గుచ్చుతారు. కప్ప కదలకుండా ఉంటుంది. కప్పపొట్టలో గాలం ఉంటుంది. చేప కప్పను పట్టబోయి గాలానికి తగులుకుంటుంది. దారం భూమిమీద నీటిలో నాటుతారు. గాలమున్న భాగాన్ని కప్పపైకి తేలుస్తుంది. దీనికి ముఖ్యంగా సొరచేపలు పడతాయి. ఈ చేపలను తాళాబద్దలతో కొట్టి చంపుతారు (తె. 11).

పెంట్రకాయ: నలుపు+ఎరుపు (కో. 6).

పెండ: పేడ. ఎండుచేపలను కుండలోపోసి గాలి చొరకుండా, చీమలు దూరకుండా, మూతబెట్టి దానికి మన్నుమెత్తి పేడపూస్తారు. మేదరిబుట్ట చిల్లులు పూడ్చడానికి పేడ పూస్తారు (తె. 15, 16, 18, 20-25).

పెండపురుగు: చేపలకెరగా వాడబడే పెంటపై తిరు గాడు పురుగులు (రా. 31).

పెండపురుగుగాలం: పెంటలపై ఉండే పురుగులను గాలానికి ఎరగాపెట్టి చేపలుపడతారు. ఈ గాలాలనే

పెండపురుగు గాలం అంటారు (రా. 31).

పెండబుర్ర: ఎర. నల్లంగ పొడవూ, దారంవలె ఉంటుంది. మూతివద్ద పుల్లవలె సన్నగా ఉంటుంది (కో. 19).

పెండి: 'బుంగ' పైభాగంలో అంచు గట్టిగాఉండ డానికి ఈనెలతోవేసిన కుట్టు (కో. 39).

పెండె: 1. మావుపుల్లలు విడిపోకుండావేసిన వెదురు దబ్బ (తె. 26) 2. కొడెం ద్వారాలమీదుగా వంచి కట్టిన కర్రలు (తె. 3, 26).

పెతరమాస: పర్యా. చూ. పెత్తాలమాస: ముతరాసి వాళ్ళ పెద్దల పండుగ. ఈ పండుగరోజు మాంసం, చేపలు, వడలు, దోసెలు చేసుకుని వీటిని పళ్ళెంలో నైవేద్యంగాపెట్టి పెద్దవాళ్ళకు మొక్కుకుంటారు. నొసట నామందిద్దుకుని దేవుడిదగ్గర పళ్ళెంవేసి బోనాలు, వడలు, మాంసంతో దేవుడికిమొక్కు చెల్లిస్తారు. దీపావళి అమావాస్యకు ముందువచ్చే అమావాస్యరోజున ఈ పండుగచేస్తారు. చనిపోయినవారి జ్ఞాపకార్థం బ్రాహ్మణుని కాళ్ళుకడిగి బియ్యం, పప్పు, కూరగాయలు ఇస్తారు. ఆ బ్రాహ్మణుడు మూడు తరాలవారి పేర్లు చదువుతాడు. ఈవిధంగా చేస్తే చనిపోయిన పెద్దలు తృప్తిపొందుతారని వారి నమ్మకం (తె. 24, 25, 27-29).

పెత్తందారు: పెత్తనంచేసే కులపెద్ద (కో. 27).

పెత్తాలమాస: పర్యా. పెతరమాస: ముతరాసివాళ్ళ పెద్దల పండుగ. ఈ పండుగరోజు మాంసం, చేపలు, వడలు, దోసెలు, చేసుకుని వీటిని పళ్ళెంలో నైవేద్యంగాపెట్టి పెద్దవాళ్ళకు మొక్కుకుంటారు. ఈ పండుగరోజున నొసట నామందిద్దుకుని దేవుడి దగ్గర పళ్ళెంవేసి బోనాలు, వడలు, మాంసంతో దేవుడికి మొక్కుచెల్లిస్తారు. దీపావళి అమావాస్యకు ముందువచ్చే అమావాస్యరోజున ఈ పండుగచేస్తారు. చనిపోయినవారి జ్ఞాపకార్థం బ్రాహ్మణుని కాళ్ళు కడిగి బియ్యం, పప్పు, కూరగాయలు ఇస్తారు. ఆ బ్రాహ్మణుడు మూడుతరాలవారి పేర్లు చదువుతాడు. ఈవిధంగాచేస్తే చనిపోయిన పెద్దలు తృప్తి పొందుతారని వారి నమ్మకం (రా. 17, 18).

పెత్తేలుకొడితాడు: గాలాలు వరుసగాకట్టిన పెద్ద తాడు. దీనికి చాలా గాలాలుకట్టి నీటిలో కడతారు (కో.45).

పెదకందిసోర: ఉ. పెదకంజోర; చూ. సోర: సోర జాతిచేప. బారెడుపొడుగున, తెలుపురంగు నలుపు రంగులు కలిసిఉంటుంది. మూడు రెక్కలుంటాయి. ముళ్ళుంటాయి. పొల్సుండదు. తోకసన్నం. నోరు వెడల్పు. మాంసం గట్టి. దీని మాంసం వాతం చేస్తుంది (కో. 45).

పెదకవళ్ళవల: ఒడ్డాలలో ఇది ఒకరకం. పెద్ద కవ్వళ్ళు చేపలపట్టే వల (కో. 45).

పెదగంగ: గోదావరి. ఇందులో చేపలు ఎక్కువగా దొరుకుతాయి (తె. 24).

పెదతండేలు: చుక్కానిదగ్గర ఉండేవాళ్ళు (కో. 38).

పెదపాడుచెరువు: గద్వాలప్రాంతంలో చేపలుండే ఒక చెరువు (తె. 1).

పెదపుశాల: పునర్వసు (తె. 38).

పెదబాడిద: నిల్చొని కర్రలను చెక్కడానికుపయోగించే పెద్దరకం బాడిద (కో. 34, 54).

పెద్దమచ్చలశేకి: చూ. శేకి: పెద్ద మచ్చలుకల్గి గుండ్రంగాఉంటుంది. తోకన ముల్లుంటుంది. శేకి జాతి చేప (కో. 16).

పెదమొట్ట: రూ. చూ. పెద్దమట్ట (కో. 45).

పెదరంపం: రూ. చూ. పెద్దరంపం (కో. 45).

పెదవికట్టు: 'దూడ' అనే చేపలుపట్టే పరికరం. కిందిభాగంలో వేసినకట్టు. దూడపుల్లలు విడిపోకుండా ఉండేందుకు ఈ కట్టుకడతారు (తె. 21).

పెదశంకు: శంకు ఆకారంలోఉండే పెద్దరకం గుల్ల. శంకువుచివర తోక ఉంటుంది (కో. 45).

పెదనానుపువల: పెద్ద కన్నులుగల విసురువల (తె. 33).

పెద్ద అనుకువల: ఉ. పెద్దనుకొల: చేదాళ్ళుంటాయి. చేతాడుకు మూడు కుర్రతాళ్ళుంటాయి. కన్ను అంగుళం పరిమాణంలో ఉంటుంది. కన్నుపచనను కొలకంటె పెద్దకన్ను (రా. 22).

పెద్ద అలివి: ఇదొకరకం వల. కన్ను పరిమాణం ఒక అంగుళం ఉంటుంది. నెత్తళ్ళు దీనిలో పడతాయి (కో. 38).

పెద్ద ఆకురాయి: సుమారు తొమ్మిది అంగుళాల పొడవున, నాలుగు అంగుళాల వెడల్పున పల్చగా ఉండే ఆకురాయిజాతి తెల్లరంగు చేప. ముళ్ళు ఎక్కువ. తోక ఎరుపు (కో. 16).

పెద్ద ఇరగవల: పర్యా. చూ. పెద్దవల; విసురువలల జాతివల. ఈ వలకు 20, 24 నెంబరు నూలును వాడుతారు. 7 నుంచి 16 పోగులదాకావేసి రెట్టింపు చేసి పురిబెట్టి తాల్చిన తాటితో వల అల్లుతారు. దీని కన్ను నాల్గు అంగుళాలు ఉంటుంది. నాల్గు కళ్ళ కొకటి చొప్పున ఇనుపపూసలు కడతారు. సుమారు 1000 కళ్ళనుంచి 1600 కళ్ళదాకా ఉంటాయి.

మొట్టమొదట నల్లొలలుంటాయి. దీనికి 200 కళ్ళుంటాయి. దాని వెనుక 400 కళ్ళుంటాయి. ఆమడికి 1000 కళ్ళుంటాయి. 20 బారలుంటుంది. నావపైన, పెద్ద పడవలపైన ఈ వలతో వెళ్ళి చేపలు పడతారు. ఈ వలలో వాలగ, నల్లచేపలు, బొచ్చెలు, పెద్దజెల్లలు, చిత్తరలు, పరకలు, కొడిమెలు, బేడిసలు, నెత్తళ్ళు, సూరళ్ళు, కోనాళ్ళు మొదలయిన చేపలు పడతాయి (కో. 45).

పెద్దఇళప: రూ. చూ. పెద్దఇలప; చూ. 39).

పెద్దఇసుక: ఉ. పెద్దిసుక; పర్యా. చూ. గరపిసుక: గరుకుగా ఉండే ఇసుక (కో. 33).

ఎద్దఏటికొంగ: చేపలు తినేపక్షి. చెరువుకట్ల వెంట ఉంటాయి (తె. 4, 8, 35).

పెద్దఏరు: మంజీరానది (తె. 12).

పెద్ద ఒగ్గిరితాడు: పిల్ల ఒగ్గిరికి ఆధారమైన నూలు తాడు. కిందివైపు తాడు (రా. 30).

పెద్దకట్ట: పెదివలలో 'పన్ను' అనే వల భాగంలో కట్టిన పెద్ద చిల్లకట్టె. వల తేలడానికి ఉపకరిస్తుంది (కో. 5).

పెద్దకట్టితాడు: గిడసాల మొదటి భాగంలో రెండు కొసలకు కట్టి, ఆ తాళ్ళను పాతిన కర్రలకు కట్టే కొబ్బరితాడు (కో. 26).

పెద్దకత్తి: రెండు జానలపొడవు, 3 అంగుళాల వెడల్పు ఉండే ఇనుప సాధనం. వలలు, తిర్రులు, మావులు తయారులో నూలు కోయడానికి బద్దలు తేల్చడానికి ఉపయోగపడుతుంది (కో. 27).

పెద్దకదురు: చూ. కదిరి: తెలుపురంగులో గజం పొడవున, అడుగు వెడల్పున పెరిగే కదిరి జాతిచేప. వెన్ను నల్లగా, పొట్ట కిందిభాగం తెల్లగానూ ఉంటాయి. మూతి పైభాగం పొడవుగానూ; కింది భాగం పొట్టిగాను ఉండే దీనికి నోటినిండా పళ్ళుంటాయి. తోక చివరిభాగం పంగటి కర్రవలె చీలి ఒకవైపు పొడవుగానూ, రెండోవైపు పొట్టిగానూ ఉంటుంది (కో. 36).

పెద్దకన్నుమొరవ: మొరవజాతి చేప (కో. 39).

పెద్దకప్ప: పసుపు పచ్చరంగుమీద శరీరమంతా మచ్చలుండే పెద్దరకం కప్ప (కో. 3).

పెద్దకవల: రూ. పెద్దకవళ్ళు, పెద్దకవ్వాలు, పెద్దకవాలు; చూ. కవల: కవళ్ళు జాతి చేపలలో పెద్ద రకం. పచ్చగా, తోక పొట్టిగా సుమారు అడుగు పొడుగుంటుంది. వీపున ఒక ముల్లు, మూడు రెక్కలు ఉంటాయి. మెత్తగా ఉండి మంచిరుచిగా ఉంటుంది (కో. 39, 45).

పెద్దకవళ్ళవల: పొడుగు 60 బారలుంటుంది. కోగొలలోకంటె పెద్దకవ్వాళ్ళు ఇందులో పడతాయి. 50 నెంబరు నూలుతో వల అల్లుతారు. చుట్టుతాడు 6 నెంబరు నూలుతో తయారుచేస్తారు. పెద్దారు, ఓగోరుతాళ్ళు కొబ్బరి నులకతో తయారుచేస్తారు. వలను ముంచటానికి అడుగున రాళ్ళు, తేల్చడానికి పైన టిల్లకట్లు, కత్తిమందుకట్లు కడతారు. దీనికి 600 కన్నులుంటాయి. కన్ను పరిమాణం చేతిబొటన వేలు పట్టేటంత ఉంటుంది (కో. 44).

పెద్దకవ్వాలు: రూ. చూ. పెద్దకవల (కో. 46).

పెద్దకొంగ: చేపలుతినే ఒకరకం జాతికొంగ. ఇది లావుగా ఉంటుంది. దీని రెక్కలు కొంచెం నల్లగా ఉంటాయి. కాళ్ళు మూతి ఎర్రగా ఉంటాయి (తె. 12, 33).

పెద్దకొడిమె: ఉ. పెద్దకొడమ; చూ. కొడిమె: కొడిమెలలో కల్లా పెద్దది. 2 గజాల ఎత్తుంటుంది. దీని ఖరీదు 5 లేక 6 రూపాయలుంటుంది. దీనినిండా చేపలుబడితే బలమైన మనుష్యులు నలుగురు ఎత్తలేనంత బరువుంటుంది. ఒలిగాలు వదులుగా ఉండకుండా ఉండేందుకు ఎదురు దబ్బలు గట్టిగా నారేసి ఒలిగం గూడా బిగిస్తారు (రా. 16, 35).

పెద్దకొంటివల: కొంటివలలలో పెద్దది. కన్నులు పెద్దవి. పెద్దచేపలు పట్టేందుకు అనువైన కళ్ళతో అల్లుతారు (కో. 3).

పెద్దగవ్వ: పైడిప్ప ఎర్రగా లోపల తెల్లగా ఉండి కొంచెం వెడల్పుగా ఉండే ఒకరకం గుల్ల. లోపల పురుగుంటుంది. చెరువులలో ఉంటుంది (కో. 38; రా. 22).

పెద్దగాలం: బ. పెద్దగాలాలు; రూ. పెరుగావల; పర్యా. పన్నెండో నెంబరుగాలం, పందు కప్పల గాలం: గాలంతాడు పెద్దగా ఉంటుంది. కాబట్టి దీనికి పెద్దగాలం అని పేరు. బారనుంచి రెండు బారల పొడుగుదాకా ఉన్న కర్రకు, చిటికెన వేలు లావు, రెండు బారలపొడవు ఉండే నూలుతాడు గట్టి దానికి గాలం కడతారు. గాలం పెద్ద పరిమాణంలో ఉంటుంది. చాలా బలంగా ఉండి, రెండు మణుగుల బరువుదాకా ఉండే చేపలను కూడా ఆపుతుంది. ఈ గాలానికి కప్పలు, బురద మట్టలు, కోడిపేగులు, మేకనెత్తురు, ఎర్రలు, జలగలు, తారంట్లాయి చేపలు ఎరగా గుచ్చుతారు. గాలానికి కొరమేనులు, సావడచేపలు ఇంకా పెద్ద

చేపలు పడతాయి (కో. 4, 9, 15, 29, 45; తె. 24, 26, 39, 40; రా. 16, 21) (చూ.చి. 67).

పెద్దగున్నసొర: మూరెడుపైన పొడవు, లావు ఉండే చేప. ఐదు రెక్కలుంటాయి. తల గుండ్రంగా ఉంటుంది. గున్నసొరకంటె పెద్దది (కో. 45).

పెద్దగుండ: చూ. గూడ: 2½ అడుగుల పొడవు, 2 అడుగులు వెడల్పు ఉంటుంది. గూడ వలలలో ఇది పెద్దది. మొత్తం పది కట్లుంటాయి. దీని ద్వారం పెద్దది. ఈ ద్వారం లోపల మూడు చిన్న ద్వారాలుంటాయి. పాసెరలు పడతాయి. మూడు చిన్న ద్వారాలు తీసివేస్తే తెల్లపరకలు పడతాయి. వాయిలు బరికలతోనూ, పులిసేరు బరికలతోనూ దీనిని అల్లుతారు. నిలువుకట్లు వాయిలు, పులిసేరి బరికలతో కడతారు. అడ్డుకట్లు తీగెలతో కడతారు. ద్వారం వెత్తిపుల్లలతో అల్లుతారు. 10 నుంచి 15 కిలోల బరువు చేపలు పడతాయి (కో. 1; తె. 13, 14).

పెద్దగొరక: చూ. గొరక; గొరకజాతిచేప. ఎర్రగా ఉంటుంది. పసుపురంగు. పెద్ద పొలుసుఉండదు. తోక సన్నగా, పొడవుగా ఉంటుంది. మూతి పొట్టి. చాలా పొడుగు (కో. 35, 45).

పెద్దగెండ: చూ. గెండ: మూరన్నర పొడవు, అడుగు వెడల్పునఉండే ఈ చేపకు తోక రెండు పంజాలుంటుంది. నల్లగా ఉంటుంది. పొట్ట తెల్లగా ఉంటుంది (తె. 38; రా. 9).

పెద్దగోడ: చేపలను తినేపక్షి. పెద్దపొట్ట. మనిషి పొడవుంటుంది. మనుష్యులను పొడుస్తుంది. పట్టుకుంటే వదలదు (కో. 42).

పెద్దగోదావరి: తొలకరివానల తర్వాత దరులను ఒరుసుకుంటూ ప్రవహించే గోదావరి (కో. 33).

పెద్దచుక్క: పర్యా. చూ. వేగుచుక్క: తెల్లవారుజామున తూర్పున ఉదయించే పెద్దచుక్క (కో. 16).

పెద్దచెక్క: 1. తొట్టిపడవ అంచునఉన్న రెండోచెక్క. ఉకుకొయ్యది (కో. 5). 2. చేపలువట్టే పడవ వెనుకకింద అంచునవేసిన చెక్క (కో. 3).

పెద్దచెరుకు: మొత్తం తెల్లగనే ఉంటుంది. అడుగున్నర పొడవుంటుంది. నాలుగైదంగుళాల ఎత్తుంటుంది. ఈకలు గెండచేపకున్నట్లుంటాయి. మూతి వెడల్పుంటుంది. పొట్టుండదు (తె. 12).

పెద్దచేప: ఈ జాతిచేపలలో మగచేప ఆడచేపను స్పృశించగనే ఆడచేప గుడ్లుపెడుతుంది. ఈ గుడ్లు మూడు రోజులకు పిల్లలవుతాయి. ఒక అంగుళం పరిమాణం పెరిగేదాకా మగచేప వీటిని కాపాడుతుంది (తె. 25; రా. 23).

పెద్దజలగ: చూ. జలగ: పరిమాణంలో పెద్దదిగాఉండే జలగ (కో. 51).

పెద్దజెర్రి: ఎర్రరంగులో మూరెడు పొడవువుండి సముద్రం ఒడ్డున ఇసుకలోఉండే ఒకరకం పాము. దీనికి పళ్ళు, పొలుసులు ఉండవు. కరవదు. తినరు. (కో. 36).

పెద్దజెల్ల: ఉ. పెద్దిజల్ల; చూ. జెల్ల: జెల్లజాతిచేప. గజం పొడవుంటుంది. నోరు పొడవుంటుంది. జాన పొడవున 3 అంగుళాల వెడల్పున మూతి ఉంటుంది. ఒక అడుగు వెడల్పుంటుంది. పొలుసుండదు. పంది ముక్కు జెల్లవలె ఉంటుంది. జెల్ల రకాలన్నింటి కంటె పెద్దది. మూడు ముళ్ళుంటాయి. మీసాలుంటాయి. బంక బంకగా ఉంటుంది. ముల్లు గుచ్చుకుంటే బాధ (కో. 27; తె. 14, 16, 26).

పెద్దంజొర్రుసొర: పర్యా. చూ. రాంజొర్ర; చూ. సొర: సొరజాతిచేప. పది లేక పన్నెండు అడుగుల పొడవు, నాల్గు అడుగుల వెడల్పున ఉంటుంది. మూడు వరుసుల పళ్ళుంటాయి. పైన రెండు వరుసల పళ్ళుంటాయి. చాల ప్రమాదకరమైన చేప. (కో. 39, 45).

పెద్దటేకి: ఉ. పెద్దటేకు: పదెనిమిది అడుగులు పెరిగే టేకిజాతి చేప. పెద్ద నోరు; గుండ్రటి మూతి, చిన్న తోక కలిగి 3 రెక్కలు కలిగిఉంటుంది. మాంసం గట్టిగా, రుచిగా ఉంటుంది (కో. 45).

పెద్ద తాటేకుబుట్టి: ఎండుచేపల ఎగుమతి, దిగుమతులలో వాడే తాటేకుబుట్టలు (రా. 13).

పెద్దతాడు: విసురొలలోపలితాడు. ఇవి చేతాడుకు కట్టబడి ఉంటాయి. వల ముడుచుకునేందుకు సహాయపడతాయి (తె. 33).

పెద్దతాంబూలం: కులం ఆచారాన్నిబట్టి పెళ్ళికొడుకు తరపువాళ్ళు పెళ్ళికూతురికి ఇచ్చే తాంబూలం (రా. 24).

పెద్దతీగ: గూడలకువేసిన పుల్లలను బిగించికట్టిన తీగె (తె. 14).

పెద్దతేలుగుడుగాలం: పెద్ద చేపలను పట్టడాని కుపయోగిస్తారు (కో. 45).

పెద్దదామెర: జ. రూ. చూ. దామెరగాలం: దామెరగాలం. అన్నింటికంటె పెద్దది. పెద్దచేపలు పట్టేది. దీనికి ఎండ్రకాయను ఎరగా గుచ్చుతారు (తె. 14)

పెద్దదొందు: ఉ. పెదదొంతు; చూ. దొందు: దొందు జాతి చేప. మూడు-నాలుగు అంగుళాల పొడవు పెరిగే యీ చేప పసుపురంగులో ఉంటుంది. గోదావరిలో దొరుకుతుంది (కో. 30).

పెద్దనడిపివల: దీనిని ముగ్గురు మనుష్యులు లాక్కు పోతారు. 60 బారల పొడవుంటుంది. మద్దాలలో పడే కవ్వళ్ళకన్న కొంచెం పెద్దవిపడతాయి. 50 నెంబరు నూలు మూడుమార్లు పురిబెట్టి యీ వల అల్లుతారు. 6 నెంబరునూలు 4 పురులుపెట్టి చుట్టు తాడు తయారుచేస్తారు. ఎద్దాడు, వోగోరుతాళ్ళు కొబ్బరితాడు 4 పురులుపెట్టి తయారుచేస్తారు. వల ముంచడానికి అడుగున రాళ్ళు; వలను తేల్చడానికి పైన టిల్లకట్లు, కత్తిమందుకట్లు కడతారు. దీనికి 700 కన్నులుంటాయి. దీని కన్నుపరిమాణం ఒక అంగుళం ఉంటుంది (కో. 46).

పెద్దనత్త: పరిమాణంలో పెద్దగాఉండే నత్తగుల్ల (కో. 29, 33, 42).

పెద్దనాచు: ఒకరకం నాచుమొక్క (కో. 27).

పెద్దనావ: పెద్దరకం నావ. మనుష్యుల ప్రయాణానికి, సరుకులు రవాణాకు ఉపయోగించేది (కో. 31).

పెద్దనెత్తలి: చూ. నెత్తలి: నెత్తళ్ళుజాతికి చెందిన చేపలలో పెద్దవి (కో. 38).

పెద్దనేలు: చూపుడువేలు. వల కన్నుపరిమాణం కొలవడంలో ఇదొక మార్గం (తె. 25, 27).

పెద్దన్న: కులపెద్ద (కో. 31).

పెద్దపట్టెడ: ఆడవాళ్ళు మెడలోధరించే ఆభరణం (కో. 42).

పెద్దపడవ: పర్యా. నడపడవ: పెద్ద ఓడలదగ్గరకు సరుకులను రవాణాచేయడాని కుపయోగించే పడవ. పడవలోని సరుకుల బరువు 20 మందిదాకా ఎక్క వచ్చు. 20 మూరల పొడవు, 4 మూరల వెడల్పు, 3 మూరలఎత్తు ఉంటుంది. చేపలవేట కుపయోగించే పడవ (కో. 47).

పెద్దపడ్సె: రూ. చూ. పెద్దపర్సె (తె. 24).

పెద్దపర్సె: ఉ. పెద్దపరిసె, పెద్దపార్సి; రూ. పెద్ద పడ్సె; పర్యా. అర్వైపెచ్చులు: వలలో చిన్నపర్సె తరువాత చుట్టునే పెద్దపర్సె అంటారు. పైన 60 కళ్ళు, కింద 120 కళ్ళు ఉంటాయి (తె. 9, 10, 12, 15, 17, 18, 20-27, 30).

పెద్దపార: చూ. పార: ఒకరకం పారజాతి చేప (కో. 11).

పెద్దపాపెర: పర్యా. చూ. గొడ్డుపాపెర; చూ. పాపెర: మూతి కొచ్చెగా ఉంటుంది. పొట్ట పొడవుగా ఉండి, చిన్న తోకకలిగిఉంటుంది. రెక్కలుంటాయి. పొలుసుంటుంది. వీపున ముల్లుంటుంది. సన్నచేప (తె.26).

పెద్దపిల్ల: పడవచెక్క. పడవ రెండోచెక్క పైన ఉండే చెక్క. 8 మూరలుంటుంది (కో. 50).

పెద్దపారవ: ఉ. పెద్దపురవ; చూ. పారవ: పారవజాతి చేపలన్నింటిలో పెద్ద చేప. దాదాపు 1½ జానలదాకా పొడవుంటుంది. రెక్కలుంటాయి. తోక సన్నం. ముళ్ళు ఎక్కువ. తెల్లపొలుసుంటుంది. వెన్ను గోధుమవర్ణంలో ఉంటుంది. ఇరగవల, అలివివల, పెద్దవల, కొంటివలలతో పడతారు. ఒక వీపురెక్క, ఒక తోకరెక్క, ఒక కిందిరెక్క ఉంటాయి. పైదౌడ పెద్దది (కో. 39, 45, 51) (చూ. చి. 162).

పెద్దపాలక: విసురొలలో వలగుడ్డలను కలుపుతూ నిలువుగావేసిన దారం అల్లిక (తె. 3).

పెద్దపాళ్ళచేప: పర్యా. చూ. పెద్దసావడ; సావడజాతి చేపలలో పెద్దది. వెన్నుపై ముళ్ళపురి ఉంటుంది. తోక సన్నగా, పళ్ళు కోరగా ఉంటాయి (కో. 53).

పెద్దబడికర్ర: పెద్దతెడ్డుకు ఉండే కొయ్య. కామ (కో. 37).

పెద్దబడేమట్ట: చూ. మట్ట: సుమారు మూరెడు పొడవున, చేతిలావున ఉండే తెల్లరంగు చేప. నోరు వెడల్పు. పొలుసుంటుంది. మూడు రెక్కలుంటాయి. తోక చిన్నది (కో. 45).

పెద్దబాడిత: రూ. చూ. పెద్ద బాడిద (కో. 6, 34).

పెద్దబాడిద: తెప్పకొయ్యలను చెక్కేబాడిదలలో పెద్దది (కో. 53).

పెద్దబాతు(లు): చేపలుతినే పక్షి, ముక్కు పొడవుగా ఉంటుంది. లావుచేపను సైతం మింగుతుంది. బూడిదరంగులో ఉంటుంది. కోడికాళ్ళవంటి కాళ్ళు, కొంగముట్టెవంటి ముట్టె ఉంటాయి (తె. 40, 51).

పెద్దబుర్రజెల్ల: పర్యా. చూ. పొందగ జెల్ల; చూ. జెల్ల: జెల్లజాతి చేప. తోక సన్నం. బుర్ర చాలా వెడల్పు. చేప మూరెడుపొడవుంటుంది. ఆరు మీసాలు, మూడు ముళ్ళు ఉండి చిన్న నోరుకల్గి తెల్లగా ఉంటుంది (కో. 45).

పెద్దబుర్లు: పర్యా. చూ. పెద్దసావడ: సావడజాతి చేపలలో అతిపెద్దచేప. వెన్నుపై ముళ్ళపురి ఉంటుంది. తోక సన్నంగా, పళ్ళు కోరగా ఉంటాయి (కో. 54).

పెద్దబొక్కుసొర్ర: చూ. సొర్ర: సొర్రజాతి చేపలలో ఒకటి (కో. 39).

పెద్దబొంతు: చూ. బొంతు: బొంతుజాతికి చెందిన పెద్దరకం చేప (కో. 39, 45).

పెద్దబొమ్మిడాయి: చూ. బొమ్మిడాయి: ఉ. పెద బొమ్మిడాయి: బొమ్మిడాయి చేపలలో పెద్దచేప. సన్నగా, పొడవుగా, నునుపుగా ఉండే గోధుమ వర్ణంలో మచ్చలు కలిగి ఉంటుంది. ఒకే ఒక ముల్లు ఉంటుంది (కో. 4, 33).

పెద్దమట్ట: చూ. మట్ట: మట్టజాతి చేపలలో పెద్దది. మూడు అడుగులనుంచి ఐదడుగులదాకా పెరుగుతుంది. తోక పెద్దది. నోరు వెడల్పు. పళ్ళు చిన్నవి. దీనికికూడా పువ్వులుంటాయి. తోక ఈకెమీద నెమలిపింఛం ఆకారంలో ఉంటుంది. ఒక అడుగు వెడల్పుంటుంది. నల్లరంగులో ఉండేచేప. తెలుపు, ఎరుపు చుక్కలుంటాయి. పొట్టుంటుంది. మాంసం మెత్తగా, రుచిగా ఉంటుంది. వాతంచేప. జూన్, జూలై నెలలో దొరుకుతుంది. దీని కంటిరాయి అరగదీసిన గంధం కళ్ళజబ్బులకు వాడుతారు (కో. 39, 45; తె. 12-14).

పెద్దమడుగు: పెద్దవలలో మడికి, బోనుకి మధ్యలో ఉండే పెద్దకళ్ళు (కో. 39, 49).

పెద్దమడి: ఇరగాలలో మేలిమడికింద ఉన్న భాగం. ఇదేవల చివరిభాగం. చేపలు చివరకు ఇక్కడకు వచ్చిచేరుతాయి. ఈ భాగం 10 నెంబరు నూలుతో చిక్కని కళ్ళతో అల్లబడి ఉంటుంది. ఈ భాగంలోని కళ్ళు 400 నుంచి 800 దాకా ఉంటాయి (కో. 39, 45).

పెద్దమణుగులు: చేపలు వేసుకునే చిక్కం పైన పట్టుకునేటందుకు ఉన్న తాళ్ళనే పెద్దమణుగులు అంటారు. గొలుసులవలె కొక్కాలుంటాయి (కో. 53, 54).

పెద్దమాగ: చూ. మాగ: మాగజాతిచేపలలో పెద్దది (కో. 39).

పెద్దమానికట్ట: ఇదొకరకం కొయ్య. దీనితో తెప్పలు తయారుచేస్తారు (కో. 3; తె. 6).

పెద్దమారువల: మారువలలలో పెద్దది. దీని కన్ను తేటు, మారువలలకంటె పెద్దకన్ను. అన్ని పెద్ద చేపలు చిక్కుతాయి. గెండలు, పైజులు, చిత్తళ్ళు పడతాయి (రా. 25).

పెద్దమావు: చూ. మావు: మావులలో ఇదొక రకం, చదరంగా సుమారు ఒక గజంఎత్తు ఉంటుంది. దీనికి తొమ్మిది కట్లు 21 బద్దలుంటాయి (కో. 27).

పెద్దమేవ: చేతెడు పొడుగుంటుంది. పోస్టుకార్డు రంగులో ఉంటుంది. మూడురెక్క రెక్కలుంటాయి. వెన్నున ఒక ముల్లు ఉంటుంది. నాలుగు మీసాలుంటాయి. తోక పొడవుగా ఉంటుంది. పొల్సుతీస్తే చేప తెల్లగా ఉంటుంది (కో. 24, 45).

పెద్దమొట్ట: రూ. చూ. పెద్దమట్ట (తె. 12, 13).

పెద్దమొయ్య: ఒక అడుగుదాకా పొడవుపెరిగే యీ చేప తెల్లగా, దీని వెన్ను మసకగా ఉంటుంది. వీపు మీద, పక్కల ఈకలుంటాయి. పావుశేరు బరువు తూగుతుంది (తె. 38).

పెద్దమొరవ: చూ. మొరవ: పెద్దరకం మొరవజాతి చేప (కో. 54).

పెద్దమొసలి: పొడుగాటి మూతిని, సుమారు మూడు వందల ఏభైపళ్ళను, ఒక తోకను కలిగి గరుకైన గోధుమరంగు శరీరంతో ఆరేడు బారల పొడవున ఉంటుంది. కాళ్ళకూడా ఉంటాయి. నీటి ఒడ్డున తిరుగుతుంది. దీనిని తుపాకితో పేల్చినా చావదు. నెత్తిమీద పైసా వెడల్పున చిన్న బెజ్జం ఉంటుంది. అందులో చిన్నపుల్లపెట్టి నొక్కితే చనిపోతుంది. మనుష్యులను తింటుంది (తె. 13, 41).

పెద్దమ్మోరు: < పెద్దమ్మవారు: గంటాలమ్మ దేవత. తొమ్మిది రోజుల పండుగచేస్తారు. పదునాలుగు ఊర్లవాళ్ళు కలిసి చేస్తారు. కొత్తమాస పోయిన తర్వాత వస్తుంది. ఏటపోతులు, ఎనుబోతులు బలియిస్తారు (కో. 39, 45, 50).

పెద్దబెండ్లచెరుగు: పెద్ద పెద్ద బెండ్లు కట్టిఉన్నదానిని పెద్దబెండ్లచెరుగు అంటారు (రా. 28).

పెద్దబెంద: నాలుగు పలకలుగా ఉన్న మావు (కో. 42).

పెద్దఇలవ: ఉ. పెద్దయిలవ, పెద్దిలవ; చూ. ఇలవ: ఈ చేపకు రంపంవంటి కొమ్ము ఉంటుంది. పైభాగం నలుపు. కిందిభాగం తెలుపుగా ఉంటుంది (కో. 44).

పెద్దరంపం: రెండువైపులా రెండు పిడులుండి ఇద్దరు పట్టుకొనిలాగే పెద్దరకం రంపం. పెద్ద మొద్దులను కోయడానికి ఉపయోగిస్తారు (కో. 16, 34, 38).

పెద్దరవాతి: పడవచెక్కలమధ్య బెజ్జాలలో తాడును అమర్చే సాధనం. పెద్దకంతలలో ఉపయోగించేందుకు వీలుగా పెద్దమొన ఉంటుంది (కో. 38) (చూ. చి. 113).

పెద్దరాయి: 'కురుచపాండి' వలకు కట్టేరాయి. బరువు కోసం వల అడుగున కడతారు (రా. 31).

పెద్దరేపి: తెరచాప ముక్కలలో పెద్దభాగం (కో. 38).

పెద్దరొయ్య: ఉ. పెద్దరెయ్య, పెదరొయ్య, పెద్దరెయ్యి,

పెదరెయ్యి, పెదరెయ్య, పెదరొయ్య; చూ. రొయ్య: రెండంగుళాల వెడల్పు, ఆరంగుళాల పొడవూఉండి పది పెద్దకాళ్ళు కలిగిఉంటుంది. వెనుకకు నడుస్తుంది. మీసాలుంటాయి. పొట్టుంటుంది. పసుపుపచ్చ రంగులో ఉంటుంది. తింటారు (కో. 29, 39, 40, 46; తె. 6, 12-16, 27, 29, 37).

పెద్దలపండుగ: పర్యా. చూ. పెత్తాలమాస: ముతరాసి వాళ్ళు పెద్దల పండుగ. ఈ పండుగరోజు మాంసం, చేపలు, వడలు, దోసెలు చేసుకుని వీటిని పళ్లెంలో నైవేద్యంగా పెట్టి పెద్దవాళ్ళకు మొక్కుకుంటారు. ఈ పండుగరోజున నొసట నామం దిద్దుకుని దేవుడి దగ్గర పళ్ళెంవేసి బోనాలు, వడలు, మాంసంతో దేవుడికి మొక్కుచెల్లిస్తారు. దీపావళి అమావాస్యకు ముందువచ్చే అమావాస్యరోజున ఈ పండుగ చేస్తారు. చనిపోయినవారి జ్ఞాపకార్థం బ్రాహ్మణుని కాళ్ళుకడిగి బియ్యం, పప్పు, కూరగాయలు ఇస్తారు. ఆ బ్రాహ్మణుడు మూడుతరాల వారిపేర్లు చదువుతాడు. ఈ విధంగాచేస్తే చనిపోయిన పెద్దలు తృప్తి పొందుతారని వారినమ్మకం (తె. 24).

పెద్దవంజరం: బారెడుపొడవుంటుంది. నీలంరంగులో ఉంటుంది. పొడుగాటి చుక్కలు ఆరుంటాయి. తోక గుండ్రంగాను, వెడల్పుగానూ ఉంటుంది (కో. 45).

పెద్దవంజు: పెద్దచేప. సన్నగా ఉంటుంది. పట్టుకుంటే జారిపోయేటట్లు లావుగా ఉంటుంది. పొలుసుండదు. ఒకేముల్లుంటుంది. (కో. 33).

పెద్దవటావులగాలం: పెద్దవటావులను పట్టేగాలం (కో. 45).

పెద్దవటుం: ఒకరకం పెద్దజాతిచేప (కో. 39).

పెద్దవల: ఉ. పెద్దొల; రూ. పెదేల: కంట్లొల, జరుగొల, జలపొల, తాడొల, నాల్గు చుట్లవల, పూసలపాయి, పెద్ద ఇరగవల, పెరివల (తమిళం), బజారివల, రంగపొలలతో పోలిక ఉంటుంది. విసురువలల జాతివలలలో అతిపెద్దవల. ఈ వలకు 20, 24 నెంబరు నూలును వాడుతారు. 7 నుంచి 16 పోగుల దాకా వేసి రెట్టింపుచేసి పురిబెట్టి, తాల్చిన తాటితో వల అల్లుతారు. దీనికన్ని నాల్గు అంగుళాలుంటుంది. నాల్గుకళ్ళకొకటి చొప్పున ఇనుపపూసలు కడతారు. సుమారు 1000 కళ్ళనుంచి 1600 కళ్ళదాకా ఉంటాయి. మొట్టమొదటి నల్లొలలుంటాయి. దీనికి 200 కళ్లుంటాయి. దానివెనుక 400 కళ్ళుంటాయి. దానివెనుక పెద్దవలమడి ఉంటుంది. ఆమడికి 1000 కళ్ళుంటాయి. ఇవి 20 బారలుంటుంది. నావపైన, పెద్దపడవలమీద ఈ వలతోవెళ్ళి చేపలు పడతారు. ఈ వలలో వాలగ, నల్లచేపలు, బొచ్చెలు, పెద్ద జెల్లలు, చిత్తరలు, పరకలు, కదుళ్ళు, కొడిపెలు, బేడిసలు, నెత్తళ్ళు, సూరళ్ళు, కోనాలు మొదలయిన చేపలు పడతాయి. (కో. 1, 6, 8, 10, 18, 20, 22, 44-47, 49; తె. 2, 3, 12, 14, 26, 27, 32, 34, 40; రా. 7, 35).

పెద్దవలపడవ: పెద్దవలను తీసుకవెళ్ళి సుమారు 15 మంది వెళ్ళి చేపలను పట్టడానికుపయోగించే పడవ. సాధారణంగా దీని పొడవు 21 మూరలు, 4 మూరల వెడల్పు, 3 మూరల ఎత్తు ఉంటుంది. (కో. 1, 45, 47, 51) (చూ. చి. 98).

పెద్దవలపాక: ఉ. పెద్దొలపాక: పెద్దవలను వానకు తడువకుండా కుప్పగావేసి దానిపైవేసే గూడును పెద్దవలపాక అంటారు. తాటాకులతో తయారు చేస్తారు (కో. 45) (చూ. చి. 43).

పెద్దవలమడి: ఉ. పెద్దొలమడి: పెద్దవలలో 1000 కన్నులున్న వలభాగం.దీనినే పెద్దవలమడి అంటారు (కో. 46).

పెద్దవాగు: పర్యా. చూ. నది, పెద్దేరు, ఏరు, వాగు: నీళ్ళు పారే పెద్ద ప్రవాహం (తె. 10, 12).

పెద్దవారు: తెరచాపమానును నిలబెట్టడానికి పడవ మధ్యభాగంలో అమర్చిన కొయ్యదిమ్మె (కో. 14).

పెద్దవాలగ: ఉ. పెద్దవాలకి, పెద్దొలగ; చూ. వాలగ: వాలగజాతి చేపలలో పెద్దది. మూరపొడవున తెల్లగా ఉంటుంది. తోకమాత్రం బద్దగా ఉంటుంది (కో. 8).

పెద్దవితి: పెళ్ళిరోజున మధ్యాహ్నభోజనాన్ని 'పెద్దవితి' అంటారు (కో. 45).

పెద్దవెదురుబొంగు: పడవతోసే వెదురుగడ (రా.31).

పెద్దవోగులు: గాలాలకు, వలలకుపడని చేపలు (కో. 39).

పెద్దసంకుగుల్ల: లేత పసుపురంగులోఉండే పెద్ద రకం గుల్ల: పైగుల్ల పలకలుపలకలుగా ఉంటుంది. లోపల నత్తఉంటుంది (కో. 45, 50).

పెద్దసబేలు: పడవ పెద్దమేకులు లాగే పరికరం (కో. 38).

పెద్దసావడ: ఉ. పెద్దసావాడి, పెద్దసావాడ; బ. పెద్దసావళ్ళు; చూ. సావడ: సావడజాతి చేపలలో పెద్దది. వెన్నుపై ముళ్ళపురి ఉంటుంది. తోక సన్నగా, పళ్ళు కోరగాఉంటాయి (కో. 39, 45, 46, 54).

పెద్దసావడి: రూ. చూ. పెద్దసావడ (కో. 39, 45).

పెద్దసింకం: వేటసందర్భంలో పట్టుకున్న చేపలను

వేసుకునేది. ఎక్కిపోయిన వలనే సింకంగా తయారు చేస్తారు. సింకం బిగువుగా ఉండటానికి కిందిభాగంలో లోపైపు కర్రలుంటాయి (కో. 49).

పెద్దసుత్తి: మేకుల బిగించేటప్పుడు తోకసుత్తిపైకొట్టే పెద్దసుత్తి (కో. 34).

పెద్దసెలావతులు: పెద్దచేప. కొద్దిగా నల్లరంగులో ఉంటుంది. పొట్టితోక. మూతి పొడుగు పెద్దనోరు. పొలుసుంటుంది. మూడు రెక్కలుంటాయి (కో.45).

పెద్దసొర్ర: ఉ. పెద్దసొర; చూ. సొర్ర: చాలా పెద్ద సొర్ర. తోక చివరిభాగం వంగిఉంటుంది. నోరు కింద ఉంటుంది. కనుపించదు (కో. 12, 24, 45).

పెద్దాలరొయ్య: చూ. రొయ్య: రొయ్యలలో ఒక రకం (కో. 46).

పెద్దింటమ్మ: ఉ. పెద్దిల్లమ్మ: ఒక గ్రామదేవత (కో. 27, 33).

పెద్దిరంగాంపడవ: చేపలను పట్టడానికుపయోగించే పడవ (కో. 45).

పెద్దిసిరగొలకలవ: పెద్దిసిరగొలలోపడే చేప (కో.54).

పెనమ్కర్ర: తెప్పనిర్మాణాని కుపయోగించే కర్ర. ఏజెన్సీ ప్రాంతాలలో దొరుకుతుంది (కో. 45).

పెంపు: జములుకళ్ళు. వలకన్ను దిగుబడికి పెరుగుదల కోసం జములుకళ్ళు వేస్తారు (కో. 39).

పెంపువేయు: వలకన్నులు అధికంచేసి కట్టడాన్నే పెంపువేయడం అంటారు (కో. 57).

పెరాయితాడు: ఉ. పిరాయితాడు: తెప్పకు వలకు కట్టేతాడు. పనిమానుప్యన కడతారు (కో. 53,54).

పెరికెత్తాడు: విసురొల చేతాడు. ఇది లాగితే వల ముడుచుకొని చేపలు లోవలలో చిక్కుతాయి. ఇది పొడుగు నూలుతాడు (రా. 21, 23).

పెరివల(తమిళం): పర్యా. చూ. పెద్దవల: విసురు వల జాతివల. ఈ వలకు 20, 24 నెంబరు నూలు వాడుతారు. 7 నుంచి 16 పోగులువేసి రెట్టింపుచేసి పురిబెట్టి తాల్చిన తాటివల అల్లుతారు. దీని కన్ను నాల్గు అంగుళాలు ఉంటుంది. నాల్గు కళ్ళకొకటి చొప్పున ఇనుపపూసలు కడతారు. సుమారు 1000 కళ్ళనుంచి 1600 కళ్ళదాకా ఉంటాయి. మొట్టమొదట నల్లొలలుంటాయి. దీనికి 200 కళ్ళుంటాయి. దాని వెనుక 400 కళ్ళుంటాయి. దానివెనుక పెద్దొలమడి ఉంటుంది. ఆ మడికి 1000 కళ్ళుంటాయి. ఇది 20 బారలుంటుంది. నావపైన పెద్ద పడవలమీద ఈ వలలతోవెళ్ళి చేపలుపడతారు. ఈ వలలో వాలగ, నల్లచేపలు, బొచ్చులు, పెద్దజెల్లలు, చిత్తరలు. పరకలు, కొడిపెలు, బేడిసలు, నెత్తళ్ళు, సూరళ్ళు, కోనాలు మొదలయిన చేపలు పడతాయి (కో. 5).

పెరుమాళ్ళపూజ: చేపలవేటకు వెళ్ళేముందు బెస్త వారు పెరుమాళ్ళకుచేసే పూజ. సాంబ్రాణి వెలిగించి పూజచేస్తారు (కో. 52).

పెర్సలు: ఒకభాగం మరొకభాగంతో కలిపే ప్రదేశం, అతుకు అని అర్థం (కో. 1, 3).

పెళ్ళి: రూ. పెన్ని: స్త్రీ, పురుషులు ఆలుమగలు కావడానికి జరిపే వేడుక. పిల్లనిమ్మని పెళ్ళికొడుకు తరపువాళ్ళు అడుగుతారు. పిల్లతరపువాళ్ళు కుర్రవాణ్ణిచూచి, నచ్చితే పదితులాల బంగారం పిల్లకు పెడతారు. (ఇద్దరుబిడ్డల తల్లయి తన బతుకు బాగుందని చెప్పేదాకా ఆ బంగారం పిల్ల ఒంటిమీదనుంచి తీయకూడదు). పిల్లపాదాలకు పసుపు రాస్తారు. దానితో పెళ్ళి నిశ్చయమయినట్లు (ఎంతకాలమైనా ఆ పిల్లను మరొకరికి ఇవ్వడానికి వీలులేదు) లగ్నం నిర్ణయించుకుంటారు. పెళ్ళి ముహూర్తంనాటికి కులపెద్దను పెళ్ళికొడుకు ఇంటికి తీసుకుపోతారు. కులపెద్ద బ్రాహ్మణుడుగా వ్యవహరిస్తాడు. పెళ్ళినాటి ఉదయం వధూవరులిద్దరూ ఉపవాసముంటారు. ఉదయంపూట వధువుకు పసుపుకొమ్ముతోనూ, వరునకు నేరేడుఆకుతోనూ కంకణాలు కడతారు. పన్నెండుగుంజలు పాతి పెళ్ళికొడుకు ఇంటిముందు పెళ్ళిపందిరి వేయిస్తారు. సాయంకాలం పెళ్ళి ప్రారంభిస్తారు. పెళ్ళిపందిరికింద పీటలువేసి, పీటల మీద చాకలి తెల్లబట్టపరుస్తుంది. మంగలిచేత పెళ్ళికొడుకు వేళ్ళగోళ్ళు తీయిస్తారు. బంధువులు ధన, ధాన్యాలు తీసుకువస్తారు. ఒక గంపలో ధాన్యం పోస్తారు. నేరేడుకొమ్మ, పసుపుకొమ్మ పసుపులో ముంచి రోకళ్ళకు కడతారు. వధూవరులచేత అమ్మవారికి నమస్కారాలు చేయిస్తారు. ప్రదక్షిణచేయించి తీసుకవచ్చి స్నానాలు చేయిస్తారు. పెళ్ళిబట్టలు కట్టిస్తారు. వరుడిచేత మంగళసూత్రధారణ చేయిస్తారు. తర్వాత తలంబ్రాలుపోయిస్తారు. చివరలో అరుంధతీనక్షత్రాన్ని చూపిస్తారు. అంతటితో పెళ్ళి ముగుస్తుంది (కో. 46). పిల్లనివ్వడానికి ఒప్పుకుంటే పిల్లతరపువాళ్ళు, పిల్లవాడితరపువాళ్ళు కలిసి పళ్ళూ, పూలూ పంచిపెడతారు. అందరూకలిసి తాగుతారు. లగ్నం పెట్టుకున్నతర్వాత పిల్లఇంట మూడురాత్రులు నిద్రచేసి పిల్లను తీసుకువస్తారు. బాపనయ్యను పిలిపించి లగ్నంచేయిస్తారు. అంటే

పుస్తెలు కట్టిస్తారు (తె. 9). కొన్నితావుల, పిల్ల నిస్తారా అని అడిగి, ఒప్పుకుంటే ఒకపాలు కట్న మిచ్చి మగపెళ్ళివారు పిల్లయింట కుడికాలు పెడ తారు. ఆడపెళ్ళివారు దానికి రెండుపాళ్ళు కట్నం కలుపుతారు. లగ్నంపెట్టుకుని అందరూ ఆంజనేయ స్వామి గుడిలో గుమిగూడుతారు. కలశ పూజచేసి, వధూవరులిద్దరూ తలంబ్రాలు పోసుకుంటారు. చుట్టాలుకూడా పోస్తారు. పిల్లవాడిచేత పిల్లకాలు తొక్కిస్తారు. అటుతర్వాత బాపనయ్య పిల్లమెడలో పుస్తె కట్టిస్తారు. పూజ చేయిస్తారు (తె. 18). పెళ్ళినాడు గారెలు, పరమాన్నం చేస్తారు. ఒకపూట ఉపవసిస్తారు. దేవుడికి నైవేద్యంపెట్టి, దేవుడి ముందుకూర్చుని మూడుమారులు, నిల్చుని మూడు మారులు గోవిందలుపెడతారు. పౌరోహితుడు భోజ నానికిముందు, ఆతర్వాత మూడుమార్లు పెళ్ళికొడుకు చేత గోవిందలుపెట్టిస్తారు. దీన్ని చాలనబంతి అంటారు (తె. 38).

పేకముచ్చిపార: చూ. పార: పారజాతికి చెందిన చిన్నచేప. కొద్ది వెడల్పుగా, తెలుపురంగులో ఉంటుంది (కో. 50)

పేగుతీయుట: చేపలను ఉప్పులో వేసేముందు కోసి పేగులు తీసివేస్తారు (కో. 16).

పేగులు: చేప ప్రేవులు (కో. 21, 52; రా. 15).

పేటి: దామెరగాలంలో గాలాన్ని వేలాడదీయడానికి కట్టినతాడు. 4 అంగుళాలుంటుంది. 20 నెంబరు నూలు మూడు పోగులుపోసి చేస్తారు (కో. 18; తె. 2, 3, 7, 9, 10, 12, 30).

పేటితాడు: గాలం ముల్లుకు కట్టినతాడు (తె. 6).

పేటిరొయ్య: ఉ. పేట్రొయ్య, పేట్రెయ్య; పర్యా. ఎఱ్ఱరొయ్య, తెల్లరొయ్య, పీడరొయ్య: ఎరుపు, తెలుపురంగులలో ఉంటుంది. మీసాలుంటాయి. చిన్నది. ముల్లుంటాయి. జానమంచి అడుగుదాకా పొడవుంటుంది. తెలుపురంగు (కో. 39, 44-47, 49, 50, 54).

పేడికవల: కవ్వాళ్ళు జాతికిచెందిన పచ్చగా బెత్తెడు వెడల్పున అరమూరెడు పొడవున ఉండే చేప. తోక పొట్టిగా ఉంటుంది. వెన్నున ముల్లుంటుంది. మూడు రెక్కలుంటాయి. దీని మాంసం మెత్తగా ఉండి రుచిగా ఉంటుంది (కో. 45).

పేడుట: నూలును కదురుపై పేనుట (కో. 16).

పెండ్లిస్రొర: పర్యా. పేలస్రొర; చూ. స్రొర: స్రొర జాతిచేప. జబ్బెడు పొడవుంటుంది. వీపు నల్లగా పొట్ట తెల్లగా ఉంటుంది (కో. 45).

పేతికట్టు: వైద్యాని కుపయోగపడే ఒకరకం పెద్ద చేప (కో. 33).

పేనితాడు: ముక్కట్టులో అంటి బొందును ముక్కట్టుకు కలిపి కట్టినతాడు (కో. 31).

పేను: పర్యా. చూ. పేనడం: పేనడం. పెద్దతాళ్ళు, చిన్నతాళ్ళు కొబ్బరినార లేక జనపనారతో తయారు చేయడం (కో. 8, 53; తె. 2, 4).

పేయిరాగు: ఒకరకం పెద్దచేప. తెలుపురంగులో ఉంటుంది (కో. 6).

పేరంటాలమ్మ: పర్యా. పేరంటాలు: ఒక దేవత. బెస్తలు ఈమెను పూజిస్తారు (కో. 33).

పేరంటాలు: పర్యా. చూ. పేరంటాలమ్మ: ఒక దేవత. బెస్తలు ఈమెను పూజిస్తారు (కో. 39).

పేరుంతాడు: 15-20 వలల కలిపి కట్టుగా కట్టేతాడు. దీని పొడవు 36 బారలు (కో. 38).

పేలస్రొర: పర్యా. పెండ్లిస్రొర; చూ. స్రొర: స్రొరజాతి చేప. జబ్బెడు పొడుగుంటుంది. వీపు నల్లగా పొట్ట తెల్లగా ఉంటుంది (కో. 39).

పేలపుస్రొర: చూ. స్రొర: స్రొరజాతి చేప (కో. 45).

పేలు: నూలు పోగులను కలిపి పేనడం (కో. 3).

పై అడచెక్క: పెద్దవల పడవ అంచుచెక్క ఆధారంగా బిగువుకోసం వేసినచెక్క (కో. 45).

పై అలబొద్దుతాడు: కొంటివలలో పైవైపు ఉన్న తాడు. మూడు పోగులతో అల్లినతాడు (తె. 41).

పైఈక: చేప వీపుపై గల చిన్నరెక్క (రా. 19).

పైఎల్లడి: పైవైపు వెడల్పు కన్ను (కో. 16).

పై ఒగ్గిరి: ఉ. పైవగ్గిరి, పైవొగ్గిరి, పైవొగ్గిర: వల పైభాగాన అంటే బెండ్లుకట్టిన వైపు ఉన్న వెడల్పు కన్నును పై ఒగ్గిరి అంటారు (కో. 2, 3).

పై ఒగ్గిరితాడు: ఉ. పై వొగ్గిరతాడు: వల పైభాగాన వల పొడవుగా ఉండే ఒగ్గిరితాడు. ఈ తాళ్ళను 20 నెంబరు నూలు నలబై పేటలు పెట్టి వడుకుతారు (కో. 3, 13, 18, 21).

పై ఒగ్గిరతాడు: రూ. చూ. పై ఒగ్గిరితాడు (రా. 13).

పై ఒడుచు: సముద్రంలోని కెరటం తెప్పను బారుగా లాగడం (కో. 54).

పైకంగు: బర్యా. చూ. పైకంగుతాడు: వలకు పైభాగంలో ఎల్లడిలోనుంచి గుచ్చి వల పొడుగునా ఉండే నూలుతాడు. ఇక్కడే వల తేలడానికి బెండ్లు కడతారు. సన్నది. దీనికి 6 నెంబరు నూలు

పోగులు పోసి పేనుతారు (కో. 22, 26, 33, 34, 38).

పై కంగుతాడు: పర్యా. పైకంగు: వలకు పైభాగంలో ఎల్లడిలోనుంచి గుచ్చి వల పొడుగునా ఉండే నూలు తాడు. ఇక్కడే వల తేలడానికి బెండ్లు కడతారు. సన్నది. దీనికి 6 నెంబరు నూలు 15 పోగులు పోసి పేనుతారు (కో. 27, 33).

పైకొంగుతాడు: రూ. చూ. పైకంగుతాడు (కో. 75).

పైగాలి: పర్యా. చూ. పైరగాలి: తూర్పు దక్షిణ దిశల మధ్యనుంచి వీచేగాలి. చేపలు బాగా పడతాయి. సావళ్ళు, వంజరాలు పడతాయి. ఈ పైగాలి ఆరోగ్య వంతమైనది. ఈ గాలివల్ల చెట్లు అకురాల్చి చిగురించి పూలు పూస్తాయి (కో. 12, 14, 39, 45, 53).

పైగిడస: కత్తెరకాలుపై ఉన్న కొయ్యదిమ్మ. దీనిలో తెరచాప కొయ్యను అమర్చుతారు (కో. 22).

పైగుండు: ఊదు పైభాగంలో పట్టుకునే గుండు (కో. 19).

పైచాప: తెరచాప పైభాగం (కో. 5).

పైజారమట్ట: రూ. పైజేరిమట్ట; చూ. మట్ట: మట్టజాతి చేప. నెత్తిమీద బల్ల పరుపుగా ఉంటుంది. నల్లగా ఉంటుంది. దీనిని తింటే వాతం చేస్తుంది (కో. 44, 50).

పైజేరిమట్ట: రూ. చూ. పైజారమట్ట (కో. 50).

పైడమ్మ: ఒక దేవత. ప్రతి కొత్తమాసకు జాతర చేస్తారు (కో. 45).

పైండ్లి: పర్యా. చూ. దట్టపోల: కొంటివలవలె ఆకారం. అవే భాగాలు. అవే తాళ్ళు. కాని దీని కళ్ళు చిక్కంగా దట్టంగా ఉంటాయి. అన్ని రకాల చిన్న చేపలూ, రొయ్యలూ పడతాయి (కో. 5).

పైతడక: రెండు ఆసుల కొడిమెపై తడికభాగం (రా. 32).

పైతాడు: వల పైభాగంలో ఉండే నూలుతాడు. 6 నెంబరు నూలు 15 పోగులు పురిబెట్టి యీ తాడు పేనుతారు. తాటిమేకల్లుకు దూర్చబడి ఉంటుంది (కో. 9, 10, 12, 14, 16, 24, 28, 31).

పైతాను: నావలలో పైభాగం. అంటే బెండ్లుకట్టిన వైపు అనీ, కిందిభాగం అంటే మట్టిపూసలు కట్టిన వైపు అనీ అర్థం. ఈ రెండు భాగాలు ఒక అల్లికతో వేరుచేయబడతాయి, ఆ అల్లిక పైభాగం పైతాను అంటారు (రా. 18)

పైదరాగలు: పడవలోపలివైపు అంచున ఉన్న పొడుగాటి చెక్కలు (కో. 1).

పైదనడ: చేప నోరుతెరచినపుడు పైభాగంలో కన్పించే దౌడ (కో. 53).

పైనావిరి: మురికినీరు (కో. 45).

పైనిదండికర్ర: పడవ మధ్యభాగం. బలంగా ఉండేం దుకు వేసిన పొడుగాటి కొయ్య (కో. 45).

పైనెవరు: బురదనీరు (కో. 45).

పైబద్ద: మావుకు పైభాగంలో పెండెలాకట్టే వెదురు బద్ద (కో. 21).

పైభాగం: తెప్ప పైభాగం (కో. 7, 40).

పైమొత్తాడు: వలకు పైభాగంలో వలపొడుగునా ఉండే తాడు. దీనిని 20 నెంబరు నూలు 12 పోగులు పోసి పేనుతారు (కో. 21).

పైరగాలి: చూ. పైరుగాలి; పర్యా. పైగాలి: తూర్పు దక్షిణదిశల మధ్యనుంచి వీచేగాలి. చేపలు బాగా పడతాయి. మే నెలలో ఈ గాలి వీస్తుంది. సావళ్ళు, వంజులు పడతాయి. ఈ కాలంలో చెట్లు ఆకురాల్చి, చిగురించి పూలుపూస్తాయి (తె. 22, 26–29).

పైరుగాలి: రూ. చూ. పైరగాలి (కో. 15, 16, 23, 26, 28, 33, 39; తె. 41).

పైరెక్క: చేప వెన్నుపూసమీద ఉండే రెక్కలు (కో. 7).

పైలాయించవచ్చు: 1. వల విస్తరించడం. 2. ఊత వెడల్పుగా రావడం (తె. 2, 12).

పైవల: పర్యా. చూ. ఆయపోల: విసురొలలో పైభాగం (తె. 38).

పైసందా: మావుకిపైన అడ్డంగా జములున వేసిన కట్టు (కో. 27).

పొక్క: 1. సూదిలోని రంధ్రం (తె. 10). 2. మావుకు ఒకవైపు ఎత్తుగాఉండే భాగంపేరు (తె. 34). 3. కొడిమె పైనభాగం. చేపలుతీసే రంధ్రం పేరు (తె. 33).

పొక్కకొట్టు: పట్టిన చేపలు చావకుండా వారం పది రోజులు ఇళ్ళలో పెద్ద పెద్ద గోనెలలోగాని, చిన్న కుంటలు తవ్వికాని నీరుపోసి వాటిని అందులో ఉంచడం (తె. 8).

పొక్కతట్టి: మేదరితట్ట. ఇందులో చేపలనుంచి, నీళ్ళు చల్లుతూ ఉంటారు. ఈ తట్టకు చిల్లులుంటాయి (తె. 16).

పొక్కల: రూ. చూ. పొక్కాల (కో. 45).

పొక్కలబల్ల: రూ. చూ. పొక్కలబల్ల (కో. 45).

పొక్కలమూత: గోల్డబ్బా పైమూత (తె. 6)

పొక్కలిబల్ల: రూ. పొక్కలబల్ల: పడవలో, అడ్డుగా వేసినబల్ల. దీనిపై కూర్చొని తెడ్డువేస్తారు (కో. 45).

పొక్కాల: రూ. పొక్కల: పడవ ముందుభాగంలో అమర్చబడిన తెడ్డుకర్ర (కో. 47).

పొక్కాలోరు: మారుగలవారు తరువాత అడ్డంగావేసే చెక్కబల్ల (కో. 47).

పొగమంచు: ఎదుటి వస్తువులు కనిపించనంత దట్టంగా పట్టిన మంచు (కో. 42).

పొగరు: సముద్రంలోనికి చేపలవేటకు వెళ్ళడం (కో. 16).

పొగసొర: చూ. సొర: పొడవుగా ఉంటుంది. కొంచెం ఎరుపురంగు అక్కడక్కడా తెలుపురంగు కూడా ఉంటుంది. ఐదు రెక్కలుంటాయి. నోరు పెద్దది. పొలుసుండదు. పైన ఒక వరుస పళ్ళు, కింద ఒక వరుస పళ్ళు ఉంటాయి. తోక సన్నం. మాంసం గట్టిగా, పొగవాసనకలిగి ఉంటుంది. రుచి ఉండదు (కో. 45)

పొగాకునుసిపద్ధతి: పొగాకు నుసిని నీటిలోవేస్తే ఒక గంటకు చేపలుచచ్చి నీటిమీద తేలుతాయి. అప్పుడు విసురొలవేసి వాటిని పైకితీస్తారు. చేపలనుపట్టే విధానాలలో ఇదొకటి (రా. 34).

పొగాకుపల్లి: పొగాకు. ఈ యాకుపొడిని నీళ్ళలో చల్లితే చేపలుచచ్చి పైకితేలుతాయి. అపుడు వాటిని పట్టుకుంటారు (తె. 36).

పొగుతు: ఉవ్వెత్తుగాలేచిన కెరటంలో ఉబ్బుగాఉన్న భాగం (కో. 50).

పొగురు: సముద్రంనీరు ఒడ్డునుకోయడం (కో. 50).

పొంగు: పర్యా. చూ. నురుగు: కెరటాలు ఒకదాని కొకటిగాని, ఒడ్డుకుగాని కొట్టుకొనడంచేత తెల్లగా ఏర్పడిన తడిపొడిలేని ఒకరకం పదార్థం (తె. 22).

పొటుంబార: రూ. బటుంబార; చూ. పార: పచ్చగా మూరెడుపొడవున ఉంటాయి. వీటిలో పెద్దచేపలు కూడా ఉంటాయి. మూడు రెక్కలుంటాయి. పొలుసు చిన్నది. గరుకుతోక. చిన్ననోరు (కో. 45, 46).

పొట్ట: 1. చేప కడుపు (బొడ్డుభాగం) (తె. 8, 15, 23; రా. 18).

పొట్టకిందిఈక: పొట్టకిందఉండే రెక్క (తె. 40).

పొట్టిగచ్చు: చూ. గచ్చు: గచ్చుజాతి చేపలలో ఆడచేప (కో. 21).

పొట్టంగిరొయ్య: కొళ్ళు తెల్లగ డెక్కలవలెఉంటాయి. పొట్టు ఎక్కువ. తెలుపురంగులో ఉంటుంది (కో.53).

పొట్టఫీలి: పర్యా. చూ. పొట్టరెక్క: చేప పొట్టకింద ఉండే రెక్క (కో. 3).

పొట్టమోను: చూ. మోను: తప్పటగా, తెల్లగాఉండే యీ చేప మోనుజాతికిచెందింది. ఇది కురుచగా, సన్నగా ఉంటుంది. సన్నటి పొలుసు, వెడల్పైన పొట్టకలిగి ఉంటుంది (కో. 23, 26, 27).

పొట్టరెక్క: పర్యా. పొట్టఫీలి: చేప పొట్టకింది ఉండే రెక్క (రా. 9).

పొట్లావ: చూ. సొర: పర్యా. మచ్చల బొక్కసొర: సొరజాతి చేప. మచ్చలుంటాయి (కో. 45).

పొట్టికట్టె: ఇదొకరకం కొయ్య. తెప్పను తయారు చేసేందు కుపకరించే కొయ్య (తె. 21).

పొట్టి: రూ. చూ. పొట్టె (తె. 5).

పొట్టికలివింద: చూ. కలివింద: గోధుమరంగు కలిగిన కలివింద జాతిచేప. పొట్టిగా ఉండి లోపల పెంకు కలిగి ఉంటుంది. (కో. 54).

పొట్టికాలురొయ్య: సుమారు 3 అంగుళాలుంటుంది. తోక చివర తలముందు చిన్న ముల్లుంటుంది. దీనికి రెండు కాళ్ళుంటాయి (కో. 51).

పొట్టికాకి: రూ. పుట్టికాకి: చేపలు దీని ఆహారం. తెలుపురంగులో ఉంటుంది. ఎంత లోతులో ఉన్న చేపనైనా మునిగి పట్టుకొనే చిన్న పక్షి (కో. 45, 50).

పొట్టికొడిపెలు: వీటిని బొండెమల్, నతిల్ మచిలీ అంటారు (తె. 23).

పొట్టిగంట: రూ. చూ. పొట్టిగంటు (కో. 38).

పొట్టిగంటి: రూ. చూ. పొట్టిగంటు (కో. 34, 37).

పొట్టిగంటు: రూ. పొట్టిగంటి, పొట్టిగంట: బరమాతో పడవచెక్కలకు రంధ్రాలు వేసేటప్పుడు ఆ రంధ్రాలలో వచ్చే పొట్టును తీసివేసే పరికరం (కో. 37, 38).

పొట్టిగులివింద: చూ. గులివింద: చేపంతా పసుపు రంగులో, గరుకుగా ఉంటుంది. పక్కలలో వెన్ను కిందుగా మూడుగీతలు చేప పొడుగునా నిలువుగా ఉంటాయి. ఈ గీతలు చేప శరీరరంగుకంటే ఎక్కువ పసుపురంగులో ఉంటాయి (కో. 39, 46).

పొట్టిగొరక: చూ. గొరక: గొరకజాతిచేప. 4 అంగుళాల పొడవులో ఎరుపురంగులో ఉండే చేప. నోరు చిన్నది. సన్నతోక కలిగి ఉంటుంది (కో: 16).

పొట్టిగొరస: చూ. గొరసజాతిచేప (కో. 54).

పొట్టిపరిగ: రూ. పొట్టిపరికి సన్నగాఉండే తెల్లటిపరిగ జాతి చేప. దీనిని పథ్యానికుపయోగిస్తారు (కో. 7,

42, 45).
పొట్టిబద్ద: మావుల తయారీలో లోపలవైపు వాడే వెదురుబద్దను పొట్టిబద్ద అంటారు (కో. 42).
పొట్టిమావు: చూ. మావు: మావులలో ఇదొకరకం. మట్టగిడసలు, ఒలింకాయ, గొరక, బొమ్మిడాయి, చందమామపరిగ మొదలయిన చేపలు పడతాయి (కో. 29, 33).
పొట్టిరెక్కలముల్లు: చేప పొట్టకింద ఉన్న రెక్కలు (రా. 33).
పొట్టిరొయ్య: ఉ. పొట్టెరొయ్య; పర్యా. పుల్లరొయ్య: చూ. రొయ్య: ½ అంగుళం పొడవుంటుంది. పొలాలలో లభిస్తుంది (కో. 22).
పొట్టు: పర్యా. పొలికె, పొలుసు, బంపు: మీద తెల్లగా నిగనిగ లాడుతూ బిళ్ళలు, బిళ్ళలుగా ఉండే ఒక శరీర భాగం. పట్టుకుంటే చేప ఈ భాగం ఊడివస్తుంది. దీన్ని ఎరువుగా వాడుతారు (తె. 3, 9, 10, 12, 14, 16, 22, 24, 26, 28, 34); —రాయు: పొట్టుతీసివేయడం (తె. 25, 28);— తోలేయు: పొట్టు తీసివేయడం (తె. 37);— గొట్టు: పొట్టు తీసివేయడం (తె. 29); —రాకు: పొట్టు తీసివేయడం (తె. 24, 26); —దీయు: పొట్టు తీసివేయడం (తె. 22, 26);— రాసేయు: పొట్టు తీసివేయడం (తె. 16); —బోవు: చేప శరీరంనుంచి పొలుసుపోవడం (తె. 10, 12).
పొట్టుగంటి: రూ. చూ. పొట్టిగంటు (కో. 22).
పొడుగ్గొరస: చూ. గొరస: గొరసజాతి చేప. వెన్ను నల్లగా, పొట్ట తెల్లగాఉంటుంది. చిన్న పొలుసుంటుంది. చేప జానెడు పొడవుంటుంది (కో. 39).
పొట్టుపరక: చూ. పరక: అంగుళమున్నర పొడవున, అంగుళము వెడల్పునఉండే తెల్లటి చేప. చేపలోపల ముల్లు ఉంటుంది (తె. 28).
పొట్టుమదురు: పర్యా. చింతాకుమదురు, చూ. మదురు. తెల్లగాఉండే మదురుజాతి చేప (కో. 36).
పొట్టురొయ్య: అంగుళం పొడవుంటుంది. సన్నగా, తెల్లగాఉంటుంది. కూనవలలో పడుతుంది (కో. 16).
పొట్టె: రూ. పొట్టి: ఈతచువ్వలు. చేపలబుట్టకు తాటి నేతపైన పట్టిగాబిగించి ఇవి పెట్టికడతారు (తె. 8, 18, 20, 21).
పొట్టెమ్మ: ఒక దేవత. ఈ దేవతకు గొర్రెలు బలి యిస్తారు (కో. 6).
పొడకంగులు: పక్కదేవువల పక్కల పొడవుగా ఉన్న తాడులు (కో. 31).
పొడతాడు: దేవుగొలకు చుట్టునూ ఉండే జనపనార తాడు (కో. 35).
పొడవుతండ: పడవలో విశాలంగా ఉండే ఖాళీప్రదేశం (కో. 50).
పొడాలు: ఇవి సముద్రంవద్ద దొరుకుతాయి (తె. 4).
పొడిగి: రూ. చూ. పొలిగి (రా. 35).
పొడిమి: వల పొడవు (కో. 45).
పొడువుకోల: 'తోపెడ'కు కట్టిన మూడుకొయ్యలలో పొడవుగా ఉన్న కొయ్య (తె. 14).
పొణక: రూ. పొనక: తాబేలు శరీరంపైన గట్టిగా ఉండే డిప్ప (కో. 45).
పొణగారిచేప: ఇరగొలలో పడే చేపలు (కో. 53).
పొణాలు: పర్యా. చూ. పణం: చేపల తూనికలో ఒక ప్రమాణం. లెక్కలు. 20 పుంజాలు. 80 చేపలు (కో. 27).
పొణికిగొరస: రూ. పొనుకుగొరస: 1½ అడుగుల పొడుగు, 6 అంగుళాల వెడల్పుఉండే గొరసజాతి చేప: నల్లగా ఉంటుంది. బుర్రపైగూడ నల్లగా ఉంటుంది. పొట్టిమూతి. బుర్ర గుండ్రంగా ఉంటుంది (కో. 45).
పొణికె: ఉ. పొణక; రూ. పొనక; పర్యా. చూ. బొచ్చె[2]: తాబేలు శరీరంమీద ఉండే బొచ్చె. చాలా గట్టిగా ఉంటుంది. శరీరాన్ని ఇందులో దాచుకొని శత్రువులనుంచి రక్షించుకుంటుంది. వైద్యంలోనికి వాడుతారు. దీనిని నీళ్ళలో అరగదీసి పోస్తే పిల్లల విరోచనాలు తగ్గుతాయి. నడుంనొప్పులకు, వలలకు చెంపనొప్పులకు ఉపయోగిస్తారు. దీనిని కాల్చి పెర్ల చీడలకు పొగవేస్తే చీడపురుగులు నశిస్తాయి (కో. 45).
పొణుకునెత్తలు: పర్యా. బుర్రనెత్తలి; చూ. నెత్తలి: నెత్తళ్ళజాతిచేప. జానెడు పొడవుంటుంది. తెలుపు రంగు. 3 రెక్కలుంటాయి. తోకదగ్గర పొలుసుంటుంది. నడుం పైన పొల్సుండదు. నోరు చిన్నది (కో. 39, 45).
పొత్తిపరిగ: రూ. చూ. పొట్టిపరిగ (కో. 42).
పొత్తు: వలనుకట్టడం లేక అల్లడం (కో. 45, 47).
పొత్తునూలు: వల తెగిన భాగాన్ని సరిజేసే దారం (కో. 45).
పొత్తులపోవు: పదిమంది కలసి చేపలను పట్టడానికి వెళ్ళడం (తె. 7).
పొదం: గురువారం (కో. 7).
పొదిఉకి: చూ. ఉకి జాతిచేప. వెన్ను నల్లగా

ఉంటుంది. తోకపై రెండు ముళ్ళుంటాయి. తోకపై గుర్రంజూలువలె తోలుకప్పి ఉంటుంది. తోక సన్నం (కో. 15).

పొదుగు: చేప దగ్గరనుంచి గుడ్లను పిల్లలుచేసేటట్లు చేయడం (తె. 4, 7, 11, 30, 31, 36, 38).

పొద్దువాయి: (తమిళం): పోరువాయి(తె). రూ. చూ. పోరవ (కో. 5).

పొద్దుకూకు: ఉ. సూర్యాస్తమయం కావడం (తె. 18, 20, 21, 25).

పొద్దుటేల: 1. ఉదయం. సూర్యోదయం కాకముందు. ఈ సమయంలో చేపలు దొరుకుతాయి (తె. 5, 16, 25).

పొద్దునడిపేచుక్క: పొద్దును సూచించే చుక్క. దీనినే కుండేటిచుక్క అని అంటారు. సాయంత్రం పూట పొద్దుకూకేవేళ కనుపించే చుక్క (రా. 35).

పొద్దునడుపు: కాలాన్ని లెక్కగట్టడం (తె. 39).

పొద్దుపొడుచు: సూర్యోదయం కావడం (తె. 38).

పొద్దుమీకె: సూర్యాస్తమయం కావడం (తె. 14).

పొద్దెక్కు: సూర్యోదయం అయిన తర్వాతకాలం. ఉదయం 8 గంటల కాలంనుంచి 12 గంటలలోపు (తె. 25).

పొద్దెల్లు: సూర్యోదయమైన తర్వాతి సమయం (తె. 12).

పొద్దొందు: సూర్యోదయమవడం (కో. 38).

పొద్దొడుచు: సూర్యోదయమగు (తె. 19, 24).

పొనక: రూ. చూ. పొణికె (తె. 35).

పొనికితెప్ప: 4 కట్టెలతో నిర్మిస్తారు. లోతునీటిలోకి దీనిమీద వెళ్ళి చేపలు పడతారు. ఎక్కువగా కొంద్రాలను వేసేందుకు ఉపయోగిస్తారు (తె. 14). (చూ. చి. 82).

పొనిగాలు: పర్యా. చూ. పొలుసు: చేప శరీరంమీది గుండ్రని పొలుసులు (The scale upon the fish) (రా. 35).

పొనుకుగొరస: రూ. చూ, పొణికిగొరస (కో. 39).

పొన్ను: పర్యా. చూ. అడ్డపిడి: బరమపిడి కింది భాగంలో ఉండే ఇనుపరింగు (కో. 16).

పొంత: జాయింటు. పడవ పగిలిపోతే ఒక చెక్కకూ మరొక చెక్కకూ అతుకువేయడం (కో. 54).

పొంతగుంటజెల్ల: చూ. జెల్ల: జెల్లజాతిచేప. తల లావు. మూరెడులోపు పొడవున తెలుపురంగులో ఉంటుంది. పిల్లాకు జెల్లకు దీనికి ఆకారంలో కొంచెం భేదంఉంది (కో. 30).

పొంతాలు: నూలుచుట్టలో ఒకభాగం. ఒక ముడి, నూలు 30 పోగులుపోసి పేనినతాడు (కో. 23, 26).

పొందగ: చేప పొడవుమీసాలతో, తెల్లని రంగులో ఉండే చేప. పొట్టకింద రెక్కలుంటాయి. మొత్తం మూడు రెక్కలు. తోకకొక జానెడుపై చెంకుంటుంది. తోకతోనే ప్రయాణం చేస్తుంది (కో. 19).

పొందగజెల్ల: పర్యా. పెద్దబుర్రజెల్ల; చూ. జెల్ల: జెల్లజాతిచేప. చేప మూరెడు పొడవున తెల్లగా ఉంటుంది. బుర్ర చాలా వెడల్పు. చిన్న నోరు, సన్నతోక, ఆరు మీసాలు, మూడు ముళ్ళు కలిగి ఉంటుంది (కో. 19, 45).

పొప్పిందు: < పప్పువిందు: ఏటివిందుకు ముందు రోజు ఖూంసం మినహా పప్పు, పరమాన్నం, వడలు మొదలయినవి చేసుకుని తినేవిందు (రా. 24).

పొయ్యిగుండ్లు చుక్కలు: పొయ్యికి చేర్చిన గుండ్ల ఆకారంలో కనుపించే మూడు చుక్కలు (రా. 6).

పొరకనాచు: నీటిలో ఉండే నాచుమొక్కలలో ఇదొక రకం. చీపురుపుల్లలను పోలిఉంటుంది (తె. 40).

పొరలు: దారపు పోగులు (తె. 3).

పొరవల వల: 25 బారల పొడవు, బారపైన బెత్తెడు ఎత్తు ఉంటుంది. కన్ను రెండువేళ్ళ పరిమాణంలో ఉంటుంది. పైన తెప్పలు, కింద పూసలు కడతారు. కత్తిమాను తెప్పలు, తెల్లఏరులు కడతారు. ఆకు రాయి, మదురు, కడిసచేపలు పడతాయి. చేపలు వచ్చి ఈ వలకు గుచ్చుకుంటాయి. 1 బారకు 1 తెప్ప కడతారు (కో. 36).

పొరవనెత్తలి: పొరవజాతి చేప. వేలున్నర పొడుగుంటుంది. తెల్లగా ఉంటుంది 3 రెక్కలుంటాయి. వెన్నున ఒక ముల్లుంటుంది. మెత్తగా, రుచిగా ఉంటుంది. పొడుగు మూతి, పొట్టితోక కలిగి ఉంటుంది (కో. 45).

పొరవ: (రూ. చూ. పురవ) (కో. 40, 42). జ. రూ.: ఆకు—, ఏక—, కురితిరి—, గడ్డం—, గురుజాల—, చమురు—, చిన్న—, చింతాకు—, నాచు—, నిలువు—, పెద్ద—, ముక్కురు—, వెర్రి—.

పొరాటులు: కర్రను కోయగా రెండు వైపులా మిగిలిన ముక్కలు (కో. 35).

పొరుం: రాతిచేప. ఎరుపురంగు (కో. 5).

పొర్లీలు: సముద్రం నీరు పొంగడం. ఆ నీటికి ఒడ్డు తడవడం (కో. 50).

పొర్లు: ఆడ-మగ చేపలు ఒకదానిపై మరొకటి పొర్లడం. సంయోగించడం (తె. 11).

పొ(్ర)రె: చేప గుడ్లుపెట్టడాని కేర్పరచుకున్న ప్రదేశం (తె. 15, 23-25).

పొ(్ర)రెగొట్టు: పర్యా. చూ. గూడుచేయు: చేప గుడ్డు పెట్టడానికి నీటిలో తుంగమొదలైన వాటిని గూడు లేక రంధ్రం చేయడం (తె. 14, 15, 23, 24, 26, 28, 29, 31, 38).

పొ(్ర)రెచేసుకొను: పర్యా. చూ. గూడుచేయు: చేప నీటి అడుగుభాగాన నాచు మొక్కలున్నచోట గుడ్లు పెట్టేందుకు గంటలు ఏర్పరచుకోవడం (తె. 25).

పొలక: బ. పొలకలు; ఉ. పొల్క-; పర్యా. నరుకు: 1. వలలోని రెండుభాగాలనుకలిపి నేసే అల్లికను (నేతను) పొలక అంటారు. ప్రతిచుట్టులోను ఇవి ఉంటాయి. మాలుకు చెరొకవైపున ఉంటాయి. ఇవి నిలువుగా ఉంటాయి 2. వలకన్నుల అల్లకాన్ని పొలక అంటారు 3. ఒక వలను మరొకవలకు అతుకువేయడాన్ని పొలక అంటారు (కో. 18, 21, 36, 38, 39, 42, 46, 49, 54; తె. 2-6, 8, 11, 14, 23, 26, 29, 31, 34, 35, 40; రా. 28, 32).

పొలకడం: వల రెండుమాళ్ళను (గుడ్డలను)కలపడం (తె. 2).

పొలకతాడు: ఉ. పొలకదాడు: వలలో రెండుభాగాలనుకలిపే తాడు. మడిని (ఇరగొలలో) రెండు వైపులా కలుపు తాడు. 'మడి' వలయంగా సంచివలె ఉంటుంది. దాన్ని పొలకతాడుతో పలకగాఉన్న దానిని గుండ్రంగా చేస్తారు (కో. 53; తె. 2; రా. 32, 36).

పొలకదారం: వలలో ఒకభాగం గుడ్డను మరొకభాగం గుడ్డతోకలుపుతూ అల్లినకట్టు. దీనినే పొలకదారం అంటారు (కో. 22, 45; తె. 2, 33, 34; రా. 13).

పొలకనూలు: ముక్కలుగా నేసిన వలలను రెంటిని కలిపేటప్పుడు ఉపయోగించే నూలుపోగు (కో. 35; 54).

పొలకబొందు: పొలకనూలునే పొలకబొందుఅంటారు. ముక్కలుగా నేసిన వలలను రెంటిని కలిపేటప్పుడు ఉపయోగించే నూలుపోగు (కో. 38).

పొలకక్ర(ర): పొలకివేసే కర్ర (కో. 50).

పొలగ: ఒకరకం చేప (తె. 41).

పొలస: రూ. చూ. పులస (కో. 53).

పొలాలగట్లు: పొలాలకు మధ్యవేసిన గట్లు. ఒక పొలానికి, మరొక పొలానికి మధ్యగల గట్లకి ఉండే కన్నాల్లో; బొరియలలో చేపలుంటాయి. చేయిపెట్టి తీస్తారు (కో. 48).

పొలి: సాలుకు ఒకసారిచేసే గంగమ్మజాతర. లేక పండుగ (తె. 1).

పొలికమొద్దు: పొలికచెట్టుకొయ్య. దీనిని పొట్టకింద వేసుకొని లోతునీటిలోనికివెళ్ళి చేపలు పడతారు. ఈ కొయ్య త్వరగా చీకిపోదు (రా. 35).

పొలికిదారం: ఏతాలలో వలభాగాలను (గుడ్డల) కలుపుతూ అల్లినదారం (తె. 21).

పొలికె: ఉ. పొలిక, పొలికి, పొలకి; రూ. పొల్లిక, పొలుకు; పొలిగ పర్యా. చూ. పొలుసు: చేప శరీరం మీద తెల్లగా నిగనిగలాడుతూ బిళ్ళలుబిళ్ళలుగా ఉండే పొట్టు. పట్టుకుంటే ఊడివస్తుంది. దీనిని ఎరువుగా వాడుతారు (రా. 9, 11-15: 19, 20, 27, 33, 34).

పొలిగ: రూ. చూ. పొలికె (రా. 33).

పొలిగి: రూ. పొడిగి: ఒలిచి: తాటఒలుచులు (రా.35).

పొలుకు: రూ. చూ. పొలికె: చేప పొలుసు (రా. 9).

పొలుకుట: రూ. చూ. పొలుగుట (రా. 22).

పొలుగు: వలగుచ్చుట. (వల ఒక భాగాన్ని మరొక భాగానికి కలపడం (కో. 18; తె. 27; రా. 31,34).

పొలుం: 1. వలను నేసేటప్పుడు మొదటిభాగం ఉంగరంవలె ఉంటుంది (కో. 50) 2. మాలుగు కర్రచుట్టూ గుండ్రంగా దారాన్ని తోడటం (కో.34).

పొలుసు: రూ. పొలుచు; పర్యా. కొను, పొట్టు, పొలికె, బంపు: చేపశరీరంమీద తెల్లగా నిగనిగలాడుతూ బిళ్ళలుబిళ్ళలుగా ఉండే పొట్టు. పట్టుకుండే ఊడి వస్తుంది. దీనిని ఎరువుగా వాడుతారు (కో. 7, 12, 15, 16, 21, 22, 35, 45, 53, 54; తె. 15, 18, 20, 21, 23).

పొలుసుగులివింద: చూ. గులివింద: గులివిందజాతి చేప. ఎరుపురంగులో బెత్తెడుపొడుగున ఉంటుంది. పొలుసు ఎక్కువ. పక్కల చారలుంటాయి. కోలగ ఉంటుంది (కో. 39).

పొలుసుపార: చూ. పార: పారజాతిచేప. సముద్రంలో దొరికేది. తింటానికుపయోగం. ఆగస్టునుంచి జనవరి దాకా దొరుకుతాయి. అలివివల, ఇరగవల, మరవల, మడివల, కిలివలలతో పడతారు. విశాఖపట్నం, భీమునిపట్నం, పూడిమడక, గంజాం, ఉప్పాడం లలోదొరుకుతాయి. చిన్నచేపలు, నత్తలు, రొయ్యలు, నాచు ఈ చేపల ఆహారం. మూడు అడుగులు పెరుగుతాయి. శరీరం బంగారువర్ణంలో ఉండి, శరీరంపై సన్నగ, వెడల్పుగ ఒకదానివెంట ఒకటిగా నిలువు

చారలుంటాయి. వీపురెక్కపై చిన్న నల్లని మచ్చలుంటాయి. తోకరెక్క చివరలు నల్లగాఉంటాయి. గుదంరెక్క బంగారురంగులో ఉంటుంది (కో. 15).

పొలుసుపోరువాయి: రూ. పోరువాయి: తెల్లగా ఉంటుంది. పొలుసు ఎక్కువగాఉంటుంది (కో. 7).

పాలెగేరుకట్టె: రెండాసులకొడిమెలో పుల్లలు విడిపోకుండా దీనిని గుండ్రంగా వంచికడతారు (తె. 3).

పొల్కసాపుతాడు: తోపెడపారెం వెంబడిఉండే తాడు (తె. 6).

పొల్క: రూ. పొల్గి, పొలుగు; పర్యా. చూ. పొలక: 1. వలలోని రెండుభాగాలను కలిపివేసే అల్లిక (నేతను) పొలిక అంటారు. ప్రతిచుట్టులోను ఇవి ఉంటాయి. మాలుకు చెరొకవైపున ఉంటాయి. ఇవి నిలువుగాఉంటాయి 2. వలకన్నుల అల్లకాన్ని పొలక అంటారు 3. ఒక వలను మరొక వలకు అతుకువేయడాన్ని పొలక అంటారు (తె. 12).

పొల్లుపార: చూ. పార: పారజాతిచేప. రెండడుగుల పొడవు, అరడుగు వెడల్పు ఉంటుంది. మూతి సన్నగాఉంటుంది. తోక సన్నగాఉంటుంది. 4 రెక్కలుంటాయి. పచ్చగా ఉంటుంది (కో. 39, 45, 49, 54).

పొల్లుం: వల మొదలిభాగంలోని చేనేత. వల అక్కడనుంచే మొదలుపెడతారు (కో. 34, 54).

పొసిపిజెత: సొరజాతిచేప. పసుపురంగులో ఉంటుంది. ముట్టె జెల్లవలెఉంటుంది (కో. 15).

పొసీరు: మావు పైభాగంలో చేపలు దులుపుకునే భాగం. ఈ భాగంనుంచే మావులోని చేపలను వెలుపలికితీస్తారు (కో. 33).

పోగు: పర్యా. పోము: వల అల్లేందుకుపయోగపడే దారంపోగు (కో. 7, 45; తె. 3, 6, 8, 14, 18, 30, 41).

పోగుపెట్టు: నూలుకు పురిపెట్టడం (తె. 8).

పోచమ్మ: పర్యా. చూ. గంగమ్మ: గంగమ్మ జాలరుల కులాలకు ముఖ్యదేవత. ఏడాదికొకసారి కార్తీక శుద్ధవిదియనాడు గంగమ్మ పండుగచేస్తారు. ఒక గొర్రెను చెరువుగట్టుకు తీసుకువెళతారు. కులపెద్ద గట్టుమీది నిలువుబండను కడిగి పసుపు, కుంకుమ బొట్లుపెట్టి సుమారు గంటసేపు పూజిస్తాడు. అందరూ కుంకుమబొట్లు పెట్టుకుంటారు. గొర్రె ముఖాన్ని కడిగి పసుపురాసి, కుంకుమబొట్లుపెట్టి, గంగమ్మకు కొబ్బరికాయకొట్టి, కొబ్బరినీళ్ళు గంగమ్మమీద చల్లుతారు. గొర్రెను పైకెత్తి గంగమ్మకు గొర్రెముఖాన్ని చూపించి దానిని పక్కనబెట్టి బలియిచ్చేచోట సాగిలబడిమొక్కి గొర్రెనుతెచ్చి బలియిస్తారు. ఆ రక్తాన్ని నీళ్ళలో చల్లుతారు. ఒక మట్టిపళ్ళెంలో పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, అగరువత్తులుపెట్టి గంగ (నీళ్ళ)లో కలిపి ఇంటికి తిరిగివస్తారు (తె. 14) ఈమెను పోచమ్మ అమ్మవారు అనికూడా అంటారు. కొత్తవలలు వేసినపుడు ఈ దేవతను కొలుస్తారు (కో. 18; రా. 12, 18, 33, 36).

పోటీకర్రలు: తెరచాపస్తంభాన్ని కిందకు దింపేటపుడు పోటీగా ఉపయోగించే కర్రలు. స్తంభాన్నిముందు ఈ కర్రలమీదకుదించి, తర్వాత పూర్తిగా కిందికి దింపుతారు. ఎత్తవలెనంటే వీటిమీదనుంచే ఎత్తుతారు (కో. 5).

పోటు: సముద్రంపొంగి నీరు ఒడ్డుకువచ్చి ఆనడం. అమావాస్య, పౌర్ణమిరోజులలో ఈ పోటు ఎక్కువగా ఉంటుంది (కో. 15, 24, 38, 45, 54).

పోటుబిట్టం: గోదావరినిండుగా నీరుండడం (కో. 35).

పోడుప్పలు: సిల్కువలకు కట్టే ఒకరకమైన తేలిక కొయ్యలు.

పోతరి: తాళ్ళుఅల్లే ఒక బల్ల. ఈ పరికరంలో వెనుక పోతరి, ముందరిపోతరి అని రెండుభాగాలుంటాయి (కో. 47).

పోతరిబల్ల: తాళ్ళుఅల్లే పోతరిని బిగించినబల్లను పోతరి బల్ల అంటారు. కొయ్యతో చేస్తారు (కో. 47).

పోతుకప్పలు: మావుల (బెండల)పైన అడ్డంగా వేసిన పుల్లలు. కొద్దిగా మందంగా ఉంటాయి (కో. 42).

పోతుగొరస: చూ. గొరస: గొరసజాతిచేప. మూరెడు పొడవుంటుంది. తెల్లరంగు. నోరు కొద్దివెడల్పుగా ఉండి పళ్ళుకలిగిఉంటుంది. మూడు రెక్కలుంటాయి. పొలుసుంటుంది (కో. 38, 45).

పోతురాజు: మచిలీపట్నం, చీరాల, విజయవాడ, రామాయిపట్నాలలో ఉన్న గ్రామదేవత. వరుసకు పోలేరమ్మకు తమ్ముడు. ప్రతిసంవత్సరం జాతర చేస్తారు. కొత్తతెప్పను నీటిలో వదిలేటప్పుడు, తెప్పకు పసుపురాసి కుంకుమబొట్టుపెట్టి ఈ దేవునికి పూజచేస్తారు (కో. 7, 24, 27, 33).

పోతురాజు తిరునాళ: పోతురాజు అనే గ్రామ దేవతకు జరిపే తిరునాల (కో. 9).

పోతురొయ్య: చూ. రొయ్య: తిత్తివచ్చే రొయ్య (కో. 49).

పోతులమడుగు: చేపలుండే రేవు (తె. 3).

పోదాడు: పర్యా. చూ. పూసతాడు: వల అడుగుభాగాన పూసలలోనుంచీ, కన్నులలోనుంచీ గుచ్చబడి వల చుట్టూ ఉండేతాడు. 10 లేక 20 నెంబరు నూలు 30 నుంచి 40 దాకా పోగులువేసి పురిబెట్టి ఈ తాడు తయారుచేస్తారు. ఈ తాడు దాదాపు అన్ని వలలలో ఉంటుంది. (తె. 14, 16).

పోనాపు: గూడలలో అడుగుకట్టు (తె. 13).

పోము: బ. పోములు; పర్యా. చూ: పోగులు: నూలు పోగు. వల అల్లేందుకుపయోగించే దారంపోగు (కో. 47, 51).

పోంమట్లు: సోలగం (కో. 45).

పోరాయి: రూ. చూ. పోరువాయి (కో. 15).

పోరువాయి: రూ. పోరాయి; పర్యా. ఓబిరాయి: జాన పొడుగు చేప. తెలుపు, గోధుమ రంగులలో ఉంటుంది. తోక సన్నంగా ఉంటుంది. పొలుసుంటుంది. పొట్టిమూతి, రెండు మీసాలుంటాయి. మాంసం మెత్తగా ఉంటుంది (కో. 6, 7, 15, 47). జ. రూ: తోక—, చందమామ—, చమురు—, పొలుసు—.

పోలమ్మ: ఒకదేవత. మంగళవారంనాడు ఈమె పండుగ చేస్తారు (కో. 45).

పోలుగాడు: రూ. పోలిగాడు: సొర్రచేపకు మారు పేరు (కో. 53).

పోలేరమ్మ: పర్యా. పోలేరమ్మకట్టె: వీరి దేవత. ఊళ్ళో పశువులకు, మనుష్యులకు బాగాలేనప్పుడు ఈమెకు మొక్కుకుని జాతరచేసి మొక్కుబళ్ళు చెల్లిస్తారు. మేకలను, గొర్రెలను యీ దేవతకు బలియిస్తారు (కో. 4, 8, 9, 34; రా. 18). రామాయి పట్నంలో కొత్తగా బోటును, తెప్పను నీటిలో వదిలేటప్పుడు పోలేరమ్మ ఏటలు కోస్తారు (కో. 7) చీరాలలో జాలరులు తలసరి రుసుం వసూలుచేసి ఈమెకు కొలుపులు చేస్తారు (కో. 15).

పోలేరమ్మకట్టె: పర్యా. చూ. పోలేరమ్మ: వీరి దేవత. ఊళ్ళో పశువులకు, మనుష్యులకు బాగుగా లేనప్పుడు ఈమెకు మొక్కుకొని జాతరచేసి మొక్కుబళ్ళు చెల్లిస్తారు. మేకలను, గొర్రెలను యీ దేవతకు బలియిస్తారు. రామాయపట్నంలో, కొత్తగా బోటును, తెప్పను నీటిలో వదిలేటప్పుడు పోలేరమ్మకు ఏటలు కోస్తారు (కో. 4, 7-9, 34; రా. 18). చీరాలలో జాలరులు తలసరి రుసుం వసూలుచేసి, ఈమెకు కొలుపులు చేస్తారు (కో. 15).

పోలేరమ్మ జాతర: పోలేరమ్మ అనే గ్రామదేవతకు జరిపే జాతర (కో. 9).

పోలోతిన్‌ఫ్లోట్: వలలకు పైపైపు వల తేలేందుకు కట్టే పోలిథిన్ బెండ్లు-పిష్ఫాం వారిస్తారు (తె. 14). (చూ. చి. 36).

పోళమ్మపండుగ: పర్యా. గంగానమ్మ: ఈమె ఒక గ్రామదేవత. కొత్తవలలు ఏటిలో తడిపేముందు ఈమెను పూజిస్తారు. నైవేద్యంగా కొబ్బరికాయలు కొడతారు. కోళ్ళు, ఏటలు కోస్తారు. గుగ్గిలం పొగ వేస్తారు. పసుపు మూడువంతులు, ఒక వంతు కుంకుమ వాడుతారు. ఈమెతోపాటు అంకదేవర, కనకదుర్గ, కనకదుర్గ, పోతురాజులకు పూజలు జరుపుతారు (కో. 41).

పోశమ్మపండుగ: ఉ. పోశెమ్మ: గ్రామదేవత. ఈ దేవతకు మనసులో అనుకున్న మొక్కుబడి చెల్లించి తీరాలి. ఊరిలో కలరా, మశూచి మొదలయిన వ్యాధులెక్కువగావస్తే యీ పండుగ చేస్తారు. జలపందిరి కడతారు. వేపకొమ్మలు తగిలించి మధ్యకర్రకు వలతగిలించి ఒకరు పట్టుకుంటారు. దేవాలయంచుట్టూ ఐదుసార్లు ప్రదక్షిణలు చేసి లోపలకుపోయి నైవేద్యాలుపెట్టి కొబ్బరికాయలు కొట్టి తరువాత కోళ్ళు, పొట్టేళ్ళు మొదలైనవి కోస్తారు. మొక్కుబళ్ళు చెల్లిస్తారు. ఈ పండుగతో కలిపి దుర్గమ్మ పండుగకూడా చేస్తారు (తె. 8, 26, 28).

పోతబుడ్డు: జానెడుపొడుగున ఎరుపురంగులో ఉండే చేప. మూడు రెక్కలుంటాయి. పొట్టిమూతి, సన్న తోక కలిగిఉంటుంది (కో. 45).

పౌనులు: రూ. పూను: చేపలను పౌనుల లెక్కన అమ్ముతారు (రా. 35).

పౌర్ణమి: ఉ. పౌర్ణమి, పవర్నమి, పౌర్ణం, పౌవన్నము, పౌవన్నం; పర్యా. చూ. పున్నం: చందమామ నిండుగా వచ్చినరోజు (కో. 16; రా 21, 22, 24, 27).

ఫరూక్ నరంచెరువు: బొబ్బిలి చెరువు. చేపలుండే ప్రదేశం (తె. 4).

ఫిలి: చేప రెక్క (కో. 3).

ఫీలు: కొనదోనె ముందుభాగం. వెడల్పుగా ఉంటుంది (కో. 31).

ఫైజు: చేపజంపు. తల చాలా లావు. తెలుపురంగులో ఉంటుంది. తోక వెడల్పుగా ఉంటుంది (రా. 21).

ఫ్లోట్: వలకు రెండువైపులా కట్టిన రబ్బరు ఫ్లోట్స్.

ఇవి వల తేలేటందుకుపయోగపడతాయి (తె. 6).

ఫౌజు: వాలగమాదిరిగా ఉంటుంది. ఒక జానెడు పొడుగు చేప. తెల్లరంగులో ఉంటుంది. తోక సన్నగా ఉంటుంది (రా. 21).

ఫాల్గుణం: ఫాల్గుణమాసం. ఈ మాసంలో నీటి అడుగున వేడిఎక్కువై చేపలు నీటిపైన తిరుగుతుంటాయి. అందువల్ల అన్నిరకాల చేపలూ, ఎక్కువగా దొరుకుతాయి (తె. 29).

బ

బకింగ్‌హామ్‌కాలువ: కృష్ణానదినుంచి తీసిన ఒక కాలువపేరు. ఈ కాలువలో పడవలపై రవాణా సాగించేవారు.

బకెట్: (ఇం. బకెట్) బొక్కె. చేపలను శుభ్రపరచడానికిగాను నీళ్ళునింపుకునే పాత్ర (తె. 37).

బక్కనూలు: తాళ్ళు పేనడానికుపయోగించే నూలు (కో. 22).

బక్కిజెల్ల: జానెడుపొడవుండి నోరు చిన్నదిగాను, మూడుముళ్ళు కలిగిఉండే జెల్లజాతిచేప. ఎర్రనీటిలో ఉంటుంది. ఆకుపచ్చ రంగులో ఉంటుంది (కో. 14, 30).

బక్కిదొండేవ: మూరెడుపొడుగు, కొంచెం వెడల్పు ఉండే పచ్చరంగుచేప. పొల్సుంటుంది. రెండు రెక్కలు, పొట్టితోకఉంటాయి. దీనిమాంసం రుచిగా ఉంటుంది. వెన్నుపైన ఒక ముల్లు, బొడ్డుకు ఒక ముల్లు ఉంటాయి. రాతిచేప (కో. 45).

బక్కిసేవరి: ఒకరకం చేప (కో. 39).

బగతాలు: చేపలుపట్టే జాతి (కో. 41).

బగ్గిలిటేకు: ఉ. బగ్గిలిటేకి: 1½ గజాల పొడవు, 1½ గజాల వెడల్పుఉండి, చుక్కలుకలిగిఉంటుంది: తోకచివర రెండు ముళ్ళుంటాయి. టేకిజాతి చేప (కో. 45).

బగ్గిసుదుం: సుదుంరకం చేపలలో పెద్దచేప. పచ్చగా సుమారు మూరెడుపొడవుంటుంది. మూతి వెడల్పుగా ఉంటుంది. మూడు పళ్ళుంటాయి. వెన్నుమీద ఒక ముల్లుంటుంది (కో. 45).

బంక: ఒకరకం మన్ను. ఎండుచేపలను కుండలో పోసి గాలి, చీమలు లోపలకు చొరకుండా మూత పెట్టి, దానిచుట్టూ బంకమట్టిపూస్తారు (తె. 21) 2. చేపశరీరంమీద పొలుసులు లేనప్పుడు ఉండే జిగట (తె. 34, 40).

బంకచుక్క: తెల్లగా, గుండ్రంగాఉండే ఒకరకంచేప (కో. 9).

బంకజెల్ల: చూ. జెల్ల: మూరెడుపొడుగున తెల్లగా ఉండే జెల్లజాతిచేప (కో. 6, 30).

బంకనాచు: ఉ. బంకనాసు: ఒకరకం నాచుమొక్క (కో. 33).

బంకమోసు: తెల్లగాఉండి, పొలుసు ఎక్కువకలిగిన యీ చేప సన్నగాఉంటుంది. దీని శరీరం బంక బంకగాఉంటుంది (కో. 29).

బంకరొడ్డు: సుమారు అడుగుపొడవు, ఆరు అంగుళాల వెడల్పుఉండి, ఎర్రగాఉండేచేప. మూతి వెడల్పుగా, తల పెద్దగాఉంటుంది. మీసాలుంటాయి. నాలుగు వేళ్ళవెడల్పున ఈకె, పొలుసుకలిగిఉంటుంది. సన్నని తోక ఉంటుంది (తె. 16).

బంకచందవ: ఉ. బంకసందువా, బంకసందవ: చందవ జాతిచేప. బంక ఎక్కువగా ఉంటుంది. పట్టుకుంటే జారిపోతుంది (కో. 33, 36).

బంగరపుగుల్ల: రూ. బంగరంగుల్ల: కింది భాగం సన్నగా, పైభాగం వెడల్పుగాఉండి, శంకు ఆకారంలో నల్లగాఉండే చిన్నరకం సముద్రంగుల్ల, శరీరంపైన అక్కడక్కడ తెలుపు, పసుపురంగు గీతలుంటాయి. లోపల పురుగుంటుంది (కో. 12; 16; రా. 1).

బంగరంగుల్ల: రూ. చూ. బంగరపుగుల్ల (కో. 54).

బంగారమ్మజాతర: కొత్తపట్నం గ్రామదేవత, ప్రతి సంక్రాంతికి జాతరచేసి ఏటలు కోస్తారు (కో. 12).

బంగారుజెల్ల: చూ. జెల్ల: జెల్లజాతికిచెందిన చేప. బంగారుజెల్ల, పాలెపుజెల్ల, ఎరగండ్లలలో నూనె ఎక్కువగా ఉంటుంది. ఈ నూనె వంటకు పనికి వస్తుంది. క్షయరోగనివారిణి. మంచి రుచి. తెలుపు రంగు (కో. 20).

బంగారుతల్లి: ఒక దేవత. కొత్తమాస వెళ్ళిపోయిన 5 రోజుల తర్వాత ఈమెను కొలుస్తారు (కో. 49).

బంగారుతిగె: జొంకాక్‌నుంచి తీసుకురాబడ్డ చేప. సంవత్సరానికి 2-3 సార్లు గుడ్లు పెడుతుంది. గుడ్లు పెట్టిన 2-3 గంటలలోనే గుడ్లు పిల్లలు అవుతాయి (తె 6).

బంగాలసంచి: ఎండుచేపలను నిలువచేయడానికుపయోగించే జనపనార సంచి (తె. 9).

బజనిక: ఉ. బజినికి: నీళ్ళలోఉండే రాళ్ళపైన ఆకుపచ్చ రంగులో చెట్టు ఆకారంలో పుడతాయి. వైద్యానికి ఉపయోగిస్తారు (కో. 47, 54).

బజంకట్టు: లంగరులో లంగరుకర్రకు, లంగరుకర్ర మొదలునుంచి పంగలుగా వచ్చిన చిన్నకర్రను కలిపి కొబ్బరినారతాడుతో వేయబడిన ముడి (కో. 39).

బటమేకలు: చేపలు తినేపక్షి. రెక్కలు నలుపు రంగులో ఉంటాయి. తల పొడవుగా, కాళ్ళు ఎత్తుగా ఉంటాయి (తె. 1).

బటారి: రూ. చూ. బొటారి (రా. 6).

బటావల: రూ. చూ. బొటారి (రా. 4).

బటువు: బుట్టమూతికి పైన గట్టిగా తాకేకు లేచిపోకుండా ఉపబలకంగా వేసిన తాటాకునార (కో. 2).

బట్ట[1]: చేపలను పట్టుకోవడంకోసం నీటిప్రవాహానికి అడ్డంగా కట్టేగుడ్డ. ఇద్దరు మనుష్యులు మోకాలిలోతు నీటిలోదిగి బట్టను రెండువైపుల రెండు చివరలు పట్టుకుంటారు. నీటిని చప్పుడుచేస్తే చేపలు బట్టలోనికి వస్తాయి. అప్పుడా బట్టను పైకెత్తి చేపలను తీసుకుంటారు (తె. 24).

బట్ట[2]: వల అల్లికలో కొన్ని కన్నులుండే అంతర్భాగానికి చిహ్నం (తె. 9, 14, 28). అన్కాలలో ముప్పై పెచ్చులు చుట్టిన తరువాత ఉండేచుట్టు (తె. 12).

బట్టచుట్టు: ఉ. బట్టబ్బుట్టు: ఎద్దర్నాల, సన్నపువల, దొడ్డాల, అర్నాలలో ముప్పైపెచ్చుల చుట్టు తరువాత ఉన్న చుట్టు. చుట్టలో ఐదు బట్టలుంటాయి (తె. 14, 16).

బట్టనెత్తలి: చూ. నెత్తలి: నెత్తళ్ళజాతిచేప. లావుగా ఉంటుంది. తెలుపురంగు పొలుసు ఎక్కువ (కో. 45).

బట్టబేగు: ఎరలు చుట్టిపెట్టబడే పరికరం (తె. 11).

బట్టమాల: విసురొలలో ఇదొక భాగం. ఇందులో పెచ్చులుండవు (తె. 1; రా. 31).

బట్టమాస్క: అర్నాలలో ముప్పై పెచ్చులు తరువాత చుట్టు (తె. 16).

బట్టలమాల్లు: గుండొలలో పదిహేను బెచ్చులు తరువాతి చుట్టు (తె. 10).

బట్వాడా: వారానికొకసారి తమకు పెట్టుబడి పెట్టిన వారికి చేపలు పంపడం. చేపలు ఎగుమతిచేయడం (కో. 43).

బడికర్ర: తెప్పలో మొక్కపుల్లకు ఆధారంగా తాళ్ళతో కట్టబడి ఉన్నటువంటికర్ర. ఇది లేకపోతే మొక్కపుల్ల నిలువదు. మొక్కపుల్ల లేకపోతే తండుకర్ర నిలువదు. తండుకర్ర లేకపోతే తెప్ప నడువదు. (కో. 10, 12, 14).

బడిమట్ట: రూ. బదేమట్ట; గోధుమరంగుచేప. నోరు పెద్దది. పొలుసుంటుంది. పళ్ళు పొడపాములాగా ఉంటాయి (కో. 44).

బడుగొడుగు: 'జనుపొల' కంటిపెట్టుకునిఉండే తాడు బడుతాడు. దాని నంటిపెట్టుకుని ఉండేది బడుగొడుగు (కో. 25).

బడుతాడు: ఉ. బడితాడు, బడుదాడు, బడ్డుతాడు, బడ్డుదాడు; పర్యా. కంగుతాడు: వలకు కట్టేతాడు. ఇది వలకుపైన, కింద ఉంటుంది. కొన్నిటికి ఒకవైపున ఉంటాయి. జనుపొల, పెద్దొల, జరుగొల, తేలువల మొదలయిన వలలలో ఉంటుంది. పెద్దొలలో ఈ తాడును ఇద్దరు మనుష్యులు అటూ ఇటూ పట్టుకుని చేపలను వేటాడుతారు (కో. 45, 53; తె. 41, 42).

బడుతాడు తిప్పడు: బడుతాడును పేనేటందుకు పెద్ద తిప్పడం వాడుతారు. చిన్న తిప్పడంతో తయారు కాదు. లావుపాటి తాడు వేయాలంటే దారం వడికే తిప్పడం పనికిరాదు. బడుదారం వడికే తిప్పడం పెద్దది. అందుకే దీనిని బడుతాడు తిప్పడం అంటారు (కో. 53).

బడేమట్ట: ఉ. బదేమట్టి; బడిమట్ట. గోధుమరంగుచేప. నోరు పెద్దది. పొలుసుంటుంది. పళ్ళు పొడపాములాగా ఉంటాయి (కో. 38, 46, 47). జ. రూ: నాచు—, పెద్ద—.

బడ్డీబల్ల: పడవమధ్య అడుగున వేసుకునే చెక్కబల్ల. దీనిపై వలలు, బట్టలు పెట్టుకుంటారు (కో. 47).

బడ్డుకణువులు: పర్యా. చూ. బడ్డుకొమ్ములు: కొండొలకు రెండువైపులా చివరలఉన్న లావుపాటి కొయ్యలు. వీటి రెంటినిపట్టి ఇద్దరు మనుష్యులు వలను ఏట్లోకిలాగి చేపలుపడతారు (కో. 34).

బడ్డుకొమ్ములు: పర్యా. బడ్డుకణువులు: కొంటొలకు రెండువైపులా చివరలఉన్న లావుపాటి కొయ్యలు. వీటి రెంటినిపట్టి ఇద్దరు మనుష్యులు వలను ఏట్లోకి లాగి చేపలు పడతారు (కో. 50).

బడ్డులి: మొద్దుగా ఉండే ఉలి. పడవనిర్మాణంలో వాడుతారు (తె. 41).

బంటాకూలీ: సరుకు రవాణాలో పాల్గొనే కూలీ (కో. 32).

బంటావాళ్లు: ఓడసరుకు ఎగుమతి చేసేవారు (కో. 38).

బంట్రోతు: కులంలో వారిని పిలుచుకొని వచ్చేవాడు (కో. 23).

బండ: 1. చేపలు రంధ్రాలుచేసి గుడ్లుపెట్టడానికి అనువైన మారుపుబండ. 1. చేపలను ఎండబెట్టడానికి అనువైనరాయి (కో. 34; తె. 24, 27, 29, 37).

బండకత్తి: పెద్దకత్తి (కో. 33).

బండకు అరబోయు: చేపలను బండమీద ఎండ బోయడం (రా. 33).

బండకుంట: చేపలుదొరికే ప్రదేశం (తె. 30).

బండమార్కు: రమారమి అరంగుళాల పొడవున అరంగుళం వెడల్పున ముల్లెకురుచగ ఉంటుంది. పొలుసు చిన్నది. వెడల్పుతోక ఉంటుంది (తె. 24).

బండజెల్ల: చూ. జెల్ల: ఇదొకరకం చేప. వీటిని చేతి తాడు గాలానికి ఎరలుగా గుచ్చుతారు (కో. 20, 33; తె. 41).

బండన అరవేయు: పర్యా. బండనేయు: వలను నీటిలోనుంచి తీసుకురాగానే అది చీకిపోకుండా ఉండేందుకు ఎండలో బండమీద అరవేయడం (రా. 28).

బండనవేయు: పర్యా. చూ. బండన అరవేయు: వలను నీటిలోనుంచి తీసుకురాగానే అది చీకిపోకుండా ఉండేందుకు ఎండలో బండమీద అరవేయడం (కో. 43).

బండపాకుడుగాడు: రూ. బండపావురుగాళ్ళు: పరక జాతి చేప. నల్లగా కడుపుమీది పొలుసు తెల్లగా ఉంటుంది. మూతి వెడల్పుగా ఉంటుంది (తె. 14).

బండపార: చూ. పార: పారజాతిచేప. గండికివలె ఉంటుంది. తెలుపురంగులో ఉంటుంది (కో. 26).

బండపావురుగాళ్ళు: రూ. చూ. బండపాకుడుగాడు (తె. 23).

బండమూతి గణుము: ఉ. బండమూతి గనుము: సాధారణంగా వలకు గాలానికు చిక్కని చేప. దాదాపు 10 అడుగులదాకా పెరిగే ఈ చేప లేత నీలిరంగులో ఉంటుంది. మూతి పొట్టిగా, బండగా, వెడల్పుగా ఉంటుంది. మూడు రెక్కలుంటాయి. తోక చిన్నది. పొలుసుండదు. మాంసం గట్టి. ఇది గడుసుచేప. దీనిని చంపిన గర్రగణుము, బొల్లి గణుము భయంతో ఒడ్డువైపుకు పోతాయి (కో. 39, 45).

బండవాకురు: పర్యా. మైలచేపలు: సుమారు నాలుగు అంగుళాల పొడవున, ఒక అంగుళం వెడల్పున సన్నగా ఉండే నలుపురంగు చేప. మూతికింది వైపుకు ఉంటుంది. పొలుసు చిన్నది. కొడిపెల నమూనాలో ఉంటుంది చేప. తోక కత్తెరతోక. బండలు నాకుతుంది అంటారు (తె. 13, 23).

బండి: పర్యా. చూ. రాటి: ఇది రాట్నంవలె గుండ్రంగా ఉండి మూడేసి వెదురుబద్దలు యీ విధంగా రెండు వైపుల కట్టబడి ఉంటాయి. ఆరెంటిని కలుపుతూ మధ్య ఒక కర్ర తగిలించి ఉంచుతారు. వెదురు బద్దల చివరలకు నులకతాళ్ళు యీ వైపునుంచి ఆ వైపుకు కడతారు. దీనిమీద నూలు చిలపలను చుట్టి ఎన్నిపోగులు కావాలనుకుంటే అన్నిపోగులు చివరను పుచ్చుకొని చేతికి కట్టుకుంటారు. దీనినే రాటి అనికూడా అంటారు (కో. 9, 28, 38).

బండిగులివింద: రూ. బండిగులిబింద; పర్యా. రాయిగులివింద చేప. సముద్రంలో ఉండే రాతిచేప. రుచిగలచేప. అరగజం పొడవుండి, పొట్టిమూతి, పొడుగు తోక కలిగి ఉంటాయి. పొలుసుంటుంది. రొయ్యలను, చిన్నచేపలను తింటుంది. వీపు రెక్కలు రెండు విడిగా ఉంటాయి. తోక రెక్కలు చీలి 'V' ఆకారంలో ఉంటుంది. గెడ్డంకింద రెండు మీసాలు, పసుపుపచ్చరంగులో ఉండి రొయ్యలను, చిన్న చేపలను పట్టడానికుపయోగిస్తాయి. శరీరం కిందిభాగం బంగారురంగులో ఉండి, శరీరంపై ఒక చివరనుంచి మరొకచివరిదాకా పచ్చని చారలుంటాయి. దీని వీపురెక్కలపైన తోకరెక్కలపైన నాల్గుచారలు శరీరంపై పసుపుపచ్చ చారలుంటాయి. వడ్డివల, ఇరగొల, పెద్దవలలతో పడతారు. ఉప్పాడ, గోపాల్‌పూర్, పూడిమడక, భీమునిపట్నం మొద లయినచోట్ల దొరుకుతాయి (కో.39) (చూ.చి. 135).

బండిబల్ల: పడవతట్టుచెక్క. ముందువెనుక భాగాలలో మనుష్యులు నిల్చోడానికి అమర్చుతారు. దీని కింది భాగం గూడుగాఉంటుంది (కో. 47).

బండిమార్పు: చూ. మార్పు: మార్పుజాతిచేప. ఇది కుడుతుంది. విషం పైకి ఎక్కదు (కో. 22).

బతకమ్మపండుగ: ఉ. బతకన్నడుగ; పర్యా. చద్దుల పండుగ, చద్దులు: గౌరిదేవినిగురించి ఈ పండుగ చేస్తారు. భాద్రపద అమావాస్యకు మూన్నాళ్ళు ముందు ఈ పండుగ మొదలుపెడతారు. సాయంత్రం నాల్గు గంటలకు ఆడవాళ్ళు పెద్దపెద్ద పళ్ళెరాలలో తంగేడిపూలుపెట్టుకుని గుడికివెళ్ళి, పళ్ళెరాలు కింద బెట్టి, వాటిచుట్టూ చప్పట్లుచరుస్తూ పాటలుపాడుతూ తిరుగుతారు. ఈవిధంగా ఆశ్వయుజ శుద్ధషష్ఠిదాకా (తొమ్మిదిరోజులు) ఆడిపాడి పదోరోజున విశ్రాంతి తీసుకుని పదకొండో రోజున తిరిగి ఆడిపాడి ఒక గంటకూర్చొని సత్తుపిండి ఒకరికొకరు ఇచ్చుకుని

పూలను నీళ్ళగలిపి ఇళ్ళకు తిరిగివస్తారు (తె. 15, 22, 23, 25-29).

బత్త: పర్యా. చూ. బొక్క: వలమధ్యలోని చినుగు (కో. 11, 16).

బత్తెం: దేవతలకు చెల్లించే మొక్కుబడి (రా. 36).

బదిలి: సముద్రంలో రాయికిరాయికి మధ్యఉండే ఖాళీ ప్రదేశం (కో. 39).

బద్ద: పర్యా. ఎల్ల: వలకన్నుల పరిమాణం నిర్ణయించడానికి ఉపయోగించే వెదురుకొయ్య. ఇది చిన్నగా, పొడవుగాఉండి ఒక చివరపలకగానూ, రెండోచివర మొనదేలిఉంటుంది. కొన్ని రెండువైపులా మొనదేలి ఉంటాయి (కో. 4, 9, 16, 20, 23, 24, 28, 41; తె. 2-12, 15, 19-30, 32, 34, 35, 39).

బద్దకవల: చూ. కవల: కవ్వళ్ళజాతి చేప. వేలెడు పొడవున పచ్చగా, వెడల్పుగాఉండే చేప. తోక పొట్టిగాఉంటుంది. వెన్నునఒకముల్లు, పక్కల వీపునకలిసి మూడు రెక్కలుంటాయి. మాంసం మెత్తగా, రుచిగాఉంటుంది (కో. 45).

బద్దగాలం: ఒకరకం గాలం (తె. 8).

బద్దగులివింద: మూడు అడుగుల పొడవుంటుంది. ఎర్రగాఉంటుంది. మూడురెక్కలుంటాయి. పొలుసు చాలా పెద్దదిగా ఉంటుంది. నోరు పెద్దదిగా, కొంచెం పొడవుగా ఉంటుంది (కో. 39, 45).

బద్దతాడు: బురుపొలపైనఉన్న బద్దకు, వలకు కలిపి బిగించినతాడు (తె. 21).

బద్దనాచు: ఉ. బద్దనాసు; నీటిలోమొలిచే ఒకరకం నాచుమొక్క (కో. 36; తె. 40).

బద్దలతడిక: గట్టి వెదురుబద్దలతో నావ మధ్యభాగంలో కూర్చోవడానికి వీలుగా బల్లలాగ ఏర్పాటుచేసిన తడిక (కో. 35).

బద్ది: తాడును, గాలానికి కట్టినచోటు. బల్లపరుపుగా ఉంటుందిచోటు (కో. 45; తె. 24).

బద్దిఉలుస: శరీరం నలుపు, కిందిభాగం తెలుపుకలిగి అంగుళంపొడవున, పావుఅంగుళం వెడల్పునఉండే చేప. చిన్నమూతి, చీలికలుగాఉన్న తోక ఉంటాయి (తె. 13).

బద్దిపట్టు: ఐదుపోగుల నూలు ఒకతాడుగా పేనడానికి ఐదుపోగులను తీసుకుని చేతికి గుండ్రంగా చుట్టుకోవడం (కో. 21).

బద్దింపు: వలను గట్టిగా, బద్దింపుగా తొక్కడం (రా. 36).

బనుకర్ర: తెప్పలను తయారుచేయడానికి వాడే కర్ర. బూడిదపర్ణంలో ఉంటుంది. త్వరగా పగలదు. పుచ్చిపోదు. చాల తేలిక. మిగతా కొయ్యలకంటె ధర తక్కువ. పడవలను ఈ కొయ్యతోచేస్తారు (కో. 14).

బన్నం: రంగు; సున్నం (రా. 29).

బన్నావ: రూ. బొన్నావ: మూరెడుపైన పొడుగుంటుంది. రంగు ఆకుపచ్చగా ఉంటుంది. మూడురెక్కలుంటాయి. పొలుసుండదు (కో. 45, 49; రా. 9).

బంతి: పర్యా. చూ. ఎనతాడు: విసురువల చేతాడుకు, చిక్కం (రింగు)కు కలిపికట్టిన నూరెడుతాడు. వల ఎక్కువ వెడల్పుకాకుండా ఈ నూలుతాడు చేస్తుంది. ఇది వలగుంజేతాడు. దీన్ని మీదకులాగి తాటిని చేతికిచుట్టుకుని వలను నీళ్ళలోకి విసురుతారు. అపుడు వల పరుచుకుంటుంది. ఎనతాడులాగితే వలకు ఎనవస్తుంది. ఎన అంటే మడత. అపుడు నీళ్ళలోని చేపలు ఈ యెనలో చిక్కుకుంటాయి (కో. 7, 19; తె. 31, 35; రా. 31).

బంద: ఇసుకదిబ్బల మధ్యఉన్న గొయ్యి (కో. 53).

బందపుట్లు: తెడ్డుకొయ్యకు, అడుగున వెడల్పుగా ఉండే రేకుకువేసిన కట్లు (కో. 37).

బందము: వాగుకుమధ్య గట్టువేసినపుడు ప్రవాహం నిలిచి ఏర్పడే ప్రదేశం (తె. 5).

బందరుచెక్క: ఇదొకరకం చెక్క. వలలకు రంగు వేయడానికి వాడుతారు. దీనినితెచ్చి నీటిలో నానబెట్టి, కాచి, ఆ రంగులో వలలనుముంచి తొగరు పెడతారు (కో. 31).

బందారుజెల్ల: చూ. జెల్ల: జెల్లజాతిచేప. ఎరుపురంగు. తల పెద్దది. తోక సన్నం (కో. 50).

బందావ: పెద్దపిట్ట. తల నలుపు (కో. 50, 54).

బంపు: పర్యా. చూ. పొలుసు: చేప శరీరంమీద తెల్లగా నిగనిగలాడుతూ బిళ్ళలుబిళ్ళలుగాఉండే పొట్టు. పట్టుకుంటే ఊడివస్తుంది. దీన్ని ఎరువుగావాడుతారు (రా. 20).

బయిరు: ఒకరకం తెల్లచేప (కో. 19).

బరపు<బర్ఫ్: మంచుగడ్డ. చేపలు నిల్వచేయడానికుపయోగిస్తారు (తె. 2, 5, 6).

బరపులోవేయు: మంచులో చేపలను నిల్వచేయు (తె. 12, 32).

బరమా: ఉ. బరమ, బర్మ; పర్యా. గిలిమీలు, తొరపడం. పడవచెక్కలకు రంధ్రాలువేసే సాధనం. పైభాగంలో పట్టుకునేందుకు కొయ్యఉంటుంది. దానికి ఇనుపఊచ ఉంటుంది. ఆ ఊచ కిందిభాగంలో మెలికలుతిరిగిన భాగం. 'చుట్టు' ఉంటుంది. ఆ చుట్టు

కింద 'మొన' ఉంటుంది. చెక్కమీదపెట్టి తిప్పితే రంధ్రం ఏర్పడుతుంది (కో. 45, 54).

బరంరెంటు: సరుకు నీటిఒడ్డున రెండు-మూడు నెల లుంచితే సరుకు యజమానులు ప్రభుత్వానికిచెల్లించే రుసుం (కో. 13).

బరాబరి: సమానం (తె. 15, 23).

బరాసుతాడు: ఉ. బరాత్తాడు, బరాస్తాడు; 1. తెర చాప స్తంభం పడిపోకుండా పడవటాపుకు, స్తంభానికి కలిపికట్టిన కొబ్బరితాడు (కో. 13) 2. తెరచాప పైవైపు కట్టినతాడు (కో. 5).

బరిక: రూ. బరిగె: తవుడుండకు గుచ్చబడే కర్ర ముక్క (తె. 23).

బరికట్టు: తిరిలోపూడిగుండు తరువాతికట్టు (కో. 40).

బరికె: కర్ర. నీటిపైకివచ్చే చేపలను ఈ కర్రతో కొట్టి చంపి పట్టుకుంటారు (తె. 15, 18, 23).

బరిగె: ఉ. బరిగ: చిన్న కర్రపుల్ల. వలలలోను, చేపల గాలాలలోను, వేటలోను ఉపయోగపడుతుంది (తె. 15, 16, 23).

బరిగెదారం: బరిగె గాలానికికట్టిన పొడుగైన తాడు (తె. 5).

బరిగెలు: ఉ. బరిగెల్: ఒకరకం గాలం. సన్నటి పొడుగుకర్రకు తాడుకట్టి, ఆ తాటిని గాలానికి కడ తారు. కప్పను ఎరగాగుచ్చి వాగుల్లోనూ, చెరువు ల్లోనూ దీనితో చేపలుపడతారు. ఒక ఆయిల్కట్టె చివర తాడుగట్టి, తాడుచివరలో గాలం కడతారు. ఈ రకం గాలాలు మనిషికి 50 నుంచి 60 దాకా ఉంటాయి (తె. 12).

బరిచాప: తూర్పు దిశనుంచి చాపకు తగిలేగాలి (కో. 38).

బరుగు: చేపలను పట్టుకొనడంకోసం ఉపయోగించే ఒకరకం గాలం (తె. 5).

బరువురాయి: చేతితాడు గాలానికి బరువుకోసం కట్టిన రాయి (తె. 41).

బర్ర: 1. 'తట్టాల' ఉపయోగించేటప్పుడు చేపలను తోలే వెదురుకర్ర (రా. 7). 2. తట్టాలలో చేపలు పోయేటందుకు అనువుగా వెడల్పుచేయడానికి గుండుకు అడ్డంగా అమర్చే వెదురుకర్ర (రా. 27). 3. వల అల్లే మాలగకట్టె. దీనికి వలను మొదట అల్లుతారు (రా. 25).

బర్రకట్టు: లంగరుకర్రకు చిన్నకర్రను పంగలి ఏర్పడేటట్లుగా ఆనించి, పదోనెంబరు నూలుతాడుతో మొదలులో వేయబడిన కట్టు (కో. 39).

బర్రకీలి: రూ. చూ. బొర్రకీలి (కో. 46, 53).

బర్రింకాకు: ఒకరకం చేప (కో. 33).

బర్రింతలు: పరిగజాతి చేపలు (కో. 29).

బర్గు: దాదాపు మూడంగుళాల పొడవున, ఒకంగుళం వెడల్పున పండిన నారింజ రంగులోఉండే చేప. మూతి కురచగ ఉంటుంది. తోక కత్తెరలాగా ఉంటుంది. పొలుసు చిన్నది (తె. 12).

బర్రె: సింగితానికి నోటిదగ్గర పెట్టేకర్ర. దీన్ని పెడితే నోరు తెరచుకొన్నట్లుగా ఉంటుంది. చేపలువచ్చి జారబడతాయి (రా. 32).

బర్రెకమాన్: సింగితంముందు భాగంలో అడ్డంగా వంచబడి కట్టినకర్ర. దీనివల్ల సింగితం నోటిభాగం తెరుచుకున్నట్లు ఉంటుంది. ఇది వెదురుకర్ర. తాళ్ళతో దీన్ని సింగితానికి కడతారు (రా. 32).

బర్రెఎముకలు: చేప పక్కఎముకలు (రా. 28).

బర్రెంక: ఒకరకం చేప (కో. 4).

బర్రెమలుగు: చూ. మలుగు: ఒకరకం చేప. దీని మూతి పాముమూతిలాగ ఉంటుంది. రెక్కలు చిన్నవి (తె. 14).

బర్రెముల్లు: పర్యా. చూ. అన్నత్తిముల్లు: చేప వెన్ను మీదఉండే పొడుగు గీత లేక చార (రా. 33).

బలపముబిళ్ళ: కదురుకు అడుగున వడికోసం కట్టిన బిళ్ళ. బలపంరాయితో చేయబడిన బిళ్ళ (తె. 21).

బలపమురాయి: ఇదొకరకం రాయి. దీనితో కదురు బిళ్ళను చేస్తారు (తె. 34).

బలం: గాలంతాడు అనబడే గాలానికి బరువుకోసం కట్టిన ఇనుపగుళ్ళు లేక రిమ్మలు (కో. 45).

బలుపు: బలంగా ఉండడం (కో. 45).

బలువురాయి: కొయ్య లంగరుకు బరువుకోసం కట్టే రాయి (కో. 31).

బలుసులమ్మ: గ్రామదేవత (కో. 27).

బల్ల: 1. వలను నేయడానికి బల్లఉంటుంది. ఇది వల కన్ను రీతినిబట్టి, పరిమాణాన్నిబట్టి చిన్నదిగనో, పెద్దదిగనోఉంటుంది. వెదురుతో చేయబడిఉంటుంది. (కో. 7, 10, 11, 52) 2. వారతెడ్డు కిందిభాగం. వెడల్పుగాఉండి నీటిని తోయడానికి ఉపయోగపడు తుంది (కో. 27) 3. దొబ్బుతొలకువేసిన కొయ్య బల్ల (కో. 38) 4. తోపెలలో అడ్డంగావేసిన వలకట్టె (తె. 6).

బల్లకచ్చెలి: చూ. కచ్చిలి: మూడంగుళాలనుంచి అడుగుదాకా బల్లపరుపుగా పెరిగే కచ్చిలిజాతి చేప. తెలుపురంగులో ఉంటుంది (కో. 6, 7).

బల్లకట్టు: ఉ. బల్లకట్టె: తోపెల పైకర్ర, అడుగు కర్ర కలిపినచోట వేయబడిన ముడి (తె. 5, 6, 9, 14, 30, 32) (చూ. చి. 88).

బల్లకట్టుతాడు: బల్లకట్టును ఆపడానికి ఒడ్డున కట్టే తాడు (కో. 31).

బల్లకదిరి: రూ. బల్లకదురు; పర్యా. కోలాకదురు: నలుపురంగులో సుమారు రెండుమూరల పొడవు దాకా పెరిగే కదిరిజాతి చేప. పొట్టభాగం తెల్లగా ఉండే దీనికి పొలుసుంటుంది (కో. 38, 44).

బల్లకదురు: రూ. చూ. బల్లకదిరి (కో. 45).

బల్లగొరస: చూ. గొరస: గొరసజాతిచేప. వెడల్పు ముఖం (కో. 38).

బల్లచెక్క: తాటితెప్పలో కూర్చోవడానికి, సరుకులు పెట్టుకోవడానికి అమర్చబడిన చెక్కలు (కో. 47; తె. 36).

బల్లతాడు: మాలుగుకి కర్రకు కట్టినతాడు. వలలు అల్లేది (కో. 53).

బల్లనెత్తలి: చూ. నెత్తలి: నెత్తళ్ళ జాతిచేప. పొలుసు చిన్నది. తెలుపు చేప. గుండ్రంగా ఉండి మూతి బల్లపరుపుగా ఉంటుంది. మూడురెక్కలు, వెన్నున ఒక ముల్లు ఉంటాయి. నోరు వెడల్పు. తోక, మూతి పొట్టి. పళ్ళుండవు. మాంసం మెత్తన (కో. 44, 45).

బల్లపడినెత్తలి: చూ. నెత్తలి: నెత్తళ్ళజాతి చేపలలో ఒకరకం (కో. 46).

బల్లమొరవ: చూ. మొరవ: జానెడుపొడవున ఉండే ఈ చేప నల్లగా పొట్టిగాఉంటుంది. పక్కలు తెలుపు. దీనికి మూడురెక్కలు ఉంటాయి. వెన్నుమీద ఒక ముల్లుంటుంది. దీనిమూతి సన్నం. మాంసం మెత్తన. పొల్సుండదు. తోలుంటుంది. చిన్న తోక (కో. 39, 44–46, 50).

బల్లమోపు: కర్రను బల్లను కదలకుండా చెండుతో కట్టినకట్టు, బల్లకు బెజ్జాలుంటాయి (కో. 38).

బల్లలదిమ్మ: చుక్కానినితిప్పే మనిషి నిల్చోడానికి వీలుగా అమర్చిన దిమ్మ (కో. 19).

బల్లవంజరం: ఉ. బల్లొంజరం, బల్లొంజిరం; చూ. వంజరం: బారెడు పొడుగుంటుంది. లేత నీలం రంగులో ఉంటుంది. 3 రెక్కలూ, చిన్న పొలుసూ, పొట్టితోక ఉంటాయి. మాంసం మెత్తన (కో. 38, 39, 45, 46, 49).

బల్లవంజరంగాలం: ఉ. బల్లొంజిర గేలం; చూ. గాలం: బల్లవంజరం చేపలుపట్టే గాలం. దీనినే తొమ్మిదోనెంబరు గాలం అంటారు (కో. 39, 45).

బల్జీలు: చేపలు పట్టేవారు (కో. 38).

బల్సురెక్క: చేప తోకకిందఉండే రెక్క (కో. 16).

బళ్ళమ్మ: సున్నంపూడిలో అగ్నికుల క్షత్రియులు పూజించే గ్రామదేవత (కో. 25).

బళ్ళారిమోసు: చూ. మోసు: ఒకరకం మోసుజాతి చేప (కో. 38).

బవదాంపార: చూ. పార: పారజాతిచేప. బేతెడు పొడుగుంటుంది. గోధుమరంగులో ఉంటుంది. మాంసం మెత్తన. పత్తెకారి. పొల్సుండదు. తోక గరుకు. సన్న తోక. పొట్టిమూతి. జనవరినెలలో దొరుకుతుంది. జత రూ. 7–00 ల దాకా ఉంటుంది (కో. 45, 46).

బవిరి: ఒకరకం తెల్లరంగుచేప. వెన్నుమీద మూడు ముళ్ళుంటాయి (కో. 45–47).

బసన్నగుండు: ఒకరకం వల (తె. 6).

బసవకచ్చాడి: వెడల్పుగాఉండే ఒకరకం నల్లటిచేప. శరీరంమీద మచ్చలుంటాయి. పొలుసు తెలుపు (కో. 12).

బస్తాలు: జనపనారగోతాలు. ఎండుచేపలను బస్తాలలో నిలువ చేస్తారు (కో. 18).

బాక: వలలో తెగిన భాగం (కో. 45),

బాకర్ర: చుక్కాని బుర్రకు తగిలించే కర్ర. దీన్ని పట్టి తిప్పితే చుక్కాని చట్టం కదిలి పడవ ఏ దిశకు పోవాలనుకుంటే ఆ దిశకు మారుతుంది (కో. 5).

బాకురంపం: ఒక మనిషి పట్టుకొని కోయడానికి వీలుగా ఒకవైపు మాత్రం పిడి ఉండే రంపం. పట్టుకునే వైపు వెడల్పుగా, చివరివైపు సన్నగా ఉంటుంది (కో. 16).

బాగురుకప్ప: రూ. చూ. బావురుకప్ప (కో. 49).

బాట: పర్యా. చూ. కాలువకట్ట: పడవ లాగుతూ కాలువ గట్టుమీద కళాసులు నడిచేదారి (కో. 22).

బాటవ: ఇసుక ఎత్తునుంచి పల్లంగా ఉండడం (కో. 38).

బాటు(లు): ఉ. బాట్లు: తూకంలో ఉపయోగించడానికి ప్రభుత్వం నిర్ణయించిన తూనకపురాళ్ళు (తె. 10, 17, 18, 22–28).

బాడద: రూ. చూ. బాడిత (కో. 38).

బాడవ: పడవను వాడుకోవడానికి ఇచ్చే అద్దె (కో, 31).

బాడిసకర్ర: తెప్పల తయారీకి వాడే కొయ్య (కో. 9, 15).

బాడి: 1. చిక్కని బురద, 2. నాచు, 3. చేప ఆహారం

(కో. 18, 24; తె. 8; రా. 34).

బాడితి: రూ. బాడిత, బాడిది, బాడద, బాడివ, బాడిస: 1. చెక్కలను నరికే పనిముట్టు. దీనికి పట్టుకునేందుకు కొయ్య ఉంటుంది (కో. 14, 16, 37, 45); 2. బాడితిలోపైదున్నైన భాగం (కో. 24).

బాడితికర్ర: తెప్ప నిర్మాణానికి వాడే కొయ్య (కో. 38).

బాడితికామ: పట్టుకోవటానికి అనువుగా బాడితికి వేసిన కర్ర (కో. 37).

బాడితి బుర్ర: బాడితి పైభాగం. దీని బెజ్జంలో పట్టుకునే కర్రను కూర్చుతారు (కో. 36).

బాడితివాయ: బాడిత పదునుగల భాగం (కో. 37).

బాడిద: రూ. చూ. బాడితి (కో. 19).

బాడిది: రూ. చూ. బాడితి (కో. 22, 49).

బాడిపీత: పర్యా. చూ. మండపీత; చూ. పీత: ఐదు గోళ్ళు, రెండు పెద్దగిట్టలు, ఎనిమిది లేక పన్నెండు కాళ్ళు ఉండి సముద్రం ఒడ్డున ఇసుకలో కన్నాలు చేసుకొని నివసించే పెద్దరకం పీత. గుండ్రంగా సుమారు అరచేతి వెడల్పున ఉంటుంది. కాళ్ళునల్లగా ఉండి పాదాల దగ్గర మాత్రం ఎర్రగా ఉంటుంది. శరీరంమీద నల్లటి గట్టి డిప్ప ఉంటుంది. చుట్టూ వీపు మీద రంపానికి ఉన్నట్లు ముళ్ళుంటాయి. తినేందుకు రుచిగలది. కరుస్తుంది (కో. 15, 24).

బాడిస: రూ. చూ. బాడితి (కో. 15, 16, 23).

బాడుగ: పర్యా. కేవు, చార్జి: సరుకులను పడవలో తీసుకొని పోవడానికి వసూలు చేసే రుసుం. ఈ రుసుం సరుకు బరువును బట్టి ఉంటుంది.

బాణాకర్రలు: ఇవి మగపిట్టలు. రెక్కలు కొద్దిగా నలుపు. ముక్కు పొడవుగా ఉంటుంది. లోతునీటిలోని చేపలనైనా పడతాయి (కో. 47).

బాండువా: ముట్టుకావడం; బహిష్టుకావడం (కో. 38).

బాతు: చేపల తినేపక్షి (తె. 6).

బాదులు: గిడసాలకట్టే కర్రలు: వీటిని నీటిలో పాతి వీటికే వలను కడతారు (కో. 30).

బాలగుడ్డ: ఈడుపోల ముందుభాగం (రా. 35).

బానరొయ్య: చూ. రొయ్య; ఒక రకం రొయ్య (కో. 39).

బానా: చేపలను ఉంచుకునే బుట్ట (కో. 15).

బాన్స: తెప్పను నడపడానికుపయోగించే మూడు గజాల పొడుగు కర్ర (తె. 10).

బాపనగుంట: చేపలు దొరికే ప్రదేశం (తె. 33).

బాపనగెనుము: సాధారణంగా వలలకు, గాలాలకు చిక్కనిచేప. రెక్కలుండవు (కో. 32).

బాపనమ్మ: ఒక గ్రామదేవత. కోళ్ళు, మేకలు బలియిస్తారు (కో. 33, 39).

బాపనరొయ్య: ఒక అంగుళం పొడవు కల్గిఉండి చిన్న మీసాలు, చిన్న కాళ్ళు కలిగి ఉంటుంది. నల్లగా ఉండి కడుపుకింద చిన్న చార ఉంటుంది (కో. 51).

బాపనసొర్ర: చూ. సొర్ర: సొర్రజాతిలో తెల్లగా ఉండే చేప (కో. 12).

బాపనోడిబట్టుడు: పర్యా. అటుకులచందవ: చందవ జాతిచేప (కో. 50).

బాపు: రూ. బావు; పర్యా. బాపుకొయ్య: చుక్కాని పెద్దకొయ్య రంధ్రంలో అమర్చినకొయ్య. చుక్కాని దిశను మార్చడానికి ఉపయోగిస్తుంది (కో. 3, 16).

బాపుకొయ్య: పర్యా. చూ. బాపు: చుక్కాని పెద్ద కొయ్య రంధ్రంలో అమర్చినకొయ్య. చుక్కాని దిశను మార్చడానికి ఉపయోగిస్తుంది (కో. 3).

బామంచేప: ఉ. బాంచే, బాంసేప: సుమారు ఐదారు అంగుళాల పొడవున, ఒకటి రెండంగుళాల వెడల్పున ఉండే తెలుపురంగు చేప. మూతి పొడవు. కిందిపెదవి కొంచెం పైపెదవి మీదకువచ్చి ఉంటుంది. వెన్నుమీది రెక్క చిన్నది. తోక సన్నగా చీలి ఉంటుంది. పొలుసుంటుంది (తె. 13, 14, 16).

బామరొయ్య: పర్యా. చూ. కొమ్మురొయ్య: ఈ రొయ్యకు నోరు కన్పించదు. తోక ఉంటుంది కొద్ది తెలుపురంగు (కో. 49).

బాము: ఉ. బామ్; పసుపు పచ్చరంగులో పొడవుగా ఉండేచేప. కళ్ళు పక్కలలో ఉంటాయి. వెన్నుమీద, పొట్టకింద ముళ్ళుంటాయి. శరీరం మీద నల్లటి మచ్చలుంటాయి (తె. 14, 37, 39). జ. రూ. చెవుల—, తెల్ల—, దిండు—, నల్ల—, బిందు—, మదనాం—, మదలాం—, ములుగు—.

బాయిముచ్చి: రూ. చూ. బాయిముచ్చు (కో. 26).

బాయిముచ్చు: రూ. బాయిముచ్చి: ఇది పాములాగా ఉంటుంది. శరీరమంతా మచ్చలు, మచ్చలుగా ఉంటుంది (కో. 28).

బార: రెండుచేతుల పొడవుకొలత. దోనె పక్కభాగం (కో. 27).

బారకర్ర: వలను నేసేటప్పుడు ఉపయోగించే బార పొడవు కొలిచేకర్ర (కో. 53).

ారకవల: చూ. కవల: వీపు నలుపు, మిగిలిన శరీరం తెలుపుగా ఉండి కడుపు వెడల్పుగా ఉండే యీ చేప కవ్వళ్ళజాతి చేప. ఇవి శీతాకాలంలో అధికంగా దొరుకుతాయి (కో. 39).

ారతాడు: పెదగాలంలో గాలం తాడులో రెండు గజాల తరువాతనుంచి గాలం మొదలుదాకా ఉన్న తాటిభాగం. ఇది ఆరంగుళాల పొడవుంటుంది (తె. 38).

ారపగటివేళ: మిట్టమధ్యాహ్నం 11 గంటలనుంచి 3 గంటలదాకా గల సమయం. పగటివేళ చేపలు ఎక్కువగా దొరకవు (తె. 18).

ారపొద్దు: మధ్యాహ్నం 12 గంటల సమయం (తె. 14).

ారము: రూ. బారు: పొడుగు (తె. 37).

ారాపుల్లలు: పర్యా. బారాలు: మావుపై జములుగా (అడ్డుగా) వేసినకట్లు లేక వెదురుబద్దలు (కో. 27).

ారాలు: పర్యా. చూ. బారాపుల్లలు: మావుపై జములుగా (అడ్డుగా) వేసినకట్లు లేక వెదురుబద్దలు (కో. 27).

ారు: రూ. చూ. బారము (కో. 9, 22; తె. 21).

ారుచేయు: నులకను పొడుగుచేయడం (కో. 47).

ారుతెప్ప: చేపలవేటకు లోతునీటిలో ప్రయాణించ డానికి ఉపయోగించే తెప్ప (కో. 15).

ారుమోసు: పర్యా. చూ. జమీందారుమోసు; చూ. మోసు: మోసుజాతి చేప. సొరకాయవలె అంతా సమంగా ఉంటుంది (కో. 19).

ార్క: సుమారు నాలుగు అంగుళాల పొడవున, మూడు అంగుళాల వెడల్పున తెల్లరంగులో ఉండే చేప. చిన్నమూతి. తోక చీలి ఉంటుంది (తె. 14).

ాల: తెప్పను నడపడాని కుపయోగించే పొడుగాటి కర్ర (తె. 10).

ాలపట్టె: పర్యా. చూ. గయ్యికట్టె. 12 లేక 15 అడుగుల పొడవుపెరిగే వెదురుబొంగు. దీనిని ఇంటి ముందర పాతి దీనిమీద వలలు ఎండబెడతారు తె. 12).

ాలరొయ్య: చూ. రొయ్య: చిన్నకళ్ళు కలిగి తెల్లగా ఉండే రొయ్య. మీసాలుంటాయి (కో. 51).

ాల్చ: బంతులు వల నీటిపై తేలడానికి గవర్న మెంటు వలకు కట్టేవి (కో. 19).

ాల్చిముంరాతాడు: పరమానుగడకు కింద కట్టేతాడు (కో. 38).

ాల్టి: పడవలోని నీళ్ళను బయటకు తోడిపోసే సాధనం (కో. 4)

బాళె: పొడవుగా, దోసెడు వెడల్పున తెల్లగా ఉండే చేప. తోక సన్నగా ఉంటుంది (రా. 29).

బావాయిపౌర్ణమి: నారుకోసం విత్తనాలు చల్లేకాలంలో వచ్చే పున్నమి. ఏరువాక పున్నమి (కో. 16).

బావి: రూ. బాయి, బావి: నుయ్యి (తె. 3, 16, 30).

బావు: రూ. చూ. బాపు (కో. 32, 34).

బావురుకప్ప: రూ. బాగురుకప్ప: పెద్దకప్ప (కో. 33, 52).

బాస: వలను నేసేటప్పుడు మొదట మాలుక్కర్రకు పెట్టి నేయడం (కో. 33).

బాసికం: తెల్లరంగుమీద చారలున్న ఒకరకం గుల్ల. వివాహ సమయంలో కట్టే బాషికంలాగా ఉంటుంది. శరీరమంతా ముళ్ళుంటాయి (కో. 12).

బాసికాల్రయి: పెళ్ళిలో వధూవరులకు కట్టే బాషికం (కో. 7).

బాసింగుతాళ్ళు: ఊత పుల్లలను కలిపి కట్టేతాళ్ళు. వీటితో కట్టే ఊత దిట్టంగా ఉంటుంది (తె. 2).

బిగితరం: పర్యా. చూ. వాయిలుకర్ర: ఊతకు బిగింపు కోసం మధ్య అమర్చిన వాయిలగుండు. ఊత గుండ్లు అన్నిభాగాలు ఈ వాయిల కర్రతో నిర్మిస్తారు (రా. 35).

బిగిబద్ద: నావమాకుకు దూరంగా ఇంకొక కర్రను జాతి పడవ కదలకుండా అడ్డంగా వేసేబద్ద (కో. 37).

బిగుతాడు: పోతరిబల్లకు బిగించి కట్టినతాడు (కో. 47)

బింగ: వలకు కిందిభాగంలో కట్టేరాయి. దీని బరువు సుమారు అర్ధశేరు ఉంటుంది (తె. 1).

బిడికట్టులు: చేపలపడవకు ముందువెనుకల పైభాగాన అడ్డుగా కట్టినకట్టు (కో. 57).

బిడేసాం: పక్కచెక్కలను లాగికట్టడానికి ఉపయో గించే సాధనం. దీన్ని నావ నిర్మాణదశలోకూడా వాడుతారు (కో. 22).

బిడ్డ: పెళ్ళికూతురు (bride) (రా. 28).

బిండ: పర్యా. చూ. ముంపుడు (కో. 51).

బిండలువేసుకునేటక్క: ఉ. బిండలేసుకునేటక్క; చూ. టక్క: పడవకన్నాలలో గడ్డిపెట్టిపూడ్చి ఆ రంధ్రాలలోనికి గడ్డిపోయేందుకు కొట్టే సాధనం. సాధారణంగా దీన్ని వేపకొయ్యతో చేస్తారు. సుత్తె ఆకారంలో ఉంటుంది (కో. 47).

బిండలువేసుకునేమేకు: ఉ. బిండలేసుకొనే మేకు: పడవచెక్కల చిల్లులను వెడల్పుచేసేందుకు ఉపయో

గించే సాధనం. చిల్లులను వెడల్పుచేసి వాటిని గడ్డితో పూడుస్తారు (కో. 47).

బిండా: తప్పలలోనుంచి నీరు వలలోనికి రాకుండా తప్పలను కప్పివేయడానికి వాడే కొబ్బరిపీచు (కో. 47).

బిందుపాము: పొట్టిగాఉండే పాము (కో. 53).

బిసరపుచెక్కలు: పడవ పక్కభాగంలో ఉండే చెక్కలు (కో. 7),

బిరాలు: నది వేగంగా ప్రవహించడం (కో. 24).

బిర్రు: నీటిగాలానికి మావు విరిగిపోకుండ వంగిపోకుండా ఉండటానికి కట్టేకట్టు (కో. 45).

బిర్రుతాడు: ఈతకాయ అంటే రెండుసొరకాయలను అటొకటి, ఇటొకటిఉంచి, రెండింటినికలిపి బిగించి కట్టేతాడు. ఆ తాడుమీద కూర్చుంటారు (రా.17).

బిల్ల: రూ. బిళ్ళ: పర్యా. చూ. కదురుబిళ్ళ, సిమిటీ బిల్ల: నూలు తాలవడానికి కదురుబిళ్ళను వాడుతారు. తాలవడం అంటే పురిపెట్టడం. ఇది కదురుకింద ఉంటుంది. దీనిని రాతితోగాని, రాచిప్పతోగాని తయారుచేస్తారు (కో. 2, 12, 16, 23, 29, 38, 45; తె. 3, 8, 9, 14, 15, 17–24, 27, 37, 39; రా. 16, 19, 21, 25, 27) (చూ. చి. 36).

బిల్లిగడ్డి: మంచినీటిలో పెరిగేమొక్క (తె. 41).

బిల్లమోపు: దొబ్బుదొల కర్రలకు, వలబల్లకు కలిపి కట్టినభాగం (కో. 38).

బిళతాకర్ర: రూ. చూ. బిళ్ళకర్ర (కో. 47).

బిళేసు: ఒకరకం చేప (కో. 39).

బిళ్ళ: రూ. చూ. బిల్ల (కో. 33).

బిళ్ళఎంగల్లు: పసుపురంగులో కొంచెం వెడల్పుగా ఉండే చిన్నరకం ఎంగల్లుజాతి చేప. పొట్టిగా ఉంటుంది (కో. 54).

బిళ్ళకర్ర: రూ. బిళ్ళతాకర్ర: రంపం, ఉలి, బాడిస మొదలైన పరికరాల పిడులు తయారుచేసే కొయ్య (కో. 47).

బిళ్ళనాచు: ఒకరకం నాచు (కో. 36).

బిళ్ళపురుగు: ఇదొకరకం చేప. నల్లగా ఉంటుంది. ఇది కరిస్తే తేలుకుట్టినంతబాధ ఉంటుంది (కో. 22).

బిసతాడు: వల పూసతాడుకు, వల రింగుకుకలిపికట్టిన సన్నని నూలుతాడు. వలతాడును లాగితే ఈ బిస తాళ్ళన్నీ వలను ముడుచుకునేటట్లు చేస్తాయి (కో.2).

బిసరెక్కలు: చేప రెక్కలు (రా. 21).

బిస్తరు: ఏడెలో వెడల్పుగాఉన్న భాగం (తె. 19).

బీంచ: పర్యా. చూ. చందమామ; సుమారు జానెడు పొడవున తెల్లగా దొడ్డుగాఉంటుంది. మూతి సన్న(మూతికింద అటూఇటూ రెండు ఈకలుంటాయి కడుపుమీద రెండు ఈకలు (అంటే మధ్యభాగంలో చివరలో ఒక ఈకె, వెన్నుచివర పైభాగాన్ని సరిగ్గ కిందివైపున ఒక ఈకె ఉంటుంది (తె. 38).

బీత: కమ్మితో 'కుండుంగి'మూసే చెక్క:(కుండుంగి పచ్చలమానుకి రెండువైపులా ఉన్న చెక్కలు అవరంవైపు ఈ భాగం పెట్టె ఆకారంలో ఉంటుం (కో. 22, 37).

బీతాకమ్మి: పడవ, అవరాంతట్టు కిందవైపువేసి కొయ్య. బీతాచెక్క, అవరంతట్టుకు మధ్య ఇ అతుకుముక్క (కో. 38).

బీతాచెక్క: పడవ వెనుకభాగంలో అవరంతట్టుచెక్క కిందవేసిన వెడల్పుచెక్క (కో. 38).

బీనారంచెరువు: బీబీనగరు చెరువు. ఇందులో చేప దొరుకుతాయి (తె. 31).

బీపికండబాయి: టెంకెభాగం నల్లగాఉండే ఒకరక చేప. దీనిగుడ్లు బియ్యం ఆకారంలో ఉంటాయి మాంసం తింటారు (కో. 16).

బీబీనగరుచెరువు: బీబీనగరం చెరువు. ఇందుల చేపలు దొరుకుతాయి (తె. 31).

బీసుమానులు: పడవకు తన్నుగాఉండే ఆరుకర్రల మనుష్యులు మెసలటానికి అంటే కత్తావలు వేద డానికి వీలుగా ఉంటాయి (కో. 53).

బుగ: ఎరలుంచుకోవడానికి తాటాకుతో అల్లిన పరికర (కో. 45).

బుగ్గ(లు): పర్యా: గోల, కానాగరత: 1. భూమిల నుంచి నీరు ఊరే ప్రదేశం (రా. 34); 2. నురు (తె. 26); 3. కెరటం ఎత్తుగా వచ్చినపుడు ఏర్ప ఎత్తు (తె. 18); 4. వలతాడు (తె. 23).

బుగ్గజాము: రూ. చూ. బుగ్గదమ్మ (తె. 23).

బుగ్గదమ్మ: ఉ. బుగ్గదమ; రూ. బుగ్గజామ: ఒ అడుగు దాకా పొడవు పెరిగే ఈ చేప తెల్ల ఉంటుంది. మీసాలుంటాయి. తోక జల్లితోక. ము తోక. చెంపలు ఉంటాయి. మూతిదగ్గర లావు ఉంటుంది. పొలుసుండదు, పొట్ట బొర్రగా ఉంటుం కొన్నిటికి ముల్లుండవు (తె. 13).

బుగ్గలమోసు: చూ. మోసు: ఈ చేప మోసు జా చెందినది (కో. 34; తె. 41).

బుగ్గలవంజరంసొర: చూ. సొర: చాలా పెద్దసొర కొద్ది వెడల్పు, ఆకుపచ్చరంగులో ఉంటుం 4 రెక్కలుంటాయి. పొలుసుండదు. తోకసన్న

పత్తెకారి చేప. తోకసన్నం (కో. 45).

బుగ్గలసొ్రర: పర్యా. చూ. సేగసొ్రర; చూ. సొ్రర: సొ్రరజాతి చేప. బారపొడవు, ఎరుపు, గోధుమ రంగు శరీరం. రెక్కలు గట్టిగా ఉంటాయి. రెక్కల చివరలు నలుపు. మూతి పెద్దది పళ్ళుంటాయి. తోక సన్నం. కిందిరెక్కలు నలుపు (కో. 49).

బుగ్గలసోరంగి: చూ. సోరంగి జాతిచేప. చాలా పొడవుంటుంది. తెలుపురంగు. పొల్సు పెద్దది. 4 రెక్కలుంటాయి. మూతిపొడుగు, మాంసం మెత్తన (కో. 45, 46).

బుగ్గవంక: కొండలలో నుంచి ప్రవహించే నీటి ప్రవాహం (రా. 13).

బుంగ: ఉ. బొంగ, బుగ్గ: పట్టిన చేపలను ఉంచుకోవడానికి తాటాకులతో అల్లినబుట్ట. ఈ బుట్టకు పైభాగంలో పట్టుకునేందుకు గొలుసులు ఉంటాయి. అడుగు భాగం గట్టిగా ఉండేందుకు ఈచతో అల్లుతారు. పైభాగాన్ని మూతి, గుండు అనీ; కిందిభాగాన్ని మట్ట అనీ అంటారు. దీన్ని తాటి ఈనెలతో జారిపోకుండా గట్టిగా కడతారు. ఎగుమతి దిగుమతులలో ఉపయోగించే తాటాకు బుట్ట (కో. 4, 14-16, 19, 22-24, 26, 28, 30, 33, 35, 36, 39, 53; తె. 30; రా. 18) (చూ. చి. 78).

బుంగతాడు: బుంగమూతి భాగాన అమర్చబడిన కొబ్బరి పీచుతాడు. ఇది ఈ బుంగను పట్టుకోవడానికి ఉపయోగిస్తుంది (కో. 23).

బుంగబుట్ట: చేపలను వేసుకునే సాధనం. సన్నగా చీల్చిన వెదురు బద్దలతో తయారుచేస్తారు. దీని మూతి సన్నం. కిందిభాగం నుంచి పైకి పోను పోను సన్నగా ఉంటుంది పట్టుకోవడానికి తాళ్ళు కడతారు (కో. 27).

బుంగమట్ట: బుంగ అడుగుభాగంలో దిట్టంగా 2-3 వరుసలు ఆకులతో కట్టిన భాగం (కో. 23, 26).

బుంగమూల: బుంగ అడుగుభాగం (కో. 14).

బుంగంప: చేపలుపట్టే సాధనాలలోనికి ఏర్పరచబడిన మార్గం (తె. 8).

బుంగరొయ్య: ఉ. బుంగరెయ్య: 2½ నుంచి 3 అంగుళాల పొడవుదాకా ఉంటుంది. పైన నలుపు, కింద తెలుపు. మీసాలుంటాయి (కో. 24, 30, 36, 38).

బుటార: రూ. చూ. బొటారి (రా. 27).

బుట్ట: పర్యా. గూడ, బుట్టి: ఈతాకు, తాటాకు, వెదురు బద్దలు మొదలైన వాటితో అల్లిన పరికరం. పట్టిన చేపలను ఉంచుకోవడానికి, ఎగుమతి దిగుమతులలో చేపలు చెడకుండా మంచుముక్కలతో కలిపి ఉంచటానికి, కొలతకు రకరకాలుగ ఉపయోగించే సాధనాలు. కొన్నిరకాల బుట్టలను నడుముకు కట్టుకుని చేపలను పడుతూఉంటారు. ఈ బుట్టని చేతితో పట్టుకోవడానికి అనువుగా బొందు (హాండిల్) ఆమర్చబడిఉంటుంది. ఈ బుట్టలలో పరిమాణాన్ని బట్టి చిన్నరకం, పెద్దరకం ఉంటాయి. కొన్ని బుట్టలను నిలువుకట్టు తాటాకుతోనూ, అడ్డకట్లు ఈత చువ్వలతోనూ అల్లుతారు. కొన్నిటికి పేడరాసి ఎండబెట్టి, వాటిని ఎండినచేపలను నిల్వ ఉంచుకోవడానికి ఉపయోగిస్తారు (కో. 12, 27, 34; తె. 1, 3, 9-12, 14-16, 22-29, 38, 41) (చూ. చి. 77).

బుట్టతాడు: బ. బుట్టతాళ్ళు: చేపలనుఉంచుకునే బుట్టలనుపట్టుకునే తాడు లేదా తగిలించుకునే తాడు. ఈత లేదా టెంకాయనారతాడు (రా. 7, 8, 16).

బుట్టకట్టె: చేపలబుట్టకు అమర్చినకట్టె. బుట్టను కట్టెకు తగిలించుకుని భుజానవేసుకునిపోతారు (రా. 16).

బుడకొట్టు: పర్యా. చూ. బుడగొట్టికిపీత: సముద్రం ఒడ్డున ఇసుకలో కన్నాలుచేసుకుని నివసించే ఒక రకంపీత. పారలతోతవ్వి కాల్చుకొని తింటారు (కో. 49).

బుడగొట్టికిపీత: పర్యా. బుడగొట్టు: సముద్రం ఒడ్డున ఇసుకలో కన్నాలుచేసుకుని నివసించే ఒకరకంపీత. పారలతోతవ్వి పట్టి కాల్చుకొనితింటారు (కో. 39, 45, 49).

బుడత: చేతికి పోగులుగా తోడుగుకున్న నూలు (కో. 50, 52).

బుడతమాగ: చూ. మాగ: మాగజాతి చేప.

బుడతవల: పర్యా. చూ. ఎ్రరతర్నాల: విసురువలల జాతివల, అదే ఆకారంలోఉండే ఈ వలకన్ను రెండు వేళ్ళు దూరేటంత పరిమాణంలో ఉంటుంది (కో. 22).

బుడదకట్టు: ఊడుకు అడుగుభాగాన వేయబడిన కట్టు (కో. 40).

బుడదపారెం: విసురొలలో వలచుట్టూఉండే తాడు. ఈ తాడు 20 నెంబరు నూలుతో 12 పోగులుపోసి పేనుతారు. ఇది వలకు కిందిభాగంలో వలకింది కన్నులలోనుంచిగుచ్చి వలచుట్టూ చుట్టబడిఉంటుంది. అంతే ఎల్లడివలె వాడినభాగానికి పేరు. నాపడొలలో కిందిభాగంలోను, పైభాగంలోను ఉంటుంది (కో. 21).

బుడదాగొరస: చూ. గొరస: గొరసజాతి చేప. రెండు

అంగుళాల వెడల్పు, నాల్గంగుళాల పొడవు ఉండి నలుపురంగులోఉండే చేప. మూతి పొట్టి. గుండ్రని తల (కో. 45).

బుడదావ: పర్యా. చూ. చందవ: ఎనిమిదంగుళాల పొడవు, ఎనిమిదంగుళాల వెడల్పుగాఉండే చందవ జాతి చేప. చందవజాతి చేపలన్నిటికి బుర్రకేసి అడ్డుగా, ముందుకు తిన్నగాఉంటుంది. రెండుపక్కల రెండుకళ్ళు, మధ్యలో మూక్కుఉంటాయి. వెన్ను మీద రెక్కఉంటుంది. కడుపుకిందరెక్క, పక్కలు రెక్కలు ఉంటాయి. తోకఉంటుంది. ముల్లుమెత్తగా ఉంటుంది. మధ్యలోమాత్రమే ముల్లు ఉంటుంది. నలుపు, తెలుపు, ఎరుపురంగులలో ఉంటుంది. రుచికరంగా ఉంటుంది. సుఖవ్యాధులున్నవారు దీని మాంసం తినరు (కో. 45, 49).

బుడదావగొరస: చూ. గొరస: గొరసజాతి చేప. శరీరమంతా పూర్తిగా తెలుపురంగులో ఉంటుంది. చిన్న పొలుసుంటుంది. ఐదారంగుళాల పొడవుండే చేప. వెడల్పుంటుంది (కో. 39).

బుడబుంగ: రూ. చూ. బుడిబుంగ (తె. 23).

బుడబొంగ: రూ. చూ. బుడిబుంగ (తె. 6).

బుడమకొత్త: బుడమధాన్యం వచ్చినపుడుచేసే పండుగ (కో. 41).

బుడరునత్తలు: చూ. నత్త: నత్తలలో ఒకరకం (కో. 33).

బుడకోడి: రూ. చూ. బుడ్డకోడి (కో. 18; రా. 36).

బుడికోడి: రూ. చూ. బుడ్డకోడి (తె. 1; రా. 35).

బుడిద: రూ. చూ. బుడిది (కో. 54).

బుడిది: గాలం నీళ్ళలో మునిగేటందుకు కట్టే బరువు. సీసంగుండు (కో. 24, 34, 38, 53, 54; రా. 1).

బుడిదికొస: గాలానికి బరువు కోసం కట్టే సీసంబుడిది కొసభాగం (కో. 50).

బుడిదిగంట్లు: గాలం తాడును బుడిదికి కట్టేందుకు బుడిదికి ఉన్నగంట్లు (కో. 50).

బుడిదిగాలం: 1. విసురుగాలాల జాతికి చెందిన గాలం (రా. 1); 2. దీనికి సీసం ఉంటుంది. సీసం బరువుకు గాలం నీటిలో మునుగుతుంది. వేట తెలియనివారికి బెండు అవసరం. బెండు మునిగితే చేప పడినట్లుగుర్తు (కో. 22, 47; రా. 1).

బుడిదిగుల్లు: జీరలు జీరలుగా ఉంటుంది (కో. 38).

బుడిదితాడు: వలలను సముద్రంలో వదలి ఈ తాడు సహాయంతో ఆ వలలు ఎక్కడున్నవీ తెలుసుకుంటారు. వలలువడి తెలుసుకుంటారు. 20 దారల పొడవుంటుంది (కో. 38).

బుడిబుంగ: ఉ. బుడబుంగ, బుడిబొంగ; రూ. బు[illegible] బుంగలం; పర్యా. చూ. నీటిబాతు: చేపలు తి[illegible] ఒక పక్షి. పిట్టచిన్నది. కాళ్ళు, ముక్కు ఎర్రగా ఉంటాయి. తలపొడుగు, మూతి, కాళ్ళు బాతుని పోలి ఉంటాయి. ఎరుపు, నలుపు, తెలుపు రంగులలో ఉంటాయి. రెక్కలసాయంతో ఎగిరిపోతుంటాయి. నీటిలో ఒక చోటమునిగి మరొకచో[illegible] తేలుతుంది. అందుకే వీటికి నీటి బాతులనిపేరు (తె. 2-8, 30, 40, 42).

బుడిబుంగలం: రూ. చూ. బుడిబుంగ (తె. 30).

బుడుకుట: నీళ్ళలో చేపలను చేతులతో వెదకడ[illegible] (రా. 33).

బుడుపు: పర్యా. ముడుపు: నూలుకు పురిపెట్టేటప్పుడు కదురునుంచి నూలు జారిపోకుండా వేసే ముడి (కో. 41).

బుడుమురొయ్య: జానెడుపొడవుంటుంది. పెద్దరొయ్య మీసాలుండవు. నల్లగా ఉంటుంది (కో. 45).

బుడేదావగొరస: చూ. గొరస: గొరసజాతి చే[illegible] (కో. 39).

బుడ్డఎండ్రకాయ: ఉ. బుడ్డెండ్రకాయ, బుడ్డెంట కాయ: గిట్టలను, కాళ్ళను కలిగి ఎర్రగా ఉండే చాలా చిన్నరకం ఎండ్రకాయ. చేపలను పట్టడానికి ఎరగా గాలానికి గుచ్చుతారు. ఇసుకలో కన్నాలు చేసుకొ[illegible] ఉంటుంది. తింటారు (కో. 12).

బుడ్డకచ్చలి: ఎరుపురంగులో ఉండే కచ్చలి జాతిచే[illegible] (కో. 6).

బుడ్డకప్ప: చిన్నతల వెడల్పుగా ఎరుపురంగులో ఉండే తోక కలి పసుపురంగులో చేప అకారంలో ఉండే కప్ప. పొట్టకింద తెల్లగా ఉంటుంది (కో. 12).

బుడ్డకలివింద: రూ. బొడ్డుకలిమంద; చూ. కలివింద: కలివింద జాతిచేప. సుమారు జానెడు పొడుగు, బెత్తెడు వెడల్పు ఉంటుంది. మూడు మీసాలుంటాయి. రెక్కలు, తోక ఉండవు. పొట్టలో తాళ్ళమట్ట ఉంటుంది. ఉంరె ఉంటుంది. గంటకొక రంగులో కనపడుతుంది (కో. 45, 47, 50. 53).

బుడ్డకొక్కు: పర్యా. చూ. ఇసుకదొందు: శరీరం గరుకుగా ఉండి, నీటినిబట్టి, స్థలాన్నిబట్టి భిన్న రంగుల్లో అడుగుపొడవు దాకా పెరిగే చేప. ఆకారంలో కొర్రమీను లాగా ఉంటుంది. వెన్ను మీద ఒకరెక్క, పక్కల రెండురెక్కలూ ఉంటాయి. వెన్నుమీద ముల్లూ, నోట్లో పళ్ళూ

ఉంటాయి. నెత్తిమీద కళ్లుండే యీ చేపకు పక్కగీత, మీసాలుఉండవు. తోకచివర కత్తెరలాగుంటుంది. సాధారణంగా సముద్రపుఒడ్డున తడిఇసుకలో ఉంటాయి. బావుల్లో, చెరువుల్లోకూడా దొరుకుతాయి (కో. 22, 30, 31, 34, 49; తె. 6, 38, 41; రా. 13, 25, 27).

బుడ్డకొడిమె: చూడటానికి కొడిమెలాగా ఉంటుంది. కాని దానికంటె చిన్నది. చేపలు లోపలికిపోవడానికి రెండు ద్వారాలుంటాయి (తె. 16).

బుడ్డకొలిరాయి: శరీరమంతా ముళ్ళుకలిగిన ఎర్రటి చేప (కో. 14).

బుడ్డకోడి: ఉ. బుడకోళ్ళు; బ. బుడ్డకోళ్ళు; రూ. బుడికోడి, బుడకోడి, పర్యా. నీటికోడి, నిలవ: చేపలు తినే పక్షి. బాతులవంటి ఆకారంలో, నలుపు, ఎరుపు, ముదురునీలం + ఎరుపురంగులలో ఉంటాయి. మెడ, ముక్కు పొడవుగాఉంటాయి. మూతి ఎర్రగా ఉంటుంది. కోళ్ళకంటె చిన్నవిగా, నీటిపట్టున ఉంటాయి. నీళ్ళలో బుడకొడుతూ నీటిలో తిరుగాడుతూఉంటాయి. చేపలను తింటాయి (కో. 18; తె. 1, రా. 30).

బుడ్డగవ్వ: సముద్రంలోఉండే చిన్నరకం గవ్వలు. నీటినికాల్చి పొడిచేసి పుండ్లకువేస్తే పుండ్లు తగ్గిపోతాయి (కో. 45).

బుడ్డగాలం: పర్యా. చూ. సన్నగాలం: పొడవైన సన్నటి వెదురుకర్రకు సన్నటి నూలుతాటినికట్టి, దానికి గాలం కడతారు. కర్రనుంచి అరగజం దూరంలో తాడుకు బెండుకడతారు. తాడు చివరలో గాలంకడతారు. చేప పడగానే బెండు మునుగుతుంది. చేపనుతీసుకొని బుట్టలో వేసుకుంటారు. అన్నిరకాల చేపలు పడతాయి (తె. 9).

బుడ్డగులివింద: చూ. గులివింద: గులివిందజాతి చేప (కో. 45).

బుడ్డగూడ: జ. రూ. చూ. గూడ: గూడజాతికిచెందిన చేపలుపట్టే పరికరాలలో చిన్నది (తె. 16).

బుడ్డగొరక: చూ. గొరక: గొరకజాతి చేప. పొట్ట చిన్నదిగాఉంటుంది. చాలా చిన్నచేప (కో. 12).

బుడ్డగొరస: చూ. గొరస: గొరసజాతి చేపలలో చిన్నది. జానెడు పొడవుంటుంది. చిన్న పండ్లు రంపంపళ్ళను పోలిఉంటాయి. మూతి, తోక పొట్టిగా ఉంటాయి. శరీరమంతా పొలుసుంటుంది. మాంసం మెత్తన. వెన్ను నలుపు, పొట్ట తెలుపురంగులలో ఉంటుంది (కో. 45).

బుడ్డచేప: ఇది కొడిపె, బాపనచేపలజాతికి చెందింది. బలంగాఉంటుంది. నీటితీరునుబట్టి రంగుంటుంది. కొన్ని తెల్లగా, కొన్ని నల్లగాఉంటాయి. మీసాలు, ముల్లు ఉండవు (తె. 8).

బుడ్డజెల్ల: ఉ. బుడ్డజల్ల: సుమారు మూడు అంగుళాల పొడవుఉండే యీ చేప జెల్లజాతికి చెందినది (కో. 8; తె. 6).

బుడ్డపమ్మ: ఒకరకం తెల్లటిచేప. పొలుసుండదు (తె. 26).

బుడ్డపక్కె: ఉ. బుడ్డపక్కి: సుమారు వేలెడులావున మూడువేళ్ళ వెడల్పున పొట్టిగాఉండే పక్కిజాతికి చెందిన తెల్లనిచేప. మూతిచిన్నది. ముళ్ళుజాస్తి. తోక కొంచెం నలుపు. ఈ చేప, పులుసుతింటే బాలింతలకు పాలుపడతాయి. జలుబు, దగ్గు తగ్గుతాయి. దీనికసురు గజ్జి, తామర మొదలైన చర్మవ్యాధులకు వాడతారు (రా. 9, 11-13, 15, 17-24, 36).

బుడ్డవరక: ఉ. బుడ్డపరికె, బుడ్డబరక, బుడ్డపర్క, బుడ్డవర్క, బుడ్డపర్కల్, బుడ్డవరక: రూ. బుడ్డపరిగె; పర్యా. బుడ్డపిక్క: మూడు-నాలుగు అంగుళాలపొడవు, ఒకటి-రెండంగుళాల వెడల్పుఉండే తెల్లటిచేప. మూతి సన్నగా, గుండ్రంగా, పెదిమలు మొద్దుగానూ ఉంటాయి. రెండు లేక నాలుగు మీసాలుంటాయి. పొలుసు వెడల్పుగాఉంటుంది. వీపురెక్క చిన్నదిగా కిందిరెక్కకు వెనుకభాగంలోనూ ఉంటుంది. వెన్నుమీద నల్లగా ఉంటుంది. గుదంరెక్క చిన్నదిగా ఉంటుంది. పక్కగీత కొన్నిటిలో సగంవరకూ, కొన్నిటిలో పూర్తిగానూ ఉంటుంది. కత్తెరవలతోక, తోకసన్నగా మధ్య వెడల్పుగా ఉంటుంది. నాచు, విత్తనాలు, వరిమొక్కలు, మంచినీటి పీతలు, నత్తలు, దోమలు, సన్న రొయ్యలు, నీటిపురుగులు దీని ఆహారం. రుచిగా ఉండే ఈ చేపలుతింటే బాలింతలకు పాలు పడతాయి. చేపల వేటలో చేపలకు ఎరగా వీటిని ఉపయోగిస్తారు (తె. 3, 6, 7, 12-16, 18, 24, 26, 40).

బుడ్డపిక్క: పర్యా. చూ. బుడ్డపరక: మూడు-నాలుగు అంగుళాల పొడవు, ఒకటి-రెండంగుళాల వెడల్పు ఉండే తెల్లటి చేప. మూతి సన్నగా, గుండ్రంగా పెదిమలు మొద్దుగానూ ఉంటాయి. రెండు లేక నాలుగు మీసాలుంటాయి. పొలుసు వెడల్పుగా ఉంటుంది. వెన్నుమీద నల్లగా ఉంటుంది. గుదం

రెక్క చిన్నదిగా ఉంటుంది. పక్కగీత కొన్నిటిలో సగంవరకూ కొన్నిటిలో పూర్తిగానూ ఉంటుంది. కత్తెరవలతోక. తోక సన్నగా మధ్య వెడల్పుగా ఉంటుంది. నాచు, విత్తనాలు, పరిమొక్కలు, మంచి నీటి పీతలు, నత్తలు, దోమలు, సన్న రొయ్యలు, నీటిపురుగులు దీని ఆహారం. రుచిగా ఉండే ఈ చేపలు తింటే బాలింతలకు పాలుపడతాయి. చేపల వేటలో చేపలకు ఎరగా వీటిని ఉపయోగిస్తారు (రా. 31).

బుడ్డమూగరెక్క: పసుపువర్ణం కలిగిన చిన్నచేప (కో. 14).

బుడ్డరొయ్య: ఉ. బుడ్రొయ్య, బుడ్రెయ్య, బుడ్డరెయ్య: జానెడు పొడుగున ఆకుపచ్చరంగులో ఉంటుంది. మూతి వెడల్పు. తోక సన్నం. మూరెడు పొడుగు మీసాలుంటాయి. శరీరంపైన పొట్టుంటుంది. బుర్ర పెద్దది (కో. 9, 45; తె. 18).

బుడ్డవటువు: రూ. బొడ్డువటుము; చూ. వటుము: వటుముజాతి చేప. జానెడుపైన పొడవుంటుంది. ఆకుపచ్చరంగు. పొలుసుండదు. తోక పొడవుగా, గరుకుగా, సన్నగా ఉంటుంది. మూడు రెక్కలుంటాయి. మాంసం మెత్తగ ఉంటుంది (కో. 45).

బుడ్డవల: ఉ. బుడ్డాల: కొంటివలను పోలినవల. భాగాలు అన్నీ అదేవిధంగా ఉంటాయి. కన్ను కొంటివల కన్నుకంటె చిన్న కన్నులు కలిగి ఉంటుంది. ఇందులో చిన్న చిన్న చేపలు పడతాయి (కో. 16).

బుడ్డసల్లేరుకురిటి: ఎర్రగా, జానెడుపొడవున ఉండే చేప. చిన్న నోరు, పొడవైన తోక కలిగిఉంటుంది. మూడు రెక్కలుంటాయి: పొలుసు ఉంటుంది (కో. 39).

బుడ్లు: నీటిమీద తేలేందుకు కండెలవలకుపైన కట్టే రేకు డబ్బాలు (రా. 35).

బురకొక్కు: పర్యా. బెందలు: ఈ చేపను పథ్యానికి ఉపయోగిస్తారు. ఇది ఎండాకాలంలో నీటిలోని పొదలలోనే గుడ్లు పెడుతుంది (కో. 42, 52).

బురజెల్ల: రూ. చూ. బుర్రజెల్ల (కో. 28).

బురద: ఉ. బుర్ద: కాలువల్లోనూ, చెరువులలోనూ నీరు ఎండిపోయేటప్పుడు చివరకు మిగిలే తడిమన్ను ఈ బురదలో చేపలుంటాయి. వాటిని చేతులతో కెలికి చేతికి తగినవాటిని బుట్టలో వేసుకుంటారు (కో. 4, 18, 43; తె. 2, 4; రా. 36).

బురదకట్టు: ఊబి (ఊడి) కిందిభాగం (కో. 42).

బురదకన్ను: బొటారివలలో ఒగ్గిరితాటి వెంబడిఉండే కన్ను (రా. 8).

బురదచేపలు: ఎండాకాలం చెరువుల్లో, దొరువుల్లో నీళ్ళు తగ్గినపుడు బురదనీటిలో ఉన్న కనిసె, జెల్ల, మార్పు, ఇంగిలీకం మొదలైన చేపల రకాలను వలలతో పడతారు. ఎక్కువగా బురదమట్ట (కనిసె) జాతి చేపలు పడతాయి (తె, 29).

బురదబొమ్మిడాయి: చూ. బొమ్మిడాయి: జానెడు పొడవుండే యీ చేపకు ముళ్ళుంటాయి (కో. 4).

బురదమట్ట: రూ. బుడదమట్ట, బుదదమట్ట; పర్యా. కనిసె, సన్నమట్ట, మాలమట్ట, సౌర; కోళ్ళమట్ట; నల్లగా సుమారు జానెడు పొడవుండే యీ చేప ఒక శేరుదాకా బరువు తూగుతుంది. ఎప్పుడూ బురదలో దాగి ఉంటుంది. కాబట్టి దీనిని బురదమట్ట అంటారు. వీటికి ముళ్ళు, మీసాలుండవు. దీని శరీరం గుండ్రంగా, తల పల్లంగా పాముతలవలె పొలుసులతో కప్పబడి ఉంటుంది. తక్కిన శరీరంమీద కూడా పొలుసు ఉంటుంది. పెద్ద చేపలలో సూదిగా ఉండే పళ్ళు కిందిదౌడలో ఉంటాయి. ఇది నీటిలో గాలిని, బయటిగాలిని పీల్చి బతకగలదు. రెక్కలకు ముళ్ళుండవు. వీపురెక్క, గుదంరెక్క పొడవుగా ఉంటాయి. కిందిరెక్క రొమ్ముస్థానంలో ఉంటుంది. ముందు పక్కరెక్కలు, తోకరెక్కల సహాయంతో భూమిమీద పాకుతుంది. భూమిమీద ఎంతకాలమైనా బతుకగలదు. మంచినీటిలో ఉండే చేపలు శుభ్రంగా రుచిగా ఉంటాయి. బురదలోని చేపలు కొంత వాసన కలిగిఉంటాయి. బావులలో, చెరువులలో, పంట పొలాలలో దొరుకుతాయి. ఈ చేపలు చెరువు ఎండిపోయే సమయంలో బురదలో బొరియలు చేసుకుని ఉండి, వర్షం పడినపుడు పైకివస్తాయి. నాచు, కప్పలు, చిన్నచేపలు వీటి ఆహారం. మగ ఆడ చేపలు జీవితాంతం కలిసి జీవిస్తాయి. గుడ్లు పెట్టటానికి ముందు గూడుకట్టి, గుడ్లుపెట్టి అవి పిల్లలయేటంతదాకా ఆడమగ చేపలు సంరక్షిస్తాయి. చిన్న కప్పలను ఎరలుగా గాలానికి గుచ్చి పడతారు. నెల్లూరు ప్రాంతంలో ఒక విధమైన బుట్టతో పడతారు. రెండు అడుగుల పొడవుండే బుట్టను మూతి మట్టచేప పట్టేటంత వెడల్పు ఉంచి, తాటాకుతో అల్లి రాత్రిళ్ళలో తక్కువ లోతు నీళ్ళున్న నాచుగుబురులో పెడతారు. మట్టచేపలు రాత్రిళ్ళు ఆహారంకోసం తిరుగుతూ బుట్టలో పట్టు బడతాయి. దీని తోక పొడవుగా, మట్టగా చివర

కొన తేలుతుంది. నలుపులో శరీరమంతా చుక్కలుంటాయి. కడుపు తెలుపురంగులో ఉంటుంది (కో. 8, 18, 21; తె. 18, 37, 40; రా. 37).

బురదమట్టగాలం: బురదమట్ట చేపలు పట్టేగాలం. దీనికి కప్పను ఎరగావేస్తారు (తె. 34).

బురముజెల్ల: ఉ. బురంజెల్ల. గూబలదగ్గర అటూ ఇటూ ముల్లు, వెన్నుమీదముల్లు, గూబదగ్గరముల్లు కక్కుంటుంది. [కక్కు అంటే కొడవలి లోవైపు పళ్ళవరె ఉన్నది]. కుచ్చుకుంటే నొప్పి ఎక్కువగా ఉంటుంది (తె. 41).

బురుగు: ఉ. బుర్గు; పర్యా. చూ. నురుగు: కెరటాలు ఒకదాని కొకటిగాని, ఒడ్డుకుగాని కొట్టుకొనడం చేత తెల్లగా ఏర్పడిన తడిపొడి లేని ఒకరకం పదార్థం (తె. 14–16, 23).

బురుగుడుకట్టె: పడవలు, దోనెలు తయారుచేసే కొయ్య (తె. 41).

బురుపుడుకట్టె: బురుపోలకు ఉపయోగించేకట్టె. సుమారు 4 అడుగుల పొడవుంటుంది (తె. 21).

బురుపుడు గుండువల: పర్యా. చూ. బురుపోల: ఇదొకరకం వల. పైన వెదురుకట్టెను లేక కంకబద్దను జాగ్రత్తగా వంచికట్టి, దానికి కింద వలను కడతారు. సంచిలాగా ఉంటుంది. 50 కచ్చుల మాసిక అంటే 12 కళ్ళు ఉండేగుడ్డ. కన్ను చిటికెన వేలు వెడల్పున ఉంటుంది (చూ. చి. 15) (తె. 21).

బురుపువల: పర్యా. బురుపుడుగుండోల: ఇదొకరకం వల. పైన వెదురుకట్టెను లేక కంకబద్దను జాగ్రత్తగా వంచికట్టి, దానికి కింద వలను కడతారు. సంచిలాగా ఉంటుంది. 50 కచ్చుల మాసిక అంటే 12 కళ్ళు ఉండే గుడ్డ ఇది. కన్ను చిటికెన వేలు వెడల్పున ఉంటుంది (చూ. చి. 15) (తె. 21).

బుర్రలు: 1. గొడ్డలి పైభాగం (కో. 42). 2. బాడిత తవ్వపైన ఎత్తుగా ఉండేభాగం (కో. 45, 47). 3. కత్తావ పైభాగం (కో. 33). 4. తొలచిన తాటిచెట్టు (దోనె) మొదటిభాగం (కో. 38). 5. చాకుకు వేయబడిన పిడి (తె. 14). 6. కచ్చు దొలకు గుర్తుగా కట్టబడినది (తె. 33). 7. సొరకాయ బుర్రలు రెంటిని చేర్చి తాళ్ళతో కట్టి, నీటి మీద ఎక్కి వలలు విసరి చేపలు పడతారు (చూ. చి. 80) (రా. 31).

బుర్రకట్టు: చుక్కానికి పడవకు కలిపి బిగించిన కట్టు (కో. 3).

బుర్రకాయ: లోతు నీళ్ళల్లో చేపలను వేటాడడానికి ఉపయోగించే సాధనం. ఈ బుర్రకాయలతో తెప్ప తయారుచేసి దీనిమీద వెళ్ళి చేపలను వేటాడుతారు (తె. 5).

బుర్రకారి ఎండ్రకాయ: ఎరుపు, నలుపు రంగులలో ఉంటాయి. నాలువేళ్ళు, రెండు కొండ్లు ఉంటాయి (తె. 14).

బుర్రజెముడు: ఉ. బుర్రిజెముడు: ఒకరకం చెట్టు. ఈ చెట్టు కాడలపొడిని నీళ్ళలో చల్లితే చేపలు చచ్చి పైకి తేలుతాయి. అప్పుడు వాటిని పట్టుకుంటారు (తె. 30).

బుర్రజెల్ల: ఉ. బుర్రజెల్ల; రూ. బురజెల్ల; చూ. జెల్ల: కొంచెం కురుచగా, లావుగా ఉంటుంది. మూడు ముళ్ళుంటాయి. రెండు మీసాలుంటాయి. ముక్కు జెల్లకన్నా కొంచెం పొట్టిగా, లావుగా ఉంటుంది. చిన్న చేపలను తింటుంది (కో. 3, 7, 19, 26, 27, 29, 46, 50; తె. 40).

బుర్రదోనె: దీనినే దోనె అంటారు. ఎదుటిభాగం లావుగా, మొద్దుగా ఉండి చివరకువెళ్ళేకొలది సన్నగా ఉంటుంది. అలల తాకిడికి తట్టుకొనేటట్టుగా పక్కలకు తిరగబడకుండ ఉండేటట్లుగా దీని ముందుభాగం గుండ్రంగా లావుగా ఉండి కొంచెం పైకి లేచినట్లుంటుంది. తాటిచెట్టు మొదటి భాగం తొలిచి దీనిని తయారుచేస్తారు. సుమారు 2½ గజాల పొడవు, 2 గజాల వెడల్పు కల్గి ఉంటుంది. 10, 12 సంవత్సరాలదాకా మన్నుతుంది. దీని సహాయంతో నీటిలో గంటకు 4–5 మైళ్ళు దూరం ప్రయాణం చేయవచ్చు. రూ. 50–00 నుంచి రూ. 90–00 ల దాకా ఖరీదు ఉంటుంది. తెడ్లతో వీటిని నడుపుతారు. గాలివానవల్ల ఈ దోనెకు ఎట్టిప్రమాదం సంభవించదు. పల్లెవాడే స్వయంగా తయారుచేస్తారు. ఏటినడిమి భాగంలో మోచేతి వల వేయడానికి, గిడసవల పన్నడానికి దీని నుపయోగిస్తారు (కో. 25, 35).

బుర్రనాచు: నీటిలో మొలిచే ఒకరకం నాచు (తె. 40).

బుర్రనెత్తలి: ఉ. బుర్నెత్తలి; పర్యా. పొణుకు నెత్తలి; నెత్తలి: నెత్తళ్ళ చేపలన్నింటికంటె గట్టి చేప. దీని తలపెద్దది. బుర్రపై నల్లమచ్చ ఉంటుంది. మాంసం గట్టిగా ఉంటుంది. పొట్టి మూతి. పొట్టి తోక. 3 రెక్కలుంటాయి. వెన్నున 1 దుమ్ము (ముల్లు) ఉంటుంది (కో. 45).

బుర్రపంకిడిగాడు: చూ. పంకిడిగాడు: సుమారు ఒకటిన్నర జానెడు పొడవున తెల్లగా ఉంటుంది. పొలుసుంటుంది (తె. 9).

బుర్రమాను: చుక్కాని తలుపు తగిలించిన పెద్ద కొయ్య (కో. 3).

బుర్రరొయ్య: చూ. రొయ్య: ఇది కొద్దిగ తెల్లగ ఉంటుంది. ఎరుపు రంగుగా కూడా ఉంటుంది. రెండుముళ్ళు, రెండురెక్కలూ ఉంటాయి. మీసా లుంటాయి (కో. 50).

బులకొక్కు: రూ. బుల్లకొక్కు: తెల్లగా బారుగా ఉండే యీ చేప మూతి బండగా ఉంటుంది. వెన్నుమీద రేసుంటుంది. శరీరం గరకుగా ఉంటుంది. అయితే ఇది మెత్తని చేప. బొమ్మిడాయి వలె ఉంటుంది. కొద్దిగా ఎర్రగా ఉంటుంది. జానెడుపొడవు. కొద్దిగా గుండ్రంగా ఉంటుంది (కో. 40).

బులస: సుమారు గజం పొడవున ఉండే ఒకరకం తెల్లరంగు చేప (కో. 9).

బులిబుచ్చిచుక్కలు: వరుసగా ఉండే మూడు నక్షత్రాలు. తూర్పున పొడిచి పడమరకు చేరుకుం టాయి (కో. 12).

బులుపిచ్చుక: పర్యా. చూ. నీటిబాతు: చేపలు తినే పక్షి. పిట్ట చిన్నది. కాళ్ళు, ముక్కు ఎర్రగా ఉంటాయి. మూతి, కాళ్ళు బాతును పోలి ఉంటాయి. కొన్ని ఎర్రగ, కొన్ని తెల్లగా, కొన్ని నల్లగా, ఉంటాయి. ఎక్కువగా తెల్లగానే వుంటాయి. రెక్కల సాయంతో ఎగిరిపోతుంటాయి. నీళ్ళలో ఒకచోట మునిగి మరొక చోట తేలుతుంది. అందుకే వీటికి నీటిబాతులని పేరు. ఎక్కువగా నీటిలోనే ఉంటాయి. తల పొడవుగా ఉంటుంది (కో. 51).

బులోతుదిమ్మ: కోలకర్ర లాగేందుకు అమర్చిన కొయ్యపీట (కో. 16).

బుల్లకొక్కు: రూ. చూ. బులకొక్కు (కో. 48).

బువనం బంతి: పెళ్ళిరోజున పప్పన్నం, పరమాన్నం, గారెలు, బూరెలు వండి, కలశానికి నమస్కరించి నైవేద్యంపెట్టి అందరూ కలిసి పంక్తిగా కూర్చొని చేసే భోజనం (రా. 21).

బుసక: మెత్తగా, సన్నగా ఉన్న ఇసుక (కో. 33).

బూజర: రూ. బూదరు మంచు. బూజరపట్టింది అంటే మంచు పట్టడం (రా. 17, 24).

బూడిద: ఉ. బూడ్డ, బూడ్డి, బూడ్డు: ఎండు చేపలను చెడిపోకుండా నిలువ ఉంచడంలో ఉపకరించే బూది (తె. 27).

బూడిదగాలం: చిన్నబోట్లలో వేటాడడానికి వాడే గాలాలు. ఈ గాలాలకు సొర్రచేపలు పడతాయి (కో. 45).

బూడిదబొంతు: చూ. బొంతు: బూడిదరంగు కలిగిన యీ చేప బొంతజాతికి చెందినది. కొన్ని ఎరుపు, తెలుపు కలిసిన రంగులో కూడా ఉంటాయి (కో. 6, 44).

బూతిమాగ: చూ. మాగ: మాగజాతి చేప. ఎరుపురం గులో ఉంటుంది. తలలావుగా ఉంటుంది. చెరువు లలో ఉండే బొచ్చె చేపలను పోలి గంభీరంగా ఉంటుంది (కో. 15).

బూదురు: రూ. చూ. బూజర. దట్టంగా పట్టిన మంచు (కో. 45).

బూరగచేకి: రూ. బూరగచేకు; చూ. చేకి: బూరగ చెట్టుకువలె ముళ్ళుంటాయి. ఈ ముళ్ళు వెన్ను మీదుంటాయి. చేకిజాతి చేప (కో. 12).

బూరాం: కొద్దిగా గుండ్రంగా ఉండే ఒకరకం చేప (కో. 36).

బూరిసిచేకి: రూ. బూరిసిచేకు, బొరిసిచేకి, బొలిసి చేకి; చూ. చేకి: నలుపురంగులో ఉంటుంది. రెండు రెక్కలు గద్దలా వెడల్పుగా ఉంటాయి. తోక సన్నగా, పొడవుగా బెత్తమువలె ఉంటుంది. పులి మచ్చలుంటాయి. బురద, కూనరొయ్యలు, నల్లులు వీటి ఆహారం. నోరు కిందిభాగాన, ముక్కు పై భాగాన ఉంటుంది. ముక్కుముందు కళ్ళుంటాయి. చర్మం అంతా ముల్లుంటుంది. లోపలిభాగం అరలు అరలుగా ఉంటుంది (కో. 4, 44-46, 50).

బూరిసిమాగ: రూ. బూరుసుమాగ; చూ. మాగ: మాగజాతి చేప. మూరెడు పైన పొడవుంటుంది. నలుపు, గోధుమ రంగులలో ఉంటుంది (కో. 44, 45).

బూరుగ: ఒకరకం చెట్టుకొయ్య. తేలికగా ఉండడం వల్ల దీనిని తెప్పలకు వాడుతారు (తె. 40).

బూరుగుకొయ్య: తెప్పలను తయారు చేయడానికి వాడే ఒకరకం చెట్టుకొయ్య (కో. 15).

బూరుగుబెండు: దీనికి నూలుతాడు కట్టి నీటిలో వదులుతారు. చిక్కం నీటిలో ఎక్కడ ఉన్నదో తెలియజేసే గుర్తుయిది (తె. 27).

బూరుసుమాగ: రూ. చూ. బూరిసిమాగ (కో. 44).

బూరుత్సె: శరీరం మీద నల్లని చుక్కలుండి, నాలుగు అంగుళాల దాకా పెరిగే చేప. కురుచగా ఉన్న దీని తోక ఆకారంలో గుండ్రంగా ఉంటుంది. మూతి

చిన్నది (తె. 23).

బూలిసిచేకి: రూ. బూలిసిచేకు; చూ. చేకి: ఐదు అడుగుల పొడవు, దాదాపు అంతే వెడల్పు ఉండి తెల్లగా ఉండే చేకిజాతి చేప. తోకపొడుగు. మూడు రెక్కలుంటాయి. మాంసం మెత్తగా, రుచిగా ఉంటుంది. ఎక్కువ మాంసం లభిస్తుంది. రూ. 40 నుంచి 50 ల దాకా ధర ఉంటుంది.

బూసి: జలగవలె సముద్రంలో చేపలను పట్టినెత్తురు తాగే జంతువు (కో. 15).

బోడికోనేవ: పది-పదకొండు అడుగుల పొడవు పెరిగే కోనేవ జాతిచేప. పచ్చగా, నల్లగా ఉంటుంది. కొమ్ముండదు. ఖరీదు రూ. 30 లనుంచి 40 ల దాకా ఉంటుంది. మంచి రుచిగల చేప. జబ్బుచేయదు. పెద్దవలలకు, గాలానికి పడుతుంది (కో. 15).

బెక్కుడాయి: మగపిట్ట తెలుపు రంగులోను, ఆడపిట్ట నలుపు రంగులోను ఉంటాయి. చిన్న పిట్టలు చేపలను తింటాయి (కో. 42).

బెంగాళిచేప: గుండ్రంగా ఉండే ఒకరకం తెల్లరంగు చేప (కో. 9).

బెజ్జాం: పర్యా. బొక్క: 1. చేపలు మావులోపలకు పోవడానికి ఏర్పరచబడిన ద్వారాలు. 2. పడవల నిర్మాణంలో చీలలు దింపే రంధ్రాలు 3. వల చినిగిన చోటకం (కో. 23, 38),

బెడిసులవల: పర్యా. చూ. తేలోల: పెద్దవలలో ఇది ఒక భాగం. ఇది పెద్ద వెడల్పైన కన్నులతోఅల్లిన వలభాగం. అన్ని పెద్దచేపలుపడే పెద్దవల. అందులో చిన్నకన్నులతో అల్లిన భాగం. తేళ్ళోల అంటారు (కో. 42).

బెండలు: కొబ్బరిపీచు. తప్పలలోనుంచి నీరు పడవలోనికిరాకుండా దీనితో కప్పివేస్తారు (కో. 47).

బెండలువేసేటక్క: పడవచెక్కలమధ్య ఖాళీలలో కొబ్బరినులకపెట్టి లోపలికిత్తటే కొయ్యసుత్తె (కో. 47).

బెండి: వల నీటిలో తేలడానికిగాను వలపైభాగాన కట్టిన కొయ్యలు. సాధారణంగా ఇవి కందికర్ర, గోమకర్ర, నేపాలంకర్ర, రెల్లికర్ర అయిఉంటాయి (కో. 40).

బెండికార: రూ. చూ. బెండికార (కో. 44, 49, 50).

బెండిగాలం: రూ. చూ. బెండ్లగాలం (కో. 38).

బెండు: పర్యా. కారట్లు, కార్కు, కార్క్‌ఫ్లోట్, జిల్లేడు, అవిసె, ములగ, బూరుగు, కాకెదురు, జులబారు, తిల్లకర్ర మొదలైన కొయ్యముక్కలను వలలకు, చేపలుపట్టే ఇతర పరికరాలకు వాడుతారు. ఐదారు అంగుళాల పొడవు. 1. గాలాల కొక్కెలు దారాన్ని నీటిలోముంచకుండా దారం నీటిపై తేలేందుకు వాడుతారు 2. చేపలకెరగావేసే తవుడు ముద్దను ఈ బెండుముక్కలకు కుచ్చుతారు 3. వలలు నీటిలో తేలేందుకు బెండ్లుకడతారు 4. చేపపడినట్లు గుర్తించడానికి బెండ్లు ఉపయోగపడతాయి 5. కదురుకు ఊచలోవేస్తారు 6. పొడవుబెండ్లను సూలు చుట్టడాని కుపయోగిస్తారు (కో. 1, 5, 7, 9, 10, 16, 18; తె. 3, 6, 9, 12, 15, 16, 20-24, 30, 32, 35, 36, 39; రా. 2, 6, 16-18, 21, 22, 25, 27, 29-31).

బెండుకట్ట: పర్యా. చూ. బెండుతాడు: కచ్చొల, పూసలపాయివల, జరుగువల, కండెలవల లేక మరేదయినా వలకు బెండ్లుకట్టినతాడు. ఇది వల పైభాగానఉంటుంది (కో. 33; రా. 14).

బెండుగాలం: రూ. చూ. బెండ్లగాలం (కో. 38).

బెండుతాడు: పర్యా. బెండుకట్ట: కచ్చొల, పూసల పాయివల, జరుగువల, కండెలవల, లేక మరేదైనా వలకు బెండ్లుకట్టినతాడు. ఇది వల పైభాగాన ఉంటుంది (కో. 18; తె. 36, 41; రా. 16).

బెండుతెప్ప: జీలుగబెండ్లు నాలుగుతెచ్చి ఈ తెప్పను ఈతపుల్లలతో కట్టుకడతారు. 6 అడుగుల పొడవు, 4 అడుగుల వెడల్పు ఉంటుంది. చెరువులలో లోతు ప్రదేశాలకు నీటిపైనవెళ్ళి ఇద్దరు కంర్రోలను, ఒకరు విసురొలను తవుడుఉండలను ఉపయోగించి చేపలు పడతారు (తె. 14) (చూ. చి. 83).

బెండుముక్క: గాలంతాడుకు కొద్దిచివరలో కట్టిన బెండు (కో. 19).

బెండువల: బ. బెండ్లవల; పర్యా. చూ. కచ్చెదొల: ఇది సుమారు దెబ్బైబారల పొడవు, గజంవెడల్పు కలిగి దీర్ఘచతురస్రాకారంగా ఉంటుంది. వెడల్పులో 16 కళ్ళుంటాయి. పొడవులో లెక్కలేనన్ని కళ్ళుంటాయి. 16 కళ్ళకొకపూస, 25 కళ్ళకొక కార్కు కడతారు. ఒక్కొక్క కన్ను రెండువేళ్ళనుంచి 8 వేళ్ళుపట్టేటంత పరిమాణంకలిగి ఉంటుంది. వల పైభాగంలో బెండ్లుకడతారు. కాబట్టి బెండ్లవల అంటారు. పక్కలలో వల నీటిమీద తేలేందుకుగాను 'ఫ్లోట్స్' పెడతారు. సాధారణంగా జిల్లేడుబెండ్లు వాడుతారు. ఒకటోనెంబరు లేదా రెండోనెంబరు దారంతో అల్లుతారు. రెండుమూడువేళ్ళ పరిమాణం కళ్ళుగల వలలో పుల్లర్లు, పూరం, మొయ్యచేపలు

పడతాయి. నాలుగువేళ్ళ పరిమాణం కన్నుగల వలలో చిత్తర, గరిటె, వాలగచేపలు పడతాయి. ఐదు వేళ్ళదానితో తెల్లచేపలూ, ఆరేళ్ళకళ్ళ పరిమాణం గల వలలో బొచ్చె, మోసు, వాలగచేపలూ పడతాయి. ఇవిగాక తేడువ, పాపెర, పరక, వల్లెంక, మట్ట మొదలైన చేపలుకూడాపడతాయి. కలచిన్న చెరుగు, గుడ్డి చెరగు ఒంటిపోగు చెరగు, కాసి రెక్కలచెరగు, బొటేల చెరగు మొదలైన వలలను కచ్చలొలలు అని అంటారు (తె. 37).

బెండ్లగాలం: ఉ. బెండులగాలం; రూ. బెండిగాలం; ఒక సన్నటి పొడవుపాటి వెదురుకర్రకు నూలు దారంకట్టి మధ్య బెండుకడతారు. దారానికి చివరలో గాలంకడతారు. ఎరనొకదానిని గాలానికి గుచ్చి నీటిలో విసరుతారు. బెండు నీటిమీద తేలియాడుతుంటుంది. బెండుమునిగితే చేప గాలానికి చిక్కినట్లుతలంచి గాలాన్ని బయటకులాగుతారు. బెండ్లగాలానికి సాధారణంగా జెల్లలుపడతాయి (కో. 38; రా. 18, 19).

బెండ్లతాడు: వల పైభాగాన ముఖ్యంగా బెండ్లవలకు కట్టేతాడు (తె. 39).

బెత్త: నాలుగువేళ్ళుచేర్చిన అడ్డుకొలత. చేపలపొడవు, వెడల్పులను బెత్తలతో కొలుస్తారు (కో. 54).

బెత్తపాయిరం: పెద్దవల (విసురువలల జాతి)లో ఉన్న వెడల్పైనకన్ను. బెత్తెడువెడల్పునఉంటుంది. వలకన్నులు దెబ్బతినకుండా ఉండేందుకు దీనిని కడతారు (రా. 35).

బెత్తం: గాలంచువ్వ. ఇది వెదురుజాతికిచెందిన కర్ర (రా. 31).

బెత్తంపుల్ల: పర్యా. చూ. అర్ణం: పడవచెక్కలను కదలకుండా కట్టేందుకు వాటికున్నబెజ్జాలలో నులకతాడును దూర్చడానికి ఉపయోగించే సూదిలాంటి పరికరం. ఇది గొడుగుచువ్వనుపోలి ఉంటుంది (కో. 47).

బెత్తాడేవల: విసురువలల జాతివల. దీని కన్నుపరిమాణం బెత్తెడుఉంటుంది. చూడటానికి కచ్చొలవలె ఉంటుంది. బొచ్చెలు, చిత్తర, వాలగ మొదలైన రకాలచేపలు పడతాయి (కో. 22; తె. 38).

బెత్నంతాడు: వలకుపైన బెండ్లుకట్టడానికి కట్టిన నూలుతాడు (తె. 6).

బెత్తు: 1. వలకన్నుల పరిమాణాన్ని నిర్ణయించే పరికరం. ఈ బెత్తు ఎంత పరిమాణంలో ఉంటుందో అంత పరిమాణంగల కన్నులుంటాయి 2. వల తగిలించే కొయ్యపలకలు (రా. 8).

బెత్తె: పర్యా. బెత్తెపరిగ: సుమారు వేలెడుపొడవున, అరచేతి వెడల్పునఉండే తెల్లటిచేప. తప్పడముట్టి కలిగిఉంటుంది. పొలుసు ఎక్కువ. వెన్నుమీద నలుపు. పొట్టకింద తెలుపుగాఉంటుంది. నోరుచిన్నది. తోక చీలిఉంటుంది (కో. 27, 41, 50, తె. 41).

బెత్తెకన్ను: ఇరగొలలో మడికింది వలభాగం (కో.14).

బెత్తెపరిగ: పర్యా. చూ. బెత్తె: సుమారు వేలెడుపొడవున, అరచేతివెడల్పునఉండే తెల్లటిచేప. తప్పడముట్టికలిగిఉంటుంది. పొలుసు ఎక్కువ. వెన్నుమీద నలుపు, పొట్టకింద తెలుపుగా ఉంటుంది. నోరు చిన్నది. తోక చీలిఉంటుంది (తె. 41).

బెద్దకాయిలం: సుమారు రెండు అరచేతులవెడల్పున, జానెడుపొడవున ఉంటుంది. చిన్నమూతి, మట్టతోక, సన్నటిపొలుసు కలిగిఉంటుంది (తె. 28).

బెద్దజమ్మి: ఒకరకం పెద్దచేప. మగచేప పిల్లలను అంగుళంమేరకు పెరిగేదాకా పెంచుతుంది. ఒక్కొక్కటి రూ. 3 ల నుంచి 4 లదాకా ధర పలుకుతుంది (తె. 16, 19).

బెద్దపర్సె: రూ. చూ. పెద్దపర్సె (తె. 19).

బెన్నవల: కచ్చలొలలో ఇదొకరకం. దీని కన్నుపరిమాణం చిన్నది (తె. 6).

బెంతలు: ఉ. బెందలు; సుమారు అరజానెడు పొడవున తెల్లగాఉండే చేప. ముళ్ళుంటాయి. వెన్నుపొరకు ముల్లుంటుంది. చిన్నబెంత, పెద్దబెంత అని ఇవి రెండురకాలు (తె. 6).

బెంద: మావులాంటి చేపలబట్టే పరికరం. వెదురు పుల్లలతో తయారుచేస్తారు. దీనికి అసు ఉంటుంది (కో. 42) (చూ. చి. 62).

బెంద జెలగ: ఉప్పునీటిలో పాకే జలగ (కో. 36).

బెందపుల్ల: బెందకు ఉపయోగించిన పుల్లలు (కో.42).

బెందికార: ఉ. బిందుకార, బెందిగార; బ. వ. బెందిగాళ్ళు; పర్యా. సివిడాలు: సుమారు 4 అంగుళాల వెడల్పుఉండే కారజాతిచేప. తెల్లగా, గుండ్రంగా ఉంటుంది. పళ్ళుంటాయి. గూబలు, బొడ్డుదగ్గర ముళ్ళు కలిగిఉంటాయి. దీనికి సొంగె ఎక్కువ. పొలుసుండదు. ఒళవ ఉంటుంది. మూడురెక్కలుంటాయి. తోక సన్నగా, పొట్టిగా ఉంటుంది. వెండి, గురివిందరంగులో ఉండి, పీపురెక్క చివరి అంచులు నల్లగా ఉంటాయి (కో. 39, 45, 50, 53, 54).

బెర్లింతాడు: రూ. బెల్లింతాడు: వలకు పైన బెండ్లు

కట్టడానికి కట్టిన నూలుతాడు (తె. 7, 33, 35).

బెలిగార: చూ. కార: ఒకరకం చేప (కో. 46).

బెలుగు: తెప్పలకు బిగించే మేకు. ఒక కొయ్యతో మరొక తెప్ప కొయ్యను ఈ బెలుగుతో బిగిస్తారు. ఇది 'సిరిమాను' కొయ్య (తె. 40).

బెలుం: వల అల్లకంలోవాడే అలిగె (బద్ద). దీనికి నూలుపోసుకుని దానితో మూలగవలకు కడతారు. ఎలుంకర్ర (తె. 1; రా. 31, 34, 36).

బెలూను: బ. బెలూన్లు, వలను నీటిపై తేల్చే సాధనం (కో. 4, 9).

బెల్లింతాడు: రూ. చూ. బెర్లింతాడు (తె. 33, 35).

బెళ్ళగడ్డ: ఒకరకం చేప (కో. 50).

బెవర్లు: చేపలుపట్టే ఒక జాతి (కో. 50).

బెస్తలు: చేపలుపట్టి అమ్మేవారు (రా. 27).

బెస్తగువ్వ: పొడుగు ముక్కును, పొడుగు మెడను, పొడుగు కాళ్ళను, రెక్కలను కలిగి నల్లరంగుమీద మచ్చలు మచ్చలుగా ఉండే పక్షి. నీటిలోని చేపలనుపట్టి తింటుంది (రా. 25).

బెస్తరొయ్య: చూ. రొయ్య: వరదరొయ్యకు మారు పేరు (కో. 16).

బెస్తలు: రూ. బెస్తవాండ్లు, బెస్తోళ్ళు; పర్యా. ముత్తరాసులు: చేపలు పట్టేవారు (కో. 18; తె. 7, 12, 15, 22-24, 27-29).

బెస్తవల: ఉ. బేస్తవల: ఆదిలో దేవుడు ప్రత్యక్షమై వీరికి విష్ణుచక్రం ఆకారంలోఉండే విసురువలను ప్రసాదించాడట. అదే బెస్తవల పూర్వగాథ అని చెప్తారు (రా. 23).

బెస్తవాండ్లు: రూ. చూ. బెస్తలు (కో. 44, 52; తె. 3-6, 11, 18, 30-32).

బెస్తవాళ్ళు: రూ. చూ. బెస్తలు (రా. 5).

బేంచ: ఉ. బేన్స, బేన్సు; పర్యా. చందమామ: మూతి కొంచెం పైకిఉంటుంది. చేప సన్నగా ఉంటుంది. సన్నటి పొలుసు. తోక చీలిఉంటుంది. తెలుపు-ఎరుపు కలిసిన రంగులో ఉంటుంది. నాలుగు అంగుళాలు పెరుగుతుంది. దీనికి పొట్టకు ఐదు, పైన ఒకటి ఈకలుంటాయి (తె. 13).

బేట: బ. బేట్లు: ముక్కట్టు లంగరుకు అడుగుభాగంలో వేసే కొయ్యముక్క (కో. 31).

బేటిసాయ: రూ. బేడిశాయి: తెలుపు, నలుపు రంగు కలిసిన చిన్నచేప. నీళ్ళమీద వేగంగా వెళ్ళిపోగలదు (కో. 24, 26).

బేటు: పర్యా. చూ. రాయి: తూనికకుపయోగించే రాయి (తె. 19).

బేటువాగుండు: రాయివలె గట్టిగా ఉండడం (తె.19).

బేడవాటా: రెండవాల భాగం. పెద్దవలలో పడిన చేపలలో బేడభాగం (కో. 53).

బేడిస: ఉ. బెడిస, బెడ్సె; రూ. బేడ్సెం, బేడిచె, బేడిసి, బేడ్సె; పర్యా. వెన్నుపూస చేప, ఇల్లంబాయి: సుమారు మూడు అంగుళాల పొడవుండి, రెండంగుళాల వెడల్పుండే చిన్నరకం తెల్లటిచేప. బల్ల పరుపుగా ఉండే వీపుమీద ఒక రెక్క కింది రెక్కకు పైభాగంలో ఉంటుంది. రెక్కలు పచ్చగా ఉంటాయి. మీసాలు, ముళ్ళు ఉండవు. తోక చిన్నది. నోరు చిన్నది. మూతి సన్నగా, పొడవుగా ఉంటుంది. చేప దబ్బగా, పొట్ట వెడల్పుగా ఉంటుంది. వీటిని పథ్యానికి వాడుతారు. మంచి రుచిగల చేప. వీటినితింటే బాలింతలకు పాలు పడతాయంటారు. ఇది ఆకుమెత్తళ్ళు ఆకారంలో ఉంటుంది. నీళ్ళమీద ఎగురుతూ వేగంగా ఈదుతుంది. 'బేడిసాల'తో ఈ చేపలను పడతారు. ప్రవహించే నీళ్ళలో, చెరువులలో దొరుకుతుంది. (కో. 3, 4, 8, 25, 28, 40, 42; తె. 1,2, 26, 41; రా. 2, 11, 13-18-22, 24-27, 36) జ. రూ. ఆకు—, కత్తి—.

బేడిసపరిగ(లు): చూ. పరిగ: బేడిస చేపలవలె తెల్లగా మెరిసే పరిగజాతి చేప. ఇది బల్ల పరుపుగా, పొడవుగా వుంటుంది. పిత్తపరిగకంటె కొంచెం వెడల్పు ఎక్కువగా ఉంటుంది. తెల్లగా చిన్న మెరుపు కలిగి ఉంటుంది. కడుపు భాగం చాలా మెత్తగా ఉండి, శరీరంనిండా చిన్న పొలుసులు కలిగి ఉంటుంది. తల వెనుక రెండు రెక్కలు, తోక చివర ఒక రెక్క ఉంటాయి (కో. 51, 54).

బేడిసలగాలం: పర్యా. చూ. రవ్వగాలం: చేపలు పట్టేగాలం. ఇరవై నెంబరునూలు ఎనిమిది పోగులు పోసి వడికిన మూడు బారల దారాన్ని మూడు బారల చువ్వకు కడతారు. ఈ దారానికి చివరగా గాలాలు కడతారు. వానపాములు ఎరలుగా వాడుతారు. బేడిసలు, బుడ్డపక్క మొదలైన చేపలు పడతాయి (రా. 1).

బేడిసలతాడు: పర్యా. అల్లెతాడు: చేపలను కలవరపెట్టి పట్టే పద్ధతి. దీనికి నల్గురు మనుష్యులు అవసరం. ఒక తాడుకు తాటేకులు కడతారు. రెండు చివరలు మనుష్యులు పట్టుకొని మొలలోతు నీళ్ళలో ఈతాడు తిప్పుకుంటూ వస్తారు. తాటేకులు చూచి

చేపలు కలవరపడిపోయి ఒక పక్కకు చేరుతాయి. అటుపక్కనే మరోయిద్దరు ఒక గుడ్డను పట్టుకొని ఉంటారు. తాబేకులను చూచి భయపడిన చేపలు ఈ గుడ్డలో జారబడతాయి. ఆ గుడ్డను మడిచి, వెలుపలికి తెచ్చి చేపలను తీసుకుంటారు (రా. 1).

బేడిసవల: రూ. బేశొన్నల: చూడడానికి పలుచనవల, సిరగొలల లాగానే ఉంటుంది. 60 నెంబరు నూలుతో యీ వల అల్లుతారు. పై రెండు వలలవలె కాక ఈ వల మూరెడు పొడవు మాత్రమే ఉంటుంది. దీనిలో బేడిస, మోసు, పరిగ, జెల్ల చేపలు పడతాయి. ఇది కొంటివలవలెనే ఉంటుంది. వలను ఏటిలో విసిరి రెండు వైపుల పట్టుకుని ఇద్దరు మనుష్యులు లాగితే చేపలు పడతాయి. 45 మూరల పొడవు ఉంటుంది. దీనికి మధ్యలో 1 గజానికొక కర్ర కడతారు. ఈ కర్రలు వల కుప్పపడకుండా చేస్తాయి (కో. 42; తె. 41; (రా. 27).

బేడేలు: ఒకరకమైన ఆభరణం (కో. 33).

బేడ్డె: నీటిలో తేలివున్న పడవ పక్క పైభాగం (కో. 22).

బేన్సు: ఉ. బీంచ; పర్యా. చూ. చందమామ చేప: సుమారు జానెడు పొడవున తెల్లగా, దొడ్డుగా ఉంటుంది. మూతి సన్నం, మూతికింద అటూఇటూ రెండు ఈకలుంటాయి. కడుపుమీద (అంటే మధ్య భాగంలో) రెండు ఈకలు, చివరలో ఒక ఈక, వెన్నుచివర పైభాగానికి సరిగ్గా కిందివైపున ఒక ఈక ఉంటుంది (తె. 26).

బేపినాలుక: నెమలి చిప్పకు మారుపేరు. నాలుక జాతి చేప (కో. 54).

బేరగాళ్ళు: చేపలను కొనుక్కొని మారు బేరానికి అమ్ముకునేవాళ్ళు (రా. 25).

బేరిచుక్కలు: వరుసగా ఉండే మూడు నక్షత్రాలు (రా. 11).

బేలువాయ: ఒకరకం చేప (కో. 4).

బేలకట్టు: వలను ముంచడానికి అడుగునకట్టే పూస. బేలకట్టును రేకుతో తయారుచేస్తారు. మరీ దొడ్డుగా ఉంటే బాగుండదు. అందుకని బేలకట్టు రేకు మలచి వలకు పూసలు వేస్తారు (తె. 29).

బైకిలి: పర్యా. చూ. కీలుపూత; చూ. కీలి: నామాలు కలిగిన కీలిజాతి చేప. రాళ్ళ సందులలో ఉంటాయి. సముద్రం పోటు వచ్చినపుడు నదీ ముఖద్వారంలో ప్రవేశించి కొన్ని సమయాలలో తిరిగి వెళ్ళలేక అక్కడే బతుకుతాయి. దీనిని బీదవారు తింటారు. మొప్పకు ముళ్ళుంటాయి. వీపురెక్క ఒకటి ఉంటుంది. గుదం రెక్కకు మూడు ముళ్ళుంటాయి. శరీరం రంగు వెండివలెఉండి చారలుంటాయి. మూతి ముందుకు చొచ్చుకొని ఉంటుంది. పెదిమలు మందంగా ఉంటాయి. రొయ్యలు, పీతలు, నాచు, కీటకాలు వీటి ఆహారం. ఉప్పాడ, భీముని పట్నం, పూడిమడక, కోనాడలలో దొరుకుతాయి. విసురొల, కొంటివల, పెద్దొలలతో పడతారు (కో. 53).

బైన్సపెండ: గేదెపేడ. ఎండుచేపలను కుండలోపోసి గాలి చీమలు లోనికి చొరకుండా మూతబెట్టి, మూత చుట్టూ మట్టిమెత్తి, పైన పేడ పులుముతారు(తె.19).

బైరు: పర్యా. బైరువా: చేపలను తన్నుకుపోయే ఒక పక్షి (తె. 14).

బైరువా: పర్యా. చూ. బైరు: చేపలను తన్నుకుపోయే ఒక పక్షి (కో. 28).

బొక్క: రూ. బక్క; పర్యా. బెజ్జం: 1. కదురుకువేసే బిళ్ళకు చేయబడిన రంధ్రం (తె. 29) 2. ఊరుకు పైన చేపలను తీసుకోవడానికి అనువుగా చెయ్యి లోపలకు జొనపడానికి వీలుగా ఏర్పరచబడిన రంధ్రం (తె. 23) 3. ఎలుంకు చివరల రెండు వైపులాఉన్న రంధ్రాలు (తె. 1, 16).

బొక్కచీడవ: చూ. చీడవ: 8 అంగుళాల పొడవు, రెండు అంగుళాల వెడల్పు ఉండే చీడవ జాతిచేప (తె. 13).

బొక్కతాబేలు: ఉ. బొక్కతాంబేలు; చూ. తాబేలు: తాబేలు ఆకారంలో ఉంటుంది. మీద కొచ్చగా ఉంటుంది. పొట్టమీద నల్లటి చుక్కలుంటాయి. పైన రంపంవలె పొచ్చెలు పొచ్చెలుగా ఉంటాయి (తె. 14, 16).

బొక్కపడుదు: వలకు కంతపడడం (కో. 33).

బొక్కలవల: ఈ వల సుమారు రెండుమూడు మూరల పొడవుంటుంది. దీని కన్ను రెండు వేళ్ళు దూరేటంత పరిమాణంలో ఉంటుంది (కో. 29).

బొక్కలవాగు: చేపలు దొరికే ఒక వాగు (తె. 24).

బొక్కలు: పడవచెక్కలకు చేసే రంధ్రాలు (కో. 53).

బొక్కలుచేయు: పర్యా. చూ. గుడుచేయు: చేప నీటి అడుగుభాగాన నాచుమొక్కలున్నచోట గుడ్లుపెట్టేందుకు గుంటలు ఏర్పరచు కోవడం (తె. 16).

బొక్కవడుగు: సుమారు పది అంగుళాల పొడవున తెల్లగా ఉండే యీ చేప మూతిపొట్టిగా, తోక మట్టగా ఉంటుంది. పళ్ళుండవు. పొడవైన రెండు

రెక్కలుంటాయి. వెన్ను పసుపురంగులో ఉంటుంది, పొలుసుండదు. తోకనుంచి నడుందాకా ముళ్ళుంటాయి. దీని మాంసం మెత్తగా, రుచిగా ఉంటుంది (కో. 45).

బొక్కసొర: ఉ. బొక్కు సొర, బొక్కిచొటి, బొక్కిసొర, బొక్కుసొర; పర్యా. చూ. గున్న సొర; చూ. సొర: ఏడు అడుగులదాకా పెరుగుతుంది. ముక్కుపొట్టిగాను, గుండ్రంగాను, నోటితో సమానమైన వెడల్పుగానూ ఉంటుంది. ముక్కుతో గాలి పీలుస్తుంది. ఏకొరసల పళ్ళుంటాయి. కింది దౌడకు పళ్ళు త్రికోణాకారంగా ఉండి, పై పళ్ళకన్న చిన్నవిగ ఉంటాయి. ముందు పక్కరెక్కలు (Pectoral fins) కొడవలి ఆకారంలో ఉంటాయి. వీపు కాఫీరంగు లేక నీలం బూడిదరంగు (Bluish gray) లో ఉంటుంది. వెన్నున ఒక రెక్క ఉంటుంది. కిందిభాగం తెల్లగ ఉంటుంది. చేపనుంచి నూనె తీస్తారు. ఇది చిన్నచేపలను, రొయ్యలను తింటుంది. రెక్కల చివరలు నల్లగ ఉంటాయి. రొయ్యలను ఎరలుగా ఉపయోగించి వీటిని గాలాలతో పడతారు. తోక బదులాగుంటుంది. పిల్లలను కడుపులో పెంచి నీటిలోకి వదులుతుంది (కో. 15, 41-46, 49, 50, 51).

బొగడ: కొయ్యకర్ర చివరలో సన్నగా ఉండేది(కో.34)

బొగడకాయ: నూలుకు రంగువేయడాని కుపయోగించే కాయ. ఈ కాయలు కొన్నిరోట్లో వేసి దంచి బాగా పాకం వచ్చేదాకా ఉంచి ఒక కుండలో వేసి రెండు కుంచాల కాయలకు ఒక బిందెడు నీళ్ళుపోసి ఒక వారంరోజులు ఊరబెట్టి, వలను మగ్గంలాగా సాగగట్టి రంగును గుడ్డతో ముంచి ఆ వలకు అద్దుతారు. ఆ తర్వాత వలను ఎండలో వేలాడకడతారు. ఆ విధంగా ఆరు-ఏడు పూతలదాకా పెట్టిన తరువాత దానికి రాగితీగ రంగు వస్తుంది. ఆ తరువాత వలను వాడుతుండగానే నాలుగైదు రోజులలో ఆ రంగు నల్లగామారి పోతుంది. కసకాయలను కూడా వాడుతారు (కో. 35).

బొగడసొర: చూ. సొర: సొరజాతి చేప. చాలా లావుగా ఉంటుంది. రెక్కలుంటాయి. మనుష్యలను విసురుతుంది (కో. 47).

బొగ్గుల్లోకత్తావ: కత్తావమధ్యభాగం (కో. 38).

బొగ్గుల్లోచెక్క: కాకచెక్క, పడవచెక్కలు వంపు రావడానికి ఆముదంతో కాస్తారు (కో. 37).

బొంక: దీనిని ఎవరూ తినరు. దీనికి ఎదర పళ్ళుంటాయి. బొంకులావుగా ఉంటుంది. తోలుమందం. దీని తోలుతో తప్పెట్లు కడతారు (కో. 16).

బొంగ¹: రూ. చూ. బుంగ (కో. 53),

బొంగ²: బ. బొంగలు: తిత్తివలనులాగి తాళ్ళతో కట్టడానికుపయోగించే బొంగులు (కో. 9, 53).

బొంగడం: ఒకవైపు వెడల్పుగాఉండి పోనుపోను రెండోవైపు సన్నగా ఉంటుంది. పైన తెలుపు, ఎరుపురంగుల గీతలుండి పొడవుగా ఉంటుంది (కో. 23).

బొంగడినాచు: ఒకరకం నాచుమొక్క (కో. 33).

బొంగర్లు: 'గన్నెగొడిపె' ఆకారంలోఉండే యీ చేప పొలుసుకలిగి ఉంటుంది. విల్కులు పొడువుగా, దొడ్డుగాఉంటాయి (తె. 16).

బొంగు: తెప్పను నడపడానికుపయోగించే పొడవుపాటి వెదురుబొంగు. వీటితో తెప్పనుకూడా నిర్మిస్తారు. బొంగులుచీల్చి అరిగోలుగా కడతారు (తె. 9, 29; రా. 28, 31).

బొంగుకర్ర: తెప్పను నిర్మించడానికి వాడేకొయ్య (కో. 38).

బొంగుగొడిపె: పెద్దచేప. మూడంగుళాల పొడవున ఉంటుంది. కొంచెం పచ్చరంగులో ఉంటుంది. మూతి చిన్నది. తోక పంగచీలి ఉంటుంది. పొలుసుకలిగి ఉంటుంది (తె. 13).

బొంగుచేప: పర్యా. కుంకము: ఇది వెడల్పుగాను, కొద్దిగానుఉంటుంది. వెన్నుమధ్య పూసలు, పూసలుగా ఉంటుంది. అందువల్ల దీనిని బొంగుచేప అని పిలుస్తారు (కో. 15).

బొంగురొయ్య: చూ. రొయ్య; పర్యా. చూ. చప్పనీళ్ళ రొయ్య. ఉప్పునీటిలో ఉండే రొయ్య (కో. 22).

బొచ్చ: ఇనుపరేకుతో తయారు చేసిన చేటవంటి పరికరం. దీనితో నీళ్ళు ఎగ చిమ్ముతారు (కో. 15).

బొచ్చి: సుమారు ఆరు అడుగుల పొడవు పెరిగే యీ చేప 70 కేజీల దాకా బరువు తూగుతుంది. ఇది వెడల్పుచేప. రెక్కలు మేవకులాగా ఉంటాయి. వెన్ను నల్లగా, పొట్టతెల్లగా, చేప గుండ్రంగా ఉంటుంది. తల పెదల్పు. ముక్కుమీద పల్చని చర్మం ఉంటుంది. పై పెదవి ఉండదు. కిందిపెదవి మొద్దుగాఉంటుంది. వీపురెక్క పెద్దదిగా, కిందిరెక్క కంటె ముందుభాగంలోనూ, గుదంరెక్క చిన్నదిగానూ ఉంటాయి. పక్కగీత పూర్తిగాఉండి, తోక రెక్కదాకాఉంటుంది. రెక్కలు నల్లగా ఉంటాయి. మంచినీటి చెరువులలో, నదులలో, నదీముఖద్వారా

లలో, ఉప్పునీటిలో దొరుకుతుంది. చాలా చురుకుగా ఉండి వలలనుంచిమాకి తప్పించుకుపోగలదు. ఇది చాల మొండిచేప. నాచు, నత్తలు, పీతలను తింటాయి (కో. 5, 22, 23, 25, 27, 28; తె. 40).

బొచ్చిజెల్ల: చేప సన్నగా, తల లావుగా, బద్దగా తోక పొడవుగాఉండే పసుపు లేక ఎరుపురంగు చేప (కో. 12, 14).

బొచ్చు: రూ. చూ. బొచ్చె (కో. 4, 35, 36, 45; తె. 41).

బొచ్చె[1]: సుమారు రెండుమూరల పొడవున, ఒక మూరవెడల్పున తెల్లగాఉండే చేప. పదికిలోల బరువు తూగుతుంది. తల లావుగా, పొట్ట వెడల్పుగా, తోక సన్నగాఉంటుంది. పొలుసు రూపాయిబిళ్ళవెడల్పున, రెండురూపాయిబిళ్ళల మందంలో ఉంటుంది. వెనుక భాగంలో రంపపుపళ్ళలాగా ఉంటుంది. వెన్నుమీద నల్లగా, పొట్టకింద తెల్లగా పొట్టనుంచి తలవైపు లావుగా తోకవైపున సన్నగాఉంటుంది. మూతి పొట్టిగా, తోక కత్తెరవలలాగా ఉంటాయి. తల గుండ్రంగాఉండి కళ్ళుపెద్దవిగా ఉండి పక్కలకు ఉంటాయి. పళ్ళుండవు. చెంపలు(చెమికలు) పెద్దవిగా ఉంటాయి. తోక చీలివుండి నల్లగా గెండతోక ఉన్నట్లుంటుంది. ఈ చేపకు రెక్కలు ముళ్ళు ఉంటాయి. వెన్నుమీద పెద్ద ఈకఉంటుంది. వీపున రెండు రెక్కలుంటాయి. కిందిరెక్కకు ఒక ముల్లుంటుంది. గుదంరెక్కకు నాలుగు ముళ్ళుంటాయి. తోక 'వి' (V) ఆకారంలో చీలివుంటుంది. కొన్నింటి శరీరం ఎర్ర కుంకుమరంగులో ఉంటుంది. ముందు వీపురెక్క నల్లగా ఉంటుంది. తక్కిన రెక్కలు ఊదారంగులో ఉండి చివరలు నల్లగా ఉంటాయి. కొన్నిచేపలలో కంటిమీద నల్లటిమచ్చ ఉంటుంది. కొరమేను, వాలుగల మాదిరిగా పొడవుండదు. కానీ రెక్కలు, ఈకలు, కొరమేనుచేపకు వలెనే ఉంటాయి. ఈ చేప మంచి రుచి. మట్టి దీని ఆహారమంటారు. చెరువులలో మడుగులలో ఈ చేపలు ఎక్కువగా దొరుకుతాయి చూ. చి. 168 (కో. 4, 5, 16, 18, 22, 25, 27-29, 33-35, 40, 52; తె. 3, 6, 7, 13-16, 23, 26-28, 33, 36, 37, 39-41; రా. 11-13, 15, 35).

బొచ్చె[2]: రూ. పొచ్చె: పర్యా. పొణికె, బొప్పి, మీద బొరుకు, సప్పిడి: తాబేటి శరీరంమీదఉండే పొణికె. చాలా గట్టిగాఉంటుంది. శరీరాన్ని ఇందులో దాచుకొని శత్రువులనుండి రక్షించుకుంటుంది. వైద్యం లోనికి పనికివస్తుంది. నీళ్ళలో అరగదీసిపోస్తే పిల్లల విరోచనాలు తగ్గుతాయి. నడుం నొప్పులకు, మలలకు చెంపనొప్పులకు ఉపయోగిస్తారు. దీనిని కాల్చి పైర్లచీడలకు పొగవేస్తే చీడలు నశిస్తాయి (తె. 16).

బొచ్చె[3]: ఇనుపరేకుతో తయారుచేసినవి. వెడల్పుగా ఉంటాయి. వీటిలో చేపలుంచుకొని ఆడవాళ్ళు అమ్ముతుంటారు (రా. 27).

బొచ్చె[1]: జ. రూ: కట్లా—, కిష్ట, కుమ్మరి—, తడక—.

బొచ్చెపెంకు: కుండపెంకు, తిర్రి ఉపయోగించే టప్పుడు నీళ్ళు ఎగజల్లే సాధనం (కో. 12).

బొచ్చెమగడు: బొచ్చెజాతిచేప. సుమారు ఒకటిన్నర అడుగు పొడవు, రెండు అంగుళాల వెడల్పుఉండే తెల్లటిచేప. వెడల్పయిన మూతి, సన్నటి పొలుసు కలిగిఉంటుంది. పెద్ద మీసాలుంటాయి. తోక మట్టం (తె. 24).

బొచ్చెల ఉచ్చులు: ఈ వుచ్చులో బొచ్చె చేపలు పడతాయి (కో. 33).

బొచ్చెలమేనమాన: సన్నని పొలుసుకలిగి వెడల్పుగా ఉండే తెలుపురంగు చేప (తె. 26).

బొచ్చెలవల: పర్యా. బొచ్చెలపాండి: చూడటానికి కచ్చులవలవలెనే ఉంటుంది. కాని దీనికళ్ళు పెద్దవి. వెడల్పు 6 చదరపు అంగుళాలు ఎక్కువ. అందుచేత పెద్దచేపలు పడతాయి. వల అడుగున పూసలుండవు. దీనిలో వాలగచేపలు పడతాయి (తె. 33, 36).

బొచ్చెవలపాండి: పర్యా. చూ. బొచ్చెలవల: చూడ డానికి కచ్చులొలవలెనే ఉంటుంది. కాని దీనికళ్ళు పెద్దవి. వెడల్పు 6 చ. అంగుళాలు ఎక్కువ. అందు చేత పెద్దచేపలు పడతాయి. వల అడుగున పూస లుండవు. దీనిలో వాలగచేపలు పడతాయి (తె. 33, 35; రా. 31).

బొజ్జ: పర్యా. చూ. కడుపు: వల మధ్యలో అమర్చిన వెదురుకొయ్యలను కడుపు అంటారు. తెప్పలోపలి భాగం (కో. 7, 9, 26, 27, 35, 36, 38; తె. 26, 27).

బొటాయివల: రూ. చూ. బొటారి (రా. 16).

బొటారి: ఉ. బొటారు, బొట్టారి; రూ. బటారి, బుటార, బటావల, బొటాయివల, బొటారొలు: కండెవలల జాతికి చెందిన వల. సుమారు 40 బారల పొడవు, 4½ మూరల వెడల్పుఉండే ఈ వల కన్ను పరి

మాణం మాత్రం బొటనవేలు దూరేటంత ఉంటుంది. ఇది చిటారికంటె పెద్దది. నీళ్ళమీద యీ వలను విసరుతారు. తర్వాత నీళ్ళమీద చేతితోగానీ, కర్రతోగానీ చప్పుడుచేస్తారు. అప్పుడు చేపలు బెదిరి వలకన్నులలో చిక్కిపోతాయి. 30 కన్నుల పొడవుంటుంది. నడుములోతు నీళ్ళలో ఈ వల విసిరి చేపలు పడతారు. ఐదు పోగులదారం కలిపి పేని ఆ దారంతో వల అల్లుతారు. ఇందులో ఎక్కువగా కొరడలు చేపలు పడతాయి. పెద్దవలతో పోలిక ఉంటుంది (రా. 6, 8, 13, 17, 18, 20, 22-25). ఈ వలకు పైన జిల్లేడుబెండ్లు, అడుగుభాగంలో మట్టి పూసలు కడతారు. నీటిమీద వదలి చేపలు పడతారు (తె. 40).

బొట్ట: చేపలుపట్టడానికి వాడే ఒకరకం సాధనం. దీనిని నీళ్ళలో బోర్లించి, తుమ్మమండలను దీనిపైన కప్పుతారు. నీడకోసం యీ బొట్టలోనికి చేపలు వస్తాయి. అప్పుడు యీ తుమ్మమండలు తీసివేసి బొట్ట తీసుకుంటారు. నీళ్ళు కొంచెం బాగుగా ఉన్నప్పుడు వెదురు బొట్టలల్లి వాటిని నీటిలో ముంచుతారు. చేపలు పడగానే ఇది బరువెక్కుతుంది. అప్పుడు యీ బొట్టను తీస్తారు (కో. 8).

బొట్టగుల్ల: గుల్లలో ఒకరకం. దీనిని కంచుగిన్నెమీద అరగదీసి కర్జూరంచెక్క రంగరించి, కంటిజబ్బుల్లో వాడుతారు (కో. 45).

బొట్టె: గాలానికిపైనవుండే గుండ్రటి భాగం (తె. 31).

బొటనవేలు ఆయం: ఉ. బొటినేలాయంవల; రూ. బొటికెనే లాయం (వల): బటారిపలకంటే పెద్దది, బొటనవేలు పూర్తిగా దూరేటంత కన్ను ఉంటుంది (రా. 6, 25).

బొట్టువల: కండ్లవలలాగనే వాడతారు. రెండు బోట్ల మీద లోతునీటిలోనికివెళ్ళి దాన్ని నీటిమీద వదలి పెడతారు. ఆ వల వదలిపెట్టిన దగ్గరనుంచి అటు పంది, ఇటుపంది దాని మోకుపట్టుకుని బయటకు లాగుతారు. అలా లాగితే చేపలు పడతాయి (కో. 9).

బొడిపె: తాటిపలకదోనె నడిపేవాడు నుంచునే భాగం (కో. 6).

బొడ్డకర్ర: తెప్ప తయారుచేయడానికి ఉపయోగించే ఒకరకం కొయ్య (కో. 39).

బొడ్డగొరస: రూ. చూ. బుడ్డగొరస (కో. 45).

బొడ్డంజ: పర్యా. చూ. పరక చేపలు: లోపల ముల్లు కలిగి అరంగుళం పొడవున తెల్లగా ఉండే చేప (తె. 28).

బొడ్డిగ: కడుపులో బిళ్ళ అడుగుకు పొడుచుకునివున్న ఊచభాగం (తె. 16).

బొడ్డు: కప్పుగొల చివరిభాగం. చిన్నదిగా ఉంటుంది. తోకభాగం చివరన ఇది వుంటుంది. ఇరగొల మొదటిభాగంలో వలయంలాగా ఉంటుంది. ఇర గొలలో ఇది ఒక భాగం (కో. 45).

బొడ్డుఈక: చేపతోక దగ్గరి ఈకె (తె. 34).

బొడ్డుకలివింద: రూ. చూ. బుడ్డకలివింద (కో. 49).

బొడ్డుకింద ఈక: పర్యా. చూ. బొడ్డురెక్క: చేప ఆసనంవద్ద ఉండే రెక్క (తె. 33).

బొడ్డుకోయు: 1. పెద్దచేపల కడుపులోని చేదు తీసివేసి ఉప్పుపెట్టడానికి బొడ్డుదగ్గర కోయడం (కో. 53). 2. చేపలను ఎండబెట్టడానికి ముందు కడుపులోని చేదు తీసివేయడంకోసం బొడ్డుదగ్గర కోయడం (కో. 45).

బొడ్డుకచ్చిలి: పర్యా. చూ. దరికచ్చిలి: చాలా పొడవు, వెడల్పుకలిగిన నల్లటిచేప. మూడు రెక్కలుంటాయి. నోరు పెద్దదిగా, పొలుసు వెడల్పుగా ఉంటాయి. వెన్నుమీద పెద్దముల్లు వుంటుంది. ఒక్కొక్క చేప ఖరీదు దాదాపు రూ. 15 ల దాకా ఉంటుంది.

బొడ్డుకార: ఉ. బొడ్డికార, బొద్దిగార; పర్యా. తట్టకార; చూ. కార: కారజాతికి చెందిన చేప. మూరెడు పొడవున దోసెడు వెడల్పునఉండే చేప తెల్లగా వెన్నుమీద ముల్లు కలిగిఉంటుంది. శరీరంమీద నామాలవలె చుక్కలుంటాయి. పట్టుకుంటే చేతి నుంచి జారిపోతుంది (కో. 39, 45, 46, 50).

బొడ్డుగుడ్డ: నాపుగొల మొదటిభాగం. వలకు ముందు భాగంలో ఒక మూరెడుబారు అల్లిన భాగానికి బొడ్డు గుడ్డ అనిపేరు (కో. 21).

బొడ్డుచుక్క: ఒకరకం చేప. దీని ముళ్ళు పొడవుగా ఉంటాయి (కో. 7).

బొడ్డుచేప: బొడ్డుకోయబడిన చేప (కో. 53).

బొడ్డుతాడు: ఉ. బద్దుతాడు: జరుగొలలో పైన బెండ్లు కట్టినతాడు. విసురువలలో నిలువుతాడుకు వల అడుగుకొయ్యతాడుకు కట్టిన మరొక చిన్నతాడు. ఇది వలను ముడుచుకునేటట్లు చేస్తుంది. ఇవి నూలుతాళ్ళు (కో. 29, 33, 39, 42, 45, 49; తె. 9, 41).

బొడ్డుబల్ల: తెప్ప మధ్యభాగంలో మానులసందులో ఒక బల్లను నీటిని తగులునట్లుగా వేస్తారు. అది తెప్పను గాలికి కదలనీయకుండా, నీటిలో నిలబెట్టేటట్లు చేస్తుంది (కో. 45).

బొడ్డుబల్లకాళీ: బొడ్డుబల్ల వేయడానికి తెప్పమానుల మధ్యవున్న ఖాళీప్రదేశం (కో. 45).

బొడ్డుమట్టం: దోనె పైభాగం. ఏరువా కిందిభాగం (కో. 38).

బొడ్డుమాగ: చూ. మాగ: మాగజాతి చేప (కో. 36).

బొడ్డురెక్క: పర్యా. బొడ్డుకింద ఈక: చేప పొట్టకింద ఉండేరెక్క (కో. 16, 50).

బొడ్డువటుం: రూ. చూ. బుడ్డవటుము (కో. 44).

బొడ్డె: కదురులో విళ్ళ అడుగుకు పొడుచుకుని వచ్చిన ఊచభాగం (తె. 17, 18).

బొడ్రౌతు: రావిచెట్టు (తె. 26, 28).

బొణుకు: ఐదుదెక్కలు, ఐదుగిట్టలు, పదికాళ్ళు ఉన్న ఒకరకం పీత. పైనబొచ్చె ఉంటుంది (కో. 50).

బొండకట్టు: తెరచాప కొయ్య కదలకుండా బొండలకు బిగించే ఇనుపముక్క (కో. 35).

బొండచుట్టు: తెరచాప తాళ్ళు మొదలయినవి చుట్టడం (కో. 22).

బొండదిమ్మలు: తెరచాప కొయ్యకు అటునిటు వుండే బొండలు కదిలిపోకుండా కట్టిన కొయ్య చెక్కలు (కో. 35).

బొండలు: తెరచాప కొయ్యకు అటునిటు జానెడు వెడల్పు, లోడితెడు మందము, బారన్నరపొడవు గల టేకు చెక్కలు. వీటిమధ్య తెరచాప కొయ్యను నిలబెడతారు (కో. 35).

బొండాం: చేపలు తినేపక్షి. పిట్ట తెలుపు. మూతి నలుపు (కో. 45).

బొత్త: పర్యా. చూ. కడుపు; పొట్ట. వలకు పడిన పెద్దకంత (కో. 9).

బొత్తకట్టు: వలలో చినిగిన భాగాన్ని బాగుచేయడం (కో. 26, 31).

బొత్తకుట్టడం: వలను బాగుచేయడం (కో. 15).

బొత్తతకరా: చినిగిన వలను బాగుచేసిన పిదప అనే మాట (కో. 22).

బొత్తపిండు: చేప కడుపునుపట్టి పిండి కడుపులోని మైలను తీసి వేయడం (తె. 24).

బొత్తిచేప: ఒకరకం చేప (కో. 54).

బొత్తినాచు: ఒకరకం నాచుమొక్క (కో. 42).

బొత్తెలు: ఓడమీద పనివాళ్ళు (కో. 16).

బొది: పడవను బాగుచేసేటప్పుడుగాని, నిర్మాణంలో గాని పడవకింద తీసేగొయ్య (కో. 34).

బొద్ది: సిందికి కింద మూడు వేళ్ళ వెడల్పున వెలుపలకు ఉండే చెక్క (కో. 35).

బొద్దికిందచెక్కలు: బొద్దికింద భాగంలో అమర్చే రెండు చెక్కలు (కో. 35).

బొద్దిపుల్లలు: ఇవి అడవిలో దొరుకుతాయి. వీటి రంగు కొంచెం నలుపు. ఈ పుల్లలు గట్టిగా మందంగా ఉంటాయి. వీటితో ఊదు (లేక) ఊతను నిర్మిస్తారు (రా. 13).

బొద్దు: పడవకుచుట్టూ బొడిపిలాగా రెండు వేళ్ళ వెడల్పున ఉండే అంచు (కో. 16, 22, 32).

బొద్దుకమ్మి: పడవ వెదురుపన్నా వెనుకపన్నా తట్టులపై వున్న గొలుసు (కో. 34).

బొద్దుకమ్ములు: పడవపై అంచు కొయ్యలు. (కో. 16)

బొద్దుమేకు: పడవలకు వాడే ఒకరకం మేకు (తె. 41).

బొద్దుముట్టుకర్ర: పడవ గాలికి వంగకుండా ఉండేందుకు పడవ నిర్మాణకాలంలో పెట్టే కర్రలు (కో. 37).

బొనికె: ఇదొక తేలికరకం కొయ్య. తెప్పలకు వాడుతారు (తె. 40).

బొనిగిడి: ఒకరకం చేప (కో. 52).

బొనిగె: ఒకరకం చేప (కో. 52).

బొనుగు: ఒకరకం చెట్టు. ఈ చెట్టుకొయ్యతో తెప్పలను కడతారు (కో. 15).

బొన్నావ: రూ. చూ. బొన్నవ (కో. 45).

బొంత: పర్యా. కోయింగ; బొంతపరిగ: సుమారు రెండు అడుగుల పొడవుపెరిగే యీ చేప శరీరం సాధారణంగా వెండి రంగులో ఉంటుంది. వీటిని ముల్లెట్స్ (Mullets) అంటారు. వీటి శరీరం గుండ్రంగానూ, లావుగానూ వుండి, చేటలాగా తల వెడల్పుగా ముక్కు దిబ్బగా వుంటుంది. రెండు వీపురెక్కలు విడిగా ఉంటాయి. తోక రెక్క మొద్దుగా చీలి వుంటుంది. కింది రెక్కకు ముల్లుంటుంది. గుదంరెక్కమీది రెండో రెక్క కింద వుంటుంది. నోటిలో పళ్ళుండవు. పొలుసు పెద్దదిగా ఉంటుంది. సముద్రతీర ప్రాంతంలో ఉండే యీ చేపలు నదీముఖాలద్వారా నదులలోనికి ప్రవేశించి బతుకగలవు. చిన్నచిన్న పురుగులు, నాచు, నత్తలు, పీతలు మొదలయినవి వీటి ఆహారం. అక్టోబరు, నవంబరు నెలలలో ఉప్పు టేర్ల లోనికి ఎగ్రబాకి గుడ్లు పెడతాయి. మంచి రుచిగల చేప. ఇది పథ్యానికి పనికి వస్తుందట. వీటి గుడ్లు విడిగా తీసి అమ్ముతారు. గుడ్లుకూడా చాల

రుచిగా ఉంటాయంటారు. గంజాం, భీమునిపట్నం మొదలైన తీర ప్రాంతాల్లో కొంటివల, మరవల, విసురు వలలతో యీ చేపలను పడతారు. జ. రూ. నకిడీ—, పాల—, మదినావ—, ముర్రి—, రాతి—, సవర— (కో. 45, 46; తె. 40).

బొంత ఓగిరిపాము: శరీరంమీద కట్లుకట్లుగా ఉండి పసుపు, నలుపు రంగులలో సుమారు గజం పొడుగున సముద్రంలో ఉండే పాము. కరిస్తే ప్రమాదం (కో. 12, 14).

బొంతకట్టె: బెండు. గాలానికి కట్టిన కర్ర (తె. 3).

బొంతకప్ప: సుమారు జానెడుపొడవు పెరిగే యీ చేప తెల్లగా ఉంటుంది. చిన్న పొలుసుంటుంది. 3 రెక్కలుంటాయి. నోరు చిన్నది. పళ్ళుండవు. వెన్ను మీద ఒక ముల్లుంటుంది. జూన్-జూలై నెలలలో బాగుగా దొరుకుతుంది (కో. 38, 45).

బొంతగెండ: చూ. గెండ: గెండజాతి చేప. పొడవు నాలుగైదు అంగుళాలుంటుంది. వెన్నున ఈకె, రెండు పక్కల రెండు ఈకెలు, మొత్తం ఆరు ఈకెలుంటాయి. పొట్ట ఎక్కువ. ముట్టె ఎరుపు. తోక రెండుగా చీలి ఉంటుంది. నలుపు, తెలుపు రంగులలో ఉంటుంది (తె. 21, 37, 38, 40).

బొంతగెండెర: తెల్లగా ఉండి చిన్న పొలుసులు కలిగి ఉండే చేప. బొంతరకం జాతికి చెందినది (తె. 40).

బొంతజెల్ల: బొంత రకానికి చెందిన చేప. జబ్బు చేసినపుడు ఈ రకం చేపలుతింటే జబ్బు తగ్గుతుందట (కో. 54).

బొంతపరిగ: ఉ. బొంతపరిగి; పర్యా. చూ. బొంత: సుమారు రెండు అడుగుల పొడవుపెరిగే యీ చేప వెండి రంగులో ఉంటుంది. వీటి శరీరం గుండ్రంగానూ, లావుగానూ వుండి చేటలాగా తల వెడల్పుగా ముక్కు దిబ్బగా ఉంటుంది. రెండు వీపు రెక్కలు విడిగా వుంటాయి. తోక రెక్క మొద్దుగా చీలి వుంటుంది. కింది రెక్కకు ముల్లుంటుంది. గుదం రెక్క వీపుమీది రెండోరెక్క కింద ఉంటుంది. నోటిలో పళ్ళుండవు. పొలుసు పెద్దదిగా ఉంటుంది. సముద్రతీర ప్రాంతంలో ఉండే యీ చేపలు నదీ ముఖాలద్వారా సముద్రంలోనికి ప్రవేశించి బతకగలవు. చిన్నచిన్న పురుగులు, నాచు, నత్తలు, పీతలు మొదలయినవి వీటి ఆహారం. అక్టోబరు, నవంబరు నెలలలో ఉప్పుటేర్లలోనికి ఎగపాకి గుడ్లు పెడతాయి. మంచి రుచిగల చేప. పథ్యానికి పనికి వస్తుంది. వీటి గుడ్లు విడిగా తీసి అమ్ముతారు. గుడ్లు కూడా చాలా రుచిగా ఉంటాయి. గంజాం, భీమునిపట్నం, మొదలైన తీరప్రాంతాలలో కొంటి వల, మరవల, విసురువలలతో పడతారు (కో. 50).

బొంతపక్కె: దోసెడు వెడల్పున, మూరెడు పొడవున వుండి చిన్నమూతి లావుతలకాయ కలిగిన యీ చేప ఎరుపు తెలుపు కలిసిన రంగులో ఉంటుంది (కో. 4).

బొంతు: సుమారు అడుగు పొడవున, అరచేతి వెడల్పున వుండే యీ చేప నల్లగా, గుండ్రంగా ఒండ్రులాగా బలంగా ఉంటుంది. కొన్ని గోదుమరంగు, మట్టి రంగులో ఉంటాయి. నోరు పొట్టిగ, వెడల్పుగా ఉంటుంది, శరీరం మీద మచ్చలెక్కువగా ఉంటాయి. బుర్ర (తల) పెద్దది. వెన్ను పొడవునా ముళ్ళుంటాయి. రాళ్ళల్లో దాగి ఉంటాయి (కో. 38, 44, 45, 47, 50, 53, 54); జ. రూ. ఎర్ర —, కుక్క—, చుక్కల—, జాతి—, నల్ల—, నామాల—, నెత్తికళ్ళ—, పులిమచ్చల—, పెద్ద—, బూడిద—, మచ్చల—, మురిమెయ్య—, మురు—, రాగి—, రాయ—, సల్లేరు—, సార—, సుగ్గలతు—, సేపి— .

బొంద: తెల్లగా ఉండే పెద్దపిట్ట. పొట్టిముక్కు. చేపలు తింటుంది (కో. 3; తె. 3, 6, 14, 17, 30).

బొందగూడ: చూ. గూడ: గూడలలో ఒకరకం (చూ. చి. 55); (తె. 26).

బొందచేయు: పర్యా. చూ. గూడుచేయు: చేప నీటి అడుగుభాగాన నాచుమొక్క లున్నచోట గుడ్లు పెట్టేందుకు గుంటలు ఏర్పరచుకోవడం (తె. 20, 27).

బొందు: 1. వల అల్లడంలో వాడే ఒక సాధనం. దీనిని ఊకతోగాని, వెదురుతోగాని తయారుచేస్తారు (కో. 6); 2. పురిపెట్టబడిన దారం (కో. 15); 3. చేపలుంచే తాటాకుబుట్ట మూతిదగ్గర గట్టిగా ఉండేందుకు వేసిన తాటిఈనె కట్ట (కో. 42); 4. వల వెడల్పుకన్ను. వలకళ్ళకు ముందు ఈ బొందుంటుంది. దీనినే పారెం అని అంటారు. ఇది వుంటే త్వరగా చినిగిపోదు. 5. 60 నెంబరు నూలు 3 పోగులు తీసి ఒకే పోగుగా వడుకుతారు. అదే బొందు (కో. 22).

బొందుకదురు: చూ. కదురు; పర్యా. దుండుకదురు: తెలుపురంగులో సన్నగా మూరెడు పొడవుదాకా పెరిగే కదిరిజాతి సముద్రపు చేప. శరీరంమీద మూడు నల్లని పచ్చలుంటాయి. నడుము వెడల్పుగా

ఉండే ఈ చేపతోక సన్నంగాను, నోరు చిన్నది గానూ ఉంటుంది. చిన్న పొలుసు కూడా వుంటుంది (కో. 49).

బొందుగ: పర్యా. చూ. కోవురం: దీని ఈకెలన్నీ ఎరుపురంగులో ఉంటాయి. కడుపు తెలుపు రంగు లోను, వెన్ను చామనచాయలోను ఉంటాయి. దీని మూతి ఎరుపు. కోడిడెల్లమూతి కంటె పొట్టి మూతి. పొలుసుంటుంది (తె. 13).

బొందుపుల్లలు: ఇవి ఒక చెట్టుపుల్లలు. వీటితో గూడలు తయారు చేస్తారు (తె. 6).

బొందుబిల్ల: ఎనిమిది అంచులుండే ఒకరకం సాధనం. నూలు చిక్కుపడకుండా యీ బొందుబిళ్ళకు చుట్టు తారు (కో. 22).

బొందువల: ఉ. బొందొల; కండ్లవల, సిల్కువలల మాదిరిగా వెడల్పుగా ఉండి, పైభాగంలో బెండ్లు ఉంటాయి. అడుగున పూసలు ఉండవు. వలకన్ను వొ్రేలు ప్రమాణంలో ఉంటుంది. కొన్ని చోట్ల 'పాండి' అని అంటారు. 60 నెంబరు నూలుతో అల్లుతారు. ఎలుం దబ్బలతో నేస్తారు. ఈ వలకు ముళ్ళుంటాయి. గండెలు, వాలగలు మొదలయిన చేపలు పడతాయి. కింద మామూలుగా దడిలాగా ఉంటుంది. అడుగున గూటాలుండవు. గూటాలుంటే చేపకు బలమెక్కువ. వలను చించుకొని పోగలదు (కో. 17, 25, 49; రా. 35).

బొప్పకట్టి: గాలంతాడుకు కట్టిన చిన్న బెండు (తె. 3)

బొప్పాయిపార: చూ. పార: పారజాతి చేప. సీసం రంగులో ఉంటుంది. పారజాతి చేపలన్నీ కొద్దో, గొప్పో గట్టిగా ఉంటాయి. కాని ఈ రకం చేపలన్నీ మెత్తగా ఉంటాయి. రుచిగల చేప (తె. 38).

బొప్పి: పర్యా. చూ. బొచ్చె2: తాబేలు శరీరంమీద ఉండే బొచ్చె. చాలా గట్టిగా ఉంటుంది. శరీరాన్ని ఇందులో దాచుకొని శత్రువుల నుంచి రక్షించుకుం టుంది. వైద్యంలోనికి పనికివస్తుంది. నీళ్ళలో అరగదీసి పోస్తే పిల్లల విరోచనాలు తగ్గుతాయి. నడుంనొప్పులకు, మలలకు, చెంపనొప్పులకు ఉపయోగిస్తారు. దీనిని కాల్చిపెర్ల చీడలకు పొగ వేస్తే చీడలు నశిస్తాయి (రా. 21-24).

బొబ్బాసిపార:- చూ. పార: పారజాతి చేప. పసుపు రంగుచేప. జబ్బెడు పొడుగు. నోరు కొద్దిగా వెడల్పులో ఉంటుంది. మంచి రుచిగలచేప (కో.45).

బొబ్బిలికుంట: చేపలుండే ప్రదేశం (తె. 4).

బొబ్బిలిచెరువు: చేపలుండే ప్రదేశం (తె. 4).

బొమ్మకచ్చిరి: రూ. బొమ్మకచ్చిడి; పర్యా. చూ. బొమ్మకిచ్చిడి. చూ. కచ్చిరి. కచ్చిలి జాతిచేప. జానెడునుంచి చేతెడు పొడవుండే యీ చేప నల్లగా ఉంటుంది. దీని మాంసం తెల్లగా ఉంటుంది. ఈ చేపకు మీసాలుంటాయి. ముల్లుంటుంది. పొలుసుం డదు. గుల్ల ఉంటుంది (కో. 45; రా. 6).

బొమ్మిడము: రూ. చూ. బొమ్మిడాయి (కో. 51).

బొమ్మిడాయి: ఉ. బొమ్మిడాయి, బొమ్మిడాలు (బ); రూ. బొమ్మిడము: సుమారు ఆరంగుళాల వెడల్పున ఒకటిన్నర అడుగులపొడవు పెరిగే యీ చేప శరీరం గోధుమరంగు లేక ఆకుపచ్చరంగులో ఉంటుంది. బురదలో కూరుకొనివుంటుంది. అప్పుడప్పుడు గాలి పీల్చుకోవడానికి పైకివస్తుంది. వీపురెక్కకింద ఒక వరుస నల్లనిమచ్చలు, చుట్టూ తెల్లని వలయంకలిగి ఉంటుంది. ఉప్పుచేర్లలో, డెల్టాప్రాంతంలో దొరుకు తుంది. పాములాగా ఉంటుంది. చేప సన్నగా, పొడవుగాఉంటుంది. ఒకేఒకముల్లుకలిగి, పట్టుకుంటే జారిపోయేలాగా ఉంటుంది. తల, తోక చాల సన్నగా ఉంటాయి. కొన్నిటికి వెన్నుమీద రెండు ముళ్ళుం టాయి. ముల్లు రంపంలాగా ఉంటుంది. మూతి సన్నగా, ఎర్రగా ఉంటుంది. పొడవైన ఆకు అకారం కలిగిఉంటుంది. (చూ. చి. 145) (కో. 5, 23, 24; 27-29, 33-35, 38, 42, 48, 51, 52; తె. 28, 37; రా. 2) జ. రూ: ఆకు—, ఊర—, ఏటి—, కర్ర—, కొండ—, చెరువు—, జారు—, దాసరి—, దేశవాడి—, నార—, నేతి—; పెద్ద—, బురద—, మచ్చల—, మంచి—, ముళ్ళ—, రాతి—.

బొమ్మిడాయిగవ్వ: జగడాలగవ్వ చిన్నదశ. ఇది పెరిగితే జగడాలగవ్వ అవుతుంది (కో. 39).

బొమ్మిడాయిలదబ్బనం: పెద్దరకం సూది. ఈ దబ్బనం చేతితోపట్టుకొని బురదలోచేయిపెట్టి కెలుకు తారు. చేతికి బొమ్మిడాయిచేప దొరికినపుడు ఈ దబ్బ నంతోగుచ్చి బయటకుతీస్తారు (రా. 1).

బొమ్మిడి ఇక్కరవల: చూ. కవల: జానెడుపొడవున, రెండువేళ్ళ వెడల్పునఉండే యీ చేప పచ్చరంగులో ఉంటుంది. తోక పొట్టిగా ఉంటుంది. మాంసం మెత్తగా, రుచిగా ఉంటుంది. వెన్నుమీద ఒకముల్లు, 3 రెక్కలూ ఉంటాయి (కో. 45).

బొమ్మిడిసాని: జబ్బెడు పొడవుండే ఈ చేప తోక పొట్టి, మూతి పొడవుగా ఉంటుంది. పెద్ద పొలు సుంటుంది. శరీరంమీద 5 చుక్కలుంటాయి

(కో. 45).

బొమ్మిడిచేప: మూరెడు పొడవున నల్లగా ఉండే యీ చేప తల పిడికిలిలావుంటుంది. పైన వెడల్పున పొలుసుంటుంది. తలనుంచి తోక చివరిదాకా వీపున రంపంలాగా ముల్లుంటుంది. చాలా రుచిగల చేప. ఖమ్మంలో దీనిని 'బుడదమట్ట' అనీ ఉర్దూలో 'మరల్' అనీ అంటారు. పథ్యానికి యీ చేపను వండిపెడతారు. ఈ చేప మోకాళ్ళలోతు నీళ్ళలో గుడ్లుపెడుతుంది. మగచేప జననద్రవం విడుస్తుంది. ఆ ద్రవం తగిలిన గుడ్లు నాలుగైదు రోజుల్లో పిల్లలవుతాయి. సుమారు మూడు అంగుళాల పొడవు పెరిగిన తర్వాత పిల్లలు తల్లిని విడిచి వెళ్ళిపోతాయి (తె. 28).

బొమ్మిడం: రూ. చూ. బొమ్మిడాయి (కో. 40).

బొమ్మె: పర్యా. కొండ్రమీను, కొరమేను: నల్లగా, మూరెడుపైన పొడవుంటుంది. బొత్తకింద తెల్లటి మచ్చలుంటాయి. వెన్నుమీదనుంచి తోకదాకా ఒక ఈకె, బొత్తకిందనుంచి తోకదాకా ఒక ఈకె వుంటాయి. మూతి కొంచెం పొడవుగానూ, తోక జల్లిగా వెడల్పుగా మావు ఉంటుంది. గురిజె చేపను పోలి వుండి బాగా లావుగా ఉంటుంది. దీనినే కొరమేన అంటారు. సుమారు ఒకటిన్నర కేజీలు బరువు తూగుతుంది. పొలుసుంటుంది గుడ్లను పొదిగి, పిల్లలుచేసి వాటిని పెంచుతుంది (తె. 25-27, 30).

బొంబాయి: పడవలో నీళ్ళతోడి పారబోసే పరికరం (కో. 38).

బొంబాయిసావడ: పర్యా. చూ. కుక్కసావడ; చూ. సావడ: సావడజాతి చేప. మూరెడు పొడవుదాకా పెరుగుతుంది. లావుగాఉంటుంది. నోటినిండా పళ్ళే. మూతి పొట్టిగాఉంటుంది. అడుగుదౌడ పెద్దది. తోక రెక్క మూడువంకలుగా త్రిశూలాకారంలోఉంటుంది. వీపురెక్కలు రెండుంటాయి. మొదటివీపురెక్క పెద్దదిగా, నడుంమధ్యగాఉండి దానికిందనే కింది రెక్క ఉంటుంది. రెండోవీపురెక్క చిన్నది. దాని కిందగుదంరెక్క వుంటుంది. శరీరం పొడవుగా వుండి పక్కలకు అదుమబడివుంటుంది. వీపు బూడిద రంగులోనూ, అడుగు తెల్లగానూవుంటుంది. శరీరం మీద నక్షత్రాలవంటి మచ్చలుంటాయి. దీనినే బాంబేడక్ (Bombay duck) అంటారు. నదులలో ఉప్పుటేర్లలో, సముద్రాలలో దొరుకుతాయి. మంచి రుచిగలచేప. ఎండబెట్టి ఉప్పుచేపనుచేసి తింటారు (కో. 15).

బొరంబట్టు: బిస్తరు బొక్కపొడవడం (తె. 24).

బొరస: ఒకరకంచేప (కో. 22).

బొరియలు: పెద్దకాలువనుంచి పంటపొలాలకు నీరు పారే తూములు. వీటికి అడ్డంగా కొడమలుపెట్టి చేపలు పడతారు (రా. 36).

బొరియా: చేపలను ఎండబెట్టడానికి ఉపయోగించే చాప (తె. 19).

బొరిసిటేకి: రూ. చూ. బూరిసిటేకి (కో. 45, 50).

బొర్ర: 1. మూతి. చేపలు లోనికివెళ్ళడానికి వీలుగా మూతిచుట్టూ గడ్డిపెడతారు. వలలోనికివెళ్ళిన చేప తిరిగి బయటకురాలేదు. తరువాత చేతితో వీటిని తీసుకుంటారు (తె. 3). 2. బొక్క. కంత: మట్టి పూసలకు, ఇనుపపూసలకు దారం కూర్చేందుకు వుండే రంధ్రం (రా. 32).

బొర్రకేలి: ఉ. బొర్రకేలు; రూ. బుర్రకేలి; చూ. కీలి: కీలిజాతిచేప. చేపకు రెండువైపులా వెన్నుకు దిగువ భాగంలో నిలువునా అటూఇటూ నలుపుచారలుంటాయి. మిగతా భాగమంతా తెలుపు. వెన్నునిండా ముళ్ళు, చెంపలమీద రెండువైపుల రెండుముళ్ళు ఉంటాయి. చేప దళసరిగాఉంటుంది. సుమారు ఒక టిన్నర అడుగుపొడవు పెరుగుతుంది (కో. 50).

బొర్రె: 1. బెజ్జం. దీనిద్వారా ఎదటిపుల్లను దిగగొట్టి కదురు తయారుచేస్తారు (తె. 38) 2. రెండాసుల కొడిమెలో చేపలు బయటకుతీసే భాగం (తె. 3).

బొలుగలు: చేపపొట్టు. పొలుసు. తెల్లగా ఉంటుంది (రా. 28).

బొల్లాదిరి: చెత్తాచెదారంతోకూడిన నీరు (కో. 45).

బొల్లిగనుము: ఉ. బొల్లుగనుము; రూ. బొల్లుగడుము: సుమారు బారెడుపొడవుండే యీ చేప తెల్లగా ఉంటుంది. పళ్ళుంటాయి. మూడురెక్కలుంటాయి. వెన్నురెక్కవుంటుంది. ఇది వలలకు, గాలానికి పడని చేప (కో. 39, 45).

బొల్లిచేప: ఒకరకంచేప. ఈ చేపను ఎవరూ తినరు (కో. 50).

బొల్లుగడుము: రూ. చూ. బొల్లిగనుము (కో. 44).

బొల్లెంక: ఒకరకం చేప (కో. 52).

బొళ్ళం: సన్నగా, చిక్కగా అల్లిన కూనవలభాగం. ఆ సన్నని, దట్టమైన కళ్ళవలభాగాన్ని బొళ్ళం అంటారు (కో. 5).

బోకికండబాయి: సముద్రంలో దొరికే నలుపురంగు చేప. పొట్టకిందిభాగం తెలుపు. బాగా పొడవుగాపెరిగే

ఈ చేపకు బోకి పైనవుంటుంది. బోకితో అద్దాలు శుద్ధిచేస్తారు. దీనిపెంకె గొడ్డుకంటిలో పూవుకు ఉపయోగిస్తారు (కో. 14, 16).

బోకు: ఇది నీళ్ళుఎగజల్లే ఒక పరికరం. ఇది మామూలుగా కుండపెంకు. దీనితోనే నీళ్ళు చల్లుతారు (కో. 25, 36).

బోగిపండుగ: సంక్రాంతి ముందురోజు జరుపుకునే పండుగ (కో. 3).

బోగోదమ్మ: ఈమె అనిమెల గ్రామ దేవత. ప్రస్తుతం ఈమెకు కొలుపులు జరపడం లేదు (రా. 17).

బోజా: గాలంతాడుకు, జాంతాడుకు కడతారు. తెప్పకు ఒక తాడు ఉంటుంది. బోజాపైన జెండా వుంటుంది. నీటిలో జాంతాడు ఎక్కడున్నదీ తెలుస్తుంది (కో. 39).

బోజాకట్ట: వల తేలడానికి కట్టేకట్ట (కో. 39).

బోజాజెండ: జానికతాడు (గాలం)కు కట్టే బోజాకు కట్టినగుడ్డ. దీనివల్ల నీటిలో జానికతాడు జాడ (నీటిలో వున్నది) తెలుసుకోవచ్చును (కో. 39).

బోజాతాడు: బోజాకట్టకు కట్టినతాడు (కో. 39).

బోటు[1]: చెరువులలో, నదులలో, సముద్రంలో చేపలు పట్టడానికిగాను ఉపయోగించే చిన్నపడవ (కో. 38, 44).

బోటు[2]: చేపల తూనిక అమ్మకంలో ఒక ప్రమాణం. ఉ. 20 బోట్లు = 4 రూ॥ల చొప్పున అమ్ముతారు.

బోటు[3]: పోగులుగా తీసిన నూలు చిక్కుపడి పోకుండా పురిపెట్టేందుకు ముందు చేతికి చుట్టుకోవడం (రా. 19).

బోటుపట్టు: పడవ అపు (కో. 13).

బోడ: పెచ్చుకన్నులు ఉండని విసురువల భాగం (రా. 22).

బోడ(లు): తట్టాలలో పదులు తర్వాత వలభాగం (రా. 7, 21).

బోడుచుట్టు: విసురువలలో పెచ్చులుండని భాగం (రా. 22).

బోడసొర్ర: చూ. సొర్ర: 8 అడుగుల పొడవు, చాలా వెడల్పు ఉండే చేప. 50 నుంచి 70 రూ॥ల దాకా ఉంటుంది ధర. ఐదు రెక్కలుంటాయి. నోరు పెద్దది బుర్రపెద్దది. తోకసన్నం. పసుపు రంగులో ఉంటుంది. మెత్తగా ఉంటుంది (కో. 44, 45).

బోడికత్తి: వలను నేసేటప్పుడు నూలును కోయడానికి వాడే కత్తి. దీనిని ఇనుపముక్కతో గానీ, ఉక్కుముక్కతోగానీ తయారుచేసి పదును పెడతారు (కో. 52).

బోడిగుల్ల: బోడిగా ఉంటుంది (కో. 50).

బోడిద: సంగడి రెండోచెక్క. వారవకింద చెక్క (తె. 41).

బోడిదపడింది: పడవకు ఒకపక్క బరువు కావడం (తె. 41).

బోదు: ఇది ఒకరకం తెప్ప. మునిమోతుకు మొద్దులు నాలుగు కట్టి రెండుచివరలు ఇద్దరుంటారు. ఒకడు 20 మూరల ఎదటి కర్రతో బోదునులోనికి నొక్కుకుంటూ పోతాడు. రెండోమనిషి సన్నపు వలను విసురుతాడు చిన్నచేపలను పట్టడానికి దీన్ని వాడుతారు (తె. 28).

బోణపరిగె: చూ. పరిగె: ఒకరకం పరిగజాతి చేప (కో. 53).

బోద: పర్యా. చూ. రాబందు: ఎరుపురంగులో ఉంటుంది. బాతుకున్నట్లే ముక్కు పొడవుగా ఉంటుంది. చేపలు దీని ఆహారం (కో. 20).

బోదపుల్ల: తవుడుఉండ కూర్చి నీటిలో పాతిన పుల్ల (రా. 16).

బోదసొర్ర: చూ. సొర్ర: పదినుంచి పన్నెండు అడుగుల పొడవు పెరుగుతుంది. పెద్దపళ్ళుంటాయి. ఎరుపురంగులో ఉంటుంది (కో. 45).

బోది: కాలువనుంచి పొలంలోనికి నీరు రావడానికి పెట్టేదారి. మాగాణి చేలనుంచి మురుగునీరు వచ్చే కాలువలు. ఇక్కడ చేపలు దొరుకుతాయి (కో.4,30).

బోదెలు: మూతి మూరెడు పొడవుండే ఒక నీటి జంతువు. చేపలను తింటుంది (తె. 1).

బోనం: (< ప్రా. భోణం) భోజనం: దేవునికి పెట్టే నైవేద్యం (తె. 9, 28, 37; రా. 17).

బోను: 'ఇరగొల'లో మడి తర్వాతి వలభాగం. కొద్దిగా పల్చగా అల్లిన కన్నులుంటాయి. ఈ భాగంలో 'నాయికట్ట' కడతారు (కో. 54).

బోము: సవ్వారి పడవలో ముందు భాగంలో వున్న పొడుగాటి కొయ్య (కో. 31).

బోముద్ద: తవుడు, అన్నం కలిసిన పదార్థం. చిత్తరలు, పెండబుర్ర చేపలకు ఎరగా వాడుతారు (కో. 19).

బోయడు: బెస్తకులపెద్ద. కులనాయకుడు. అందరిని పిలిపించి, సమావేశం జరిపే అధికారం కలిగి ఉంటాడు (రా. 27).

బోయలు: చేపలుపట్టి, అమ్మే ఒక కులంవారు (రా. 24).

బోయ(లు): ఉ. బోయా, బోయీ: వల తేలేందుకు

బెండు, కట్టె కడతారు. ఇది కనాదబొంగు. వీటిని తెల్లచెట్టుకొయ్యలు, జీలగచెట్టుకొయ్యలతో చేస్తారు (కో. 36, 50).
బోయాతాడు: పరుపుతాడు గాలానికి 'బోయా' (కట్టె) కట్టినతాడు (తె. 41).
బోయీలు: ఉ. బోయలు; రూ. చూ. బోయోల్లు; పర్యా. పరికిలోల్లు: చేపలుపట్టే ఒక కులంవారు (తె. 8, 14).
బోయీచిక్కం: వంట తెప్పలను కొన్నింటిని కలిపి, వలలలాగానే కన్నులుగల సంచిని తయారుచేస్తారు ఈ తెప్పలను అందులో వేస్తారు. అదే బోయీ చిక్కం (కో. 36).
బోయోల్లు: రూ. బోయలు, బోయీలు; పర్యా. వాల్మీకులు, పరికెలోల్లు: చేపలు పట్టేవారు (తె. 4; రా. 28, 31).
బోర: సముద్రపు ఇసుక ప్రదేశం (కో. 24, 47, 54).
బోర్మకుక్క: సుమారు అడుగుపొడవు, నాల్గు అంగుళాల వెడల్పు వుండే యీ చేప పొట్ట వెడల్పుగా వుంటుంది. పొలుసు, ఈకలా నల్లగా వుంటాయి. పచ్చరంగులో ఉంటాయి. చేప గుండ్రంగా ఉంటుంది. ముట్టె కొంచ్చగా ఉంటుంది (తె. 29).
బోల్సం: పర్యా. చూ. గాడిదమోను: బొచ్చె చేపను పోలి వుంటుంది. వెడల్పుగా, మూరెడు పొడవున ఉంటుంది. దీని మూతి గాడిదమూతిని పోలి వుంటుంది. వెన్ను గోధుమరంగులోనూ, మిగిలిన చేపంతా తెల్లగానూ ఉంటుంది. వెన్నుమీద ఈకె ఉంటుంది, తలకింద రెండు ఈకెలు, పొట్టకింద రెండు ఈకెలు వుంటాయి. తోక పంగచీలి వుంటుంది (తె. 27).
బోవేసలవు: నీటిలో చల్లిన మత్తుపదార్థం తగిలి చేపలకు మత్తెక్కడం (తె. 4).
బ్రోకరులు: పడవకు బాడుగమాట్లాడి కొంత డబ్బు తీసుకొనేవారు (కో. 22).
భజనలు: అగ్నికుల క్షత్రియులు భక్తితో దేవుని ముందు చేసే కొలుపులు (కో. 25).
భద్రకాళి: పర్యా. చూ. కొరివి జాతర: కొరియిరయ్య, భద్రకాళి అనే పేర్లుగల గ్రామ దేవతలకు కొరివూరులో జాతర చేస్తారు. మొక్కుబళ్ళు చెల్లించుకుంటారు (తె. 29).
భాగం: పదిమంది కలిసి చేపలు పట్టుకుని పంచుకున్నప్పుడు వారి వారికి వచ్చిన చేపల వాటా (తె. 26,29).
భాగాలుపంచుకొను: ఎంతమంది కలిసి చెరువును గుత్తకు తీసుకుంటారో అంతమంది కలిసి చేపలు పట్టుకుని వారిచ్చిన పైకం దామాషా ప్రకారం భాగాలు పంచుకోవడం (తె. 23).
భాగీరథమ్మ: ఒక దేవత (కో. 49).
భార్యనిచ్చు: వలను ఇతరులకిచ్చు; వలలకు ఎవరి చేతికి ఇవ్వరు. అట్లా ఇస్తే భార్యను ఒకరికి ఇచ్చినట్లుగా పరిగణిస్తారు (తె. 39).
భువిలోకమ్మోరు: రూ. భూలోకమ్మ, భూలోకమ్మోరు: ఒక దేవత. కాలమాకమ్మవారు. మనిషి చచ్చిపోతే అమ్మవారి పేరు పెట్టి కంసాలివారితో బొమ్మలు చేయించి మంగళవారం పెడతారు (కో. 54).
భూమి: ఎండు చేపలను భూమిమీద ఎండవేస్తారు (తె. 10, 19).
భూకంపలు: భూమికంపించడ (కో. 43).
భూతపంకిడిగాడు: సుమారు అడుగు పొడవున, మూడు-నాలుగు అంగుళాల వెడల్పున నల్లగా వుండే పంకిడిగాడు జాతిచేప. పొట్టు కలిగిన చేప (తె. 12, 13).
భూలోకమ్మ: రూ.చూ. భువిలోకమ్మోరు (కో.34,49).
భూలోకమ్మోరు: రూ. చూ. భువిలోకమ్మోరు (కో. 34, 49, 53).
భేన్సవల: పర్యా. అజ్జులవలలు: అజ్జుచేపలు పట్టేవల, ఈ వల పైభాగంలో కారట్లు (బెండ్లు) కడతారు. చిన్నవాటికి పూసలుకడతారు. పెద్దవాటికి కట్టరు. ఈ వలలో రెండుఅంగుళాల పరిమాణంగల కన్నులుంటాయి (తె. 6).
భైరేడిస్వామి: ఉ. భైరవమూర్తి: చేపలవేటకు వెళ్ళేటప్పుడు ఈ దేవునిపూజించి, కోళ్ళు కోస్తారు (కో. 33, 38).
భోగందానిబొట్టు: ఒకరకం నాచు (తె. 23).

మ

మకిడి: రూ. చూ. మక్కుడం[2] (కో. 22, 37, 38, 45, 47).
మకిరి: రూ. చూ. మక్కుడం[2] (కో. 16, 34, 37).
మకిలి: రూ. చూ. మక్కుడం[2] (కో. 34).
మక్కుడం[1]: పడవ చెక్కల ఖాళీలలో నీరుపోకుండా గడ్డిపెట్టి కొట్టే కొయ్యపిడి (చూ. చి. 166) (కో. 53, 54).
మక్కుడం[2]: రూ. మకిడి, మకిరి, మకిలి, మక్కిడి: బరమా పైపిడిలో నొక్కులుగా ఉన్నభాగం. ఈ

భాగంలోనే ఇంటికర్రను · అమర్చి బరమాను తిప్పుతారు (కో. 45).

మక్కడాలు: మొరవ చేపలకు మారుపేరు (కో. 54).

మిక్కిడి: రూ. చూ. మక్కడం^{2} (కో. 22, 45).

మఖ: రూ. చూ. మఖకార్తె. ఎండలు ముదురుతాయి. చేపలు పడతాయి (తె. 38).

మగచేప: చేపలలో మగది. ఇది పురుషబీజం (ఇంద్రియం) వదులుతుంది. ఆడచేప విడిచిన 'జన'తో కలిసి గుడ్లు ఏర్పడతాయి (రా. 35).

మగదుమ్మ: రెండంగుళాల పొడవుపెరిగే చిన్నచేప. తోక పొడవుంటుంది.పంగర కలిగిఉంటుంది. ముట్టె మీద రెండు సన్నమీసాలు పొడుచుకువస్తాయి. మూతి ఎరుపు, వెన్నునలుపు, ముందుభాగం పసుపులోఉంటుంది (తె. 27).

మగనాలితప్పు: బెస్తలు భార్యను వదిలివేసేటప్పుడు చెల్లించే రుసుం (కో. 39, 50).

మగర్: తెలంగాణా నిజాంసాగర్ ప్రాంతంలో మొసలికిఉన్న పేరు (తె. 14).

మగరొయ్య: చూ. రొయ్య: రొయ్యలలో మగది. సంతానోత్పత్తిలో ప్రధానపాత్ర వహిస్తుంది (కో. 19).

మగసిరిదిమ్మలు: రెయ్యిగర్ర వెనుకవైపున గల తెప్పచెక్కలు. రెయ్యికర్రతో చేస్తారు (కో. 39).

మంకిణమ్మోరు: రూ.చూ. మంకెనమ్మోరు (కో.54).

మంకెనమ్మోరు: రూ. మంకిణమ్మోరు: సీతానగర (నౌపాడ) పల్లీయులుపూజించే జాలర్ల దేవత. కొయ్య పోతి జెండాలుపెడతారు. ఏడుపుట్ల గంజాయి, నల్ల కోక, నల్లరవిక పెడతారు (కో. 53).

మంగకాయ: ఉ. మంగకాయ్: ఒకరకం చెట్టుకాయ. ఈ కాయలను నలగగొట్టి పొడిని నీళ్ళలోచల్లితే చేపలుచచ్చి పైకితేలుతాయి. అపుడు వాటిని పట్టుకుంటారు (తె. 4, 27, 36).

మంగరొయ్యలు: చూ. రొయ్య: ఎరుపు, నలుపు రంగులలో ఉంటుంది. పెద్దరొయ్యవలె ఉంటుంది. పొట్టుంటుంది (తె. 16).

మంగలికత్తి: ఉ. మంగలికిత్తి: తొమ్మిదంగుళాలు పెరుగుతుంది. శరీరం కోలగా పక్కలకదుమబడి ఉంటుంది. కిందిదౌడ ముందుకుంటుంది. దౌడలలో నాలుకపైన చిన్న పళ్ళుంటాయి. వీపురెక్క చిన్నదిగను, గుదంరెక్కకు మధ్యగనుఉంటుంది. కింది రెక్కఉండదు. పొట్టకింది అంచు రంపపుపళ్ళవలె ఉంటుంది. గుదంరెక్క పెద్దదిగాఉండి, సమభాగం నాక్రమించిఉంటుంది. తోకరెక్క చీలిఉంటుంది. వెండిరంగులో ఉంటుంది. పక్కరెక్కలు పెద్దముల్లు కలిగిఉంటాయి. అన్నిటికంటె పలుచన. తల వెడల్పు. తోక సన్నం. మీదనలుపు, పొట్ట తెలుపు ఉండి చుక్కలుకలిగి ఉంటుంది (చూ. చి. 163) (కో. 16, 50).

మంగలిపరక: ఉ. మంగిలిపక్క, మంగలిపర్క: మంచినీటి చెరువులలోనూ, నదులలోనూ దొరికే నల్లటిచేప. కొన్ని ఎర్రగాకూడా ఉంటాయి. దీని పెదిమలు మొద్దు. తలకొంచెం పెద్దది. రెండు లేక నాలుగుమీసాలు ఉంటాయి. పొలుసులు పెద్దవి. వీపు రెక్క చిన్నదిగా కిందిరెక్కకు వెనుకభాగంలో ఉంటుంది. గుదంరెక్క చిన్నది. పక్కగీత పూర్తి గానూ, కొన్నింటిలో సగందాకాఉంటుంది. నాచు, నత్తలు, వానపాములు, వరిమొక్కలు, మంచినీటి పీతలు వీని ఆహారం. కొన్ని చాలపెద్దవిగా పెరుగుతాయి. ఈ చేప చాలరుచిగా ఉంటుంది (తె. 23).

మంగిరిరొయ్య: రూ. చూ. మంగిలిరొయ్య (తె. 25).

మంగిలిరొయ్య: రూ. మంగిరిరొయ్య; చూ. రొయ్య: అర అంగుళంపొడవున, నల్లగాఉండే రొయ్య. మూతిముందు రంపంవలె కొచ్చెగాఉంటుంది. మీసాలుంటాయి. కత్తెరతోక. చిన్నరొయ్యలు (తె. 23).

మచ్చుంకండ్రలు: రూ. చూ. మచ్చెపుకండ్రలు (తె. 23).

మచ్చెర్లు: దోమలు. దోమలు చేపల ఆహారం (తె. 19).

మచ్చల ఒరెపన్నం: పైభాగంలో శరీరమంతా నల్లని మచ్చలు బల్లపరుపుగా ఉంటాయి. నడుముదగ్గర ఒకమోస్తరు లావు. తోకదగ్గర సన్నగా ఉంటుంది (కో. 7).

మచ్చలగొరక: చూ. గొరక: గొరకజాతిచేప. దీని వెన్నుమీద చుక్కలు చుక్కలుగా ఉంటుంది. కొద్దిగా కొవ్వుంటుంది (కో. 15).

మచ్చలటేకి: ఉ. మచ్చలటేకు; పర్యా. చూ. పులిటేకి; చూ. టేకి: ఒకరకం టేకిజాతిచేప. శరీరం ఆకుపచ్చరంగులో ఉంటుంది. శరీరంపై పెద్దపులి మచ్చలవంటి పెద్ద తెలుపు, నలుపు రంగులలో ఉంటాయి. పొట్టభాగంలో మచ్చలుండవు. వెన్నుపై ముళ్ళుంటాయి. తోక బారపొడవుంటుంది. తోకపై ముళ్ళుంటాయి (కో. 30, 45; రా. 6).

మచ్చలపాము: తట్టిపాము అనికూడా అంటారు. మూడుఅడుగుల పొడవుంటుంది. శరీరంమీద కట్లుం

టాయి. దీని నోరు పొట్టిగా ఉంటుంది. దీనిని ఎవరూ తినరు. పచ్చగా ఉంటుంది (కో. 39, 45).

మచ్చలపీత: పర్యా. చూ. చాకలి ఎండ్రకాయ; చూ. పీత: ఒళ్ళంతా చుక్కలున్న ఒకరకం ఎండ్రకాయ. ఒక చిన్న గిట్టెను, ఒక పెద్ద గిట్టెను కలిగిఉంటుంది. చాకలి గుడ్డలుదికేటప్పుడు పెద్దగిట్టను తిప్పుతుంది (కో. 15).

మచ్చలబొక్కుసొర: పర్యా. చూ. పొట్లావ; చూ. సొర: సొరజాతి చేప. మచ్చలుంటాయి (కో. 39).

మచ్చలబొంతు: చూ. బొంతు: నలుపు-తెలుపు మచ్చలు కలిగిన ఈ చేప బొంతుజాతికి చెందినది (కో. 44).

మచ్చలబొమ్మిడాయి: చూ. బొమ్మిడాయి: సుమారు మూరెడు పొడవుండి, నల్లగా ఉండే యీ చేప శరీరంమీద మచ్చలుంటాయి. పాములాగా ఉంటుంది: వెన్నుమీదా, పొట్టకిందా ముళ్ళుంటాయి (కో. 4).

మచ్చలిది: పర్యా. చూ. వంజరం: ఐదడుగులపొడవు పెరుగుతుంది. చిన్న చేపలను తింటుంది. తోకరెక్క చీలివుండి, తోక కిరుపక్కల చిన్న గట్టువలె ఉంటుంది. రెండు వీపురెక్కలుంటాయి. వీపుభాగం ఉక్కురంగులోను, కడుపుభాగం వెండిపలె తెల్లగానూ ఉంటుంది. చిన్న చుక్కలు, చిన్నచారలు కనపడీకనపడనట్లుంటాయి. పొలుసులుండవు. పెద్ద వల, ఇరగవల, కాళ్ళవల, గాలం మొదలైనవాటితో వీటిని పడతారు. చిన్నచేపలు, రొయ్యలు వీటి ఆహారం. ఒట్టిగల్లారు, ముక్కు పోలవరం, పట్టి సోనాపూర్, ఉప్పాడ, కళింగపట్నం, షక్కిలిపేట లలో దొరుకుతాయి. తింటానికి రుచిగా ఉంటాయి (కో. 53, 54).

మచ్చలోడు: పర్యా. చూ. తళేపార; చూ. పార: పారజాతికి చెందిన చేప. ఐదడుగుల పొడవు, రెండడుగుల వెడల్పుదాకా పెరుగుతుంది. మూతి పొడుగు. మూడు రెక్కలుంటాయి. పొలుసుండదు. నెమలికంఠంరంగు పసుపుపచ్చరంగు కలిసి ఉంటుంది. పైభాగం సీసంరంగు, కిందిభాగం వెండి రంగులో ఉంటుంది. పైన చుక్కలుంటాయి. బరువు 2 కిలోలవరకూ తూగుతుంది (కో. 45).

మచ్చెపుకండ్రలు: రూ. మచ్చెంకండ్రలు; పర్యా. మచ్చెం; గొబ్బి, గొబ్బికండ్లు: విసురువలలలో మొట్టమొదటి భాగం. కళ్ళు పెద్దగాఉంటాయి. పెద్ద వలకు ఇవి ఆరుకట్టి తిరిగి ఒక్కొక్కదానికి ఆరు చొప్పున మొత్తం ముప్పైకన్నులు కడతారు. దీని ఆధారంగా వల తయారవుతుంది (తె. 26, 29).

మచ్చెం: పర్యా. చూ. గొబ్బి: విసురువలలలో మొట్ట మొదటిభాగం. కళ్ళు పెద్దగాఉంటాయి. పెద్దవలకు ఇవి ఆరుకట్టి తిరిగి ఒక్కొక్కదానికి ఆరుచొప్పున మొత్తం ముప్పైకన్నులు కడతారు. దీనిఆధారంగా వల తయారవుతుంది (తె 26, 29).

మంచంకోళ్లు: ఆకాశం నాల్గుదిక్కులలో ప్రకాశించే నాలుగు పెద్దనక్షత్రాలు ఈ నాలుగు నక్షత్రాలు మంచానికిఉండే నాలుగుకోళ్ళు అంటారు (రా. 5, 7, 9, 35).

మంచము: సంగడిపై వేసిన మంచం. దీనిపై మనుష్యులు కూర్చొనవచ్చు (కో. 42).

మంచిగొరక: చూ. గొరక: గొరకజాతి చేపలలో ఒకరకం (కో. 33).

మంచిచీడవ: చూ. చీడవ: చీడవజాతిచేప. 1½ అడుగులపొడవున ఉండే చీడవజాతి చేప (తె. 13).

మంచిజెల్ల: పర్యా. చూ. సీరుజెల్ల; చూ. జెల్ల: నల్ల రంగులోఉండే జెల్లజాతి చేప. కడమసీరు జెల్లవలె ఉంటుంది (తె. 14).

మంచితాబేలు: చూ. తాబేలు: పచ్చరంగులో ఉండే ఒకజాతి తాబేలు (తె. 14, 16).

మంచిబొమ్మిడాయి: జానెడునుంచి మూరెడుదాకా పొడవుపెరిగే యీ చేప తెల్లగాఉంటుంది. దీని నోరు చిన్నది. మూడు రెక్కలుంటాయి. తోక సన్నగా ఉంటుంది. దీనినితింటే వాతంచేస్తుంది. బొమ్మిడాయి జాతికిచెందిన చేప (కో. 45, 52).

మంచిమిట్ట: మిట్టగిడస అంటారు. నల్లగాఉంటుంది. ఆరేడు అంగుళాలు పెరుగుతుంది. తలవెనుక రెండు రెక్కలు, వెన్నుపై ఒకరెక్క తోకచివర ఒక రెక్క ఉంటాయి. శరీరం బంకగా ఉంటుంది. బలంగా ఉంటుంది (కో. 51).

మంచు: పర్యా. ఐసు: అతితక్కువ ఉష్ణోగ్రతవద్ద గడ్డకట్టించిన నీరు. మంచుముక్కలో చేపలు నిల్వచేస్తే చెడిపోవు (కో. 3).

మంచుకావురు: తెల్లవారుజామునపట్టే పొగమంచు (కో. 22).

మంచుకురియు: క్రి: దట్టంగా పొగమంచుకమ్మితే కూడం పట్టింది, అగపడడంలేదు అంటారు (తె. 15, 23, 29, 37).

మంచుపడు: పొగమంచుపడడం (కో. 39).

మంచులోపెట్టు: క్రి. చేపలు చెడకుండా మంచులో పెట్టడం (తె. 31).

మంచువేయు: క్రి. మంచు పట్టడం (కో. 10).

మంజిరం: రవాణా పడవలో అణం భాగంలో దేవుని పెట్టిన ప్రదేశం (కో. 37).

మంజీరానది: ఒకనది. చేపలు విరివిగా దొరుకుతాయి (తె. 9).

మంజుళ్ళు: వల మడికి, బొడ్డుతాడుకి కలిపి వేసిన కట్లు (కో. 53, 51).

మంటేచేప: పొట్టిచేప. పసుపురంగు చేపలు, తెలుపు రంగు చేపలు ఉంటాయి (కో. 3).

మట్ట: వీటిని (Surgeon fish) అంటారు. శరీరం కోలగ ఉండి పక్కలకు అనుమబడి ఉండే ఈ చేప తెల్లగా ఉంటుంది. దీనికి కళ్ళు నెత్తిమీద ఉంటాయి. ఒక వీపురెక్క ఉండి, ముళ్ళుతక్కువగా ఉంటాయి. గుదంరెక్క రెండు లేక మూడు ముళ్ళు కలిగి ఉంటుంది. కింది రెక్కరొమ్ము దగ్గర ఉంటుంది. పక్కగీత పూర్తిగా తోకదాకా ఉంటుంది. తోకకిరు పక్కల ఒకటి లేక రెండు ముళ్ళు చర్మంతో కప్పబడి, కదలిక కలిగినట్లు ఉంటుంది. ఇది పదునుగా ఉండి, శస్త్రచికిత్స కుపయోగించే కత్తులవలె ఉంటుంది. మట్టచేత వీటితో కొట్టిగాయ వరుస్తుంది. శరీరం పసుపువర్ణం నుంచి నీలిరంగు చారలు కలిగి ఉంటుంది. లేతఎరుపు మచ్చలు, తలపై నుంచి, కన్నుల చుట్టూ ఉంటాయి. నాచును, రొయ్యలను తింటుంది. మణిద్వీపాలలో ఎక్కువగా దొరుకుతాయి. మూడు అడుగులదాకా పెరుగుతుంది. గాలం, కొండివలలను ఉపయోగించి వీటిని పడతారు, తింటారు (చూ. చి. 146) (కో. 47; తె. 26).

మట్ట: జ. రూ. నాచుబడే—, నూనె—, పూల—, పెద్ద—, పెద్దబడే—, పైజార—, కొర్ర—, కడిచ—, బురద—, మాల—.

మట్టకలిమింద: రూ. చూ. మట్టకలివింద (కో. 45).

మట్టకలివింద: రూ. మట్టకలివింద; పర్యా. శొరపియ్య: వీపుమీద మామిడి టెంకవలె గట్టిగా ఉంటుంది. పొడవు, వెడల్పులు వయసును బట్టి ఉంటాయి. మూతి కప్పమూతి లాగ ఉంటుంది. నోటికి రెండువైపుల వేలెడు పొడవున పక్కకు 4 చొప్పున మొత్తం 8 మీసాలుంటాయి. కడుపు కిందిభాగం తెలుపురంగులో ఉంటుంది. వీపు నలుపు రంగులో ఉంటుంది (కో. 45).

మట్టకొడద: మూరెడు పొడవున వుండే ఈ నల్లటి చేపకు శరీరంమీద మచ్చలుండవు. నీళ్ళు లేనప్పుడు ఎక్కువగా దొరుకుతుంది (రా. 25).

మట్టగాలం: మట్టచేపలు పడేగాలం. దీనికి ఎరగా కప్పను గుచ్చుతారు (తె. 34).

మట్టగిడస: ఉ. మట్టగిడిసె, మట్టగుడిసె; పర్యా. గెరిగండ్లు: మట్టిజాతిచేప. జానెడు పొడవుంటుంది. చాలా లావుగా కొర్రమీనువలె ఉంటుంది. వెన్నుమీద ఒకటి, పక్కలలో రెండు కలసి మొత్తం మూడు ముళ్ళుంటాయి. కొరమేను కంటే కొంచెం పొట్టి. పళ్ళుంటాయి. వెడల్పైన తోక ఉంటుంది. పొట్టకింద తెల్లచారలుంటాయి. నల్లరంగులో ఉంటుంది. ఇది ఏటిచేప. చెరువులలో కూడా దొరుకుతుంది (కో. 4, 9, 15, 18, 20, 21–24, 26–29, 33–35, 41; రా. 13): జ. రూ: తాటి—, తురక—, దేశవాళి—, మాల—.

మట్టచేకి: రూ. మట్టచేకు, మట్టిచేకి; పర్యా. ఓలగిరిచేకి; చూ. చేకి: చేకి జాతికి చెందినచేప. గుండ్రంగా, వెడల్పుగా ఉంటుంది. వెన్నుపై ముళ్ళుంటాయి. నలుపురంగులో ఉంటుంది. రెండు రెక్కలు గద్దవలె వెడల్పుగా ఉండి, తోక సన్నగా, పొడవుగా బెత్తమువలె ఉంటుంది. పులి మచ్చలుంటాయి. బురద, రొయ్యలు, నల్లులు మొదలైన వాటిని తింటుంది. ముక్కుముందు కళ్ళుంటాయి. మీసాలుంటాయి (కో. 46).

మట్టచేకు: రూ. చూ. మట్టచేకి (కో. 4, 44, 54).

మట్టపార: రూ. పార: పార జాతిచేపలలో ఒకరకం (కో. 39).

మట్టపిల్ల: రూ. మట్టిపిల్ల: మట్టజాతిచేప. జేనకుపైగా పొడవు, అరచేతి వెడల్పు ఉంటుంది, మూతివద్ద రెండు వైపులా చెవులుంటాయి. పొట్టుండదు. వెన్నుమీద ఒకటి, పక్కలకు రెండు మొత్తం మూడు ముళ్ళుంటాయి. గుండ్రంగా కనిపిస్తుంది. పొట్టభాగం తెల్లరంగులోను, చిన్న చిన్న నల్లటి మచ్చలు కలిగి ఉంటుంది. పథ్యానికుపయోగించే చేప (కో. 40, 42. 48, 52; తె. 27).

మట్టసొర్ర: చూ. సొర్ర: సొరజాతి చేప. గజం పొడవున లావుగా ఉంటుంది. వెన్ను నలుపుగాను, పొట్ట తెలుపుగాను ఉంటుంది, కొవ్వు ఎక్కువ. వెన్నురెక్కలు, బొడ్డు రెక్కలు ఉంటాయి. మందు తినేవారికి నిషేధం. నలని మచ్చలుంటాయి (కో. 15, 16, 38, 50).

మట్టాబద్దలు: పడవలో చెక్కలకింద అమర్చిన

కొయ్యబద్దలు (కో. 31).

మట్టి: రూ. మంటి; పర్యా. మన్ను: ఎండు చేపలను కుండలో పోసి మూతపెట్టి గాలి, చీమలు చొరకుండా ఉండేందుకు మెత్తని తడిమట్టిని మెత్తుతారు (కో. 15, 20, 42, 52).

మట్టిఉండ: ఎరలను నిలువ ఉంచడాని కుపయోగించే తడిమట్టి ఉండ (తె. 11).

మట్టికట్టు: కొడమను ఉపయోగించేటప్పుడు కాలువ పక్కల మట్టితో వేసినకట్ట.

మట్టికుండ: పర్యా. మట్టిబుడ్డి: మట్టితో తయారు చేయబడిన కుండ. చేపలను తాజాగా ఉంచడం కోసం నీళ్ళతో నిండిన మట్టికుండలో చేపలువేసి అమ్ముతుంటారు (రా. 21).

మట్టిగాబు: చేపలను నిలువచేసే మట్టితొట్టి (తె. 39).

మట్టిజెల్ల: పర్యా. సింగాల; చూ. జెల్ల: ఒకరకం జెల్లజాతి చేప. వీటికి పైదౌడ కొద్దిగా పెద్దదిగా ఉంటుంది. 8 మీసాలుంటాయి. ఒక జత ముక్కుపైన, ఒక జత పైదౌడకు, రెండు జతలు కింది దౌడకు ఉంటాయి. రెండు వీపు రెక్కలుంటాయి. మొదటి వీపురెక్క పెద్దదిగా ఉండి, ఒక ముల్లును 7 మెత్తని ముళ్ళను కలిగి ఉంటాయి. ముందు పక్కరెక్కకు రంపపు పళ్ళవలె అంచువున్న బలమైన ముల్లు ఒకటుంటుంది. గుదం రెక్క చిన్నదిగానీ, పెద్దదిగానీ ఉంటుంది. కింది రెక్క ఉంటుంది. తోక రెక్క చీలి ఉంటుంది. పెద్ద నదులలో ఉంటుంది. 6 అడుగుల పొడవు పెరుగుతుంది. రొయ్యలు, చిన్న చేపలు దీని ఆహారం. మంచినీటి సొర అని అంటారు. వీపు గోధుమ రంగులో ఉండి, పక్కలు, పొట్ట తెల్లగా ఉంటుంది. వెనుక వీపురెక్క, వెన్నెముకకు అంటుకొని ఉన్నభాగాన నల్లని మచ్చ ఉంటుంది. కృష్ణా, గోదావరి నదులలో దొరుకుతుంది. ములికి జెల్లకు దీనికి దగ్గర పోలిక ఉంటుంది. గుడ్లుపొదగడం, ఆహారనియమాలు ములికి జెల్లవలెనే ఉంటాయి (చూ. చి. 178) (కో. 16).

మట్టిటేకి: రూ. చూ. మట్టిటేకి (కో. 6).

మట్టినాచు: చిరుచేపల ఆహారం. చిన్నచేపలు మట్టినాచును తింటాయి (కో. 42).

మట్టిపిల్ల: రూ. చూ. మట్టిపిల్ల (కో. 42, 48, 52).

మట్టిపూస: రూ. మంటిపూస; పర్యా. మణి, మంటి మణి: కుమ్మరి మట్టిని పూసలుగా చేసి గట్టిదనం కోసం కాల్చుతారు. ఈ పూసలు వల నీటిలో మునిగేటందుకు బరువుకోసం వల అడుగున కడతారు. ఇవి వలను ముంచుతాయి (కో. 9, 21; తె. 9, 16, 20, 21, 31, 32, 34, 37, 39–41; రా. 8–10, 13, 17–19, 21, 22, 24, 25, 27, 32).

మట్టిపెట్టె: ఎరలుంచుకునే పరికరం (కో. 9).

మట్టిబుడ్డి: పర్యా. చూ. మట్టికుండ: మట్టితో తయారు చేయబడిన కుండ. చేపలను తాజాగా ఉంచడం కోసం నీళ్ళతో నిండిన మట్టికుండలో చేపలు వేసి అమ్ముతారు (తె. 16).

మట్టు: 1. చేపలు పేరుకొనే బుంగ. లేదా తట్ట అడుగు భాగం 2. ఉట్టి సన్నగా ఉండే భాగాన్ని మట్టు అంటారు (కో. 37, 36). 3. సుత్తితో ఇనుప భాగం. ఈ భాగమే అన్నిటిని ఆణగగొట్టేది (కో. 26, 28). 4. లోతును సూచించేపదం. మట్టు అంటే రెండు గజాల లోతు అని అర్థం (తె. 26).

మట్టుతమ్మిలు: బుంగ అడుగుభాగాన తాటేకు చివరలు సూదులవలె ఉంటాయి (కో. 23).

మట్టుపెంకి: కదురుబిళ్ళ. తాబేటి పొణికెతో గుండ్రంగా చేస్తారు (కో. 42).

మట్టుబడు: అడ్డుతగులు (తె. 39).

మడక: బోట్లుచేరేది (కో. 45).

మడగ: వల తిత్తికి ఉండే గుండ్రని తాడుచుట్టు (కో. 7).

మడగ: రూ. చూ. మడుగు (రా. 21).

మడంగ: రూ. చూ. మడంగు (కో. 5).

మడచెట్టు: దీని బెండుతో వలలను సంరక్షిస్తారు (కో. 21).

మడతచేయు: బలముచేయు (తె. 39).

మడతపెట్టు: వలను ఎండిన తర్వాత మడత వేయడాన్నే మడతపెట్టుట అంటారు (తె. 30).

మడతలుపడిపోవు: కెరటం విరిగిపోవడం (కో. 38).

మడతర: చేతాడుకు వేయబడేముడి (తె. 29).

మడతరొయ్య: కాళ్ళుండవు. కిందబొచ్చు బొచ్చుగా ఉంటుంది (కో. 8).

మడనక్క: చేపలు తినే జంతువు. నక్కలాగా ఉంటుంది. చిన్నది. పొట్టిగా, లావుగా, నసగా ఉంటుంది. బొచ్చుంటుంది. పందికొక్కు రోమం లాంటి రోమాలుంటాయి. అంటే గరుకుగా, మోటుగా, గట్టిగా ఉంటుంది (కో. 43).

మడం: చేపల బుట్ట గొళ్ళెందగ్గర, మూతిదగ్గర

ఉండేవి. ఈ మడం తాటిపట్ట (ఆకు) చువ్వ (ఈనె)తో కడతారు (కో. 34).

మడంగు: రూ. మడంగ: 1. వల పైకింది భాగంలో ఉన్న వెడల్పుకన్ను. కూనవల, జనపవల, పెది వలలలో ఉంటుంది (3, 5).

మడంతాడు: చేపల బుట్టపైనగల మడం దగ్గర కట్టిన తాడు (కో. 34).

మడామారగం: పడవకు అమర్చిన చెక్కలలో రెండవది. నేవరం చెక్కకింద ఉంటుంది (కో. 45).

మడి: పర్యా. గుబాయి: చిక్కని కన్నులతో అల్లిన ప్రదేశం. ఈ ప్రదేశంలోనే వల చేతుఁగుండా వచ్చిన చేపలు చిక్కుకుంటాయి. ఇది వల కింది భాగంలో వలయంగా సంచివలె ఉంటుంది. 35 పోగులతో దీనిని తీస్తారు. 600 నుంచి 750 దాకా కన్నులుంటాయి. కన్నుపరిమాణం బొటనవేలు పట్టేటంత ఉంటుంది (కో. 11, 12, 14, 36, 43, 45, 47, 49, 54).

మడికట్టు: మడికట్ట తేలికకోసం ఒక్కటి కడతారు. దీనిని చిల్లకట్టలేక పునుక్కర్రతో చేస్తారు. మడికి కట్టేకట్ట కాబట్టి మడికట్ట అంటారు (కో. 12).

మడితాడు: వల మడికి చివర కట్టినతాడు. కొబ్బరి నార లేక జనపనారతో చేసినతాడు వాడుతారు (కో. 7, 12, 43).

మడితిలి: రూ. మడిదిలి: మేకులను దిగగొట్టడానికి ఉపయోగించే కొయ్య సుత్తి (కో. 54).

మడిదిలి: రూ. చూ. మడితిల (కో. 53).

మడిరాయి: మడికి కట్టేరాయి (కో. 12).

మడివల: ఈ వలతో నావమీద వెళ్ళి వలను పన్ని చేపలు పడతారు. కింద పూసలు, పైన బెండ్లు కడతారు. బెజవాడ ప్రాంతంలో వాడేవి. మడి ఉంటుంది. మడిలో చేపలు పడతాయి (చూ. చి. 20) (కో. 22, 49).

మడుగు: నీరు కొద్దిగా ఉన్నగుంట. చేపలను నిలువ ఉంచవలసివస్తే ఒక్క రోజువరకు దీనిలో దాస్తారు (కో. 4; తె. 5, 11, 15, 36; రా. 12, 14, 18, 21, 34).

మడుం: తిర్రి (చేపలను వేసుకునే బుట్ట) మూతినే మడుం అంటారు (కో. 50).

మడుంతాడు: తిర్రి మూతిని మడుం అంటారు. తిర్రి మూతికి కట్టినతాడు మడుంతాడు (కో. 50).

మడ్డిపాము: బారెడు పొడవున నల్లగా ఉంటుంది. బురదలో తిరుగుతుంటుంది. కరువదు. తినరు (కో. 3).

మడేలు: వలను మధ్యభాగంలో చూసుకొని నేస్తారు. అది మడేల (కో. 22).

మడ్డిజెల్ల: చూ. జెల్ల: ఎర్రరంగుగల చిన్న చేప. చెమికలకు రెండు, వెన్నుమీద ఒకటి ముల్లుంటాయి. ఈ ముల్లు గుచ్చుకుంటే నొప్పి ఎక్కువగా ఉంటుంది. జెల్లజాతి చేప (తె. 27).

మడ్డుమాగ: చూ. మాగ: మాగజాతి చేపలలో ఒక రకం (కో. 39).

మణి: పర్యా. చూ. మట్టిపూస: కుమ్మరి మట్టిని పూసలుగాచేసి, గట్టిదనంకోసం కాల్చుతారు. ఇవే పూసలు వల నీటిలో మునిగేటందుకు బరువుకోసం వల అడుగున కడతారు. ఇవి వలను ముంచుతాయి (రా. 29).

మణుగు: ఉ. మనుగు; రూ. మణువు: 1. చేపల తూనికలో ఒక ప్రమాణం (కో. 8, 15, 38, 43, 44).

మణువు: రూ. చూ. మణుగు (కో. 12).

మంటి: రూ. చూ. మట్టి (తె. 20).

మంటికుండ: రూ. చూ. మట్టికుండ (తె. 10).

మంటిపూస: రూ. చూ. మట్టిపూస (కో. 21; తె. 9, 16; 34, 38, 41, రా. 8, 9, 18, 21, 22, 24, 25, 27).

మంటిమణి: పర్యా. చూ. మట్టిపూస: కుమ్మరి మట్టిని పూసలుగాచేసి, గట్టిదనంకోసం కాల్చుతారు. ఇవే పూసలు వల నీటిలో మునిగేటందుకు బరువుకోసం వల అడుగున కడతారు. వలను ముంచుతాయి (రా. 29).

మంటిమొయ్యాలు: చూ. మొయ్య: మొయ్యజాతికి చెందిన చేప. తెలుపురంగు. సుమారు జానెడు పొడవు, నాలుగేళ్ళవెడల్పు ఉంటుంది. వెన్నుమీద నాలుగువేళ్ళవెడల్పున ఈక ఉంటుంది. మూతి కొచ్చెంగ ఉంటుంది. మూడేళ్ళవెడల్పున ఉంటుంది. పొలుసుంటుంది (తె. 16).

మండపాత: రూ. చూ. మండపీత (కో. 45).

మండపీత: రూ. మండపాత, మండబీత, మంద పీత, మెండపీత; పర్యా. బాడిపీత; చూ. పీత: ఐదు గోళ్ళు, రెండు పెద్దగిట్టలు, ఎనిమిది లేక పన్నెండు కాళ్ళుఉండి సముద్రంఒడ్డున ఇసుకలో కన్నాలు చేసుకొని నివసించే పెద్దరకంపీత. గుండ్రంగా సుమారు అరచేలివెడల్పున ఉంటుంది. కాళ్ళు నల్లగా

ఉండి, పొడవుగా మాత్రం ఎర్రగా ఉంటుంది. శరీరంమీద నల్లటి గట్టిడిప్పఉంటుంది. చుట్టూ వీపు మీద రంపానికిఉన్నట్లు ముళ్ళుంటాయి. తినేటందుకు చాలారుచి. కరుస్తుంది (కో. 15, 36, 38, 39, 45, 47, 49, 50, 53, 54; రా. 26).

మండపీతలగూడు: ఇది పీతలు పట్టడానికి ఉపయోగిస్తారు. ఇది ఎత్తుపల ఆకారంలో ఉంటుంది. అంటే రెండు వెదురుబద్దలు కొద్దిగా వంకరగా వంచి ఒకదానిమీద మరొకటి అడ్డంగా ఉంచుతారు. కిందిభాగాన వల ఈ కర్ర నాలుగు చివరలకు కట్టబడిఉంటుంది. ఇది నలుచదరంగా ఉంటుంది. ఒక్కొక్కవైపు పొడుగు ఒక మూర ఉంటుంది. పైన కర్రచెక్కలు కలిసినచోట కట్టు కడతారు. ఈ కట్టువగ్గరే ఒక పొడుగాటి కొబ్బరి తాడు కట్టబడి ఉంటుంది. ఆ తాడు ఎంతపొడవుంటే ఆ గూడు అంతలోతుదాకా పోతుంది. ఈ తాడుకు చివర కొబ్బరిపట్ట కడతారు. కిందిభాగాన నాలుగు మూలలా నాలుగు రాళ్ళు కడతారు. నాలుగు బద్దలకు పైభాగాన నాలుగు తాళ్ళుకట్టి వాటికి ఎరను కడతారు (కో, 47).

మండోదరి: పర్యా. చూ. మదనావ: మదనావ అనే రాతిచేపకు మారుపేరు. ఎరుపురంగులో ఉంటుంది. బుర్ర పెద్దది. వెన్నున ముళ్ళుంటాయి. రాతిచేప (కో. 36).

మతవాయిగాలి: తూర్పు, ఉత్తరం మూలలనుంచి వీచేగాలి (కో. 12, 14).

మత్తడి: వాగుకు మధ్యగా పోసిన గట్టు (తె. 5).

మత్తడివేయు: వాగుకుమధ్య గట్టుపోయడం (తె. 5).

మత్స్యము: పలకన్ను (తె. 26).

మత్స్యమ్మ: పర్యా. చూ. మైశమ్మ: ఒక గ్రామ దేవత. ఈమెకు కోపంవస్తే మనిషికి పూనకం వస్తుంది. మొక్కుబళ్ళు చెల్లించుకోవలసివస్తుంది. పూనకం వచ్చిన మనిషి నిప్పులు తొక్కుతాడు. వాళ్ళు కాలవు. ఈమె వీళ్ళ కులదేవత. చెరువుగట్టున ఈమె పండుగచేస్తారు. ఒక రాయికి పసుపు, కుంకుమలు పూస్తారు. అగరువత్తులు వెలిగిస్తారు. కుంకుమ అందరూ బొట్టు పెట్టుకుంటారు. కల్లు, నాల్గు పెద్ద చేపలు, తీపివంటలు దేవతకు నైవేద్యంగా పెడతారు. ఒక గొర్రె ముఖం కడిగి పసుపురాసి కుంకుమబొట్లు పెట్టి కల్లు దానినోట్లోపోసి, చెవులుపట్టి పైకిలేవనెత్తి మైశమ్మకు చూపిస్తారు. గొర్రెను నిలబెట్టిన చోట నిలబడి మొక్కుకుని గొర్రెను బలియిస్తారు. దాని రక్తాన్ని నీళ్ళలో చల్లుతారు. కొత్తపిడతకు పసుపు, కుంకుమలు రాసి అగరువత్తులు వెలిగించి నీళ్ళలో వదలిపెడతారు. ఆ గొర్రెమాంసాన్ని ప్రసాదంగా అందరూ పంచుకుంటారు (తె. 31).

మత్తి: 1. గాలం కమ్మికి, వెడల్పుగ ఉంటుంది. బుడిదివగ్గర ఒక కమ్మి, రెండోవైపు 4 కమ్మలుంటాయి. ఇవే మత్తి. 2. బాడితకు, కామకు గుబ్బలోఉండే భాగం. బాడితభాగం (కో. 53).

మత్తివాలు: తెరచాప పైభాగం. పరమానుగడను ఈ భాగానికే కడతారు (కో. 24).

మదదావ ఏర్లు: రాతిచేప. నల్లగ ఉంటుంది (కో. 50).

మదనాం పాము: రూ. చూ. మదలాంపాము (కో. 39).

మదనాంబొంతు: ఉ. మదనంబొంతు; రూ. మదలాంబొంతు; చూ. బొంతు; ఒకటిన్నర అడుగుల పొడుగుంటుంది. ఇతర చేపలవలెగాక, ఒడ్డున పడవేసిన కొంతసేపటిదాకా బతికిఉంటుంది. శరీరమంతా చుక్కలు చుక్కలుగా ఉంటుంది. ఇసుపరేకులను కూడా తింటుంది. ఇది సముద్రంలో రాళ్ళున్నచోట ఉంటుంది. మాంసం మెత్తగా, రుచిగా ఉంటుంది. చాల పెద్దది. అకుపచ్చ రంగులో ఉంటుంది. శరీరం పైన చుక్కలుంటాయి (కో. 39, 45)

మదనావ: పర్యా. మండోదరి: ఎరుపురంగు. బుర్ర పెద్దది. వెన్నున ముళ్ళుంటాయి. రాతిచేప (కో. 45, 50).

మదలాంగొరస: చూ. గొరస: కొద్దిగా పొడవుండే గొరసజాతి చేప. తోకసన్నగా ఉంటుంది. వెన్ను నుంచి తోకదాకా సన్నగా ఉంటుంది. శరీరం మెత్తగాను, నలుపురంగులోను ఉంటుంది (కో. 45).

మదలాంపాము: రూ. మదనాంపాము; చూ. పాము: సుమారు జబ్బెడు పొడవుగ, అడుగు వెడల్పున పచ్చగా ఉండే చేప. నోరు పెద్దది. పళ్ళుంటాయి. ఒళ్ళంతా మచ్చలుంటాయి. తింటారు (కో. 45).

మదలాంబొంతు: రూ. చూ. మదనాంబొంతు (కో. 39, 45; రా. 6, 7).

మదినావబొంత: రూ. చూ. మదనాంబొంత.

మదురు: వెడల్పుగా, తెల్లగా, గుండ్రంగా ఉంటుంది (కో. 9); జ. రూ. చింతాకు—, పొట్టు—.

మద్రాసు కాలువ: రవాణా పడవలు నడిచే కృష్ణానది కాలువను మద్రాసుకాలువ అంటారు (రా. 24).

మద్రాసువాళ్ళు: పర్యా. చూ. పట్టపోళ్ళు: మద్రాసు

పట్టణంనుంచి వలసవచ్చి చేపలుపట్టే ఒక జాతి. మాతృభాష తమిళం (కో. 43).

మద్ది: ఈ కొయ్యతో తెప్ప తయారుచేస్తారు (కో. 43).

మద్దికర్ర: పడవనిర్మాణానికి వాడే కొయ్య (కో. 17, 31, 47).

మద్దిజెల్ల: రూ. మద్దెజెల్ల; చూ. జెల్ల: మూడంగుళాల పొడవున నల్లగా ఉంటుంది. కత్తెరతోక. మీసాలు దొడ్డుగా ఉంటాయి. పొలుసుండదు. సన్నగా ఉంటుంది. మూతిమీద రెండు చెంపలకు రెండు ముళ్ళుంటాయి. అవి రంపంవలె ఉంటాయి. వెన్ను మీద ఒక ముల్లుంటుంది. జెల్లజాతి చేపలలో ఒకరకం (తె. 14, 23).

మద్దెజెల్ల: రూ. చూ. మద్దిజెల్ల (తె. 18).

మద్దిలగరి: రూ. చూ. మద్దిలగర్రి (కో. 31).

మద్దిలగర్రి: రూ. మద్దిలగరి. ఇదొకరకం వల. దీనిలో రొయ్యలు, కొరమేనులు, బొమ్మిడాయిలు పడతాయి. పైన సన్నం, కిందికి పోను పోను వెడల్పుగా ఉంటుంది. పైన చదునుగా, గుండ్రంగా ఉంటుంది. కింద రెండువైపులా బద్దలుంటాయి. ఒకే ఆసుంటుంది. ఒక వైపువెడల్పు, ఒకవైపు సన్నంగా ఉంటుంది. మద్దెల ఆకారం (కో. 27, 31).

మద్దిలగర్రిమాత: మద్దిలగర్రి అనే వల పైభాగం. చదునుగా ఉంటుంది (కో. 27).

మద్దివోలెం: ఊతకు మధ్య గుండ్రంగా ఆకారం కోసమై అమర్చిన గుండు (తె. 2).

మద్దుళ్ళు: ఒకరకం మదురుజాతి పెద్దచేప. వెన్ను పైన ముళ్ళుంటాయి. తెలుపు రంగులో ఉంటుంది (కో. 3).

మద్దువల: దీనిని ముగ్గురు మనుష్యులు తీసుకపోతారు. 60 బారలుంటుంది. సిరగొలలోపడే కవ్వళ్ళ కన్న పెద్దవి పడతాయి. 50 నెంబరు నూలు మూడు పురులు పెట్టి ఈ వల అల్లుతారు. 6 నెంబరు నూలు 4 పురులు పెట్టి చుట్టుతారు తయారుచేస్తారు. ఎద్దాడు, లోగోరుతాళ్ళు, కొబ్బరినులక 4 పురులు బెట్టి తయారు చేస్తారు. వలను ముంచడానికి అడుగున రాళ్ళు, వల తేల్చడానికి పైభాగాన టిల్లకట్లు, కత్తిమందు కట్లు కడతారు. దీనికి 700 కళ్ళుంటాయి. దీనికన్ను పరిమాణం చేతి చిటికెనవేలు పట్టేటంత ఉంటుంది (కో. 46).

మధ్యగయారమ్మ: గైరమ్మ<గౌరమ్మ: జాలర్ల దేవత (కో. 52).

మధ్యనడిపి: మజ్జెనడిపి: ఇరగొలలో పడే కవ్వళ్ల జాతి చేపలు పెద్దకవ్వళ్ళు (కో. 53).

మనసునకువచ్చు: తెలిసికొనడం. మెదడుకు తట్టడం (రా. 34).

మనిషివాటా: చేపల వేటకు వెళ్ళినవారు చేపలు పంచుకొనేటప్పుడు ఒక్కొక్క మనిషికి ఇచ్చే భాగం. అదే విధంగా వలవాటా (కో. 33).

మనుగులు: గిడసొల తోకభాగంలో కట్టిన తాళ్ళను మనుగులు అంటారు. తోకభాగం నుంచి చేపలు తప్పించుకోకుండా వీటిని పడతారు (కో. 38).

మనుగువరుసలు: విసురువల అంచున Border వలె ఉంటుంది. వలకు గట్టితనాన్ని చేకూరుస్తుంది. రెండుకళ్ళకు ఎండగా చుట్టూ ఉంటుంది (కో. 22).

మనుం: వరిసొలలో వలకన్నులకు ఎల్లడి కన్నులకు మధ్యనున్న కళ్ళను 'మనుం' అంటారు (కో. 38).

మనేగాడు: కులంవారిని పిలుచుకొని వచ్చేవాడు (రా. 27):

మనేలుతాడు: ఇరగొల మడికి కట్టినతాడు. మనేల పోగుతో చేసింది (కో. 45).

మన్నపోతులగోత్రం: బోయకులగోత్రం (రా. 24).

మన్ను: పర్యా. చూ. ఎండుచేపలను కుండలో పోసి మూత బెట్టి గాలి, చీమలు చొరకుండా ఉండేందుకు మెత్తని తడిమట్టిని మెత్తుతారు (తె. 9, 10, 14, 16, 21, 22, 24, 25, 27).

మన్నుతిరికి: ఉ. పన్నుదిరికి: నల్లగా ఉంటుంది. వెడల్పు. తోకపొడుగు. నోరుచిన్నది. ముళ్ళు తోకన ఉంటాయి (కో. 5).

మన్నుతెప్పలు: 'కొడిమె' అపుర్చేందుకు కాలువలలో వేసిన మట్టిగట్టు (తె. 6).

మన్నుపాము: చిన్నమూడి, పొడుగాటి సన్ననితోక కల్గి ఆకుపచ్చ రంగులో సన్నగా ఉండే సముద్రపు పాము. ఇది కరుస్తుంది. కాని ప్రమాదం లేదు (కో. 5).

మన్నుబుడ్డి: ఎండు చేపలను కుండలో పోసి గాలి, చీమలు, చొరకుండా మూతబెట్టి చుట్టూ మట్టిపూసిన కుంట (తె. 24, 25).

మన్నేటికోటరేవు: చేపలు దొరికే ఒక ప్రదేశం (కో. 9).

మన్నేరు: చేపలు లభ్యమయ్యే ప్రదేశం (కో. 9).

మంతిరి: మంగలి. పెళ్ళిలో కాలిగోళ్ళు తీసేవాడు (కో. 54).

మంతిరికప్పి: రవాణా పడవలో తెరచాపను లాగే పెద్ద కప్పికింద, మంతిరి తాడు కట్టే చిన్నకప్పి

(కో. 33).

మంతిరిగాసు: (మంతిరిటోకు) తెరచాపకొయ్య కర్రకు ఉన్న ఇనుపరింగు (కో. 34).

మంతిరిటోకు: మంతిరిగాసు (కొయ్యకు ఉన్న రింగు) కిందిభాగం (కో. 34).

మంతిరితాడు: రూ. మంత్రితాడు: తెరచాపను ఎగుర వేయడానికి ఉపయోగించే తాడు (కో. 32).

మంతిరిలింగి: ఒక కప్పీని, కొయ్య సెలకి తగిలిస్తారు. (పరమాన్ కొయ్యకు) (కో. 34).

మంత్రితాడు: రూ. చూ. మంతిరితాడు (కో. 33).

మందపండుగ: సంక్రాంతి వెళ్ళినతర్వాత చేసే పండుగ. అందరూకలిసి వనభోజనాలకు వెళ్తారు (కో. 41).

మందపీత: రూ. చూ. మండపీత (కో. 23).

మందరం: వాన రాకను సూచించేగాలి (కో. 15).

మందళ్ళమడి: ఇంగొంభాగం. పేలిపుదికన్న పెద్ద భాగం. చిక్కని కన్నులతో అల్లబడింది. పేలిమిడి నుంచి తప్పించుకున్న చేపలు మందళ్ళమడిలోనికి వచ్చి చిక్కుకపోతాయి (కో. 47).

మందినిద్రకువచ్చేవేళ: నిద్రకు సిద్ధమవడం (తె. 21).

మందిపోయిపట్టు: అందరూకలసివెళ్ళి చేపలను పట్టడం (తె. 23; రా. 28).

మందిపోవు: చేపలవేటకు కలిసి కట్టుగా ఎక్కువ మంది వెళ్ళడం (తె. 20, 21).

మందిమీదపట్టు: అందరూకలసి చేపలు పట్టడం (తె. 27).

మందిమొత్తంపోవు: అంతాకలసి చేపలను పట్టడానికి వెళ్ళడం (తె. 9).

మందుగులచెక్క: వల తెగిపోకుండా ఉండడానికి మందుగులచెక్క నీటిలోవేసి వాడుతారు (తె. 36).

ముందొడికొళ్ళ: పర్యా. చూ. కొళ: ముందువైపు తాళ్ళకు పురిపెట్టివేసే సాధనం. దీనికి తిప్పుకర్ర ఉంటుంది. తిప్పుకర్రకు మూడుపోగులు కలిపికట్టి, తిప్పితే ఆ పోగులు మడతబడి తాడు తయారవు తుంది (కో. 51).

మబ్బు: పర్యా. చూ. మేఘం: 1. రాత్రిసమయం, చీకటి. ఆ సమయంలో చేపలు పడతాయని జాలరుల నమ్మకం 2. ఆకాశంలో మబ్బు కమ్ముకున్నప్పుడు చేపలకు గర్భధారణం జరుగుతుంది (కో. 3, 15, 51; తె. 10, 12, 15, 16, 22, 23, 25).

మమ్ముగాలి: ఉండిఉండి సుడిగావీచే తుఫాన్‌గాలి (కో. 15) 2. పడమరనుంచి ఉత్తరదిశగా వీచే గాలి (కో. 39).

మమ్ముచేయు: క్రి: మబ్బురావడం (కో. 45).

మమ్ములు: మేఘంపట్టడం (కో. 38-45).

మయపువల: గవినొలభాగం. మధ్యలోఉండే భాగం (కో. 36).

మయంపేరికలు: తెప్పమధ్య కొయ్యలు, మద్దిసేరిటి పేరికలు (కో. 43).

మయంరేకులు: తెరచాప గెడపెట్టేగుడ్డ (కో. 45).

మయాపుకర్ర: తెప్ప రెండోకొయ్యపేరు. మయాపు కర్ర అంటారు. మధ్యఉండేదికాబట్టి దీనిని మయాపు కర్ర అన్నారు. ఇది బనుకొయ్యతో చేసింది (కో. 10, 12, 14).

మయిపోల: రవాణాపడవలో ఎగుమతిచేసే సామా నులుఉంచే ప్రదేశం.ఇది అలులో ఉంటుంది(కో.37).

మయ్యపారు: నావకు అడ్డముగాబిగించిన చెక్క. నావ ముందుభాగంనుంచి మూడవది (కో. 26, 35).

మరకార్లు: రూ. చూ. మర్కాళ్ళు (కో. 38).

మరకాల్లు: రూ. చూ. మర్కాళ్ళు (కో. 44).

మరగచేప: ఒకరకం చేప (తె. 6).

మరగబెట్టు: నీటిని లేక మరేదయినా ద్రవాన్ని బాగా కుతకుత ఉడికించడాన్ని మరగబెట్టడం అంటారు (కో. 24).

మరగడి: సముద్రం బాగుగా పైకిరావడం (కో. 45).

మరగాలం: ఇదొకరకం గాలం. బాగుగా, వంకరగా, లావుగా ఉంటుంది చూ. చి. 63 (కో. 24).

మరం: తెప్ప (రా. 17).

మరమన్నపార: చూ. పార: ఒకరకం పారజాతికి చెందిన చేప (కో. 39).

మరమరాలు: పడవ నీటిలో మునిగిన ప్రదేశం (కో. 45).

మరలవల: కొంటివల జాతివల. మధ్యన కర్ర లుంటాయి. 8 మంది మనుష్యులు నాలుగు తెప్పల పైవేటకు వెళ్తారు (కో. 51).

మరవ: ఉ. మరువ, మర్రవ; పర్యా. కడగొమ్ము: చెరువులనుంచి పంటపొలాలకు నీరు పారేటందు కేర్పరచిన తూములు. [రాళ్ళతో వీటిని చేస్తారు]. వీటివద్ద కొడములు బిగించి చేపలు పడతారు (రా. 20, 23, 28).

మరవలపడవ: ఏటిలో చేపలను పట్టదాని కుప యోగించే పడవ. ఇద్దరు మనుష్యులు ఎక్కవచ్చు. 5 గజాల పొడవు, సుమారొకగజం వెడల్పు,

¼ గజం ఎత్తు ఉంటుంది (కో. 47).

మరవేయు: నీళ్ళు బాగాపరుగుట, తెప్పటను నురేయుట అంటారు (కో. 50).

మరిడమ్మ: ఒకదేవత (కో. 53).

మరింబల్ల: ఉ. మరిబ్బల్ల: తెప్పదిమ్మ (తెప్ప ముందు భాగంలోని చెక్క]ల మధ్య బల్లవేస్తారు. దీని వల్లనే చాప నిలబడుతుంది. తెప్ప గాలికి కదులకుండా, నీటిలోనికి దిగివుండి తెప్పను కాపాడేబల్ల (కో. 39).

మరక్కళ్ళు: రూ. చూ. మార్కాళ్ళు (కో. 31).

మ్రర: మరల (తె. 27).

మర్రవ: రూ. చూ. మొరవ.

మర్లం: చేప నల్లగ ఉంటుంది. పొట్టి కింద మచ్చలుంటాయి. కన్ను ఎఱ్రగా ఉంటాయి. మడత తోక. నీటిగడ్డిలో గూడుచేసి గుడ్లుపెడుతుంది. వాటిని పొదిగి పిల్లలను చేస్తుంది. పిల్లలు అరకిలో బరువు పెరిగేవరకూ పెంచుతుంది (కో. 22; (తె. 33).

మర్కారి: రూ. చూ. మర్కారీ.

మర్కారీ: రూ. మర్కారి; బ. మర్కాళ్లు; పర్యా. చూ. అగ్నికుల క్షత్రియులు: చేపలుపట్టే జాతివారు. పడవలను తయారుచేయడం, మరమ్మత్తులు చేయడం వీరికి తెలుసు, కాలువలపై పడవరవాణా వ్యాపారంలోకూడా పాల్గొంటారు (కో. 33).

మర్కాళ్ళు: ఏ. వ. మరకారి; రూ. మరకార్లు, మరకాళ్లు; పర్యా.చూ. అగ్నికుల క్షత్రియులు: చేపలుపట్టే పల్లెజాతివారు. పడవలను తయారుచేయడం, మరమ్మత్తులు చేయడంకూడా వీరి వృత్తి. కాలువలపై పడవరవాణా వ్యాపారంలోనూ, చేపల అమ్మకంలోనూ కూడా పాల్గొంటారు (కో. 22, 26).

మ్రరేయు: పర్యా. చూ. తిరగేయు: ఒకవైపు ఎండిన చేపలను రెండోవైపు ఎండడానికిగాను తిరుగవేయడం (తె. 19, 23–27).

మలక: కదురుకాడకుపైన దారం జారిపోకుండా వేసినమెలిక (కో. 50).

మలకలపున్నమ: పర్యా. మాలపున్నమ: ఏరువాక పున్నమ. ప్రతి సంవత్సరం వరినాట్లు వేసేముందు వచ్చే పౌర్ణమి. ఈ పున్నమకు చేపలు ఎక్కువగా దొరుకుతాయి (తె. 1; రా. 9, 18).

మలబారుకొయ్య: తెల్లగా బూడిదరంగులో ఉంటుంది. ఇది నీటిమీద బాగుగా తేలుతుంది. కొయ్య త్వరగా చెడిపోదు. అందువల్లే తెప్పలు దీనితో నిర్మిస్తారు. ఈ కొయ్య ఖరీదు ఎక్కువ (కో. 39).

మలమెలిక: కుంటివల కోపు కర్రలకు వలకు కలిపి వేసిన మెలిక (కో. 3).

మలిగిమేను: రూ. చూ. మలుగుమేలు (కో. 27).

మలిగిమేనుపాము: ఇది పామువలె సన్నగా ఉంటుంది. గుండ్రంగా ఉంటుంది. శరీరమంతా బంకగా ఉండి, పట్టుకుంటే జారిపోతుంది (కో. 28).

మలతిప్పు: ఉ. మల్తిప్పు; పర్యా. చూ. తిరగేయు: ఒక పక్క ఎండిన చేపలను రెండోపక్క ఎండడానికి తిరగవేయడం (తె. 21).

మలుగు: బ. మలుగులు; ఉ. మల్గు, మాలుగు, మాల్గు; పర్యా. తంబు [తంబ. ఉర్దూ]: ఇది ఎరుపు, నలుపు రంగులలో ఉంటాయి. ఎరుపురంగు మల్గులలో రెండు అడుగుల పొడవు ఉంటాయి. నల్ల మలుగు దాదాపు ఐదారు అడుగుల పొడవుదాక ఉంటుంది. ¼ గజం వెడల్పుంటుంది. వెన్ను మధ్యనుంచి తోకదాకా ఈకెలుంటాయి. జగ్గలవద్ద రెండు ఈకెలుంటాయి. సన్నగా, పొడవుగా తల కాడ రెండు చిన్న రెక్కలుంటాయి. ఆకారం పామువలె ఉంటుంది. మూతి గూడ పామువలె ఉంటుంది. చెంపలకింద రెండు చిన్న చిల్లులుంటాయి. తోకవద్ద వెడల్పు ఈకె ఉంటుంది. పొట్టుండదు. రుచిగా ఉంటాయి. రోగగ్రస్తులు వాడుతారు. ఇది కరుస్తుంది. పెద్దబాధ. వెన్నుమీద ఎక్కువగా ముళ్ళుంటాయి. దీనిలో కొంచెం నూనె లస్తుంది. తోక సన్నగా ఉంటుంది. మల్లు శరీరం మీది జిగటను గోధుమ పిండితో కలిపి మాత్రల రూపంలో తింటే మగతనం తక్కువైన వారికి అది తిరిగి వస్తుంది. ఈ చేపలు సముద్రంలో ఉప్పు కయ్యలలో లభిస్తాయి. కప్పలను, చేపలను ఎండ్రకాయ తింటుంది. కోడి పిల్లలను, పక్షి పిల్లలను తింటుంది (కో. 3, 5, 8, 19–21, 25, 41, 42; తె. 3, 6, 14, 33, 40, 41; రా. 11, 12, 15, 18, 21, 24, 25).

మలుగుచేను: మలుగుజాతి చేప. బంక బంకగా ఉంటుంది. నల్లరంగు. ఎరుపురంగు చారలుంటాయి. పాము ఆకారం (తె. 26).

మలుగుపాము: ఉ. మలుగుపాం. మాలుగుపాం; చూ. మలుగు: మలుగుజాతి చేప. పామువలె గుండ్రంగా ఉంటుంది. శరీరమంతా బంకగా ఉండి పట్టుకుంటే జారిపోతుంది (కో. 26, 41, 42, 49; తె. 41).

మలుగుపాములమావు: ఒకరకమైన చేపలుపట్టే సాధనం. ఈ మావుతో మాలుగుపాముల బడతారు. దీర్ఘచదరంగా ఉంటుంది. ఒకే ఆసుంటుంది. పుల్లలతో నిర్మిస్తారు. దీనికి పీతలు, కాలమసి, మలుగు పాములు చిక్కుతాయి (చూ. చి. 62) (కో. 27).

మలుగుమేను: రూ. మలిగిమేను, మలుగుమేలు: ఉర్దూభాషలో తంబు అనీ, లంబాడీభాషలో హను మాళీ అంటారు. గజంపైన పొడవుండి, పాము ఆకారంలో ఉంటుంది. తలకాయ కొండచిలువ లాగుంటుంది. ఈకలు లేకపోతే పాముకు దీనికి భేదం కనిపెట్టలేము. చెవులకుదగ్గరలో రెండు వైపులా రెండు ఈకలుంటాయి. వెన్నున ఒక ఈక ఉంటుంది. పొట్టకు, వెన్నుకు అటుఇటు అరంగుళంపొడవు ఈకలుంటాయి. ఏటిలో దొరుకు తుంది. చెరువులలో, బండతొర్రలలో దొరుకుతుంది. గజ్జలవద్ద ఈకఉంటుంది. దాదాపు 10 నుంచి 12 కిలోలబరువు తూగుతుంది. రాత్రిళ్ళు నీటినుంచి వెలుపలకువస్తుంది. నీటిప్రాంతానికి దగ్గరలోఉండే ఇండ్లలోదూరి కోడిపిల్లలను, కోళ్ళను తింటుంది. పక్షుల్నికూడా తింటుంది. తడి ఆరిపోతే మరలా వెళ్ళి చెరువులో మునిగివస్తుంది. అందుకే చెరువు ప్రాంతాల్లో మసులుతుంది. తవుడు, ఇసుక, పొట్టు లాంటివాటిలో నడువలేదు. తెలియనివాళ్ళు దీనిని పామే అనుకుంటారు. కరుస్తుంది. దీనిని తింటే మగతనంవస్తుంది. ఎముకలు గట్టిపడతాయి. శీతా కాలంలోనే దొరుకుతుంది. గాలానికిమాత్రమే పడు తుంది. వలలకు పడదు (కో. 16, 21; తె. 3, 36, 37, 40).

మలుగుమేలు: రూ. చూ. మలుగుమేను (కో. 27; తె. 36).

మలుచు: పర్యా. చూ. తిరగేయు: ఒకపక్క ఎండిన చేపలను రెండోపక్క ఎండడానికిగాను తిరగ వేయడం (తె. 21).

మలుపు: పర్యా. చూ. తిరగేయు: ఒకపక్క ఎండిన చేపలను, రెండోపక్క ఎండడానికిగాను తిరగే యడం (తె. 18).

మల్కపిట్ట: చేపలతినే పక్షి (తె. 30).

మల్లచేయు: రూ. మల్లేయు; పర్యా. చూ. తిరగేయు: ఒకపక్క ఎండినచేపలను రెండోపక్క ఎండ టానికిగాను తిరగవేయడం (తె. 14).

మల్లకాలం: వర్షాకాలం (Raining season) (కో. 7).

మల్లతీగె: ఇది అడవులలో విశేషంగా దొరుకుతుంది. కొద్దిగా ఆకుపచ్చవర్ణం కలిగిఉండి, గట్టిగాఉంటుంది. అందువల్ల దీనిని ఊతపుల్లలు విడిపోకుండా కట్టుగా ఉపయోగిస్తారు (రా. 13).

మల్లయ్య: గ్రామదేవత: రెండురాళ్ళుతెచ్చి వాటికి రెండు తెల్లనామాలు, ఒక ఎర్రనామంపెట్టి ఇంటి గుమ్మానికి అటూఇటూ పెడతారు. ఆతరువాత నట్టింటిలో విస్తరవేసి భోజనంవడ్డించి ఒక మనిషిని అక్కడతినమని కూర్చోబెట్టి, పక్కమనిషి 'సామి మల్లయ్య' అంటే భోజనంచేసే మనిషి 'ఊ' అంటాడు. మరలా పక్కమనిషి 'మాగోడు మల్లయ్య' అంటే భోజనంచేసే మనిషి 'ఆ' అంటాడు. అటుతర్వాత తక్కినవాళ్ళు లోపలికి వెళ్ళి దేవునికి నమస్కరించి భోజనం చేస్తారు. 'మల్లయ్య' అంటే 'ఆ' అనకపోతే లోపలికెవరూ వెళ్ళకూడదు. ఇలాచేస్తే గ్రామం రక్షించబడుతుం దని వీరి నమ్మకం (కో. 8).

మల్లు: పెద్దచేప వంగడం (తె. 18).

మల్లేయు: రూ. చూ. మల్లచేయు (తె. 10).

మల్లేవు: పెద్దవల తిత్తికిపెట్టేకొయ్య. ఈ కొయ్యపెట్టే తిత్తి తెరచుకొని చేపలువెళ్ళడానికి వీలవుతుంది.

మసక: ఉదయం వెలుగురాకపూర్వం. రాత్రి పూర్తి చీకటి పడకముందువేళ (కో. 15) 2. వలకుపట్టిన మురికి (రా. 17).

మసకఎక్కు: నల్లగావచ్చుట. వలలుగాని, కలబింద తోక్కగాని నల్లగా మారుటను మసక ఎక్కడమం టారు (రా. 28).

మసపార: రూ. చూ. మసపార (కో. 45).

మసాబు: పర్యా. చూ. మేఘం: 1. రాత్రి సమయం. చీకటి మబ్బులో చేపలు పడతాయని జాలరుల నమ్మకం. 2. ఆకాశంలో మబ్బుకమ్ముకున్నప్పుడు చేపలకు గర్భధారణం జరుగుతుంది (కో. 15).

మసిపార: రూ. మసపార, మస్పార; చూ. పార: పారజాతిచేప. అడుగుపొడవు, రెండు అరచేతుల వెడల్పుకలిగి సీసరంగులో ఉంటుంది (కో. 45, 46, 49).

మసుకు: మబ్బు. మేఘం (కో. 16).

మసూరికమ్మి: పడవలో తొరం పక్కనే ఉన్నగూడు (కో. 37).

మసీంసాహెబు: నచ్చిన రోజున ఒక దేవునికి పండుగ జేయడం (కో. 45).

మస్పార: రూ. చూ. మసిపార (కో. 39, 45).

మస్తూరి: పడవపక్క చెక్కలు బిగించేటప్పుడు చెక్కలు కదలకుండా కట్టేకట్టు (కో. 47).

మహంకాళమ్మ: రూ. మాంకాళమ్మ: సిద్ధవటం గ్రామదేవత. రెండేళ్ళకొకసారి ఈమెకు తిరునాళ్ళు చేస్తారు.

మహమ్మదీయులు: పర్యా. చూ. సాయిబులు: చేపలు పడతారు (కో. 22).

మహర్షీల్: కండెచేప (తె. 14).

మహలక్ష్మమ్మ: రూ. మాలచ్చమ్మ; పర్యా. మాలచ్మి: శ్రావణ శుక్రవారం నాడు ఈ మహాలక్ష్మి పండుగ చేస్తారు. ఈ పండుగలో కొబ్బరికాయ, పసుపు, కుంకుమలు, శనగలు ముఖ్యం. రవికెగుడ్డలు, కొబ్బరికాయకు చుట్టి ఒక పందిరివేసి పందిట్లో పెడతారు. మహాలక్ష్మి నాహ్వానించి శనగలు నైవేద్యంగా పెట్టి ముత్తైయిదువలకు వాయన మిస్తారు. ఆ సాయంత్రం ఆడవాళ్ళకు శనగలు పెంచిపెడతారు. దేవతను వూరేగిస్తారు (తె. 24).

మహాశివరాత్రి: పర్యా. చూ. శివరాత్రి: ఐదు రోజులు జాతర జరుగుతుంది. పూనకం వ్యక్తి పసుపు రాసుకుని ఊగుతుంది. మైల వున్నవాళ్ళు వేపకొమ్మలతో కొట్టి శుద్ధి అవుతారు. చివరిలోజున గుడికివెళ్ళి వంట జేసుకుని భోజనం చేసి ఒక్క నిద్ర చేస్తారు (తె. 37).

మాక: చేపలుండే రేవులు (కో. 45).

మాకిడి: తెప్ప పక్కచెక్కలు విడిపోకుండా బిగించి కటే కొబ్బరితాడు (కో. 45).

మాకు: 1. వసలా ముక్కుకింద ఏటవాలుగా ఉండే కొయ్యముక్క (కో. 47); 2. పడవ ముందు, వెనుక భాగాలలో ముందుకు చొచ్చుకుని వచ్చిన భాగం (కో. 8, 17, 31, 45; తె. 41); 3. పడవ కిందవైపు రెండు చెక్కలను కలుపుతూ మధ్యగా వేసిన పొడుగు కొయ్య. వంకరగా ఉంటుంది (కో. 22: 45, 47, 54); 4. రవాణా పడవలో అనింవైపుండే రెండు చిన్న కొయ్యలు (కో. 16); 5. పడవ ఏరువకు రెండువైపుల ఉండే కొయ్యలు (కో. 53); 6. అణం భాగంలో పైనుంచి కిందికి వచ్చే చెక్క. 5 మూరల పొడవుంటుంది (కో. 50); 7. పడవ ముందుభాగం (రా. 12); 8. యారావ చెక్కకు బిగించబడే కొయ్య. సిరిసేమి కర్రతో చేస్తారు (కో. 47).

మాకుచుట్టలు: మాకుమీద గీతలున్న భాగం (కో.22).

మాకుపట్టా: పడవమాకుకు అంటించిన ఇనుపపట్టా (కో. 22).

మాకుమార్చుట: పడవ దిశను మార్చడం (కో. 16).

మాకుసపరాదిమ్మ: అణం మొదటి భాగంలో గుండ్రంగా చెక్కబడిన పూజ. కొంగ ముక్కువలె చెక్కుతారు (కో. 22).

మాగ: బ. మాగలు: దీనికి Thread fish అనీ, Zoo fish అనీ పేర్లు. వీపురెక్కలు రెండుంటాయి. తోకరెక్క 'V'గా చీలి ఉంటుంది. ముక్కు పెద్దదిగా ఉండి, మూతి కంటె ముందుకు వచ్చి ఉంటుంది. కిందిరెక్క వక్షస్థలం దగ్గరనుంచి ముల్లుంటుంది. శరీరం మీద వుండే పక్కగీత (Lateral line) తోక రెక్కచివర వరకుంటుంది. ముందు పక్కరెక్క మొదలునుంచి 3, 7 మీసాల వంటి తీగలు మొలిచి పొడవు పెరుగుతాయి. మొప్పపై రంపపు పళ్ళుంటాయి. శరీరం పైభాగం వెండిరంగు నందుండి కిందిభాగం బంగారు రంగులో ఉంటుంది. 4 అడుగుల వరకు పెరుగుతాయి. సముద్రంలో ఉన్నప్పటికీ నదులకు, ఉప్పుటేర్లకు ఎగబాకుతుంది. పెద్దవల, ఇరగాల, అలివివల, గాలాలతో పడతారు. ఇది రొయ్యలను, పీతలను చిన్నచేపలను తింటుంది. గంజాం, కోనాడ, భీమునిపట్నం, విశాఖపట్నం, గోపాల్‌పురం, ఉప్పాడలో దొరుకుతాయి. రుచిగా ఉంటాయి. నలుపు, తెలుపు, పసుపు, ఎరుపు రంగులలో ఉంటాయి. పథ్యానికి వాడుతారు. వలను తెగగొరుకుతుంది (కో. 7, 11, 12, 14-16, 24, 26, 36. 38, 44-47, 53); జ. రూ: గూర్పి—, చార—, తల్ల—, తెల్ల—, తెల్లరెక్కల—, తేట—, నల్ల—, పెద్ద—, పొడిక—, బుడత—, బూతి—, బూరిసి—, బూరుసు—, బొద్దు—, మద్దు—, మీసాల—, వచేల—, వడుచు—.

మాగచెక్కలు: ఏరుబాయి ప్రాంతంలో లోపలి వైపుండే రెండు చెక్కలు (కో. 16).

మాగచేప: చూ. మాగ: మాగజాతికి చెందిన చేప. మీసాలుంటాయి. తలకాయ లావు. కొంచెం పొడుగుంటుంది తెలుపురంగు (కో. 9, 23).

మాగజెల్ల: వీపు రెక్కలు రెండుంటాయి. తోకరెక్క 'V' వలె చీలి ఉంటుంది. ముక్కు పెద్దదిగా వుండి, మూతికంటె ముందుకు వచ్చి ఉంటుంది. కింది రెక్క వక్షస్థలం దగ్గరనుంచి ఒక ముల్లుంటుంది. శరీరం పైనుండు పక్కగీత (Lateral line) తోకరెక్క చివరకు వుంటుంది. ముందు పక్కరెక్క మొదళులో 3 నుంచి 7 వరకు మీసాల

వంటి తీగలు మొలిచి పొడవుగా పెరుగుతాయి. మొప్పపై రంపపు పళ్ళుంటాయి. శరీరంపై భాగం వెండిరంగులో వుండి కిందిభాగం బంగారు రంగులో వుంటుంది. 4 అడుగుల వరకు పెరుగుతుంది. సముద్రంలో వున్నా నదులకు ఉప్పుటేర్లకు ఎగపాకుతుంది. పెద్దవల, అలివివల, మరవల, గాలాలతో పడతారు. రొయ్యలు, పీతలు, చిన్నచేపలు దీని ఆహారం. గంజాం. కోనాడ, విశాఖపట్నం, భీమునిపట్నం, గోపాల్‌పూర్, కళింగపట్నం, ఉప్పాడలలో దొరుకుతాయి. రుచిగలచేప (చూ. చి. 151) (కో. 12).

మాగతాడు: ఇదొరకం గాలం. దీనికి బుడిదీ వుంటుంది. ఈ తాడుకు వరుసగా 3,4 గాలాలు గుచ్చి నీటిలో వదలి చేపలు పడతారు (కో. 54).

మాగరేసు: రూ. మాంగరేసు; రూ. చూ. వంజరం: బారెడు పొడుగుంటుంది. రంగుతెల్లగా ఉంటుంది. మూడు రెక్కలుంటాయి. పొలుసు పెద్దది ఉంటుంది. తోక పొడవుగా ఉంటుంది. మూతి గుండ్రంగా ఉంటుంది (కో. 38, 44, 45).

మాగలిగాలం: పర్యా. విసురుగాలం: దీనిని నీటిలో విసిరివేసి చేపలు పడతారు. బందరు ప్రాంతంలో విసురుగాలానికి మారుపేరు మాగలిగాలం (కో. 22).

మాగాణిపీత: చెరువుకట్టలవెంబడి మాగాణిదగ్గర ఉండే ఎండ్రకాయ (కో. 22).

మాగాతిచెక్క: తెప్పలో భాగంలో అడుగునుంచి మొదటి చెక్క (కో. 45).

మాగావ: పడవ పక్కభాగంలో కుడివైపున, ఎడమ వైపున ఏరావ, మాకు, వసలా ముక్కలపై బిగించే మొట్టమొదటి ముక్క. ఎత్తు ఒక జానెడు (కో. 47, 50-54).

మాగి: శీతాకాలం నాలుగు నెలలు (తె. 28).

మాగిడి: రవాణా పడవలో తాడుకట్టే భాగం (కో. 38).

మాగు: చేపలు ఉప్పులో ఊరడం (కో. 38).

మాగురు: మంచు (తె. 18, 20, 21).

మాగురుకమ్మె: పర్యా. చూ. ఇమన్కమ్మె: మంచు (తె. 19).

మాగ్గాలి: తూర్పు, ఉత్తర దిశలమధ్య మూలనుంచి వీచేగాలి (తె. 26).

మాఘపౌర్ణమి: మాఘమాసంలో వచ్చేపౌర్ణమి. ఆరోజు పండుగ జరుపుకుంటారు. ఉత్సవంలో పాల్గొంటారు (కో. 44).

మాఘం: మాఘమాసం. నీటి అడుగున వేడి ఎక్కువై చేపలు నీటిపైపైనే తిరుగుతాయి (తె. 29).

మాంకాళమ్మ: రూ. చూ. మహంకాళమ్మ (కో. 45).

మాంగ: ఒకరకం చేప. తెలుపు. దీనినే భగవంతుని చేప అంటారు. 5 వీశల బరువుంటుంది (కో. 3, 47).

మాంగతాడు: సొరకమ్మి (సొరగాలం)కి వేసేతాడు. 5 పోగులుపెట్టి దానిపై ముప్పిరిబెట్టి దానిపైన మరల నలుపురి పెడతారు. సొర్రలను పట్టేగాలానికి 60 పోగులు కలిపి తాడు అల్లుతారు. లేకపోతే చేపలు తాడు తెంచుకొనిపోతాయి (కో. 53).

మాంగరేసు: రూ. చూ. మాగరేసు (కో. 45).

మాగావచెక్క: చూ. మాగావ: పడవ నాలుగోచెక్క. నెగేతుచెక్క కిందిది (కో. 45).

మాటు: వల కర్ర పైభాగంలో నూలు వడకడానికి వీలుగా దారాన్ని తగిలించడం. ఇది గుండ్రంగా ఉంగరంవలె ఉండడం (కో. 38, 50).

మాటుకర్రలు: గిడసొలలో పట్టుకొని లాగేందుకు ముందు అమర్చిన పెద్దకర్రలు. ఇవి సరివి చెట్టు కర్రలు (కో. 36).

మాడుతెడ్డు: అమరా (నావవెనుక) అటూయిటూ పోకుండా అమరాను అదుపువేసే తెడ్డు. బారన్నర పొడవుంటుంది (కో. 22).

మాడుదాము: (<మాపటి యామము): సాయంత్రం వేళ. సిల్కువలలు నీటిలో కట్టేవేళ (రా. 36).

మాండ్రకప్ప: ఒకజాతి కప్ప (తె. 14).

మాత: దోసెడు వెడల్పు, మూరెడు పొడవుండే చేప. చిన్నమూతి. చిన్నతోక, బొడ్డున ఒక ముల్లుంటుంది. నలుపురంగులో ఉండే యీ చేపకు 3 రెక్కలుంటాయి. మాంసం వాతం (కో. 45).

మాతగొరక: మాతజాతి చేప. నలుపు. ముట్టె సన్నం. మధ్య వెడల్పు. తోక సన్నం. నల్లగా బొచ్చికవలె ఉండే చేప (కో. 16).

మాతంగి: జాతర్లలో పూనకం వచ్చిన వ్యక్తి (తె. 37).

మాతచిప్ప: మాతజాతి చేప. వెడల్పు, అడ్డము, కురుచ మచ్చలుంటాయి (కో. 24).

మాతపట్టు: రూ. మాతపుట్టి; పర్యా. చూ. కీలి: కీలి జాతిచేప. నామాలుంటాయి. నల్లగా వుంటుంది (కో. 53).

మాతపుట్టి: రూ. చూ. మాతపట్టు: ఇరగాలలో పడే చేపలు (కో. 53).

మాత(య్య): రూ. మాతపుట్టి: రాతిచేప. తోకదగ్గర ముల్లుంటుంది. ఎరుపురంగు, గవురామి చేపవలె

ఉంటుంది (కో. 36, 39, 45).

మాతాపార: రూ. చూ. మెత్తపార (కో. 7).

మాతుగొలుసు: తెరచాపకొయ్య పడిపోకుండా కొయ్యకు బిగించే గొలుసు (కో. 34).

మాదగొరక: చూ. గొరక: గొరకజాతి చేప (కో. 35).

మాదగొరస: చూ. గొరస: గొరసజాతి చేప (కో. 38).

మాదర: చేపలు తినేపక్షి. చాలా పెద్దది. తెల్లగా ఉంటుంది. రెక్కలు, ముక్కు బారెడు పొడుగుంటాయి. లకుముకి పిట్టలాగా ఉంటుంది. కాళ్ళు పచ్చగా ఉంటాయి (కో. 3).

మాదిగవాళ్ళు: ఉ. మాదిగోళ్ళు; మాదిగవాల్లు: చేపలు పట్టేవారిలో వీరొక జాతివారు (కో. 19; తె. 1, 6; రా. 28).

మానకర్ర: తెరచాపకొయ్య (కో. 32).

మానదెడ్డిసామి: ఒకదేవుడు (కో. 33).

మాని: వలను తొగరుపెట్టడానికి గోళాలలో నానబెట్టిన తర్వాత దీనిలోవేస్తారు. అంటే 'మాని' పలక వంటిది. వెదురుబద్దలతో అల్లిన బుట్టలాంటిది (కో. 50).

మానితివ్వ: ఇది పణం రెండు రూపాయలుంటుంది (కో. 53).

మాను: చుక్కాని పెద్దకొయ్య. చుక్కాని భాగాల నన్నింటినీ దీనికి తగిలిస్తారు (కో. 3).

మానుకోల: నల్లగా, లావుగా, చేబెత్తమంత పొడవుగావున్న కట్టె. నూలు చిక్కుపడకుండా దీనికి చుడతారు (తె. 29).

మానుకోలకట్టె: ఉ. మానుకోలకట్టి, మానోక్కలకట్టె, మానొక్కలకట్టె; పర్యా. ములకటికట్టె: నల్లగా ఉంటుంది. చేతిబెత్తం పొడవుంటుంది. దారం చిక్కుపడకుండా చుట్టడాని కుపయోగించే కర్ర (తె. 11, 24, 27, 28, 30).

మానులు: చెట్టుకర్రతో చేస్తారు. తెప్పకొయ్యలకు పడిదలకు మధ్యనున్న కొయ్యలేమానులు (కో. 39, 45, 47).

మానేరుగంగ: మానేరునది. చేపలుదొరికే ప్రదేశం (తె. 25).

మానేరుడాము: మానేర్ ఆనకట్ట. చేపలుదొరికే ప్రదేశం (తె. 15).

మానేరుప్రాజెక్టు: మానేర్ ఆనకట్ట. చేపలుదొరికే స్థలం (23).

మాపటిజాము: పర్యా. చూ. మాపటేల: మధ్యాహ్నం 3 గంటలనుంచి సూర్యాస్తమయం వరకుగల సమయం (తె. 26).

మాపటివేళ: పర్యా. లోపటిజాము: మధ్యాహ్నం 3 గంటలనుంచి సూర్యాస్తమయం వరకుగల సమయం (తె. 24, 25).

మాపటిబంటె: పర్యా. చూ. చుక్కపొడుపు, రాత్రి 2 గంటల సమయం (తె. 25).

మాపు(లు): రాత్రివేళ. సాయంత్రం 6 గం॥లనుంచి (కో. 47, 49; తె. 29).

మామిడంక: గాలంవంపు (తె. 19).

మామిడి: పడవ చెక్కల కుపయోగించే తేలికకొయ్య. మామిడిమొద్దును కోయగా వచ్చింది (కో. 47).

మామిడికర్ర: చూ. మామిడి: పడవ నిర్మాణానికి వాడే కొయ్య (కో. 47).

మామూలు: బాడుగ వసూలుచేసే సమయంలో తీసుకొనే డబ్బు (కో. 34).

మారకర్ర: మారజాతికర్ర. తెప్ప ముందుభాగంలో ఉండే అండలు. మారకర్రతో చేస్తారు. తేలిక కొయ్య. నలుపురంగులో ఉంటుంది (కో. 12).

మారవ: రెండు ముళ్ళుంటాయి. ముళ్ళుగుచ్చుకుంటే బాధకల్గుతుంది. మూతిమీద నలుపు. బుడ్డమూతి. మీసాలుంటాయి (రా. 7, 9).

మారజెల్ల: ఉ. మారిజెల్ల: పొట్టిచేప. నోరు వెడల్పు. జెల్లజాతి చేప. మూతి గుండ్రంగాఉంటుంది. తల లావుగాఉంటుంది. వెన్నుమీద మూడు ముళ్ళుంటాయి. (వెన్నుమీద ఒకటి, వెన్నుపక్కల రెండు) నలుపురంగులో ఉంటుంది (కో. 12, 14).

మారిమ్మ: ఉ. మారెమ్మ: గ్రామదేవత (కో. 27).

మారుకు: పర్యా. చూ. ఇంగిలాయి: సన్నని చేప. ఎరుపు, నలుపు కలిసిఉంటుంది (కో. 22, 24).

మారుగల: పడవలో ఉపయోగించే ఒకరకం కోల కర్ర (కో. 45).

మారుగలబల్ల: పడవలో అడ్డంగావేసిన బల్ల. దీనిపై కూర్చొని మారుగల అనే కోల లాగుతారు (కో.45).

మారుగలవారు: పడవ ముందుభాగంలో మధ్యన అమర్చిన సుమారు 9 అంగుళాల వెడల్పుగల చెక్కబల్ల (కో. 47).

మారుగొలతరం: పడవ ఎడమపక్కభాగం (కో. 47).

మారుగోల: అణెంభాగంలో మొదటివారుకువేసే బల్ల. దీనిమీద కూర్చొని కోల లాగుతారు (కో. 50).

మారుగోలబల్ల: చూ. మారుగోల: అణెంభాగంలో మొదటివారుకువేసే బల్ల. దీనిమీద కూర్చుండి కోల లాగుతారు (కో. 53, 54).

మారుగోలబోడిద: అణెంభాగంలో పడవ ఎడమ భాగం (కో. 50).

మారుతెడ్డు: చుక్కానితెడ్డు (కో. 22).

మారుపండుగ: ఉగాదివెళ్ళిన మరుసటిరోజున చేసుకునే పండుగ. ఆరోజు వీరు నక్కలను, తోదేళ్ళను, పిట్టలను వేటాడుతారు (రా. 24).

మారుపు: రూ. చూ. మార్పు (4, 21, 23, 26, 40; తె. 1-3, 27, 29, 35).

మారుమనుం: రూ. మారుమనువు: భర్త భార్యను వదలిపెడితే 'తప్పు' ఇవ్వాలి. ఈ తప్పు మగనాలి 363 రూ.ల 3 దమ్మిడీలు యిచ్చుకోవాలి. ఎవరి సామాన్లు వారు తీసుకుంటారు (కో. 57).

మారుమనువు: రూ. చూ. మారుమనుం (కో. 53).

మారువల: కండెలవల ఆకారం. సన్న కళ్ళుంటాయి. అన్నిరకాల చేపలు పడతాయి. ఇరవై నెంబరు నూలుతో కడతారు. ఒక చెరుగు ఒక మనిషి పట్టుకొని వల చెరువులో లాగుతారు. పక్కల మనుష్యలు చేపలను సోపుతారు. ఒక మనిషి రెండో చెరుగుపట్టుకొని వలను దడికి లాగుతాడు (రా. 25).

మారెమ్మ: ఉ. మారిమ్మ: మే నెలలో ఆదివారంనాడు మారెమ్మ గ్రామదేవతను బయటకు తీస్తారు. రెండు మూడు తాటిఆకులతో పూరిగుడిసె వేస్తారు. అమ్మవారుపూనిన గణాచారులు చిందులు తొక్కుతుండగా 5 రోజులు సంబరంచేస్తారు. పసుపు కుంకుమలు గణాచారులమీద చల్లుతారు. 5 రోజుల సంబరం అయినతర్వాత దేవతను పొలిమేరదాటించి పంపుతారు (కో. 26).

మారెమ్మకట్టె: ఈ దేవతకు దున్నలు బలియిస్తారు (కో. 8).

మారేవ: అలలు విరిగిపడటం (కో. 45).

మారేవి: పైకిలేచిన అల (కో. 49).

మార్క్రపల్లిచెరువు: మార్కాపురం దగ్గరలోఉన్న ఒక చెరువు. చేపలు దొరుకుతాయి (రా. 36).

మార్గండి: దక్షిణంనుంచి ఉత్తరానికిపారే సముద్ర ప్రవాహం (కో. 15).

మార్పు: ఉ. మారుపు; బ. మార్పులు: బురదచేపలలో ఒకరకం. మూర పొడవుంటుంది. తల అదుమబడి ఉంటుంది. మూతి వెడల్పుగ (మూడంగుళాలు) ఉంటుంది. మూతి గుండ్రంగాఉండి, పై పెదవి పొడవుగాను, కిందిపెదవి పొట్టిగాను ఉంటుంది. మూతికి పక్కలలో పొంటిముళ్ళుంటాయి. తల వెడల్పుగాఉంటుంది. రెండువైపులాకలిసి 8 మీసాలుంటాయి. ఒకేవీపురెక్కఉండి, ముళ్ళుండక తల నుండి ప్రారంభమై, తోకదాకా ఉంటుంది. కింది రెక్క చిన్నది. ముందుపక్క రెక్కలకు ముళ్ళుంటాయి. గుదంరెక్క పొడవుగఉండి తోకవరకు వస్తుంది, తోకరెక్క విడిగావుండి గుండ్రంగా ఉంటుంది. చిన్న పళ్ళుంటాయి. వీపు ఆకుపచ్చ రంగులోఉండి, కిందిభాగం తెల్లగాఉంటుంది.రెక్కల చివరలు ఎర్రగాఉంటాయి. పొట్టలేదు. భూమిమీద ఎక్కువకాలం బతుకగలదు. నాచులోగానీ; గడ్డిలోగాని గుడ్లుపెడుతుంది. మగచేప పిల్లలను ఒక అంగుళం అయేవరకూ పెంచుతుంది. ఎల్లప్పుడూ దొరుకుతుంది. త్రిరులు, ఊతలు, గాలాలతో పడతారు. నాచు దీని ఆహారం. గుడ్లుపెట్టి వాటిమీద మూడురోజులుంటాయి. అవి పిల్లలవుతాయి. ఒక కిలోవరకుంటుంది (చూ.చి. 167) (కో. 4, 20, 23, 25, 26, 40, 51, 52; తె. 3, 4, 6, 14, 15, 19, 21, 23, 25-29, 37-41) జ. రూ: బండు—, మూలగ—.

మార్పుగాడి: రూ. చూ. మార్పుగాడు (తె. 2).

మార్పుగాడు: రూ. మార్పుగాడి: తలలు వత్తబడి, సన్నని చర్మముతో కప్పబడిఉంటుంది. 8 మీసాలుంటాయి.రెండు దౌడలకు పళ్ళుంటాయి. వీపురెక్క చిన్నదిగాఉండి ముళ్ళులేకుండా ఉంటుంది. గుదం రెక్క పెద్దదిగా ఉంటుంది. పక్కరెక్కకు ముళ్ళుంటాయి. దాని లోపలిభాగం రంపంవలె ఉంటుంది. సీసరంగులో ఉంటుంది. రెండు పసుపుపచ్చచారలు పక్కలలో ఉంటాయి. చిన్నచేపలు ఎరుపురంగులో ఉంటాయి. దీనిముల్లుతో గాయమైతే ధనుర్వాతం (Tetamus) వస్తుంది. ఈ చేప వలలోపడితే వల వదలివేయడానికే ఇష్టపడతారు. వారికి ఈ చేపంటే భయం. ఇది వలలో చిక్కగనే దాని ముల్లును, రాయి లేక కర్రతోకొట్టి విరగకొడతారు. దీని మాంసం రుచిగాఉండడమేకాక బలంకల్గిస్తుంది. దీనిని చెరువులో పెంచుతారు. 1½ అడుగులదాకా పెరుగుతుంది. సెప్టెంబరు నెలలో గుడ్లుపెడుతుంది. జెల్లజాతి చేప (చూ. చి. 166) (తె. 3, 16).

మార్పుగాల: రూ. చూ. మార్పు (తె. 1).

మాల: వల అల్లికంలో 60 కన్నులున్న భాగం. లేదా వలలో 20 వరుసల కన్నులున్న భాగం (కో. 26, 28; తె. 6; రా. 31).

మాలకాకి: చేపలను తన్నుకుపోయే కాకి. కారునలుపు (కో. 45).

మాలకుంట: చేపలుండే ప్రదేశం (తె. 8).

మాలకొడద: తల తప్పిటగా ఉంటుంది. నల్లగా ఉంటుంది (రా. 18).

మాలకొరద: జానెడు నుంచి మూరెడు పొడవుండి నల్లగా ఉండే యీ చేప మూతి చిన్నది. దీనితోక సన్నగా ఉంటుంది. దీని రెక్కలు ఎర్రగా ఉంటాయి (రా. 7-9, 21).

మాలకోలుకట్టె: ఉ. మాలుకోలుకట్టె; పర్యా. చూ. మాలగకర్ర: వలను మొదట నేయడానికి అరంభించే ముందు ఆధారంగా కాలిగుంజను గాని, వెదురుకర్రను గాని ఉపయోగించి దాని ఆధారంతో వలను నేస్తారు. ఈ కొయ్య ఏ జాతి కొయ్యైనా ఫర్వాలేదు (తె. 6).

మాలగ: ఉ. మాల్గు; బ. మాలగలు; రూ. మాల, మాలుగు; పర్యా. మాలు: మాలగ వలలో ఒక భాగం. కన్నులలెక్క 30 పెచ్చులు రెండు మాలగలు. అంటే 30 కళ్ళను రెండు భాగాలుగా అల్లుతారు. అంటే వలలో ఆ భాగంలో అరవై కళ్ళుంటాయి (కో. 18, 22, 53; తె. 1; రా. 4, 16, 34-36).

మాలగకట్టు: మాలవలె నూలుతో వల కన్నులు అల్లడాన్నే మాలగకట్టడం అంటారు (కో. 14).

మాలగకట్టె: రూ. మాలుగుకట్టె; పర్యా. చూ. మాలగకర్ర: వలను మొదట నేయడానికి ఆరంభించే ముందు ఆధారంగా, కాలిగుంజనుగాని, వెదురు కర్రనుగాని ఉపయోగించి దాని ఆధారంతో వలను నేస్తారు. ఈ కొయ్య ఏ జాతి కొయ్యైనా ఫర్వాలేదు (రా. 3, 15, 16, 22, 24).

మాలగకట్టెకర్ర: పర్యా. చూ. మాలగకర్ర: వలలు మొదట నేయడానికి అరంభించే ముందు ఆధారంగా గాలిగుంజనుగాని, వెదురు కర్రనుగాని ఉపయోగించి దాని ఆధారంతో వలను నేస్తారు. ఈ కొయ్య ఏ జాతి కొయ్యైనా ఫర్వాలేదు (కో. 9).

మాలగకర్ర: ఉ. మాలకర్ర; మాలుక్కర్ర; రూ. మాలుగుకర్ర; పర్యా. మాలగకట్టె, మాలగకట్టె కర్ర; మాలకోలుకట్టె, మాలుగుబద్ద, మాలుగు ముడిసేకర్ర, మాస్కకట్టె, వలకర్ర: వలను మొదట నేయడానికి అరభించే ముందు ఆధారంగా కాలిగుంజనుగాని, వెదురు కర్రనుగాని ఉపయోగించి దాని ఆధారంతో వలను నేస్తారు. ఈ కొయ్య ఏ జాతి కొయ్యైనా ఫర్వాలేదు (కో. 12, 14-16, 36, 39, 42, 45, 49, 50, 53; రా. 4, 15, 22, 24).

మాలగకళ్ళు: సింగితంలో ఒగ్గిరి వెంబడి వున్న వెడల్పు పెద్దకళ్ళు (రా. 6).

మాలగదబ్బ: రూ. మాలుగుబద్ద; పర్యా. చూ. మాలగకర్ర: వలను నేయడానికి ఆరంభించేముందు ఆధారంగా గాలిగుంజనుగాని, వెదురు కర్రనుగాని ఉపయోగించి దాని ఆధారంలో వలను నేస్తారు. దీనికి ఏ జాతి కొయ్యైనా ఫర్వాలేదు (రా. 2, 16).

మాలగలు: కొంటివలలో వెల్లడితర్వాత అసలు కన్నులు (కో. 3).

మాలగచుట్టు: విసురువలలో కన్నులకు సంబంధించిన ఒక భాగం (తె. 6).

మాలతప్పిడి: నల్లగా ఉండే యీ చేప శరీరమంతా ముళ్ళుకలిగి వుంటుంది. రెక్కలు, తోక వుంటాయి. కొన్నిటికి పెద్దనోరు, వెన్ను, పొట్ట ముళ్ళుంటాయి. తెలుపు రంగులో కూడా ఉంటాయి (కో. 4).

మాలదరాగా: పడవ లోపలిభాగం అంచున ఉండే ప్రదేశం. ఈ ప్రదేశంలోనే మాలుకడతారు (కో. 22).

మాలపంకిడిగాడు: ఉ. మాలపంకిరి, మాలపంకిడి, రూ. మాలపంకిలి; మాలపెంకుడు: సుమారు ఎనిమిదంగుళాల పొడవు, మూడంగుళాల వెడల్పు కలిగి నల్లగా ఉండే యీ చేప వీపుమీద నుంచి తోకదాకా ఒకటే ఈకె ఉంటుంది. అట్లే బొత్త కిందనుంచి తోకదాకా ఒకటే ఈకె ఉంటుంది. మూతి కొంచెం గుండ్రంగానూ వుంటుంది. 'కొర్రమట్ట' చేపకన్న కొంచెం గుండ్రంగానూ ఉంటుంది. సన్నటి పొలుసు కలిగి వుంటుంది. తోక మట్టతోక జల్లిగా కూడా వుంటుంది. ఎరుపు రంగులో ఉంటాయి. ఇది నీళ్ళలో ఒడ్డుకు దగ్గరగా ఉంటాయి. నీళ్ళు లేక పోయినా వెంటనే చావదు. ఈగలనూ, పురుగులను, మట్టినీ తింటుంది (తె. 9, 15, 16, 21, 22, 25).

మాలపంకిల: రూ. చూ. మాలపంకిడిగాడు (తె. 3, 8, 26).

మాలపత్త: ఒకరకం చేప (కో. 46).

మాలపున్నమ: పర్యా. చూ. మలకలపున్నమ: ఏరువాకపున్నము. ప్రతి సంవత్సరం వరినాట్లు వేసే ముందు వచ్చే పౌర్ణమి. ఈ పున్నమకు చేపలు ఎక్కువగా దొరుకుతాయి (రా. 24, 25).

మాలపెంకుడు: రూ. చూ. మాలపంకిడిగాడు (తె.40).

మాలమట్ట: పర్యా. చూ. బురదమట్ట: నల్లగా సుమారు జానెడు పొడవుగా వుండే యీ చేప ఒక శేరుదాకా బరువు తూగుతుంది. ఎపుడూ బురదలో దాగి

వుంటుంది. వీటికి ముళ్ళు, మీసాలుండవు. దీని శరీరం గుండ్రంగా, తల పల్లంగా, పాము తల లాగా పొడుసుంటుంది. పెద్దచేపలలో సూదిగా ఉండే పళ్ళు కింది దౌడలో ఉంటాయి. ఇది నీటిలో గాలిని, బయటిగాలిని పీల్చి బతుకగలదు. రెక్కలకు ముళ్ళుండవు. వీపురెక్క, గుదంరెక్క పొడవుగా వుంటాయి. కిందిరెక్క రొమ్ముస్థానంలో ఉంటుంది. ముందు పక్కరెక్కలు, తోకరెక్కల సహాయంతో భూమిమీద పాకుతుంది. భూమిమీద ఎంతకాలమైనా బతుకగలదు. మంచినీటిలో ఉండే చేపలు శుభ్రంగా, మంచి రుచిగా ఉంటాయి. బురదలోని చేపలు కొంత వాసన కలిగి ఉంటాయి. బావులలో, చెరువులలో, పంట పొలాలలో దొరుకుతాయి. ఈ చేపలు చెరువు ఎండిపోయే సమయంలో బురదలో బొరియలు చేసుకుని వుండి వర్షాలు పడినపుడు పైకి వస్తాయి. నాచు, కప్పలు, చిన్న చేపలు వీటి ఆహారం. ఆడ-మగ చేపలు జీవితాంతం కలిసి జీవిస్తాయి. గుడ్లుపెట్టడానికి ముందు గూడుకట్టి, అవి పిల్లలయేవరకు ఆడ-మగచేపలు సంరక్షిస్తాయి. చిన్న కప్పలను ఎరలుగా గాలానికి గుచ్చి పడతారు. నెల్లూరు ప్రాంతాలలో ఒక విధమైన బుట్టతో పడతారు· రెండడుగుల పొడవుండే బుట్టను మూతి 'మట్టచేప' పట్టేటంత వెడల్పుంచి తాటాకుతో అల్లి రాత్రిళ్ళలో తక్కువలోతు నీళ్ళున్న నాచుగుబురులో పెడతారు. మట్టచేపలు, రాత్రిళ్ళు ఆహారం కోసం తిరుగుతూ బుట్టలో పడతాయి. పొట్ట తెలుపు రంగులో ఉంటుంది (రా. 27).

మాలమట్టగుడిసె: మట్టజాతి చేప. కోతిలాగా ఎగురుతుంది. ఐదంగుళాల పొడుగు, బెత్తెడు వెడల్పు పెరిగే చేప (కో. 20, 21).

మాలవాళ్ళు: చేపలుపట్టేవారు (కో. 18, 20; తె. 36).

మాలీం: ఓడయజమాని (కో. 50).

మాలు: పర్యా. చూ. మాలగ: మాలగలో ఒక భాగం కన్నుల లెక్క. ఒక్కొక్కమాలులో 900-1000 కళ్ళుంటాయి. మాలిగల సంఖ్య, వలకన్నుల సంఖ్య వల అల్లకంలో కిందికి వెళుతున్న కొద్ది ఎక్కువ అవుతాయి (కో. 19, 55; తె. 3, 6-8, 11, 30, 35, 36; రా. 28).

మాలుకట్టి: పర్యా. చూ. మాలగకర్ర: వలను అరంభించే ముందు ఆధారంగా గాలి గుంజను గాని, వెదురు కర్రనుగాని ఉపయోగించి దాని ఆధారంతో వలను వేస్తారు. దీనికి ఏ జాతికొయ్యైనా వాడవచ్చు (తె. 8).

మాలుకర్ర: రూ. చూ. మాలగకర్ర (కో. 26, 35).

మాలుకలకట్టె: రూ. మాలుకోలుకట్టె: వలను నేయడానికి ఆరంభించే ముందు ఆధారంగా కాలి గుంజనుగాని, వెదురుకర్రనుగాని ఉపయోగించి దాని ఆధారంతో వలను వేస్తారు. ఏ జాతికొయ్యైనా వాడవచ్చు (తె. 1, 4, 6).

మాలుకుకట్లు: మాలుకు కర్రతో వల అల్లేటప్పుడు వలకు కర్రకు కలిపికట్టిన మాలుకట్లు (కో. 45).

మాలుకుకర్ర: రూ. చూ. మాలగకర్ర (కో. 45).

మాలుకోలుకట్టె: రూ. చూ. మాలుకలకట్టె (తె. 6, 9, 34, 40).

మాలుక్కర్ర: రూ. చూ. మాలగకర్ర (కో. 26, 35, 36, 45, 50).

మాలుగు: ఉ. మలుగు; రూ. చూ. మాలగ (కో. 40, 45, 53; తె. 3).

మాలుగుఎత్తు: వలకు అనవేయడం (కో. 28).

మాలుగుకట్టె: రూ. చూ. మాలగకట్టె (తె. 26; రా. 3, 16).

మాలుగుకర్ర: రూ. చూ. మాలగకర్ర (కో. 16, 28, 31, 38, 45, 48; తె. 41).

మాలుగు గుచ్చేతాడు: మాలుగుకు, కర్రకు కట్టే తాడు (కో. 53).

మాలుగుబద్ద: రూ. చూ. మాలగదబ్బ (కో. 31).

మాలుగుబాం: రూ. చూ. మలుగుపాము (కో. 22).

మాలుగు ముడిసెకర్ర: పర్యా. చూ. మాలగకర్ర: వలను నేయడానికి ఆరంభించే ముందు ఆధారంగా కాలి గుంజనుగాని, వెదురుకర్రనుగాని ఉపయోగించి దాని ఆధారంతో వలను నేస్తారు. ఏ జాతి కొయ్యైనా వాడవచ్చు (కో. 53).

మాలుగుముడిసెబల్ల: పర్యా. చూ. మాలుగుముడిసేబద్ద: వలకన్ను పరిమాణం నిర్ణయించే కొయ్య సాధనం. దీని పొడవు, వెడల్పులు వలకన్నుని బట్టి వుంటుంది (కో. 38).

మాలుగుముడిసెబద: పర్యా. మాలుగుముడిసేబల్ల: వలకన్ను పరిమాణం నిర్ణయించే కొయ్య సాధనం. దీని పొడవు, వెడల్పులు వలకన్ను బట్టి ఉంటుంది (కో. 35).

మాలుతక్కి: కదురుతో వడికేటప్పుడు చేతికి చుట్టుకొన్న నూలు (కో. 31).

మాలు దబదాకాయి: తాడుకట్టిన తాటిపుంద. దాన్ని కట్టుకొని మాలులోనికి దిగుతారు (కో. 34).

మాలుబద్దలు: చూ. మాలు: పడవలో గుడిసెపైన వేసే బద్దలు (కో. 34).
మాలురింగులు: చూ. మాలు: పడవలో గుడిసె వేయడాని కుపయోగించే రింగులు (కో. 34).
మాల్లు: రూ. మాల్గు; పర్యా. మాసికల్: 1. వల ఒక చుట్టులోని అంతర్భాగం (తె. 2, 4, 10, 14). 2. ఏడె అనే వలలో తోకభాగంలో చిక్కగా ఒక దానితో ఒకటి పెనవేసి అల్లిన కన్నులు. మాలగ అల్లినవి (తె. 9).
మావిళ్ళగాలి: దక్షిణ దిశనుంచి వీచేగాలి (తె. 38).
మావు: చేపలపట్టే సాధనాలలో ఇదొకటి. ఇది పుల్లలతో అల్లినబుట్ట. పొడవు 1½ గజాలు, ఎత్తు 3 మూరలు ఉంటుంది. వెదురుచువ్వ, కొండతివ్వ, పబ్బిలి పుల్లలు మొదలైన జాతి పుల్లలు ఈ బుట్ట అల్లకానికి వాడుతారు. టెంకాయనార, తాటివేళ్ళు, ఆరెనార ఇవి కట్టడానికి అల్లుతారు. పారే నీటికి మావులడ్డంగా పెడతారు. అటూఇటూ మట్టితో నీళ్ళదారి కట్టేస్తారు. చేపలు బుట్టలోనికి వెళ్ళి తిరిగి వెలుపలకు రాలేవు. ఈ బుట్టకు రెండాసులుంటాయి. లోపలపడిన చేపలను దానికేర్పరుపబడిన కంత గుండా తీసుకుంటారు (చూ. చి. 59) (కో. 4, 9, 15, 17, 21, 30, 33; 34, 40, 50; తె. 23, 26, 36). జ. రూ. ఎత్తు—, కొప్పు—, గండువల—, జోలి—, పందిరి—, పెద్ద—, పొట్టి—, బిటా—, సన్న—.
మావుగట్టు: నీటిలో మావును పెట్టడానికి రెండు వైపులా నాచుతో గట్టువేస్తారు. అందువల్ల ఈదరి చేపలు అదరికిపోవు (కో. 42).
మావునేతబద్ద: మావుచుట్టూ ఇవి వెదురుబద్దలతో కడతారు (తె. 36).
మావురాయి: ఉ. మావరాయి: సుమారు అడుగు పొడవున బెత్తెడు వెడల్పున వుండి నల్లగా ఉండే యీ చేపకు రెండు ముళ్ళుంటాయి. తల లావుగా ఉంటుంది. దీని నోరు పెద్దది. తోక పొడవుగా ఉంటుంది. రెండు ముళ్ళుంటాయి. ఇది తేలుమేను ఆకారంలో ఉంటుంది. ఇది కుడితే బాధ వుండదు (కో. 3, 5; రా. 2, 13, 18).
మావులొగ్గుట: మావు లుపయోగించి చేపలు పట్టడాన్ని మావులొగ్గుట అంటారు (కో. 27).
మావువల: ఇదొకరకం వల. ఎలుకలబోనువలె ఉంటుంది (కో. 19).
మాస్పెరపు: చేపలుపట్టే పట్టువాళ్ళు చేసుకునే పండుగ (కో. 3).
మాసక: చూ. మాసకల్: ఒక చుట్టులో అంతర్భాగం (తె. 28).
మాసకల్: రూ. మాసక; పర్యా. చూ. ముల్లు: వల ఒక చుట్టులోని అంతర్భాగం (తె. 19, 21).
మాసడి: ఒకరకం చేప. దీనిని చేపలకు ఎరగా వేస్తారు (తె. 19).
మాసలా: దరాగిచుట్టుకు (దరాగిచెక్కకు ఆధారంగా వేసినది) దరాగిచెక్కకు (పడవ అంచు) కలిపివేసిన అతుకు (కో. 47).
మాసిక: రూ. మాసికి: 1. మాలుగుకర్రకు అల్లేవలను అనగా నిర్మాణదశలోవున్న వలను మాసిక అంటారు (తె. 21) 2. తెరచాప చినిగినచోట గుడ్డతో వేసిన అతుకు (కో. 34, 38, 45).
మాసికవేయు: వల చిరిగినభాగాన్ని మరొకముక్కతో అతుకువేయడం (కో. 33).
మాసికి: రూ. చూ. మాసిక (కో. 26, 35, 38).
మాస్క: వలకన్నులు అల్లడంలో ముప్పది ముడు లున్న భాగానికి చిహ్నం (తె. 10, 12, 21).
మాస్కకట్టె: రూ. మాస్కెకట్టు; పర్యా. చూ. మాలగ కర్ర: వలను నేయడానికి ఆరంభించేముందు ఆధారంగా కాలిగుంజనుకాని, వెదురుకర్రనుగాని ఉపయోగించి దాని ఆధారంతో వలను నేస్తారు. దీనికి ఏ జాతికొయ్యైనా పర్వాలేదు (తె. 17).
మాస్కదారం: రూ. మాస్కిదారం: వల అల్లేటప్పుడు మాలుగుకర్రకు, వలకుకట్టిన దారంపేరు (తె. 21).
మాస్కచుట్టు: సన్నగుండాల, దొడ్డు గుండాలల్లో పారెం తరువాతచుట్టు (తె. 18).
మాస్కిదారం: రూ. చూ. మాస్కదారం (తె. 21).
మాస్కెకట్టె: రూ. చూ. మాస్కకట్టె: వల అల్లేందుకు ఉపయోగించే మాలుగకట్టె. నిర్మాణదశలో వలను దీనికి కడతారు. వెదురుకట్టె (తె 21).
మాంసంముక్క: కప్పల గాలానికి ఎరగాగుచ్చే మాంసం (రా. 21).
మిట్టలు: వెన్ను నల్లగాఉంటుంది. శరీరంమీద మచ్చ లుంటాయి. గుడ్లుపెట్టి యీ చేప మూడురోజులు వాటిమీదవుంటే గుడ్లు పిల్లలవుతాయి (కో. 52).
మిణారొయ్య: రూ. మినగరొయ్య; మిణిగిరొయ్య: చూ. రొయ్య: ఒక అడుగు పొడవుంటుంది. ముల్లు, మీసాలుంటాయి. నలుపు. చిన్నది. పెద్దదయితే బుర్రరొయ్యగా మారుతుంది (కో. 39, 50, 53).
మిణిగిరొయ్య: రూ. చూ. మిణారొయ్య (కో. 50).

మినగరొయ్య: రూ. చూ. మిణారొయ్య (కో. 39).

మినపపిండి: చేపలకెరగా వాడబడే ఆహారపదార్థం (కో. 48).

మినుకుచుక్క: తూర్పున తెల్లవారుజామున పొడిచే చుక్క. (వేగుచుక్క) వెనుక, మినుకుమినుకుమని మెరిసే చిన్నచుక్క (రా. 7).

మిరగల్: తెల్లగా, పొడవుగాఉండే యీ చేప మూతి వెడల్పుగా ఉంటుంది (తె. 14).

మిరపచేప: పొడవుగాఉండే యీ చేప మూతి సూది లాగా సన్నగా ఉంటుంది. మానుమీదవచ్చే చేప యిది (కో. 50).

మిరపజెల్ల: పర్యా. లవంగి; చూ. జెల్ల: జెల్లజాతి చేప. కనీసం ఒక అంగుళం పొడవుంటుంది. దానికి కూడా సారికలుంటాయి. సిట్టిజెల్లవలె ఉంటుంది. సైజులో మాత్రం చిన్నది (తె. 13).

మిరపతలకాయపాము: తల మిరపకాయలాగ చాల చిన్నది. తలనుంచి తోకభాగం చాలా లావుగా ఉంటుంది. శరీరం నల్లగాఉండి, పైన కట్లుంటాయి (కో. 14).

మిర్గం: రవ్ (ఉర్దూ): సుమారు మూడుబారలపొడవు ఒకటిన్నర అడుగుల వెడల్పుపెరిగే యీచేప తెల్లగా ఉంటుంది. దీని మూతి పొడవుగా, తోక ఎర్రగా కత్తెరలాగా ఉంటుంది. దీని గుదం వెడల్పుగా ఉంటుంది. వెన్నుమీద సోమనలుపుగా, పొట్టకింద తెలుపుగాఉంటుంది. మూతిమీద వేలెడుపొడవున ముల్లువుంటుంది. దీని పొలుసు అర్ధరూపాయి లేదా రూపాయివెడల్పున వుంటుంది. దీని మూతి కొంచెం నలుపురంగులోను, తోక నారింజరంగులోనూ వుంటాయి. తోక చీలివుంటుంది (తె. 13, 18).

మిర్గిం: నాలుగు నెలలు (జె. 14).

మిసం: నోటికి కన్నుకు మధ్యస్థానం (తె. 38).

మింగలి: రూ. చూ. మీంగలి (కో. 39).

మీంగలి: రూ. మింగలి: వలకు కట్టలుకట్టిన పైభాగం. వల పైభాగంపేరు మీంగలి అంటారు (కో. 39,50).

మీంగలిపన్ను: పెద్ద వలభాగం (కో. 49).

మింగొల: ఇరగొలలో ఒక రకం (కో. 47).

మీటరొయ్య: చూ. రొయ్య: ఎరుపు, తెలుపు కలిసిన రంగులోఉండే రొయ్య (కో. 6).

మీదతాడు: ఉ. మీత్తాడు: తెరచాపకు కుడిపైపున మీదగడకి కట్టిన తాడు (కో. 45).

మీదగడ: రూ. మీదగెడ; పర్యా. చూ. పరమాన్‌కర్ర: తెరచాప పైభాగంలోకట్టే వెదురుకర్ర. కొన్ని ప్రాంతాలలో టేకుకర్రనుకూడా ఉపయోగిస్తారు. తెరచాపను పైకి లేపడానికి, కిందకు దించడానికి ఈ కర్ర ఉపయోగిస్తుంది (కో. 39, 45, 49).

మీదగెడ: రూ. చూ. మీదగడ (కో. 45).

మీదతొడి: ఉలిపిడి భాగానికి బిగించే ఇనుపకట్టు (కో. 47).

మీదదొడ్డుఅల్లడి: తెరచాపపైనఉన్న తాడు (కో. 49).

మీదపావిరం: రూ. చూ. మీదిపాయిరం (తె. 33).

మీదబొరుకు: పర్యా. చూ. బొచ్చె[2]: తాబేలు శరీరం మీదఉండే బొచ్చె. చాలా గట్టిగాఉంటుంది. శరీరాన్ని ఇందులో దాచుకొని శత్రువులనుంచి రక్షించుకుంటుంది. వైద్యంలోనికి పనికి వస్తుంది. నీళ్ళలో అరగదీసిపోస్తే పిల్లలకు విరోచనాలు తగ్గుతాయి. నడుంనొప్పులకు, మలలకు, చెంపనొప్పులకు ఉపయోగిస్తారు. దీన్ని కాల్చి పైర్లచీడలకు పొగ వేస్తే చీడలు తగ్గుతాయి (కో. 42).

మీదరేకు: తెరచాప పైగుడ్డ (కో. 39).

మీదచిక్రం: విసురువల పైన గుండ్రంగా వుండేది. దీనిలో వలతాళ్ళన్ని కలుపబడి కేంద్రంవలె ఉంటుంది (తె. 2)

మీదచిగురు: తెరచాప లేపే కొయ్య కర్రచివరి భాగం (కో. 45).

మీదకప్పు: ఇంగిలా బెండవల పైభాగానికి వేసిన కప్పు (కో. 40).

మీదిగడతాడు: పలమాన్ కర్రకు కట్టినతాడు (కో. 39, 49).

మీదితాడు: 1. వలకు పైపైపున ఉన్న తాడు. 2. గూడుకు పైన కట్టినతాడు (కో. 43; తె. 6).

మీదిపరిసి: విసురువలలో ఒక భాగం. చుట్టు 1 మూల్ల వలె ఉంటుంది తలదగ్గర. చుట్టూ 60 కన్నులుంటాయి. ఒకటే మూల్ల. ఇక్కడనుంచే వల మొదలు పెట్టి కిందికిపోయే కొద్దీవెడల్పు అవుతుంది. కిందికి వెళ్ళే కొద్ది పెచ్చులెక్కువ చేస్తారు. దానితో కన్ను జరుక్కొంటుంది. అంటే ఎక్కువౌతుంది. ఒక పెచ్చుకు రెండు కళ్ళువస్తాయి. దానితో వల వెడల్పుగా పెద్దదిగా అవుతుంది. కింద పదులవద్ద ఎక్కువ వెడల్పు అవుతుంది (కో. 18).

మీదిపాయిరం: రూ. మీదపావిరం; పర్యా. చూ. పాయిరంపరిసె: పెద్దవల, కండ్లవలలకు పైపైపున ఉన్న వెడల్పు కన్ను లావుదారంతో అల్లుతారు. వలకు దెబ్బ తగులకుండా కాపాడుతుంది. ఒక్కటే మూల్లువుంటుంది ఇక్కడ (రా. 35).

మీదిరెక్క: పర్యా. చూ. వెన్నురెక్క: చేపవెన్ను పైభాగంలో ఉండే రెక్క(లు) (తె. 32; రా. 34).

మీదివల: కోలాపాల పైభాగం (కో. 43).

మీన: పైన. మీద (కో. 24).

మీనర్లు: చేపలు పట్టే ఒకజాతి (కో. 22).

మీసకొడిపె: వేలెడు వెడల్పున నాల్గు అంగుళాల పొడవున ఉండే బాదం రంగులో ఉండే ఈ చేప తోక కత్తెరతోక. తోకవరకూ ఇటూ అటూ చేప మొదటినుంచి మధ్యలో చారిక ఉంటుంది (తె. 15, 23).

మీసం: రూ. మీసలు: చేపమీసాలు: మూతిమీద పైన నాల్గు కిందనాల్గు ఉంటాయి (రా. 20).

మీసలు: రూ. చూ. మీసాలు (తె. 21).

మీసాలు: రూ. మీసాలు. చేపకుండే మీసాలు (కో. 7. 18. 22, 29; తె. 37; రా. 21. 22, 28).

మీసాలజెల్ల: చూ. జెల్ల: జెల్లజాతిచేప. వెన్నున ఒకటి, పక్కల రెండు, పొట్టకింద రెండు ఈకలుంటాయి. పంగతోక. ముట్టె (తల) దగ్గర ఈకలుంటాయి. ఎర్రరంగుతోక. వెన్ను నలుపు. పొట్ట తెలుపు (తె. 37).

మీసాలమాగ: చూ. మాగ: శరీరం పొడవుగా ఉంటుంది. రెండు వీపురెక్కలుంటాయి. కింది రెక్క మెడభాగాన ఉంటుంది. రెండు గుదం రెక్కలుంటాయి. పక్కగీత తోకదాకా ఉంటుంది. ముందు పక్క రెక్క పెద్దదిగా ఉండి తోకదాకా వస్తుంది. ముదురు గోధుమరంగులో ఉండి, పొట్టభాగం లేత రంగులో ఉంటుంది. వీపురెక్క, తోకరెక్క, గుదం రెక్క, పక్కరెక్కలు నల్లగా ఉంటాయి. ఐదంగుళాల దాకా పెరుగుతుంది. సముద్రంలో ఉంటుంది, మీసాలుంటాయి. గోధుమరంగులో ఉంటుంది. (చూ. చి. 153) (కో. 44).

ముకిలిజెల్ల: చూ. జెల్ల: జెల్లజాతికి చెందిన చేప. వీటికి పైదౌడ కొద్దిగా పెద్దది. 8 మీసాలుంటాయి. ఒకజత ముక్కుపైన, ఒకజత పైదౌడకు, రెండు జతలు కింది దౌడలకు ఉంటాయి. రెండు వీపురెక్కలుంటాయి. మొదటి వీపురెక్క పెద్దదిగ ఉండి, ఒక ముల్లును, 7 మెత్తనిముళ్ళను కలిగి ఉంటుంది. ముందుపక్కరెక్కకి రంపపు పళ్ళవలె అంచున్న బలమైన ముల్లు ఒకటి ఉంటుంది. గుదం రెక్క చిన్నదిగానీ, పెద్దదిగానీ ఉంటుంది. కిందిరెక్క ఉంటుంది. తోకరెక్కబాగా చీలి వుంటుంది. అరు అడుగుల పొడవు పెరుగుతుంది. పైదౌడ మీసాలు పొడవుగా తోక మొదలు వరకూ వస్తాయి. వీపుపై నీలపురంగునూ, కిందిభాగం తెల్లరంగునూ కలిగి ఉంటుంది. రెక్కలు పసుపుపచ్చ రంగును కల్గి, నల్లని మచ్చలు వీపు రెక్కపైనా, తోకరెక్కపైనా ఉంటాయి. శరీరంపై పొలుసుండవు. మంచిరుచిగల చేప. మంచినీటి చేప. రొయ్యలు, చిన్నచేపలు దీని ఆహారం. మార్చి, ఏప్రిల్ నెలలలో గుడ్లు పెడుతుంది. నదీగర్భంలో ఇసుకలో 1½ అడుగుల వృత్తం, 6 అంగుళాల లోతుగల గొయ్యి తీసి ఆడచేప ఆ గొయ్యిలో గుడ్లు పెడుతుంది. మగచేప ఆ గుడ్లను తన కడుపు కంటించుకొని పిల్లలు తయారయేదాకా కాపాడుతుంది. దీని శరీరం నుంచి వచ్చే ఒకరకమైన పాలలో పిల్లలను పెంచుతుంది (కో. 13).

ముకిలిపార: చూ. పార: పార జాతిచేప. సముద్రంలో దొరుకుతుంది. తింటారు. ఇవి ఆగస్టు నుండి జనవరి వరకు దొరుకుతాయి. ఇరగవల, పెద్దవల, మరవల, అవిలివల, కిలివల మొదలయిన వలలతో పడతారు. నాచు, రొయ్యలు, పీత, చిన్నచేపలు ఈ చేప ఆహారం. పూడిమడక, భీమునిపట్నం, విశాఖపట్నం, గంజాం, ఉప్పాడలలో దొరుకుతాయి. తోకరెక్క బాగుగా, చీలి ఉంటుంది. వీపురెక్క ముందు ఆరు చిన్న ముళ్ళు విడిగా ఉంటాయి. శరీరం బంగారు వర్ణంలో ఉంటుంది. 20 అంగుళాలు పెరుగుతాయి (కో. 18).

ముకుడువల: రూ. చూ. ముక్కుడువల వీసురువల జాతికి చెందిన వల. కళ్ళు పెద్దవిగా ఉంటాయి. పెద్ద చేపలు చిక్కుకుంటాయి (తె. 2).

ముక్క(లు): పెద్ద చేపను కోసినపుడు ఏర్పడే ముక్కలు. ముక్క వెలయింత అని అమ్ముతారు (కో. 22).

ముక్కకట్టుతాడు: ముక్కంకట్టు అనే లంగరుకు కట్టినతాడు (కో. 31).

ముక్కంకట్టు: రూ. ముక్కటు: కొయ్యలంగరు. మధ్యలో బరువుకోసం రాయి కడతారు (కో. 31).

ముక్కటు: రూ. చూ. ముక్కంకట్టు (కో. 31).

ముక్కటుతాడు: ముక్కటు అనే లంగరుకు కట్టిన 50 బారలతాడు (కో. 31).

ముక్కట్టు: ఈ వల 20 బారలుంటుంది. ఈ ముక్కట్టు తాడుకు జానికితాడు కడతారు. ఇది పెద్దతాడు' దీనికి అనేక చిన్న తాళ్ళకు గాలాలు కట్టి కడతారు' దీనిని పడవకుగాని, నావకుగాని కట్టి వదులుతారు'

మామూలుగా కూడా వాడుతారు. ఈ వలకు రాయి కట్టడంవల్ల ఎటూ కదలదు. తేలదు. మోకుకు మరొకతాడు కట్టి పొడవుగా నీటిలోనికి వదులుతారు. ఈ పొడుగాటి దానికి గాలాలు కడతారు. ఎరల కోసం వచ్చి చేపలు గాలాలకు తగులుకుంటాయి (కో. 31, 36).

ముక్కలు: తెప్పవెనుక భాగాన కొయ్యమూలను ముక్కల అంటారు (కో. 45).

ముక్కాం: పడవను వడిలోనికి తోయడం (కో. 34).

ముక్కిడిపార: చూ. పార: పారజాతి చేప. చాలా వెడల్పుగాను ఉండి, సన్నని మూతి, పదునైన దౌడలు కలిగి ఉంటుంది. తోక పొడవుగా ఉంటుంది. మాంసం రుచిగాను, మెత్తగాను ఉంటుంది (కో. 45).

ముక్కిడిసావడ: చూ. సావడ: సావడ జాతిచేప. మూరెడు పొడవుంటుంది. మూతి, ముక్కు చిన్నవి. వీపు నలుపు. పొట్ట ఎరుపు రంగులో ఉంటుంది (కో. 45).

ముక్కిసొర్ర: రూ. చూ. ముక్కుసొర్ర (కో. 45).

ముక్కు: పర్యా. చూ. చూ. మూతి: 1. గాలంచివర వంకరగా, కోసుగా ఉన్న భాగం. ఎరను గుచ్చే ప్రదేశం (కో. 50; తె. 14); 2. పోతరికి ఆధారంగా నిలబెట్టిన కర్రను ముక్కు అంటారు (కో. 15, 47; తె. 33).

ముక్కుజెల్ల: ఉ. ముక్కజెల్ల; ముక్కుజెల్ల, ముక్కుజెల్లా; రూ. ముగుజెల్ల; చూ. జెల్ల: జెల్లజాతి చేప. గజంపొడవున, ఎరుపురంగులో ఉంటుంది. మూతి పొడవుంటుంది. పెద్దతల. మూడు ముళ్ళు, 6 మీసాలుంటాయి, చెక్కలుంటాయి (కో. 9, 15, 39, 41, 45, 46, 49; తె. 41).

ముక్కుటేకి: రూ. చూ. ముక్కుడుటేకి (కో. 24, 45, 50).

ముక్కుడిగాడు: తెల్లగా, పొడవుగా ఉండే యీ చేప మూతి కోసు (పదునుగా) ఉంటుంది. వెన్ను పసరు రంగులో ఉంటుంది (రా. 33).

ముక్కుడుటేకి: ఉ. ముక్కిడిటేకి; రూ. ముక్కుటేకి; చూ. టేకి: మూడు లేక నాలుగు అడుగుల పొడవు వెడల్పులలో ఉంటుంది. ముక్కు సన్నగా, పొడవుగా ఉంటుంది. తోక పొట్టిగా ఉంటుంది. తోకకు రెండు ముళ్ళు. రెక్కలుంటాయి. వెన్నుపై ముళ్ళుంటాయి. పైభాగం నలుపు, ఎరుపు రంగుల్లోను పొట్టకింద తెలుపురంగులోను ఉంటుంది. నోరు పెద్దది. ముళ్ళుండవు (కో. 24, 38, 39, 45, 46, 50).

ముక్కుడుపారవ: చూ. పారవ: పారవజాతి చేప. జానెడు పొడుగుంటుంది. ఎర్రగా పైన తెల్లగా ఉంటుంది. వెన్నున ఒక ముల్లు. పక్కల చిన్న ముళ్ళుంటాయి. పొల్సుంటుంది. పొట్టితోక. మాంసం రుచిగా ఉంటుంది. 3 రెక్కలుంటాయి. నోరు వెడల్పు. పళ్ళుండవు. జూన్ నెలలలో దొరుకుతుంది (కో. 39, 45).

ముక్కుడువల: విసురువల జాతివలల్లో ఇదొకరకం వల (రా. 31, 32).

ముక్కుదోనె: కాకినాడలో రవాణాకు చేపలవేటకువాడే దోనె. మామూలు కొయ్యలతో చేస్తారు. ముందు భాగం వెడల్పుగా పెద్దదిగా ఉంటుంది. వెనుకది చిన్నదిగా ఉంటుంది (చూ. చి. 90) (కో. 38).

ముక్కుపరక: పర్యా. కట్టెకోల: సుమారు ఆరు అడుగుల పొడవుపెరిగే తెల్లటి చేప. వీపు బూడిదరంగులో ఉంటుంది. దాదాపు 70 కిలోల బరువు తూగుతుంది. తల వెడల్పుగా ఉంటుంది. ముక్కుపై పలుచని చర్మముంటుంది. పైపెదవి ఉండదు. కింద మొద్దుగా ఉంటుంది. వీపు రెక్క పెద్దదిగాఉండి కింది రెక్కకన్న ముందుగా ఉంటుంది: గుదంరెక్క చిన్నది. పక్కగీత పూర్తిగా ఉండి తోకరెక్కవరకు ఉంటుంది. రెక్కలు నల్లగ ఉంటాయి. మంచినీటి చెరువులలో, నదులలో, నదీముఖద్వారాల్లో, ఉప్పు నీటిలోను ఉంటుంది. చాలా చురుకుగా ఉండీ, వలలనుంచీ దూకి తప్పించుకోగలదు. మొండిచేప. నాచును, నత్తలను తింటుంది (కో. 17).

ముక్కుపిట్ట: తెలుపురంగుపిట్ట. తెలుపుమీద నలుపు చుక్కలు. ముక్కు పొడుగు. రెక్కలు పొడుగు బలంగా ఉంటాయి. కాళ్ళు సన్నం. మెడ పొడుగు. ముక్కు నీటిలోముంచి చేపలను పడుతుంది. (King fish) (లకుముకిపిట్ట) (కో. 17).

ముక్కుసొర్ర: ఉ. ముక్కిసొర్ర; చూ. సొర్ర: సొర్రజాతిచేప. రెండుబారల పొడవుంటుంది. మూర పొడుగు మూతి, ముక్కు ఉంటాయి. వెడల్పుగా ఉంటుంది. వెన్నుపై ఒక రెక్క, పక్క రెక్కలు రెండు ఉంటాయి. వెనుక చిన్న రెక్కలు రెండుంటాయి. తోక పొడవు. చేప తెల్లగాఉండి నలుపు మచ్చలు అక్కడక్కడ ఉంటాయి. నల్ల రంగు చేపలుకూడా ఉంటాయి (కో. 39, 45,

49, 50).

ముక్కోటి ఏకాదశి: ఆ రోజు రాములవారికి వీరు ఉత్సవం చేయిస్తారు. పూజచేసి వడపప్పు, పానకం ప్రసాదంగా పంచిపెడతారు (కో. 12).

ముఖం: రెండాసుల కొడిమెలో ముందుభాగాన్నే ముఖం అంటారు (తె. 3).

ముఖం: 1. పడవముందు భాగం (కో. 45); 2. కన్ను ఉండే స్థానం (తె. 29).

ముగుజెల్ల: రూ. చూ. ముక్కుజెల్ల (కో. 45).

ముగుదాడు: పడికి కట్టిన తాడు (తెప్పలంగరు) (కో. 47).

ముగుమొయ్య: ఇరగొలలో పడే మొయ్యజాతిచేప (కో. 53).

ముగ్గాలం: మూడు గాలాల జంట. గాలానికి కడతారు. చేప దేనికైనా చిక్కుతుంది (తె. 7).

ముగ్గురు దొంగలు: 4 దిశలలోఉండే నాలుగుచుక్కల వెంబడివున్న 3 చిన్న చుక్కలు (రా. 9, 18).

ముగ్గురుబోవు: పర్యా. మూడుబోవు: చేపలను పట్టడానికి ముగ్గురు కలిసివెళ్ళడం (తె. 18).

ముంగట పరువు: ఏడెలో మొదటి మూడుచుట్లను కలిపి ఇలా పిలుస్తారు (తె. 12).

ముంగట్టు: కొడమముందు భాగంలో పుల్లలు విడిపోకుండా వెదురుదబ్బలతో కట్టినకట్టు (రా. 27).

ముంగమూతి కణస: ఒకరకం చేప (కో. 39).

ముంగర: ఒక అడుగు పొడవున, మూడేళ్ళ వెడల్పున వుండి నల్లగాఉండే యీ చేప తలకు అటూ యిటూ రెండు ముళ్ళుంటాయి. తల మూడేళ్ళ వెడల్పున వుంటుంది. పొలుసుంటుంది. తోక చిన్నదిగా, ఒక వేలెడు పొడవుంటుంది (తె. 18).

ముంగాకోల్: తెరచాప కట్టిన వెదురుకొయ్యలు. చాపకు రెండువైపులా రెండు కొయ్యలుపెట్టి చాపను వాటికి కడతారు (కో. 1, 3).

ముంగారికాలం: వేసవికాలం (రా. 25).

ముంగాల: మొట్టమొదటగా (తె. 38).

ముంగోరు: వేట సమయంలో ఒకరి మావులు మరొకరి మావుల్లో పడకుండా ఉండేందుకు మావుల జోడా బద్దలకు వీరువేసే గుర్తుపేరు ముంగోడు (కో. 27).

ముచ్చగణుము: జానెడు పొడవున లేతనీలిరంగులో ఉండే యీ చేప బొడ్డువగ్గర రెండు రెక్కలుంటాయి. పళ్ళుంటాయి. పొలుసుండదు. పొలుసుస్థానంలో తోలు వుంటుంది. దీని మూతి పొడవుగా ఉంటుంది. ఇది వలలకు, గాలానికి పడని చేప (కో. 39, 45).

ముచ్చాక: మూడు పావులాలు (కో. 46).

ముచ్చాలమ్మ: రూ. చూ. ముత్యాలమ్మ (కో. 7).

ముచ్చెక తక్కెడ: చేపల తూనికలో ఒక ప్రమాణం (తె. 23).

ముచ్చెప: ఒకరకం చేప. తినరు (కో. 50).

ముంజుళ్ళు: ఇరగొల మడికిపైన తాళ్ళుతాళ్ళుగా ఉన్న భాగం (కో, 54),

ముటా: పడమటిగాలి ఉత్తరంవైపుకు వీచడం (కో. 35).

ముటాకోడకచ్చాం: పడమర, దక్షిణ దిశలమధ్య మూలనుంచి వీచేగాలి (కో. 12).

ముటాకోడిగాలి: పడమర, దక్షిణదిశల మూలలనుంచి వీచేగాలి (కో. 14),

ముట్టి: రూ. చూ. ముట్టు (కో. 54; తె. 6, 17).

ముట్టిచేప: పర్యా. చూ. జెల్ల: నాలుగైదంగుళాల పొడవు, పెద్ద మీసాలు, కత్తెరతోకతో (వెడల్పయిన తోక) నున్నగా ఉండే సముద్రపుచేప. పొలుసుండదు. వెన్నుమీద ఒకటి, పక్కలకు రెండు ముళ్ళుంటాయి. ముళ్ళు మాత్రం రంపంలా గుంటాయి. ఎరుపు, పసుపు, తెలుపు, నలుపు, నీలి రంగుల్లో ఉంటాయి. చిన్నదైతే ఎర్రరంగులో ఉంటాయి. పొట్టిమూతి, బురదమన్ను దీని ఆహారం. 20 గ్రాములవరకు బరువుంటుంది. బంకగాఉండి పట్టుకుంటే జారిపోతుంది. సముద్రంలో దాదాపు 50 బారల లోతులో సంచరిస్తుంటాయి. ఈ చేప గుడ్లుపెడుతుంది. వీటికి అడుగున ఉన్న రాళ్ళబొక్కలలోను, ఇసుకలోను, గుడ్లు పెడుతుంది. మగచేప విడిచిన జననద్రవం తగిలిన వారానికి గుడ్లు పిల్లలవుతాయి. బాలింతలు ఈ చేప మాంసం తింటే పాలుపడతాయి (కో. 53).

ముట్టిజెల్ల: రూ. ముట్టుజెల్ల; వెన్నుపైన ఒక రెక్క, తోక దగ్గర ఒక రెక్క, తోకదగ్గర చీలి పైభాగం కోసుగా ఉంటుంది. వెన్నురెక్క కిందిభాగంలో ఒకే రెక్కతో దగ్గర ఒక అంగుళం దూరంలో రెక్కలుంటాయి. మొప్పలదగ్గర ముళ్ళు, 6 మీసాలుంటాయి. నోరు వెడల్పు. వెన్నురెక్కదగ్గర ఎత్తు, తల బారుగా ఉంటుంది. అర్ధగజం పొడవుంటుంది (కో. 4, 22, 27, 33; తె. 41).

ముట్టు: రూ: ముట్టె: పడవను ఒడ్డున ఇసుకలో నిలబెట్టేటప్పుడు పడవ పడకుండా ఆధారంగా అడుగున పెట్టే కొయ్య. సైకిల్ స్టాండువలె దీనికిది ఉంటుంది. (కో. 47; తె; 29, 37, 41).

ముట్టుకర్ర: పడవనిర్మాణానికి ఉపయోగించే కర్రలు. పడవ వంగుట కుపయోగిస్తాయి. ఇవివేస్తే పడవ తొట్టి రాకుండా వుంటుంది (కో. 37).

ముట్టుతోపెల: ఇదొకరకం వల. మూడు కర్రల మీద ఆధారపడి వుంటుంది. మొత్తం పధ్నాలుగు మూల్లుంటుంది. వలవాదేటప్పుడు పూన్పుతాడును ముందుకు లాగి ముడివగ్గర ముడి వేస్తారు. వల ముడిదగ్గరకు వస్తుంది. అన్నిరకాల చిన్న చేపలు పడతాయి. చెరువులో గరకమీన, వాగులు వచ్చేటపుడు వాడుతారు (తె. 28)

ముట్టుసెటారి: ఒక రకం చేప (కో. 39).

ముట్లు: 1. పడవ నిర్మాణసమయంలో పడవకదల కుండా పెట్టే రాళ్ళు, 2. పడవకు మోపుకు పెట్టిన కమ్మెలు (కో. 34).

ముట్టె: రూ. చూ. ముట్టు (కో. 16; తె. 24).

ముట్టెజెల్ల: ఇదొక రకం చేప. దీనిని చేపల కెరగా చేత్తాడు గాలానికి గుచ్చుతారు (తె. 41).

ముడి: బ. ముడ్లు; పర్యా. ఒగ్గెరముడి: వలలో పలు చోట్ల తాడుతో వేసిన మెలికనే ముడి అంటారు. ఈ ముడివల్ల రెండుకర్రలుగాని, రెండు తాళ్ళుగాని వలలోని ఏ వైనారెండు భాగాలుగాని గట్టిగా ఉంటాయి. ఒకదాని కొకటి అతుకుకొని ఉంటాయి. ఒగ్గెర తాడుకు, ముట్టుతోపెల కర్రలకు, వస్తువులు దాచే సంచిమూతికి, తెప్పకు, గాలంకర్రకు, కన్నుకూ-కన్నుకూ వలతాడుకు మరొకటి కలపటానికి సింగితం తోకవద్ద, ఎత్తిలివద్ద చివరకు వల కన్ను ఏర్పడటానికి ముడులు వేస్తారు (కో. 7, 21, 26, 28, 31, 34, 35, 45, 53; తె. 3, 21, 24, 28, 29, 30, 35; రా. 18, 21, 31).

ముడామారగం: రూ. ముణామారగము: పడవలో అడుగునుంచి నాలుగో చెక్క. మేవరం కింది భాగంలో పిల్లెచెక్క పైభాగంలో అమర్చబడి ఉంటుంది. సాధారణంగా తేలికగా ఉండడం కోసం మామిడి చెక్కను ఉపయోగిస్తారు (కో. 45, 47, 54).

ముడాలు: వల అల్లవలెను అని అర్థం (కో. 50).

ముడిచేకర్ర: రూ. చూ. మాలుకర్ర (కో. 50).

ముడిబుడ్డి: ఇవి గుచ్చుకుంటే విపరీతమైన బాధగా ఉంటాయి (కో. 50).

ముడు: వలకంటికి కంటికి వేసే ముడి (కో. 46).

ముడుకులు: 1. పడవ వంగుల కింద వేసిన అతుకు కొయ్యలు (కో. 37); 2. అడుగుకర్రలకు అతుకు వేసిన కొయ్యముక్కలు (కో. 22).

ముడుచు: ఉ. ముడుసు: వలఅల్లడం (కో. 26, 28, 51).

ముడుచుకువచ్చు: వల అల్లుకురావడం (కో. 46).

ముడుచుకొను: వలకు కావలసిన నూలును పేర్చుకొను (కో. 18).

ముడుపు: పర్యా. చూ. బుడుపు: నూలు పురిపెట్టేటప్పుడు కదురు నుండి నూలు జారిపోకుండా వేసే ముడి (కో. 41).

ముడ్డి: 1. చేపల వెనుకనే త్రిరిఅడుగు భాగం (కో.52); 2. కొర్రమేనుట్టి పైన సన్నగా వున్నభాగం (రా. 16); 3. వెన్ను (తె. 10, 14, 18), 4. గర్రిపైభాగం (కో. 26, 27, 52); 5. గర్రె పై వెనుకభాగం (రా. 4).

ముడ్డిపారెం: తట్టాలలో ఇదివలకు, తట్టాలత్తి త్తికి మధ్య కలుపు అల్లిక. ఈ అల్లకం పేరే ముడ్డిపారం (రా. 7).

ముడ్లు: ఏ. చూ. ముడి (తె. 14).

ముణామారగం: రూ. చూ. ముడామారగం (కో. 50, 53, 54).

ముంటికిఈకె: చేప వెన్నుపైన గల ఈకలు (రా.20).

ముంటివల: ఉ. ముంటొల; అంగుళమున్నర పరిమాణంగల కన్ను వుంటుంది. మొత్తం 1200 కన్నులుంటాయి. 230 కన్నుల పొడవుంటుంది. ఇరగాలలో ఇది ఒక భాగం. పొలంనుండి వలనేయుట చేత వలసాగుతుంది. సాగినవలను ముడుచుట చేత ముంటివల అంటారు (కో. 50).

ముతకరవ్వాతి: రూ. చూ. ముతకరవ్వాతు (కో. 34).

ముతకరవ్వాతు: రూ. ముతకరవ్వాతి: ఒకరకం ఉలి. తాడును సాపుచేయడానికి ఉపయోగిస్తారు (కో. 34, 37).

ముతరాసులు: రూ. ముత్తరాసులు; పర్యా. తెలుగు వాళ్ళు, నీలబందులు; చేపలు పట్టేవారు (తె. 10, 12, 26–29, 37).

ముత్తనెత్తడి: నెత్తళ్ళుజాతిచేప (కో. 36).

ముత్తప్పమంచం: పర్యా. చూ. ముత్యాలమంచం: 4 దిక్కుల ఉండే నాలుగు పెద్దనక్షత్రాలు (రా. 27).

ముత్యాలగుల్ల: ముత్యంలాగ తళతళ మెరుస్తూ అనేక రంగులలో దొరికే గుల్ల (కో. 47).

ముత్యాలచెరువు: కదిరికి 7 మైళ్ళ దూరంలో వున్న సుబ్బరాయపల్లె అనే చోట ఉన్నది. ఇందులో చేపలు లభిస్తాయి (రా. 5).

ముత్యాలమంచం: పర్యా. ముత్తప్పమంచం: ముత్తే మంచం: నాలుగు దిక్కులలో ప్రకాశించే నాల్గు పెద్ద నక్షత్రాలు (రా. 13, 15, 18).

ముత్యాలమ్మ: ఒక గ్రామదేవత. శ్రావణమాసంలో వంట జేసి నైవేద్యం పెడతారు. గుడిదగ్గర మేకను కోస్తారు. మశూచి మొదలయిన వ్యాధులు సోకితే ఈమెను కొలుస్తారు, (తె. 28, 37, 41).

ముదాంవాలగ: చూ. వాలగ: వాలగజాతి చేపలలో ఒకరకం (కో. 33).

ముదిగించ: రూ. మురిగింజ: పొడుగాటిమూతి, నాలుగు కాళ్ళు కలిగి, కొద్దిపాటి ఎరుపు రంగులో తాబేలు ఆకారంలో ఉండే జలచరం. పొట్ట కింద తెల్లగా ఉంటుంది. వలలతో పట్టుకుంటారు. ఏటి ఒడ్డున తిరుగుతుంది (తె. 5).

ముద్దడియం: 30 Seers. చేపల తూకంలో వాడే ఒక ప్రమాణం (రా. 18).

ముద్దపళ్ళసొర్ర: చూ. సొర్ర: జబ్బెడు పొడుగుచేప. పళ్ళుంటాయి. తెల్లగా ఉంటుంది. ఐదు రెక్కలుంటాయి. దీని మాంసం మెత్తగా ఉంటుంది. రుచిగల చేప. పొల్సుండదు (కో. 45).

ముద్దపుమంచం: గుంపు నక్షత్రాలు (రా. 33).

ముద్దపెంపు: వలను ముందు కొన్ని కళ్ళతో అనవేసి కొంత దూరం అల్లిన పరువాత ఈ కళ్ళ సంఖ్యను పెంచుతారు. అట్లా పెంచిన భాగాన్ని ముద్దపెంపు అంటారు. ఇవి వలకు రెండు మూడు సార్లుంటాయి (కో. 28).

ముద్దబేడ్సి: బేడిసజాతి చేప (తె. 41).

మునక్కాయచిదుం: పర్యా. చూ. మొదకొండ: వెన్నుమీద నలుపుగా, పొట్టకింద తెలుపుగా ఉండే యీ చేప తోక చిన్నది, సన్నది.

మునగకట్టె: వీటిని తెప్పల కుపయోగిస్తారు. తేలిక (రా. 31).

మునగబెండ్లు: రూ. మునగచెట్టుబెండు; చూ. బెండు: వల తేలేందుకై వీటిని వలపై భాగాన తాడుకు కడతారు. ఇవి మునగచెట్టు కొయ్యలు. తేలికకొయ్య (తె. 1, 23, 34; రా. 31).

మునగచెట్టుబెండు: రూ. చూ. మునగబెండు (రా.18)

మునార్లు: ఒక అడుగుపైగా పొడవుపెరిగే దీని మూతి 4 అంగుళాల పొడవుంటుంది. గోదుమ వర్ణంలో ఉంటుంది. పక్కల రెండుకళ్ళు, కళ్ళదగ్గరలో రెండు ఈకలుంటాయి. ఇదిపాము లాగా సన్నగా ఉంటుంది. తోక కొసతేలి వుంటుంది. తోక వెనుక వెన్నుమీద రేక కలిగి ఉంటుంది (కో. 38).

మునిమొయిలు: ఒకరకం చేప (కో. 49).

మునిసింకు: వలలో రెండు కన్నులు తెగితే దానిని మునిసింకు అని అంటారు (కో. 45).

మునుగుకర్ర: వల అల్లడంలో వాడే ఒక సాధనం (కో. 15).

మునేరు: చేపలు ఉండే ఏరు. ఇది కృష్ణాజిల్లాలో వున్నది (కో. 21).

మునోళ్ళ: ఒకరకం చేప (కో. 39).

మున్గిలు: చేపల ఆహారం (తె. 19).

మున్నూరు: మూడు వందలు (రా. 35).

మున్నూరుకాలువలు ఏకమౌతాయి: మృగశిర కార్తె తరవాత వర్షాలు బాగుగా కురియడం (కో.33).

ముంత: ఎరలుంచుకునే మట్టిపాత్ర (తె. 5; రా. 28).

ముంతలు: పెళ్ళికూతురికి పెళ్ళిలో ఇచ్చే మట్టి పాత్రలు (కో. 45).

ముందరిపాగ: ఉ. ముందరపాగ: తక్కెడి ఎత్తిలి లేక గోరుఎత్తిలి ముందు భాగాన్నే ముందరిపాగ అంటారు (రా. 21).

ముందరిపోతరి: కొబ్బరిపీచుకు పురిబెట్టి, సన్నమలక, తాళ్ళు తయారుచేసే పరికరం. రెండు కోలకర్ర ఇసుకలో పాతి వాటికి పోతరి బల్లను కడతారు. ఇదే ముందరి పోతరి (కో. 47).

ముందలిమేలిమడి: ఇరగొలలో సన్నపొల చుట్టూ చిక్కగా సన్నటి కళ్ళతో అల్లినప్రదేశం. పొర వలు, మొరవలు పడే ఇరగొల భాగం (కో. 45).

ముందు: కొడమ ముందు భాగం (రా. 16).

ముందుతాడు: వేట పడవలో తెరచాప మానుకు కట్టిన ముందువైపుతాడు. చాపమాను పడకుండా ఈ తాడుతో కడతారు (కో. 3).

ముందుసవాయి: అనేం వైపు ఉండే ఇనుపతీగ (కో. 13).

ముప్పదితాడు: 3 పోగులుకలిపి తయారుచేసిన తాడునే ముప్పదితాడంటారు (తె. 1).

ముప్పదులు: విసురువలకు కళ్ళలెక్కకు సంబంధించిన భాగం. 16 మూల్గలు అనే భాగాన్ని ముప్పదులు అంటారు. 1 మూల్గ=15 పెచ్చులు (తె. 2, 4, 8, 11, 32; రా. 35, 36).

ముప్పిడి: రూ. చూ. ముప్పిరి (కో. 40, 51, 53, 54).

ముప్పిని: రూ. చూ. ముప్పిరి (కో. 15, 46; తె. 10).

ముప్పిరి: నూలును మూడుపేటలు విడిగా పురిపెటి వాటిని అన్నింటిని మూడుపురులనుకలిపి ఒకటిగా

పేనడం (కో. 7, 20, 24, 35).

ముప్పిరికైల: ముప్పిరిన అల్లిన తాడు (కో. 38).

ముప్పెచ్చులమాసక: సన్నపొల, అన్కాల,ఎర్నాలలలో ఆర్వెచ్చులపర్సె తరువాతచుట్టు. రెండు 60 కన్నులల్లి, 30 పెచ్చులువేస్తారు. పైన 120కన్నులు, కింద 30 కన్నులూ ఉంటాయి. మొత్తం 180 కన్నులుంటాయి (తె. 22).

ముప్పెచ్చులు: పర్యా. చూ. చిన్నపర్సె: విసురువలలో ముచ్చెపుకండ్రల తరువాత భాగం. ముచ్చపు కండ్రలు కుప్పు (కుప్పు అంటే రెండువరుసలు వస్తుంది) మూడోవరుస కట్టి ఒక కండ్రకట్టి ఒక పెచ్చువేయాలి. తరువాత మూడుకండ్రలకొక పెచ్చెయ్యాలి. అట్లా 10 కండ్రలకు పెచ్చువేస్తే 30 కండ్రలకు 40 పెచ్చులు అవుతాయి. తరువాత ఒక వరుసగట్టి కడపటి రెండు కండ్రలుగట్టి ఒక పెచ్చువేసి దానితర్వాత నాలుగు కండ్రలకొకటి వేయాలి. మరలా ఆ వరుసమీద పది కండ్రలు పెచ్చవుతాయి. మరొక వరుసగట్టి మరలా 3 కండ్రలు గట్టాలి. మరలా పెచ్చువేయాలి. తరువాత 5 కండ్రలకొక పెచ్చు వెయ్యాలి. చివరకు 10 కండ్రలు పెచ్చులొస్తాయి. మొత్తం 60 కండ్రలు అవుతాయి. పైన ముప్పయి, కింద అరవై కండ్రలతో చిన్నపరిసె అవుతుంది. ఇంతవరకు ఒకటేచుట్టు ఉంటుంది (తె. 20, 21).

ముప్పైకళ్ళది: ఎదర్నాలలో ఒక భాగం (రా. 28).

ముప్పైకళ్ళపరిసె: 30 కళ్ళుంటాయి. వలశిఖరం దగ్గరచుట్టు (తె. 11).

ముప్పైతుమ్ములు: 1 మూల అనగా 60 కళ్ళు (కో. 24).

ముప్పైనెంబరుగాలం: పర్యా. చూ. రేజాగాలం: ఒక చిన్నకర్రకు నూలుతాడుకట్టి తాడుచివర గాలం కడతారు. నూలుతాడుకు చివరన బెండుకడతారు. దీనికి చిన్నపరకలు పడతాయి (తె. 3).

ముప్పైపెచ్చులు: రూ. చూ. ముప్పైపెచ్చులు (రా. 25).

ముప్పైపెచ్చులచుట్టు: సన్నపొల, ఎద్దర్నాలల్లో ఇరబోదుచుట్టు తరువాతచుట్టు. దీనిని మరల బట్టచుట్టుచుట్ల తరువాత కడతారు. ఒక మాస్కకుమీద 60 కన్నులుంటాయి. వీటికి పెచ్చులతోసహా 90 కిందికివస్తాయి. ఇట్లా ఒక చుట్టులో 3 మాస్కలుంటాయి. (తె. 16; రా. 22, 24).

ముప్పైపెచ్చులమాల్గ: విసురువలలో ఒక భాగం (తె. 1).

ముప్పైపెచ్చులమాల్లు: అన్కాల, సన్నపొల, దొడ్డొల, అర్ధసొలల్లో అర్వై పెచ్చుల మాస్కచుట్టు తరువాతచుట్టు. ఇవి రెండుచుట్లుంటాయి. ఒక్కొక్కచుట్టుకు 60 కన్నులుంటాయి (తె. 14).

ముప్పైపెచ్చులమాస్క: ఎద్దర్నాల, అన్కాల, సన్నపొల, సికిరం తరువాతచుట్టు (తె. 16).

ముప్పైపెచ్చులు: రూ.ముప్పయిబెచ్చులు: అన్కాల, సన్నపొల, దొడ్డొల, అర్ధసొల, పెద్దొలల్లో ఇర్వై పెల్చులచుట్టు తరువాతనూ, తిరిగి బట్టచుట్టు తరువాతనూఉన్న చుట్లు. మొదటిదానికి 4 మాల్లు, రెండవదానికి 5 మాల్లు ఉంటాయి (తె. 14, 16; రా. 3, 4, 25).

ముప్పైమూడుగళ్ళనర్క: సన్నపొల, ఎర్నాలలో ఇర్వైమూడుమాల్లు చుట్టు చివర (తె. 17).

ముప్పైయెచ్చులు: విసురువలలో 90 కళ్ళున్న భాగాన్ని ముప్పై యెచ్చులంటారు (తె. 1).

ముంపిరి: నూలును 3 పోగులు కలిపి పురిపెట్టటాన్ని ముంపిరి అంటారు (తె. 16).

ముంపుడు: గాలానికి నూలుతాడుకు కట్టిన తేలికైన చిన్న పుల్ల (కో. 51).

ముయ్యాం: విసురువలలో ఉంగరం కిందిభాగంపేరు (తె. 41).

ముర: పడవ ముందుభాగంలోఉండే తాడు. ఈ తాడు అణేంభాగంలో కట్టిఉంటుంది (కో. 34).

మురాకొమ్మ: పడవను ముందుభాగంలో వుండే కొమ్మ. దీనికి గంట్లువుంటాయి (కో. 34).

మురాకొమ్మతాడు: మురాకొమ్మభాగంలో కట్టేతాడు (కో. 34).

మురాంచాప: తెరచాపకింది మూలభాగం (కో. 5).

మురాతాడు: రూ. మూరాతాడి, ముర్రా తాడు: 1. చాపకు అడ్డంగావుండే తాడు (కో.54). 2. మురకు ఎడమవైపునున్న తాడు (కో. 38). 3. దోనెపైన డమాన్‌తాడుకు కట్టే తాడు. తెరచాప కదలకుండా ఈ తాడును కడతారు (కో. 34, 38).

మురాయంగొలుసు: ఆజాంతాడును, మురాంతాడును కట్టే గొలుసు. అణేంకు ఈ గొలుసు అమర్చబడి వుంటుంది (కో. 34).

మురాపచాప: తెరచాప అడుగు ఎడమ మూలభాగం (కో. 16).

మురి: ఉ. ముర్రి: శరీరంమీద నల్లటిమచ్చలు, నోటినిండా పళ్ళుకలిగివుండే యీ చేపతల లావుగా

వుంటుంది (కో. 7, 21).

మురికిగుంటలు: మురికితోనిండిన గుంటలు. ఈ గుంటలలోకూడా చేపలు దొరుకుతాయి (కో. 48).

మురికితాబేలు: ఉ. మురికితాంబేలు, మురికితాంబేలి, ముర్కితాంబేలి, ముర్కితాబేలు, ముర్కితాంబేలు: నాలుగుకాళ్ళు శరీరంపైన రాయిలాగ గట్టిగాఉండే బొచ్చెనుకల్గి నల్లరంగుమీద మచ్చలు మచ్చలుగా ఉండే పెద్దరకం తాబేలు. ఆకారంగుండ్రం. కింది భాగం తెల్లగాఉంటుంది. దీని మాంసం మురికివాసన. చెరువులలోఉండే వీటిని వలలతో పట్టుకుంటారు. తినరు (తె. 15, 23).

మురికినీటికాలువ: వర్షాకాలంలో మురికిగా ఉండే కాలువనీరు (కో. 34).

మురిగింజ: రూ. చూ. ముదిగింజ (తె. 9).

మురిబొంతు: రూ. చూ. మురుబొంతు (కో. 38).

మురిమొయ్యబొంతు: బొంతుజాతికిచెందిన యీ చేపముల్లు గుచ్చుకుంటే చాల బాధ (కో. 39).

మురివయ్య: మురిజాతి చేప (కో. 45).

మురుకు: మాలును కదురుకువేసి పేని పురిపెట్టడాన్ని మురుకు అంటారు (కో. 3).

మురుగులు: చేతికి ధరించే గాజులవంటి ఆభరణాలు. ఇవి వెడల్పుగా ఉంటాయి (కో. 34, 42).

మురుబొంతు: రూ. మురిబొంతు; చూ. బొంతు: శరీరం కోలగానూ, గుండ్రంగానూవుండి పక్కలు నొక్కుబడివుంటాయి. ఒకే వీపురెక్క రెండుభాగాలుగా చీలిఉంటుంది. గుదంరెక్కవెనుక వీపుభాగం రెక్కనుపోలి వుంటుంది. వీపురెక్కకు 12 ముళ్ళుంటాయి. తలపైముళ్ళు పొడవుగా ఎదిగివుంటాయి. గుదంరెక్కకు మూడుముళ్ళుంటాయి. ముందుపక్కరెక్క పెద్దదిగావుంటుంది. తల, శరీరం, నల్లగా ఉంటాయి. పొట్ట,గొంతు గులాబిరంగులోఉంటాయి. రెక్కలకు నలుపు, ఎరుపు చారలుంటాయి. గుదంరెక్క మొదలు ఎర్రగాఉంటుంది. సముద్రతీరంలో దొరుకుతుంది (కో. 38).

మురుమేని: శరీరంమీద నల్లటిమచ్చలు కలిగివుండే యీ చేప వెన్నుమీద, పక్కలపైన చారలుంటాయి (కో. 23).

మురుమొయ్య: రూ. చూ. ముర్రుమొయ్య (కో. 53).

ముర్రి: రూ. చూ. మురి (కో. 7).

ముర్రాతాడు: రూ. చూ. మురాతాడు (కో. 24).

ముర్రాబెజ్జం: ఎదుటనున్న బెజ్జం (కో. 34).

ముర్రావడుం: చాప పైభాగం (కో. 24).

ముర్కితాంబేలు: రూ. మురికితాబేలు (తె. 14).

ముర్రిగొరక: చూ. గొరక: గొరకజాతి చేప. నోరు వెడల్పుగాను, తల లావుగాను కల్గిఉండి నలుపు రంగులో ఉంటుంది (కో. 12).

ముర్రిబొంత: వెన్నుమీద, శంకువగ్గర ముళ్ళుకలిగిన యీ రకంచేపను పట్టుకుంటే జారిపోతూవుంటుంది (కో. 38).

ముర్రుబొద్దు: మొయ్యజాతి చేప (కో. 54).

ముర్రుమొయ్య: ఉ. మురుమొయ్య: ఎరుపు, నలుపు కలిసిన మొయ్యజాతిచేప. దీనిముళ్ళు గుచ్చుకుంటే నలుపుతుంది (కో. 46, 47, 53).

ములకటికర్ర: పర్యా. చూ. మానుకోలకర్ర: నల్లగా ఉంటుంది. చేతిబెత్తం పొడవున వుంటుంది. దారం చిక్కుపడకుండా చుట్టడానికుపయోగించే కర్ర (తె. 11, 24, 27, 28, 30).

ములకపిల్ల: ముక్కుబాతు ముక్కువలె ఉండే పక్షి. ముక్కు పొడవుగా ఉంటుంది. రంగు తెలుపు. చేపలు తింటుంది (తె. 6).

ములకాలకట్టె: నూలు చిక్కుపడకుండా చుట్టడాని కుపయోగించే కర్ర (తె. 5).

ములగ: రూ. చూ. మొలగ (కో. 51).

ములగచెట్టుబెండు: పర్యా. ములగబెండు: ఈ చెట్టు కొయ్య తేలిక. ములగకొయ్య తెల్లగా ఉంటుంది. పెళుసు. ఈ కొయ్య తేలికగుటవలన దీని కొయ్యను వలలలో పైభాగాన వలతేలేందుకు కడతారు. ఈ బెండు మునిగితే చేప చిక్కినట్లు గుర్తు (రా. 18)

ములగబెండు: పర్యా. చూ. ములగచెట్టు బెండు: ములగచెట్టుకొయ్య తేలిక. ఈ కొయ్య తెల్లగా ఉంటుంది. పెళుసు. ఈ కొయ్య తేలికగుటవలన దీనిని వలలలో పైభాగాన వల తేలేందుకు కడతారు. ఈ బెండు మునిగితే చేప చిక్కినట్లు గుర్తు. (చూ. చి. 40) (తె. 9, 31; రా. 31).

ములగమార్పు: గి. మొలగమార్పు: పామువలె ఉంటుంది. పక్కల తలదగ్గర కొమ్ములుంటాయి. వెన్నుకు రెక్క, కడుపుకు రెండు రెక్కలుంటాయి. 8 మీసాలుంటాయి. తెలుపురంగులో ఉంటుంది (కో. 51, 52).

ములవాడి: సుమారు ఒకటిన్నర అడుగుల పొడవుండే యీ చేప వెన్ను నలుపు. పొట్టకింద తెలుపు. జ్వరం వస్తే దీనిని కాల్చుకుని తింటారని వినికిడి (కో. 4,6).

ములిపెంటి: ఈ చెట్టుకొయ్యలు నలగగొట్టి నీటితో కాచి వలకు రంగువేస్తారు (కో. 53).

ములుకు: గాలంలో పైపైపున ఉన్న సూది. సూదిగా చెక్కిన కర్రమొన. ఇది భూమిలో చెరువుగట్టున గాలంవేసిన చోటు గుర్తుకు గుచ్చుతారు (తె. 5, 6).

ములుకోలం పున్నమ: మొలకల పున్నమ అయి ఉండవచ్చు (కో. 45). వర్షాకాలంలో వచ్చే ఒక పౌర్ణమి.

ములుగుచ్చులు: సముద్రపు వొడ్డున ఇసుకదిబ్బల పైన వుండే ముళ్ళచెట్లు.

ములుగు పాము: ఇది సుమారు రెండుమూరల పొడవున, జానెడు లావున తోకవైపు రెండంగుళాల వెడల్పున మట్టముంటుంది. కింద, మీద కోడి ఈకల్లాగా లేసులుంటాయి. రెండు చిన్న చెవులుంటాయి. ఇది వలలకు పడదు (కో. 48).

ముల్లజెల్ల: చూ. జెల్ల: జిట్టెడు చేప. తెలుపురంగులో ఉంటుంది. తల లావు. తలవద్ద రెండు రెక్కలు కత్తివలె ఉంటాయి. కరుస్తుంది. ఈ రంపంలాటి రెక్కలు తగిలితే చర్మం తెగుతుంది (కో. 20; రా. 18).

ముల్లవాడ: పర్యా. చూ. కరువాల: పొడవుగా పెరిగే నలుపురంగు చేప. దీనితోక వెడల్పుగానూ, నోరు పెద్దదిగానూ వుంటుంది (కో. 5).

ముల్లు: రూ. ముళ్ళు: 1. చేప శరీరంలోగల ముళ్ళు (ఎముకలు) (కో. 3, 35, 53; తె. 3, 5, 7, 10, 12, 14, 16, 19, 25, 28, 37–39; రా. 31). 2. చేపముల్లును దువ్వెనలకుపయోగిస్తారు (తె. 3). 3. చేప వెన్నురెక్కలోని పొడుగాటి ముల్లు. వెన్నుమీద నల్లని చారగా కనపడుతుంది (కో. 50; రా. 20, 36). 4. చేప రెక్కలను ముల్లు అంటారు (రా. 29). 5. త్రాసుపైన వుండే ముల్లు. దీని కదలికనుబట్టి తూనిక నిర్ణయిస్తారు (కో. 3).

ముల్లుబిర్ర: గాలానికివుండే వెదురుకట్టె (రా. 17).

ముల్లుమొత్తుక చెక్కతెప్ప: ముల్లు మొత్తుక కొయ్యతో చేస్తారు. లోతు నీటిలోనికెళ్ళేందు కుపయోగం. (చూ. చి. 34) (తె. 14).

ముల్లురొయ్య: చింగిడిరొయ్యకు మారుపేరు (కో.50).

ముల్లువార: శరీరంమీద నల్లగా కిందిభాగం తెల్లగా ఉండే యీచేప శరీరంమీద ముళ్ళుంటాయి (కో.12).

ముళ్ళఅకురాయి: జానెడుపొడవుండే అకురాయిజాతి చేప. ముళ్ళెక్కువగా ఉంటాయి (కో. 36).

ముళ్ళకప్ప: పర్యా. గుజ్జికప్ప: శరీరమంతా ముళ్ళను కల్గి కొద్దిపాటి నల్లటిరంగులోఉండే పెద్ద కప్ప (కో. 45).

ముళ్ళకలివింద: కలివిందజాతి చేప. చేప నల్లగా ఉండి, పెంకె తెల్లగాఉంటుంది. వీపున ముళ్ళుంటాయి (కో. 39).

ముళ్ళకాయ: శంఖులాగుంటుంది. చుట్టూ 1½ అంగుళాల పొడవుగల ముళ్ళుంటాయి. లోపల పురుగుంటుంది (కో. 15).

ముళ్ళకార: ముళ్ళుగార; పర్యా. గట్టికార: చూ. కార: కారజాతికిచెందిన చేప. కొద్ది ఎరుపురంగుతో చర్మం గట్టిగా ఉంటుంది. ముళ్ళు ఎక్కువగా ఉంటాయి (కో. 44, 50).

ముళ్ళచుక్క: అంగుళంపొడవుండే యీ చేప తెల్లగా ఉంటుంది (కో. 6).

ముళ్ళబొమ్మిడాయి: పర్యా. చూ. దాసరి బొమ్మిడాయి; చూ. బొమ్మిడాయి: సుమారు మూరెడు పొడవుండి నల్లగాఉండే యీ చేప శరీరంమీద మచ్చలుంటాయి. పాములాగా ఉంటుంది. వెన్నుమీద పొట్టకింద ముళ్ళుంటాయి (కో. 27, 33).

ముళ్ళు: రూ. చూ. ముల్లు (కో. 21).

మువ్వ: బ. మువ్వలు: వలనుముంచే పరికరం (తె.30).

ముసావరి: ఆకాశమంతా మేఘములుకమ్మి వర్షం జోరుగాపడడం (కో. 7).

ముసి: పొగమంచు (తె. 39).

ముసివి: తెల్లగా, జిట్టెడుపొడవునవుండి బుడిగమూతి కలిగిఉంటుంది (రా. 24).

ముసుగొరక: చూ. గొరక: దీనిమూతి తెల్లగాఉంటుంది (కో. 7).

ముసురు: నాలుగైదురోజులు విరామంలేకుండా ఎక్కువగా వర్షాలుపడడం. ఈ సమయంలో చేపలు పడతాయి (కో. 14, 16, 23; తె. 3, 7, 22–28, 33, 37, 38).

ముసురుగాలి: ముసురుపట్టిన రోజులలో వీచే గాలి. ఈ గాలి ఉన్నపుడు చేపలు ఎక్కువగా దొరుకుతాయి (తె. 11, 36).

ముసురుగాలివేయు: క్రి. వర్షంవస్తుందని అంచనా. ముసురుపట్టినపుడు వీచేగాలి (కో. 6).

ముసురుపట్టు: వరుసగా నాలుగైదురోజులు వర్షం కురియడం (తె. 14, 15, 19, 22, 39).

ముసురుపెట్టు: వరుసగా వర్షం పడుతూండడం (తె. 9, 12).

ముస్లిములు: చేపలుపట్టేవారు. సాధారణంగా గాలాలతో చేపలు పట్టేవాళ్ళు (రా. 35).

ముహూర్తం: బెస్తలు పెళ్ళిరోజున పెళ్ళికొడుకును,

పెళ్ళికూతురును, శ్రీరామునిపటంవద్ద కూర్చోబెట్టి నమస్కరింపజేసే పద్ధతి (కో. 38).

మూగ: తెప్పకువేసిన రెండు కొయ్యలలో చిన్నకొయ్య (తె. 6).

మూజి: పర్యా. చూ. మూతి³: చేపలు కొడమలో ప్రవేశించే మార్గం. మావు, కొడమలలోని చేపలను ఈ మార్గంనుంచే వెలుపలికి తీస్తారు. కొడమను కాలువలో పెట్టినపుడు చేపలు మూతిమార్గంనుండి తప్పించుకొనకుండా ఆ మూతికి అడ్డుగావేసి బంధిస్తారు (కో. 5).

మూటచేపలు: పచ్చిచేపలను గుడ్డలో మూటకట్టి మూటకి రూ. 1-00 చొప్పున అమ్ముతారు (రా. 18).

మూటజాము: అర్ధరాత్రి. 12-3 గంటలమధ్య సమయం (తె. 16).

మూడం: దట్టంగా పట్టిన మంచు (తె. 9).

మూడంపట్టు: పర్యా. చూ. మంచుకురియు: దట్టంగా పొగమంచు కమ్మితే మూడం పట్టింది, కనిపించడం లేదంటారు (తె. 29).

మూడమంచు: పొగమంచు (తె. 26).

మూడమంచుకురియు: పొగమంచు కమ్మడం (తె. 26).

మూడవకొయ్య: తెప్ప మూడోకొయ్య. ఇదిగూడా బనుకర్రతో చేసింది (కో. 14).

మూడిరువదులు: గున్నపొల, తర్సనవల, అన్కోల, తర్సనాల్చోలల్లో రెండుముప్పయి పెచ్చుల్ చుట్టు తరువాత చుట్టు (తె. 9).

మూడిర్వెచ్చులు: రూ. చూ. మూడిర్వైపెచ్చులు (తె. 10, 18, 21).

మూడిర్వైపెచ్చులు: ఉ. మూడిర్వైపెచ్చుల్, మూడిర్వైబెచ్చుల్; రూ. మూడిర్వెచ్చులు: సన్నపువల, ఎద్దరుసువల, పల్చటివల, అనుకొల, అర్సొల, ఉస్త్రొలలో రెండుముప్పెచుల్ తర్వాతచుట్టు. 10 కచ్చులు కడతారు. తర్వాత బెత్తలో 3 కళ్ళుకట్టి, 7 కళ్ళమీద పది పెచ్చులు వేస్తారు. మొత్తం ఈవిధంగా 20 కచ్చులుంటాయి (తె. 10, 15, 17-21, 23).

మూడుఅసులకొడమ: చేపలు పట్టే ఒక పరికరం. పారేనీటికి అడ్డంగా కాలువలు తీసి ఆ కాలువలలో దీనిని పెట్టి చేపలు పడతారు. దీనికి 3 అసులుంటాయి. అసు = చేపలు పోయే కొడమ భాగం (రా. 16).

మూడుఅసులమావు: దీనికి మూడు అసులుంటాయి. కంకపుల్లలతో నిర్మిస్తారు. ఆరెనారతో కట్లు కడతారు. కాలువలలో, పొలాల కాలువలలో, బాడవలలో ఎగువరికి, దిగువరికి పెడతారు. రొయ్యలు, మొట్టపిల్లలు, పర్కలు, జెల్లలు, పాపెర్లు, మాలపంకిడిగాళ్ళు మొదలయిన చేపలు పడతాయి (తె. 26).

మూడుఏతలతాడు: చేత్తాడు గాలానికి చేతితో పట్టుకొనే పొడుగాటి తాడు. దీని పొడుగు 15 గజాలుంటుంది (తె. 41).

మూడుచుక్కలు: వరుసగా ఉండే మూడు చుక్కలు (రా. 13).

మూడుజానలకొడిమె: చూ. కొడిమె: కొడిమలలో ఒకరకం. చేపలు పట్టే పరికరం. దీనికి ఒక అసుంటుంది (రా. 35).

మూడుజానలకు ఒకవల: పర్యా. చూ. కొంటివల: 5 మూరలజోగి (చేపలుపడే భాగం) ఉంటుంది. రెండు కొమ్ముకొయ్యలు అటూ యిటూ వలను పట్టి లాగేందుకు ఉంటాయి. బొడ్డుతాడు, గుప్పితాడు ఉంటాయి. 500 కన్నులగుడ్డ; గుడ్డకుమూడు కొయ్యలు; 9 గుడ్డలు, బొడ్డుతాడుకు ఎల్లడి ఉంటుంది. గుడ్డగుడ్డకు పొలక ఉంటుంది. నడుములోతున, మోకాలులోతున మనుష్యులు పట్టిలాగుతారు (కో. 20).

మూడుజాములగు: క్రి. పర్యా. చూ. పొద్దంగింది. మధ్యాహ్నం పొద్దు. 12 గంటలవడం. పొద్దువాలిపోవడం (తె. 12).

మూడుజాములు: పర్యా. కోడికూతవేళ: తెల్లవారుజామున 3 గంటల సమయం (తె. 12).

మూడుపోవు: పర్యా. చూ. ముగ్గురు పోవు: చేపలను పట్టడానికి ముగ్గురు కలిసివెళ్ళడం (తె. 9).

మూడుమాల్గు: రూ. మూడుమాల్గు: అన్కోల, ఎద్దర్సొల, సన్నపువల, చిన్నవరుసవల, పెద్దవలలలో రెండు మాల్గుల తరువాతి చుట్టు. 240 కన్నులుంటాయి (తె. 24-27; రా. 32).

మూడుముక్కలకములు: ఆడువారి ముక్కుపోగు (కో. 47).

మూడువేళ్ళఆచివల: రూ. చూ. మూడువేళ్ళాస్తివల (రా. 13).

మూడువేళ్ళఅయంవల: ఉ. మూదేళ్ళాయంవల; పర్యా. చూ. మూడువేళ్ళఆస్తివల; ఇది అన్నింటికంటె పెద్దవల. మూడేళ్ళు దూరేటంత కన్నులుంటాయి. దీనిలో గెండలు, కొరమేనులు అన్ని పెద్ద

చేపలు పడతాయి (రా. 6, 27).

మూడువేళ్ళఅస్తి (వల): ఉ. మూడేళ్ళాస్తివల: రూ. మూడువేళ్ళ ఆచివల; పర్యా. మూడువేళ్ళ ఆయం వల: ఇది అన్నింటికంటె పెద్దవల. మూడేళ్ళ దూరేటంత కన్ను పరిమాణం కలిగి ఉంటుంది. దీనిలో గెండలు, కొరమేనులు, అన్ని పెద్దచేపలు పడతాయి (రా. 7, 8, 22, 24, 25).

మూడువేళ్ళచుట్టు: ఇరగొలలో ఇది ఒక కన్నుల భాగం. 3 అంగుళాలుంటుంది (కో. 7).

మూడువేళ్ళవల: మూడేళ్ళదూరేంత కన్నులుగల వల. ఇది విసురువలల జాతికి చెందినవల. ఇందులో వాలగ చేపలు పడతాయి (రా. 16).

మూడోనెంబరుగాలం: ఈ గాలానికి వంజిరాలు, తాజాపలు పడతాయి (కో. 45).

మూత: (Surgeon fishes) : రూ. మూతి: సుమారు మూడు అడుగుల పొడవు పెరిగే యీ చేప శరీరం కోలగా ఉండి పక్కలు అదమబడి ఉంటాయి. ఒకే వీపురెక్క వుండి ముళ్ళు తక్కువగా వుంటాయి. గుదం రెక్కకు 2 లేక 3 ముళ్ళుంటాయి. కిందిరెక్క రొమ్ముదగ్గర ఉంటాయి. పక్కగీత పూర్తిగా తోకవరకూ వుంటుంది. తోకకు ఇరు పక్కల ఒకటి లేక రెండు ముళ్ళు చర్మంతో కప్పబడి, కదలిక కలిగి నట్లుంటాయి. ఇవి పదునుగా ఉండి శస్త్ర చికిత్స కుపయోగించే కత్తిలాగా ఉంటుంది. శరీరం పసుపు వర్ణంలో ఉండి, నీలిరంగు చారలు కలిగి ఉంటాయి. లేతఎరుపు మచ్చలు, తలమీద నుంచి కనులచుట్టూ వుంటాయి. ఇది నాచును, రొయ్యలను తింటుంది. మణిద్వీపాలలో ఎక్కువగా లభ్యమవుతాయి. విశాఖపట్నంలో దొరుకుతాయి. గాలాలు, కొండివలలు ఉపయోగించి వీటిని పడతారు (చూ.చి. 148) (కో. 38; రా. 18).

మూతి[1]: రూ. మూతు; పర్యా. నోరు, ముట్టె: చేప నోరు. మీసాయుండేస్థానం (కో. 35, 39; తె. 14, 15. 19, 22–28; రా. 31, 36).

మూతి[2]: రూ. మూత, మూత్తి, మూతు; పర్యా. మూజి: కొడమ, మావులలోని చేపలను వెలుపలికి తీసేమార్గం. కొడమను కాలువలలో పెట్టినపుడు మూతి మార్గంనుండి తప్పించు కొనకుండా ఆ మూతికి గడ్డి అడ్డుగా వేసి బంధిస్తారు (కో. 4, 12, 15, 16, 21, 22, 23, 26, 28, 35, 38, 51, 52; తె. 3, 8, 9, 14, 17, 34; రా. 11, 19).

మూతికట్టు: బుట్టమూతికి చుట్టూ కట్టిన కట్టు (తె. 22).

మూతిగుండు: కొడమ ముందు భాగంలో ఆకారం కోసం గుండ్రగా అమర్చిన పూలికొయ్యగుండు (రా. 19).

మూతిగొల్సు: వలను పట్టుకొనే మూతితాడు (కో. 14).

మూతిజెల్ల: ముకిలిజెల్ల జాతిదే ఇది కూడ. వీటికి పైదౌడ కొద్దిగా పెద్దదిగా ఉంటుంది. 8 మీసాలుంటాయి. ఒకజత ముక్కుపైన, ఒకజత పై దౌడకు, 2 జతలు కిందిదౌడకు ఉంటాయి. రెండు వీపురెక్కలుంటాయి. మొదటి వీపురెక్క పెద్దదిగా ఉండి, ఒక ముల్లును, 7 మెత్తని ముళ్ళను కలిగి ఉంటాయి. ముందు పక్కరెక్కకు రంపపు పళ్ళవలె అంచు వున్న బలమైన ముల్లు ఒకటి వుంటుంది. గుదం రెక్క చిన్నదిగానీ పెద్దదిగానీ ఉంటుంది. కింది రెక్క ఉంటుంది. తోకరెక్క బాగా చీలి ఉంటుంది. తలపైచర్మం గరుకుగా ఉంటుంది. పైదౌడకు మీసాలు తోకరెక్కను దాటి పొడవుంటాయి. వీపు రెక్కముల్లు బలంగా ఉండదు. వెనుక వీపురెక్క పెద్దది. పక్కరెక్క ముల్లు బలంగా ఉంటుంది. తోకరెక్క చీలివుండి పైభాగం పొడవుగా ఉంటుంది. వీపు సీసపురంగులో ఉంటుంది. పక్కలు, కింది భాగం పసుపుపచ్చరంగు ఉంటాయి. పక్క రెక్కలు, తెల్లగా ఉంటాయి. తోకరెక్క, వీపు రెక్క, పెద్దమీసాలు సంధ్యారుణకాంతిలో ఉంటాయి. 1$\frac{1}{2}$ అడుగులు పెరుగుతాయి. నదుల్లో ఉండే జెల్లజాతి చేప (కో. 5).

మూతితాడు: వలచుట్టూ వున్న లావుతాడు. లోపల కట్టడం. కట్టడం వెంబడే మూతితాడు (రా. 29).

మూతు: రూ. చూ. మూతి (కో. 15, 36, 50; తె. 4–7, 14, 30; రా. 28, 31, 35).

మూతుగూడ: జాలర్లుపయోగించే ఒకవిధమైన తాటాకు టోపి (చూ. చి. 129) (కో. 50).

మూతుతాడు: చేపలగూడకు మూతివద్ద కట్టినతాడు (తె. 7).

మూత్తి: రూ. చూ. మూతి (రా. 16).

మూపుడు: గూడ కిందివైపు పక్కభాగం (తె. 14).

మూర: రెండుజానల పొడవుకొలత. చేపల పొడవును మూరతో కొలుస్తారు (కో. 54; తె. 37).

మూరతాడు: ఉ. మూరాతాడి.

మూరెడుతాడు: దామనితాడు గాలంలో గాలం ముల్లుకు పెద్దతాడుకు కట్టిన మూరెడుతాడు (కో. 3).

మూల: మావులో చేపలను దులుపుకోవడానికి ఏర్పరుపబడిన ద్వారం (కో. 16; తె. 26).

మూలకచ్చాం: వడగాలి. పడమరదిశనుండి వీచేగాలి (కో. 39).

మూలకోనుచుక్క: తెల్లవారుజామున తూర్పునపొడిచే చుక్క. పెద్ద కాంతితో ఉదయిస్తుంది (రా. 9).

మూలగట్టువల: నీరు ఎండిన తరువాత అడ్డుపెట్టే వల. అన్నిరకాల చేపలు పడతాయి. కట్టచేపలు' కొయింగులు, రొయ్యలు, పీతలు, పండుగప్పలు మొదలైనచేపలు పడతాయి (కో. 38).

మూలగాలి: 1. పడమర, ఉత్తరదిశలమధ్య మూల నుంచి వీచేగాలి (కో. 16; తె. 27) 2. ఏమూల నుంచైనా వీచేగాలి (తె. 22, 24) 3. ఉత్తరదిశ నుంచి వీచేగాలి (కో. 9, 38, 49) 4. ఆరోగ్యానికి మంచిదికాదు. రోగాలు వస్తాయి (తె. 27) 5. తూర్పు, ఉత్తరదిశలనుంచి వీచేగాలి. నీరు అల్లకల్లోలంగా ఉంటుంది. రెండుమూడు రోజులలో తుఫాను రావచ్చునని అంచనా. సముద్రంలోనికి వెళ్ళరు (కో. 1, 10, 39, 45, 50).

మూలచుక్క: మార్గశిరమాసంలో కోరల పున్నమి రోజున తూర్పు, ఉత్తరదిశలమధ్య పొడిచే చుక్క. దానితో మూలకార్తె ప్రవేశంజరుగుతుంది. ఉదయం 6 గంటలకు ఉదయిస్తుంది. రోజురోజుకు చుక్క పొడిచే సమయం వెనుకకు జరుగుతూ ఉంటుంది. (తె. 26, 27, 29). వానాకాలం పోయిన తర్వాత గొర్రికొయ్యచుక్కలను విడిచి మూలచుక్కనుబట్టి కాలాన్ని లెక్కచూచుకుంటూ వుంటారు (తె. 38).

మూలతప్పు: ఒకరకం చేప (కో. 33).

మూలమంచు: మంచు కమ్ముకొనిఉండడం (తె. 12).

మూలమట్టం: చెక్కలను కొలిచే పనిముట్టు. 'L' ఆకారంలో వుంటుంది. ఇనుముతో తయారుచేస్తారు (కో. 16).

మూలమేను: ఒకరకం చేప (తె. 41).

మూలయ్య: శరీరంపైన ముళ్ళుండి తెల్లరంగులో ఉండే జలచరం. ముట్టుకుంటే విపరీతమైన బాధ కలుగుతుంది. దీనికి మందులేదంటారు (కో. 47).

మూలలల్: దేగరకు మూతిదగ్గర రెండువైపులా ఏర్పడిన కోసువంటి భాగం (తె. 14).

మూలవల: గుండ్రంగా ఉంటుంది. ఇద్దరు చెరోపక్క పట్టుకుంటారు. వలను నీటిలోనుంచి ఎత్తుతుంటారు. చేపలు వల లోపల చొచ్చివుంటాయి (రా. 29).

మూలవాడి: ఈ చేపముళ్ళు వాడిగాఉంటాయి. కింద దౌడకు రెండుపళ్ళు, పైదౌడకు ఎనిమిది పళ్ళుంటాయి (కో. 7).

మూలుగుకఱ్ఱ: కొత్తవలను అల్లేటపుడు వలను చుట్టటానికై ఉపయోగించే పొడవుకఱ్ఱ (కో. 45).

మూలె: చేపలనుంచుకొనే బుట్టలో మూతికి కిందుగా వంపుతిరిగిన భాగం (తె. 16).

మూలెకట్టు: తోపెలలో పైకఱ్ఱలు, అడుగుకఱ్ఱలు కలిపినచోట వేసిన కట్టు (తె. 10).

మూస: సుమారు గజంపొడవుండే యీ చేప తోక ఎఱ్ఱగా పంగలిలాగా ఉంటుంది. కడుపు ఎరుపు రంగుగా ఉంటుంది (కో. 22).

మూసపేట: మూసపేట చెరువు. ఒకప్పుడు చేపలు పట్టేవారు (తె. 6).

మూసవారి: రవాణాపడవలో పడి (లంగరు) నిల్చోడానికి లోపలిపక్క బలంగా అమర్చిన చెక్క (కో. 37).

మూసిప్రాజెక్టు: చేపలుదొరికే ప్రదేశం (తె. 35).

మెగళ్: గుండ్రంగా విస్తురాయి ఆకారంలో నల్లగా ఉండే ఒకరకం నీటిజంతువు. మూతి లోపలివైపుకు ఉంటుంది. దీని కాళ్ళు కోడికాళ్ళనుపోలి ఉంటాయి. చేపలను, మట్టిని తింటుంది. చెరువులలో ఉంటుంది (రా. 29).

మెట్ట; ఇది ఒకరకం చేప. దీనికి పళ్ళుంటాయి. చిన్న చిన్న చేపలు దీని ఆహారం (కో. 52).

మెట్టగాలి: పడమరగాలిని మెట్టుగాలి అని కూడా అంటారు. ఈ గాలికి సముద్రంనీరు బురదగా ఉంటుంది (కో. 15).

మెట్టనుబడిపోవు: నావ ఇసుకలో కూరుకుపోవడం (కో. 28).

మెట్లు: ఇసుకమేటలు. నదిలో మధ్యమధ్య ఏర్పడినవి (తె. 41).

మెడ: చేపలబుట్టలో చేపలు ఎంతవరకు పడతాయో ఆ భాగాన్ని మెడ అంటారు (తె. 5).

మెడకట్టు: లాకుతలుపుకు ఆధారంగాఉండే కట్టు. ఇది లేకపోతే తలుపు నిలువదు (కో. 34).

మెడ్డిగాడి: పడవను లోతుప్రవాహంలోనికి నెట్టడానికి వీలుగా ఏర్పాటుచేసిన గాడి. పడవ వెనుకభాగంలో చుక్కానికి రెండువైపులా రెండు చేకుబల్లలను అమర్చి వాటికి ఒక గాడి కొడతారు. ఈ గాడిలో తెడ్డుపెట్టి పడవ ప్రవాహంలోనికి వెళ్ళేట్లుగా తిప్పుతారు (కో. 32, 35).

మెడ్డితెడ్డు: దోనె పేలువైపున గాడిలోవేసే తెడ్డు (కో. 38).

మెడ్డిదిమ్మ: కూర్చోడానికి, తెడ్డుకర్ర పెట్టుకోడానికి ఏర్పరచిన ఎత్తయిన భాగం (కో. 3).

మెడ్డిరేకుగొలుసు: సాదాబొద్దుమీద పైన గొలుసు వేసుకోవడానికి, దీనికి తాడు కట్టుకోవడానికి కడియం వలె ఉంటుంది (కో. 34).

మెడ్డుగోల: పర్యా. చూ. తెడ్డు: నీటిని వెనుకకు నెడుతూ పడవను ముందుకు నడపడాని కుపయోగించే కొయ్య పరికరం. ముందు భాగం సన్నగా, పొడవుగాను. కిందిభాగం వెడల్పుగాను ఉంటుంది. సాధారణంగా పడవ పరిమాణాన్ని బట్టి దీని పరిమాణం ఆధార పడి ఉంటుంది (కో. 22).

మెడ్డుతెడ్డు: పర్యా. చూ. తెడ్డు: నీటిని వెనుకకు నెడుతూ పడవను ముందుకు నడపడాని కుపయోగించే కొయ్యపరికరం. ముందుభాగం సన్నగా, పొడవుగాను, కిందిభాగం వెడల్పుగానూ ఉంటుంది. సాధారణంగా పడవ పరిమాణాన్ని బట్టి దీని పరిమాణం ఆధారపడి ఉంటుంది. (చూ. చి. 127) (కో. 31).

మెడ్డుమొక్కు: నావ ముందుభాగంలో ముందుకు పొడుచుకొని వచ్చిన కొయ్య (కో. 31).

మెండపీత: రూ. చూ. మండపీత (కో. 45).

మెత్తడి: పథ్యానికుపకరించే ఒకరకం చేప (కో. 36).

మెత్తనిఇసుక: మెత్తగా ఉండే ఇసుక (కో. 36).

మెత్తనిచేప: పర్యా. చూ. చిదుం, సుదుం చేపకు మారుపేరు. 4" అంగుళాల పొడవు, 2" అంగుళాల వెడల్పు ఉంటుంది. ఎరుపు, తెలుపు రంగుల్లో ఉంటుంది. మూతి చిన్నగా, సన్నగా ఉంటుంది. నోరు చిన్నది. తోకసన్నగా ఉంటుంది. పొలుసుండదు. గరుకు శరీరం. సముద్రంలో 25 బారల లోతునీటిలో లభిస్తుంది (కో. 53, 54; రా. 1).

మెత్తపార: రూ. మాతాపార; చూ. పార: పారజాతి చేప. కొంచెం లావుగా ఉంటుంది. శరీరంపై రెండు చుక్కలుంటాయి. మూరెడుపొడుగు. సన్న రెక్కలు రెండుంటాయి. తోకగరుకు. వెడల్పుతోక. పచ్చ రంగు చేప: నోరు వెడల్పు. చేప బస్తావలె వెడల్పు. చిన్న పొలుసుంటుంది (కో. 45).

మెత్తళ్ళు: సుమారు రెండు అంగుళాల పొడవున, సన్నగా ఉండే ఈ చేపలు నలుపు, తెలుపు రంగులలో ఉంటాయి. వెన్నుమీద బంగారు వన్నెలో గీత ఉంటుంది. మీసాలుండవు. వాతంచేయదు. కొంచె వలలు విసిరి పడతారు. ఎండుమెత్తళ్ళు బాలింతలకు మంచి ఆహారం (కో. 6, 30, 31, 47; రా. 13).

మెదురి: తెరచాపనుకట్టే పెద్దమాను పడిపోకుండా ఉండేందుకై అమర్చిన కొయ్యపీట. చాపకొయ్యను దీని రంధ్రంలో దిగవేస్తారు. పడవ మధ్యభాగంలో ఉంటుంది (కో. 3).

మెరక: పర్యా. మెరకలంక: సముద్రంలో మిట్ట ప్రదేశం. నీటిలో ఎత్తయినప్రదేశం (కో. 27, 35).

మెరకపట్టు: పర్యా. వద్దుతగులు: పడవ ఇసుకలో కూరుకొని పోయినప్పుడూ లేదా వద్దుపగిలినప్పుడూ ఉపయోగించే పరిభాష (కో. 17).

మెరకలంక: పర్యా. చూ. మెరక: సముద్రంలో మిట్ట ప్రదేశం. నీటిలో ఎత్తయిన ప్రదేశం (కో. 16).

మెరిముక్కలు: వంకర వచ్చే మొక్కలు (కో. 37).

మెరుక్కాగితం: చెక్కలను నునుపు చేయడానికి ఉపయోగించే గరుకు కాగితం (కో. 4).

మెరుగు: ఉ. మెరిగి, మెరిగె: దీనినే కలకత్తరవ అంటారు. పొడవుగా వెడల్పుగా ఉండే యీ చేప ఎర్రగా ఉంటుంది. కత్తిరంగులలో కూడ వుంటుంది. ఎర్రరంగుగీర లుంటాయి. రెక్కలుంటాయి. మచ్చలు, ముళ్ళు, పొలుసు, మీసాలు ఉండవు. దీని తోక బిళ్ళలాగా ఉంటుంది. సుమారు 10 కిలోల బరువు తూగుతుంది (కో. 53; తె. 5, 6, 33, 36).

మెరుపుచెరువు: చేపలు దొరికే చెరువు (తె. 24).

మెలివల: కిందొలజాతివల. అంబికిందొల కన్నుల కంటె పెద్దకన్ను (కో. 3).

మెల్లికట్టె: నల్లగా చేతిబెత్తమంత పొడవున్న కర్ర. నూలు చిక్కుపడకుండా దీనికి చుడతారు (తె. 25).

మేకనెత్తురు: చేపల కెరగా వాడే మేక నెత్తురు (కో. 9).

మేకలశెట్టి: ఒకదేవత. ఈ దేవతకు ఆదివారం పూజ చేస్తారు (కో. 54).

మేకి: రూ. చూ. మేకు (కో. 45).

మేకు: రూ. మేకి: 1. పడవ చెక్కలను కలిపి బిగించే ఇనుప చీల. పైభాగం లావుగా, వెడల్పుగా ఉండి, కిందిభాగం సన్నగా పదునుగా ఉంటుంది (కో. 16, 24, 38, 45, 47); 2. వల అల్లేటప్పుడు మాలుగు కర్రకు వేసిన మేకు. వల కదలకుండా చేస్తుంది (కో. 45; తె. 32).

మేఘం: పర్యా. మబ్బు. 1. రాత్రిసమయం. చీకటి మబ్బులో చేపలు పడతాయని జాలరులనమ్మకం, 2. ఆకాశంలో మబ్బు కమ్ముకున్నప్పుడు చేపలకు గర్భధారణం జరుగుతుంది.

మేఘంచిక్కగా ఉండు: మేఘాలు దట్టంగా పట్టడం (కో. 23).

మేఘంపట్టు: వాన వచ్చేముందు మబ్బుపట్టడం (కో. 10).

మేంగలితాడు: పర్యా. మేంగలది; పీతితట్టాల పై భాగంలో ఉన్నతాడు. ఈతాడుకు కట్టలు కడతారు. ఇది నూలుతాడు.

మేంగలిది: పర్యా. చూ. మేంగలితాడు. పీతి కట్టాల పై భాగంలో ఉన్నతాడు. ఈ తాడుకు కట్టలు కడతారు. ఇది నూలుతాడు (కో. 53).

మేగంవల: కొండవల పైభాగం పేరు (కో. 5).

మేలుటేకి: చూ. టేకి: టేకిజాతి చేప. ఎరుపురంగులో ఉంటుంది. పెద్దది. తోకసన్నం. వెడల్పు. ముళ్ళుంటాయి. బొచ్చికవలె గుండ్రంగా ఉంటుంది. తోకన ముల్లుంటుంది. నోరువెడల్పుగా ఉంటుంది (కో. 16).

మేటరొయ్య: చూ. రొయ్య, మీసాలుంటాయి. ఎర్రగా ఉంటుంది (కో. 12).

మేడాలముసలమ్మ: ఒక దేవత (కో. 33).

మేడిచెల్లెమ్మవాగు: చేపలుదొరికే ప్రదేశం (తె. 8).

మేడిమెలక: దీనినే ఓదారి అంటారు. కొంటివలలో మధ్యవేసిన వలకర్రలకు, తాడుకు కలిపివేసిన మెలిక లేదా ముడి (తె. 41).

మేడోతాడు: తెరచాప పై మూలకు కట్టిన కొబ్బరి పీచుతాడు (కో. 3).

మేత: పర్యా. మేపు: 1. చేపల ఆహారం (తె. 38); 2. చేపలు తమ పిల్లలకు ఆహారమివ్వడం (తె. 9)

మేతచేప: నల్లగాఉండే యీ చేప పలకలుగాఉంటుంది. కిందిభాగం తెల్లగాఉంటుంది. దీనితోక వెడల్పు. జొన్నకండెలాఉండే చొప్పను నీటిలోతొక్కి వీటిని మేపుతారు. అది తిని బలుస్తుంది. నాలుగోరోజు దానిని పడతారు (రా. 29).

మేతతాడు: తెరచాపను బోటుకు బిగించికట్టే తాడు (కో. 45).

మేతపోవు: చేపలు ఆహారం వెతుక్కుంటూపోవడం (తె. 37).

మేదకట్టు: వలనుతేల్చే సాధనం (కో. 15).

మేదగడ: తెరచాపకు ఒకవైపుకట్టిన వెదురుగడ. దీనికే గుబ్బదాడు కడతారు (కో. 45).

మేదరగుల్ల: రూ. మేదరిగుల్ల; పర్యా. చూ. మేదరి బుట్ట: చేపలనుంచే మేదరి అల్లినబుట్ట. మేదరి బుట్టకుపైన పట్టుకోవడానికి బొందుఉంటుంది. వీటికి మూతకూడాఉంటుంది. చేపలను దీనిలో పట్టుకొస్తారు (తె. 15, 22, 23).

మేదరపుల్లలు: పర్యా. కన్కపుల్లలు: గూడ అనే చేపలుపట్టే పరికరానికి ఉపయోగించే వెదురుపుల్లలు. వీటినే కనకపుల్లలు అనీ అంటారు (తె. 21).

మేదరరొయ్య: చూ. రొయ్య: వెడల్పైన రొయ్య (తె. 41).

మేదరి ఈనెలు: మేదరివారు బుట్టలల్లే వెదురు ఈనెలు. ఇవి చేపలబుట్టికిఉండే పుల్లలు (తె. 1).

మేదరిగుల్ల: రూ. చూ. మేదరగుల్ల (తె. 28).

మేదరితట్ట: పర్యా. చూ. మేదరిబుట్ట: చేపలనుంచే మేదరి అల్లినబుట్ట. మేదరి బుట్టకుపైన పట్టుకోవడానికి బొందుఉండదు. దీనికి మూతకూడాఉంటుంది. చేపలను దీనిలో పట్టుకొస్తారు (తె. 39).

మేదరిబద్ద: మేదరితట్టకు వాడే బదులు (తె. 3).

మేదరిబుట్ట: పర్యా. మేదరితట్ట, మేదరిగుల్ల: చేపల నుంచే మేదరి అల్లినబుట్ట: మేదరి బుట్టకుపైన పట్టుకోవడానికి బొందుఉంటుంది. దీనికి మూతకూడ ఉంటుంది. చేపలను దీనిలో పట్టుకువస్తారు (కో. 15; తె. 39).

మేదరేకు: తెరచాప మొదట్లో దమానిపైవున్న భాగం (కో. 45).

మేపు: పర్యా. చూ. మేత: 1. చేపలకు తిండి, లేక ఎరవేయడం (తె. 38) 2. చేపలు తమపిల్లల కాహారమివ్వడం (తె. 10, 38) 3. నీటి ఒడ్డు (రా. 35).

మేయు: చేపలు ఎరను తినడం (తె. 38).

మేల్‌పాక్‌కోల్: తెరచాపకు రెండోవైపువున్న వెదురు కొయ్య (కో, 1, 3).

మేల: తెప్ప పైభాగం (కో. 7).

మేలకి: సముద్రంమీద బాగా దూరం వెళ్ళినప్పుడు సముద్రతీరం కనుపించకపోయినపుడు అనేమాట (కో. 46).

మేలాబర్రికొంబు: తెప్పను మొత్తం ఐదుకొయ్యలతో నిర్మిస్తారు. అందులో ముందువైపున్న కొయ్యను మేలాబర్రికొంబు అంటారు. 'కొంబు' అనగా కొయ్య అని అర్థం (కో. 1).

మేలాయ్: పెరివలలో తిత్తి తర్వాత వలభాగం పేరు. ఇదే మేలామ్ (కో. 5).

మేలిచెక్క: పడవ కిందవైపు, మూలనవేసిన చెక్క (కో. 38).

మేలిమడి: రూ. చూ. మేలుమడి (కో. 12, 47).

మేలిముక్కలు: పడవలో వంకరగాఉన్న భాగాలు

(కో. 34).

మేలుమడి: రూ. మేల్మడి, మేలిమడి: వలమడి అంటే చేపలు చిక్కుకొనే చిక్కని కన్నులతో అల్లిన భాగంలో చిక్కని కళ్ళున్న ప్రదేశం. 700 కళ్ళుంటాయి. 6 పోగులుకలిపి అల్లినది (కో. 12, 39, 45, 47, 49, 53, 54).

మేల్మడి: రూ. చూ. మేలుమడి (తె. 18).

మేళ్: మడినుంచి కిందకు మేళలను అల్లుతారు. ఇవి మడికి అతుకబడిఉండే తోకలాంటి రెండు భాగాలు. ఇందులోనుంచి చేపలు మడిలో చిక్కుకుంటాయి (కో. 1).

మేవ: చూపుడువేలు పొడవుండే యీ సన్నరకం తెలుపురంగుచేప నోరు చిన్నది. తోక వెడల్పు తక్కువ. బొడ్డు, పేగులు, జన ఉంటుంది. వెన్ను మీద చార, వీపురెక్క కలిగిఉంటుంది. పథ్యానికి మంచిదంటారు. బాలింతలు తింటే పాలుపడతాయంటారు (కో. 15, 16, 22-24).

మేవరం: రూ. మేవారం: 1. దరాగుపైన ఉండేకర్ర. దీనికి సేకకర్రగాని, గుగ్గిలం కర్రగాని ఉపయోగిస్తారు. సుమారు 10 గజాల పొడవుంటుంది (కో. 54). 2. పప్పడంపై చెక్క (కో. 34).

మేవారం: రూ. చూ. మేవరం (కో. 50).

మేస్త్రీలు: పడవలను నిర్మించేవారు (కో. 45).

మైదానంచేయు: చేప గుడ్లుపెట్టే ప్రదేశాన్ని అనువుగా తయారుచేయడం (తె. 12).

మైదాపిండి: రొయ్య చేపలు పడడానికి చేపలకెరగా వాడబడే పదార్థం (కో. 20, 31).

మైనగం: తెప్ప మధ్యభాగం (కో. 53).

మైపాడు: రూ. మైవాలు (కో. 34).

మైపిరీసి: తెరచాప మధ్యభాగం (కో. 38).

మైపుముల్లు: చేప శరీరంపైన పొడవుగా ఉండే ముల్లు (కో. 16).

మైపురేకులు: తెరచాపలో దమానురేకుకు మీదరేకుకు మధ్యగల మిట్టభాగాలు (కో. 45).

మైపోరం: వల (ఇరగొల) మధ్యభాగం (కో. 47).

మైల: వలకు తగుల్కొనే మట్టి, చెత్త మొదలగునవి (రా. 36).

మైలచేపలు: పర్యా. చూ. బండవాకురుగాల్లు: సుమారు నాలుగు అంగుళాల పొడవున ఒక అంగుళం వెడల్పున సన్నగావుండే నలుపురంగు చేప. మూతి కిందివైపుకు ఉంటుంది. పొలుసు చిన్నది. కొడిపెల నమూనాలో ఉంటుందిచేప. తోక కత్తెరతోక. బండలు నాకుతుంది అంటారు (తె. 13).

మైలదీయు: చేపలు శుద్ధిచేయడం (తె. 37, 38).

మైలశుద్ధితీరు: ఇది ఒక ఆచారం. ఇంటిలో ఎవరైనా చనిపోతే ఆ యింటిలో దేవునికికూడా మైలదీస్తారు. అంటు పోగొట్టుకుంటారు. ఇంట్లో సూతకమొస్తే దేవుడికికూడా సూతకం వచ్చినట్లుగా భావిస్తారు (తె. 38).

మైలాపుగుల్ల: శరీరంపై గుల్ల తెలుపురంగులో ముళ్ళు ముళ్ళుగా ఉంటుంది. లోపల పురుగుంటుంది. సముద్రంలో దొరుకుతుంది (కో. 14).

మైలు: చేపల కడుపులోనుంచి మైలతీసి చేపలను ఉప్పులో ఊరవేస్తారు (కో. 54).

మైవాలు: రూ. చూ. మైపాదు (కో. 34).

మైశమ్మ: రూ. మైసమ్మ; పర్యా. మత్స్యమ్మ: ఒక గ్రామదేవత. ఈమెకు కోపంవస్తే మనిషికి పూనకం వస్తుంది. మొక్కుబళ్ళు చెల్లించుకోవలసి వస్తుంది. పూనకం వచ్చిన మనిషి నిప్పులు తొక్కుతాడు. కాళ్ళు కాలవు. ఈమె వీళ్ళ కులదేవత. చెరువుగట్టున ఈమెకు పండుగచేస్తారు. ఒక రాయికి పసుపు కుంకుమలు పూసి, అగరువత్తులు వెలిగించి, అందరూ కుంకుమబొట్టు పెట్టుకుంటారు. కల్లు, నాలుగు పెద్ద చేపలు, తీపి వంటలు దేవతకు నైవేద్యంగా పెడతారు. ఒక గొర్రె ముఖం కడిగి, పసుపురాసి, కుంకుమ బొట్టుపెట్టి, కల్లు దానినోట్లోపోసి, చెవులుపట్టి పైకి లేవనెత్తి మైశమ్మకు చూపిస్తారు. గొర్రెను నిలబెట్టినచోట నిలబడి మొక్కుకొని, గొర్రెను బలియిస్తారు. దాని రక్తాన్ని నీళ్ళలో చల్లుతారు. కొత్త పిడతకు పసుపు కుంకుమలురాసి అగరు వత్తులు వెలిగించి నీళ్ళలో వదలిపెడతారు. ఆ గొర్రె మాంసాన్ని ప్రసాదంగా అందరూ పంచుకుంటారు (తె. 10, 19-21).

మైసపార: చూ. పార: పారజాతికి చెందిన చేప. సముద్రంలో దొరికేది. తింటారు. ఆగష్టునుండి జనవరి వరకు దొరుకుతాయి. ఇరగవల, పెద్దవల, అలివివల, కిలివల, మరవల, మడివలలో పడతారు. చిన్నచేపలు, నాచు, రొయ్యలు, పీతలు, నత్తలు ఈ చేపల ఆహారం. విశాఖపట్నం, పూడిమడక, భీమునిపట్నం, ఉప్పాడ, గంజాం, మొదలైన చోట్ల దొరుకుతాయి. ఒక అడుగు పొడవు పెరుగుతాయి. వీపుపై నీలం రంగు కలిసిన ఆకుపచ్చ రంగు; పక్కలు, కడుపుభాగం వెండికలిసిన ఊదా రంగులోను ఉంటాయి. మొప్పపై నల్లని మచ్చ

వుంటుంది. కిందిరెక్క నల్లగా ఉంటుంది. చిన్న వయసున నిడివిచారలు, శరీరంపైనుండి మొప్పల పైనున్న మచ్చలను కనపడనీయవు (కో. 45).

మైసమ్మ: రూ. చూ. మైశమ్మ (తె. 31).

మొక్క: రూ. చూ. మొక్కడాలు (కో. 5),

మొక్కడం: రూ. చూ. మొక్కడాలు (కో. 27).

మొక్కుడాలు: రూ. మొక్క, మొక్కడం: కర్రతో చేయబడిన చీలమేకు. కట్టుతాడులాగి బిగించిన తరువాత సళ్ళురాకుండా బిగించడాని కుపయోగపడుతుంది (కో. 47).

మొక్కనాచు: ఒకరకం నాచుమొక్క (కో. 36).

మొక్కకర్ర: తెప్పపక్కల వున్నపుల్ల. దీనికే కోలకర్ర కడతారు (కో. 10).

మొక్కిపుల్ల: కోలకర్ర కట్టేపుల్ల. పడవ అంచున కట్టి ఉంటుంది. కోలకర్ర పొరపాటున జారి నీటిలో పడకుండా ఉండేందుకు దీనికి కడతారు.

మొక్క: 1. తెప్ప అండలకు బిగించిన కొయ్య (కో. 54). 2. నావ వెనుకభాగంలో ముందుకు పొడుచుకు వచ్చిన కొయ్య (31). 3. ఒడ్డున కర్రకు పడవను తాళ్ళతో కట్టేందుకు వీలుగా పడవ ముందు వెనుకభాగంలో ఉన్న కొయ్యముక్కలు. అవరాంవైపు నాలుగు, అనేంవైపు నాలుగు ఉంటాయి (కో. 34, 37, 38). 4. సొకకర్ర తగిలించడానికి, తండు లాగడానికి కింద పంగలుగా ఉండే పడవ ఒకభాగం (కో. 7).

మొక్కులు: 1. పడవ నిర్మాణ సమయంలో పడవ కదలిపోకుండా పడవ వెనుక, ముందుభాగాల్లో అటుయిటూ పాతే రెండు కర్రముక్కలు (కో. 47). 2. పడవకు ముందు వెనుకలందు, పక్కనగల చిన్నకొయ్య దిమ్మెలు (కో. 32).

మొక్కుదిమ్మ: నావ వెనుకభాగంలో వుండే కొయ్య దిమ్మె. పొడవుగా ఉంటుంది (కో. 31).

మొక్కుపుల్ల: తెప్పలో తెడ్డు సాయంతో వెళ్ళతారు. తెడ్డుకర్రను లేక తండుకర్రను మొక్కుపుల్లకు కడతారు (కో. 10, 12, 14).

మొక్కుమీది చెక్కలు: అవరాం మొక్కపైనున్న చెక్కలు (కో. 34).

మొగ: 1. సముద్రంమీద వేటకు వెళ్ళడం (కో. 16). 2. కొలువ, సముద్రం కలిసేచోటు (కో. 38; రా. 35).

మొగకట్టె: తోపెడలో త్రిభుజాకారంలో కట్టిన మూడు కర్రలలో పొడవుకోలనబడేదాని చివరిభాగం. పొడవుగా ఉంటుంది. తోపెడను ఉపయోగించేటప్పుడు ఇక్కడే పట్టుకుంటారు (తె. 14).

మొగతోరణాలు: నాలుగు నక్షత్రాలు. రాత్రిపూట 12 గంటలకు పొడుస్తాయి (కో. 45).

మొగదారమ్మ: నిజాంపట్నం పల్లెవారి కులదైవం. ఈమెకు జాతరలు చేస్తారు. ఏటా కొలుపులు చేస్తారు. మేకపోతును సుడిబండి తిప్పుతారు (కో. 16).

మొగంసూరి: ఉ. మొగముసూరి; రూ. మొగసేరులు: తెప్పకొమ్మలు (కొయ్యలు) అణీం, అవరాంవైపు వెడల్పు తగ్గి తేలివుంటాయి. ఆ కొమ్మలను మొగుసూరులు అంటారు (కో. 45).

మొగరం: ఎత్తిడి ముందుభాగం (రా. 21).

మొగలతాడు: దేవుడౌల ముందు కొసలకు కట్టే జనపనారతాడు (కో. 35).

మొగల్లచెరువు: చేపలుండే ప్రదేశం (తె. 3).

మొగసేరులు: రూ. చూ. మొగంసూరి (కో. 45).

మొగాకు: తాటేకులలో లేత ఆకులు. వీటిలో చేపల బుట్టలల్లుతారు (రా. 3).

మొగారం: రూ. మొగాలం. పుల్లఎత్తిలి ముందు భాగాన్ని మొగారం అంటారు (రా. 21).

మొగాలం: రూ. చూ. మొగారం (రా. 20, 21).

మొగిజెల్ల: రూ. చూ. మొగుజెల్ల (కో. 45).

మొగిలిసన్న: మొగిలిచెట్టునార. దీనితో కొడమ, ఊత, మావు, గూద, మొదలైన వాటి పుల్లలను, అసులను కడతారు (తె. 8).

మొగిలిసన్నకట్టు: ఇదొక చెట్టునార. దీనితో కొడమపుల్లల బిగించి కడతారు (తె. 14).

మొగులంతబారు: మబ్బులుకమ్మిన సమయం. చేప గుడ్లుపెట్టే సమయం (తె. 12).

మొగులులావ: మాగతాడు గాలంలో గాలాలుకట్టే భాగం పేరు. ఈ భాగంలో అనేక చిన్నతాళ్ళు (అరితాళ్ళు) కట్టి వానికి గాలాలు కడతారు (కో. 54).

మొగువాజాం: కొయ్యలో అమర్చినతాడు (కో. 22).

మొగులు: 'చుక్కాని'కి అమర్చిన పెద్దకర్ర (కో.37).

మొగులుతొరపనం: చెక్కలకి పెద్ద రంధ్రాలు చేసే తొరపనం (కో. 37).

మొగుల్పచ్చుర: 1. రాత్రిసమయం. చీకటి మబ్బులో చేపలు పడతాయని జాలరుల నమ్మకం. 2. ఆకాశంలో మబ్బు కమ్ముకున్నప్పుడు చేపలకు గర్భధారణం జరుగుతుంది (తె. 8).

మొగులుతెప్పలు: మబ్బులు (తె. 19).

మొగుసూరులు: రూ. చూ. మొగంసూరి (కో. 16, 45).

మొటకన్ను: వల అల్లేసమయంలో మొదట అల్లిన కన్నులవరుస (రా. 16).

మొటిమ: చేప గూబలు. (లేదా) మొప్పలు (రా. 9).

మొట్ట: సుమారు మూరెడుపొడవు, ఆరేడు అంగుళాల వెడల్పుఉండే యీ చేప పూర్తిగా నలుపుగాను, కడుపు కింద తెల్లమచ్చలతోను ఉంటుంది. పొలుసు పైసా వెడల్పునుంటుంది. నీటిపైన గుడ్లుపెట్టి, పిల్లలుచేసి వాటిని పెంచుతుంది. పురుగులు, చిన్న చేపలు, చిన్నకప్పలు దీని ఆహారం (తె. 14, 18-21).

మొట్టికాయిలోడు: పర్యా. చూ. ఉలస: వీటిని Mahseer అంటారు. మంచినీటి చేప. మొద్దు పెదిమలు, పెద్దతల. 2 లేక 4 మీసాలుంటాయి. పెద్దపొలుసు. వీపురెక్క చిన్నది. కిందిరెక్క, గుదంరెక్క ఉంటాయి. 5 అంగుళాలదాకా పొడవు పెరుగుతుంది. మూతి చిన్నది. సన్నగాఉంటుంది. పొట్టుండదు. నలుపురంగు. ఎరుపురంగులోకూడా ఉంటాయి. తోక సన్నం (కో. 50).

మొట్టకిస్కలు: పర్యా. చూ. గురిజెలు: పొడవు 3 అంగుళాలనుంచి 8 అంగుళాలవరకూ, వెడల్పు అంగుళంనుంచి 3 అంగుళాలవరకూ, ఎత్తు 2 నుంచి 4 అంగుళాలవరకూ ఉంటుంది. మూతి వెడల్పుగా మాలపంకిడిగాడువలె గుండ్రంగా ఉంటుంది. వెన్నున, పక్కల, కింద చెంపలవద్ద రెండూ ఈకె లుంటాయి. వెన్నున అడుగునఉండే ఈకలు చివరి దాకాఉంటాయి. మీసాలుండవు. ముల్లుండదు. ఆకారం కొర్రమట్టవలె ఉంటుంది. కాని దానికంటె చిన్నది. జల్లిగాఉంటుంది. తోక, పొట్టుండవు. పొట్టులాగా చిన్న చిన్న చుక్కలుంటాయి. నలుపు రంగులో ఉంటుంది. ఎక్కువగా దొరుకుతాయి. పిల్లలను చేసి పెంచుతుంది (తె. 14).

మొట్టితోపువల: మూడుకర్రలు త్రిభుజాకారంగా కట్టి యీ తాడును పైకి తెస్తారు. యీ తాడుపైకి లాగితే వలపైకి వస్తుంది. దీనికల్లిన వలకళ్ళు పెద్దవి. దీనికి 20 నెంబరు నూలును వాడుతారు. కన్ను వేలు పరి మాణంలో ఉంటుంది (తె. 11, 25, 27).

మొట్టపిల్ల: జానెడు పొడవు పెరిగే యీ చేప నల్లగా లావుగా ఉంటుంది. వెన్నునుంచి తోకవరకూ ఒకటే ఈక ఉంటుంది. పొలుసుంటుంది. బొత్తకింద నుంచి తోకవరకూ ఒకటే ఈక చిన్నదిగా ఉంటుంది. మూతి పొడవుగా కొంచెం వెడల్పు ఉంటుంది (తె. 24).

మొట్టవల: విసురువలల్లో ఇదొకరకం. 20 నెంబరు నూలుతో వల అల్లుతారు. కన్ను మూడువేళ్ళ పరి మాణంలో ఉంటుంది. ఐదు కన్నులకొక ఇనుప పూస వేస్తారు. మొట్టలు, చిత్రలు, గెండలు మొదల యిన చేపలు పడతాయి (తె. 20, 21).

మొద్దుగెడ: కొనదోనెలో ఫీు అనే భాగంలో ఉండే కొద్దిపాటి పొడుగుచెక్క (కో. 31).

మొత్త: ఉ. మొత్తా; రూ. మొత్తల్, మొత్తావ: దోనె ముందు లావాటి భాగం. ఇది తాటిచెట్టు మొవలు తొలిచిచేస్తారు (కో. 16, 26, 27, 51).

మొత్తల్: రూ, చూ. మొత్త (కో. 42).

మొత్తా: రూ. చూ. మొత్త (కో. 51).

మొత్తాడు: విసురువలలో ఇది వల కిందిభాగంలో ఇనుప పూసలనుండి గూర్చినతాడు. వలకు కిందిభాగంలో మొలతాడువలె ఉండెడిది. దీనికి 20 నెంబరు నూలు 100 పోగులు పోసి తాడుగా పేనుతారు (కో. 21).

మొత్తావ: రూ. చూ. మొత్త (కో. 42).

మొదకొండ: వెన్నుమీద నలుపుగా పొట్టకింద తెలుపుగా ఉండే యీ చేపతోక చిన్నది. చేప సన్నది (కో. 5).

మొదటోరం: ఇరగొల మొదటి భాగంపేరే మొద టోరం అంటారు (కో. 47).

మొదలిజాము: రాత్రి 10 గంటంలోపు కాలం(తె.16).

మొదలు: వల అల్లడానికి ఉపయోగించే బద్దలో పలకగా ఉండే భాగం (తె. 29).

మొదలుకంగు: పక్కదేవువల ముందువైపున్న వల తాడు (కో. 31).

మొదలుముక్కలు: విసురువలకు రెండు చివరల వున్న కర్రలు. ఇది పట్టుకుని ఇద్దరు మనుష్యులు నీటిలో దిగి వలను లాగుతారు (తె. 48).

మొదల్లు: బుట్టలుమూతికి చుట్టూ కట్టబడిన కట్టు (తె. 12).

మొదాలం: కొడమ మొదటిభాగం (రా. 23).

మొద్దులు: లోతునీటిలోనికి చేపలకు వెళ్ళేటప్పుడు నీటిపైన వెళ్తారు. తాటి, పొలికెజాతి పెద్దకర్రలు వాడుతారు. పొట్టకింద వీటిని వేసుకొని వెళతారు. చిన్నవయితే మానుముక్కలు తెగగొట్టి జాయింటు చేసి 4, 5 ముక్కలు నారతో కడతారు. గడ్డిచెత్త పైన వేసిన మొద్దులు అక్కడ ఇక్కడ కడతారు (కో. 18; తె. 4, 6, 14; రా. 35).

మొద్దుచెక్కలు: మొద్దుతెప్పకు వేసినచెక్కలు (తె.9)

మొద్దెట్లు: మానును ముక్కలుగా కోసిన తరవాత పడవకు సరిపోయే సమాన భాగాలుగా తయారు చేయడానికి ఉపయోగించే సాధనం (కో. 47).

మొన: 1. కదురు బిళ్ళ కిందవుండేకమ్మి అడుగు భాగం (రా. 3); 2. గాలంలో ఎరలు గుచ్చే ఇనుపముక్క. దీని చివర మొనదేలి ఉంటుంది (కో. 16, 31, 50; తె. 6); 3. గిలిమీటు అడుగు సూదివంటి భాగం. ఈ భాగం కొయ్యపైన బెట్టి గిలిమీటు తిప్పితే రంధ్రం పడుతుంది (కో. 37, 54).

మొనజెల్ల: చూ. జెల్లజాతిచేప. కొంచెం పొడవు. పొట్టుండదు. తెలుపురంగులో ఉంటుంది. పంగతో కుంటుంది. వీపుమీద ముల్లుంటుంది. చెంపలకు ముల్లుంటాయి. మీసాలుంటాయి (తె. 28).

మొప్పలు: రూ. మొప్పె; పర్యా. చెక్కులు, చెంపలు, చెమికలు, చెలిమెలు, జెగ్గలు, దవడలు, శంకలు, గజులు: చేపల చెంపలకింది లేక లోపలిభాగం. ఎరుపు రంగులో ఉంటాయి. ఊపిరి పీల్చే అవయవం (కో. 53).

మొప్పె: రూ. చూ. మొప్ప (రా. 11, 12).

మొయ: రూ. చూ. మొయ్య (కో. 3, 7, 47).

మొయిలు పర్యా. చూ. మేఘం: 1. రాత్రిసమయం. చీకటిమబ్బులో చేపలు పడతాయని జాలరుల నమ్మకం. 2. ఆకాశంలో మబ్బు కమ్ముకున్నప్పుడు చేపలకు గర్భధారణం జరుగుతుంది (రా. 13).

మొయిలేరుచుట్టు: ఇరగొల కన్నులలెక్క. వలలో ఒకభాగం (కో. 5).

మొయ్య: ఉ. మొయ్యి. రూ. మొయ: వెన్నుమీద నల్లగా పొట్టకింద తెల్లగా ఉండే యీ చేప జానెడు నుంచి సుమారు రెండు మూరల దాకా పొడవు పెరుగుతుంది. పొలుసు, మీసాలూ ఉండవు. కొన్ని చేపలు ఎర్రగా ఉంటాయి. శరీరంమీద నల్లగా ముగ్గులలాగా చారలుంటాయి. ముక్కుదగ్గర సన్నగా శరీరం మధ్యలో వెడల్పుగా, తోకవైపు సన్నగా ఉంటుంది. సుమారు అరకిలో బరువు తూగుతుంది. ఈ చేపను పథ్యానికి వాడుతారు. జ్వరం వచ్చిన వారికి ఉపయోగపడుతుందట. దీని పొట్ట గుండ్రంగా ఉంటుంది. తోక జల్లితోక. పంగచీలి ఉంటుంది. ముళ్ళుంటాయి. మొప్పలదగ్గర రెండు, వీపున ఒకటి, బొత్తకింద ఒకటి ఈకెలుంటాయి. వీపురెక్క చిన్నదిగా ఉండి, కింది రెక్కకంటె వెనుక భాగంలో ఉంటుంది. గుదంరెక్క చిన్నది. తోక దగ్గర నల్లటిముక్క ఉంటుంది. దీని పెదిమలు మొద్దుగాను, తలకొంచెం పెద్దదిగానూ ఉంటాయి. చెరువులోని మట్టి, నాచు, విత్తనాలు, పీతలు, నత్తలు, వానపాములు మొ॥నవి వీటి ఆహారం. వర్షాకాలంలో నీటి కెదురీదుతూ ఆడచేప గుడ్లుపెడు తుంది. మగచేప జనన ద్రవాన్ని విడుస్తుంది. ఆ గుడ్లు పిల్లలవుతాయి. కట్ల చేప, బండజెల్ల లాంటి చేపలను పట్టడానికి యీ చేపను ఎరగా వాడుతారు. మంచినీటి చెరువులలో, నదులలో దొరుకుతాయి. చాలా రుచిగల చేప (కో. 3, 7, 12, 15, 16, 20, 47; తె. 3, 11, 13, 18, 20, 23-28, 30, 33; రా. 14); జ. రూ: చిన్న—, జింగు—, జిత్త—, నాగ—, పండు—, పీతి—, పెద్ద—, మంటి—, ముగు—, ముర్రు—, తెల్లముర్రు—, నల్లముర్రు—, సాని— .

మొయ్యలకచ్చువల: రెండువేళ్ళు దూరేంత కన్ను పరిమాణం ఉంటుంది. మొయ్యచేపలు పడేవల (తె. 34).

మొయ్యి: రూ. చూ. మొయ్య (కో. 20).

మొయ్యిచేపలవల: జూవల వలెనే ఉంటుంది. ఇద్దరువాడతారు (కో. 6).

మొరవ: ఉ. మోరవ; రూ. మర్రవ: సముద్రంలో దొరికే యీ చేప సుమారు ఏడెనిమిది అంగుళాల పొడవు, రెండుమూడు అంగుళాల వెడల్పు ఉంటుంది. వీపురెక్క ఒకటి ఉంటుంది. శరీరం పొడవుగా ఉండి, పక్కలకు అదమబడి వుంటుంది. ముక్కు సూదిగా వుంటుంది. చిన్న పళ్ళుంటాయి. కిందిరెక్క, వీపురెక్కకింద ఉంటుంది. గుదంరెక్క వీపురెక్క వెనుకగా ఉంటుంది. తోకరెక్క బాగా చీలి వుంటుంది. శరీరం చిక్కటి ఆకుపచ్చరంగులో ఉండి నీలం రంగుమరక కలిగి వుంటుంది. దీని కళ్ళు తెల్లగా ఉంటాయి. ఇవి సముద్రంలో గుంపు లుగుంపులుగా తిరుగాడుతుంటాయి. ఏకకణజీవులు, చిన్నచిన్న జలచరాలు దీని ఆహారం. మార్చి-సెప్టెంబరు నెలల్లో ఇవి గుడ్లు పెడతాయి. పెద్దవల, బడివలలలో వీటిని పడతారు. ఫిబ్రవరి-నవంబరు నెలలలో ఇవి ఎక్కువగా దొరుకుతాయి (కో. 38, 44, 45, 49, 50, 53, 54; రా. 21); జ. రూ. కను—, కోటు—, కోడి—, తెల్ల—, నల్ల—, పెద్ద—, పెద్దకన్ను—, బల్ల— .

మొరాతాడు: పరమాన్కర్ర కిందిభాగంలో కట్టిన తాడు (కో. 50).

మొర్రుబొద్దు: మొయ్యజాతి రాతిచేప. ఎరుపు

రంగులో ఉంటుంది (కో. 45). జ. రూ. నల్ల మొర్రు బొడ్డు.

మొల: కదురు పైభాగంను కాల్ అంటారు. దారం వడికేటప్పుడు మెలికవేస్తారు. దారంతో 'కాల్'కి మెలికవేసిక భాగాన్ని మొల అంటారు (కో. 53). 2. ఇంటిముందర గోడలకు మేకులుకొట్టి వలలు ఆరవేయడానికి మొల అంటారు (కో. 53; తె. 15, 23, 24, 26).

మొలగ: రూ. ములగ, ముంగమార్పు: ఇది సుమారు రెండు అడుగులనుంచి ఆరు అడుగులదాకా పొడవు పెరుగుతుంది. రెండునుంచి 15 కిలోల బరువు దాకా తూగుతుంది. నల్లగా ఉండే ఈ చేపను పాము చేప అంటారు. కుందేలు చెవులవంటి చెవులు రెండుంటాయి. తల వెనుక రెండు రెక్కలుంటాయి. వెన్నుమీద సన్నరెక్క తలనుంచి తోకదాకా ఉంటుంది. దీనికి కరిచే స్వభావముంది. ఇది కరిస్తే కొంచెం బాధ, మంట కలుగుతుంది. వాగులలో, వంకలలో, చెరువులలో, దొరువులలో దొరికే యీ చేప పెద్దరకానికి చెందింది. లోతు నీళ్ళలో సొరంగం చేసుకుని దాగి ఉంటుంది. రాత్రివేళల్లో పైకివచ్చి ఆహారాన్ని సంపాదించుకుంటుంది. చిన్నచిన్న చేపలు, కప్పలు మొదలైనవి వీటి ఆహారం. వలపన్ని పడతారు (కో. 51; రా. 26).

మొలతాడు: పర్యా. చూ. చేతాడు: పొడవైన తాడు. వలను నీటిలోనికి విసరటానికి, వలను నీటినుంచి లాగడానికి ఉపయోగపడుతుంది. వల విసిరేటప్పుడు చేతాడును చేతికి చుట్టుకుంటారు. అందుచేత చేతాడు అనిపేరు. ఈ తాడు వలలనుబట్టి ఉంటుంది. పెద్ద పెద్ద వలలలో కొబ్బరి నారతాడు, చిన్న వలలలో నూలుతాడు వాడుతారు. 20 లేదా 30 నెంబరు నూలు 20 నుంచి 100 పోగులదాకా పోసి తయారు చేస్తారు. 10 నెంబరు నూలు 14 నుంచి 30 దాకా పోగులు పోసి తయారుచేస్తారు. ఒరుసొాల, పురొాల, పెద్దవల, సన్నపువల, ఏడెల, ఎద్దరొాల, అనొాకల, పల్చటొాల, అరొాల మొదలయిన వలలకు ఈ చేతాడు ఉపయోగం ఎక్కువగా ఉంటుతిది (తె. 11).

మొలలు: తోపెలలో కర్రకు, కర్రకు కలిపి కట్టిన కట్లు (తె. 21).

మొసలి: జలచరాలలో ప్రమాదకరమైనది. ఇది మనిషిని సైతం పట్టి తినగలదు. ముట్టెపొడవు. రంపపుతోక. నదులలో, సముద్రంలో ఉంటుంది (తె. 15).

మొసలిచేదుకట్టు: వైద్యానికుపయోగిస్తారు (కో. 33).

మొవ్వాకు: తాటిచెట్టు ఆకు. శైశవదశలో వుండగానే చుట్టగా అల్లుతారు. ఆ తాటేకు చిన్న ఆకునే మొవ్వాకు అంటారు (కో. 5).

మొహర్ దిరుండ: గాలం తాడుకు గుర్తుకోసం కట్టిన నెమలి ఈక (తె. 9).

మోక: పడవ ముందుభాగం (కో. 22).

మోకచేతివల: రూ. చూ. మోచేతివల (కో. 22, 30, 35).

మోకాటిలోతు: నీటిలో మోకాలు మునిగేవరకు వస్తే మోకాలు లోతు అంటారు. ఈ లోతుగల నీటిలో తవుడు వుండతో చేపలు పడతారు (రా. 16).

మోకు: బొట్టొలను లాగడాని కుపయోగించే పరికరం. అటు వంద ఇటు వంద బారలు పొడుగుంటుంది (కో. 9).

మోకుతాడు: ముక్కుట్టుకు కట్టిన మోకు. దీనికి గాలాలు కట్టబడి ఉంటాయి (కో. 31).

మోగపీత: నల్లగా ఉండే ఒకరకం ఎండ్రకాయ (కో. 45).

మోకాటిలోతునీరు: రూ. మోకాల్లోతు నీరు. చెరువులలో సుమారు మోకాలు లోతుండే నీరు. ఈ నీళ్ళలో దిగి చేపలను పడతారు (తె. 23, 24).

మోకాల్లోతునీరు: రూ. చూ. మోకాటి లోతునీరు (తె. 24).

మోచేతివల: ఉ. మోచేతొల; రూ. మోకచేతివల, మోచేవల, మోచేయివల; పర్యా. ఒరుసొాల, నూనువల: విసురువలల జాతివల. ఈ వలను 40, 60 నెంబరు నూలుతో అల్లుతారు. దాదాపు 1080 నుంచి 4000ల దాకా కన్నులుంటాయి. కన్నుపరిమాణం చిటికెనవేలు మొదలుకొని బెత్త వరకుంటుంది. పోనుపోను కన్ను పరిమాణం పెరుగుతుంది. మోచేతికి తగిలించుకొని విసిరేది కాబట్టి మోచేతివల అనిపేరు. వల కిందిభాగాన సీసంతో తయారుచేసిన పూసలు వలను నీట ముంచడానికి వాడుతారు. నదులమీద, కాలువల మీద, చెరువులలో ఈ వలను వాడుతారు. కొల్లేరు సరస్సులో కూడా వాడుతారు. ఈ వల వాడటానికి ఒక మనిషి సరిపోతాడు. సముద్రంలో నావమీద వెళ్ళే ఒకడు వల వేస్తుంటాడు. ఒకడు వల తీస్తుంటాడు. ఇందులో రొయ్యలు, కవ్వళ్ళు,

కణిసెలు, నెరుసులు, బొచ్చెలు, గెండలు, కసిరాయిలు పడతాయి (కో. 4, 27, 28, 30, 33, 36, 45).

మోచేవల: రూ. చూ. మోచేతివల (కో. 45).

మోచ్చేప: పర్యా. చూ. కవ్వళ్ళు: తెలుపు, నీలం కలిసిన వర్ణంలో ఉండే ఈ చేప సుమారు ఆరంగుళాల పొడవు, రెండంగుళాల వెడల్పు ఉంటుంది. వెన్ను ఆరంగుళాల దళసరిగా ఉంటుంది. సముద్రంలో సుమారు నాలుగైదు మైళ్ళ దూరంలో నీటి పైభాగాన్నే దొరుకుతుంది (కో. 53).

మోజ: రూ. మోజా, మోద: పడవ మరమ్మత్తుల కాలంలో పడవ చెక్కలమధ్య చీకిపోయిన తాళ్ళను బయటకు లాగే ఇనుపపరికరం. దీని ముందుభాగం వంకర తిరిగి ఉంటుంది. వెనుకభాగం గుండ్రంగా మెలిక తిరిగి ఉంటుంది (కో. 15, 16, 35, 37, 38, 45, 49–51; తె. 41).

మోజెల్ల: ఒకరకం జెల్లజాతి చేప (కో. 36, 38).

మోట: పెద్ద (తె. 41).

మోటావాళ్ళు: రూ. మోటువాళ్ళు; పర్యా. మోటుకూళాలు: లారీనుంచి పడవలోనికి సరుకు ఎత్తేవారు (కో. 1, 17).

మోటుకూళాలు: పర్యా. చూ. మోటావాళ్ళు: లారీల నుంచి పడవలోనికి సరుకు ఎత్తేవారు (కో. 17).

మోటువాళ్ళు: రూ. చూ. మోటావాళ్ళ (కో. 17).

మొడికారి: బెస్తలలో ఎవరైనా చనిపోతే చేసే అశుభకార్యం. కాకులకు పిండం పెడతారు. కాకులు పిండం ముట్టేవరకు వీరు భోజనం చేయరు. ఆరోజు మాంసాహారం మాని, తీపి, పప్పు, చారు తింటారు (ఘా. 21).

మోడీలు: కత్తావకు (తెడ్డు), కత్తావబద్దకు కలిపి బిగించిన మేకులు. ఇవి ఇనుపమేకులు (కో. 50).

మోడెం: నీటిమీద కనిపించే పొగమంచు (తె. 41).

మోతికుంట: చేపలుదొరికే ప్రదేశం (తె. 21).

మోతెచెరువు: చేపలుదొరికే ప్రదేశం (తె. 22).

మోద: రూ. చూ. మోజ (కో. 19).

మోదగుల్ల: రెండుకాళ్ళనుకలిగి పొడవుగాఉండే ఒక రకం గుల్ల (కో. 54).

మోపు: 1. ఎక్కువ 2. మోపుచేయు=ఎక్కుపెట్టు, తలపెట్టు (తె. 38) 3. నెంబరు, గుర్తు. ఉదా. ఇరవై మోపు నూలు (కో. 50).

మోపుకట్ట: రెండోపక్క వల గుర్తుపట్టడానికి కట్టే కట్ట (రా. 7).

మోపుతాడు: వల పైభాగంలో అంటే ఒక చివరి భాగంలోఉండే తాడు. వలను మోయడానికి వీలైనంత బరువుగా, గట్టిగా లావుగాఉంటుంది. కొబ్బరి పీచుతో నేస్తారు (కో. 7).

మోపుచేయు: తుంగను దగ్గరకులాగుట (తె. 10).

మోరగుడు: పర్యా. చూ. కోనాం: దీనిని కోనుమా అనికూడా అంటారు. నల్లటిమచ్చలుకలిగి, తోక నుంచి బుర్రవరకు రెండు జీరలుకలిగి ఉంటుంది. గీతనుంచి పైభాగం నలుపు, కిందిభాగం తెలుపు, ఇది వంజరంజాతి చేప. మంచి రుచిగల చేప. పథ్యానికి ఉపయోగిస్తారు (కో. 54).

మోరజెల్ల: పర్యా. చూ. ముట్టిజెల్ల; చూ. జెల్ల: జెల్ల జాతి చేప. వెన్నుపైన ఒకరెక్క, తోకదగ్గర ఒక రెక్క కలిగిఉండి, తోకదగ్గర చీలి పైభాగం కోసుగా ఉంటుంది. వెన్నురెక్క కిందిభాగంలో ఒక రెక్క, తోకదగ్గర ఒక అంగుళందూరంలో రెక్కఉంటాయి. మొప్పలదగ్గర ముళ్ళు. 6 మీసాలు; నోరు వెడల్పు, వెన్నుదగ్గర ఎత్తుకలిగి ఉంటుంది. తల బారుగా ఉంటుంది. అరగజం పొడవుంటుంది (కో. 29; రా. 15).

మోరపక్కి: వీపుమీద నల్లగా, కిందిభాగం తెల్లగా, మూతి సన్నగా సుమారు అరచేతివెడల్పున వుండే పక్కిజాతి చేప. పక్కికంటె పెద్దది (రా. 18, 21).

మోరె: తొత్తకు మధ్యభాగానవుండే తాటాకు కట్లు (తె. 20, 21).

మోరెల్: తొత్తమూతికి చుట్టూ కట్టినకట్టు (తె.20,21).

మోలిపాట: జాలరివాళ్ళు చేపలు వేటాడేసమయంలో సరదాగా పాడుకునే పాట (కో. 47).

మోళం: దట్టంగా పట్టినమంచు (కో. 33).

మోసు: రూ. మోసె: అడుగునుంచి అరగజంపొడవు పెరిగే ఈ చేప తెలుపురంగులో ఉంటుంది. వెన్ను మీద నల్లగాఉంటుంది. పొలుసు పైసావెడల్పున ఉంటుంది. ముట్టె సన్నం తోకపంగ చీలిఉంటుంది. ముట్టె పైభాగం నలుపు. ముట్టెచుట్టూ పొడవైన ఈకలుంటాయి. ఈకలన్నీ పంగచీలి వుంటాయి. దీనిమూతి పొడవు. తోక నలుపురంగులో, కడుపు నీలిరంగులో ఉంటాయి. చేప గుండ్రంగా నాలుగు అంగుళాల వెడల్పునఉంటుంది. ఇవి ఏటిచేపలను పోలివుంటాయి. కొన్ని ఎరుపురంగులో కూడా వుంటాయి. ముళ్ళు, మీసాలువుండవు. వాలగచేప కంటె పొడవుగాఉంటుంది. వెన్నుమీద, పొట్టకింద సన్నటి ఈకలుంటాయి. కొన్నిటికి వెన్నుమీద,

పక్కల ముళ్ళుంటాయి. మంచి రుచిగల చేపలు నోరు చిన్నది. రేగడిమట్టితింటుంది. వర్షాకాలంలో చేలలో మురికినీళ్ళలో, మంచినీటి కాలువలలో దొరుకుతాయి. సంయోగంవల్ల గుడ్లు పెడుతుంది (కో. 4, 5, 24, 25, 27-30, 34, 36, 40, 42; తె. 18, 29, 33, 37, 39-41; రా. 35) జ. రూ: ఎర్ర—, ఎర్రగళ్ళ—, కటారు—, కర్ర—, కొత్త—, గంగు—, గాడిద—, గురివింద—, గుర్రపు—, గెద్దాం—, గెద్దావా—, చేవరాయి—, జట్టువాయి—, జమిందారు—, జారు—, జెర్రి పోతుపొడుగు—, తీగె—, పెట్టమారి—, బంక—, బళ్ళారి—, బుగ్గల—, రాతి—.

మోసులవల: రూపాయిబేడ రేకుతెచ్చి ఆ పోగుతో ఈ వల అల్లుతారు. వడకుట ఉండదు. దీనికన్ను బెత్తెడు వెడల్పు. వల వెడల్పు 11, 12 కన్నులు వెడల్పుంటుంది (తె. 40).

మ్యాగాలు: పైకంగుతాడు (కో. 45).

య

యజమాని: పర్యా. కామందు: పడవ సొంతదారు (కో. 22).

యాగర్ర: వల అల్లే ఎబుంగర్ర. దీనికి దారంపెట్టి వల అల్లుతారు. వెదురుజాతి కర్రను వాడుతారు (కో. 17).

యాంగాలి: తెరచాపను ముందుకుతోసే గాలి (కో.38).

యాదవపున్నము: రూ. చూ. యాదవపున్నం (కో.45).

యాదవపున్నం: రూ. యాదపున్నం: గౌరి కళ్యాణం చేసే పున్నమ, వర్షాలుపడే కాలం (రా. 27).

యానాపిసుక: సముద్రపు ఇసుక (కో. 45).

యానాం: సముద్రం (కో. 31; తె. 4).

యామగాలి: తూర్పుగాలి. తెరచాపకు పట్టిస్తుంది (తె. 41).

యారవ: రూ. చూ. యారావ (కో. 54).

యారా: పడవ లోపలివైపు మధ్యనఉన్న 'ఊకి' చెక్క (కో. 5).

యారావ: రూ. యారవ, యారావు, యేరవ, యేరువా, యేరువ: పడవ నిర్మాణసమయంలో అడుగుభాగాన బలంగా ఉండేందుకువేసే కొయ్య. ఈ కొయ్యపైననే మిగిలిన పడవచెక్కలనుపెట్టి పడవను నిర్మిస్తారు (కో. 45, 47).

యారావు: రూ. చూ. యారావ (కో. 45).

యార్నాలబంతి: పెళ్ళయినపిల్ల కాపురానికి వచ్చేటపుడు యార్నాలుతెచ్చి తమ కులపువాళ్ళకుపెట్టే విందుభోజనం (కో. 16).

యార్నాలు: పెళ్ళైనపిల్ల కాపురానికి వచ్చేముందు తెచ్చే చీరెసారె (కో. 16).

యానాసొర్ర: పర్యా. చూ. నామాలసొర్ర; చూ. సొర్ర: సొర్రజాతి చేప. తలకాయ లావు. మచ్చ లుంటాయి.

యేరువాపక్కచెక్క: యేరువాపక్కను బిగించిన ఊకుచెక్క. సుమారు 7 అంగుళాల వెడల్పుంటుంది (కో. 26, 35).

యేలాం: రూ. యాలాం: సొరచేపవలె ఉంటుంది. దీని ముట్టె అడుగున రంపంవలె ముళ్ళుంటాయి. మనుష్యులను ఈ ముట్టెతోకొడుతుంది. చాలా ప్రమాదకరమైన చేప (కో. 15).

ర

రకంవారీ అమ్మకం: చేపలు చిన్నరకం, పెద్దరకం అని రకాలవారీగా ధర నిర్ణయించి అమ్ముతారు (కో. 38).

రంగపుగొరక: చూ. గొరక. గొరకజాతిచేప. తుమ్మెద వలె నలుపు. **తాటిచెట్లమీదకూడ పాకుతాయి**(కో.24).

రంగపువల: పర్యా. రంగంరెట్, రంగూన్‌నెట్, రంగూనొల, పెద్దొల: 100 బారల పొగవుంటుంది. 3 బారల ఎత్తు గుడ్డకు 30 బారలు. పైన కట్టలు కడతారు. ఈ వలను 20 నెంబరు నూలుతో అల్లుతారు. కన్నుపరిమాణం ఒకటినుంచి నాలుగు అంగుళాల వరకుంటుంది. ఇందులో పొలసలు, ఇలసలు, జల్లలు, గొరసలు మొదలైన చేపలు పడతాయి. ఈ వలను పుట్టిమీద వెళ్ళివేస్తారు. పూర్వం రంగూన్ నుండి తెప్పించేవారు (కో. 19, 20, 31, 33, 34, 38; రా. 35).

రంగప్పచెరువు: చేపలు దొరికే ప్రదేశం (తె. 30).

రంగం: టౌన్. దగ్గరలో ఉన్న పట్టణం (కో. 16).

రంగంరెట్: పర్యా. రంగుపొల; రూ. రంగూన్‌నెట్; వల వందబారలదాకా పొడవుంటుంది. కన్ను రెండు నుండి ఎనిమిది అంగుళాలదాకా వెడల్పుంటుంది. వరుసకు 800 కళ్ళుంటాయి. ముఖ్యంగా ఈ వల సిల్కుదారంతో వేస్తారు. అడుగువల పూమిని అను కొని ఉంటుంది. పూస ఉండదు. నాలుగుదారం కొక్క తణుకుకట్ట కడతారు. కండెవల ఆకారంలో ఉంటుంది వల. వల తేలటానికి పైన బెండ్లుకడతారు. కాలితాడు పంబమూది 3 పేటలు దారంతో వేస్తారు. గట్టున ఒక గూటం పాతి వలతాళ్ళు దానికి కట్టి వల

నీటిమధ్యలో వేస్తారు. నైలాన్ దారమైనప్పటికీ దీన్ని అరవేయాలి. చేతాడుకు ఒక గిర కట్టి అర వేస్తారు. ఈ వలలో మోసు, వాలగ, బొచ్చె, అజ్జు, పండుగప్ప, పులస, మూస, రాజెల్లలు, సుత్తిరాయి, మొదలయిన పెద్దచేపలు పడతాయి (తె. 41).

రంగు: **(Lutianus Argentimaculatus)**: పర్యా. తుండు, కలివియ్య: రంగు, తుండు, కలివియ్య మొ॥ చేపలు ఒకే జాతికి చెందినవి. వీటిని రంగు చేపలంటారు. తల సూదిగ ఉంటుంది. చిన్న పళ్ళుంటాయి. వీపు రెక్కలు ఒకటిగా కలిసిఉండి, బలమైన ముళ్ళు కలిగి ఉంటాయి. తోకరెక్క చదరంగా ఉంటుంది. మొప్ప వెనుకభాగంలో చిన్న ముళ్ళుండి రంపపుపళ్ళవలె అంచుకలిగి ఉంటుంది. రకరకాల రంగులు కలిగిఉంటాయి. సాధారణంగా తోకకు రెండువైపులా నల్లటి గార ఉంటుంది. రొయ్యలను, పీతలను, చిన్న చేపలను తింటుంది. సముద్రం ఒడ్డున ఉండే రాళ్ళసందుల్లో, మణిద్వీపాలలో ఉంటాయి. ఇవి అవసరాన్నిబట్టి రంగులుమార్చి చిన్న చేపలను, ఇతర జలచరాలను ఏమార్చి చంపి తింటుంటాయి. విశాఖపట్నం, కోనాడ, భీమునిపట్నం, పూడిమడక మొదలైన ప్రదేశాలలో దొరుకుతాయి. అలివివల, ఒలివి వలలతో పడతారు. వీటినిపట్టి ఒడ్డున పడవేసినపుడు కింది దొడను, పైదొడను విసురుగా విసురుతూ కత్తెరలాగా ఆడిస్తాయి. రెండు, మూడు అడుగుల వరకు పెరుగుతాయి. మంచి రుచిగల చేప (కో. 45).

రంగుకట్లు: వలలకుపైన తేలేందుకు కట్టే కట్టలు (కో. 45).

రంగుబొచ్చి: జేగురురంగు కలుపుకునే కుండపెంకు (కో. 34).

రంగూన్‌నెట్: రూ. చూ. రంగంరెట్ (రా. 31).

రంగూనువల: పర్యా. చూ. రంగపొల: వందబారల పొడవుంటుంది: 3 బారల ఎత్తు. గుడ్డకి 30 బారలు. పైన కట్టలు కడతారు. ఈ వలను 20 నెంబరు నూలుతో అల్లుతారు. కన్ను పరిమాణం ఒకటినుంచి నాల్గు అంగుళాల వరకుంటుంది. ఇందులో పొలసలు, ఇలసలు, జెల్లలు, గొరసలు మొదలయిన చేపలు పడతాయి. ఈ వలను పుట్టిమీద వెళ్ళివేస్తారు. పూర్వం రంగూన్ నుంచి తెప్పించేవారు (కో. 22, 36).

రట్టామడపటం: వల పొడవుగ వుండటంవలన కర్ర పొడవువరకు నేచి మరలా వలను వెనుకకుతిప్పటం (కో. 45).

రంధ్రం: కొడమలోఉండే ఆసు అనే భాగానికి ఉన్న రంధ్రం. దీనిలోనుంచే చేపలు కొడమలోనికి పోతాయి (రా. 23).

రంధ్రాలు: వలలకు కట్టలు కట్టేందుకు తాడుకట్టలో దూర్చేందుకు చేసిన రంధ్రాలు (కో. 51).

రపుమట్ట: పెద్దచేప (కో. 39).

రబ్బరుగోల: ఉ. లబ్బరుగోల, లబ్బరిగోల; పర్యా. చూ. రబ్బరుబెండు: ఇది రబ్బరుబెండు. దీనినే రబ్బరు ఫ్లోట్ అనికూడా అంటారు. తెప్పలను, వలలను, నీటిపై తేల్చేసాధనం. ఫిష్‌పారం వారు ఇస్తారు (తె. 13).

రబ్బరుట్యూబ్: చేపలవేటకోసం లోతునీటిలో ప్రయాణించే సాధనం (కో. 4).

రబ్బరుఫోర్సు: ఉ రబ్బరు ఫోర్స్; పర్యా. చూ. రబ్బరుబెండు: రబ్బరు బెండు. తెప్పలను, వలలను నీటిపై తేల్చే సాధనం. ఫిష్‌పారంవారు ఇస్తారు (చూ. చి. 39) (కో. 38).

రబ్బరుఫ్లోట్: పర్యా. చూ. రబ్బరుబెండు: రబ్బరు బెండు. తెప్పలను, వలలను నీటిపై తేల్చే సాధనం. ఫిష్‌పారం వారు ఇస్తారు. చూ. చి. 32 (తె. 14).

రబ్బరుబెండు: ఉ. లబ్బరుబెండు, లబ్బర్రెండు, లబ్బరిరెండు రబ్బరిబెండు, రబ్బర్రెండు; పర్యా. రబ్బరుఫోర్సు, రబ్బరుగోల, రబ్బరు ఫ్లోట్: రబ్బరుతో చేసిన సాధనం. వలలను, తెప్పలను నీటిపైతేల్చే సాధనం ఫిష్‌పారం వారు ఇస్తారు (చూ. చి. 35) (తె. 11).

రంపం: ఉ. రంపము, రంపాం, రొంపం, రొంపము: చెక్కలను కోసే ఇనుప పరికరం. పెద్దరంపాలకు రెండువైపులా పిడులుంటాయి. రంపాన్ని మొద్దు మీద పెట్టి ఇద్దరు వ్యక్తులు అటూ ఇటూ కుర్చొని లాగితే మొద్దు తెగుతుంది. చిన్నవాటికి ఒకవైపే పిడి ఉంటుంది. ఒక వ్యక్తే దీన్ని పట్టుకొని చెక్కలను కోస్తాడు (చూ.చి. 121) (కో. 1, 4, 9. 23, 47).

రంపంబావు: రంపం పిడికొయ్య. దీన్ని పట్టుకొని చెక్కలను కోస్తారు (కో34).

రంపంరేకు: రంపంలో పళ్ళులేని ఇనుపభాగం (కో. 22).

రంపె: ముళ్ళు (తె. 17).

రంబతాళ్ళు: దండుకర్ర (చాపలేపేకొయ్య) రెండు

చివరలకు వేసే కొబ్బరితాడు (కో. 45).

రంబరాలతాళ్ళు: తెరచాపను పైకిలేపే కొబ్బరితాళ్ళు (కో. 5).

రంబరాలు: రవాణా పడవ తెరచాప స్తంభానికి, పడవ అంచులకు కట్టిన తాళ్ళు. చాప స్తంభం పడిపోకుండా వీటిని కడతారు (కో. 13).

రవ్వగాలం: ఉ. రవ్వగేలం, రవ్వగేలాం, రొవ్వగేలం; పర్యా. చూ. చువ్వగాలం: ఇది ఒకరకమైన చిన్న తరగతిగాలం. 20 నెంబరు నూలు 8 పోగులు పోసి పడికిన మూడు బారల దారాన్ని, మూడు బారల చువ్వకు కడతారు. వానపాము, శనగపిండి ఎరగా వాడుతారు. బుడ్డపక్కలు మొదలైన చిన్నచేపలు పడతాయి. చువ్వ చేతపట్టుకొని గాలాన్ని నీటిలో విసరుతారు. బెండు నీటిమీద తేలుతుంది. చేపపడ గానే బెండు కదులుతుంది. అదిగుర్తుగా గమనించి చేపను తీసుకుంటారు (కో. 4, 9; తె. 30, 40; రా. 1, 22, 24, 28).

రవ్వచుట్టు: మేకులను దిగగొట్టే సాధనం (కో. 37).

రవ్వదామెర్లు: చాలాసన్నని గాలాలను రవ్వదామెర్లు అంటారు. వీటిముల్లు సన్నగా ఉంటుంది (రా. 28).

రవ్వాతు: పడవ చెక్కలమధ్య నుండి పడవలోనికి నీళ్ళురాకుండా కొబ్బరిపీచును లేక తాళ్ళను కొయ్యల మధ్యకు నెట్టేపరికరం (కో. 37).

రవ్వ: పర్యా. చూ. మక్కుపరక: పొట్టిగా, సన్నగా ఉంటుంది మూతి. వెన్నున ఈక ఉంటుంది. కత్తెర తోక. నాల్గు అడుగుల వరకు పొడవు పెరుగుతుంది. అడుగున్నర వెడల్పు ఉంటుంది. అర్ధరూపాయి వెడల్పు పొలుసుంటుంది. ఈకలు, తోక ఎరుపు రంగు. తెలుపురంగులో ఉంటుంది చేప. ముఖంగా పాచి తింటుంది (తె. 14, 23).

రష్యన్‌ఫ్లోట్: వలలకు పైవైపు తేలేందుకు కట్టే ఒక రకం పరికరం. ఫిష్ ఫారం వారిస్తారు (చూ.చి. 37) (తె. 14).

రసమార్గం: పెద్దమనుష్యులకు ప్రధానం రోజు ఇచ్చే డబ్బు (రా. 4).

రస్స: పొలుసు (తె. 19).

రహు (ఉర్దూ): గెండెలను ఉర్దూలో రహు అంటారు (తె. 14).

రాకాసమ్మపండుగ: ఒకదేవత పండుగ. ఈ పండుగ రెండు రోజులు జరుగుతుంది. కోళ్ళనూ, మేకలనూ కోస్తారు. మొక్కుబళ్ళు చెల్లించుకుంటారు. మందు సామాన్లు కాలుస్తారు. సంబరం చేసుకుంటారు (కో. 41).

రాకు: చేప శరీరంమీద పొట్టుపోయేటట్లు బండమీద రుద్దటం (తె. 9, 19, 22, 27).

రాగిగాలం: రాగితో చేసిన గాలం (కో. 15).

రాగితీగ: పడవ మరమ్మత్తు కుపయోగపడే ఒకరకం రాగితీగ (కో. 15).

రాగికట్టు: చాకును మొలకు కట్టుకోవటానికి వీలుగా పిడికి వేయబడిన రాగికట్టు (తె. 14).

రాగిబొంతు: ఒకరకం బొంతు జాతిచేప (కో. 39).

రాచివేయు: చేపల ఈకలుపోయేటట్లు చేపను రాయటం (కో. 15).

రాజమ్మ: శనివారం రోజు ఈ దేవతను పూజిస్తారు (కో. 51).

రాజాసొర (Carcharias Gangeticus): ముక్కు పొట్టిగాను, బండగాను, నోటివెడల్పుకు రెట్టింపు పొడవుకలిగి ఉంటుంది. రెండు దౌడలలో పళ్ళు రంపపుపళ్ళవలె ఉంటాయి. తోకరెక్క చాలా పొడవుగా ఉంటుంది. పైభాగం బూడిదరంగు, కింది భాగం తెల్లరంగు కలిగి ఉంటుంది. అన్నిరకాల చేపలను తింటుంది. చాలా భయంకరమైనది. మనుష్యులను గూడ సముద్రంలో ఎదిరించి గాయ పరుస్తాయి. నదీముఖ ద్వారాలలోనికి చొచ్చుకొని వస్తాయి. తొమ్మిది అడుగుల పొడవు వరకు పెరుగు తాయి. గాలంతో పడతారు. దీని నుంచి విటమిను 'ఎ' గల చేపనూనె తీస్తారు (కో. 45, 52).

రాజొర: రూ. చూ. రాజాసొర (కో. 39).

రాంజొర: రూ. చూ. రాజాసొర, రాజొర: పర్యా. చూ. పెద్దంజొరసొర: సొరజాతిచేప. పది లేక పన్నెండు అడుగుల పొడవు, నాల్గుఅడుగుల వెడల్పు పెరుగుతుంది. ఐదు రెక్కలుంటాయి. తెలుపురంగు. మూడు వరుసల పళ్ళుంటాయి. పైన రెండు వరుసల పళ్ళుంటాయి. ప్రమాదకరమైన చేప (కో. 45).

రాటి: బ. రాటులు; పర్యా. బండి, పంటి[1], రాట్నం, ఇవి రాట్నంవలె గుండ్రంగా ఉండి మూడేసి వెదురుబద్దలు రెండువైపులా కట్టబడి ఉంటాయి. (ఈ ఆకారంలో ఉంటుంది) ఆ రెంటిని కలుపుతూ మధ్య ఒక కర్ర తగిలించి ఉంచుతారు. వెదురు బద్దల చివరలకు, నులకతాళ్ళు రెండువైపులకు కడతారు. దీనిమీద నూలు చిలపలను చుట్టి కావలసి నన్ని పోగులు తీసికొని చేతికి చుట్టుకుంటారు (కో. 28, 35, 46).

రాటికర్ర: రాట్నానికి నిలువుగా ఉన్న కర్ర (కో. 45).

రాటిజెల్ల: రూ. రాజ్జెల్ల; పర్యా. చీకుమత్త; చూ. జెల్ల: జెల్లజాతికి చెందిన చేప. పులిమచ్చల వంటి మచ్చలుండి, నలుపురంగులో ఉంటుంది. మీసాలుంటాయి. మూడు ముళ్ళుంటాయి. శరీరం రబ్బరువలె ఉంటుంది. పెద్దవల్లో పడుతుంది (కో. 28).

రాటిపీత: గుండ్రని ఆకారంలో తెల్లగా ఉండే కొద్దిగా చిన్న రకం పీత. సముద్రంలో దొరుకుతుంది. తింటారు (కో. 23).

రాటిమాను: రాట్నం (కో. 45).

రాటుకర్రలు: రాట్నంచక్రంమీద పుల్లలు (కో. 36).

రాటుపుల్లలు: రాట్నానికి ఉండే అడ్డుపుల్లలు (కో.36).

రాటులు: ఉ. రాట్లు, చూ. రాటి. రాట్నం. నూలును గుండ్రంగా తీయటం (కో. 36, 38).

రాట్నం: ఉ. రాట్నము, రాటనం, రాటనము; రూ. రాటం, ర్రోటం. పర్యా. చూ. రాటి: ఇది రాట్నం వలె గుండ్రంగా ఉండి మూడేసి బద్దలు(✱ఈవిధంగా) రెండువైపులకట్టబడి ఉంటాయి. ఆ రెంటిని కలుపుతూ మధ్య ఒకకర్ర తగిలించి ఉంచుతారు. వెదురుబద్దల చివరలకు నులకతాళ్ళు ఈ వైపునుంచి ఆ వైపుకు కడతారు. దీనిమీద నూలుచిలపను చుట్టి ఎన్ని పోగులు కావాలనుకుంటే అన్ని పోగులు చివరను పుచ్చుకొని చేతికి చుట్టుకుంటారు. దీనినే రాటి అంటారు (కో. 4, 51).

రాట్నంబిళ్ళ: ఇనుపకదురు. నూలుకు పురిపెట్టేది (రా. 18).

రాజ్జెల్ల: రూ. చూ. రాటిజెల్ల (కో. 22).

రాడుకుప్ప: పర్యా. చూ. ఇసుకతిప్ప: దిబ్బలుగా ఏర్పడిన ఇసుక. ఇసుకతిప్ప లేక ఇసుకదిన్నె (తె. 19).

రాతాడు: మోపుతాడు. చివర (వలకు) కట్టే తాడు. సముద్రం లోతులోఉండేందుకు వేసేతాడు (కో. 7).

రాతి ఎండ్రకాయ: పర్యా. చూ. రాతిపీత; చూ. ఎండ్రకాయ: గిట్టలు, కాళ్ళుఉన్న పెద్దరకం ఎండ్రకాయ. శరీరంపై గుల్ల చాలాగట్టిగా పసుపు లేక నలుపురంగులో ఉంటుంది. గుల్లలోపల పురుగుంటుంది (కో. 12, 14; రా. 21, 22, 24, 25).

రాతి ఎండ్రకాయగుల్ల: రాతి ఎండ్రకాయపైనఉండే తెల్లటిగుల్ల (కో. 43).

రాతి ఎలుక: వీపురెక్కలు రెండుఉండి, మొదటి వీపురెక్కకు మూడు ముళ్ళుంటాయి. మొప్ప చిన్నదిగా ఉండి రంధ్రం ముందుపక్కరెక్కకు ముందుగా ఉంటుంది. శరీరం పక్కలకదుమబడి ఉంటుంది. పైదొడకు రెండువరుసల్లో చిన్న పళ్ళుంటాయి. శరీరంపై పొలుసులుండక ముళ్ళుగాని, మొటిమల వంటి బుడిపెలుగాని ఉంటాయి. ముళ్ళకదలిక ఉంటుంది. తోక నలుచదరంగా ఉంటుంది. ముళ్ళు శరీరంపై పెంకువలె పనిచేస్తాయి. ఈ చేపలుతింటే వాంతులుకల్గి, పొట్ట నొప్పిపుడుతుంది. దీనిలో విషముంటుంది. ఒళ్ళంతా బాధ, నాలుక మొద్దుపడటం, ఊపిరాడకపోవటం, కళ్ళు తేలవేయటం మొదలైన ప్రాణహానిలక్షణాలు కన్పిస్తాయి. పసుపు, గోధుమ రంగులలో ఉంటుంది. పసుపుపచ్చనిచార మూతి చుట్టూ, ముందు పక్కరెక్క వరకూ ఉంటుంది (కో. 39).

రాతికట్టు: రాతికి, లంగరుదండి (కొయ్య)కి కట్టిన కట్టు (కో. 53).

రాతికప్ప: రాళ్ళల్లో ఉండే కప్ప (కో. 52).

రాతికరుకు: ఉ. రాతికొరుకు: జాన పొడవుంటుంది. నోరు చిన్నది. మూతి మొద్దుగాఉంటుంది. ఎప్పుడూ నీళ్ళలోఉండే రాళ్ళకు కరుచుకునిఉంటుంది. తోక సన్నం. నలుపురంగులో ఉంటుంది (రా. 18, 21, 24).

రాతికలివింద: పర్యా. రెక్కలకలివింద: కలివింద జాతికిచెందిన చేప. చేపరంగు నల్లగా, పెంకె తెల్లగాఉంటుంది (కో. 39).

రాతికొక్కు: రూ. రాతికొక్కురుగాళ్ళు: చేపరంగు నలుపు. పొట్టుంటుంది. వీపున ముల్లుంటుంది. రాతి చేప (తె. 3, 31, 33).

రాతికొక్కురుగాళ్ళు: రూ. చూ. రాతికొక్కు (తె. 33).

రాతికోడిపుంజు: ఎర్రగా ఉంటుంది. మూడు రెక్కలుంటాయి. చేప మూరపొడుగుంటుంది. రెక్కల్లో రెండు పెద్దది. ఒకటి చిన్నది. పొలుసు చిన్నది· వెన్నున ఒక ముల్లుంటుంది (కో. 39).

రాతిగురక: రూ. చూ. రాతిగొరక (కో. 27): గురక జాతి చేప.

రాతిగులివింద: పర్యా. చూ. బండిగులివింద; చూ: గులివింద: గులివిందజాతి చేప. సముద్రంలో ఉంటుంది. రుచిగలచేప. రొయ్యలను, చిన్నచేపలను తింటుంది. అరగజం పొడవుంటుంది. పొట్టి మూతి. పొడుగుతోక. పొలుసుంటుంది. వీపురెక్కలు రెండు విడిగాఉంటాయి. తోకరెక్క చీలి 'V' ఆకారంలో ఉంటుంది. గడ్డంకింద రెండుమీసాలు పసుపు

పచ్చరంగులో ఉండి చిన్నచేపలను పట్టటానికుపక రిస్తాయి. శరీరం కిందిభాగం బంగారు రంగులో వుండి శరీరంపై ఒకచివరినుండి మరొకచివరకు పచ్చని చారలుంటాయి. దీని వీపురెక్కలపైనను, తోకరెక్కలపైనను నల్లచారలు శరీరంపై పసుపు పచ్చ చారలుంటాయి. వడ్డీవల, ఇరగొల, పెద్దొల లతో పడతారు. ఉప్పాడ, గోపాల్‌పూర్, పూడి మడక, భీమునిపట్నం మొదలైనచోట్ల దొరుకు తాయి (కో. 39, 45).

రాతిగొరక: రూ. రాతిగురక; చూ. గొరక. 3″ నుంచి 4″ వరకు పొడవుంటుంది. తోక సన్నం. ఇది తప్ప డిగా ఉంటుంది. రాళ్ళలో ఉంటుంది. పాచిరంగులో ఉంటుంది. పొట్ట లావు. మీసాలుండవు (కో. 26, 27, 30, 33).

రాతిగొరస: చూ. గొరస: గొరసజాతి చేప. పొలుసు ఎక్కువ. రాళ్ళదగ్గర ఎక్కువగా దొరుకుతాయి. ఎరుపురంగు (కో. 53).

రాతిచేప: రూ. రాచ్చేప; పర్యా. చూ. అంటికాయ: పసుపు లేక ఎరుపు రంగును కల్గి జానెడునుంచి మూరెడు పొడవువరకు పెరిగే ఒకరకం చేప. తోక పైన ఒకటి, నడుంమీద ఒకటి మొత్తం రెండు నల్లమచ్చలుంటాయి. చిన్ననోరు, పెద్దపొలుసు, మూడు రెక్కలు, చీలికలుగా ఉన్న చిన్న తోకను కల్గి ఉంటుంది. మెత్తగా ఉండే దీని మాంసం రుచి (కో. 45).

రాతిచేపచుక్కల బొంతు: రాతిజెల్ల: పర్యా. చూ. కుక్కబొంతు; చూ. బొంతు: సుమారు జానెడు పొడవున ఉండి నల్లగా ఉండే బొంతుజాతికి చెందిన ఈ చేప శరీరంపై చుక్కలుంటాయి. పొలుసుండదు. మూడు రెక్కలుంటాయి. ఇది నీళ్ళలోని రాళ్ళసందుల్లో ఉంటుంది (కో. 39, 45).

రాతిజెల్ల: ఉ. రాతిజల్ల, రాతిడెల్ల: తల అదుమబడి పైభాగం గరుకుగా ఉంటుంది. మూతి చివరనుంచి, పైదొడ కొద్దిగా పెద్దదిగా ఉంటుంది. 8 మీసాలుంటాయి. ఒకజత ముక్కుపై, ఒకజత పైదొడకు, రెండు జతలు కింది దొడకు ఉంటాయి. పైదొడ మీసాలు లావుగా ఉండి, తలంత పొడవు ఉంటుంది. తక్కిన మీసాలు చిన్నవిగా ఉంటాయి. మొదటి వీపురెక్క ఒకటి ముల్లు కలిగి కింది రెక్కకన్న ముందుంటుంది. రెండో వీపురెక్క ఉంటుంది. తోకరెక్క చీలి ఉంటుంది. ముందు పక్కరెక్క ముల్లు గట్టిగా ఉంటుంది. గుదం రెక్క చిన్నది. చర్మం తలపై వదులుగా, దట్టంగా ఉంటుంది. శరీరం బూడిదరంగులోగాని, పసుపు రంగులోగాని ఉండి నల్లటి లేదా గోధుమరంగు పెద్దచారలు వీపునుంచి కిందకు ఉంటాయి. సుమారు 6 అడుగులవరకు పెరుగుతుంది. నదులలో ఉంటుంది. దాదాపు 75 కిలోలవరకు బరువు తూగు తుంది. సోమరి. నది అడుగున నేలను అంటుకొని ఉంటుంది. దీనిని మంచినీటి సొర అనికూడా అంటారు. ఏదైనా తిన్నప్పుడు మూతి వేలాడు తున్నట్లు ఉంటుంది (చూ. చి. 174) (కో. 4, 34; తె. 41).

రాతితట్టు: రాయి అడ్డుకొనటం (తె. 27).

రాతితాబేలు: ఉ. రాత్తాబేలు: శరీరంపైన నల్లని బొచ్చె ఉంటుంది. నాలుగు కాళ్ళుంటాయి. చెరువు లలో ఉంటుంది (కో. 39; రా. 25).

రాతితునక: వల బరువుకోసం కింద తాటికి వల అడుగున కట్టినరాయి (కో. 16).

రాతితూము: వలకుకట్టే రాయికి ఉన్నబెజ్జం. దీనిలో వలతాడు కడతారు (కో. 39).

రాతిపరక: చూ. పరక: సుమారు మూడు అంగుళాలు పెరిగే నల్లటి పరకజాతి చేప. పొటుంటుంది (తె. 3).

రాతిపాకు: రాతిమీద పచ్చగా మొలచిన పాచి. నాచు (కో. 47).

రాతిపీత: పర్యా. చూ. రాతిపొంద్రకాయ: గిట్టలు, కాళ్ళు ఉన్న పెద్దరకం ఎండ్రకాయ. శరీరం పైగుల్ల చాలా గట్టిగా పసుపు లేక నలుపురంగులో ఉంటుంది. గుల్ల లోపల పురుగుంటుంది (కో. 12, 14, 36, 39, 49; రా. 21-25).

రాతిపుట్టి: రాతిలోపుట్టే చేపలు. ఇరగొలలో పడతాయి (కో. 53).

రాతిపండుకప్ప: జానెడు పొడవున్న చిన్న చేపలు. పెద్దచేపలు మూరనుంచి మూడుమూరల పొడవుంటాయి. శరీరంపైన నలుపు, తెలుపురంగుల్లో అడ్డంగా మూడు గీతలుంటాయి. మీసాలుంటాయి. రాతిచేప (కో. 45).

రాతిబిళ్ళ: కదురుబిళ్ళ. దీనిమీద నూలును పురి బెడతారు. రాతితో చేస్తారు (తె. 1, 33).

రాతిబొంత: పర్యా. చూ. మీదినావబొంత; చూ. బొంత; సుమారు ఏడు అడుగుల పొడవుండి 70 కిలోలవరకు బరువుంటాయి. పీతలను, రొయ్యలను తింటాయి. తోకరెక్క విసనకర్రవలెనూ, వీపు

రెక్కలురెండు ఏకంగానూ, ముందురెక్క భాగంలో మాత్రం బలమైన ముళ్ళుంటాయి. ఈ చేపలు పలు రంగుల్లో ఉంటాయి. మంచిరుచి. చాలకాలం బతుకుతాయి. ఈ చేపలను పట్టటానికి పీతొలలో ఎరలుగా పీతలను వాడుతారు. పీతలను తింటానికివచ్చి పీతొలలో చిక్కుకుంటాయి. గాలాలతో కూడా పడతారు (కో. 46).

రాతిబొక్కసొర్ర: చూ. సొర్ర: సొర్రజాతి చేప (కో. 39).

రాతిబొమ్మిడాయి: చూ.బొమ్మిడాయి: పసిమిరంగులో మూరెడుపొడవున ఉండే ఈ చేప వీపున రంపంవలె ఒక ముల్లుఉంటుంది (రా. 2).

రాతిముచ్చుచేప: రాళ్ళవద్దకు చేరుతుంటాయి (కో. 44).

రాతిమోసు: చూ. మోసు: తెలుపు, నలుపురంగుల్లో ఉండే ఈ చేప సన్నటి పొలుసుకలిగి ఉంటుంది. మోసుజాతి చేప. రాళ్ళసందుల్లో దాగిఉంటుంది (తె. 41).

రాతిరొయ్య: చూ. రొయ్య: కాళ్ళు పొడుగు. గుల్ల ఎక్కువ (కో. 7).

రాదారిపడవ: < రహదారిపడవ: సరుకును రవాణా చేయటానికి ప్రయాణీకులను తీసుకొని వెళ్ళటానికి ఉపయోగించే పడవ. సాధారణంగా ఈ పడవలు సంస్థల యాజమాన్యంలో ఉంటాయి. సిబ్బంది నెలజీతంపై పనిచేస్తారు (కో. 32).

రానల్ల జేతసొర్ర: చూ. సొర్ర: సొర్రజాతిచేప (కో. 39).

రాబందు: పర్యా. బోద, రాంబాతు: ఎరుపురంగులో ఉంటుంది. బాతుకున్నట్లే ముక్కు పొడవుగా వుంటుంది. చేపలను తింటుంది (కో. 20).

రామన్నకుంట: చేపలుదొరికే ప్రదేశం (తె. 30).

రామప్పచెరువు: చేపలుదొరికే ప్రదేశం (తె. 26).

రామలింగేశ్వరుడు: కందుకూరులో వెలసిన దేవుడు. జాలరులు ఈ దేవుణ్ణి కొలుస్తారు.

రామసిందమ్మోరు: సీతానగరం (నౌపాడ) పల్లీయులు పెద్దవెదురుగడకు జెండాకట్టి ఈ దేవుణ్ణి పూజిస్తారు (కో. 53).

రామాలయం: సున్నంపూడిలో ఉన్న శ్రీరాముని ఆలయం. అగ్నికుల క్షత్రియులు ఈ ఆలయానికి వెళ్ళి రాముణ్ణి పూజించి భజనలు చేస్తారు (కో. 25).

రాంబాతు: పర్యా. చూ. రాబందు: ఎరుపురంగులో ఉంటుంది. బాతుకున్నట్లే ముక్కు పొడవుంటుంది. చేపలు తింటుంది (తె. 6).

రాంమూరుతుబదేమట్ట: జానెడు పొడవుంటుంది. పచ్చగా, బుర్ర వెడల్పు, తోక సన్నంగా, మూడు రెక్కలు కలిగిఉంటుంది. నోరు వెడల్పు. దీని నోరు పామునోరువలె ఉంటుంది. వెన్నున ఒక ముల్లుంటుంది (కో. 45).

రాంమూర్తికవల: చూ. కవ్వళ్ళు: పెద్దరకం కవళ్ళు జాతిచేప (కో. 45).

రాయబొంతు: చూ. బొంతు: సుమారు జానెడు పొడవున నల్లగా ఉండే బొంతుజాతిచేప. శరీరంపై మచ్చలుంటాయి. పొలుసుండదు. మూడు రెక్కలుంటాయి. రాళ్ళసందుల్లో (నీళ్ళలో) ఉంటుంది (కో. 45).

రాయమొట్ట: జానెడుపొడవు, కొద్దిగా నలుపురంగులో ఉండే రాతిచేప. బుర్ర గుండ్రంగానూ, తోక చిన్నదిగాను, మూడు రెక్కలు కలిగి ఉంటుంది (కో. 45).

రాయి: చిక్కన్ని నీళ్ళు అడుగున నిలిపి ఉంచటానికి వాడే బరువు (తె. 27, 29).

రాలగొట్టు: చేపలను మావునుంచి తీసుకోవటం (కో. 40).

రాల్లతెట్టె: రాళ్ళు నీటిమధ్యలో కుప్పలుగా ఉండటం (తె. 12).

రాళ్ళు: చూ. రాయి: వల బరువుకోసం వలతాటికి కట్టేవి (కో. 2, 47, 51).

రావ: బ. రావలు: అరుదుగానూ, వరదలు వచ్చినపుడు విరివిగాను దొరుకుతాయి. ఎరుపు, నలుపు రంగులలో ఉంటాయి. 6 అంగుళాల పొడవుండి కర్ర ముక్కలవలె ఉంటాయి. రుచిగల చేపలు (కో.25).

రావణాబంటు: నల్లగ ఉంటుంది. తోకదగ్గర పచ్చగా ముల్లుంటుంది. రాతిచేప (కో. 50).

రావణవల: రూ. చూ. రావనవల (కో. 16).

రావనావల: రూ. చూ. రావనొల (కో. 16).

రావనవల: చూ. రావణవల, రావనావల: దీనికి చాలా పేర్లున్నాయి. 1. కొమ్మనొల, 2. మూడుకట్లవల, 3. ఎత్తుడొల, 4. దొబ్బుడొల, 5. దోపుడువల: దీనికి మూడు కొయ్యలుంటాయి. ఆ కొయ్యలకు వలను అమర్చుతారు. కొయ్యలు పట్టుకొని వలను నీటిలోనుంచి లేవనెత్తితే చేపలు వలలో పడతాయి (చూ. చి. 21) (కో. 16).

రాశొర్ర: చూ. సొర్ర; రూ. చూ. రాసొర్ర

(కో. 45).

రాసులు: తెరచాపకు, కొయ్యకు కలిపి కట్టిన దారపు కట్లు (కో. 38).

రాస్సార: రూ. రాశొర: చూ. సొర: సొరజాతి చేప. పెద్దది. నోరుకూడా పెద్దది. మనుష్యులు నోటిలో దూరేటంత ఉంటుంది. వెన్నున ఒకటి, పక్కల రెండు చిన్న రెక్కలుంటాయి. తెలుపు రంగు. దాదాపు పన్నెండునుండి పదిహేను అడుగులవరకు పొడవుంటుంది. ఏడారసల పళ్ళుంటాయి. మనిషి వెంటబడుతుంది (కో. 45, 50).

రింగారుతాడు: తెరచాపపైనుంచి, రెండో అంచున చాపకుకట్టిన కొబ్బరితాడు (కో. 24).

రింగు: ఇది ఇనుముతో చేస్తారు. దీనినుండి వల అన్ని భాగాలకు తాళ్ళు కట్టి ఉంటాయి. చేతితాడు లాగగానే ఆ తాళ్ళన్నీ కలిసి వల ముడుచుకుంటుంది. చేపలు అన్నీ చిక్కుకుంటాయి (కో. 22, 23).

రింగుగాలం: పర్యా. చువ్వగాలం: ఇది ఒకరకమైన చిన్న తరగతిగాలం. 20 నెంబరు నూలు 8 పోగులు పోసి వడికిన మూడు బారల దారాన్ని మూడు బారల చువ్వకు కడతారు. ఈ దారానికి మధ్యలో బెండూ చివరనగాలం కడతారు. వానపాములు, శనగపిండి ఎరగా వాడుతారు. బుడ్డపక్కెలు మొదలైన చిన్నచేపలు పడతాయి. చువ్వ చేతపట్టుకొని గాలాన్ని నీటిలో విసరుతారు. బెండు నీటిమీద తేలుతుంది. చేప పడగానే బెండు కదులుతుంది. అది గుర్తుగా గమనించి చేపను తీసుకుంటారు (కో. 20).

రివెట్ సుత్తి: మేకులు పడవ బెజ్జాలలో పెట్టి బిగగొట్టే ఇనుపపరికరం (కో. 1).

రివ్వలు: పర్యా. రివ్వట్లు: చేపలు వీటి ఆహారం. తెల్లగానూ, బూడిదరంగులోనూ ఉంటాయి. కాళ్ళు సన్నం. మెడ పొడుగు. ముక్కు, కాళ్ళు ఎరుపు. ముక్కు ఉలింగ పిట్టల ముక్కును పోలి ఉంటుంది. రెక్కలు పొడుగు. ముక్కు నీళ్ళలో ముంచి చేపలనుపట్టి తింటుంది. సముద్రంమీద ఎగురుతూ బెస్తలు చేపలను బుట్టలో వేసుకునేసమయంలో తప్పించుకున్న చేపలను నేర్పుతో తన్నుకుపోతుంది (కో. 9, 15, 22, 26, 51; రా. 21, 24).

రివ్వట్లు: పర్యా. చూ. రివ్వలు: చేపలు వీటికి ఆహారం. తెల్లగానూ, బూడిదరంగులోనూ ఉంటాయి. కాళ్ళు సన్నం. మెడ పొడుగు. ముక్కు, కాళ్ళు ఎరుపు. ముక్కు ఉలింగపిట్టల ముక్కునుపోలి ఉంటుంది. రెక్కలు పొడుగు. ముక్కునీళ్ళలోముంచి చేపలను పట్టితింటుంది. సముద్రంమీద ఎగురుతూ బెస్తలు చేపలను బుట్టలోవేసుకునే సమయంలో తప్పించుకున్న చేపలను నేర్పుతో తన్నుకుపోతుంది (రా.25).

రీపి: తెరచాపగుడ్డలో ఒక భాగం. నాల్గు రీపిలనుకలిపితే ఒక తెరచాప అవుతుంది (కో. 35).

రీళ్ళవల: మిషన్‌దారంఉండతో తయారుచేసిన వలలు.

రీస్: చేప రెక్కకు, రెక్కకు మధ్యగల ఖాళీభాగం (రా. 33).

రుంగు: కదురు (కో. 15).

రుంగుపుల్ల: కదురుకువేయబడిన పుల్ల (కో. 15).

రుంగుబిళ్ళ: కదురుకువేయబడిన బిళ్ళ (కో. 15).

రుచినిబట్టి అమ్మకం: చేప రుచినిబట్టి ఖరీదు నిర్ణయించి అమ్మటం (కో. 45).

రువ్వ: గాలంచువ్వ. వెదురుజాతికర్ర (కో. 50).

రూపాయి: బెండిగారచేపకు మారుపేరు రూపాయి (కో. 50).

రెక్క(లు): 1. చేప ఈకలు 2. చేపల చెమికల కిందుంటాయి 3. చేప మొప్పలు 4. చేప వెన్నుపైనఉండే ఈకలు (తె. 7, 29).

రెక్కలకలివింద: పర్యా. చూ. రాతికలివింద; చూ. కలివింద: కలివిందజాతికిచెందిన చేప. నల్లగా ఉంటుంది. కంకె తెల్లగాఉంటుంది (కో. 39).

రెక్కలతలంబార: జానెడు పొడవుంటుంది. ఏడెనిమిది అంగుళాల వెడల్పుంటుంది. నాలుగురెక్కలుంటాయి. పొట్టరెక్కలు. పొలుసుండదు (కో.39).

రెక్కతాడు: తెరచాప గాలికి కదలకుండా పరమాన్ గడకు, చాపకు కలిపి బిగించేతాడు (కో. 38).

రెక్కలవల: ఇది చాలా పెద్దవల: చెరువు లేక మడుగు ఎండిపోయే సమయంలో దీని నుపయోగిస్తారు. దీనిని చాలామంది పట్టుకొని మడుగులో తిప్పుతారు. అపుడు అన్ని చేపలు ఇందులో పడతాయి. వెల రూ. 250-00 లు ఉంటుంది (రా. 24).

రెక్కసొరింగ: సొరింగజాతి చేప. సొరింగజాతి చేపలలో పెద్దది. 6 రెక్కలుంటాయి. వెన్నున ఒక ముల్లుంటుంది. పొట్టలోక. తెలుపురంగు (కో. 45).

రెట్ట: 1. 30 పోగులు. 2. నూలుపోగుకు వడిపెట్టటాన్ని రెట్ట అంటారు (కో. 24, 28).

రెట్టకైల: వలలో ఒకతాడు. ముప్పిరితాడు. వెనుక ఉంటుంది (కో. 38).

రెట్టపెట్టు: నూలుకువడి పెట్టటాన్ని రెట్టపెట్టటం అంటారు (కో. 28).

రెట్టాతాడు: 1. వలలో రెండువైపులా జములున వేసిన తాడు. కిందపైన ఉంటుంది. 2. వరుసగా అనేక గాలాలు కట్టిన పెద్దతాడు. దీనిని నీటిలో వదిలితే ఒకేసారి అన్నిగాలాలకు చేపలు చిక్కుతాయి (కో. 50).

రెట్టాముగుచ్చి: వల (లంగర్) దండకర్రకు కట్టిన లావుపాటి రెండుమడతల తాడు. ఎద్దాడు (లంగరు తాడు) దీనికి కడతారు (కో. 50).

రెడ్డిచుక్క: పర్యా. రెడ్డిసారిచుక్క, రెడ్డిపొడుపు చుక్క, రెడ్డోడుచుక్క; రాత్రి 11 గంటల సమయంలో పొడిచేచుక్క. ఇదిపొడిస్తే చెరువులో చేపల వేటకు దిగవచ్చునను కుంటారు. అయితే ఇది పొద్దునడిపే చుక్కకాదు (రా. 35).

రెడ్డిపొడుపుచుక్క: పర్యా. చూ. రెడ్డిచుక్క: రాత్రి 11 గంటల సమయంలో పొడిచేచుక్క. ఇది పొడిస్తే చెరువులో చేపల వేటకు దిగవచ్చుననుకుంటారు. అయితే ఇది పొద్దునడిపే చుక్క కాదు (రా. 35).

రెడ్డిసారిచుక్క: తూర్పుదిశలో వేకువజామున మంచి వెలుతురుతో ప్రకాశించే పెద్దనక్షత్రం(కో. 12, 14).

రెడ్డిచెరువు: చేపలుదొరికే ఒకే చెరువు (తె. 21).

రెడ్లు: చేపలు పట్టేవారు (తె. 20).

రెడ్డోడుచుక్క: పర్యా. చూ. రెడ్డిచుక్క: రాత్రి 11 గంటల సమయంలో పొడిచే చుక్క. ఇది పొడిస్తే చేపలవేటకు దిగవచ్చునను కుంటారు. ఐతే ఇది పొద్దునడిపే చుక్కకాదు (రా. 35).

రెడ్డిసారిచుక్క: పర్యా. చూ. రెడ్డిచుక్క: రాత్రి 11 గంటల సమయంలో పొడిచేచుక్క. ఇది పొడిస్తే చేపలవేటకు దిగవచ్చునను కుంటారు. ఐతే ఇది పొద్దునడిపే చుక్కకాదు (కో. 12, 14).

రెంటాం: రెక్కలు; ఈకలు (కో. 53).

రెంట్లు: బాడుగలు (కో. 15).

రెండవనెంబరుగాలం: సొర్రచేపలు పట్టేగాలం (కో. 45).

రెండాసులకొడిమె: దీనికి రెండుపక్కల రెండు ఆసులుంటాయి. టెంకాయ పుల్లలతో నిర్మిస్తారు. ఆ పుల్లలు విడిపోకుండా వెదురుపుల్లలతో కట్లు కడతారు. ఖరీదు రూ. 6. నుంచి 8 వరకు ఉంటుంది. (చూ. చి. 53) (రా. 32).

రెండుకళ్ళనరుక్క: ఎర్నొలలో పదారు మాల్లుచుట్టున రెండు కళ్ళకు నరుక్కవస్తుంది (తె. 17).

రెండుజాములయ్యింది: పగలు 12 గంటల సమయం (తె. 37).

రెండుపురులు: ఎనూలునైనా పురిబెట్టి రెట్టింపు చేయటం రెండు పురులు అంటారు (తె. 12, 14).

రెండుమాల్గలు: చూ. రెండుమాల్లు: విసురొలలో 3 మాల్గల కిందిభాగం. 1 మాల్గ అంటే 30 పెచ్చు లుంటాయి (రా. 36).

రెండుమాల్లు: రూ. రెండుమాల్గలు: పెద్దొలలో (విసురొల) ఒక చుట్టుకు పేరు. రెండోమాల్గు నుంచి దీనికి నూటఇరువది కన్నులు, కింద రెండువందల నలభై కన్నులచొప్పున ఎక్కడికక్కడ రెట్టింపవుతూ ఇరువది ఒకటోమాల్గు వరకు వస్తాయి. అన్కొల, ఎదర్నొల, సన్నొల, చిన్నర్నొల, పెద్దొలల్లో పెద్దపర్నె తరువాతి చుట్టు (తె. 24–26).

రెండుముప్పెచ్చులు: ఉ. రొండుముప్పెచ్చుల్: సన్నపొల, ఎదర్నొల, పల్చటొల, అనుకొల, అర్నొల, ఉడ్డొలలో పెద్దపార్నె తరువాతచుట్టు. బెత్తలో 3 కట్టి, 6 కళ్ళువేసి పెచ్చువేస్తారు. 10 పెచ్చులువస్తాయి. మరలా 5 కచ్చులుకట్టి బెత్తలో 3 కళ్ళుగట్టి ఒక్క పెచ్చువేస్తారు. మరల 7 కళ్ళకొక పెచ్చువేస్తారు. మరలా 10 పెచ్చులు వేస్తారు. మరల 5 కట్టి బెత్తలో 4 కళ్ళుగట్టి ఒక్క పెచ్చువేస్తారు. తరువాత 8 కళ్ళమీద పది పెచ్చులువేస్తారు. మొత్తం కింద 120 కళ్ళుంటాయి (కో. 10, 15, 17–21, 23).

రెండేలాస్తి: రూ. చూ. రెండేళాస్తి (రా. 20).

రెండేళ్ళకంత: రెండేళ్ళ వెడల్పుగల వలకన్ను. వలకన్ను పరిమాణం. కండెలొల రెండేళ్ళ పరిమాణంలో ఉంటుంది (కో. 17).

రెండేళ్ళాస్తి (వల): రూ. రెండేలాస్తి: కండెలొల జాతికి చెందినవల. 40 నెంబరు నూలుతో అల్లుతారు. దీనికన్ను పరిమాణం రెండేళ్ళు దూరేంత ఉంటుంది. దీన్ని నీటిపైన వదలి నీటిలో చేతితో చప్పుడుచేస్తారు. చేపలు బెదిరి వలలో తగులు కుంటాయి (రా. 7, 9, 20–25).

రెండేళ్ళాయుంవల: పర్యా. చూ. ఒత్తుపొల: చెరువులో రాళ్ళకు చుట్టివత్తేవల. చేపలు రాళ్ళలోనివి గూడ పడతాయి. రెండువేళ్ళు దూరేంత కన్ను లుంటాయి. ఈ వలలో గెండెలు, కొరమేనులు పడతాయి (రా. 6, 27).

రెండోవారు: పర్యా. చూ. ఎదురువారు: వేటనావ

వెనుక భాగంనుంచి అడ్డంగా పడవకు బిగించబడిన బల్ల. దమానుతాడు వేసుకోవటానికి ఉపయోగిస్తారు (కో. 22).

రెప్ప(లు): పర్యా. రెబ్బ, ఈక: 1. మావులో చేపలు దూరటానికి రెండు పక్కలమావు కిందిభాగంలో ఖాళీగా ఉన్న సందులు. ఆసులు (కో. 27, 31; తె. 3, 12, 19-21, 23, 40; రా. 23). 2. చేపల వెనుక కింద, పక్కల ఉండే రెక్కలు. పొట్టకింది ఈకలతో చేప ఈదుతుంది (కో. 27, 31).

రెప్ప ఈక: చేప కిందిభాగంలో గుదమువద్ద ఉండే ఈక (తె. 23).

రెబ్బ: పర్యా. చూ. రెప్ప: చేప వెనుక కిందిపక్కల ఉండే రెక్కలు. పొట్టకింది ఈకలతో చేప ఈదుతుంది (తె. 22).

రెంప: ఈక: (కో. 39; తె. 10, 17, 18).

రెల్లసావాడ: చూ. సావడ: సావళ్ళ జాతిచేప. మూతి చాలా చిన్నది. తోక సన్నగా ఉంటుంది. తెలుపు రంగు. వెన్నుపై ముళ్ళపురి ఉంటుంది (కో. 50).

రెల్లికర్ర: ఇదొక చెట్టుకొయ్య: దీనితో వలకుకట్టే బెండ్లు తయారుచేస్తారు. (కో. 42).

రెల్లిగడ్డి: రూ. చూ. రెల్లుగడ్డి (కో. 47).

రెల్లు: రూ. చూ. రెల్లుగడ్డి (కో. 47).

రెల్లుగడ్డి: రూ. రెల్లిగడ్డి, రెల్లు: పడవ చెక్కల మధ్య గల ఖాళీలనుండి నీరురాకుండా ఉండేందుకు ఖాళీలలో వేసి పూడ్చే ఒకరకం గడ్డి (కో. 47).

రెల్లుగడ్డితాడు: రెల్లుగడ్డితో చేయబడినతాడు. పడవ చెక్కలను బిగించేది (కో. 45).

రేకబాయ: తెప్పలో నీరు ఎత్తిపోసే తాటేకుబుట్ట (కో. 14).

రేకు: 1. తెప్పనడిపే కత్తావ (తెడ్డు) కిందిభాగంలో పారవలె వెడల్పుగా ఉంటుంది. నీటిని తోసుకొని వెళ్ళట కనువుగా ఉంటుంది. 2. కోలకర్ర కింది వెడల్పు భాగం (కో. 14, 16, 22, 23, 26, 31, 34, 45, 51; తె. 27).

రేకుకట్టు: తండుకర్ర రేకువద్ద ఉన్నతాటుకట్టు (కో. 14).

రేకుకట్లు: మొద్దుతెప్పకు రేకుతోవేసిన కట్లు (తె. 6).

రేకుడబ్బి: ఎరలుంచుకునే పరకరం (రా. 18).

రేకుడబ్బా: మార్కెట్టులో ఎండు చేపలు తూచే టప్పుడు త్రాసుకింద పెట్టేడబ్బా (రా. 13).

రేచుక్క: వేగుచుక్క. తెల్లవారుజామున తూర్పున మిక్కిలి కాంతితో ప్రకాశించే నక్షత్రం (కో. 45, 53).

రేజర్గాలం: పర్యా. చూ. సన్నగాలం. పొడవైన చేపలు పట్టేగాలంలో ఇదొకరకం. ఒక పొడవైన వెదురుకర్రకు తాడుగట్టి, తాడు చివరగాలం కడ తారు. మధ్యతాడుకు బెండు ఉంటుంది. చేప పడగానే బెండు మునుగుతుంది. చేపను తీసుకొని బుట్టలో వేసుకుంటారు. అన్నిరకాల చేపలు పడతాయి (తె. 9).

రేజాగాలం: పర్యా. ముప్పై నెంబరుగాలం: ఒక చిన్న కర్రకు నూలు తాడుగట్టి, తాడు చివరగాలం కడతారు. నూలు తాడుకు చివరన బెండు కడతారు. దీనికి చిన్న పరకలు పడతాయి (తె. 3).

రేనడుంచుక్క: నెత్తిమీదకు వచ్చిన చుక్క (కో. 54).

రేపుకట్టు: కొడమలో పెట్టేందుకు కాలువలకు వేసిన రాళ్ళకట్ట (రా. 20).

రేవు: సరుకును పడవలద్వారా ఎగుమతి దిగుమతులను చేసే ప్రాంతం (కో. 35).

రేవుకారీ: పర్యా. చూ. కళాసీ (3): సరుకుల ఎగుమతి, దిగుమతులలో పాల్గొనే వ్యక్తి (కో. 22).

రేవులు: తెరచాప అడ్డగుడ్డలు (కో. 38).

రేసిలు: ఈతపుల్లలు. వీటిలో చేపలగూడ అల్లుతారు (తె. 7).

రేసు: తాళ్ళు పేనడానికి పోగులుగా తీస్తారు. ఈ పోగులను రేసులంటారు (రా. 28).

రేసులు: పర్యా. చూ. రేకులు: చేప రెక్కలు. ఈకలు (కో. 42).

రైతు: పెద్దచేపలను బండలమీద ఎండబెట్టేవారు. చేపలు పట్టే పడవలు గలవారు (తె. 16).

రైతువాటా: వలలోపడిన చేపలలో రైతుకిచ్చే భాగం (కో. 50).

రొయ్య: రూ. రెయ్య (కో. 9, 21; తె. 13, 28; రా. 4).

రొయ్య: రూ. రొయ్యి, రెండగుళాల నుంచి దాదాపు అడుగున్నరదాకా పెరుగుతాయి. శరీరం మండ్రగబ్బ వలె గొలుసులు గొలుసులుగా చెక్కలుంటాయి. మూతికి ముళ్ళు, పొడవైనమీసాలు, 8 పొడవుగా ఉండే కాళ్ళు ఉంటాయి. పొట్టుంటుంది. ఈ పొట్టుతో చారు కాస్తారు. రొయ్యను తింటారు. మంచిరుచి. బాలింతలకు మంచి ఆహారం. రొయ్యలను చేపలను పట్టటానికి ఎరగా వాడుతారు. ఇందులో చాలా రకాలున్నాయి (కో. 4, 8, 9, 15, 19, 21, 23-

26, 36, 45, 48, 50; తె. 9, 12, 14, 15, 23, 25, 29, 36; రా. 2, 3, 12, 13, 15, 18); జ. రూ: అందాల—, అకాస—, ఆడ—, ఆరె—, ఆల—, ఎరల—, ఎర్రబుడ్డ—, ఎర్రమీసపు—, ఎర్ర—, ఎల—, ఎల్లి—, ఏటి—, కంకి—, కంకు—, కచ్చె—, కట్ల—, కంది—, కలి—, కారు—, కాల—, కాళ్ళ—, కుక—, కురుకు—, కూడి—, కూన—, కూని—, కొమ్ము—, గంగ—, గంగరొయ్యపిల్ల, గట్టు—, గల—, గాజు—, గాజుల—, గాద—, గాది—, గిడస—, గుడ్ల—, గుడ్డి—, గుడ్డు—, గుండు—, గుంపు—, గుల—, గుల్ల—, గూద కచ్చె—, గోవ—, చప్పనీళ్ళ—, చాక—, చాకలి—, చింగిడి—. చిత్త—, చిన్న—, చీలి—, చెమికి—, చెముడు—, చెరువు—, చెవిటి—, చేక—, జన—, తామర—, తాము—, తీగ—, తీగి—, తీపి—, తెల్ల—, తెల్లబుడ్డ—, తెల్లశంకు—, తేటు—, దామ—, దెయ్యపు—, దోమ—, దోవ—, నత్త—, నల—, నల్లకల్ల—, నల్ల—, నీలకంఠ—, నీలకంటవ—, పప్పు—, పమ్మి—, పసుపు—, పిచ్చి—, పీడ—, పీసి—, పుట్టకాల—, పులి—, పుల్ల—, పెద్ద—, పెద్దాల—, పేట—, పేటి—, పొట్టంగి—, పొట్టి—, పొట్టికాలు—, పొట్టు—, పోతు—, బాన—, బాపన—, బామ—, బాల—, బుంగ—, బుడుము—, బుడ్డ—, బుర్ర—, బెస్త—, బొంగు—, మగ—, మంగ—, మంగిరి—, మంగిలి—, మడత—, మిణా—, మిణిగి—, మినగ—, మీట—, ముల్లు—, మేట—, మేదర—, రాతి—, వరద—, వాగు—, శంకు—, శాక—, సన్న—, సముద్రపు—, సల్లేరు—, సాకు—, సొదా—, స్యామారి—, సింకి—, సింగిడి—, సింగిడీ—, సెర్ర—, సేక—, సేగ— .

రొయ్యకర్ర: తెప్పల నిర్మాణానికి ఉపయోగించే కొయ్య. ఏజన్సీ ప్రాంతాలలో లభ్యమవుతుంది (కో. 39, 45, 47).

రొయ్యకర్రతెప్ప: రెయ్యిగర్రతో తయారు చేయబడిన తెప్ప. సముద్రంలో లోతుకు పోవటానికి ప్రయాణించే సాధనం. ఏటవాలుగాలోవైపు కొద్ది గుల్లిగా ఉండేటట్టు కొయ్యను చెక్కి ఇటువంటివి రెండు కలిపి కడతారు అప్పుడది తెప్పవుతుంది ఈ తెప్పవల్ల లోపలచేరిన నీరు తోడిపోయవలసిన అవసరంలేదు. నీరు దానంతటదే జారిపోతుంది (కో. 39).

రొయ్యపిల్ల: చిన్నరెయ్యలు. ఎరుపురంగు. చిన్న మీసాలు. రెండుముళ్ళుంటాయి (కో. 42).

రొయ్యపీత: మొదలి చేదుకట్టు. గండుమీను చేదుకట్టు, ఆవుచేదుకట్టు, నల్లమందుకలిపి వాతానికి వాడుతారు. దీన్ని రొయ్యపీత అంటారు (కో. 34).

రొయ్యలవల: విసురుజాతివల. మూడుకర్రలు త్రిభుజాకారంగాకట్టి అడుగుకర్రకు వలల్లి దానిచుట్టూ తాడుగట్టి ఈ తాడును పైకితెస్తారు. ఈ తాడును పైకిలాగితే వల పైకివస్తుంది. వలకన్ను వేలుపట్టే పరిమాణంలో ఉంటుంది. 20, 40, నెంబరు నూలులతో వల అల్లుతారు. పరగలు, రొయ్యలు, గెచ్చలు, జెల్లలు, కొడిపెలు పడతాయి (తె. 32).

రొయ్యతోపెల: రూ, రొయ్యల్తోపెడ: మూడుకర్రలు త్రిభుజాకారంగా కట్టి, అడుగుకర్రకు వల అల్లి చుట్టూ తాడుకట్టి ఈ తాడును పైకితెస్తారు. ఈతాడును పైకిలాగితే వల పైకొస్తుంది. 20 నెంబరు నూలు 3 పోగులపురితో ఈ వల అల్లుతారు. చెరువులలో నాచున్నచోట దీనితో తోస్తారు. రొయ్యలువస్తాయి. తొక్కుడ్తోపెడకన్న పెద్దది (తె. 9, 15, 21-23, 25, 27, 29).

రొయ్యపీతశంకాం: గుల్ల తెల్లగాఉండీ, దానిపైన తెలుపు, ఎరుపు చారలుంటాయి. లోపల తెల్లగా మెరుస్తుంది. సముద్రంలో దొరుకుతుంది. లోపల పురుగుంటుంది (కో. 23).

రొయ్యలపలక: పర్యా. చూ. రెయ్యలోల: పొలిక మొద్దు (కర్ర) అడ్డంగా రెక్కలమాదిరిగా, రెండు కట్టెలు రెండువైపుల వేస్తారు. పక్కన రెండు కట్టెలుకట్టి తోసుకుపోతుంటారు. మీద ఆ రెండు సంగాలుపట్టుకుని, ఈడ్చుకుంటూ తోసుకుపోతారు. 'రయ్'మని పొలికపోతుంది. తక్కువలోతైతే తేలికగాపోతుంది. లోతెక్కువైతే భారంగాపోతుంది. దీనికి సన్నరొయ్యలొస్తాయి. వాటిని అపుడు గెడ్డలకేసి బుట్టలో పోసుకుంటారు. ఇది (వల) చెడిపోకుండా; నాచు తగులకుండా ఉండేందుకు తర్పు కట్టుకుంటారు. తర్పు అంతా దానివలెనే ఉంటుంది. అయితే దీనికి తోకుండదు. పెద్ద కళ్ళుంటాయి. పాచి (నాచు) పట్టకుండా ఇది ఆపుతుంది. వల ఇది కలిపి చిక్కంఅల్లుకొని (నూలుతో సంచివంటిది), అందులో ఉంచుకుంటారు. సన్నరొయ్యలుపడ్డే వల,

అందువల్ల దీన్ని రొయ్యలొల అంటారు. పాచిలో గూడ వేస్తారు. సన్న కళ్ళుంటాయి. విసురువలల వలెనే అల్లుతారు. బెలుం దబ్బతోవేస్తారు (రా. 35).

రొయ్యలవల: రూ. రెయ్యలొల్లు; పర్యా. రెయ్యల పలక: పొలికమొద్దు (కఱ్ఱ) అడ్డంగా, రెక్కల మాదిరిగా రెండుకట్టెలు రెండువైపులా వేస్తారు. పక్కన రెండుకట్టెలుకట్టి తోసుకుపోతుంటారు. మీద ఆ రెండుసంగాలు పట్టుకుని ఈడ్చుకుంటూ తీసుకపోతారు. 'రఝ్'మని పొలికపోతుంది. తక్కువ లోతైతే తేలికగాపోతుంది. లోతెక్కువైతే భారంగా పోతుంది. సన్నరొయ్యలు వస్తాయి. వాటిని అప్పుడు గెడ్డలకేసి బుట్టల్లో పోసుకుంటారు. ఇది (వల) చెడిపోకుండా, నాచు తగులకుండా ఉన్నందుకు తర్పు కట్టుకుంటారు. అది అంతా దీనిలాగేఉంటుంది. దీనికి తోకుండదు. పెద్ద కళ్ళుంటాయి. పాచి (నాచు) పట్టకుండా ఇది ఆపుతుంది. ఇది కలిపి చిక్కం అల్లుకొని అందులో ఉంచుకుంటారు. సన్నరొయ్యలుపట్టేవల. ఆందువల్ల దీనిని రొయ్యలవల అంటారు. దీనిని పాచిలోగూడ వేస్తారు. సన్న కళ్ళుంటాయి. విసురు వలలలాగేఅల్లుతారు. బెలుందబ్బతోవేస్తారు (కో. 33; రా. 35, 36).

రొయ్యలవలపద్ధతి: రొయ్యలొలవేసి చేపలుపట్టే పద్ధతి (రా. 36).

రోకలిబండ: బొమ్మిడాయిజాతికి చెందిన చేపలలో చిన్నది. రోకలిబండవలె గుండ్రంగా బొద్దుగా వేలు పొడవున ఉంటాయి. ఈకెలుండవు (కో. 22).

రోజకుంట: నంద్యాలలో Fi h·ries depa t-ment వారు వాడుకునే చిన్న నీటిగుంట (రా. 34).

రోజా: కప్పిలో చక్రంవలెఉండే భాగం (కో. 35).

రోద: పడవ, తెరచాపమానుకుమధ్య తాడు లాగేందుకు అమర్చిన కొయ్యకప్పి (కో. 24).

రోదాబెజ్జం: పడవలో తెరచాపకట్టె కొయ్యకిఉన్న బెజ్జం. దీనిలో రోడాఉంటుంది (కో. 34).

రోహా: నలుపురంగేకానీ దూరంనుంచిచూస్తే రాగిరంగు వలె కనిపిస్తుంది (కో. 22).

రోహిణికార్తె: రోహిణికార్తెలో చేపలు విరివిగా పడతాయి (తె. 38).

రోహితరహా: మూతి గుండ్రంగా ఉంటుంది. పొట్ట తెలుపు. తోక నిడివిగాఉంటుంది (తె. 14).

రౌట: రూ. రౌటి; పర్యా. చూ. దిమ్మెన చేప. ఒక గజం పొడవు, ఒక అడుగు వెడల్పుఉండి, పొట్టి మూతి, పంగరతోక కలిగిఉంటుంది. పొట్టుంటుంది. తెలుపు, నారింజ, ఎరుపురంగుల్లోఉంటుంది. ఈకెలు గట్టిగాఉంటాయి. లోపలముల్లుంటుంది (తె.13,14).

రౌటి: రూ. చూ. రౌట (తె. 14).

రౌతు[1]: నీళ్ళు ఎండిపోయిన తర్వాత రాళ్ళమధ్య ఏర్పడిన సందులు. ఈ సందులలో చేపలు దొరుకుతాయి (తె. 15, 23).

రౌతు[2]: 1. కదురుకువేయబడిన గుండ్రటి రాతిబిళ్ళ 2. వల కొట్టుకుపోకుండా వలకు అటుఇటు కొసను తాడుకు పెద్ద రాళ్ళుకడతారు. ఆ రాళ్ళే రవుతు 3. కాలువలతో కొడిమెలు పట్టుకొనిపోకుండా పైన బరువుకోసంపెట్టే రాయి (తె. 3, 6, 7, 14, 26, 33, 35, 36).

రౌతు[3]: పర్యా. చూ. రాయి: తూనిక కుపయోగించే రాయి (తె. 10).

రౌనుజేయు: పురిబెట్టు (తె. 23).

రౌళికిపాం: పర్యా. చూ. తెల్లపాము; చూ. పాము: సుమారు బారెడుపొడవుండి మూతి సన్నగా (కొంత దూరనుంచిచూస్తే పందిమూతివలె) తోక కోసుగా ఉంటుంది. రెండు రెక్కలుంటాయి. ఒక అడుగు భాగంలో తిత్తిఉంటుంది. ఈ తిత్తిలో వస్తువులు దాచుకుంటారు. ఈ చేపలుతింటే జబ్బు చేయదంటారు (కో. 54).

ల

లకుముకిపిట్ట (King fisher) : నీలబడి చేపను టపీమని కొడుతుంది (కో. 22).

లక్నావరంసెర్వు: చేపలుదొరికే ప్రదేశం (తె. 26).

లగ్నంబంతి: పిల్ల తరపువాళ్ళకు పిల్లవాడి తరపువాళ్ళు చేసే విందు (కో. 16).

లంగరి: రూ. చూ. లంగరు (కో. 16, 31, 45).

లంగరితాడు: రూ. చూ. లంగరుతాడు (కో. 45).

లంగరు: రూ. నంగరు, నంగారి, లంగరి, లంగారి, లంగారు; పర్యా. నాగలి, పట్టుడుపుల్ల; పడ, గాలాం: 1. చివరవంక తిరిగి వుండే ఇనుప పరికరం. ఇసుకలో ఈ భాగం కూరుకొని పడవను నీటిలో నిలుపుటకు పనికి వస్తుంది. 2. కొయ్యతో కూడా దీన్ని చేస్తారు. సముద్రం మధ్యలో తెప్పను పూర్తిగా ఆపవలసి వచ్చినపుడు ఈ లంగరును నీళ్ళలో దించేస్తారు. తెప్ప నిలబడుతుంది (కో. 16, 17, 31, 35).

లంగరు అమూర: లంగరుకు కట్టే పెద్ద కొబ్బరిమోకు (కో. 35).

లంగరుకడి: లంగరు ఈనకుపైన వున్న గుండ్రని

యినుపరింగు దీనికే లంగరు తాడును కడతారు (కో. 16).

లంగరుగొలుసు: లంగరులో రింగులా, గుండ్రంగా వున్న భాగం (కో. 35).

లంగరుచేట: లంగరులో వంకగావున్న అడుగుభాగం; ఇది ఇసుకలో కూరుకుని పడవను కదలనీయదు (కో. 16).

లంగరుతాడు: రూ. లంగరితాడు; లంగరు కట్టేతాడు (కో. 9, 10).

లంగరుమోకు: రూ. లంగారిమోకు: లంగరుకు కట్టే పెద్ద లావుతాడు (కో. 9).

లంగరుయిూస: లంగరుకు పైభాగాన అడ్డంగా పొడుగ్గా వున్న యినపకడ్డీ (కో. 16).

లంగారి: రూ. చూ. లంగరు (కో. 39).

లంగారితాడు: రూ. చూ. లంగరుతాడు.

లంగారిమోకు: రూ. చూ. లంగరుమోకు.

లంగారు: రూ. చూ. లంగరు (కో. 23, 31).

లంగారు అయి బోటు: లంగరు గొలుసుకి అమర్చిన రింగు (కో. 34).

లంగారు ఈస: లంగరు ఇనుపకడ్డీ. పైనుంచి కిందికి అమర్చబడి వుంటుంది. గొళ్ళెం కింద లంగరు నిలపడానికి ఉపయోగిస్తుంది (కో. 22, 34, 38).

లంగారుచేట్లు: లంగరు చివర వంపుగా వున్న భాగాలు. ఇవి నీటిలోపలి ఇసుకలో గుచ్చుకొని పడవను కదలనీయవు (కో. 22, 34, 38).

లంగారుజేను: లంగరుకు కట్టే ఇనుపగొల్సు (కో.22).

లంగారుతాడు: రూ. చూ. లంగరుతాడు (కో. 12. 24).

లంగారుదండి: లంగరుపైన అడ్డంగా అమర్చిన కొయ్య లేక ఇనుపకమ్మి (కో. 22, 34, 38).

లంగారుపూటీ: లంగురు పైభాగం. గుండ్రంగా రింగు ఆకారంలో వుంటుంది. దానిలో తాడును దూర్చి కడతారు (కో. 22).

లంగారురాయి: లంగరు దండికి మరొకవైపు బరువు కోసం కట్టేరాయి (కో. 39).

లంగారుసేన్: లంగరుకు కట్టే ఇనుపగొలుసు (కో. 34).

లంగ్రరాయి: ఏటిలో నావను ఆపవలసి వచ్చినపుడు లంగరు లేకపోతే ఒక తాడును కట్టి నీటిలో దింపే రాయి (కో. 22).

లచ్చిమి: వలలు జాలరులకు లక్ష్మితో సమానమైనది. వీటిని చెప్పులతో తొక్కితే లక్ష్మిని కాలితో తన్నినట్లే. అందుకని తొక్కరు (తె. 24-27).

లట్కాయించు: చేపలను తాడుకు వేలాడగట్టి యెండ వేయడం (తె. 18).

లడి: బ. లడ్లు; రూ. లడ్డీ, లడిగ, లడిగీ; పర్యా. కారడి, లడిగ: 1. ముడి నూలు చుట్టు. 2. నూలు కండె (తె. 1, 3, 15, 20, 23, 30, 32); 3. ఒక లడీ 10 సిట్టెలవుతుంది. వలకు 35 లడ్లు కావాలి (రా. 31, 36).

లడిగ: ఉ. లడిగె; రూ. చూ. లడి (రా. 14, 15, 18).

లడిగీ: ఉ. లడిగి; రూ. చూ. లడి (రా. 15).

లడీ: రూ. లడ్డీ: నూలు లడీలు (రా. 13).

లడ్డీ: రూ. చూ. లడి (కో. 14, 16, 21; రా. 13).

లడ్లు: చూ. లడి: లడికి బహువచనరూపం (రా. 31).

లండాతాడు: ఇది పీతలు పట్టేందుకు ఉపయోగించే ఒకరకం పద్ధతి. దీనికి గేలాల అవసరం లేదు. ఒక తాడుకు చేప ముక్కలు, ఎరలు కడతారు. ఎండు సొరముక్కలు, ఉకిముక్కలు కట్టి నీటిలో రెండు కొయ్యలు దూరంగా తాటి పొడవు ననుసరించి పాతుతారు. పీతలు, చేపముక్కలచే ఆకర్షింపబడి వచ్చి వానిలో ఇరుక్కుంటాయి (కో. 21).

లత్తగవ్వ: రూ. చూ. లొత్తగవ్వ (రా. 11).

లబ్బరుపోరిస: (రబ్బరు + పోరిస) చూ. రబ్బరు పోర్సు: రబ్బరుతో బంతివలె తయారు చేసింది. వలకు కడతారు. వలతేలేందు కుపయోగిస్తారు (కో. 38).

లంబాడీలు: చేపలు పట్టే తెగవారు (తె. 40).

లయిసెన్సు: రూ. లైసెన్సు: చేపలను వేటాడటానికి సర్కారువారు యిచ్చే అనుమతి (తె. 12, 13, 23).

లవంగి: పర్యా. చూ. మిర్పజెల్ల జాతిచేప. కనీసం ఒక ఇంచె పొడవుంటుంది. దానికక్కడ సారికలుంటాయి. సిట్టిజెల్లవలె ఉంటుంది. సైజులో మాత్రం చిన్నది (తె. 13).

లస్కర్: (ఉ. లష్కర్) పడవ వచ్చినపుడు లాకు తలుపులు తెరచి పడవను దాటించే వ్యక్తి. ఇతడు ఎప్పుడూ లాకువద్దనే ఉంటాడు (కో. 13).

లాకంప: (కవురిబుట్టి): 1. బుట్టి నుంచి చేపలు తీసుకునే మార్గానికి తలుపులాంటిది. నీరు ప్రవహించేటప్పుడు ఈ మార్గాన్ని లాకంప పెట్టి మూసేస్తారు. లేకపోతే చేపలు ఆ మార్గం ద్వారా తప్పించుకుంటాయి. 2. 'కొడమ'లో తలుపులాంటి చెక్క (రా. 1).

లాకంపతాడు (కవురి-బుట్టి): 1. లాకంపతాడు

లాకంపకు కట్టి వుంటుంది. లాకంపతో మార్గం మూసివేసి తాడుతో చెట్టుగా కట్టేస్తారు. లేకపోతే బుట్టిలోని నీటి వేగానికి ఈ లాకంప తెరుచుకుం టుంది. 2. కొడమ లాకంప బిగించే తాడు (రా. 1).

లాకుడు: 1. కర్రగోడదగ్గర ఒక కర్ర పాతి వలను ఎండేస్తారు (తె. 19); 2. తోపెల కట్టడాని కుపయోగించే కర్రలు (తె. 19).

లాకుమట్టం: లాకు ఎగువదిగువ వున్న నీటిని మట్టం (Level) చేయడం (కో. 22).

లాకులు: ఊతపుల్లలకు కలిపి కట్టిన పేముతాళ్ళు (కో. 2).

లాకువాళ్ళు: ప్రతిరేవులో పడవ లెక్కలు, బరువు మొ॥ రాసుకునే ప్రభుత్వాధికారి (కో. 17).

లాకుసూపర్నెంటు: కాలువ నీటి మట్టం పరిశీలించి కాలువ లాకువద్ద అజమాయిషీ చేసే గవర్నమెంటు వ్యక్తి (కో. 13).

లాగటు: నాచుమొక్క (కో. 52).

లాంచి: బ. లాంచీలు: ఒకరకం పడవ. నడపడానికి చక్రాలు రెండు వుంటాయి (కో. 20).

లాటు: ఎగుమతి_దిగుమతి సరుకులను పేర్చడం (కో. 38).

లాడెలు: నల్లగా ఒక తక్కెడ (6 పావుశేరులు) బరువు కల్గి మూరపొడవుంటాయి (తె. 2).

లాతాలు: పట్టుమీద చెక్కలు పరచడానికి వేసిన కమ్మలు (కో. 37).

లాంతరుతెప్ప: నిలువుగా 4 చెక్కలు, అడ్డంగా 1 చెక్క వేసి దానిపై లాంతరు పెడతారు. రాత్రి వేటసమయంలో తెప్పలు ఒకదానితో మరొకటి ఢీకొనకుండా వుండేందుకూ, లాంతరు వలలకూ గుర్తు. చేపలు వలను తెంపినా తెగినముక్క_లాంతరు వల్ల కనిపిస్తుంది (చూ. చి. 84) (కో. 38).

లాంతరు తెప్పతాడు: లాంతరును తెప్పకు కట్టే తాడు (కో. 38).

లాయు: పర్యా. చూ. ఓటు: కెరటం వదలివేసిన తర్వాత పెద్దదిగా ఉబ్బెత్తుగా ఉన్నభాగం (కో. 38).

లావుపొగ్గిరి: వల అడుగున మట్టిపూసలు కట్టిన లావైనతాడు (కో. 3; తె. 33).

లాసలు: ఉ. లాసులు: కొమ్ములకు వలకు కలిపి కట్టిన నూలుతాడు కట్లు. ఒక గజం ఒక లాసుంటుంది. 2 వలను మరొకవలతో కలిపికట్టే నూలుతాళ్ళు (కో. 16, 36).

లాసులు: రూ. లాసలు; పర్యా. చూ. తళ్ళకవురు: 1. తెరచాప వెదురుగెడలకు, చాపకు కలిపి కట్టిన నూలుతాడు (కో. 1, 5, 14, 23, 24, 34). 2. తెరచాప ఎగిరిపోకుండా కొయ్యకు, చాపకు కట్టిన తాళ్ళు (కో. 7).

లింకు: సచేలులో మేకులు లాగేభాగం (కో. 22).

లింగయ్య: జాలరులు పూజించే దేవుడు (రా. 34).

లింగరచెక్క: లింగరచెక్కను నీటిలో కాగబెట్టి వల కానీరుపోస్తారు (కో. 31).

లింగాకారం: ఇరగొలలో శివలింగంవలె వీరు అల్లిన కన్నులభాగం. దేవుడు అని చెప్తారు (కో. 43).

లిప్పె: తిప్పిడి (కో. 50).

లివలు: దారాలతో వున్నకట్లు లివలు (కో. 7).

లీల: చేప గుడ్డులోని భాగం (చందమామ) (కో. 52).

లీలదొల్కలు: రూ. చూ. లీలదొల్క, లీల్లతొల్క: కెరటాలు (తె. 10, 12, 16).

లీలదొల్క(లు): రూ. చూ. లీలదొల్క(లు) (తె. 10).

లీలబురుగు: కెరటాలవల్ల ఏర్పడిన నురుగు (తె. 12).

లీలు: రూ. చూ. నీల్లు (తె. 16, 19, 20, 21, 39).

లీల్లుమద్దెముందు: నీటిలో కెరటాలు లేనప్పుడుండే స్థితి (తె. 12).

లుంగ: దారం చుట్టబడిన యెలుం (తె. 25, 30).

లెక్కగుమస్తా: రవాణా పడవపై లెక్కలు రాసేవ్యక్తి (కో. 13).

లెల్లెకట్టి: దామెరగాలం ముడవటాని కుపయోగించే కర్ర (తె. 27).

లెల్లెకట్టికొన: దామెరగాలంలో కర్రబద్ద చివర (తె. 27).

లైన్‌డోరి: ఒక తాడుకు వరుసగా గాలాలు కట్టి వాడుతారు (తె. 32).

లైలానువల: రూ. చూ. నైలానువల; పర్యా. చూ. సిల్కువల: వల వంద బారలదాకా పొడవుంటుంది. కన్ను రెండునుండి 8 అంగుళాలదాకా వెడల్పుం టుంది. వరుసకు 800 కళ్ళుంటాయి. ఈ వల ముఖ్యంగా సిల్కు దారంతో వేస్తారు. అడుగు వల భూమిని అనుకొని వుంటుంది. పూస వుండదు. నాలుగు బారలకొక తణుకుకట్ట కడతారు. కండె వల ఆకారంలో ఉంటుంది వల. వల తేలడానికి పైన బెండ్లు కడతారు. కాలితాడు పంబమూడి 3 పేటల దారంతో వేస్తారు. గట్టున ఒక గూటం పాతి వల తాళ్ళు దానికికట్టి వల నీటి మధ్యలో

వేస్తారు. నైలాన్ దారమైనప్పటికి దీన్ని అర వేయాలి. చేతాడుకు ఒక గడకట్టి ఆరవేస్తారు. ఈ వలలో మోసు, అల్ల, బొచ్చె, అర్జు, పండుగొప్ప, పులస, మూస, రాజెల్ల, సుత్తిరాయి మొ॥ పెద్దచేపలు పడతాయి (కో. 39; రా. 16).

లైసెన్సు: రూ. చూ. లయిసెన్సు (కో. 17, 53; తె. 35, 38).

లొచ్చిపిచ్చుట: చెరువును వేలంపాటలో కొనడం (తె. 39).

లొత్తగవ్వ: రూ. లత్తగవ్వ: శంకుగుల్ల ఆకారంలో తెల్లగాఉంటుంది. లోపల పురుగుంటుంది. లోపలి వైపు ఖాళీగాఉంటుంది (రా. 11, 13).

లోకంపెర్వు: చేపలుదొరికే ప్రదేశం (తె. 26).

లోతాడు: బ. లోతాళ్ళు; పర్యా.చూ. గైపుతాడు (తె .39).

లోతి: లోతు (కో. 45).

లోతు: రూ. నోతు: లోతు (తె. 12, 14, 23, 25).

లోనకర్రబడితి: పుట్టిలో ఒక భాగం (కో. 20).

లోపలితాడు: ఉ. లోపటతాడు: బ. లోపలి తాళ్ళు; రూ. లోవలతాడు. చేతాడుకు వల లోపలిభాగాన రెండుతాళ్ళు అతుకబడి వుంటాయి. ఆ తాళ్ళకు ఒక్కొక్కదానికి ఏడేసి నూలుతాళ్ళు అతకబడి ఉంటాయి, 10, 15, 20 నెంబరునూలు 5, 10, 15 దాకా పోగులుకలిపి పురిపెట్టి దీనిని పేనుతారు. చేతాడుపట్టి వల లాగితే ఈ తాళ్ళుఅన్నీకలిసి వలను ముడుచుకునేటట్టు చేస్తాయి (కో. 22, 26, 28; రా. 3, 14, 16).

లోపలదరాగ: పర్యా. చూ. సిందు: 1. నావ పక్కభాగంలోని పైచెక్క (కో. 31); 2. ఆవళంతట్టు బల్లకి పక్కనేవేసిన చిన్నచెక్క (కో. 31).

లోపలపెత్తాడు: ఒరుసొంటకు వల లోపలిభాగాన చేతాడుకు కట్టెడితాళ్ళు. ఇవి వలకు 12 వుంటాయి. 20 నెం॥ నూలు 15 పోగులపురిబెట్టి దీనిని తయారు చేస్తారు (కో. 15).

లోమాడు: పడవ వెనుకభాగం (కో. 17).

లోవలతాళ్ళు: రూ. చూ. లోపలితాడు (రా. 13).

లోసిల్లు: గాలంలో లోపలివైపుకు సూదిగా మొనదేలి ఉన్న భాగం (కో. 39).

లోహపుతీగ: గాలం ముల్లుదగ్గరకట్టిన తీగ (కో. 19).

వ

వక్కాకుశాస్త్రం: పెళ్ళికిముందు పెళ్ళికొడుకు తరపు వారు, పెళ్ళికూతురు తరపువారు తాంబూలాలు ఇచ్చిపుచ్చుకుంటారు. తర్వాత లగ్నం నిశ్చయిస్తారు (రా. 24).

వగ్గామల: చేతికి నూలుచుట్టుకోవటం (కో. 46).

వంక: వాగుకంటే సన్నటి నీటికాలువ (రా. 28).

వంగసార్ర: చూ. శార: సార్రజాతి చేప. శరీరంపై పుట్టుమచ్చలవంటి మచ్చలు (కో. 38).

వంగు: బ. వంగులు; పర్యా. చూ. అడంగి: పడవ లోపలిభాగాన పడవచెక్కలు విడిపోకుండా అమర్చిన అడ్డుకొయ్యలు. ఇవి లేకపోతే పడవ రెండుగా చీలిపోతుంది. వీటిని ఏరువా చెక్కదగ్గరనుండి పక్కచెక్కలకు తన్నుగా రెండువైపులా మేకులతో బిగిస్తారు. బండిచక్రంలోని ఆకులవలె ఉంటాయి. ఏరువాచెక్క వెన్నెముకవలె, ఇవి పక్కటెముకల వలె పనిచేస్తాయి. సామాన్యంగా ఇది నావకు రెండు వైపుల అటు పదహారు, ఇటు పదహారుఉంటాయి. టేకు, వేప, గంగరావి మొదలైన చెక్కలను ఉపయోగిస్తారు (కో. 1, 3, 5, 23, 24, 26, 35, 37).

వంగుకొయ్య: పడవలో, చెక్కలు విడిపోకుండా ఉండేందుకు లోపలివైపు చెక్కలనుకలుపుతూఉండే అడ్డుకొయ్యలు. సాధారణంగా గంగరావి కొయ్యతో తయారుచేస్తారు (కో. 1).

వంగుమాను: పడవ లోపలివైపు, పడవచెక్కల కలుపుతూ అమర్చినకొయ్య. సాధారణంగా వేప కొయ్యతో తయారుచేస్తారు (కో. 5).

వంగెర్నెత్తలి: చూ. నెత్తళ్ళు: నెత్తళ్ళుజాతి చేప. 5" అంగుళాల పొడవుండి, తెల్లగాఉండే చిన్నచేప (కో. 39, 45).

వంగోరు: నూలుతో అల్లినతాడు. ఇది వల పైభాగాన మూతికికట్టిన తాడు. చేపలు కొడువలతోవేసి ఈ తాడులాగితే మూతికి ఉచ్చుపడుతుంది. వలలో ఈ తాడులాగితే వల క్రమేణా ముడుచుకొని చేపలు వలలో చిక్కుకుంటాయి (కో. 1, 47).

వజ్జేయు: తూకంవేయు (తె. 27).

వంజరం: ఉ. వాంజరం, వాంజిరం, వంజిరం; రూ. వంజరము. వంజిరి; పర్యా. మచ్చలది. (Cybium Inter uptum) దీనినే (Se:r) అంటారు. వినిగరం అనికూడా అంటారు. ఐదు అడుగులు పెరుగుతుంది. చిన్నచేపలను తింటుంది. తోకరెక్క చీలిఉండి, తోక కిరుపక్కల చిన్నగట్టు వలె ఉంటుంది. రెండు వీపురెక్కలుంటాయి. వీపు భాగం ఉక్కురంగులోను, కడుపుభాగం వెండివలె

తెల్లగాఉంటాయి. చిన్నచుక్కలు, చారలు కనబడి కనబడనట్లు పక్కల ఉంటాయి. పొలుసులుండవు. పెద్దొల, ఇరగొల, కాళ్ళవల, గాలాలు మొ॥ వాటితో పడతారు. చిన్నచేపలు, రొయ్యలు దీని ఆహారం. ఒట్టి గల్లారు, ముక్కు, పోలవరం, పట్టిసోనాపూర్, ఉప్పాడ, కళింగపట్టణం, పుక్కిలిపేటలలో దొరుకుతాయి. మంచి రుచిగలచేప. (చూ. చి. 142) (కో. 4, 7, 11, 12, 14–16, 30, 36, 38, 45, 47, 48, 50, 53, 54).

వంజరం: జ. రూ: కుంమాను—, కోనాం—, చిన్న—, చుక్క—, జెల్ల—, తురక—, తురకమూతి—, తెలుపు—, నామర—, నామరి—, నేమరి—, పురి—, పెద్ద—, బల్ల—.

వంజరం గాలం: ఉ. వొంజిరంగేలం; పర్యా. ఎనిమిదో నెంబరు గాలం: వంజరుచేపలు పడే గాలం. ఇందులో వాటేలు, జెల్లలు, గరకలు, సొ్రలు పడతాయి (కో. 39, 47).

వంజరంపిట్ట: చేపలుతినే పిట్ట. ఏటిలో ఉంటుంది. మూతిరంగు నలుపు. ముక్కు సూదివలె సన్నగా ఉంటుంది (కో. 50).

వంజి: రూ. చూ. వంజు² (కో. 36).

వంజు¹: జెల్లజాతి చేప. శరీరం పొడవుగాఉండి, పక్కలకదుమబడి ఉంటుంది. తల సన్నని పొరతో కప్పబడి ఉంటుంది. మూతి వెడల్పుగానూ, కింది దౌడ పెద్దదిగానూ ఉంటుంది. 2 లేక 4 మీసాలుంటాయి. రెండుంటే పైదౌడకు, నాల్గుంటే రెండు దౌడలకు ఉంటాయి. రెండు వీపురెక్కలు. మొదటి వీపురెక్కకు ముల్లు, పక్కరెక్కకు ముల్లు కల్గి, తోకరెక్క చీలిఉంటుంది. గుదంరెక్క పెద్దదిగా ఉంటుంది. పళ్ళు రెండు దౌడలకుంటాయి. వీపు నీలం రంగులోనుండి పక్కలు తెల్లగా ఉంటాయి. రెక్కలు బూడిదరంగులో ఉంటాయి. కృష్ణా, గోదావరి, తెలంగాణా ప్రాంతాలలో దొరుకుతాయి. పెద్ద నదులలోనికి ప్రవేశిస్తాయి. 6 అడుగులకు మించి పొడవు పెరుగుతాయి. (చూ. చి. 173) (కో. 33; తె. 41).

వంజు²: రూ. వంజి: పెద్దవల తాళ్ళను చుట్టచుట్టి పెట్టటం. దుగ్గిరితాడుకు (గాలం) మరొకతాడును కడతారు. నీటిలోనికి దూరంగా వెళ్ళటానికి పెద్ద తాడు కడతారు. ఈ తాడు చుట్టలుచుట్టలుగా పడి ఉంటుంది. అందుచేత దీన్ని 'వంజు' అన్నాడు (కో. 49, 50, 54, 59).

వంజెజెల్ల: చూ. జెల్ల: ఒకరకం జెల్లజాతి చేప (కో. 31).

వటుము: రూ. చూ. వటుంచేప (కో. 39). జ. రూ. కళ్ళ—, కుక్కిరిగుండె—, గరి—, పాలకాయ—, బుడ్డ—, బొడ్డు—.

వటుంచేప: ఉ. వటుముచేప, వటుంసేప, వొటుంసేప; రూ. వటుము; పర్యా. చూ. వటుంపార: ఆకుపచ్చని రంగులో ఉంటుంది. గుండ్రంగా పొట్టిగావుండి, వెన్నుమీద ఒక రెక్క, పక్కల రెండు రెక్కలు, బొడ్డుదగ్గర రెండు రెక్కలూ ఉంటాయి (కో. 44, 45, 53, 54).

వటుంపార: చూ. వటుం, వటుము; పర్యా. వటుంచేప: ఆకుపచ్చని రంగులో, గుండ్రంగా, పొట్టిగా ఉండే ఈ చేప వెన్నుమీద ఒక రెక్క, పక్కల రెండు రెక్కలు, బొడ్డుదగ్గర రెండు రెక్కలు కలిగి ఉంటుంది (కో. 50; రా. 3).

వట్టిగాడ్పు: ఉ. వొట్టి గాడ్పు; రూ. చూ. వడగాలి (తె. 27).

వట్టుబొక్కలు: వీటివల్ల నడుస్తుంది (కో. 45).

వ్రటువకమ్మి: అణేంవైపు తట్టుకి ఎత్తుగావేసిన చెక్క (కో. 38).

వడ: నూలుపోగు (కో. 3).

వడకోడ: ఉ. వడకోడ: పడమర, ఉత్తరం మధ్య మూలనుంచి వీచేగాలి (కో. 1, 3).

వడగాలి: రూ. వడగాల్పు, వట్టిగాడ్పు; పర్యా. వడివోడ, వడిగాడ, వాడకాత్: పడమర, ఉత్తరం దిశల మధ్యనుంచి వీచే వేడిగాలి. ఈ గాలికి ముక్కలు ఎండిపోతాయి. సముద్రంలోనుంచి తెప్పలను పైకి రానీయదు (కో 38).

వడపలతాడు: కొలకర్ర లేక తీతకొలరేకుకి, కామకి కలిపి కట్టినతాడు (కో. 23).

వడంబం: కర్రలమట్టం చూసేపరికరం. దారం, దానికింద ఇనుపగుండు ఉంటుంది (కో. 34).

వడి 'కొళ' అనే తాళ్ళు తయారుచేసే పరికరంలో పెట్టిన పోగులతో తయారైన తాడు (కో. 54).

వడి ఎక్కించు: నూలుకు పురిబెట్టటం (కో. 39).

వడికబండి: వడికేకదురు (కో. 42).

వడిగాడ: ఉ. వొడిగాడ; పర్యా. చూ. వడగాలి: వేడిగాలి. ఎండాకాలంలో పడమర, ఉత్తర దిక్కుల మధ్యనుంచి వీచేగాలి. ఈ గాలికి ముక్కలు ఎండిపోతాయి. సముద్రంలోనుంచి తెప్పలను పైకి రానీయదు (కో. 14).

వడిచేయు: తొల్చటం (తె. 27).
వడితీయు: చిక్కుతీసి, నూలు చిక్కుగాకుండా చేయటం (కో. 24).
వడిపెట్టు: రూ. వడిపట్టడం: నూలుకు పురిపెట్టటం (కో. 35).
వడిసాల: కొంటొలవలె ఉంటుంది (కో. 49).
వడుకు: ఉ. వొడుకు: నూలును పోగులుగా తీయటం (కో. 4, 23).
వడుకుడుబిళ్ళ: ఉ. వొడుకుడు బిల్ల; పర్యా. ఒడిబిల్ల: 1. నూలును పడకుట కుపయోగించే పరికరం. 'తిప్పెర'పలె ఉంటుంది. దీనికి కొయ్యగానీ, ఇత్తడిగానీ ఉపయోగిస్తారు. 2. మాలుకు పురిపెట్టే కదురు (తె. 40).
వడుకుడురాట్నం: తిప్పిడి. నూలు పురిపెట్టే సాధనం (కో. 41).
వడుగు: బొద్దు కిందిభాగం (కో. 32).
వడుగుచెక్క: డింగి, లోపలిభాగాన అంచుగా అమర్చిన కొయ్య (కో. 23).
వడువోడ: ఉ. వొడువోడ; పర్యా. చూ. వడగాలి: వేడిగాలి. పడమర, ఉత్తర దిశల మధ్యనుంచి వీచేగాలి. ఈ గాలికి ముక్కులు ఎండిపోతాయి. సముద్రంలోనుంచి తెప్పలను పైకిరానీయదు (కో. 12).
వడెం: పర్యా. తలకట్టు: 1. తోపెలలో, పై రెండు కర్రలు కలసిన చోట వేసినముడి. 2. మావు పైభాగం. 3. కనూగుబుట్ట మూతిదగ్గర కట్టినకట్టు. ఈ కట్టుతాడు ఈనెలతో కడతారు (తె. 38).
వడెయ్యు: 1. చేపను నీటిలో శుభ్రంగా కడగటం (తె. 19). 2. ఎండు చేపలను నిలువ ఉంచటానికుపయోగించే కుండను శుభ్రపరచడం (తె. 19).
వడేసుకొను: ముడి నూలును కాలికి వేసుకొని ఏ పోగుకు ఆ పోగు తీయటం (కో. 3).
వడ్లపిట్ట: నెత్తిన జుట్టు ఉంటుంది. మూతి వంకర. చేపలు దీని ఆహారం (తె. 6, 23).
వడ్డివల: రూ. ఒడ్డివల: ఈ వల వాడటానికి ఇరువురు, ముప్వురు మనుష్యులు పడవమీద వెడతారు. సముద్రంలోనే ఈ వలను వాడుతారు (కో. 44; రా. 23).
వడ్డీలు: రూ. వాడీలు: బజారులో చేపలు అమ్మే ఒక జాతివారు (కో. 38).
వంటుకట్టు: వలలకు కట్టే కట్టెలు. వల తేలటానికి పైపైపు కడతారు (చూ. చి. 27) (కో, 45).

వంటగది: అగంపట్టు కిందిభాగం (కో. 35).
వంటచేయు: చేపలకెరగా వేసే తవుడును ఉడికించటం (తె. 39).
వంటపుట్టి: రూ. వంటబటి: పడవలో వంటలు చేసేవాడు. బండారు కుర్రవాడు (కో. 34; తె. 41).
వంటబటి: రూ. చూ. వంటపుట్టి (కో. 5).
వండు: మట్టి; చేపల ఆహారం (తె. 32).
వత్తం: పాటు (కో. 6).
వత్తులు: కొబ్బరిపీచుల కుప్పలు (కో. 54).
వదన్: కాలువలోకొడిమె వేసినపుడు ప్రవాహపు వరవడికి కొడిమె కొట్టుకొని పోకుండా దానిమీద పెట్టిన బరువురాయి. రౌతు అంటారు (తె. 6).
వనగరపార: చూ. పార; రూ. చూ. వణగారిపార (కో. 46).
వనములమ్మదేవత: జాలరులు కొలిచే ఒకదేవత. మేనెల పాడ్యమినాటి నుంచి డప్పులు మోగిస్తూ పదిరోజులపాటు సంబరం చేస్తారు. రోజూ నైవేద్యం చెల్లిస్తూ, దశమిరోజున అమ్మవారిని పొలిమేర దాటించి పంపుతారు. ఆ రోజున కోళ్ళు, మేకలు మొ॥ కోస్తారు. ఐదురోజులు గుడివగ్గర, ఐదు రోజులు ఊరంతా తిరిగి —

'వానువులమ్మాతల్లీకి ఏటాకూళ్ళు
మాఘల్లాని తల్లీకి చద్దికూళ్ళు' అని పాడు

కుంటూ వేడుక చేసుకుంటారు (కో. 28).
వంతుపడవ: మనుష్యుల నెక్కించుకొని పోయే పడవ (చూ. చి. 97) (కో. 3).
వంతులు: వాటాల చేపలను భాగస్తులు పంపకం చేసేటప్పుడు సమాన భాగాలుగా చేసే చిన్నరాలు(కో.54).
వందొరును: వందవరుసలు (కో. 50).
వంపు: గాలం వంపుతిరిగిన భాగం (కో. 39; తె. 24, 26).
వంపుకదిరి: చూ. కదిరి: కదిరిజాతిచేప (కో. 45).
వయతాడు: 'సింకం' అరితాటిని, అందులోని చేపలనుపోకుండా కలిపి బిగించేతాడు (కో. 39).
వరండా: దోనె తొలిచినభాగం (కో. 16).
వరద: ప్రవహించే కాలువ. దీనికడ్డంగా మట్టికట్టలు కట్టి 'కొడమ' నుపయోగించి వరదలో చేపలు పడతారు (తె. 6).
వరదగట్టు: వాగునుంచి చిన్న కాల్వవంటిది తీయటాన్నే వరదగట్టు అంటారు (తె. 23).
వరదడక్క: వరదప్రమాదం (కో. 42).
వరదరొయ్య: చూ. రొయ్య: రొయ్యలలో ఒకరకం.

ఏటిలో దొరుకుతుంది. కాళ్ళుంటాయి. పెద్దది. పప్పు తెలుపు. నల్లగాఉంటుంది (కో. 16).

వరి: పర్యా. చూ. వారవ: పడవచెక్కలకు, చెక్కలకు మధ్య పీచుపెట్టే ఖాళీప్రదేశం (కో. 37).

వరిగుల్ల: తెల్లటిరంగుమీద చారలుండే గుల్ల (కో. 3).

వరిపిండిసరుకు: పర్యా. చూ. కర్లకవలు. కవ్వళ్ళు జాతి చేప. గోధుమవర్ణంకలిగిన చేప. ఏజన్సీ ప్రాంతాల్లో ఈ చేపలను వరిపిండిసరుకు అని పిలుస్తారు. తక్కిన ప్రాంతాల్లో 'కర్లకవలు' అంటారు (కో. 44).

వరిపీత: చూ. పీత: వరిచేలలో ఉండే పీత (కో. 47).

వరిమల్లలు: తెల్లగా ఉండే ఎండ్రికాయలు (రా. 34).

వరిముక్కుకదిరి: చూ. కదుళ్ళు: మూతి సూదివలె సన్నగా పసుపురంగులో ఉండి, పామువలె పొడవుగా పెరిగే కదిరి జాతిచేప. పక్కభాగంలో రెక్కలు, ఆకుపచ్చ తెలుపు రంగుల్లో ఉంటాయి (కో. 45).

వరిసరుకు: ఇరగాలలో పడే చేపలు (కో. 53).

వరుగు: ఎండుచేపలు (తె. 10, 12).

వరుస: ఉ. వరస, వర్స; పర్యా. చుట్టు: 1. వలలో ఒకచుట్టు వరుసగా అల్లబడిన కన్నులు. వల కళ్ళ నిడువు (కో. 22, 39, 45; తె. 11, 14, 30, 34, 36).

వరుసపెరపు: పట్టపోళ్ళు చేసే పండుగ (కో. 3).

వర్తకులు: మారుబేరగాళ్ళు (కో. 52).

వర్షాకాలం: ఉ. వర్సాకాలం, వర్సకాలం, వొర్షాకాలం: పర్యా. వానాకాలం: వర్షాకాలం నాలుగు నెలలు. మొట్టమొయ్య, చిత్తరలు ఈ కాలంలో గుడ్లుపెడతాయి. ఎక్కువగా నీరుండడమువల్ల సాధారణంగా చేపల కాలంలో తక్కువపడతాయి. ఈ కాలంలోనే చెరువులలో చేపలెక్కువగా పుడతాయి (కో. 38; తె. 30, 33, 36).

వర్రెపన్నం: పైన మచ్చలుంటాయి. బల్లపరుపుగా ఉంటుంది (కో. 7).

వల: బ. వలలు, వొల్లు: చేపలు పట్టటాని కుపయోగించే పరికరాలలో అతిముఖ్యమైంది. ఒక్కరేవాడేవి, చాలా మందివాడేవి, పడవలమీద వాడేవి, తెప్పల మీద, నావలమీద వాడేవి మొ॥ ఎన్నోరకా లున్నాయి. విసురొల, తోపెల, కంప్లొల, ఏవొల. చుట్టొల, సన్నపొల మొదలయినవి. (చూ. చి. 1) (కో. 4, 20, 21, 31-33, 39; తె. 13, 16, 20, 31, 32).

వల అల్లిక: ఉ. వొల అల్లిక: చేపలబుట్టలో వలభాగం (కో. 20, 31).

వల ఒగ్గిరితాడు: ఈతాటికే పెద్దొలలో బెండ్లు కడతారు. ఇది నూలుతాడు (రా. 7).

వలకట్టుతాడు: వలను పూర్తిగా కర్రసహాయంతో చుట్టిన తర్వాత ఈ తాడుతో చుట్టను కడతారు (కో. 14).

వలకట్లు: గిడిసొలకట్టేందుకై నీటిలో పాతిన స్తంభాలు. ఇవి కొబ్బరిచెట్టు మొదళ్ళు (కో. 31).

వలకట్టె: మాలకర్ర. వలను మాలగ మొదట దీనికి అల్లుతారు. ఇది వెదురుకట్టె (రా. 6, 19).

వలకట్టెబిళ్ళ: ఇది వెదురుకర్రలతో తయారుచేస్తారు. కన్నుల పరిమాణం నిర్ణయించేది (కో. 21).

వలకయిరు: వలకు కోపుకర్రకు కలిపివేసిన మెలక (కో. 3).

వలకర్ర: పర్యా. చూ. మాలగకర్ర: వలను మొదట వేయటానికి ఆరంభించేముందు ఆధారంగా, కాలి గుంజనుగాని, వెదురుకర్రనుగాని ఉపయోగించి దాని ఆధారంతో వలను నేస్తారు. ఈ కొయ్య ఏ జాతి కొయ్యైనా ఫర్వాలేదు (కో. 12, 33).

వలకళ్ళముడి: వలలోని కన్నులదగ్గర వేసేముడి (కో. 22).

వలకవురు: వలకట్టకు చివరకట్టిన కొబ్బరితాడు (కో. 1).

వలకుట్టేపుల్ల: పర్యా. వల కూర్చేపుల్ల: వలలు చిక్కుపడకుండా ఉండేందుకు ఈ పుల్లలకు కూర్చుతారు. ఇవి వలలకు పక్కతాటితో కట్టబడి ఉంటాయి (రా. 16).

వలకూర్చేపుల్ల: పర్యా. వలకుట్టేపుల్ల, వల వాడిసే పుల్ల: వలలు చిక్కుపడకుండా ఉండేందుకు ఈ పుల్లలకు కూర్చుతారు. ఇవి వలలకు పక్కతాటితో కట్టబడి ఉంటాయి (రా. 16).

వలగుడ్డ: 1. వలనే కొన్ని ప్రదేశాలలో వలగుడ్డ అంటారు. 2. చిరిగిపోయిన వలలోని ఒక పేలిక. దీనిలో తవుడు ముద్దనుంచి చేపలు పడతారు (కో. 14; తె. 1, 26). 3. మాలుగుకర్ర సహాయంతో వలను అల్లేటప్పుడు కొద్దిగా అల్లిన దానిని వలగుడ్డ అంటారు (కో. 31).

వలగుండు: 1. ఎత్తుడొలలో ఈ గుండు ఉంచుతారు. ఇది అమర్చటంవల్ల వలనోరు తెరచుకున్నట్లుగా ఉండి చేపలు పోయేటందుకు అనువుగా ఉంటుంది. 'వెదురు కట్టె'ను గుండ్రంగా

వంచుతారు. 2. సంగీతంలో ముందుభాగంలో ఉన్న వెదురుకట్టె (రా. 18).

వలచుట్టుకవురు: వలచుట్టూ ఉండేతాడు. జనపనార తాడు. కవురు అనగా తాడు (కో. 1).

వలచెంగు: వల అంచు (కో. 36).

వలచెయ్యి: వల వెడల్పు (కో. 15).

వలచేతాడు: అనుకొల, ఎదర్రొల, సన్నపొల, చిన్న వరుసవల, పెద్దవలకు పైకి కనబడుతూ మొదట్లో ఉండేతాడు (తె. 27).

వలజెర్రినెత్తలి: చూ. నెత్తళ్ళు: నెత్తళ్ళు జాతిచేప (కో. 39).

వలతడికె: వేటకు వెళ్ళేటప్పుడు నావలో వలలు పెట్టుకొనే తడిక. ఇవి నావ ముందరిభాగంలో వెదురు బద్దలతో చేసి ఉంటుంది (కో. 22).

వలతాడు: ఏ. వొలితాడు, వొలతాడు; బ. వలతాళ్ళు: పర్యా. చూ. చేతాడు. పొడవైనతాడు. వలను నీటిలోనికి విసరటానికి, వలను నీటినుంచి లాగటానికి ఉపయోగపడుతుంది. వల విసిరేటప్పుడు చేతాడును చేతికి చుట్టుకుంటారు. అందుచేత చేతాడు అంటారు. ఈ తాడు వలలనుబట్టి ఉంటుంది. పెద్దపెద్ద వలలలో కొబ్బరినారతాడు, చిన్న వలలలో నూలుతాడు వాడుతారు. 20 లేదా 30 నెంబరు నూలు 20 నుంచి 100 పోగుల దాకా పోసి తయారుచేస్తారు. 10 నెంబరు నూలు 14 నుంచి 30 దాకా పోగులుపోసి తయారుచేస్తారు, ఒరుసొల, పురొల, పెద్దొల, సన్నపొలం, ఏడెబ, ఎదుర్రొల, అన్కొల, పల్చటొల, అర్రొల మొదలైన వలలకు ఈ చేతాడు ఉపయోగం ఎక్కువగా ఉంటుంది (కో. 2; రా. 4, 11).

వలతెప్ప: ఇద్దరు లేక ముగ్గురు కలిసి వేటాడేటందుకు ఉపయోగించే తెప్ప (కో. 45).

వలదులుపు: వలలో చేపలను భూమిమీదకు దులపటం (కో. 4).

వలపన్ను: వలకు ఇంత అని సర్కారువారికి చెల్లించే పన్ను. వేరే పన్నులుండవు (కో. 16, 38; తె. 24, 26).

వలపుల్ల: రూ. చూ. వల కూర్చేపుల్ల (రా. 16).

వలపెంపు: కిందనుంచి వలపైకి ఒక్కొక్క కన్ను పెరగటాన్ని వలపెంపు అంటారు. వల అల్లేటప్పుడు ఈ పరిభాష ఉపయోగించబడుతుంది (కో. 22, 45).

వలపొడిసేపుల్ల: పర్యా. వలకుట్టేపుల్ల, వల కూర్చే పుల్ల, వల ముడిచేపుల్ల: వల కూర్చుకునేది. వల చిక్కుపడకుండా ఉండేందుకు వలను దీనికి గుచ్చుతారు (కో. 3).

వలబిల్ల: వల పొడిచేపుల్లకు ఉన్నకొయ్య. మేకుకి (కొయ్య) వల కూర్చి దీన్ని తగిలిస్తారు. వెదురు పుల్లను ఏ పరిమాణంలో కావాలనుకుంటే ఆ పరిమాణం చేయించుతారు. ఏ పరిమాణంగల కన్ను కావాలనుకుంటే ఆ పరిమాణంగల వల బిల్ల ఉపయోగించుతారు. దీనితో వల కన్నుల పరిమాణం నిర్ణయించి వల కన్నులు అల్లుతారు (కో. 3; రా. 18).

వలబుట్ట: చేపలు ఉంచుకునే తాటాకుబుట్టలు (కో. 21).

వలమానుపిట్ట: చేపలు తినేపక్షి. తెల్లగ ఉంటుంది (కో. 45).

వలముడి: వలకన్నుకి, కన్నుకివేసే ముడి: వల కంటికి గోరుముడివేస్తారు (కో. 33, 42, 45).

వలముడిచేపుల్ల: పర్యా. చూ. వల కుట్టేపుల్ల: వల కూర్చుకునేది. వల చిక్కుపడకుండా ఉండేందుకు వలను దీనికి గుచ్చుతారు (కో. 2).

వలమురగబడినోడు: సముద్రంలో చేపలున్నదీ, లేనిదీ తెలుసుకోవటానికి ముందు వెళ్ళేవాడు (కో. 50).

వలవాటా: వలగల వ్యక్తికి ఇచ్చే చేపలభాగం (కో. 33, 50, 52).

వలసంచి: తవుడుముద్ద పెట్టిన వలగుడ్డ. ఇది వల చిరిగినముక్క (తె. 26).

వలసంరక్షణ: 1. వలను ఇసుకమీద ఆరేస్తారు. చిరిగిపోతే మళ్ళీ అచ్చుకట్టుకొని జాలలో దిగుతారు (తె. 41). 2. వలను అట్లాగే గడ్డమీద గానీ, పొడవైన కర్రలమీదగానీ ఆరేస్తారు. రేషను రాకపూర్వం నూలు వలకు తుమ్మఒగరు, తునికి ఒగరు వాడేవారు. సిల్కు వలలు చీకిపోవు. అందువల్ల ఒగరు వాడటంలేదు. వారానికి కొకసారి ఎండేస్తారు (తె. 39, 41).

వలాడు: వలలు వేయటం (రా. 36).

వలిం: రూ. చూ. ఎలుం (కో. 15).

వల్లికతట్ట: రెండుబెత్తల వెడల్పు చేప. ఒళ్ళంతా ముళ్ళుంటాయి (కో. 21).

వల్లెంక: రూ. చూ. ఉల్లెంక (తె. 27).

వల్లోతాడు: 1. ఇది చేపలకు పైపక్క ఉన్నతాడు. జనపనారతో అల్లినతాడు. దానికే రాళ్ళు కడతారు. 2. చేతులకు కిందివైపున ఉన్నతాడు. ఇది జనప

నారతో అల్లుతారు. దీనికి కట్టలు కడతారు (కో. 12).

వసల: రూ. వసలా, వసలావ్: 1. సంగడి (దోనె) రెండు చెక్కలనూ కలుపుతూ ఉన్న అతుకు (తె. 41). 2. పడవ ముందు వెనుకభాగంలో పడవ రెండుపక్కల చెక్కలను కలుపుతూ వేసిన కొయ్య. ఇది వంకరగా ఉంటుంది (కో. 47).

వసలపెట్టుట: ఒక చెక్క విరిగినప్పుడు, ఆ భాగానికి పైన మరొక గట్టిచెక్క నుంచి కిందిచెక్క విరిగి పోకుండా కట్టటం (కో. 15).

వసలా: రూ. చూ. వసల (కో. 7, 38).

వసలాకత్తావ: 1. అంటే తెప్పనడిపే తెడ్డు. కాని కత్తావరేకు, ఇనుంతో చేస్తారు. 'కామ' (కత్తావ కొయ్య)ను కలుపుతారు. అంటే అతుకుల కత్తావ. మనిషి ఎత్తును బట్టి చేసుకుంటారు (కో. 50); 2. ఏకంగా ఉండే కర్ర దొరకక పోవటంచేత రేకును విడిగా, కోలను విడిగా తయారుచేసి రెండింటిని కలిపిన దానిని వసలాకత్తావ అంటారు (కో. 36, 39).

వసలాకోల: కోలకర్రరేకు. కామకు కలిపి కట్టే అతుకును కోలను వసలాకోల అంటారు (చూ. చి. 102) (కో. 38).

వసలాచేయు: విరిగిన తెడ్డు కామకు అతుకుపెట్టటం (కో. 22).

వసలాతెడ్డు: రూ. చూ. వసలావకత్తావ (కో. 36).

వసలాముక్క: పడవముందు భాగంలో వంకరగా పైన ఉండే భాగం (కో. 47).

వాకవురు: బుట్టిపైన పట్టుకునే తాళ్ళు (కో. 3).

వాగ: పర్యా. చూ. ఓటు: కెరటం వదలివేసిన తర్వాత పెద్దగా, ఉబ్బెత్తుగా ఉన్న భాగం (కో. 11, 12, 14-16, 35).

వాగలేయు: పర్యా. నురుగేయు: కెరటాలు వచ్చినపుడు నురుగు పుట్టటం (కో. 35).

వాగు: ఉ. వోగు, రూ. అగు; పర్యా. గంగ, నది, పెదాగు: 1. పెద్దగాపారేనీరు 2. ఏరును వాగు అంటారు, 3. వడిగల ప్రవాహం, 4. చేపలు గుడ్లుపెట్టే ప్రదేశం (కో. 17, 27, 37; తె. 11, 12, 15, 16, 23, 25-29).

వాగురొయ్య: చూ. కొయ్య: గోధుమరంగులో ఉండే రొయ్య (తె. 14).

వాగులికొయ్య: ఊత, కొడు, గుండులు వీటితో చేస్తారు. ఇది అడవికొయ్య (కో. 2).

వాగేరి: కొంబొలలో సుత్తి అనే భాగంపై ఉన్నతాడు (కో. 39).

వాటా అమ్మకం: చేపల ముక్కలను భాగాలుగ చేసి కుప్పలు (సమానమైన) పోసి ఏదో ఒక ధరనిర్ణయించి వాటిని అమ్మటం (కో. 33).

వాడకాత్: పర్యా. చూ. వడగాలి: పడమర, ఉత్తర దిశలమధ్య నుంచి వీచే వేడిగాలి. ఈ గాలికి ముక్కలు ఎండిపోతాయి. సముద్రంలో నుంచి తెప్పలను పైకి రానీయదు (కో. 1, 3, 5).

వాతకమ్మి: పడవ అవరం తట్టుకిపైన వేసిన పొడు గాటి అతుకు కొయ్యముక్క (కో. 38).

వాతపుసావడ: చూ. సావడ: సావడజాతిచేప. ఇది అందరూ తినరు. వాతం బాగా చేస్తుంది (కో. 42).

వాదారి: బాడిన పదును గల భాగం (కో. 53).

వాదికొయ్య: రూ. వాదుకొయ్య, పడవలో తండుకర్ర (తెడ్డు) లాగుతూ మనుష్యులు కూర్చుండే అడ్డు కొయ్య (కో. 1, 3).

వాదుకొయ్య: రూ. చూ. వాదికొయ్య (కో. 3).

వానగాలి: పడమరదిక్కునుంచి వీచేగాలి (తె. 16).

వానపాము: ఉ. వోనపాము; రూ. అనపాము; పర్యా. ఎలికిపాము, ఎర; చేపలుపట్టటంకోసం వాడే ఎర. వానపాము (కో. 24, 26, 51; తె. 38).

వానసావడ: చూ. సావడ: సావడజాతి చేపలలో ఒక రకం (కో. 39).

వానాకాలం: పర్యా. చూ. వర్షాకాలం: నాలుగునెలలు. మొట్టమొదట మొయ్య, చిత్తరలు ఈకాలంలో గుడ్లుపెడతాయి. ఎక్కువగా నీరుండటంవల్ల సాధారణంగా చేపలికాలంలో తక్కువగా పడతాయి. ఈ కాలంలో వర్షాలకు చేపలలో అన్నిరకాలకూ విత్తనం పుడుతుంది. ఈకాలంలోనే చెరువులలో చేపలెక్కువగా తయారవుతాయి (కో. 15; తె. 6).

వానెటువడి: పోటువచ్చిన సమయంలో నీరు ప్రవహించే దిక్కు (కో. 16).

వాపరయించు: తిను; వాడుకొనటం (తె. 19).

వాపోసమేకు: పైన తల లావు. కింద సన్నంగా ఉండే 4" పొడవు మేకు (కో. 34).

వామిలకర్ర: వీటిని గాలంచువ్వలుగా ఉపయోగిస్తారు (రా. 1).

వాయ్: రూ. చూ. వాయి (తె. 15, 23, 24, 27).

వాయు: రూ. చూ. వాయి (కో. 22, 33, 34, 38, 54).

వాయుతాడు: ఉ. వోయిదాడు, వాయిదాడు: 1. సిక్కం (చేపలనుంచుకొనే సంచి) పైభాగంలో చుట్టూఉన్న

నూలుతాడు. ఈ తాడు లాగితే సిక్కాం మూతి ముడుచుకునిపోతుంది 2. బుంగ పైభాగంలో పట్టుకునేందుకువేసిన తాళ్ళు (కో. 54).

వాయి: రూ. వాయ్, వాయ: 1. బుట్టి మూతిభాగం 2. కతి (బాడిత)పదును 3. చేపలుంచుకునే బుంగ (తాటాకులది) పైభాగం దిట్టంగా కట్టువేసిఉంటుంది (కో. 3, 27, 45, 47; తె. 25, 26, 28, 29).

వాయికట్టు: కమ్మగుల్లకు కట్టిన మూతికట్టు (తె. 26).

వాయితాడు: చేపలుంచుకునే చిక్కాం పైభాగంలోఉండే తాడు. చేపలుంచినతర్వాత దీన్ని లాగితే సిక్కాం మూతి బిగుసుకునిపోతుంది (కో. 53).

వాయిలకట్టె: ఉ. వాయలకట్టె; పర్యా. వాయిలపుల్ల(లు): అడవిలోదొరికే వాయిలజాతికర్ర పుల్లలు. ఎరుపురంగులో ఉంటాయి. చాలాకాలందాకా పుచ్చిపోకుండా గట్టిగాఉంటాయి. ఈ పుల్లలతో ఊతను నిర్మిస్తారు. కొడిమె తయారీకి ఈ పుల్లలు వాడుతారు (రా. 34).

వాయిలపుల్ల(లు): పర్యా. వాయిలకట్టె: అడవిలో దొరికే వాయిలజాతి పుల్లలు. ఎరుపురంగులో ఉంటాయి. చాలకాలందాకా పుచ్చిపోదు. గట్టిగా ఉంటుంది. ఈ పుల్లలతో ఊతను నిర్మిస్తారు (కో. 2; రా. 13, 19).

వాయిలుకర్ర: రూ. వాయిలుకట్టె; పర్యా. బిగితర్రం: ఊతకు బిగింపుకోసం మధ్య అమర్చిన వాయిల గుండు. ఊతగుండ్లు అన్నిభాగాలు ఈ వాయిల కర్రతో నిర్మిస్తారు (రా. 35).

వార: చెరువుగట్టు. వలను వోరంవెంట లాక్కువెళ్తారు (కో. 43).

వారతెడ్డు: దోనె నడిపే తెడ్డు (కో. 27).

వారుబల్ల: నావలో మనుష్యులు కూర్చుండే బల్ల (కో. 22).

వారం: రూ. వోరం; బ. వారలు: ఇరగొలలో చందవ చేపలుపడే బొడ్డుకింది భాగంపేరు. దీని కన్ను పరిమాణం ఐదు అంగుళాలుంటుంది. మొత్తం కన్నులు 375 నుంచి 400 వరకుంటాయి (కో. 39, 45, 50, 54).

వారలు: రూ. చూ. వారం (కో. 49).

వారవ : పర్యా. వరి: 1. పడవ చెక్కలకు, చెక్కలకుమధ్య పీచుపెట్టే ఖాళీప్రదేశం 2. సంగడి (దోనె) మొదటిచెక్క (కో. 16; తె. 41).

వారవానీరు: చెక్కలమధ్యనుంచి పడవలోనికివచ్చే నీరు (కో. 34).

వారికపురు: పడవచెక్కలమధ్య ఖాళీప్రదేశంలో గడ్డి పెట్టి, ఆ గడ్డి ఊడిపోకుండావేసే కొబ్బరితాడు కట్టు (కో. 5).

వారికొయ్య: పడవ పైభాగంలో అడ్డుగా కూర్చోవటానికి అమర్చిన కొయ్యలు (కో. 35).

వారితాడు: 'వేటపడవ'లో 'వారికొయ్య'ను కట్టేతాడు (కో. 3).

వారు: 1. తెరచాపకట్టే 'మానుకొయ్య' దిగవేయటానికి పడవ మధ్యభాగాన అడ్డుగా అమర్చిన కొయ్య. దీని మధ్య ఏర్పరచిన ఈ రంధ్రంలో తెరచాపమానును దిగవేస్తారు (కో. 23, 24) 2. కూర్చుండేందుకు పడవలో అడ్డుగా అమర్చిన కొయ్య (కో. 22, 23, 47; తె. 3). పడవ కుడిఎడమలకలిపే కర్ర. దీనివల్ల పడవ నీటిలో నిలపటం, గట్టిగాఉండటం జరుగుతుంది. ఇవి 6 ఉంటాయి (కో. 54).

వారువా: దోనెకు తొలచిన ఖాళీప్రదేశం (కో. 38).

వార్లబడికి: ఎత్తిలికి ముందుభాగంలో పుల్లల బిగువుకోసం వేసిన వెదురుకట్టె. గూడుగా వంచబడి ఉంటుంది (రా. 21).

వార్పిచెట్టు: దీనికొయ్య తవుడుఉండకు పైనకట్టారు (రా. 20).

వార్పు: 1. కాలువ ఒడ్డున, పడవలోనికి సరుకులు చేర్చటానికై ఎత్తుగా, కొయ్యలతో, చెక్కలతో కట్టిన పందిరి (కో. 38) 2. పడవ ఎగుమతి-దిగుమతులుచేసే రేవు. సిమెంటుదిమ్మె (కో. 17).

వార్లుకట్టు: వార్లకి, యణామూరగకు, దరాగికి కలిపి కట్టిన కట్టు (కో. 54).

వాలకడి: చిన్నతల; లావుతోక కలిగి చాలారంగులో ఉండే నీళ్ళపాము. శరీరమంతా రంగురంగుల కట్లుంటాయి (కో. 3).

వాలకదిరి: రూ. చూ. వాలకదురు (కో. 39).

వాలకదురు: రూ. వాలకదిరి; చూ. కదిరి, కదిరిజాతి చేప (కో. 41).

వాలగ: ఉ. వాలక, వాలిగ, ఆల్గ, వాలిగి, వాలుక, వాలుగ, వాలుగు, వాల్గ, వోలగ, వోల్గ, వోలుగు, ఆలగ, వోల్గు, వోల్గ, ఆలుగు, ఆల్గు: జెల్లజాతిచేప. మూడు మూర్లవరకు పొడవు పెరుగుతుంది. 10 అంగుళాల వరకు వెడల్పుంటుంది. నోరు, తల పెద్దవి. తలపైన సన్నని చర్మం ఉంటుంది. కింది దౌడ పెద్దది. పైదౌడకు రెండు, కింది దౌడకు రెండూ నాల్గు మీసెలుంటాయి. నోట్లో పండ్లుంటాయి. వెన్నుమీద చిన్నరెక్కతో పాటు కింది

రెక్క, పక్కరెక్కలు ఉంటాయి. వెన్నునలుపు పొట్ట తెలుపు. పక్కలు నలుపు. నల్లని చిన్న తోక చీలి ఉంటుంది. శరీరం పొడవుగా ఉండి పక్కలకు అనుమబడి ఉంటుంది. వీపు సమానాంతరంగా ఉంటుంది. మంచినీటి చేప. నదులలో ఉంటుంది. చిన్న చేపలు దీని ఆహారం. గుడ్లు పెడుతుంది. మగచేప విడిచిన జనన్ద్రవం తగిలిన 5 లేక 10 నిముషాలకు గుడ్లు పిల్లలవుతాయి. ఈ చేప పిల్లలను పెంచుతుంది. ఈ చేపను తింటే వాతం చేస్తుంది. సెగజబ్బుల (Venereal Diseases) కు మందుగా దీనిని వాడుతారు. ఒకటి నుంచి 25 కిలోల వరకు బరువు తూగుతుంటాయి. దీనిమీద పొట్టుండదు. (చూ. చి. 164) (కో. 4, 5, 15, 18, 19, 21, 22, 25, 26, 28, 29, 33, 34, 36, 46, 52; తె. 1, 3-9, 14, 16, 22-30, 32, 35-41; రా. 2, 11-15, 17, 19, 21, 24, 30, 34, 35); ఐ. రూ: గొగ్గి—, చెరివి—, ముదాం— .

వాలగగాలం: వాలగ చేపలుపట్టే గాలం (కో. 33; తె. 34; రా. 1, 18).

వాలగలకచ్చువల: వాలగ చేపలు పడే కచ్చువల. దీనికన్ను పరిమాణం 4 అంగుళాలుంటుంది (తె.34).

వాలగలుచ్చులు: (వాలుగల + ఉచ్చులు) వాలగ చేపల పట్టే ఉచ్చులు (కో. 33).

వాలటెంకి: పర్యా. చూ. ఉలవి: శరీరం నలుపు, తెలుపు, ఎరుపు, పసుపు, బూడిద రంగుల్లోనూ, కిందిభాగం తెల్లగానూ ఉండి ఆరడుగుల పొడవు దాకా పెరిగే సముద్రపు చేప. దీనికి వీపు భాగంలో మచ్చలూ, పొడవైన నాల్గు రెక్కలూ ఉంటాయి. ముందురెక్క మొదటి భాగంలో పెద్దనల్లని మచ్చలు, చుట్టూ తెల్లనిమచ్చలూ ఉంటాయి. రంపం లాంటి కొమ్ములు, పొడవైన సన్నముక్కుగల దీనికి పళ్ళు చిన్నవిగా ఎక్కువగా ఉంటాయి. పొలుసుండదు. సముద్రంలోని నత్తల్ని, సముద్రపు అడుగుమట్టిని తవ్వి దొరికిన ఆహారాన్ని తింటుంది. అందుకే దీన్ని (Plough fish, Shovel fish) అంటారు. దీని మాంసాన్నేకాక గుడ్లనుకూడా ఉడకబెట్టుకుని తింటారు. ఆకారంలో టేకి, సొర చేపలకు మధ్యస్థంగా ఉంటుంది. అంటే తోకభాగం సొరచేపవలె, శరీర నిర్మాణం 'టేకి' చేపవలె ఉంటుంది (కో. 44).

వాలపలక: మక్కాని అడుగుభాగాన నీటిలో ఉండే చెక్క. దీనికే మక్కాని తట్టుచెక్క ఉంటుంది (కో. 5).

వాలవాల: చేపలను ఉప్పులో వేయటానికి కోయటం (కో. 16).

వాలుగు: రూ. చూ. వాలగ (కో. 34).

వాలుగొమ్ముసొర: చూ. సొర. సొరజాతి చేప. కొమ్ములు పొడవుగా ఉంటాయి (కో. 7).

వాల్కదౌడాకు: నీటిమొక్క (తె. 40).

వాల్మీకికులం: బోయవారు. చేపలుపట్టే వారు (రా. 6).

వాల్మీకులు: పర్యా. చూ. బోయోళ్ళు: చేపలు పట్టే వారు (కో. 41).

వాల్టేకి: రూ. చూ. వాలటేకి (కో. 36, 38; రా. 13).

వాళ: వెన్నుపట్టెమీద నలుపు. పక్కల తెలుపు. వంజరాని కున్నట్లే రెక్కలు ఉంటాయి(కో.45,50).

వాళ్ళకదురు: ఐ. వాళ్ళకదుళ్ళు; చూ. కదుళ్ళు: సుమారు నాలుగు మూరల పొడవుదాకా పెరిగే కదిరిజాతి తెలుపుచేప. మూతి సూదిలాగ సన్నగా ఉంటుంది. వీపు భాగం నల్లగాను. పక్కలు తెల్లగానూ ఉంటాయి. మూతిపైభాగం పొడవుగాను కింది భాగం పొట్టిగానూ ఉంటుంది. తోక పంగ కర్రవలె చీలి ఒకవైపు పొడవుగానూ, రెండోవైపు పొట్టిగానూ ఉంటుంది (కో. 49).

వావొల: ఇది 'పెద్దవల' భాగం. చేపలు ఇందులో పడతాయి (కో. 49).

వాసలతల: తెరచాపను, పరమానుకు కట్టినభాగం. లాసలు ఈవైపు ఉంటాయి (కో. 16).

వాసంమేకు: పడవ చెక్కలకు 5 లేక 6 అంగుళాలుండే ఒకరకం మేకులు వాడుతారు. ఇవే వాసంమేకులు (కో. 34; తె. 41).

వాసు: ఐ. వాసలు: 1. ఊతకి, మూతికి, కట్టుకు మధ్యభాగం (తె. 23). 2. కొడిమె అడుగున చేపలు కొడిమెలోనికి వెళ్ళటానికి అనువుగా ఏర్పరచబడిన భాగం (తె. 15).

విఘ్నేశ్వరస్వామి: తాళ్ళరేవు జాలరులు కొత్త పడవను నీటిలోనికి తోసే ముందు వినాయకునికి చేసేపూజ (కో. 37).

విజెల్ల: చూ. జెల్ల: జెల్లజాతి చేప. నలుపు (కో. 9).

వింజివెళ్ళి: రూ. చూ. విడింజివెళ్ళి (కో. 1).

విటుకులపండుగ: నాగలి మొన పూజచేసి వేటకెళ్ళి జంతువుని తెచ్చి కోసుకుంటారు (కో. 41).

విడిగపోయిపట్టు: పర్యా. విడివిడిగపట్టు: ఒంటరిగా వెళ్ళి చేపలను పట్టటం (రా. 35).

విడింజివెళ్ళి: రూ. వింజివెళ్ళి: వేగుచుక్క. తెల్ల

వారుజామున తూర్పున ప్రకాశించే పెద్ద నక్షత్రం (కో. 3).

విడివిడిగ: ఎవరికి వారే (తె. 37, 39).

విడివిడిగపట్టు: పర్యా. చూ. విడిగ పోయిపట్టుట: ఒంటరిగా వెళ్ళి చేపలను పట్టటం (తె. 26).

విడివిడిగాపోవు: చేపలవేటకు ఎవరికి వారే వెళ్ళటం (తె. 25).

విడుచుకును: పర్యా. చూ. దించుకును: చేపల విత్తనాలను నీటిలో వేయటం (తె. 4).

విడుదలపత్రం: భార్యాభర్తలకు తగాదావస్తే ఇచ్చుకునే విడాకుల పత్రం. వారికి పుట్టిన బిడ్డలు భర్తకే చెందుతారు (కో. 27).

విడుదలవు: చేప దాని పిల్లలు విడివిడిగ వెళ్ళిపోవటం (తె. 12).

విందు: పెళ్ళిరోజున చేసే విందుభోజనం. ఆ రోజు మాంసం తినరు. తీపి పదార్థాలు చేసుకుని తింటారు. (రా. 24).

విత్తనపుచేప: తల్లిచేప. రకానికొకటుంటుంది. చెరువు మధ్యన లోతులో ఉంటుంది. ప్రతి సంవత్సరం పిల్లలను పెడుతూ ఉంటుంది.

విత్తనం: రకరకాల చేపలు ఉత్పత్తికావటం (తె. 15, 22, 23).

విత్తుడుకొడుము: ఇది ధాన్యం చేసుకునే చేట ఆకారంలో ఉంటుంది. గుండ్రంగా ఉంటుంది. వెనుకభాగం తగిన రంధ్రముంటుంది. ఆ రంధ్రానికి బట్టతిత్తి కట్టి ఉంటారు. దీనికి దోనులుండవు. మొదటిభాగాన ఆసుఉంటుంది. టెంకాయ పుల్లలతో దారాన్నుపయోగించి తయారుచేస్తారు. దీనిని నీరు తక్కువగా లోతులేని ప్రదేశాలలో ఉపయోగిస్తారు. ఒక మనిషి నీటిలో చేపలుండు ప్రదేశాలకు పోయి తిరిగి, తిరిగి పట్టవచ్చు. ఆసు ఉండే భాగాన్ని నీటిలో దూర్చుతూ చేపలు అందులో పడగనే పైకి ఎత్తుతూ, బట్టతిత్తిని కాలుతో తొక్కి నీటిలో తిరిగి చేపలు పడతారు (రా. 26).

వినాయకచవితి: భాద్రపద శుద్ధచవితినాడు చేసే వినాయకుని పండుగ (కో. 23, 25).

విరబోసి: పొడిసున్నం కుండలో వేసి నీళ్ళుపోస్తే అది కుతకుత ఉడికి తడి సున్నంగా అవుతుంది. ఈ పద్ధతినే సున్నం విరబోయటం అంటారు (రా. 2).

విరించు: వలను కన్నుకన్ను ముడిపెట్టి బిగించటాన్నే విరించటం అంటారు (రా. 28).

విరింపుతాడు: పర్యా. విరింపుపాయిరం: 1. చేపల బుట్టమూతికి కట్టినతాడు. 2. ఈడుపొలకుండే తాడు. దీన్నిబట్టి వలను తుల్ల (వెడల్పు) చేసుకోవటానికి వీలవుతుంది. కుదించటానికి వీలవుతుంది (తె. 27, 30; రా. 34).

విరింపుపాయిరం: ఉ. యిరింపుపాయిరం; రూ. విరింపుపారెం; పర్యా. చూ. విరింపుతాడు: 1. చేపల బుట్టమూతికి కట్టినతాడు (తె. 5, 6). 2. ఈడుపొలకు ఉండేతాడు. దీన్నిబట్టి వలను తుల్ల (వెడల్పు) చేసుకోవచ్చు. కుదించుకోవచ్చు (తె. 6).

విరింపుపారెం: ఉ. యిరింపుపారెం; రూ. చూ. విరింపుపాయిరం (తె. 5).

విషపుగాలి: తూర్పు దక్షిణ దిశలమధ్య మూలనుంచి వీచే గాలి. ఈ గాలి అన్నిటికి నష్టం కలిగిస్తుంది (తె. 26).

విష్ణుచక్రం: విసురొల విష్ణుచక్రంతో సమానంగా పోలుస్తారు. అది విసరినపుడు చక్రం ఆకారంలో నీటిమీద అనుతుంది (తె. 37).

విసురుగాలం: ఉ. యిసురుగేలం, ఇసురుగాలం, ఇసురుగేలాం: పొడుగాటి కర్రకు పొడుగాటి తాడు కట్టి ఆ తాడుకు చివర గాలంకట్టి దానికి ఎరగుచ్చి నీటిలో విసరి చేపలు పడతారు. దీనికి సీసం ఉంటుంది. సీసం బరువుకు గాలం నీటిలో మునుగుతుంది. వేట తెలియనివారికి బెండు అవసరం. బెండు మునిగితే చేపలు పడినట్లు గుర్తు. గాలం తాడు చేతికి చుట్టుకుని నీటిలోనికి తాడు విసురుతారు కాబట్టి దీనికి విసురుగాలం అనిపేరు (చూ. చి. 69) (కో. 20, 22, 45, 48, 51; రా. 1, 6, 18).

విసురుతాడు: ఉ. విసురుదాడు: విసురుగాలం తాడు. ఇది పొడవుగా ఉండి దూరంగా విసరివేసేందు కనుకూలంగా ఉంటుంది. ఒడ్డు పైనుంచి చేతి మీదనే నీటిలోనికి విసురుతారు (కో. 50).

విసురుపుల్లలు: వల అల్లే ఎలుం కర్ర (కో. 48).

విసురువల: ఉ. ఇసురువల, ఇసురొల, యిసురువల, యిసురొల: ఎర్రొల, కద్దొల, పద్దెనిమిది చుట్లొల, కాలువగట్టొల, మోచేతివల, ఎదరొల, వరిసొల, ఎడదసొల మొదలైనవి విసురువల జాతివలలోని రకాలు. 30, 40 నెంబరు నూలును 3 నుంచి 8 దాకా పోగులు కలబోసి, పురిబెట్టి ఈ వల అల్లుతారు. 16 మూరల చుట్టుకొలత ఉంటుంది. కన్ను పరిమాణం బొటనవేలు పట్టేటంత ఉంటుంది.

వలచుట్టూ దారపు మెలికలుంటాయి. వల ఆకారం గుండ్రంగా ఉంటుంది. మూడు కళ్ళకొక ఇనుప పూస చొప్పున అడుగున పూసలుంటాయి. వలతో చెరువులలో, నదులలో చేపలు పడతారు. మోకాలు లోతు నీళ్ళలోనికి వెళ్ళి వల విసురుతారు. పూస అడుగుకు చేరగానే గర్భం తాడు లాగుతారు. వల ముడుచుకుంటుంది. అంతా లాగినతర్వాత చేపలు వేరేబుట్టలోనికి దులుపుకుంటారు. ఈ వలలో చందమామ, పరక, జెల్ల, ఇసుకదొంతు, ఇర్లం మొదలైన చేపలు పడతాయి. ఈ వలనువిసిరి చేపలుపడతారు కాబట్టి విసురువల అన్నారు. ఈ విసురువలల్లో 3 రకాలున్నాయి. 1. అనుకొల 2. నానొల 3. ఎర్నొల అనేవి. ఎర్నొల అనుకొలకంటే సన్నగాఉంటుంది. అన్నిటికంటె సన్నచేపలు ఇందులో పడతాయి (చూ. చి. 22) (కో. 2, 16, 19–21, 23, 26, 28, 29, 31, 34, 41, 44, 48; తె. 14, 30, 35, 36, 38; 41; రా. 5, 7, 16, 20, 23, 26).

విసురువలపన్ను: బెస్తలు సంవత్సరానికి విసురొలకు చెల్లించే పన్ను రూ. 20=00 (రా. 35).

విస్తరితాడు: ఇరగొలతో వేటాడేటప్పుడు రెండు తెప్పలను ఒకచోటకుచేర్చి తెప్పలను కదలకుండా కట్టే టెంకాయతాడు (కో. 5).

విస్త్రాకు: చేపలను ఎగుమతిచేసే గంపల అడుగున విస్తరాకులను పరుస్తారు. సాధారణంగా మర్రి ఆకులతో కుట్టిన విస్తళ్ళు వాడతారు (తె. 6).

వీచు: గాలి వీచటం (తె. 29).

వీటిపోవు: చెరువు ఎండిపోవటం (రా. 14: 34).

వీపు: పర్యా. చూ. ఎన్ను: చేప పైభాగం. అంటే వెన్నుభాగం. ఇక్కడనే కొన్ని చేపలకు ముల్లు ఎక్కువగా ఉంటుంది. చర్మం నల్లగా ఉంటుంది (తె. 9, 15, 20–25, 27–29, 39; రా. 14, 21, 24, 25, 27).

వీపురెక్క: ఉ. యీపురెక్క: చేప వీపు (వెన్ను) మీదఉండే రెక్క (రా. 8, 9, 22, 23).

వీశె: చేపల తూనికలో ప్రమాణపదం. నాలుగు సవాసేర్లు ఒక వీశె (కో. 16, 27; తె. 33; రా. 26).

వుల్లింగి: సన్నచేప. తెలుపు. గుంతలలో ఎక్కువగా దొరుకుతుంది (రా. 25).

వృత్తిపన్ను: చేపలవేట వృత్తిగా స్వీకరించే వారికి వేసే పన్ను (తె. 20).

వృద్ధిపొందు: ఎక్కువగా ఉత్పత్తికావడం (కో. 53).

వెంకటరెడ్డి: ఈ పేరు పెట్టుకుంటే మేకను కోయరు (కో. 37).

వెంకటేశునిదాసర్లు: పెళ్ళిరోజున జరిగే తంతు. పెళ్ళికి నాలుగురోజులముందు దిబ్బలో నూనెపోసి దీపంవెలిగిస్తారు. ఆరోజు ఒక్కపొద్దు ఉన్నవాళ్ళను ఐదుగురిని దీపంచుట్టూ నిలబెట్టి దుప్పటికప్పుతారు. వాటికి బయటనుంచి దీపంతోపాటు వారిని ఇంట్లోకి తీసుకొనివెళతారు. దీపం ఆరిపోతే కీడుజరుగుతుందని వారి నమ్మకం (రా. 18).

వెంకటేశ్వర్లు: ఉ. యెంకటేశరసామి, యెంకటేశ్వరస్వామి, వెంకటేశసామి, వెంకటేశవరులు: తిరుపతి కొండమీద వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి. ఈయనను పూజిస్తారు (కో. 34; రా. 17, 18).

వెడల్పుకన్ను: కట్టొలకన్ను (కో. 14).

వెడల్పుగవ్వలు: ఉ. యెలుపుగవ్వలు, ఎల్పుగవ్వలు: గవ్వసుమారు దోసెడువెడల్పున ఉంటుంది. లోపలిపురుగు పెద్దదైనతర్వాత గుల్లనుండి బయటకు వస్తుంది (కో. 43).

వెదురుకమాన్: పందిరొలకు వేసిన వెదురుకట్టె (కో. 31).

వెదురుకర్ర: ఉ. యెదడికర్ర, యెదటికర్ర, ఎదురుకర్ర: చేపలుపట్టే పరికరాలలోను, చేపలుపట్టే సమయాలలోను వెదురుకర్ర ఎక్కువగా ఉపయోగపడుతుంది (కో. 11, 20, 28, 51; తె. 28, 37. 39).

వెదురుకాము: కదురు పైభాగంపేరు. విడిగా వెదురుకాపు అంటారు. ఇది వెదురుజాతికర్ర (కో. 24).

వెదురుకొడుము: దీనిని వెదురుపుల్లలతో భద్రంగా ఉండేటట్లు దారాన్నుపయోగించి తయారుచేస్తారు. దీని చుట్టుకొలత 3 గజాలుంటుంది. పొడవు 5 గజాలుంటుంది. పెద్ద చేపలను పట్టటానికి, భారీగ ప్రవహించే నీటిలో చేపల పట్టటానికి ఉపయోగిస్తారు (రా. 26).

వెదురుకొయ్య: 1. వలల కూర్చుకునేందుకు వలలకు రెండుచివరల ఉన్న కొయ్యలు. వల చిక్కుపడకుండా వీటికి వలను దూర్చుతారు 2. దామెరతాడు గాలాలు తగిలించుకునే కొయ్య. వెదురుజాతి కొయ్య (కో. 19, 42: తె. 9).

వెదురుగంప: వెదురుపుల్లలతో అల్లినది. దీనిలో చేపలుపెట్టి ఎగుమతిచేస్తారు (రా. 24).

వెదురుగెడలు: తెరచాపకు రెండువైపులా ఉండే వెదురుగెడలు (కో. 45).

వెదురుచీల: పర్యా. నెమ్మి; పడవ, తెప్పకొయ్యల్ని

బిగించే కొయ్యముక్క. ఇనుపమేకులాగ ఉపయోగ పడుతుంది (కో. 54).

వెదురుచువ్వ: వెదురుబద్దలు సన్నగా చీల్చికట్టినది (రా. 1),

వెదురుతట్ట: ఉ. ఎదురుతట్ట: పర్యా. వెదురుబుట్ట; వెదురుబద్దలతో అల్లినబుట్ట. చేపలవేటలో పట్టిన చేపలను వేసుకునేటందు కుపయోగించే వెదురు దబ్బలబుట్ట. చేపల ఎగుమతి దిగుమతులలో వాడే పరికరం (కో. 4).

వెదురుదబ్బ: రూ. చూ. వెదురుబద్ద (4, 7, 24).

వెదురుదబ్బదండె: ఉ. ఎదురుదబ్బదండె: 'ఎత్తిలి'కి పైనవేసిన వెదురుకట్టె. ఇది గుండ్రంగా వంచబడి దీనికింద వలను కడతారు. వలను దబ్బదండెకు దారాలతో కడతారు (రా. 31).

వెదురుదబ్బల బుట్టి: ఉ. ఎదురుదబ్బలబుట్టి; పర్యా. వెదురుబుట్టి: వెదురుదబ్బలతో అల్లిన బుట్టి. చేపల వేటలో పట్టిన చేపలను వేసుకొనేటందు కుపయోగించే వెదురుదబ్బల బుట్ట (రా. 21, 25).

వెదురుపుల్లలు: ఉ. ఎదురుపుల్ల; పర్యా. కాము; 1. కొడిమెల పుల్లలు విడిపోకుండా ఉండేందుకు వాడే పుల్లలు. 2. కదురు బిళ్ళ పైభాగంలో ఉండే వెదురుపుల్ల. దీన్నే కొన్నిచోట్ల 'కాము' అంటారు. 3. పెద్దగాలానికి కట్టే వెదురుచువ్వ (కో. 42; రా. 16, 32).

వెదురుపుల్లల బుట్టి: పర్యా. చూ. వెదురుబుట్టి; వెదురుపుల్లలతో అల్లిన బుట్ట. చేపల వేటలో పట్టిన చేపలను వేసుకునేటందుకుపయోగించే వెదురుపుల్లల బుట్ట (రా. 25).

వెదురుపేడు: ఉ. ఎదురుపేడు, వెదటిపేడు; పర్యా. చూ. కచ్చాలబద్ద: దీనిలో భాగాలు అనేవి లేవు. దీనిమీద నెరువు చేస్తుంటారు. కచ్చాల కడతారు. మూడువేళ్ళ పొడవుంటుంది. కన్ను పరిమాణం దీనితో నిర్ణయిస్తారు (తె. 38).

వెదురుబద్ద: ఉ. ఎరురుబద్ద, ఎదుటిబద్ద, ఎదుడిబద్ద; పర్యా. వెదురుదబ్బ, ఎన్నుబద్ద, ఎలుంబద్ద, ఎలుం కోర: రెండు వెదురుముక్కలు పైనాకిందా ఉంచి మధ్యలో కొంచెం ఖాళీఉంచి కడతారు. వలకన్ను పరిమాణం కావాలో నిర్ణయించేటందుకు ఉపయోగిస్తారు. మొదట ఎంత పరిమాణం కావాలో నిర్ణయించి ఆ పరిమాణంలో దబ్బను తయారుచేసి తర్వాత వల అల్లుతారు. ఇది దీర్ఘ చతురస్రాకారంలో ఉంటుంది. గాలాల కమ్మీలు తగిలించుకునే పరికరం. వేటనుంచి రాగానే గాలాలకమ్మీలను తగిలిస్తారు. ఇంతేకాక ఇంకా దీనివల్ల ప్రయోజనాలున్నాయి. 1. సన్న గుండాల, దొడ్డుగుండాలలో వలమూతికి చుట్టూ కట్టిన వెదురుబద్ద. 2. కొడమకు వేయటానికి వెదురు బద్దలు వాడుతారు. 3. ఊతకు నిలువుకట్టులోని పుల్లలు. వీటికి పులిసేరికర్రబద్దలుకూడా ఉపయోగిస్తారు. 4. గర్రె నిర్మాణానికివాడే కర్ర (కో. 8, 39, 45; రా. 4, 7, 24; తె. 35).

వెదురుబద్దల తడక: పుట్టినావ పక్క భాగం (కో. 20).

వెదురుబిళ్ళ: ఉ. ఎదురుబిల్ల: ఐదు అంగుళాల పొడవు. మూడంగుల వెడల్పు ఉంటుంది. దీనితోనే వలకు అనవేస్తారు. వలకన్నుల సైజు నిర్ణయించే బిళ్ళ వెదురు కొయ్యతో చేస్తారు (తె. 41; రా. 13).

వెదురుబుట్ట: ఉ. ఎదురుబుట్ట; రూ. వెదురుబుట్టి; పర్యా. వెదురుపుల్లలబుట్ట, వెదురుదబ్బల బుట్ట, వెదురుతట్ట: వెదురుదబ్బలతో అల్లిన బుట్ట. చేపల వేటలో పట్టిన చేపలను వేసుకునేటందు కుపయోగించే వెదురుదబ్బల బుట్ట (తె. 24; రా. 11, 13, 24).

వెదురుబుట్టి: ఉ. ఎదురు బుట్టి; రూ. చూ. వెదురు బుట్ట (కో. 4; రా. 22, 24).

వెదురుమావు: ఉ. ఎదురుమావు: వెదురుపుల్లలతో తయారుచేసింది. దీన్ని వీటికి ఎదురుగా పెట్టి చేపలు పడతారు. దీనికి రెండు అసులుంటాయి. 5 అడుగుల వెడల్పు, 2 అడుగుల ఎత్తు ఉంటుంది. (చూ. చి. 63) (తె. 40).

వెదురుముక్క: బ. వెదురు ముక్కలు: ఊత అడుగు భాగాన ఉన్న కర్రముక్కలు (తె. 33).

వెనుక చేయికొమ్ము: తెప్ప ఎడమవైపుండే కొయ్య (కో. 53).

వెనుకతాడు: వేటపడవలో చాపమాను నిలబెట్టేందుకు వెనుకవైపు కట్టినతాడు (కో. 3).

వెనుకదిమ్మలు: ఉ. ఎనుకదిమ్మలు: తెప్ప వెనుక భాగంలో తెడ్డును వేయటానికిగాను కొన తేలి ఉంటుంది (కో. 46).

వెనుక పీటలు: తెప్ప వెనుకభాగంలో ఉండే రెండు కొయ్యపీటలు. 'రెయి' కర్రతో చేస్తారు. చదరంగా ఉంటాయి (కో. 45).

వెనుకపేడు: కొడమపైన వేసిన వెదురుబద్దలు (రా. 16).

వెనుక పోతరి: పురిపెట్టిన కొబ్బరితాడు (నులక) తో

తాళ్ళుగా పేనే సాధనం. ఇది వెనుక భాగం (కో. 47).

వెనుకఫీలి: చేపవెనుక ఉండే రెక్కలు (కో. 3).

వెనుక బరువు: అవరంవైపు బరువు ఎక్కువైన బరువు (కో. 22).

వెనుక మేలుమడి: ఇరగాలలో మేలిమడికి వెనుక వైపున్న వలభాగం. ఈ భాగం చిక్కని కళ్ళతో అల్లుతారు. వలలో నెత్తళ్ళు, సావళ్ళు, రొయ్యలు పడేభాగం. ముందలి మేడి తర్వాత భాగం (కో. 45, 54).

వెనుక ఏరుబావి: పడవ వెనుకవైపు బయటభాగం నీటిలోఉండే భాగం (కో. 16).

వెనుకరేకు: చుక్కాని. దిశమార్చే పడవసాధనం (కో. 14).

వెనుకవారు: పడవ వెనుకభాగంలో కూర్చుండేందుకు అటూ ఇటూ అడ్డుగా వేసిన కొయ్య (కో. 24).

వెనుక సవాయితాడు: రవాణా పడవలో అవరాం వైపున్న టెంకాయ తాడు (కో. 13).

వెనుకోడికొళ: వెనుకవైపునుంచి తాళ్ళపోగులను పురిబెట్టి అల్లేందు కుపయోగించే సాధనం (కో. 54).

వెన్నుపూస చేప: పర్యా. చూ. బెడిస: సుమారు 3 అంగుళాల పొడవుండి, రెండు అంగుళాల వెడల్పుండే చిన్నరకం తెల్లటి చేప. నోరు చిన్నది. మూతి సన్నగా, పొడవుగా, దబ్బగా ఉంటుంది. రెక్కలు పల్చగా ఉంటాయి. మీసాలు ముళ్ళుండవు. తోక చిన్నది. కొన్నిటికి తోక వెడల్పుగా బాగా చీలిఉంటుంది. దీని పొట్ట వెడల్పుగా ఉంటుంది. బల్లపరుపుగా ఉండే వీపుమీద ఒక రెక్క. కింది రెక్కకు పైభాగంలో ఉంటుంది. పొలుసు చిన్నది. పక్కగీత బాగా కనపడుతుంది. నీళ్ళమీద ఎగురుతూ వేగంగా ఈదుతుంది. బేడిసొలతో ఈ చేపలను పడతారు. ప్రవహించే నీళ్ళలో చెరువులలో దొరుకుతుంది. వీటిని పథ్యానికి వాడుతారు. మంచి రుచిగల చేప. వీటిని తింటే బాలింతలకు పాలు పడతాయంటారు (రా. 13).

వెన్ను: పర్యా. వీపు: చేప పైభాగం. అంటే వెన్ను భాగం. ఇక్కడ కొన్ని చేపలకు ముల్లు ఎక్కువగా ఉంటుంది. చర్మం నల్లగా ఉంటుంది (కో. 39; తె. 4, 12, 15, 17, 23-27, 38, 39),

వెన్నుఈక: పర్యా, చూ. వెన్నురెక్క. చేప వెన్నుపై భాగంలో ఉండే రెక్క లేక ఈక (తె. 6, 34; రా. 35).

వెన్నుఈనెలు: పర్యా. చూ. తాటిఈనెలు; తాటాకు ఈనెలు: తాటేకు మధ్యభాగంలో గట్టిగా ఉండే దానికి ఈనె అని పేరు. దీనిని బుంగ చుట్టూ అల్లుతారు. దీనితో బుంగకు కట్టుకడతారు. వల మరమ్మత్తులో వాడే ఒక పరికరం. వీటితో బుట్టలకు కట్లు వేస్తారు. గరి నిర్మిస్తారు (తె. 34).

వెన్నుఊపరం: కొమ్ముజెల్ల అనే చేప వెన్నుమీద ఉండే పొడుగాటి చార (తె. 40).

వెన్నుదబ్బ: ఉ. ఎన్నుదబ్బ; పర్యా. వెదురుబద్ద, వెన్నుబద్ద: రెండు వెదురుముక్కలు పైనా కిందా ఉంచి మధ్య కొంచెం ఖాళీ ఉంచి కడతారు. వల కన్ను పరిమాణం నిర్ణయించేటందు కుపయోగిస్తారు. మొదట ఎంత పరిమాణం కావాలో నిర్ణయించి ఆ పరిమాణం దబ్బను తయారుచేసి ఆ వల అల్లుతారు. ఇది దీర్ఘచతురస్రాకారంలో ఉంటుంది. గాలాల కమ్మీలు తగిలించుకునే పరికరం. వేటనుంచి తిరిగి రాగానే గాలాల కమ్మీలను తగిలిస్తారు. ఇంతేకాక దీన్ని సన్న గుండాల, దొడ్డు గుండాలల్లో వల మూతి చుట్టూ కడతారు. కొడమ వేయటానికి వెదురుబద్దలు వాడుతారు. ఊతకు నిలువు కట్టులోని పుల్లలుగా వాడుతారు. వీటికి పులిసేరి కర్రబద్దలు కూడా ఉపయోగిస్తారు. గర్రె తయారీకి కూడా ఈ బద్దలను వాడుతారు (రా. 35),

వెన్నుదుమ్ము: చేప శరీరంలో మధ్యన ఉన్న ముల్లు (కో. 54).

వెన్నుపురి: ఉ. ఎన్నుపురి; పర్యా. చూ. వెన్నుముల్లు: చేప శరీరంలో వెన్ను భాగంలో పొడవుగా ఉండే ముల్లు. చేప శరీరాన్ని రెండు భాగాలు చేసినట్లు ఇది మధ్యలో ఉంటుంది (కో. 54).

వెన్నుపొలుసు: చేప పై అర్ధచంద్రాకారంలో ఉండే పొలుసు (కో. 54).

వెన్నుబద్ద: పర్యా. చూ. వెదురుబద్ద: వెదురుకర్రను చీల్చి తయారుచేసిన బద్దలు. వీటితో బుట్టలు అల్లుతారు. ఊతకు నిలువు కట్టులోని పుల్లలుగా కూడా వాడుతారు. మావుకు పైభాగంలో వేసే వెదురుకొయ్య (కో. 42).

వెన్నుబోర: వెన్నెముక (తె. 29).

వెన్నుముల్లు: పర్యా. వెన్నుపురి: చేప శరీరంలో వెన్ను భాగంలో పొడవుగా ఉండే ముల్లు. చేప శరీరాన్ని రెండు భాగాలు చేసినట్లు ఇది మధ్యలో ఉంటుంది (కో. 34, 40, 50-54; తె. 40).

వెన్నురెక్క: పర్యా. వెన్నుఈక: చేప వెన్నుపై

భాగంలో ఉండే రెక్క లేక ఈక (కో. 12, 16, 23, 34, 53; తె. 32).

వెన్నెరాతం: వెన్నెలరాత్రి (కో. 45).

వెన్నెలకూకుట: వెన్నెలకుంకుటం. వెన్నెలపోగానే చేపలు పడతాయి (రా. 35).

వెన్నెలదూరు: వెన్నెలరావటం. సాధారణంగా వెన్నెల వస్తే చేపలు పడవు (తె. 33).

వెన్నెలపొడిచింది: చంద్రోదయం కావటం. వెన్నెల రావటం (తె. 18).

వెయిలు: ఎండ (కో. 3).

వెయ్యిరూపాయలు: సొసైటీ పేరుమీదుగా అన్ని రకాల వలలకు వెయ్యిరూపాయలు గవర్నమెంటుకు చెల్లిస్తారు (తె. 29).

వెలజ్జు: గవర్నమెంటువారి చేప. వాళ్ళు చెరువులో వేసి పెంచుతారు. మొయ్య చేపవలె ఉంటుంది. పొడవుగా ఉంటుంది. సన్నంగా ఉంటుంది. మూడు మణుగుల బరువు ఉంటుంది. తెల్లగా ఉంటుంది (రా. 13).

వెలిమాడు: 1. గేదెలను పడవలలో ఎగుమతి చేసే పద్ధతి, 2. పడవ ముందుభాగం (కో. 13).

వెలుగుపడు: తెల్లవారుఝామున 5 గం॥ ల సమయం (తె. 18).

వెలుగుపారు: ఉ. ఎలుగు బారుతున్నది: తెల్లవారిన తరువాత. సూర్యోదయం కాకముందు (తె. 12).

వెలుతురు: ఉ. ఎల్తురు, యెలుతురు, వెల్తురు: నీటి మీద వెలుతురువలె కనబడుతుంది. అది జాలరులకు చేపగుర్తు (కో. 31; రా. 33).

వెళిసాం: వెలుతురు (Light) (కో. 3).

వెళ్ళిపోవు: ఉ. యెల్లిపోయింది: చేప వలలోనుంచి పారిపోవుట (తె. 12).

వేట: 1. నూలుకర్ర లేక కదురునూలుపోసి వడికే టప్పుడు నూలు జారిపోకుండా వేసే గోరుముడి 2. చేపలవేట (కో. 6, 35, 44, 52; తె. 23, 27, 37, 39).

వేటచుక్క: రాత్రి 8 గంటలసమయంలో పడమటి దిక్కునకన్పించే పెద్ద నక్షత్రం (రా. 24).

వేటనావ: ఉ. ఏటనావ; పర్యా. చూ. డింగి: చేపల వేటలో చేపలు పట్టేటందు కుపయోగించే చిన్న నావ. 7 టన్నుల బరువుదాకా మోస్తుంది. సాధారణంగా దీన్ని టేకుకర్రతో తయారుచేస్తారు. 7½ గజాల పొడవు, 3½ అడుగుల వెడల్పు ఉంటుంది. (చూ. చి. 94) (కో. 16, 22; తె. 41).

వేటపడవ: ఉ. ఏటపడవ; పర్యా. చూ. డింగి: చేపల వేటలో చేపలు పట్టేటందుకుపయోగించే చిన్న నావ. 7 టన్నుల బరువుదాకా మోస్తుంది. సాధారణంగా దీన్ని టేకుకర్రతో తయారుచేస్తారు. 7½ గజాల పొడవు, 3½ అడుగుల వెడల్పు ఉంటుంది (చూ. చి. 96) (కో. 3).

వేడబుంగ: ఉ. యేటబుంగ: తాటాకులతో చేసింది. వేటకు వెళ్ళినపుడు వలలో, మావులలో పడిన చేపలను దీనిలో వేసుకుంటారు (కో. 42).

వేటవేయు: ఉ. యేటేసు, యేటేయు, యేటయేయు: దేవతలకు బలిఇవ్వటం (కో. 43).

వేటాడు: పర్యా. వేట: చేపలను వేటాడుట (కో. 6).

వేపకర్ర: ఉ. యేపకర్ర: తెప్పల తయారీకి వాడే వేపచెట్టుకొయ్య (కో. 15).

వేమలకోటచెరువు: మార్కాపురం దగ్గరలో ఉన్న ఒక చెరువు. చేపలుంటాయి (రా. 36).

వేరుశనగపెచ్చు: ఉ. యేరుసెనగపెచ్చు, చేపలకెరగా వాడే వేరుశెనగ పిండి (తె. 32).

వేలంపాట: పర్యా. సవాలా, హర్రాసుబెట్టు: చెరువులను వేలంపాట పాడటం. వేలంపాటలో ఎవరు ఎంత ఎక్కువధరకు పాట పాడుతారో ఆ సంవత్సరం ఆ చెరువులోని చేపలు మొత్తం వారికే చెందుతాయి (తె. 29, 31); పంచాయతీ రాకపూర్వం సొసైటీవల్ల రూ. 700 ల నుంచి రూ. 800 ల వరకు పాట పాడేవారు. సర్కారువారు తీసుకున్న తర్వాత రూ. 2000 ల నుంచి రూ. 3000 ల వరకు పాట పాడే వారు (కో. 8).

వేళ్ళు: చిన్నపిట్టలు. ఇవి సముద్రం దగ్గరుంటాయి. చేపలు వీటి ఆహారం (తె. 5).

వేసవి: ఎండాకాల (తె. 7, 11) 1. ఈకాలంలో చేపలు బాగా పడతాయి (కో. 18; తె. 11); 2. ఈ కాలంలో చేపలు ఎక్కువగా కుంటలలో దొరుకుతాయి (తె. 6).

వేసవికాలం: ఎండాకాలం. ఈ కాలంలో చేపలు దొరుకుతాయి (రా. 34).

వేసి: ఉట్టి కిందభాగం నుండి మధ్యభాగం వరకు ఉండే ప్రదేశం (కో. 27).

వేల్సు: పర్యా.చూ.చందమామ: జానెడు పొడవుంటుంది. తల లావుగా, మూతి సన్నగా ఉంటుంది. తోక చీలి ఉంటుంది. మీసాలుండవు. రెక్కలుంటాయి. పొట్టుంటుంది. రెండువేళ్ళ వెడల్పు ఉంటుంది. తెలుపురంగు, ముట్టెకొంచెం ఎరుపు రంగులో ఉంటుంది. మంచినీటి చెరువులో, నదుల్లో ఉంటుంది.

రుచిగా ఉంటుంది. నాచు, విత్తనాలు, వానపాములు, దోమలు, నత్తలు, చిన్నచేపలు, పీతలు దీని ఆహారం (తె. 23).

వైజాకోల్లు: విశాఖపట్నం నుంచి వలసవచ్చి చేపలు పట్టేవారు (కో. 20).

వైరికాలువ: నీటిని కిందివైపుకు ప్రవహింపజేసే కాలువ (కో. 34).

వైరితలుపులు: వైరికాలువ తలుపులు (కో. 34).

వైరిబావి: వైరికాలువ, తలుపులను ఎత్తటానికి దించటానికి ఉపయోగించేవి (కో. 34).

వైరు: ఉ. వోరు, వొరు: 1. గాలం ముల్లుదగ్గర కట్టినది. 2. గాలానికి కట్టిన నూలుదారు. ఇది చాలా పొడవుగా ఉంటుంది (కో. 19).

వైల్డ్ డక్: ప్రభుత్వంవారు చేపలవేటకు వాడే ఒక రకం పడవ (తె. 33).

వైశాకంగాలి: వైశాఖమాసంలో ఉత్తరం, తూర్పు దిశలమధ్య మూలనుంచి వీచేగాలి (తె. 38).

వైశాఖ: వైశాఖమాసం. నీటిలో వేడి ఎక్కువై చేప నీటి పైపైనే తిరుగాడుతుంది. అందువల్ల అన్ని రకాల చేపలు ఎక్కువగా దొరుకుతాయి (తె. 29).

వ్యవసాయదార్లు: పడవ వ్యాపారాల్లో పాల్గొనే వాళ్ళు (కో. 17).

శ

శంకలు: ఉ. సెంకులు, శెంకలు, శెంకులు, శింకులు, శెంకె, శెంకెలు, సెంకు; రూ. శంకి, పెమికలు; పర్యా. చూ. మొప్పలు: చేప చెంపల కింద లేక లోపలిభాగం ఎరుపు రంగుల్లో ఉంటాయి. ఊపిరి పీల్చే అవయవం (కో. 21, 31, 35, 38).

శంకి: రూ. చూ. శంకలు (కో. 23).

శంకు: పొట్లంచుట్ల ఆకారంలో చాలాచిన్నది, చాలా పెద్దవి కూడా ఉంటాయి. గుల్లతెలుపు. చిన్నవాటిని గవ్వలని అంటారు. వీటితో ఆడుకుంటారు. లంబాడీలు వీటిని కట్టుకుంటారు. చెరువులలో, సముద్రంలో దొరుకుతాయి (కో. 15, 43; తె. 1, 3, 30, 35, 52); తిల్లకట్టెలవలె వీటిని వలలు తేలటానికి కడతారు (కో. 7).

శంకుగుల్ల: పైభాగం గుండ్రంగా, వెడల్పుగా ఉండి కిందిభాగం సన్నగా మొనదేలి శంకు ఆకారంలో ఉంటుంది. దీన్ని కాల్చి బూడిదను పుండ్లకురాస్తే తగ్గుతాయి (కో. 3, 38, 45, 49, 50, 53, 54).

శంకురొయ్య: ఉ. శంకిరొయ్య, శంకురెయ్య, సెంకురొయ్య, శెంకిరెయ్య, సింకిరెయ్య, సెంకిరొయ్య, సెంకిరెయ్య; చూ. రొయ్య: మూడు అంగుళాలు పొడవుంటాయి. పైన గుల్ల. లోపలపప్పు. గిట్టలుంటాయి. గుల్లపల్చన, పప్పుపల్చన. చిన్న రొయ్య. మీసాలూ, ముల్లు ఉంటాయి. పచ్చగ, తెల్లగా ఉంటాయి. చిన్నచుక్కలుంటాయి. (కో. 16, 39, 45–47, 50, 53).

శనక్కాయలపిండి: ఉ. శెలగపిండి, సెలక్కాయ పిండి; రూ. శనగపిండి; చేపలకెరగా వాడే వేరుశనక్కాయల పొడి. దీనిని ఉండలుగా చేసి వాడుతారు (కో. 20).

శనగపిట్ట: ఉ. చెనగపిట్ట, చెనగపెట్టె, సెన్గపిట్ట, శెనగపిట్ట: శనగపిల్ల :చేపలుతినేపక్షి. నలుపు,ఎరుపు, రంగుల్లో ఉంటాయి. కాళ్ళు, మూతి, ముక్కు బాతునుపోలి ఉంటాయి. 'బాక్-బాక్' మని అరుస్తుంది. రెక్కలు నీలంగా ఉంటాయి. దీని ఈకలు నూరి మందుగా ఎద్దులకు వాడుతారు (తె. 8, 12, 33; రా. 28).

శనగపిండి: రూ. చూ. శనక్కాయలపిండి (కో. 4).

శనగపిల్ల: ఉ. చెనగపిల్ల; పర్యా. చూ. శనగపిట్ట: చేపలుతినే పక్షి. నలుపు, ఎరుపురంగుల్లో ఉంటాయి. కాళ్ళు, మూతి, ముక్కు బాతునుబోలి ఉంటాయి. 'బాక్-బాక్'మని అరుస్తుంది. రెక్కలు నీలంగా ఉంటాయి. దీని ఈకలు నూరి మందుగా ఎద్దులకు వాడుతారు (తె. 40).

శనగపెచ్చు: ఉ. సెలగపెచ్చు; పర్యా. చూ. శనక్కాయలపిండి: చేపలకెరగా వాడే వేరుశనక్కాయల పొడి. ఉండలుగాచేసి వాడుతారు (కో. 43).

శతమానం: పుస్తెకట్టటం. పుస్తెకట్టేగాని జాలరులు తమలో చేర్చుకోరు (కో. 38).

శమరి: పది అంగుళాల పొడవు, ఐదంగుళాల వెడల్పు ఉంటుంది. ఎరుపురంగు. కడుపు ఎత్తుగాఉంటుంది. రుచికి చప్పగా ఉంటుంది (కో. 45).

శంభులింగయ్య: కందుకూరు (ఆదోనీ తాలూకా)లో వెలసిన గ్రామదేవుడు; ఈయనకు సంక్రాంతినాడు ఉత్సవంచేసి చెంకాయలు కొడతారు (రా. 29).

శవాలపీత: రూ. చూ. శివాలపీత (కో. 15).

శవ్వాయి: మంగళవారం (Tuesday) (కో. 7).

శాకరొయ్య: ఉ. సాకురెయ్య, సాకురొయ్య, చాకు రెయ్య, సేగరెయ్య, సేకరెయ్య: శేకరెయ్య, చాకు రొయ్య, సేగరొయ్య: రూ. శాగరొయ్య: అంగుళ మున్నర పొడవుంటుంది. రెండు రెక్కలు, ఎనిమిది

కాళ్ళు ఉంటాయి. , నెత్తిమీద ముళ్ళుంటాయి. సన్నగా ఉంటుంది. రెండు మీసాలుంటాయి (కో. 28, 45, 46, 50).

శాగరొయ్య: రూ. చూ. శాకరొయ్య (కో. 49).

శాగసొ్రర: ఉ. సేకసొ్రర, సేగసొ్రర; పర్యా. బుగ్గల సొ్రర; చూ. సొ్రర: సొ్రరజాతిచేప. బారపొడవు పెరుగుతుంది. ఎరుపు, గోధుమరంగు శరీరం, రెక్కలు గట్టిగాఉంటాయి. రెక్కల చివరలు నలుపు. మూతి పెద్దది. పళ్ళుంటాయి. తోక సన్నం. కింది రెక్కలు నలుపు (కో. 45).

శానాం: మేకులను దిగగొట్టే ఇనుపసాధనం. దీని పైభాగాన్ని బుర్ర, కిందిభాగాన్ని 'వాయి' అంటారు (కో. 37).

శికబొందు: మెడలో ధరించే పూసలదండ (కో. 41).

శిగ: ఉ. సిగ: తుంగతెప్ప ముందుభాగం. సన్నగా ఉండి, పైకి లేచిఉంటుంది (తె. 9).

శిగకట్టు: దూడ అనే చేపలపట్టే పరికరానికి పైన నెత్తిమీద పుల్లలు విడిపోకుండా కలిపికట్టిన కట్టు. దీన్నే సిగకట్టు అంటారు (తె. 21).

శిగసొ్రర: ఉ. సిగసొ్రర: (Carcharias Menisorrah) ముక్కు పొడవు, నోటి వెడల్పుకుసరిగా ఉంటుంది. పైపళ్ళు త్రికోణాకారంగా, రంపపు పళ్ళవలె, పైభాగం గంట్లుకలిగి ఉంటుంది. కింది పళ్ళు నిటారుగాను, సన్నగాను ఉంటాయి. పైన బూడిదరంగు, కిందిభాగం తెలుపురంగుగా ఉంటుంది. రెండోరెక్క పైభాగం నల్లగాఉంటుంది. 12 అడుగులవరకు పెరుగుతుంది (కో. 14).

శింకులు: రూ. చూ. శంకలు (Gills of the fish) (కో. 31).

శిబ్బి[1]: బ. శిబ్బులు; ఉ. చిబ్బ, చిబ్బి, చిబ్బు, జిబ్బి, సిబ్బి; పర్యా. తక్కెడపళ్ళెం: ఇవి రెండు ఉంటాయి. వీటిని దండికర్రకు రెండువైపులా వేలాడకతాడు. ఈత, వెదురు బద్దలతోకానీ రేకుతో కానీ వీటిని తయారుచేస్తారు. ఒకవైపు చేపలు, మరొకవైపు తూనికరాళ్ళు వేసి తూకం వేస్తారు (కో. 12, 14-16; తె. 15, 23, 24, 26, 27; రా. 13-15, 22).

శిబ్బి[2]: రూ. చిప్టేకి: మూతి కొద్దిగా ఉంటుంది. చిన్న జగ్గలు ఉంటాయి. రెండు ఈకెలుంటాయి. తోక దనుకు ముల్లుంటుంది. బొత్తకింద ఒక్క ముల్లుంటుంది. మట్టతోక. తెలుపురంగుంటుంది. పొట్ట సన్నగా ఉంటుంది (తె. 11, 37).

శిబ్బితాడు: బ. శిబ్బితాళ్ళు; రూ. శిబ్బుతాడు: తక్కెడ శిబ్బులకు కట్టే నూలుతాళ్ళు (కో. 16; రా. 3, 7, 12, 22, 24, 25).

శిబ్బుతాడు: రూ. చూ. శిబ్బితాడు (రా. 14, 25).

శివరాత్రి: ఈరోజు తలంటు పోసుకుని, ఒక్కపొద్దుండి, శివపూజచేస్తారు. తీపివంటలు చేసుకుంటారు. మరునాడు శుచిగా శివాలయానికి వెళ్ళి, శివదర్శనం చేసుకుని తిరిగివచ్చి భోజనం చేస్తారు. మరునాడు భోజనం చేసేముందు పెరుగు అన్నంతో మొదటి ముద్ద తింటారు. ఆ రోజు మత్స్య మాంసాలు ముట్టరు. 2. ఐదురోజులు జాతర జరుగుతుంది. పూనకం వ్యక్తి పసుపు రాసుకొని ఊగుతుంది. మైల ఉన్న వాళ్ళు వేపకొమ్మలతో కొట్టి శుద్ధి అవుతారు. చివరి రోజున గుడికి వెళ్ళి వంట చేసుకుని భోజనం చేసి ఒకనిద్ర చేస్తారు (తె. 37, 39; రా. 13, 17, 22).

శివాలపీత: రూ. శవాలపీత; పర్యా. చూ. సివాల ఎండ్రకాయ: పైభాగంలో ఒకపెంకు, కిందిభాగంలో ఒక పెంకు ఉంటుంది. పైభాగం చాలా గట్టిగాను, పక్కభాగం గరుకుగాను ఉంటుంది. ముందు భాగంలో రెండువైపులా రెండు గట్టి ముళ్ళ లాంటి కొమ్ములు వెనుక భాగంలో మూడు చుక్కలు ఉంటాయి. 10 లేక 12 కాళ్ళను, 5 గోళ్ళను చాలా సున్నితమైన రంపపు పళ్ళలాంటి పండ్లను కలిగి సముద్రంలో ఉంటుంది. తింటారు (కో. 16).

శీతకట్టు: దసరా నుంచి మొదలయ్యే శీతాకాలం. చలీ ఎండలు సమంగా ఉంటాయి. ఈ కాలంలో చేపలు ఎక్కువగా దొరుకుతాయి (తె. 38, 41).

శీతకాలం: చలిగాలివీచేకాలం. జనవరిలో చలి ఎక్కువగా ఉంటుంది (కో. 16).

శీతగాలి: ఉత్తర దిశనుంచి వీచేగాలి (కో. 16, 23). సముద్రం దరి నుంచి సముద్రంలోనికి వీచేగాలి (కో. 45); చలిగాలి. చలితో కూడినగాలి (కో. 10); పడమర, ఉత్తర దిశల మధ్య నుంచి వీచేగాలి. ఈ గాలి వీస్తే చేపలు దొరకవు (కో 22).

శీలాబోతు: పర్యా. చూ. కొమ్ముసొర: సొరజాతిచేప. అరగజం నుంచి మూడు గజాలవరకు పొడవు పెరుగుతాయి. నోరుపెద్దది. పళ్ళుంటాయి. తల సుత్తివలె ఉంటుంది. తలచివర ముక్కురంధ్రాలుంటాయి. దీన్నే (Hammer head) అని అంటారు. ముక్కుతో గాలి పీల్చుకుంటుంది. తల మీద రెండు జానల పొడవుకొమ్ము లుంటాయి. కొమ్ములమీద కళ్ళులుంటాయి. వెన్నున రెండు;

బొడ్డుకి రెండు, తోకకు రెండు రెక్కలుంటాయి. తోక నిలువుగా, బద్దలాఉంటుంది. తెలుపు, నలుపు రంగులు కలసిఉంటుంది. ఎరుపురంగులోకూడా ఉంటుంది. అన్నిరకాల చేపలనుతింటుంది. పిల్లలను కడుపులోనే పెంచుతుంది. పెద్దయినతర్వాత నీటిలోనికి వదులుతుంది. 'ఏ' విటమినుగల చేపనూనె దీనిలో ఎక్కువ (కో. 14).

శ్రీరామజయంతి: చూ. శ్రీరామనవమి (రా. 12).

శ్రీరామనవమి: పర్యా. శ్రీరామజయంతి: రాముడికి పూజ జరిపి సీతారాములపూజ చేస్తారు. తలంబ్రాలు పోస్తారు. పానకం, వడపప్పు పంచుతారు (కో. 16; రా. 2).

శుక్రాచార్యులు: తెల్లవారుఝామున కనుపించే నక్షత్రం (కో. 22).

శుదుం: రూ చూ. సుదుం (కో. 45).

శుభ్రంచేయు: చేపలను నీటిలోకడిగి శుభ్రంచేయటం (తె. 12).

శెట్టిబలిజెలు: ఉ. చిట్టిబలిజెల, శెటిబజ్జీలు, శెట్టిబజ్జెలు: పర్యా. శెట్టిలు: కాలువలపై రవాణావ్యాపారాలలో పాల్గొనేవారు. 'సెట్టి' అని చెప్పుకోవటం వీరి అలవాటు. బలిజీలు తమకన్న తక్కువకులం వారని వీరి అభిప్రాయం (కో. 22, 30, 32; రా. 26).

శెట్టిలు: పర్యా. చూ. శెట్టిబలిజెలు: 1. శెట్టి అని చెప్పుకోవటం వీరి అలవాటు. బలిజెలు తమకన్న తక్కువకులంవాళ్ళని వీరి అభిప్రాయం. 2. కాలువలపై రవాణా, వ్యాపారాలలో పాల్గొనేవారు. 3. పడవలను లాగేవాళ్ళు (కో. 40).

శెట్టులోళ్ళు: ఒకజాతివారు. వీరు తాళ్ళు అల్లుతారు. జాలర్లు తమకు కావలసినతాళ్ళను వీరినుంచి కొనుక్కుంటారు (రా. 28).

శేరు: బ. శేర్లు ఉ. సేరు, శేరి. 1. వలకు కింద రాయి కట్టేతాడు (రా. 3); 2. సేర్లు అంటే చేపలు వేసుకునే తాటాకుల బుట్ట పైభాగాన పట్టుకునే తాడు. బుట్టను చేతిలో పట్టుకోవటానికి అనువుగా కట్టిన హేండిల్ (కో. 42; రా. 5); 3. బెండలుగాని, మావులుగాని పట్టుకునేందుకు పైన పట్టుకునేతాడు. 4. చేపల తూనికలో ఒక ప్రమాణం (కో. 50; తె. 4).

శేరుతాడు: పర్యా. చూ. పూసతాడు: వల అడుగుభాగాన పూసలలోనుంచీ, కన్నులలోనుంచీ గుచ్చబడి వల చుట్టూ ఉండే తాడు. 10 లేక 20 నెంబరు నూలు 30 నుంచి 40 దాకా పోగులు వేసి పురిబెట్టి ఈ తాడుతో తయారుచేస్తారు. ఈ తాడు దాదాపు అన్ని వలలలో ఉంటుంది. ముఖ్యంగా ఎదర్వాలలో ఉండేతాడు (రా. 28).

శైత్రం: చైత్రమాసం. ఈ మాసంలో నీటిలో వేడి ఎక్కువ అవుతుంది. అపుడు చేపలు నీటిపైన తిరుగాడుతుంటాయి. అందువల్ల అన్నిరకాల చేపలూ ఎక్కువగా దొరుకుతాయి (తె. 29).

శొల్లెం: పసుపుపచ్చని రంగులో ఉంటుంది. 8 అంగుళాల పొడవు, 4 అంగుళాల వెడల్పు ఉంటుంది. మంచిరుచి (కో. 45).

శ్యామరి: రూ. శామరి; పర్యా. బ్రకీలి: ఎరుపు రంగులో ఉంటుంది. అక్కడక్కడ తెలుపురంగు మిళితమై ఉంటుంది. తోక వెడల్పుగా, కుచ్చుగా ఉంటుంది. ఖరీదైన చేప. 2 కిలోల వరకు బరువుంటుంది (కో. 45).

షార్క్ (లివర్ అయిల్): చేపనూనె. వంటలలో, వైద్యానికి వాడుతారు (కో. 20).

షావుకారు: పడవ యజమాని (కో. 34).

షికారి: ఉ. సికారి, సికారు; షికారు: చేపలవేట (కో. 43).

షికారిచేయించు: వేలంపాటలో కొన్న చెరువులలో చేపలు పట్టించటం (తె. 16).

షికారిచేయు: పర్యా. చూ. షికారుపోవు: చేపలను వేటాడటం (తె. 14, 20).

షికారు ఓడ: రెండు దోనెలను కొంచెం దూరంలో పక్కపక్కలనుంచి రెండు చివరల ఒక్కొక్క కర్రవేసి కడతారు. ఇద్దరు లేక ముగ్గురు దీనిమీద వేటకు వెళ్ళుతారు. మహదేవపూర్ ప్రాంతాన దీనిని ఎక్కువగా వాడుతారు (తె. 21).

షికారుకెళ్ళు: ఉ. సికారుకెల్లు: చేపలవేటకు వెళ్ళటం (తె. 5, 7, 30).

షికారుచేయు: ఉ. సికార్సేయు: చేపలను వేటాడటం (తె. 12, 19).

షికారుజెల్ల: ఉ. సికారుజెల్ల: ఒకరకం జెల్లజాతి చేప (కో. 29).

షికారుపోపు: పర్యా. షికారుచేయు; చేపలను వేటాడటం (తె. 6, 32).

షికారువెళ్ళు: చేపలవేటకు వెళ్ళటం (తె. 4).

షుర్దానా: చూ. సుర్దాని: పడవలో అన్నం వండుకొనే భాగం. దీన్ని వెదురు తడికెలతో కడతారు (కో. 4).

స

సక్కి-(లు): తెప్పమధ్యలో ఉన్న చెక్కలు (కో. 54).

సగతక్కెడబాటు: ½ వీశె తూనికరాయి (తె. 22).

సగం తక్కెడ: ½ వీశె. చేపల తూకంలో ఒక ప్రమాణం (తె. 22).

సగం రాత్రిచుక్క: తూర్పు పొడిచేచుక్క. ఈ చుక్కనడి నెత్తికి వచ్చేటప్పటికి తెల్లవారుతుంది (కో. 39).

సగంవాటా: వలతోపాటు వెళ్ళిన పెద్దలు తీసుకునే భాగం (కో. 53).

సంకోజిటేకి: ఉ. సంకోజిటేకు; చూ. టేకి: టేకి జాతిచేప. ఒకే ముల్లుంటుంది. ముఖం గుడ్డగూడ ముఖంవలె ఉంటుంది (కో. 15, 30).

సంకోదం: పర్యా. చూ. టేకి: గుండ్రంగా తాబేలు ఆకారంలో బారపొడవున ఒక గజం వెడల్పున ఉంటుంది. నోరు వెడల్పు; తోక పొడవుగాను, సన్నగాను, ముళ్ళు కలిగి కొరడావలె ఉంటుంది. శరీరం తప్పెటగా ఒత్తబడి పక్కలు విసనకర్రవలె పెరుగుతాయి. మూతి భాగం gills. సముద్ర గర్భంలో బురదలో నివసిస్తాయి. ఎక్కువగా ఈదవు. నత్తల, పీతలను తింటుంది. వెన్ను రెక్క చిన్నదిగానూ, పక్క రెక్కలు రెండు కలసి శరీరాన్నంతా కప్పి ముక్కు ముందుభాగాన కూడా వచ్చి కలుస్తాయి. ఇవి ఈదుతుంటే పక్షి ఎగిరినట్లు ఉంటుంది. నలుపురంగు, ఎరుపురంగు మచ్చ లుంటాయి. పొలుసులుండదు (కో. 33; రా. 12).

సంక్రాంతి: ఉ. సంకరాత్తిరి, సంకరేత్తిరి, సంకరాత్రి, సంకురాత్తిరి, సంకురాత్రి, సంకురేత్రి, సంకురోత్రి: ప్రతి సంవత్సరం జనవరి పద్నాలుగోతారీఖున వచ్చేపండుగ. ముందురోజున భోగిపండుగ. మరుసటిరోజున కనుమపండుగ జరుపుకుంటారు. ఈ పండుగరోజున తలంటుపోసుకుని ఇలవేల్పును కొలుస్తారు. తీపి వంటలు చేసుకుని తింటారు. కొత్త బట్టలు కట్టుకుంటారు. సాయంత్రం గుడికి వెళ్ళి దైవదర్శనం చేసుకుంటారు (కో. 9, 27; తె. 16, 20).

సంఖ్యాటోల్లు: ఫిషరీస్ డిపార్టుమెంటువారు (రా. 34).

సంగడం: పర్యా. చూ. సంగడి: రెండు లేదా ఎక్కువ తాటి దోనెలను కలిపి కట్టిన దానిని 'సంగడి' అంటారు వీటిపై ఒక మంచం కట్టి, షికారు చేయటానికి పంట ఇతర వస్తువుల రవాణా కుపయోగిస్తారు (తె. 31).

సంగడి: బ. సంగళ్ళు; పర్యా. సంగడం: రెండు లేదా ఎక్కువ తాటి దోనెలను కలిపి కట్టిన దానిని సంగడి అంటారు. వీటిపై ఒక మంచం కట్టి షికారు చేయటానికి పంట, ఇతర వస్తువుల రవాణా కుపయోగిస్తారు (చూ. చి. 87) (కో. 16, 27, 42; తె. 41).

సంగడిబొక్క: దోనెకు మధ్యభాగంలో అంచున ఉన్న చిన్న రంధ్రం. దీనిలో తాడు దూర్చి మంచం వగ్గరాలు కట్టుకుంటారు (కో. 42).

సంగాలచెరువు: చేపలుపట్టే ఒక పెద్దచెరువు. ఇది గద్వాల ప్రాంతంలో ఉకది (తె. 1).

సంగిళ్ళు: తొలచిన తాటి మొదళ్ళు (కో. 34).

సంగులు: బోటును మెరకపట్టించి కర్రలు వీటికి తగిల్చి భుజాన పెట్టుకుని బోటు ఒడ్డుకు పడతారు (కో. 45).

సంగోజి తివ్వ: గాలానికి కట్టిన నైలాన్ లేదా నరాన్ని సంగోజి తివ్వ అంటారు (కో. 49)

సచ్చు జానకుప్పైగా పొడవుంటుంది. అరచేతి వెడల్పు. వెన్నుమీద రెండీకలు సన్న ఉంటాయి. మూతి గుండ్రంగా ఉంటుంది. పొట్టిమూతి. తోక సన్నగా చీలి ఉంటుంది. జగ్గలు వెడల్పుగా ఉంటుంది. ఎనిమిదంగుళాల పొడవుంటుంది. పొట్టుంటుంది. జాలెమెడ కింద మెత్తగా కత్తెరవలె ఉంటుంది. వీపు నలుపు. పక్కలు తెలుపు రంగులో ఉంటుంది (తె. 16, 19-21).

సచ్చువ: ఒకదుగు పెరుగుతుంది. చిన్నమూతి. గుండ్రటి తోక. సన్నగా పొల్సుంటుంది. తెలుపు-నలుపుల కలయికలోను, నలుపు రంగులోను, పచ్చ రంగులోను ఉంటాయి. రొయ్యలను తింటుంది. ఉర్దూలో 'చెప్పల్‌మచ్చి' అంటారు (తె. 14, 23).

సజ్జు: పరిమాణం (కో. 37).

సంచి: 1. గుడ్డతోకుట్టిన మామూలు సంచి. దీనిని గుడ్డతో తయారుచేస్తారు. దీనిలో ఎలుంబద్ద, కదురు, చాకు, ఇంకా ఎన్నో వల వాడకంలోని ఇతర పరికరాలు దాస్తారు (తె. 1, 28; రా. 4) 2. వల అల్లే మాలుగుకర్రకు చివరనకట్టిన వలను సంచి అంటారు (తె. 30).

సంచివల: పర్యా. చూ. చిక్కం: 1. చెడిపోయిన వలలతో దీన్ని తయారుచేస్తారు. సంచి వలవలె ఉంటుంది. వలలవలె కళ్ళుంటాయి. పట్టిన చేపలు ఇందులో వేసుకుంటారు. ఈ చిక్కాన్ని తాటాకుతో

గూడా అల్లుతారు 2. దబ్బాలతోకట్టిన తెప్పలో మనిషికూర్చొనే భాగం. అనపకాయ, బుర్రకాయ, సొరకాయబుర్రలను ఉంచి తాళ్ళతో అల్లుతారు 3. వలలో రంగుగాఉన్నచోటు మొదలు వల మొదటి వరకు ఉన్నభాగం. దీన్నిబట్టి వల ఇచ్చట మూతి బిగించవచ్చు 4. విసురొలలో ఒక భాగం. ఇక్కడే అన్నితాళ్ళు కేంద్రీకరించబడి ఉంటాయి 5. కావడి తాళ్ళను తట్టపెట్టటానికి అనుగుణంగా ఏర్పరచిన భాగం (కో. 33).

సంచులెత్తు: ఎండిన ఉప్పుచేపలను సంచులలోనికి ఎత్తుకొనటం (రా. 28),

సంచులు: చేపల ఎగుమతి దిగుమతులలో వాడే గోతాలు.

సంటోద: ఒకరకం చేపలు. ఇరగొలలోపడే చేపలు (కో. 53).

సట్టుతడక: బుంగకు చుట్టూగల తడక (తె. 30).

సడవ: రెండుమూరల పొడవుండే ఒకరకం చేప. తోక నల్లగా కుంచెవలె ఉంటుంది. మంచి రుచిగల చేప. పోటు ఎక్కువగా పొడుస్తుంది (కో. 45).

సడి: పూసల వలలో అగ్నితాడుకు మొదటకట్టిన రెండుగజాల పొడవుండే పుల్ల (తె. 9, 19).

సడిగాలం: రెండుగజాల పొడవుకర్రకు చివర రెండు గజాల పొడవు నూలుతాడుకట్టి, తాడుకు చివర గాలం కడతారు. వానపాములు ఎరలుగాగుచ్చి దీనిని వాడుతారు. ఈ గాలాన్ని నీళ్ళలో చేతితో ఆడిస్తూ ఉంటారు (తె. 9).

సణపతాడు: జనపతాడు. తెప్పలకు కడతారు (కో.7).

సత్తరచెరువు: చేపలుదొరికే చెరువు (తె. 24).

సత్వ: రూ. సత్తువ. వెడల్పు మొదటినుంచి చివరిదాకా సమానంగాఉంటుంది. దీనికి ¼ అంగుళం ఎత్తున ఈకలు ఉంటాయి. పక్కల చిన్న ఈకలు, పొట్టకు రెండు ఈకలు, రెక్కలూ ఉంటాయి. పొట్టుంటుంది. తెలుపురంగు (తె. 11).

సత్తువ: రూ. చూ. సత్వ (తె. 3, 6).

సత్తెమ్మ: ఇంటి దేవత (కో. 37, 39).

సత్తెమ్మకట్టె: ఒక దేవత. ఈ దేవతకు దున్నలను బలియిస్తారు (కో. 8).

సదర: బుట్ట పైభాగం (కో. 12).

సదుము: ఐదు అంగుళాల పొడవు, రెండంగుళాల వెడల్పు ఉంటుంది. మెత్తగా ఒకేముల్లుంటుంది. తెలుపు (కో. 45).

సన్నఎంద్రకాయ: ఉ. సన్నెంట్రకాయ; చూ. ఎంద్రకాయ: పెద్దగిట్టలను, రెండుకాళ్ళను, శరీరం పైన నల్లటి గట్టి గుల్లను కలిగి ఉండే చిన్నరకం పీత. మొత్తంమీద ఎరుపు రంగులో ఉంటుంది (రా. 15).

సన్నఓలగిపాము: పొడుగుతోకను కలిగి సన్నగా ఎరుపురంగులో ఉండే చిన్నరకం పాము (కో. 12)

సన్నకప్ప: చూ. కప్ప: రెండుకాళ్ళను కలిగి నలుపు రంగులో ఉండే చిన్నకప్ప. ఎగురుతుంది. పురుగులను తింటుంది. చిన్నచిన్న నీటి గుంటల్లో ఉంటుంది (రా. 13, 27).

సన్నకార: చూ. కార: కారజాతికి చెందిన ఒకరకం చేప (కో. 45).

సన్నగవ్వ: చూ. గవ్వ: ఒకపైపు సూదిలాగ మొనదేలి తెల్లరంగులో ఉంటుంది. లోపల పురుగుంటుంది. చెరువులలో దొరుకుతుంది (రా. 18, 22, 24).

సన్నగాలం: ఉ. సన్నగాలాం, సన్నగేలం, సన్న గేలాం; రూ. చిన్నగాలం, సిన్నగాలం; పర్యా. బుడ్డగాలం, రేజర్‌గాలం: చేపలు పట్టేగాలాలలో ఇదొకరకం. ఒక పొడవైన వెదురుకర్రకు తాడుకట్టి, తాడుచివర గాలం కడతారు. మధ్యతాడుకు బెండు ఉంటుంది. చేప పడగానే బెండు మునుగుతుంది. చేపను తీసుకుని బుట్టలో వేసుకుంటారు. అన్ని రకాల చేపలు పడతాయి (కో. 15, 29; రా. 17, 28).

సన్నచేపలు: తెల్లగా ఉంటాయి. చిన్నచేపలు. ఇవి బాలింతలకు పాలుపడటానికి వాడుతారు (కో. 16; రా. 19, 23).

సన్నగుండువల: ఇదొకరకం వల. వలమూతి దగ్గర చుట్టూ వెదురుబద్ద బిగించి కడతారు. చివరకు కొంచెం సన్నగా ఉంటుంది. ఏడు చుట్లుంటుంది. 40 నెంబరు నూలు 4 పోగులుపోసి దీనిని అల్లుతారు. ప్రవాహంలో దీన్ని పట్టుకొని ఒక కొయ్యముక్కతో నీళ్ళు చప్పుడు చేస్తే చేపలు దీనిలోనికి వస్తాయి. ఉప్పాలలో వచ్చిన చేపలను కూడా దీనిలో వేస్తారు (తె. 18).

సన్నజెల్ల: చూ. జెల్లజాతి: ముల్లుంటుంది. వేలు పొడుగున, సన్నగా ఉంటుంది. జెల్లజాతి చేప (రా. 11).

సన్నతోపువల: రూ. సన్నతోపెల: తోపొలల్లో ఇదొక రకం. మూడుకర్రలు త్రిభుజాకారంగా కట్టి అడుగు కర్రకు వలఅల్లి చుట్టూ ఒకతాడు కట్టి, ఈ తాడును పైకి తెస్తారు. ఈ తాడును పైకిలాగితే వలపై కొస్తుంది. 40 నెంబరు నూలు వల అల్లుతారు. దీని

కన్ను సన్నపోల కన్నువలెనే ఉంటుంది. ఇద్దరు మనుష్యులు దీన్ని వాడుతారు. చూడటానికి మొట్టు తోపెల, రొయ్యతోపెలల వలెనే ఉంటుంది (తె. 25).

సన్నదోతారి: పర్యా. చూ. ఊచఉలి: సన్న బెజ్జాలలో టెంకాయ పీచుపెట్టి ఆ బెజ్జాలను పూడ్చటానికి వాడే పరికరం (కో. 16).

సన్ననాచు: ఒకరకం నాచు; సాంబ్రాణి ఆకు వలె ఉంటుంది (తె. 40).

సన్ననెత్తలి: చూ. నెత్తలి: దీనికి నామం ఉంటుంది. చిన్న చేప, తెలుపురంగు. వేలుపొడవు, వీపుపైన గీత తోకవరకు ఉంటుంది. వెన్నుతెలుపు. మూడు రెక్కలు, వెన్ననరెక్క, చిన్న పొలుసు ఉంటాయి. మూతి పొట్టిగాను, నోరు వెడల్పుగాను ఉండి, పళ్ళుండవు. తోకపొట్టి, మాంసం మెత్తన (కో. 45).

సన్నసావడి: రూ. చూ. సున్నపు సావడి (కో. 46).

సన్నపువల: ఉ. సన్నోపోల, సన్నిపోల, సన్నోల, రూ. సన్నవల; పర్యా. ఇరుచుట్లవల, ఇర్వైచుట్ల వల: విసురువలల్లో ఇదొకరకం. 30, 40, 60 నెంబరు నూలు వాడుతారు. ఆయపోల 3 నుంచి 6 దాకా పోగులువేసి, పురిబెట్టి అల్లుతారు. అడుగోల 3 నుంచి 4 దాకా పోగులువేసి అల్లుతారు. 11 చుట్లు దాకా ఆయపోల. చివరిచుట్లు అడుగోల. మొదటి చుట్టు 30 కళ్ళు, రెండోచుట్టు 60 కళ్ళు ఉంటాయి. ప్రతి చుట్టుకు కళ్ళు రెట్టింపవుతూ ఉంటాయి. గర్భం తాళ్ళు 14. రెండుభాగాలుగా భాగానికి 7 చొప్పున ఉంటాయి. కన్ను చిన్నగా ఉంటుంది. సన్నచేపలు పడతాయి. కన్ను వేలుపరిమాణంలో ఉంటుంది. ఈ వల అన్నికాలాలలో వాడుతారు. 3 కళ్ళకొక ఇనుపపూస చొప్పున వాడుతారు. ఇందులో పరక, బెల్ల, చందమామ, రొయ్యలు, పులసలు, జిమ్మలు, కొడిపెలు మొదలైన చేపలు పడతాయి (కో. 45, 47, 50, 54; తె. 6-12, 14-29, 31-34, 37, 38; రా. 2, 7, 11-16, 21, 22, 24, 25, 27, 31, 34-36).

సన్నపువల పురి: 40 నెంబరు నూలు మూడు పోగుల పురిబెట్టి ఈ వల అల్లుతారు. వల సన్నగా ఉంటుంది. (తె. 18).

సన్నబెండ్లచెరుగు: సన్నబెండ్లు కట్టిన వల. సన్న బెండ్లచెరుగు. వల తేలేందుకు ఉల్లేడుబెండ్లు కడతారు. అడుగున కాలితాడుకు మట్టిపూసలు కూరుస్తారు. వల దెబ్బతినకుండా ఉండేందుకు సావిరం ఉంటుంది. నీటి ఒడ్డున గూటంపాతి ఆ గూటానికి వలకడతారు. బరువుకోసం రాళ్ళు కడతారు. దీని పొడవు 24 బారలుంటుంది. వెడల్పు $1\frac{1}{2}$ గజాలుంటుంది. బెలుంక్రర దబ్బతో వేస్తారు. దారం 3, 5 పోగులేస్తారు. దీనికి చిన్నచేపలొస్తాయి (రా. 28).

సన్నమట్ట: పర్యా. చూ. బురదమట్ట: నల్లగా సుమారు జానెడు పొడవుండే ఈ చేప అరకిలోదాకా బరువు తూగుతుంది. ఎప్పుడూ బురదలో దాగిఉంటుంది. వీటికి ముళ్ళు, మీసాలుండవు. దీని శరీరం గుండ్రంగా తల పల్లంగా పాము తలలాగా పొలుసులతో కప్పబడివుంటుంది. తక్కిన శరీరంమీద కూడా పొలుసుంటుంది. పెద్దచేపలలో సూదిగాఉండే పళ్ళు కిందిదౌడలో ఉంటాయి. ఇది నీటిలో గాలిని, బయటి గాలిని పీల్చి బతుకగలదు. రెక్కలకు ముళ్ళుండవు. వీపురెక్క, గుదంరెక్క పొడవుగా ఉంటాయి. కిందిరెక్క రొమ్ముస్థానంలో ఉంటుంది. ముందు పక్కరెక్కలు తోకరెక్కల సహాయంతో భూమ్మీద పాకుతుంది. భూమిమీద ఎంతకాలమైన బతకకలదు. మంచినీటిలో ఉండే చేపలు శుభ్రంగా రుచిగా ఉంటాయి. బురదలోని చేపలు కొంత వాసన కలిగిఉంటాయి. బావులలో, చెరువులలో, పంట పొలాల్లో దొరుకులాయి. ఈ చేపలు చెరువు ఎండి పోయే సమయంలో బురదలో బొరియలుచేసుకుని ఉండి, వర్షాలు పడినపుడు పైకివస్తాయి. నాచు, కప్పలు, చిన్నచేపలు వీటి ఆహారం. మగ-ఆడ చేపలు జీవితాంతం కలిసి జీవిస్తాయి. గుడ్లు పెట్టటానికి ముందు గూడుకట్టి, గుడ్లుపెట్టి అవి పిల్లలయే వరకు ఆగ-మగ చేపలు సంరక్షిస్తాయి. చిన్నకప్పలను ఎరలుగా గాలానికి గుచ్చి పడతారు. నెల్లూరు ప్రాంతంలో ఒకవిధమైన బుట్టతో పడతారు. రెండడుగుల పొడవుండే బుట్టను మూతి 'మట్టచేప' పట్టేటంత వెడల్పుంచి తాటాకుతో అల్లి రాత్రిళ్ళలో తక్కువలోతు నీళ్ళున్న నాచు, గుబురులో పెడతారు. మట్టచేపలు రాత్రిల్లు ఆహారంకోసం తిరుగుతూ బుట్టలో పడతాయి. కడుపు తెలుపు రంగులో ఉంటుంది (రా. 31).

సన్నమావు: చూ. మావు: మావులలో ఇదొకరకం. చేదుపరిగ, కొడిపి, కాకిరెక్క, ఇల్లంబాయి, గండీ పరగ మొదలైనచేపలు పడతాయి (కో. 29, 33).

సన్నరవ్వగాలం: దీన్ని కొన్నిచోట్ల 'సెద'అంటారు. ఇది సన్నగాలం. దీనిలో చేపలుపడతాయి (రా. 28).

సన్నరవ్వాతు: పర్యా. సిన్నరవ్వాతి: తాడును కొయ్య చెక్కలమధ్య వేయటానికుపయోగించే చిన్న ఉలి (కో. 34, 37).

సన్నరొయ్య: అరంగుళాల పొడవుంటుంది. మీసాలు రెండుంటాయి. పొట్టిగమూతి. ఎరుపు, తెలుపురంగుల్లో ఉంటుంది (కో. 46, 53; తె. 6, 29, 40).

సన్నరొయ్యలవల: జూవవలవలెనే ఉంటుంది. ఇద్దరు వాడుతారు (కో. 6).

సన్నవల: రూ. చూ. సన్నపొల (కో. 15).

సన్నసిరగొల: ఈ వలలో 700 లేక 800 కళ్ళుంటాయి. పైన కట్టలు, కింద రాళ్ళు కడతారు. ఈ వల్లో కవ్వళ్ళు, నెత్తళ్ళు పడతాయి (కో. 45).

సన్నంటిపురి: చువ్వ గాలానికికట్టిన సన్నని నూలు దారం (రా. 31).

సన్ను: కొంకికత్తి అనే పరికరానికి కత్తికి, కలిసి కట్టినకట్టు (కో. 27).

సంతకోల్: (ఉర్దూ): అడుగుపొడవు, ఐదంగుళాల వెడల్పు పెరిగే చేప. గుండ్రని చిన్నమూతి. ఎరుపు రంగు తోక చీలిఉంటుంది. పొట్టు సన్నగాఉంటుంది. తెలుపురంగులో ఉంటుంది. పాకుడుమన్నుతింటాయి (తె. 14).

సందకాడచుక్క: సాయంత్రంపొడిచే చుక్క (కో. 53).

సందనం: అడుగుపొడవు, అరడుగు వెడల్పు ఉంటుంది. పంగరతోక, వెడల్పుగా ఉంటుంది (తె. 28).

సందలు: స్త్రీలు ధరించే గాజులు (కో. 39).

సందాడ: పర్యా. చూ. కరగడతాడు: కళాసులు గట్టు మీదనడుస్తూ పడవను లాగేందుకుపయోగించే జనప నారతాడు (కో. 22).

సందాపుల్లలు: మావు పైభాగంలోని పుల్లలు (కో.33).

సందిపరక: పర్యా. సెప్తి: వీపురెక్కలు రెండు విడిగాఉండి, ముందురెక్కలలో బలమైన ముళ్ళు కలిగిఉండే చేప. గోధుమరంగు, ఆకుపచ్చరంగులు కలసిఉంటుంది. దాదాపు ఏడంగుళాలుంటుంది. పైనుంచికిందకు మూడు నల్లని మూడుచారలూ, తోకమొదలు ఒకచార ఉంటాయి. గుదంరెక్కలోనూ, వీపురెక్కలోనూ, తోకరెక్కమీదనూ నల్లటి మచ్చలుంటాయి. ఉప్పుటేరుల్లోనూ, నీరు పెట్టిన పొలాల్లోనూ, మంచినీటి చెరువులలోనూ దొరుకుతుంది (చూ. చి. 136) (తె. 22).

సందులు: తెప్ప అండలకు తాడు దూర్చటానికి ఉన్న చుక్కలు (కో. 7).

సంద్రంచిలవ: రూ. చూ. సముద్రపుచిలక (కో. 16).

సంద్రంపాటు: సముద్రంపోటు తగ్గటం (కో. 47).

సంద్రంపోటు: సముద్రం పొంగటం (కో. 47).

సంద్రోడు: పర్యా. చూ. సొరచేప ఎత్తువాడు: సుమారు ఏడెనిమిదడుగులవరకు పొడవుపెరిగే చేప. ముక్కు పొటవుగాఉండి, నోటివెడల్పులో సగం ఉంటుంది. దీనికళ్ళు చిన్నవి. పళ్ళు రంపపుపళ్ళు (Serrated teel) వలె ఉంటాయి. పైభాగం బూడిదరంగులోను; పక్కలూ, కిందిభాగం తెలుపురంగులోనూ ఉంటుంది: ముందురెక్కల చివరిభాగం, వెనుక రెక్కల చివరిభాగం, తోకరెక్క అడుగుభాగం. వెన్నురెక్కల చివరిభాగాలూ నల్లగా ఉంటాయి. ముక్కు పొడవుగా ఉన్నందువల్ల నోటిభాగం కింది వైపు (Ventral mouth) ఉంటుంది. తోక భాగంలో వెన్నెముకవంగి తోకరెక్క పైభాగం పెద్దదిగానూ, కిందిరెక్క చిన్నదిగానూ ఉంటుంది. మొప్పలుండవు. పైచర్మం బిగుతుగా ఉన్నందువల్ల పొలుసులు ప్రస్ఫుటంగా కనుపించవు. శరీరం గరుకుగాఉండి తోక కత్తివాలుగా ఉంటుంది. ఇది సముద్రంలోతప్ప మంచినీటిలోలభించదు. సాధారణంగా దరికి దూరంగా నడిసముద్రంలో లోతైన నీటిలో అడుగుభాగంలో తిరుగాడుతుంటాయి. సామాన్యంగా ఈ చేపలు గుడ్లనుకాక పిల్లలను కంటాయి. కొన్ని మనుష్యులకుహానికల్గిస్తాయి. Chondroptroyggi or Plagio stomata జాతికిచెందిన చేప. దీనిని బాలెంతలకు వండిపెడితే పాలుపడతాయి. ఈ చేపల నుంచి విటమిను 'A' కలిగిన నూనె (Shark liver oil) తీస్తారు (కో. 45).

సంధ్యాచుక్క: సంధ్యవేళ పడమట పొడిచేచుక్క (కో. 39, 54).

సంధ్యలగ్నం: సంధ్యవేళ ముహూర్తం (కో. 54).

సంధ్యావెన్నెల: రాత్రి 7, 8 గంటల సమయంలో వచ్చేవెన్నెల (కో. 51).

సపరను: అవరం మాకు ఎదురుగా తన్నిపట్టటానికి బిగించిన చెక్క (కో. 35).

సపరా: 1. పడవ ముందుభాగంలో ఉన్నచెక్క (కో. 16). పడవ మాకుతోపాటుగా రెండు అడుగులుంటుంది. 2. అమరాం, అణం భాగంలో ఉండే చెక్క (కో. 37). 3. అమరాంకి రెండువైపులా వంకరగా ఉన్నచెక్క (కో. 34).

సపరాదిమ్మ: రవాణా పడవ ముందుభాగంలో వంకర

తిరిగినకొయ్య (కో. 22).

సపరాస్: రంపం కళ్ళకు పదును పెట్టే ఇనుప సాధనం. దీనికి మూడు పళ్ళుంటాయి (కో. 34).

సప్పోలిరామిగా: పర్యా. చూ. సొర్ర ఎత్తువాడు: సుమారు ఏడెనిమిదడుగుల వరకు పొడవు పెరిగే చేప. ముక్కు పొడవుగా ఉండి నోటి వెడల్పులో సగం ఉంటుంది. దీని కళ్ళు చిన్నవి. పళ్ళు రంపపుపళ్ళు (Serrated tooth) లాగా ఉంటాయి. పైభాగం బూడిదరంగులోనూ; పక్కలూ, కిందిభాగం తెల్లగానూ ఉంటాయి. ముందురెక్కల చివరిభాగం, తోకరెక్క అడుగుభాగం, వెన్నురెక్కల చివరి భాగాలూ నల్లగా ఉంటాయి. ముక్కుపొడవుగా, నోటిభాగం కిందివైపు (Ventral mouth) ఉంటుంది. తోకభాగంలో వెన్నెముక వంగి తోక రెక్క పైభాగం పెద్దదిగానూ, కిందిరెక్క చిన్నదిగానూ ఉంటుంది. మొప్పలుండవు. పైచర్మం బిగుతుగా ఉన్నందువల్ల పొలుసులు ప్రస్ఫుటంగా కనుపించవు. శరీరం గరుకుగా ఉండి తోకకత్తి వాటంగా ఉంటుంది. ఇవి సముద్రంలో తప్ప, మంచినీటిలో, ఉప్పుటేర్లలో లభించవు. సాధారణంగా దరికి దూరంగా నడిసముద్రంలో లోతైన నీటిలో అడుగుభాగంలో తిరుగాడుతుంటాయి. సామాన్యంగా ఈ చేపలు గుడ్లను కాక పిల్లలను కంటాయి. కొన్ని మనుష్యులకు హాని కల్గిస్తాయి. దీన్ని బాలెంతలకు వండిపెడితే పాలు పడతాయి. ఈ చేపలనుంచి విటమిను 'A' కలిగిన (Shark liver oil) తీస్తారు (కో. 45).

సబేలు: రూ. సబ్బెలు: మేకులు లాగటానికుపయోగించే పరికరం (కో. 22).

సబ్బెలు: రూ. చూ. సబేలు (తె. 41).

సముద్రకలి: (Therapan Sp.) పర్యా. చూ. కీలు పూత.

సముద్రపు చిలక: రూ. సంద్రం సిలువ: కొంగ మాదిరిగా ఉంటుంది. పెద్దున్నే నీళ్ళలో మునుగుతుంది. ముక్కు ఎర్రగా, పొడవుగా ఉంటుంది. పొడవైన కాళ్ళు. ఎప్పుడూ నీళ్ళలోనే ఉంటుంది. చేపలు తింటుంది (రా. 27).

సముద్రపుమట్ట: పర్యా. చూ. నల్లమట్ట; చూ. మట్ట. ఒకరకం మట్టజాతిచేప. నల్లగా, చారలు కలిగి ఉంటుంది. కళ్ళలో పువ్వులుంటే దీని కంటి రాయిని గంధంతీసి కంటిలో పెడతారు. ఆ కంటి పువ్వులను కోస్తుంది. వాతానికి మంచిదికాదు (కో. 15).

సముద్రపురొయ్య: చూ. రొయ్య: సముద్రంలో దొరికే రొయ్యను సముద్రపు రొయ్య అంటారు (తె. 14).

సముద్రపోళ్లు: సముద్రంలో చేపలు పట్టేవారు (కో. 18).

సముద్రం: రూ. సంద్రం; పర్యా. గంగ, నీరు: చేపలు దొరికే విశాల నీటిప్రదేశం. నీరు ఉప్పగా ఉంటుంది (కో. 15, 31, 38, 43).

సముద్రం కలకగు: సముద్రం ఎర్రబారటం (కో. 54).

సముద్రం కొంగ: సముద్రం చేపలుతినే కొంగజాతికి చెందిన పక్షి. తెల్లగా ఉంటుంది (తె. 32).

సముద్రం పాము: 1. సముద్రంలో ఉండే పాము. 2. ఒకరకం చేప (కో. 59).

సముద్రం రామచిలుక: పర్యా. చూ. సముద్రపు చిలుక: కొంగ మాదిరిగా ఉంటుంది. పొద్దునే నీళ్ళలో మునుగుతుంది. ముక్కు ఎర్రగా పొడవుంటుంది. తెలుపు, నలుపు రంగులో ఉంటుంది. పొడవైన కాళ్ళు కలిగి ఎప్పుడూ నీళ్ళలో ఉంటుంది. చేపలు దీని ఆహారం (రా. 34).

సమ్మక్క తీర్థం: మార్గశిరమాసంలో మేడారం అనే చోట జరిగే తిరునాళ్ళు. సంతానంకోసం మొక్కుకున్నవాళ్ళు సంతానం కలిగిన తర్వాత పిల్లల ఎత్తున ఏదైనా తూచి మొక్కు చెల్లించవస్తారు (తె. 29).

సమ్మి: కత్తిని పిడిలో దూర్చి విడిపోకుండా వేసిన ఇనుపకట్టు. పొన్ను (కో. 27).

సంపతక్క: గుంపుముక్కలు. పిల్లలకోడి (రా. 14, 17, 22, 24).

సంబోగనము: పనివాళ్ళకు సంబోగనం పెడతారు (కో. 37).

సరకారుగొరస: చూ. గొరస: గొరసజాతి చేప (కో. 29).

సరంగి: రూ. చూ. సరంగు (కో. 38).

సరంగు: రూ. సరంగి: 1. రవాణా పడవలో కూలీల మీద అజమాయిషి చేసే వ్యక్తి (కో. 22, 23, 38); 2. పడవయజమాని. లైసెన్సు ఇతని పేరుమీదుగా ఉంటుంది (కో. 13); 3. పడవను నడిపేవాడు (కో. 22, 34); 4. యజమానికి బదులుగా అజమాయిషీ చేసేవాడు (కో. 16).

సరస్సు: నీరు ఎక్కువగా ఉండే విశాలమైన ప్రదేశం (కో. 4).

సరాసరికత్తావ: తెప్పనడిపే తెడ్డుకర్ర. దీనికి అతుకుండదు. రేకు, కాం అంతా కలిపి ఒకే కొయ్యతో అతుకులు లేకుండా చేస్తారు. అతుకులు లేని కత్తావ (కో. 39, 50).

సరిదేశమమ్మోరు: ఒకదేవత (కో. 50).

సరివిడికర్ర: నడికర్ర. పొక్కాలకు ఉండే పొడుగాటి కర్ర (కో. 47).

సరుకగు: రూ. సరుకర్ర. చేపలు ఎండి అమ్మకానికి సిద్ధం కావటం (తె. 29).

సరుకుదింపు: సరుకులను (చేపలను) పడవల నుంచి కిందకు దించటం (కో. 22).

సరుకులు: పెళ్ళికుమారుడు పెళ్ళికుమార్తెకిచ్చే నగలు (కో. 34).

సరుకులెత్తు: పడవలోని సరుకులనెత్తటం (కో. 22).

సర్కారుచేప: గుమ్మడివిత్తనంవలె ఆకారం. నలుపు రంగు (రా. 7).

సర్వా: 'మలుగుపాం' లను పట్టుకునే 'మావు'. దీనికి ఒకపక్కనే రెండు రెప్పలుంటాయి. రెప్ప = అసు (కో. 27).

సర్ది: జలుబు (తె. 29).

సర్దిచేయు: జలుబుచేయటం (తె. 29).

సర్కుచేయు: చేపల నెండబెట్టి అమ్మకానికి వీలుగా సిద్ధంచేయటం (తె. 29).

సలుగుకర్ర: వలకు వాడే వెదురుకర్ర (కో. 36).

సట్టగువ్వ: పర్యా. చూ. నత్తగుల్ల: శరీరంపైన గుల్లఉండి, లోపల పురుగుంటుంది. సాధారణంగా తెల్లగా ఉంటాయి. ఎరుపు, గోధుమ మొ॥ రంగులలో కూడా ఉంటాయి. వలలో పడతాయి. తినరు. పైగుల్లను సున్నం తయారుచేయటానికి ఉపయోగిస్తారు (తె. 30).

సల్లీరు: ఎర్రని, సముద్రం నీళ్ళు (కో. 38).

సల్లీరు కదురు: చూ. కదిరి; శరీరం ఎరుపు రంగులో ఉండే కదిరి జాతిచేప. పక్కల రెండు రెక్కలు, వెన్నుమీద రెండు రెక్కలుంటాయి. రెక్కలు పచ్చగ, తెల్లగ ఉంటాయి. మూతి సూదిలాగా ఉంటుంది (కో. 16).

సల్లేరుకప్ప: పైన నల్లటి చుక్కలుండి ఎరుపు రంగులో ఉండే కప్ప (కో. 50).

సల్లేరుకురిటి: చేతి రుమాలంత వెడల్పు ఉంటుంది. చదరంగా ఉంటుంది. ఎర్రగా ఉంటుంది (కో. 39, 45).

సల్లేరుగులివింద: గులివింద జాతిచేప. జానెడు పొడుగుటుంది. బెత్తెడు వెడల్పుంటుంది. మెత్తని దూదివంటి శరీరం. ఎరుపురంగు. పొలుసుంటుంది. తోక పొట్టి. పక్కలు చారలుంటాయి. పొట్టి మూతి (కో. 45, 54).

సల్లేరుబొంతు: చూ. బొందు: బొంతుజాతికి చెందిన చిన్నరకం చేప. తోక సన్నం. తల గుండ్రంగా ఉంటుంది. గోధుమ రంగులో ఉంటుంది (కో. 54).

సవడ: మూరపైన పొడవు పెరుగుతుంది. గుండ్రంగా ఉంటుంది. తోక వెడల్పుగా, అర చెయ్యిలా ఉంటుంది. వెన్నున, కింద రెక్కలుంటాయి. కడుపుభాగం తెలుపు, నలుపు రంగుల్లో ఉంటుంది. పక్కల సారలుంటాయి (కో. 40, 42, 52).

సవరబొంత: పర్యా. చూ. కణిసె: నాల్గంగుళాల పొడపు పెరుగుతుంది. నలుపురంగు. సన్నని పొట్టుంటుంది (కో. 53).

సవరలు: ఒక జాతివారు 'సిరిసిన' చెక్క అమ్ముతారు (కో. 54).

సవలపార: రూ. చూ. చెవులపార (కో. 49).

సవాయితాడు: రూ. సవ్వాయితాడు: 1. తెరచాపను ఎగురవేయటానికి ఉపయోగించేతాడు (కో. 32). 2. రవాణా పడవలో మంతిరి కప్పనుండి అణేం భాగంలోనితాడు (కో. 38).

సవాలా: రూ. సవాలు: చెరువులను వేలంపాట పాడటం (రా. 13, 18, 21).

సవాలు: రూ. చూ. సవాలా (రా. 34, 35).

సవాశేరు: వీశెలో నాలుగోవంతు. చేపల తూనికలో ఒక ప్రమాణం. 1 సవాశేరు = 10 పలాలు. 2 సవాశేర్లు = ½ వీశె. 3 సవాశేర్లు = 1 కిలోగ్రాం (కో. 15, 18, 43; తె. 25).

సవుకకోలు: తెప్పను తోసేటువంటి 'సవుకచెట్టు' గెడ (కో. 1).

సవ్వాకు: సన్నగా, మూరెడు పొడవుండే చేప. జానెడు పొడుగు మూతి. ఐదు రెక్కలుంటాయి. రంగు నలుపు. మంచిరుచి. దీని మాంసం మెత్తగా ఉంటుంది. ఈ చేపలు చలికాలంలో ఎక్కువగా పడతాయి (కో. 45).

సవ్వాయితాడు: రూ. చూ. సవాయితాడు: కొయ్యను నిలబెట్టటానికి పడవ వెనుకభాగంలో లాగి కట్టేతాడు (కో. 35).

సవ్వాయిపీత: చూ. పీత, అరచేతి వెడల్పుండే పీత. పథ్యానికి పనికివస్తుంది (కో. 36, 38).

సవ్వారి: పల్లకి. పెళ్ళిలో వధూవరులను ఊరేగించటానికి ఉపయోగించే సాధనం (కో. 34).

సవ్వారిపడవ: సుమారు పదహారుమంది కూర్చోటానికి ఉపయోగించే పడవ (చూ. చి. 99) (కో. 31, 35).

సంవత్సరం: పర్యా. ఏడాది; పన్నెండు నెలల కాలాన్ని ఏడాది లేక సంవత్సరం అంటారు (తె. 15, 23-28).

సంవత్సరాది: ఉగాది పండుగరోజు. ఆరోజు ఉపవాసముండి, పగలు కొబ్బరికాయకొట్టి పంచి పెడతారు (తె. 39).

సన్నువ: అడుగున్నర పొడవున, వెడల్పుగా, సన్నగా ఉండేచేప. నలుపు, తెలుపు రంగుల్లో ఉంటాయి. పొట్టదగ్గరనుంచి తోకవరకు ఒక్కటీ, వెన్నుమీద ఒక్కటీ, తోకదగ్గర ఒక్కటీ సన్నటి ఈకలుంటాయి. సన్నటిపొట్ట. తోక సన్నగా ఉంటుంది. (తె. 13).

సహకారసంస్థ: కొంతమంది సభ్యులు కలసి ఒక సహకారసంస్థను ఏర్పరచుకుంటారు. గవర్నమెంటువారు వీరికి తక్కువధరకు పడవలు, మరపడవలు ఇస్తారు. ఆ డబ్బు వాయిదాలమీద, చెల్లించే సౌకర్యాన్ని కల్పిస్తారు (కో. 16).

సాగలితాడు: పర్యా. చూ. అమారుతాడు: పడవను ఆపినపుడు పడవ కదలిపోకుండా నీటిదరిన గూటం పాతి కట్టే కొబ్బరితాడు లేదా జనపనారతాడు.

సాగిచర్లరేవు: పర్యా. మన్నేరు: చేపలుదొరికే ఒక ప్రదేశం (కో. 9).

సాతు: బ. సాతులు: వేటనావకుపైన నావ పొడుగునా ఉన్న కొద్దిపాటి వెడల్పుచెక్క (కో. 22).

సాతోరు అమ్మోరు: ఒక దేవత. సీతానగరం పల్లీయులు కొత్తవలను సముద్రంలో వేసేటప్పుడు ఈమెకు పూజచేసి, కోడిగుడ్డు, కోడిపుంజు సమర్పించుకుంటారు (కో. 53).

సాదా ఎత్తలి: ఆసెత్తలివలె దీనికి 'ఆసు' ఉండదు. అందువల్లనే 'సాదా' ఎత్తలి అన్నారు (రా. 13).

సాదాకర్ర: పర్యా. చూ. సాదావంగు: పడవ రెండు భాగాలనుకలిపే పొడుగాటి వంకరకర్ర (కో. 38).

సాదాగులివింద: చూ. గులివింద: ఎరుపుచేప. జానెడు పొడవుంటుంది. పొట్టిమూతి. మూడు రెక్కలుంటాయి. వెన్నుపైన ఒక ముల్లుఉంటుంది. మాంసం మెత్తన. పొట్టితోక. పొలుసు బంగారురంగులో ఉంటుంది (కో. 45, 49).

సాదాగుల్ల: తెలుపురంగులో ఛదరంగాఉండే గుల్ల (కో. 3).

సాదాగాలం: మామూలుగా ప్రతిదినంవాడే గాలాలు (కో. 53).

సాదాచెక్కలు: అమరాం భాగంలో చుక్కాని తగిలించటానికి వీలుగా పచ్చలమాకుని అంటుకునిఉండే చెక్కలు (కో. 34).

సాదారొయ్యి: చూ. రొయ్యి: తెలుపు, నలుపు, ఎరుపు రంగులలో ఉంటాయి. చిన్నవి; పెద్దవి దొరుకుతాయి. సెప్టెంబరు, అక్టోబరు నెలలలో ఎక్కువగా పడతాయి (కో. 25).

సాదారం కొయ్య: పర్యా. చూ. టక్క: కర్రతో తయారుచేయబడిన సుత్తి. రెండు అంచులకు ఇనుప కట్టు వేయబడిఉంటుంది. కిందకామ (పట్టుకునేందుకు వీలుగా) కొయ్యఉంటుంది. మేకులు మొదలైన వాటిని దిగగొట్టటానికి ఉపయోగిస్తారు (కో. 54).

సాదావంగు: పర్యా, సాదాకర్ర: పడవ రెండుభాగాలను కలిపే పొడుగాటి వంకరకొయ్య (కో. 38).

సాదాపీత: చూ. పీత. కోణం సూదిగా ఉంటుంది (కో. 38).

సానరాయి: ఉలి, బాడిత మొదలగు పరికరాలను పదునుపెట్టటానికి ఉపయోగించే రాయి (కో. 16).

సాని: రాతిచేప. ఎరుపురంగు (కో. 45).

సానిగొరక: చూ. గొరక: గొరకజాతి చేప. రాతిచేప (కో. 35).

సానిమొయ్య: ఎరుపు, పసుపు రంగుల నామాలు కలిగిన మొయ్యజాతి చేప. చూడటానికి మిక్కిలి అందంగా ఉంటుంది (కో. 44).

సానెంగి: రాతిచేప. ఎరుపురంగు చేప (కో. 45).

సాపాటువెళ్ళి: రాత్రి 9 గంటలకు పడమర ప్రకాశించే పెద్దనక్షత్రం (కో. 3).

సాపుదారం: దామెరగాలంలో గాలాలు వేలాడగట్టే తాడు (తె. 30).

సాపుదారం: చిక్కానికి రెండువైపులఉండే నూలుతాడు (తె. 27).

సామానుపడవ: సామానులు మోసుకునివెళ్ళే పడవ (కో. 4).

సాయు: రంపం కొనభాగంలోని పిడికి, రంపానికి మధ్యపెట్టిన కొయ్యముక్క (కో. 34).

సాయికట్ట: వల గుర్తుకోసం సాయితాడుకు కట్టే కట్ట (కో. 7).

సాయితాడు: వల చివరిభాగంలో రెండోపక్క కట్టే

తాడు. దీనికి చివర బెండుకడతారు (కో. 7).

సొయిపక్క౦: పడవ కుడిచెయ్యివైపు (కో. 53).

సొయిబులు: మహమ్మదీయ కులస్థులు. వీరు అప్పు డప్పుడు చేపలు పడతారు. వలలు అల్లుతారు. వీళ్ళనే తురకోళ్ళు అంటారు (కో. 19; తె. 15; రా. 19, 26, 28).

సొయిమేకు: 1. పిడి (కో. 37) 2. పడవ నిర్మాణంలోవాడే ఒక మేకు. కిందిభాగం సన్నగా సూది ఆకారంగాను పైభాగం మేకు ఆకారంలోను ఉంటుంది (చూ. చి. 110) (కో. 38).

సొర: చేప వీపునఉండే నల్లనిగీత (కో. 23; రా. 12).

సొరకట్టి: రూ. సొరకట్టు: గొరసజాతి చేప. జానెడు పొడవు, కొద్దివెడల్పు ఉంటుంది. మూతిసన్నం. తోకపొట్టి. పచ్చగాఉంటుంది. 3. మచ్చలుంటాయి. తోకదగ్గర ఒకటి, వెన్నున ఒకటి, మధ్యలో ఒకటి ఉంటాయి, పొలుసు చిన్నది. మాంసం మెత్తన (కో. 45).

సొరకట్టు: రూ. చూ. సొరకట్టి (కో. 49).

సొరపక్కి: పురుగులుతినే తెల్లని పక్కిచేప (తె.40).

సొరమదురు: వెన్నులోనుంచి సొరలు వస్తాయి. వెడల్పు తోక (కో. 36).

సొరమాగ: చూ. మాగ: మాగజాతి చేప. వెన్నుమీద చారలుంటాయి (కో. 7).

సొరమెత్తడి సొరవ: ఒకరకం చేప (కో. 36).

సొరవ: పర్యా. చూ. కాకెదురుకొయ్య: వల నీటిలో మునుగకుండా ఉండేందుకు ఈ కొయ్యబెండ్లు వాడుతారు. తేలికగా తెల్లగాఉంటుంది (రా. 10).

సొరవక్ర: పడవ నిర్మాణంలో పడవకింద ఆధారం కోసం, పడవ అటుఇటు కదలకుండా ఉండేందుకు పెట్టిన కొయ్య (కో. 38).

సొరవాక్రలు: రూ. చూ. సొరవక్ర (కో. 34).

సొరిక: కొడిమెల మధ్యలో నిలువునా చారలాకట్టిన కట్టి (తె. 16).

సొలగం: తూర్పుదిశనుంచి వీచే గాలి (కో. 11).

సొలావ: ఇరగొలలోపడే ఒకరకం చేప (కో. 53).

సొలిపీత: చూ. పీత; రూ. చూ. సొలెపీత (కో. 39, 49, 53).

సొలివానికొండ: కళింగపట్నంలోని జాలరులు చేపల వేటకు వెళ్ళి, తిరిగి ఒడ్డుకుచేరుకోవటానికి పెట్టుకున్న కొండగుర్తు (కో. 50).

సొలీలు: సొలెవారు. (చేనేత పనివారు). వీరుగూడ అప్పుడప్పుడు చేపలు పడతారు (తె. 40).

సొలు: సంవత్సరం (రా. 36).

సొలుచుక్కలు: వరుసగాఉండే చుక్కలు. తూర్పున పొడిచి పడమరదిశగా పయనిస్తాయి (కో. 2, 13; రా. 3).

సొలెపీత: రూ. సొలిపీత; చూ. పీత: గోళ్ళదగ్గర మాత్రం పసుపురంగులోఉండి పైభాగం ఎరుపు రంగులో ఉంటుంది. మొత్తంమీద పీత తెల్లగా ఉంటుంది (కో. 39, 50, 53).

సొళవాక్రలు: రూ. సొరవా క్రలు: పడవ నిర్మాణం సమయంలో అడ్డంగావేసినక్రలు(తరంముక్కలు) (కో. 34).

సొవడ: బ. వ. సొవళ్ళు; రూ. సొవడాయి; పర్యా. తెలుపులి, సొవల; ఉ. సొవడి, సొవాడ, సొవాడి, సొవిడ: బారపొడవున, పొడవుకుతగిన వెడల్పున ఉంటుంది. పళ్ళుంటాయి. సన్నగా ఉంటుంది. ముట్టె పొడవు. ముఖం గుర్రపు తలవలె ఉంటుంది. నలుపు, తెలుపు రంగులలో ఉంటుంది. నోరుపెద్దది. తోకసన్నం. వెన్నుమీద ముల్లు ఉంటుంది. ఆరోగ్యానికి మంచి వస్తువు. జ్వరంవచ్చి తగ్గిన మనిషికి దీన్ని పెడతారు. నీటిలోనే గుడ్లు పెడుతుంది. 3 రోజులు వాటిమీదనే ఉంటుంది. 3 రోజులకు పిల్లలవుతాయి (చూ. చి, 149) (కో. 4, 5, 6, 11, 15, 16, 35, 36, 38, 42, 45. 47, 50-52); జ. రూ. అర—, ఈతరేకి—, ఎల్ల—, కరమటాకోను—, కుక్క—, కోతి—, గాలి—, చిన్న—, జన్మి—, జల్మనీ—, తెల్ల—. తోక—, నడిపి—, నల్ల—, నసిమి—, నులక—, పట్టి—, పళ్ళ—. పెద్ద—, బొంబాయి—, ముక్కిడి—, రెల్ల—, వాతపు—, వాన—, సున్నపు—.

సొవడం: పర్యా. నల్లకంకడం: చేపలు తినేపక్షి. కొంగలన్నింటి లోనికి పెద్దకొంగ (కో. 51).

సొవడాయి: ఉ. సొవిడాయి, సొవిడేయి, సొవిడేయులు, సొవళ్ళు, సొవడి, సొవడా: రూ. చూ. సొవడ (కో. 4, 16, 36, 47, 54).

సొవనార: రూ. సేవనార: తెప్పలతాళ్ళను ఈ నారతో చేస్తారు. తాళ్ళు గట్టిగా ఉంటాయి (కో. 45, 47).

సొవల: శరీరం పొడవుగ, పల్చగ తాచేకువలె ఉంటుంది. తోక దగ్గర సన్నగా ఉంటుంది. తోక రెక్క ఉండదు. ఒకటే వీపురెక్క ఉండి, అది తలనుండి తోకవరకు ఉంటుంది. శరీరంపై పొలుసు లుండక సున్నగా ఉంటుంది. దీని దౌడలు బలమైన

పళ్ళుకలిగి చిన్నచేపలను, రొయ్యలను పట్టటానికి వీలుగా ఉంటుంది. శరీరం వెండిరంగులో ఉంటుంది. కిందిరెక్క ఉన్నట్లయితే వక్షం కింద ఉంటుంది. గాలి తిత్తి ఉంటుంది. సెప్టెంబర్, అక్టోబరు నెలలలో గుడ్లు పెడుతుంది. మూడు నుంచి ఐదు అడుగుల వరకు పెరుగుతుంది. ఉప్పుతో ఎండబెట్టి తింటాని కుపయోగిస్తారు. కళింగపట్నం, విశాఖపట్నం, ఉప్పాడలలో దొరుకుతాయి. కొవ్వలువల, అలివివల, ఇరగాల, పెద్దాలతో పడతారు. జనవరి, ఫిబ్రవరి నెలలలో దొరుకుతాయి. గుప్పిడి పేట (Vizag Dt.) , నెల్లతూరిపాలెంలో దొరుకుతాయి (కో. 38, 50, 55).

సాహెబులు: రూ. చూ. సాయిబులు (తె. 40; రా. 5).

సికలు: వల తేలుటకు ఒకవల గుడ్డలో కట్టి వలకు కట్టే చెక్క (కొయ్య) ముక్కలు (కో. 38).

సికారిని: పెడిగాలంలో చిన్నది (తె. 6).

సికిరం: 1. కొడిమెలకు లోనుంచి చేపలను బయటకు తీసుకోవటానికి ఏర్పరచిన ద్వారం (తె. 16, 17); 2. గూడపైభాగం (తె. 17); 3. ఎదర్నాల, అన్నాల, సన్నాల, దోడాల, అర్నాలల్లో మొట్ట మొదటి చుట్టు (తె. 16, 17).

సిక్రదారం: దూడ అనే చేపలను పట్టే పరికరానికి పుల్లల బిగిస్తూ కట్టిన ధారం (తె. 21).

సిగ్గితం: చూ. సింగితం: రొయ్యలు, సన్నచేపలు పట్టేది. పైన గుండ్రంని గుండుకట్టెకు వలలాగ అల్లి కడతారు. దీన్ని నీటిలో ముంచి ఎత్తుతారు. చేపలు చిక్కుతాయి (రా. 23).

సింగ: బ. సింగలు: ఇంగిలాబెండ వలకు చేపలు లోపల చొచ్చుటకు ఏర్పరచిన తలుపుల వంటివి (కో. 40).

సింగడిరొయ్య: రూ. చూ. సింగిడిరొయ్య (కో. 38).

సింగలకటర్న: చూ. జెల్ల: జెల్లజాతి చేప (తె. 14).

సింగలబుట్ట: పర్యా. చూ. చేపలబుట్ట: చేపలు వేసుకునే బుట్ట. తాటాకుతో అల్లుతారు. చెరువుల దగ్గరనుంచి, ఏటి దగ్గరనుంచి దీనితో చేపలను మోసుకొస్తారు (తె. 6).

సింగలు: ఉ. సింగ, సింగల, సింగలి, సింగులు: 1. మావు ఆసులు. ఇవి మావులో 3 ఉంటాయి. చేపలు ఇందులోనుంచి మావులోనికి వెళ్ళుతాయి (కో. 50); 2. 'గారి' అనే చేపలు పట్టే పరికరాలలో చేపలుదూరే ఆసులు (కో. 42).

సింగి: చూ. ఇంగిలీకం: ఒక అడుగువరకు పొడవు పెరుగుతుంది. రెండేళ్ళ వెడల్పుంటుంది. సన్నగా ఉంటుంది. చిన్నమూతి. సన్ననివల. చిన్నతోక. పొట్టుండదు. ఎరుపు, నలుపు రంగులలో ఉంటుంది. మూతివద్ద రెండు ముళ్ళుంటాయి. కుడుతుంది. తేలు కుట్టినంత బాధకలుగుతుంది (తె. 16, 18).

సింగిడిరొయ్య: ఉ. సింగడిరొయ్య; చూ. రొయ్య. ఎరుపురంగు, ముల్లుంటాయి, చిన్నది. మీసా లుంటాయి (కో. 38, 45).

సింగితం: ఉ. సింగీతం; రూ. సిగ్గితం: 1. చేపలు పట్టే పరికరాలలో ఇదొకటి. దీన్ని పారేనీటికి కర్రల సహాయంతో కట్టి చేపలు పడతారు. ఈ కర్రలు అంటే వెదురు పుల్లలను గుండ్రంగా వంచి దానికి వలను కడతారు. దీని ముఖభాగం తెరచుకు న్నట్లుండి చేపలు ఆ మార్గంనుండి వెళ్ళి తోక భాగంలో చిక్కిపోతాయి. ఈ వలను పెట్టి నీళ్ళమీద కర్రతో కొడతారు. అపుడు చేపలు బెదిరిపోయి ఈ వలలో పడతాయి. చివర ఉన్న తిత్తిలో చిక్కుకొని పోతాయి. 2. చేపలు వేసుకునే చేపలబుట్ట. తాటాకుతో అల్లుతారు. (చూ. చి. 46) (రా. 6, 7, 18, 21, 26, 27, 31).

సింగితంవల: ఇది నూలు దారంతో చిక్కని కన్నులు అల్లుతారు. ఇది కపిల బొక్కెన ఆకారం కలిగి ముందరి భాగం వెడల్పుగను, వెనుకభాగం సన్నగాను ఉంటుంది. వెనుకభాగం సన్నగా తొండంవలె పొడవుగా ఉంటుంది. ఆ తొండానికి తిత్తి కడతారు. దీనితో ఒకగజం, రెండు గజాలనీటిలో ఒకమనిషి చేపలు పట్టవచ్చు. నీటిలో చేపల ఉనికి తెల్సుకొని ఈ వలను నీటిలో దూర్చి చేప అందులో పడేటట్లు చేసి పైకెత్తుతారు. చేప బట్ట తిత్తి చేదుతారు. బట్ట తిత్తిలో చేరిన చేప బయటకు పోకుండా వలను నీటిలో ముంచినపుడు తోకను కాలితో తొక్కి పెడతారు. పెద్ద చేపలను గూడా దీనితో పడతారు (రా. 26).

సింగిరి: మార్కెట్టులో చేపలుంచేకునే వెదురుబుట్ట (తె. 37).

సింగులు: రూ. చూ. సింగలు (కో. 42).

సిచ్చుళి: బ. సిచ్చుళ్ళు: మూరెడు పొడవుంటుంది. రంగు తెలుపు. పొలుసుంటుంది, రుచిగా ఉండేచేప. మెత్తగా ఉంటుంది. బుర్ర గట్టిగా ఉంటుంది. తోక పొడుగు. పొట్టిమూతి (కో. 39, 45).

సిడదాయె: పర్యా. సింకి, సింపురు: వల చిరిగినభాగం (కో. 33).

సిండాద తాబేలు: శరీరంపై బొచ్చె నల్లగా ఉండి

తెల్లటి మచ్చలు (కో. 15).

సింధిచెక్క: రూ. సింధుచెక్క, సిందుచెక్క: 1. దబ్బిడిచెక్క కిందిచేకుకొయ్య (కో. 24). 2. రహదారి పడవలో పైవైపు మొదటిచేకు చెక్క (కో. 23). 3. పడవ ముందు భాగంనుంచి వెనుకభాగందాకా ఉన్నచెక్క (కో. 34, 37).

సింధుకిందచెక్క: నాలపక్కభాగంలో పైన బిగించిన దానికి కింద ఉండేచెక్క (కో. 26, 35).

సింధుగుచెక్క: ఈ చెక్కను నలగగొట్టి నీటితో కాచితే రంగువస్తుంది. ఈ రంగులో వలను ముంచుతారు (కో. 49)

సింధుగుచేకి: పర్యా. చూ. చిందిరిపిచేకి; చూ. చేకి: చేకిజాతి చేప. వెన్నుపై ముళ్ళుంటాయి. 4 గజాల పొడవుంటుంది. తెలుపురంగు. వీపు మాత్రం ఎరుపురంగులో ఉంటుంది. తోక రెక్కలూ, తోకమీద రెండు ముళ్ళుంటాయి. నెత్తిపైన రెండు ముక్కలుంటాయి రుచిగల చేప (కో. 49; రా. 9).

సింధుచెక్క: రూ. చూ. సింధిచెక్క: 1. నావకు పక్కన బిగించే చేకుచెక్క (కో. 26). 2. నావ మొదటిచెక్క (కో. 31, 34, 37, 38).

సింధులు: నావ అంచుకోసం కట్టిన చెక్కలలో వెలుపలచెక్క. నడచిపోయే వెడల్పుంటుంది (కో. 22, 38).

సిమెంటురాళ్ళు: ఉ. సిమ్మిటిరాయి, సిమ్మటిరాయి: వల బరువుకోసం అడుగున కట్టేది. సిమెంటుతో చేసింది. గుండ్రంగా ఉంటుంది. దీని మధ్యతాడు దూర్చేందుకు రంధ్రముంటుంది (చూ. చి. 25) (కో. 16, 38).

సింబు: పడవ రెండు చెక్కల కలిపేమేకు (తె. 41).

సింబోతుచేకి: చూ. చేకి: చేకిజాతి చేప (కో. 38).

సిరకట్టొల: కట్టొల జాతివల. కల్లిరొలకంటె చిన్న కళ్ళుంటాయి. కన్ను $\frac{1}{2}$ అంగుళం పరిమాణంలో ఉంటుంది. దీనిలో కలవ చేపలు పడతాయి.

సిరకోల: కచ్చువలకు చివర కట్టినపుల్ల (తె. 23).

సిరక్కొగొల: దీనిని ముగ్గురు మనుష్యులు లాగుతూ వెళతారు. 60 బారల పొడవుంటుంది. చింతాకొల కంటె కొంచెం పెద్ద కవళ్ళు పడతాయి. ఈ వల 50 నెంబరు నూలుతో అల్లుతారు. చుట్టుతాడు 6 నెంబరు నూలుతో పేలుతారు. ఎద్దాడు, వోగోరు తాళ్ళు కొబ్బరి నులకతో తయారుచేస్తారు. వల ముంచటానికి అడుగున రాళ్ళు, తేల్చటానికి పైన టిల్లకట్లు కత్తిమందుకట్లు కడతారు. దీనికి 600 కన్నులుంటాయి. కన్ను పరిమాణం చేతి బొటన వేలు పట్టేటంత ఉంటుంది (కో. 46).

సిరగవల: రూ. సిరగొవల; పర్యా. చూ. చిక్కనొల: కొంటొల జాతివల. పొడవు 20 బారలనుంచి 20 బారలదాకా ఉంటుంది. 50, 60 నెంబరు నూలు దారాలు దీన్ని తయారుచేయటానికి వాడుతారు. కన్నుపరిమాణం ఒక వేలునుంచి 3 వేళ్ళ పట్టేటంతవరకు ఉంటుంది. చుట్టుతాడు 6 నెంబరు నూలు నాల్గుభోగులు పురిబెట్టి పేనుతారు. ఎద్దాడు కొబ్బరి నులకతో తయారుచేస్తారు. వల మునగటానికి కింద రాళ్ళు, పైన టిల్లకట్లు 'కత్తిమందుకట్లు' కడతారు. వరుసకు 30 కళ్ళు, 30 వరుసలుంటాయి. ఇందులో సేసిపరిగ, చిన్నమట్టపిల్ల, చిన్నజెల్ల, బులకొక్కు మొదలైన చేపలు పడతాయి (కో. 29, 34, 40, 42, 45–47, 53, 54).

సిరగైదుపోగులవల: కొంటొల జాతివల. 40 నెంబరు దారంతో అల్లుతారు (కో. 38).

సిరిగొవల: రూ. చూ. సిరగవల (కో. 34, 53).

సిరగవలకలవ: సిరగొలలోపడే చేపలు. ముళ్ళు ఎక్కువ. ఇది నీలం తెలుపు రంగుల కలయికలో ఉంటుంది. మూతి సన్నం. తోక రెండు చీలికలుగా ఉంటుంది. పొల్సుంటుంది (కో. 45, 54).

సిరగవలకవ్వళ్ళు: 'సిరగొల'లోపడే కవ్వళ్ళజాతి చేపలు. సుమారు వేలు పొడవుంటాయి (కో. 50).

సిరపతాబేలు: ఉ. సిరపతాంబేలు; చూ. తాబేలు: ఇదొకరకం తాబేలు (తె. 41).

సిరవర: గుండ్రంగా ఉంటుంది. తోక చిన్నదిగా ఉంటుంది. దానిచుట్టు ముళ్ళుంటుంది. పొలుసుండదు. ఒక అంగుళం పొడవు. మాంసంలో ముల్లు ఎక్కువగాఉంటుంది. చిన్నతోక. తెలుపురంగులోఉంటుంది (తె. 23).

సిరస్త్రాతాబేలు: చిన్నది. అరచేతివెడల్పుంటుంది. దీని 'చేదుకట్టు' మందులలో ఉపయోగిస్తారు (కో. 42).

సిరి: పర్యా. చూ. నీటికుక్క: చేపలనుతినే జంతువు. ఊరకుక్కలాగే ఉంటుంది. పొట్టిగా, నల్లగా, నడుం సన్నగా తోకపొడవుగా ఉంటుంది. మూతి నత్త మూతి. ముఖంమీద ఎర్రటిమచ్చఉంటుంది. కోరలు పొడవుగా, గోళ్ళు నల్లగా, పెద్దగా ఉంటాయి. శరీరమంతా బొచ్చుఉంటుంది. కొన్ని తెల్లగా, కొన్ని లేత ఎరుపు బొచ్చుకలిగి ఉంటాయి. మనుషుల అలికిడి వినబడితే మూతి బయటకుపెట్టి నీటిలో

దాగిఉంటుంది. బయట రాళ్ళసందుల్లో, పగుళ్ళ మధ్యలోకూడా దాగిఉంటుంది. దీని చర్మంతీసి అమ్ముతారు. దీని బొచ్చు, సాంబ్రాణి, ఆకులుకలిపి జబ్బుచేసిన పశువులకు పొగవేస్తారు (కో. 20; రా. 33).

సిరికుక్క: కుక్కవలెనే ఉండి, కుక్కకంటే ఎత్తు తక్కువగాఉంటుంది. తోక పొడవుగా, పళ్ళు పొడవుగాఉంటాయి. తోక చక్కగాఉంటుంది. గోళ్ళు నల్లగా పెద్దగా ఉంటాయి. చేపలను తింటాయి (రా. 33).

సిరిగార: పర్యా. చూ. సిన్నికార; చూ. కార: కార జాతి చేప. మూతి సన్నగా, పొడవుగా ఉంటుంది. ముళ్ళుంటాయి (కో. 46, 50).

సిరిచేవ: ఇది 'బేడిస'జాతిలోని తెగ. ఎరుపురంగు (కో. 21).

సిరిమిని: పర్యా. చూ. నెత్తళ్ళు. పెద్దచేపలు బెత్తెడు (ఆరు అంగుళాల) పొడవు ఉంటాయి. చిన్నవి రెండు లేదా మూడు అంగుళాల పొడవుంటాయి. వెన్నుమీద, గూబవద్ద రెండుపక్కల రెండు రెక్కలుంటాయి. తోకరెక్క ఉంటుంది. తెలుపురంగు చేప. చనిపోయినతర్వాత తల ఎరుపురంగుగా మారుతుంది. శీతాకాలంలో ఎక్కువగా దొరుకుతాయి. తెల్ల పొలుసుంటుంది. వథ్యానికి వాడుతారు. ఈ చేప మాంసం బాలింతలకు పాలుపడటానికి వాడుతారు (కో 54).

సిరిసినచెక్క: దీన్ని నలగగొట్టి కాచి వలకు తొగరు పెడతారు.

సిరిసిందకఱ్ఱ: పడవ నిర్మాణానికివాడే కొయ్య (కో. 7).

సిరిసెమికఱ్ఱ: పడవనిర్మాణానికి ఉపయోగించే తేలిక పాటిచెక్క. నలుపురంగు. గట్టిగాఉంటుంది (కో.47).

సిర్రిపువ్వు: తుంగజాతిమొక్క. నీటిలో దట్టంగా పెరుగుతుంది (తె. 40).

సిలిత: ఇదిగుచ్చుకుంటే విపరీతమైన బాధ (కో. 50).

సిలితి: రూ. చూ. సిల్తి (కో. 45).

సిలుకుపూసలవల: పర్యా. చూ. కచ్చుడోల: సుమారు డెబ్బది బారల పొడవు, గజం వెడల్పుగల్గి దీర్ఘచతురస్రాకారంగా ఉంటుంది. వెడల్పులో 16 కళ్ళుంటాయి. 16 కళ్ళకు ఒకపూస, 25 కళ్ళకు ఒక కార్కు కడతారు. ఒక్కొక్క కన్ను రెండేళ్ళ నుంచి ఎనిమిదేళ్ళ పట్టేటంత పరిమాణం కలిగి ఉంటుంది. వలపై భాగంలో బెండ్లు కడతారు, నైలాన్ దారంతోనూ, సిల్కుదారంతోనూ అల్లుతారు. పక్కలలో వల నీటిమీద తేలేందుగ్గాను 'ఫ్లోట్స్' పెడతారు. ఈ వలలలో సాధారణంగా జిల్లేడు బెండ్లు కడతారు. వలలు ఒకటోనెంబరు, రెండో నెంబరు దారంతో అల్లుతారు. రెండు మూడేళ్ళ సైజు కళ్ళు గల వలలో పుల్లర్జ, పూరం, మొయ్య చేపలు పడతాయి. నాలుగేళ్ళసైజు కళ్ళుగల వలలో చిత్తర, గంటె, వాలగచేపలు పడతాయి. ఐదేళ్ళ సైజుకళ్ళుగల వలలో తెల్లచేపలు, ఆరేళ్ళదానిలో బొచ్చె, మాను, వాలగ చేపలూ పడతాయి. ఇవి కాక తేడవ, పాపెర, తెల్లపక్క, ఒల్లెంక, మట్టె చేపలు పడతాయి. కలచిన్నసెరుగు, గుడ్డిసెరుగు, ఒంటిపోగుసెరుగు, కాకిరెక్కలసెరుగు, బొంటెల సెరుగు మొదలైన వలలను కచ్చులొలలు అంటారు (తె. 40).

సిల్లాయి: ఉ. సిల్లాయ్: పడవ నిర్మాణ సమయంలో పడవ కదలకుండా నేలమీద పాతిన మేకులు (కో. 47).

సిల్తి: రూ. సిలితి; పర్యా. చూ. సేవర్రి: రాతిచేప, సేవర్రిజాతిచేప. పొందురంగు, చిన్న నలుపురంగు కలిసి ఉంటుంది. వెన్నుపై బొరియలవలె మొప్పలుంటాయి. కళ్ళు గుండ్రంగా కుంకుడు కాయలంత ఉంటాయి (కో. 39, 45).

సిల్తిజెల్ల: ఉ. చిత్తజెల్ల: పొందురంగు, నలుపురంగు కలిసి ఉంటుంది. తోక సన్నగానూ, మూతిసన్నగానూ, నడుంలావుగానూ ఉంటాయి. జెల్లజాతిచేప (కో. 45).

సిల్కురంగు: 'పాలిగెతట్ట' అనే చేప వీపుమీద ఉండే రంగు. ఈ రంగు నెమలి కంఠం రంగు, ఎరుపు, పసుపురంగులు కలసి ఉంటుంది (రా. 35).

సిల్కొల: (సిల్కు+వల) రూ. సిలుకువల; పర్యా. రంగంరెట్, నైలానొల: వల వందబారల దాకా పొడవుంటుంది. కన్ను రెండు నుంచి ఎనిమిదంగుళాలదాకా వెడల్పుంటుంది. వరుసకు 80 కళ్ళుంటాయి. ఈవల ముఖ్యంగా సిల్కుదారంతో వేస్తారు. అడుగు వల భూమిని ఆనుకుని ఉంటుంది. పూస ఉండదు. నాలుగు బారలకొక తణుకు కట్ట కడతారు. కండెవల ఆకారంలో ఉంటుంది. వల తేలటానికి పైన బెండ్లు కడతారు. కాలితాడు పంబదూది 3 పేటల దారంతో వేస్తారు. గట్టున ఒక గూటం పాతి వల తాళ్ళు దానికి కట్టి వల నీటిమధ్యలో వేస్తారు. నైలాన్ దారమైనప్పటికి దీన్ని ఆరవెయ్యాలి.

చేతాడుకు ఒక గడకట్టి ఆరవేస్తారు. ఈ వలలో మోసు, వాలగ, బొచ్చె, అర్జు, పండుగప్ప, పులస, మూస, రాజెల్ల, సుత్తిరాయి మొదలైన జాతిచేపలు పడతాయి (కో. 9, 16, 18, 20, 22; తె. 1, 32, 41; రా. 35, 36).

సిల్కొలపన్ను: (సిల్కు + వల + పన్ను) సిల్కువలకుగాను చెల్లించే పన్ను. సంవత్సరానికి రూ. 30 లు ఉంటుంది (రా. 35).

సివకట్టె: ఒక జాతికట్టె. తెప్పమీద వెళ్ళేటప్పుడు చెరువులలో సివకట్టె అనే వెదురుగడతో తెప్పను తోసుకుంటూ వెళతారు (రా. 21).

సివతాడు: రూ. సివ్వతాడు: సువ్వగాలానికి కట్టేనూలు తాడు. గాలాపుతాడు (కో. 50).

సివపొడుగుతాడు: చూ. గాలంతాడు (రా. 16).

సివాల ఎండ్రకాయ: ఉ. సివాల్ఎండ్రకాయ, సివాలెంట్రకాయ; రూ. సీమూల ఎండ్రకాయ; పర్యా. జాలాపీత, జాలాప, శివాంపీత; చూ. ఎండ్రకాయ: పైభాగంలో ఒక పెంకు, కిందిభాగంలో ఒకపెంకు ఉంటుంది. పైభాగం చాలా గట్టిగాను, పక్కభాగం గరుకుగాను ఉంటుంది. ముందు భాగంలో రెండువైపులా రెండు గట్టి ముళ్ళు లాంటి కొమ్ములు, వెనుకభాగంలో మూడు ముక్కలు ఉంటాయి. 10 లేక 12 కాళ్ళను, 5 గోళ్ళను, చాలా సున్నితమైన రంపపు పళ్ళవంటి పళ్ళనుకల్గి సముద్రంలో ఉంటుంది. తింటారు (కో. 15).

సివ్వ: గాలంకట్టే కర్ర. సాధారణంగా వెదురు చువ్వనే గాలం సివ్వగా ఉపయోగిస్తారు (కో. 50).

సివ్వతాడు: రూ. చూ. సివతాడు (కో. 50).

సివిడాలు: పర్యా. చూ, బెండిగాళ్ళు: సుమారు 4 అంగుళాల వెడల్పు ఉండే ఈ చేప కారజాతి చేప. తెల్లగా, గుండ్రంగా ఉంటుంది. పళ్ళుంటాయి. గూబలు, బొడ్డుదగ్గర ముల్లు కలిగి ఉంటుంది. దీనికి సొంగె ఎక్కువ. పొలుసుండదు. ఒళవ ఉంటుంది. మూడు రెక్కలుంటాయి. తోక సన్నగా, పొట్టిగా ఉంటుంది. వెండి, గురివింద రంగులలో ఉండి, వీపురెక్కచివరి అంచులు నల్లగాఉంటాయి(కో.54).

సింహాద్రి అప్పన: జాలరులు కొలిచే ఒకదేవుడు. సింహాచలం అప్పలస్వామికి ప్రతి కొత్తమాసకు జాతర చేస్తారు (కో. 45).

సింహాల ఎండ్రకాయ: దీని పుర్రెమీద మచ్చలుంటాయి. గిట్టలుంటాయి. చాలాపెద్దది. సముద్రంలో ఉంటుంది (కో. 12, 14).

సింహాసనం: రూ. సివాసనం: పెళ్ళిలోజున దంపతులను పీటలమీద కూర్చోబెట్టి కులంవారు ఇంటికొక తాంబూలం ఇవ్వటం (రా. 21, 27).

సీగడా(లు): పర్యా. చూ. జెల్ల(లు): నాలుగైదంగుళాల పొడవు, పెద్దమీసాలు, కత్తెరతోకతో (వెడల్పయిన తోక) సన్నగా ఉండే సముద్రపుచేప. పొలుసుండదు. వెన్నుమీద ఒకటి, పక్కలకు రెండు ముళ్ళుంటాయి. ముళ్ళుమాత్రం రంపంలాగుంటాయి. ఎరుపు, నలుపు, తెలుపు, పసుపు, నీలి రంగులలో ఉంటాయి. చిన్నవైతే ఎర్రరంగులో ఉంటాయి, పొట్టిమూతి. బురదపన్ను దీని అహారం. 20 గ్రాములవరకు బరువుంటుంది. బంకగా ఉండి, పట్టుకుంటే జారిపోతుంది. సముద్రంలో దాదాపు 70 బారలలోతులో సంచరిస్తుంటాయి. ఈ చేప గుడ్లుపెడుతుంది. నీటి అడుగున ఉన్న రాళ్ళదెజ్జల్లోనూ, ఇసుకలోను గుడ్లుపెడుతుంది. మగచేప విడిచిన జననద్రవం తగిలిన వారానికి గుడ్లు పిల్లలవుతాయి. బాలింతలు ఈ చేప మాంసం తింటే పాలుపడతాయి (కో. 54).

సీటాకు లేసిందే ఉరుకు: ఒక సామెత. అనుకున్న వెంటనే పని పూర్తికావాలనే భావన (తె. 20).

సీతువ: పర్యా. చూ. సుర్క: చేపలుతినే పక్షులలో ఇదొకటి. దీని ముక్కు ఎర్రగా, కాళ్ళు సన్నగా ఉంటాయి. ఎప్పుడూ 'ఉత్తుత్తి వుత్తుత్తి' అని అరుస్తూఉంటుంది. పెద్దపెద్ద జంతువులను, కుందేళ్ళనూ కన్నులుపొడిచి అవి గుడ్డిగా తచ్చాడుతుంటే వాటిని పొడిచి పొడిచి వాటి మాంసం తింటుంది (కో. 19; తె. 14).

సీద: రూ. సీదా, సీదర, సేద: పర్యా. ఎల్లవ: తెలుపు రంగులో వెడల్పుగా ఉండే చేప. మూతి చిన్నది. తోక పెద్దది. పొడవుగా ఉంటుంది. వెన్నుమీద ఒక ముల్లుంటుంది (కో. 6, 7, 16, 47). జ.రూ: బంక సీద (కో. 11, 47).

సీదర: రూ. చూ. సీద (కో. 7).

సీని: మావు, ఉప్పర సందవా మొ॥ వాటిపై జాలరులు వేసుకునే గుర్తు 'సీని' (కో. 27).

సీఫాజోర: చూ. సొర: సొరజాతిచేప. రెండు నామాలుంటాయి. మాంసం గట్టి, శరీరం గట్టి. 5 రెక్కలుంటాయి. పొల్సుండదు (కో. 45).

సీరచాప: పర్యా. చూ. తెరచాప: పడవ గాలికి కష్టం లేకుండా పోవటానికి తెరచాపలు వాడుతారు. దీనికి నేతగుడ్డ, బెస్నీగుడ్డ వాడుతారు. తెప్పమధ్య ఒక

కర్రకట్టి ఆ కర్రకు తెరచాపకట్టి చివరన ఒకచోట పైన ఒకచోట కడతారు (కో. 22).

సీరపజెల్ల: ఉ. సిరపజెల్ల: పచ్చగ ఉంటుంది. ఒక మూర పొడవుంటుంది. తోక చిన్నది. ఆరు ముళ్ళుంటాయి. ఇవి గట్టివి. వీటినే కొమ్ములంటారు. మూతి పొట్టి. శరీరం మాంసం గట్టి (కో. 34, 39, 45; తె. 41; రా. 7).

సీరబాల: గుండ్రంగా ఉంటుంది. సన్నగా, రంధ్రాలు కలిగి, పల్చని చర్మంతో తెలుపు రంగులో ఉంటుంది. ఈకలు పైన, కింద దువ్వెనపళ్ళవలె ఉంటాయి. అంగుళంన్నర వెడల్పు, అంగుళంన్నర పొడవు ఉంటుంది. పొట్టుండదు (తె. 13).

సీరంపూడిరేవు: చేపలు లభించే ప్రదేశం (కో. 9).

సీరసింపు: సీరసింపులు: నాల్గు అంగుళాల పొడవు, మూడు అంగుళాల వెడల్పుఉండి తెలుపురంగులో ఉంటుంది. పొట్టుండదు. మూతి వెడల్పుగాను, తోక చింపిరిగానూ ఉంటుంది. వెన్నున ఎత్తుగా ముల్లుంటుంది (తె. 16).

సీరికుక్క: చేపలను వేటాడి తినే జంతువులలో ఒకటి. తెల్లగా, కొంచెం మసకరంగులో ఉంటుంది. గండు పిల్లి పరిమాణంలో ఉంటుంది (తెల్లాలు అనే ఒక పెద్దరకం చేపలను పట్టుకుని తింటుంది. నీళ్ళలో చాలా లోతుకు పోగలుగుతుంది. ఆకారం పొట్టి కుక్కవలె ఉంటుంది. కాళ్ళు, తోక చిన్నవి. దీని మూతి తేడి (ఒకరకం చేప) మూతిలాగ ఉంటుంది. మొసళ్ళుకూడ దీనికి భయపడతాయి. మొసలిపీకను, సైతం కొరికి చంపగలదు. శరీరంమీద ఎర్రగా, పొట్టకింద తెల్లగానూ, బాదంరంగులోనూ ఉంటుంది (తె. 2). తోక నల్లగ, వెడల్పుగా ఉంటుంది. చిన్న చెవులు, పెద్దగోళ్ళు కలిగివుంటుంది. అది 'కిర్' అని అరచి తన జాతి జంతువులను పిలుస్తుంది. పదిదాకా చుట్టూ చేరుతాయి (తె. 1).

సీర్ణపురి: పర్యా. చూ. ఊసులి: పడవ చెక్కలను బిగించేటప్పుడు చెక్కలు కదలిపోకుండా కొట్టే ఇనుపపరికరం. చివరిభాగం ఉలిలాగ వెడల్పుగా ఉంటుంది (తె. 41).

సీర్ణం: పర్యా. చూ. ఊసులి: 1. చిన్న బెజ్జాలలో తాడును చొప్పించే ఇనుపపరికరం (కో. 34, 37). 2. పడవ చెక్కల్ని బిగించేటప్పుడు చెక్కలు కదలిపోకుండా కొట్టే ఇనుపపరికరం. చివరిభాగం ఉలిలాగ వెడల్పుగా ఉంటుంది (కో. 47).

సీర్ణుధం: పర్యా. చూ. ఊసులి: పడవ చెక్కల్ని బిగించేటప్పుడు చెక్కలు కదలిపోకుండా కొట్టే ఇనుప పరికరం. చివరిభాగం ఉలిలాగ వెడల్పుగాఉంటుంది. (కో. 47).

సీర్లజెల్ల: చూ. జెల్ల; ఉ. చీర్లజెల్ల: జెల్లజాతి చేప. చెంపలకు ముళ్ళుంటాయి. వెన్నుకుగూడా ముళ్ళుంటాయి (తె. 14).

సీలాబోతి: ఉ. సీలాబోతు, సీలావోతి: ఇరగొలలో పడే చేపలు. దాదాపు 3 గజాలవరకు పొడవు పెరుగుతుంది. సన్నగా ఉంటుంది. చిన్న నోరు. ఎరుపు-నలుపు; తెలుపు-నలుపు కలిసిన రంగుల్లోనూ ఉంటాయి. వెన్నుమాత్రం నల్లగా ఉంటుంది (కో. 4, 45, 46, 53).

సీలి: ఎర్రగా ఉంటుంది (కో. 39).

సీలివాయి: పొడుగుచేప. నల్లగా ఉంటుంది. మూతి సన్నం (కో. 12).

సీలెండిగాలం: ఒక కర్రకు పొడుగాటి తాడుకట్టి, ఆ తాడుకు మధ్యగా నాలుగు గాలాలు గుచ్చుతారు. ఈ గాలాన్నే సీలెండిగాలం అంటారు (కో. 43).

సీలుచేయు: చేపలుంచిన డబ్బాకు సీలుచేయటం (తె. 23).

సీసపుకదురు: నూలు వురిపెట్టే కదురు. సీసంతో చేస్తారు (కో. 45).

సీసపుబిళ్ల: కదురు అడుగున ఉండే బిళ్ళ. ఈ బిళ్ళను సీసంతో చేస్తారు (కో. 16).

సీసం: సీసం గాలాలలో వాడుతారు. గాలాన్ని, దారాన్ని కలిపి కట్టినపుడు చేప దారాన్ని కొరకకుండా ఉండేందుకు అచట కడతారు (తె. 7; రా. 16).

సీసంపూస: బ. సీసంపూసలు: సీసంతో చేసిన పూసలు, వలను ముంచటానికి వాడుతారు (తె. 6, 30).

సీసంరాయి: కదురుకు అడుగున ఉన్నబిళ్ళ, సీసం రాయితో చేస్తారు (తె. 34).

సీసాంబుడిద: సిరిసినచెక్క నల్లగొట్టే పరికరం. సిరిసిన చెక్కను నల్లగొట్టి కాచి వలకు రంగు పెడతారు (కో. 54).

సుకముల్లు: వంకరగా తిరిగిన గాలంముల్లు. ఇక్కడే ఎరను గుచ్చుతారు (కో. 31).

సుక్రక: పర్యా. కల్లేడి, సీతవ: చేపలు తినే పక్షులలో ఇదొకటి. ముక్కు ఎర్రగా కాళ్ళు సన్నగా ఉంటాయి. ఎపుడూ 'వుత్తుత్తి-వుత్తుత్తి' అని అరుస్తూ ఉంటుంది. పెద్ద పెద్ద జంతువులను, కుందేళ్ళను కన్నులుపొడిచి గుడ్డిగా అవి తచ్చాడు

తుంటే వాటిని పొడిచి వాటి మాంసం తింటుంది (కో. 19).

సుక్రవు: నూలుకర్రబిళ్ళ (కో. 50).

సుక్కు: తిరి లోపలితడిక (కో. 15).

సుక్కుగర్రి: తిరిమూతి (కో. 15).

సుగ్గలతు బొంతు: చూ. బొంతు; బొంతుజాతి చేప. సుమారు 7 అడుగుల వరకు పొడవుపెరిగే యీ చేప 300 పౌనులు తూగుతుంది. ఈ చేప సముద్రంలో దొరుకుతుంది. ఇది మాంసాహారి. పీతలు, రంగుచేపలు, రొయ్యలు దీని ఆహారం. తోకరెక్క విసనకర్రలాగా ఉంటుంది. వీపురెక్కలు రెండు ఏకంగాఉండి, ముందు రెక్కభాగంమాత్రం బలమైన ముళ్ళుకలిగిఉంటుంది. ఈ చేపలు అనేక రంగులలో ఉంటాయి. చాలాకాలం బతుకుతాయి. మంచి రుచిగలచేప. చిన్నచిన్న చేపలను ఎరలుగా గాలానికిగుచ్చి వీటిని పడతారు. పీతలు తినేందుకు వచ్చి పీతలవలలో చిక్కుకుంటాయి (చూ.చి. 131) (కో. 45).

సుంకము: పర్యా. చూ. బొంగుచేప: ఇది వెడల్పుగాను, కొద్దిగాను ఉంటుంది. వెన్నుమధ్య పూసలు పూసలుగ ఉంటుంది. అందువల్ల దీనినే బొంగుచేప అని పిలుస్తారు (కో. 15).

సుంకర్లు: చేపలుపట్టే ఒక జాతివారు (తె. 41).

సుక్కాణి: తెప్ప దిశమార్చే చుక్కాని (కో. 39).

సుంకాణితగు: చుక్కానికిఉండే బెజ్జం (కో. 39).

సుంకాని: రూ. చూ. సుక్కాణి (కో. 45).

సుంకానిబావ్: చుక్కానికి అమర్చిన కర్ర. దీనిని పట్టితిప్పితే చుక్కాని తిరుగుతుంది (కో. 38).

సుంకాలమ్మ: కందుకూరు గ్రామదేవత. ఈమెకు జాతరచేయరు. కాని టెంకాయలు కొడతారు (రా. 29).

సుంకుతోక బోరువాయి: ఒకరకం చేప (కో. 47).

సుంకాం: రూ. చూ. చుక్కాని (కో. 54).

సుంచు: దొబ్బుడౌల మధ్యభాగం (కో. 35).

సుటిదాడు: పర్యా. చూ. పూసతాడు: వల అడుగు భాగాన పూసలలోనుంచీ, కన్నులలోనుంచీ గుచ్చబడి వలచుట్టూఉండే తాడు. 10 లేక 20 నెంబరు నూలు 30 నుంచి 40 దాకా పోగులువేసి పురిబెట్టి ఈ తాడు తయారుచేస్తారు. ఈ తాడు దాదాపు అన్ని వలలలో ఉంటుంది. ముఖ్యంగా ఇది విసురొలలో కింద పూసలుకట్టిన నూలుతాడు (కో. 13).

సుడిగుండాలు: చుక్కాని తిప్పినపుడు నీళ్ళ సుడులు తిరగటం (కో. 34).

సుతిలి: 1. గూడకు పైభాగానవేసిన ముడి 2. చేపలు నిలువ ఉంచుకునేబుట్ట (తె. 6, 17, 39).

సుతిలికట్ట: చేపల మూతికట్టు (తె. 6).

సుతిలితాడు: 1. చిక్కం పైభాగాన జారు ముడివేయటానికి చుట్టూ కట్టినతాడు (తె. 33) 2. చేపలబుట్ట మూతికి కట్టినతాడు (తె. 33, 35).

సుత్తి: రూ. సుత్తు: 1. మేకులు మొ॥ దిగగొట్టటానికుపయోగించే పనిముట్టు (కో. 1, 38) 2. సుత్తెలో కింది ఇనుపభాగం (కో. 22).

సుత్తిలి: రూ. సుత్తెలి: పట్టినచేపలు కొంతవరకు ప్రాణం ఉంచటానికి ఉపయోగించే సాధనం (తె. 2, 3, 5).

సుత్తు: రూ. చూ. సుత్తి (కో. 50, 53).

సుత్తుబల్ల: వలకు కావలసిన నూలునుచుట్టుకునే కొయ్యపలక (కో. 45).

సుత్తెలి: రూ. చూ. సుత్తిలి (తె. 2).

సుదనకార: ఉ. సుదనగార: రూ. చూ. సుదుంగార (కో. 46).

సుదిమికార: రూ. చూ. సుదుంగార (కో. 44).

సుదివి: రూ. చూ. చిదుం:

సుదుం: రూ. చూ. చిదుం (కో. 39).

సుదుంగార: రూ. సుదనకార, సుదిమికార; పర్యా. కొమ్మకార, జిర్రుగార; చూ. కార: కారజాతిచేప. గుండ్రంగా పొడవుగాఉండి తెలుపురంగు శరీరం మీద నల్లటిమచ్చలుకలిగి ఉంటుంది. మూడురెక్కలుంటాయి. గూబలు, పళ్ళు ఉంటాయి. వెన్నుమీద ఒక ముల్లు ఉంటుంది. సాగదీస్తే దీనిమూతి పొడవుగా ఉంటుంది (కో. 39, 45, 54) కొన్ని చేపలు తెల్లగా చిన్నమూతికలిగి బెత్తెడు పొడవుంటాయి. తోక పొట్టిగాఉంటుంది (కో. 45).

సుద్దరాళ్ళు: చేపల ఆహారం (రా. 35).

సునగ: అలంకారంకోసం పడవలో అణేం మానుకి పైన చెక్కిన చెక్కడం (కో. 34).

సున్నపుజెల్ల: పర్యా. చూ. నారజెల్ల: ఒకరకం జెల్ల జాతి చేప. ఏడెనిమిదంగుళాల పొడవుండి, మూతికి రెండుముళ్ళు, చెంపలకు రెండుముళ్ళు కలిగి ఉంటుంది. ముళ్ళుమాత్రం రంపంలాగుంటాయి. వెన్నున ఒకముల్లుంటుంది. పొలుసుండదు. మూతి కొంచెం పొడవు. సన్నగా ఉంటుంది. మీసాలుంటాయి. మట్టతోక. తెలుపు, నలుపురంగుల్లో ఉంటాయి. రెక్కలుంటాయి. తలవెనుక రెండు

తోకకు ఒకరెక్క, వెన్నుపై ఒకరెక్క ఉంటుంది. సామాన్యంగా పైభాగం నలుపు, కిందిభాగం తెలుపుగా ఉంటుంది. సన్నని గీతలు పక్కలనుంచి పొట్టభాగంవరకు ఉంటాయి (కో. 51).

సున్నపుసావడ: ఉ. సున్నపుసావాడి, సున్నపుసావళ్ళు, సున్నపుసావాడ; చూ. సావడ: సావడ జాతి చేప. సూదిమూతి, కోరపళ్ళు, కొద్ది పొడుగు తోక, వెన్నుపై ముళ్ళపురి ఉంటుంది. తెలుపురంగు ముట్టుకుంటే అంటుకుంటుంది (కో. 39, 45, 46, 50, 54).

సుంద: మూడుమూలలు = 1 సుంద (కో. 24).

సుబ్బకుణ: ఒక అడుగుపొడవు పెరుగుతుంది. మూతి పొట్టి. తోక చిన్నది. గుండ్రంగా ఉంటుంది. తోక మీద నల్లని చుక్కలుంటాయి. దాదాపు పావుకిలో బరువుంటుంది (తె. 23).

సుబ్బన్నగాడు: ఉ. సుబ్బన్నాడు; పర్యా. కుంట ముక్కు: పాపెరచేపవలె ఉంటుంది. ఆరేడు అంగుళాలు పొడవు పెరుగుతుంది. శరీరం పసుపు-నలుపు కలసినరంగులో ఉంటుంది. వెన్నున, పొట్టన ముళ్ళుంటాయి. పొట్టలేదు (తె. 6, 8, 13).

సుబ్బరకేళి: పడవమధ్యభాగం. ఏరువాపైన లోపలివైపు ఒంగులపైన ఉండేకర్ర (కో. 34).

సుబ్బాలు: జానెడుపైగా పొడవుంటుంది. మూతిపొడవుగనే ఉంటుంది. ఒక అంగుళం ఎత్తుంటుంది. ఒక అంగుళం వెడల్పుంటుంది. తెలుపు, ఎరుపు రంగులలో ఉంటుంది. పొట్టుండదు (తె. 16).

సుబ్బారాయుడు: వేంపల్లిలో (పులివెందుల తాలుకా) ఈయన శిలలున్నాయి. నాగులచవితికి పాలు, పిండి నైవేద్యంగా పెడతారు. ఒకపొద్దు ఉండి దండాలు పెట్టుకుంటారు (రా. 18).

సుంబానులకతాడు: పన (కొయ్యలంగరు) కు పైన రాయి కట్టేందు కుపయోగించే తాడు (కో. 54).

సురకవ్వలు: కవ్వళ్ళు జాతికి చెందిన చిన్నరకం చేప. వీపు నలుపు, పక్కలు తెలుపుగా ఉంటాయి. శీతాకాలంలో అధికంగా దొరుకుతాయి (కో. 45).

సురక్కవలి: కవ్వళ్ళు జాతిచేప. సుమారు వేలెడు పొడవుండి, చిన్ననోరును, పొట్టితోకను, మూడు రెక్కలను కలిగి ఉంటుంది. పచ్చరంగు చేప. వెన్నున ఒక ముల్లుంటుంది. దీని మాంసం రుచిగా ఉంటుంది (కో. 45).

సురద: రూ. చూ. సుర్ధాని (కో. 17).

సురదాన: రూ. చూ. సుర్ధాని (కో. 22).

సురభివంశం: వాల్మీకకులంలో ఇదొక వంశం. వీరిని సురభిగోత్రీయులంటారు (కో. 41).

సుర్దాలు: పర్యా. తపి: గూడు పడవలో వంటవండుకునే ప్రదేశం (కో. 32).

సుర్దాన్: రూ. చూ. సుర్ధాని (కో. 5).

సుర్ధాన్‌కమ్మి: కత్తెరకింద అడ్డంగా వేసేది (కో. 22).

సుర్ధానా: రూ. చూ. సుర్ధాని (కో. 13, 22, 34).

సుర్దానార్లు: వంటవండుకునే సుర్ధానాకు అడ్డంగా వేసిన చెక్కలు (కో. 34).

సుర్ధాని: రూ. సుర్ధన్, సుర్ధానా, సురదాన, సురద, సుర్దానా: 1. పడవలో అన్నంవండుకునే ప్రదేశం (కో. 5, 16, 22, 38); 2. పడవ వెనుకభాగంలో ఉంటుంది (కో. 34).

సులగ: మూర పొడవుంటుంది. వెడల్పుంటుంది. నడ్డి వీపున ముల్లుంటుంది. పక్కల ముల్లుంటుంది (రా. 12).

సులవబాతు: పర్యా. చూ. నీటిబాతు: చేపలు తినేపక్షి. పిట్టచిన్నది. కాళ్ళు, ముక్కు ఎర్రగా ఉంటాయి. మూతి, కాళ్ళు బాతుని బోలి ఉంటాయి. కొన్ని ఎర్రగ, కొన్ని తెల్లగా, కొన్నినల్లగ ఉంటాయి. ఎక్కువగా తెల్లగానే ఉంటాయి. రెక్కసాయంతో ఎగిరిపోతుంటాయి. నీళ్ళలో ఒకచోట మునిగి మరొకచోట తేలుతుంది. అందుకే వీటికి నీటిబాతులని పేరు. ఎక్కువగా నీటిలోనే ఉంటాయి. తల పొడుగు (కో. 51).

సుత్తె: చూ. సుత్తి: ఇదొకరకం వల. వలవేసి చేపలు పట్టినతర్వాత దీనితో దేవుతారు (తె. 33).

సూకుజెల్ల: చూ. జెల్ల: జెల్లజాతిచేప. తల పైభాగం గరుకుగా ఉంటుంది. పైపెదవి మీసాలు కింది రెక్కవరకుంటాయి. వీపురెక్క ఎత్తుగాఉండి, ముల్లు గట్టిగా ఉంటుంది. పక్కరెక్క ముల్లు బలంగాఉండి లోపలివైపున 16 పళ్ళుంటాయి. వెండి లేక బంగారురంగునుకలిగి ఉంటుంది. రెక్కల చివరలు నల్లగా ఉంటాయి. సుమారు ఎనిమిది అంగుళాలు పెరుగుతాయి. నదులలో దొరుకుతుంది. దీనిని పట్టుకుంటే వీపురెక్కను వేగంగా ఊపుతూ తేనెటీగవలె 'ఝు'మ్మని ధ్వనిచేస్తుంది. ఇది దాని కోపచిహ్నం. చిన్నిచేపలను నోటితో కరుచుకుని తలతో వాటిని అటూఇటూ తిప్పి, చంపితింటుంది. అపుడు మీసాలు పిల్లిమీసాలలాగా నిటారుగ నిలబడతాయి. పైదౌడ పెద్దది. ఎనిమిదిమీసాలుంటాయి. ఒక జత ముక్కుపైన, ఒక జత పైదౌడకు, రెండు

జతలు కిందిదౌడకు ఉంటాయి. రెండు వీపురెక్కలుంటాయి. మొదటి వీపురెక్క పెద్దదిగాఉండి, ఒక ముల్లును, ఏడు మెత్తనిముళ్ళతో ఉంటుంది. ముందు పక్క రెక్కకు రంపపుపళ్ళలాగా అంచువున్న బలమైనముల్లు ఒకటుంటుంది. గుదంరెక్క చిన్నదిగాగానీ, పెద్దదిగాగానీ ఉండవచ్చు. కిందిరెక్క, తోకరెక్క బాగా చీలిఉంటాయి (చూ. చి. 155) (కో. 23).

సూతకం: మైలపడటం. తమకు సంబంధించిన వారెవరైనా చనిపోతే మూడురోజులవరకు సముద్రం మీద వేటకు వెళ్ళరు. 12 వ రోజున 'తలగొరివి' పెట్టేటంతవరకు తెప్పల్ని మోయరు (కో. 54; తె. 38).

సూది: రూ. సూదు: దీనికి నూలుపోసి వల అల్లుతారు. ఇది వెదురుకొయ్యపేడు. దీని చివరలు సూదివలె ఉంటాయి. వలతాడును ఈ సూది సహాయంతో వలకు ఎక్కిస్తారు (కో. 3; తె. 10, 24; రా. 4).

సూదికొయ్య: పడవ రంధ్రాలలోనికి నీరు రాకుండా పీచుకొట్టే ఇనుప పరికరం (కో. 54).

సూదిగుండ బాడరాజు: ఒక దేవత (కో. 36).

సూదిచందవ: చందవ; చిన్నమూతిచివరన ఉంటుంది. తోక చీలిఉంటుంది. ఒక వీపురెక్క, ఒక పెద్ద తోకరెక్క ఉంటాయి. నాచు, రొయ్యలు, నత్తలు దీని ఆహారం. కోస్తాప్రాంతంలో దొరుకుతుంది. ఇరగవల, పెద్దవల, మడివలలతో పడతారు. ఒడ్డుకు వస్తాయి. చాలా రుచిగల చేపలు. మార్చి, సెప్టెంబరు నెలలలో దొరుకుతాయి. Pomfret అంటారు (చూ. చి. 139) (కో. 15).

సూదు: రూ. చూ. సూది (కో. 45).

సూపు: చేపలుపట్టే రోజు (కొ. 27).

సూర: పర్యా. చూ. తుంగడాలు; దీనినే Tunny Fish అంటారు. శరీరం వెనుకభాగాన పొలుసులుండవు. పళ్ళు చిన్నవిగా ఉంటాయి. తోక కిరువైపులా గట్టి అంచుంటుంది. మాంసం ఎర్రగా ఉంటుంది. చిన్నచేపలు, ఏక కణజీవులు దీని ఆహారం. రెండు వీపురెక్కలుంటాయి. వీపురెక్క వెనుకగను, గుదంరెక్క వెనుకగను 8 చిన్న రెక్కలుంటాయి. చిన్నచేపల ఎరగావేసి గాలాలతో ఈ చేపలపడతారు. లక్షద్వీపాలవద్ద ఎక్కువగా దొరుకుతాయి. చిన్న పడవలతో జాలరులు ఈ చేపలున్నచోటికివెళ్ళి ఎరలను పడవ కిరుపక్కలా జల్లుతూ, సూరచేప వచ్చినవెంటనే వెదురుగడకు కట్టి కొక్కెముతోగుచ్చి పైకిలాగి చేపను పడతారు. ఈ చేపను తింటారు. దీనినే సూరింగ అని కూడా అంటారు. ఒకవేలు పొడవుంటుంది. 6 రెక్కలుంటాయి. తోక పొట్టి. వెన్నుముల్లుంటుంది (చూ. చి. 141) (కో. 45, 47, 54).

సూరికమ్మి: 1. అమరాం, అణేంకు బాలేంగా వేయటానికిఉండే కమ్మి (కో. 37) 2. పడికి లోపల అంచునుంచి పైకివచ్చేవి (కో. 37).

సూలతాడు: పర్యా. చూ. నరాలతాళ్ళు: ఈ నరాలతాళ్ల వలచుట్టూ కట్టబడిఉంటాయి. ఇది కిందివలను గుంపుగా వాడుకుంటూవచ్చి ముడుచుకునేటట్లు చేస్తాయి. 20 తాళ్ళుంటాయి. ఉంగరానికి పూసల తాటికి వీనిని కడతారు. నూలుతోనే వీటిని చేస్తారు (రా. 2).

సెడి: సెడి అనేది ఒకరకం పెద్దగాలం. కర్రకు నూలు తాడుగట్టి దానికి గాలం కడతారు. దీనిని ముస్లిములు ఎక్కువగా వాడుతారు (తె. 6, 35; రా. 35),

సెప్పళి: రాతిచేప. ఎరుపురంగులోఉంటుంది (కో.45).

సెమారుపుసుకుకాయ: ఒకరకం చెట్టుకాయ. ఈ కాయలపొడిని నీళ్ళలోచల్లితే చేపలువచ్చి పైకి తేలుతాయి. అపుడు వాటిని పట్టుకుంటారు (తె. 15).

సెమిడికట్టు: 'సెమిడి' చెట్టుకొయ్య. దీనిని వల తేలేందుకు కడతారు (కో. 47).

సెంబేరుపాము: నలుపురంగు చేప. అరగజంనుంచి 3 గజాల పొడుగువరకు ఉంటుంది. తోకసన్నం. తల లావు. సన్నచేప. ఈకలేదు. ఏటిలో దొరుకుతుంది. మందుతినేవారికి దీని మాంసం నిషేధం (కో. 16).

సెంబెలుపాము: బారెడు పొడవుంటుంది. నలుపు రంగు. మూతి వెడల్పు. తోక సన్నం. సముద్రంలో ఉంటుంది (కో. 53).

సెరమకమ్మి: మగవాళ్ళు ధరించే ముక్కుపోగు (కో. 47).

సెరుగులు: చేపలుపట్టే ఒకరకం పరికరాలు. చిన్న కళ్ళవలను సెరుగు అంటారు (రా. 31).

సెరుపొట్టు: చెరువుకట్టకు, ఒడ్డుకు మధ్యగల భూభాగం (తె. 16).

సెరువార: ఒడ్డు (తె. 14).

సెర్లు: రూ. చూ. సేర్లు (తె. 22).

సెర్రరొయ్య: చూ. రొయ్య: రెండంగుళాల పొడవుంటుంది. తోకవద్ద వంకరవుంటుంది. పొట్టి కాళ్ళుంటాయి. నలుపు రంగు. ముక్కుదగ్గర

ముట్లుంటుంది (తె. 24).

సైలకట్ట: చెరువుచుట్టు ఎత్తుగా పోసినకట్ట (తె.9).

సైలటీకుండ: పాదంమునిగే నీరుండటం (తె. 18).

సెను: మొలకలపున్నమి నాటికి చేపలకు సెనొస్తుంది (తె. 1).

సెంగరి: ఒకరకంచేప. ఎర్రగా ఉంటుంది (కో. 47).

సేతియామాను: సొరవలె ఉంటుంది. ముక్కు సన్నం. తోకసన్నం. మధ్యభాగం వెడల్పు. పొట్ట తెలుపు. వెన్ను నలుపు. ఇది తింటే బాలింతలకు పాలుపడతాయి (కో. 16).

సేద: రూ. చూ. సీద (కో. 11, 47).

సేదబావి: చేదతో తోడుకోవటానికి వీలున్నబావి (తె. 18).

సేదిపరిగ: ఒకరకం చేప. బాలింతలకు దీని మాంసం పెడతారు. పాలు పడతాయి (తె. 40).

సేదిపార: చూ. పార: పారకాతికి చెందినచేప. మూరెడు పొడుగుంటుంది. నలుపురంగు. అందంగా ఉంటుంది. మూతి పొడుగు. తోకపొట్టి. చిన్నపొలుసుంటుంది. మూడురెక్క లుంటాయి. వెన్నుపై చార ఉండదు. మాంసం మెత్తన. వీటిని తింటే జబ్బుచేస్తుంది. ఇది వాతంచేప (కో. 45).

సేనం: పడవ నిర్మాణంలో వాడే ఒక పరికరం (కో. 22),

సేరడి: 'కొండివల' కనుపు, కనుపుకు మధ్యగల వలగుడ్డ (కో. 50).

సేరసింపు: మొత్తంముళ్ళ (తె. 14).

సేరి: రూ. సేరు: చేపల వేసుకునే తాటాకుల బుట్ట పైన పట్టుకునే తాళ్ళను 'సేరి' అంటారు (కో. 42).

సేరిపారలు: చూ. సేడిపారలు (తె. 3).

సేలవ: సముద్రంలో చేపల కోసం ఎగబడే పక్షులలో పెద్దది. వీశెబరువున్న చేపలను కూడా తేలికగా తీసుకుని పోగలదు (కో. 15).

సేలావతులు: జానెడుపొడుగుంటాయి. కొద్ది నలుపు రంగులో ఉంటాయి. పొట్టితోక. పొడవుమూతి. పెద్దనోరు. పొలుసుంటుంది. రెక్కలుమూడుంటాయి. నీటిలో పెద్దవి ఉంటాయి (కో. 27, 45).

సేవనార: రూ. చూ. సావనార (కో. 45).

సేవద్రి: పర్యా. సిల్తి: రాతిచేప. పొడుంరంగు, నలుపు రంగు కలిసి ఉంటుంది. వెన్నుపై బొరియవంటి మొప్పలుంటాయి. కళ్ళు గుండ్రంగా కుంకుడు కాయలంత ఉంటాయి (కో. 39).

సేవాల్‌పీత: రూ. చూ. శివాలపీత (కో. 23).

సేసిపరిగ: అంగుళం పొడవుండే వెండిరంగు చేప. బల్లపరుపుగా ఉంటుంది. చిన్నమూతి, కోసుగా ఉంటుంది (కో. 40).

సేసుకట్టు: చేపల శరీరంలో చేదుకట్టు (కో. 45).

సైదుముడి: కాలువగొట్టాలలో వలతాడుకు కొనతాడుకు కలిపి వలచివర వేసినముడి (కో. 31).

సైదోడు: మావులు మారిపోకుండా పైజోడా బద్దలపై వేసుకునే గుర్తు (కో. 27).

సొక్కు: విషవస్తువులు నీటిలోజల్లితే చేపలకు వచ్చే మూర్ఛ (రా. 35).

సొట్టగాలం: గాలంముల్లు వంకరగా సొట్టపడినట్లుండే దానిని సొట్టగాలం అంటారు (రా. 31).

సొట్టైరేవ: 7 లేక 8 అడుగులుంటుంది. నలుపు, తెలుపు రంగుల్లో ఉంటుంది. నోరుపెద్దది. తోక సన్నం: తలపెద్దది. నడుం వంకరగా ఉంటుంది. పొల్సుండదు. మాంసం మెత్తగా ఉంటుంది. ఖరీదు రూ. 30 ల నుంచి రూ. 40 లవరకు ఉంటుంది (కో. 45).

సొదికట్టు: పడవ అడుగుభాగం చీలివిడిపోకుండా రెండు అంచుల కలుపుతూ కట్టిన తాడుకట్టు (కో. 47).

సొనగ: పడవ అణేం మాకుపైన వేసిన పుల్లలు (Designs) చిలుకలు. నక్షీసు మొదలగు బొమ్మలు చిత్రిస్తారు (కో. 37).

సొనగతోడటం: పడవమీద బొమ్మలు వేయటం (కో. 37).

సొన్న: 1. వాగు, 2. గోదావరి (తె. 20, 21).

సొబ్బు: వడవలో పేర్చిన ఒక వరుస సరుకు (కో. 35).

సొరకాయబుర్రలు: చేపలవేటకు లోతునీటిలోనికి పయనించటానికి వెళ్ళే సాధనం. సొరకాయ లోపలి భాగాన్ని దొలిచి, ఎండబెట్టి, ఆ సొరకాయను చంకలో పెట్టుకుని ఈదుతారు. వలలు పన్నుతారు. రెండు పెద్దబుర్రలను కలిపి కట్టి దానిమీద కూర్చుని వెళ్ళి వల పన్నుతారు. సొరకాయతోనే ఈత కాయను తయారుచేస్తారు. ఇది తేలిక. అందువలన నీటిపైన తేలియాడుతుంది (కో. 4; రా. 10, 11, 17, 20, 23).

సొరగాలం: సొరచేపలు పట్టేగాలం (కో. 45).

సొరజాత: అన్ని చేపలకంటే చాలా చిన్నచేప (కో. 45).

సొరతాడు: పర్యా. చూ. వెల్లడి: తెరచాప మొదట్లో

రెండువైపులనూ బిగించి కట్టిన రెండోతాడు (కో. 45).

సొరపార: చూ. పార: సముద్రంలో దొరికే పారజాతి చేపలలో ఇది ఒకటి. తింటారు. ఈ చేపలు అగస్టు నుంచి జనవరి వరకు దొరుకుతుంది. ఇరగొల, పెద్దొల, అలివివల, కిలివల, మరవల, మడివల, ఒడ్డొలలను ఉపయోగించి పడతారు. ఈ చేపలు నాచు, రొయ్యలు, పీతలు, చిన్నచేపలు మొదలైన వాటిని తింటుంది. నాలుగైదు అడుగుల వరకు పెరుగుతాయి. పూడిమడక, భీముని పట్నం, ఉప్పాడ, గంజాం మొ॥ కోస్తాప్రాంతాల్లో, దొరుకుతాయి. తోకరెక్క చీలిఉంటుంది. రెండోవీపు రెక్కవెనుక చిన్నరెక్కలు, తోకరెక్క వరకుంటాయి. గుదంరెక్కకు రెండు ముళ్ళుంటాయి. అవి గుదంరెక్కకు ముందుంటాయి. గుదంరెక్కకు, తోకరెక్కకు మధ్య 7 చిన్నరెక్కలుంటాయి. వీపు నీలంగాను, పొట్ట వెండిరంగులోను, పసుపురంగు కలిగి ఉంటుంది. పక్కరెక్కపై దట్టమైన పొలుసులుంటాయి. ఐదడుగులు పెరుగుతుంది (కో. 38).

సొరబంతు: చూ. బొందు: బొందుజాతికి చెందిన ఈ చేప శరీరంపై పచ్చగా మూడు చారలు, తెల్లగా మూడు గీతలు ఉంటాయి (కో. 45).

సొరవ: పర్యా. చూ. ఆసు: మావుకు కిందిభాగాన నీరు పోవటానికేర్పరుపబడిన ఖాళీ. పొడవు 6 అంగుళాలు, వెడల్పు 2½ అంగుళాలు ఉంటాయి. మావులో చేపలు దూరే భాగం (కో. 40, 42, 45).

సొరావు: రూ. చూ. సొర్ర (కో. 5).

సొరిచేప: తెలుపురంగులో జానెడు పొడుగుండే చేప. సొర్రజాతిచేప. వెన్నుమీద నలుపు (కో. 24).

సొరు: చేపలు వలలోనికి రావటం (తె. 9).

సొరుగు: తాటికి తాటికి వేసే ఏనుగుమెలిక (కో. 36).

సొరుగుడుకుంట: చేపలుండే ప్రదేశం (తె. 7).

సొరుగు బొందు: పూసలకు, కన్నులకు కలిపే తాడు (కో. 38).

సొరుగులు: వలకున్నకన్నులు. ఎల్లడికన్నులు (కో. 38).

సొరుగులు ఎత్తుట: లాకు తలుపులు ఎత్తటం (కో, 22).

సొరుతాడు: మాలుగుముడిసే బల్లకు కట్టిన తాడు (కో. 38).

సొర్ర లేక సొర్రచేప: ఉ. సొరసేప, సొర్సేప; రూ. సొరావు: పర్యా. ఎత్తువాడు, సంద్రోడు, నపోలి రాముగా: సుమారు ఏడడుగుల వరకు పొడవు పెరిగే ఈ చేప ముక్కు పొడవుగా ఉండి నోటివెడల్పులో సగం ఉంటుంది. దీనికళ్ళు చిన్నవి. పళ్ళు రంపపు పళ్ళలాగా ఉంటాయి. పైభాగం బూడిదరంగులోనూ పక్కలూ, కిందిభాగమూ తెల్లగానూ ఉంటుంది. ముందురెక్కలు చివరిభాగం, వెనుక రెక్కల చివరి భాగం తోకరెక్క అడుగు భాగం, వెన్నురెక్కల చివరిభాగాలూ నల్లగా ఉంటాయి. ముక్కు పొడవుగా ఉన్నందువల్ల నోటి భాగం కిందివైపు ఉంటుంది. తోకభాగంలో వెన్నెముక వంగి తోకరెక్క పైవిభాగం పెద్దదిగానూ, కిందిరెక్క చిన్నదిగానూ ఉంటుంది. మొప్పలుండవు. పైచర్మం బిగుతుగా ఉన్నందువల్ల పొలుసులు ప్రస్ఫుటంగా కనుపించవు. శరీరం గరుకుగా ఉండి, తోక కత్తివాటంగా ఉంటుంది. ఇవి సముద్రంలో తప్ప మంచినీటిలో, ఉప్పుటేర్లలో లభించవు. సాధారణంగా దరికి దూరంగా నడిసముద్రంలో లోతైన నీటిలో అడుగుభాగంలో తిరుగుగాడుతుంటాయి. సామాన్యంగా ఈ చేపలు గుడ్లనుకాక పిల్లలను కంటాయి. కొన్ని మనుష్యులకు హాని కల్గిస్తాయి. [Chondropteygil (or) Plagio stomata] జాతికి చెందిన చేప ఇది. ఈ చేపలనుంచి విటమిను 'ఏ' (Shark liver oil) తీస్తారు. బాలెంతలకు దీన్ని తింటే పాలుపడతాయి. (చూ.చి. 177) (కో. 4, 11, 12, 14, 36, 50-54).

సొర్ర: జ. రూ. అర్ర—, ఆల—, ఇసుక—, ఏడువరసల—, కణుముతోక—, కర్ర—, కళ్ళ—, కవలి—, కవ్వలు—, కావల—, కితలాం—, కుడితికొమ్ము—, కుడుంజొర్రు—, కుంద్ర—, కురుచకొమ్ము—, కొక్కంటు—, కొక్కురు—, కొమ్ము—, కొమ్ముల—, కొయ్యంగ—, కోతి—; కోమ—, గనుమ—, గుడ్డి—, గున్న—, గుల్ల—, గేదెకొమ్ముల—, చిన్నముక్కు—, జారు—, తడమడకల—, తివ్వచుట్టు—, తివ్వ—, తీక—, తీగి—, తురంగుండు—, తూర—, తెల్లగున్న—, తెల్లజేత—, తెల్లబొక్క—, తెవడ—, తేలు—, తోక—, నలరొక—, నల్ల—, నల్లగున్న—, నల్లజేత—, నల్లజొర్రు—, నల్లరెక్క—, నల్లరెక్కల—, నల్లరెక్కలరాజు—, నామాల—, నులియ—, నోటి—, పచ్చ—, పల్లపు—, పళ్ళలేని—, పసుపు—, పసుపుజేత—, పాల—. పిట్ట

కొమ్ము—, పిల్లికళ్ళ—, పిల్లికొమ్ముల—, పులి—, పులిబొక్క—, పులిబొగ్గుల—, పులి మచ్చల—, పెదకం—, పెదకంది—, పెద్ద—, పెద్దగున్న—, పెద్దం—, పెద్దబొక్క—, పేండ్లి—, పేల—, పేలపు—, పొగ—, బాపన—, బుగ్గల—, బుగ్గలొంజం—, బొక్క—, బొగడ—, బోడ—, బోద—, మక్కన్—, మచ్చలబొక్క—, మంచినీటి—, మట్టి—, ముక్కు—, ముద్దపళ్ళ—, యావా—, రాజా—, రాజు—, రాతి—, రానల్లజేత—, రాయిబొక్క—, రాన—, రామ—, వంగ—, వాలుగొమ్మ—, సప్ప—, సలగున్న—, సలిసేగ—, సిగ—, సీగ—, సీమ—, సీసా—, సేగ—, —జ్జేత, —రెక్కకోనేవ, —చందవ.

స్రొగాలం: ఉ. సొరగేలం, స్రొగేలం, సొరగాలం, స్రొగాలాం; పర్యా. చూ. పెడగాలం: పొడుగాటి తాడుకు అరగజానికి ఒక గాలం వంతున కడతారు. దీనికి రెండుగజాల దారం, ఆరంగుళాల పీటగట్టి ఒకగాలం కడతారు. సీసం బుడిదికూడా కడతారు. దానికి కప్పను గుచ్చుతారు. రెండుగజాల కొక పుల్లను నీటిలో గుచ్చుతారు. కప్ప కదలకుండా ఉంటుంది. కప్ప పొట్టలో గాలం ఉంటుంది. చేప కప్పను పట్టబోయి గాలానికి తగులుకుంటుంది. దారం భూమిమీద నీళ్ళలో నాటుతారు. గాలమున్న భాగాన్ని కప్ప పైకితేలుస్తుంది. దీనికి ముఖ్యంగా సొరచేపలు పడతాయి. ఈ చేపలను తాళాబద్దలతో కొట్టిచంపుతారు (కో. 39, 45, 47, 54).

స్రొజ్జేత: స్రొలన్నింటిలోకెల్ల చిన్నది. మూరెడు పొడవుంటుంది. తెలుపురంగు. వెన్నున ఒకటి, పక్కల రెండు, వెనుక రెండు చిన్న రెక్కలుంటాయి (కో. 50).

స్రొరెక్కకోనేవ: స్రొజాతిచేప. పెద్దచేప. మనిషిని చంపగల శక్తిగలది. దీనికి మూడు వరుసల పళ్ళుంటాయి. తోకపొడవుగా ఉంటుంది. బారెడు తోక. తెలుపురంగు చేప. పొలుసుండదు (కో. 45).

స్రొలకమ్మి: ఉ. సొరలకమ్మి; పర్యా. చూ. పెడగాలం: పొడుగాటి తాడుకు అరగజానికి ఒక గాలం వంతున కడతారు. దీనికి రెండుగజాల దారం, ఆరంగుళాల పీటగట్టి ఒక గాలం కడతారు. సీసం బుడిదికూడా కడతారు. దానికి కప్పను గుచ్చుతారు. రెండు గజాలకొక పుల్లను నీటిలో గుచ్చుతారు. కప్ప కదలకుండా ఉంటుంది. కప్ప పొట్టలో గాలం ఉంటుంది. చేప కప్పను పట్టబోయి గాలానికి తగులుకుంటుంది. దారం భూమిమీద నీళ్ళలో నాటుతారు. గాలమున్న భాగాన్ని కప్పపైకి తేలుస్తుంది. దీనికి ముఖ్యంగా సొరచేపలు పడతాయి. ఈ చేపలను తాళాబద్దలతో కొట్టి చంపుతారు (కో. 53).

స్రొచందవ: రూ. స్రిచందవ: చందవజాతి చేప. తల మెత్తగా ఉంటుంది. చేప ఏడెనిమిదంగుళాల వెడల్పు ఉంటుంది. జాన పొడవుంటుంది. నలుపు రంగు, పొట్టి తోక, చిన్నమూతి. పళ్ళుండవు. చిన్న పొలుసుంటుంది. మాంసం దూదివలె మెత్తన. వెన్నుకు ఒకే ముల్లుంటుంది (కో. 45, 49).

స్రిచందవ: రూ. చూ. స్రొచందవ (కో. 49).

సొలకంగాలి: పర్యా. చూ. కచ్చంగాలి: 1. శీతగాలికి ఎదురుగా వచ్చేగాలి, ఈ గాలికి తుఫాను వస్తుంది. 2. దక్షిణ దిశనుంచి గట్టిగా వీచే కసురుగాలి. 3. ఆగ్నేయమూలనుంచి వీచేగాలి (కో. 15).

సొలుగు: పర్యా. చూ. ఎలుంకర్ర: కర్రముక్క రెండు చివరలా పంగలుగా ఉండేటట్లు తయారు చేయబడిన సాధనం. దీనికి నూలుపెట్టి వల ముడుస్తారు. దీనిని ఇనుము, ఇత్తడి, కొయ్యలతో చేస్తారు. కొయ్యకు టేకు వాడుతారు (కో.29,40,42).

సొళ్ళీవ: రాతిచేప. ఎరుపు రంగులో ఉంటుంది (కో.45).

సొసైటీ: బెస్తల సహకార సంఘం. ఈ సంఘం తరపున పాటపాడి చెరువులను గుత్తకు తీసుకుంటారు (రా. 17).

సొసైటీపోవు: కులంవారంతా కలిపి చేపలవేట కెళ్ళటం (రా. 34).

సోకనెత్తలి: చూ, నెత్తళ్ళు: నెత్తళ్ళజాతి చేప. తెలుపురంగు చేప. జానెడు పొడుగుంటుంది. మూడు రెక్కలు ఉంటాయి. వెన్నున ఒక ముల్లుంటుంది. అన్నింటికంటె మెత్తని, రుచిగల మాంసం. పొడుగు మూతి. తోక గట్టిగా ఉంటుంది. చిన్న పొలుసుంటుంది (కో. 45).

సోకి: పదిమంది ముందు శాస్త్రోక్తంగా వివాహమాడి ఆ స్త్రీతో కాపురం చేయటం (రా. 22).

సోక్రవల: పర్యా. చింతాకువల, సాకుకవ్వాలు; చూ. కవ్వళ్ళు: కవ్వళ్ళు జాతిచేపలలో చిన్నచేప. సుమారు జానెడు పొడవున, మూడువేళ్ళ వెడల్పున ఉంటుంది. తోక పొట్టిగా ఉండి, వెన్నున ఒక ముల్లు, మూడు రెక్కలు ఉంటాయి (కో.39, 35).

సోగాలం: పర్యా. చూ. దొండావులగాలం: దొండావుల

చేపలు పట్టేగాలం దీన్నే చువ్వగాలం అంటారు. దీని తాడుకి బెండు ఉంటుంది (కో. 22, 39).

సోటారితేకి: చూ. తేకి: తేకి జాతిచేప. తోకమీద రెండు ముళ్లుంటాయి (కో. 30).

సోడిపిండికుద్దు: ఎఱ్ఱగ, చిలుకవలె మూతి ఉంటుంది. చాలా రంగులలో ఉంటుంది. రాతి చేప (కో. 50).

సోతువెళ్ళి: రాత్రి 9 గంటలకు పడమటి దిక్కున ప్రకాశించే నక్షత్రం (కో. 1).

సోపడబోర: 'తట్టాల'ను ఉపయోగించేటపుడు ఈ కట్టెతో చేపలను తోలుతారు. ఇది ఏపెకట్టె, వెదురు, తేకు, తుమ్మ, మరేదయినా జాతి కొయ్యను వాడుతాగు (రా. 7).

సోపు: మొద్దుచెక్కపై (నీటిలో తేలటాని కుపయోగించే తెప్పకొయ్యలు) వేసే చెత్త, గడ్డి మొదలగు వానిని సోపు అంటారు (రా. 35).

సోపుట: చేపలను తరుముట (రా. 25).

సోడుపుకట్టె: తట్టాలతో వేటాడేటప్పుడు చేపలను తోలేకట్టె. పొడుగాటి వెదురుకఱ్ఱ (రా. 6, 9).

సోమన్నకీలి: పర్యా. సోమన్నకళావ: సుమారు జానెడు పొడవుండే తెల్లటి ఈ చేపకు ఒళ్ళంతా ముళ్ళుంటాయి. మూతి చిన్నది. శరీరంమీద నల్లటి గీత ఉంటుంది (కో. 45).

సోమన్నకీళావ: పర్యా. చూ. సోమన్నకీలి: కీళి జాతి చేప. సుమారు ఐదంగుళాల పొడవుండే ఈ చేప శరీరంమీద చారలుంటాయి (కో. 45).

సోమసముద్రంకుంట: చేపలుండే ప్రదేశం (తె. 5).

సోమారంకిలి: తెల్లటి కీలి జాతిచేప. శరీరంమీద పచ్చటి జీరలుంటాయి (కో. 50).

సోమారప్పొత్తు: చూ. కీలి (కో. 46).

సోంపెళ్ళి: కొత్తమాస రోజులలో సింహాచలం కొండ మీద పోలమ్మ పండుగ జరిపి తరువాత చేసే పెళ్ళి (కో. 45; రా. 26).

సొర: పర్యా. చూ. సొఱ్ఱ; రూ. సొర: సముద్రం నుండి అప్పుడప్పుడు పోటుకు కొట్టుకొని వచ్చే చేపలు. పెద్దవి. నలుపురంగులో ఉంటాయి. మనుష్యులను కరుస్తాయి. తోక సన్నగా ఉంటుంది. చిన్న చేపలను, పురుగులను తింటాయి (కో. 3, 46). జ. రూ. తిక్క—, నల్ల—, నామాల—, పళ్ళ— .

సొరచేప: రూ. చూ. సొర (రా. 7).

సొరంగ: రూ. చూ. సొరంగి (కో. 50).

సొరంగి: (Sillago Sihama); రూ. సొరంగ, సొరింగ; ఈ చేపను ఎవరూ తినరు. దీనిని Whiting అంటారు. శరీరం పొడవుగాను, గుండ్రంగాను ఉంటుంది. పైదౌడ పొడవుగా ఉంటుంది. మొప్పకు చిన్న ముల్లుంటుంది. రెండు వీపురెక్కలుంటాయి. రెండో వీపురెక్క తోకవరకుంటుంది. కిందిరెక్క వక్షంనుంచి ఒక ముల్లుంటుంది. పక్కగీత తోక వరకుండదు. పది అంగుళాలు పెరుగుతుంది. ఆకుపచ్చ, పసుపు పచ్చరంగులు కలసి ఉంటుంది. (చూ. చి. 143) (కో. 39, 47, 50): జ. రూ: ఎఱ్ఱ—, తెల్ల—, పులి—, బుగ్గల—, రెక్క—.

సొరింగ: రూ. చూ. సొరంగి (కో. 47, 50).

సొల: కొడమలో ఆసు (రా. 16).

సొలగం: రూ. సొళగం: దక్షిణం, పడమరదిశలమధ్య గాలి (కో. 12, 16, 22, 23, 50).

సొలగంగాలి: పడమటికాలం (కో. 49).

సొలగంపైగాలి: దక్షిణపుగాలి (కో. 39).

సొలపాడిసి: విశాఖవైపునుంచి వీచేగాలి (కో. 38).

సొలిగాలి: దక్షిణదిశనుంచి వీచేగాలి (కో. 23, 38).

సొళగం: రూ. చూ. సొలగం (కో. 54).

సొళగం కచ్చాం: ఉత్తరదిశనుంచి వీచేగాలి (కో.47).

సొళగంగాలి: సముద్రంమీదుగా వచ్చేగాలి. ఈ గాలికి చేపలు ఎక్కువగాపడతాయి (కో. 54).

సౌకట్టె: గాలం కట్టెగావాడతారు. చౌకచెట్టు కొమ్మ (తె. 21).

సౌకం: వల వెడల్పు (రా. 34).

సౌకఱ్ఱ: సవుకకఱ్ఱ. తెప్పతెడ్లు చేస్తారు (కో. 7).

సౌటేంద్రకాయ: పొలాలమీద దొరుకుతుంది. చిన్నవి. తెలుపురంగులో ఉంటాయి. వీటిని చేతులతోకూడా పడతారు. మందులగాలంలో పడతారు (తె. 12).

సౌదాడు: విసురొలలో చేతికిచుట్టుకునేతాడు. ఇది పెద్దది (తె. 36).

సౌర: పర్యా. చూ. బురదమట్ట: నల్లగా సుమారు జాన పొడవుచేప. ఒకశేరుదాకా బరువుంటుంది. ఎప్పుడూ బురదలో దాగిఉంటుంది. కాబట్టి బురదమట్ట అన్నారు. వీటికి ముళ్ళు; మీసాలూఉండవు. శరీరం గుండ్రంగా, తల పల్లంగా పాముతలలాగా పొలుసులతో కప్పబడిఉంటుంది. తక్కిన శరీరంమీదకూడా పొలుసుంటుంది. పెద్దచేపలలో సూదిగాఉండే ఏళ్ళు

క్రిందిదౌడలో ఉంటాయి. ఇది మంచినీటిలోని గాలిని, బయటిగాలిని పీల్చి బతుకగలదు. రెక్కలకు ముళ్లుండవు. వీపురెక్క, గుదంరెక్క పొడవుగాఉంటాయి. కిందిరెక్క రొమ్ముస్థానంలో ఉంటుంది. ముందు పక్కరెక్కల సాయంతో భూమిమీద పాకుతుంది. భూమిమీద బతుకగలదు. మంచినీటిలోఉండే చేపలు శుచిగా, రుచిగా ఉంటాయి. బురదలోని చేపలు వాసనకలిగిఉంటాయి. బావులలో, చెరువులలో, పంట పొలాలలో దొరుకుతాయి. ఈ చేపలు చెరువు ఎండిపోయేసమయంలో బురదలో బొరియలుచేసుకొనిఉండి, వర్షాలుపడినపుడు పైకివస్తాయి. నాచు కప్పలు, చిన్నచేపలు వీటి ఆహారం. మగ, ఆడ చేపలు కలసి జీవిస్తాయి. గూడుకట్టి, గుడ్లుపెట్టి ఆడ మగచేపలు గుడ్లు పిల్లలయేవరకు సంరక్షిస్తాయి. చిన్నకప్పలను ఎరలుగా గాలానికిగుచ్చి పడతారు. నెల్లూరుప్రాంతంలో 6 అడుగులపొడవుండే బుట్టను రాత్రిళ్ళు నాచు గుబురుల్లో పెడతారు. రాత్రులు ఆహారంకోసం తిరుగుతూ బుట్టలోపడతాయి. పొట్ట తెలుపు (కో. 21, తె. 15).

సంభాలు: వీటిని అడ్డంగా నదిలో పాతి తడకకట్టి చేపలు పడతారు.

స్యామారిరొయ్య: చూ. రొయ్య: ఎరుపురంగు. పొడుగు మీసాలుంటాయి. గిట్టలు, ముళ్ళుంటాయి (కో. 45).

హ

హనుమంతువంశం.: వాల్మీకికులస్థులలో ఇదొకవంశం. (దీన్ని హనుమంతుగోత్రం అంటారు కో.41).

హరాసుపెట్టు: రూ. చూ. హర్రాసుపెట్టు (తె. 9).

హరిజనులు: 1. కాలువలపై రవాణా వ్యాపారాల్లో పాల్గొనే వారు (కో. 4, 32); 2. పడవలను లాగే వాళ్ళు (కో. 32).

హర్రాసు: రూ. అర్రాసు: చెరువులుగుత్తకు తీసుకోవడంకోసం పాడే వేలంపాట (తె. 25).

హర్రాసుచేయు: ఉ. అర్రాజుసేయు, హర్రాజేయు, హర్రాసేయు: చెరువులను వేలం పాటపెట్టటం (తె. 15, 22, 25).

హర్రాసు తీసుకొను: చెరువులను వేలంపాటలో కొనటం (తె. 21-24, 27).

హర్రాసుపెట్టు: ఉ. హర్రాసువెట్టు, అర్రాజువెట్టు, హర్రాజువెట్టు: రూ. అర్రాసాడు, అర్రాజుచేయు; పర్యా. పాట బెట్టు, వేలంపాట, సవాలా: చెరువులను వేలంపాట పాడటం. వేలంపాటలో ఎవరు ఎంత ఎక్కువ దరకు పాట పాడుతారో ఆ సంవత్సరం ఆ చెరువులోని చేపలు మొత్తం వారికే చెందుతాయి. పంచాయతీ రాకపూర్వం సొసైటీ వల్ల రూ. 700 ల నుంచి రూ. 800 ల వరకు పాట పాడేవారు. సర్కారువారు తీసుకున్నతర్వాత రూ. 2000ల నుంచి రూ. 3000 ల వరకు పాటపాడుతున్నారు (తె. 12, 14, 18-22).

హరాసుబడు: పర్యా. చూ. అక్షన్‌పాడు: చెరువులను వేలంపాట పాటం (తె. 24).

హారం: చేపలవేట (తె. 1).

హాలు: రవాణా పడవలో సామానులు వేసేందుకు ఉండే ద్వారం. తలుపు ఉంటుంది. దాన్ని తీసి సరుకు వేస్తారు (తె. 4).

హిమాద్రిదేవుడు: జాలరులు కొలిచే ఒక దేవుడు (కో. 49).

హెట్టెంగాడ: తెల్లగా ఉంటుంది. ముల్లుంటాయి. పొలుసులు ఉంటాయి (రా. 33).

హెష: పర్యా. చూ. కదిరి, కదుళ్ళు: శరీరం తెలుపు లేక నలుపు రంగులో ఉండి నాలుగు మూరలకుపైగా సన్నగా పెరిగి పాము ఆకారంలోఉండే ఒక చేప. పొట్టకింది భాగం తెల్లగా ఉంటుంది. మూతి పచ్చగా సూదివలె పొడవుగాఉండి చివరిభాగంలో ఎర్రగా ఉంటుంది. పక్కభాగంలో రెండు రెక్కలూ, వెన్ను భాగంలో రెక్కలూ తెలుపు, పసుపుపచ్చ రంగుల్లో ఉంటాయి. తోకభాగం కత్తెరలాగ చీలిఉంటుంది (కో, 50, 53).

హోలీ: ఉ. హోలి, వోలి; పర్యా. చూ. కాముని పున్నం: పౌర్ణమిరోజున కట్టెలువేసి కాల్చి దహనం చేస్తారు. అన్ని కులాలవాళ్ళు యీ పండుగ చేస్తారు. ఉదయంనుంచి మధ్యాహ్నందాకా ఆడతారు. కాముని పిడకలు కాలుస్తారు. రంగులు చల్లుకుంటారు. మేకలుకోసి మొక్కుబళ్ళు చెల్లించుకుంటారు. కొమ్మాల, కొంటచన, భద్రాచలం, యాదగిరి, వేములవాడ మొదలగు చోట్లకుపోయి ఈ పండుగ చేసుకుంటారు. ముడుపులు, మొక్కుబడులు చెల్లిస్తారు (తె 9, 19, 27, 39).

హౌస్: నీరు నిలచిన గది. చేపలను నిలువవేస్తారు(తె.30)

హౌస్‌శంకలు: (Ice rooms). మంచు గదులు (కో. 45).

హౌసు: రూ. చూ. అయిసు, ఐసు: మంచుగడ్డ. చేపలునిలువ ఉంచటానికి ఉపయోగిస్తారు (కో. 43).

వృత్తిపదకోశం - 3

రేఖాచిత్రాలు

చిత్రం-1

వల - వల అల్లకం



1. తూగు, 2. మాలుగుముడి, 3. అయినబిల్ల, 4. దారం, 5. వలకర్ర కామాలుగుకర్ర, 6. సూలు, 7. సూలుకర్ర, 8. వల తయారైన భాగం, 9. కన్ను, 10. మాలుగుకట్లు, 11. కట్టు, 12. మేకు, 13. సూలు కర్ర, 14. సుత్తుబల్ల, 15. అయినబల్ల.

వల అల్లకం పరికరాలు



16. వలకుట్టే పుల్ల, 17. చెక్కుడుపుల్ల.

చిత్రం-2

ఇరగవల (ఇరగోల)



1. బోడ్లతాడు, 2. ముంజుళ్ల, 3. మడి, 4. ముంటోల, 5. సన్నపోల, 6. పోలక, 7. వారోల, 8. మెంగల కెడితాడు, 9. ఎద్దాడు, 10. ఇరగాని లేక పెరుమొకం, 11. పట్టిడి.

చిత్రం-3

ఈడ్పువల



1. పారెం, 2. అడ్డజీర, 3. ఆసు, 4. గుండు ఒగ్గిరి, 5. ఒగ్గిరి, 6. సిత్తి, 7. దారం.

చిత్రం-4

ఉండోల



1. కమాన్

చిత్రం-5

ఊసవల



1. కంగు, 2. జిల్లేడు పూస,

చిత్రం-6

ఎత్తొల



1. గుండు, 2. కామ, 3. కట్టు.

చిత్రం-7

ఏడెవల లేక గుండువల



1. కొండికట్టు. 2. కొయ్య. 3. దోడె, 4. తోక, 4. ఎత్తి, 6. పులిసేరు, 7. గుంతు.

చిత్రం-8
ఒడ్డివల 1 వడ్డివల



1. భూముగండి, 2. గుంతు, 3, తాడు, 4. తోక,

చిత్రం-9
కండ్లవల



1. బెండు, 2. ఒగ్గిరి, 3. లావుపొగ్గిరి, 4. మట్టిపూస, 5. వలపొడిగెపుల్ల, 5. a.క్ష్వలబిల్ల, b. ఒగ్గిరి.

చిత్రం-10
కండెలొల



1, చెక్కుడుపుల్ల, 2. జిల్లేడు బెండు, 3. ఒగ్గిరి, 4. పాలం, 5. ఒగ్గిరితాడు, 6. వలకుట్టుపుల్ల, 7. ఒగ్గిరితాడు, 8. పారెం, 9. పూసలు.

చిత్రం-11
కొంటివల



1. కొమ్ము, . 2. కొయ్య, 3. ఎల్లడి, 4. వోదరి, ; 5. పై అలబొడ్డుతాడు, 6. మిడిమెలక, 7. వోదరి, 8. జోగి, 9. కిందిబొడ్డుతాడు,

కండెలోల



పై భాగం : 1. ఒగ్గిరి, 2. బెండు, 3. పెరిం,
కిందిభాగం : 4. మట్టిపూస, 5. పూసకన్ను, 6. పూసదారం, 7. ఒగ్గిరి.

చిత్రం-12
గిడసవల



1. ఏటిమొగ, 2. బుర్రతెప్ప, 3. తాడు, 4. కొబ్బరిమాను.

చిత్రం-13
గిడసవల



1. దండీతాడు, 2. కొడమాటు, 3. తోక, 4. మనుగులు, 5. తోకతాడు, 6. పిల్లతాడు.

గిడసవల-తోక



1. మాటుకర్ర (కట్టుకర్ర), 2. తెప్ప, 3. తోక.

గుండొల



1. అగ్నితాడు లేక దారం, 2. గుండుబద్ద (బొందు), 3. పొలక, 4. చుట్లు, 5. గుదపకట్టె.

చిత్రం-14
దర్సుగుండొల



1. పూన్పు, 2. గుండుబద్ద (బొంగు), 3. పొల్క, 4. గోడి, 5. ముడి, 6. గుదపకట్టె, 7. గజం, 8. అగ్నితాడు.

చిత్రం-15
బురుపాల
(లేదా) బురుపుడు గుండొల



చిత్రం-16
తెలువల



1. కర్ర, 2. బెండు (కట్లు), 3. బొడ్డుతాడు, 4. చిరత, 5. ఎనుగముడి; 6. ఎల్లడి, 7. పూడు.

చిత్రం-17
దొబ్బుడొల



1, బిల్లమోపు, 2. కంగు, 3. కుక్కితాళ్ళు, 4. కచ్చుకర్ర, 5. గొట్టం, 6. తోక, 7. నాలిక, 8. తోకతాడు, 9. బల్ల, 10. ఎల్లడి.

చిత్రం-18
పక్కదేవు వల



1. నావ, 2. దిమ్మలు, 3. గొడకంగు, 4. మొగలకంగు, 5. కనుపుకర్ర, 6. పక్కలోకర్ర.

చిత్రం-19
పాండివల



1. చేతాడు.

చిత్రం-20, మడివల





గది

1. పైకంగు, 2. కట్ట (తిల్ల=బొడ్తికట్టె), 3. కుర్నాడి, 4. కంగు, 5. గది (ఎనపు).

చిత్రం-22, విసురువల

చిత్రం-21
రావనొల (రావనావల)



1. కర్ర, 2. లాసు, 3. ఎల్లడి, 4. ఉక్కిరి.



1. ముయ్యాం, 2. ఇరిస్‌తాళ్ళు, 3. కోవ, 4. కొన్‌తాడు,
5. గదులు, 6. వత్తుకట్టు, 7. గదులు.

చిత్రం-23
తోపెల (విసురుజాతివల)



1. గుడ్డ (మాగిస), 2. కల్లకట్టు, 3. పొల్క, 4. గోలి, 5. అడ్డంకోల, 6. అగరితాడు, 7. మొగకట్టె, 8. పొడవుకోల.

చిత్రం-24, ఉల్లటిరాయి



చిత్రం-25, సిమ్మెటిరాయి



చిత్రం-26, టిల్లకట్లు



చిత్రం-27, వంట కట్లు (రంగుకట్లు)



చిత్రం-28
కట్టలు



చిత్రం-29
జిల్లేడు బెండు

చిత్రం-30
కార్క్



చిత్రం-31
కార్క్ప్లాటు



చిత్రం-32
రబ్బరుప్లాట్



చిత్రం-33
జీలుగుబెండుతెప్ప



చిత్రం-34
ముల్లు మొత్తుకచెక్క తెప్ప



చిత్రం-35
రబ్బరుబెండు



చిత్రం-36
ఫోలోథిన్ ఫ్లోట్స్



చిత్రం-37
రష్యన్‌ఫ్లోట్స్



చిత్రం-38
థర్మకోల్ ఫ్లోట్



చిత్రం-39
రబ్బరుఫోర్స్



చిత్రం-40
ములగబెండు



1. ములగబెండు, 2. వల, 3. తవుడు ఉండ,
4. దారం, 5. రాయి లేదా గుండు.

చిత్రం-41
తిప్పిడి (కదురుబిళ్ళ)



1. కాము, 2. బిళ్ళ.

చిత్రం-42
తొగరుపట్టి



చిత్రం-43

పెద్ద వలపాక



చిత్రం-44

ఊత (ఊడు)



1. తొడుము (తాటిమట్ట), 2. పంబులు, 3. గుండు, 4. కట్టు.

చిత్రం-45

త్రి



1. వెదురుబద్ద, 2. కన్ను.

తిర్రి



చిత్రం-46, పింగీతం



1. బ్రెకమాన్, 2. బ్రిర, 3. పగ్గం, 4. ఆసు,
5. తోక, 6. ఒగ్గిరి, 7. పారెం, 8. పగ్గం.

చిప్రం-47

ఎత్తిడి



1. పిర్ర, 2. తమరుకట్టె, 3. వార్లబడికి, 4. మొగరం,
5. టెంకాయువల్లలు, 6. గుడ్డతిత్తి.

చిత్రం-48

తట్టడ-ఎత్తిలి



1. పులిబర్ర, 2. పిర్ర, 3. ఒగ్గం, 4. ఆసు,
5. మొగరం.

చిత్రం–49

గోరెఎత్తిలి–తక్కిడిఎత్తిలి



1. వబ్బ, 2. అని, 3. ముంవరిపాగ.

చిత్రం–50

పుల్లఎత్తిలి



1. కట్టె, 2. గుండు, 3. పిర్ర, 4. అల్లికం.
5. గుండు, 6. మొగరం.

చిత్రం–51

కొడిమె



1. పూలబరికె (పుల్సెరిబరికె), 2. జుట్టు, 3. జుట్టుతాడు,
4. తడక (ఎత్తికట్టె) 5. గుండి, 6. ఆసు,

చిత్రం–52

ఆసుకొడుమ



1. పిర్ర, 2. పేండి, 3. కట్టు, 4. కొలికి,
5. మొగరం(టెంకాయపుల్లలు), 6. అసు, 7. గుండు.

చిత్రం-53

రెండాసులకొడమ



1. ఆసు, 2. కడెం.

చిత్రం-54

గూడ



1. జుట్టు, 2. ఎత్తుతాడు (కొబ్బరితాడు), 3. నిషాని (దొబ్బాకు లేక తుంగ), 4. ఆసు (కొబ్బరిపుల్లలు), 5. కట్లు, 6. బొంగుపుల్లలు, 7. కొబ్బరితాడు.

చిత్రం-55

బొందగూడ



1. వదన్, 2. కట్ట.

చిత్రం-56

పీతలగూడు



1. తంజితాడు, 2. బద్దలు, 3. రాయి, 4. ఎరగావేసినవి, 5. తాడు.

చిత్రం-57, ఏటితడక



చిత్రం-58, గారి



1. గారిబద్దలు (వెదురు), 2. సింగులు, 3. కవ్వాడి, 4. గుళ్ళు (పాలతివ్వ-పూరుడు), 5. సింగులు.

చిత్రం-59

కొడమ



1. పిర్ర, 2. గుండు, 3. ఆసు, 4. మొగాలం, 5. పిర్రతాడు.

మావు



1. వెదురుబద్దలు, 2. పొక్క, 3. పచ్చిరిపుల్లలు, 4. ఆసులు.

చిత్రం-60, చిటామావు



1. కార్వు.

చిత్రం-61, పందిరిమావు లేక ములుగుబాములమావు



1. రెవ్వ, 2. తట్టు, 3. గండవాయి.

చిత్రం-62, బెంద - ములుగుపాములమావు



1. బెందపుల్ల, 2. పాలతివ్వ, 3. కప్పు, 4. రెప్ప-సింగలి (సింగులు).

చిత్రం-63, వెదురుమావు



1. కట్టు, 2. మూతి, 3. నడిమిపెండె, 4. వెదురు పుల్లలు, 5. కంతలు (అసు), 6. అడుగు.

చిత్రం-64, గాలం (భాగాలు)



1. గెడ్డం, 2. దండి లేక కొండి, 3. తెడ్డు (దండి), 4. పేటి, 5. కుంటెన, 6. ఈక, 7. బెండు, 8. బోయితెప్ప, 9. దారం, 10. సీసం, 11. తంబి, 12. కసిమి. 13. నాలుక, 14. కమ్మి.

చిత్రం-65, చువ్వగాలం



1. వెదురుకట్టె(చువ్వ), 2. దారం(తాడు), 3. జొన్న బెండు, 4. సేసం, 5. గాలం.

చిత్రం-66, దామెరగాలం



1. వెదురుకొయ్య, 2. దామెరచెక్క-(బొంగు), 3.గాలం, 4. దామెరతాడు, 5. పేటి, 6. కొంటెనదారం,

చిత్రం_67

పెద్దగాలం (ఉలవకమ్మి)



1. కమ్మి, 2. దండి, 3. నూలు అరికట్టు, 4. తెడ్డి_చేట.
5. ఇత్తడితీగ, 6. కోనాంతాడు, 7. మొన, 8. బిల్ల.

ఇసల్ దిగ్గలు - ఏటితడక



చిత్రం-68, మరగాలం (తిరుగుడుగాలం)



1. మొన, 2. గెడ్డ, 3. గాలం.

చిత్రం-69
విసురుగాలం



1. గుద్దరాయి, 2. పట్టుబుడుదు, 3. దుగ్గిర, 4. అరికట్టు, 5. వంజు.

చిత్రం-71, కమ్మగుల్ల



1. ఉగ్గం

చిత్రం-70
చిక్కం



చిక్కంతాడు

చిత్రం-72, జంగిడ



చిత్రం-73, చేపలబుట్ట



1. బుట్టకట్టె, 2. బుట్టతాళ్ళు, 3. బుట్టమూతి, 4. అడుగు.

చిత్రం-74, చేతిబుట్ట



1. తాడు, 2. మూతి, 3. ఒలెం-ఉల్లెం, 4. ఎన్ను-ఈనెలు, 5. ఈతనల్లు, 6. తాటికమ్మ.

చిత్రం-75, గంప



చిత్రం-76, తట్ట



చిత్రం-77, బుట్ట



1. మూతి, 2. కొలికి.

చిత్రం-78

కొబ్బరిబురిక   బుంగ



(ఎర్రలకు)   1. ఓయ, 2. అలకా.

చిత్రం-79

దామెర- తాడు లేక గాలం



1. దామెరబద్ద, 2. పాస్కు, 3. దామెర, 4. ఎండ్రకాయ, 5. కట్టె, 6. మైదానం.

గోల్ డబ్బా (ఎగుమతిసాధనం)



చిత్రం-80, బుర్రలు



1. సొరకాయబుర్ర, 2. చిక్కెం, 3. బొడ్డు, 4. బొడ్డుతాడు.

చిత్రం-81, తెప్ప-భాగాలు



1. దిమ్మముఖము(మొగముసూరి), 2. పడిది, 3. వట్టుకప్పు, 4. గిడిది కట్టు, 5. తెప్పతాడు, 6. దన్నుజాల, 7. వెనుకపేట, 8. ముక్కల, 9. పైపేడు, 10. చుక్కాని, 11. కొమ్మ, 12. జుట్టు.

1. తెప్ప

తెప్పకొమ్మ

2. తెప్ప



1. సిట్టకట్టె, 2. పల్క, 3. మూగ,

3. తెప్ప



1. చెక్క (బొనికె), 2. బెనుగు (సిరిమాను).

తెప్పభాగం



1. పైపేడు, 2. చుక్కాని.

తెప్ప-భాగాలు



1. పడిది, 2. జమానా బోడిద, 3. కొమ్మ, 4. ఇరకలు, 5. పెరాయితాడు,
6. డాగుబోడిద, 7. అణెం, 8. అవరం.

తెప్ప-తెరచాప



1. అజాముగొలుసు, 2. చాపగెడ(పరమాను), 3. పొలకతాడు,
4. గొడి చెంగు, 5. నేలంటు 6. ఒడేలు, 7. పిల్లంటు,
8. డమాను, 9. మురాఅడుత్తాడు.

చిత్రం-82

పొనుకు-తెప్ప



విసురుగేలాం



1. బుడిది, 2. ముల్లు, 3. గేలాంతాడు,
4. తాడు, 5. ఎఱ్ర.

చిత్రం-83, బెండు తెప్ప (జీలుగు)



1. జుట్టు, 2. ఈతకట్టు, 3. తొక్కుడుకట్టె,
4. కట్టు.

చిత్రం-84, లాంతరుతెప్ప



1. తెప్ప చెక్కలు, 2. గందిలు, 3. పీట, 4. లాంతరు, 5. తెప్పతాడు.

తెప్ప-తెరచాప



1. మేదగెడ, 2. గుబ్బతాళ్ళు, 3. మీత్తాడు, 4. తట్టావులు, 5. రేకు, 6. ఒడేలు, 7. ఎల్లడి,
8. కెడితాడు, 9. డమాన్‌గడ, 10. సెల్కతాడు, 11. డమాన్‌తాడు, 12. దొడ్డితాడు.

చిత్రం-85
జమ్ము తెప్ప



1. కట్టు, 2. తొక్కుడుకట్టె, 3. ఈతకట్టు, 4. జుట్టు.

జమ్ముతెప్ప



చిత్రం-86
తాటితొట్టి





చెక్కలు.

చిత్రం-87
సంగడి లేదా (షికార్లకూ, పంట ఇతరవస్తువుల రవాణాకు)



1. మంచము, 2. దోనె (తాటిమొదలు), 3. సంగడిబొక్క.

సంగడి దోనె



1. అనిం, 2. ఎదరమొత్త, 3. ఆమబల్ల, 4. వంగు, 5. కొయ్యారు, 6. తండ,
7, జోలిత్తాడు, 8. ఆవరం, 9. వారవ, 10. వసల, 11. ఆయిల్ బోల్.

చిత్రం-88, బల్లకట్టు



బల్లకట్టు మోకు

చిత్రం-89, దోనె



1. కస, 2. వల.

దోనె



1. దిండిగం, 2. డొల్ల, 3. అడ్డచీల, 4. మొత్త.

చిత్రం-90

ముక్కుదోనె (పైభాగం)



1. మొత్త, 2. అరిగుళ్ళు, 3. సిందులు, 5. నెత్తాంగు, 5. కొయ్యారు, 6. తొరవ, 7. గూటంగు, 8. పీలు, 9. పీలుగాడి.

ముక్కుదోనె (పక్కభాగం)

1. మొత్త, 2. అరిగుళ్ళు, 3. నెత్తాంగు, 4. కొయ్యారు, 5. గూటంగు, 6. పీలుగాడి, 7. పీలు.

ముక్కుదోనెతెరచాప



1. రాగులు, 2. కొయ్య, 3. బొత్త, 4. పరాని,5. పెద్దరీడి, 6. కొమ్ముతాడు, 7. అడుగురీడు, 8. అలున్‌తాడు, 9. కొయ్యారు, 10. మురుతాడు.
కొయ్య: 1. బొత్త, 2. రోదా.

చిత్రం-91, ఏకకడిదోనె



1. జోలితాడు; 2. కొయ్యారు, 3. బురుగుకట్టె-మొద్దు.

చిత్రం-92, కొనదోనె



1. మొద్దుగెడ, 2. తండ, 3. అడంగులు, 4. కొయ్యారు, 5. పాసూలు, 6. చిన్నపాసూలు, 7. కోలదిమ్మలు, 8. పీలు.

చిత్రం-93
నావ



1. ఏవప, 2. అవరం, 3. దిమ్మ, 4. తండ, 5. పడిచెక్క,
6. మొక్కు, 7. పరముకమ్మి, 8. వారు, 9. తట్టు, 10. అనిం,
11. బొద్దు, 12. ఏరువాయి, 13. నాగోసాలు, 14. చుక్కాని.

నావ



1. కొమ్ముబల్ల, 2. కొమ్ముగర్ర, 3. డాకుబోడిద, 4. సక్కి,
5. జమనాబోడిద, 6. మొక్కు, 7. అండ,

చిత్రం-94
వేటనావ - డింగి



1. అనిం, 2. తట్టు, 3. వలతడిక, 4. తడిక, 5. దరాగ, 6. కోరారుబల్ల, 7. తట్టు,
8. అవరం, 9. తట్టుగాడి.

వేటనావ - తెరచాప



1. కడిలోతట్టు, 2. కొడి, 3. పరమానిగడ, 4. కప్పి, 5. కడెం, 6. దటువు,
7. పరమాని, 8. గోగి, 9. ఎంటితాడు, 10. గోగ్తాడు, 11. అజాంతాడు,
12. కోరారుబల్ల, 13. కొయ్యదిమ్మ; 14. దమాన్తాడు,

చిత్రం-95

పడవ పైభాగాలు



1. అవరం, 2. మాకు, 3. పరాదిమ్మ, 4. గిలక(బండి), 5. కడిం, 6. మొక్కు, 7. కత్తిరిమాను, 8. కొయ్యకఱ్ఱ, 9. పరమానుగడ, 10. మాలు, 11. కత్తావ, 12. గడ, 13. కుతిలి, 14. చుక్కాని, 15. పచ్చలమాను, 16. చుక్కానిబుఱ్ఱ, 17. కీలునాటు, 18. అనిం.

పడవ అడుగు భాగాలు



1. అవరం, 2. అనిం, 4. రెల్లుగడ్డి, 5. మాకు, 6. ఏరావ, 7. సిల్లాయి, 8. ముట్లు, 9. ఎత్తులు, 10. అందావ, 11. దన్నుకఱ్ఱలు.

పడవ తెరచాప



1. అజాన్‌తాడు, 2. కప్పి, 3. వెనకతాడు, 4. చాపమాను, 5. చాప, 6. పక్కతాళ్ళు.

ముక్కంకట్టు (లంగరు)



1. ముక్కం కట్టుతాడు, 2. గెడ, 3. రాయి, 4. బేట్లు.

కల్లుపడి (లంగరు)



1. పన్ను, 2. దండి, 3. అలకాకోలు లంగరుతాడు, 4. రాయి.

పన (లంగరు)



1. పన్న (పన), 2. కాతురాయి, 3. తలకట్టు, 4. దండి, 5. నడరాయి, 6. రెట్టాముగుచ్చి, 7. ఎద్దాడు.

చిత్రం-96

వేటపడవ



1. అవరంకట్ట; 2. వారికొయ్య, 3. వారితాడు, 4. పక్కతాడు, 5. సాపమాను, 6. ముందుతాడు, 7. పెద్దచెక్క, 8. తండ, 9. కచ్చుచెక్క.

చిత్రం-97

వంతుపడవ



1. కప్పి, 2. ఆబ్‌జాంతాడు, 3. సెలకవురు, 4. చాపమాను, 5. వట్టుకాళ్లు, 6. వంగు (అడ్డకర్ర), 7. సుత్తుకమ్మి, 8. కచ్చిచెక్క, 9. చుక్కానికట్టు, 10. కాలుకట్టు, 11. తోక, 12. చుక్కానితలుపు, 13. బుర్రకట్టు, 14. అమర, 15. నిలువుమాను, 16. వారితాడు

చిత్రం-98, పెద్దాలపడవ



1. అవరంమోకు, 2. తట్టు, 3. ఒట్టు, 4. ఓరు, 5. దరాగు, 6. కట్టు, 7. పై అడచెక్క, 8. అనింమోకు, 9. ముఖం, 10. మాకు, 11. అమారావ, 12. తడుసు, 13. నెగేతు, 14. తడచెక్కలు, 15. మాగావచెక్క, 16. మడామరగం (బరుపుచెక్క).

చిత్రం-99, సవారిపడవ



1. రోడ, 2. కొయ్య, 3. మాలు, 5. డబ్బాసు, 6. కొయ్య, 7. దేబిరి, 8. చుక్కానితడక, 9. మాకు, 10. బోము, 11. పరమాని, 12. తట్టు.

చిత్రం-100
తెడ్డు

1. కావు, 2. కత్తవ, 3. రేకు.

చిత్రం-101
తీతకోల



1. కామ, 2. కట్టు, 3. అలిసా, 4. రేకు, 5.గాయతాడు.

పడవ నడుపుటకు ఉపయోగించే పరికరాలు

చిత్రం-102
వసలాకోల

1. కట్టు, 2. రేకు, 3. వసల.

చిత్రం-103
ఏకండికోల

చిత్రం-104
కత్తవ

చిత్రం-105
కోల (బారువ)



1. రేకు.

చిత్రం-106
టక్క



1. పన్ను, 2. కామ.

చిత్రం-107, తొరపడం



1. మకిడి, 2. ఎంటికర్ర, 3. ఎంటి, 4. అడ్డ, 5. అలుగు, ఆకు.

చిత్రం-108, ఉలి



చిత్రం-109, గోరులి



చిత్రం-110, సాయిమేకు

పడవ నిర్మాణంలో ఉపయోగించే పరికరాలు

చిత్రము-111, తెగులి

చిత్రము-112, ఏతులి

చిత్రము-113, పెద్దరవాతి

చిత్రము-114, చిన్నరవాతి





చిత్రము-115, తెగిసేనాం

చిత్రము-116, కవిరిచిప్ప

చిత్రము-117, తాటచిప్ప

చిత్రము-118, కవిలి

చిత్రం-119
గిలిమీటి



చిత్రం-120
కుక్కసబేలు



చిత్రం-121
రంపం



1. గజం, 2. దండి, 3. రంపం

చిత్రం-122
అడ్డురంపం



చిత్రం–123
కాళింజిబద్ద



1. పచ్చిరి, 2. కట్టు

చిత్రం–124
కొంకికత్తి



1. సమ్మ

చిత్రం–125
పారోడి (దోనెపార)

చిత్రం–126
తాబేలుపానక



1. కొబ్బరిపీచు

చిత్రం-127
జేగురుకమ్మ

చిత్రం-128
కప్పిరి



(పడవలకు రంగుపూసే కర్ర)

చిత్రం-129
మూతుగూడ (టోపి)



చిత్రం-130
పండుమీను



Lates Calcarifer

1. నోరు, 2. కన్ను, 3. పైరెక్క, 4. మొప్పలు, 5. కిందిరెక్క, 6. వెనుకరెక్క, 7. తోక

చిత్రం-131
సుగ్గులతుబొంతు



Serrnus Lanceolatus

చిత్రం-132
కీసాంగొరక

Therapon Jarbua

చిత్రం-133
కరంతి



Diagramma

చిత్రం-134
ఈసుపిట్ట



Scatophagus Argus

చిత్రం-135
బండిగులివింద



Upeneoides Vittatus

చిత్రం-136
సందిపరక



Nandus Marmoratus

చిత్రం-137, పార



Caranx Melampygus

చిత్రం-138, తోల్‌పార (తోలుపార)



Chorinemus Moadetta

చిత్రం-139, సూదిచందవ



Stromateus Cinereus

చిత్రం-140, అంబటకుత్తి



Mene Maculata

చిత్రం-141, సూర



Thynnus Sp.

చిత్రం-142, వంజరం



Cybium Interruptum

చిత్రం-143
సొరంగి, తెల్లసొరంగి, అరిటికి



Sillago Sihama

చిత్రం-144
ఇసుకదొందు



Gobius Griseus

చిత్రం-145
బొమ్మిడాయి



Rhynchobdella Aculeate

చిత్రం-146
మట్ట



Ophiocephalus Punctatus

చిత్రం-147
పూలమట్ట



Ophiocephalus Marulius

చిత్రం-148
మూత



Acanthurus Triostigus

చిత్రం-149
సావడ



Trichiurus Haumela

చిత్రం-150
గొరస



Sciaena Sp.

చిత్రం-151
మాగజెల్ల



Polynemus Tetradactylus

చిత్రం-152
కచ్చిలి



Umbrina Russelli

చిత్రం-153
మీసాలమాగ



Bergamaceros Atripinnis

చిత్రం-154
అదలాం



Psettodes Erumei

చిత్రం-155
సూకుజెల్ల



Macrones Vittatus

చిత్రం-156
జెర్రిపోతు



Cyanoglossus Lingua

చిత్రం-157
చారల జెర్రిపోతు

Synaptura Zebra

చిత్రం-158
గోపరంగు



Exocoetus Poecilopterus

చిత్రం-159
ఎంగళ్ళు



Pellona Megaloptera

చిత్రం-160
జల్లుగు



Elops Saurus

చిత్రం-161, పాలబొంత



Chanos Salmonous

చిత్రం-162, పెద్దపారవ



Engraulis Purava

చిత్రం-163, మంగలికత్తి



Opisthopterus Tardoore

చిత్రం-164, వాలగ



Wallago Attu

చిత్రం-165, ఇంగిలి



Plotosus Arab

చిత్రం-166, మార్పుగాడు



Clarias Magur

చిత్రం-167, మార్పు



Saccobranchus Fossilis

చిత్రం-168, బొచ్చె



Catla Buchanani

చిత్రం-169
తల్లమాగ



Amblypharyngodon Mola

చిత్రం-170
ఓలగిరిటేకి



Trygon Sephen

చిత్రం-171, 172



1. **Trygon Uranak** - పులి టేకి.
2. **Trygon - Walga** - ఇసకూర టేకి, టెంకిసిందకి.
3. **Pteroplatea Micrura** - తిప్పకూటి.

చిత్రం_173, వంజు



Silundia Sykesii

చిత్రం_174, రాతిజెల్ల



Bagarius Yarrelli

చిత్రం_175, పాముచేప



Amphipnus Cuchia

చిత్రం_176, ఆబోతు



Triacanthus Brevirostris

చిత్రం-177
సొర



Carcharius Limbatus

చిత్రం-178
మట్టిజెల్ల



Macrones Seenghala

చిత్రం-179
గున్నసొర



Carcharius Melanopterus

462

దేశ భాషలందు తెలుగు లెస్స

తెలుగు విశ్వవిద్యాలయం

TELUGU UNIVERSITY

Check List

Book Number	NVR01A152	Date	17/03/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	CP, 461		
Missing Pages	NO		
Prepared By	Lakshmi	Cutting By	Lakshmi
Scanned By	Swathi	Pages	485